శ్రీ

ఆంధ్ర వాచస్పత్యము

విజ్ఞప్తి

" వాగర్థావివ సంపృక్తౌ వాగర్థప్రతిపత్తయే,
జగతః పితరౌ వందే పార్వతీపరమేశ్వరౌ."

I. సంస్కృతభాషలోని శబ్దార్థజ్ఞానమునకుమాత్రము అమరసింహప్రణీతమగు నామలింగానుశాసనము మున్నగు పెక్కు నిఘంటువులు గలవు. వీనిలో కవిచౌడప్ప "చౌడప్పనీసము", శ్రీ వేంకటేశాంధ్రము, ఆంధ్రనామసంగ్రహము, ఆంధ్రరత్నాకరము, ఆంధ్రనామశేషము, సాంబనిఘంటువు, ఆంధ్రభాషార్ణవము, ఆంధ్రపదాకరము, ఆంధ్రదీపిక, బ్రౌణ్యనిఘంటువు, చిన్నయసూరి నిఘంటువు, శబ్దరత్నాకరము, ఆంధ్రపదపారిజాతము, శబ్దార్థచంద్రిక, లక్ష్మీనారాయణీయము, వావిళ్ళనిఘంటువు (మొదటి సంపుటము) వెలువడినవి. వీనిలో కొన్ని పద్యనిఘంటువులు, కొన్నిఅకారాది నిఘంటువులు. అకారాది నిఘంటువులు పర్యాయపదముల నీయవు. పద్యనిఘంటువులు పర్యాయపదములం గొంత వరకు దెలుపునుగాని అకారాదిగఁ జూపఁ జాలవు. వీనియం దిట్టి చిక్కులు గలవు.

II. అందుపయిన నేను పర్యాయపదములందెలుపు నిఘంటువిధ మెట్లని చింతించి 25 సంవత్సరములు పరిశ్రమచేసి " ఆంధ్రవాచస్పత్యము " వ్రాసి అచ్చొత్తించి ప్రథమముద్రణము పూర్తి గావించితిని. అచ్చుపూర్తియగు సరికి 2 వేల సెట్లును లోకము స్వీకరించినది. ద్వితీయముద్రణమునకు యత్నింపఁగా కాగితములకఱవు కలిగినది. చందాదార్లతొందర హెచ్చినది. నా స్వప్రయత్నములు వృథాయైనవి. అందు చాలనష్టము కష్టము పొందితిని. పరమేశ్వరానుగ్రహమున "ది ఓరియంట్ పబ్లిషింగ్ కంపెనీ, తెనాలి" యజమానులు ము॥ సుబ్రహ్మణ్యశర్మగారు తోడ్పడి ఈ ద్వితీయముద్రణమునకు మార్గదర్శకులైరి. ఇందులకు గ్రంథకర్తయును, వారి వంశీయులును శ్రీ శర్మగారికి ఎంతేని కృతజ్ఞులైయున్నారు.

ఆంధ్రవాచస్పత్యము

ద్వితీయ - తృతీయ సంపుటములు

స్వర్గీయ శ్రీ కొట్ర శ్యామల కామశాస్త్రిగారు రచియించిన ఈ మహాంధ్ర నిఘంటువు మొదటి సంపుటము ముద్రించి ప్రకటించు భాగ్యము మాకు కలిగినమ, ముద్రణాసంబంధమైన యాతి బాధల వలన శ్రీ శాస్త్రిగారు జీవించియుండగనే రెండు, మూడు సంపుటములు ముద్రించి ప్రకటించు నదృష్టము మాకు కలుగలేదు. అనివార్యముగ కొంతకాలము వృధాగా గడచిపోయినది.

పరమేశ్వరు కటాక్షమున నీ యుద్గ్రంథ మిప్పుడు పూర్తియైనది. మూడవ సంపుటముగూడ అన్ని విధముల పూర్తియయి కాపీలు సిద్ధముగ నున్నవి.

తెనాలి
10—11—1959

—ప్రకాశకులు.

A00B102B148

నియమవిధాన క్రమము

1. ఈ నిఘంటువునందలి పదములన్నియు అకారాది హకారాంతము వఱకు ప్రాసాక్షరాది నియమముతో వ్రాయఁబడును.

2. ప్రతి అర్థమునకును అకారాది హకారమువఱకు గల పర్యాయ పదములు తద్విశేషములతో ప్రాసాక్షరాది నియమములతో వ్రాయఁబడును. (చూ : ధేనువు, నది, మత్స్యము, యుద్ధము, వాయువు, పదనము, సర్పము, స్వరము, హయము మొ.)

3. కకారము తరువాత ష కారమును, ల కారము తరువాత శ కారమును వ్రాయఁబడును.

4. సంస్కృతపదములకు ప్రత్యయములఁ జేర్చి (తత్సమరూపములు) వ్రాయఁబడును.

5. ఇందు నిర్దుష్టమగు సంస్కృతపదములు రమారమి 50,000 ను, తెనుఁగుపదములు మున్నగునవి 50,000 ను కలసి ఒక లక్ష పదములవఱకు కలవని అంచనా వేయఁబడెను.

6. ప్రతి పదమునకును భాషాభాగమును, అర్థమును, గూఢపదములకు ప్రయోగములును, నానార్థములును, ప్రత్యర్థమునకు పర్యాయపదములును, విశేషించి తద్విశేషాదులును వ్రాయఁబడును. (చూ: అ, అంకము, అంగము, వాయువు, వీణె, పదనము, సర్పము, స్వరము, స్త్రీ, హయము మొ.)

7. మఱియు తత్సమము (వికృతి) లకు తద్భవము (వైకృతి) లును, తద్భవములకు తత్సమములును = గుర్తుతోను, రూపాంతరములు — గుర్తుతోను గనుపఱుపఁబడును. (చూ: కుడ్యము = గోడ, బమ్మ = బ్రహ్మ; అంబా-అంబేద మొ.)

8. పర్యాయపదములు శీర్షికాపదము లయినపుడు పైన వ్రాయఁబడిన వివరణాదులనువ్రాసి పర్యాయపదములకుతుదిని, తద్విశేషాదులను గనఁగొనుటకై తద్గణాద్యపద తదర్థసంఖ్యలను :చూ, అను గుఱుతుతో సూచింపఁబడును. (:చూ, అ. అమ్. అంకము. అంగము. మొ.)

9. వేఁట. యుద్ధము మొ. (వివిధవృత్తులకును, ప్రకృతి శాస్త్రములు, గణితము, ధర్మశాస్త్రము, జ్యోతిషము, వైద్యము, భూగోళము, వ్యాకరణము, సంజ్ఞావివరణములు, న్యాయములు, జాతీయములు మున్నగు వివిధశాస్త్రములకును సంబంధించిన పారిభాషిక పదములును, వ్యావహారిక పదములును, అకారాదిగ సాహిత్యపదములలో కలఁబోసి కూర్పఁబడును. (చూ : అలంకారము, అంగము, అంకోలబీజిన్యాయము, అందెవేసిన చేయి మొ.)

10. చెట్టునకు * గుఱుతు చూపఁబడినది. చూ: కొబ్బరి, మామిడి మొ.)

11. ఇందుఁ గ్రియాపదములకు ధాతురూపములును, నామపదములకుఁ బ్రథమైకవచనరూపములను వ్రాయఁబడును.

12. సంస్కృత, వైకృత, దేశ్య, గ్రామ్య, వాడుక, పారిభాషిక, జాతీయ, ఉపసర్గ వీని కాయాయిసంజ్ఞ లిడఁబడును. నిర్దిష్టమగు అన్యదేశ్యము దేశ్యముగాఁ జేర్పఁబడినదిగాన దానికిఁ బ్రత్యేకముగా సంజ్ఞ యిడఁబడదు.

13. ద్వ్యయమునకు అవయవములైన పదములయొక్క సంజ్ఞలను ఆయా శబ్దములకడఁ జూచునది. అనఁగా "అందాఁక" అనుచో అంత శబ్దముయొక్క సంజ్ఞను అంతకడను, దాఁక శబ్దముయొక్క సంజ్ఞను దాఁకకడను జూడవలయునని యర్థము. ఇట్లు తక్కినచోట్లను దెలియవలయును. (వైకృతమును దేశ్యమును మిశ్రమమైన పదము.)

14. ఒక్కొకచో నించుక రూపభేదముగల శబ్దము దాని మొదటి రూపముకడనే రూపాంతరమని వ్రాయఁబడును. (చూ: అకటవికటము, ఒకతె మొ.)

15. ఒక్కొకయెడ 'మువర్ణాంత' రూపము మువర్ణములేని శబ్ద రూపముకడనే రూ-అని వ్రాయఁబడును. (చూ: అగ్గలిక మొ.)

16. కొన్నిచోట్ల తెనుఁగు పదమునకు ఇయాంతరూపము, ఏదంత రూపము రెండును వ్రాయఁబడును. కొన్నియెడల ఇయాంత రూపముకడ ఏదంత రూపమును, ఏదంత రూపముకడ ఇయాంతరూపమును వ్రాయఁబడును. (చూ: అంచకత్తియ; అగిసియమొ; మఱియు అఁబె - అబో - మొదలగువాని భేదములను గుర్తింపవలయును.)

17. ఉకారలోపముగల అల్లు లోనగు వాడుకలోని పదములు ఒక్కొకయెడ ప్రత్యేకముగ వ్రాయఁబడవు. (చూ: అలుగు మొ.)

18. చేశ్యక్రియలయందు ఇంచుకు వచ్చెడు సామాన్యప్రేరణ రూపములు ప్రత్యేకముగా వ్రాయఁబడును. చూ : (అడఁగించు, ఇప్పించు మొ.)

19. తేటగాఁ దెలియఁదగుచోట్ల తఱుచుగ దెనుఁగు పదములకు సంస్కృతపదములతోడను, సంస్కృతపదములకుఁ దెనుఁగు పదములతోడను అర్థములతో వ్రాయఁబడును.

20. ఒకపదము సంస్కృతముగాను తెనుఁగుగాను నున్నయెడల ముందు సంస్కృతార్థములును వెనుక తెనుఁగర్థములును క్రమముగా వ్రాయఁబడును. అట్టిచోటుల సంస్కృతార్థములకు బ్రాకెట్టులేని విడిఅంకెలును, తెనుఁగర్థములకు బ్రాకెట్టుగల అంకెలును గుఱుతిడఁబడును. (చూ: అ, అంకము, అంగము. మొ.) ఇటులనే ఒక పదము తెనుఁగుగాను సంస్కృతముగాను నున్నయెడల ముందు తెనుఁగర్థములును వెనుక సంస్కృతార్థములును క్రమముగా వ్రాయఁబడును. అట్టిచోటుల తెనుఁగర్థములకు బ్రాకెట్టుగల అంకెలును, సంస్కృతార్థములకు బ్రాకెట్టులేని విడి అంకెలును గుఱుతిఁబడును. చూ: క్రుక్కు.

21. ఒక పదము విశేష్యము, విశేషణము, సర్వనామము, అవ్యయము, క్రియ అగునెడల ముందు విశేష్యార్థములును, వెనుక విశేషణార్థములును, నా వెనుక క్రియార్థములును వ్రాయఁబడును. (చూ: అంటు, ఎత్తు, ఒడ్డు మొ.)

22. ఇందుఁ గొన్నిటికి గ్రంథవిస్తరభీతిచే ప్రయోగములు సంగ్రహముగ వ్రాయఁబడి యుండుటవలన ఇందు వ్రాయఁబడిన అర్థములకు సందేహములు కలిగినయెడల ఆయుదాహరణములకు ముందు వెనుకలను ఆగ్రంథములయందు విశదముగఁ జూచుకొనవలయును.

23 ప్రయోగములు దొరకియు పాఠభేదములతోఁ గూడి యుండుటవలన నట్టిచోట్ల ఆశ్వాసాదిపద్యసంఖ్యలు వ్రాయఁబడును.

24. చదివెడివారికిఁ జక్కఁగా దెలియుటకై యిందు అర్థములోనగునది తఱుచుగ సంధిలేక వ్రాయఁబడును. నియమబాహుళ్యముచే నీక్రమము కొన్నియెడలఁ దప్పినను దప్పి యుండును.

25. క్రొత్తగ నచ్చటచ్చటఁ జేరిన నియమవిధానాదులను పాఠకులాయా సందర్భాదులంబట్టి గ్రహించుకొనవలయును.

26. తెనుఁగున వాడుకలోనికివచ్చిన యన్యదేశీయాది శబ్దములు కొన్ని చేర్పఁబడినవి. ఇట్టి పదములకు గ్రంథదృష్టాంతాదులు దొరకుట దుస్సాధ్యము. అవి వాడుకయందున్నవి యున్నట్లే గ్రహింపవలయును.

27. రూపాంతరములలో కొన్నిమాత్ర మచ్చటచ్చట శీర్షికాపదములుగ నీయక నాయా పదములకడనే చూపఁబడినవి.

28. గ్రంథసంకేతాది పట్టికయందుఁ జేరని గ్రంథములు పెక్కులుండును. అట్టిచోట్ల నాయా గ్రంథముల పేర్లు వ్రాయఁబడును.

29. సంజ్ఞావివరణ పట్టికయందుఁ జేరని గుఱుతులు మెండుగనుండును. అట్టిచోట్ల వాడుకనుబట్టి తెలిసికొనవలయును.

30. ప్రబంధాములు పెక్కు ముద్రణాలయములయందు ముద్రింపఁబడిన కారణమున పాఠభేదములు వ్రాయ నలవికానన్ని గాన్పించుచున్నవి. తాళపత్ర గ్రంథములు పెలు పెక్కుమంది వ్రాసిన కారణమున వాటియందు పాఠభేదములు విశేషముగఁ గాన్పించుచున్నవి. ఆ కారణమునఁ గొన్నిచోట్ల సుశబ్దాపశబ్ద నిర్ణయమును, అర్థనిర్ణయమును దుస్సాధ్యముగనున్నది. అట్టిచోట్ల అట్టి పదములుగల పద్యము లుదాహరింపకయే నా బుద్ధికిఁ దగినరీతిని అర్థనిర్ణయాదులను వ్రాసితిని. అట్టిచోట్ల పాఠకులకు గ్రంథపరిశీలన మవసరమగునేని చూచుకొనుట కనువుగ నట్టి ప్రబంధాదులయొక్క ఆశ్వాసాదులను పద్యములయొక్క సంఖ్యను వివరించి పాఠకమహాశయుల కా పరిశ్రమ వదలివేసితిని. (ఉ॥ నేను స్వయముగ నాఱువిధములగు తాళపత్రప్రతుల, నాఱు విధములగు అచ్చు భారతప్రతుల నొకదానితో నొకటి పరిశీలింపఁగ నైదువేల పదములకు పాఠభేదములుఁ గాన్పించినవి.)

31. మొదటి ముద్రణము రెండువేల ప్రతులును అచిరకాలములోనే ఆంధ్రమండల మంతయు స్వీకరించుటవలనను, రెండవ ముద్రణమునకు ఆంధ్రమండలమంతయు ద్విగుణీకృతముగ ప్రోత్సహించుటంబట్టియు నీ పునర్ముద్రణమునకు సాహసించితిని.

32. బుద్ధిమంతు లిందుల పొరపాట్లు తెలిపి దిద్దించి నన్నుఁ గృతార్థుం జేయుదురని ప్రార్థించెద.

ఇట్లు

నిఘంటు కర్త

సంజ్ఞా వివరణ పట్టిక

సంకేతము	వివరణములు
అ.	అకారాంతము. (ఇట్లు ఆ, ఇ. ఈ, ఉ, ఊ, ఋ, ఌ, ఐ, ఓ, ఔ, చ్, జ్, త్, డ్, ధ్, న్, ప్, ర్, వ్, శ్, భ్, ష్, స్, హ్. అనువర్ణములు గలచోట్ల ఆయా అంతములుగా చెప్పుకొనవలెను, ఉదా.— ఆకారాంతము, ఇకారాంతము, ఈకారాంతము, చకారాంతము జకారాంతము, తకారాంతము అని.)
(అ. ఆ. అ.)	పుంలింగవిశేషణ మైనప్పుడు, అకారాంతము. (స్త్రీలింగ విశేషణ మైనప్పుడు) ఆకారాంతము లేక ఈకారాంతము. (నపుంసకలింగ విశేషణ మైనప్పుడు) అకారాంతము.
అం.	అంకము
అం. ప్రే.	అంతర్భావిత ప్రేరణము.
అ. క్రి.	అకర్మక క్రియ.
అనౌ.	అనౌపవిభక్తికము.
అప.	అపదము (ఆగమము మొ॥)
అప్ర.	అప్రసిద్ధము.
అలం.	అలంకారములు.
అవ్య.	అవ్యయము.
ఆత్మ.	ఆత్మనేపది.
ఆమ్రే.	ఆమ్రేడితము.
ఉదా.	ఉదాహరణము.
ఉప.	(తెనుఁగు పదములకు ముందున్నచో) ఉపపదము (అపి, ఉద్ద, ఎగ, మొ.) (సంస్కృతపదములకు ముందున్నచో) ఉపసర్గము. (ప్ర. మొ.)
ఉభ.	ఉభయము. (కొన్నిట అచ్చ తెనుఁగును, కొన్నిట సంస్కృతమును.)
ఏ.	ఏకవచనాంతము.
ఔ.	ఔపవిభక్తికము.
క్రి.	క్రియ.
క్రి. విణ.	క్రియావిశేషణము.
గ్రా.	గ్రామ్యము. (అనింద్యము.)
:చూ,	చూడుము. (సంస్కృత, తెనుఁగు పర్యాయపదముల కొఱకు.)
ఛం.	ఛందశ్శాస్త్రము.
జా.	జాతీయము. (దేశీయము.)
జ్యో.	జ్యోతిశ్శాస్త్రము.
తంత్ర.	తంత్రశాస్త్రము.
తద్వి.	తద్విశేషములు.
తర్క.	తర్కశాస్త్రము.
(తె. ప.)	తెలుఁగు పర్యాయపదములు.
దే.	దేశ్యము.
ద్రు.	ద్రుతాంతావ్యయము.
ద్రు.	ద్రుతాంతము.
ద్వ.	ద్వ్యయము(వైకృతమును దేశ్యమును మిశ్రమైనపదము)
ద్వి.	ద్వివచనాంతము. (తెనుఁగున బహువచనాంతములో [అంతర్భూతము)
ధర్మ.	ధర్మశాస్త్రము.
ధా. లేక క్రి.	ధాతువు (క్రియాపదము)
న.	నపుంసకలింగము.
నాటక.	నాటకపరిభాష.

సంకేతము	వివరణములు
నాట్య.	నాట్యశాస్త్రము.
ని.	నిపాతము.
న్యా.	న్యాయము.
పర.	పరస్మైపది. [ఫలము.) = అనాస. మొ)
పా.	పారిభాషికపదము. (ఉదా:. పుష్పసమూహ పరిణామ
పాఠా.	పాఠాంతరము.
పీ.	పీఠిక.
పు.	పుంలింగము.
పుం. న.	పుంనపుంసకలింగము.
పుం. స్త్రీ	పుంస్త్రీలింగము.
—పై.—	పైయర్థాదులే.
ప్ర.	ప్రత్యయము.
ప్రా.	ప్రాకృతము.
ప్రే.	ప్రేరణము.
బ.	బహువచనాంతము.
బీజగ.	బీజగణితము.
మంత్ర.	మంత్రశాస్త్రము.
మి.	మిశ్రము (సంస్కృతాంధ్రములు కలిసిన శబ్దము)
ము.	ముపర్ణకాంతము.
మొ॥	మొదలైనవి.
యు.	యుగళము. (కొన్ని యర్థములయందు దేశ్యమును
యోగ.	యోగశాస్త్రము.[కొన్నియర్థములయందువైకృతమును
రూ.	రూపాంతరము.
వా.	వాడుక.
వి.	విశేష్యము.
విణ.	విశేషణము.
వు.	వుపర్ణకాంతము.
వై. (లేక) తద్భ.	వైకృతము(తద్భవము)ప్రాకృతసమమును సంస్కృత ప్రాకృత భవము నైన పదము.
వైద్య.	వైద్యశాస్త్రము.
వ్యతి.	వ్యతిరేకార్థకపదము.
వ్యవ.	వ్యవహారము.
వ్యు.	వ్యుత్పత్త్యర్థము.
వ్యాక.	వ్యాకరణము.
శత్ర.	శత్రంతము.
శప్.	శబ్వికరణము.
సం.	సంస్కృతసమము. (తత్సమము.)
సంగీత.	సంగీతశాస్త్రము.
సర్వ.	సర్వనామము.
స. క్రి.	సకర్మకక్రియ.
(సం. ప.)	సంస్కృత పర్యాయపదములు.
సా.	సామెత.
స్త్రీ.	స్త్రీలింగము.
=	ప్రకృతి వికృతులు గుఱుతు.
*	వృక్షలతాది వాచకమగుటను తెలియఁజేయను.
....	ఈ గుఱుతు నడుమ కొన్ని యక్షరములుండును.

☞ అచ్చతెనుఁగు పదములలో చకార-జకారపదములుండవు. చ జకారములు గలిగిన పదములే యుండును.

వివర్శక గ్రంథ సంకేతాది వివేచన పట్టిక

సంఖ్య	సంకేతములు	పేరు
		సస్కృతనిఘంటువులు
1	ఆ. ని.	అప్తుని సంస్కృతాంగ్ల నిఘంటువు.
2	అభి.	అభిధానరత్నమాల.
3	అమర.	అమరకోశము.
4	అ. పా.	అమరపదపారిజాతము.
5	త్రి. శే.	త్రికాండశేషము.
6	ధన్వ. ని.	ధన్వంతరి నిఘంటువు.
7	నా. ర.	నానార్థరత్నమాల.
8	నా. సం.	నానార్థ సంక్షేప నిఘంటువు.
9	బ్రౌ. ని.	బ్రౌణ్యనిఘంటువు.
10	మే. కో.	మేదినీ కోశము.
11	రా. ని.	రాజనిఘంటువు.
12	వాచ. ని.	వాచస్పత్య (తారానాథతర్క-) నిఘంటువు.
13	విశ్వ.	విశ్వకోశము.
14	వై. ని.	వైజయంతి నిఘంటువు.
15	శ. క. త.	శబ్దార్థకల్పతరువు.
16	శ. కల్ప.	శబ్దకల్పద్రుమము.
17	శా. ని.	శాశ్వతనిఘంటువు.
18	సం. ఆం.	సంస్కృతాంధ్ర నిఘంటువు.
19	స. సం.	సర్వశబ్దసంబోధిని.
20	హారా.	హారావళి.
		మిశ్రాంధ్ర నిఘంటువులు
21	ఆం. వా.	ఆంధ్ర వాచస్పత్యము (మొదటి ముద్రణము)
22	ఆం. దీ.	ఆంధ్ర దీపిక.
23	పురు. క.	పురుషోత్తమ కవీయము.
24	శబ్ద. ర.	శబ్దరత్నాకరము.
25	శ. చం.	శబ్దార్థచంద్రిక.
26	సూ. ని.	శ్రీ సూర్యరాయాంధ్ర నిఘంటువు.
		అచ్చతెనుఁగు నిఘంటువులు
27	లక్ష్మీనా.	లక్ష్మీనారాయణీయ (ఋ ఆం.ప్ర.ప) నిఘంటువు
28	వైకృ.	వైకృత దీపిక.
29	ఋ. పా.	ఋద్ధాంధ్రపద పారిజాతము.
30	ఆం. భా.	ఆంధ్రభాషార్ణవము.
31	ఆం. ప.	ఆంధ్ర పదాకరము.
32	ఆం. శే.	ఆంధ్రనామశేషము.
33	ఆం. సం.	ఆంధ్రనామ సంగ్రహము.
34	వేం. ఆం.	వేంకటేశ్వరాంధ్రము.
35	సాంబ.	సాంబనిఘంటువు.
36	చి. సూ.	చిన్నయసూరిప్రాతది.
37	బాల.	బాలచంద్రోదయము.
38	ఆం. భూ.	ఆంధ్ర భాషాభూషణము.

సంఖ్య	సంకేతములు	పేరు
39	ఆం. సర్వ	ఆంధ్రవిజ్ఞాన సర్వస్వము.
		ప్రకృతిశాస్త్రములు
40	భౌ.	భౌతికశాస్త్రము (మై. న.).
41	రసా.	రసాయన ,, (వే. వి. శర్మ).
42	మ. మ.	మహమ్మదీయ మహాయుగం (కొ. వె. ల.)
43	ప. వి.	పదార్థవిజ్ఞాన శాస్త్రము (మం. సా.)
44	ఆం. చ.	ఆంధ్రుల చరిత్ర (చి॥ వీ॥)
45	వ్య. శా.	వ్యవసాయశాస్త్రము (గో. జో.)
46	ప. వా.	పరిణామవాదము (చి॥ దీ॥)
47	వృ శా.	వృక్షశాస్త్రము (టి. సా.)
48	శా. శా.	శారీరశాస్త్రము (వి. చం.)
49	జం. శా.	జంతుశాస్త్రము (ఆ. ల.)
50	స్వీ. చ.	స్వీయచరిత్ర (కం॥ వీ॥)
51	హి. మ.	హిందూ మహాయుగము (కొ. వె. ల.)
52	అ. శా.	అర్థశాస్త్రము (క. రా. రెడ్డి.)
53	శా. పరి.	శాస్త్రపరిభాష (ది. వెం. శి.)
		గ్రంథస్థమగు వేదములు శాస్త్రములు మొదలగునవి
54	వ్యా.	వ్యాకరణము.
55	వేద.	వేదములు.
56	నిరు.	నిరుక్తము.
57	జ్యో.	జ్యోతిషము.
58	కల్ప.	కల్పము.
59	ఛంద.	ఛందస్సు.
60	మీమాం.	మీమాంస.
61	న్యాయ.	న్యాయశాస్త్రము.
62	పురా.	పురాణములు.
63	ధర్మ.	ధర్మశాస్త్రము.
64	ఆయు.	ఆయుర్వేదము.
65	పాక.	పాకశాస్త్రము.
66	అర్థ.	అర్థవేదము.
67	కామ.	కామశాస్త్రము.
68	ధను.	ధనుర్వేదము.
69	మల్ల.	మల్లశాస్త్రము.
70	గజ.	గజశాస్త్రము.
71	వ్యూహ.	వ్యూహశాస్త్రము.
72	అశ్వ.	అశ్వశాస్త్రము.
73	పురు. సా.	పురుషసాముద్రికము.
74	స్త్రీ. సా.	స్త్రీసాముద్రికము
75	గాంధ.	గాంధర్వవేదము (రాగ - తాళ).
76	భావా.	భావాధ్యాయ ప్రమేయము.
77	అలం.	అలంకారములు.

సంఖ్య	సంకేతములు	పేరు
78	నాటక.	నాటకలక్షణము.
79	కావ్య.	కావ్యలక్షణము.
80	ఛందో.	ఛందోలక్షణము.
81	భరత.	భరతశాస్త్రము.
82	చతు.	చతుష్షష్టి విద్యావివరణము.
83	క్షే. గ.	క్షేత్రగణితము.
		ఆంధ్రలక్ష్య గ్రంథములు
84	అచలా.	అచలాత్మజా పరిణయము.
85	అచ్చ. భా.	అచ్చతెనుఁగుభారవి.
86	అచ్చ.రా.	అచ్చతెనుఁగు రామాయణము.
87	అధ్యా.	అధ్యాత్మ రామాయణము.
88	అని.	అనిరుద్దచరిత్రము.
89	అప్ప.	అప్పకవీయము.
90	అ.మ.క.	అష్టమహిషీకళ్యాణము.
91	అహ.	అహల్యాసంక్రందనము.
92	ఆం చం.	ఆంధ్ర చంద్రాలోకము.
93	ఆము.	ఆముక్తమాల్యద.
94	ఇందు.	ఇందుమతీపరిణయము (భూ.)
95	ఇందు.రా	,, (రామభద్రకవి)
96	ఉ. రా.	ఉత్తరరామాయణము.
97	ఉ. హరి.	ఉత్తరహరివంశము.
98	ఉ.హరిశ్చ.	ఉత్తర హరిశ్చంద్రోపాఖ్యానము.
99	ఏకు.	ఏకుత్సవిజయము.
100	ఏలా. శ.	ఏలావాయిశతకము.
101	కవిక. ర.	కవికర్ణరసాయనము.
102	క. చౌ.	కవిచౌడప్పశతకము.
103	క. రం.	కవిజనరంజనము.
104	క. జ.	కవిజనాశ్రయము.
105	క. రాజ.	కవిరాజ మనోరంజనము.
106	క. స.	కవిసర్వ గారుడము.
107	క. పూ.	కళాపూర్ణోదయము.
108	కా. సం.	కావ్యాలంకారసంగ్రహము.
109	కాశీ.	కాశీఖండము.
110	కాళ.	కాళహస్తి మాహాత్మ్యము.
111	కాళ. శ.	కాళహస్తీశ్వరశతకము.
112	కిరా.	కిరాతార్జునీయము.
113	కుచే.	కుచేలోపాఖ్యానము.
114	కువల.	కువలయాశ్వచరిత్రము.
115	కుమార.	కుమారసంభవము (నన్నెచోడుఁడు)
116	కృ. క.	కృష్ణకర్ణామృతము.
117	కృష్ణాభ్యు.	కృష్ణాభ్యుదయము.
118	కృ.శకుం.	కృష్ణకవిశకుంతలా పరిణయము.
119	కృ. వి.	కృష్ణరాయవిజయము.
120	కృ. శ.	కృష్ణశతకము.

సంఖ్య	సంకేతములు	పేరు
121	కే. బా.	కేయూరబాహు చరిత్రము.
122	క్రీడా.	క్రీడాభిరామము.
123	గం. వ.	గంధవహము.
124	గాధే.	గాధేయోపాఖ్యానము.
125	గో. రా.	గోపీనాథ రామాయణము.
126	ఘ. మ.	ఘటికాచలమాహాత్మ్యము.
127	చం. హా.	చంద్రహాస చరిత్రము.
128	చం. భా.	చంద్రభానుచరిత్రము.
129	చం. రే.	చంద్రరేఖావిలాసము.
130	చం. చ.	చంద్రాంగదచరిత్రము.
131	చం. ప.	చంద్రికాపరిణయము.
132	చం. రా.	చంపూరామాయణము.
133	చమ.	చమత్కారమంజరి.
134	చి. భా.	చిత్రభారతము.
135	చె. పు.	చెన్నబసవపురాణము.
136	జా. మా.	జాహ్నవీమాహాత్మ్యము.
137	జై. భా.	జైమిని భారతము.
138	తపతీ.	తపతీ సంవరణోపాఖ్యానము.
139	ద.రా.చ.	దశరథరాజనందన చరిత్రము.
140	ద. కు.	దశకుమార చరిత్రము.
141	ద. చ.	దశావతారచరిత్రము.
142	దా. శ.	దాశరథీ శతకము.
143	ది. చ.	దిలీపచరిత్రము.
144	ద్వా. క.	ద్వాత్రింశిక (కథలు).
145	ద్వి. భాగ.	ద్విపదభాగవతము.
146	ద్వి సా.	ద్విపదసారంగధర.
147	ద్వి. నల.	ద్విపద నలచరిత్ర.
148	ద్వి. పర.	ద్విపద పరమయోగివిలాసము.
149	ద్వి. భా.	ద్విపద భాగవతము.
150	ద్వి. భార.	ద్విపద భారతము.
151	ద్వి.హరిశ్చ	ద్విపద హరిశ్చంద్ర.
152	ధనాభి.	ధనాభిరామము.
153	ధర్మ.	ధర్మఖండము.
154	ధాతు.	ధాతుమాల (ఆంధ్రము).
155	నరస.	నరసభూపాలీయము.
156	న. నాథ.	నవనాథచరిత్రము.
157	నలచ.	నలచరిత్రము.
158	నా. పం.	నారాయణకవి పంచతంత్రము
159	నార. పు.	నారసింహపురాణము.
160	నిరం.	నిరంకుశోపాఖ్యానము.
161	నిర్వ.రా.	నిర్వచనోత్తరరామాయణము.
162	నీతి. శ.	నీతిశతకము(సీసము).
163	నీ. సుం.	నీలాసుందరీపరిణయము.
164	నృ. పు.	నృసింహపురాణము.

సంఖ్య	సంకేతములు	పేరు
165	నైష.	శృంగారనైషధము.
166	పండి.	పండితారాధ్యచరిత్రము. (ద్వి.)
167	పద్మ.	పద్మపురాణము (ఉ. ఖం.)
168	పరమ.	పరమయోగి విలాసము.
169	పా. హ.	పారిజాతాపహరణము.
170	పాం. ప.	పాంచాలీ పరిణయము.
171	పాం.మా.	పాండురంగ మాహాత్మ్యము.
172	పార్వ.	పార్వతీ పరిణయము.
173	పు. చ.	పురూరవశ్చరిత్రము.
174	ప్ర. ప్ర.	ప్రభావతీ ప్రద్యుమ్నము.
175	ప్ర. లీ.	ప్రభులింగలీల.
176	ప్ర.లీ.ద్వి.	,, ద్విపద.
177	ప్ర. వెం.	ప్రబంధరాజవేంకటేశ్వర విజయవిలాసము.
178	ప్ర. బో.	ప్రబోధచంద్రోదయము.
179	ప్రభా.	ప్రభావతీప్రద్యుమ్నము.
180	ప్ర. భూ.	ప్రబంధమణి భూషణము.
181	బస. ద్వి.	బసవపురాణము (ద్విపద.)
182	బహు.	బహులాశ్వచరిత్రము.
183	బిల్హ.	బిల్హణీయము.
184	బ్ర. ఖం.	బ్రహ్మోత్తరఖండము.
185	భ. సు.	భర్తృహరి (సుభాషిత రత్నావళి.)
186	భ. ప.	భద్రాపరిణయము.
187	భ. చ.	భల్లాణచరిత్రము.
188	భాగ.	భాగవతము.
189	భాగ. ద్వి.	భాగవతము (ద్విపద.)
190	భాను.	భానుమతీ పరిణయము.
191	భార.	భారతము.
192	భాస్క. రా.	భాస్కర రామాయణము.
193	భా. శ.	భాస్కరశతకము.
194	భీ. పు.	భీమేశ్వరపురాణము.
195	భే. క.	భేషజకల్పము.
196	భో.	భోజరాజీయము.
197	భో. ప.	భోజసుతాపరిణయము.
198	మనుచ.	మనుచరిత్రము (స్వారోచిష మనుసంభవము
199	మల్ల.	మల్లభూపాలీయము.
200	మ. పు.	మల్లపురాణము.
201	మల్హా.	మల్హాణచరిత్ర.
202	మార్క.	మార్కండేయ పురాణము.
203	ముకుంద.	ముకుందవిలాసము.
204	మృ. వి.	మృత్యుంజయవిలాసము.
205	మై.	మైరావణచరిత్రము.
206	మొ. రా.	మొల్లరామాయణము.
207	యయా.	యయాతిచరిత్రము.
208	రంగా.	రంగారాయచరిత్రము.

సంఖ్య	సంకేతములు	పేరు
209	రం. రా.	రంగనాథ రామాయణము (ద్వి.)
210	రఘు.	రఘువంశము.
211	రఘునా.	రఘునాథాభ్యుదయము.
212	రత్న.	రత్నపరీక్ష.
213	రస.	రసమంజరి.
214	రసా.	రసాభరణము.
215	రసిక.	రసికజన మనోభిరామము.
216	రాఘు.	రాఘవపాండవీయము.
217	రాజగో.	రాజగోపాల విలాసము.
218	రాజశే.	రాజశేఖరచరిత్రము.
219	రాజవా.	రాజవాహనవిజయము.
220	రాజ. వి.	రాజశేఖరవిలాసము.
221	రాధామా.	రాధామాధవము.
222	రాధికా.	రాధికాసాంత్వనము.
223	రామరా.	రామరాజీయము.
224	రామలిం.	రామలింగేశ్వర శతకము,
225	రామాభ్యు.	రామాభ్యుదయము.
226	రామా.	రామాయణము.
227	రా. ద్వి.	,, (ద్విపద.)
228	రు. చ.	రుక్మాంగదచరిత్రము.
229	రుక్మి.	రుక్మిణీపరిణయము,
230	లక్ష. సం.	లక్షణసార సంగ్రహం
231	ల. వి.	లక్ష్మీవిలాసము.
232	లక్ష్మీ.నృ.	లక్ష్మీనృసింహావతారము.
233	వన. వి.	వనమాలివిలాసము.
234	వరా. పు.	వరాహపురాణము.
235	వసు.	వసుచరిత్రము.
236	వాసి.	వాసిష్ఠరామాయణము.
237	వాల్మీ.	వాల్మీకిచరిత్రము
238	విక్ర.	విక్రమార్క చరిత్రము.
239	విజ. వి.	విజయవిలాసము.
240	విజ్ఞా.	విజ్ఞానేశ్వరీయము.
241	వి. నం. వి.	విజయనందన విలాసము.
242	విష్ణుపు.	విష్ణుపురాణము.
243	విష్ణుమా.	విష్ణుమాయా నాటకము.
244	విప్ర.	విప్రనారాయణ చరిత్రము.
245	వీధినా.	వీధినాటకము.
246	వీర. వి.	వీరభద్రవిజయము.
247	వేం.పం.	వేంకటకవి పంచతంత్రము.
248	వేం. మా.	వేంకటాచల (కృ. కవి.
249	వేం. మా.	వేంకటాచల మాహాత్మ్యము.
250	వేణు. శ.	వేణుగోపాలశతకము.
251	వేమన.	వేమనశతకము.
252	వైజ.	వైజయంతీ విలాసము.

సంఖ్య	సంకేతములు	పేరు
253	శశాం.	శశాంకవిజయము.
254	శాస. ప.	శాసనపద్యములు.
255	శి. ధ.	శివధర్మోత్తరము.
256	శి. ర.	శివరహస్యఖండము.
257	శి. రా.	శివరాత్రిమాహాత్మ్యము.
258	శి. సా.	శివతత్త్వసారము.
259	శి. యో.	శివయోగసారము.
260	శుక.	శుకసప్తతి.
261	శు. చ.	శుకచరిత్రము.
262	శృం. ర.	శృంగార రసమంజరి.
263	శృం.రసా.	శృంగారరసాలవాలము.
264	శేష.	శేషధర్మము.
265	శ్రీరంగ.	శ్రీరంగ మాహాత్మ్యము (భై.)
266	శ్రీరం.మా.	,, (వరద.)
267	ష. చ.	షట్చక్రవర్తిచరిత్రము.
268	షో. చ.	షోడశకుమార చరిత్రము.
269	సకలనీ.	సకలనీతి సమ్మతము.
270	సత్య.సాం.	సత్యభామాసాంత్వనము.
271	సమీర.	సమీరకుమారవిజయము.
272	సర్వ. సా.	సర్వలక్షణ సారసంగ్రహము.
273	సస్యా.	సస్యానందము.
274	సాంబో.	సాంబోపాఖ్యానము.
275	సానం.	సానందోపాఖ్యానము.
276	సారం.	సారంగధర చరిత్రము
277	సా. ద్వి.	(ద్విపద.)
278	సిం. నా.	సింహాద్రినారసింహ శతకము.
279	సీతా.	సీతారామాంజనేయసంవాదము.
280	సీ వి.	సీతావిజయము.
281	సీమం.	సీమంతినీకళ్యాణము.
282	సుద.	సుదక్షిణాపరిణయము.
283	సురా.	సురాభాండేశ్వరము.
284	సు శ.	సుమతీశతకము.
285	సే. ఖం.	సేతుఖండము.
286	హంస.	హంసవింశతి.
287	హరిశ్చ.	హరిశ్చంద్రనలోపాఖ్యానము.
288	హర.	హరవిలాసము.
289	హ. వి.	హరభక్తవిలాపము.
290	హరి.	హరివంశము.
291	హ. ద్వి.	హరిశ్చంద్రోపాఖ్యానము. (ద్విపద.)
292	హరి.వరా.	హరిభట్టువరాహపురాణము.

సంస్కృతలక్ష్య గ్రంథములు

293	అమర.	అమరసుధ.
294	ఉత్త.	ఉత్తరరామచరితము.
295	కాదం.	కాదంబరీకావ్యము.
296	కావ్యా.	కావ్యాదర్శము.
297	గీత.	భగవద్గీత.
298	గీ. గో.	గీతగోవిందము.
299	పరా.	పరాశరస్మృతి.
300	భట్టి.	భట్టికావ్యము.
301	భామిని.	భామినీవిలాసము.
302	మనుస్మృ.	మనుస్మృతి.
303	మ. వీర.	మహావీరచరిత్రము.
304	మాలతీ.	మాలతీమాధవము.
305	మాళ.	మాళవికాగ్నిమిత్రము.
306	ముద్రా.	ముద్రారాక్షసము
307	మురా.	అనర్ఘరాఘవము (మురారి.)
308	మృచ్ఛ.	మృచ్ఛకటికము.
309	మే దూ.	మేఘదూతము.
310	యాజ్ఞ.	యాజ్ఞవల్క్యస్మృతి.
311	రత్నా.	రత్నావళి.
312	రసగం.	రసగంగాధరము.
313	విక్ర.	విక్రమోర్వశీయము.
314	వేణీ.	వేణీసంహారము.
315	శాకుం.	అభిజ్ఞానశాకుంతలము.
316	శిశు. వ.	శిశుపాలవధము.
317	సం. కిరా.	కిరాతార్జునీయము.
318	సం.కు.సం.	కుమారసంభవము.
319	సం.చంరా	చంపూరామాయణము.
320	సం. దశ.	దశకుమారచరితము.
321	సం. నైష.	నైషధీయచరితము.
322	సం. పం.	పంచతంత్రము.
323	సం. ప్ర.	ప్రబోధచంద్రోదయము.
324	సం.భర్తృ.	భర్తృహరిసుభాషితము.
325	సం. భాగ.	భాగవతము.
326	సం. భార.	భారతము.
327	సం.రఘు.	రఘువంశము.
328	సం.రామా.	రామాయణము.
329	సం.సా.ద.	సాహిత్యదర్పణము.
330	హి. దే.	హితోపదేశము.
331	త. చం.	తత్త్వచంద్రిక.

కావ్యములు

332	ర. వం.	రఘువంశము
333	కు. సం.	కుమారసంభవము
334	మే. సం.	మేఘసందేశము
335	భారవి	భారవి
336	మురారి	మురారి

(మిగతవి స్పష్టము.)

పదముల పట్టిక

అక్షరాది	శబ్దరత్నాకరము 5873		ఆంధ్ర వాచస్పత్యము - 12309								
	సం. పదములు	తెనుఁగు పదములు	సం. పదములు	తెనుఁగు పదములు	అకములు	పారిభాషికములు	జాతీయములు	శాసన పదములు	ఆంగ్ల పరిభాష	వాడుక	లోకోక్తులు
అ	1521	855	2800	1323	254	833	8	....	47	20	14
ఆ	626	260	062	475	69	259	5	3	23	18	8
ఇ	61	261	182	432	14	48	2	19	27	3	9
ఈ	29	119	56	183	6	3	2	0	0	0	2
ఉ	619	273	933	400	14	137	8	24	1	8	2
ఊ	36	102	83	132	3	22	....	....	....	1	....
ఋ	29	....	65	....	....	....	....	....	....	....	....
ౠ	....	....	1	....	....	....	....	....	....	....	....
ఌ	....	....	1	....	....	....	....	....	....	....	....
ౡ	....	....	1	....	....	....	....	....	....	....	....
ఎ	....	353	....	645	3	32	6	5	112	7	6
ఏ	44	160	142	218	14	63	3	2	29	3	3
ఐ	20	20	41	27	9	5	1	3	7	0	0
ఒ	....	308	....	445	3	15	5	8	5	3	5
ఓ	15	110	49	150	....	11	....	3	20	....	....
ఔ	34	18	66	15	2	5	....	....	7	1	....
క	1192	706	3956	2904	357	229	58		17	124	5
ఖ	125	0	342	0	5	9	0		0	2	0
గ	124	4	432	2	9	15	0			22	6
ఘ	460	1061	1322	1623	160	127	14			207	0
ఙ	89	0	208	0	16	13	1			6	0
చ	0	0	2	0	0	0	0			0	4
ఛ	231	686	800	982	114	55	23			49	2
జ	0	554	0	830	10	0	5			8	0
ఝ	53	0	135	0	8	5	0			2	1
ఞ	296	125	640	195	51	20	1			10	1
ట	0	545	0	600	0	0	0			20	
ఠ	23	0	65	0	8	1	0			2	
డ	0	0	1	0	0	0	0			0	
ఢ	9	50	28	55	0	0	0			35	
ణ	2	16	3	22	0	1	0			6	
త	26	156	36	166	3	0	1			46	
థ	6	0	6	4	0	0	0				
ద	0	0	0	0	0	0	0				
	8704	9663	18927	16283	1654	3351	183	67	573	967	

ఆంధ్ర వాచస్పత్యమును గుఱించి పండితాభిప్రాయములు

విమర్శకాగ్రేసర కాశీభట్ల బ్రహ్మయ్య శాస్త్రిగారు

"ఇందున్న విశేషములన్నియు నితరనిఘంటువులలో లేవు. పెక్కేల? ఇది సర్వస్వమును గలవు. దీనిని నిఘంటు సామాన్యముగా నెంచఁ దగినదికాదు. శబ్దార్థ సర్వస్వ మనవచ్చును. తారానాథ తర్కవాచస్పతిచే విరచింపఁబడిన వాచస్పత్యమువలెఁ దెనుఁగున నీయది యుపయోగించుననుటకు సందియమింతయు నుండ నేరదు. కావున దీనిని శబ్దకల్ప ద్రుమమని చెప్పవచ్చును." — (పీఠికనుండి)

జొన్నలగడ్డ సత్యనారాయణమూర్తిగారు, యం. ఏ., బి. యల్.,

".....రత్నాకరమున బ్రవేశించు ధృతిశాలివలె భాషాణ్ణవమునఁ బ్రవేశించునాతఁడే భావార్థరహస్యముల నెఱుఁగఁ జాలును. గభీరత్వమును హృదయంగమ మొనరించుకొనఁగలుగును. ఆంధ్ర వాచస్పత్యకర్త యీ యుత్కృష్ట కర్తవ్య మును నిర్వహించిరి. ఏదేని శాస్త్రమునకు అర్థము చెప్పవలసిన సందర్భమున దానినెఱిఁగించి ఆ శాస్త్రమునకు సంబంధించిన బహుళ విషయములను పూసగ్రుచ్చినట్లు వీరు తెలిపిరి. వివిధశాస్త్రములను చదువనివారు ఈ మహాగ్రంథమును పరిశీలించి రేని వాని విశేషములను కన్నులకు కట్టినట్లు కట్టెమటుఁ గాంచఁగలరు..... వైజ్ఞానిక మహీరుహమిది ....." — (సింహావలోకనమునుండి)

కట్టమంచి రామలింగారెడ్డిగారు, యం. ఏ.,

"ఈ మహోద్గ్రంథము కారణముగ తమకు నమర్త్యకీర్తి సంఘటిల్లు ననుటకు సందేహములేదు."

భారతీతీర్థప్రధాని : బుర్రా శేషగిరిరావుగారు, యం. ఏ.,

"శబ్దనిర్వచనములు చాల జ్ఞానదాయకములుగ నున్నవి. విజ్ఞాన సర్వస్వమువలె నుపయోగించును."

గిడుగు రామమూర్తి పంతులుగారు

"మీ నిఘంటువు శ్రీ సూర్యరాయాంధ్ర నిఘంటువును మించియున్నది."

శ్రీ చిరంతనానందస్వామివారు, శ్రీరామకృష్ణమఠము, చెన్నపురి.

"నేను వ్రాసి ప్రకటించిన శ్రీ వివేకానంద జీవితచరిత్ర రచనకు దయతో మీరొసంగిన 'ఆంధ్రవాచస్పత్య' మింతయు నాకుఁ దోడ్పడినది".

జటావల్లభుల పురుషోత్తంగారు, యం. ఏ., ప్రిన్సిపాల్, సంస్కృత కళాశాల, కొవ్వూరు.

"ఏతన్నిఘంటునిర్మాణమువలన మీ రాంధ్రుల శాశ్వత కృతజ్ఞతకుం బాత్రులైతిరి..."

దువ్వూరి జగన్నాథ శర్మగారు

"భళీ! ఇదివఱకుఁ బ్రకటితములైన నిఘంటువులకేకాక శ్రీ సూర్యరాయ - వావిళ్లాది రాఁగల నిఘంటువులకుఁ గూడ పర్యాయపద సూచీకరణమందైతే తమ నిఘంటువు మాతృస్థానము కాఁగలదని నా నమ్మకము."

కొమాండూరి శతకోపంగారు, యం. ఏ., బి. యల్.,

"...ఆంధ్రవాచస్పత్యములో అన్న తెలుఁగు పదములు పూర్వసాహిత్యపు శబ్దములనే గాక ఇప్పటి జనుల వాడుక పదములనుగూడ చేర్చినారు. ఒకే శబ్దమునకు సంస్కృతములోను తెలుఁగులోను గల వివిధార్థము లన్నిటిని చూపినారు. ఆవశ్యకమని తోచినచోట ఉదాహరణలను (క్లుప్తముగానే) ఇచ్చినారు. వైజ్ఞానిక పారిభాషిక పదముల కెన్నిటినో కామశాస్త్రిగారి నిఘంటువులో చేర్చుట ఈ వైజ్ఞానిక యుగములో చాల ఉపయోగకరమైనది. ఇందులో సంస్కృతాంధ్ర శబ్దముల సంఖ్య క్రిందటికన్న చాల హెచ్చినది. కొత్తగ కొన్ని మాండలిక పదములును చూపఁబడినవి. ఇది ఒక విధముగా గీర్వాణాంధ్రపదముల కొండంటి కోశమని చెప్పవచ్చు....".

జనమంచి సీతారామస్వామిగారు

"ఆంధ్ర వాచస్పత్యము ఆంధ్రగీర్వాణ భాషా వైశారద్యమునకు నిదర్శనమై పండితులకుఁ బరమ మిత్రమై, విద్యార్థులకుఁ గామధేనువై, కళాశాలలకుఁ బెన్నిధానమై, పాఠశాలలకుఁ జింతామణియై, యాంధ్రహస్తముల కమూల్యభూషణమై, గ్రంథాలయములకుఁ గల్పతరువై, నిఘంటువులకు శిరోరత్నమై విరాజిల్లునని విశ్వసించుచున్నాను."

గంటి లక్ష్మీనారాయణగారు

"పూర్వ నిఘంటువులవలె యిది మనుష్యమాత్రులుగాక యే ఋషులో, యే దేవతలో వ్రాసినదన్నను నమ్మదగ్గదే."

గరిమెళ్ల వేంకటరామమూర్తిగారు

"ఇట్టి కార్యదీక్షా ధురంధరులగు మీకును మీ యాంధ్ర వాచస్పత్యమునకును గృపాళుఁడగు నప్పరమేశ్వరుఁడు చిరతరాయుస్సమృద్ధులఁ బ్రసాదించి సంరక్షించుగాత!..."

మంత్రిప్రగడ నరసింహం పంతులుగారు, బి. ఏ., బి. యల్.,

"ఎన్ని కష్టములకైన ఓర్చి నిఘంటువును పూర్తిచేయుట చాల శ్లాఘనీయము."

కావ్య పురాణతీర్థ, విద్వాన్ : జనమంచి వేంకటసుబ్రహ్మణ్యశర్మగారు

మ. జననం బొదిగఁ బెంచినట్టి జనని, న్సద్భక్తితో వందనం
బును గావించి నిఘంటు రత్నము మదిం, బూజ్యుల్ప్రశంసింపఁ బే
ర్మిని శ్రీ శ్యామల కామశాస్త్రి! కృతిసం, తృప్తిం దదంఘ్ర్యంకితం
బును గావించిన ధన్యమూర్తివి నినుం, బోలంగ లేరెవ్వరున్.

గోరుగంతు అచ్యుత సూర్యనారాయణశర్మగారు

మ. ఎవరే శబ్దము నెట్లు వాడిరొ యటం, చేకాగ్రచిత్తంబుతోఁ
గవిరాడ్గ్రంథములన్ విమర్శనముగా, గాలించి తత్సార భూ
తవచోరత్నములన్ని యేర్చి మనయాం, ధ్రంబందుఁ గోశంబు నిం
త వివేకంబున వ్రాసినారె యెవరై, నన్నమున్ను విద్వన్మణీ!

ఇత్యాదు లింకను గలవు.

శ్రీ

ఆంధ్రవాచస్పత్యము

య

య, ఒక యక్షరము.

యంత, సం. వి. ము. పుం. 1: చూ, సారథి; 2. చూ, హస్త్యారోహుఁడు.

యంత్రణము, సం. వి. ఆ. న, అ. స్త్రీ. 1: చూ, బంధనము: 1; 2. రక్షణము: చూ, సంరక్షణము; 3. నియమనము: చూ, సత్యము. 1.

యంత్రపాతిథము, సం. వి. అ. న. = జంతిక. యంత్రిక: చూ, హోళిగ (భక్ష్యము. 1—౭౬).

యంత్రము, సం. వి. అ. న 1. = జంతరము. కీలుపనిముట్టు. సులభముగ చేయఁదగిన సాధనము,(తె).-బిస,జంతరము-జంత్రము; 2. బీజాక్షరచక్రము; 3. జంతి కలుచేయు గొట్టము; 4: ఘరట్టము, చక్రికాయంత్రము. (తె.)-తిరగలి తిరుగలి—తిరుగల్లు, జక్కి-; 5=ఏతము—ఏతాము: (చూ, తలము (2)); పుం. 6. ఎండ్రి, పీత: చూ, హరిలాంఛనము; వా 7. మంత్రతంత్ర యంత్రములు మూఁడింటిలో నొకటి. (యంత్రము=యుక్తి, తంత్రము=పని, మంత్రము = మంతరము, మంతు); 8. కంటికి చూపకయే చేయుదగా. 9. కంటికి చూపుచు చేయుదగా; 10. జంతరము-జంత్రము, తిరుగుడుచీలలోనగు పనిముట్లగుంపు; చూ, హిండనము. 2.

యంత్రించు, సం. స. క్రి. యంత్రణముచేయు.

యంత్రిక, సం. వి. ఆ. స్త్రీ =జంతిక: చూ,యంత్రపాతితము.

యంత్రికి, సం. వి. ఈ. స్త్రీ.=జడ్డిగము. విడతకు మూఁడు గొట్టములు పెట్టి దున్నునది: (తె). జడ్డిగము, జత్తిగె.

యంత్రితము, సం. విణ. కట్టఁబడినది: చూ, సితము. 4.

యకృత్తు, సం. వి. త్. న: కాలఖంజనము, కాలఖండము, కాలేయము. (తె).—కారిజము—కార్జము. మక్క-.

యక్షధూపము, సం. వి. అ, పుం: చూ, సజ్జరసము.

యక్షరాట్టు, సం. వి. ట్. పుం.=జక్కులపేఁడు: చూ,శ్రీదుఁడు.

యక్షసత్వ, అం; చూ, ద్వాదశసత్వలు.

యక్షాక్షి, సం. వి. ఈ. స్త్రీ. గచ్చ*: చూ, సోమరాజి.

యక్షిణి, సం. వి. ఈ. స్త్రీ. = జక్కిని. 1. మాయము, గతించిన వృత్తాంతములను దెలిపెడి యొకవిద్య: చూ, వేడబము. 5; 2. కుబేరునిభార్య: చూ, సహధర్మిణి (భార్య. 1-౧౦); 3. యక్షునిభార్య: చూ. సహధర్మిణి (భార్య. 1..); వా. 4. తమాషా; 5. యుక్తి.

యక్షుఁడు, సం. వి. అ. పుం. (బ. యక్షులు.) 1. పుణ్యజనుఁడు: చూ, దేవతాభేదము.2. కుబేరుఁడు:చూ, శ్రీదుఁడు.

యక్ష్మము, సం. వి. అ. న్. పుం. క్షయము, శోషము, క్షయరోగము: చూ, రోగము. 1. (దగ్గు).

యగణము, అం. ఒకలఘువు + రెండుగురువులు. "మురారీ". చూ, అష్టగణలక్షణము.

యజనము, సం. వి. అ. న. 1. రూ-యజము. యజించుట: అం. 2; చూ, కర్మములు.

యజమానుఁడు, సం. వి. ఆ. పుం.1. గృహపతి, గృహమేధి, గృహయాప్యుఁడు, గృహస్థు, గృహస్థుఁడు, గృహాధిపుఁడు, గృహాయనికుఁడు, గృహి, గేహి, బుఱ్ఱుఁడు. (తె).—ఇంటికాఁపు, ఇంటివాఁడు, ఇలుదొర, ఇలుపేఁడు, కాఁపు, గేస్తు-గేస్తుఁడు-గ్రస్తు, మనికిపేఁడు. (మిగతవానికిఁ చూ, స్వామి. 1."): 2. చూ, యజ్ఞకర్త; వా. విణ. 3; మేష్ఠరు, మేస్త్రీ; 4. అధికారి: చూ, స్వామి. 3.

యజించు, సం. ఆ. క్రి. రూ-యజియించు. 1. యజ్ఞముచేయు; స. క్రి. 2. అర్చించు. పూజించు: చూ, సమర్పించు.

యజియించు, —పై.—(అర్చించుటకు. కాశీ. 3, ఆ. 81.)

యజుర్వేదము, అం. యజుర్వేదమునకు మొట్టమొదట ౨౭ శాఖలు ఏర్పడినవి. అందు ౧౨ కృష్ణ యజుశ్శాఖలు, ౧౫ శుక్లయజుశ్శాఖలు. కృష్ణయజుశ్శాఖలుపశాఖలతో గలిసి క్రమముగా ౮౬ అయినవి. అందుచే యజుశ్శాఖలమొత్తము ౧౦౧ అగుచున్నవి. కృష్ణయజుశ్శాఖాప్రవర్తకులు చరకులు. వారివలన నేర్పడిన శాఖాభేదములు. ౧౨-చరక, ఆహ్వారక, కఠ, ప్రాచ్యకఠ, కపిష్ఠలకఠ, చారాయణీయ, వారాయణీయ, వార్తాన్తవీయ, శ్వేతాశ్వతర, ఔపమన్యవ, పాతాండవీయ, మైత్రాయణీయ అనునవి. శుక్లయజుశ్శాఖా ప్రవర్తకులు వాజసనేయులు, ప్రాచ్యోదీచ్య నైరుత్యులయిన వారివల్ల నేర్పడిన శాఖాభేదములు ౧౫—వాజసనేయ, జాబాల, బౌద్ధాయన, కాణ్వ,మాధ్యందిన, శాఫేయ, తాపనీయ,కపోల,పౌండరవత్స, ఆవటిక, పరమావటిక, పారాశర, వైజేయ, అద్ధ, బౌధేయ అనునవి. మొత్తమీ ౨౭ను యజుర్వేదమునకు సంబంధించిన, ప్రధాన శాఖలు. ఇత్యాది: యజుస్సు-యాజ్య.

యజుస్సు, అం. రూ-యాజ్య: చూ, యజుర్వేదము.

యజ్ఞకర్త, అం: ఆదేష్ట-ఆదేష్టృఁడు, ఉద్గాత ఋషిరుఁడు, ఋత్విజుఁడు, యజమానుఁడు. యష్ట, యాజకుఁడు, ప్రతి (తె).—జన్నపు బొజ్జ. (చూ, ప్రతి. 2.)

యజ్ఞపురుషుఁడు, సం. వి. అ. పుం: చూ, విష్ణువు. 1.

యజ్ఞము, సం.వి.అ.పుం.=జన్నము : 1. అంతరము,అక్షరము,

అధ్వరము, అభిషవము, ఆహవనము, ఆహావము, ఇజ్య, ఇష్టము, ఇష్టి, ఉదుంబరావతి, కుండపాయ్యము, క్రతువు, గోవు, జ్యోతి, తీర్థము, ధర్మము, ధృతి, ప్రయాగము, మఖము-మఘము. మన్యువు. మేధము, యాగము, వితానము, సప్తతంతువు, సవము, స్వరువు, హవము, హోమము. (తె.)-జన్నము, వేలిమి-వేల్మి, వ్రేల్మి.తద్విశేషములు -౧. అగ్నిష్టోమము, ఉక్థ్యము, సోమయాగము; ౨. అతిరాత్రము' ౩. అశ్వమేధము, ఆశ్వాతరము; ౪. ఏకరాత్రము; ౫: క్రతురాజము, క్రతూత్తమము;౬: క్షేమవతి-క్షేమవతీష్టి; ౭; గోమేధము, గోసరము; ౮: చాతుర్మాస్యము; ౯: (చూ, తర్పణము); ౧౦: దర్శము; ౧౧: పాఠము, బ్రహ్మాయజ్ఞము; (తె.) చదువు; ౧౨: పుత్రకామేష్టి; ౧౩: ప్రవర్గ్యము; ౧౪: ప్రాజాపత్యము; ౧౫:చూ,రాజసూయము; ౧౬: (చూ, మహాయజ్ఞములు.); ౧౭: (చూ, క్రతుచతుష్టయము); ౧౮; గ్రామముకావలెనను యజ్ఞము: — ఉపచాయ్యము.

యజ్ఞములు, అం: (చూ, మహాయజ్ఞములు.) వాడుకయందు.- వేదపఠనము, వైశ్వదేవము, అతిథిపూజ, పితృతర్పణము, భూతబలి (5).

యజ్ఞసూత్రము, సం. వి. అ. న: ఉత్తరీయము, ఉపవీతము: పవిత్రము, బ్రహ్మసూత్రము, యజ్ఞోపవీతము. (తె.)—ంజిందియము-ంజిందెము-ంజిన్నిదము, పోచ; తద్వి.-౧. మెడను దండవలె వ్రేలెడు ంజిందియమునకు — కంఠలంబితము, నివీతము, సంవీతము; ౨. కుడిబుజ్జము మీఁదుగా యెడమ పార్శ్వమున వ్రేలెడు ంజిందెమునకు—ప్రాచీనావీతము: ౩. ఎడమబుజము మీఁదుగా కుడిపార్శ్వమున వ్రేలెడు ంజిందెమునకు-ఉపవీతము; ౪. పెండ్లిజిందెమునకు-వెంటిజిందెము. (ఉత్తరంజిందెము అని వాడుక) (చూ, సూత్రము. 1.)

యజ్ఞవహ్ని, సం. వి. ఇ. పుం. ఉద్భవము, యాగాగ్ని: చూ, వహ్ని. 1.

యజ్ఞాగ్ని, —వై—

యజ్ఞాంగము, సం. వి. అ. పుం: చూ, మేడి*.

యజ్ఞియము, సం.వి.అ.పుం.1,= జన్నియ-జన్నె. ముంజిదర్భ*: చూ. హరిత. (తృణము. 1.); 2. ద్వాపరయుగము : చూ, యుగములు; 3: చూ, గంగి. 3; 4 = జన్నియ-జన్నె. యజ్ఞమునకు హితమైనది, దేవతార్పితము.

యజ్ఞోపవీతము, సం. వి. అ. న. = ంజిందియము-ంజిందెము— జిన్నిదము, 1: చూ, యజ్ఞసూత్రము; అం. 2: చూ, ఉపచారములు. 1.

యజ్వ, సం. వి. న్. పుం. విధ్యుక్తముగా యజ్ఞముచేసినవాఁడు. (ఆంధ్ర వాచస్పత్యకర్తయొక్క- పితామహుని కగ్రజుఁడు కొండు యజ్వ=కొండు సోమయాజులు): చూ, సోమయాజ.

యత, సం. అవ్య. (యతః) 1: చూ, ఇంక. 2; 2. పాలనము: చూ, రక్షణము; 3. ఏర్పాటు: చూ, సత్యము; 4. పిమ్మట: చూ, వెనుక. 1; 5: చూ, యత్ర. (యత్ = హేతువునందు వర్తించును).

యతనము, సం. వి. అ. న: చూ, రూ-యత్నము.

యతి, అం. 1. పద్యవిశ్రమస్థానము. (యతి ప్రతిపద్యమందలి ప్రతిపాదములోని మొదటి యక్షరము. 'వళిరాద్య' మని నన్నయసూత్రము యతికి విరతి, విశ్రాంతి, విరామము విరమణము, వళి, పడి యని నామాంతరములు, దీనికి విరిగినచోట సరియైన వర్ణము మైత్రినొందును, విడుగుట పద్యమునుబట్టి 5 మొదలు 16 అక్షరములవఱకుండును. యతికి స్వరము ప్రధానము, సమాన వర్ణమయ్యును మిత్రములైన యచ్చులతోఁ గూడనియెడల యతి వేయరాదు. కాకు గీ యతి వేయవచ్చునా యన్న కకార గకారములు మిత్రములైనను వానిపైనున్న ఆ ఈ లమిత్రములుకావు. కావున వేయరాదు. ఇత్యాది. (చూ, యతిమైత్రి); పుం. 2. నియతి: చూ, సత్యము. 1; 3. తాళప్రాణకళా విశేషము: చూ, యతిప్రాణములు; ఇ న్. పుం. 4: చూ, సన్న్యాసి. (వైష్ణవయతికి బ్రహ్మసూత్రము, త్రిదండము. చర్మవస్త్రము, శిక్యము, బ్రుసి, కౌపీనము, కటివేష్టనమును ఉండును): అం. 5: చూ, జన్యతాళములు.

యతిప్రాణములు, అం. (యతి): సమము, స్రోతోవహము, గోపుచ్ఛము, యవమధ్యము, వేదిమధ్యము, విషమము (6), మఱియు పిపీలికా యతితో (7): చూ, తాళప్రాణములు (వీని వివరములకు 'సభారంజిని' యను పొత్తము(జూడనగు)

యతిమైత్రి, అం: "అ ఆ ఐ ఔ, హ, య; ఇ ఈ ఋ ౠ ఎ ఏ; ఉ ఊ ఒ ఓ; క ఖ గ ఘ; చ ఛ జ ఝ ఞ ళ ష స; ట ఠ డ ఢ; త థ ద ధ; ప ఫ బ భ వ; ల ఱ; ఌ ౡ ర ఋ ౠ ఱ ఌ ౡ. ఏ హల్లయినను వానివత్తులతో మైత్రి నొందును. వర్గాంత్యమందలి యను నాసికములకుఁ బూర్వపు నాల్గక్షరములును ముందు బిందువు గలవయ్యేనేని మైత్రి గలవి. అనఁగా ంట, ంఠ, ండ, ంఢ, లకు (ణ) ంత, ంథ, ంద, ంధ లకు (న) ంప, ంఫ, ంబ, ంభ లకు (మ) మిత్రము లనుట. ట ఠ, వర్గములు ముందు సున్నగల్గి మిత్రములు. ఉ ఊ ఒ ఓ లంగూడిన వ ఫ బ భ మిత్రములు. సంయుక్తాక్షరము లున్నచో నిచ్చవచ్చినట్టి వర్ణమునకు యతి వేయవచ్చును. క్ష్మ దీనిలో క, ష, మ గలవు గావున 'శా' ను బట్టి కఖగఘ లు 'షా' ను బట్టి శ ష స చ ఛ జ ఝ ళ లు 'మాముడి'ని బట్టి మ యును జెల్లును. యతి ప్రతిపద్యమున కుంగావలయు. భీమన ౧౦, అనంతుఁడు ౨౦, మఱొక్కరు 27 ననిరి తుదకప్ప కవియతులు 4 విధములు స్వర, వ్యంజన, ఉభయ. ప్రాస యతులునని. స్వర. 7, వ్యంజన 21, ఉభయ 12, ప్రాస. 1. మొత్తము 41 యనియె. వీనికి వేర్వేరఁ బేరులున్నవి" (చూ, యతి. 1.)

యతులు, అం. 1. (చూ, యతి. 1, యతిమైత్రి): 2: చూ, యతిప్రాణములు.

యత్నము, సం. వి. అ. పుం. 1 = జతనము, రూ-యతనము,

ప్రయత్నము: చూ, సన్నాహము. 2; అం; 2. (నాటక లక్షణమున) ఫలార్థము పనిచేయుట.

యత్నించు, సం. అ. క్రి: చూ, సమకట్టు. 2.

యత్నేకృతేయదినసిధ్యతికోఽత్రదోషః, న్యా. ప్రయత్నము చేసినను గార్యము సిద్ధింపకున్న దోషమేమి?

యత్ర, సం: అవ్య: యత, క్రుత, కృ, క్వ. (తె.)—ఎందు, ఎక్కడ, ఎగ్గడ-ఎగ్గెడ, ఎచట-ఎచటు—ఎచొట—ఎచొటు-ఎచోటు-ఎచ్చట-ఎచ్చటు-ఎచొచ్చట-ఎచొచ్చటు-ఎచోచ్చె-ఎచోచ్చట-ఎచోచ్చటు-ఎట-ఎటు-ఎటులు, ఎయ్యెడ-ఏకడ, ఏడ, ఏచోట: తద్వి.—ఎచోచ్చటికి అనుటకు (తె.)—ఎందులకు, ఎచోచ్చటికి ఏల-ఏలా.

యత్రాకృతి స్తత్రగుణాభవంతి, న్యా రూ-నహ్యాకృతి స్సుసదృశం విజహాతివృత్తమ్, న్యా. అందమున్నచోట జందమును జక్కగనేయుండును.

యథా, సం. అవ్య. పోలికయందు వర్తించును. "తస్యార్తవ్యయ థౌషధం" (వత్, వా, యథా, తథా, ఇవ, ఏవం ఈ ఓ ను పోలికయందు వర్తించు) (చూ, సమానము. 2.)

యథాకామి, సం.వి ఇ.పుం. రూ-యాథాకామి-యథాకామ్యము-యాథాకామ్యము, స్వేచ్ఛావృత్తి.

యథాకామ్యము, సం. వి. అ. న. —పై.—

యథాజాతుడు, సం. విణ. 1. ఎఱుకలేనివాడు; వా. 2. మూర్ఖుడు: చూ, స్తబ్ధుడు.

యథాతథమ్, సం. అవ్య. సత్యమందు వర్తించును: యథార్థమ్.

యథానామతథాగుణః, న్యా. పేరెట్టిదో గుణమును నట్టిదే.

యథాపితాతథాపుత్రః, న్యా. తండ్రియెట్టివాడో తనయుడును నట్టివాడు.

యథాభావస్తథాదేవః, న్యా. భావమెట్టిదో దేవుడును నట్టివాడే.

యథాయథమ్, సం. అవ్య. తమతమవస్తువు లను నర్థమందును, తాముతామను నర్థమందును వర్తించును. "యథాయథంపలా యంతః": యధాస్వమ్.

యథాయథలు, సం. అవ్య. బ: చెల్లాచెదరు—చెల్లచెదరు. జై. 7. ఆ 103:

యథారాజా తథాప్రజాః, లో. రాజెట్లుండునో ప్రజలట్లుందురు. "ఉదా:—భూనాథుండు సాధుచరిత్రుండయ్యేనేఁ బ్రకృతి వర్గంబట్లగు. యథారాజాతథాప్రజా,యని నీతికోవిదులు వక్కాణింతురు." (నీతిచంద్రిక.)

యథార్థమ్, సం. అవ్య: చూ, యథాతథమ్.

యథార్థము, సం, విణ. ఉన్నరూపు: చూ, సత్యము. 1.

యథార్థవర్ణుడు, సం. వి.అ.వుం. చారుడు: చూ, వేగువాడు.

యథార్థవాదీ లోకవిరోధీ, న్యా. యథార్థమును బలుకువాడు లోకవిరోధి.

యథార్హవర్ణుడు, సం. వి. అ. పుం. —పై.—

యథాసంఖ్యము, అం: (చూ, యథాసంభవము): చూ, అలంకారము. 3. (చెప్పిన వరుసదప్పక యన్వయించుట. ఉదా.—శత్రుమిత్రుల భజించి రంజించితివి.)

యథాసంభవము, అం.—పై.—

యథాస్వమ్, సం. అవ్య: చూ, యథాయథమ్.

యథేచ్ఛిత, సం. వి. ఆ. స్త్రీ. ఇచ్ఛొప్పు: చూ, స్వైరిత. (చూ, స్వేచ్ఛ.)

యథేచ్ఛము, సం. క్రి. విణ, అ. న. ఇచ్ఛవచ్చినట్లు. యథేష్టము: చూ, స్వేచ్ఛ.

యథేష్టము, —పై.—

యథేప్సితము, సం. విణ. యథేష్టమైనది: చూ, స్వేచ్ఛ.

యదార్థకము, సం. అవ్య: ఎపుడు—ఎప్పుడు-ఎప్డు, ఎన్నడు.

యది, సం. అవ్య. చేత్, ఇటువలెనైన అనునర్థమందు వర్తించును. "శుచిమనోయద్యస్తి తీర్థేనకిమ్" (చేత్ నకు.—"సత్యంచేత్తపసాకిమ్.") చూ, చేత్.

యదివ, సం. అవ్య: చూ, యద్య.

యదిహృదయ మశుద్ధంతస్య సర్వం విరుద్ధమ్, న్యా. హృదయ మశుద్ధమయ్యేనేని వానికి సర్వమునువిరుద్ధముగానేతోఁచును.

యద్గతం తద్గతంగతమ్, న్యా. పోయినది పోయినదే. అనఁగాఁ దిరిగి రాదన్నమాట.

యదృచ్ఛ, సం.వి.ఆ.స్త్రీ. విచ్ఛలవిడి వర్తించుట: చూ, యథేచ్ఛ.

యదృచ్ఛాభిజ్ఞుఁడు, సం. వి. అ. పుం. డబ్బాటు సాకిరి: చూ, సాక్షి.

యద్య, సం. అవ్య. యదివ: చూ, అహో. 2.

యద్యథావర్తతేతస్య తథాత్వం భాతిమానతః, న్యా, ఏదిదేనితో కలసి వర్తించుచున్నదో దానికారూపము కలుగుచున్నది. నీరు ముత్తెపుచిప్పలోపడి, ముత్యముయొక్క ఆకారమును పొందుదును అనురీతి.

యద్యర్థకము, అం. ఏని, ఒండె, అయినను అనునవి.

యద్వివాహ స్తద్గీతగానమ్, న్యా. పెండ్లెట్టిదైన వాద్యముకూడ నట్టిదేయుండును. అట్లే, పురాణములలో ఏదేవతను గుఱించి ఒకపురాణముచెప్పునో, దానిలో ఆ దేవతయొక్క మాహాత్మ్యమే ఉండును.

యమకము, సం. వి. అ. న. 1: చూ, యమళము; పుం. 2: చూ, సంయమము. 1; అం. 3: చూ. శబ్దాలంకారములు. (అర్థభేదముగల శబ్దపునరావృత్తి. ఇందు పదయమకము, పాదయమకము, ముక్తపదగ్రస్తము, సింహావలోకనము లోనగు భేదములున్నవి. ౧. పదయమకము.—"మాధవుండు ధీరోద్యాన మాధవుఁడు." ౨. పాదయమకము.—"ఔరామాధవయజ్వకు। మారామను మదన సమర మాధుర్యుఁడవై। ధీరావిటార్య యేలితి। మారామను మదన సమర మాధుర్యుఁడవై." ౩. ముక్తపదగ్రస్తము.—విడిచిన పదమును గ్రహించుట. అనఁగా విడిచిన పదమే మరల యవ్యవధానముగా మరల పురలవచ్చుట. "మేరుధరాధరధీరా। ధీరాఖ్యానందకర." "వానికీర్తి లోకమాక్రమించు, మించును మించుతేజంబు, జంబునదీ జంబూలంబుం బోలుఁడనుకాంతిచే నాతఁడు రంజిల్లు, జిల్లుల్వడఁజేయు మదనుని గర్వంబురూపు, రూపుమాపు శత్రుయశంబుల నాతనిశక్తి." ౪. సింహావలోకనము.—(పద్యము మొదలి

మాట తుదనుగూడ వచ్చుట) "మనవేల గైకొనవుర। మ్మనవే ప్రార్థింతు లేదొ మఱినేరనుసు। మ్మననే యెంతయుఁజెప్పిన। వినవేటికి నాదుమొఱ్ఱవినిపొమ్మనవే." చూ, అలంకారము. 8.)

యమకింకరుఁడు, సం. విణ: చూ, బేతాళుఁడు.

యమకీటము, సం.వి. అ,పుం.కుమ్మరపురుఁగు: చూ,పురుగు.

యమధాటి, సం. వి. ఈ. స్త్రీ.=జముదాడి—జంఝాళి. కటారి: చూ, రిష్టి. 2.

యమధారము, సం. వి. అ. పుం. ఇరుప్రక్కల వాదరగలక త్తి: చూ, రిష్టి. 2.

యమపట్టిక, మి, వి: చూ, అగ్రసంధాని.

యమపత్ని, సం. వి ఈ. స్త్రీ. ఐరావతి. యమునిభార్య: చూ, సహధర్మిణి (భార్య. 1.)

యమము, అం. రూ —యామము: చూ, యోగాంగములు (అంగము. 8).

యమరాట్టు, సం. వి. జ్. పుం: చూ, యముఁడు.

యమస్వస, సం. వి. ఋు. స్త్రీ. చూ; పార్వతి.

యమళచ్ఛదము, సం. వి. అ. న. ఏఱుజాజి:* చూ, సుభిక్ష.

యమళము, సం. వి. అ. న. 1.=జమిలి, జంట: రూ—యామళము; చూ, యుగళము; పుం. 2.=యామము. చాలించుట. హింసాదులవలన నుడుగుట; అం. 3: చూ, యోగాంగములు. (శరీరమునే సాధనముగా గలిగినది.)

యమళశకునులు, వా. సం. వి. అ. పుం. బ: చూ, యుగళశకునులు.

యమళాష్టక, భైరవతంత్రము. అం: చూ, తంత్రములు.

యమళిక, సం. వి. ఆ. స్త్రీ=జమళిక—జమలిక. చర్మవాద్య విశేషము: చూ, వీణ.

యమి, సం. వి. న్. పుం. 1. ముని: చూ, సన్న్యాసి; 2. అంచు; చూ, హంస. 1.

యమించు, సం. స. క్రి. 1. అణఁచు: చూ, సమ్మర్దించు. ప్రినుకు. 3); 2. పీడించు: చూ, సమ్మర్దించు.

యముఁడు, సం. వి. అ. పుం. 1.=జముఁడు. రూ—యాముఁడు—యమరాట్టు: (యమునికిని తద్విశేషాదులకును గల పర్యాయపదములకు "చూ, హరి. 5.") 2. శని: చూ, శని: (చూ, గ్రహములు.)

యమున, సం. వి. ఆ. స్త్రీ. 1.=జమున. యమునానది. (యమునితోఁగూడఁ బుట్టినది) చూ, నది; 2: చూ, పార్వతి.

యమునాభ్రాత, సం. వి. ఋు. పుం. జమునసైదోడు: చూ, హరి. 5.

యమువు, సం. వి. ఉ. పుం. 1. అశ్వమేధయాగ దీక్షితునిచే విడువఁబడిన గుఱ్ఱము: చూ, హయము; 2. గుఱ్ఱము; చూ, హయము.

యవకము, సం. వి. అ. పుం. రూ—యావకము. 1. ఐ. అలసందెలు: చూ, ధాన్యము; 2. కాఱుమినుము: చూ, మినుము.

యవక్యము, సం. విణ. యవలుపండునది (పొలము) యవ్యము, షష్టిక్యము: చూ, హరిప్రియ. 2 (భూమి. 1.)

యవక్రాంతము, అం: చూ, తానములు (సహీనస్థానములు.)

యవక్షారము, సం. వి. అ. పుం. 1—రూ-యవాక్షారము, యవాగ్రజము, పాక్యము, యవల వలనఁ గలిగినఉప్పు: చూ, లవణము. 1; అం. 2: చూ, క్షారములు. యవతిక్త: చూ, మహాతిక్త.*

యవనము, సం. వి. అ. పుం. పఠానులదేశము: చూ, సీమ. (1) (దేశములు.)

యవనిక, సం. వి. ఆ. స్త్రీ. 1. అడ్డపాటు: చూ, స్థగనము (ఇది విచార్యము); 2.=జవనిక, సీను, తెరచీర; చూ, వస్త్రము; 3. తెర, మఱుఁగుచీర; చూ, వస్త్రము.

యవనుఁడు, సం. వి. అ. పుం. 1. యవనదేశీయుఁడు; 2: తురుష్కుఁడు, మ్లేచ్ఛుఁడు, మహమ్మదీయుఁడు. (తె.)—తురక, మలక, మెంచ.

యవఫలము, సం. వి అ. పుం. 1. కొడిసె*: చూ, వత్సకము; 2. చూ, వెదురు*.

యవమధ్యము, అం. చూ, యతిప్రాణము.

యవలు, సం. వి. అ. పుం. ఐ =జవలు: చూ, ధాన్యము. ఇ.

యవవరాహన్యాయము, న్యా. అడవిపంది చేనుమేయఁగా నూరఁబంది చెవులుఁగోసెననినరీతి.

యవసము, సం, వి. అ, పుం. రూ—యావసము. ఘాసము, బాలతృణము: చూ. తృణము.1. (గడ్డివామిఅని కొందఱు).

యవాఃప్రకీర్ణనభ: తిళాలయ:, న్యా. యవలనుజల్లఁగా వరి పండదు. పూర్వజన్మమునఁ బాపము నేసియుండఁగా నేఁడు తత్ఫలమే కలుగునుగాని పుణ్యఫలము కలుగదు.

యవాగువు, సం: వి. ఊ. స్త్రీ. =జావ, నూకల గంజి (అని కొందఱు); చూ, సాదము. (1).

యవాగూగర్తప్లవనన్యాయము, న్యా.గంజిగుంటదాఁటెననినరీతి.

యవాగ్రజము, సం. వి. అ. పుం: చూ, యవక్షారము.

యవాద్వయము, అం. నల్లావాలు, తెల్లావాలు అని ద్వివిధము.

యవాని, సం. వి. ఈ. స్త్రీ. 1: రూ-యవానిక, అజమోద, అజమోదిక, అజామోద, అజామోదము, ఉగ్రగంధ, గంధదళ, బ్రహ్మదర్భ. (తె.)—కురాసాని యోమము. తద్విశేషము-ని. ఓమమునకు-కారవి, ఖరాశ్వ, ఖరాహ్వము, గంధదళ, గంధపత్రి-గంధపత్రిక, తీక్ష్ణగంధ, తీవ్రగంధ, దీపకము—దీప్యకము—దీప్యము, భూతికము—భూతీకము, మయూరము, యవాని-యవానిక. (తె.)—ఓమము-వాము. (చూ, వాము. 2.) విణ: 2. వడిగలది: చూ, వేగము. 3.

యవానిక, సం. వి, ఆ. స్త్రీ: చూ, రూ-యవాని. 1. (మఱియు తద్విశేషమునకున్ను: చూ, రూ-యవాని. 1.)

యవాసము. సం. వి. అ. పుం. 1. తీఁటకసింద*: చూ, సముద్రాంత; 2. పిన్నరేగటిదూల*: చూ, స్వల్పదురాలభ.

యవీయసి, సం. వి. ఈ. స్త్రీ. 1. చెల్లెలు: చూ, సహోదరి;

2. కొమ్మపొట్ల, కన్యాకుబ్జము*: చూ, సిద్ధకి (పొట్ల).

యవీయసుఁడు, సం. వి. స్. పుం. 1. తమ్ముఁడు: చూ, సహోదరుఁడు; విణ. 2. చిన్నవాఁడు: చూ, శిశువు (చిన్న వయసువాఁడని కొందఱు); 3. ప్రాయపువాఁడు: చూ, యౌవనుఁడు.

యవ్యము, సం. విణ: చూ, యవక్యము.

యశఃపటము, సం. వి. అ. పుం. ధక్కా: చూ, వీణె.

యశము, సం. వి. స్. న. రూ-యశస్సు=అసము, కీర్తి: చూ, సమాఖ్య. 1.

యశస్కరము, సం. విణ. కీర్తిని కలుగఁజేయునది.

యశస్వి, సం. విణ. కీర్తిగల వాఁడు: చూ, గురువు. 14.

యశస్సు, సం. వి. స్. నః=అసము: చూ, రూ-యశము.

యశోవామృత్యుర్వా, న్యా. కీర్తిగాని మరణముగాని, "రణానికి పోతే రెంటిలో నొకటి" అని ఆంధ్రజాతీయము.

యష్ట, సం. వి. ఋు. పుం: చూ, యజ్ఞకర్త.

యష్టి, సం. వి. ఇ. పుం, స్త్రీ. 1. హారముపేట, పేట: చూ, భూషణము. 2-ఋు; 2: చూ, యష్టిమధుకము*; పుం. 3. చేతికఱ్ఱ: చూ, వేత్రము. 1; 4. పెక్క-పుకామ: అం. 5: చూ. ముప్పది రెండాయుధములు.

యష్టిక, సం. వి. ఆ. స్త్రీ. నూఱుపేటల హారము: చూ, హావణిక. 2. (భూషణము. 2.)

యష్టికము, అం: చూ. అసంయుత హస్తములు.

యష్టిధరుఁడు, సం. వి. అ. పుం: ఐష్టికుఁడు.

యష్టిమధుకము, సం. వి. అ. న. రూ-యష్టి, యష్టిమధువు, మధుకము-మధుయష్టిక, అతి మధురము, కంఠశోభని—కంఠశోభిని, క్లీతకము-క్లీతకము.

యా

యాగము, సం. వి. అ. పుం: చూ, యజ్ఞము; అం. 2: చూ, దినాంగములు.

యాగాగ్ని, సం. వి. ఇ. పుం: చూ, యజ్ఞవహ్ని.

యాచకుఁడు, సం.వి.అ.పుం:1.అంచకుఁడు, అర్థి, కుశీలవుఁడు, ప్రార్థకుఁడు, భిక్షకుఁడు, మస్కరి, మార్గణుఁడు, యాచనకుఁడు, వనీపకుఁడు. (తె).—వేఁడువాఁడు. ("చూ, వేఁడువాఁడు"). తద్వి.—ం, ఊరజోగికి.—కర్పటధారి, కర్పటికుఁడు, (తె). ఊరజోగి, జోగి, తలక్రిందుజోగి, తిరిపగాఁడు, తిరిపెగాఁడు, తిరిపరి—తిరిపె, పిచ్చుగుంటివాఁడు, బిచ్చగాఁడు, బిచ్చపుజోగి, 2. కమ్మవారి యాచకునకు.-(తె). పిచ్చుగుంటివాఁడు; 3. విడువనిబిచ్చగానికి.—(తె). తిరిపగొట్టు-తిట్టిపగొట్టు, తిట్టిగొట్టు-తిట్టిగొట్టు, తిట్టి-తిట్టె, బికారి, బికాసి, బికిరాలమారి, లొల్లెగాఁడు. తద్వి,—యోగాభ్యాసముచేయు పురుషునకు.—(సం).-యుక్తుఁడు, యోగి. (చూ, వేఁడువాడు).

యాచకో యాచకస్య శత్రుఃన్యా. (స్పష్టము).

చన, సం.వి.ఆ.స్త్రీ: రూ-యాచ్ఞ,అభిశస్తి, అభ్యర్థనా,అర్దన-అర్థన-హి-అజ్ఞ, విష్ణ, ప్రార్థన, ప్రార్థనము, భిక్ష-భిక్షము, మార్గణ - మార్గణము - మృగణ, యాయావరము, లాలస. (అవ్య)).- అయి, ఊమ్. (తె).- అడుగుకోలు, అడుగుట, ఆటువారము, ఆయవారము - ఆయివారము, జోగ్గు-జోగు, తిరిపము-తిరిపెము-తిట్టిపము, తిట్టిపెము, బికిరము, బిచ్చ బిచ్చము, ముష్టి. వేఁడికోలు-వేఁడుకోలు; తద్వి.—ం. ప్రార్థనకు—ప్రార్థన - ప్రార్థనము. సంజ్ఞపళము (అవ్య)—ఆ, (తె)—అడుగుకోలు: చూ, స్తోత్రము. 1. (చూ, స్తోత్రము.): ఆ. దైన్యముతో యాచించుటకు,— (తె),—మండాటము: 3. వేఁడఁదగినది అనుటకు.—విణ. అర్థనీయము, అర్థ్యము, ప్రార్థనీయము, (మిగతవానికి "చూ, స్తోత్రము").

యాచనకుఁడు, సం. వి. ణ: చూ, యాచకుఁడు.

యాచించు, సం. సం. క్రి. అడుగు; చూ, వేఁడు. 2.

యాచితకము, సం. వి. అ, న. 1. అడిగి తెచ్చుకొనిన వస్తువు (లేక) ఎరవు వస్తువును, ఎరవు, బాకి; చూ, శేషము. 1: 2: చూ, మొక్క-బడి. 2.

యాచితము, సం. వి. అ. న. మరణమునకు సమమైన దుఃఖముగలది గనుక యాచ్ఞాపుత్తి,మృతము:చూ, మృతము.2.

యాచ్ఞ, సం. వి. అ. స్త్రీ; చూ, రూ-యాచన.

యాజకుఁడు, సం. వి. అ. పుం. 1: చూ, యాజ్ఞికుఁడు; 2. ఋత్విక్కు (వసంతాది ఋతువులయందు యాగము చేయించెడు అగ్నీధ్రుఁడు మొదలగు పదియాఱుగురు ఋత్విజులు యాజకులనంబడుదురు.): చూ, ఋత్విజుఁడు. 1.

యాజనము, సం. వి. అ. న. 1. యజింపఁజేయుట; అం. 2: చూ. కర్మములు.

యాజుషము, సం. విణ. యజుర్వేదసంబంధమైనది.

యాజ్ఞ వల్క్యస్మృతి, అం; చూ, స్మృతులు (మూలస్మృతులు.)

యాజ్ఞవల్క్యుఁడు, అం: చూ, శాస్త్రప్రవర్తకులు:

యాజ్ఞికవాలుఁడను బ్రాహ్మణులు, అం: చూ,ఘూర్జరబ్రాహ్మణులు. (ఋగ్వేదులును యజుర్వేదులును కలరు. సూరతులో పీతెగలవారధికముగ నున్నారు.): చూ, బ్రాహ్మణులు.

యాజ్ఞికుఁడు, సం, వి. అ. పుం. 1. యజ్ఞము నడపువాఁడు: చూ, స్తేయుఁడు: 2. పురోహితుఁడు: చూ, స్తేయుఁడు.

యాజ్య. అం: చూ, యజుస్సు.

యాజ్యము. సం. విణ. యజింపఁదగినది.

యాత. సం. వి. ఋు. స్త్రీ. తోడికోడలు: చూ, సవతి; విణ. 2, గంత, పోవువాఁడు: చూ, వాటచారి.

యాతన. సం. వి. ఆ. స్త్రీ. కారణ, తీవ్రవేదన, కాటియ, తినుకు, తీపు: చూ, వేదన. 1.

యాతము, సం విణ. 1. పోయినది: చూ, హితము. 3; అం. 2: చూ, దృష్టిక్రియలు.

యాతయామము, సం.విణ.1. జీర్ణించినది: జర్జరము-జర్ఝరము; 2. విడువఁబడినది: చూ, హీనము. 3; 3. అనుభవించి విడువఁబడినది: చూ, హీనము. 3.

యాతుధానుఁడు, సం. వి. అ. పుం. 1. నిర్ఋతిఃచూ, సోఁకుల జేఁడు; 2. రక్కసుఁడుఃచూ, రాక్షసుఁడు. 1.

యాతువు, సం. వి. ఉ. పుం. 1: చూ, యాతుధానుఁడు. 2; 2. బాటసారిఃచూ, సమీరణుఁడు. 2; 3: చూ, యముఁడు.

యాదవుఁడు, సం. విణ. 1. అంధక వంశీకుఁడు. తద్వి —ం. అంధకుఁడు.

యాదవకులమున ముసలముపుట్టినది, లో. ఒక వంశమునందు దానిపేరు చెఱుచునట్టి ఒక మనుష్యుఁడు గాని, ఒక వివాదము గాని పుట్టినపుడు వాడెదరు.

యాదృచ్ఛికము, సం. విణ. యదృచ్ఛముగాఁగలిగినది.

యాదృశ, సం. విణ. రూ-యాదృశము. ఎటువంటిది.

యాదృశము, —పై.—

యాదృశమాతా తాదృశీపుత్రీ, న్యా. తల్లియెట్టిదో బిడ్డ యట్టిది. "తల్లిచాలు పిల్లకుఁ దప్పునాఃఁ" అని సదృశమైన యాంధ్ర జాతీయము.

యాదోనాథుఁడు, సం. వి. అ. పుంఃచూ, యాదఃపతి. 1—2.

యాదోమాత్ర, సం. వి. ఆ. స్త్రీ. చిల్ల*ఃచూ, సల్లకి.

యానపంచకము, అంఃచూ, యానము. 2.

యానపాత్రము, సం. వి- ఆ. న. జనులెక్కిపోయెడి యోడ, జోగుఃచూ, హోడము.

యానము, సం. వి. అ. న. 1. పోపుటఃచూ, సంచారము; అం. 2: చూ, షడ్గుణములు (తనకువృద్ధి గలిగినప్పుడైనము, పరునికి క్షయము కలిగినప్పుడైనను దండెత్తిపోవుట). [(షడ్గుణములలో నొకటి. ఇది పంచవిధము. ఇదే యాన పంచకము.—ం. సంధాయ యానము (పరునిఁ దనకు వశవఱచుకొని దుర్గాదులను గ్రహింపవలయునని కదలిపోవుట) ఆ. ప్రసంగయానము (ఒక దిక్తునకుఁ గదలిపోయి పొసఁగుడు పడినచో మఱియొక దిక్తునకుఁ గదలిపోవుట); ఇ. విగృహ్యయానము (శత్రువును సంహరింపవలయు ననియే కదలిపోవుట); ఈ. సంభూయయానము (శత్రువును గెలువ శక్యముగానిచో సరిరాజులను గూర్చుకొని కదలిపోవుట); ఉ. ఉపేక్ష్యయానము (నేనే శత్రువులను సంహరింపఁగలనను తలంపుతో దేశకాలాదులను పరికింపక కదలిపోవుట) అని]: చూ, యానములు. (చూ, ఆసనము. 4); 3. గజాది వాహనముఃచూ, వాహనము.

యానములు, అంఃసంధాయకము, ప్రసంగయానము, విగృహ్య యానము, సంభూయయానము, ఉపేక్ష్యయానము (5): చూ, యానము. 2.

యానవిధి, అంఃచూ, ప్రకరణములు.

యాపనము, సం. వి, అ. న. 1. కాలక్షేపము, కాలయాపనముఃచూ, విలంబము; 2. తిరస్కారముఃచూ, వహేలనము; 3: చూ, వర్తనము. 1.

యాపిల్‌పండు, వా. వి. అమృతాహ్వముఃచూ, సీమరేఁగు పండు. (రక్తమును పూరించును).

యాప్యము, సం. విణ. 1. యాపనము చేయఁదగినది; 2. నికృష్టమైనదిఃచూ, హీనము. 1.

యాప్యయానము, సం. వి. అ. న. పల్లకిఃచూ, సవారి. 1—ఈ.

యాప్యుఁడు, సం. వి. ఆ. పుం. అధముఁడుఃచూ, హీనుఁడు.

యామము, సం. అ. పుం. 1. = జాము. 3 గంటలకాలము, జాలు. (సం.)—ప్రహరముఃచూ, సందెజాము; 2. శరీరమునే సాధనముగాఁ గలిగిన యొక యోగాంగముఃచూ, రూ-యమము; 3: చూ, సంయమము. 1.

యామవతి, సం. వి. ఈ. స్త్రీ. యామినిఃచూ, రాత్రి.

యామళము, సం. వి. అ. నఃచూ, రూ-యమళము.

యామి, సం. వి. ఇ. స్త్రీ. 1. కులస్త్రీఃచూ, స్త్రీ; 2. తోడఁబుట్టినదిఃచూ, సహోదరి.

యామికుఁడు, సం. వి. అ. పుం. తలారిఃచూ, సంరక్షికుఁడు.

యామిని, సం. వి. ఈ. స్త్రీ. 1: చూ, యామవతి; 2. పసుపుఃచూ, వర్ణము. 6.

యామునము, సం. వి. అ. న. (యమునయందుఁ బుట్టినది) నీలాంజనముఃచూ, సౌవీరము. 2.

యామ్య, సం, వి. ఆ. స్త్రీ. 1. దక్షిణపుదిక్కుఃచూ, హరిత్తు. 1; 2. భరణీ నక్షత్రముఃచూ, రిక్క- 1—ఆ; 3. చూ, యామవతి; పుం. 4. చందనవృక్షముఃచూ, సుగంధము; విణ. 5. యమసంబంధమయినది.

యామ్యుఁడు, సం. వి. అ. పుం. అగస్త్యుఁడుఃచూ, సన్న్యాసి. 1.

యాయజూకుఁడు, సం. వి. అ. పుం. పలుమాఱు యజ్ఞముచేయు స్వభావము గలవాఁడుఃఇజ్యాశీలుఁడు.

యాయావరము, సం. వి. అ. పుం. 1. = ఆయవారము-ఆయివారముఃచూ, వేఁడికోలు; 2. అశ్వమేధపు గుఱ్ఱముఃచూ, హయము; వా. 3. = ఆయవారము—ఆయివారముఃచూ, యాచన.

యాయి, సం. విణ, పోవువాఁడుఃచూ, వాటచారి.

యావ, వా. అవ్య. 1. ధ్యానము. "నీమీఁద యావపాతినది"; 2. దృష్టి. (ఏవ అను సబ్దమును ఇట్లు వాడుచున్నారు.) (ఇది ప్రయోగా నర్హము).

యావకము, సం. వి. అ. పుంఃచూ, రూ-యవకము 1—2.

యావత్, సం. అవ్య. 1. తావత్, అంతయు; 'యావత్కార్యం తావత్కురు'; 2. మేర. 'యావత్సవస్యంక్షేత్రంతావత్కంటకి వృక్షైఃపరివృతమ్'; 3. పరిమాణము. 'యావద్దత్తంతా వద్భుక్తమ్'; 4. పరిమాణనిశ్చయము. 'యావదమత్రంతా వద్బ్రాహ్మణానామంత్రయస్వ' 'భవిషదర్థం సాంతత్యం యాదవప్రతియుగ్వదే.' దితిశేషః 'తావచ్ఛబ్దాసహచరితఃకేవలోయావచ్ఛబ్దఃభవిష్యదర్థం సాంతత్యం చాభిదధాతి.'

యావత్తైలంతావద్వ్యాఖ్యానమ్, న్యా. దీపమునఁ జముఱెంతయున్నదో యంత వ్యాఖ్యానము. "పిండికొద్ది రొట్టె" అని సదృశమైన ఆంధ్రజాతీయము.

యావనము, సం. వి. అ. పుం. 1. చిల్లమడ్డి*ఃచూ, సల్లకి; విణ. 2. యవనసంబంధమైనది.

యావనాళము, సం. వి. అ. పుం. జొన్న*ఃచూ, సస్యము. 1.

యావము, సం. వి. అ. పుం. 1: చూ, లత్తుక; 2: చూ, లక్క.

యావసము, సం. వి. అ. పుం. గడ్డివామిఃచూ, రూ-యవసము.

యాళోదేయుఁడు, సం. వి. అ. పుం. యళోద కొడుకృష్ణుఁడుఃచూ, విష్ణువు. 1.

యాష్టీకుఁడు, సం. వి. అ. పుం. దుడ్డుగఱ్ఱ ఆయుధముగాఁ గలవాఁడు; తద్వి.-గండ్రగొడ్డలి యాయుధముగాఁ గలవాఁడు —పారశ్వథికుఁడు—పారశ్వథుఁడు.

యాసము, సం. వి, అ. పుం: చూ, రూ-యవాసము.

యాసలత, సం. వి. ఆ. స్త్రీ. —పై.—

యి

యియక్షువు, సం. విణ. (ఉ.) యజింప నిచ్ఛగలవాఁడు.

యియాసువు, సం. విణ. (ఉ.) పోవనిచ్ఛగలవాఁడు.

యు

యు, దే. అవ. ఉకారేతర శబ్దములమీఁద సముచ్చయాద్యర్థములయందు వచ్చెడు నువర్ణమునకు ముందువచ్చునది. ('చూ, ను'); 2. నువర్ణపరకమై భావార్థముమీఁద వచ్చునపుడు ఆనంతర్యమును దెలుపునది. "వ. అనుటయు మహేంద్రుఁ డిట్లనియె".

యుక్తమగు, మి. అ క్రి. కూడు: చూ, సరిపడు. 2.

యుక్తము, సం. వి. అ. న. 1, బార: చూ, వ్యామము. 1; విణ. 2.=యుతము. కూడుకొన్నది, ప్రాప: చూ, సహితము. 1; 3. న్యాయ్యముతోఁ గూడుకొన్నది. (యుక్తము, ఔపయికము, లభ్యము, భజమానము, అభినీతము, న్యాయము. యీ ఱును త్రిలింగములు): చూ, యోగ్యము. 2; 4. లెక్కకలియకూడినది, యుతము: చూ, సంకలనము; 5.=ఓగితము. తగినది: చూ, సమీచీనము. 4.

యుక్తరస, సం. వి. ఆ. స్త్రీ: చూ, సన్నరాస్నము*.

యుక్తాయుక్తతలు, సం. వి. అ. న. బ: న్యాయాన్యాయములు. (తె.)—అవుగాములు-ఔగాములు-అగుగాములు.

యుక్తి, సం. వి. ఇ. స్త్రీ. 1, కూడిక: చూ, సంయోగము; 2. న్యాయము: చూ, సత్యము. 1; 3.= ఉత్తి-ఎత్తు-జిత్తు, ఉపాయము: చూ, వెరవు; అం. 4: చూ, అలంకారము. 3. (క్రియచే మర్మగోపన మొనర్చుట. "ఉదా.-చెలియనీరూపు వ్రాయుచునెవ్వరో రాగహస్తమున విల్లువ్రాసె")

యుక్తుఁడు, సం. వి. అ. పుం 1: చూ, యోగి; విణ. 2.= ఉత్తుఁడు. తగినవాఁడు: చూ, సమర్థుఁడు.

యుగంధరము, సం. వి. అ. పుం: కుబరము-కూబరము. (తె.)-నొగ, పోలుకఱ్ఱ-పోలుగఱ్ఱ. తద్వి.—రథకూబరమునకు.—పరము.

యుగకీలకము, సం.వి.అ.పుం.న. కాఁడియందలిచీల: చూ,శమ్య.

యుగచతుష్టయము, అం: చూ, యుగము. 1.

యుగపత్, సం. అవ్య.=ఉవ్వెత్తు: యుగపదర్థకము, ఏకకాలమున. (తె.)—ఉమ్మడి, ఉఱక, ఉవ్వెత్తు, ఒకపెట్టు—ఒకపెట్టున-ఒక్కపెట్టు, ఒకమొగి-ఒక్కమొగి, ఒక్కంతగా, ఒకయూక-ఒక్కయూక, ఒక్కుమ్మడి, ఒక్తూక, ఒక్కెత్తు, ఒక్కొట, ఒక్కోలనము, ఒక్కోలు, ధురీన-ధురీలున (ఇవి అన్నియు ద్రుతాంతావ్యయములు).

యుగపత్రకము, సం. వి. అ. పుం: చమరిక—చమరికము, దేవకాంచనము. (తె.)—ఎట్టికాంచనము*; తద్విశేషములు-కాంచనమునకు-ఆస్ఫోతము, కనకము, కనకారకము, కర్బుదారము, కాంచనకము, కాంచనము, కాంచనారము, కాంచనాలము, కాంతపుష్టము, కుండలి, కుద్దాలము-కూద్దాలము, కులి, కోవిదారము, గండారి. (తె.)-కాంచనము, పయిఁడియుమ్మెత్త-పైఁడియుమ్మెత్త*: (చూ, వృక్షము).

యుగపదము, ఆం: చూ, స్థితకరణబంధములు.

యుగపరిమాణము, అం. కృత 17,28000+త్రేత 12,96,000+ద్వాపర 8,64,000+కలి 4,32,000=మొత్తము43,20,000; 43,20,000 సం.=1 మహాయుగము లేక దేవయుగము, 71 మహాయుగము=1 మన్వంతరము, 14 మన్వంతరములు=1 బ్రహ్మ పగలు లేక 1 మనుష్యకల్పము. మఱిన్ని 1 మనుష్యమాసము=పితృదేవతలకు ఒక అహోరాత్రము, (అందు శుక్లపక్షము పగలు, కృష్ణపక్షము రాత్రి), 1 మనుష్యవత్సరము=దేవతలకు ఒక అహోరాత్రము (అందు ఉత్తరాయణము పగలు, దక్షిణాయనము రాత్రి), 320 అహోరాత్రములు=ఒక దేవవత్సరము, 12,000 దేవవత్సరములు=ఒక దేవయుగము లేక మనుష్య మహాయుగము. 2,000 దేవయుగములు=బ్రహ్మకు ఒక అహోరాత్రము: 1 బ్రహ్మ అహోరాత్రము=2 మనుష్య కల్పములు. (అందు పగలు ఉదయకల్పము, రాత్రిక్షయకల్పము(చూ,యుగము 1)

యుగపార్శ్వకము, సం.వి.అ.పుం. మరపుటకు కాఁడిమోసెడియెద్దు: చూ, వృషభము. 1.

యుగము, సం. వి. అ. న. 1 =ఉగము. ఒక పరిమాణకాలము. కృతాది-కృతము(సత్యము), త్రేత, ద్వాపరము(యజ్ఞియము), కలి (కర్మజము, కర్మయుగము, ఋర్ష్టరకము, ఋర్ష్టరము, కలియుగము, తిష్యము, పుష్యము: చూ, యుగపరిమాణము; 2. జత: చూ, యుగ్మము; 3.బార: చూ, యుక్తము 1; 4. బుద్ధియను గ్రంథద్రవ్యము: చూ, రాజార్హము; పుం. 5. బండిలోనగువాని కాఁడి: (తె.)- కాఁడి. తద్వి.—కాఁడికి ముందటి కాఁడికి—ప్రాసంగము. (తె.)—తలకాఁడి.

యుగములు, ఆం: చూ, యుగము. 1; చూ, యుగపరిమాణము.

యుగళము, సం. వి. అ. న. జంట: చూ, సంగడి. 5

యుగళశిఖువులు, సం. వి. అ. పుం. బ: యమళ శిఖువులు. జకుటము, నారంగము, (తె.)-అమడలు, కవలు, కవలవారు, జంటలు; తద్వి.—ఁ. శ్రీరాముని కొమాళ్ళు-(తె.)-కవలు; ౨. నకులసహదేవులు—(తె.)- కవలు; 3. అంటిపెట్టుకొని పుట్టినబిడ్డలు—(తె.)-అమడబిడ్డలు, జంటలు.

యుగళి, సం. వి. ఈ. స్త్రీ: చూ, రూ-యుగళము.

యుగాంతము, సం. వి. అ. పుం. 1. మహాప్రళయము: చూ, సంవర్తము. 1; 2. ప్రళయము: చూ, సంవర్తము. 1.

యుగాంశకము, సం. వి. ఆ. పుం; చూ, సంవత్సరము.

రసములు, అం: ఁ. శృంగారము దీనికి రతి; ఎ. వీరము దీనికి యత్నము లేక ఉత్సాహము; ఇ. కరుణము దీనికి శోకము; ఈ. అద్భుతము దీనికి విస్మయము; ఉ. హాస్యము దీనికి హాసము; ఊ. భయానకము దీనికి భయము; ఋ. భీభత్సము దీనికి జుగుప్స; ౠ. రౌద్రము దీనికి రోగము; ఌ. శాంతము దీనికి శమమును స్థాయీభావములు అనఁగా ఉనికిపట్లు. (మతాంతరములఁబట్టి యీ సంఖ్య హెచ్చు తగ్గు కలదియగును. శృంగారతిలకము, రసకలిక, రసమాలిక, రసపదఘటిక మొదలగు గ్రంథములలో రసభావాదుల భేదములు లక్షణములు వివరింపఁబడియున్నవి, భోజరాజు మొదలగు కొందఱు శృంగార మొకటి పరాహ్లాదకరమగుటచే రసమనిపించుకొనును గాని తక్కినవి రసములే కావనుచున్నారు. శృంగారరస ప్రధానములు కాని యితర రసములుకానిఁ గలిగిన గ్రంథములు రూపకములు, కావ్యములు అని ద్వివిధము.)

రసవతి, సం. వి. ఈ, స్త్రీ. వంటయిల్లు: చూ, సదనము. 1.

రసవదలంకారములు, అం: రసము, ప్రేయస్సు, ఊర్జస్వి, సమాహితము, భావోదయము, భావసంధి, భావశాంతి, భావశబలత, ప్రత్యక్షము, అనుమానము, ఉపమానము, శబ్దము (స్మృతి, ఆచారము, ఆత్మతుష్టి, శ్రుతి, లింగము.) అర్థాపత్తి, అనుపలబ్ధి, సంభవము, ఐతిహ్యము, సంసృష్టి, సంకరము. (18)

రసవాదము, సం. వి. అ. పుం. పాదరసమునుకట్టి బంగారు చేసెడివిద్య: (చూ, విద్యలు.)

రసవాది, సం, వి. న్. పుం. కారంధమి, ధాతువాది.

రసస్థాయీ భావమునఁ బుట్టిన దృష్టులు. అం: చూ, దృష్టులు.

రసస్థాయీ భావములు, అం: రతి, ఇతిహాసము (హాసము,) శోకము, క్రోధము, ఉత్సాహము, భయము, జుగుప్స, విస్మయము, (ఆశ్చర్యము,) శాంతము (శమమము) 9. (చూ, రసములు.)

రసాంజనము, సం. వి. అ, న. 1 అంజనము, కృత్రిమము, చక్షుష్యము, దార్విక, శైలము. తద్వి-ఁ. అక్షీము, ఖర్పరి, ఖర్పరము, ఖర్పరీతుత్థము, కాసీసము, తుత్థము, తుత్థాంజనము, మయూరకము, మయూరతుత్థము, వితున్నము, శిఖిగ్రీవము. (తె. వ.)— తుతినాగము — తుత్తనాగము, తుత్తము: (చూ, లోహము. 1.) పాలతుత్తము, మయిలుతుత్తము—మైలతుత్తము — మైలుతుత్తము; ఎ. కాంస్య నీలము; ఇ. కుంభకారి, కులత్థిక—కులుత్థిక—కుళుత్థిక, కుళుత్థాంజనము, కులాలి, చక్షుష్యము. (తె) కనుపాలవిత్తులు; ఈ. కుసుమాంజనము, పుష్పకము, పుష్పకేతువు, పౌష్పకము రీతిక — రీతికము, రీతిపుష్పము; ఉ. క్వాథోద్భవము: ఊ. తార్ష్యశైలము; ఋ. రసగర్భము. "చూ, శైలము."

రసాంతరము, అం: చూ, ఉపాయములు. (నాయకుఁడు నాయిక యొక్క కోపము పోఁగొట్టునపుడు ఉపయోగించెడు ఉపాయములాటింటిలో నొకటి.)

రసాతలము, అం: చూ, అధోలోకములు: (చూ, లోకములు.)

రసాభాసు, వా. వి చెడుట, విఘ్నము; అభాసు, అభాసము.

రసాయనము, సం. వి. అ. న. 1. జరావ్యాధిని పోఁగొట్టెడిమందు: చూ, సంగరము. 6. (మందు;) 2. మజ్జిగ: చూ, స్తన్యము. (మజ్జిగ;) 3. విషము: చూ, సంగరము. 6; పుం. 4: చూ, విడంగము. 1. *

రసాయనుఁడు, సం. వి. అ. పుం. గరుత్మంతుఁడు: చూ, హరివాహనుఁడు.

రసాల, సం. వి. ఆ. స్త్రీ. 1: చూ, సిగరి. 1; 2. చక్కెర: చూ, శర్కర. 1; 3. నాలుక: చూ, రసిన. 1; 4. గటిక*:

చూ, తృణము. 1; 5. తెల్లనేలగుమ్మడు, విదారి*: చూ, సర్వతోభద్ర.

రసాలపాకము, అం: చూ, పాకములు.

రసాలము, సం. వి. అ. న. 1. చిల్లమడ్డి*: చూ, సల్లకి; 2. బోళముచూ, సౌరభము. 3;పుం. 3. చెఱకు*.(చెఱకునకును చెఱకులలోని భేదములకును: చూ, సుకుమారము. 1); 4: చూ, మామిడి*. [10వ ఛందస్సు).

రసాలి, అం: చూ, వృత్తము. 1. (ర-న-ర గురువులు. 7.యతి.

రసి, వై. వి=రస. (దే. అని శ. ర) పుంటిచీము; రూ—రిక, చీము; చూ, రక్తము 1—4.

రసిక, సం. వి. ఆ. స్త్రీ. 1. చెఱకుపాలు; 2. చూ, సిగర; విణ: 3. రసికురాలు; చూ, స్త్రీ; వై. వి. (1) = రస; చూ, రూ-రసి.

రసికుఁడు, సం. విణ: చూ, రసజ్ఞుఁడు. 2.

రసితము, సం. వి. అ. న. 1, ఊఁఱుము: చూ, స్తనితము; 2. ధ్వని: చూ, స్వరము. 2; విణ. 3. మొలాము చేయఁబడినది: 4. ధ్వనించినది.

రసీదు, వా. వి. రసీదు (రు 0-1-0) బిళ్ల అంటించి సొమ్ము ముట్టినట్లు వ్రాసియిచ్చెడి ఒప్పుదల పత్రము.

రసీదుబిళ్ళ, వా. వి. ప్రామిస్సెరీ నోట్లపైనను రసీదుల పైనను అంటించెడు అణాబిళ్ళ.

రసోనకము, సం. వి అ. పుం: చూ, వెల్లుల్లి.*

రస్తా, వా. వి. దారి: చూ, మార్గము. 1.

రస్తు, దే. వి. 1. వస్తుసంభారము; వా. వి. 2. రమ్ము-రారమ్ము, పిలుపు.

రస్మి వా. వి: చూ, వచ్చుబడి.

రహటము, సం. వి. అ. పుం = రాట్నము. సూలువడకు యంత్రము; చూ, రాట్నము.

రహటు, వై. వి. రట్టు: చూ, రట్టడి. 3.

రహదారి, వా. వి. 1. తెట్టతెన్ను: చూ, మార్గము. 1; 2. నిరాటంకముగా పోవుట కిచ్చెడుచీటి.

రహదారీపడవ, వా. వి. ప్రయాణీకులపడవ: చూ, హోడము.

రహము, సం. అవ్య: చూ, రహస్యము.

రహస్య, సం. వి. ఆ. స్త్రీ. ఒకయేఱు; చూ, ప్రాదిని (నది.)

రహస్యము, సం. వి. అ. న. (ఇద్దటికంటె ఎక్కువమంది లేనిది) అనురహసము, అప్రసిద్ధి, అషదశీర్ణము, ఉపనిషత్తు, ఏకాంతము, కాండము, కైవల్యము, గాయకము, గుహ్యము, గూఢము. ఛన్నము, ద్వంద్వము, విళ్ళాకము, మంత్రము, మర్మము, మిథము, రహము — రహస్సు, విజనము, వివిక్తము, సంకేతము. (తె. ప) — ఎగ్గతము, ఒంటరి పాటు—ఒంటిపాటు, కందువ, గుట్టు, బాస, మంతనము, సయిగ—సైగ; "చూ, సైగ. 2." 2. చేయిలోనగు వాని సంజ్ఞ: చూ, సైగ. 1. 3: చూ, యోచన; విణ. 4. దాఁచఁ దగినది. అవ్యక్తము, ఉపగూఢము, గుప్తము, గుహ్యము, గూఢము.

రహస్సు, సం, వి. న్. న. 1; చూ, రహస్యము: 2: చూ, సురతము.

రహి, దే. వి. 1. (హాయిరహియయ్యెఁ) చూ, సంతోషము: 2. జ్ఞానము: చూ, హ్యాల్లేళము. 2: 3. రక్తి: చూ, స్నేహము 4. అళక్తి; చూ, వాంఛ: 5: చూ, రంగు. 3: 6: చూ, విధము. 1: 7: చూ, సౌందర్యము:

రహించు, దే. అ. క్రి. రూ—రహియించు. 1. ఒప్పు: చూ, సమ్మతించు: 2: చూ; వర్థిల్లు.

రహియించు—వై—

రహితము, సం. విణ. 1. ఒకలెక్కలో మరియొకలెక్క తీసివేయఁబడినది: అంతరము, ఊనము, ఋణము: 2. విడువఁబడినది: చూ, సముజ్ఝితము; వా, 3. నిశ్చయింపఁబడినది. "పెండ్లి రహితమైనది" "పంచకరహితము." (రహితము = సహితము అని కొందఱు) (ఉత్తరసర్కారులలో కొన్ని చోట్ల వాడుక.)

రహితు, వా. వి: చూ, రూ—రయితు.

రహీనతానములు, అం: చూ, తానములు. 3.

రా

రా, దే. అప: చూ, రూ-ర. 1—2; వి. 3. రాయిశబ్దమునకు మీఁదివర్ణము లోపింపఁగా మిగిలిన రూపము; 4. ఆష్టాక్షరి: చూ, మంత్రము. 1—ర; వై. విణ. 5 = రాట్. రాచ శబ్దమునకు మీఁదివర్ణము లోపింపఁగా మిగిలిన రూపము; 6. = రాట్. రాయఁడు, ఎకిమీఁడు: చూ, రాజు. 1.

రాంకవము, సం. విణ; చూ, మృగరోమజము.

రాంకిలము, సం. వి. అ. పుం. ముల్లు; చూ, సితాగ్రము.

రాంగు, వా. విణ. తప్పు, అక్రమము (రైటునకు వ్యతిరేకము).

రాంభము, సం. వి. అ. పుం. వ్రతమందలి వెదురుకోల.

రాంభాళము, సం. వి. అ. న: రామాఫలము*.

రాఁజు, దే. అ. క్రి. నిప్పు అంటుకొను: చూ, రగులు.

రాఁబట్టు, దే. స. క్రి. (రాన్ + పట్టు) 1. ఇచ్చినదాని మరలఁదీయు; 2; చూ, సేకరించు. 2.

రాక, సం. వి. ఆ. స్త్రీ. 1. (సుఖమునిచ్చునది) సంపూర్ణకళలుగల చంద్రునితోఁ గూడిన పున్నమ: చూ, హరివాసరము (పున్నమ); 2. ఒకయేఱు: చూ, ప్రాదిని (నది); 3. తీఁట: చూ, విదర్భిక; 5. సమర్థాడినది (ఆఁడుది): చూ, స్త్రీ; దే. వి. (1): రూ-రాకడ. (సం.) ఆగమనము, ఆగమము.

రాకట్టు, వా. వి. రాజబంధనము.

రాకడ, అం. 1: చూ, ఉపవీతములు; దే. వి. 2: చూ, రాక.1.

రాకాసి, వై. వి. =: చూ, రూ-రక్కసి. 1—2,

రాకించు, దే. స. క్రి. మోఁదు: చూ, ప్రేయు. 1.

రాకిడి, దే. వి. రూ-రాగిడి. జిడబిల్ల: చూ, భూషణము. 2.

రాకొట్టు, దే. అ. క్రి. 1. రారాపోరా యని యేకవచనాంతముగా నుచ్చరించు; స. క్రి. 2: చూ, హేళనముచేయు.

విజ. 1, ఆ. 131.

రాక్షి, సం. వి. ఆ. స్త్రీ. రూ—రక్ష—లాక్షిః చూ, లక్క.
రాక్షిస, అంః చూ, సంవత్సరములు.
రాక్షిసము, అంః చూ, వివాహములు (బలాత్కారమున కన్య నపహరించుకొని వచ్చి చేసికొనిన పెండ్లి.)
రాక్షిససత్వ, అంః చూ, ద్వాదశసత్వలు.
రాక్షిసి, సం. వి. ఈ. స్త్రీ. 1=రక్కసి–రక్కెస–రాకాసి. గరాసు. రేద్రిమ్మరి. (సం)—దానవి, నిశాచరి; తద్వి—౧: చుప్పనాక, చేటగోళ్ళబోటి. (సం)-శూర్పణఖ; ౨: పాఱుట సుర, బమ్మరక్కసి–బొమ్మరక్కసి–బొమ్మరాకాసి, బాఁపన దయ్యము; ౩: కావ్యః ళ: పూతనః "చూ, స్రోఁకుడు. 4." 2. బలురక్కెస*: చూ, స్వర్ణక్షీరి; 3. నల్లకచోరము*:చూ రాజార్హము.
రాక్షసుఁడు, సం. వి. అ. పుం=రక్కసుఁడు. 1: అశిరుఁడు, అసుర-అసురుఁడు, ఆశరుఁడు, ఆశురుఁడు, ఇంద్రారి, ఊర్ధ రుఁడు, కటప్రువు, కలుషుఁడు, కాలాపుఁడు, కీనాశుఁడు, కీలా లపుఁడు, క్రవ్యదుఁడు, క్రవ్యాత్తు, క్రవ్యాదుఁడు, క్రవ్యాశి, క్షిపాచరుఁడు, క్షిపాటుఁడు, ఖచకుఁడు, ఖసాత్మజుఁడు, చుకుఁడు, తందశూకుఁడు, దనుజుఁడు, దానవుఁడు, దితి సుతుఁడు, దుర్ముఖుఁడు, దూషణుఁడు, దైతేయుఁడు, దైత్యుఁడు, దోషాచరుఁడు, నక్తంచరుఁడు, నరకుఁడు, నిశాచరుఁడు, నిశాటుఁడు, పలలుఁడు, పలాశి, పలాశుఁడు, పుణ్యజనుఁడు, పూర్వదేవుఁడు, ఫేరవుఁడు, బకుఁడు, బలి, బలుఁడు, మనుజాసనుఁడు, మాయుఁడు, యాతుధానుఁడు, యాతువు, రక్షిస్సు, రాత్రించరుఁడు, రాత్రిచరుఁడు, శుక్ర శిష్యుఁడు, సురద్విషుఁడు, సురారి. (అవ్య)—ఱో. (తె.ప)-అసర, ఎఱచిదిండు, తొలివేలుపు-తొలువేలుపు, నఁజుడు దిండి, నల్లద్రావుఁడు, నెత్తురుద్రావుఁడు, పాలసుఁడు, పొల దిండి–పొలసుదిండి, ప్రాపేలుపు-ప్రాపేల్పు, మానిసిదిండి, రక్కసి - రక్కెస - రాకాసి, రక్కసుఁడు, రేఁద్రిమ్మరి, రేద్రిమ్మరీఁడు వేగంటి గొంగ, వేలుపుదాయ, సుకురుసిసువు-సుక్కురాసారిసిసువు, స్రోఁకు—స్రోఁకుడు. తద్విశేషములు-౧. రాక్షిసికి; చూ, రాక్షిసి 1: ౨. బ్రహ్మరాక్షసునకు - (తె)పాఱుటసుర; ౩. రావణునకు-కృతికరుఁడు,క్రూరాకృతి, దశకంఠుఁడు,పంక్తికంఠుఁడు,పంక్తికందరుఁడు,పౌలస్త్యుఁడు, రావణుఁడు. (తె) చాల్పాకుత్తుకవాఁడు; ౪. రాక్షసభేద ములు—అంధకుఁడు; అక్షుఁడు; అఘుఁడు; అతికాయుఁడు; మహాకాయుఁడు; ఇల్వలుఁడు; ఐంద్రుడు; కంపనుఁడు: కబంధుఁడు; కరవీరుఁడు: కాకాసురుఁడు; కాలేయుఁడు; కిమ్మీరుఁడు; కీర్మీరుఁడు; కీచకుఁడు: కుముదుఁడు; కేశి; కైటభుఁడు; ఖరుఁడు; గయుఁడు; చండుఁడు; చర్మి; చార్వాకుఁడు; జంభాసురుఁడు—జంభుఁడు; జానకి; జీవాంత కుఁడు; తారకుఁడు; త్రిశిఖముఁడు; దుందుభి; ధేనుకుఁడు; నారాయణుఁడు; మహాదైత్యుఁడు. (తె)-పెద్దతొలువేలుపు; పింగళాక్షుఁడు. (తె)—పచ్చకన్నులవేల్పుసూఁడు; పిచువు: ప్రలంబుఁడు; బకాసురుఁడు. (తె.) కొక్కెరతొలివేల్పు; బలి; బాణాసురుఁడు-బాణుఁడు; ముండుఁడు; ముఱుఁడు; మూకుఁడు; మేఘవాహనుఁడు, రురువు, శంబరుఁడు—శంబుఁడు—శంబూకుఁడు; సారణుఁడు. (మిగతవానికి; "చూ, సురారి"; 2. నైరృతిః చూ సోఁకులతేఁడు.
రాఁగలతటి, వా. వి. భవిష్యత్కాలము; చూ, సాంపరాయము.3
రాఁగలపంట, దే. వి. రాగలపండు, రాఁగలపని. (సం) — ఉదర్కము, భవిష్యత్ఫలము.
రాఁగలపండు, వా. వి—పై—
రాఁగలపని—పై—
రాగద్రవ్యము, సం. వి. అ. నఃగవ్యముః చూ, శకలము. 3.
రాగద్వేషరాహిత్యము, అంః చూ, సుగుణములు.
రాగమాలికలు, అంః చూ, స్వరము. 2. (ఇది ఆఱవది,)
రాగము, సం. వి.అ. పుం. 1. నాటలోనగునదిః చూ, స్వరము 2; 2. అనురాగము, రక్తిః చూ, స్నేహము. 1; 3. రంగుః చూ, వర్ణము. 6; 4. మాత్సర్యముః చూ, హంస. 5. క్లేశములోనగునది; 6. గీతము; చూ, స్వరము. 2: వా. 7. ఏడుపు; చూ, శోకము; అం. 8: చూ, అష్టాదశపదార్థములు ఐ 9: చూ, రాగములు.
రాగములు, అంః చూ, స్వరము. 2. "శికుర్వేత్తి పకుర్వేత్తి వేత్తిగానరసం ఫణీ." "పదపదంబును విభజించి తుదయు మొదలు। నేరుపడ శబ్దభావంబు లెఱిఁగిరాగ। సమితినైనను శ్రీరాగ సరణినైన। సభనుతింపఁ బురాణముల్ చదువ వలయు." "ఏవం వాచ్యం పురాణాని శబ్దభావసమన్వితం। పదం పదం సంవిభజ్య పూర్వాపర విమిశ్రితం॥ సువ్యక్తం మధురంరాజన్ గంభీరంశాస్త్ర గర్భితం। అఘఘ్నం రాగ సంయుక్తం శ్రీరాగమధవానృప॥ మంద్రమధ్యమతారైశ్చ ధ్వనిభిస్సమ్మితం వదేత్। ఏవంవదన్ ద్విజోదక్షిశ్రోతృణా మఘనాశనం॥ అథవాసర్వరాగైశ్చవదన్ స్వర్గేమహీయతే॥ "ఇత్యాదిः" సప్తస్వరయుక్తరాగములు (సంపూర్ణములు,) షట్స్వరయుక్తరాగములు (షాడవములు,) పంచస్వరయుక్త రాగములు (ఔడవములు,) చతుస్స్వరయుక్తరాగములు (స్వరాంతములు,) త్రిస్వరయుక్తరాగములు (సామికములు,) ద్విస్వరయుక్తరాగములు (గాధికములు;) ఏకస్వరయుక్త రాగములు (ఆర్చికములు;) శ్రుతులు ఇత్యాదిः (చూ, సంగీ తము, నాటకము. తానములు, జనకరాగములు, ఉచ్చతమము గమకములుः)
రాగరజ్జువు, సం. వి. ఉ. పుంః చూ, మన్మథుఁడు.
రాగలత, సం. వి. ఆ. స్త్రీ. రతి, మన్మథుని భార్యः చూ, భార్య. 1—ఱ.
రాగవర్ధనము, అంః చూ, జన్యతాళములు.
రాగవుఁడు, వై. వి=రాఘవ; చూ, శ్రీరాముఁడు.
రాగసూత్రము, సం. వి. అ. న. 1. త్రాసుత్రాడుः చూ, సూత్రము 1; 2. పట్టపుఁద్రాడుः చూ, సూత్రము. 1.
రాగాంగములు, అం. 1: చూ, అష్టాదశ పదార్థములు; 2: (చూ, అంగము. 9.) ఇవి ౧౩—మధ్యమాది, మాళవశ్రీ, తోడి, బంగాళము, భైరవము, వరాటి, ఘూర్జరి, గౌడము, కోలా హలము, వసంతము, ధన్యాసి, దేశి, దేశము.
రాగాధ్యాయము, అంः చూ, రాగాంగములు

రాగాలపెట్టె, వా. వి. 1, హార్మోనియము: చూ, వీణ; 2. గ్రామ ఫోను; చూ, వీణ.
రాగాలాపము, అం. (ఇది రెండవది); చూ, స్వరము. 2.
రాగాళని, సం. వి. ఇ. పుం; చూ, బుద్ధుఁడు.
రాగి, సం విణ. 1. అనురాగముఁ గలది: చూ, వల్లభము; 2. ఎఱుపుగలది; చూ, వర్ణము. 6; దే. వి. (1) తమిఁదపైరు: చూ, తమిఁద. 1; బ. (2). తమిఁదలు, చోళ్లు; చూ, ధాన్యము. 3ర; (3); చూ, రావి*; వై. వి. (4)=రక్త. తామ్రము: చూ, లోహము. 1.
రాగించు, సం. అ. క్రి: చూ, రంజిల్లు.
రాగిడి, వా, వి; చూ, రూ—రాకిడి.
రాగిల్లు, సం. అ. క్రి: చూ, రూ—రాగించు.
రాగుత్తి. వా. వి: చూ, స్తబకము (పూగుత్తి.)
రాగోపాంగములు, అం: (చూ, అంగము, 9.) ఇవి. 4—ద్రావిడి, ఘూర్జరి, వరాటి, మలహారి.
రాఘవుఁడు, సం. వి. అ. పుం=రాగవుఁడు: చూ, శ్రీరాముఁడు.
రాచిలుక, వా. వి. రాజకీరము: చూ, శుకము. 2.
రాచిల్క నెఱ్ఱిరౌతు, ద్వ. వి: చూ, మన్మథుఁడు.
రాచ, వై. విణ=రాజ. 1. రాజసంబంధి; 2: చూ, రాజు. 1; (రాచవాఁడు, రాచది, రాచకార్యము.) అం. 3: చూ, వర్ణములు. 2.
రాచకుఱుపు, ద్వ. వి. రాచపుండు; చూ, వ్రణము. 1.
రాచజిల్లేడు, ద్వ. వి. రాజార్కము*; చూ, వికీరణము. 2.
రాచకొమరుఁడు, వై, వి: రాచబిడ్డ. (సం). డా,రాజపుత్రుఁడు.
రాచకొలము, వై. వి=రాజకుల. రెండవకొలము, క్షత్రియ వంశము: చూ, సంతతి. 1.
రాచపుండు, ద్వ. వి. ప్రాణమును తీయుటకై వీఁపున లేచెడు మహావ్రణము; చూ, వ్రణము. 1.
రాచపుట్టువు, ద్వ. వి. క్షత్రియుఁడు: చూ, రాజు. 1.
రాచబిడ్డ, ద్వ. వి: చూ, రాచకొమరుఁడు.
రాచమామిడి, ద్వ. వి. రాజామ్రము*; చూ, మామిడి.
రాచయుసిరిక, ద్వ. వి. పెద్దయుసిరిక*: చూ, శ్రీఫలి. 1.
రాచఱికము, ద్వ. వి. రాజభావము; రాయఱికము.
రాచవాఁడు, ద్వ. వి: చూ, రాచపుట్టువు,
రాచవీడు, ద్వ, వి: చూ, రాజధాని,
రాచు, దే. అ. క్రి. 1. ఒరసికొను: చూ, రుద్దు; స. క్రి. 2. ఒరయు: చూ, రుద్దు; 3: చూ, చెఱచు; 4. తోము: చూ, రుద్దు.
రాజ, సం. వి. ఆ. స్త్రీ, గుంటగలగర*: చూ, భృంగరాజము. 1.
రాజకము, సం. వి. అ. న. 1. రాజన్యకము, ప్రజల నేలెడి రాజుల సమూహము; చూ, రాజు; 2. రాజన్యకము, క్షత్రియ జాతివారి సమూహము; చూ, రాజు.
రాజకర్కటి, సం. వి. ఈ. స్త్రీ. పెద్దదోస*: చూ, హరివాలుకము.
రాజకశేరుక, సం. వి. ఆ. స్త్రీ. నిడుముసై*: చూ, ముస్తకము2.
రాజకోశాతకి, సం. వి. ఈ. స్త్రీ. పెద్దబీఱ*: చూ, హ్రస్వగవేధుక.
రాజగృహము, సం. వి. ఆ. పుం. నగరు: చూ, సదనము. 1.
రాజచూడామణి, అం: చూ, జన్యతాళములు.
రాజజంబువు, సం. వి. ఉ. పుం: సురభిపత్ర*.
రాజతాళము, అం: చూ, జన్యతాళములు.
రాజదంతము, సం. వి. అ. పుం. ముందఱిపల్లు: చూ, హాసువు (పల్లు. 1.)
రాజధాని, అం. రాజు నివసించునట్టి ప్రధాన నగరము, రాచవీడు: చూ, దేశము.
రాజనారాయణము, అం: చూ, జన్యతాళములు.
రాజన్యకము, సం. వి అ. న; చూ, రాజకము. 1–2.
రాజన్యుఁడు, సం. వి. అ. పుం: చూ, రాచవాఁడు.
రాజన్వంతము, సం. విణ. (త్. ఈ. త్.) మంచి రాజుగలది (దేశము): చూ, దేశములు.
రాజన్యుఁడు, సం. వి. అ, పుం. క్షత్రియుఁడు: చూ, రాజు. 1.
రాజపటోలిక, సం. వి. ఆ. స్త్రీ: చూ: పొట్ల*.
రాజపుత్రుఁడు, సం. వి. అ. పుం. 1: చూ: రాచకొమరుఁడు;2: చూ, బుధుఁడు.
రాజబంగాళము, అం: చూ, జన్యతాళములు.
రాజబల, సం. వి. ఆ. స్త్రీ గొంతెమగోరు*: చూ, లంజె సవరము.
రాజబీజి, సం. వి. న్. పుం. రాజకులమునఁ బుట్టినవాఁడు:రాజవంశ్యుఁడు (చూ, రాజు.)
రాజభూయము, సం. వి. అ. న. రాజత్వము.
రాజమండలము, అం: చూ, అసంయుత హస్తములు.
రాజమందిరము, (రాజమహేంద్రవరము,) వా. వి. 1, మహలు చూ, సదనము. 1; 2. గోదావరీ మండలములోని యొక గొప్ప పట్టణము: రాజమహేంద్రవరము. (ఇందుగలవరము విమర్శనీయము ఇట్లు భీమవరము, సర్పవరము, ధర్మవరము, సత్యవరము మొ.: (చూ, ఏల, 2.)
రాజమల్లుఁడు. సం. విణ. పొగరుఁబోతు: చూ, హేరంబుఁడు.2
రాజమహేంద్రవరము, వా, వి: చూ, రాజమందిరము. 2.
రాజమార్గము, సం. వి. అ. పుం. రథములు మొదలగునవి పోఁదగిన పెద్దత్రోవ, మహాపథము; చూ, స్మృతి. 1 (మార్గము. 1-ళ.)
రాజమాషము, అం: అలసాంద్రము, కల్మాషము-కుల్మాషము-కుల్మాసము, యవకము-యావకము. (తె)—అలచందలు అలసందియలు-అలసందెలు, బొబ్బరలు (చూ, ధాన్యము.)
రాజముఖ్యగుణములు, అం. (స్వభార్యయందే) కామము, (శత్రువులయందే) క్షోత్రము, (విద్వాంసులయందే) దానము. (3)
రాజమూషకము, సం. వి. అ. పుం. ఎల్లెలుక: చూ, మూషకము. 3.

రాజమేఘము, సం. వి. అ. పుం. మబ్బుమీఁది మబ్బు: చూ, మేఘము. 1.

రాజయక్ష్మము, సం. వి. న్. పుం. క్షయరోగము: చూ, రోగము 1 (దగ్గు.)

రాజయోగము, అం: చూ, యోగచతుష్టయము.

రాజరాజు, సం. వి. అ. పుం. 1=రారాజు. ప్రభుప్రభువు, చక్రవర్తి: చూ, సార్వభౌముఁడు: 2=రాజురాజు కుబేరుఁడు: చూ, శ్రీదుఁడు; 3. దుర్యోధనుఁడు, గాంధారేయుఁడు; చూ, సుయోధనుఁడు; 4. చంద్రుఁడు: చూ, హిమాంశువు.

రాజలక్షణములు, అం: మంచితెలివి, పెద్దలతోడి సాంగత్యము, హరిభక్తి, హరినామకీర్తనము, అహింస, నిజముపలుకుట, దొంగిలింప కుండుట. (7)

రాజపంతము, సం. విణ. (త్. ఈ: త్) రాజుగలది (దేశము): చూ, సీమ (1) (దేశములు).

రాజవంశ్యుఁడు, సం. విణ: చూ, రాజబీజి. [(చూ, విద్యలు.)

రాజవిద్యలు, అం: అన్వీక్షికి, త్రయీ, వార్త, దండనీతి (4)

రాజవిద్యాధరము, అం: చూ, జన్యతాళములు.

రాజవిలాసస్థితసమయము, అం. (జయము గలుగును): చూ, గ్రహసమయములు.

రాజవృక్షము, సం. వి. అ. పుం: చూ, తేల*.

రాజవ్యసనభేదము, అం: చూ, ప్రకరణములు (ఇవి అర్థవేదములోనివి.)

రాజవ్రణము, సం. వి. అ. న: చూ, రాచపుండు.

రాజశఫరము, సం. వి. ఆ. పుం. ఇల్లీశమను చేఁప: చూ, మత్స్యము.

రాజసదనము, సం. వి. అ. న. మేడ: చూ, సదనము. 1.

రాజసభాజిష్ణుత్వము, అం: చూ, సుగుణములు.

రాజసము, సం. విణ. రజోగుణమువలనఁ గలిగినది: రాయసము.

రాజసర్షపము, సం. వి, అ. పుం. పెద్దఆవాలు*: చూ, సర్షపము

రాజసూయము, సం. వి. అ. న. ఒక్కరాజు తక్కిన రాజులను జయించి చేసెడి యజ్ఞము: చూ, యజ్ఞము. 1-ఁ౫.

రాజసేవాన్యాయము, న్యా. ఒకానొక న్యాయము.

రాజస్కంధము, సం. వి. అ. న. గుఱ్ఱము: చూ, హయము.

రాజహంస, సం. వి. అ. పుం=రాయంచ. మేటిహంస. 1. ఎఱ్ఱని ముక్కు కాళ్ళుగలహంస: చూ, హంస; 2. ధూమ్ర వర్ణములగు ముక్కు కాళ్ళు తెక్కలు గల హంస: చూ, హంస: 3. మధురముగాఁ బలికెడు హంస: చూ, హంస; 4. కమనీయకలహంస నాటికయందు నాయకుఁడై చెప్పఁబడ్డరాజు: చూ, రాజు. 1.

రాజాదనము, సం. వి. అ. న. 1. పాల*: చూ, సుమంగళ; 2. మోదుగు*: చూ, సమిత. (మోదుగు); 3. మోరటి*: చూ, సన్నకద్రువు; 4. కొండగొనుగు*: చూ, వరగోఁగు.

రాజాన్నము, సం. వి. అ. న. 1=రాజనాలు, రాజనము: చూ, స్తంబరిక (ధాన్యము); 2. రాజులు భుజింపఁదగినయన్నము చూ, సాదము.

రాజాప్రకృతి రంజనాత్, న్యా. ప్రజారంజనము వలననే "రాజు" అనఁబడును.

రాజాప్రత్యక్ష దేవతా, న్యా. రాజే ప్రత్యక్షమగు దైవము.

రాజామ్రము, సం. వి. అ. పుం: చూ, రాచమామిడి*.

రాజార్కము, సం. వి. అ. పుం: వెట్టిజిల్లేడు*.

రాజార్హము, సం. వి. అ. న. 1. (రాజులకు యోగ్యమైనది:) అగరు-అగరువు-అగురు-అగురువు, కటుమోదము, కాకతుండము, కాష్ఠకము, కృమిజగ్ధము, కృమిజము, కృష్ణశీర్షకము, కేళ్యము, క్రమిజము--కృమిజము, క్షితహరము, జోంగకము, ప్రకరము, లోహము, వంశకము-వంశికము, వరచందనము, శీతశమనము, సుగంధము. (తె)-అంబరు, అగలు-అగళు, అగలుసత్తు. తద్విశేషములు—౧. అందుగు బంకతోఁజేసిన ధూపద్రవ్యము:- కపినామము, క్లుప్తధూపము సావనము, సిల్హము, సిహ్లకము, సిహ్లము: (చూ, సల్లకి); ౨. ఉత్తరదేశమునఁ బుట్టిన సుగంధ ద్రవ్యమునకు—కృష్ణ, పర్పటి; ౩. బుద్ధియను గంధద్రవ్యమునకు—బుద్ధి, కల్యాణము, ప్రియము, యుగము, యోగ్యము, లక్ష్మి, వృద్ధి, సిద్ధి, హృద్య (తె) —మందు; ౪. కాకకుష్ఠము; కాలకుష్ఠము; ౫. కర్పూరము, కుందకము, కుందము, కుందరువు, కుందురువు, కుందువు, పాలంక్య-పాలుక్య, ముకుందము; ౬. క్షీరజము: ౭. కాంపీలకము-కాంపీలము-కాంపిల్యము-కాంపిల్లక-కాంపిల్లము; ౮. గువ్వగుత్తికి—అంజనకేళి, కపోతచరణ, కపోతబాణ, కపోతాంఘ్రి, కాన్యజ, కింభర, కోలదళము, చారటిక, ధమని, నటి, నర్తకి, నలి, విద్రుమలత, ఋషిర-సుషిర. (తె) —గుత్తికగువ్వ, గువ్వగుత్తి-గువ్వగుత్తుక; ౯. ఘ్రాణతర్పణమను గంధద్రవ్యమునకు - (చూ, వాసన. 1;) మంచివాసనగలది:- క్షీపణ్యువు, సురభి:—(చూ, వాసన. 1.) ౧౦: చండయను గంధద్రవ్యమునకు-కితపము, కునవహము, క్షేమము, గణహాసకము, చండ, చపలము. (చోరకమని కొందఱు;) ౧౧. చవ్యమను గ్రంథ్యమునకు-కశేరుమధుర, కృకరము, కోల, కోలనల్లి, కోలవల్లిక, గంధనాకులి, చవి-చవిక-చవికము - చవ్య-చవ్యకము-చవ్యము; ౧౨. చీడాయను గంధద్రవ్యమునకు—కపటిని, గంధమాదనీ, గంధవధువు, చీడ; ౧౩. చౌరమను గ్రంథ్యమునకు-కోపనకము, కోరకము, క్రోధమూర్ఛితము, క్షేమకము, క్షేమము, క్షౌమకము, ఖడ్గము, గణహాసకము, గణహాసము, గుచ్ఛకము, గుచ్ఛము, చండ, చపలము, చోరము, చౌరము, దుష్పత్రము, ధనహారి, రాక్షసి. (తె)-నలకచోరము: (చూ, షడ్గ్రంథ); ౧౪. జవాజికి—కృత్రిమము, గంధరాజము, గంధాఢ్యము: ౧౫. జాపకమునకు—కనకము, కాలాగురువు, కాలికము, కాలీయకము, కాలీయము, కాలేయకము, కాలేయము, కాలానుసార్యకము, కాలానుసార్యము, కృష్ణము, కృష్ణకాష్ఠము, కృష్ణాగురువు, కేళ్యము, జంతుదుగ్ధము, జాపకము, లఘువు, లోహానామము వనద్రుమము, సువర్ణము. (తె)-నల్లఅగలు; ౧౬. కిరీటిక, కుందురము, కుందురుకము, కుందురువు, కూర్చశీర్షము,

జీవకము, దీర్ఘాయువు, మధుకరము, శృంగము, హ్రస్వాంగము; ౧౭. ఖింఖిరము, వారివాలుకము, హ్రీబేరము; ౧౮. ఖదిరోష్ట్రిము, తిల్వకము; ౧౯. కపి, కపిజము, కపిత్తైలము కరేబరము, కృత్రిమము, తురుష్కము; ౨౦. కాలానుసారి, క్షీరజము, క్షేడము, గంధరసాంగకము, గోరసము, దది, పాయసము, వాయసము, వృక్షధూపము, శ్రీవాసము, శ్రీవేష్టము, సరశ్రద్రవము; ౨౧. ధాతకి; ౨౨. గంధము, శబరము, ౨౩. కూటస్థము, కోలదశము, ఖురము, గంధరాజి, చక్రకారకము, ధమని, నఖము, ఖుక్తి, శంఖము, హాట్టవిలాసిని, హనువు, (తె)-రేగాకు; ౨౪. కరంజము: కరజము, కరజాఖ్యము, ఘృతపూర్ణకము, చక్రకారకము, వ్యాఘ్రనఖము, వ్యాడాయుధము, వ్యాళనఖము, వ్యాళాయుధము: (చూ, వ్యాఘ్రనఖము;) ౨౫. పుండరీకము, పుండర్యము, పౌండర్యము, ప్రపౌండరీకము; ౨౬. పురానామ గంధద్రవ్యము—గంధమాదిని; ౨౭. పూతపూసికొనెడు చందనాది—విలేపనము; ౨౮. మల్లెపూవాసన అగలు—మంగళ్యము; ౨౯. గంధబిడాలిక, జాలిక, పూతికోశి, తడిస్పృశ, బిడాలకము, (తె)—పునుగు, పూతిగడ్డ; ౩౦. ఖటి, ఖలిని, ఖశ, గంధఖటి, గంధవతి, గంధాధ్య, గంధిని, గంధమాలిని, తాలపర్ణి, ముర: (చూ, సల్లకి); ౩౧. ముసాంబ్రము, ౩౨. కపిల, కాంతి, ఖంతి, కృతాంత, కౌంతి, ఖరనాదిని, ద్విజ, భస్మగంధిని, రేణుక, హరేణువు, హూరేణువు; ౩౩. రోచన అను గంధద్రవ్యమునకు:—(చూ, రోచన = గోరోజనము;) ౩౪. సాంబ్రాణి. తద్వి—(మి) గవ్యసాంబ్రాణి; ౩౫. జీవకము, మధుకరము, సర్జకము; ౩౬. క్రధనకము, సితాగురువు; ౩౭. కోటివర్ష, దేవి, పిఱున, మరుత్తు, మరున్మాల, మాల, లత, లఘువు, లంకాసిక-లంకోయిక-లంకోపిక-లంకోసిక, వధువు, సముద్రాంత, స్పృక్క. (తె)—పక్కి-పిక్క; ౩౮. క్షీరజము; ౩౯. క్షీరవర్ణకము, శుకురము - శుక్కురము-శుర్కురము, శుశపుష్పము, గ్రంథి, గ్రంథికము. గ్రంథిపర్ణకము, గ్రంథిపర్ణము, గుచ్ఛకము, గుత్థకము. చారటి-చారటిక, పుష్పము, బర్హపుష్పము, బర్హము, బ్హిపుష్పము, వహ్నిచూడము, శీర్ణరోమము, శుకము, స్థాణేయము. (తె)—గండివనము; ౪౦. గంధధూమజము, స్వాదువు. ౪౧. మురామాంసికి—అసురాహ్వాయము; ౪౨. మరువకము. సురభి. (తె)—మరువము: (చూ, వాసన మొలక;) ౪౩. సుగంధద్రవ్యములు—౧. జవాది, సంకుమదము. (తె)—జవాజి, జవాది, జవ్వాజి, జవ్వాది, జవ్వాదు, జిబువాయి; ౨. కశ (మాంసరోహిణి అని కొందఱు;) ౩. గంధకోకిల, గంధమాలతి; ౪. దాల్చిని; ౫. దివ్యచఱువు; ౬. వేదికయను అంధతప్యము అంకరాని-అంకపాళి-అంకపాళిక, కుంకుమపువ్వునకు:(చూ, వహ్నిశిఖము. 1;) ౭. గంధమునకు—(చూ, వాసన. 1); (మిగతవానికి "చూ, సాగంధ్యము." విణ. 2. రాజునకు తగినది.

రాజాహ్వయము, సం. వి. అ. పుం; చూ, రాజాదనము. 4.

రాజి, సం.వి.ఇ. స్త్రీ. 1. నడుమసందులుగల పంక్తి: చూ, శ్రేణి. 1; 2. క్రిక్కిఱిసిన పంక్తి: చూ, శ్రేణి. 1; వా. 3. సమ్మతించి వ్రాసినవ్రాత, ఉభయవాదులసమ్మతి: రూ - రాజీ, రాజీనామా, ఒడంబడిక, ఒప్పాచారము, పలుకుబడి-పల్కుబడి, పిడివాటు, (ముచ్చిలకా-ముచ్చిలికా.)

రాజిక, సం. వి. ఆ. స్త్రీ. 1. నల్లావలు: చూ, సర్షపము; 2. వరిమడి: చూ, హరిప్రియ. 2. (భూమి. 1.ఆ;) 3 వరుస: చూ, శ్రేణి. 1.

రాజితము, సం: విణ. ప్రకాశితము: చూ, వెలుతురు. 1.

రాజిరాజి, సం.వి.ఈ.స్త్రీ.పానీయవల్లిక*: చూ, సుషవికాఫల.

రాజిలము, సం. వి. అ. పుం. ఇరుదలపాము; చూ, సర్పము.

రాజిల్లు, సం. అ. క్రి: ప్రకాశించు: చూ. హవణిల్లు,

రాజీ, వా. వి: చూ, రూ—రాజి. 3.

రాజీనామా, వా. వి. 1—పై—; 2. హోదాకు ఇష్టము మీఁద విడుచుట; 3. చూ, సమ్మతి. 1.

రాజీవము, సం, వి. అ. న. 1. తామర: చూ, సహస్రపత్రము; పుం. 2. ఒకానొకచేప: చూ, మత్స్యము. 1; 3. ఒకానొక మృగము: చూ, సింహము 1.(మృగము,1); విణ. 4. రాజును అనుసరించి జీవించునది.

రాజు, సం. వి. న్. పుం. 1 = రాజు, రాయఁడు, రావు, జేఁడు: చూ, రాజు. 1; 2 = రాజు, రాయఁడు, రావు, పుడమిజేఁడు: చూ, రాజు. 1; 3 = రాచ, రాచవాఁడు; రాజు, క్షత్రియుఁడు; చూ, రాజు. 1; తద్వి—౧. ప్రజలనేలెడు రాజుల సమూహమునకు-(సం) రాజకము, రాజన్యకము; ౨. క్షత్రియజాతి సమూహమునకు—(సం)—రాజకము, రాజన్యకము; 4 = రాజు. యక్షుఁడు: చూ, రాజు. 4; 5 = రాజు ఇంద్రుఁడు: చూ, రాజు. 5; 6 = రాజు. చంద్రుఁడు: చూ, రాజు. 6.

రాజుభార్య, అం. 1: చూ, మాతలు; 2. రాజ్ఞి: చూ, స్వామిని.

రాజ్ఞి, సం వి. ఈ. స్త్రీ.=రాణి. 1. పట్టపు దేవి: చూ, స్వామిని; 2: చూ, భార్య; 3. సూర్యుని భార్య: చూ, భార్య.

రాజ్యము, సం. వి. అ. న. 1 దొరతనము: చూ, స్వారాజ్యము; 2, దొరతనమునకు లోఁబడిన దేశము: చూ, సీమ (1) (దేశములు); అం. 3: చూ, వింశతివిగ్రహములు.

రాజ్యసప్తాంగములు, అం: చూ, రాజ్యాంగములు.

రాజ్యాంగములు, అం: (అంగము. 9.) స్వామి (రాజు,) అమాత్యుఁడు (మంత్రి), సుహృదులు (చెలికాండ్రు,) కోశము (భండారము,) రాష్ట్రము (తిరస్తు = దేశములతోఁగూడిన పట్టణము,) దుర్గము (పర్వతోదక వృక్షములచేతఁబోవళక్యముగాని పట్టణము = కోట, బలము (సైన్యము) (ఈ సప్తాంగములే ప్రకృతులనఁబడును: చూ, ప్రకృతులు. 2; పౌరశ్రేణులుఁగూడ ప్రకృతులనఁబడును.)

రాజ్యంతేనరకం ధ్రువమ్, లో. రాజ్యంతమున నరకమువచ్చుట

నిజము. "ఉదా—పుడమిపై నిట్టి రాజోత్తము లుండఁ బట్టియేకదా? "రాజ్యంతే నరకంధ్రువ" మ్మను పండితోక్తి యెల్లెడలను బెల్లుగ విలసిల్లె." (నీతిచంద్రిక—విగ్రహము.)

రాజ్యాభిషేకము, అం: చూ, అభిషేకము. 1.

రాజనములు, వై. వి. బ = రాజాన్న. 1. రూ - రాజనాలు: చూ, ధాన్యము; 2. రాజాన్నమనుసస్యము: చూ, సస్యము.1

రాజరాజు, వై. వి = రాజరాజ. 1. కుబేరుఁడు. ఆం. పదా. సుర. 38: చూ, శ్రీదుఁడు; 2. చక్రవర్తి, సార్వభౌముఁడు: చూ, రాజు. 1.

రాజు, వై. వి = రాజ: 1. చూ, రాజు. 1-2-3. అర్థములకును వాని విశేషములకును — ఁ. క్షత్రియునకు — ఉ, కంఠి, క్రోధుఁడు, క్ష, క్షత్రియుఁడు-క్షత్రుఁడు, క్షితిపతి, నాభి, బాహుజుఁడు, మంతువు, మూర్ధాభిషిక్తుఁడు, రాజన్యుఁడు: రాజు, విరాట్టు, హంవీరుఁడు. (తె. వ.)—అరుసు, ఏలిక, పాదుషా - పాదుసా - పాదుసాహి, బుజము పుట్టుపు, రాచ పుట్టుపు, రాచ, రాచవాఁడు, రాజు, రెండవ వంగడంపు పఱువు; ౨. (క్షత్రియుఁడైనను కాకపోయినను) జనులను భూమిని రక్షించువానికి. అవని (నీ) పతి, అవిషి-జ్మృభృత్తు, గురువు, ధరణీధరుఁడు, ధరణీశ్వరుఁడు, పార్థివుఁడు, పార్థుఁడు, భూజాని, భూపతి, భూపుఁడు, భూభృత్తు, మనుజేంద్రుఁడు, మహీక్షితుఁడు, రాజు, రాట్టు. (తె. వ.)—నేలతాలుపు, నేలఱేఁడు, పుడమితాలుపు, పుడమిఱేఁడు, పుడమీకుఁడు, మానిసిఱేఁడు, రాజు, ఱేఁడు; ౩. తనచుట్టుపట్ల రాజులను వశముచేసికొనిన రాజునకు - సామంతుఁడు; ౪. కొంత భూఖండము నేలువానికి-అంతపాలుఁడు నరపాలుఁడు, నరేంద్రుఁడు, నృపతి, నృపాలుఁడు, నృపుఁడు; ౫. రాజసూయయాగము చేసినవాఁడును, ద్వాదశ రాజమండలమునకు నీశ్వరుఁడైనవాఁడును, హిమవత్సేతుమధ్యమందలి రాజులను దన యాజ్ఞచేతవశపఱుచుకొనువాఁడును-సమ్రాట్టు; ౬. అధీశ్వరసార్వభౌములకంటె నన్యుఁడైన రాజునకు—ఏకజన్ముఁడు, భయాపహుఁడు, మండలి, మండలేశుఁడు - మండలేశ్వరుఁడు; ౭. సార్వభౌమునకు—కలహంస-కలహంసము, చక్రధరుఁడు, చక్రవర్తి, చక్రి, నాభి, మహారాజు, రాజహంస, సార్వభౌముఁడు. (తె) చక్కరవతి, రారాజు, రారేఁడు; ౮. సార్వభౌమురాలు—చక్రవర్తిని: (చూ, భార్య. 1—౫౧) ౯. సామంతరాజుచేరువ నున్న రాజు—ఉత్తరుఁడు; ౧౦. కమనీయ కలహంసనాయకుఁడై చెప్పఁబడ్డరాజు—కలహంస-కలహంసము; ౧౧. లోభగుణములేని రాజు—హంసుఁడు; ౧౨. అంగరాజు, కుమారయువు, కుమారుఁడు, భర్తృదారకుఁడు, యువరాజు. (తె)-పెగడ-ప్రెగడ-ప్రెగ్గడ - ప్రెవడ; ౧౩. అంగారుఁడు; ౧౪. అంబికేయుఁడు, ధృతరాష్ట్రుఁడు; ౧౫. అంశుమంతుఁడు ౧౬. అక్షవిశారదుఁడు; ౧౭. అగ్నిమిత్రుఁడు, అగ్నిమిత్రము శూద్రుఁడు; ౧౮. అజుఁడు; ౧౯. అనూపుఁడు, ౨౦. అలర్కుఁడు; ౨౧. ఆశితసుతుఁడు-ఆసితసంతుఁడు; సగరుఁడు; ౨౨. ఆదిరాజు, పృథువు. వైన్యుఁడు; ౨౩. ఇక్ష్వాకువు, కల్మాషపాదుఁడు, సౌదానుఁడు; ౨౪. (తె.)-ఇజారాదారు - ఇజారాదారుఁడు, గుత్తకాఁడు, పాలెగాఁడు' మొఖాసాదారు; ౨౫. ఇనుఁడు; ౨౬. ఇలాపతి, ఇలేశుఁడు ౨౭. ఈశుఁడు; ౨౮. ఉదయనుఁడు: ౨౯. ఊర్వశీవల్లభుఁడు, ఐలబిలుఁడు, ఐలేయుఁడు, ఐలుఁడు, ఐశుఁడు - పురూరవుఁడు-పురూరవసువు, పురువు; ౩౦. (తె) ఒడ్డీఁడు; ౩౧. ఔత్తరేయుఁడు, పరీక్షిత్తు; ౩౨. ఔశీనరుఁడు - ఔసీనరుఁడు, శిబి; ౩౩. కరూశుఁడు; ౩౪. కవేరుఁడు; ౩౫. కాలింగుఁడు; ౩౬. కాశీరాజు, గణవతీసుతుఁడు; ౩౭. కుకరుఁడు-కుకురుఁడు; ౩౮. కుంతీభోజుఁడు; ౩౯. కుంథువు; ౪౦. శాలివాహనరాజు; ౪౧. కురురాజు, కురువు, గాంధారేయుఁడు, దుర్యోధనుఁడు, ప్రతీపుఁడు, సుయోధనుఁడు; ౪౨. కుహారుఁడు; ౪౩. కేకయుఁడు; ౪౪. కౌసల్యుఁడు; ౪౫. క్రోధుఁడు; ౪౬. క్షత్రబంధువు; ౪౭. క్షితిక్రుఁడు; ౪౮. ఖట్వాంగుఁడు;౪౯, గంగాపిత; ౫౦. గోపతి, గోపాలుఁడు; ౫౧. గోవిందుఁడు; ౫౨. చేదిరాజు చేదిరాట్టు, చైద్యుఁడు, శిశుపాలకుఁడు, శిశుపాలుఁడు; ౫౩. చైత్రరథుఁడు; ౫౪. జనకుఁడు; ౫౫. జనమేజయ సంజ్ఞికుఁడు, జనమేజయుఁడు, రాజర్షి; ౫౬. జరత్కారుఁడు, యాయావరుఁడు; ౫౭. త్రిశంఖజుఁడు, త్రిశంకువు; ౫౮. దండధరుఁడు; (చూ, యముఁడు); ౫౯. దత్తుఁడు; ౬౦. దశరథుఁడు; ౬౧. దేవుఁడు,భట్టారకుఁడు; ౬౨.ద్విజుఁడు, ద్విజన్ముఁడు; ౬౩. ధవుఁడు; ౬౪. నలుఁడు; ౬౫. పాఁడువు; (తె) - పాండీఁడు; ౬౬. పార్థివుఁడు, పార్థుఁడు; ౬౭. పుష్కరుఁడు; ౬౮. ప్రాచీనబర్హి; ౬౯. బాహ్లీకుఁడు; ౭౦. భీముఁడు; ౭౧. భోగి; ౭౨. (చూ, మహారాజులు. 16;) ౭౩. మిత్రుఁడు; ౭౪. వత్సరాజు; ౭౫. వసువు; ౭౬. శకుఁడు; ౭౭. శల్యుఁడు; ౭౮. శ్రీమంతుఁడు; ౭౯. హంసుఁడు; ౮౦. అంబరీషుఁడు. ఇత్యాది. మిగతవానికి: (చూ, హంసుఁడు. 5.) 4. యజుఁడు, పుణ్యజనుఁడు, రాజు. (తె)—రాజుఁ: (చూ, దేవతా భేదము.) 5. ఇంద్రుఁడు: చూ, సహస్రాక్షుఁడు; 6. చంద్రుఁడు: చూ, హిమాంశువు,

రాజుఁగొట్టఁగా, మొగసాలకు మొఱలువెట్టుట. లో. "ఉదా:-మగువ నిను రాజుఁ గొట్టఁగ, మొగసాలకు మొఱలువెట్టు మూఢులుఁగలరే." (కుచేలోపాఖ్యానము.)

రాజును జూచిన కండ్లతో మగనిఁజూచిన మొట్టబుద్ధియగును. లో. ఉదా:- "యతివరొ రాజు మోము గనినట్టి యొయారమెసంగఁ గన్నులఁ మెతక మొగంబుగల్గి మగనిం గని నంతనె మొట్టబుద్ధియౌ." (శ్రీనివాస విలాసము.)

రాట, వా. వి. రాడు: చూ, స్తంభము. 1.

రాటణము, వై వి = రహాటః: 1. నూలువడికెడు యంత్రము లోనగునది: రూ—రాటనము — రాటము—రాట్టము —

రాట్నము; వా. వి. 2: రూ—రాటనము — రాటము—రాట్టము-రాట్నము, కప్పి, గిరక, గిలక. (సం)-రహటము. తద్వి—కపిలెరాట్నము, బిల్ల–బిళ్ల.

రాటనము, వై. వి: చూ, రాటణము. 1—2. (రాటరాడుగా మాఱి ప్రయోగార్హమైనది.)

రాటము, వై. వి = చూ, రూ - రాటణము. 1—2; 3. రాటు, జనసమ్మర్దము: చూ, సందడి. 1; అం. 4: చూ, విన్నాణములు.

రాటు, వై. వి. = రాష్ట్రమ్. రూ- రహాటు-రట్టు-రట్టడి-రాయిడి-రావడి. 1. ఉపద్రవము: చూ, విపత్తు; 2: చూ, రాటము. 3. "రాటుపోటులకు ఆగితిని."

రాటువడు, వై. అ, క్రి రూ - రాట్పడు. ఉపద్రవపడు.

రాట్టము, వై. వి. = చూ, రూ - రాటణము. 1—2.

రాట్టు, సం. వి. జ్ఞ. పుం = రా-ఱేఁడు: చూ. రాజు. 1–2–3.

రాట్నము, వై. వి = రహట: చూ, రూ - రాటణము: 1–2.

రాట్పడు, వై. అ. క్రి: చూ, రూ - రాటువడు.

రాడు, దే. వి. గుంజ, (రాయతాడు అయినది); చూ, స్తంభము. 1; క్రి. 2. వచ్చు ధాతువుయొక్క వ్యతిరేక రూపము.

రాణ, వై. వి: చూ. రూ - రమణ. 1-2-3; 4 ప్రకాశము: చూ, వెలుతురు. 1; 5. రంజనము: చూ, రంగు. 3; 6= రమణ. సుందరము; చూ, హృద్యము.

రాణి, వై వి. = రాజ్ఞి; చూ, రాజ్ఞి. 1—2—3.

రాణించు, వై. అ. క్రి. 1. ఒప్పు: చూ, సమ్మతించు; 2 ప్రకాశించు: చూ, హారణ ?.

రాణివాసము, వై. వి. 1 = రాజ్ఞీవాసః. అంతిపురము: చూ, సదనము. 1; 2. అంతఃపుర స్త్రీ: చూ, స్త్రీ; 3. పెండ్లాము: చూ, భార్య.

రాణువ, దే. వి. 1. దండు; చూ, సేన. 1; 2. పరివారము: చూ, సంగడము. 5.

రాతిగొరక, ద్వ. వి. (రాయి + గొరక) ఒకానొకచేప: చూ, మత్స్యము. 1.

రాతితాలుపరి గారాపుమామ, ద్వ. వి: చూ, సముద్రము. వేం, ఆం. 18.

రాతియుప్పు, దే. వి. (రాయి + ఉప్పు) సముద్రపు ఉప్పు: చూ, లవణము. 1,

రాతిరి, వై. వి. = రాత్రి. రూ- రాత్తిరి: చూ, రాత్రి.

రాతిరితిరుగుమేటి. ద్వ. వి. నిర్ఋతి: చూ, సోఁకులఱేఁడు.

రాత్తిరి, వై. వి. = రాత్రి: చూ, రూ- రాతిరి.

రాత్రము, సం. వి. అ. పుం=రాతిరి-రాత్తిరి: చూ, రూ-రాత్రి.

రాత్రి, సం. వి. ఇ. స్త్రీ = రాతిరి - రాత్తిరి (సుఖమునిచ్చునది): అధివిన్న, అసుర, అంజనము, అంధిక, అవిషి, అవ్యధిషి, ఉష, ఏ, కలాపిని, క్షణద, క్షణిని, క్షప, క్షమ, క్షీప క్షీప్త, గౌరి, ఘోర, చక్రభేదిని, ణ, తమ, తమస్సు, తమస్విని, తమి, తుంగి, త్రియామ, దోష, నక్తము, నిశ, నిశి, నిశీథము, నిశీథిని, నిషద్వర, పక్షిణి, యామవతి, యామిని, యామ్య, రజని, రమ్య, విభావరి, శర్వరి-శార్వరి (తె)—నిసి, మాపు, రాతిరి - రాత్తిరి, రెయి - రే - రేయి, రేతిరి. తద్విశేషములు — ౧. అపరరాత్రము, అర్ధరాత్రము, ఉచ్చంద్రము, నిశీథము, నిస్సంపాతము, మహారాత్రము, వసతి, సర్వావసరము. (తె) — అద్దమరేయి, ఆపరాతిరి, కాందారి-మాందారి -కాందారిమాందారిప్రొద్దు-కాఁదారి - కాఁదారిమాఁదారి, కాఁదారిమాఁదారిప్రొద్దు, నడికిరేయి-నడిరేయి నడురాతిరి, నడురే-నడురేయి, నిసి, ప్రుచ్చుప్రొద్దు, సందరాతిరి, సరిప్రొద్దు, సవరాతిరి; ౨. అసోమ; ౩. కాలరాత్రి; ౪. గణరాత్రము, చిరరాత్రము; ౫. చైత్రి, జ్యోత్స్న, జ్యోత్స్ని, జ్యోత్స్న; ౬. తమిస్ర; ౭. తామసి; ౮. త్రిరాత్రము; ౯. పక్షిణి; ౧౦. పూర్వరాత్రము; ౧౧. మహానిశ. (మిగత వానికి: "చూ, శర్వరి. 1.")

రాత్రించరుఁడు, సం. వి. అ. పుం. రూ — రాత్రిచరుఁడు. 1. నిర్ఋతి: చూ, సోఁకులఱేఁడు; 2. చూ, రాక్షసుఁడు. 1.

రాత్రిచరుఁడు, సం. వి. అ. పుం: చూ, రూ - రాత్రించరుఁడు.

రాత్రిమణి. సం వి. ఇ. పుం. చంద్రుఁడు: చూ, హిమాంశువు.

రాత్రిసత్రము, ఆం: చూ, తానములు. (స-మ-హీనతానములు.)

రాధ, సం. వి. ఆ. స్త్రీ. 1. ఒకగొల్ల స్త్రీ: చూ, ప్రేత; 2. కర్ణుని పెంపుడుతల్లి: చూ, మహాలక్ష్మి. 2; 3. విశాఖానక్షత్రము: చూ, రిక్క; 4. మెఱుపు: చూ, విద్యుత్తు; 5: చూ, విష్ణుక్రాంత*; 6. ఉసిరిక*: చూ, శ్రీఫలి. 1.

రాధము, సం. వి. అ. పుం. వైశాఖమాసము, మాధవము: చూ, మాసములు,

రాధేయుఁడు, సం. వి, అ. పుం: చూ, సూతపుత్రకుఁడు.

రాద్ధాంతము, సం. వి. అ. పుం. (దీనియందు నిశ్చయముండును:) చూ, సిద్ధాంతము. 1.

రాపడు, ద్వ. అ. క్రి. 1. (రాడు + పడు:) చూ, స్తంభించు; 2. (రాయి + పడు) రాయియగు; 3. ధృఢపడు: గట్టిపడు, గడితపడు.

రాపాడు, దే. స. క్రి. (రాపు + ఆడు) రాయు. భాగ. 3, స్కం. 415: చూ, సమ్మర్దించు.

రాపిడి, దే. వి. ఒరయిక, (రాపాడు అను క్రియ రాపిడిగా మాఱినది): చూ, సమ్మర్దము.

రాపిడిచేయు, ద్వ. స. క్రి. కరిసించు: చూ, రాపాడు.

రాపు, దే. వి (రాపాడు అను క్రియ రాపుగా మారినది): చూ, రాపిడి. హరి. పూ. 8, ఆ. 44.

రావుడు, దే. వి. (రాపాడు అను క్రియ రాపుడు అయినది) రాచుట: చూ, రాపిడి.

రాపుడుఱాయి, దే. వి. గోడలు లోనగునవి నునుపగుటకై రాచెడుఱాయి: చూ, స్థూలోచ్ఛయము (రత్నములు.)

రాపులుఁగు, ద్వ. వి, (రాచ + పులుఁగు) రాబందు, కంకము: చూ, లోహపృష్ఠము,

రాపువ్వు, ద్వ. వి. (రాయి + పువ్వు) రూ - ఱాపువ్వు - ఱాతిపువ్వు: చూ, శైలేయము. [చూ, సురుము.

రాపొడి, దే. వి. (రాపు + పొడి) ఆకుఱాయి తోరాచినపొడి:

రాబందు, వై. వి. = రామబంధు. (ద్వ. అని శ. ర.); చూ, రాపులుఁగు. (చూ, పక్షి.)

రాబడి, దే. వి: చూ, వచ్చుబడి.
రాబోడి, దే, వి. రాజు స్త్రీ: చూ, స్త్రీ.
రామ, సం. వి.ఆ. స్త్రీ=లేమ. 1. ఆడుది: చూ, స్త్రీ; 2. గీత కళాదులు నేర్చి రమించునట్టి ఆడుది: చూ, స్త్రీ; దే. వి. (1) రామ అను చేప; చూ, మత్స్యము. 1.
రామందాది, వా. వి: చూ, రూ - రామునిదాడి.
రామకర్పూరము, సం. వి. అ. న: చూ, నరము. 1.
రామఠకరండన్యాయము, అం. ఇంగువపెట్టెలోని యింగువను తీసివైచినను వాసన పోదనురీతి.
రామఠము, సం. వి. అ. న. ఇంగువ: చూ, హింగువు.
రామతమ్మ, దే. వి. చిలుక; చూ, శుకము.
రామతాడు, దే, వి. పెద్దతాడి*: చూ, శ్రీతాళము.
రామతులసి, సం. వి. ఈ. స్త్రీ: చూ, రామదూతి*.
రామదాసు, దే. వి 1. ఒకపిట్ట: చూ, శకుంతి (పక్షి;) వా. వి. 2. రామునిబంటు; 3: చూ, హరిభక్తుడు.
రామదూత, సం. వి. అ. పుం హనుమంతుడు: చూ, వానరము.
రామదూతి,సం.వి.ఈ.స్త్రీ. రామతులసి*: చూ, హరిప్రియ. 3.
రామన్నాట, వా. వి: చూ, బాలక్రీడ.
రామపూగము, సం.వి. అ. పుం. నిడుపుతొడిమగల పోక* చూ, ప్రసి. 1. (పోక.)
రామబంధువు, సం. వి. ఉ. పుం=రామబందు-రామబందు: చూ, రాపులుగు.
రామబాణము, సం. వి. అ. పుం. 1. తాటాకులోనగు పుస్తకములను తొలిచెడు క్రిమివిశేషము: చూ, పురుగు; 2. పుష్ప విశేషము; చూ, సుమము; 3. ఒకా నొక ఘటికౌషధము; 4. శ్రీరాముని ఆమోఘ యను బాణము: చూ, బాణము. 1; 5. అచ్చము ఇనుపబాణము; చూ, బాణము. 1; బ. 6. రామబాణాలను వడ్లు: చూ, ధాన్యము; అం. 7; చూ, కాయమానములు.
రామబుడమ, వా. వి. పెద్దబుడమ*: చూ, బుడమ. 1-ఎ.
రామము, సం. వి. అ. న. 1. కుష్ఠము: చూ, సితము. 1; 2; చూ, వాస్తుకము; పుం. 3, చమూరువు: చూ, హరిణము; విణ. 4. ఒప్పిదమైనది: చూ, హృద్యము; 5. తెల్లనిది: చూ, వర్ణము. 6; 6. నల్లనిది; చూ, వర్ణము. 6.
రామమాడ, మి. వి. వరహాల బంగారు నాణెము; చూ, లోహము. 1.
రామ రావణయోర్యుద్ధం, రామ రావణయోరివ న్యా. రామ రావణయుద్ధము రామరావణ యుద్ధమువలెనే యున్నది. దీని పూర్వార్ధము. "గగనం గగనాకారం సాగరస్సాగరోపమః" (త – చం.)
రామసాగరములు, దే. వి. బ, శాలిధాన్యము: చూ, ధాన్యము.
రామానుజకూటము, మి. వి. వైష్ణవుల రాకపోకల కేర్పడిన యిల్లు: చూ, సదనము. 1, [శపుపండు.
రామాఫలము, సం. వి. అ. న. 1: రాంభాళము*; 2. రాంభా
రామాయస్వస్తి, రావణాయస్వస్తి. న్యా. రామునికిని మేలగుగాక, రావణునికిని మేలగుగాక, ఇరువురు శత్రువులు పోరాడు కొనుచుండ నేపక్షమునను జేరక యుభయుల క్షేమమును గోరినవారి మాట యిది.
రాముడు, సం. వి. అ. పుం. 1. రఘురాముడు: చూ, సీతాపతి; 2: చూ, బలరాముడు; 3: చూ, పరశురాముడు.
రామునిదాడి, వా. మి.వి. రూ-రామందాడి: చూ, సమ్మర్దము.
రాములు, అం. ౧. శ్రీరాముడు, ౨.పరశురాముడు, ౩. బలరాముడు. (3)
రాములుక, దే, వి. నేలములక*: చూ, స్పృశి.
రామేశ్వరము, అం. దక్షిణ దిశనున్న యొకానొక గొప్ప పుణ్యక్షేత్రము: చూ. సీమ, (1) (దేశములు.)
రాయంచ, వై. వి. (రాచ + అంచ)=రాజహంస, మేటి హంస: చూ, రాజహంస. 1-2-3.
రాయడు, వై.వి.=రాజు (బ.రాయలు): చూ, రాజు.1-2-3
రాయబారము, వై. వి.=రాజభార, సంధికర్మము; (సం)–దౌత్యము–దూత్యము.
రాయబారి, ద్వ. వి. (రాయబారము + ఇ.) (పంచ. న్యా. 3, ఆ. 35): కొలరి. (సం) దూత-దూతుడు.
రాయబ్రాహ్మణులు, అం. మైధిలులలో నొక తెగవారు (వీరు సామవేదులు, ద్రాహ్యాయనులునై యున్నారు:) చూ, మైధిలులు.
రాయఱికము, ద్వ. వి: చూ, రూ - రాచఱికము.
రాయసకాడు, వా. వి. జాబులు వ్రాయు నుద్యోగి: చూ, వ్రాతకాడు.
రాయసము, దే. వి. 1. కార్యదర్శిపని; 2. రాజలేఖ: చూ, లేఖ. 3; 3=రాజస. రజోగుణము: రాజసము.
రాయి, దే. వి. రూ - జాయి. శిల: చూ, రత్నములు. ౧౦ (రాయికి సంబంధించిన విశేషములన్నియు రత్నములు అనుపదము కడ జూచుకొనవలయును.)
రాయిగ్రుద్దుట, జా. దృఢముగా జెప్పుట. "నీవు బుద్ధిమాలిన వాడవు గావున రాయిగ్రుద్ది బూటకముల పాటించితి" (ధర్మజ రాజసూయము).
రాయిగ్రుద్దనేల ? చేయినొవ్వనేల ? జా. అనవసరపు కార్యములకుం బోవుట. (అడుసుద్రొక్కనేల ? కాలు కడుగనేల? వంటిది).
రాయిడి, దే.వి.1. రూ-రావిడి-రాపుడు-రాపు-జాపు-జాపుడు, ఒరయిక: చూ, సమ్మర్దము; 2. రూ-రావడి-హోవడి, ఉపద్రవము: (రాటుగలది) చూ, వివత్తు.
రాయిడించు, దే. అ. క్రి. అల్లరిచేయు. [చూ, స్త్రీ.
రాయిడికత్తె, ద్వ. విణ. ఉపద్రవము చేయునది (ఆడుది:)
రాయిడికాడు, దే. విణ. ఉపద్రవము చేయువాడు: చూ, హానికరుడు. (రాయి కలిగించువాడు)
రాయిడిగిడిగిడి, దే. వి. డమామి: చూ, పీణె.
రాయిణీబ్రాహ్మణులు, అం. సారస్వతులలో రెండవ తెగవారు: చూ, ఆదార్యే అను బ్రాహ్మణులు (బ్రాహ్మణులు.)
రాయితి, వా. వి. చౌక: చూ, వెల. 1.

రాయు, దే. అ. క్రి. 1. (గొంతు) కమ్మ; 2. ఒరయు: చూ' రుద్దు; 3. ఎదిరించు: చూ, వక్కరించు; 4. కాటులాడు: చూ, వాటులాడు; వా. 5. (అక్షరాదులు) వ్రాయు: చూ, లిఖించు.

రారాజు, వై. వి.=రాజరాజ. 1.కుబేరుఁడు: చూ, శ్రీదుఁడు; 2, చక్రవర్తి: చూ, రాజు. 1-2-3; 3. దుర్యోధనుఁడు: చూ, సుయోధనుఁడు,

రారాపిడి, దే. వి. మిక్కిలి రాపిడి: చూ, రాపిడి.

రారావు, దే. వి—వై—

రారేక, ద్వ. వి. రూ — రావిరేక—రాద్రేక. 1. బిడ్డలకు కొండెయందుఁ గట్టెడు రావాకువంటి పతకము: చూ, హవణిక. 2. (భూషణము. 2.) 2 చిన్నవాండ్ర నుదుటనుంచు నగ: చూ, హవణిక. 2. (భూషణము. 2.); 3. చెవినగ: చూ, భూషణము. 2.

రాజేఁడు, వై. వి. = రాజరాజ: చూ, రారాజు. 3. (ద్వ. అని శ. ర.)

రాలఁగొట్టు, దే. ప్రే. (రాలన్ + కొట్టు.) రాలఁజేయు: చూ, విదళించు.

రాలచేలకు గుంట్రుకతోలుట, జా. కష్ట సాధ్యమైన పనినిఁ జేయుట.

రాలరువ్వినవారినిఁ బూలరువ్వరు. లో. "ఉదా:- ఎవ్వరును రాలరువ్వినవానిఁబూలరువ్వరు."(నీతిచంద్రిక-విగ్రహము)

రాలిపాటు, ద్వ. వి. గర్వము: చూ, హంకారము.

రాలు, దే. అ. క్రి. గళితమగు: చూ, సడలు, 4.

రాలుగాయ, దే. విణ. 1. తుంటరి: చూ, వ్యాధుఁడు. 2; వా. 2. చెట్టునుండి రాలినకాయ; 3. ఎండదెబ్బకు చెట్టునుండి రాలిన పచ్చికాయ.

రాలుచు, దే. ప్రే. రూ - రాల్చు: చూ, విదళించు.

రాలుపడు, ద్వ. అ. క్రి. రూ — రాల్పడు. (ఎలుఁగు) కంపించు; చూ, వడఁకు. 2.

రాలుపాటు, ద్వ. వి. కంపనము: చూ, లోలము.

రాలుపు, దే. వి. రాలుట: పడుట, పాటు. (సం)—అపభ్రంశము, అవపతనము, అవపాతము, ఆపాతము, నిపాతనము, పతనము.

రాల్చు, దే. ప్రే: చూ, రూ - రాలుచు. తద్వి. పడినది:-అవవన్నము నడత్రోయుట, అవపాతము.

రాల్పడు, ద్వ. అ. క్రి: చూ, రూ - రాలుపడు.

రావడి, దే. వి. హావడి (రాయిగలది:) చూ, విపత్తు.

రావడు, ద్వ. అ. క్రి. (రాయి + వడు) రాయి యగు, జడుఁడగు,

రావణహస్తము, అం: చూ, జన్యతాళములు.

రావణుఁడు, సం. వి. అ. పుం. 1. దశకంఠుఁడు: చూ, రాక్షసుఁడు. 1; అం. 2: చూ, శాస్త్రప్రవర్తకులు.

రావము, సం. వి. అ. స్త్రీ: చూ, రూ - రవము.

రావి, దే. వి. రూ - రాగి*: చూ, శ్యామలము. 2.

రావించు, దే. ప్రే: చూ, రూ - రప్పించు.

రావిరేక, ద్వ. వి: చూ, రూ - రారేక, 1-2-3.

రావు, వై. వి. 1 = రాజ. అధిపతి: చూ, స్వామి. 1; 2=రాహుత్తుఁడు. గుఱ్ఱము నెక్కువాఁడు: చూ, సాది. 1. (గుఱ్ఱపు సవారు అని కొందఱు:)

రావుత, వై. వి. = రాహుత్త —వై.—

రావుతు, —వై.—

రావుత్తు, —వై.—

రాద్రేక, ద్వ. వి: చూ, రూ - రారేక - రావిరేక. 1-2-3.

రాశి, సం. వి. ఇ. పుం. 1 = రాసి ప్రోగు ఉత్కరము, కూటము, నికాయము, పుంజము, సంచయము. (తె)—ఉడ్డ - ఉడ్డా, కుప్ప, కుఱుకు, కువ - కువ్వ, కూటువ - కూటువు, కొణిఁగె, గుట్ట, తిట్ట, తిప్ప, తెట్ట, తెప్ప, దిబ్బ, దిమ్మ, దోర, వడ, పుంజి, పుట్ట, పోగు - ప్రోగు - ప్రోవు, ప్రోక, రాసి, లప్ప, లిబ్బి, లొద్ద, వామి. తద్వి.— ౧. తూర్పెత్తిన (ఎగరబోసిన) వడ్లరాసి. (తె)-మేలురాసి. (మిగతవానికి "చూ, సంచయము. 1."); అం. 2=రాసి. మేషాది: చూ, రాసులు. [రాశికము.

రాశికములు, అం: త్రైరాశికము, పాంచరాశికము, వ్యస్తత్రైరాశిచక్రము, అం. (దీనినే కోటి, జాతకము, జాతకచక్రము అని వాడెదరు:) చూ, చక్రములు, 2.

రాశ్యుదయము, సం. వి. అ. న: చూ, లగ్నము. 1.

రాష్ట్రము, సం. వి. అ. న. 1. దేశముతోఁగూడిన పట్టణము: చూ, దేశములు; పుం, న. 2=రాటు, ఉపద్రవము: చూ, విపత్తు; అం. 3: చూ, రాజ్యాంగములు.

రాష్ట్రిక, సం. వి. ఆ. స్త్రీ. వాఁకుడు*: చూ, స్పృశి.

రాష్ట్రియుఁడు, సం. వి. అ. పుం. (నాట్యపరిభాషయందు) రాజు పెండ్లాము తోడఁబుట్టినవాఁడు.

రాసకము, అం: చూ, నాటికలు (ఒకంకము, హాస్యరసము, నాయిక యొగ్యురాలు, నాయకుఁడు మోహితుఁడు.)

రాసక్రీడ, అం; చూ, ఉద్ధతము (వ్యంజకము. 1.)

రాసభము, సం. వి. అ. పుం. (బెట్టుగా మొఱపెట్టునది:) కరభము, కుటీచకము, కోలెంబము, ఖరము, గర్దభము-గార్దభము, ఘనసారము, చక్రివంతము, చరి, చిరమేహి, ధూసరము, బాలేయము. (తె)—గాడిద-గాడిదె, గాలిగాఁడు, చలువగుఱ్ఱము, రేవుజక్కి. తద్విశేషములు — ౧. కంచరగాడిదకు—అశ్వఖరజము, అశ్వతరము-అశ్వేతరము, ఖరము గోకర్ణము, ప్రఖరము, మయము. (తె)— కంకరగాడిద-కంచరగాడిద, చిలకమట్ట, వేసడము-వేసరము (చూ, హయము. 1.)

రాసము, సం. వి. అ. పుం. 1. గోపకుల క్రీడ (ఇదె రాసక్రీడ:) చూ, విలాసము. 1; 2. రసము: చూ, సూతము, 3. పరిహాసము: చూ, హాళి. 5; 4. గుసగుస చూ: సల్లాపము; 5. కలకలధ్వని: చూ, స్వరము ప్రోఁత 6.2.; చూ,స్వరము. 2.;

రాసి, వై. వి. 1=రాశి, కుప్ప. 1; చూ, రాశి. 1; అం. 2=రాశి మేషాది: చూ, రాసులు.

రాసిపడు, ద్వ. వి: కుప్పతిలు, కుప్పవడు, పోగుపడు.

రాసులు, అం. ౧. మేషము, అజము, (అజా, క్రియా, ఛాగ బస్తా, ఆద్యా); ౨ వృషభము. (ఉరుః, గౌః, వృషః, ఉక్షా); ౩. మిథునము (యమళము. యుగ్మము, యుగం, ద్వంద్వము) (తె.)—జంటరాసి: ౪. కర్కటకము—కర్కటము, (కుకళీరః, కర్కీ, కటకః, కర్కిణీ: నిచళీ); ౫. సింహము (మృగారి, మృగరాట్, మృగేంద్రః హరిః, కంఠీరవః, పంచాననః); ౬. కన్య. (అంగనా, వధూ, పార్షేయము, అబలా, కన్యకా); ౭. తుల. (తౌళి, వణిక్, జూకః, తులాభృత్, ధటః); ౮. వృశ్చికము, అకము, కౌర్ప్యము. (సరీసృపః కార్పీ, కీటకం) (తె.)—తేలు రాసి; ౯. ధనువు—ధనుస్సు (శరాసనం, శార్ఙ్గన్ము, తౌక్షికము, వాపము, తూణీరము, బాణము, కోదండము, కార్ముకము); ౧౦. మకరము. (మృగః, నక్రః, ఆకోకేరః) ౧౧. కుంభము (ఘటః, జలధరః, హృద్రోగః, కలశః) (తె.)—కడవరాసి-కడువరాసి, కుండరాసి; ౧౨. మీనము, అండజము, అంత్యము, అంత్యభము, వారిజము, శబరము: (చూ, మత్స్యము. 1.) తద్విశేషములు:—౧. ఐమూల రాశికి:—కరణి; ౨. నష్టద్రవ్య లాభాలాభములను దెలుపు నట్టి రాశి; అంధము.

రాస్తా, వా. వి: చూ, రూ—రస్తా.

రాస్న, సం. వి. ఆ. స్త్రీ. 1. రూ-రస్న. పిరంగిచెక్క (అని కొందఱు): చూ, సన్నరాష్టము; 2. కారేలకి*: చూ, సన్న రాష్టము; 3: చూ, స్పరాషి*.

రాహిత్యము, సం.వి.ఆ.న. రహితభావము: చూ, శూన్యము. 1.

రాహుతు, వై. వి. = రాహుత్త. రూ—రవుతు. గుఱ్ఱపురౌతు: చూ, సాది. 1.

రాహుతుఁడు, —వై.—

రాహుత్తి, వై. వి. 1. వందెపు కోడివుంజు: చూ, పుంజు; 2. వేఁటకుక్క: చూ, సివఁగి. 2.

రాహుత్తుఁడు, సం. వి. అ. పుం. = రావుత = రౌతు: చూ. రాహుతు.

రాహుమూర్ధభిదుఁడు, సం. వి. ద్. పుం: చూ, విష్ణువు. 1.

రాహువు, అం: (చూ, గ్రహాములు) 1. రాహుగ్రహమునకు:-అగువు, అబ్ధిజుఁడు, అశిరస్కము, ఉపప్లవము, కలాదుఁడు, కృష్ణవర్త్మ, ఖండపరశువు, గ్రహకల్లోలము, గ్రహము, తమము, పాతము, భయానకము, ముండుఁడు, రాహువు, విధుంతుదుఁడు, సైంహికేయుఁడు, స్వర్భానువు. (తె.)—చీఁకటిగాము, జాబిలిమేఁపరి, తలగాము, నేలమేఁపరి, మొండెపుగాము: (చూ, స్వర్భానువు); 2. ఆరుఁడు, గ్రహము, నాగము. (తె.)—గాము. తద్వి:—(౧) గ్రహ నిఘంటువు:—౧. రవికి:—చూ, సూర్యుఁడు: ౨. చంద్రు నకు:—చూ, హిమాంశువు: ౩.కుజునకు:—చూ, వక్రుఁడు.1; ౪. రాహువునకు:— చూ, రాహువు. 1; ౫. గురునకు:—చూ, సూరాచార్యుఁడు. (మంత్రిః, ఆర్యః మొ); ౬. శనికి: చూ, శని; ౭. బుధునకు:- చూ, సౌమ్యుడు. 1. ౮. కేతువునకు:- చూ, సుకేతనము, ౯. శుక్రునకు:-చూ, శుక్రుఁడు.

రాళము, సం. వి. అ. పుం. రూ—అరాళము: చూ, సజ్జరసము.

రాళ్ళరాసిగాఁడు, ద్వ. వి. 1. రాజమూషకము: వేం. ఆం. 94: చూ, మూషకము; 2. ఎలుక: చూ, మూషకము.

ఠి

ఠి, అం. (ఋ (ఠి) షభము. దీనికి మూఁడుశ్రుతులు) చూ, సప్తస్వరములు.

ఠింఖ, సం. వి. ఆ. స్త్రీ. 1. గుఱ్ఱపుడెక్క: చూ. ఠింఖము; 2. అశ్వగతి విశేషము: చూ, హయము; 2. నృత్యము: చూ, వ్యంజకము. 1; 4. దురదగొండి*: చూ, శూకశింబి.

ఠింఖణము, సం. వి. అ. న. రూ—ఠింగణము. స్వధర్మమును వదలుట, జాఱుట: చూ, స్ఖలనము. 2.

ఠింగణము, —వై —

ఠింగు, దే. వి. 1. రూ-ఱింగు, ఱెక్కలగాలి చప్పుఁడు: చూ, స్వరము. 2; 2. వేగము: చూ, స్యదము; ౩. 3. వస్త్రపుఁగుచ్చె. సా. 2. ఆ. 218: చూ, వళి. 2; వా. 4. రూ-ఱింగు ఉంగరము: చూ, హవణిక. 2. (భూషణము. 2.)

ఠిఁఛోళి, సం. వి. ఈ. స్త్రీ: చూ, సమూహము.

ఠింజి, దే వి. 1. కాలుపట్టుకొనుటకుఁ జొచ్చినచో కాలుతప్పించి సందిట మెడఁబొదివి పట్టెడుపట్టు: సందిలిదండ; ఆం. 2. మల్లబంధ విశేషము: చూ, విన్నాణములు.

ఠింబ, దే. వి. రూ-రిబ్బ-రిమ్మ, పిచ్చి: చూ, సీసము. 2.

ఠికము, దే. అప. రూ-ఱీకము. భావమునందు వచ్చెడు ప్రత్యయము. ప్రభా. 3. ఆ. 88.

ఠికామిగా, వా. అవ్య. పనిపాటులు లేకుండఁగ, కాళీగా, వృథాగా.

ఠికాబు, వా. వి. అంకవన్నియ-అంకవన్నె—వన్నె.

ఠికారు, వా. వి: చూ, కోమటియొక్క యేకాంతపు లెక్క.

ఠిక్క, వై.వి =ఋక్ష: (చూ, నక్షత్రము) చుక్క. (సం. ప.) ఉడువు, ఋక్షము—ఋక్షము, ఖమ్, గగనేచరము, ఙాని; జ్యోతి, తారకము, తారము, ధిష్ణ్యము, భం, భంబు, సత్తు, తద్విశేషములు:—౧. దక్షప్రజాపతి కూఁతుర్లెలగు ౨౭ నక్షత్రములకును, తద్విశేషములకును—౧. అశ్వనికి:—గుఱ్ఱపుఁజుక్క. (సం.) అశ్వయుక్కు, అశ్వని, ఛాయాపుత్రిక, హయ, హరి. (అశ్వి, ఆద్యః, తురగ, తురంగమ, దస్రః మొ); ౨. భరణికి:- బరణిచుక్క-బరిణెచుక్క. (సం.)—అంతకుఁడు, భరణి, యామ్యః ౩.కృత్తికకు:-కార్తె, మంగళ కృత్తిరూపు. (సం.)— అగ్నిదేవ, అగ్నిభము, ఆగ్నేయి, కృత్తిక, బహుళ, వహ్నిసంజ్ఞిక, షట్తారక, హుతభుక్కు, (జ్వలనః పావక, అనల మొ); ౪. రోహిణికి:-బండిరిక్క, రోయిని, (సం.)—దాక్షాయణి, విధాత, విధి. (ఆత్మభూః, చతుర్ముఖః, పంకజాసనః, ప్రాజాపత్యః, బ్రహ్మనామః మొ);

ఖిషము. (ప్రాచేతః, జలనిధిః, వారుణః మొ); ౨౫. అభిజిత్తునకు—కానరానిచుక్క, బొమ్మచుక్క, బొమ్మరిక్క. (సం.)—అప్రకాశము, అభిజిత్తు; ౨౬. పూర్వాభాద్రకు:—ఎనిమిదికాళ్ళచుక్క. (సం.)—అజపాదము, అజైకపాత్తు, అష్టాపదము, పూర్వభద్రపదము, పూర్వాభాద్ర, ప్రోష్ఠపద, ప్రౌష్ఠపద; ౨౭. ఉత్తరాభాద్రకు:—ముక్కంటిచుక్క. (సం.) ఉత్తరభద్రపద—ఉత్తరాభాద్ర, భాద్రపద. (నిశాముఖం, అహిర్బుధ్ని. మొ); ౨౮. రేవతికి:— కడచుక్క, మీనురూపుచుక్క. (సం.)— అంత్యము, అంత్యభము, నీప్రము, పూష, పౌష్ణము, మీనరూపర్క్ష, రేవ—రేవంతి-రేవతి. (పూషా, పౌష్ణః); ౨. మఱియు తద్విశేషములు: (చూ, నక్షత్రము) ౧. అశ్వన్యాదినక్షత్రము:— (సం.)— దాక్షాయణీ; ౨. తోకచుక్కకు:-తోకచుక్క, దుమగతికేతు. (సం.)—అగ్న్యుత్పాతము, అంజన్యము—అజన్యము, అగ్న్యుత్పాతము. అద్భుతము, అవశకునము, ఉత్పాతము, ఉపప్లవము, ఉపసర్గము, ఉపాహితము, ఉల్క, ఉల్కాగ్ని, కులుక్కగుంజధూమకేతువు; ౩. మృగశీర్షపైనుండు చిన్నచుక్కలకు:— (సం.)-ఇన్వక, ఇల్వక, ఇల్వల; ౪. అరుంధతికి-ఆరంజోతి (సం.)-అఱుమాల, అరుంధతి. ౫. ధ్రువునకు:-ఉత్తానపాదజుఁడు, ఔత్తానపాది, గ్రహాధారుఁడు, ధృవుఁడు. ధ్రవుఁడు; ౬. కృత్తికకార్తెకు:-కార్తె. (సం.)క్రాంతి; ౭:చిత్తకార్తెకు-చిత్త; ౮. కాంతిగలరిక్కకు:— మెఱుఁగురిక్క. ఇత్యాదిః

౯. (1) ఆకాశమునందలి రాశిచక్రమున కుత్తరమునన్న నక్షత్రసమూహము 25 రాసులుగా విభజింపఁబడినది— (వీనిని శీర్షికాపదములలో చేర్చలేదు.) 1 అశ్వముఖము; 2 ఉచ్చైశ్రవము; 3 ఉత్తరముకుటము; 4 కరభము; 5 కాలీయము; 6 గరుడుఁడు; 7 జంబుకము; 8 త్రిభుజము; 9 దేవయాని; 10 బృహదక్షము; 11 భుజగధారి; 12 భూతపము 13 యయాతి; 14 రాజహంస; 15 లఘుఋక్షము; 16 విశ్వకద్రువు; 17 వృషపర్వుఁడు. 18 శరము: 19 శర్మిష్ఠ; 20 శార్జపాణి: 21 శౌరి; 22 సర్పము; 23 సారథి; 24 స్వరమండలము; 25 హృదయము: (2) దక్షిణమునన్నున్న నక్షత్రసమూహము 18 రాసులుగా విభజింపఁబడినది:— 1 తిమింగిలము; 2 మృగశీర్షము; 3 యమున; 4 బృహల్లుబ్ధకము; 5 లఘులుబ్ధకము; 6 నౌక; 7 వాసుకి; 8 చషకము; 9 ధ్వాంక్షము; 10 నరాశ్వము; 11 వృకము; 12 పీఠము; 13 శరము; 14 దక్షిణముకుటము; 15 దక్షిణమత్స్యము; 16 శృంగాశ్వము; 17 పారావతము; 18 స్వస్తికము; ౧౦. అహియను రిక్కకు:-(సం.)-అహి. అంజిమ్; ౧౧.అగస్త్యుడను రిక్క.(సం.)-అగస్తి; ౧౨. స్థిరనక్షత్రములు.(సం.)— అచలతారలు. ఇత్యాది. (మిగిలినవానికి "చూ, సత్తు. 1".)

రిక్క, 2. గుట్టుమునడచుటకై గుట్టుపురాతునోట వెలువడు ధ్వన్యనుకరణము: చూ, హూహూ.

రిక్కదారి, వై వి. ఆకాశము: చూ, సురవర్త్మము.

౫. మృగశిరకు—జాబిలిరిక్క, జింకతలచుక్క. (సం.)—ఆగ్రహాయణీ, ఇందుభము, గోకర్ణము, చాంద్రమసము, మృగము, మృగశిర, మృగశిరము, మృగశీర్షము, హిమదీధితి, (ఐందవః, చంద్రః, నిశాకరః, శీకుభం, సౌమ్యః. మొ.) ౬. ఆర్ద్రకు—వగడఁపు రిక్క—పగడంపు రిక్క. (సం.)—ఆర్ద్రా, కాలిని. (పురజిత్, భవః, స్థాణుః హరః. మొ,): ౭. పునర్వసుకు— పొదరిండ్లచుక్క. (సం.)—అదితి, అదితిభము, పునర్వసు. (అదితి, అదిత్యం, దేవమాత): ౮. పుష్యమికి—తొండరూపు రిక్క. పొట్లరూపురిక్క. (సం.)—ఆంగీరస, గురుదైవతము, తిష్యము, పుష్యమి, పుష్యము, సిద్ధము, సిధ్యము. (పురోహితః, వాగీశః, జీవః, అమరేజ్య, ఆద్యః గురునామకః, పూజితః. మొ.): ౯. ఆశ్లేషకు— అసిలేరు, సప్పపుఁజుక్క. (సం.)-ఆశ్లేష—ఆశ్లేషము, ఔరగము (ఉగరః, సార్పః, అహిః, భుజంగః, వ్యాళసంజ్ఞికః మొ.): ౧౦. మఘకు—జన్నపుఁజుక్క, పాలకిబొంగుచుక్క, పితరులచుక్క—పెతరులచుక్క. (సం.)-మఘప్రితా, పైత్రః, మేఖలా, పితృభమ్. మొ.): ౧౧. పుబ్బకు—పుబ్బ, సాముకంటిచుక్క,(సం.)-పూర్వఫల్గునీ. (భగాఖ్యం, భాగ్యం. మొ.): ౧౨. ఉత్తరకు—ప్రొద్దురిక్క. (సం.)—అర్యమ్ణి, ఉత్తర, ఉత్తరఫల్గుని, (అర్యం, అర్యమణం అరమ్ణం. మొ.): ౧౩ హస్తకు-కయిసాటిచుక్క—కైసాటిచుక్క. (సం.)—హస్త, సవిత. (అర్క, సూర్యః,. మొ.): ౧౪. చిత్తకుచిత్త, ముత్తెపు సవతు. (సం.)—కారవి, చిత్ర, చిత్రిణి, (త్వాష్ట్రీం, ఉద్రః, సురవర్ధకం); ౧౫. స్వాతికి—కెంపుసవతు, కరువలిరిక్క. (సం.)—మారుతి, స్వాతి. అనిలః, వాయుః, సమీరణః మొ.) ౧౬. విశాఖకు—కుమ్మరసారెచుక్క. చేఁటరిక్క, చేఁటసవతురిక్క, జోడువేల్పురిక్క. (సం.)—రాధా, విశాఖ. (ఇంద్రాగ్ని, ద్వైదైవత్వం, ఋర్పం మొ); ౧౭. అనూరాధకు చెలిమిచుక్క, దోరణపుసాటిరిక్క.(సం.)-అనురాధ, అనూరాధ, మైత్రి(మిత్రం మొ);౧౮. జ్యేష్ఠకు-తాటిరిక్క, తాటిసవతురిక్క, వేల్పురాచుక్క. (సం.)-జేష్ఠ, (ఇంద్రః, జ్యేష్ఠేంద్రః, పురుహూతః, శతమఖః మొ); ౧౯. మూలకు—అంకుసంబుమాద్రి—అంకుసముమాద్రి-(సం.)—ఆసురి, మూల. (కోణపము, నిఋతరము, పిశితాశనము, రాక్షసము, మొ:); ౨౦ పూర్వాషాఢకు—తొలునీటిరిక్క, నీటిరిక్క-నీరురిక్క-(సం.)-పూర్వాషాఢ, ఆషాఢము, జలాత్మ. (జలం, తోయం, ఉదకం, ఆపః మొ); ౨౧. ఉత్తరాషాఢకు—ఏచకంకటిచుక్క. (సం.)—ఆషాఢము, ఉత్తరాషాఢ (అభ్రకాశం, అభిజిత్, విశ్వం): ౨౨. శ్రవణమునకు—తూపురిక్క, కటివేల్పురిక్క, తూపురూపురిక్క. (సం.)-శ్రవణము.(వైష్ణవం, శ్రీశం, శ్రీకాంతం, మురజిత్, హరిం మొ); ౨౩. ధనిష్ఠకు-మద్దెలరూపురిక్క. (సం.)—ధనిష్ఠ, మర్దళరూపర్క్ష, శ్రవిష్ఠ, (వసుః, వాసవః మొ); ౨౪. శతభిషమునకు — నీటిజేనిరిక్క-నీళ్ళజేనిరిక్క, నూఱుచుక్కలప్రోవు. (సం.)—శత

రిక్కరక్కసులమిత్తి, వై. వి. కుమారస్వామిః చూ, స్కందుఁడు.
రిక్కలనంటు, ద్వ. వి. చంద్రుఁడు: చూ, హిమాంశువు.
రిక్కాలు, వై. వి. ఐ: చూ, వేత్రహస్తుఁడు.
రిక్కు, దే వి. తోఁకత్రిప్పుటయందగు ధ్వన్యను కరణము. హరిశ్చ 2, ఆ. 49: చూ, హూ హూ.
రిక్త, అం. ఒకానొకతిథిః చూ, తిథి. 1.
రిక్తఃసర్వోభవతి హిలఘుఃపూర్ణతాగౌరవాయ, న్యా. రిక్తుఁడగు ప్రతివాఁడును తేలికగాఁ జూడఁబడును. పూర్ణుఁడు పూజ్యుఁడగును: చూ, గౌరవం లాఘవంచాపి.
రిక్తకము, సం. విణ: చూ, రిక్తము. 2.
రిక్తము, సం. వి. అ. న. 1. అడవి: చూ, విపినము; విణ. 2=తీచ్చ. రుత్త: చూ, శూన్యము. 1.
రిక్తిక, సం. వి. ఆ. స్త్రీ=రిత్తిక. మఱఁదలు, తమ్మునిభార్య: చూ, రిత్తిక.
రిక్థము, సం. వి. అ. న. రూ-ఋిక్థము. ధనము: చూ, హిరణ్యము. 8.
రిక్షము, సం. వి. అ. పుం. రూ-ఋిక్షము: చూ, రిక్క.
రిక్షా, వా. వి. మనుష్యుఁడు లాగెడు బండి: చూ, బండి.
రిచ్చ, వై. వి.=రిక్త. (దే. ఆని శ. ర): చూ, రిత్త. 1.
రిచ్చపాటు, వై. వి. —పై.—
రిజాల బ్రాహ్మణులు, అం: చూ, నేపాళదేశపు బ్రాహ్మణులు.
రిజాలా, వా. వి. 1: చూ, వ్యభిచారము; 2. పనిలేమి.
రిత్త, వై. విణ. 1=రిక్తః చూ, రిక్తము. 2; 2. కల్లః చూ, వితథము; 3. ఊరక, కారణములేనిది.
రిత్తకత్తె, వై. విణ=రిక్త. తేరకత్తియ: చూ, స్త్రీ.
రిత్తకాఁడు, ద్వ. విణ. అన్యుఁడు. నిర్వ. 3, ఆ. 92: చూ, వేఱయినవాఁడు.
రిత్తపోవు, ద్వ. అ. క్రి. 1: చూ, వ్యర్థమగు; 2: చూ, శూన్యమగు.
రిత్తిక, వై. వి.=రిక్తిక. తమ్మునిభార్య: మఱఁదలు. సం—రిక్తిక.
రి-ధ-హీనతానములు, అం: చూ, తానములు.
రిపువు, సం. వి. ఉ. పుం: చూ, శత్రువు. [వెలితి. 2.
రిప్పు, దే. వి. వీసర-వీసరము, తొట్టి. య. 3; ఆ. 64: చూ,
రిబ్బ, దే. విః చూ, రూ-రింబ.
రిమీషను, వా. వి. పన్నుతగ్గించుట.
రిమ్మ, దే. విః చూ, రూ-రిబ్బ. భాగ. 5, స్కం. 2, ఆ. 155.
రిరంస, సం. వి. ఆ. స్త్రీ. రమింపనిచ్ఛ: చూ, వాంఛ.
రిరంసువు, సం. విణ. (ఉ) రమింప నిచ్ఛగలవాఁడు.
రిరక్ష, సం. వి. ఆ. స్త్రీ. రక్షింపనిచ్ఛ: చూ, వాంఛ.
రిరక్షువు, సం. విణ. (ఉ.) రక్షింప నిచ్ఛగలవాఁడు.
రిరిపువు, అం: చూ, గమకములు.
రిల్లు, వా. వి. ఇలకోడి-ఈలకోడి, ఈలపురుగు, చిమట—చిమ్మట-చిమ్మిట-చిమ్మెట. (సం.) కచ్ఛ. కరీర-కరీరి—కరీరిక, చీరి, చీరుక, రిల్లి-రిల్లిక, రీరుక, భృంగారి.

రివట, దే. వి. రూ-రివ్వ. రెమ్మ. భో. 4. ఆ. 23: చూ, శాఖ 1.
రివాజు, వా. విణ. మామూలు.
రివిన్యా, వా. వి. దొరతనమున కిచ్చెడువన్ను.
రివ్వ, దే. వి. చూ, రూ-రివట.
రివ్వు, దే. వి. 1. శీఘ్రము: చూ, స్యదము; 2: చూ, రూ—ఱివ్వు. 1; 3: చూ, రూ-ఱివ్వు. 2,
రివ్వున, దే. ద్ర. ఋుడిత్యర్థకము: చూ, స్యదము.
రిష్టము, సం. వి. అ. న. 1. క్షేమము: చూ, శుభము. 1; 2. అశుభము: చూ, హాని 2; 3. అభావము: చూ, శూన్యము.1; పుం. 4. కత్తి: చూ, రూ-రిష్టి. 2; 5. కుంకుడు*: చూ, ఫేనిలము. 2; 6. నాళము: చూ, రుత్త. 2.
రిష్టి, సం. వి. ఇ. స్త్రీ. 1. అశుభము: చూ, హాని. 2; పుం.2. (దీనిచేత హింసింపఁబడును) (చూ, బాణము 1.) పెద్దకత్తి, అఘాయువు, అసి, అసితాంగము, అసిధేనుక, అసిపుత్రిః అస్త్రము, ఇష్టి, ఈవి-ఈవిల, ఈళి-ఈళిక, ఋష్టి, ఏకవాలి, కక్ష్య, కఠారము, కడితులము, కరండము, కరచ్ఛురిక, కరపాలము-కరవాలము-కరాపాలము, కరవాతి, కరవాళిక, కరవీరము, కర్కశము, కర్తరి, కాకేక్షువు, కుబ్జము, కృపాణకము-కృపాణము, కృపాణి, కౌక్షేయకము, ఖ, ఖడ్గము, చంద్రహాసము, చిత్వరము, చిదిరము, చురి-చురిక, చూరి, టంకము-టంగము, తరవరి-తరవారి-తరువారి, తమాలము, తలిమము, ధారాధరము, నిస్త్రింశము, న్యుబ్జఖడ్గము, పట్టిసము, పత్రలత, భద్రసురము, మండలాగ్రము; రిష్టము, విశసనము, శస్త్రము, శస్త్రి, సాయకము, (తె.వ.)-అడిదము, అడ్డకత్తి, అలుఁగు-అల్గు, కగ్గ-కగ్గము, కటారి-కటారు—కఠారి, కత్తి, కరవాలు, కరాచురకత్తి, కరాచురి-కరాచూరి, కైదువ-కైదువు,ఖండా, చిప్పకత్తి,చుర-చురి-చురిక-చూర, చురకత్తి-చూరకత్తి, చూరి-చూరీ, తరవరి-తరవలి-తరవళి, తేగాకత్తి, నరాజి-నరాజీ-నారాజి-నారాజీ, వట్టియము—పట్టెము, పట్టెస, పిడియము-పిడెము, పిరంగి—పీరంగి—పేరంగు. (చూ, బాణము 1.) బాఁకు, వాలు, సురియ-సురె, సూరకత్తి; తద్విశేషములు—ం. బ్రహ్మఖడ్గమునకు—ఖచితము; ఎ. విష్ణుఖడ్గమునకు—ఖడ్గము, నందకము; ఒ. రావణ ఖడ్గమునకు-చంద్రహాసము; ఓ. కుబేరఖడ్గమునకు-కంఠి, కమఠము, చంద్రహాసము; ఔ. మంగలివాని కత్తికి-క్షురము, క్షురిక. (తె.)-కత్తి-కత్తియ-కత్తె, మంగలకత్తి; క, కన్నగాని కత్తికి—కుడ్యచ్ఛేద్యము, ఖానికము. (తె.)-కన్నఁ గత్తి-కన్నపుఁ గత్తి; ఖ. మాదిగవాని కత్తికి- భిండిపాలము-భిండిపాలము-భిండివాలము, శస్త్రి. (తె.)—కొంగవాలు, చిల్లగోలు, మాదిగకత్తి, విడిచివాటు గుదియ, విడిబాటు గుదియ, సాగు; గ. నిడుపుపరుఁజుగల కత్తికి—యమధాటి. (తె.)—జంజాడి-జంజాళి-జముదళము, జముదాఁడి; ఘ. సాదనకత్తికి—(తె.)- తగుకత్తి; ఙ. చిన్న కత్తికి—ధేనుక. (తెఃలు)—చాకు, బాఁకుదారు-బాగుదార; ఙఁ.(తె.)-బొందకోల, సానకత్తి; ఙఁ.(తె.)చిలుమువాలు;

౧౩. (తె)—బుట్టకత్తి, మచ్చుకత్తి, మోటకత్తి; ౧౪. [తె.]-తులువకత్తి; ౧౫, కర్తృక, క్షుద్రకము. (తె.)-కుప్పె కోల; ౧౬. [తె.]—ములుకత్తి; ౧౭. ఈవి, కరవాళిక. [తె.]-చేకత్తి, నిమిచాకత్తి; ౧౮. కీర్మి; ౧౯. (తె.)-కీలు కత్తి, మరకత్తి; ౨౦. [తె.]-పోటకత్తి; ౨౧. ఇరుప్రక్కల వాదరఁ గలిగిన వాటమైన కత్తికి-పాటకము, యమధారము [తె.]-కిరును, దోదమ్మి-దోదుమి-దోదుమ్మి, పట్టా—పట్టా కత్తి, సైబు; ౨౨. కత్తిపిడికి-తలము, త్సరువు, పరంజము, ముష్టి, సుగ్రాహము. [తె.]-జర, పరుఁజు, పిడి, గాజు పరుఁజు, నెమ్మలిపరుఁజు-నెమ్మిలిపరుఁజు; ౨౩, [తె.]—గద్దగోరు-గ్రద్దగోరు, తలముళ్లు, ములుబంతి, బలపము; ౨౪. ఈళిక, కరవాళిక. [తె.]-కత్తిపీఁట; ౨౫. దాత్రము, లవిత్రము. [తె.]-కొడవలి, గిద్ద, లిక్కి; ౨౬. లవిత్ర మూలమునకు-(తె.)-కూలు; ౨౭. చురకత్తి యలుఁగునకు-పరంజము [మిగతవానికి చూ, హేతి 4.]

రిష్యాలబ్రాహ్మణులు, అం: చూ, నేపాళదేశపు బ్రాహ్మణులు.

రిహీనతానములు, అం: చూ, తానములు. 3.

ఠీ

రీజను, వా. వి. సబబు: చూ, హేతువు. 1.

రీడాకకరజిము, సం. వి. అ. పుం*; రూ-రీఢాకరజిము, అమృత పత్రము, కలింగము-కళింగము, కలికారకము-కలికారము, కలిమారకము, కరిమూలకము—కలిమూల్యము, కుండలి, కేకిశిఖ, కైడర్యము, ఖరాశ్వ, ఖుదర్శీర్షము, గర్భపాతనము, గౌరము, ఘృతపత్రకము, పత్తూరము, పూతికము-పూతీకము, పూతికరజము, ప్రకీర్యము, బర్హిచూడము, బర్హిపర్ణి, మయూరశిఖ (తె.ప.)— నెమలి-నెమలు-నెమ్మిలి-నెవిలి, నెమలియడుగు. తద్వి.—గుత్తినెమిలడుగు ప్రమానునకు—కుంభబీజకము, గర్భపాతనము, గుచ్ఛపుష్పకము, రీడాకరజము-రీఢాకరజము. (తె.)—గుత్తినెమిలడుగు ప్రమాను (చూ, వృక్షము).

రీఢ, సం. వి. అ. స్త్రీ: చూ, హేళనము.

రీఢాకరజిము, సం. వి. అ. పుం: చూ, రూ- రీఢాకరజిము; తద్వి.—చూ, రూ- రీఢాకరజము.

రీణము, సం. విణ. కొటినది: చూ, స్రుతము.

రీతి, సం. వి, ఇ. (స్త్రీ). 1. తెఱఁగు: చూ, విధము. 1; 2. మేర: చూ, సీమ. 1; 3. ఇత్తడి: చూ, లోహము. 1; 4. ఇనుపచిప్పెము: చూ, శింఘాణము; 5. కొఱుత: చూ, స్రవము; అం. 6. వైదర్భ్యాది: చూ, రీతులు.

లంక, సం. వి. అ. స్త్రీ. 1. = లంక. సీటి నడిమి దిబ్బ. అంతరీపము, ద్వీపము, కల్మలి-శాల్మలి. (తె.)—గడ్డ, దీవి, నడిమి దిన్నె-నడుదీనె, నెట్టెము, లంక. తద్విశేషములు (చూ, ద్వీపములు) — ౧. జంబువు, కుమారి; ౨. ప్లక్షము. (తె.)—జొన్నదీవి; ౩. కుశము. (తె.)—తెల్లు దీవి; ౪. క్రౌంచము. (తె.)—కొంచ దీవి; ౫. శాకము. (తె.)—చేఁకు దీవి; ౬. శల్మలి-శాల్మలి; ౭. పుష్కరము. (తె.)-తమ్మి దీవి; ౮. మధుము; ౯. కటాహము; ౧౦. శ్వేత ద్వీపము, శ్వేతము. (తె.)-తెల్లదీవి. (చూ, శ్వేతద్వీపము.2); 2. రావణుని పట్టణము: చూ, సీమ (1) (దేశములు): 3. ఒకానొక రాక్షసి: చూ, సోఁకుడు (రాక్షసి. 1.); 4.= ఱాగు: చూ, అంకులాఁడి; 5. = లంకలు. కలాయము: చూ, పెనగలు; 6.=లంకె. లంగ. రెండు పశులఁగలిపి కట్టుట: చూ, లంగ. 2; దే. వి. (1)=లంకా. దీవి: చూ, లంక. 1; (2) కంచియ: చూ, వివీతము; (3) తలవాకిటి ప్రక్క గది, ఉలంకు: చూ, సదనము. 1; వా. (4) పొగాకు ప్రత్తి లోనగునవి పండెడు భూమి: చూ, హరిప్రియ.2. (భూమి.1.); (5) ఇనుకతోఁగూడిన కరవాఁక: చూ, హరిప్రియ. 2. (చూ, భూమి. 1.); ఐ. (6)=లంక: చూ, లంక. 5; (7) వైపు: చూ, పార్శ్వము. 2.
లంకణము, వై. వి. = లంఘనమ్. 1. రోగమున నుపవాసము: రూ-లంకనము, ఇల్లి, నంకు, పత్తు-పస్తు, పస్తిల్లి. (సం.)—లంఘనము. తద్విశేషములు:— ౧. వ్రతోపవాసమునకు:-ఉపాసము. (సం.)-అనశనము, అభోజనము, ఉపవస్తము, ఉపవాసము, ఉపోషణము, ఔపవస్తము, ఔపవాస్యము, ౨. నిట్ట-నిట్టు-నిర్ర-నిర్రము-నిర్రు, నిట్టుపాసము—నిర్రుపాసము, నిప్పస్తు; (సం.)-ప్రాయము. (ఇవి ఉపోషవాసమునకును జెల్లును).
లంకనము, వై. వి. = —వై.—
లంకనముండు, వా. అ. క్రి: ఉపవసించు. (తె.)—ఎడవడు, పస్తుండు.
లంకనవళ్లు, వా. వి. ఐ. ఏఱు విడిచిన పొలము, కండిక: చూ, భూమి. 1—ళ్ళ.
లంక పొలము, దే. వి. —వై.—
లంకానిక, సం. వి. అ. స్త్రీ: చూ, రూ-లంకోపిక*.
లంకాకు, వా. వి. లంకలలో పండిన పొగాకు. (పాటాకు అని మఱియొకటి కలదు): చూ, పొగాకు.
లంకించు, వై. అ. క్రి. 1: అంకించు, కీలుకొను, తవులఁబడు, తగులు-తవులు-తొలు, దొరయు, పట్టు; స.క్రి.2. పెనవేయు; 3. అవమాన పెట్టు: చూ, హేళనముచేయు.
లంకింపు, వై. వి. చౌర్యము: చూ, హరణము. 1.
లంకిణి, వా. వి. ఒకరక్కసి: చూ, సోఁకుడు. 4. (రాక్షసి 1.)
లంకియ, వై. వి.=లంకక. రూ-లంకె. 1. సంగమము: చూ, సంయోగము; 2. బంధము: చూ, లంకెపాటు; 3. రూ-లంకె. చిక్కు. అంటు, జిలుగు, తాలిక, తిరిక, తిఱి, పిరి, పురి, పుస్తెముడుపు, పెన, మెలి, మెలిక, మెలుసు; 4. లంకె వేసెడు పలుపు: చూ, సూత్రము. 1; 5. రెండు పశువులనుఁ జేర్చి కట్టెడు బంధము; వా. 6. (ఆలుమగల) కొఁగిలింత: చూ, సంశ్లేషము.

లంకె, వై. వి. = లంకః, —వై.—

లంకెపలుపు, వా. వి: చూ, లంకియ. 1.

లంకెపాటు, వై. వి. తగులుకోలు, తగులుడు, తగులుదల, తగులుపాటు, లంకియ-లంకె. (చూ, బంధము. 1.)

లంకెపీఁట, వై. వి. పెనప్రేవెడిమ్రాని పలక.

లంకెమానిసి, వై. వి. దాసుఁడు: చూ, సేవకుఁడు.

లంకెవెట్టు, ద్వ. స. క్రి. 1. తగులుపఱచు; 2. పెనవేయు: చూ, వడివేయు.

లంకోపిక, సం. వి. ఆ. స్త్రీ: రూ-లంకాసిక-లంకోయిక-లంకోసిక, స్పృక్క*: చూ, రాజార్హము. 1—౩౬.

లంగ, వై.వి.లంఘన. 1: చూ, లంఘ; 2.=లంకె: చూ, లంక.6.

లంగగొను, ద్వ. స. క్రి: చూ, లంఘించు.

లంగము, సం. వి. అ. పుం. సంగము: చూ, సంయోగము.

లంగరు, వై. వి.=లాంగలమ్. జీను, ఓడ నిలుపు ఇనుప సాధనము: చూ, లాంగలము. 6.

లంగరుకా(ఖా)ఁ, వా.వి. పనిచేయలేవి బీదల అన్న సత్రము: చూ, సదనము. 1.

లంగా, వా. వి. అంగ దట్టము: చూ, వస్త్రము.

లంగుఁడు, సం. వి. అ. పుం: చూ, విటుఁడు.

లంగోటి, వా.వి: బలమునిచ్చెడి యొకానొక కౌపీనము. తద్వి.-౧. అల్లికము, కచ్చ-కచ్చడము, గోఁచి, గోణము-గోణాము-గోవణము, తడుపు, పొట్టము-బొట్టము. (సం. ప.)—కక్షకచ్ఛటిక-కచ్ఛోటిక, కచ్ఛ-కచ్ఛము, కోణము, కౌపీనము, ఖండకము, చీరము, ధటి: ౨. పుట్టగోఁచి, పెద్దగోఁచి, పోటముంజి: ౩. ఓరగచ్ఛ, ప్రక్క గోఁచి, వారగోఁచి. (చూ, వారగోఁచి).

లంఘు, సం. వి. ఆ, స్త్రీ.=లంగ: అవతరణము, ఉత్తరణము, చంక్రమణము, తరణము, తరణి, తరము, నిస్తరణము, నిస్తారము, ప్లవము, లంఘనము. (అవ్య.)— అతి. (తె.)—ఉంకింపు, ఉప్పింపు, గంతు: చవుకళింత-చౌకళింత, చెంగనలు-చెంగనాలు, జంగ, దాఁటు, దుముకు, పరిచెనము, పింపిళ్ళు, లంగ, లగువు, లాఁగు. తద్వి.-(తె.)-ఇట్టలు; దాఁటులు; పేరెములు. తద్వి.—౧. (తె.)—చవుపుటము-చౌపుటము; ౨. విణ. దాఁటఁబడినది.-అవతీర్ణము, ఉత్తీర్ణము, తీర్ణము, ౩. విణ, దాఁటఁదగినది.—ఉత్కార్యము.

లంఘనంపరమౌషధమ్, న్యా. భోజననివృత్తియే మంచి మందు.

లంఘనము, సం. వి. అ. న. 1.=దాఁటు: చూ, లంఘు; 2. ఎగుడుదిగుడు, దూఁకుడు, లాఁగు.(చూ, అసంగతము2.): 3. గుఱ్ఱపు దూఁకుడు: చూ, హయము; 4:=లంకణము. రోగమందుపవాసము: చూ, లంకణము.

లంఘించు, సం. అ. క్రి. 1: ఉత్పతనమగు, ఉద్గమించు, నిస్తరించు. (తె.ప.)—ఉంకు, ఉఱుకు, ఎగయు-ఎవయు-నెగయు-నెవయు, ఎగసిపడు, ఎగసిల్లు, ఎగురు, ఎగురులాడు, కుప్పిగంతుకొను, క్రేళ్ళుదాఁటు: క్రేళ్ళుఱుకు, క్రేళ్ళువాఱు, గంతుకొను, గోరించు, జంగగొను, జరగు-జరుగు, త్రుళ్ళగించు, త్రుళ్ళియాడు, త్రుళ్ళు, దాఁటు, దాఁటుకొను, దుముకు, దుముకులాడు, దూఁకు, దూఁటుకొను, పల్లటీల్గొను, పల్లటీల్దాఁటు, పల్లటీలైవ్వచు, పుటమెగయు, మిట్టించు, మిట్టిపడు, మిట్టు, మిడియు, మిడిసిపడు, మిడుకు, మిడుకుమాలు, లంగగొను, లాగించు. తద్వి.-(తె.)-చవుకళించు-చౌకళించు. (చూ, విలంఘించు): సా.క్రి. 2. దాఁటు.(చూ, లంఘించు 1.) తరించు, ఉత్తరించు. (తె.ప.)—అంగవించు, ఈఁదు, ఒడ్డు, కడచను, కడచు, కడవెక్కు, జింగగొను, తఱియు, దాఁటు. (ఇట్లు పరిలంఘించు, పరివిలంఘించు, విలంఘించు) (చూ, విలంఘించు).

లంచము, సం.వి అ.పుం. =లంచము: కార్యార్థమిచ్చు సొమ్ము: చూ, లంచము.

లంచగొండి, ద్వ.వి.(లంచము+గొండి) లంచము తీయువాఁడు: చూ, సుంకరి.

లంచము, వై. వి.=లంచః చూ, సూడిద.

లంజ, సం. వి. ఆ. స్త్రీ.=లంజియ-లంజె-లంజెత. 1: చూ, వేశ్య: 2: చూ, అంకులాఁడి.

లంజి, వై. వి. = లంజికా —వై.—

లంజిక, సం. వి, ఆ. స్త్రీ.=లంజి. —వై.—

లంజియ, వై.వి.=లంజికా. —వై.—(వేశ్యకు-ఉ.హరి.1.అ.72.)

లంజె, —వై.— (రూ-లంజియ.)

లంజెకాఁడు, ద్వ. విః చూ, విటుఁడు.

లంజెకొడుకు, వా. వి. పలువిత్తు: చూ, సూనుఁడు. 1.

లంజెత, ద్వ. విః చూ, లంజ. (వై. అని కొందఱు) (స్వార్థమున తప్రత్యయము).

లంజె బేడిస, ద్వ. వి. ఒకచేఁవ: చూ, మత్స్యము. 1.

లంజెజీకము, ద్వ. వి. వేశ్యాసంభోగము: చూ, సంయోగము.

లంజెసవరము, వై. వి. గొంతెమగోరు*: చూ, సారణ.

లంటఁడు, వా. వి. గుండువలె నుండువాఁడు.

లండి, దే. విణ. (రూ-లండీ — లండు—లండుఁబోతు) 1. కుత్సితుఁడు: చూ,వ్యాధుఁడు.2; 2 కుత్సితురాలు, చెడుగు: చూ, స్త్రీ.

లండీ, —వై.—

లండు, —వై.—

లండుఁబోతు, —వై.— (స్వార్థమునపోతు)

లంద, దే. విణ. తొంద-తొందు, దొడ్డు, పెద్ద కడుపువాఁడు, పొట్టవాఁడు, పొసఁగ, బొంద, బొజ్జవాఁడు, బొఱ్ఱవాఁడు, బొసుక, ప్రేఁకటివాఁడు. (సం.ప.)—ఉరూదరుఁడు, తుంది, తుందిభుఁడు, తుందిలుఁడు, తుందికుఁడు, పిచండిలుఁడు, బృహత్కుక్షి. (చూ, ప్రేఁకటివాఁడు).

లంపట, దే.వి. రూ-లంపటము.1. ఆలసట: చూ, శ్రమము. 1; 2. ఆపద: చూ, విపత్తు; వా. 3. కలియఁబడుట, కొట్టుకొనుటకు సిద్ధపడుట.

లంపటము, —వై.—

లంపటవడు, ద్వ. అ. క్రి: చూ, వేసరు. 2.

లంపటుఁడు, సం. విణ. అత్యాసక్తుఁడు: చూ, లుబ్ధుఁడు. 2.
లంపతా, వై. వి=లంపట. (దేశ్యమని శ. ర.) దాసీపుత్రుఁడు: చూ, సూనుఁడు. 1.
లంపతావాఁడు, ద్వ. వి. —వై.—
లంపాకము, సం. వి. అ. పుం. చూ, దేశములు. 3.
లంపు, దే. వి. 1: చూ, సమూహము; 2. దొంగమేఁత: చూ, సాదము. (1).
లంపులమారి, దే. విణ. దొంగమేఁత మేయునది.
లంబ, సం. వి. ఆ. స్త్రీ: చూ, పార్వతి.
లంబకర్ణము, సం. వి. అ. న. మేఁకపోతు: చూ, మేషము. 1.
లంబనము, సం. వి. అ. న. 1: చూ, ప్రవేలుడు; 2.=లంబెన, లలంతిక, రూ-లంబమానము, మెడను ప్రవేలెడు హారము: చూ, భూషణము. 2.
లంబమానము, సం. వి. అ. న. 1: చూ, లంబనము. 2; విణ. 2. ప్రవేలాడునది: ఆవలగ్నము, లంబము.
లంబము, సం. వి. అ. పుం. 1: చూ, లంబనము. 1. విణ. 2. ప్రవేలాడునది: లంబమానము. 2.
లంబాడి, వా. వి, ఒకానొకజాతి.
లంబాడీతండా, దే. వి. చనువ, బిడారు.
లంబి, దే.వి రూ-లంబీ-లెంబి, కుటుంబము: చూ, సంసారము. 1.
లంబిడి, వా. వి. రూ-లంబి: చూ, రూ-లమిడి.
లంబిక, సం. వి. ఆ. స్త్రీ. కొండనాలుక: చూ, రసన. 1,
లంబితము, సం. విణ: చూ, ప్రవేలుడు.
లంబీ, దే. వి: చూ, రూ-లంబి.
లంబు, వై. వి. 1.=లంబ. స్థౌల్యము: చూ, స్థూలము. 2; 2. గొప్పతనము: చూ, సన్మానము.
లంబుషము, సం. వి. ఆ. పుం. ఏడు పేటల ముత్యాల హారము: చూ, హావడిక. 2. (భూషణము. 2.)
లంబెన, దే. వి. గొంతుకయందు ప్రవేలుచున్న హారము. రూ-లొబ్బెన: చూ, భూషణము. 2-ఇఒ.
లంబోదరుఁడు, సం. వి. అ. పుం: చూ, వినాయకుఁడు. 1.
లంబ్డి, వా. విణ: చూ, రూ-లంబిడి.
లంభనము, సం. వి, అ. న. 1. తిట్టుట: చూ, శాపము. 1; 2. దూషించుట: చూ, నెగ్గింపు.
లంభించు, సం.స. క్రి. 1. తిట్టు: చూ, శపించు; 2. దూషించు: చూ, నెగ్గించు.
లంసాల బ్రాహ్మణులు, అం: చూ, నేపాళదేశపు బ్రాహ్మణులు.
లకలుకలు, వా. వి: చిక్కులు, మారాములు, పుట్టాకులు.
లకుచము, సం. వి. ఆ. పుం: చూ. రూ-లికుచము.
లకుముకి, దే. వి. 1: (సం.)—అండుకము, ఉల్లోకళము, ఉత్పాదశయనము, కటుక్వణము-కటుక్వాణము, కురరము—కురలము, ఖరశబ్దము, టిట్టిభము. తద్వి.—ఆఁడులకుముకికి. (సం.)-కురరి. (చూ, శకుంతి); అం. 2: చూ, కూజితములు లేక పలుకులు.
లకోటా, వా. వి. 1. ఉత్తరమును ఉంచు కాకితపు సంచి; 2. ఉత్తరమును అతికించుట.
లకోరి, దే.వి.1 క్రూరబాణము: చూ, హేతి. 4. (బాణము.1.); 2. శరము: చూ, బాణము. 1.
లకోరీ, దే. వి. 1: చూ, రూ-లకోరి. 1; 2, పావురము చూ, నురఁటి.
లక్క, వై. వి.=లాఖా: (సం.వ)—అనంగమాత, అలక్తకము-అలక్తము, కర్బురను హృత్తు, కలమము, కార్పటము, కీటజ, కుసుంభము, కృమి, కృమిజ, క్రమిజ, క్రిమి, క్రిమిజ, క్షితఘ్నము, క్షితఘ్ని, ఖదిరిక, గంధమాదని, గరాధిక, గవాషిక, గుడద్రవము, జతుకము—జతూకము, జతువు, ద్రవ్యము, ద్రుమామయము, నిర్ఘర్ష్ణనము, యావము, రక్ష-రాక్ష-లాక్ష, రజని, వరవర్ణిని. తద్వి.—లాక్షారసమునకు:- లత్తుక. (సం.)—క్షితఘ్నము. (తేనెతో కలిపి యిచ్చిన రక్తవాంతి తగ్గును.) (లక్కపూసిన కొయ్య సామానులు (లక్కబొమ్మలు) లెక్కలేనన్ని కలవు.
లక్కతెవులు, ద్వ. వి. ఒకానొక చీడ: చూ, రోగము. 1.
లక్కనము, వై.వి.=లక్షణ.1. చిహ్నము: చూ, లక్షణము. 1; 2 =లక్షణమ్, వ్యాకరణాది శాస్త్రము: చూ, శాస్త్రములు.
లక్కపిడత, వా. వి. లక్కపూసిన కొయ్యపిడత.
లక్కపెట్టియ, వై. వి.=లాఖాపేటీ. రూ-లక్కపెట్టె: చూ, సందుకా.
లక్కపెట్టె, —వై.—
లక్కపొడి, ద్వ. వి. లక్కబియ్యము: చూ, నేసఁబ్రాలు.
లక్కబియ్యము, —వై.—
లక్కబొమ్మ, వా. వి, బ: చూ, లక్కసామాను.
లక్కమనుఁడు, వై. వి.=లక్ష్మణ. (రూ-లక్ష్మమనుఁడు-లక్ష్ముముఁడు, లచ్చనుఁడు-లచ్చుముఁడు) లక్ష్మణుఁడు, రామానుజుఁడు: చూ, సౌమిత్రి.
లక్కసామాను, వా. వి: లక్కబొమ్మ.
లక్కాకు, ద్వ వి లక్కపూసిన చెవినగ: చూ, భూషణము.2-ఐ౧.
లక్కి, వా.వి. పేచి: లిక్కి. "లక్కియనిన లిక్కి లిక్కియనిన లక్కియని పెట్టుచున్న పేచీల కంతులేదు". (అవునని కాదనియు కాదని అవుననియు).
లక్కిమి, వై. వి.=లక్ష్మి: చూ, లక్ష్మి. 1.
లక్ష్మమనుఁడు, వై. వి.=లక్ష్మణ: చూ, రూ-లక్కమనుఁడు.
లక్ష్ముముఁడు, —వై.—
లక్ష, సం. వి. ఆ. స్త్రీ. అ. పుం. నూఱు వేలు, నియతము: చూ, సంఖ్య. 1.
లక్షకము, సం. వి. అ. పుం. లక్ష్యార్థమును తెలిపెడి యర్థము.
లక్షణ, సం. వి. ఆ. స్త్రీ. 1. ఒక శబ్ద వృత్తి: చూ, అభిద. (చూ, వృత్తి): 2. రూ—లక్షణ, ఆఁడుబెగ్గురు: చూ, సారసము. 2.
లక్షణజ్ఞుఁడు, సం. విణ: లాక్షణికుఁడు.
లక్షణము, సం. వి. అ. న.=లక్కనము-లచ్చనము. 1. (పదార్థము దీనిచేఁ జూడఁబడును): అంకము, అంకి, అనీకస్థము, అంకన-అంకనము, అంకకరణము అను, అక్ష

కము, అభిజ్ఞానము, ఆకారము, ఊ, కలంకము-కళంకము, కలనము, కాయము, కేతనము, కేతువు, గండకము, గండము, చిహ్నము, ధ్వజము, నిమిత్తము, పదము, పాళి. ప్రజ్ఞానము, లక్ష్మణము, లక్ష్మము, లలామము, లాంఛనము, లింగము, వ్యంజనము, శృంగము. (అవ్య.)—అను, అభి. (తె.ప.)—అంకనము, అంగమచ్చము, అచ్చు, అడపొడ, అడియాలము-అడియాళము, అపదేశము, ఆది, ఆనవాలు-ఆనాలు, ఇంకువ, ఎఱుక, ఐమచ్చ, కతము-కలంక, కలంకు-కళంకు, గురుతు-గుర్తు—గుఱుతు-గుఱి, చలివాలు, చిన్న, చిన్నియ-చిన్నె, డాగు, నెరసు, పులుగు, పొక్కి, మచ్చ-మచ్చము-మచ్చెము, మేపచ్చన, లక్కనము-లచ్చనము. తద్విశేషములు:— 1. (ప్రతి విశేషము తుదను లక్షణము అను అక్షరములు చేర్చి చదువవలయును):— ౧. అత్తమామలఁ జంపుదానికి: ఉదరావర్తము, ఉదానము; ౨. అదృష్ట స్త్రీకి: — అశ్వత్థ పత్రాభభగము; ౩. అదృష్టశాలికి:- ఉన్నత బాహుమూలము; అపుత్ర విధవా:-ఖరపుంస్వరము; ౪. అవమాన.- (తె). బొమ్మ; ౬. అష్టపుత్రవతీ.- కలకంఠీ వీణా హంసస్వరము; ౭. ఉత్తమనారీ.- అల్పభోజనము; కపోలావర్తము; కుటిల కేశము; చుబుకావర్తము; ౮. ఉత్తమ స్త్రీపురుష.- అల్ప నిద్ర; ౯. గండసంజ్ఞ.-అంగుష్టతర్జనీరేఖ;౧౦.గర్భిణీస్త్రీ.- కందూరేఖలు. (తె).—చిట్టుములు; ౧౧. గొడ్రాలి.—ఉష్ట్రి జిహ్వా, చుబుకమచ్ఛము; ౧౨. చంద్రకళంక.— (తె). మచ్చ-మచ్చెము; ౧౩. చావు.— అశుభ చిహ్నము, అశుభము, అరిష్టము. (తె) — కీడు, కీడుపాటు-కీడ్పాటు, చావుగుఱుతు; ౧౪.జారిణీ.-కటివామావర్తము; ౧౫ దారిద్ర్యపతీ —కృష్ణతాలుని; చక్రవక్త్రిము; జింఘావర్తము; ౧౬. దాసీ:—ఊర్ధ్వనఖము; ఊర్ధ్వనాసిక: ౧౭. దాస్య.—కృష్ణరేఖ; ౧౮.దీర్ఘశరీరముబలముగలవాని.-ఆజానుబాహువు;౧౯. దీర్ఘాయువు గలవాని - అవిచ్ఛిన్నరేఖ; ఆయురేఖ; అయుర్లక్షణము: ౨౦. ధార్మిక.—కర్ణమచ్ఛము; ౨౧. నపుంసక—కంఠమచ్ఛము; ౨౨. నాళ—అతికృష్ణమచ్ఛము; అవలక్షణము; ఓష్ఠమచ్ఛము; పుటోదరము; జింఘామచ్ఛము; తె).-కొఅగామి; ౨౩, పతిహంత్రీ.- భూమధ్యరోమాణి; ౨౪ పతిసంఖ్యా.—అంగుష్ఠ పార్శ్వరేఖ; ౨౫. పాతివ్రత్యం:- కటిప్రదక్షిణావర్తము; ౨౬. పాదచిహ్నము.—పదము. (తె.)-జాడ; ౨౭. పుట్టుమచ్చ.— కాలకము, తిలకము, తిలకాలకము, జటులము-జడులము, పిపువు. (తె).—పుట్టుమచ్చ, మచ్చ- మఱువు. తద్వి.—విష్ణువుయొక్క బొమ్మునందలి మచ్చకు.—శ్రీవత్సము, లాంఛనము; ౨౮. పుత్రనాళ—ఉరోమచ్ఛము; భూమచ్ఛము; ౨౯. బిడ్డలుగలుగనిపడఁతి.-చిత్రపాదము; ౩౦. బిరుదు:—(తె) బొమ్మ ౩౧. భయ -థ; ౩౨. భర్తృహంత్రీ (ఎనిమిది మనువులుపోవు మగువ).—ఘూకమార్జాలలోచనము; ౩౩. భాగ్యవతీ.—కోమలపాణితలే (ద్వి.); ౩౪. భాగ్యసూచకదేహ.—సాముద్రికము; ౩౫. భాతృసంఖ్యా.— అంగుష్ఠాదిరేఖ; ౩౬. మహాపురుష.—ఊర్ణ; ౩౭. యతిసంప్రదాయజ్ఞానార్థ - ఆనందము; గిరి; ౩౮. యతిసంప్రదాయ భేదజ్ఞానార్థ.-అరణ్యము;ఆశ్రమము;౩౯.రాజచిహ్న.-కకుత్తు-కకుదము; ౪౦. రాజపత్నీ.- అష్టమీచంద్రనిటలము; గజహంసగతి; చక్రరేఖ; రక్తపాదతలము; ౪౧. రాజమాత్య:— అంకుశ రేఖలు; ౪౨. రాజుభార్యయయ్యెడు మగువ:- త్రిరేఖాన్వితగ్రీవ; ౪౩. రాజ్య:- అకర్మకతినకరము; ౪౪. విద్యా:- అనామికాదిరేఖ; ౪౫: విధవా:-అతిదీర్ఘాతిహ్రస్వాంగము, అతి స్థూలమహాకృశాంగము, ఊర్ధ్వకేశము, ఓష్ఠరోమాణి, జింఘాప్రకృష్టరోమాణి; ౪౬. వృద్ధప్రద:- కటిమచ్ఛము; ౪౭. శుభ:- కకుమచ్ఛము; ౪౮. సంతానవృద్ధి; స్త్రీ:— అంసదక్షిణా వర్తము; ౪౯. సంపత్తు దీర్ఘాయుస్సు గలవాని:-ఆజానుబాహువు; ౫౦. సామాన్య:-(తె) కొండగుఱుతు; ౫౧. స్త్రీపూజ్య:— గంభీరనాభి; ౫౨. స్త్రీ సౌభాగ్యలక్షణము:— ఉన్నత బాహుమూలము, కంఠావర్తము, కపిలమచ్ఛము, కర్ణమూలావర్తము; ౫౩. ముండమోయుగుఱుతుకు:— పరోక్షమాణి; ౫౪. పురుషునిమొండెమువలెగుఱుతుపేర్పడునట్లుగావాఁతవేయుట: అంకబంధము; విణ. ౫౫ గుఱుతిడఁబడినది: అంకకము; ౫౬.మచ్చవేయఁబడినది: అంకితలు, ౫౭. గుఱుతిడఁబడినది: అంకితక్యము అంక్యము. ౫౮. చిహ్నముల సముదాయము: అంకిని ఇత్యాది, వివరంబు లపారంబుగగలవు. ("చూ, సాముద్రికము, 1.") 2; గుఱి: చూ, లక్ష్యము 1; 3. చూపు: చూ, సూచన 4; 4. వ్యాకరణాది శాస్త్రము: చూ, శాస్త్రములు; 5. పేరు: చూ, సంకేతము. 1; పుం. 6. బెగ్గురు: చూ, సారసము. 2; అం. 7. పురాణమునకుఁగల పంచలక్షణములు: చూ, పురాణము. 6.

లక్షణములకుఁ గలిగెడు త్రిదోషములు. అం: అతివ్యాప్తి, అవ్యాప్తి, అసంభవము 3: చూ, త్రిదోషములు.

లక్షణమూలాధ్వని, అం: అవివక్షితవాచ్యము, అర్థాంతర సంక్రమితవాచ్యము. 2.

లక్షణాంగములు, అం. (ఇవిపురుషలక్షణాంగములు; ౫౮:—౧పాదతలరేఖలు, ౨ పాదతలములు, ౩ పాదనఖములు, ౪ పాదాంగుళములు, ౫ప్రపదములు, ౬పార్ష్ణులు, ౭గుల్ఫములు, ౮. గతి, ౯ జింఘలు, ౧౦ దేహరోమము (రోమము), ౧౧ జానువులు, ౧౨ ఊరులు, ౧౩ అండములు, ౧౪ లింగము, ౧౫ మూత్రము, ౧౬ ఋక్లము, ౧౭ శోణితము, ౧౮ కటి, ౧౯ నాభి, ౨౦ కుక్షి, ౨౧ మధ్యము, ౨౨ వళులు, ౨౩ స్తనములు, ౨౪ చూచుకములు, ౨౫ వక్షము, ౨౬ జత్రులు, ౨౭ స్కంధములు, ౨౮ భుజములు, ౨౯ కక్షములు, ౩౦ మణిబంధములు, ౩౧ హస్తపృష్ఠములు, ౩౨ హస్తతలములు, ౩౩ హస్తాంగుళములు, ౩౪ హస్తనఖములు, ౩౫ హస్తరేఖలు, ౩౬ పృష్ఠము, ౩౭ కంఠము, ౩౮ ముఖము, ౩౯ చిబుకము. ౪౦ అధరోష్ఠము, ౪౧ దంతములు, ౪౨ తాలువులు, ౪౩ జిహ్వా, ౪౪ స్వరము, ౪౫ హసితము, ౪౬ ఉత్తరోష్ఠము, ౪౭ శ్మశ్రువులు, ౪౮ నాసికము, ౪౯ శ్వాస,

౫౦ కపోలములు, ౫౧ నేత్రములు, ౫౨ తారలు, ౫౩ భ్రుకుటులు, ౫౪ కర్ణములు. ౫౫ లలాటము, ౫౬ శిరము, ౫౭ శిరోరుహములు, ౫౮ దేహము, (శరీరము): చూ, లక్షణము, 1; సాముద్రికము. 1. (పూర్వము నారద, ప్రహ్లాద, సముద్ర, కాత్యాయన, వరాహమిహిర, వరరుచి, మున్నగు వారిచే జేయఁబడిన గ్రంథములను, బ్రహ్మాండపురాణ, బ్రహ్మపురాణ, స్కాంధపురాణాదులయందుఁ గొన్నిచోట్ల నీవిషయములను జెప్పఁబడియున్నవి. ఈ శాస్త్రమందు స్త్రీ పురుషులకుఁ గలుగు సుఖదుఃఖాద్యనుభవములఁ దెలియఁదగు చిహ్నములుఁ దెలుపఁబడియె. పురుషునకు దక్షిణభాగ, స్త్రీకి వామభాగ లక్షణములు ప్రశస్తములు): చూ, స్త్రీ లక్షణాంగములు.

లక్షణలు, అం: జహత్, అజహత్ లక్షణలు (2).

లక్షణుఁడు, సం. వి. అ. పుం. = లచ్చనుఁడు: చూ, రూ— లక్ష్మణుఁడు.

లక్షము, సం. వి. అ. న. 1. గుఱి: చూ, రూ-లక్ష్యము. 1; 2. నెపము: చూ, వ్యాజము. 1.

లక్షవర్తీవ్రతము, సం. వి. అ. పుం. వ్రతములయందుత్తమ వ్రతము: చూ, వ్రతము. 1.

లక్షవిషమము, అం: చూ, శస్త్రములు.

లక్షించు, సం. స. క్రి. 1. గుఱిచేయు: చూ, లెక్కఁజేయు; 2. చూచు: చూ, వీక్షించు. (ఆలక్షించు అనియు).

లక్ష్మణ, సం. వి. ఆ. స్త్రీ: చూ, రూ-లక్షణ. 2.

లక్ష్మణము, సం.వి అ.న. 1: చూ, రూ-లక్షణము. 1; 2: చూ, రూ-లక్షణము. 6.

లక్ష్మణుఁడు, సం. వి. అ. పుం. 1. = లక్ష్మమనుఁడు—లచ్చనుఁడు, రాముని తమ్ముఁడు: చూ, సౌమిత్రి; విణ 2. శ్రీమంతుఁడు: చూ, సంపన్నుఁడు.

లక్ష్మము, సం. వి. న్. న. 1. చిహ్నము: చూ, లక్షణము. 1; 2. ముఖ్యము: చూ, శ్రైష్ఠ్యము.

లక్ష్మి, సం. వి. ఈ. స్త్రీ. 1. = లక్కిమి-లచ్చి. (ఈమెచేత సర్వము చూడఁబడును): అంబుజాసన, అబ్జ, అబ్ధిజ, అరవిందాలయ, ఇంది, ఇందిర, ఈ, కభార్య, కమ, కమల, కలశాబ్ధిజ, క్షీరాబ్ధిజ, క్షీరాబ్ధితనయ, క్షీరసాగరకన్యక, క్షీరసాగరసుత, చంచల, చపల, చల, జలజ, జలధిజ, నారాయణి, పద్మ, పద్మాలయ, పద్మిని, భార్గవి, మంగళదేవత, మహాలక్ష్మి, మా, మాత, మాధవి, రమ, లోకజనని, లోకమాత, లోల, విష్వక్సేనప్రియ, వృషాకపాయి, శ్రీ, శ్రీదేవి, హరిప్రియ, హీర. (తె.ప.)—కడలి కూఁతురు, కటివేల్పు నిల్లాలు, కలిమి చెలి-కలిముల చెలి, కలువల జేనితోఁడు, జగము తల్లి, జిడ్డుకడలి బిడ్డ, తమ్మిబిడారంపు గరితమిన్న, తమ్మియింటి గరిత, తల్లితల్లి, తాత తల్లి, నెలచెలియలు, పంట పలంతి, తోఁడి కోడలు, పయింది నెలఁత—పైఁడి నెలఁత, పల్లాల చెలియత్త, పాలమున్నీటి కూఁతురు, మగని పేరెదనున్న వగలాఁడి, మున్నీటి చూలి, లక్కిమి-లచ్చి, లిబ్బి పడఁతి, వలరాజు తల్లి, వెన్ను నెదకొమ్మ, సత్తి నెచ్చెలి, సిరి. తద్విశేషములు.—విష్ణుభార్యలలో నొకతె:—నీళ. (చూ, హీర. 2.); 2. సంపద: చూ, సంపత్తి. 1; 3. వస్త్రభూషణాదుల శోభ, భాగ్యము: చూ, సంపత్తి. 1; 4. మెట్ట దామర*: చూ, సహస్ర పత్రము; 5. బుద్ధి యనెడు గ్రంథద్రవ్యము, వృద్ధి, సిద్ధి: చూ, రాజార్హము; 6. గొల్లజిడ్డు*: చూ, కూలిని; 7. ప్రేంకణము*: చూ, నన్నకద్రువు.

లక్ష్మీగృహము, సం.వి అ.న.ఎట్టఁగలువ*: చూ, సహస్రపత్రము.

లక్ష్మీనారాయణ, సం.వి. అ. పుం. 1. విసమంగలము*: చూ, సుఖదర్శనము; అం. 2: చూ, తైలములు; బ 3. లక్ష్మీవిష్ణువులు; వి. అ. పుం. 4: చూ, విష్ణువు. 1; 5: చూ, లక్ష్మీనారాయణీయము.

లక్ష్మీనారాయణీయము, పా. ఇదియొక ఋద్ధాంధ్ర ప్రతిప్రదార్థ పర్యాయపద నిఘంటువు. (ఇది ఆంధ్రవాచస్పత్య కర్తకు జనకతండ్రి కీ. శే. బ్ర. కొత్త లక్ష్మీనారాయణ శాస్త్రిగారి విరచితము. దీనికి ఆంధ్రవాచస్పత్య కర్త శ్యామలకామశాస్త్రి లేఖకుఁడును, ముద్రాలయమున నక్షరసంధానోద్యోగియునై ౧౯౦౭ లో పూర్తిగావించెను).

లక్ష్మీనారాయణుఁడు, సం. వి. అ. పుం: చూ, లక్ష్మీపతి. 1.

లక్ష్మీపతి, సం. వి అ.పుం.1. లచ్చిమగఁడు: చూ, విష్ణువు. 1; 2. ప్రభువు: చూ, స్వామి. 1.

లక్ష్మీవంతుఁడు, సం. విణ. (త్. ఈ.క్.) 1. శ్రీమంతుఁడు: చూ, సంపన్నుఁడు; 2. ఒప్పిదము గలవాఁడు: చూ, సౌందర్యవంతుఁడు.

లక్ష్మీశము, అం: చూ, జన్యతాళములు.

లక్ష్యపెట్టు, మి. స. క్రి: చూ, లెక్కఁజేయు.

లక్ష్యము, సం. వి. అ. న. 1. = లెక్క. (బాణముచేఁత గప్పఁబడునది) రూ—లక్షము—లక్ష్మము—లక్షణము—లక్ష్మణము, గోవు, నికాయము, నిమిత్తము, శరవ్యము. (తె.)—కాతరు, గణుతి, గుఱి, తిన్న, దెప్పము, నిగా (నిగహా), లెక్క, లెప్ప-లెప్పము, సూటి. (చూ,సూటి.1.) (తద్వి.—లక్ష్యము లేనిది, అవిలక్ష్యము) పుం. 2. రూ—లక్షము. లక్షణముచేఁ దెలియఁదగిన యర్థము: చూ, వ్యాజము. 1.

లగడ, దే. వి. రూ-లగుడు. 1. చిమిడిక: చూ, సాదము(1); 2. డేగ: చూ, శ్యేనము. 1.

లగడపిండము, మి. వి: చూ, పిండిపోక.

లగడు, దే. వి: చూ, రూ-లగడ. 1—2.

లగనము, వై. వి. = లగ్న. రూ-లగ్గము, శుభముహూర్తము: చూ, లగ్నము. 1.

లగము, అం. లఘువు "హరీ" (ఇదే వగణము): చూ, ఉపగణములు.

లగాము, వా. వి. కళ్లెము: చూ, వాగ.

లగాయతు, వా. వి. మొదలు: చూ, లోను. 2.

లగాలగా, వా.వి. డోలులోనగునవి వడిగా వాయించుటయందగు ధ్వన్యను కరణము: చూ, హూహూ.

లగాయించు, వా. స. క్రి. కొట్టు: చూ, ప్రేయు. 1.
లగుడము, సం. వి. అ. పుం. =లాటీ-లోడీ-లవుడి-లౌడి, దుడ్డుకఱ్ఱ: చూ, వేత్రము. 1.
లగుడు, దే. వి: చూ, రూ-లగడ. 1—2.
లగువు, వై. వి. 1 =లఘు. గంతు: చూ, లంఘు; 2.=లాఘవ: చులుకన: లాఘవము. 1; 3. తేలిక: చూ, సులభము; విణ. 4. చులుక: చూ, సులభము.
లగ్గ, వై.వి.=లంఘు(ముట్టడించి)కోటనుబ్రాకుట: సురతాణిలగ్గ.
లగ్గదింపు, ద్వ. వి. కోటమీదనుండి శత్రులపయి దొర్లించెడు తాతిబండలోనగునది.
లగ్గపట్టు, ద్వ. స. క్రి. (ముట్టడివేసి) కోటనెక్కు.
లగ్గము, వై. వి.=లగ్న, రూ-లగనము: చూ, లగ్నము. 1.
లగ్గు, దే. వి. 1. మేలు: చూ, శుభము. 1; 2. అపరక్రియ, ఉత్తరక్రియ, అంత్యకర్మము.
లగ్నకుడు, సం. వి అ. పుం. 1. ఒకడు చేయవలసిన పనిని నేను చేసెదనని పూనుకొనిన వాడు: ఋణమత్కృణుడు, గోరంకువు, ప్రతిభువు. (తె. ప.)—అడ్డము, జామీదారుడు, పూట, పూటకాపు, పూచీదారు, హామీదారు. (చూ, హామీదారు); 2. జూదములో జమానతు ఇచ్చువాని పేరు: తృణమత్కృణుడు.
లగ్ననిఘంటు, వా. వి: చూ, రాశి. 2.
లగ్నపత్రిక, వా. సం. వి. అ. స్త్రీ: శుభలేఖ
లగ్నము, సం. వి. అ. న. 1. =లగనము-లగ్గము. రూ—వలగ్నము—అవలగ్నము, అంగము, కేంద్రము, హోర, మేషాదిరాసులయొక్క యుదయము. (గ్రహములకు సంబంధించినది-దీనికే రాశి, హోరయనిగూడ బిలుతురు): చూ, రాశ్యుదయము; పుం 2. మదపుటేనుగు: చూ, హస్తి; విణ 3. తగులుకొన్నది: చూ, సహితము; 4. సిగ్గు బొందినది: చూ, హ్రీణము; అం 5. చూ, వర్గములు.
లఘిమ, సం. వి. న్. పుం. రూ-లఘిమము. 1. లఘుత్వము: చూ, లాఘవము. 1; 2. ఒకవిభూతి: చూ, సిద్ధులు.
లఘిమము, —వై.—
లఘిష్ఠము, సం. విణ. 1. మిక్కిలి చులుకనైనది: చూ, లాఘవము. 1; 2. మిక్కిలితక్కువైనది: ప్రక్షీణము.
లఘుకము, సం. వి. అ. పుం. తోటపోక*: చూ, ప్రసంసి. 1 (పోక. 3)
లఘుకాయము, సం. వి. అ. న. మేకపోతు: చూ, మేషము. 1.
లఘుకోణము, వా. వి. క్లుప్తకోణము: చూ, కోణము. 1 (చూ, ఏంగిలు.)
లఘుడము, సం. వి. అ. న.=లగుడము. ఇనుపదుడ్డు: చూ, వేత్రము. 1.
లఘుపంచమూలము, అం: చిన్నముల్క, పెద్దముల్క, కోలపొన్న, నేలపొన్న, పల్లేరు వేళ్ళు (5)
లఘుబహ్మ, సం. వి. ఈ. స్త్రీ: జలోద్భవ*.
లఘుమేరునష్ఠము, అం: చూ, ప్రస్తారప్రత్యయ ప్రాణములు.
లఘుమేరువు, అం. —వై.—
లఘుమేరూద్దిష్టము, అం, —వై —
లఘులయము, సం. వి. అ. న. 1. ఏట్టివేరు*: చూ, నేవ్యము. 1; 2. నీరు వట్టివేరు*: చూ, నేవ్యము. 2.
లఘువల్లభ, సం. వి. అ. స్త్రీ. అతివిష*; చూ, విష.
లఘువు, సం.వి.ఉ స్త్రీ 1.పిక్క, స్పృక్క*: చూ, రాజార్హము, 1-3ఉ; న. 2. నల్లఅగలు: చూ, రాజార్హము. 1-౧౫; క్రి. విణ. 3. శీఘ్రము: చూ, స్యదము; విణ. 4. వడిగలది: చూ, స్యదము; 5.=లగువు. చులుకనిది: చూ, ఉష్ణి. 2.; 6. చేవలేనిది; 7. ఒప్పిదమైనది: చూ, హృద్యము; అం. 8:చూ, తాళాంగములు; 9: చూ, మాత్ర. 1. (బాణకృతిగలదిగురువు-లఘువేమాత్ర. మాత్రయన నొక చిటికాలము పలుకబడునది.); 10: చూ, కాలప్రాణములు; 11: చూ, అంగప్రాణము; బ. 12. పొట్టి అచ్చులు పూర్వాక్షరమును గురువుగాజేసిన ద్విత్వ సంయుక్తములును, పదాది సంయుక్తములును లఘువులు. "ఉదా:— అ, అన్న, శక్తి, ధ్వని." (చూ, గణము.); 13. అంతస్థ (యరలవ)లు లఘువులు ఆలఘువులు ఆని ద్వివిధము.
లఘుశంక. వా. సం. వి. అ. స్త్రీ. 1. మూత్రము; 2. కొద్ది అనుమానము.
లఘుశేఖరము, అం: చూ, జన్యతాళములు.
లఘ్వి, సం వి. ఈ. స్త్రీ. 1. తేలికగాబోవురథము, బండి: చూ, శకటము. 1; విణ. 2. చులుకనైనది: అగురువు, లఘిష్ఠము, లఘువు. (తె):—ఫలుచ, రేసు: చూ, లాఘవము. 1; 3. కుఱుచయైనది: చూ, హ్రస్వము. 1.
లచ్చి, వై. వి =లక్ష్మి. 1: చూ, లక్ష్మి. 1; 2: చూ, సంపత్తి. 1; వా.3. నిందార్థమందు లచ్చమ్మ—లక్ష్మమ్మయను పేర్లగు బరగువారిని లచ్చియనిగు బిలుతురు.
లచ్చిందారు, వా. వి: చూ, కడుగుచారు. (యూషము)
లచ్చికమ్మి, వా. వి: అడ్డకమ్మి, దోరణపుగమ్మి, లచ్చిపట్టె, సిరికమ్మి. (సం):- ఉత్తరంగము, నక్రము, నాస, (చూ, వాకిలి)
లచ్చికోడలు, ద్వ. వి: చూ, సరస్వతి.
లచ్చితండ్రి, ద్వ. వి: చూ, సముద్రము.
లచ్చిదొర బూరగొమ్మ, ద్వ. వి. శంఖము: చూ, సంకు. 1.
లచ్చినెచ్చెలి, ద్వ. వి: చూ, పార్వతి.
లచ్చిపట్టె, వా. వి: చూ, లచ్చికమ్మి.
లచ్చిమగడు, ద్వ. వి: చూ, విష్ణువు. 1. [హిమాంశువు.
లచ్చియన్న, ద్వ. వి. చంద్రుడు. సాంబ. దే. 10; చూ,
లచ్చిఱేనెడమకన్న, —వై.— అం, భా. ప్ర. 177.
లచ్చివారము, మి. వి. గురువారము: చూ, వారము. 2.
లచ్చిసవతి, వై. వి; చూ, భూమి. 1. అం, ప. 6-3.
లచ్చనము, వై. వి. =లక్షణమ్. రూ-లక్కనము. :చూ, లక్షణము. 1; అం. 2. వ్యాకరణశాస్త్రము: చూ, శాస్త్రములు.

లచ్చనుఁడు, వై. వి. = లక్ష్మణ: చూ, రూ-లక్కమనుఁడు.
లచ్చుమిఁడు, —వై.—
లజ్జ, సం. వి. ఆ. స్త్రీ. = లజ్జ. 1: చూ, సిగ్గు; అం. 2; చూ, సంచారిభావమునఁ బుట్టిన దృష్టులు.
లజ్జాత్యాగము, అం: చూ, ద్వాదశావస్థలు.
లజ్జాభాసము, సం. వి. అ. పుం: చూ, బెళగువ్వ.
' జామేకాం పరిత్యజ్య త్రిలోకే విజయీభవేత్, న్యా. సిగ్గొక్కటి విడిచివేనెనేని ముల్లోకములను జయించును.
' జ్జామోహము, అం: చూ, మోహచతుష్టయము.
లజ్జాళిఁడు, సం. విణ: చూ, సిగ్గరి.
లజ్జాలువు, సం. వి. ఉ. పుం. స్త్రీ. ఱుప. పొట్టికొమ్మ లూడలు గలచెట్టు, శిఫ; చూ, హ్రస్వశాఖాశిఫము.
లజ్జించు, సం. అ. క్రి: చూ, సిగ్గుపడు.
లజ్జితము, సం. విణ. సిగ్గుపడినది: చూ, హ్రీతము.
లజ్జి, వై. వి. = లజ్జా: చూ, సిగ్గు,
లటక్కు, దే. వి. రూ-లటుక్కు, మ్రింగుటలోనగు వానియందగు ధ్వన్యనుకరణము: చూ, హూహూ.
లటపటము, వా. వి. (కొట్టుకొనుటకు) కలియఁబడడము: చూ, తొడపటము.
లటుక్కు, దే. వి: చూ, రూ-లటక్కు.
లట్టము, సం. వి. అ. పుం. = లడ్డిగ. కప్పెర, చిన్నమూతి గల పాత్ర: చూ, హరివాణము (పాత్రము. 6-గఱ.)
లట్టాభట్టీయము, జా. (లొట్టాభట్టీయమనియు) అసంబద్ధ ప్రలాపము "నీలట్టాభట్టీయము లేల యేకరుపెట్టెదవు." (ధర్మజ రాజసూయము.)
లట్టు, దే. వి. 1. తొట్టి, నీళ్ళగాఁడి, నీళ్ళతొట్టి, :గాఁడి. (సం):- ఆహవము - ఆహావము, గోపీధము, గోపిద్ధము, ఛురి, జలద్రోణి, తీర్థము, నిపానము; 2. పడియ: చూ, సరస్సు, 1; అం. 3. వర్తమానార్థకము. తద్వి:— లిట్టు (భూతకాల), ల్టట్టు (భవిష్య), లాట్టు (తద్ధర్మాద్యర్థ), లూట్టు (ఆశీరాద్యర్థకము.)
లట్టువ, వై. వి. = లట్వ. చిటితాళము: చూ, లట్వ.
లట్వ, సం. వి. ఆ. స్త్రీ. = :చూ, వీణ. 1.
లట్వము, సం. వి. అ. పుం. = లడ్డు లడ్డువు: చూ, భక్ష్యము.
లడాయి, వా. వి: కచ్చెపోతు, కజ్జాకోరు, కలపనగంప, కయ్యాలక్రచ్చు, చిల్లగొండి, జగడ గొండి, జగడాలమారి, తంటలమారి, తంటాలమారి, పెనపరి, పేచీకోరు రెచ్చెల. (సం):- కలహశీలుఁడు; 2. దెబ్బలాటలో కలియఁబడుట, దూఁకుట.
లడి, దే. వి. నిడుపుగాచుట్టిన సరిగలోనగువానిచుట్ట: చూ, సరిగ. 2.
లడ్డిగ, వై. వి. = లట్ట. రూ-లడ్డిగము: చూ, లట్టము.
లడ్డిగము, వై. వి. = —వై.—
లడ్డు, వై. వి. = లట్వ: చూ, లట్వము.
లడ్డుకము, సం. వి, అ. పుం. న. = లడ్డు — లడ్డువము — లడ్వము. —వై.—
లడ్డువము, వై. వి. = లడ్డుక. —వై.—
లడ్వము, —వై.—
లత, సం. వి. ఆ, స్త్రీ. 1. రూ-లతిక. తీఁగె: చూ, వృక్షము; 2. రూ-లతిక. ఎక్కుడుదీఁగె: చూ, వృక్షము; 3. రూ-లతిక. చుట్టచుట్టుకొని ఎదిగెడు తీఁగె: చూ, వృక్షము; 4. గటిక*: చూ, తృణము. 1; 5. పూలగురివెంద*: చూ, శ్వేతపాకి; 6. ముత్యాలహారపుపేట: చూ, హావణిక. 2. (భూషణము. 2); 7. కొమ్మ: చూ, శాఖ. 1; 8 విక్క*: చూ, రాజార్హము; 9 ప్రేంకణము*: చూ, సన్నకద్రువు; 10. చీమ: చూ, హీర. 1 (పిపీలిక.); 11: చూ, సాలెపురుగు; 12. కస్తూరి: చూ, శ్వేతమృగాండజము (మృగమదము); 13. మానేరు*: చూ, స్వర్ణవల్లి; అం. 14; చూ, నృత్యహస్తములు.
లతకూన, మి. వి. లేఁతతీఁగవంటి ఆఁడుది: చూ, స్త్రీ.
లతాంతము, సం. వి. అ. న. పూవు: చూ, సుమము.
లతాకరంజము, సం.వి.అ.పు. తీఁగెకానుఁగు*;చూ,శాదఘ్నము.
లతాడు, వా. వి. (వానవల్ల కలిగెడు) బురద: చూ, సుబ్బలి.
లతాప్రతానని, సం. వి. ఈ. స్త్రీ. ఒకటితోనొకటి పెనఁగొన్న తీఁగె: చూ, వృక్షము.
లతాయాం పూర్ణ లూనాయాం ప్రసూనస్యాగమంకుతః, న్యా. అసలు లతనేవేరుతో మాడబీకిన దానినుంచి పువ్వెట్లుపుట్టును? అట్లే భార్యయే చనిపోయిన పుత్రోదయమెట్లు కల్గును.
లతార్కము, సం. వి. అ. పుం. దుర్దృమము, పచ్చనీరుల్లి*: చూ, సుకందకము. 1.
లతావృశ్చికము, అం: చూ, కరణములు.
లతావేష్టితము, అం:చూ,జాతస్మరాలింగనములు(ఆలింగనములు)
లతిక, సం. వి. ఆ. స్త్రీ. 1 చూ, రూ లత. 1-2-3; 4. నూఱు పేటల హారము: చూ, హావణిక. 2 (భూషణము 2.)
లత్త, దే. వి. 1. దెబ్బ: చూ, హతి; 2. ఆపద: చూ, విపత్తు.
లత్తిక, దే.వి. బలుపును చప్పుడునుకల యొకానొక గచ్చకాయ: చూ, సోమరాజి.
లత్తిచేఁప, దే. వి. ఒకచేఁప; చూ, మత్స్యము, 1.
లత్తుక, వై. వి. = అలక్తక. లాక్షారసము: చూ, లక్క.
లత్తుక బొత్తులు, ద్వ వి. బ: చూ, ధాన్యము.
లద్ది, దే. వి. గుజ్జులోనగువాని మలము: చూ, శమలము. 1.
లద్దిపిప్పి, దే. వి. ఒక చీడపురుగు: చూ, సస్యసంహారి.
లద్దిపురుగు, ద్వ.వి. తెల్లని క్రిమి విశేషము: చూ, సస్యసంహారి.
లద్దియ, దే. వి. (నేయువాఁడు వస్త్రముచివర విడిచెడి) కచ్చు: రూ—లద్దె.
లద్దె, దే. వి. —వై.—
లపక, దే. వి. ధనము: చూ, హిరణ్యము. 3.
లపనము, సం. వి. అ, న. 1. ముఖము: చూ, వదనము. 2; 2. నోరు: చూ, వదనము. 1; 3. మాట: చూ శబ్దము. 2.
లపితము, సం. వి. అ. న. 1. మాట: చూ, శబ్దము. 2; విణ. 2. మాటలాడఁబడినది: చూ, శబ్దము. 2.
లప్ప, దే. విణ. 1: చూ, రాశి. 1; 2. ఎడముగా వంపఁబడిన

వ్రేళ్ళుగల చేర. ఆం, భా. ద్వి. 141: కమి, కమికిలి, కుప్ప పుట్టిలి: (చూ. హస్తము. 1.)

లప్పము, వై. వి, = లేప్య. రూ-లెప్పము. వ్రానిలోనగువాని సందుగొందులకు మెత్తెడుసున్నపుముద్దలోనగునది: సమాలంభము.

లబ్బీలు, వా. వి. బ. ఒకానొక తురకజాతివారు

లబ్ధము, సం. వి. అ. న. 1. భాగాహారముచేయఁగా నేర్పడు సంఖ్య: చూ: సంఖ్యాభేదములు; విణ. 2, పొందఁబడినది: చూ, వ్యాప్తము. 3.

లబ్ధవర్ణుఁడు, సం. వి. అ. పుం: చూ, విద్వాంసుఁడు.

లబ్ధి, సం. వి. ఇ. స్త్రీ: చూ, లాభము.

లభించు, సం.అ. క్రి. కలుగు: చూ, సంభవించు.

లభ్యము, సం. విణ. 1. లభింపఁదగినది: అభిగమ్యము, గంతవ్యము, ప్రాపణీయము, ప్రాప్యము: చూ, సమాసాద్యము; 2. యుక్తము: చూ. యోగ్యము. 2.

లమ, దే. వి. ఒకానొక తీఁగ: చూ, వృషము.

లమిడి, వా. వి. రూ—లమ్డి—లంబిడి—లంబ్డి. 1: చూ, వ్వైరిణి; 2. తిట్టు: చూ, శాపము,

లమ్డి, వా. వి: చూ, రూ-లమిడి.

లయ, సం. వి. అ. పుం. 1. తౌర్యత్రికసామ్యము, నృత్తగీతవాద్యములసమముగానుండుట: చూ, స్వరము. 2; అం. 2: చూ, యోగచతుష్టయము; దే. వి. (1): చూ, వంచన.

లయకాఁడు, వా. విణ: చూ, సీకారి.

లయకారి, దే. విణ: చూ, వంచకుఁడు.

లయగ్రాహి, అం: చూ, వృత్తము. 1. (మాలికావృత్తములలో నొకటి. "భ-జ-స-న-భ-య 2. 10. 18. 26 అక్షరములు ప్రాసయతులు నలుమాఱు. "నిన్నె మదినమ్ముకొని నన్ను దయఁజూడుమని, విన్నపము సేయుదు విపన్నజనపాలా.")

లయతాళజ్ఞానములు అం: చూ, సుగుణములు.

లయము, సం. వి. అ. న. 1. నీరు వట్టివేరు: చూ, సేవ్యము. 2; 2. వట్టివేరు*, చూ, సేవ్యము. 1; పుం. 3. నాశము: చూ, రుత్త; 4. ఆలింగనము: చూ, సంశ్లేషము; అం. 5. సృష్టిస్థితిలయకారణములలో నిదియొకటి

లయవిభాతి, అం: చూ, వృత్తము. 1. (మాలికావృత్తములైదింటిలో నొకటి. "న-స-న-న-ప-న-స-గ; 4. 7. 10 గణముల రెండవయక్షరములు ప్రాసయతులు." "కరుణఁ, గనుమా, యనుచు,-శరణు, వినుమా, యనుచు, నిరత, మును వేఁడెదను-బరమ, కరుణా, భూ.")

లయవిహారి, అం: చూ వృత్తము. 1. (మాలికావృత్తములైదింటిలో నొకటి. పదునొకండు నగణములు: స, గ; 2-12-22-32 అక్షరములు ప్రాసయతులు. "జలద తనువలరఁ బయిఁ, బొలుపలరు మెఱుపువలె, వెలవెడి వసిఁడివలువ, గలుగు దొరఁగొల్తున్.")

లయహారి, అం. చూ, వృత్తము. 1. (మాలికావృత్తములలో నొకటి, ఒక్కొక్కపాదమునందు పదునొకండు నగణములును, సగణ, గురువులును గలిగి 11—21—31 ప్రాసయతులు గలవృత్తము.)

లయించు, సం. అ. క్రి. 1. నశించు: చూ, పమయు, శి; 2: చూ, సక్తమగు.

లయ్య, వై. వి.=లంజా: చూ, వేశ్య. (ప్రయోగముమృగ్యము)

లలంతిక, సం.వి.ఆ.స్త్రీ.మెడహారము: చూ, భూషణము.2-౫౭.

లలన, సం. వి. ఆ. స్త్రీ. 1. విరసనశీలయైన యాఁడుది: చూ, స్త్రీ: 2. ఆఁడుది: చూ, స్త్రీ: శి, నాలుక: చూ, సుధాద్రవము (రసన. 1.)

లలము. అం. రెండులఘువులు. "తల": చూ, ఉపగణములు.

లలాటతిలకము, అం: చూ. కరణములు.

లలాటము, సం. వి. అ. న. 1: రూ-లలాటి. అలకము-అలికము-అలీకము-అళకము—అళికము—అళీకము, కపోలము, గండశైలము, గోధి, నిటలము-నిటాలము-నిటిలము-నిటీలము-నీటిలము, పట్టి-పట్టిక, ఫలకము, ఫాలము, మహాశంఖము. (తె. ప): — నుదురు, నెన్నుదురు, నొసలు, నెన్నొసలు, పెన్నొసలు, పట్టియ-వట్టె, వలక, (వా): -నొట్ట-నొష్ట, తద్వి:- స్త్రీ లలాటము: — కస్తూరి; అం. 2: చూ, చుంబన స్థానములు; శి. (నుదురు): చూ, లక్షణాంగములు. (అర్ధచంద్ర సమమైన రాజిగు, విపులమై ననంతమైన ధనికుఁడగు, అల్పమైన నల్పాయువగు, అయిదు రేఖలున్న వైభవముగలిగి నూఱేండ్లుమనును. శుభావహుఁడగును. నాలుగు రేఖలున్న కీర్తిభాగ్యములుగలిగి యెనుబదేండ్లు బ్రదుకును. మూఁడురేఖలున్న నలువదేండ్లు బ్రదుకును. రెండు రేఖలున్న నలుబదేండ్లగు. ఒకరేఖయున్నను లేకున్నను నిరువదేండ్లు మనును, సుఖులుగలిగిన దరిద్రుఁడగు. త్రిశూల రేఖ కులిశరేఖలున్న నీశ్వరుండగు. మండలేశ్వరుండగు, మచ్చగలిగిన స్థానభ్రష్టుండగు): 4. (నుదురు): చూ, స్త్రీ లక్షణాంగములు. (అష్టమచంద్రునిఁబోలిన రాజపత్నియగు, తిలకసమమగు మచ్చయున్న మొదటఁ గుమారునిఁగనును. నడుమసుడియున్న విధవయగు, పెడలుపైన మగనిని మామను మఱఁదిఁజంపును. చివరసుడియున్న విధవయు, అంకులాఁడియునగు. వెంట్రుకలుఁగనిపించుచు నడుమ సుడియున్న జారిణియగు.); 5: చూ, హస్తక్షేత్రములు.

లలాటలేఖ నపునఃప్రయాతి, న్యా. నుదుటిరాఁత చెఱఁగదు.

లలాటి, సం. వి. ఈ. స్త్రీ: చూ, రూ-లలాటము. 1.

లలాటిక, సం. వి. ఆ. స్త్రీ. నొసటఁగట్టెడు ముత్యపు బాసికము: చూ, బొట్టు. 1.

లలామకము. సం. వి. అ. న. బాసికము: చూ, హవణిక. 2 (భూషణము 2-౧౦-(౧౪).) తద్వి:— రాజ్యాభిషేకమున నొసటఁగట్టెడుపట్టకము:— (సం):— పట్టము, పట్టి: చూ, హవణిక. 2 (భూషణము. 2-౧౦-(౧౪).)

లలామము, సం. వి. న్. న. గుఱుతు: చూ, లక్షణము. 1; 2. పెక్కెము: చూ, సిడము. 1; 3. తొడవు: చూ, భూషణము. 2;4.నొసటనుంచుకొనెడు బొట్టు: చూ, విశేషకము. 1. (బొట్టు. 1); 5. గుఱ్ఱము నొసటిచుక్క: చూ, విశేషకము. 1; 6. తోఁక: చూ, వాలము. 1; 7. కొమ్ము: చూ: శృంగము.

1; 8. ప్రభావము, బలిమి: చూ, శక్తి. 1; 9. గుఱ్ఱము: చూ, హయము; 10. (ఉత్తరపదమైనచో) శ్రేష్ఠము: చూ, శ్రైష్ఠ్యము.

లలి, దే.వి.1. ప్రేమము: చూ, స్నేహము, 1; 2. ఉత్సాహము: చూ, సన్నాహము. 2; 3. ఒయారము: చూ, విలాసము. 2; 4. క్రమము: చూ, విధము. 1; 5. ఉవ్వాయి: చూ, వికాసము.

లలిత, అం, 1: చూ, పంచమషాడవజాంతర భాషలు; 2. సుకుమారత్వముచేతనగు అంగవిన్యాస రూపమైన స్త్రీలయొక్క శృంగారచేష్టా విశేషము: చూ, సంచారీ భావమునఁబుట్టిన దృష్టులు; 3: చూ, జన్యతాళములు; 6: చూ, అగమములు (ఉపవిద్యలు 11—ఁ); 7: చూ, శృంగారచేష్టలు; 8: చూ, అలంకారము 3. (ప్రస్తుతార్థద్యోతకమగు ప్రతిబింబవర్ణనము. "ఉదా:— గతజలసేతుబంధనము.").

లలితప్రియము, అం: చూ, జన్యతాళములు.

లలితము, అం. 1: చూ, లలిత; సం. విణ. 2, ఈప్సితము: చూ, వాంఛితము; 3. మనోజ్ఞము: చూ, హృద్యము. 2.

లలితస్వరము, అం: చూ, సంచారివర్ణగతాలంకారములు.

లవంగపత్రి, వా.వి. లవంగచెట్టుయొక్క ఆకు: చూ, రోమశము (ఆకుపత్రి అని కొందఱు).

లవంగపుపట్ట, వా. మి. వి: చూ, వరాంగకము.

లవంగము, సం. వి. అ. న: ఉత్కటము, కపిశృంగము, గీర్వాణకుసుమము, దివ్యము, దేవకుసుమము, శ్రీసంజ్ఞము. (తె):- కరాపువు: (కడుపులోని క్రిమినిఁజంపును. అజీర్తిని బోఁగొట్టును. లవంగపు నూనెలో 'యూజెనిక్ ఆసిడ్' అను ద్రావకముండును. ఇది క్రిమిసంహారశక్తిలో 'కార్బాలిక్ ఆసిడ్' కంటె కొన్ని రెట్లు గొప్పది.) (చూ, శ్రీసంజ్ఞము)

లవణము, సం. వి. అ. న. 1. (వాయువునుగాని జాడ్యమునుగాని బోఁగొట్టునది.): అబ్జము, అబ్ధిజము, క్షీరము, జలరసము. (తె):- ఉప్పు, ఉప్పన, నీళ్ళవరుగు. తద్విశేషములు:- ఁ. సముద్రపు ఉప్పునకు:- అక్షీబము-అక్షీబము, కటకము, క్షీరాచ్ఛము, క్షీరాబ్ధిజము; (తె):— రాతియుప్పు-జాతియుప్పు; ౨. ఆసురము, ఉపాక్షీరము, ఊషక్షీరము, ఊషరము, ఔషరము. (తె):— చవుటుప్పు-చౌటుప్పు; ౩ ఊషింజరము, క్షేత్రము. (తె):— పట్టుఉప్పు; ౪. అక్షము— అక్ష్యము, అక్షరలవణము, అక్షీబము, ఐరిణము, ఔద్భిజ్యము, ఔర్వము, ఔషరము, కౌద్రలికము, కృష్ణలవణము, జరణము, జీరణము, తిలకము, రుచకము, పాంశులవణము, సౌవర్చలము-సౌవర్చలవణము; ౫. కనకక్షీరము, క్షీరము, టంకణక్షీరము, టంకణము, టంకము, టగరము, సౌభాగ్యము. (తె):— గవ్వచౌకము, పటిక, పటికారము, వెలిగారము; ౬: కాచజము, కాచము, కాచమలము, కాచలవణము, కాచసంభవము, కురువిందము, కృష్ణలవణము, క్షీరము, తీక్ష్ణము. (తె):— గాజు—గాజుప్పు; ౭: రుచకము, సజ్జిక, సుఖవర్చకము, సువర్చలము, స్రోతఘ్ని. (తె:— సజ్జికారము; ౮. కృతకము, కృష్ణ నామకము, క్షీతిసంభూతము, ఖండలవణము, పాక్యము, బస్తకము-బాస్తకము, బిడము, బిడలవణము, సుగంధము, సుపాక్యము. (తె):— అంటుప్పు-అట్టుప్పు; ౯. క్షీరత్రయము; ౧౦. క్షీరదశకము; ౧౧. క్షీరము, పాక్యము, యవక్షీరము, యవశూకము, యవాగ్రజము; ౧౨. క్షీరమేలకము, సర్వక్షీరము; ౧౩. క్షీరశ్రేష్ఠము, వజ్రక్షీరము; ౧౪. క్షీరషట్కము; ౧౫. క్షీరాష్టకము; ౧౬: (చూ, క్షీరములు.); ౧౭: గదదేశజము, గదలవణము, గదోత్థము, రౌమకము, సాంబరము. (తె):- దొనయుప్పు; ౧౮; ఉప్పుకుప్పకు:— (తె). గెల్లి; ౧౯: తీపుతోఁగలిసిన యించుక ఉప్పునకు:— (తె). చవురు-చౌరు; ౨౦: త్రికూటము, తీక్ష్ణము, పటువు, మాణిబంధము-మాణిమంధము-వశిరము-వసిరము, శ్యామము, సైంధవము, సైంధవలవణము, (తె):— ఇందుప్పు, చెందుప్పు; ౨౧: నవక్షీరము. (తె):— నవాసాగరము—నవాసారము; ౨౨. కటువు, లవణము, లావణ్యము. (తె):— ఉప్పఁదనము, ఉప్పన; ౨౩. సురక్షీరము. (తె.)—పెట్లుప్ప, సురుప్పు; ౨౪. సురేకారము-సూరేకారము; ౨౫. లవణభేదములు:- అన్నభేది, కడకము, కృత్రిమము, ధూర్తము, (తె.)-ఆకుప్పు. (మిగతవానికి చూ: సౌవర్చలము.); పుం. 2. ఉప్పన: చూ, లవణము. 1—౨౨; 3: చూ, లవణాకరము. 1; విణ. 4. ఉప్పనిది; 5. లావణ్యముగలది: అం. బ. 6: చూ, లవణములు.

లవణములు, అం. సైంధవ, సౌవర్చ, బిడా, సముద్ర, కాచలవణములు. (5)

లవణాకరము, సం. వి. అ. పుం. 1. ఉప్పుసముద్రము: చూ. లవణోదము; 2. ఉప్పళము: చూ, భూమి. 1.

లవణామలకీన్యాయము, న్యా. సముద్రపు ఉప్పుఅడవి ఉసిరికె కాయ కలిసెననురీతి.

లవణార్ణము, సం. వి, అ. పుం: చూ, లవణోదము.

లవణి, దే. వి. 1. కచ్చింపు, గుత్తము బింకము, బిగి, బిగువు, బిట్టు, మోడి, సున్నితము. (విణ) కచ్చితము. (చూ, సున్నితము); 2: ఉప్పి-(సం.ప.).-రూ-లావణి, కంటికిని, కుండలి, గృధ్రినఖ, గృధ్రిఫల, గృధ్రివక్త్ర, గృధ్రిసఖి, గృధ్రిహల, చతుష్కంటకిని, తీక్ష్ణపత్ర, శీతపిత్తహర. తద్వి:— తెల్లయుప్పి. (సం.) మౌక్తికఫల; నల్లయుప్పికి. -జాలారి, నల్లయుప్పి. (స.)—కాకాదని, కాచహారిణి. కుండలి క్షీద్ర, గుల్మి, విరళ, హింస్ర, హిరలి*. (చూ. హిరలి.)

లవణుఁడు, సం.వి.అ.పుం.ఒకరకక్రసుఁడు: చూ, రాక్షసుఁడు.1.

లవణోదము, సం. వి. అ. పుం. ఉప్పుసముద్రము: చూ, సముద్రము.

లవనము, సం. వి. అ. న. పైరులోనగువానికోఁత: రూ-లావనము-లవము, అభిలావము, లుక్కు. (తె.) — కోఁత.

లవనసు, వా. వి. జీవనార్థమయి ఇచ్చుసొమ్ము.

లవబ్రాహ్మణులు, అం: చూ, కపూరియె బ్రాహ్మణులు. (బ్రాహ్మణులు.)

లవము, సం. వి. అ. పుం. 1. = రవ-రవ్వ. లేశము: చూ; స్వల్పము: 2. చేటు: చూ, రుత్త; 3: చూ, రూ-లవనము,

అం. 4: చూ, కాలప్రాణము; విణ, 5. భిన్నాంకములోని పైఅంకె: చూ, హారము. 3.

లవలవ, దే. విణ. భేదిల్లినది: చూ, విచ్ఛిన్నము. 3,

లవలి, సం. వి. ఈ. స్త్రీ. ఒకానొకతీఁగె*: చూ, వృక్షము.

లవాజమా, దే, వి. గ్రామసేవకుల జీతములపై కొద్దిపన్ను: చూ, సిస్తు. 1.

లవించు, సం. స క్రి: (తె.)—కోయు.

లవిటి, దే. వి. పక్షితి, తెక్క-మొదలు: చూ, తెక్క. 2; 2, చెవిటి: చూ, బధిరుఁడు; 3. తోఁక: చూ, వాలము. 1; 4: గుఱ్ఱపుతోఁక. (సం.)— అశ్వవాలము: చూ, హయము. (చూ, వాలము. 1.)

లవిత్రము, సం. వి. ఆ. న. దాత్రము. (తె.)— కొడవలి, గిద్ద, లిక్క: చూ, రిష్టి, 2—౧౫

లవుఁడు, సం. వి. అ. పుం: రాముని రెండవకొడుకు; చూ, సూనుఁడు (కుశునిసోదరుడు.)

లవుటి, దే. వి. లావు. పక్షితోఁక: చూ, వాలము. 1.

లవుడి, వై. వి. = లగుడ. (దేశ్యమని శ ర: చూ, ముద్గరము. 1—౪.); రూ—లవుణి—లౌడి—లౌణి—లాటీ, బడిత—బడితి, బరిస. (సం.)— పరిఘాతనము. (చూ, స్వధితి.)

లవుణి, వై. వి. = —పై.— (దే అని శ. ర.)

లశునభక్షిన్యాయము, న్యా. ఒకానొక న్యాయము.

లశునము, సం. వి. అ. న. 1: చూ, వెల్లుల్లి*; 2. కెంపు నందలి దోషము. (అనఁగా పాలుపైఁబూసినట్లుండెడు తెల్లనిడాలు): చూ, స్థూలోచ్చయము. 1. (రత్నములు)

లష్కరు, వా. వి. దండు: చూ, సేన. 1.

లసితము, అం: చూ, జన్యతాళములు.

లసుకు, దే. స. క్రి. నాశనముచేయు: చూ, సరిపెట్టు.

లసుక్కు, వా. వి; చూ, పసుక్కు.

లస్తకము, సం. వి. అ. పుం: (తె):— పిడికట్టు — పిడికిటి కట్టు, వింటినడుము. (చూ, బాణము. 1.)

లహరి, సం వి. ఇ. స్త్రీ. పెద్దఅల: చూ, వీచి. 1.

లహోని బ్రాహ్మణులు, అం: చూ, నేపాళదేశపు బ్రాహ్మణులు.

లా

లా, వా. వి. ఆజ్ఞ, చట్టము: శాసనము: చూ, శాస్త్రము. 1.

లాంగలదండము, వా. సం. వి. అ. న. ఏఁడికోల: చూ. లాంగలము.

లాంగలవర్ధతి, సం. వి. ఈ. స్త్రీ. నాఁగేటిచాలు, సీత: చూ, లాంగలము. 1—౧౪.

లాంగలము, సం. వి. అ. న. 1=నాఁగలి: కృంతత్రము, గోకిలము—గోకీలము, గోదారణము, సీరము, హలము, హలి. (తె. వ.)—అరక, ఏరు, కొండ్రకైదువు, దుక్కిచాలు, నాఁగలి—నాఁగేరు—నాఁగేలు, మడక. తద్విశేషములు.-౧. అడుసుదున్ను నాఁగలికి:— (తె) దంపకఱ్ఱ, దంపనాఁగలి; ౩. అఱిగిన నాఁగలికి:— (తె.) గొనప, గొనము; ౩. ఏఁడికోలకు:— ఈశ-ఈష, లాంగల దండము. (తె.)—ఏఁడికోల, మేఁడికోల; ౪. ఏఁడికోలలేని నాఁగలిదుంపకు:— అధోహాలము, అఫలము, కూటకము, నిరీశము-నిరీషము; శీరాంగము. (తె.)-ఱొరు, కలప, గొడగ-గొణగ, దుంప, ౫, జడ్డిగమునకు—యంత్రికి. (తె.)—జడ్డిగము, జత్తిగె: ౬. దుంపమీఁదుగా కాఁడికితగిలించిన నాఁగలికి:— (తె.) కోఁబెరు; ౭. నాఁగటిదుంపమొనకు-పోత్రము; ౮. నాఁగటి దుంప వెనుకనిలిపినకొయ్యకు:— (తె.)—మేఁడి, మేఁడికఱ్ఱ, మేఁడికొయ్య; ౯, నాఁగళ్ల సమూహమునకు:— (సం.) హాల్య; ౧౦. (తె.)—మేఁడిచీల; ౧౧. (తె)—మేఁడితోఁక, మేఁడిసోగ; ౧౨. మేఁడిపాలికిదున్నెడు మడకకు—(తె)-పాలేరు; ౧౩. మొదటికొండ్రకు:— (తె.) తల్లికొండ్ర; ౧౪. లాంగలపద్ధతి. (తె.) నాఁగేటిచాలు,సీత; ౧౫.లాంగల పృష్ఠమునకు:— (తె.)-నాఁగటిచివ్వ, నాఁగటిదుంప, నాఁగటి పడత, నాఁగటియారు, పడత-పణత; ౧౬. సీతానివృత్తికిః-కొండ్ర, గుంట, గొండ్ర; ౧౭. కొన్నిరకముల నాఁగళ్ళు:— ఆవిరినాఁగలి, ఇనుపనాఁగలి, కోయంబుత్తూరు నాఁగలి, క్లైమాక్సు నాఁగలి, దంపనాఁగలి, దక్షిణకన్నడపు నాఁగలి, మెట్టనాఁగలి మొదలగునవి (మిగతవానికి చూ, హలము.); 2. తాడు*: చూ, శ్రీతాళము; 3. ఒక పువ్వు: చూ, సుమము; 4. గృహాదారు విశేషము; 5. మగగుఱి: చూ, శిశ్నము; 6. = లంగరు: చూ, లంగరు, జీను.

లాంగలి, సం. వి. ఈ. స్త్రీ. 1. అగ్నిశిఖ, తఱిగొఱ్ఱి. రూ— లాంగలికి*:చూ, హాలిని; 2.నీరుపిప్పలి*:చూ,శకులాదని.2; న్. పుం. 3. నాఁగటిజోడు: చూ, హలాయుధుఁడు; 4. నారికడము*: చూ, స్కంధఫలము; 5. పాము: చూ, సర్పము.

లాంగలికి, సం. వి. ఈ. స్త్రీ: చూ, రూ-లాంగలి. 1*.

లాంగూలతరణన్యాయము, అం. కుక్కతోఁకపట్టుకొని గోదావరి యీఁదెననురీతి.

లాంగూలము, సం. వి. అ. న. 1. తోఁక: చూ, వాలము. 1; 2: చూ, లాంగలము. 5; పుం. 3. అభినయహస్తవిశేషము (ఉంగరపు వ్రేలిని వంచి చిటికెన వ్రేలిని పైకెత్తి కడమ మూఁడు వ్రేళ్ల నూర్ధ్వాకారముగా త్రేతాగ్రులవలె వట్టినది): చూ, వ్యంజికము, 1; అం. 4: చూ, అసంయుతహస్తములు.

లాంఛనము, సం. వి. అ. న. గుఱుతు: చూ, లక్షణము. 1; 2. నామము: చూ, పేరు. 1; 3. శ్రీవత్సము: చూ, లక్షణము 1—౨౩.

లాంతరు, వా. వి. అద్దముల నడుమ వెలుఁగు దీపపు గూఁడు.

లాంపట్యము, సం. వి. అ. న. లంపటభావము.

లాంపు, వా. వి. అద్దములోపల వెలుఁగు దీపపు గూఁడు. (చూ, లాంతరు).

లాక, దే. వి. పక్షి యీఁక: చూ, తెక్క. 1.

లాఁకకట్టు, దే. వి. విటిచికట్టిన పెడచేతులకట్టు.

లాఁగ, దే.వి.1. గర్భము: చూ, రంధ్రము. 1-౧; 2. బొటియ: చూ, రంధ్రము. 1.

లాఁగడాఁగుడు, దే. వి. పాము: చూ, సర్పము.
లాఁగరి, దే. వి. (లాగ+అరి) చెవి: చూ, శ్రోత్రము.
లాఁగించు, వై. అ. క్రి: చూ, లంఘించు (ఇది విచార్యము.)
లాఁగు, వై. వి. 1. చల్లడము: చూ, వస్త్రము; 2 =లంఘన: చూ, లంఘనము. 2; అం. 3: చూ, విన్నాణములు; ఐ. 4: చూ, మల్లబంధములు.
లాఁచు, దే. అ. క్రి. 1: చూ, వ్యాపించు; 2 ఇఱుముకొను, ఓలమాసగొను, చాటుపడు, జుడుఁగు-జుణుఁగు, డాఁకొను-దాఁకొను-దాఁగుకొను, డాఁగు-దాఁగు, డుక్కు, దొంగు—దొంగు, తాఱు, దండసిఱు-దండసిల్లు, పొంచు, పొంచువేయు, పొరయు, బ్రుంగు, బ్రుంగుడువడు, మఱుఁగు, మఱుఁగుపడు, మఱుపడు, మాటువడు, మునుఁగు-మున్గు, మొఱఁగు, వమ్మువోవు. (చూ, సురుఁగు. 1.)
లాఁత, దే. వి. లాయుట.
లాఁతనేయు, ద్వ.అ క్రి. (లాఁత+చేయు): చూ, విజృంభించు.
లాఁతి, దే. స. ఇతరము: చూ, వేఱు. 3.
లాఁతు, దే. విణ. అధికము: చూ, హేరాళము.
లాఁపలా, దే. వి. (లాఁపు+రాయి) జలదారి మొగినుండు గండ్లఱాయి: రూ-లాఁపఱాయి.
లాఁపఱాయి, దే. వి. —పై.—
లాఁపు, దే. వి. లాఁచుట.
లాక, వా. వి. లాకచేయి, లాకబద్ద: చూ, మగ్గము. ౧౦.
లాక తట్ట, దే. వి. లాకలతోడ చుట్టియుంచిన పని ముగియని పడుగు (చూ, మగ్గము).
లాకచేయి, వా. వి: చూ, లాక.
లాకబద్ద, వా. వి. —పై —
లాకలూకాయ, వా. వి. అనామకుఁడు, నీతి నియమములు లేనివాఁడు: చూ, వ్యాధుఁడు. 2.
లాకు, వా. వి. కాలువయందు వచ్చెడి ప్రవాహమును ఆపుచు వెలువరించుచు నుండెడి అడ్డుతలుపుల కట్ట. "ధవి శేశ్వరపులాకు": చూ, వేతువు. 1.
లాక్షి, సం. వి. ఆ. స్త్రీ.=లక్క. రూ-రాక్షి: చూ, లక్క.
లాక్షణీవృత్తము, అం: చూ, వృత్తము. 1. (భ, న, న, న, న, భ, న, న, సగణములు. 16 యతి).
లాక్షణికుఁడు, సం. విణ: లక్షణజ్ఞుఁడు.
లాక్షాపేటి, సం. వి. ఈ. (స్త్రీ) =లక్కపెట్టె: చూ, సందుకా.
లాక్షాది, అం. చూ, తైలములు.
లాక్షాప్రసాదనము, సం.వి అ.పుం.ఎఱ్ఱలొద్దుగు*:చూ,లొద్దుగు.
లాగము, వై. వి.=లాఘవ. 1: చూ, లాఘవము. 1; 2: చూ, లాఘవము. 2.
లాగి, ద్వ. విణ. (లాగము+ఇ) —పై.—
లాగించు, దే. స. క్రి: కొంపోవు—కొనిపోవు, తీసికొనిపోవు.
లాగు, దే. వి. 1: ఈడుపు-ఈడ్పు, తెగ. (సం.వ.)—అనుకర్షణము, అనుకర్షము, అపకృష్టి, ఆకర్షకము, ఆకర్షము, ఆకృష్టి, ఆక్షేపము, ఆవర్జవము, (చూ, స్వీకారము. 2.); 2: చూ, విధము. 1; 3: చూ, సమ్మతి. 1; స. క్రి. 4. ఆకర్షించు: చూ, రెమ్ము. 2.
లాగుకొను, దే. అ. క్రి. అపహరించుకొను: చూ, సడవు.
లాగులాడు, దే. అ. క్రి: చూ, వెంటిగొను.
లాఘవము, సం.వి.అ.న. 1.=లగువు-లాగము, లఘుత్వము: అపాతము-ఆపాతము,అవలీల, లఘిమ-లఘిమము, లఘువు. (వె.వ.)—అలఁతి, ఈసడింపు, ఉలక, ఉలకన, చులకన-, చుల్కన, చులకపాటు—చుల్కపాటు, చూచాయ, తేలిక, నుసులా, పలుచన, మైపోక, రేసు, లగువు, లాగము, లాగి, లివ, లేఁత, లేసు. తద్విశేషము:- ౧. చులకనైనది: (చూ, లఘ్వి.2.); ౨.(విణ.)మిక్కిలి చులకనైనది:- లఘిష్ఠము; ౩. లాఘవముగా:— (తె.)— చవుక-చౌక-చులుక; 2. ఆరోగ్యము; చూ, సహ్యము. 1; 3.=లాగము: చూ, సులభము.
లాచారీమాట, వా. వి. నిజముతప్పిన మాట: చూ, శబ్దము. 2.
లాచారు, వా. విణ. నిరాధారముగాఁ జేసినది; 2. సిగ్గును పొందఁజేసినది. "లాచారుమాట".
లాచి, దే. వి. రూ-లాచీ. 1. గుఱ్ఱముమీఁదను గాడిదెమీఁదను వేసెడు గోనె; 2. తట్టుపై వేసెడు గోనె; 3. చిన్నబండి మీఁద తెచ్చుభారము (బరువు).
లాచీ, దే. వి. —పై.—
లాజ, సం. వి. ఆ. (స్త్రీ). అ. పుం. బ: ఉత్తుషము, భాజికము. (తె.)—పేలలు-పేలాలు-పేఁలాలు-పేలలు, బొరుగులు—బొరువులు. (చూ, సాదము. 1.)
లాజము, సం. వి. అ. న. 1. వట్టివేరు: చూ, సేవ్యము. 1; పుం. 2 నానబియ్యము: చూ, బియ్యము.
లాజహోమము, పా. వివాహమందు పేలాలతోఁ జేయు హోమము.
లాటదేశ స్త్రీ, అం. ఒకానొక స్త్రీ: చూ, (స్త్రీ).
లాటము, సం. వి. అ. పుం. 1. చిలుక: చూ, శుకము; 2: చూ, సామర్థ్యము; అం. 3: చూ, దేశములు.
లాటరీ, వా. వి. చీట్లుకలిపి వస్తువుల నమ్ముట.
లాటానుప్రాసము, అం: చూ, శబ్దాలంకారములు. (తాత్పర్య భేదముగల శబ్దపునరావృత్తి. "ఉదా.—విష్ణు కథల్విను వీనులు వీనులు" "సత్కథలచే నడచిన దినము దినము". "భగవంతుని గుణముఁజెందిన కథ కథ." "దయ దాక్షిణ్యాది గుణములు గుణములు". "దీనులపైఁ జూపిన దయ దయ". (చూ, అనుప్రాసము).
లాటి, సం. వి. ఈ స్త్రీ. 1. ఇంద్రుని శంఖము: చూ, సంకు. 1. అం. 2: చూ, రీతులు; దే. వి. (1). ఒక పక్షి. 1.
లాటీ, వా. వై. వి.=లగుడ. రూ-లౌడి దుడ్డుకఱ్ఱ. "లాటీదెబ్బలు": చూ, లవుడి.
లాటీలిటము, అం: చూ, వృత్తము. 1. (స-స-స-స-మ్ఫి యగణములు. 13 యతి. 21 ఛందస్సు).

లాటు, వా. వి. 1. పంపకమున నొక భాగము; 2. ఏలములోని యొకభాగము; 3. గుట్ట, గుంపు: చూ, సమూహము.

లాట్టు, ఆం, తద్ధర్మాద్యర్థకము: (చూ, లట్టు. 3.)

లాడము, దే. వి. రూ-లాళము-నాళము. గుఱ్ఱపు గొఱిజలకు కొట్టెడు ఇనుప తగటిబిల్ల: నాలము-నాళము, కోవి. (లాడమని మద్రాసు ప్రాంతమున వాడెదరు.)

లాడి, దే. వి. 1. పెద్దపుండు: చూ, వ్రణము. 2; 2: ఎర, గావు, పొరి, పొలి. (సం.)—బలి. (పాండు. 5, ఆ. 240).

లాడియ, దే.వి.బరువుమోసెడి యెద్దువీపున బరువెక్కించుట: రూ-లాడె.

లాడీబేడీ, వా. వి: మూట ముల్లె.

లాడువాడు, దే. వి: చూ, సౌందర్యవంతుడు.

లాడె, దే. వి: చూ, రూ-లాడియ.

లాడ్డుకికము, సం. వి. అ. న. లడ్డుముద్దల ప్రోవు.

లాతము, దే. వి. రూ-లాతాము. 1. చేతి బెత్తము: చూ, వేత్రము. 1; 2. సన్న్యాసుల చేతిదండము. విక్ర. 2. ఆ. 7: చూ, వేత్రము. 1.

లాదు, వా. వి. కట్టడములలో వంపులు కట్టునపుడు వానికాధారముగా కట్టు కట్టడము.

లాపము, సం.వి.అ.పుం.1: చూ, శోకము; 2: చూ, సల్లాపము.

లాబము, వై. వి.=లాభ: చూ, లాభము.

లాబించు, వై. అ. క్రి.=లాభ: చూ, లాభించు.

లాభము, సం. వి. అ. పుం. = లాబము. 1. అధికముగా పొందఁ బడునది, క్రయవిక్రయముల వలన వచ్చిన విశేష ధనము:- అధికము, అధిగమము, అవాప్తి, ఆదాయము, ఆమిషము, ఆరాధనము, ఆసత్తి, ఆసాదనము, ఉపగతి, కలాంతరము, ప్రతిపత్తి, ప్రాపణము, ప్రాప్తి, ఫలము, లబ్ధి. (తె. ప.)—ఒడుపు, కసరు—కసురు, కసూరు—కషూరు, కూడుదల, డాపురము—దాపరము—దాపురము, నయము, పొందు, పొలి, పొసగుడు, నాయము, పలము, మిగత—మిగితి-మిగులు-మివులు, మేలు, లాబము, వాసి; 2. (తె.)-కిట్టుబడి, కిట్టింపు—గిట్టింపు; 3. సాందృష్టికము; 4. పర ప్రాప్తికి:-ప్రతిపత్తి. చూ,సాందృష్టికము); 2 ఆదాయము: చూ, వచ్చుబడి; 3. అదనము: చూ, హెచ్చు. 3; 4. వడ్డి: చూ, వృద్ధి. 4.

లాభించు, వా. సం. అ. క్రి.1. కలుగు: చూ, సంభవించు; 2. = లాభించు, క్రయ విక్రయాదులవలన హెచ్చుగా దొరకు: చూ, సిద్ధించు.

లామజ్జకము, సం. వి. అ. న. 1. నీరు వట్టివేరు: చూ, నేవ్యము. 1; 2. వట్టివేరు: చూ, నేవ్యము. 1.

లాయకు, వా. విణ. తగినది: రూ-లాయఖు.

లాయఖు, —వై.—

లాయము, వై. వి.=ఆలాయ: చూ, వాజిశాల.

లాయరు, వా. వి. ప్లీడరు, వకీలు, న్యాయవాది, అడ్వొకేటు.

లాయిడి, వా. వి: చూ, రెంటపంజులు.

లాయిలాసా, వా. వి: చూ, క్రమము. 1.

లాయు, దే. అ. క్రి: చూ, విజృంభించు. హరి. ఉ.7.ఆ.262.

లాల, సం. వి. ఆ. స్త్రీ. చొంగ: చూ, స్యందివి.

లాలనము, సం. వి. అ. న. బుజ్జగము: చూ, సమరసము. 2. (చూ, శబ్దము. 2.)

లాలని, సం. వి. ఈ. స్త్రీ ఎఱ్ఱగినె*: చూ, శుకనాసము. 1.

లాలము, దే. వి. ఉల్లారుక్రింద జాలరు (చూ, జంపు. 1.)

లాలస, సం. వి.ఆ.స్త్రీ. అ. పుం. రూ-లాలసము. 1. అధికేచ్ఛ (మనస్సుయొక్క కూడుటయైనను క్రీడయైనను లాలసము): చూ, వాంఛ; 2. ఉత్సుకత్వము, ఔత్సుక్యము, వాణిని. (తె.ప.)-అ; 3: చూ, యాచన; విణ. 4. విషయాసక్తురాలు: చూ, స్త్రీ.

లాలసము, సం. వి. అ. పుం. —వై.—

లాలసరి, ద్వ. వి. (లాలము+సరి) గుఱ్ఱపు పల్లముమీఁది యుల్లారు క్రిందవ్రేలెడు జిల్లల దండ. స్వా. 4. ఆ. 115.

లాలసి, సం. వి. ఈ. స్త్రీ. ఎఱ్ఱగినె*: చూ, శుకనాసము.1.

లాలాటకము,అం:చూ,జాతస్మరాలింగనములు(ఆలింగనములు)

లాలాభక్ష్యము, అం: చూ, నరకములు.

లాలి, దే. వి. 1. ఉయ్యెల. సా. 1. ఆ. 46: చూ, సవారి; 2. లాలిపాట: చూ, స్వరము. 2.

లాలించు, సం. స. క్రి: చూ, బుజ్జగించు.

లాలికము, సం. వి. అ. పుం. దున్నపోతు: చూ, వైరిభము (మహిషము).

లాలిత్యము, సం. వి. అ. న. లలితభావము.

లాలిపాట, వా. వి: చూ, లాలి. 2.

లాలు, దే. విణ. ఎఱుపు: చూ, వర్ణము. 6.

లాలుకుంచెలు, దే.వి.1. ఎఱ్ఱని కుచ్చులు; 2. గంగిరెద్దులవాండ్రు కట్టుకొను సవరపు కుచ్చులు.

లాలూచి, వా. వి. 1. అత్యాశ: చూ, వాంఛ; 2. నైచ్యము: చూ, హీనము. 1; 3: చూ, లాలోచీ.

లాలోచీ, వా.వి,లోపాయకారి, నామకహా: చూ,రూ-లాలూచి.3.

లాల్చి, వా. వి. చొక్కా: చూ, వస్త్రము. 1—ఘ.

లావకము, సం. వి. అ. పుం.=లావుక: చూ, లావుక.

లావణము, దే. వి. సేవకుడు కొలువునందు చేరినకాలమును వ్రాసికొనుట. (సేవకుని పని నుండి త్రోయుట పీలితము, సలితము.)

లావణి, దే. వి. 1: చూ, పుల్లరి; 2: చూ, రూ-లవాణి*.

లావణ్యము, సం. వి. అ. న. 1. ముఖకాంతి విశేషము: చూ, పగటు. 2; 2. ఉప్పన: చూ, లవణము. 1.

లావవము, సం. వి. అ. న: చూ, రూ-లవనము.

లావరి, దే.విణ.(లావు+అరి) 1. బలవంతుడు: చూ, శక్తుడు; 2. లావుగ నున్నవాడు, బలహీనుడు.

లావాదేవీలు, వా. వి. బ. 1. వ్యాపారపు చిక్కులు; 2. ఇచ్చి పుచ్చుకొనుసంబంధము; 3.మారాముల్లు,పుట్టాకులు, చిక్కులు.

లావిల, దే. వి. ఒక పక్షి: చూ, పక్షి.

లావు, దే.వి 1.బలము: చూ, శక్తి.1; 2: చూ, సామర్థ్యము.1; 3. ఆధిక్యము. ఉ, హరి. 3, ఆ. 131: చూ, హెచ్చు. 2; 4. పటిమ: చూ, తెక్క. 2; 5. పటితోఁక, లవుటి: చూ, వాలము. 1; విణ. 6: చూ, స్థూలము. 2; 7. శక్యముకానిది: అక్క-జము, అరిది, కడఁది, డెప్పరము-డెప్పర-డెప్పరము, తొక్కు. (సం.)-అశక్యము; 8. ముదుగు: చూ, స్థూలము.4.

లావుక, వై. వి. = లావక. (ఇది చతుర్విధము. — గౌరకము, పాంసులము, పాంద్రము, కర్పురము): క్షౌద్రము, చిత్రయోని, లావకము: చూ, పక్షి.

లాసకము, సం. వి. అ. పుం. నెమలి: చూ, శిఖి 2.

లాసకి, సం. వి. ఈ. స్త్రీ. ఆటకత్తె: చూ, లాసిక.

లాసకుఁడు, సం. వి. అ. పుం. ఆటకాఁడు: చూ, శైలూషుఁడు.

లాసము, సం. వి. అ. పుం. చూ, రూ — లాస్యము.

లాసిక, సం, వి. ఆ. స్త్రీ: చూ, శైలూసి. (చూ, స్త్రీ)

లాస్ఫోటని, సం. వి. ఈ. స్త్రీ రూ-ఆస్ఫోటని; చూ, వైధనిక.

లాస్యము, సం. వి. అ. న. 1 నృత్యము: చూ, వ్యంజకము.1; 2: తౌర్యత్రికము (చూ, వ్యంజకము, 1.)

లాహిరి, దే. వి. రూ — లాహిరీ. మత్తు: చూ, హామిక.

లాహిరీ, దే. వి: చూ, రూ — లాహిరి.

లాహిరీమోదము, దే. వి. గంజాయి పీల్చు పాత్రము: చూ, హరివాణము (పాత్రము. 6.) (ఇది విచార్యము)

లాళము, దే.వి: చూ, రూ-లాడము. (దక్షిణదేశమున వాడుక)

లి

లింగఁడు, వై. వి. = లింగ. జంగమయ్య, శివభక్తుఁడు: చూ, జంగముఁడు.

లింగకాయ, మి. వి. (లింగము + కాయ) లింగము గల లింగధారుల సజ్జకాయ: చూ, సజ్జకాయ.

లింగదొండ, మి.వి. (లింగము + దొండ) లింగాకారపు దొండ*: ఆయస్తంభిని, ఈశ్వరవల్లరి, కటుఫల, క్షేమ, చండ, లింగిని, శివవల్లి, శ్రీవల్లి: (చూ, దొండ, రక్తఫల).

లింగనాడి, సం వి. ఈ. స్త్రీ ఉపస్థలోనిలింగనాడి: చూ, భగము.12.

లింగపీఠము, సం. వి. అ. పుం: పానవట్టము.

లింగపొట్ల, మి. వి. (లింగము + పొట్ల) సిద్రకి, లింగబీజ: చూ, పొట్ల. 1—4.

లింగబలిజెలు, మి.వి. (లింగము + బలిజెలు) లింగ ధారులయిన బలిజెలు.

లింగబీజ, సం. వి. ఆ. స్త్రీ: చూ, లింగపొట్ల*.

లింగము, సం. వి. అ. న. 1. పానవట్టము మీఁది శివమూర్తి: చూ, శివుఁడు; 2. గుఱుతు: చూ, లక్షణము. 1; 3. మగగుఱి: చూ, శిశ్నము; 4. అనుమానము: చూ, సందేహము; 5. పంచవింశతి తత్త్వములయందు ఆది యగు ప్రకృతి (శివస్వరూపము); అం. 6. (మగగుఱి): చూ, లక్షణాంగములు. (వలపల వ్రాలిన లక్ష్మీవంతుఁడును, పుత్రవంతుఁడును నగు. డాపల వ్రాలిన పుత్రీ వంతుఁడును నిర్ధనుఁడు నగు, నీల వర్ణముఁ గలిగి స్థూలమైన దుఃఖి, దీర్ఘమైన దరిద్రుఁడు, కృశమైన భాగ్యవంతుఁడు, సూక్ష్మమైనను రక్తవర్ణమైనను రాజగు): 7: చూ, రసవదలంకారములు; ఐ. 8: చూ, లింగములు.

లింగములు, అం. 1. పుంలింగ, స్త్రీలింగ, నపుంసక లింగములు. (3); 2. శ్రీశైల, భీమకాశేశ, మహేంద్ర గిరులు; 3: చూ, జ్యోతిర్లింగములు మఱియు సౌరాష్ట్రి—సోమనాథంచ, శ్రీశైలే-మల్లికార్జునమ్, ఉజ్జయిన్యాం-మహాకాళం, ఓంకార మమరేశ్వరమ్, ప్రజ్వలాం-వైద్యనాథంచ, డాకిన్యాం-భీమశంకరమ్, సేతుబంధేతు-రామేశమ్, త్ర్యంబకం-గౌతమీతటే, హిమాలయేతు--కేదారమ్, నాగేశం—దారుకావనే, వారణాస్యాంతు-విశ్వేశమ్, ఘృష్ణేశంతు-శివాలయే ఇత్యాది.

లింగరాజు, మి. వి. (లింగము + రాజు) కూఁకటి మూఁగ: చూ, భృంగరాజము.

లింగవృత్తి, సం. వి. ఇ. పుం. ధర్మధ్వజి, లింగి, (తె.)—తాఁటదమ్మఁడు: చూ, సన్న్యాసి. 1.

లింగి, సం. వి. న్. పుం: చూ, లింగవృత్తి.

లింగిని, సం. వి. ఈ. స్త్రీ. 1: చూ, లింగ దొండ*; అం. 2. లింగిని సన్యాసిది: చూ, దూతీ చతుష్టయము (నాయికలు).

లింపాకము, సం. వి. ఆ. పుం. పండు: చూ, ఫలము. 1.

లింపాకుఁడు, సం. వి. అ. పుం. మూర్ఖుఁడు: చూ, స్తబ్ధుఁడు.

లికుచము, సం. వి అ పుం. రూ-లకుచము. 1. కమ్మరేఁగు*: చూ, రేఁగు; 2. కర్కంధువు, కోలి, దహువు. (తె.)—గంగరేఁగు—గంగరేను, గజనిమ్మ, పెద్దరేఁగు, బదరి. (చూ, స్వాదుఫల); 3. కాకి నేరేడు*: చూ, సురభిపత్ర.

లిక్క, దే. వి. 1: చూ, లవిత్రము; వా. వి. 2: చూ, లక్క.

లిక్ష, సం. వి. ఆ. స్త్రీ. రూ-లీక్ష ఈరు: చూ, యూకము.

లిఖించు, సం. స. క్రి. రూ-లిఖియించు: చూ, వ్రాయు.

లిఖితపత్ర సంపుటము, సం. వి. అ. పుం. వ్రాత ప్రతి: చూ, సంపుటము 3.

లిఖితమపి లలాటే, ప్రోజ్ఝితుం కస్సమర్థః ? న్యా. నుదుటవ్రాసిన వ్రాత నెవఁడు తుడిచివేయఁగలఁడు ?

లిఖితము, సం. వి. అ. న. లిపి: చూ, వ్రాత. 2. అక్కరము: చూ, వర్ణము. 1; విణ. 3. వ్రాయఁబడినది: లేఖితము,

లిఖితవ్యము, సం.విణ.వ్రాయఁదగినది: లేఖనీయము, లేఖ్యము, లౌఖ్యము.

లిఖితుఁడు, సం. వి. ఆ. పుం 1. పత్రము వ్రాసికొనువానిచే రప్పింపఁబడి పత్రమునందు సంతకము చేసిన సాక్షి, వ్రాత సాకిరి: చూ, సాక్షి; 2. ఒకమని: చూ, సన్న్యాసి.1.

లిఖియించు, సం. స. క్రి: చూ, రూ-లిఖించు.

లిగాడు, వా. వి 1. తక్కువ: చూ, స్వల్పము; 2. బీద: చూ, నీదరము. 1; 3. అగౌరవము: చూ, సడి. 3.

లిగువు, సం. వి. ఉ. పుం. 1. జింక: చూ, హరిణము. 1; 2. నేల: చూ, హరిప్రియ. 2. (భూమి. 1.); దే. వి. (1) మృగి, లేటి, లేడి: చూ, హరిణము. 1.

లిట్టు, అం. భూతార్థకము (చూ, లట్టు. 3.)

లిద్ది, దే.వి. 1. పడిసెముచేత ఊపిరిరాక ముక్కఁదుచుకొనుట; 2. లోఁతుపడిన తోటిలోఁ గొబ్బెడు గూటము.

లిపము, సం. వి. అ. పుం. ఇల్లలుకుట: చూ, లేపనము. 1.

లిపి, సం. వి. ఈ. స్త్రీ. రూ-లిపీ-లిఖీ: చూ, వ్రాఁత.

లిపింకరుఁడు, సం. వి. అ. పుం: చూ, వ్రాయసకాఁడు.

లిపికరుఁడు, —పై.—

లిపికారుఁడు, —పై.—

లిప్తకము, సం. వి. అ. పుం. 1. విషము పూసిన బాణము: చూ, బాణము. 1; విణ. 2. పూయఁబడినది. దిగ్ధము, లిప్తము: చూ, బాణము. 2.

లిప్తగాత్రుఁడు, వా. సం. వి. అ. పుం: చూ, ౫. 7.

లిప్తము, సం.విణ. 1: చూ, లిప్తకము. 2; 2. భుజింపఁబడినది: చూ, లీఢము.

లివ్వ, సం. వి. ఆ. స్త్రీ. ఇచ్ఛ: చూ, వాంఛ.

లిబ్బి. దే. వి. 1: పాఁతఱ, పాతు, పూడుపు. (సం.)—ఆతంచనము, ఆళయము, కుండము, కునాభి, గుప్తి, నికరము, నిక్షేపము, నిధానము, నిధి, పింగళము, శేవధి-వేవధి. (చూ, నిధులు). తద్వి.—౧. కుబేరుని నిధికిఁ- (సం.)- ఖర్వము. (చూ, నేవధి); 2. (ధాన్యాదుల) పాఁతఱ: చూ పంటసాల; (చూ, లిబ్బి. 1.); 3. ప్రోగు: చూ, రాశి. 1; 4. ధనము: చూ, హిరణ్యము. 3.

లిబ్బిదొర, దే. వి. కుబేరుఁడు: చూ, శ్రీదుఁడు.

లిబ్బిదొరచెలి, దే వి: చూ, శివుఁడు.

లిబ్బిపడఁతి, దే. వి: చూ, లక్ష్మి. 1.

లిబ్బులమేటి, దే. వి: చూ, లిబ్బిదొర. వేం. ఆం. 15.

లిఖి, సం. వి. ఇ. ఈ. స్త్రీ: చూ, రూ-లిపి.

లిమ్మ, దే. వి. ఈఁగలను దోలెడు రెమ్మ.

లియ్యము, వై. వి. = లీవ. ఒద్దిక: చూ, స్నేహము; విణ. 2. లయించినది: చూ, (సం.) లీనము.

లివ, దే. వి: చూ, లాఘవము. 1. కళా. 3. అ. 79.

లివలివ, దే. వి. దంతములు కదలుటయందగు ధ్వన్యనుకరణము: చూ, హూహూ.

లిస్టు, వా. వి: చూ, రూ—లీస్టు.

లీ

లీక్ష, సం. వి. ఆ. స్త్రీ: చూ, రూ—లిక్ష.

లీఢము, సం. తినఁబడినది: చూ, అన్నము, అభ్యవహృతము, ఆశితము—ఆశితము, ఖాదితము, గళితము—గ్రస్తము, గ్లస్తము, చర్వితము, జక్షితము, జిగ్ధము, ప్రత్యవసితము, పాశితము, ప్వాతము, భక్షితము, భుక్తము, లిప్తము. తద్వి:— ౧. అనుభవింపఁబడినది:— అనుభుక్తము. అనుభూతము, ఆస్వాదితము, ఉపభుక్తము; ౨. మ్రింగఁబడినది:— గిలితము—గిళితము, గ్రస్తము: ౩. నమలఁబడినది: చర్వితము; ౪. తినఁదగినది:— ఖాద్యము, ప్వాతము; భక్షణీయము, భక్ష్యము; ౫. త్రాగఁబడినది:— ఆపీతము, పీతము, ప్రాశితము, స్వాదితము. (చూ, స్వాదితము.) (చూ, సాపాటు.)

లీనము, సం. విణ. 1. లయించినది: (తె.) — లియ్యము; కరఁగినది: ద్రుతము. తద్వి:— ౧. కరఁగఁబడినది: విద్రుతము; ౨. కరగింపఁ బడినది: అవదీర్ణము; అం. 3: చూ, కరణములు; 4: చూ, గమకములు.

లీపువత్సరము, అం. ఫిబ్రవరినెలకు 29 తేదులు వచ్చెది వత్సరము అనఁగా నాలుగుచే శేషములేకుండఁగ భాగింపఁబడు వత్సరము: చూ, సంవత్సరములు.

లీయె, దే.వి.పూగఖండము,వక్క. ఆం.పదా. 6-68: చూ,వీయె.

వక్కరము, వై. వి. 1. =వక్రమ్. రూ—వంకర—వంక–వాక: చూ, వేల్లితము. 3; విణ. 2. వంకరైనది: చూ, వేల్లితము. 3.

వక్కరాలు, వై. విణ. (వక్కరము+ఆలు) కుటిలస్త్రీ. జై. 2. ఆ. 115: చూ, స్త్రీ.

వక్కరించు, వై. అ. క్రి: రూ—వక్కళించు. విక్ర.8, ఆ. 44: చూ, రూ—వక్కళించు.

వక్కళించు, వై. అ. క్రి. (ఉ. హరి. 6. ఆ. 60): వక్కరించు, అంటు, ఈడాడు, ఎదిరించు-ఎదురు-ఎదురుకొను-ఎదురుచు-ఎదుర్చు-ఎదుర్చు, ఎదురుపడు—ఎదుర్పడు, ఒడ్డారించు, చెనకు, చెనయు, డీకొను-ఢీకొను, తలపడు, తాకు, తిరుగబడు, తొడరు, దాడియాడు, దొరలు, పదురుచు—పద్రుచు, పెనగు, మార్కొను-మాఱుకొను. మార్పెట్టు-మాఱుపెట్టు, మాఱొడ్డు, ముదలకించు-ముదలించు, మెండొడ్డు, మొహరించు-మోహరించు, రాయు. (సం. ప.) —ప్రతిఘటించు. తద్వి.—ఎ. ఎదుర్కొనిపోవు అనుటకు.-(సం. ప.)-ప్రత్యుద్గమించు; ఎ. వచించుటకు: (చూ, శబ్దించు.)

వక్కలాకులు, ద్వ. వి. బ. పోకచెక్కలు లోనగువానితో గూడిన తాంబూలము: చూ, విడెము.

వకాకు, ద్వ వి. (వక్క+ఆకు.) —వై.—

వకాకణ, వై. వి. =: చూ, రూ—వక్కణ. 1—2.

వకాకణము, వై. వి. =వృత్తాంతము. జై. 8. ఆ. 89: చూ, సమాచారము. 2.

వకాకణించు, వై.స. క్రి. 1. వ్యాఖ్యానముచేయు; 2. వాక్రుచ్చు: చూ. శబ్దించు.

వక్కి, వై. వి. 1.=బక. రూ-వక్కు, వక్కపులుగు, కొంగ: చూ, బకము; దే. విణ. 2. బక్క: చూ, సొరపు.

వక్కికట్టియ, ద్వ.విణ.రూ-వక్కికట్టై.బక్కవాడు:చూ,శాతుడు.

వక్కికట్టై, —వై.—

వక్కు, వై. వి. 1.=బక: చూ, రూ-వక్కి. 1; దే, అ. క్రి. 2. బక్కటిల్లు, కృశించు: చూ, సొటసొటవోవు; 3. అడుగంటు: చూ, శోషించు.

వక్కుపులుగు, ద్వ. వి; చూ, వక్కు, 1.

వక్త. సం. విణ. 1. విశేషముగా మాటలాడువాడు వాచాటుడు, వాచాలుడు, వావదూకుడు, (తె. ప.) — గట్టివ, చెప్పువాడు, నుడువరి, నొడికాడు-నొడికారి, బాతాఖాని, మాటకాడు—మాటకారి, మాటలమారి, ప్రేలరి, ప్రేలువాడు, రజ్జులాడు, వదర, వదరుబోతు, వాతరట్టు. తద్వి.-ఎ. అసహ్యముగా మాటలాడువానికి.—(సం.) —గదయిత్నువు, గాయనుడు, జిల్పాకుడు, బహుగర్వవాక్కు; ఎ. ఇంటిలోనుండి ప్రగల్భోక్తులు పలికెడివానికి:- గేహేనర్ది, గేహేశూరుడు; ఇ. చక్కగామాటలాడువానికి:- ప్రవక్త, వచత్నువు, వదావదుడు-వదుడు, వాగ్మి: (చూ, సుధి,); ఈ. ఆత్మ స్తుతిపరునకు.—(తె.) రజ్జులాడు; ఉ. మనోజ్ఞముగా మాటలాడువానికి:— వదన్యుడు — వదాన్యుడు; 2. పండితుడు: చూ, సుధి.

వక్తవ్యము, సం. వి. అ. న. 1. మాట: చూ, శబ్దము. 2: విణ. 2. మాటలాడదగినది, భాష్యము: చూ, సంభాష్యము. తద్వి.—చక్కగా మాటలాడదగినది: ప్రవచనీయము; 3. నిందింపదగినది: చూ, హీనము. 1.

వక్తి, సం. వి. ఈ. స్త్రీ. పాఠ*: చూ, విద్ధకర్ణి.

వక్తిజన్మాంతరప్రీతిం మనస్స్నిహ్యదకారణమ్, న్యా. అకారణముగా మనస్సు దేనియందో స్నిగ్ధమై జన్మాంతరప్రీతిని వచించును.

వక్రగ్రీవము, సం. వి. అ. న: చూ, లొట్టిపిట్ట.

వక్రద్వారము, సం. వి. అ. న. = వంకరదారి-వంకదారి.

వక్రపుచ్ఛము, సం. వి. అ. పుం, కుక్క: చూ, శునకము.

వక్రమగు, మి. అ. క్రి: చూ, వంకరవోవు.

వక్రము, సం. వి. అ. న. 1. = వంక. ఏటివంకర: చూ, వేల్లితము. 3; 2. = వంకి. కొంకికత్తి: చూ, హేతి. 4. (రిష్టి. 2.): వా. 3.=వాక. చక్రము; విణ. 4.=వక్కరము, వంకరైనది: చూ, వేల్లితము. 3; 5. క్రూరమైనది: చూ, సాధ్వసము; అం. 6: చూ, చిబుకక్రియలు.

వక్రశృంగి, సం.వి. ఈ. స్త్రీ. వంకరకొమ్ములుగల యావు: చూ, సౌరభేయి (ధేనువు.)

వక్రాంగము, సం. వి. అ. పుం: చూ, శకుంతి (బటువుగువ్వ.)

వక్రాంగి, సం. వి. ఈ. స్త్రీ. 1. కటుకరోహిణి*: చూ, శకులాదని; విణ. 2. వంకరైన దేహముగలది.

వక్రించు, సం. అ. క్రి. మరలు, మరలబడు: చూ, వట్టిల్లు.1.

వక్రిమ, సం. వి. న్. పుం. 1. రూ-వక్రిమము. వంకర: చూ, వేల్లితము. 3; విణ. 2. వంగినది: చూ, రూ-వక్రిమము.

వక్రిమమ, సం. వి. న్. పుం. 1: చూ, రూ-వక్రిమ. 1; విణ.

2. వంగినది: రూ వక్రిమ, అవనతము-అవనమ్రము-అవపన్నము-అవభుగ్నము-ఆనతము-నతము, ఉన్నతానతము, అవాగ్రము, నమితము, నమ్రము, ప్రహ్వము, బంధురము-బంధూరము, భుగ్నము, వినత. (తె.)-ఓర, దిగుడు-దిగ్గుడు, దిగువాయి, వాటము. తద్వి.-మిక్కిలి వంగినది: వినమితము, వినమ్రము. (వంగుటకు: చూ, వినయము. 1.)

వక్రుఁడు, సం. వి. అ. పుం. 1. కుజుఁడు: అంగారకుఁడు—అంగారుఁడు, కుజుఁడు, క్రూరదృష్టి, భోల్మాకుఁడు, గగనోత్సుకుఁడు, చరుఁడు, నవార్చి, భూమిజుఁడు, భౌముఁడు, మంగళుఁడు, మహీసుతుఁడు, రక్తాంగుఁడు, రుధిరుఁడు, లోహితాంగుఁడు-లోహితుఁడు. (తె.)—కెంపుగాఁడు, కెంపుగాము, నేలపట్టి, పుడమిపట్టి; 2 శని: చూ, శని.

వక్రేవిధౌవద ? కథంవ్యవసాయసిద్ధిః, న్యా. విధివక్రించియుండఁగాఁ గార్యసిద్ధియెట్లు ?

వక్రోక్తి, అం: చూ, అలంకారము. 3. (శ్లేషకాకవులచే నన్యార్థ కల్పన మొనర్చుట. "ఉదా.—నాతిననొన్నెరింపు మానందిగాఁగ-నందిగా నొనర నాతరమే",

వక్త్రిము, సం. వి. అ. న. 1. నోరు: చూ, వదనము. 1; 2. మొగము: చూ, వదనము.2; 3. ఒకబట్ట: చూ, వస్త్రము.

వక్త్రిశోధనము, సం. వి. అ. పుం: చూ, నిమ్మ*.

వక్షఃక్రియలు, అం: సమము, ఉద్వాహితము, నిభుగ్నము, ఆభుగ్నము, ప్రకంపితము. (5).

వక్షము, సం.వి.న్.నః రూ-వక్షస్సు. 1. అంకము, అంకపాలి-అంకపాళి, ఉరము, ఌ, కవచము, క్షి, భుజాంతరము, వత్సము, హృదయము, హృది. (తె.)—అక్కు-, ఉరప, ఎడఁద-ఎడ్డ-ఎడ్డ-ఎద, చనుమఱు, బోర, రొమ్ము-ఱొమ్ము. తద్వి.—ఁ. ఱొమ్మునడిమి భాగమునకు:— (తె.)—ఎదురు ఱొమ్ము; ఁ. మాంసముగల ఱొమ్మునకు:— (తె.)—నానుబోర; అం. 2: చూ, గురుమతమున వ్యూహాంగములు; 3: చూ, క్షత్రమతమున వ్యూహాంగములు; 4. (పురుషుని ఱొమ్ము): చూ, లక్షణాంగములు. (దృఢమై విశాలమైన ధనధాన్య సంపన్నుఁడగు. సమమైన ధనాధి పతియగు. నరములు గనిపించుచు గుంతలైన దుఃఖకరము); 5. (స్త్రీ ఱొమ్ము): చూ, స్త్రీ లక్షణాంగములు.-(రోమమున్న విధవయగు. మచ్చయున్నఁ బుత్రనాశనమగు. రోమరహితమైన యోగ్యురాలగు); 6: చూ, నాట్యోప యోగాంగములు (అంగము 9); 7: చూ, హస్తక్షేత్రములు. (రూ-వక్షస్సు).

వక్షఃక్రీత. అం: చూ, చిత్రవర్ణములు.

వక్షస్థలము, పా. దీనికి ఉపమానములు:-కవాటము, మన్మథుని పుట్టినిల్లు మొ.

వక్షస్సు: చూ, రూ-వక్షము.

వక్షస్స్వస్తికము, అం: చూ, కరణములు.

వక్షోరుహము, సం. వి. అ. పుం. బ. పాలిండ్లు, గుబ్బలు: చూ, స్తనము.

వగ, దే. వి. 1: చూ, సంతాపము; 2. చింత: చూ, విప్రతీసారము; 3. వ్యధ. అని. 2, అ. 78: చూ, శోకము; 4. చెక్కు: చూ, విలాసము. 2; 5. రీతి; చూ, విధము.1; 6. ఏడుపు: చూ, శోకము; 7. ఊహ: రామా. 5, ఆ. 48: చూ, యోచన; 8. గతి, వర్తనము: (హిం. అమల్) చూ, సమయము. 2; 9. రూ-వగపు-వనట. తహతహ: చూ, సంభ్రమము. 1.

వగకత్తె, ద్వ. విణ. విలాసవతి: చూ, స్త్రీ.

వగకాఁడు, దే.విణ. విలాసవంతుఁడు: చూ, సౌందర్యవంతుఁడు.

వగచు, దే. అ.క్రి.1. అడలు: చూ, శోకించు; 2. నొచ్చుకొను: చూ, క్రుక్కు-.11; 3.ఏడ్చు: చూ, శోకించు; 4. దుఃఖించు: చూ, శోకించు; స. క్రి. 5. విచారించు: చూ, విమర్శించు; 6. ఆలోచించు, యోచించు, చూ, సంకల్పించు; 7. తలఁచు, అనుమానించు: చూ, సంకల్పించు.

వగదెంచు, దే. ద్రావ. వగదెగఁజేయు. ఉ, రా. 6, ఆ. 211: చూ, సవరించు. 2.

వగదెగు, దే. అ. క్రి. పరిష్కృతమగు: చూ, సవరించు. 2. (వగఁదెగు అని కొందఱు)

వగపు, దే. వి. 1. ఏడ్చు: చూ, శోకము; 2. చింత: చూ. ప్రతీసారము (సందర్భానుసారముగ వగచు ధాతువునకుఁ గల యితరార్థములు దీనికిఁ జెప్పవచ్చును).

వగయిరా, వా. వి: చూ, రూ-వగైరా.

వగరము, దే. వి: చూ, రూ-వగరుపు. విక్ర. 2, ఆ. 155.

వగరు, దే. వి: చూ, రూ-వగరుపు.

వగరుచు, దే. అ. క్రి. రూ-వగర్చు, నిట్టూరుచు-నిట్టూర్చు, బుసకొట్టు, రోఁజు. (సం.)—నిశ్వసించు-నిశ్వాసించు.

వగరుపు, దే. వి. రూ-వగరము-వగరు-వగర్పు, నిట్టూర్పు, రొందు-రొడ్డు-రొప్పు, రోఁజు. (సం.)—నిశ్వసనము—నిశ్వాసము. (చూ, రోగము. 1—౧౦.) (చూ, వాయువు).

వగర్చు, దే. అ. క్రి: చూ, రూ-వగరుచు.

వగర్పు, దే. వి: చూ, రూ-వగరుపు. [8, ఆ. 75.

వగలాఁడి, దే. విణ. (వగలు+ఆఁడి): చూ, వగకత్తె. శశాం.

వగలాఁడు, దే. విణ. (వగలు+ఆఁడు): చూ, వగకాఁడు.

వగైరా, వా. వి. మొదలగునవి: రూ-వగయిరా. (సం.)—ఆదులు; తద్వి.—(సం.)—ఇత్యాది.

వగ్గటము, దే. వి: చూ, వక్కు-. 1.

వగ్గు, వై. వి. 1: చూ, రూ-వక్కు-. 1; దే. అ. క్రి. 2: చూ, వక్కు-. 1. "ముసలివగ్గు, వగ్గుతపసి".

వగ్రహము, సం. వి. అ. పుం. కఱవు: చూ, వఱపు.

వచ, సం. వి. ఆ. స్త్రీ. 1.=వస, ఉగ్ర, ఉగ్రగంధ, లోమశ. (తె.)—నల్లవస, వజ, వస: చూ, విష; 2. గోరువంక: చూ, శారిక. 1; 3. చిలుక: చూ, శుకము.

వచత్నువు, సం. వి. ఉ. పుం. 1. నిర్భయముగా సభలో మాటలాడువాఁడు: చూ, వక్త; 2. బ్రాహ్మణుఁడు: చూ, స్వస్తిముఖుఁడు. 1.

వచనప్రకారకకర్తరి, సం విణ: చూ, విధేయుఁడు.
వచనము, సం. వి. అ. న. రూ-వచస్సు-వాచ-వాక్కు. మాట: చూ, శబ్దము. 2. (వాక్యము అని కొందఱు).
వచనములు, అం. 1. ఏకవచనము, ద్వివచనము, బహువచనము (3); 2. ఏకవచనము, బహువచనము (2).
వచనేకాదరిద్రతా? న్యా. మాటలలో నెవరికిఁ బేదతనముగలదు?
వచనేస్థితుఁడు, సం. విణ: చూ, వచనప్రకారకకర్తరి.
వచము, సం. వి. అ. పుం. చిలుక: చూ, శుకము. 2.
వచస్పతి, సం. వి. ఇ. పుం. బృహస్పతి గ్రహము: చూ, రాహువు. 2.
వచస్సు, సం. వి. స్. న: చూ, రూ-వచనము.
వచింఁచు, సం. స. క్రి. రూ-వాచించు. మాటాడు, భాషించు: చూ, శబ్దించు.
వచ్చ, వై. వి. 1. = వాంఛ: చూ, వాంఛ; దే. వి. 2. చెట్టుకుఁ బట్టి నాశనముచేయు నొకచీడ: చూ, సస్యసంహారి(పురుగు).
వచ్చు, దే. అ. క్రి. 1. దూరమునుండి దగ్గఱకు నడచు; 2. అరుగుదెంచు-అరుదెంచు, ఏగుదెంచు-ఏతెంచు, చనుదెంచు, విచ్చేయు, విజయంచేయు—విజయముచేయు, వేంచేయు. (మి.)—ఆగతమగు; 3. కూడు: చూ, సరిపడు. 2.
వచ్చుబడి, దే. వి. 1. రూ-ఒచ్చుబడి, రస్మి, రాబడి, లాబము, వరుమానము. (సం.)—ఆదాయము, ఆయతి, ఆయము, లాభము. తద్వి.—గ. అంతరాయము.
వచ్చురాములు, దే. వి. బ. (వచ్చుట+రామి.) రాకయు, రామియు, పాండు. 4, ఆ. 66.
వజీరు, వా. వి. (రూ-వజీరుఁడు-వజ్జీరు-వజ్జీరుఁడు-వజీరిడు.) 1. మంత్రి: చూ, సచివుఁడు; 2. జోదు. శూరుఁడు. పా. 1. ఆ. 62: చూ, హంవీరుఁడు.
వజీరుఁడు, వా. వి. —వై.—
వజ్జిరము, దే. వి. 1. సముద్రపుఁజేఁప: చూ, మత్స్యము. 1; వై. వి. 2. = వజ్రము. రవ: చూ, రత్నములు. 3.
వజ్జీరు, వా. వి: చూ, రూ—వజీరు.
వజ్జీరుఁడు, దే. వి: చూ, రూ-వజీరుఁడు. య. 1. ఆ. 3.
వజ్రంపుఁదళుకులు, అం: చూ, ధాన్యము.
వజ్రం వజ్రేణ భిద్యతే, న్యా. (స్పష్టము)
వజ్రకంటక, సం. వి. ఆ. స్త్రీ. 1. గొలిమిడి*: చూ, స్థూలకంటకము.(మొగబీర); పుం.2 బొమ్మజెముడు*: చూ, స్నుహి.
వజ్రకము, సం. వి.అ.న.1.తామరకాయ: చూ, సహస్రపత్రము.
వజ్రకీటము, సం. వి. అ. పుం. సాలగ్రామములోనుండి తొలిచెడు పురుగు: చూ, సస్యసంహారి. (పురుగు)
వజ్రగార, మి. వి. కాంతికొఱకు వజ్రములు నూటివేసినగార: చూ, సమాలంభము. 1.
వజ్రతుండుఁడు,సం.వి.అ.పుం.గరుడుఁడు: చూ, హరివాహనుఁడు
వజ్రదంతుఁడు, సం. వి. అ. పుం: చూ, వినాయకుఁడు.
వజ్రద్రువు, సం. వి. ఉ. పుం. ఆకుజెముడు*: చూ, సువిరేచని.
వజ్రధరుఁడు, సం. వి. అ. పుం: చూ, బుద్ధుఁడు.
వజ్రనిర్ఘోషము, సం. వి. అ. పుం. వజ్రఘట్టనవలనఁ గలిగిన ధ్వని: రూ—వజ్రనిష్పేషము: చూ, స్వరము. 2.
వజ్రపుష్పము, సం. వి. అ, న. నువ్వుపువ్వు: చూ. శ్రీమాన్.
వజ్రభిదువు, సం. వి. ఉ. పుం. నల్లి: చూ, రక్తాంగము. 1.
వజ్రబీజకము, సం. వి. అ. పుం. తీఁగకానుఁగు*: చూ, శాదప్నము.
వజ్రము, సం. వి. అ. పుం. న. 1.=వజ్రిరము. రవ: చూ, రత్నములు. 3; 2: రామునివిల్లు, కులిశము, వజ్రాశని, వజ్రాయుధము: చూ, బాణము. 1; 3. కట్టలులోనగువానితికించుబంక: చూ, సరేసు; అం. 4: చూ, యోగములు; 5: చూ, ముప్పదిరెండాయుధములు (ఇదె వజ్రాయుధము); 6: చూ, ప్రధానవ్యూహాములు; 7: చూ, తానము (మహీనతానములు); 8: చూ, దిక్పాలాయుధములు.
వజ్రలేపన్యాయము, అం. ఒకిచోట నొకవస్తువయుంచి దానిపైన గచ్చుచేసినయెడల నెన్నటికి నది కదలదనురీతి.
వజ్రవల్లి, సం. వి. ఈ. స్త్రీ. నల్లేరు*: చూ, హస్తి.
వజ్రవృక్షము, సం వి.అ.పుం. నల్లమద్ది*: చూ, స్కంధజము.
వజ్రసూర్యుఁడు, సం. వి. అ. పుం: చూ, బుద్ధుఁడు.
వజ్రహాసము, సం. వి. అ. పుం. శివునికత్తి: చూ, హేతి. 4. (రిష్టి. 2; బాణము. 1—ఆ.)
వజ్రహేతువు, సం. వి. ఉ. పుం. కొండచీమ: చూ, పిపీలిక.
వజ్రాంగి, సం. వి. న్. పుం. వజ్రమయకవచము: చూ, వారవారణము.
వజ్రాక్షి, సం. వి. ఈ. స్త్రీ. 1. తుమ్మ*: చూ, విట్ఖదిరము; 2. నల్లేరు*: చూ, హస్తికుండి.
వజ్రాగ్ని, సం. వి. ఇ. పుం. ఇరమ్మదము, మేఘజ్యోతి: చూ, వహ్ని. 1.
వజ్రాభ్రకము, సం. వి. అ. న. అభ్రకభేదము.
వజ్రాయుధము. అం. రాముని విల్లు: చూ, వజ్రము. 2.
వజ్రాలయము, సం. వి. అ. పుం. వెండికొండ: చూ, హిమాలయము. (పర్వతము)
వజ్రాశని, అం: చూ, వజ్రాయుధము.
వజ్రాసనము, అం: చూ, ఆసనములు.
వజ్రాస్త్రము, అం: చూ, అస్త్రములు: (చూ, వజ్రము. 2.)
వజ్రి, సం. వి. న్. పుం. 1. ఇంద్రుఁడు: చూ, సహస్రాక్షుఁడు; 2. జినుఁడు: చూ, బుద్ధుఁడు; 3. ఆకుజెముడు*: చూ, సువిరేచని.
వజ్రిక. సం. వి. ఆ. స్త్రీ. 1: అలంబుషము, త్రికంటకము. (తె.)-ములు జెముడు*:(చూ, స్నుహి):అం 2:చూ,శ్రుతులు.
వజ్రికంఫలము. సం .వి. అ. న. కర్కోటకి*: చూ, సహస్రపత్రము. 1—ఆ.
వజ్రీడు, దే. వి: చూ, రూ—వజీరు.
వజ్ఞి, వై. వి. = వచ. రూ—వచ*: చూ, వచ. 1.
వజ్ఞ, దే. వి. ఉపాయము: చూ, మేరవు. 1.
వట, సం. వి. ఆ. స్త్రీ. కొండనాయక, లంబిక, సూచి: చూ, సుధాద్రవము: (చూ, రసన. 3: చూ, రోదసి. 1—ళ.)

V.R. NARLA MEMORIAL LIBRARY
V.R.NARLA
D.R.
Acc. No.

వటకము, సం. వి. అ. పుం. 1.=వడియము—వడుకము – వడెము: చూ, వడియము; 2. అంకుశము: చూ, సృణి; 3. నల్లమట్టి*: చూ, వటము. 3.

వటగ, వై. విణ.=పటు. రూ—వటారి—వతర—వఠారి. నేర్పరి: చూ, సమర్థుఁడు.

వటపత్రిక, సం. వి. ఆ. స్త్రీ. కుక్కపాల*: చూ, విశల్య.

వటబీజన్యాయము, న్యా. చిన్న మఱ్ఱిగింజయందు పెద్దచెట్టిమిడియున్న రీతి.

వటము, సం. వి అ. పుం. న. 1.=వడము. త్రాడు: చూ, సూత్రము. 1; 2. దండ: చూ, హవణిక. 2. (భూషణము.2.); పుం. 3. మట్టి*: చూ, స్కంధజము; 4. వరాటకము, వరాటిక. (తె.)—గవ్వ: చూ, సంకు. 1.

వటమూలగుఁడు, సం. వి. ఆ. పుం. దక్షిణామూర్తి రూపుఁడగు శివుఁడు: చూ, శివుఁడు.

వటవట, వా. వి. వాఁగుట యందగు ధ్వన్యనుకరణము: చూ, హూహూ.

వటారము, దే. వి. నగరు. రూ-వటారు: చూ: చూ,సదనము.1.

వటారి, వై. వి. రూ-వఠారి. 1. బిరుదము, బిరుదు. ఉ. హరి, 6. ఆ. 129: చూ, సమర్థము. 3; 2: చూ, సమర్థుఁడు; 3. శూరుఁడు: చూ, హంవీరుఁడు. (దే. అని. శ. ర.)

వటారు, దే. వి: చూ, రూ-వటారము. హరిశ్చ 5. ఆ. 112.

వటి, సం. వి. ఈ. స్త్రీ. 1: చూ, వటము. 1. (నల్లమట్టి అని కొందఱు); 2. వర్తి: చూ, వర్తి. 2.

వటించు, దే. అ. క్రి. ఎడపడు, పస్తుండు, లంకనముండు.(సం.) ఉపవసించు. (ఇదిద్వివిధము-రోగమందుపవాసము, వ్రతమందుపవాసము అని.

వటివేరు, దే. వి. అవురుగంటవేరు*: చూ, రూ—వట్టివేరు.

వటుకుఁడు, సం. వి, అ. పుం. 1.=వడుగఁడు, బ్రహ్మచారి: చూ, వటువు; 2. భైరవుఁడు: చూ, శివుఁడు; 3. బాలకుఁడు: చూ, శిశువు.

వటులను బ్రాహ్మణులు, అం: చూ, ఘూర్జర బ్రాహ్మణులు. (వీరుఱుగ్వేదులు. కర్ణాటకాంధ్రమేలియందుఁగాననగు.)

వటువు, సం. వి. ఉ. పుం. 1=వడుగు (ఎనిమిదేండ్లబాలుఁడు): ఉపవీతుఁడు, బ్రహ్మచారి, భిక్షువు, వంటుఁడు, వర్ణి, వేదాంతి. (తె. ప.)-ఓంటిజందెపువాఁడు, గోఁచికట్టు, గోఁచికాఁడు, గోఁచి బాపఁడు, తడవుదాల్పు, తడుపుదాలుపు, బమ్మచారి—బమ్మాచారి–బమ్మాసారి–బొమ్మచారి–బొమ్మసారి–బొమ్మాసారి-బొమ్మసారె (అని కొందఱు), ముంజికాఁడు, మెణకరి, వడుగఁడు, వడుగు-వడువు తద్వి.—ం. పుట్టుక మొదలు బ్రహ్మచారికి. (తె.)—పుట్టువడుగు; ఁ: (చూ, బ్రహ్మచారులు. గాయత్రీబ్రహ్మచారి = ఉపకుర్వాణుఁడు.); 2.=ఐటువు. వడుగుంగరము: చూ, హవణిక. 2 (భూషణము. 2.); 3: చూ, విష్ణువు. 1.

వట్ట, దే. వి. 1. చెఱకుగానుగకు వేసెడి అడ్డమ్రాను; ఐ. 2: చూ, వృషణము.

వట్టకాయ, వా. వి. ఐ: చూ, వృషణము.

వట్టము, వై. వి. = వృద్ధ. (దే. అని. శ. ర.): చూ, మారకము. 1. (తఱుగు.1.); వా.వి.2.దండుగ. "చేతివట్టము."

వట్టవాఁపు, వా.వి. ఒఱిబీజము-ఓఱుబీజము, బుడ్డ, వరిబీజము. (సం)-అండవాయువు, కురండము, అంత్రవృద్ధి బృహత్తు, బృహద్బీజము.

వట్టి, దే.విణ. 1.రిక్తము: చూ, శూన్యము.1; 2. ఉపయోగము లేనిది; 3. అసత్యము: చూ, వితథము.

వట్టికాలు, దే. వి. పిక్కవెలుపటికాలు: చూ, హర్జ.

వట్టిగడ్డి, వా. వి. ఎండుకసవు, నల.

వట్టిగొడ్డుతాఁకట్టు, జా. వ్యర్థమైన చాకిరి. 'వట్టిగొడ్డుతాఁకట్టితఁడెంతయున్న'. కళా. 4. ఆ. 74.

వట్టిచేఁప, దే. వి. శుష్కమత్స్యము: చూ, మత్యము. 1.

వట్టిమాట, దే. వి. లేనిమాట, నిరాపనింద: చూ, సెగ్గింపు.

వట్టియావు, దే. వి. పాలులేనియావు: చూ, ధేనువు.

వట్టివడియము, ద్వ.వి. మినుములోనగు పిండివడియము: చూ, వడియము.

వట్టివరి, దే. వి. ఒక సస్యము: చూ, సస్యము.

వట్టివేరు, దే. వి. రూ-వటివేరు. *. రామా. 1. ఆ. 148 (ఇది తెల్ల వట్టివేరు. నీరు వట్టివేరు అని ద్వివిధము): చూ, సేవ్యము. 1-2-3.

వట్టిసరులు, దే. వి. బ: చూ, ధాన్యము.

వట్టు, దే. వి. 1. ఎండవేసిన కాయదినుసు; వత్త, వరుగు; 2. ఎండినపక్కు; 3. దూలము లోనగువానికి బలముకయి వేసెడుకట్టు; వా. 4.ఒట్టు: చూ, శపథము; అ.క్రి. 5. ఇంకు: చూ, శోషించు. 1; 6.ఎండు: చూ, శోషించు.2; 7.కృశించు. మార్క. 8, ఆ. 139: చూ, సొటసొటవోవు.

వట్నము, దే.వి. బస్తా. బెడక: చూ, సంచి. (దీనిని మోసికొని పోయెడుకట్ట వట్నాలకట్ట). [చూ, వృత్తము. 5.

వట్ర, వై, విణ.=వృత్త. రూ-వట్రన-వట్రువ. గుండ్రము:

వట్రన, వై. వి.=వర్తుల: చూ, వట్ర.

వట్రవడు, వై.అ.క్రి.తగ్గు హరి.ఉ. 10, ఆ 182: చూ, క్రుక్కు.3.

వట్రపెట్టు, ద్వ.స.క్రి. 1.తక్కువపఱచు, తగ్గించు, అతకరించు, తీసివేయు; 2. లక్ష్యపెట్టు.

వట్రము, వై. విణ. 1.=వర్తన. కుఱుచ: చూ, హ్రస్వము. దే వి. 2. వక్రాకుతిత్తి: చూ, హడపము; వా. 3. పనితరము.

వట్రించు, వై. అ. క్రి. 1. పెడమోమువడు, మాఱుమొగమువడు, వట్రిలు-వట్రిల్లు: చూ, వెనుదీయు.1; 2. గుండ్రముగా చెక్కు; 3. వంపుగాచేయు.

వట్రిలు, వై. అ. క్రి.=వృత్. రూ-వట్రిల్లు: చూ, వట్రించు. 1—2; 3. ప్రవర్తిల్లు. విజ. 2, ఆ. 45: చూ, వర్తించు; 4. కలుగు: చూ, సంభవించు.

వట్రిల్లు, —వై.— (హరి. ఉ. 6, ఆ. 55.)

వట్రువ, వై. వి.=వర్తులమ్. 1. గుండ్రము, వర్తులము: చూ, వృత్తము. 5; 2 ఋకారము, వట్రువసుడి: చూ, సుడి.

వట్రువము స్తె, వై. వి. చక్రల*: చూ, ముస్తకము.
వట్రువసుడి, ద్వ. వి: చూ, వట్రువ.2. (వట్రసుడియవివాడుక)
వతర, దే. విణ.=వటారి: చూ, సమర్థుఁడు. (శూరుఁడు అని కొందఱు).
వతారి, దే.విణ: చూ, రూ-వటారి. 1-2-3.(ఉ.హరి.2,ఆ.194)
వద, దే. వి. 1. తాపము. హరి. పూ. 6, ఆ. 33: చూ, సంపతాము; 2. వెచ్చన. రామా. 1, ఆ. 151: చూ, వేఁడిమి. 2; 3. గారె. అని. 1, ఆ. 41: చూ, భక్ష్యము.1. (కారపు వడ, పెరుఁగులోవడ లోనగునవి కలవు); 4. అలసట: చూ, శ్రమము. 1.
వడఁకాఁడు, దే.అ.క్రి.(వడఁకి+ఆడు)వడఁకు: చూ,వణఁకు.2.
వడఁకు, దే. వి. 1. రూ-వణఁకు. కంపము. పా. 5, ఆ. 46 చూ, లోలము; ఆ. క్రి. 2. (వై.6,ఆ. 102): రూ-వడుఁకు-వణఁకు,గడగడలాడు,గిటగిటమను, జలదరించు-జలపరించు, దడియఁబడు, దడియు, వడఁకాడు, వడుకొను, వలికొను, రాటుపడు-రాల్పడు. (సం.)—ఆకంపించు, ఉత్కంపించు, కంపించు. తద్వి.—ఆకస్మికముగా కంపించు:—అదిరిపడు, ఉదరివడు, ఉలికిపడు; (చూ, సలించు); 3. చలించు: చూ, పలించు.
వడఁకుగుబ్బలి, ద్వ. వి. హిమాలయము: చూ, పర్వతము.
వడఁకుగొండ, —వై.—(రామా. 1, ఆ. 26).
వడఁకుత్రోవ, ద్వ. వి. ఉత్తరాయణము: చూ, అయనము. 2.
వడఁగొట్టు, వా. అ. క్రి: చూ, వడగొను.
వడఁబోఁత, వా.వి. వడఁబోయుట. తద్వి.-విణ. వడకట్టబడినది. (సం.)—పూతము.
వడఁబోయు. దే. స. క్రి. పాత్రమునోటికి గుడ్డకట్టి నీళ్ళు లోనగువాని వడియగట్టు. రసి. 1, ఆ. 16. వడగట్టు, వడిఁబెట్టు, వడియఁబెట్టు, వడియఁబోయు. తద్వి —జిలాదులం బైకిఁదేలించు.- వలచు, వానించు.
వడగట్టు, వా. వి. —వై.—
వడగరులు, వా. వి. బ: చూ, బడగులు.
వడగల్లు, దే. వి. (వడఁకు+కల్లు): వానఱాయి. (సం.)-అంబు ఘనము, ఇరాచరము, కరక—కరకము—కరము, గోళ్ళు తము, ఘనకుకము, ఘనోపలము, ట, తోయదింభము, పరామృతము,బీజోదకము,మేఘాష్ఠి,వర్షణము, వర్షోపలము.
వడగవ్వ, దే. వి. ఒకచేఁప: చూ, మత్స్యము. 1.
వడగాలి, దే. వి. వేసఁగిలోని విప్పుగాలి. చారవాయువు: చూ, వాయువు. (ఇట్లు వడగాడుపు—వడగాడ్పు)
వడగొను, దే. అ. క్రి. ఎండచే తపించు: చూ, సంతాపించు. (వడఁగొను అని కొందఱు.)
వడచు, దే. స. క్రి. రూ-వడుచు. 1: కాఱుచు-కార్చు-కాఱుచు, ఒలుకు; 2. విడుచు: చూ, విసర్జించు; 3. నూనె లోనగువాని దించు.

వడజక్కలిక, ద్వ వి. కుబేరుఁడు: చూ, శ్రీదుఁడు.
వడదెస, దే. వి. ఉత్తరపుదిక్కు, డాకడ: చూ, హరిత్తు. 1.
వడదోలు, దే. వి. (వడము+తోలు 1. వేఁటకాఁడు కప్పు కొనెడు నిడుపుతోలు: చూ, శకలము. 1 (బెరడు. 1.); 2. గవుండ్లవానిమొల నిడుపుతోలు: చూ, శకలము. 1. (బెరడు. 1.)
వడపప్పు, దే. వి. నానఁబెట్టిన పెసరపప్పు: చూ, సూపము.
వడపిందె, దే.వి.బఁరవేసిన మామిడిపిందె. కాశీ. 4, ఆ.114.
వడమబ్రాహ్మణులు, అం: చూ, ద్రావిడులు. (బ్రాహ్మణులు. కృష్ణయజుర్వేదీయులును కౌండిన్యసూత్రము గలవారు. కౌషీతక సూత్రజ్ఞులను ఋగ్వేద సామవేదములు గలవారును గూడఁ గలరు.)
వడము, వై. వి. 1. దండ: చూ, భూషణము. 2—(ఱఱ); 2. = వట. మోకు: చూ, సూత్రము. 1.
వడముడి, దే. వి: చూ, వృకోదరుఁడు.
వడలు, దే. అ. క్రి. వాడు; చూ, క్రుక్కు. 14.
వడవ, సం. వి. ఆ. స్త్రీ.=బడవా. కుంచెనక త్తి: చూ, శంభళి.
వడవడ, దే. వి. వడఁకుటయందగు ధ్వన్యనుకరణము: చూ, హూహూ.
వడవడఁకు, దే. వి. అధిక కంపము: చూ, లోలము. 1.
వడారము, దే. ద్ర. క్రి. విణ. మొదలంట: చూ, బొత్తిగా.
వడి, వై. వి. 1. = వళి. పద్యయతి: చూ, యతి. 1; దే. వి 2 వేగము: చూ, స్యదము; 3: చూ, శౌర్యము. 1;4. కాలము: చూ, సమయము. 2: వా. 5. మెలి. "వెంటి వడిత్రిప్ప": చూ, లంకియ. 3; 6. దారముపిరి: చూ, లంకియ. 3; 7. పురిబిగువు; 8. పురిబిగువునఁబడు చిక్కు.
వడిఁగట్టు, దే. వి. 1: చూ, శోధనము. 1; స. క్రి. 2: చూ, వడఁబోయు. (సంధినివర్ణ లోపము).
వడిఁబెట్టు, దే.స క్రి. 1: చూ, వడఁబోయు భో. 3 ఆ. 185; 2: చూ, శోధించు. 1. ఆము. 2, ఆ; వా. 3. పిరిత్రిప్పు; 4. నడకయందు వేగముకలిగించు.
వడికాఁడు, దే. విణ. 1: చూ, వేగిరకాఁడు; 2. శూరుఁడు: చూ, హంవీరుఁడు.
వడిగలతనము, ద్వ వి.వడితనము.కవిక.1;ఆ:చూ,శౌర్యము.1.
వడిగలవాఁడు, దే. విణ: చూ, వడికాఁడు. 1-2.
వడిగొను, దే. అ.క్రి. 1. మెలిపడు. "వడిగొన్న సరులతో" క్షేత్రయ: చూ, వెంటిగొను; 2. వేగముగలుగు. భార. ఆది. 6, ఆ, క్రీ. 3. వడిగొల్పు. శకాం. 2. ఆ. 65.
వడిచుట్టు, వా. వి. 1. అతాత్తుగవచ్చెడి ఆపద: చూ, విపత్తు; అ.క్రి.2. గొప్పచిక్కు. "వడిచుట్టులోఁబడితి." 3. వేగముగా చుట్టుకొను." "అగ్నిజ్వాల సుడిగాలివలన వడిచుట్టెను." 4. మెలిచుట్టు. "అన్నమఱుగక పేగులు వడిచుట్టెను"; 5. పిరియెక్కు. "దారము పేనినకొలఁది వడియెక్కెను. పిరియొక్కునట్లు పేను.
వడితనము, వా. వి: చూ, వడిగలతనము.

వడిపెట్టు, దే. స. క్రి. 1. మెలిపెట్టు. విక్ర. 8, అ: చూ, వడి వేయు; 2. నులుము. హంస. 3. ఆ: చూ, సంహరించు.
వడియ: చూ, వంక్యము.
వడియఁగట్టు, దే. స. క్రిః చూ, రూ—వడిఁగట్టు. 2.
వడియఁబోఁత, దే. వి. వడియఁబోయుట.
వడియఁబోయు, దే. స. క్రి. బియ్యము కడిగి నీళ్ళు వడియ నుంచుః చూ, వడఁబోయుః
వడియము, వై. వి.=వటకఃరూ-వడుకము-వడెము. (సం.)-వటకము. తద్వి.-ం. ఉత్రవడియము; ఎ. వట్టివడియము. ఇ. అకసేకిమము. (గుమ్మడి, బూడిదగుమ్మడి, నల్లేరు, పిండి, పేలాలు లోనగువానితో వడియములు పెట్టెదరు. నల్లేరువడియము ఆరోగ్యము. విరేచనకారి.)
వడియు, దే. అ. క్రి. 1. కాఱుఃచూ, స్రవించు; 2. ఇంకుఃచూ, శోషించు; 3. బక్కటిల్లుఃచూ, సొటసొటవోవు.
వడివాఁడు, దే. వినఃచూ, వడికాఁడు. సాం. 2-31.
వడివేయు, దే. స. క్రి. 1. నులుము, పిరిగొను, పెనవెట్టు-పెనవేయు, మెలిపెట్టు-మెలివెట్టు-మెలివేయు, లంకించు-లంకెవెట్టు, వడిపెట్టు. "మీసములు వడియవేయు చున్నాఁడు."; 2. నులుముఃచూ, సంహరించు.
వడిసీసము, అంఃచూ, వృత్తము. 1. (సీసపద్యభేదము. అంతటను యతియే గాని ప్రాసము లేనిది.)
వడుకము, వై. వి: చూ, వడియము. ఆం. పదా. 4—87.
వడుకు, దే. స. క్రి. 1. కదురు లోనగువాని త్రిప్పి దూదిని నూలుగానీడ్చు "యజ్ఞోపవీతములు వడుకు చున్నాఁడు."; వా. 2. మోసముచేసి సొమ్ము సంగ్రహించు.
వడుకుడు, దే. వి. వడుకుట.
వడుగఁడు, వై. వి =వటుక. రూ-వడుగుఃచూ, వటువు.
వడుగు, వై. వి. 1. —పై.—విజ్ఞా, ఆచా. కాం; 2: రూ-వడువు. (సం.)-ఉపనయనము-ఉపనయము-ఉపనాయము; దే. వి. 3: రూ-వడువు. చంద్రా. 1. ఆ: చూ, విధము. 1.
వడుగుచేసినవాఁడు, అంఃచూ, పితలు.
వడుచు, దే. క్రేఃచూ, రూ—వడచు. 1—2—3.
వడువు, దే. వి. 1. వడియుట. పాండు. 3, ఆ; వా నిగిడించి చూచుట. "పిల్లివడువు".
వడువు, వై. వి.=వటుకఃచూ, రూ-వడుగు. (బ్రహ్మచారికి.-పాండు. 4. ఆ. 174; విధమునకు.—భార. (స్త్రీ). 1. ఆ.)
వడుసు, దే. వి. బట్టచలువచేయుటలో వడుగుపేకలు సందిచ్చి వంకరగా తొలఁగుట.
వడుసుడి, దే. వి. (వడుసు+సుడి.) 1. రాజు ధనవంతుని బలాత్కారముచేసి పుచ్చుకొనెడు ధనము. దండుగ—దండుగు—దండువ=దండువు; 2. అధికారి యపరాధివలన పుచ్చుకొనెడు ధనము, జరిమానా—జులుమానా—జుల్మానా, దండుగ-దండుగు-దండువ దండువు; 3. నష్టముఃచూ, సేగి. 4.
వడుసుపోవు, దే. అ. క్రి. వస్త్రము వడుసుకలదియగు.
వడె, దే. వి: రూ-వడియ: చూ, వంక్యము.
వడెము, వై. వి. = చూ, రూ—వడియము.
వడ్డన, దే. వి. వడ్డించుట: రూ-వడ్డెన.
వడ్డి, వై. వి. =వృద్ధిఃచూ, వృద్ధి. 4.
వడ్డించు, దే. స. క్రిఃచూ, మార్పు. 1.
వడ్డికాసులవాఁడు, వా. వి. తిరుపతి వెంకటేశ్వరస్వామి.
వడ్డికివడ్డి, వా. వై. వి.=వృద్ధివృద్ధి. వడ్డికిఁగలిగిన వడ్డి, చక్రవృద్ధిఃచూ, వృద్ధి. 4.
వడ్డిబ్రతుకు, ద్వ. వి: చూ, వృద్ధజీవిక.
వడ్డిమేపరి. ద్వ. వి. వడ్డిచే జీవించువాఁడు.
వడ్డీ, వై. వి.=వృద్ధిఃచూ, రూ—వడ్డి.
వడ్డెన, దే. విఃచూ, రూ—వడ్డన.
వడ్రంగము, వై. వి. వడ్రంగికర్మ: చూ, వడ్రము.
వడ్రంగి, వై. వి.=వర్ధకి. రూ—వడ్ల-వడ్లంగి, వడ్రవాఁడు—వడ్లవాఁడు, రథకారుఁడు.
వడ్రంగిపిట్ట, వై. వి. రూ-వడ్లంగిపిట్టఃచూ, శతపత్రము. 1.
వడ్రము. వై. వి: చూ, రూ—వడ్రంగము.
వడ్రవాఁడు, వై. విఃచూ, రూ—వడ్రంగి.
వడ్ల, వై. విఃచూ, వడ్లంగి. (వడ్లవాఁడు, వడ్లది.)
వడ్లంగి, వై.వి.=వర్ధకి.1:చూ,రూ-వడ్రంగి; అం.2.చూ,శిల్పులు.
వడ్లంగిపిట్ట, వై. విఃచూ, రూ—వడ్రంగిపిట్ట.
వడ్లకంకణము, వై. వి. ఒకకొంగఃచూ, శకుంతి. (బకము)
వడ్లచిలుక, వై. వి. చిలుకపిట్టఃచూ, పురుగు.
వడ్లత, ద్వ. చూ, వడ్లది.
వడ్లది, ద్వ. వి. —పై.—
వడ్లబత్తుఁడు, వా. విఃచూ, వడ్రంగి.
వడ్లు, వై. వి. బ. (ఏ. వరి)ఃచూ, ధాన్యము.
వణఁకు, దే. వి. అ. క్రిఃచూ. రూ — వడఁకు. (కంపమునకుఃవీర. 4. ఆ.)
వణజి, అం. వణజియను కరణముఃచూ, రూ-వణిక్కు. 2.
వణము, సం. వి. అ. న. 1. గవ్యఃచూ, వరాటకము. 1; 2. తోఁటఃచూ, వనము. 2; 3. అడవిఃచూ, విపినము; 4. బయలు వెడలాట, నిర్గమనముఃచూ, వెడలఁబాటు.
వణిక్కు, సం. వి. జ్ఞ. స్త్రీ. 1: చూ, వర్తకము, 1; వుం. 2. చూ, కరణము. 14; 3. వర్తకుఁడు. రూ—వణిజుఁడు—వాణిజుఁడుఃచూ, సార్థవాహుఁడు; 4.=వానె. కోమటిఃచూ, వైశ్యుఁడు.
వణిజుఁడు, సం. వి. జ్ఞ. పుంఃచూ, రూ-వణిక్కు. 3.
వణిజ్య, సం. వి. అ. స్త్రీఃచూ, వణిక్కు. 1.
వణితము, దే. విఃచూ, వంటియము.
వతంసము, సం. వి. అ. పుం. 1: చూ, సిగదండ; 2. వూఁగమ్మఃచూ, హావణిక. 2 (భూషణము. 2.)
వతను, వా. విఃవాడుక, మామూలు, రివాజు, పరిపాటి, వాళి.
వత్త, దే. విఃచూ, వట్టు. 1. స్వా. 2. ఆ. 57; రసి. 4, అ. 115; విష్ణు. ఉ. 5. ఆ.

వత్తి, వై. వి. 1: చూ, వత్తె. ఆం. భా. ద్వి. 153; 2.=వర్తి. దీపమువర్తి.అన్యాసనము, దశ, దీపవల్లి,వటి, వర్తి. (తె.)—వత్తియ-వత్తె. తద్వి.- ఎ. కొవ్వొత్తి,క్రొవ్వొత్తి; ఎ. తిటి. వత్తియ, వై. వి. 1: చూ, రూ-వత్తి. 1; 2: చూ, రూ-వత్తె.1-2. వత్తె, వై. వి. 1. —వై.—; 2: చూ, రూ-వత్తియ-చేకము, బిద్దియ-బిద్దె. (సం.)—అనుగవంతి, దశ, వర్తి.

వత్సఁడు, సం. విణ. బాలకుఁడు: చూ, శిశువు.

వత్సకము, సం. వి. అ. పుం. అతిసారనుత్తు, కలింగము—కళింగము, కాహి, కుటచము-కుటజము—కూటజను, కైటజము, కోట్టారము, కౌటజము, క్రముకము, ఋషకము, గిరిజము, గిరిమల్లిక, ప్రావృషేణ్యము, యవఫలము, వనతిక్తకము, శక్రవృక్షము. (తె. ప.)—కొండమల్లె, కొడస—కొడిస-కొడిసె*. తద్వి.—ఎ. శ్వేతకుటజము. (తె.)-పాలకొడిస*; ఎ. కొడిసెకాయకు.— ఇంద్రయవము, కలింగకము—కళింగకము—కలింగము—కళింగము, కలింగి, భద్రయము. (తె. ప.)—కొడిసెకాయ—కొడిసెపాల.—కొడిసెప్రాలు;ఇ.కొడిసెపండుకు.-కొడిసెపండు.(చూ,శక్రవృక్షము)

వత్సతరము, సం.వి.అ.పు. మోయుటకును, దున్నుటకును పనుపఱవఁదగినవయసుగలకోడె,దమ్యము: చూ, వృషభము.1.

వత్సదంతము, సం. వి. అ. పుం. అమ్ము; చూ, హేతి. 4. (బాణము. 1.)

వత్సదూతము, అం: చూ, బాణాగ్రములు.

వత్సనాభము, సం. వి. అ. పుం. విషభేదము: చూ, విష.

వత్సనాభి, సం. వి. ఈ. స్త్రీ. 1.=వసనాభి. ఒక విషవస్తువు. పాండు. 5, ఆ. 240; చూ, విషము. 1; 2. మృగములకు వత్సనాభివంటి దగుటచేత కుక్కకియ్యఁబడిన పేరు. స్వా. 4. ఆ: చూ, నివఁగి.

వత్సము, సం. వి. అ. న. 1. తొమ్మ్ము: చూ, వృక్షము. 1; పుం. 2. ఏఁడాది: చూ, సంవత్సరము; 3. ఏఁడాదిలోపు దూడ: చూ, ధేనువు. 1—3ఇ.

వత్సముఁడు, సం. వి. అ. పుం. బాలకుఁడు: చూ, శివుఁడు.

వత్సరము, సం. వి. అ. పుం. ఏఁడాది: చూ, సంవత్సరము.

వత్సరాజు, సం.వి.న్.పుం ఉదయముఁడనురాజు:చూ,రాజు.1.

వత్సలము, సం. వి. అ. పుం. తృణాగ్ని: చూ, వహ్ని. 1.

వత్సలుఁడు, సం. విణ. వాత్సల్యముగలవాఁడు.

వత్సాదని, సం. వి. ఈ. స్త్రీ. 1. తిప్పతీఁగ*: చూ, సోమవల్లి; 2. ఉదబంధని, కూర్చపర్ణిక, గారుడి, చక్రాంగి, పాతాళగరుడ. (తె. వ.)-దుస్సర-దుస్సిర-దూయుతీఁగ-దూసర.*

వత్సుఁడు, సం. వి. అ. పుం: చూ, రూ—వత్సఁడు.

వదంతి, వా. సం. వి. ఇ. న. గాలిమాట, గుమాను, పుకారు, రూమరు: చూ. శబ్దము. 2.

వదడు, దే. వి. ధూళి. ఆం. ప. 3—51: చూ, రేణువు. 1.

వదనఖర్జువు, సం. వి. ఉ. న: చూ, మొటిమ. 1.

వదనము, సం. వి. అ. న. 1. నోరు: ఆననము. ఆస్యము, చర్వణము, తుండము, ముఖము, లపనము, వక్త్రము. (తె. ప.)-—నోరు, మూతి, వా-వాయి. తద్వి.-ఎ. ముందటి వండ్లులేని నోరునకు:-(తె.)-తొట్టి; ఎ వంకరనోరునకు:-(తె.)—పొలునోరు; ఇ. నోటి పైభాగమునకు:- (తె.)—మూతి; 2. మొగము: ఆననము, ఆస్యము, కుహరము, తుండము, తుండి, చుక్రము, చ్యుపము, ముఖము, లపణము, వక్త్రము, (తె.)—ముగము—మొగ-మొగము—మోము, మూతి, మెకము, వా-వాయి. తద్వి.—ఎ. కళాహీనపు మొగమునకు:—(తె.)—చిప్పమూతి; ఎ. గడ్డము మీసము లేని మొగమునకు:—(తె.)—పేడెమూతి; ఇ. కోపముగల మొగమునకు:—(తె.)—ముసురుమూతి; ఈ. నిందయందు మనుష్య ముఖమునకు:— (తె.)—మొర-మొరసు-మోర; ఉ. పశ్వాదుల దీర్ఘముఖమునకు:—(తె.)—మొర-మొరసు-మోర; ఊ. పెడమొగమునకు:— పరాఙ్ముఖము-పరాఙ్ముఖత్వము, పరాచీనము, పరివర్తనము-పరివర్తము-పరీవర్తము, విముఖత్వము, వైముఖ్యము. (తె.వ.)—అరగలి, అలకువ, కొదుకు-కొదుగు,జొడుఁగు-జొణుగు,పెడము-పెడమొగము-పెడమోము, మోరత్రోపు, మాఱుమొకము; ఏ. ముక్కునకు:—(చూ, ముక్కు. 1.) [వృశాదని.

వదనిక, వై. వి.=వృశాదని. రూ—బదనిక-బవనిక*: చూ,

వదన్యుఁడు, సం. విణ: చూ, రూ-వదాన్యుఁడు.

వదర, వై. విణ.=వద. ప్రేలరి. లక్ష్మ. 4, ఆ. 87; ఉ, హరి. 2, ఆ: చూ, వక్త. 1.

వదరు, దే. వి. 1. చేఁతిసొర*: చూ, సొర; 2. ఇంద్రాహ్వయము; 3. ఆనపకాయ: చూ, సొరకాయ; 4: చూ, వదర; వై. అ. క్రి. 5. ఊరకమాటాడు:—అగడాడు, పేలు-ప్రేలు, రజ్జువాఁగు; దే.అ.క్రి. 6: చూ, వదరు.5.ఉ,హరి.3,ఆ.276.

వదరుఁగప్ప, ద్వ. వి. ఒకానొక కప్ప: చూ, హరి. 12.

వదరుఁబోతు, ద్వ. విణ: చూ, వదర.

వదరుట, వా. వి: చూ, అసంబద్ధప్రలాపము.

వదలు, దే.వి.1. రూ-వదులు. విసర్జనము: చూ, విమోచనము; అ. క్రి. 2. రూ-వదులు. వీడు: చూ, సడలు; స. క్రి. 3. విడుచు: చూ, విసర్జించు.

వదలుట, దే. వి: చూ, వదలు. 1.

వదాన్యుఁడు, సం. విణ. రూ-వదన్యుఁడు. 1. మిక్కిలి యిచ్చువాఁడు: అమృతహస్తుఁడు, ఘనాఘనుఁడు, దానశౌండుఁడు, బహుప్రదుఁడు, స్థూలలక్షుఁడు. తద్వి.—దాతకు:—ఉదాత్తుఁడు, ఉదారుఁడు, త్యాగి, దాత, దాయి, ధనదుఁడు. (తె ప.)—ఇచ్చువాఁడు, ఇడువాఁడు, ఈగికాఁడు-ఈవికాఁడు, ఈవరి చాగకాఁడు, చాగి, చేగలవాఁడు, తెగుదారి, విడువరి. (చూ, స్థూలలక్షుఁడు); 2. మనోజ్ఞముగా మాటలాడువాఁడు: చూ, వక్త. 1—ఇ.

వదాలము, సం. వి. అ. పుం. నీటిసుడి: చూ, సుడి. ఇ.

వదావదుఁడు, సం.విణ.రూ-వదుఁడు. మాటనేర్పరి: చూ,వక్త.1.

వదావళి, ద్వ. వి. (వదర+అవళి) 1. ప్రలాపము: చూ, శోకము; 2. వదరుఁబోతుతనము.

వది, దే. వి, ఏనుఁగు లోనగువానిఁబట్టుటకై త్రవ్వఁబడిమిండ్లు లోనగువానిచే కప్పఁబడిన పల్లము. రా, వి. 3, ఆ. 46.

వదివ, పై. వి. = వధూసీ. రూ—వదినియ—వదినె — వన్నె. (పం.)—వధూని-వధూనిక. 1. అన్నభార్య: చూ, భార్య. 1—ళ; 2. భార్యకు అక్క-; 3. తనకంటె పెద్దదియగు మేనత్త మేనమామల కూఁతురు; వా. 4. మగని తోఁబుట్టువు: చూ, ఆఁడుబిడ్డ. 2.

వదినియ, పై. వి. = —పై.—

వదినె, పై. వి. = —పై —

వదియ, దే.వి: రూ-వదె. బదనిక*: చూ, వృశ్చిదని. (తృణతతీ విశేషము అని కొందఱు).

వదుఁడు, సం. విణ: చూ, రూ-వదావదుఁడు.

వదులు, దే. విణ. 1. బిగుతుకానిది: లొడలొడ; వి. 2: చూ, రూ-వదలు. 1; అ. క్రి. 3. బిగువుతప్పు: చూ, సడలు. భార. ఆది. 3, ఆ.

వదులుడి, దే.వి. (వదలు + లూటి) బీటిక: చూ, స్ఫోటము. 1. (సంధినివర్ణ వికారము).

వదులుముడి, దే. వి: చూ, కొలికిముడి.

వదె, దే. వి: చూ, రూ-వదియ.*

వద్ద, దే. వి: చూ, రూ ఒద్ద.

వద్ది, వా.వి. రూ-ఒద్ది. (సం.)-అజశృంగి, బస్తాంద్రి, వర్తిక *.

వద్దు, వా. అవ్య: చూ, రూ—వలదు.

వధదండము, అం: చూ, వధము. 2.

వధము, సం. వి. అ. పుం. 1. చంపుట: చూ, హింస. 1; అం. 1: చూ, దండత్రయము. (దండార్హుని కొట్టుట: చూ, త్రయము.=అర్థహరణము,పరిక్లేశము,వధదండమునను నవి)

వధస్థానము, సం. వి. అ. పుం. చంపుడుగట్టు, ఆఘాతకము, ఆఘాతము; చూ, స్థానము. 1.

వధించు, సం. స. క్రి. చంపు: చూ, సంహరించు.

వధుక, సం. వి. ఆ. స్త్రీ. ఆఁడుది: చూ, స్త్రీ.

వధువు, సం. వి. ఊ. స్త్రీ. 1. —పై.—; 2. పెండ్లాము: చూ, భార్య; 3: (తె.) పెండ్లికూఁతురు—పెళ్ళికూఁతురు; 4. కోడలు: స్నుష; 5. గంట్లకచోరము*; చూ, షడ్గ్రంథ; 6. పిక్క-*: చూ, స్పృక్క-; 7. ప్రేంకణము*: చూ, సన్న కద్రువు; 8. మామెన*: చూ, శారిబ

వధూటి, సం. వి. ఈ. స్త్రీ 1: చూ, వధుక; 2: చూ, వధువు. 4; 3. కన్యక, పెండ్లికాని పడుచు: చూ, స్త్రీ.

వధూని, సం. వి. ఈ. స్త్రీ. = వదినె: చూ, వదిన. 1.

వధూనిక, సం. వి. ఆ. స్త్రీ. —పై.—

వధూవరులు, అం. పెండ్లిదంపతులు. (చూ, దంపతులు.)

వధ్యుఁడు, సం. విణ. చంపఁదగినవాఁడు.

వర్ధి, సం. వి. ఈ. స్త్రీ; చూ, రూ —వర్ధి.

వనకారవేల్లము, సం.వి.అ.పుం.అడవికాఁకర*: చూ,సుషవి.1.

వనకుక్కుటము, సం. వి. అ. పుం. అడవికోడి: చూ, పుంజు ౧.

వనకోలి, సం. వి. ఈ. స్త్రీ. అడవిరేఁగు*: చూ, రేఁగు. 1-౧.

వనక్షుద్రశింబి, సం. వి. ఇ. పుం: చూ, అడవిచిక్కుడు*. తద్వి.-(చూ, చిక్కుడు; మొక్కచిక్కుడు. ఇందు తీఁగ-మొక్క లోనగు జాతులుకలవు.)

వనగుప్తము, సం. వి. అ. పుం. చాఱ*: చూ, స్రవ.

వనచంద్రికా న్యాయము, న్యా. అడవిఁగాచినవెన్నెల యనురీతి.

వనచరము, సం. వి. అ. పుం: రూ—వనేచరము. అడవి తిరుగుడు, కోఁతి: చూ, వానరము.

వనచూలిని, సం [వి. ఈ. స్త్రీ. దాసన*: చూ, హయజీవన మారకము.

వనచ్ఛాగము, సం. వి. అ. పుం. అడవిమేఁక: చూ, మేషము. 1—౭.

వనజ, సం. వి. అ. స్త్రీ. పిల్లపెసర*: చూ, స్తంబకరి.(పెసర.)

వనజంబీరము, సం. వి. అ. పుం. అడివినిమ్మ*: చూ, నిమ్మ.

వనజబదరి, సం. వి. ఈ. స్త్రీ: చూ, వనకోమలి*.

వనజము, సం. వి. అ. న. 1. తామర: చూ, సహస్రపత్రము; పుం. 2. మృగమనెడి యేనుఁగు: చూ, హస్తి; 3. తుంగ ముస్తె*: చూ, హరిత. (ముస్తకము. 1—2)

వనట, దే. వి. 1: చూ, శోకము. భార. శాం. 3. ఆ; 2. పరి దేవనము. ఆం, భా. 1, ఆ. 16: చూ, వాచగడము.

వనతిక్తక, సం. వి. ఆ. స్త్రీ: చూ, విద్ధకర్ణి*.

వనతిక్తకము, సం. వి. అ. పుం: చూ, వత్సకము*.

వనతువరి, సం. వి. ఈ. స్త్రీ. అడవికంద, సర్పనాళము*: చూ, సూరణము.

వనదీపము, సం. వి. అ. పుం: చూ, సంపఁగి*.

వనదేవస్త్రీ, సం. వి. ఈ. స్త్రీ దేవస్త్రీలలో నొకతె: చూ, స్త్రీ.

వనధి, సం. వి. ఇ. పుం. కడలి: చూ, సముద్రము.

వనపాలుఁడు, సం. విణ. కక్షావేక్షకుఁడు. (తె. వ.—తోఁట కాఁపు, తోఁటవాఁడు, తోఁటీఁడు, మాలి.

వనపిప్పలి, సం. ఈ. స్త్రీ. అడవిపిప్పలి*: చూ, పిప్పలి. 1.

వనపు, దే. వి: చూ, వనట. 2.

వనప్రియము, సం. వి. అ. పుం. 1. కోయిల: చూ, సాఁకుడు పులుఁగు; 2 చాఱ*: చూ, స్రవ.

వనబంధము, సం. వి. అ. పుం. కోనేరు: చూ, సరస్సు. 1.

వనమంజరి, అం: చూ, వృత్తము. 1. (న-జ జ-జ-జ-భ-రగణములు. 14 యతి. 21 ఛందస్సు.)

వనమక్షిక, సం. వి. ఆ. స్త్రీ. అడవియీఁగ: చూ, మక్షిక. ౧.

వనమయూరము, అం: చూ, వృత్తము. (భ—జ—స—న—గగ ములు. 9. యతి. 14 ఛందస్సు.)

వనమహిషము, సం. వి. అ. పుం. అడవిదున్న: చూ, సైరిభము. (మహిషము.)

వనమాల, సం. వి. ఆ. స్త్రీ. ఆకులు పువ్వులుచేర్చి కట్టిన తోమాలె: (తె):-తోఁటమాలియ-తోఁటమాలె-తోమాలియ-తోమాలె: చూ, హవణిక. 2. (భూషణము. 2.)

వనమాలి, సం. వి. న్. పుం. 1: చూ, విష్ణువు. 1; అం. 2. చూ, జన్యతాళములు.

వనమాలిని, అం. (వారాహి): చూ, మాతృకలు.

వనము, సం. వి. అ. నః రూ-వణము. 1 అడవి: చూ, విపినము; 2. తోఁపు. అపవనము, ఆక్రీడము. ఆరామము,

ఉద్యానము, ఉపవనము, కచ్ఛము, కాననము, కుటపము, గృహారామము, గోత్రము, తేవనము, నందనవనము, నందనము, నిష్కుటము, ప్రమదవనము-ప్రమదావనము, మలయము, వణము, వనిక, వాటము. (తె.)—ఆటతోఁట. ఆరాము-ఆరియము-ఆరెము, ఎలదోఁట, తోఁట, తోఁపు, హౌసుతోఁట. తద్వి.—౧. అంతఃపురస్త్రీల తోఁటకు—ఉద్యానము, ప్రమదవనము-ప్రమదావనము. (తె.)—ఆటతోఁట, హౌసుతోఁట; ౨. కుబేరుని వనమునకు.—చైత్రరథము; ౩. తమలపాకుల తోఁటకు-(తె.) ఆకుతోఁట; ౪. దేవోద్యానమునకు.— మిశ్రకము, వైభ్రాజము, సిద్ధకారణము; ౫. పశ్చిమసముద్ర వరుణోద్యానమునకు.— అరవిందము; ౬. పూఁదోఁటకు.-కచ్ఛము. (తె.)-పూఁదోట-పూలతోఁట; ౭. మంత్రులతోఁటకు.-ఉపవాటిక, వృక్షవాటిక; ౮. మనోజ్ఞవనమునకు.— కామారణ్యము; ౯. వేశ్యాగృహారామమునకు — ఉపవాటిక, వృక్షవాటిక; ౧౦. ఇంద్రోద్యానవనమునకు.— కందసారము, నందనవనము, నందనము; ౧౧, కూర లోనగువాని తోఁటకు.- (తె.)- వాటము-వాటి; ౧౨. అడవికి. (చూ, విపినము); (చూ, హౌసుతోఁట.); 3. నీరు: చూ, సలిలము; 4: చూ, నెలయూట; 5, పరదేశమునందలి యునికి: చూ, స్థానము. 1; 6. ఇల్లు: చూ, సదనము. 1; 7: చూ, సమూహము. భార. ఆది. 1, ఆ; 8. పువ్వు: చూ, సుమము; 9. ఎఱుపు: చూ, వర్ణము. 6; 10. ప్రవాహము: చూ, వెల్లువ: స. 11. ఏడు: చూ, సప్తకము; అం. 12: చూ, సంతానములు; 13: చూ, తంత్రములు; 14: చూ, చేతన రత్నములు.

వనముద్గము, సం. వి. అ. పుం. అడవిపెసర*: చూ, పెసర,

వనములు, అం: చూ, దివ్యవనములు.

వనమూతము, సం. వి. అ. పుం. మబ్బు: చూ, స్తనయిత్నువు. (మేఘము. 1.)

వనయగస్తి, సం. వి. ఇ. పుం. అడవియగిసె*: చూ, శుకనాసము. 1.

వనయూధిక, సం. వి. ఆ. స్త్రీ అడవిమొల్ల*: చూ, హరిణి. 5.

వనయేరండము, సం. వి. అ. పుం. అడవి యాముదపుఁజెట్టు: చూ, న్యడంబకము.

వనరు, దే. వి. 1: చూ, రూ-వనట. 2; 2. జలాధారము; అ. క్రి. 3: చూ, శోకించు. భార. స్త్రీ. 1, ఆ; 4, దీనాలాపము. భార. సభా. 2, ఆ; పాండు. 4, ఆ, 159; 5: చూ, విలపించు. వసు. 3, ఆ. 76.

వనవాసము, సం. వి. అ. పుం. 1. అడవికాఁపురము; అం. 2: చూ, దేశములు.

వనశిగ్రువు, సం. వి. అ. న. అడవిమునగ*: చూ, శిగ్రువు.

వనశృంగాటము, సం. వి. అ. పుం. పల్లేరు*: చూ, స్వాదుకంటకము.

వననూకరము, సం. వి.అ. పుం. అడవిపంది: చూ, సూకరము.

వనస్థ, సం. వి. ఆ. స్త్రీ. 1. కరక*: చూ, హరీతకి; 2. పుల్ల బచ్చలి*: చూ, హీలమోచి (బచ్చలి. ౨); 3. రావి*: చూ, శ్యామలము. 2.

వనస్పతి, సం. వి. ఇ పుం. 1. పూయక కాచెడు చెట్టు. (పూచి కాచెడుచెట్టు వానస్పత్యము); 2. చెట్టు: చూ, వృక్షము; 3. మట్టి*: చూ, స్కంధజము; 4 పూయక కాచెడు పనస*: చూ, వేరుపనస (అని కొందఱు).

వనస్పత్యాదిసర్గము, అం: చూ, సృష్టిసర్గములు.

వనహరిద్ర, సం. వి. ఆ. స్త్రీ. అడవి పసుపు: చూ, హరిద్ర.

వనాగ్నిమంథము, సం. వి. అ. పుం. అడవి నెల్లి*: చూ, శ్రీపర్ణము. 1.

వనాటము, సం. వి. అ. పుం. వనమునందు తిరుగు జంతువు. భాగ. 8, స్కం.

వనాదానము, అం: చూ, అష్టవర్గము.

వనాయుజము, సం. వి. అ. పుం: రూ-వానాయుజము. వనాయుదేశపు గుఱ్ఱము: చూ, హయము.

వనార్చకుఁడు, సం. వి. అ. పుం. పూలదండలమ్మెడు వాఁడు: చూ, మాలకరి,

వనాలిక, సం. వి. ఆ. స్త్రీ. నల్లేరు*: చూ, హస్తిశుండి.

వని, సం. వి. ఈ. స్త్రీ. 1; చూ, వనము. 1; న్, పుం. 2: చూ, వానప్రస్థుఁడు.

వనిక, సం. వి. ఆ. స్త్రీ: చూ, వనము. 1—2.

వనిత, సం. వి. ఆ. స్త్రీ. = వెలఁది—వెలఁదుక. 1: ఆఁడుది: చూ, స్త్రీ; 2. మిక్కిలి యనురాగముగల యాఁడుది: చూ, స్త్రీ; 3. నల్లదించెన*: చూ, విష్ణుక్రాంత; వైణ. 4. యాచింపఁబడినది; 5. సేవింపఁబడినది: చూ, సేవితము.

వనిష్టువు, సం. వి. ఉ. పుం. యజ్ఞపశువుయొక్క పెద్ద ప్రేగు.

వనీపకుఁడు, సం. వైణ. రూ-వనీయకుఁడు. తనకు లేక యడిగెడి వాఁడు: చూ, యాచకుఁడు.

వనీయకుఁడు, —వై.—

వనీరము, సం. వి. అ. పుం: చూ, వన పిప్పలి*.

వనుకము, సం. వి. ఆ. పుం. జిల్లేడు*: చూ, వికీరణము.

వనేచరము, సం. వి. అ. పుం: చూ, చనచరము.

వనోత్సహము, సం. వి. అ, పుం. ఖడ్గమృగము: చూ, శరభము. 1.

వనోపోదక, సం. వి.ఆ స్త్రీ. అడవి బచ్చలి*: చూ, బచ్చలి. ౧.

వనౌకసము, సం. వి. న్. పుం. అడవినట్టు: చూ, వానరము.

వనౌషధి, సం. వి. ఇ. స్త్రీ. మండూకపర్ణి*: చూ, సీతసారము.

వన్నియ, వై. విః రూ—వన్నె. = వర్ణక. 1. కాంతి. భాను. 2, ఆ: చూ, వెలుతురు. 1; 2. రంగు: చూ, వర్ణము. 6; 3. = వర్ణన. వంచె. కవిక. 1, ఆ: చూ, వన్నియ. 1; 4. తెలుపు లోనగురంగు; య. 1, ఆ: చూ, వన్నియ. 1; 5. బంగారుయొక్క మేలిమి, గీటురాతిమీఁదిగీటు; 6. వర్ణపు పూఁత: చూ, సమాలంభము. 1; 7. ప్రత్యయము; 8. కైనేఁత: చూ, భూషణము. 2; 9: చూ, సౌందర్యము. శుక 2, ఆ; 10. రంగుచీరె: చూ, వస్త్రము; 11. ప్రసిద్ధి: చూ, సంభావన. 3; 12. రీతి: చూ, విధము. 1; 13. రికాబు: చూ, అంకవన్నియ—అంకవన్నె—అంకియము—అంకెము. 14. వర్ణపుష్పము*: చూ, మొగలి*.

వన్నియలపిట్ట, ద్వ. వి: చూ, వెన్నెలపులుఁగు.

వన్నె, వై. వి. = వర్ణక: చూ, రూ-వన్నియ. (కైనేఁతకు.—

జై. 3, ఆ. 34; బంగారుయొక్క మేలిమికి.— ఉ, హరి. 5, ఆ. 11; రంగుచీరెకు—విజ. 3, ఆ. 13; ప్రసిద్ధికి.—పాండు. 4, అ; రీతికి.-నీలా. 1, ఆ. 106; అంకవన్నియకు.-సా. 1, ఆ. 82.)

వన్నెకత్తియ, వై. విణ. రూ—వన్నెకత్తె. 1. సౌందర్యవతి: చూ, స్త్రీ; 2. విలాసవతి: చూ, స్త్రీ.

వన్నెకత్తె, —వై.—

వన్నెకాఁడు, ద్వ. విణ. 1: చూ. సౌందర్యవంతుఁడు; 2. విలాసవంతుఁడు. ఉ: రా. 4, అ: చూ, విలాసి. 6.

వన్నెచీర, వై. వి: చూ, వన్నియ. 10.

వన్నెపులుఁగు, ద్వ. వి. జీవంజీవము: చూ, వెన్నెలపులుఁగు.

వన్నెపూలు, వై. వి. బ. శాలిధాన్యము: చూ, ధాన్యము.

వన్నెలాఁడి, ద్వ. విణ: చూ, వన్నెకత్తెయ. 1—2.

వన్నెలాఁడు, ద్వ. విణ: చూ, వన్నెకాఁడు. 1—2. (విలాసవంతునకు.—రుక్మి. 5, ఆ. 35.)

వన్నెవెదురు, వై. వి: చూ, వృత్తపత్రము*.

వన్య, సం. వి. ఆ. స్త్రీ. 1. వనసమూహము. (వనము = అడవి, నీళ్ళు); విణ. 2. అడవియందుఁ బుట్టినది.

వన్యము, వా. వి. ఆటవికము.

వన్యశతపత్రసూన, సం. వి. ఆ. స్త్రీ. పిన్నసదాప*: చూ, సదాప.

వన్యశింబి, సం.వి.ఈ.స్త్రీ.బ.ఆమ్లమల్లికయనువల్లు: చూ, ధాన్యము.

వప, సం. వి. ఆ. స్త్రీ. 1. కడుపులో బొడ్డుక్రింద నుండెడి యుల్లిపొరవంటి కొవ్వు, మెదడు (అవి కొందఱు.), వస; 2. బెజ్జము: చూ, రంధ్రము. 1.

వపనము, సం. వి. అ. న. 1: ఆయుష్కర్మము, ఆనాపము, క్షీవరము-క్షౌరము, క్షురకర్మ, పరివాసనము, భద్రాకరణము, ముండనము, వాపము. (తె.)—కోఁగట-కోఁగుట-గోఁగుట, గొఱిగుట, మంగలిపని; 2. విత్తుట: చూ, వెద. 2.

వపువు, సం. వి. స్. న. 1: చూ, శరీరము; 2. చక్కని రూపము. వర్ష్మము: చూ, సౌందర్యము; 3. = వంపు. మారణకర్మము: చూ, హింస. 1.

వప్త, సం. వి. ఋ పుం. 1. తండ్రి: చూ, సవిత. 2; 2 మగఁడు: చూ, సామి. 2; విణ 2. విత్తెడువాఁడు: చూ, సేద్యకాఁడు,

వప్రక్రీడ, సం. వి. ఆ. స్త్రీ. ఏనుఁగులోనగునవి దంతములలోనగువానితో భూమినికోరాడెడియాట: చూ, విలాసము. 1.

వప్రము, సం. వి. అ.న. 1. సీసము: చూ, లోహము. 1-ఓ; పుం. న. 2. చయము. (తె.)—అలంగము-అలఁగము-అలవరి-ఆడువరి-ఆఱువరి, కోటకొరడు-కోటకొఱడు; 3. కోట: చూ, ప్రాకారము; 4. వరిమడి: చూ, భూమి. 1; 5. తీరము: చూ, రోధస్సు; 6. కొండనెత్తము: చూ, హిమాలయము. (పర్వతము. ౧౩.)

వమధువు, సం. వి. ఉ. పుం. 1. ఏనుఁగు తొండపు తుంపురు: చూ, హస్తి (శీకరము. 1.); 2. వమనము: చూ, వాంతి 1.

వమనము, సం. వి. అ. న. 1: చూ, వాంతి. 1; 2. పీడనము: చూ, సమ్మర్దము. 1.

వమని, సం. వి. ఈ. స్త్రీ. ప్రత్తి*: చూ, సముద్రాంత. 3.

వమి, సం. వి. ఇ. ఈ. స్త్రీ. 1: చూ, వాంతి. 1; ఇ. పుం. 2, నిప్పు: చూ, వహ్ని. 1.

వమ్ము, వై. వి. 1. నాశము. భార. ఉద్యో. 2, ఆ; భార. విరా. 3, అ: చూ, సంస్థ. 3; విణ. 2. =వ్యర్థము: చూ, వ్యర్థము.

వమ్ముపోవు, ద్వ. అ. క్రి. 1: చూ, వ్యర్థమగు; 2. కనఁబడక పోవు: చూ, సురుగు. 1; 3. నష్టమగు. ఉ. హరి. 5. అ. 92: చూ, సురుగు. 1; 4. దాఁగుకొను: చూ, లాఁచు. 2.

వమ్రము, సం. వి. అ. పుం. వమ్రి—వమ్రిక. తెల్లపెట్టెడు నల్లచీమ: చూ, పిపీలిక.

వమ్రి, సం. వి. ఈ. స్త్రీ. —వై.—

వమ్రిక, సం. వి. అ. స్త్రీ, —వై.—

వయనము, సం. వి. అ. న. నేత: చూ, వ్యూతి.

వయసు, సం. వి. స్. న: చూ, రూ—వయస్సు. 1. 2.

వయసువాఁడు, మి. వి. పదియాఱేండ్లుమొదలు ముప్పదియేండ్ల వఱకుఁగల వయసువాఁడు. (ఆం, భా. ద్వి. 118.): తరుణుఁడు-తలసుఁడు, యవీయసుఁడు, యువ, యౌవనుఁడు, వయస్తుఁడు, వరీయుఁడు. (తె.)—పడుచువాఁడు.

వయస్తంభనము, అం: చూ, కళలు.

వయస్థ, సం.వి.అ.స్త్రీ. 1. ఉసిరిక*: చూ, శ్రీఫలి.1; 2.కరక*: చూ, హరీతకి; 3: చూ, వాయసోలి*; 4. చిట్టెలుకి*: చూ, సూక్ష్మల (పత్రల); 5. తిప్పతీఁగ*: చూ, సోమవల్లి; 6. బూరుగు*: చూ, శాల్మలి; 7. మత్స్యాక్షి. (తె.)—సోమెదకూర*; 8. పొన్నగంటి*: చూ, శీతసారము; విణ. 9. జవరాలు: చూ, స్త్రీ.

వయస్థుఁడు, సం. విణ. చూ, వయసువాఁడు.

వయస్య, సం.వి.అ.స్త్రీ. 1. చెలికత్తె: చూ, స్త్రీ; 2. కోలపాల*: చూ, శృంగబేరి.

వయస్యుఁడు, సం.వి.అ.పుం. 1.చెలికాఁడు: చూ, స్నేహితుఁడు; 2. క్రొత్తచెలికాఁడు: చూ, స్నేహితుఁడు.

వయస్సు, సం. వి. స్. న: రూ-వయసు. ఆయువు-ఆయుస్సు, ఆయుష్యము, జీవితకాలము. (తె.)—ఉగము, ఉనుఱు, మనన. తద్వి.—ం. బాల్యదశకు:—గతి; ఎ. పల్లుమొలవడముమొదలు మూఁడేండ్లవఱకు:—కైశోరము; ఱ. మూఁడుమొదలు ఎనిమిది యేండ్లవఱకు:— కౌమారము, టకము; ఆ. యౌవనమునకు:—తరుణిమ, తారుణ్యము, ప్రాయము, యౌవనము. (తె.)—ఈడు, ఈడుపాయము, కొమరుఁదనము, కొమరుఁబాయము, గోవ, జివ్వనము, తఱవి, వీరుపాయము, పడుచుతనము, పరువము, పర్వు, పాయము; ఇ. పూర్ణయౌవనమునకు:—(తె.)—నిండు జివ్వనము, నెలజివ్వనము. (స్త్రీలకు: చూ, యౌవనభేదములు),

వయాళి, వై. వి. = వాహ్యాళి. రూ-వయ్యాళి: చూ, విహారము. 1. వసు. 3, ఆ. 112.

వయిచు, దే. స. క్రి. రూ-వైచు, 1. గిరాటువేయు: చూ, రూ-వైచు. 1; 2. విక్షేపించు: చూ, రూ-వైచు. 2; 3. పడవేయు: చూ, వైచు. 3.

వయిజాతి, వై. వి. రూ-వైజాతి. ఒకానొక కోమటిజాతి: చూ, వైశ్యుఁడు.

వయిజాతితొండ, ద్వ. వి. రూ-వైజాతితొండ. ఊసరవెల్లి. పంచ. వేం. 1, ఆ: చూ, సరటము.

వయినము, వై. వి. 1.= వ్యాఖ్యాన. రూ-వైనము. వివరణము: చూ, వ్యాఖ్యానము; 2. ఉపాయము : చూ, వెరవు. 1; 3. కారణము: చూ, హేతువు.1; 4. క్రమము: చూ, విధము.1.

వయిపు, వై. వి. రూ-వైపు. 1. ప్రక్క: చూ, పార్శ్వము. 2; 2. ఒడుపు: చూ, లక్ష్యము. 1; 3: చూ, వయినము. 2.

వయిపుగాఁడు, దే. విణ. రూ వైపుకాఁడు. నేర్పరి: చూ, సమర్థుఁడు.

వయిమాలము, దే. విణ. రూ—వైమాలము అధికము: చూ, హేరాళము.

వయిరవులు, దే. వి. రూ-వైరవులు-వైరాలు-వయిరాలు. కట్టె నిప్పు: చూ, వహ్ని. 1.

వయిరాలు, దే. వి. 1. —పై.—; వా. బ. 2: చూ, వైరము, "వయిరాలు పెరుగుచున్నవి".

వయిల, దే. వి. రూ-వైల. ఒకజాతిడేగ: చూ, శ్యేనము. 1.

వయిసిక, వై. వి. రూ-వైసిక. కపటము: చూ, వ్యాజము. 1.

వయిళము, దే. క్రి. విణ. రూ—వైళము-వైడము, వేసరగ: చూ, స్యదము.

వయోవస్థ, అం. 1: చూ, అవస్థలు; అం. 2 : చూ, వృద్ధులు, వయోవృద్ధులు.

వయ్యంది, దే. వి. కుంపటి: చూ, హసంతి.

వయ్యము, వై. విణ. నిష్ఫలము. భో. 4, ఆ. 272. (దే. అనిశ. ర.): చూ, వ్యర్థము.

వయ్యాళి, వై. వి. =:చూ, రూ-వయాళి. ఉ, రా. 7, ఆ. 392.

వర, దే.వి. 1. ఒకరకము సస్యము. విష్ణు. పూ. శి, ఆ: చూ, సస్యము.

వరండకము, సం. వి. అ. పుం: చూ, వరండము. 1.

వరండము, సం.వి.అ.పుం. 1. నోరుడికెడు తెవులు, (ముఖము నందలి) బొటిమ: చూ, స్థూలోచ్ఛయము. 2; 2. లోపలి తిన్నె: చూ, వేదిక; 3. గడ్డికుప్ప: చూ, వామి. (1); 4: చూ, సమూహము; 5. చేఁపలనుబట్టు గాలపుత్రాడు : చూ, సూత్రము. 1; 6. బట్ట: చూ, వస్త్రము; 7. యజ్ఞమున వేదికమధ్యము: చూ, వేదిక; 8. కట్టిన వస్తువు.

వరంధకము, సం. వి. అ. పుం. 1. గాలి: చూ, వాయువు; 2. మంచు: చూ, హిమము.

వరంధకుఁడు, సం. వి. అ. పుం. యముఁడు : చూ, హరి. 5.

వరఁకు, దే. వి. చిక్కు. రా. బాల, కాం: చూ, క్రుక్కు. 3.

వరఁగలించు, దే. అ. క్రి. ప్రకాశించు: చూ, హవణిల్లు.

వరఁత, దే. వి. రూ-వ్రంత. 1. ఏటు: చూ, నది; 2. పల్లము: చూ, రంధ్రము. 1.

వరకము, సం. వి. అ. పుం. 1.=వగర-వరిగ. వరగ లను సస్యము: చూ, వరగలు; 2. వరక యను పక్షి : చూ, శకుంతి (పక్షి); 3. తాఁబేటిచిప్ప, చిప్ప, బొరుసు: చూ, సంకు. 1; 4. కంకణఫణీల, తిఱుగాణి; వా. వి. (1) కఠిన శిక్ష: చూ, శిక్ష.2; 2. నీటియందచ్చటచ్చట పడెడు గోతుల భాగము: చూ, సుడి; 3. బాటలనడుమ అఱాత్తుగా గలిగెడి గోతుల భాగము: చూ, సుడి.

వరకు, దే. వి. 1. రూ-వరను. బంగారులోనగు వాని తేకు: చూ, సరిగ.2; అవ్య. 2. పర్యంతార్థము: చూ, రూ—వఱకు.

వరగ, వై. వి. = వరక. పెద్దారుగవైరు. విష్ణు. పూ. శి, ఆ: చూ, రూ-వరకము.

వరగలు, వై. వి. బ. పెద్దారుగధాన్యము, రూ- వరిగలు: చూ, ధాన్యము.

వరగోఁగు, వా. వి: 1. పెద్దవరగోఁగు. (సం.)-బృహత్పీలువు: తద్విశేషములు:—ఁ. పిన్న వరగోఁగునకు:— గొనుగు-గొరుగు-గొలుగు పిన్న వరగోఁగు, పుండికూర, వరగోఁగు. (సం.)—ఉష్ట్రాశము, కమలవల్లభ, కలభవల్లభము, కలము, గుడఫలము, గుల్మవినాశనము, దాసి, పీలువు; ా. కొండ గోఁగునకు:— కొండగొనుగు—కొండగోఁగు—కొండగోను. (సం.)—అక్షోటము, అక్షోడము, ఉమామృతము, కందరాలము, కణేరము, కణేరువు, కనకపుష్పకము, కరేణువు, కరేష్టము,కర్ణికారము,కర్పరాలము, కాకము, కింకిరాతము, కీరిష్టువు, కుశేశయము, కోకము, కోషఫల, క్షీరి, క్షీరేక్షువు, గణేరువు, గుడాశ్రయము, గుహాశయము, పరివ్యాధము, పార్వతీయము, ఫలాశ్రయము, రాజాదనము. (ఉద్దాలకము= కొండగోఁగు పువ్వు); ఇ. గోఁగునకు:—ఊరగోఁగు, గోఁగు-గోను. (సం.)—కందరాలము, కరేష్టము, కర్ణికారము, కర్పరాలము, కింకిరాతము, కోకము, తీక్ష, పీతఘోష, పీతపుష్పము, పీతభద్రము, మృదుద్రుమము, స్వాదుమజ్జాఫలము; ఈ. ఎఱ్ఱగోఁగు. (సం.)—రక్తపీలువు. (చూ, స్వాదుమజ్జాఫలము).

వరచందనము, సం.వి.అ. పుం. 1. అగరు: చూ, రాజార్హము; 2. ద్రుమానిపసుపు: చూ, హరిద్రువు; 3. దేవదారి*: చూ, సూక్ష్మదారువు.

వరజు, వా. వి. చాలు: చూ, సీత 2.

వరట, సం. వి. అ. స్త్రీ. 1. రూ-వారట. ఆఁడు హం: చూ, హంస. 1; పుం. స్త్రీ. 2. రూ-వరటము. కడుఁదురీఁగ: చూ, మక్షిక. ఆ; దే.వి. (1)పేడయెండిన చెక్క: చూ, పిడక.

వరటము, సం. వి. అ. పుం. 1: చూ, రూ—వరట. 2; 2. హంసము. (శ. ర.)

వరణ, సం. వి. ఆ. స్త్రీ. కాశీకి నుత్తరపుఁ బెల్లయైన యొక [యేఱు: చూ, నది.

వరణము, సం. వి. అ. న. 1. వరించుట: చూ, వృత్తి. 1; 2. చుట్టుకొనుట: చూ, వేష్టనము. 1; 3. ఒంపు: చూ, లొట్టి పిట్ట; పుం. 4. ప్రహరి: చూ, ప్రాకారము; 5. వంతెన: చూ, సేతువు. 1; 6. రూ—వరుణము. ఉలిమిరి*: చూ, శ్వేతపుష్పము; న. 7. కనుగ్రుడ్డు త్రిప్పుట: చూ, రూ-వలనము. 1; 8. సంక్రమము, చేలకట్ట: చూ, సేతువు. 1; 9. గిండి: చూ, హరివాణము (పాత్రము 8—౧౪); అం. 10: చూ, శస్త్రములు.

వరణసాల బ్రాహ్మణులు, అం: చూ, ఆంధ్రులు. (వీరు ఋగ్వేదులు, ఆశ్వలాయన సూత్రములవారు.)

వరత్ర, సం. వి. ఆ. స్త్రీ. 1. = వాఁలు తోలుచీలిక: కక్ష్యా. న్ధి, వర్ధి-వర్థి. (తె.)—టంగు-తంగు, టంగువాఁలు—తంగువాఁలు, తట్టము, పొట్టపట్టెడ, వారు-వాఁలు. తద్వి.—చెక్కటకు.-(తె.)—చివ్వు, చెక్కు; 2. ఏనుఁగు నడిమి తోలుమోకు: చూ, సూత్రము. 1. (హస్తి.)

వరద, సం. వి. ఆ. స్త్రీ. 1. పెండ్లికానిపడుచు: చూ, స్త్రీ; దే. వి.(1) రూవఱత-వఱతి-వఱద-వఱవ-వట్టు: చూ, వెల్లువ.

వరదాభయము, అం: చూ, నృత్తహస్తములు.

వరదారువు, సం. వి. ఉ. పుం: చూ, శాకోటము*.

వరదుఁడు, సం. విణ. 1. కొడుకులకు నిండుభాగము నిచ్చెడువాఁడు: చూ, సమర్థుఁడు. 2; 2. మిగుల దయాళువు: చూ, సురతుఁడు; శి: చూ, సహనుఁడు.

వరను, దే. వి: చూ, రూ—వరఁకు 1.

వరపట, దే. ద్ర: చూ, వెలపట.

వరపు, దే. వి. వానలేమి: చూ, రూ—వఱపు.

వరబడి, దే. వి. కఱవు: చూ, వఱపు.

వరమధ్యకపోతఃశ్వో మయూరాత్, న్యా. రేపటినెమలికంటె యిప్పటి పావురముమంచిది. ఉదా:-బంగారపునాణెములభించడముసందేహముగానున్నపుడు, వెండినాణెములభించడము మంచిది.

వరము, సం. వి అ. న. 1. కుంకుమపూవు: చూ, వహ్ని శిఖము. 1; 2. ఇంచుక ప్రియమైనది. (అవ్య. అనికొందఱు); పుం. 3. కోరిక: చూ, వాంఛ; 4.వరించుట: చూ, వరణము. 1; 5: చూ, నిధులు; 6. చల్లగడ్డ*: చూ, శతమూలి; విణ. 7. రూ-వర్యము-వరేణ్యము. శ్రేష్ఠమైనది: చూ, శ్రైష్ఠ్యము.

వరయితా, సం. వి. ఋు. పుం, 1. తండ్రి: చూ, సవిత. 2; 2. మగఁడు: చూ, సామి. 2.

వరలు, వా. వి. 1: చూ, ధాన్యము; అ. క్రి. 2. ఒప్పు, ఒప్పిదమగు, రవణించు.

వరద, దే. వి. నీటికాలువ, పా, 2, ఆ: చూ, వాహసము. 2. (చూ, వది.)

వరవర్ణిని, సం. వి. ఈ. స్త్రీ: చూ, రూ—వరవర్ణిని. 1.

వరవర్ణి, సం. వి. ఈ. స్త్రీ. కుష్ఠమనెడు గ్రంథ్యము: చూ, సౌగంధ్యము (రాజార్హము. 1.)

వరవర్ణిని, సం. వి. ఈ. 1. ఈలువుటాలు: చూ, స్త్రీ; 2. పసుపు: చూ, వర్ణము. 6; 3. గోరోజనము: చూ, సౌగంధ్యము. (రాజార్హము, రోచన. 1—33); 4: చూ, లక్క; 5. ప్రేంకడము*:చూ, సన్నకద్రువు; 6. ఫలవృక్షము: చూ, వృక్షము.

వరవు, వై. వి. రూ-పరవుఁడు. = భరట. 1. దాసుఁడు: చూ, సేవకుఁడు; 2. దాసి. ద్వి. హరిశ్చ. 2. భా: చూ, బానిస.

వరవుఁడు, వై. వి.=భరట: చూ, వరపు. 1.

వరవుడము, వై. వి=: చూ, వరపు. 1—2.

వరవృద్ధుఁడు, సం. వి. అ. పుం: చూ, శివుఁడు.

వరహా, వై. వి.=వరాహము: రూ-వరా. వరహాముద్రగల బంగారు నాణెము. య. 1, ఆ. 2. 28: చూ, లోహము. 1—ఱ—(ఎ). తద్వి.— పూలవరహాకు.—పూలవరాహా—పూలవరా, పూలి. (కఱకువరహా = 4. రూ; పూల వరహా=3 1/2 రూ.)

వరహావతారము, అం: చూ, అవతారములు.

వరా, వై. వి.=వరాహః: చూ, రూ—వరహా.

వరాంగకము, సం. వి. అ. న. 1: ఉత్కటము, గంధవల్కలము, గుడత్వక్కు—గుడత్వచము, చోచము—చోదము, త్వక్పత్రము, త్వచము—త్వక్కు, పత్రము, భృంగము, రుచకము, వరాంగము, వల్కము. (తె.)-లవంగపుపట్ట*: (చూ, బెరడు); విణ. 2. శ్రేష్ఠమైన అంగములు గలది.

వరాంగన, సం. వి. ఆ. స్త్రీ. 1: చూ, శ్రీతాళము*; 2. ఉత్తమస్త్రీ: చూ, స్త్రీ.

వరాంగము, సం. వి. అ. న. 1. తల: చూ, శిరము; 2. ఆలు మగలగుఱి: చూ, భగము. 12; 3. గుద్ద: చూ, ముడ్డి; 4. మగగుఱి: చూ, శిశ్నము; 5: చూ, వరాంగకము. 1.*; 6: చూ, హస్తి.

వరాంగి, సం. వి. ఈ. స్త్రీ. పసుపు: చూ వర్ణము. 6.

వరాకము, సం. వి. అ. న. పెద్దకత్తి: చూ, హేతి. 4(ఋష్టి.2.)

వరాకుఁడు, సం. విణ. పేరులేనివాఁడు.

వరాటకము, సం. వి. అ. పుం. 1: రూ-వరాటిక-వరాటము, వణము, శ్వేత: కపర్దము. (తె) గవ్వ: (చూ, సంకు. 1.); 2. రూ-వరాటిక. తామరదుద్దు: చూ, సహస్రపత్రము; 3. మోకు: చూ, సూత్రము. 1.

వరాటము, సం. వి, అ. పుం: చూ, వరాటకము. 1; అం. 2: చూ, దేశములు.

వరాటి, సం. వి. ఇ. పుం. 1. ముతకబట్ట: చూ, వస్త్రము; అం. 2: చూ, రాగాంగములు. (ఉపాంగము), (అలగము. 9.), (చూ, స్వరము 2.)

వరాటిక, సం. వి. అ. పుం: చూ, వరాటకము. 1—2—3.

వరాట్యుపాంగములు, అం: చూ, అంగము. 9.

వరాడి, అం: చూ, భిన్నపంచమజభాషలు.

వరాడె బ్రాహ్మణులు, అం: చూ, కపూరియె బ్రాహ్మణులు.

వరాననుఁడు, సం. విణ. శ్రేష్ఠమైన ముఖముగలవాఁడు: చూ, ఉత్తమాంగుఁడు.

వరాపర, సం. వి. ఆ. స్త్రీ. తీఁగెచిట్టికూర*: చూ, వృక్షము. (భండీరము. 2.)

వరారోహ, సం. వి. ఆ. స్త్రీ. 1. ఉత్తమస్త్రీ: చూ, స్త్రీ; 2 పెద్ద పిఱుఁదులుగల ఆఁడుది: చూ, స్త్రీ; 3. ఉపరతియందాసక్తి గల యాఁడుది: చూ, స్త్రీ; 4 ఆఁడుది: చూ, స్త్రీ.

వరారోహి, సం. వి. ఈ. స్త్రీ. కొబ్బరి*: చూ, స్కంధఫలము.

వరారోహుఁడు, సం. వి. అ. పుం. 1. మావటివాఁడు: చూ, హస్త్యారోహుఁడు; 2. గుఱ్ఱపురౌతు: చూ, సాది. 1.

వరాశి, సం. వి. ఇ.: పుం. 1. రూ-వరాసి : చూ, వరాటి. 1; 2. శ్రేష్ఠమైనకత్తి: చూ, హేతి. 4. (ఋష్టి. 2.)

వరాశ్రయము, సం. వి. అ. పుం. పూలగురివెంద*: చూ, శ్వేతపాకి.
వరాసవ, సం. వి. ఆ. స్త్రీ. గురివెంద*: చూ, శ్వేతపాకి.
వరాసి, సం. వి. ఇ. పుం: చూ, వరాశి. 1—2.
వరాహకర్ణి, అం; చూ, రూ-వారాహకర్ణి.
వరాహఘాతకము, ఆం: చూ, వ్యానకరణ బంధములు.
వరాహపుచ్ఛము, సం. వి. అ. పుం. న. పందితోఁక: చూ, వాలము. 1.
వరాహపుటము, అం. అరగఱిము వెడల్పులోఁతు పొడవుగల గుంటనుదీసి యౌషధమును మూఁకుడులోఁబెట్టి విధిప్రకారము పుటముపేయుట: చూ, పుట (ళ) ములు.
వరాహము, సం. వి. అ. పుం. 1. పంది: చూ, సూకరము; 2. = వరాహా—వరా: చూ, వరహా; 3. ముస్తె*: చూ, హరిత (ముస్తకము 1); 4. కొండ: చూ, పర్వతము; 5. కోఁతి: చూ, వానరము; అం. 6: చూ, వృత్తము. 1. (మ, న, న, న, న, న, న, స, గగములు. 10-16 యతులు. 26. ఛందస్సు.); 7: చూ, వరహావతారము. 8: చూ, ఆసనములు.
వరాహమూర్తి, సం. వి. ఇ. పుం: చూ, అగ్నిజిహ్వుఁడు.
వరాహవర్ణి, సం. వి, ఈ. స్త్రీ. పెన్నేరు*: చూ, వారాహకర్ణి.
వరాహి, సం. వి ఈ. స్త్రీ. 1. ఆఁడు ఱొరఁబిచ్చుక: చూ, శకుంతి (పిచ్చుక. ఎ.); 2. ఆఁడుపంది: చూ, సూకరము.
వరాహుఁడు, సం. వి. అ. పుం: చూ, విష్ణువు. 1.
వరాళకము, సం. వి. అ. పుం. 1. కలివి*: చూ, సామ్ల పుష్ప ఫల; న. 2. లవంగపుచెట్టు*: చూ, శ్రీ సంజ్ఞము (లవంగము)
వరాలి,(ళి), సం. వి. ఇ. పుం. 1. చందమామ: చూ, హిమాంశువు; అం. 2: చూ, వరాటి; 3: చూ, స్త్రీ రాగములు.
వరి, సం. వి. ఈ. స్త్రీ. 1. పిల్ల పీఁచర*: చూ, శతావరి; వై. వి. (1.) = బలి. పన్ను: చూ, సిస్తు. 1; బ. (2) శాలిధాన్యము: చూ, ధాన్యము; (3) శాలియను సస్యము. రసి. 1. ఆ, 48 (నిలువునగల వరి): చూ, సస్యము; వా. (4) పన, పనమీఁదనున్న భాగము; (5) రాసి. వడ్లగింజల సమూహము; (6) మండె, ఎగురఁబోయని భాగము; (7) మేలురాసి, ఎగురఁబోసిన వడ్లగింజల సమూహము: చూ. ధాన్యము.
వరించు, సం. స. క్రి. కోరు. రూ-వరియించు: చూ, వాంఛించు,
వరిక, దే. వి. ఒకపిట్ట: చూ, పక్షి.
వరిగ, వై. వి. = వరక చూ, రూ—వరగ.
వరిగలు, వై. వి. బ. = వరక; చూ, రూ—వరగలు.
వరిగుండము, వై. వి. నీటిబూతము. (నీటిపిల్లిఅని కొందఱు.)
వరిపొట్ట, వా. విఁ చూ, పొటకఱి.
వరిబీజము, దే. వి: చూ, వట్టవాఁపు.
వరిమడి, వా. వి: చూ, భూమి. 1—ళ౩.
వరిముల్లు, వా. వి. శూకము: చూ, సితాగ్రము.
వరియ, వా. వి. ముల్లుకోల. ఆం, పదా. 5—5: చూ, సిక్కు.
వరియించు, సం. స. క్రి: చూ, రూ—వరించు.
వరివసితుఁడు, సం వి‌ణ రూ—వరివస్యితుఁడు—వరివసితుఁడు: చూ, సేవితుఁడు.
వరివస్య, సం. వి. ఆ. స్త్రీ: చూ, సేవ. 1.
వరివస్యితుఁడు, సం. వి‌ణ: చూ, రూ—వరిసితుఁడు,
వరివస్సితుఁడు, —పై.—
వరిష్ఠము, సం. వి. అ. న. 1. మిరియము: చూ, శ్యామము. 2; 2. రాగి: చూ, లోహము. 1; 3. కురువేరు*: చూ, హ్రీబేరము; పుం. 4: చూ, తీతువు; వి‌ణ. 5. మిక్కిలి యురువైనది. అర్ఘ్యము: చూ, శ్రైష్ఠ్యము; 6. మిక్కిలి వరమైనది; 7. ఎగయునది.
వరిష్ఠుఁడు, సం. వి‌ణ. 1. మిక్కిలి గొప్పయైనవాఁడు: చూ, హేమాహేమీలు; 2. మిక్కిలి శ్రేష్ఠుఁడు: చూ, శ్రేష్ఠుఁడు.
వరిష్ణువు, సం. వి‌ణ. (ఉ.) కదలనిది: చూ, స్థావరము. 1.
వరీయస్సు, అం: చూ, యోగములు.
వరీయుఁడు, సం. వి‌ణ. 1: చూ, శ్రేష్ఠుఁడు; 2. మిక్కిలి శ్రేష్ఠుఁడు: చూ, శ్రేష్ఠుఁడు; 3. మిక్కిలి ప్రాయపువాఁడు: చూ, వయసువాఁడు.
వరుఁడు, సం. వి. అ. పుం. 1: (తె.)—పెండ్లికొడుకు—పెళ్లికొడుకు; 2. మగఁడు: చూ, సామి. 2; 3. జేఁడు: చూ, స్వామి. 1; వి‌ణ. 4: చూ, శ్రేష్ఠుఁడు.
వరుగు, దే వి. 1. ఎండవేసిన ఉసిరిక వంగ దోస కాసర బుడుమ ఉన్తెలోనగునవి. వట్టు, వత్త. తద్వి.-ం. పులియఁబెట్టిన వరుగునకు:— ఒరుగు. పులివరుగు; 2. ఒకానొక గ్రద్ద. ఆము. 6, ఆ: చూ, హరివాహనుఁడు; 3. సర్ప జాతికిఁగల ఒకానొక గుఱుతు.
వరుగుఁజేఁప, దే. వి. కరవాడు: చూ, మత్స్యము. 1. ళ. (ఉప్పుఁజేఁప అని కొందఱు.)
వరుజు, దే. వి. మడిగనిమ: చూ, సేతువు. 1.
వరుటము, సం. వి. అ. పుం. 1. లోమెడ: చూ, శిరము. 1; 2 తలుపుగడియ: చూ, విష్కంభము. 2.
వరుణపాశకము, సం. వి. అ. పుం. తంతునాగము: చూ, సోరంగి (మత్స్యము. 1—ఎ.)
వరుణపాశము, అం: చూ, అస్త్రములు.
వరుణము, సం. వి, అ. పుం. 1. రూ-వరణము. ఉలిమిరి*: చూ, శ్వేతపుష్పము; 2: చూ, విరజాజి*; 3. నీరు: చూ, సలిలము; 4. దినముయొక్క పదునాలవ భాగము: చూ, వాసరము (దినభాగములు); 5. వరుణపర్వతము: చూ, హిమాలయము (పర్వతము); అం. 6: చూ, మేఘములు.
వరుణశిఖ, అం: చూ, శిఖలు.
వరుణసుత, సం.వి. ఆ. స్త్రీ. యమునిభార్య: చూ, స్వాతి. 1 (భార్య. 1.)
వరుణసూరణ, సం వి. ఆ. స్త్రీ. పుల్లబచ్చలి*: చూ, హీల మోచి (బచ్చలి.) వరుణసూరణము ఆని కొందఱు.)
వరుణాత్మజ, సం. వి. ఆ. స్త్రీ. కల్లు: చూ, సుర. 2.
వరుణాత్మజుఁడు, సం. వి. అ. ఇంద్రునిసారథి: చూ, సారథి.
వరుణుఁడు, సం. వి. అ. పుం. 1. అంబువుఁడు, అంబు

భూషణుఁడు, అప్పతి, ఆభీలుఁడు, ఉడుపుఁడు, ఉద్దాముఁడు, కార్దమి, కార్దముఁడు, కాలీశుఁడు, కుండలి, కేశి, కేశుఁడు, జంబుకుఁడు, జలేంద్రుఁడు, జలేశుఁడు, దుందుభి, పాశి, పాశ్చాత్యుఁడు, ప్రచేతసుఁడు—ప్రాచేతసుఁడు—ప్రచేతుఁడు, మేఘనాథుఁడు, యాదఃపతి—యాదసాంపతి — యాదోనాథుఁడు, లోకమాత, వ. (తె.)—ఏటిబోటి మగల యెకిమీఁడు, కడలిజేఁడు, జడిసామి, త్రాడుదాలుపు, నీటిజేఁడు-నీళ్ళజేఁడు, పడమటిదొర, పడమటి వంకజేఁడు, మేటినీరు చూలి మెయిదాలుపులసామి, మేనుతాలుపులసామి, మెయిలుజేఁడు, మొసలిగుట్టుపులౌతు, వల్లెతాలుపు—వల్లెతాల్పు, వల్లెత్రాడు గలాఁడు, వాననెచ్చెలి; అం 2: చూ, దిగధిపతులు; 3: చూ, ఆదిత్యులు; 4: చూ, వసువులు.

వరుమానము, వా. వి: చూ, వచ్చుబడి.

వరువడి, దే. వి: చూ, విధము 1. ఆం, భా. ద్వి. 174.

వరువాత, నైై. ద్ర. =: చూ, రూ-వఱువాత-వఱువాత.

వరుస, దే. వి. 1. పఙ్క్తి: చూ, శ్రేణి. 1; 2. పరంపర: చూ, వెల్లి. 4; 3: చూ, విధము. 1. జై. 7. ఆ. 142: 4. పాలు పంచ. నా. 1, ఆ: చూ, వంతు. 5; 5. బంధుత్వక్రమము. ఉ, రా. 4, ఆ. 216; 6. సామ్యము. రాఘు. 1. ఆ: చూ, సమానము. 2; 7. క్రమము. భార. అశ్వ. 1, ఆ: చూ, వరుస. 3.

వరుసమొగ్గరము, అం. దండవ్యూహము: చూ, వ్యూహము.

వరూధము. సం. వి. అ. న. 1. కవచము: చూ, వారవారణము; 2. ఇల్లు: చూ, సదనము. 1; పుం. 3. చక్రరంధ్రములఁ జొప్పించెడునెమ్ములు; 4. రథము మీఁది పులితోలు లోనగువాని కప్పు.

వరూధిని, సం.వి.ఈ.(స్త్రీ). 1. దండు: చూ, సేన. 1; 2. మను చరిత్రమునం దుదహరించిన వరూధిని యను దేవతా(స్త్రీ): చూ,(స్త్రీ); 3. పితృదేవతల లోకము: చూ, లోకములు.౧౧.

వరేణ్యము, సం. విణ. ముఖ్యము: చూ, శ్రేష్ఠ్యము.

వరేణ్యుఁడు, సం. విణ. ముఖ్యుఁడు: చూ, శ్రేష్ఠుఁడు.

వరోషమాణి, సం. వి. న్. న. ముండమోయుటకు గుఱుతు: చూ, లఱుణము. 1.

వరోలము, సం. వి. అ. పుం: చూ, వరట. 2.

వర్గము, సం. వి. అ. పుం. 1. అధ్యాయము: చూ, సర్గము 1. (సంపుటము.3); 2. తెగ, వర్గువు, సజాతీయ సమూహము; (తద్వి.—౧. అరిషడ్వర్గములకు;—చూ, అరివర్గములు).

వర్గు, సం. వి. ఉ. పుం. 1. పేరువరుసగా వ్రాసినలెక్క: రూ-వర్గువు; 2. క్షేత్రములపరిమితి లోనగువానికిఁ గట్టెడులెక్క: రూ-వర్గువు, వర్గుమూలము; 3. కొన్నిరకముల జంత్రీలు: రూ-వర్గువు.

వర్గువు, —నై,—; 1: చూ, వర్గము. 2. ఆం. భా. ద్వి. 100.

వర్చటి, సం. వి. ఈ.(స్త్రీ) 1. వ్రీహిధాన్యము: చూ, స్తంబకరి (ధాన్యము); 2. పణ్య(స్త్రీ): చూ, (స్త్రీ).

వర్చస్కము, సం. వి. అ. పుం. న. మలము: చూ, విష్ఠ.

వర్చస్సు, సం. వి. స్. న. 1. కాంతి: చూ, వెలుతురు. 1; 2. మంట: చూ, వహ్ని.1; 3. రూపము: చూ, సౌందర్యము; 4: చూ, వర్చస్కము; పుం. 5. చంద్రునికొడుకు: చూ, సూనుఁడు.

వర్జనము, సం. వి. అ. న. 1. విడుపు: చూ, విమోచనము; 2. ఈవి: చూ, స్పర్శము. 3; 3. చంపుట: చూ, హింస. 1.

వర్జనీయము, సం. విణ. వర్జింపఁదగినది: చూ, హీనము. 3.

వర్జించు, సం. స. క్రి. (పరివర్జించు): చూ, విసర్జించు.

వర్జితము: సం. విణ. వర్జింపఁబడినది: చూ, హీనము. 3.

వర్జితములు, అం: పరాన్నము, పరశయ్య, పరవస్త్రము, పరదార. (4).

వర్ణు, వా. వి: పాయ్యము, యౌతనము, యౌతవము: చూ, మూనము. 1.

వర్ణ్యము, సం. వి.అ. న. 1. విడువఁదగిన దోషయుక్తకాలము; విణ. 2 విడువఁదగినది: చూ, హీనము. 3.

వర్ణకము, సం. వి. అ.పుం. న. 1. చందనము: చూ, వాసన. 1; 2. చందనము లోనగువాని పూఁత: చూ, సమాలంభము.1; పుం. 3. తెలుపులోనగు వన్నె: చూ, వర్ణము. 6; 4.(ఆంధ్ర వ్యాకరణమునందు) ప్రత్యయము: పుం. 5. తిల*: చూ, శ్రీమాన్ (నువ్వులు).

వర్ణకారిక, సం. వి. ఆ. స్త్రీ: చూ, రంగవల్లి.

వర్ణకుఁడు, సం. వి. అ. పుం. బట్టువాఁడు: చూ, వంది.

వర్ణచతుష్కము, అం: స్థాయీవర్ణము, ఆరోహివర్ణము, అవరోహివర్ణము, సంచారివర్ణము (4).

వర్ణచతుష్టయము, అం: (చూ, మనుష్యవర్ణములు) బ్రాహ్మ, క్షత్రియ (రాచ), వైశ్య, శూద్రులు (4). (శూద్ర=కృష్ణము)

వర్ణచిత్రాది, సం. వి. ఇ. పుం. ఏనుఁగుమీఁది చిత్రకంబళి: చూ, సాళూకము రల్లకము. ౨)

వర్ణతాళము, అం: చూ, జన్యతాళములు.

వర్ణదము, సం. వి. అ. న. మలయ పర్వతమునందుఁ బుట్టిన పీత చందనము: చూ, వాసన. 1.

వర్ణనము, సం. వి. అ. పుం: చూ, స్తోత్రము.

వర్ణపుష్పము, సం. వి. అ. పుం. వన్నె*: చూ, మొగలి.

వర్ణభిన్నము, అం: చూ, జన్యతాళములు.

వర్ణపుష్పి, సం. వి. ఈ.(స్త్రీ): చూ, వర్ణపుష్పము*.

వర్ణమర్థిక, అం: చూ, జన్యతాళములు.

వర్ణమాల, సం. వి. ఆ.(స్త్రీ). అచ్చులు హల్లులు వీని క్రమము: చూ, మాతృక. 4.

వర్ణమాల నభ్యాసము చేసినవారు, అం: చూ, ఉపదేశకులు.

వర్ణము, సం. వి.అ.పుం. న. 1. అ, అచ్చు, అక్షరము. (తె.)—అ, అక్కరము, అచ్చరము, అత్తు, వ్రాయి. తద్వి.—౧. రవర్ణమునకు:— రేఫము. (తె.)— వలపలగిలుక; ౨. చూ, తలకట్టు. 5.); ౩. ముక్కుతో పలుకఁబడు అక్షరమునకు:— అనునాసికము, జిహ్వోష్ఠి; ౪. ప్రకృతి ప్రత్యయాదులతోఁ జేరెడి యక్షరము:— అనుబంధము; ౫. అకారము, అత్తు; లఘ్వక్షరము:-అగురువు; ౬. ప్రాణాక్షరము, (సం.)—అచ్చు. (తె.)—అచ్చులు. (ఇత్యాది);

2. బంగారు: చూ, లోహము. 1; 3. రూపము: చూ, సౌందర్యము; 4.చందనాదులపూత: చూ, సమాలంభము.1. తద్వి.—వస్త్రమునకువేయు రంగునకు:—(తె.)-అద్దకము; 5. భేదము: చూ, వేఱుపాటు; పుం. 6.=వన్నియ-వన్నె. (సం.)—ఛాయ, రంగము, రాగము, రూపము. (తె.)—ఛాయ, జిగి, డాల్-డాలు, బచ్చెన, రంగు, వన్నియ-వన్నె. తద్విశేషములు—౧. వర్ణములు:—హరితము (ఆకుపచ్చన), రక్తము (ఎఱుపు), శుక్లము (తెలుపు), కృష్ణము (నలుపు). పీతము (పసుపు); ౨ అయిదురంగులకు:—(తె.)—పంచవన్నియ-పంచవన్నె; ౩. ఆకుపచ్చనకు:—పలాశము-పాలాశము, హరితము-హరిత్తు. (తె.)—ఆకుపచ్చ—ఆకుపచ్చన, పసిమి, మదుపు; (విణ.) (౧) పలాశము—పాలాశము, హరిణి, హరితము-హరిత్తు. (తె.)-ఆకుపచ్చ-ఆకుపచ్చన; ౪. ఎఱుపునకు:-అంగారము, అరుణము, అరుణిమ, కోకనదచ్ఛవి, కౌపీనము, గౌరము, తామ్రము, ధాతువు, రక్తము, రక్తిమ-రక్తిమము, రోహితము-లోహితము, లౌహిత్యము, వనము, శోణము, శోణిమ-శోణిమము (తె.)—ఎఱుపు-ఎఱ్ఱ-ఎఱ్ఱన, కావి, కెంజాయ. కెంపు, గవరన, జాజు. జాదు, జేగుఱు-జేవుఱు,జొత్తు,తొగరు-తొవరు, తోఁపు, బొమ్మంచు, (౧) ఎఱ్ఱనిది:-(విణ.) కషాయము, కోకనదచ్ఛవి, గౌరము, తామ్రము, రక్తము, రాగి, రోహితము—లోహితము, శోణము. (తె.)—ఎఱు-ఎఱ్ఱ-ఎఱ్ఱన, కెంపు, జేగుఱు-జేవుఱు, తొగరు-తొవరు, బొమ్మంచు, లాలు, విడి; (౨) (తె.)—ఈదా-ఈదారంగు; (౩) తెలుపుమించిన యెఱుపునకు:—అరుణము, అవ్యక్తరాగము, ఉపసర్గము, పాటలము. (తె.)-ఇంచుకయెఱుపు, పయ్య-పయ్యె, పల్ల, పస్పె, పాల, పాలవన్నె, లేఁతయెఱుపు. (విణ.) పాటలము. (తె.)—పయ్య-పయ్యె; (౪) నలుపు మించఁగలసిన ఎఱుపు.-కృష్ణలోహితము, ధూమలము, ధూమ్రము; (విణ.)-కృష్ణలోహితము, ధూమలము, ధూమ్రము; (౫.) పసుపుమీఱిన యెఱుపునకు.- అరుణము, కడారము, కద్రువు, కపిలము, కపిశము, కబిలము, కవిల, కాంచనీయ, గౌరము, పింగము, పింగళము, పిశంగము. (తె)—గోరచనము-గోరజనము—గోరజిము—గోఅజిము, పల్ల, పల్లకమ్మ, పసిమి, పస్పె, మాదవళము-మాదళము-మాదావళము-మాదావళి; (విణ.) అరుణము, కడారము, కద్రువు, కపిలము, కపిశము, పింగము-పింగళము, పిశంగము; (౬) మిక్కిలి యెఱుపు.-మంజిష్ఠ. (తె.)—పెంకి; (౭) (విణ.)— కాషాయము—కాషాయి; (౮) (విణ.)—కౌసుంభము—కౌసుంభి. (తె.) —చెందిరిక-చెంద్రిక; (౯) (తె.) - చెంగావి; (౧౦) లత్తుకచే ఎఱ్ఱనైనది.- పల్లవితము. (వి) పల్లవము; (౧౧).-(తె.)నీరు కావి-నీర్కావి; (౧౨) (తె.)—జాఫరా—జాబరా; (౧౩) (తె.)-తోఁపు; (౧౪) (తె.)—చందురకావి—చందురుకావి—చంద్రకావి; (౧౫)అవయవముల యెఱుపు:-అంగరాగము; (౧౬) మేనియెఱుపు:—అంగరాగము; ౫. తెలుపునకు:—అమలినము, అర్జునము, అవదాతము, అవలక్షము, ఉజ్జ్వలము, క, గౌరము, ధవళము-ధవళిమ-ధవళిమము, పాండరము-పాండురము-పాండిమ—పాండిమము-పాండువు, రూపము, వర్ణము, వర్ణిక, వలక్షము-వళక్షము, విశదము, శుక్లము, శుచి, శుద్ధము, శుభ్రము, శ్వేనము, శ్వేతము, సితము, స్వచ్ఛము, హరిణము. (తె. ప.)—తెల్లన, తెల్లి—తెలివి, తెలుపు, తెల్లఁదనము, పలుక-పలుకన-పల్కన, వెలరు-వెలి, వెలిక, వెలువెల్ల, వెల్లన, వెల్లి, సఫేదు. (౧) తెల్లనిది. (విణ.) —అర్జునము, అచ్ఛము, అవదాతము, అవలక్షణము, కర్కము, ఖరువు, ధవళము, పాండురము, పాండువు, రజితము, వలక్షము—వళక్షము, గౌరము, శుక్లము, శుచి, శుద్ధము, శుభ్రము, హరిణము, (తె.)—అచ్ఛము, తెల-తెల్ల-తెల్లన-తెలి-తెలుపు, బొల్లి, వలిపము-వల్పము-వెలిపము, వెలి-వెల్ల; (౨) నలుపుయెక్కువగాఁగల తెలుపు:— వి. కల్మాషము; (విణ.) —కల్మాషము; (౩) ఎఱుపుయెక్కువగాఁగల తెలుపు — కషాయము; (౪) పసుపుమించిన తెలుపు.-(తె.) (వి.) పుల-పుల్ల, (తె.) (విణ) పుల్ల; (౫) తెలుపు లోనగువన్నె.-వర్ణకము, వర్ణిక; (౬) పసుపుతోఁగూడిన తెలుపు - హరిణము; (౭) (వి.) ఈషత్పాండువు, ధూసరము. (తె.) బూడిదరంగు, మసర. (విణ.) ధూసరము. (తె.)—మసర; (౮) నలుపునకు.-అసితము, కల్మషము-కల్మాషము, కార్ష్ణ్యము, కాలము, కాలిక, కృష్ణము, ధ్యామము, నీలము, నీలిమ-నీలిమము, నైల్యము, మేచకము, శ్యామము, శ్యామలము, శ్యామిక. (తె.)-కందు, కప్పు, కఱ—కఱియ—కట్ట, కఱి—కట్టి, కసీసము, కసుఁగందు, కారియ—కాఱియ—కారు, కావిరి, కుమ్మర, చామ, చామనచాయ, చామనము, నల—నల్ల—నల్లన, నల్లఁదనము, నలుపు మకిల, మయిల-మైల, మసి, మాఁగుడు, మాయి. (౧) నల్లనిది.—అసితము, కల్మషము-కల్మాషము, కాలము, కృష్ణము, ధ, నీలి, మలినము, మేచకము, రామ, శితి, శ్యామము, శ్యామలము, (తె.)—కటి—కటియ, కసీసము, నలుపు, నల్ల; (౨) ఎఱుపు యెక్కువగాఁగల నలుపు -జోనళము-జోనాళము. (విణ.)-జోనళము—జోనాళము; (౩) మిక్కిలి నల్లనిది.—(తె.) సురమాయి; (౪) ఇంచుక నలుపునకు.—(తె.) మసక—మసకన; ౭. పసుపునకు.- అవదాతము, అగ్నిశిఖము, ఉమ, క, కంబరము, కటంకటేరి, కల్లము, కాంచనము, కాంచని, కాదరి, కావేరి, కృమిఘ్న, క్షీణద, క్షిప, ఖంజ, గౌరము, గౌరి, ఘర్షణి, తమస్విని, త్రియామ, నిశ, నిశాఖ్య (హ్వ), పింజ, పీత—పీతము, వరాంగి, బాల, రజని, వరవర్ణిని

హరిద్ర, హరిద్రాభము. హారిద్రము, హేమరాగిణి. (తె.)-అడఁది—అలఁది–ఆళఁది–హళది–అలిది–అళిది– హళిది, చిక్క-సము, పచ్చ, పచ్చఁదనము, వచ్చన, పస, పసపు-వసుపు, పసపుంజాయ, పసరు, పసరుచాయ, పసిమి-పసిమిడి, పసిరిక. (ఁ) పసుపువర్ణముఁగలది.—అవదాతము. గౌరము, పీతము, బభ్రువు, హరి, హరిద్రాభము, హారిద్రము, (తె.)-తోక్మము, పసపు-పసుపు, పసిరిక. (ఇందుఁగొన్ని పసుపునకును పసుపురంగునకునుగూడఁజెల్లును.); (ఆ) కామకప్రియము, గంధహరిద్రాభము. (తె.) కస్తురి పసుపు; (ఇ) ఎఱుపుమించిన పసుపువన్నెకు.–పింజరము, మాంజిష్ఠము.— (తె.)—పసఱు, పసిమి; (ఈ) ఎఱుపు మించిన పసువు వన్నెకలది:— పింజరము, మాంజిష్ఠము. (తె.)—పసను; (ఉ) ఱాచిపూచికొను పసుపునకు :— (తె.)—ఓలగందము చిఱుబంతి పసుపు; (ఁఇ) (సం.)–వనహరిద్ర. (తె.)— అడవిపసువు, పసపు—పసుపు, పూఁతపసుపు, బండారు; (ఊ) (తె.)—కూరపసుపు; (ఋ) తెలుపుమించిన పచ్చనిది.— పాండరము—పాండురము–పాండువు; (ఎ) బంగారువర్ణముగలది.-వి. వర్ణక. (విణ.) హరి; (ఏ) ఇంచుక పసుపురంగునకు — కులాహము; (ఁఐ) పీతవర్ణమైనది -ఆపీతము; (ఁఁ) పులిరంగునకు.— (తె.) చాఱ-చారిక-చాఱికె; (ఁఒ) గోరోచనవువన్నెకు.— పసిమి; (ఁఓ) మిక్కిలి పచ్చనకు.- (తె) పచ్చ పచ్చన–పచ్చపచ్చన; (ం) చిత్రవర్ణమునకు.— ఏతము, కంబరము, కర్పురము, కల్మాషము, కిమ్మీరము-కిర్మీరము, చిత్రము, పరుషము, విచిత్రము, శబలము. (తె.)-కంబరము, కత్తరి, కప్పరము, బవంతి; (ఁ) చిత్రవర్ణముకలది.-ఏతము, కర్పురము, కలుషము, కల్మాషము, కిమ్మీరము—కిర్మీరము, చిత్రము, విచిత్రము, శబలము. (ఆ) వస్త్రమునందలి చిత్రవర్ణము. (తె.)-పప్పళి; ఁ. చెడ్డవర్ణము కలది.- దుర్వర్ణము; ఁఁ. వర్ణలేశమునకు.—(తె)-నిగ్గు; ఁఁ. కోఁతివన్నెకు.— శ్యావము; ఁఆ. వర్ణాధిక్యమునకు.— (తె.)—కవురు–కౌరు; ఁఇ. (చూ, రంగులు) తద్వి.—ఁ. అద్దకము. (మిగత వానికి: చూ, హరితము. 1.): ఐ. 7: చూ, వర్ణచతుష్టయము; 8: చూ, స్తుతి; 9. యశము: చూ, సమాఖ్య. 1; 10. గుణము: చూ, స్వభావము; 11. ఏనుఁగుమీఁదఁబఱచెడు కంబళము: చూ, రల్లకము; 12. మూఁత: చూ, స్థగనము; 13. కాంతి: చూ, వెలుతురు. 1; 14. సంగీతమందలి రాగము (గీత): చూ, స్వరము. 2; 15. కులము: చూ, సంతతి. 1; అం. 16: చూ, వర్ణములు. 3; 17: చూ, అష్టాదశపదార్థములు; స. 18. నాలుగు: చూ, మూఁడునొకటి.

వర్ణములు, అం. 1: చూ, వర్ణము, 6-ం; 2: చూ, వర్ణచతుష్టయము; 3. వర్ణము, అనువర్ణము, చిత్రవర్ణము (3.); 4: చూ, వర్ణము. 14.

వర్ణయతి, అం: చూ, జన్యతాళములు.

వర్ణలేఖ, సం. వి. ఆ. స్త్రీ: లేఖిని.

వర్ణలోపము, వా. వి. (ఉదా:— భోజనమ్ = బోజనము. ఇట జకారమునకు లోపము. తామరసమ్ = తామర. సకారమునకు లోపము. కాళహస్తి=కాళాస్తి. ఉజ్జయని=ఉజ్జని. జయ = జా-జే. ఇత్యాది.)

వర్ణవతి, సం. వి. ఈ. స్త్రీ. వసుపు: చూ, వర్ణము. 6—ఐ.

వర్ణవాస్తుకము, సం. వి. అ. పుం. కొయ్యతోఁటకూర*: చూ, శాకిని. 2. (మారిషము. ఐ.)

వర్ణవిభాగము, అం: చూ, కవర్గము.

వర్ణవుఁడు, సం. విణ. వంటవాఁడు: చూ, సూపకారుఁడు.

వర్ణవ్యత్యయము, వా. వి. (ఉదా:—శుచిః = చిచ్చు, కక్షిః = చంక ఇత్యాది.)

వర్ణాగము, వా. వి. (ఉదా:—రథః = అరదము, ఇచట 'అ' యాగమము. దేవః-దేవర. ఇట 'ర' యాగమము ఇత్యాది.)

వర్ణాటము, సం. వి. అ. పుం. 1. సంగీతము: చూ, స్వరము. 2; 2. ఆఁడుఁదాని బ్రతుకు: చూ, స్థితి. 5.

వర్ణాటుఁడు, సం. వి. అ. పుం. 1. గాయకుఁడు: చూ, సీకారి; 2. చిత్రకరుఁడు: చూ, శిల్పులు (ముచ్చి, రంగాజీవుఁడు.); 3. ఆఁడుదానివలన బ్రదుకువాఁడు.)

వర్ణి, సం. వి. న్. పుం. 1. బ్రహ్మచారి; చూ, వటువు; 2: చూ, వర్ణాటుఁడు. 2; 3: చూ, వ్రాఁతకాఁడు; 4. దండ కాషాయ కమండలజడలు ధరించి బ్రదికెడువాఁడు: చూ, సన్యాసి; 5, మూర్ఖుఁడు: చూ, స్తబ్ధుఁడు; 6. రమ్యము: చూ, సౌందర్యము; ఈ. స్త్రీ. 7. కందులు: చూ, సురాష్ట్రజము, స్తంబకరి. (ధాన్యము. ఐ. ఐం.)

వర్ణించు, సం. స. క్రి. పొగడు: చూ, స్తుతించు.

వర్ణిక, సం. వి. ఆ. స్త్రీ. = వన్నియ-వన్నె. 1. తెలుపులోనగువన్నె. రూ—వర్ణకము: చూ, వర్ణము—6—ఇ-(ఇ): 2. బంగారువన్నె: చూ, వర్ణము. 6-ఉ-(ం.)

వర్ణికర్ణిక, సం. వి. ఆ. స్త్రీ. మద్ది*: చూ, సాలము. 3.

వర్ణితము, సం. విణ. స్తుతింపఁబడినది: చూ, స్తుతము.

వర్ణిలింగి, సం. వి. న్. పుం. తాఁటదమ్మఁడు: చూ. సన్యాసి.

వర్ణుఁడు, సం.వి.అ.పుం. కొమారుఁడు: చూ, సూనుఁడు.1.

వర్తకము. సం. వి. అ. పుం. 1. (వి. పు. 7. ఆ.) కలాయనము, వణిక్కు — వణిజ్య. వాణిజ్యము, వ్యవహారము, వ్యాపారము, సార్థవాహము. (తె)—బెహారము-బేహరము-బేహారము-బేరము-బేవరము. తద్వి -ం చిల్లరబేరమునకు.-(తె.)—మాఱుబేరము; ఆ. (తె.)–అడిసాటా, తఱుగు బేరము. (చూ, సార్థవాహము.); 2. మీనవల్లంకి; చూ, వర్తిక. 1; 3. గుఱ్ఱపుగొరిసె: చూ, వింఖము; 4. ఒకానొక లోహము: చూ, లోహము. 1—ంఒ.

వర్తకుఁడు, సం. వి. అ. పుం. 1: చూ, సార్థవాహుఁడు. 1: 2. ప్రవర్తకుఁడు. (తె.)—నడపువాఁడు.

వర్తనము, సం. వి. అ. న. 1. ప్రవర్తనము, నడవడి, చూ,

సమయము. 2; 2. జీవనము: చూ, వృత్తి. 2; 3. వర్తులము. కుఱుచ: చూ, హ్రస్వము. 1.

వర్తని, సం. వి. ఈ. స్త్రీ. 1. రూ-వర్త్మని-వర్త్మము. త్రోవ: చూ, మార్గము. 1; 2. కాలిజాడ: చూ, సూచన. 1; 3. కదురుబిళ్ళ: (చూ, తర్కు-వు): 4. కనుబెప్ప: చూ, బెప్ప.

వర్తనుఁడు, సం. విణ. 1. పొట్టివాఁడు: చూ, వామనుఁడు. 2; 2. వర్తించువాఁడు: వర్తి.

వర్తమానకాలము, అం. 1. (నడచుతఱి): చూ, కాలత్రయము; 2. శత్రర్థంబుపై నుండు ధాతువు వర్తమానకాల రూపంబు చేరి వర్తమానకాలంబగు. ఉదా.—వండుచున్నాను. మొ.

వర్తమానము, సం. వి. అ. పుం. 1. వృత్తాంతము: చూ, సమాచారము.2; విణ. 2.జరుగుచున్నది వర్తమానకాలము. (దీనికి ధాతువు చివర (చున్న) యుండును); వా. 3: చూ, విద్యమానము; అం. 4: చూ, క్రియాకాలములు.

వర్తమానార్థకము, అం. (లట్టు) జరుగుచున్న కాలమును తెలుపునది.

వర్తరూకము, సం. వి.అ. పుం. 1. వర్తనీ నది: చూ, హ్రాదిని (నది); 2. కాకిగూఁడు: చూ, సదనము. 1; 3. నీటియూట పాఱుదండ్రము: చూ, వాహసము. 2.

వర్తి, సం.వి.ఇ.స్త్రీ. 1.=వత్తి. దీపపు వత్తి: అన్వాసనము, దశ, వర్తిక. (తె.)—చమురు వత్తి, తిఱి, వత్తి. తద్వి.—ఁ. వర్తిధూపము, (తె.)—ఱేఁదువత్తి: చూ, సాంద్రాణి వత్తి; ఎ. పెద్దయూఁదువత్తి. (తె.)—వాసన కొడుపు. ఒ. మయినపువత్తి—మైనపువత్తి; 2, దీపమునకు: చూ, స్నేహాళము; 3: చూ, గాత్రానులేపని; 4. అత్తరుబిళ్ళ: చూ, వాసన. 1; (పూసెడువాగర అని కొందఱు) 5. కంటి కాటుక: చూ, చాఁదు. 3; 6. మందుచేయుట; 7. వరుస: చూ, శ్రేణి. 1; 8. బట్ట మొదటి బద్దె: చూ, వత్తె. 2; 9. రణములకువేయు కారపు వత్తి; 10. జాబు: చూ, లేఖ.3; ఔణ. (సం. ఈ. న్.) 11: చూ, వర్తనుఁడు. 2.

వర్తించు, సం. అ. క్రి: రూ-వర్థిల్లు, నటించు, ప్రవర్తించు—ప్రవర్థిల్లు, ప్రవర్తిల్లు, ప్రయోగించు. (తె.)—అగు-అవు-ఔ-అగుమోచు, ఆడు, ఉండు, కలుగు-కల్గు-కలువు, క్రాలు, చాఁగు, జరగు-జరుగు, తవణిల్లు, నడచు-నడుచు, పచరించు-పచారించు-పసరించు, పరఁగు, పరిఢవిల్లు, పొరలు, ప్రబ్బు, మను, మాడు, వర్తిలు-వర్తిల్లు, వఱలు, సాగు. తద్వి.—ఁ. స. క్రి. అనుష్ఠించు, ఆచరించు. (తె.)-నడపు-నడుపు; ఎ. కపటముగా ప్రవర్తించుటకు-నటించు. (తె.)-అనిపించు, టక్కు చేయు; ఒ. జాగరూకతతో వర్తించుటకు:— మెలఁగు-మెలయు.

వరిక, సం. వి. ఆ. స్త్రీ. 1. గాంజికాయము, మీనవల్లిక, రూ-వర్తకము-వర్తికము, వలనక్రమము. (తె.)-మీనవల్లంకి, మీనుల్లంకి, మీలదొంగ, మీలముచ్చు, మీలవల్లంకి, వెలిచియ-వెలిచె—వెల్చె; 2: చూ, వర్ధి*; పుం. 3: చూ, వర్తి. 1.

వర్తికము, సం. వి. అ. పుం. 1: చూ, రూ-వర్తిక. 1.

వర్తితము, అం: చూ, కరణములు.

వర్తిధూపము, సం. వి.అ.పుం. ఱేఁదువత్తి: చూ, వర్తి. 1-ఁ.

వర్తిల్లు, సం. అ. క్రి: చూ, వర్తించు.

వర్ష్ణువు, సం. విణ. (ఱు) కాలమెటిఁగి వర్తించువాఁడు: రూ-వర్తనుఁడు. (తె.)—ఉండువాఁడు. [వృత్తము.5.

వర్తులము, సం. విణ. =వట్ట-వట్టన-వట్టువ. గుండనము: చూ,

వర్తులాభరణము, సం. వి. అ. న: చూ, బవిర, వసు. 5, ఆ: చూ, భూషణము. 2-ఁ-(౨౨). [చూ, బెప్ప.

వర్త్మము, సం.వి.న్.న. 1.దారి: చూ,మార్గము.1; 2.కనుబెప్ప: వర్త్మఁడు, సం. వి. న్. న. 1. తెరువరి: చూ, వాటచారి.

వర్ధకము, సం. వి. అ. పుం. చిఱుతేఁకు*: చూ, హంజిక.

వర్ధకి, సం. వి. ఇ. పుం.=వడ్ల-వడ్లంగి: చూ, వడ్రంగి.

వర్ధతే, అం: చూ, భావవికారములు.

వర్ధనము, సం. వి. అ. న. 1: చూ, వృద్ధి. 1; 2. నఱకుడు: విదరము. (తె.)-వ్రక్క-లింత, వ్రచ్చుట: చూ, హతి; విణ. 3. పెరుఁగునది: చూ, వర్ధి; అం. 4: చూ, జన్యతాళములు.

వర్ధని, సం. వి. ఇ. న. 1. రూ-వార్ధని. గరిగెపిడత: వారిధాన్య: ఈ. స్త్రీ. 2. చీఁపురుకట్ట: చూ, సమ్మార్జని.

వర్ధమానకము,సం.వి.అ.పుం.మూఁకుడు:చూ,పాత్రము.6-ళఒ.

వర్ధమానము, సం. వి. అ. పుం. 1. —పై.—; 2. ఆముదపుఁజెట్టు: చూ, వ్యడంబకము; 3. దక్షిణపువైపుతప్ప మిగత మూఁడువైపుల నడవవాకిళ్ళుగల యిల్లు: చూ, సదనము. 1; 4. నగ: చూ, హవణిక.2.(భూషణము. 2.); 5. అభినయ సంయుత హస్తవిశేషము: చూ, వ్యంజకము. 1; అం. 6: చూ, సంయుత హస్తములు; 7: చూ,ఏకవింశతిస్థానకములు.

వర్ధమానుఁడు, సం. వి. అ. పుం: చూ, విష్ణువు. 1.

వర్ధి, సం. విణ. వృద్ధినొందినది: రూ-వర్ధ్రి-వార్ధ్రి, వర్ధనము.

వర్ధించు, సం. ప్రే. పెంచు-పెనుచు: చూ, సంవర్ధించు. భార. ఆర. 1, ఆ. నిదిగ్ధము, పాలితము.

వర్ధితము, సం. విణ. 1. పెంచఁబడినది. (గుణకారము అని కొందఱు): చూ, హెచ్చవేఁత; 2. నఱకఁబడినది: చూ, విచ్ఛిన్నము. 3; 3. కప్పఁబడినది: చూ, స్థగితము; 4. నిండినది: చూ, సంపూర్ణము.

వర్ధిల్లు, సం. అ. క్రి. పూరించు, ప్రవర్థిల్లు. (తె.)—అడరు, అడరుదెంచు, ఈడుమాఱు, ఈడేఱు, ఎచ్చరిలు—ఎచ్చిర్లు—ఎచ్చిఱు, ఎదుగు, ఏచు, ఏరుపడు—ఏర్పడు, ఒదలు—పొదలు, కెఱలువొడుచు, కొనలిడు, కొనళిడు, కొనలొత్తు, కొనసాగు, కోలుకొను—కోల్కొను, తలయెత్తు, తీఁగసాగు, తొంగలించు, నిక్కు, నెగడు—నెవడు, పిక్కటిలు—పిక్క-

టిల్లు, పురడించు-పురణించు-పురాయించు, పెంపగు, పెనుపడు, పెరుఁగు—పెర్గు, పెరువు—పెర్వు, పొంపిరివోవు, పొటకరించు, పొడుగు, పొదలాడు, పొదలుకొను, ప్రబలు, ప్రబ్బు, మించు, మీఱు, ముదురు, మూరిఁబోవు, రక్తొను-రెక్కొను, రహించు, రూపగు, రేకెత్తు, అంపిలు-అంపిల్లు, వీడు, సరగు, హెచ్చరించు—హెచ్చిరిలు—హెచ్చిరిల్లు—హెచ్చిలు—హెచ్చిల్లు. తద్వి.— మిక్కిలి వర్ధిల్లుటకు.— (తె.)—పెచ్చుపెరుగు, (చూ, హెచ్చిరిలు.)

వర్ధిష్ణుత, అం: చూ, నఖక్షతములు.

వర్ధిష్ణువు, సం. విణ. (ఉ.) వృద్ధిబొందువాఁడు.

వర్ధ్రి, సం. వి. ఈ. స్త్రీ. 1. రూ-వధ్రి: చూ, వరత్ర: విణ. 2: చూ, వర్ధి.

వర్మము, సం. వి. న్. న. రూ—వర్మ్మవు. కవచము: చూ, వారవారణము.

వర్మితుఁడు, సం. విణ. కవచము తొడిగినవాఁడు: (తె.)—కత్తళీఁడు-బొందడీఁడు-బొందలీఁడు.

వర్మ్మవు, సం. వి. ఉ. నఃచూ, రూ—వర్మము.

వర్య, సం. వి. ఆ. స్త్రీ. 1. పతింవర, స్వయంవర: చూ, స్త్రీ: విణ. 2. ముఖ్యురాలు: చూ, స్త్రీ.

వర్యము, సం. విణ. ముఖ్యము: చూ, శ్రైష్ఠ్యము.

వర్యుఁడు, సం. విణ: చూ, వరేణ్యుఁడు.

వర్యుఁడు, సం. వి. ఈ. స్త్రీ: చూ, వాయింట*.

వర్ష, సం. వి. ఆ. స్త్రీ. బ: చూ, వానతఱి.

వర్షకేతువు, సం. వి. ఉ. పుం. ఎఱ్ఱగలిజేరు, యోగ్య, విటాలిక*: చూ, శోధఘ్ని.

వర్షణము, సం. వి. అ. పుం. 1: చూ, వడగల్లు. 2: రూ-వర్షము. 2.

వర్షధరుఁడు, సం. విణ. (రూ-వర్షధర్షుఁడు-వర్షవరుఁడు-ధర్షరుఁడు-ధర్షుఁడు) షండుఁడు: చూ, హెగ్గడి. 2.

వర్షధర్షుఁడు, సం. విణ. —పై.—

వర్షపర్వతములు, అం. 1: చూ, పర్వతము. ఆఱు; 2; హిమాచలము, హేమకూటము, నిషధము, గంధమాధనము, నీలము, శ్వేతము, శృంగి, మాల్యవంతము. (8.)

వర్షపాకి, సం. వి. న్. పుం. 1. నల్లమామిడి*: చూ, సహకారము (మామిడి. ఎ); 2. మారేడు*: చూ, శ్రీఫలము.

వర్ష బిందున్యాయము, అం. ఒకానొకన్యాయము ?

వర్షము, సం. వి. అ. 1. పేడితనము: చూ, షండత్వము; న. 2: చూ, వాన. 1; 3: చూ, సంవత్సరము; 4. జంబూద్వీపము (మంచుమలమొదలు సేతు పర్యంత దేశము): చూ, ద్వీపములు. (శ్వేత ద్వీపము. 2; లంక. 1.); 5. మబ్బు: చూ, మేఘము. 1; స. 6: ఖండము, నవకము. (తె.)—తొమ్మిది, ముమ్మూఁడు—ముత్తిగ; అం. 7: చూ, కాలములు; 8: చూ, ఋతువులు.

వర్షములు, అం. భారతాది.- (చూ, ఇలావృతము) (భారతము, రమ్యకము, కింపురుషము, హరి, భద్రాశ్వము, కురువు, హిరణ్మయము, ఇలావృతము, కేతుమూలము. వీనినే "చూ, నవఖండములు":— భరత, హేమకూట, నైషధ, ఇలావృత, నీల, శ్వేత, కురు, భద్రాశ్వ, కేతుమూల అని చెప్పుచున్నారు.)

వర్ష రూపిణి, సం. వి. ఈ. స్త్రీ: చూ, సరస్వతి. 1.

వర్షర్తువు, అం: చూ, వర్షము. 8.

వర్ష వరుఁడు, సం. వి. అ. పుం: చూ, రూ-వర్ష ధరుఁడు.

వర్షాంగము, సం. వి. అ. పుం: చూ, మాసము. 1.

వర్షాంశకము, —పై.—

వర్షాభువు, సం. వి. ఊ. స్త్రీ. 1. ఆఁడుకప్ప: చూ, హరి. 12; 2. గలిజేరు*: చూ, శోధఘ్ని: పుం. స్త్రీ. 3. కప్ప: చూ, హరి. 12; పుం. 4. ఎఱ్ఱ: చూ, సర్పము. (చూ, మత్స్యము. 1.), 5. పట్టు పురుగు; చూ, సస్యసంహారి (పురుగు. ఇ.); 6. తెప్ప: చూ, హోడము; విణ. 7. వర్షాకాలమునందుఁబుట్టినది.

వర్షాభ్వి, సం. వి. ఈ. స్త్రీ. చూ, వర్షాభువు. 1.

వర్షారంభ: ప్రారణాప్రతము, సం.వి.అ.పుం:చూ,వానకోయిల.2.

వర్షాళనము, సం. వి. ఆ. న. రాజులు లోనగువారు విద్యాంసులు లోనగువారికి సంవత్సరమున కొకతూరి యిచ్చెడు సంవత్సరగ్రాసద్రవ్యము: వార్షికము. (తె.)-పడితరము.

వర్షించు, సం. అ. క్రి. (ప్రవర్షించు): (తె.)-కురియు, గుప్పించు, తొలుకు-తొలకరించు. తద్వి.-(తె.)-తొలకరించు.

వర్షిక, సం. వి. ఆ. స్త్రీ. దర్భకట్ట, బద్ధ బరజాలము.

వర్షికము, సం. వి. అ. నఃఅనామయము. (తె.)-అగరుచెక్క,

వర్షీయుఁడు, సం. విణ. మిక్కిలియేండ్లు చెల్లినవాఁడు; చూ, స్థవిరుఁడు.

వర్షోపలము, సం. వి. ఉ. పుం: చూ, వడగల్లు.

వర్ష్మము, సం. వి. న్. న. 1: చూ. శరీరము; 2. మిక్కిలి చక్కనిరూపము: చూ, సౌందర్యము; 3. కొలత: చూ, పరిమితి.

వఱ, దే. వి. మేర. (దనుక—దాఁక శబ్దములతోఁ జేరినపుడు "నీ, కీవఱదనుక." శశాం. 5, ఆ. 61.): చూ, సీమ. 1.

వఱకు, దే. అవ్య: రూ-వరకు, దనుక-దాఁక, వఱదాఁక. మట్టు. (సం.) (వి.) పర్యంతము.

వఱగొడ్డము, ద్వ. వి. (వఱ + గొడ్డగము.) వంకరమాట. భల్లా. 4, ఆ: చూ. శబ్దము. 2.

వఱడు, దే. వి. 1. పెద్దజాతినక్క: చూ, శృగాలము; 2. ముదినక్క: చూ, శృగాల; 3 నక్క. భార. సభా. 2, ఆ: చూ, శృగాలము.

వఱత, దే. వి: రూ-వఱతి-వఱద-వఱ-వఱ్ఱు, ప్రవాహము: చూ, వెల్లువ; 2. ఏఱు: చూ, నది.

వఱతి, —పై.—

వఱద, —పై.— (ప్రవాహమునకు:- జై. 5, ఆ. 28; భార. ఆర. 7, ఆ.); 3. వర్షాధిక్యముచే నియమమునుదాఁటిపాఱెడు ప్రవాహము, ముంపు, ముఱుగుడు: చూ, వెల్లువ. 1.

వఱదగుడి, దే. వి. 1. సూర్యాది పరివేషము: గాలిగుడి, గుడి, గుడిచుట్టు, గుడుసు, పరిది.(సం.)-ఉపసూర్యకము,చక్రము, పరిధి, పరివేషము—పరివేశము—పరివేష్టము, మండలము. తద్వి.-ం. ఎల్లదిక్కులకు నడిమచోటునకు:— అఱ, కుంద

కము, దొకారము, నడి, నడిమి, నడు, లోఁగడ, లోను (సం.)- అంతరాళము, అభ్యంతరము, చక్రవాళము, మండలము; ఎ. నడిమచోటునకు:—(చూ, మండలము. 1.)

వఱదవాఱు, దే. అ. క్రి: చూ, వెల్లిగొను. భాగ. 10, స్కం. పూ.

వఱదాఁక, వా. అవ్య: చూ, వఱకు.

వఱపు, దే. వి. రూ-వరపు. పంచ. నా. 2, ఆ. 144: అడిక్రాగుడు, కఱపు, కాటకము, నిట్టు, నెవ్వ, వరబడి. (సం.)- అనావృష్టి, అవగ్రహము — అవగ్రాహము, వగ్రహము, క్షామము, దుర్భిక్షము.

వఱల, దే. వి. వృద్ధ తపస్వి (ఆప్ర): చూ, సన్న్యాసి.

వఱలు, దే. అ. క్రి. 1. ప్రకాశించు. భార. ద్రో. 4, ఆ: చూ, హవణిల్లు; 2. ఒప్పు: చూ, సమ్మతించు; 3: చూ, వ్యాపించు. పాండు. 3, ఆ, 138.

వఱవాత, వై. వి. = చూ, రూ-వఱువాత-వరువాత.

వఱువట్లు, దే. వి. బ. (వట్టులు + వట్టులు) మిక్కిలి వట్టులు.

వఱువట్లుగొను, దే. అ. క్రి. మిక్కిలి యెండు. కళా. 6, ఆ. 252: చూ, ఱుష్కించు.

వఱువాత, వై. ద్ర. రూ-వఱువాత-వరువాత, ప్రాతఃకాలమున. హరి, పూ. 5, ఆ.

వఱువాయి, వై. వి: చూ, వేఁగుజాము.

వట్టియ, దే. వి. రూ-వట్టె. బీఁటిక: చూ, స్థోటము.

వట్టు, దే. వి. 1. అతిశయము: చూ, హెచ్చు. 2; 2: చూ, వెల్లువ. రామా. 8, ఆ. 163.

వట్టె, దే. వి: చూ, రూ-వట్టియ.

వట్టొడ్డు, దే. అ. క్రి: చూ, వెల్లిగొను. 1. భార. విరా. 2, ఆ.

వల, వై. వి. 1. చేఁపలఁబట్టు జాలము: ఱేత-ఱేతు-ఱేదు, జాల. (సం.)—అనుగుణ్యము, ఆనాయము, కురుంబము, కులపాలకము, కోమానిక, జాలకము, జాలము, జాలిక. తద్భేదములు: — ౧. చేఁపలఁబట్టు వలలు:— అనుకువల, ఎడవల, ఎత్తెల, కుండెవల, కొండెవల, గట్టె, గూడ, చాఁప, డొంకవల, త్రోపుడువల, దాఁటుడువల, దొడ్డివల, మకరివల, మావు, మింటముక్కిడివల, ములతారు, మెడవల, వెడల, సంగీతమనుకువల, సన్నపువల—సన్నవల. (సం.)—అనుస్యూతము, ఱేవణి; మటిన్ని ౩. తిట్టియనువలకు:- అడ్డకొడమ, కొడమ, గట్టె, తిట్టి; మటిన్ని ౩. చేఁపలఁబట్టివేయు బుట్టకు:—చేఁపలబుట్ట, కొడిమె—కొడివె, బుట్ట. (సం.)—కువేణి, ఝరకము, మత్స్యాధాని; మటియు ళ౩. ఉంటగాలము; ళ౪.గాలము-గాలాము, గోరుగాలము. (సం.)—బడిశము, మత్స్యబంధనము; ౬. మృగములు పక్షులు మున్నగువానిఁబట్టెడు వాగురలు:— వా. (ఎలికెవల, ఏఁదువల, కుందేటివల దొడ్డివల, పందివల, లేటివల, వంకరబోను, సవదండవల మొ: చూ, వాగుర); 2. కామము. నై. 7, ఆ. 120: చూ, వలపు. 2. (చూ, కామము 6-7-8-9); విణ. 3. వృత్తియందువలను శబ్దమునకు మీఁదివర్ణము లోపింపఁగా మిగిలిన రూపము. "వలకన్ను-వలకేలు" మొ.

వలఁకు, దే. వి. రూ-వలను, దిక్కు. హరి. ఉ. 3, ఆ. 149: చూ, హరిత్తు.

వలఁకువు, దే. వి. —పై.— (కొలఁకువువంటిది)

వలఁతి, దే. వి. 1. ఆఁడుది: చూ, స్త్రీ; విణ. 2: చూ, సమర్థుఁడు. భార. ఉద్యో. 3, ఆ; 3. అధీనము. భీమ. 3, ఆ: చూ, వళము. 1; 4. అనుకూలము. పా. 5, ఆ. 12: చూ, స్నేహము. 1.

వలఁదోఁట, వా. వి: చూ, వనము. 2.

వలకట్టు, దే. స. క్రి. (వలను + కట్టు) అనుకూలపఱచు. కళా. 6, ఆ. 153: చూ, సరిపఱుచు.

వలకడ, ద్వ. వి (వలను + కడ) దక్షిణదిక్కు: చూ, హరిత్తు.

వలకాఁక, ద్వ. వి. మన్మథతాపము: చూ, సం. తాపము. 2.

వలకాఁడు, ద్వ. వి: చూ, వలపుకాఁడు. వసు. 4, ఆ.

వలకారి, ద్వ. విణ. వలపించువాఁడు, వలపించునది. పాండు. 3. ఆ. 43.

వలక్య, సం. వి. ఆ. స్త్రీ. పాలకీకూర*: చూ, సుమంగళ.

వలక్షిగుఁడు, సం. వి. అ. పుం. చంద్రుఁడు: చూ, హిమాంశువు.

వలక్షము, సం. వి. అ. న. విణ. రూ-వళక్షము: చూ, వర్ణము. 6 — ౫; 6—౫—(౧).

వలగొను, దే.స.క్రి. (వలను + కొను): డాపలించు-దాపలించు, తిరిగివచ్చు, త్రిమ్మరు, వలచుట్టు, వలపలించు. (సం.)—ప్రదక్షిణించు. (చూ, వేష్టించు).

వలగ్నము, సం. వి. అ. పుం. న: అవలగ్నము, నడుము: చూ, వీఁగు. 1.

వలచు, దే. అ. క్రి. 1, వాసనఁగొట్టు. స్వా. 2, ఆ. 55: గుబాళించు, గుబులుకొను, బుగులుకొను; వై. స. క్రి. 2. కోరు. భార. ఆది 3, ఆ: చూ, వాంఛించు; 3.=వల్, అభిలష్. కామించు: చూ, సంభోగించు; 4. జలాదులం బైకిఁదేలించు, దానించు: చూ, వడఁబోయు.

వలచుట్టు, దే. వి. (వలను + చుట్టు) 1. వలగొనుట. వసు. 5, ఆ.26:చూ, వేష్టనము.1; 2: చూ, వలగొను. వసు.5,ఆ.26.

వలజ, సం. వి. ఆ. స్త్రీ. 1. చక్కని చూపుగల ఆఁడుది: చూ, స్త్రీ; 2. పుడమి: చూ, హరిప్రియ. 2. (భూమి. 1).

వలజము, సం. వి. అ. న. 1. వరిమడి: చూ, హరిప్రియ. 2. (భూమి. 1—౪.); 2. వైరు: చూ, సస్యము. 1; 3. ధాన్యపు రాశి, మేలురాశి: చూ, సంచయము. 1. (రాశి. 2); 4. పురద్వారము: చూ, వాకిలి; 5. పోట్లాట: చూ, హారము. 2. (యుద్ధము); 6. గానుగ: చూ, వరరాజము; 7. సన్నని చూపు: చూ, వీక్షణము (చిన్న చూపు=దయలేని చూపు).

వలతి, దే. వి. చోటు. య. 2, ఆ. 98: చూ, స్థానము. 1; 2. ఇల్లు: చూ, సదనము. 1.

వలదు, దే. వి. 1. ఆధిక్యము: చూ, హెచ్చు. 2. విణ. 2.

అధికము. సా. 1, ఆ. 11: చూ, హేరాళము; వా. అవ్య. 3: రూ-వద్దు. (సం.)—(అవ్య.) అ. వి. "వీపు రావలదు".

వలదొర, ద్వ. వి: చూ, మన్మథుఁడు. అని. 2, ఆ. (ఇట్లు వలరాయఁడు మొ.)

వలన, దే. అవ. పంచమీ విభక్తియందు వచ్చెడి యొకానొక ప్రత్యయము.

వలనక్రమము, సం. వి. అ. పుం. వెలిచెపిట్ట: చూ, వర్తిక. 1.

వలనము, సం. వి. అ. న. 1. కంటిపావ తిరుగుడు: చూ, వరజిము. 7; 2. తిరుగుడు: చూ, సంచారము; పుం. 3. ఇట్టి: చూ, హరిణము. 1.

వలను, దే. వి. 1: చూ, రూ-వలఁకు. భార. ఆర. 2, ఆ; 2: చూ, శకునము. 1. య. 2. ఆ 3; 3: చూ, పార్శ్వము. 2. భార. ఆది. 2, ఆ; 4: చూ, వెరవు. 1. ద్వి. రా. యు, కాం; 5: చూ, సామర్థ్యము. భార. ఆర. 2, ఆ; 6. ప్రదక్షిణము. రా. బాల, కాం: చూ, సంవృతము; 7: చూ, విధము. 1. భాగ. 4, స్కం; 8. ఒప్పిదము. భార. ద్రో. 4, ఆ: చూ, సౌందర్యము; 9. శుచిత్వము. మార్క. 3, ఆ. 228; 10. అనుకూల్యము: చూ, స్నేహము 1; విణ. 11. కుడి, దక్షిణము. భద్రా. 1, ఆ: చూ, హరిత్తు. 1; 12. యుక్తము. రా. కిష్కిం. కాం: చూ, యోగ్యము. 2.

వలపక్షము, వా. మి. వి. న్యాయము ఎఱిఁగియు వ్యతిరేకమగుట: పక్షపాతము.

వలపల, దే. వి. (వలను+వల) దక్షిణభాగము. విజ్ఞా. ఆచా, కాం: చూ, వలను. 1.

వలపలగిలుక, దే. వి. రేఫము: చూ, వర్ణము. 1.

వలపలించు, దే. స. క్రి: చూ, వలగొను.

వలపు, వై. వి. 1. మదము: చూ, హామిక; 2. యువ యువతి సంభృతప్రేమ: చొక్కు, తగులము, తమకము, తమి, మచ్చిక-మచ్చికె-మచ్చిగ, మరులు, మేలు, విరాళము—విరాళి. (సం.)—ఆకల్పకము. మోహము, విమోహము; 3. కోరిక. భార విరా. 2, ఆ: చూ, వాంఛ; దే. వి. 4. పని. రామా. 3, ఆ: చూ, వాసన. 1; 5. గంధము. ఆం. భా. ప్ర.106: చూ, వాసన.1; వా. 6. దేవురింపు: చూ, వాచగడము.

వలపుఁగొను, వా. అ. క్రి. 1. మోహమునొందు: చూ, మేలుపడు—మేల్పడు; తద్వి.—విమోహించు; 2. దేవురించు: చూ, వాచారు.

వలపుకత్తియ, వై. విణ. రూ-వలపుకత్తె. కాముకి: చూ, స్త్రీ.

వలపుకత్తె, —పై.—

వలపుకాఁడు, ద్వ. విణ. 1: రూ-వలకాఁడు. ఇచ్ఛఁగలవాఁడు. తమకి, మత్తికాఁడు, మేలువాఁడు, (సం.)— అనుకుఁడు, అభికుఁడు—అభీకుఁడు, ఆలిప్సుఁడు, ఆలోలుఁడు, కటారుఁడు, కమనుఁడు, కమరుఁడు, కమిత—కమిత్యఁడు—కమ్రిఁడు, కరుఁడు, కాంతారుఁడు, కామచారి, కామనుఁడు, కామయిత, కామలుఁడు, కామి, కాముకుఁడు, గర్ధనము, (గర్ధనుఁడు), గృధ్నువు, చంచలుఁడు, చపలుఁడు, చుంబకుఁడు, మోహితుఁడు. తద్వి.-ని. కామపీడితునకు (సం.)—కామపీడితుఁడు, కామాతురుఁడు-కామార్తుఁడు, కోమలుఁడు, కౌలేయకుఁడు, గదయిత్నువు; త. దానిని కామించువానికి. (సం.)— కుండకీటుఁడు; ఇ. వరస్త్రీరతునకు. (సం.)—క్షేత్రియుఁడు; ఈ: విమోహితుఁడు.

వలపుకీలు, వై. వి. (నై. 7, ఆ. 175): గనయము, పోఁకముడి. (సం.)— ఉచ్ఛయము, కూర్చిక, నీవి, నీవీబంధము, వస్త్రగ్రంథి. [చూ, వాయువు.

వలపుమోపరి, దే. వి. గంధవహుఁడు. అచ్చ. బాల, కాం. 8:

వలపురాయఁడు, వై. వి; చూ, మన్మథుఁడు.

వలపురుగు, దే. వి. తేలు: చూ, వృశ్చికము. 1.

వలపులాడు, వా.అ.క్రి.(బాగుపడుటకై) దేవురించు: చూ, వాచారు.

వలబిటాకు, దే. వి: చూ, లోవ. 5.

వలభి, సం. వి. ఈ. స్త్రీ. (రూ —— పలభి) 1. కొణిగ, ముంజూరు: చూ, సదనము. 1; 2. చంద్రకాల: చూ, సదనము. 1.

వలభిత్తు, అం: చూ, తానములు. (గహీనతానములు)

వలమానము, సం. వి. విణ. 1. తిరుగుచున్నది. తద్వి.—తిరుగునది అనుటకు:— ఇంగము, చరము, చరాచరము, చరిష్ణువు, జంగమము, జగత్తు, త్రసము; 2. చరించుచున్నది: చూ, వలితము. 1—౬.

వలము, దే. వి. 1. విస్తారము: చూ, హేరాళము; 2: చూ, స్థౌల్యము; విణ. 3: చూ, స్థూలము. 4. శివ. ఉ. 2, ఆ.

వలమురి, దే. వి. (వలను+మురి) 1. దక్షిణావర్తశంఖము, విష్ణుశంఖము: చూ, సంకు. 1; 2. శంఖము: చూ, సంకు. 1.

వలమురితాలుపు, దే. వి. శంఖపాణి. పాండు. 5, ఆ. 135: చూ, విష్ణువు. 1.

వలయము, సం. వి. అ. పుం, న. 1. కడియము: చూ, భూషణము. 2—౩, ఈ; పుం. 2. కుండలాకారము: చూ, వృత్తము. 5; 3. కంఠమాల, మెడదండ: చూ, హవణిక. 2 (భూషణము. 2.); వా. 4. గండమాల: చూ, వ్రణము; 5. ఒకానొక యెముక: చూ, శల్యము. 1; విణ. 6. గుండ్రనిది: చూ, వృత్తము. 5; అం. 7: చూ, దండవ్యూహములు.

వలయితము, సం. విణ. చుట్టఁబడినది: చూ, సంవృతము.

వలయు, వై. అ. క్రి. 1. వలయితమగు. పంచ. నా. 2. అ. 235; దే అ. క్రి. 2. ఇష్టమగు. భార. అశ్వ. 4, ఆ. "ఇదివలయునా? వలవదు.": చూ, సమ్మతించు; 3. కోరుచూ, వాంఛించు; 4. ఆవశ్యకమగు. స్వా. 4, ఆ. 20; 5. యుక్తమగు: చూ. సరిపడు. 2; 6. విహితమగు. (ఈయర్థమందిది విద్యాద్యర్థకమయి విధి నిషేధములను దెలుపును.); వా. 7. ప్రార్థించు. స్వా. 3. ఆ. 140: చూ, స్తుతించు; వా. 8. శాసించు: చూ, నెలవిచ్చు. ("కావలయు, రావలయు, పోవలయు, మానవలయు, మసలవలయు, వేఁడుకొనవలయు, తినవలయు, పెట్టవలయు, కొట్టవలయు, తిట్టవలయు" ఇత్యాది.)

వలరాఁచపని, ద్వ. వి. గ్రామ్యధర్మము. వీలా. 1, ఆ: చూ, సంయోగము.

వలరాజు, వై. వి: చూ, వలపురాయుఁడు. ఉ, రా. 4. ఆ. 220.

వలరాజుతల్లి, ద్వ. వి: చూ, లక్ష్మి. 1.

వలరాజుసూఁడు, ద్వ. వి: చూ, శివుఁడు.

వలఱేఁడు, వై. వి. 1: గాలకాఁడు, జాలకాఁడు, జాలరి: తీవరుఁడు, తూలి, తూలికాఁడు, పట్టపువాఁడు, పెనుమీను వేఁటరి, బోయ, మాలికాఁడు. (సం.)—కుపిని, కైవరుఁడు, ఘోటి, జాలికుఁడు, తీవరుఁడు, దాసుఁడు, ధీవరుఁడు; 2: చూ, వలరాజు.

వలవంత, ద్వ. వి. మన్మథవ్యధ. ఉ, హరి. 7. ఆ. 193: చూ, సంతాపము.

వలవమి, వా. వి: ఒల్లఁబాటు, ఒల్లమి. (సం.)—నిరపేక్షము, నిరాశము, నిస్పృహము, నైరాశ్యము, నైస్పృహ్యము.

వలవల, దే. వి. 1. ఏడ్చుటయందగు ధ్వన్యనుకరణము, అని. 2, ఆ. 86: చూ, హూహూ; 2. ఏవాలుటయందగు ధ్వన్యనుకరణము: చూ, హూహూ.

వలవలన, దే. విణ. వదలినది: (సం.)-విశీర్ణము.

వలవాఁడు, దే. వి. 1: చూ, వాగురికుఁడు; 2: చూ, వేఁటకాఁడు.

వలస, వై. వి. = పరదేశ. 1. రాజోపద్రవాదులచే దేశము విడిచి పరదేశమునకుఁబోవుట; వా. 2. చిన్నఊరు: చూ, సీమ. (1) (దేశములు.)

వలసతీయు, ద్వ. అ. క్రి: వలసపోవు.

వలసపోవు, —వై.—

వలసినది, దే. విణ. కోరఁబడినది, ప్రియము. ఆం, భా. తృ. 94: చూ, వాంఛ.

వలాక, సం. వి. ఆ. స్త్రీ: చూ, రూ—బలాక.

వలాసకము, సం. వి. అ. పుం. 1. కోయిల: చూ, సాఁకుడుపులుఁగు; 2. కప్ప: చూ, హరి. 12; 3. ఇప్ప*: చూ, సుమంగళ; 4. కింజల్కము. తామరపూల దారము: చూ, సహస్ర పత్రము.

వలాహకము, సం. వి. అ. పుం. 1: చూ, రూ-బలాహకము. 1; 2: చూ, రూ-బలాహకము. 2; 3. కొండ: చూ. పర్వతము; అం. 4: చూ, రథ్యములు.

వలాహకుఁడు, సం. వి. అ. పుం. రక్కసుఁడు: చూ, సురారి. (రాక్షసుఁడు. 1.)

వలి, సం. వి. ఈ. స్త్రీ. 1: చూ, రూ—వళి. 1; 2: చూ, రూ-వళి. 2: దే. వి. (1) జలాబు. అచ్చ. సుం. కాం. 28: చూ, శైత్యము. 1; (2.) రూ—వలిమిరి. కంపము: చూ, లోలము. 1—ఁ; (3.) గాలి: చూ, వాయువు; విణ. (4.) శీతము. వసు. 3. ఆ: చూ, శైత్యము. 2.

వలికి, దే. వి. 1. బెగ్గురు: చూ, సారసము; 2. రూ—ఒలికి: చూ, శ్మశానము.

వలికిరి, దే. వి. మాట: చూ, శబ్దము. 2.

వలిగొను, దే. అ. క్రి. 1. చలిగొను: చూ, శైత్యించు: 2: చూ, వడఁకు. 2.

వలితండ్రి, దే. వి. ఆకసము: చూ, సురవర్త్మము.

వలితము, సం. వి. అ. న. 1: చూ, రూ—వల్గితము; విణ. 2. చుట్టఁబడినది: చూ, సంవృతము; 3. చలనము నొంది నది. (చూ, వి. లోలము. 1.): లులితము— (తె. ప.)—బిత్తరము. తద్వి.-ఁ. కదలునది అనుటకు.— కంపనము-కంప్రము, కలుషము, చంచలము, చటులము, చపలము, చరము, చలనము, చలాచలము, చికురము, తరళము, నిష్టలము, పరిప్లవము-పారిప్లవము, లోల: (చూ, వేపథువు, లోలము. 1.); ఎ. కదలినది.— ఉత్తప్తము. (తె.)—చిందిలి; ఇ. కదలింపఁబడినది.— (చూ, వేల్లితము. 1); ఈ. కదలిపోయినది:— పరిగణితము; ఉ. వణఁకునది:— (చూ, వేపథువు); ఊ. చలించుచున్నది. (చూ, వలమానము. 2); అం. 4: చూ, ఊరూక్రియలు; 5: చూ, కరణములు; 6: చూ, ఆకాశమండలములు.

వలితసంచరము, అం: చూ, ఆకాశమండలములు.

వలినుఁడు, సం. విణ. రూ-వలిభుఁడు. ముదిమిచే ముడుతలుగల శరీరమువాఁడు.

వలిపని, దే. వి. శైత్యోపచారము.

వలిపము, దే. వి. రూ-వల్పము. వెలిపము. 1. సన్నని తెలుపు బట్ట పా. 2, ఆ. 51: చూ, వస్త్రము; 2. మడుఁగు బట్ట. విక్ర. 1. ఆ. 136: చూ, వస్త్రము; విణ. 3. పరిశుద్ధమైనది. లక్ష్మ. 3, ఆ. 68. రూ-వల్వము-వెలిపము: చూ, సమీచీనము. 3; 4. తెల్లనైనది. పా. 2, ఆ. 47. రూ-వల్వము-వెలిపము: చూ, వర్ణము. 6-ఇ-(ఁ). (వృత్తియందు అంత్య వర్ణము వికల్పముగ లోపము. "వలిప వెన్నెలలోన" పా. 2, ఆ. 48; "వలిప చెంగావిపావడ" శకాం. 3, ఆ).

వలిపిరి, దే వి: చూ, వలి. (1)—(2).

వలిపిరిగొట్టు, దే. విణ. 1. వడఁకువాఁడు (చూ, కంపనుఁడు—కంప్రుఁడు); వా. 2: చూ, వాపిరిగొట్టు.

వలిపె, దే. వి: చూ, వలిపము. 1.

వలిభము, సం.వి.అ.పుం. ఆఁడుదాని కోకకుచ్చెళ్ళు: చూ, వళి.2.

వలిమల, ద్వ.వి. మంచుకొండ.య.4,ఆ. 43: చూ, పర్వతము.

వలిమలకూఁతురు, ద్వ.వి: చూ, పార్వతి, ఆంధ్ర, పదా. సు. 11.

వలిమలల్లుఁడు, ద్వ. వి: చూ, శివుఁడు.

వలిమిడి, దే. వి. పశువుల కాలి మడమలరోగము: చూ, పశురోగములు.

వలిమిరి, వా. వి: చూ, రూ-వలి. 2.

వలిమొలక, దే. వి. భీముఁడు: చూ, వృకోదరుఁడు.

వలియు, దే. అ. క్రి. 1: చూ, పన్నగిలు. హరి. పూ. 7, ఆ; 2. బలహీనమగు. హరి. పూ. 6, ఆ. 126; ఎత్తుపడు—ఎత్తువడు, కుంటివాఁబు, చీకాకుపడు, జిజ్ఞుకొను, డయ్యు—దయు, నులియు, బీఱువోవు, బెండువడు, ముట్టఁబడు, లేవలేకపడు: (చూ, పన్నగిలు).

వలిరుఁడు, సం. విణ. రూ-వళిరుఁడు-వళీరుఁడు, మెల్లకంటివాఁడు: చూ, రేచీకు.

వలివెలుఁగు, దే. వి. రూ-వలివెల్గు. చం(దుఁడు. వసు. 4. ఆఁ చూ, హిం మాఱుపు.

వలివెల్గు, —పై.—

వలీకము, సం. వి. అ. న. ఇంటిచూరు: చూ, సదనము. 1.

వలీనకము, సం. వి. అ. పుం. కేతకి*: చూ, సూచీ పుష్పము (మొగలి).

వలీనము, సం. వి. అ. పుం: చూ, వలపురుగు.

వలీముఖము, సం వి. అ. పుం. తఱుల మోరమెకము: చూ, వానరము.

వలీముఖనారికేళన్యాయము, అం. కోఁతి కొబ్బరికాయ పైనుండి పడఁద్రోయుటయేగాని తినలేదను రీతి.

వలీసంగము, సం. వి. అ. పుం. 1. కశాగ్రము, కొరడాచివర; 2. కోఁతి సంగమము: చూ, సంయోగము; 3. పుట్టమూల: చూ, వల్మీకము. 1. (వరీసంగము అనియు).

వలుద, దే. విణ. లావు: చూ, స్థూలము. 4.

వలుకు, దే. వి. రూ-వళుకు. శుభకార్యాదుల యందిచ్చెడు ఫలాదుల బహుమానము : తగవు.

వలువ, దే. వి. (రూ—వలువము—వలువు-వలిపము-వలిపె—వల్వము-వల్వ-వల్వము) 1. సన్నవస్త్రము: చూ, వస్త్రము; 2. బట్ట: చూ, వస్త్రము.

వలువము, —పై.—

వలువు, దే. వి: చూ, వలువ. 1. కళా. 8, ఆ. 228.

వలె, దే.ద్ర. 1. వలయున్ అనుదాని కాదేశము; 2. ఉపమావాచకము: పోలె. రుక్మి. 2. ఆ. 33.

వలెవాటు, దే. వి. (రూ-వల్లెవాటు-ఒలెవాటు-ఒల్లెవాటు) 1. వల్లెయొక్క వాటువంటి వాటు; 2. వల్లెవాటుగా మెలిబెట్టి వైచుకొనిన యుత్తరీయము. పాండు. 1, ఆ. 198: చూ, వస్త్రము.

వల్కము, సం. వి. అ. న. రూ-వల్కలము; 1. చెట్టుమీఁది పట్ట: చూ, శకలము. 1. (బెరడు. 1.); 2. పట్టనార: చూ, వల్కలము. 1; 3. లవంగపుఁబట్ట: చూ, వరాంగకము; 4. తునియ: చూ, శకలము. 4; 5. = వక్క: చూ, వీయె.

వల్కలము, సం. వి. అ. పుం. న. 1. చెట్టుమీఁది పట్టనార: రూ-వల్కము, శకలము. (తె.)—ఏనె. నారలు. పొత్తి: (చూ, శకలము. 1; బెరడు. 1); పుం. 2: చూ, లొద్దుగు*; 3. నారచీర: చూ, వస్త్రము.

వల్గ, సం. వి. అ. స్త్రీ.=వాగె: చూ, వాగియ.

వల్గనము, నం. వి. అ. న: చూ, వలితము.

వల్గితము, సం. వి. అ. న. రూ-వలితము. అం: చూ, ప్రచారములు.

వల్గువు, సం. వి. అ. న. 1. తెప్పమీఁది వెండ్రుక: చూ, వెండ్రుక. 1; పుం. 2 మేఁకపోతు: చూ, మేషము. 1; 3. మార్దవము, మృదువు, మెత్తన: చూ, సుకుమారము. 2;విణ. 4. చక్కనిది: చూ, హృద్యము.

వల్చు, వై. స. క్రి: చూ, రూ-వలచు. 1-2; దే. అ. క్రి: 3: చూ, రూ—వలచు. 1.

వల్ద, దే. విణ: చూ, రూ—వలుద.

వల్పము, దే. వి, విణ: చూ, రూ—వలుపము.

వల్పు, వై. వి: చూ, రూ—వలపు. 1—2; దే. వి. 3: చూ, రూ—వలపు. 3.

వల్మికము, సం. వి. అ. పుం. న: చూ, రూ-వల్మీకము. 1.

వల్మీకపాదుఁడు, సం.విణ,(తె.)-పుట్టకాలివాఁడు,బోదకాలివాఁడు.

వల్మీకమక్షిక, సం. వి. ఆ. (స్త్రీ). ఈఁగ: చూ, మక్షిక.

వల్మీక పునస్సంభవుఁడు, సం. వి. అ. పుం, సురలోకమునకుండు వాచ్యాయనమని: చూ, సన్న్యాసి.

వల్మీకము, సం. వి. అ. పుం. న. 1: రూ-వల్మీకము, ఇంద్రమూర్ధము, కారుజము, కులకము, కూటము, కృమిశైలకము, కోలకము—ఖోలకము, క్రిమిశైలము, ఖేలకము, నాకువు, వామలూరము, వామలూరువు. (తె.)-చిలువచెంకి, నేలబువి, పాములబిడారు, పుట్ట, పుడమిచెలి, మడుఁగు—మడువు, తద్వి.-పుట్టమూలకు.- వలీసంగమము; 2. యోని పుట్ట—లింగపుట్ట మొదలగు వ్యాధి: చూ, హానువు. 4. (రోగము. 1.)

వల్మీకశింబి, సం. వి.ఈ.(స్త్రీ).పుట్టచెమ్మ,పుట్టతమ్మ*;చూ,శింబి.

వల్మీకసంభవుఁడు, సం.వి.అ.పుం. వాల్మీకఋషి: చూ,సన్న్యాసి.

వల్లి, దే. అప. 1: చూ, రూ-వలన. స్వా. 2, ఆ. 10; విణ. 2. అనుకూలము. పా. 1, ఆ. 73: చూ, స్నేహము. 1.

వల్లకము, సం. వి. అ. పుం: చూ, రూ—వల్లకి.

వల్లకాఁడు, ద్వ. వి. (వల్లడి+కాఁడు) 1: చూ, శ్మశానము. కాశీ. 7, ఆ. 139; వా. విణ. 2. నానావిధముల పాడు చేయఁబడినది.

వల్లకి, సం. వి. ఈ. స్త్రీ. రూ—వల్లకము. 1. విపంచి: చూ, విణ; 2. ఆందుగు*: చూ, సల్లకి.

వల్లడి, దే. వి. 1. అకారణమైన ఆపద: చూ, విపత్తు; 2. కొల్ల: చూ, హరణము. 1.

వల్లడికాఁడు, దే. విణ. 1. అకారణమైన ఆపదచేయువాఁడు: చూ, హింసకుఁడు; 2. కొల్లపెట్టువాఁడు: చూ, హారకుఁడు 1.

వల్లన, వా. వి. (వేదములోనగువాని) వల్లించుట: చూ, రువ్వు.2.

వల్లభపాలకుఁడు, సం.వి.అ.పుం,గుఱ్ఱపుఁగాఁపరి:చూ,సాహిణి.

వల్లభము, సం. వి. అ. పుం. 1. మేలుజాతి గుఱ్ఱము: చూ, హయము; విణ. 2. అనురాగము గలది. అనురక్తము, ఇష్టము, తరళము, ప్రియము, ప్రేష్ఠము, మనసు, మనస్సు, రక్తము. (తె.)— బాఁతి— బ్రాఁతి; 3. కోరబడినది. అభీప్సితము: చూ, వాంఛ.

వల్లభాయితము, అం: చూ, సంయుతహస్తములు.

వల్లభుఁడు, సం. విణ. 1. ప్రియుఁడు: చూ, సామి. 2; 2. అధిపతి: చూ, స్వామి. 2.

వల్లము, దే. వి. వరహాలజాలె. రూ—వల్లువము. హంస. 1, ఆ: చూ, సంచి (జాలియ.)

వల్లరము, సం. వి. అ. న. 1. ఈరము: చూ, వీరువము, 1; 2: చూ, శాద్వలము. 1.

వల్లరని, దే. వి. ఒకచెట్టు: చూ, వృక్షము.

వల్లరి, సం. వి. ఈ. స్త్రీ. చిగిరించిన లేఁతకొమ్మ: చూ, శాఖ.

1; 2. మంజరి: చూ. స్తబకము (పూగుత్తి): 3. తీగ: చూ, వృక్షము; 4. చెంచువాండ్ర క్షేత్రము; 5. వేఁపుడు పిండి: చూ, సాదము. (1)

వల్లవిభాష, అం: చూ, పంచమషాడవజవిభాష.

వల్లవుఁడు, నం. వి. అ. పుం. 1. గొల్లవాఁడు: చూ, వ్రేఁడు; 2.రూ-వర్ణవుఁడు:చూ,సూపకారుఁడు; 3:చూ,వృకోదరుఁడు.

వల్లి, సం. వి. ఈ. స్త్రీ 1. తీఁగ: చూ, వల్లరి. 3; 2. పుల్ల బచ్చలి*: చూ, హీలమోచి (బచ్చలి.); 3. కైవర్తిక*: చూ. హరిత (ముస్తకము. 1.); 4. ఓమము: చూ, వాము.2 (యవాని. 1); 5. వల్లీయను పువ్వు: 6. = వల్లె. వల్లిదేవసేనయను పేళ్ళుగల సుబ్రహ్మణ్యేశ్వరుని భార్యలిద్దఱిలో నొకతె: చూ, సహధర్మిణి (భార్య): అం. 7: చూ, గమకములు.

వల్లించు, దే. స. క్రి. 1. వల్లెవేయు; అం. ప్రే. 2. వల్లె వేయించు, చదివించు.

వల్లిక, సం. వి. ఆ. స్త్రీ: చూ, శ్రీవల్లి*.

వల్లికము, సం. వి. ఆ. న. పగడము: చూ, స్థూలోచ్చయము. (రత్నములు. 4.)

వల్లికరజము, సం. వి. ఆ. పుం. కోఁతివన్నె క్రానుగు*: చూ, కాదఘ్నము.

వల్లిగము, దే. వి. బొక్కెనమీఁది యినుపవలయము.

వల్లియ, దే. వి: రూ—వల్లె. వింటినారి: చూ, స్థావరము. 1.

వల్లిసూరణము, సం. వి. అ. పుం. పుల్ల బచ్చలి*: చూ, బచ్చలి.

వల్లీజము, సం. వి. అ. న. మిర్యాలచెట్టు*: చూ, శ్యామము. 2.

వల్లువము, దే. వి: చూ, వల్లము. ఆము, 6. ఆ.

వల్లూరము, సం. వి. ఆ. స్త్రీ., అ. పుం. న. 1. ఎండిన మాంసము: చూ, శుక్తము. 1; న. 2. పందిమాంసము: చూ, శుక్తము. 2; 3. శివుని హస్తము: చూ, హస్తము. 1; పుం. 4. అడవినేల: చూ, హరిప్రియ. 2. (భూమి. 1.); 5. అగ్ని: చూ, వహ్ని. 1; 6. మందు: చూ, విషము. 6. (మందు.)

వల్లె. దే. వి. 1. తగులు. హరి. 4, అ. 308: చూ, సూత్రము. 1; 2.వరుణుని పాశము: 3. చెప్పినది మరలఁజెప్పుట: చూ, వెండియు; అవ్య. 4. అంగీకారార్థకము: చూ, సమ్మతి. 1: వై. వి. 5. = వల్లి: చూ, వల్లి. 6.

వల్లెకోక, వా. వి. నాగులుకోక: చూ, వస్త్రము.

వల్లెతాలుపు, దే. వి: రూ—వల్లెతాల్పు: చూ, వరుణుఁడు.

వల్లెతాల్పు, —వై.—

వల్లెవాటు, దే. వి: చూ, రూ-వలెవాటు-ఒలెవాటు—ఒల్లెవాటు. కళా. 3, ఆ. 156.

వల్వ, దే. వి: చూ, రూ-వలువ. (సన్నబట్టకు-య. 2, ఆ.98.)

వల్వము, —వై.—

వశ, సం. వి. ఆ. స్త్రీ. ఆఁడేనుఁగు: చూ, హస్తి; 2. గొడ్డుటావు: చూ, ధేనువు; 3. ఆవు: చూ, ధేనువు; 4. కూఁతురు: చూ, సూన. 1; 5. పెండ్లాము: చూ, భార్య; 6. ఆఁడుది: చూ, స్త్రీ; విణ. 7. లోఁకువైనది: చూ, వశము. 5.

వశంవదుఁడు, సం. విణ. లోఁకువైనట్లు మాటలాడువాఁడు.

వశత్వము, అం: చూ, సిద్ధులు.

వశపఱచు, మి. స. క్రి: (మి) అధీనముచేయు, స్వాధీనము చేయు. (తె.)—అప్పగించు, అప్పనసేయు, అలవరించు—అల్వరించు, ఒప్పగించు, ఒప్పనసేయు, ఒప్పించు. (చూ, స్వాధీనము చేయు.)

వశము, సం. వి. అ. పుం. 1. = వసము. లోఁకువ: చూ, స్వాధీనము. తద్వి.—మారీఫత్తు—మారీబత్తు: 5. కోరిక: చూ, వాంఛ; 3. ప్రభుత్వము: చూ, స్వారాజ్యము; 4. శక్యము: చూ, సాధ్యము. 2; విణ. 5. లోఁకువైనది, వశ: చూ, స్వాధీనము.

వశవర్తి, సం. విణ: చూ, విధేయుఁడు.

వశారోహము, సం. వి. అ. న: చూ, పుట్టగొడుగు.

వశి, సం. విణ. 1. లోఁకువైనవాఁడు: చూ, స్వాధీనుఁడు; 2. ఇంద్రియనిగ్రహము గలవాఁడు.

వశికము, సం. విణ: చూ, శూన్యము. 1.

వశిత్వము, అం: చూ, సిద్ధులు.

వశిరము, సం. వి. అ. న: రూ-వసిరము 1. ఇందుప్పు: చూ, లవణము. 1; 2. గినియ, కిణియ*: చూ, శిరీషపత్ర: 3. నీటిబొట్టు: చూ, బొట్టు. 6: పుం. 4. ఉత్తరేను*: చూ, శైఖరికము; 5. గజపిప్పలి*: చూ, పిప్పలి. 1—3.

వశిరుఁడు, సం. వి. అ. పుం: చూ, సూర్యుఁడు.

వశిష్ఠసంహిత, అం: చూ, సంహితలు.

వశిష్ఠసగోత్రము, అం: చూ, గోత్రము. 18.

వశిష్ఠస్మృతి, అం: చూ, మూలస్మృతులు.

వశిష్ఠుఁడు, అం: చూ, మహర్షులు.

వశీకము, సం. విణ. ఏనుఁగుఁదిన్న వెలగవండువలె శూన్య వస్తువు: చూ, వస్తువు. 1.

వశీకరణము, సం. వి. అ. న. 1. మందుమాఁకులచేత లోఁకువగాఁ జేసికొనుట; అం. 2: చూ, తానములు (స—రి—హీనతానములు); 3. ఒకానొక మంత్రప్రయోగము.

వశ్యము, సం.విణ.మందుమాఁకులచేతలోఁకువైనది;ప్రణీయము.

వశ్యుఁడు, సం. విణ: ఆజ్ఞవుఁడు, ప్రణేయుఁడు, వచనేస్థితుఁడు, విధేయుఁడు, వినయుఁడు.

వశ్యౌషధము, సం. వి. అ. న. (తె.)—పెట్టుమందు.

వషట్కర్త, సం. వి. అ. పుం. 1. ఒకానొకహోత: చూ, హోత: 2: చూ, సంపాదకుఁడు; 3. ఒకానొక వాద్యము: చూ, స్వరము. 2.

వషట్కారము, అం: చూ, తానములు (ని-గ-హీనతానములు.)

వషట్కృతము, సం.విణ. అగ్నియందు వేల్వఁబడిన హవిస్సు: చూ, సాదము. (1)

వస, సం. వి. అ. స్త్రీ. 1. కడుపులో బొడ్డుక్రింద నుండెడి యుల్లిపొరవంటి క్రొవ్వు: చూ, వప. 1; వై. వి. (1.) = వచా: రూ-వజ. (సం.)-మౌర్వి, లోమశ: చూ, విష*.

వసంతఋతువు, అం: చూ, వసంతము. 5.

వసంతకదిమి, ద్వ. వి. ధూళికదంబము*: చూ, హలిప్రియము.

వసంతకము, అం: చూ, రాగాంగములు: (అంగము. 9.)

వసంతకుసుమము, సం.వి.ఆ.పుం. విరిగి*: చూ, శ్లేష్మాతకము.
వసంతఘోషి, సం.వి.న్.పుం కోయిల: చూ, సాఁకుడుపులుఁగు.
వసంత తిలక, అం: చూ, వృత్తము. 1. "త-భ-జ-జ గగములు. 8. యతి. ౧౪ ఛందస్సు" (దీనినే సింహోన్నతము, ఔద్ధర్షణము, శోభావతి, మధుమాధవి, యనికూడనందురు) "శ్రీరామ, సూర్యకు, ల-సింధు, సుధాంశు-సామ్యా".
వసంతదూతము, సం. వి. అ. పుం. 1. సురతము: చూ, సంయోగము; 2. పంచమస్వర ధ్వని: చూ, స్వరము. 2; 3. కోయిల: చూ, సాఁకుడు పులుఁగు: పుం. 4. చూతము*: చూ, సహకారము (మామిడి).
వసంతదూతి, సం. వి. ఈ. స్త్రీ. పాదిరి*: చూ, స్థాలి. 2; 2. గచ్చ*: చూ, సోమరాజి; 3: చూ, వసంతమల్లిక; 4. పాటల*: చూ. ద్రవ; 5. పూలగురివెంద: చూ, శ్వేతపాకి.
వసంతద్రుమము, సం. వి. అ. పుం: చూ, వసంతదూతము. 4.
వసంతమల్లిక, సం. వి. ఆ. స్త్రీ. వసంతదూతి, ఒక రకము మల్లె*: చూ, హాసంతి. 3.
వసంతము, సం.వి.అ పుం. 1: చూ, ఋతువులు. (చైత్ర, వైశాఖ మాసములు): చూ, మాసద్వయము; 2. ఒకానొకరాగము: చూ, స్వరము. 2. (చూ, అంగము. 9 = వసంతకము); 3. నల్లవెసర*: చూ, వెసర; అం. 4: చూ, జన్యతాళములు; దే. వి. (1) వసుపు సున్నము కలిపిన యెఱ్ఱని నీళ్ళు: చూ, సలిలము.
వసంతిహ ప్రేమ్ణి గుణా నవస్తుషు, న్యా. గుణములు ప్రేమయం దుండునుగాని వస్తువులందుండవు.
వసతి, సం. వి. ఇ.స్త్రీ. 1. ఇల్లు: చూ. సదనము. 1; 2. ఉనికి: చూ, స్థానము.1; 3. రేయి: చూ, రాత్రి; 4. బుద్ధాలయము: చూ, సదనము. 1; 5. పుట్టువు: చూ, సంభవము; దే. వి. (1) సౌఖ్యము: చూ, సంతోషము; విణ. (2) సౌఖ్యకరము.
వసనము, సం వి.ఆ.న. 1: చూ, వసతి. 2; 2: చూ, వస్త్రము.
వసనాభి, వా. వై. వి. = వత్సనాభ, నాభి, మి:—అడవినాభి.
వసపడు, వై. అ. క్రి (వసము + పడు): చూ, వసపోవు.
వసపోవు, ద్వ. అ. క్రి (వసము + పోవు) (పాం. చా. 2, ఆ.) శక్యమగు: చెల్లు, తీరు, పోరు, వసపడు).
వసము, వై. వి. = వశ:. 1. స్వాధీనత. భార. విరా. 3, ఆ; హరి. ఉ 8, ఆ. 127: చూ, స్వాధీనము. హరి. పూ. 5, ఆ: చూ, వసము. 1; 3. శక్యము. హరి. పూ. 3, ఆ: చూ, సాధ్యము.
వసల, దే.వి. రూ-వసలా. కొయ్యకు అదుకు వేసెడు కొయ్య.
వసలా, —వై.—
వసార, దే.వి. రూ-వసారా. పంచాది, పంచ: చూ, సదనము.1.
వసారా, —వై.—
వసి, సం. వి. ఇ. పుం. 1. ఉనికి: చూ, స్థానము. 1; వై. వి. (1) కొనచెక్కిన కొయ్య; 2. మీఁదు మొనగా నాటిన మేకు: చూ, శూలము. 4; (3) ముల్లు (ఇదే కొట్టు). ఆం. భా. ద్వి. 218: చూ, సిత్రాగము; దే. ఉప. (4) మిక్కిలి. (క్రియకుముందు వసిమాలు వసివాడు వసినాఁ. విశేష్యము నకు ముందు షసితాఁకు మొ.)
వసించు, సం.అ.క్రి.వాసముచేయు: రూ-వాసించు, అధివసించు, నివసించు. (తె.)—అగు-ఔ-అవు-అగుదెంచు. ఇమ్ముకొను, ఉండు, కాఁపురించు, కొఅలు, నడగొట్టు, నిలుచు-నిల్చు, వేంచేయు.
వసిగొను, దే. అ. క్రి. పూను. చూ, సమకట్టు. 2.
వసిరము, సం. వి. అ. న: చూ, రూ-వశిరము.
వసివాళ్ళు, దే. వి. బ. (వసివాడు + లు) మిక్కిలి వాడుటలు: కనుగందులు.
వసిష్ఠసంహిత, అం: చూ, తంత్రములు.
వసిష్ఠసగోత్రము, అం: చూ, గోత్రము. 3.
వసిష్ఠుఁడు, అం. 1: చూ, గోత్రము. 13; 2: చూ, సన్న్యాసి; 3: చూ, శాస్త్రప్రవర్తకులు; 4: చూ, బ్రహ్మలు.
వసుంధర, సం. వి. ఆ. స్త్రీ. నేల: చూ, భూమి. 1.
వసుకము, సం. వి. అ. న. 1. చవుటుప్పు: చూ, లవణము. 1; పుం. 2. జిల్లేడు. *: చూ. వికీరణము. 2; 3. తెల్లజిల్లేడు*: చూ, వికీరణము. 2; 4. బకపుష్పము*: చూ, శ్రీవల్లి; 5. ఒకానొకతీఁగ*: చూ, వృక్షము.
వసుఖేచము, సం వి. అ. న. ఒకరకము డాలు: చూ, హరిగ.
వసుగంధిక, సం వి.ఆ.స్త్రీ. కుక్కవాయింట*: చూ, శ్వానబర్బర.
వసుగర్భ, సం. వి. ఆ. స్త్రీ. వైఁడిచూలాలు: చూ, భూమి. 1.
వసుచ్ఛిద్ర, సం. వి. ఆ. స్త్రీ: మహామిద, మహాదేవ, అసుధారిణి. *.
వసుద, సం. వి. ఆ. స్త్రీ: చూ, రూ-వసుధ. 1.
వసుదేవుఁడు, సం. వి.ఆ. పుం. కృష్ణుని తండ్రి: ఆనకదుందుభి.
వసుధ, సం. వి.ఆ స్త్రీ. 1. రూ-వసుద. నేల: చూ, భూమి.1; అం. 2: చూ, వృత్తము. 1. (ఒక్కొకపాదమునకు రెండు సగణములు. 6వ ఛందస్సు.)
వసుధర్మిక, సం. వి. అ. స్త్రీ. లెంట, స్ఫటికము: చూ, స్థూలోచ్చయము. 1. (రత్నములు. 12—౩).
వసుధానగరము, అం.పశ్చిమసముద్రముననుండువడఁబానిప్రోలు.
వసుధార, సం.వి.ఆ.స్త్రీ. బుద్ధుని పెండ్లాము: చూ, భార్య ౪౧.
వసునామకము, సం. వి. అ. పుం. రాచజిల్లేడు*: చూ, వికీరణము. 2.
వసుపట్టము, సం. వి అ. పుం. బకపుష్పము*: చూ, శ్రీవల్లి.
వసుబంధులు, అం: చూ, విశ్వేదేవులు.
వసుభ, సం. వి. ఆ. స్త్రీ. పునర్వసునక్షత్రము: చూ, సత్తు. 1. (రిక్క. 1—౬)
వసుమతి, సం. వి. ఈ స్త్రీ. 1: చూ, వసుధార; అం. 2: చూ, వృత్తము. 1. (ఒక్కొక్క పాదమున ఒకతగణము, ఒక సగణము. 6వ ఛందస్సు).
వసుల, సం. వి. ఆ. స్త్రీ: చూ, వేశ్య.
వసులపాఁతఱి, దే. వి. ఒకానొక పందెపుకోడి పుంజు. సా. 2, ఆ. 126: చూ, పుంజు.
వసులు, దే. అ. క్రి. తొలఁగు: చూ, విరియు. 5.
వసువు, సం. వి. ఉ. న. 1. బంగరు: చూ, లోహము. 1; 2. రత్నము: చూ, స్థూలోచ్చయము. 1. (రత్నములు);

3. ధనము: చూ, హిరణ్యము. 3; 4. బుద్ధి*: చూ, సౌగంధ్యము (రాజార్హము. 1—3); 5. నీరు: చూ, సలిలము; 6. జీవుఁడు: చూ, హంసుఁడు. 2; 7: చూ, పసుపట్టము*; 8. పలుపు: చూ, సూత్రము. 1; 9. కిరణము: చూ, హాయనము. 2; 10. అగ్ని: చూ, వహ్ని. 1; 11. వసువను రాజు: చూ, రాజు. 1; 12. విశ్వేదేవులలో నొకఁడు: చూ, విశ్వేదేవుఁడు; 13. కుబేరుఁడు: చూ, శ్రీదుఁడు; 14. ఉచ్చింత*: చూ, ఱుండ. 5; 15. మధురరసము: స్త్రీ. 16. ఆవు: చూ, సౌరభేయి (ధేనువు).

వసువులు, అం. గణాధిదేవతలు, అష్టవసువులు:— ఆపుఁడు (అప్పము), ధ్రువుఁడు, సోముఁడు, అధ్వరుఁడు, అనిలుఁడు, ప్రత్యూషుఁడు, అనలుఁడు, ప్రభానుఁడు. (ఇవే మఱియొక విధము:—వరుణుఁడు, పృథుఁడు, నహుషుఁడు, జయుఁడు, అనిలుఁడు, విష్ణువు, ప్రభానుఁడు, ప్రత్యూషుఁడు. (8).

వసుషేణుఁడు, సం.వి.అ.పుం.కర్ణుఁడు: చూ, సూతపుత్రకుఁడు.

వసూలు, వా, వి. ఆదాయము, జమ, రాఁబడిన ద్రవ్యము.

వస్త, సం. వి. ఱు. పుం. తండ్రి: చూ, సవిత. 2.

వస్తము, సం. వి. అ. న: చూ, వస్త్యము.

వస్తాదు, వా. వి. 1. ఉపాధ్యాయుఁడు: చూ, సురాచార్యుఁడు (పంతులు.); 2. కసరతు నేర్పువాఁడు, పయిరుమాను—పైరుమాను, పయిలుమాను—పైలుమాను. (సం.)—కణి, లతితుఁడు (చూ, సాదనకాఁడు.); 3. బాణాకట్ట త్రిప్పుట లోనగు పనులయందు నేర్పరి: చూ, సమర్థుఁడు.

వస్తి, సం. వి. ఇ. పుం. స్త్రీ. 1.=బద్దె. (గుడ్డపీలిక అని కొందఱు): చూ, వస్త్రము; 2. క్రీఁగడుపు, పొత్తికడుపు: చూ, ప్రేఁకటి.

వస్తువు, సం. వి. ఉ. న. 1. పదార్థము: చూ, సరకు. 2. తద్వి.- 1. శూన్యవస్తువునకు:—వశీకము; అం. 2. నాటకలక్షణమందు:—వస్తువనఁగా కథ. దీనికే ఇతివృత్తమని పేరు. ఇది ఆధారక, ప్రాసంగిక భేదముచే ద్వివిధమైనది. అధికారము చేఁగాని అధికారిచేఁగాని నివృత్తమగునది అధికారికము ఇది అప్రధానము. అధికారి ఫలమందువాఁడు. ప్రసంగవశమున వచ్చునది ప్రాసంగికము. పతాక ప్రకరీ భేదముచేఁ ప్రాసంగికము ద్వివిధము, దూరవ్యాపి కథ పతాక. స్వల్పకాల వివృత్తమవు కథ ప్రకరి, మొత్తము మీఁద వస్తువు ప్రఖ్యాత, ఉత్పాద్య, మిశ్రమునను ముత్తె అంగుల నొప్పుచున్నది. పురాణ ప్రసిద్ధము ప్రఖ్యాతము. కవికల్పితముత్పాద్యము, ప్రసిద్ధకథకుఁ గొంతకల్పితము చేర్చుట మిశ్రమము ఇత్యాది.

వస్త్యము, సం. వి. అ. న. ఇల్లు: చూ, సదనము. 1.

వస్త్రగ్రంథి, సం. వి. అ. న. ఈ. స్త్రీ: చూ, వలపుకీలు.

వస్త్రచ్ఛేదకుఁడు, అం: చూ, జాతులు.

వస్త్రనామాని, సం. వి. ఇ. పుం. ప్రత్తి*: చూ, సముద్రాంత. 8.

వస్త్రభేదకుఁడు, సం. వి. అ. పుం. బట్టలకుట్టెడువాఁడు: చూ, సౌచికుఁడు.

వస్త్రము, సం. వి. అ. న. 1.=పాఁత. అంశుకము, కశిపువు-కసిపువు, కోకము, గుహినము, దూష్యము, నకకము, పోతము—పోత్రము—పోత్రితము, వరండము, వసనము—వస్నము-వాసనము-వాసము-వాసస్సు, సిచయము. (తె)—కోక, గుండ-గుడ్డ, పాఁత, బట్ట, వలువ. తద్వి:-ఖర్పరము, ఖల్లము, ఖల్లి, చీరము; తద్వి—ం. కోకకు:— అంబరము, అంశుకము, ఆచ్ఛాదనము, కర్పటము, కార్పాసము, కోకము, చీర, చేల-చేలము, చేలిక, పాలము, బాదరము, వంగము, వసనము — వస్నము—వాసము—వాసస్సు, సంవ్యానము. (తె. వ.)— ఒలె—ఒల్లియ—ఒల్లె, కట్టనము, కప్పడము, కోక, గుడ్డ, గుత్త, చీర—చీరె, చేల, జీబు, జేబు, తోఁపు, పచ్చడము, పడము, పాఁత—ప్రాఁత, పావడ, పుట్టము బట్ట, వానెన, సేల; ఎ. కట్టుఁగోకకు:-అంతరీయ, అధోంశుకము, అపినత్థము: రూ—అపినద్ధము, ఆముక్తము, ఉపసంవ్యానము, పరిధానము, ప్రతిముక్తము, (అవ్య):— అంతరము. (తె.)— కట్టుఁగోక, కట్టబట్ట, మొలకట్టు, సమ్మకరలచీర; ఐ. క్రొత్తచీరకు:— అనాహతము, అహతము—ఆహతము, తంత్రకము, నవాంబరము, నిష్పీవాణి. (తె.)—కారికము, కోరా; ఒ. మీఁగాలి లేక పాదాగ్రము దనుకనుండు కోకకు:— ఆప్రపదీనము, ప్రావారము. తద్వి:—ం. అంగదట్టము, అరచట్ట, ఓణి—ఓణీ, గాగర, గాగరా, తాబందు, దట్టము, పరికిణీ, పావడ, లంగ-లంగా, లుంగి-లుఁగీ; ఱ; పొడవుబట్టకు:-ఆయామము. (తె.)-ఉడుగర, కంగోరు, కంగోరుపావడ, చాఁపు, నిడుపు. నిడుపుకానె, పోగ. (ఇది పొడవునకును వర్తించును); ఓ. ఎనుబదికిఁ గొన్నబట్టకు:— అసీతికము—అసీత్యము; ఔ. పాదములదాఁకనుండు అంగీకి:— అంగిక—ఆంగిక, ఉన్మోక్తకము, శిరస్త్రాతము. (తె.)— అంగి — ఆంగీ; ం. అవికకు:— అంగిక-ఆంగిక, కంచుకము, కంచులిక—కుంచులిక, కింశుకము. కుర్పాసకము-కుర్పాసము-కూర్పాసకము-కూర్పాసము, చోలము. (తె.)-కంచెల, కుపసము—కుప్పసము, చనుఁగప్పు-చన్నుఁగప్పు, చనుకట్టు-చన్కట్టు, చనుమఱుపు, పండి, రవిక-రైక—అయిక—ఱైక—అవిక; ఁ. చొక్కాకు:-అంగరక్ష, అంగిక-ఆంగిక, అర్ధచోలకము, కుర్పాసకము—కుర్పాసము—కూర్పాసకము—కూర్పాసము, చోడము, చోలము, జామ, నిర్మోకము. (తె.)—అంగరక—అంగరకా, అంగరేకు-అంగఱేకు: అంగి-అంగీ, అరచట్ట, కబాయి-కబాయీ, కమీజు, కుపసము-కుప్పసము, కుబుసము, చట్ట, చొక్కా—చొకాయ—చొకాయి—చొక్కా-చొక్కాయ-చొక్కాయి—చొగా, చొలా—చోలా, జుబ్బ, దుత్తాయి, నగ, పేరణి—పేరణము-పేరిణి, లాల్చి: తద్వి.—(ం) కోట; (ఁ) దూదిబొంతచొక్కాకు:— కూర్పాసము, చోలకము; (ం) (తె.)— బనియను; (ళ) ఖేలకము-ఖోలకము; (ఱ) (తె.)— చిందియ-చిందె; (ఓ) (తె) చెక్కి; (ఔ) కోకిలము, మూర్ధత్రాణము; (ం) వారవనితలయొక్క కాళ్ళను సగము గప్పియుండెడు కోక:— అర్ధోరుకము—

రూ-అర్ధోరుకము, చండాతకము, (తె.) చల్లడము—చల్లాడము—చల్లాధము; (సం) బాలురదట్టికిః—అర్ధోంరుకము—అర్ధోరుకము, చండాతకము, చలనము, ధటి, పుముత్తరీయము. (తె.)—ఇజారు-హిజారు, ఉడుపు, కచ్చ, కాసకాసియ-కాసె-కుఱుచ, గుడిగి, చెడీ-చెడ్డి-చెడ్డీ, చల్లడము—చల్లాడము, జీనపటము, దట్టి-దట్టీ, దిండు-ద్రిండు, పేటి-పేటీ, మొలదట్టి, లాగు, షరాయి. (ఇజారులోనగునవి చీలమండలవఱకును, లాగు (పట్లాము) లోనగునవి మోకాలువఱకును ఉండును.); తద్భ.-షర్టు; ౧౦. వడికట్టుకుఃఅధికాంగము, పరికరము, సారసనము. (తె.)-కాసెకోక, దట్టి-దట్టీ. నడికట్టు, పేటి-పేటీ; ౧౧. అంగవస్త్రమునకుఃఅంగవస్త్రము, అంశుకము, ఉత్తరవాసము, ఉత్తరాసంగము, ఉత్తరీయము, ఉపవీతము, కంబళము, కక్ష్య, కర్పటము, చోడము, దీపము, పరిధానము, ప్రచ్ఛాదనము, ప్రావరణము, ప్రావారము, బృహతి—బృహతిక, వక్త్రిము, సంవ్యానము. (తె.)ఃఉత్తరిగము, ఒలె-ఒల్లియ-ఒల్లె, ఓణి-ఓణీ, కండువ-కండువా-ఖండువా, పంచియ-పంచె, బట్ట, బయిరవాసము-బైరవాసము; తద్భ.—(ం.) (తె.) కొల్లాయపంచె, (ఆ.) ఓణి-ఓణీ, గావంచ; ౧౨. మగవానిబట్టకుఃఉపసంవ్యానము. (తె.)-దోవతి, వంచియ-వంచె, పచ్చడము, పేష్టువ; ౧౩. మడిబట్టకుఃఃః

బట్టకు:— ఆహతము, కర్పటము, నక్తకము. (తె.)— కప్పడము; ౬౪. కవచమునకు:— (చూ, వారవారణము); ౬౫. (తె.)-జేబుతువ్వాలు-జేబురుమాలు; ౬౬. (తె.)—జంబుకానా-జముకాణము; ౬౭. నల్లబట్టకు:—చంగలము. (తె.)—నీలి, మంజిడి; ౬౮. తలకుఁజుట్టుకొను బట్టకు:—పరివేష్టనము. (తె.)— పరివట్టము (చూ, సీసకము. 1.); ౬౯. (చూ, వస్త్రము. 1-౩౧.) తెరకు:— అపటి, కాండపటము, జవనిక—యవనిక, తిరస్కర (రి) ణి, ప్రతిసీర. (తె.)-గండవడము, జవనిక, తెర, పరదా-సీను; ౭౦. వ్రాఁత పని బట్టకు:— (తె.)—కలంకారి; ౭౧ నీలకలధౌతవస్త్రమునకు:— (తె.)-కసీసము; ౭౨. కాషాయవస్త్రమునకు:-కాషాయము. (తె.)-కావి, కావిచీర, చందురుకావి, పుట్టము, తోఁపు; ౭౩. కాశేయము-కౌషేయము, చీనము. (తె.)—తాపిత-తాపితా. (చూ, వస్త్రము. 1-౪౮.); ౭౪. నారబట్టకు:-క్షౌమము, వల్కలము-వాల్కము; ౭౫. నారచీరకు:-చత్వరము, చీరము, పుత్రిక, వల్కలము-వాల్కము. (తె.)—నారమడి, నారచీర, పొత్తిచీరె, ముంగాముచీర, ముకుటము-ముక్కుటము; ౭౬. నూనెయగిసె నారచీరకు:- క్షౌమము; ౭౭. కుందేటిత్రుప్పుటి చీరకు:— క్షౌమము; ౭౮. విచ్చగాని బట్టకు:— చీవరము; ౭౯. చైత్రకునిబొంతకు:— చైత్రగంధ; ౮౦. సన్యాసులబొంతకు:— కుచేలము. (తె.)—కుచ్చలిగంత, కుచ్చలిబొంత; ౮౧. పటరచితమకుటమునకు:-(తె.)-కుళాయ-కుళాయి-కుల్లా-కుల్లాయ-కుల్లాయి, తాజు, తపారము-తపారు; ౮౨. వెలిపట్టుచీరకు:-క్షోమము-క్షౌమము, ఖర్మము, దుకూలము-నేత్రము. (1.) తద్వి.—(౧.) మేలైనవట్టుచీరకు:— అంశుపట్టము. (తె.)-తాపిత-తాపితా. (౨.) పచ్చపట్టుచీరకు:— (తె.)— మాందాళి. (చూ, వస్త్రము. 1-౪౮.); ౮౩. వెలివలువకు:-కంచుకము. (తె.)— తెల్లనిబట్ట, తెల్లనిచీర; ౮౪. ఉల్లోచనము, వితానము. (తె.)-చందువ, మేలుకట్టు; ౮౫. వస్త్రముకొనకు:-(చూ, వత్తె. 1–2.); ౮౬. సాంద్రవస్త్రమునకు:-(తె.)—గడితము, సుగ్గిడితము; ౮౭. సన్యాసులశాటికి;-కర్పటము, చివరము, చీరము, చీవము, చీవరము, చీరఖండకము, కాటి, (తె.)-శప్పడము, కావులు. (చూ, వస్త్రము. 1-౮౦.); ౮౮. మఱుఁగుచీరకు:— యవనిక. (తె.)—తెర; ౮౯. శృంగారోత్తరీయమునకు:— (చూ, వస్త్రము. 1-౧౧.) (తె.)— అంశుకము, ఒలెవాటు-ఒల్లెవాటు-వలెవాటు-వల్లెవాటు, పయఁట - పయిఁట - పయ్యఁట - పయ్యేఁట - పైఁట, పయ్యఁద-పయ్యేఁద;౯౦.స్త్రీకుదాచ్ఛాదననార్భము,పుత్రోత్పత్తికోకకు:-(తె.)-ఒలె-ఒల్లియ-ఒల్లె,ఒల్లెచీర,వల్లెకోక.(నాగులచీర,గళ్లచీరఅనియువాడుక);౯౧;చిత్రవర్ణపుకోకకు:-(తె.)-ఓరవలి, కఱకంచుచీర, కస్తురిమళ్లచీర, వన్నెచీర; ౯౨. ఎఱుపుమించిన పసుపువన్నె చీరెకు:— మాంజిష్ఠము; ౯౩. రక్తకము. (తె.)—తోఁపు; ౯౪. పొడవన్నెకోకకు:—(తె.)— హేరవళి—హేరావళి, హారవళి—హారవలి; ౯౫. చిత్రవర్ణవస్త్రములు:-(తె.)-ఉడుతచార, ఎనుఁగడుగు, పట్టెమాఱుపు, పప్పళి, బవంతి, బొమ్మంచు, మంజిడి, వన్నియ—వన్నె—వన్నెచీర, ౯౬. (తె.)—పొత్తి—పొత్తిక-పొత్తియ, పొత్తు, బొమ్మచీర, ౯౭. కపిలవర్ణము గల చీరకు:— (తె)— మాదవళము-మాదళము-మాదావళము-మాదావళి; ౯౮. (తె.)-మయిల-మైల-, మయిలకోక-మైలకోక; ౯౯.(తె.)-మేలుకమ్మిచీర; ౧౦౦. ముదుగుకోకకు:—వరాశి, స్థూలశాటకము; ౧౦౧. పరుపుచీరకు:-నిచోళము, ప్రచ్ఛదపటము; ౧౦౨. కప్పుకొనుకోకకు:— నివీతము; ౧౦౩. పఱచెడుబట్టకు:-ప్రచ్ఛదపటము. (తె)—పచ్చడము. (చూ, వస్త్రము. 1—౧౦౧.); ౧౦౪. మంచికోకకు:- పటము, సుచేలకము. (చూ, వస్త్రము. 1-౩౮.); ౧౦౫. నూలుబట్టకు:— కార్పాసము, ఫాలము, వంగము. తద్వి.- కౌశేయము; ౧౦౬. దుప్పటికిఁ- కుంబి, చరకము, ద్విపటము —ద్విపటి, నిచోళము, నిశారము—నీశారము, పరిచ్ఛదనము, శాటి, స్థూలశాటకము. (తె.)— తొడుగు—తొడువు-తొడ్గు, దుప్పటము-దుప్పటి-దుప్పటీ-దువ్వటము, దూవలువ-దూవల్వ, పచ్చడము, వీణము-వీణాము, హంసావళి. (చూ, వస్త్రము. 1-౧౦౦.) తద్వి.- (౧) (తె.).—రగ్గు, రజాయి; (౨) దుప్పటిలోసగమునకు:— (తె.)—రేకు-పేకు; ౧౦౮. వీణెలోనగువానియొఱకు:— నిచోళము, పంజరము: ప్రచ్ఛదపటము. (తె.)—గవినెన (చూ. నిచోళము. 1.) తద్వి.—ఖడ్గాదుల యొఱకు:— ప్రత్యాకారము; ౧౦౯. (తె.)—జిలిబిలిచీర; ౧౧౦. చిత్తరువువ్రాయు ప్రస్తారికమునకు:—పటము; ౧౧౧. స్త్రీపార్శ్వచేలాంచలమునకు:—(తె.)—వంజెఱఁగు; (చూ, స్థూలశాటకము.); 2. కోక: చూ, వస్త్రము. 1-౧; అం. 3: చూ, ఉపచారములు. 4: చూ, ౧౧౨. చలువచేయనిది. (బట్ట.) అనాహతము, ఐశ్వర్యములు; 5: చూ, అష్టభోగములు, భోగములు; 6: చూ, అలంకారములు.

వస్నప, సం.వి.అ.స్త్రీ. సన్నపువరము: చూ, స్నాయువు.

వస్నము, సం. వి. అ. న. 1: చూ, వస్త్రము. 1; 2. ధనము: చూ, హిరణ్యము. 3; 3. కూలి. (జీతము అనియు): చూ, సంబళిక. 2; 4. వెల: చూ, విలువ; 5. కన్ను: చూ, లోచనము; 6. బరిణె: చూ, హరివాణము: (చూ, పాత్రము.6-3)

వస్త్రాచ్ఛాదనము, సం.వి అ.న. ముసుఁగు: చూ,వ్యవధానము.3.

వస్త్రాదికృతచ్ఛత్రము, సం.వి.అ.న. గుడ్డలోనగువాని గొడుగు: చూ, వారిత్ర.

వస్వోకసార, అం. 1. కుబేరునిపట్టణము: చూ, సీమ. (1) (దేశములు); 2. అమరావతీ పట్టణము: చూ, సీమ. (1) (దేశములు).

వహతి, సం. వి. ఇ. పుం. 1. ఎద్దు: చూ, వృషభము. 1; ఈ. స్త్రీ. 2. నది: చూ, (హాచిని. 2. (నది).

వహతువు, సం. వి. ఉ. పుం. 1. ఎద్దు: చూ, వృషభము. 1; 2. పథికుఁడు: చూ, వాటచారి.

వహనము, సం. వి. అ. న. 1. వహించుట: చూ, సంభృతి.2;

2. ఓడ: చూ, హోడము.

వహాము, సం. వి. అ. పుం. 1. ఎద్దుమూఁపురము: చూ, స్కంధము.1; 2 రూ-వాహాము. గుఱ్ఱము: చూ, హయము; 3. పదియాఱు తూములు; 4. ఆవుల యూపిరి: చూ, వాయువు; 5. గాలి: చూ, వాయువు. 1.

వహారువు, సం. వి. ఉ. పుం. నరము: చూ, స్నాయువు.

వహి, సం. విణ. 1. వహించువాఁడు: చూ, స్వీకర్త; 2. పీత: చూ, హరిలాంఛనము; దే. వి. (1) లెక్కల పుస్తకము: చూ, సంపుటము. 3; (2) పుస్తకము: చూ, సంపుటము.3; (3): చూ, విధము. 1. పాండు 4, ఆ. 184.

వహించు, సం. స. క్రి. తాల్చు: చూ, స్వీకరించు. 3.

వహిత్రము, సం. వి అ. న. దోనె: చూ, హోడము.

వహేలనము, సం. వి.అ.న. తిరస్కారము: చూ, హేళనము. తద్విశేషములకు:- చూ, హేళనము.

వహేలనుఁడు, సం. విణ. 1. తిరస్కరింపఁబడిన వాఁడు: అవగణితుఁడు, అవజ్ఞుఁడు, అవమతుఁడు, అవమానితుఁడు, అవరీణుఁడు, ఏకతరుఁడు, పరాజితుఁడు, పరాభూతుఁడు, పరిభూతుఁడు. (తె.)– తెగడికమానిసి; 2. ఓడినవాఁడు:— పరాభూతుఁడు.

వహ్ని, సం. వి.ఇ. పుం. 1. (హవ్యమును దేవతకుఁ బొందించు వాఁడు) తద్వి -ం. అగ్నులు:-గార్హపత్యము, ఆహవనీయము, దక్షిణము, నిర్మంథ్యము, వైద్యుతము, శూరము, సంవర్తము, లౌకికము, జాఠరము, విషకము, క్రవ్యాత్తు, క్షేమవంతము, వైష్ణవము, దస్యుమంతము, బలదము, శాంతము, పుష్పము, విభావసువు, జ్యోతిష్మంతము, భరతము, భద్రము, సిష్టకత్తు, వసుమంతము, క్రతువు, సోమము, పితృమంతము, అంగిరస్సు (27); ౨. ఆయుర్వేదౌషధములు వండుటకు వలసిన అగ్నులు:— దీపాగ్ని, కమలాగ్ని, మందాగ్ని, గాఢాగ్ని; ౩. అగ్నిపంచకము:—బుద్ధి, ఉదానము, చక్షువు, రూపము, పాతము. (5); ౪. అగ్నిహోత్రుని జిహ్వాలు:— కాళి, కరాళి, మనోజవ, ధూమవర్ణ, స్ఫులింగిని, విశ్వపద. ౫. గృహ్యాగ్నికి:— అగ్ని; ౬: చూ, అంగారములు; (6):(౧—౨—౩—౪ ఇందులో పదములను శీర్షికాపదములుగ చేర్చలేదు); 1. అగ్నికి:—అంకతి, అంగతి, అంగారకము, అంగారము-ఆంగారము, అంచతి, అంచుజన్మము, అగ్ని, అగ్నిహోత్రము, అగ్నిహోత్రుఁడు, అనలము, అనలుఁడు, అంబుజన్ముఁడు, అంబుజుఁడు, అంభోజుఁడు, అజగుఁడు, అజయుఁడు,అశిరుఁడు,అప్పిత్తము,అభ్రియము, అయఃపచి, అశ్వత్థుఁడు, అసితార్చి, ఆరము, ఆశము, ఆశిరుఁడు, ఆశీరము, ఆశుశుక్షణి, ఆశ్రయాశి(సి), ఆశ్రయాశుఁడు, ఈషిరుఁడు, ఉదర్చి, ఉద్ధము, ఉల్క, ఉషర్బుధుఁడు, ఉష్ణము, ఊర్ధ్వశీలము,ఏధతుఁడు,క,కతమాలము,కపిలుఁడు,కర్ధము, కషాకుఁడు, కాయేంధనప్రియము, కీలకము, కీలి, కుతపము, కుధాకువు, కుశాకరము, కుషాకువు, కృత్తిక, కృపీటయోని, కృశానువు-కృషాణువు, కృష్ణవర్త్మ, కృష్ణార్చి, కృష్ణుఁడు, కేతువు, కోసలము, ఘని, ఘృతదీధితి,ఘృతదిధీచి,గర్భము, గుల్మి, గోపతి, చతుష్కృంగము, చిత్యము, చిత్రభానువు, ఛాగరథము,ఛాగవాహనుఁడు,ఛిదిరము, జగత్ను(ను)వు, జన్యువు, జసురి, జాతవేదుఁడు, జుహూవాణుఁడు, జ్వలనము, జ్వాలాజిహ్వుఁడు, జ్యోతి, ఠ, తనూనపాత్తు,తపువు,తమోఘ్నుఁడు, తమోపహుఁడు, తరము, తుత్థము, తుషాగ్రహుఁడు, త్రిధాముఁడు, దమునసుఁడు, దహనుఁడు, ధనంజయుఁడు, ధమనుఁడు, ధూమకేతువు, ధూమధ్వజుఁడు, నాచికేతుఁడు, నారాయణుఁడు, పచి, పర్వరీకుఁడు, పవనతనయుఁడు, పాంచజన్యుఁడు, పాచకుఁడు, పావకుఁడు, సింగళుఁడు, పీథువు, పృథువు, ప్రజ్వలనము, ప్రభాకరుఁడు, బభ్రువు, బర్హి, బర్హిష్మ, బర్హిస్సు, బహుళుఁడు, బృహద్భానువు, భాస్కరుఁడు, భుజి, మ, మంత్రదీధితి, మలిమ్లుచుఁడు, రోహితాశ్వుఁడు, వమి, వల్లూరము, వసువు, వాయుసఖుఁడు, విభాకరుఁడు, విభావసుఁడు(వు), విరోచనుఁడు, విశ్వపుఁడు, వీతిహోత్రుఁడు, వైశ్వానరుఁడు, శమీగర్భము, శిఖావంతుఁడు, శిఖి, శుక్రుఁడు, శుచి, శుష్క, శుష్కము, శోచిష్కేశుఁడు, శోణము, సధి, సప్తజిహ్వుఁడు, సప్తదీధితి, సప్తహస్తుఁడు, సప్తార్చి, సమంతభుక్కు, సమిధుఁడు, సర్వభక్షకుఁడు, సృదాకువు, స్వర్ణదీధితి, హరి, హవ్యవహుఁడు, హవ్యవాహనుఁడు, హసనీమణి, హిరణ్యరేతసుఁడు, హిరణ్యరేతుఁడు, హుతభుక్కు, హుతవహుఁడు, హుతాశనుఁడు, (తె. ప.)—అంటనిజేజె అంటనివేల్పు అంటరానివేల్పు, అగ్గివేలుపు, ఆగిని, అగ్గి, అన్నితిండికాఁడు, అన్నిఁదినువాఁడు, ఇంగలము-ఇంగిలము, ఎఱుపులు, ఎట్టనివేలుపు, ఏడికవజీరు, అయిదార-ఐదార, అయిరుపు-ఐరుపు, కణకు, కప్పుఁదెరువుజాడ, కప్పుదెరువుదారి, కప్పుత్రోవరి, కప్పుఁదెరువరి, కరువలివిందు, కిత్త-కిత్తు, గాడుపుసంగడీఁడు, గాలిచూలి, గాలినెచ్చెలి, చవుగంటి-చౌగంటి, చిచ్చు. జంటమోములవేలుపు, డిగ్గి, తగరుబాబాసామి, తగరురవుతు—తగరుదొతు, తిగకాళ్లదేవర, తెమ్మెరచెలి, తెఱ-తెఱ్ఱి, దంటమోముల దేవర, దుగమోములవేల్పు, దుగమోములయ్య, దుగమోరపాదుసా, నాల్గుకన్నులవేల్పు, నిప్పు, నిప్పుక, నీటికానుపు, నీటిచూలి, నీటిబిడ్డఁడు, నీరుపాప, నీరుపుట్టువు, మబ్బుపూనిసువు, వయిరవులు-వయిరాలు-వైరవులు-వైరాలు, వినుమనుమఁడు, వేఁడివేలుపు, వేల్పుల మొగము, సతనాలుకల దునీఁడు, సతనాల్కలజేజే, సతనాల్కలపాదుసా, సెగజేఁడు. (చూ, హుతాశనుఁడు); తద్విశేషములు:— ౧. (చూ. త్రేతాగ్నులు) (తె.)—ముచ్చిచ్చు, ముయ్యగ్గి: ౨. యజ్ఞాగ్నికి:–ఉద్ధవము, కృతుపావకము, యజ్ఞవహ్ని, యజ్ఞాగ్ని, యాగాగ్ని, ఉపచాయ్యము, పరిచాయ్యము, సమూహ్యము; ౩. గార్హపత్యాగ్నిలోనుండి యెత్తి దక్షిణాగ్నియందుంచిన అగ్నికి:—ఆనాయ్యము; ౪. చయనాగ్నికి:–చయనము, చేయము. (తె. ప.)—పరువడము; ౫. వేదవ్రణిధానాగ్నికి:—జామదగ్ని; ౬. జంతువుయొక్క యాకారముగల తిన్నెలోని అగ్నికి:—చయనము; ౭. యజ్ఞమునందు వేదికకుఁబడమట గుండని గుండముననుండు అగ్నికి: గార్హపత్యము; ౮. శవముతొమ్మిపై నుంచెడు అగ్నికి:—

(తె.)—తలకొఱివి; ౯. విచ్ఛిన్నాగ్నిని మరలఁగూర్చుటకు:-పునస్సంధానము; ౧౦. అగ్నిసంస్కారమునకు:— సంకృతి; ౧౧. హోమరహితాగ్నికి:—సభ్యము; ౧౨. మంత్రాగ్నికి:—ప్రణీతము; ౧౩. అగ్నిమయమునకు:—అగ్నిచయము—అగ్నిచయనము, ఆంగారము. (తె.)—చిగుర్చు. చిచ్చు-చిచ్చుఱ, నిప్పులగుంపు; ౧౪. ఆంగారకము, అగ్నికణము, కుక్కుటము, విస్ఫులింగము, షణ్ముఖి, స్ఫులింగము. అగ్నిస్తోకము, (తె.)- అదరులు, నిప్పు, నిప్పుకలు, నిప్పులు, మిడుఁగు-మిడుఁగుఱులు-మిణుఁగుఱులు—మినుఁగుఱులు—మిడుఁగులు-మిణుఁగులు; తద్వి.—(తె).—తుట్ట; ౧౫. మేఘాగ్నికి:— ఇరమ్మదము, నిర్ఘాతాగ్ని, మేఘజ్యోతి, వజ్రాగ్ని; ౧౬. అనలము అంతరగ్ని, అంతరజ్వలనము. అగ్ని, జఠరాగ్ని; ౧౭. కాలాగ్ని; ౧౮. పర్యగ్ని కరణాది పశు సంస్కారమునకు:— వ్యంజనము; ౧౯. నీరుబోసిన నిప్పునకు:—(తె.)—కుమ్మ; ౨౦. జ్వాలలేని నిప్పునకు:-(తె.)—కుమ్మ. (సం.)—ఉల్క, కంతనీలకము; ౨౧. తృణాగ్నికి: — వత్సలము; ౨౨. ఉల్కాగ్నికి:— (చూ, రిక్క. ౨.); ౨౩ కార్చిచ్చుకు:—అగ్నిదీప్తి, ఖ, దవము-దావము. (తె.)—ఎరగలి-ఎరవలి, కారగ్గి, కారుచిచ్చు—కార్చిచ్చు-కాఱుచిచ్చు-కాఱ్చిచ్చు; ౨౪. కొఱివికి:— అలాతము, ఉల్మకము, జ్వలదంగారము. (తె.)—కడకొఱివి, నిప్పుతొంట, కొఱకచ్చు, కొఱివి; ౨౫. ఇంగలము, క్రమము, కరీషాగ్ని, భగలము, భాగణము. (తె.)—పిడక నిప్పు; ౨౬. మంటకు:— అంకతి, అగ్నిజము, అగ్నిజారము, అగ్నిజ్వాల, అగ్నినిర్యాసము, అగ్నిశిఖ, అర్చి, ఇ, కాఘృణి, కీలము, కేల, జ్వలనము, జ్వాల, జ్వాలము, జ్యోతి, త్విట్టు, ప్రజ్వలనము, మయూఖము, వర్చస్సు, వహ్నిజాతము, హేతి. (తె.)— ఎఱమంట, ఏరుపు-ఏర్పు, కనలు, తమట, నెగడి, మంట, నెక—నెగ—నెవ; ౨౭. అంగార్యః— (తె)—బొగ్గులకుప్ప; ౨౮. బడబాగ్నికి: — ఔర్వము, కాకధ్వజము, కాష్ఠభృక్కు, కోశతకి, ఘోరధ్వని, తృణభృక్కు, పాతాళము, బడబ, బడబాగ్ని, బడబానలము, బాడబము, వడవాముఖము, వాణిజము, సలిలేంధనము, స్కంధాగ్ని. (తె.)— నీరుచిచ్చు—నీర్చిచ్చు, మున్నీటియగ్గి, వార్వపుటగ్గి; ౨౯. బొగ్గుకు:-(చూ, బొగ్గు); ౩౦. అగ్నిభేదములు:—అనలము, కుకూలము, చగలము, వత్సలము; ౩౧. భస్మమునకు:— (చూ, భస్మము; చూ, సిగరి.1); ౩౨. ఉముకనిప్పునకు:-కుకూలము, కులాలము, కుకూలము, తుషానలము, ముర్మురము. (తె)— ఉముక నిప్పు, కుమ్మ, కుమ్ము; ౩౩. హోమకుండమునకు:— కుండము. (తె.)—కొండము-గుండము; (త్రేతాగ్నులు= ఆహవనీయము, దక్షిణాగ్ని, గార్హపత్యము ఇవి క్రమముగా వేదికిఁ బూర్వ దక్షిణ పశ్చిమ దిక్కులయందుండును. పంచాగ్నులు=పై మూఁడును సభ్యము, అపసభ్యము, సభ్యాపసభ్యములు ఈశాన్య దిక్కునందుండును. సామాన్యాగ్నుల భేదములు = అనలము, కుకూలము, భగలము, వత్సలము. అనలము మొదలగువాని కర్థములను ఆయా పదములకడఁజూచి తెలిసికొనవలెను. (చూ, అగ్నులు). అగ్ని చటాత్కారము సంకారము; ౩౪ అగ్నిహోత్రమును జేయువాఁడు: అంగతి, ఆగ్నిహోత్రి, అగ్నిచిత్తు, ఆహితాగ్ని, అగ్నిముఖుఁడు, అగ్న్యాధేయుఁడు, అగ్న్యాహితుఁడు; ౩౫. నిప్పులేని బొగ్గు: అంగారము; ౩౬. ధూపాగ్ని :(హి) అగ్యారీ; ౩౭. చేతనాచేతనాగ్ని : అగ్ని; ౩౮. రాపిడివలన నిప్పుపుట్టించుట:— అగ్నిమంథము, అగ్నిమంథనము; ౩౯. అగ్నిని నిలుపుటకు:— అగ్నిచిత్య, అగ్న్యాధానము, అగ్న్యుద్ధరణము, అగ్న్యుద్ధారము; ౪౦. బూడిదనుండి తీసిననిప్పు:—అగ్న్యుద్ధరణము, అగ్న్యుద్ధారము; 2. చిత్రమూలము*: చూ, వహ్నిసంజ్ఞికము; 3. గుఱ్ఱము: చూ, హయము.

వహ్నిగర్భ. సం. వి. ఆ. స్త్రీ. జమ్మి*: చూ, శమి.
వహ్నిగర్భకము, సం వి.అ.పుం. రావి*: చూ, శ్యామలము 2.
వహ్నిజాతము, సం. వి.అ.పుం, మంట: చూ, వహ్ని. 1-౩౬.
వహ్నిజ్వాలము, అం: చూ, నరకములు.
వహ్నిదేవత, సం. వి. ఆ. స్త్రీ. ప్రతిపత్తు. (తె.)—పాడ్యమి: చూ, హరివాసరము.
వహ్నిశిఖము, సం. వి. అ. న. 1. అంబరము, అగ్నిశిఖము, కాంతరజము, కాలేయకము, కాలేయము, కావేరము, కశ్మీరజన్మ-కాశ్మీరజన్మము-కాశ్మీరజము-కాశ్మీరము, కుంకుమము, కుచందనము, కుబేరము, కుసుంభము, కుసుమాత్మకము, కేసరవరము, గణేశభూషణము, గాంధారము, గుడము, గోనసము, ఘ్రసము, ఘ్రసము, ఘుసృణము, చందనము, చర్చిక, చారువు, జాగుడము, ధీరము, నాగజము, నాగసంభవము, పిఙ్గనము, పీతనము, ప్రియంగువు, రక్తము, రక్తాంగము, రక్తసరోరుహము, రుధిరము, రోహితము, లోహితచందనము, లోహితము, వరము, వీరము, సంకోచ పిఙ్గనము, సంకోచము, సిందూరము, సీమంతమండనము, సూర్యరక్తసంజ్ఞము, సైమంతికము, సౌరభము. (తె వ.)— కుంకుమపువ్వు - కుంకుమపూవు, కుంకుమ, చందురము, చంద్రము, చెందిరము-చెంద్రము, చెంద్రిమ-చెంద్రిమము, దీరము, సిందురము-సిందూరము. (చూ, రాజార్హము 1—౪౩-(౬); 2. అగ్నిశిఖము, కమలోత్తరము, కరటము, కుసుంభము, పిణ్యాకము, బాహ్లీకము-బాహ్లీకము, మహారజనము. (తె. వ.)—కుసుంబపుష్ప—కుసుంబా-కుసుమ-కుసుమపూవు, చందురపూపు, చెందిరిక—చెంద్రిక. తద్వి.—అడవి కుసుంబ పువ్వునకు:- కౌసుంభము.
వహ్నిసంజ్ఞిక, సం. వి. ఆ. స్త్రీ. కృత్తిక: చూ, రిక్క.
వహ్నిసంజ్ఞికము, సం. వి. అ. పుం. అగ్ని, అగ్నిజము, అగ్నిజారము, అగ్నినిర్యాసము, అగ్నిమాత, అగ్నిముఖము, కృమికంటకము, క్రమికంటకము, చిత్రచరణము, చిత్రము, చిత్రమూలము, చిత్రాంగము, జ్యోతిష్యము, దహనము, ద్వీపినామాపచనము, పాఠి పావకము, వహ్ని.* తద్వి:— అగ్ని, కాలము, కాలమూలము, చిత్రాంగము,

క్రమికకంటకము. (మి. ప.)—ఎఱ్ఱచిత్రమూలము*.

వళక్షము, సం. వి. అ. పుం. విణ: చూ, రూ—వలక్షను. (రూ—ఐలక్షము అని కొందఱు.)

వళవు, దే. వి. 1: చూ, విధము. 1; 2: చూ, వెరవు. 1.

వళాంధ్రబ్రాహ్మణులు, అం: చూ, ఘూర్జరబ్రాహ్మణులు.

వళాగ్రము, దే. వి. క్రముకభేదము: చూ, క్రసంని. 1 (పోఁత.)

వళావళి, దే. వి. 1. కుతూహలము, ప్రభా. 2. ఆ. 70: చూ, వ్యసనము. 8; 2: చూ, విజృంభణము. భాను. 3, ఆ; పసు 3, ఆ. 182.

వళావళికాఁడు, దే. వి: చూ, వ్యర్థభాషనుఁడు. ఆం, భా. తృ. 12.

వళావళికాయ, దే. వి. కుతూహలముతో నుండువాఁడు.

వళి, సం. వి. ఇ. స్త్రీ. రూ—వలి. 1. కడుపుమీఁది ముడుత. (తె.)— ఉగ్గులు, తరులు-తఱులు, నెత్తఱులు, నొక్కులు, క్రుక్కులు. (చూ, క్రుక్కులు.) తద్వి.— కడుపుమీఁది త్రివళులు. (తె.)— ముత్తరంగలు; 2. ఐట్టనెఱి, ఊర్మి— ఊర్మిక, కక్షి—కక్షిము, కచ్ఛము, గుచ్ఛి. (తె.)— ఉగ్గు, కచ్ఛ, కుచ్చె—కుచ్చెల-కుచ్ఛిళ్లు-కుచ్చెళ్లు, చింగు-చెంగు, నెఱి-నెఱిక, నొక్కు, పింజె, ముడుత, రింగులు. (తద్వి.—ఁ. వెనుకవ్రక్క వ్రేలాడు కొంగునకు:—కక్షిము; ఎ. అంగవస్త్రపు కొంగునకు:— కక్షిము; ఇ. కొత్తబట్ట మడతలో నున్న తక్కువచెంగునకు:— (తె.)— పీకు; ఈ. కోకయొక్క కట్టుకొను చెఱఁగునకు:— (తె.)— కట్టుఁగొంగు (చూ, మైజారు.); ఉ. ఆఁడుదాని కోకకుచ్చెళ్లకు;-వలిభము; (చూ, పింజె. 1—2—కి—4.)

వళితకోశము, సం. వి. అ. పుం. మొగ్గ వ్రాలినన యుపస్థ: చూ, స్మరాంగారము. (భగము. 12.)

వళిరుఁడు, నం. విణ: చూ, రూ-వలిరుఁడు-వళీరుఁడు.

వళీరుఁడు, —పై.—

వఱుకు, దే. వి. 1. తగవు: చూ, రూ-వలుకు. రా. వి. 4. ఆ. 90; 2. అపదేశము. ఆం, వదా. నర. 65: చూ, వ్యాజ్యము. 1.

వఱులు, అం. 1. దీనికి ఉపమానములు:—తరంగములు, నిచ్చెన మెట్లు, మేడమెట్లు, ఇసుక తరంగములు; ఆం. 2. (పురుషుని కడుపుపై ముడుతలు): చూ, లక్షణాంగములు. ఒకటి గలిగిన కప్రహతుఁడగు. రెండు గలిగిన స్త్రీల గెలుచును. మూఁడుగలవాఁడు యోనిసుఖము నొందును. నాలుగు గలిగిన సుపుత్రవంతుఁడై పరాక్రమశాలి యగును. పార్శ్వముల వంకలైయున్న సంతసము గలుగును); 3. (ఆఁడుదాని కడుపుపైముడుతలు): చూ, స్త్రీలక్షణాంగములు. జలతరంగములవలెమూఁడుకనుపించియున్న నుత్తమురాలగు).

వా

వా, సం. అవ్య 1. ఇవార్థము, వలెను; 2. ఇతరవ్యవచ్ఛేదార్థకము: అయ్యవే; 3. అట్లైన నిట్లైనను: చూ, వికల్పార్థకములు; 4. నూతనకల్పము; 5. నిశ్చయార్థకము: చూ, సత్యము. 1; 6. మఱియొకటియు: చూ, సముచ్చయము.1; 7. తిరుగులాడుట, విహారము: చూ, సంచారము; 8. మంచి తల్పము: చూ, సుకల్పము; వై. వి. = వాక్. రూ-వాయి, (1) నోరు: చూ, వదనము. 1; (2): చూ, వాదర. వై. 2. ఆ. 79; (3) మొగము: చూ, వదనము. 2.

వాంకము, సం. వి. అ. పుం: చూ, సముద్రము.

వాంచు, వై. వ్రే. వంగఁజేయు: చూ, రూ-వంచు. 2.

వాంఛ, సం. వి. అ. స్త్రీ.=వచ్ఛ: అనుతర్షము, అనుషంగము, అనుస్మరణము, అపేక్ష, అభిరతి, అవనము, అభిలాష, అభీప్సితము, అభీష్టము, ఆర్థి, అవలోభ్యనము, ఆకలనము, ఆకాంక్ష, ఆగ్రహము, ఆదిత్స, ఆమిషము, ఆశ, ఆశంసనము, ఆకాస్తి, ఆశిత, ఆశీస్సు, ఆసక్తి, ఇచ్ఛ, ఇషణము, ఇష్టి, ఈప్స, ఈహ, ఉత్థానము, ఉదాసము, ఏష, ఏషణము, కాంక్ష, కాంతి, కామన, కామము, కామి, కౌతుకము, గమనము, గాధము, గార్థ్యము, జ, చికీర్ష, ఛందస్సు, జృంభితము, తర్కము, తర్షము, త్వట్టు, తృష, తృష్ణ, దయితము, దోహదము, పరాయణము, ప్రతియత్నము, ప్రియము, భగము, మతి, మనోరథము, రుచి, లిప్స, వ, వరము, వల్లభము, వశము, వ్యసనము, శంస, శంసనము, శోభ, సమ్మతి, స్పృహ, హృద్యము. (అవ్య.)—అ, ఆజ్. (తె. ప.)—అక్కఱ, అరువము, ఆర్మిలి, ఆస, ఆసత్తి, ఆసపాటు, ఇంపు-ఇంబు, ఇచ్ఛ, ఇయ్య-ఈయ, ఎత్తికోలు-ఎత్తుకోలు, ఏఁకట, కచ్చు, కసి, కాయువు-కాయ్వు, కెలసము, కొసరు, కోరిక-కోరికి-కోరికె-కోర్కె, క్రచ్చ-క్రచ్చు, చనవు, జంజాటము, జిడ్డు, జిడ్డుతనము, తగులము, తగులు-తౌలు, తమి, తరితీపు, తలఁపు, తివుట, తీపి, తోఁపిక, తోఁపు, నర్మిలి, పట్టింపు, పట్టు, బాళి, మచ్చిక-మచ్చికె-మచ్చిగ, మాఁటు, ముచ్చట, మోజు, రహి, వచ్చ, వలపు, వాఁపిరి, వేడుక, వేడ్క, సడ్డ, సొము, హాళి. (చూ, హాళి.) తద్విశేషములు:—ఁ. అత్యాశకు:—అపేక్ష, అత్యావశ్యకము, అభిరుచి, అభిష్వంగము, ఆశ, ఉత్కృష్ట. (తె.)—ఆస, ఉబలాటము, ఏఁకట, కోరిక, పేరాస, వాఁపు; ఎ. దురాశకు:-అర్థాశ, ఆధి, దురాశ, ప్రత్యాశ, వాసన. (తె.)—అడియాస; ఇ. పరద్రవ్యాపేక్షకు:-అభిధ్య; ఈ. కుత్సితమైన యాశకు:—కదీహ; ఉ. ఎఱుఁగ నిచ్చయించుటకు:— (అవ్య.)-ఖలు; ఊ. అధికేచ్ఛకు:—లాలస-లాలసము-లాలూచి; ఋ. కొలువనిచ్ఛకు:—దిధక్ష; ౠ. గెలువనిచ్ఛకు:—జిగీష. దేవకము, దేవనము. తద్వి.— విజిగీష; ఌ. గ్రహింపనిచ్ఛకు:—అవలోభనము, జిఘృక్ష; ౧ం. చంపనిచ్ఛకు:—జిఘాంస, ద్రోహము; ౧ఁ. చావనిచ్ఛకు:— ముమూర్ష; ౧ం. చూడనిచ్ఛకు:-దిదృక్ష; ౧ఇ. తెలియనిచ్ఛకు-జిజ్ఞాస; ౧ఈ. నిర్మింపనిచ్ఛకు:—నిర్మిమీష; ౧ఉ. పోవనిచ్ఛకు:— జిగమిష-నిసృప్స; ౧ఊ, బోధగొననిచ్ఛకు: బుభు త్స;౧ఋ. క్రమికిలి,

యిచ్చకుఁ:—నిరతి; ౧౮. రక్షింపనిచ్చకుఁ:—రిరక్షి; ౧౯. రమింపనిచ్చకుఁ:—రిరంస; ౨౦. విడువనిచ్చకుఁ:—జిహాస; ౨౧. వివనిచ్చకుఁ:—జుగ్రూష; ౨౨. సంధింపనిచ్చకుఁ:—సంధిత్స; ౨౩. సంభోగేచ్చకుఁ:—(తె.)—దూల, మసకము; ౨౪. సృజింపనిచ్చకుఁ:—సిసృక్షి; ౨౫ హరింపనిచ్చకుఁ:—జిహీర్ష; ౨౬. అనుభవింపని వస్తువునందుగల యిచ్చకుఁ:—కుతుకము, కుతూహలము, కౌతుకము, కౌతూహలము, తమి; ౨౭. అంతట రమింపవలయు ననునిచ్చకుఁ:-అరిరంస; ౨౮. అన్నముమీఁది యిచ్చకుఁ:—(తె.)—చొరవ; ౨౯. చెప్పనిచ్చకుఁ:-వివక్షి; ౩౦.ఒకటివెనుకనొకటివ్యాపింపనిచ్చకుఁ: వీప్స; (విణ.) ౩౧. ఇచ్చగలది అనుటకుఁ:—కమనము, క్రమము, కామనము, కాముకము; ౩౨. కోరఁదగినది అనుటకుఁ:— ఆపేక్షణీయము, అపేక్ష్యము, కామ్యము, చికీర్షితము, వాఁఛనీయము; ౩౩. కోరఁబడినది అనుటకుఁ:—అపేక్షితము, అభీప్సితము, అభీష్టము, అర్థితము-అర్థితము, ఆకాంక్షితము, ఆశంసితము, ఆసేచనము, ఇష్టము, ఈప్సితము, ఈహితము, కాంక్షితము, దయితము, పృష్టము, ప్రార్థితము, ప్రియము, లలితము, వల్లభము, వాంఛితము, సమీహితము, హృద్యము. (తె.)—కోరిక, బాఁతి-బ్రాఁతి, వలసినది; ౩౪. చెవిటివానికోరిక:— ఏదేహితము; ౩౫. ఇష్టియందలి యాశ:—ఏషణ్చ.

వాంఛనీయము, సం. విణ. అపేక్షనీయము: చూ, వాంఛ. ౩౭.

వాంఛించు, సం. స. క్రి. అపేక్షించు, అభిలషించు, అభ్యర్థించు, అర్థించు, ఆకాంక్షించు, ఆశించు, ఇచ్ఛించు, కాంక్షించు, ప్రార్థించు, వరించు-వరియించు; అ. క్రి:— (మి.) అపేక్ష పడు, ఆశవడు. (తె.)-అక్క-అగొను, అక్క-ఆపడు, ఆసపడు, ఎలయు, పనివడు, మరగు, తమికొను, పురపురలాడు; స. క్రిఁ—ఆసచేయు, ఆసించు, ఇంచు, ఇచ్చగించు, కచ్చుకొను, కోరు, గ్రుక్క-లాగ్రుమింగు—గ్రుక్కి-ళ్లగ్రుమింగు, గ్రుక్కు-మిక్కుమను, తివురు, నోరూరు, మరగు, వలచు, వేడు, వేడుకపడు, వేడుకసేయు, తద్వి.— వివక్షించు.

వాంఛితము, సం. విణ. కోరఁబడినది: చూ, వాంఛ ౩౩.

వాంఛితుఁడు, సం. విణ. ప్రియవస్తువును కోరువాఁడు. ఆశంపిత-ఆశంసిత--ఆశంసువు. (తె.)— కోరువాఁడు. తద్వి.—౧. మిక్కిలి ఆశగలవానికి:— లోలుపుఁడు — లోలుఁడు; ౨. చెప్ప నిచ్ఛించువానికి:-వివక్షువు. ౩.కోరఁబడినవాఁడు:-అభ్యర్థితుఁడు.

వాంఛిని, సం. వి. ఈ. స్త్రీ: చూ, వ్యభిచారిణి.

వాంతము, సం. విణ.=వాఁతి. 1. వాంతియై త్తఁబడినది; 2. వెడలఁగ్రక్కఁబడినది:- ఉద్గీర్ణము, ఉద్వాంతము, నిరస్తము, నిర్గతము, నిర్గళితము. తద్వి.— వెడలఁబడినది అనుటకుఁ:— నిర్యాతము.

వాంతాదము, సం. వి. అ. పుం. కుక్కఁ: చూ, శునకము.

వాంతి, సం. వి. ఈ. స్త్రీ. = వాంతి. 1. అలంబుషము, ఉద్గరణము, ఛర్దనము-ఛర్దము-ఛర్ది, ప్రచ్ఛర్దిక, లేఖనము, వమథువు, వమనము, వమి-వమీ. (తె. ప.)— ఓకర, ఓకరింత-ఓకలింత-ఓకిలింత-ఓకిలి, కక్కు—కక్కుడు—క్రక్కు-క్రక్కుడు, కక్కుఁదెవులు, కుమ్ముటు, గ్రిక్కర, చలది, దోఁకు, వాంతి-వాఁతి. తద్వి.—పిల్లివాంతికి. కౌశికి; వై. వి. (1.)=వాంతిఁచూ, వాంతి 1.

వాంశికుఁడు, సం. వి. అ. పుం. పిల్లంగ్రోవి యూఁదువాఁడు.

వాఁక, వై. వి. 1. ఏఱుఁ చూ, నది; 2ఁ చూ, రూ—వాగు. 1; విణ, 3.=వక్ర, వంకర, వర. 4. ఆ. 205: చూ, వేల్లితము. 3; దే. వి. 4. కరవాఁకఁ చూ, భూమి. 1.

వాఁకతాలుపు, ద్వ. వి.గంగాధరుఁడు.పాండు.1,ఆఁచూ,శివుఁడు.

వాఁకుడు, వై. వి. = వ్యాఘ్రి.*ఁ చూ, స్పృశి. (దగ్గు, ఉబ్బసము తగ్గించును.)

వాఁగడుపు, దే. వి. (వాఁపు+కడుపు) వాఁపుగల కడుపు. కుక. 3, ఆఁ చూ, ప్రేఁకటి. (భ్రూణము. 1.)

వాఁగరత, వై. వి. (వాఁగులు+అఱత): రూ-వాగర్త సముద్రతీరము. (వృత్తియందేక వచనాంతము.) ఏనాదము. (సం.) కూలదిక్కుఁ చూ, రోధస్సు.

వాఁగర్త, —వై.—

వాఁగు, వై. వి. 1. పెలయేఱుఁ చూ, నది ౯; 2. దండు. భార. విరా. 3, ఆఁ చూ, సేన. 1; ఆ. క్రి. 3. పేలుఁ చూ, వదరు, 5; 4.=వాక్. క్రోఁగు. విజ. 1. ఆఁ చూ, శబ్దించు.

వాఁగుడు, వై. వి. క్రోఁగుడు. క్రోఁతఁ చూ, స్వరము. 2.

వాఁగులు, వై. వి. బ. అలలుఁ చూ, వీచి. 1.

వాఁచు, వై. అ. క్రి. 1. వాచ్. ఏఁకరు-ఏఁకారు. వి. పు. 6, ఆ; 2ఁ ఉఁదు.

వాఁడి, దే. వి. 1. నైఋత్యము. భార. సౌ. 1, ఆ; విజ. 3, ఆ. 8ఁ రూ-వాఁడిమి, కూచి, సదను, వావి, వాలు, వాలారమ్ము. (సం.)—ఖరము-ఖరువు; 2ఁ రూ-వాఁడిమి. భార. ఉద్యో. 4, ఆఁ చూ, శౌర్యము; 3. ప్రతాపము. ఆం. భా. ద్వి. 180ఁ చూ, రూ—వాఁడిమి. 1; విణ. 4. పదనైనది. (సం.) క్ష్ణుతము, తేజితము, నిశితము, నిశాతముఁ చూ, శాతము. 2; 5. తీక్ష్ణముఁ చూ, సంజ్వరము. 2; 6. క్రూరము. నిర్వ. 10. ఆ. 128ఁ చూ, రౌరవము. 2; అం. 7ఁ చూ, జతనము. 4 (భయము.)

వాఁడిగలాఁడు, దే. విణఁ చూ, శూరుఁడు.

వాఁడిచేయు, దే. స. క్రి. నూఱు, పదనుపెట్టు.

వాఁడిచేయుట, వా. విఁ (సం.)—ఉత్తేజనకము.

వాఁడిమగఁడు, దే. విణఁ చూ, వాఁడిగలాఁడు.

వాఁడిమి, దే. వి. 1. తీండ్ర, వాఁడి, వాలు, విడి, వేఁడి, వేఁడిమి. (సం.)-తేజము, ప్రతాపముఁ 2ఁ చూ, శౌర్యముఁ 3. పదనుఁ చూ, వాఁడి. 1.

వాఁడిముక్కువాఁడు, వా. వి. గద్దముక్కువాఁడు-గ్రద్దముక్కువాఁడు, దొట్టిముక్కువాఁడు, బుట్టిముక్కువాఁడు. (సం.)=

ఖరణసుఁడు-ఖురణనుఁడు.

వాఁడు, దే. స. ఆపురుషుఁడు. (ఆ శబ్దమునకు మహదర్థక ప్రధమైక వచనరూపము.మహత్తు.)(ఇట్లుఈశబ్దముపీఁడు.)

వాఁత, వై. వి. తెవులుగొంటులైన పశ్వాదులకు వేసెడుచూఁడు. డాగు, రచ్చ-అచ్చ అంపు. తద్వి,— వాంతవేయఁదగినది అంజతము, అంక్యము. (సం.)—రక్షి,అగ్నికర్యము, అగ్ని కార్యము, అగ్నిక్రియ.

వాఁతి, వై. వి.=వాంతి: చూ, వాంతి. 1. (రూ-వాంతి.)

వాఁపి, వై. విణ. (వాపు+ఇ): చూ, శోఫరోగి.

వాఁపిరి, ద్వ. వి. (వాఁపు+ఇరి.) ఏఁకట: చూ, వాంఛ.

వాఁపు, వై. వి.1: చూ, శోఫ; 2. మిక్కిలి అపేక్ష: చూ, వాపిరి.)

వాకట్టు, ద్వ. వి. 1. (మూలికా మంత్రములచేత చేసెడుఁ వాగ్బంధనక్రియ. విష్ణు. పూ. 2. ఆ; విణ. 2. వాగ్బంధనము చేయునది. కళా. 2, ఆ. 171; కళా. 3, ఆ. 79; వా. 3. నియమితకాలము దాఁటినది, నిరుపయోగమైనది, అడుగుటకు హక్కులేనిది. "తాకట్టు వాకట్టు అయినది."

వాకబు, వా. దరియాప్తు—దర్యాప్తు, విచారణ: చూ, సంఖ్య. 3.

వాకము, దే. విణ: చూ, వాటము. (1.)

వాకాటు, ద్వ. వి. వాగ్వాదము: రూ—వాగాయిత్తము.

వాకిటిలెంకలు, వా. వి. బ. 1. ద్వారపాలకులు.

వాకిలి, ద్వ. వి. (వా+ఇల్లు.) దుర్గమపురద్వారము. (వాకు, ఇల్లు అనువాని మూలపదములనుగానుంచిమిశ్రమపదముగాఁ జేసినయెడల నచ్చ తెనుఁగు ప్రయోగములకు విరోధమగుచున్నది.) గవఁక-గవఁకు-గవుఁకు, పెద్దవాకిలి. (సం.)—కూటము, గోపురము, పరిఘము, వలజము, వారము. (చూ, సదనము. 1.) తద్విశేషములు: —౧. గడపకు:—కడప-గడప. (సం.)— ఉదుంబరము, కుతుపము, గృహావగ్రహణి, గేహళి, దేహళి,తలుపుతగిలించినచట్రమునకు:-గుంబము—గుమ్మము, దారబందము-దోరము—దువారము—దర్వాజా, మొకము, మొగ, మోము, మొగము, సరబడి, (సం.)-గోపురము, ఘర్ఘరము, ద్వారబంధము, ద్వారము, నిర్యూహము, వారము; ౩. దొడ్డి గుమ్మమునకు:—దొడ్డి వాకిలి, పెరటిగుమ్మము; ౪. లోపలి వాకిలికి:—లోవాకిలి. (సం.)-అంతర్ద్వారము, ప్రచ్ఛన్నము; ౫. పెద్ద తలుపునకు:-బోరతలుపు-బోర్తలుపు; ౬. పసుల దొడ్డితలుపునకు:—పలుఁగాడి, పెండియము-పెండెము; ౭. తలుపునకు:—తలుపు-తల్పు. (సం.)—అరరి, అరరము, అరళము, కపాటము-కవాటము, కవటి-కవాటి, ఘనాఘనము, ద్వారకంటకము, నిష్కుటము, ప్రతీహారము, సంభావన; ౮. తడకకు: అంతిక-అంతికె, తడక-తడిక-తడికె-తడుక, దడి; ౯: —(చూ, లచ్చికమ్మ). (మిగతవానికి "చూ, సదనము. 1.") వా. 2. ఇంటినిగాని దొడ్డినిగాని చేరియున్న నాలుగు గోడల నడిమి భాగము. "పిల్లలు వాకిట ఆడుకొనుచున్నారు"; "పనికత్తె వాకిలి ఊడ్చినది"; ౩. ఇంటియందు మొదటి ద్వారము దాఁటఁగానే కాన్పించు నాలుగు గోడల నడిమి భాగము, నడచ, "పెద్దలు వాకిటఁగూర్చుండి మాట్లాడుచున్నారు": చూ, హాజారము.

వాకు, సం. వి. చ్. స్త్రీ. 1.=పలుకు. రూ-వాక్కు: చూ, శబ్దము. 2; 2. రూ-వాక్కు. పలుకుఁజెలి: చూ, సరస్వతి; వై. వి. (1)=పంతము: చూ, స్పర్ధ. 4; (2)=వాక్కు. మాట, పలుకు: చూ, శబ్దము. 2.

వాకూచి, సం. వి. ఆ. స్త్రీ. రూ వాగుజి-వ్యాకోచి. కారుగచ్చ*: చూ, సోమరాజి.

వాకొను, ద్వ. అ. క్రి. 1.=వాగు. ద్వి. రా. కిష్కిం, కాం: చూ, శబ్దించు; 2. అఱచు. అచ్చ. యు. కాం. 226; ప్రౌ. 3. వాకొలుపు-వాకొల్పు. నై. 7. ఆ. 61.

వాకొనుట, ద్వ. వి. వచనము ఆం భా.ప్ర. 11: చూ, వచనము.

వాక్కు, సం. వి. చ్. స్త్రీ. 1: చూ, రూ-వాకు. 1; 2: చూ, రూ-వాకు. 2; అం. 3: చూ, హృషీకము; 4: చూ, కరణములు; 5: చూ, కర్మేంద్రియములు (ఇంద్రియములు); 6: చూ, మానసిక పూజాకుసుమములు.

వాక్పతి, సం. వి. ఇ. పుం. 1. నలువ: చూ, బ్రహ్మ. 1; 2. బృహస్పతి. చూ, సురాచార్యుఁడు; 3. కవీశ్వరుఁడు: చూ, మాటలల్లువాఁడు; విణ. 4. మిక్కిలి చతురముగ మాటలాడువాఁడు.

వాక్పరుషము, అం: చూ, క్రోధజములు.

వాక్పారుష్యము, అం. 1: చూ, క్రోధజములు; 2: చూ, వ్యవహారవదములు; 3. (కఠినముగఁ బలుకుట): చూ, సప్తవ్యసనములు.

వాక్యగతదోషములు, అం. (కావ్యదోషములు పద అర్థగతమ్ములై దోషములుండును. పదగతములు వాక్యగతములు అని పద దోషములు ద్వివిధము. అందు పదదోషములు ౧౭:—(చూ, కావ్యదోషములు); వాక్యదోషములు:-౧. అక్రమము (క్రమముతప్పుట); ౨. విసంధి (సంధితప్పు); ౩. ప్రక్రమభంగము (మొదటి నియమము తుదకుఁజెడుట); ౪.పునరుక్తి (చెప్పినదే చెప్పుట); ౫. అపూర్ణము (క్రియాన్వయము లేనిది); ౬. వాక్యసంకీర్ణము (వాక్యముల కూడిక); ౭. వ్యాకీర్ణము (భ్రాంతికరావ్యయము); ౮. అధికపదము (లేనిపోని మాటలుచెప్పుట); ౯. వాచ్య వివర్జితము (చెప్పఁదలఁచినది మానుట); ౧౦. అరీతి (రసమున కుచితముకాని పదరచన); ౧౧. న్యూనోపమ (తక్కువనుబోల్చుట); ౧౨. అధికోపమ (ఎక్కువను బోల్చుట); ౧౩. సమాప్తపునరాత్తము (వాక్యార్థముఁ బూర్తిచేసియు మరలఁజెప్పుట); ౧౪. అస్థాన సమాసము (అపద సమాసము); ౧౫. ఛందోభంగము (ఛందస్సు తప్పుట); ౧౬. యతిభంగము (యతితప్పుట); ౧౭. పరిషత్ప్రకర్షము (అతిశయము తప్పి చెప్పుట); ౧౮. భిన్నలింగము (లింగభేదము); ౧౯. భిన్నవచనము (వచనభేదము); ౨౦. అక్రియ లేక అశరీరము(క్రియ లేకుండుట); ౨౧. సంబంధ వర్జితము (సంబంధము లేకుండఁజెప్పుట); ౨౨ వాచ్యగర్భితము(చెప్పఁబోవు దాని నడుమ మఱియొక వాక్యమిముడ్చుట); మఱికొందఱు:—శబ్దహీనము, క్రమభ్రష్టము, విసంధి, పునరుక్తియుతము, వ్యాకీర్ణము, వాక్య

సంకీర్ణము, అపూర్ణము, వాక్యగర్భితము, భిన్నలింగము, భిన్నవచనము, న్యూనోపమము, అధికోపమము, భగ్నచ్ఛందము, యతిభ్రష్టము, అళరీరము, అరీరతకము, విసర్గలుప్తము, అస్థానసమాసము, వాచ్యవర్జితము, సమాప్తపునరాత్తము, సంబంధవర్జితము, పతత్ప్రకర్షము, అధికపదము, ప్రక్రమభంగము, అని ౨౪ గాను; మఱికొందఱు:— అక్రమము, పునరుక్తి, అరీతి, భిన్నలింగము (భిన్నవచనము), పరుషము, విరుద్ధము, విరసము, అతిమాత్రము, హేతుశూన్యము, నిరలంకృతి అని పదియును; మఱికొందఱు:—అక్రమము, పునరుక్తి, అపూర్ణము, కర్తృపదము, క్రియాపదము, భిన్నవచనముల నుండుట, ఏకదేశాన్వయము, వ్యాకీర్ణము, వాచ్యవివర్జితము, అరీతి, న్యూనోపమము, అధికోపమము, సమాప్తముపునరాత్తము, న్యూనపదము, అళరీరము, అధికపదము, ప్రక్రమభంగము, పతత్ప్రకర్షము, భిన్నలింగము అని ౧౭ గాను భిన్నాభిప్రాయములం జూపియున్నారు; (అర్థదోషములకు=చూ, అర్థదోషములు.) అర్థదోషములు అను శీర్షికా పదముకడఁ జూపిన రీతిని ౧౮ కలవు. కాని మఱికొందఱు:-హీనోపమ, అధికోపమ, అసమోపమ, అప్రసిద్ధోపమ, పరుషము, వ్యర్థము, ఏకార్థము, నసంశయము, విరుద్ధము, విరసము, అప్రయోజనము, అతిమాత్రము (లోకాతీతము), హేతురహితము, నిరలంకృతి (జాతిశూన్యము), అశ్లీలము (లజ్జాకరము) సహచరచ్యుతము (సరిగానిదిఁ గూర్చుట), భిన్నము (సంబంధము లేనిది) ౧౭ అనియు: మఱికొందఱు:— వ్యర్థము, హీనోపమము, అధికోపమము, అసమోపమము, అఖ్యాతోపమము, పరుషము, విరుద్ధము, విరసము, హేతుశూన్యము, సహచరచ్యుతము ౧౦ అనియు: (చూ, కావ్యదోషములు, కావ్యగుణములు).

వాక్యగతము, అం. 1: చూ, అత్యంత తిరస్కృతవాచ్యములు (రెండవది పదగతము); 2: చూ, అర్థాంతర సంక్రమిత వాచ్యములు (రెండవది పదగతము).

వాక్యగర్భితము, అం. చూ, వాక్యగతదోషములు.

వాక్యదోషములు, అం: చూ, వాక్యగతదోషములు.

వాక్యము, సం. వి. అ. న. 1. పదపదార్థము యొక్క పరస్పర సంబంధము చెడక యేకార్థత్వముగలిగి క్రియతోడఁగాని తదితరము తోడఁగాని ముగిసెడి పదసముదాయము; (ఉ. కర్తృ కర్మ క్రియగలది వాక్యము; ఎ. వాక్యము సంపూర్ణ వాక్యము, అసంపూర్ణవాక్యము అని ద్వివిధము; క్రియాసహితము, రహితము అని సంపూర్ణ వాక్యము ద్వివిధము. సమాపక క్రియతోఁగూడినది క్రియాసహితము. అసమాపక క్రియతో నంత్యమగునది యసంపూర్ణవాక్యము, క్రియ లేనిది క్రియారహిత వాక్యము; ఇ. వాక్యములు:— సామాన్య వాక్యము, సంబంధ వాక్యము, ఉపవాక్యము. సముదాయ వాక్యము, మహావాక్యము అని వాక్యమైదువిధములు (సమాపకక్రియతోఁగూడినది సామాన్యవాక్యము, సంబంధ సర్వనామములతోఁగూడినది సంబంధవాక్యము, కర్తగాఁగాని కర్మగాఁగాని వాడఁబడు వాక్యముపవాక్యము, అసంపూర్ణ వాక్యముతోఁగాని యువ వాక్యముతోఁగాని కూడిన సముదాయ వాక్యము, రెండు సామాన్యవాక్యముల సంబంధము గలది మహావాక్యము ఇత్యాది): తద్వి.— వాక్యాలంకారము. అం; 2. వాక్యముల కుపమానములు:- శేషుఁడు, బృహస్పతి,బ్రహ్మ.మొ; 3.మాట:చూ,శబ్దము.2. వాక్యసంకీర్ణము, అం: చూ, వాక్యదోషములు.

వాక్రుచ్చు, ద్వ. స. క్రి. (వా + కూర్చు.) 1. పేరుచెప్పుకళా. 1, ఆ. 7: చూ, శబ్దించు; 2. చెప్పు. విక్ర. 5, అ. 120: చూ, శబ్దించు (సంధిని వికారము.)

వాక్రుచ్చుట, ద్వ. వి: చూ, వాకొనుట.

వాక్ఋద్ధి, అం: చూ, ఋద్ధులు.

వాగ, సం. వి. ఆ. స్త్రీ.=వాగెఃచూ, వాగియ.

వాగఱి, దే. వి. (వ్రాయు+కఱ్ఱి) ముచ్చెవాఁడు చిత్తరువు వ్రాసెడుతూలిక. (సంధిని వర్ణలోపము). జాలిని, తూలిక. దూషిక.

వాగలము, వై. వి. రూ-వాగళము-వాగాళ్లము. కళ్లపుమొగి, ఖలముఖము.

వాగళము, —వై.—

వాగళ్లము, —వై.—

వాగాయిత్తము, వై. వి. వాగ్వివాదము. వాకాటు.

వాగియ, వై. వి. = వల్గ. రూ—వాగె, లగాము, కళ్లెము, (సం.)—ఆవక్షోణిక, వల్గ, వాగ, (చూ, ముఖరజ్జువులు.)

వాగీశుఁడు, సం. వి. అ. పుం. 1. నలువ: చూ, బ్రహ్మ. 1; 2. బృహస్పతిఃచూ, సురాచార్యుఁడు; 3. కవీశ్వరుఁడు: చూ, వాక్పతి. 3.

వాగీశ్వరుఁడు, సం. వి. అ. పుం: చూ, వారిరాట్టు.

వాగుజి, సం. వి. ఈ. స్త్రీ.=బావంజి*: చూ, వాకూచి.

వాగుర, సం. వి. ఆ. స్త్రీ. (మృగములను పక్షులను పట్టెడి) ఉరి. (తె.)—ఉచ్చు, ఉరి, గుచ్చిక, జిగురుఁగండె-జీగురుఁగండె, జువ్వ, వల. తద్విశేషములు.— ఉరి; ఉరిగోల; ఒడిత్రాడు; కరకణి; కాలుచ్చులు; చిక్కము; జిగురుఁగండె-జీగురుఁగండె; తలముళ్లు; తీపుఁత్రాడు, బోను. (చూ, వల. 1.)

వాగురికుఁడు, సం. వి. అ. పుం. జాలికుఁడు, వలవాఁడు: చూ, వేఁటకాఁడు.

వాగె, వై. వి. = వాగా: చూ, రూ—వాగియ.

వాగ్గులికుఁడు, సం. వి. అ. పుం. (తె.)—అడపకాఁడు.

వాగ్దండము, అం: చూ, త్రిదండము. 1—2.

వాగ్దానము, అం. 1: చూ, కన్యాదానాంగములు.

వాగ్మి, సం వి. న్. పుం. 1. చిలుక: చూ, శుకము; 2. బృహస్పతి: చూ, సురాచార్యుఁడు; విణ. 3. యుక్తి యుక్తముగా మాటలాడువాఁడు: చూ, వక్త. 1.

వాఘీబ్రాహ్మణులు, అం: చూ, వహతేబ్రాహ్మణులు.

వాఙ్మయము, సం. వి. అ. న. (చూ, వేదము, ఉపవిద్యలు.)

వాఙ్మయము:- ౧ వైదికవిజ్ఞానము, ౨. భాష, ౩. వాఙ్మయ

విభాగము, ౪ ఋక్సంహిత, ౫ సామసంహిత, ౬ బ్రాహ్మణములు, ౭ వేదాంగములు, ౮ గృహ్యసూత్రములు, ౯ స్మృతులు, ౧౦ భాష్యములు; (౧. వైదిక విజ్ఞానము:— (౧) వేదనిత్యత్వ పౌరుషేయత్వ విచారము, (౨) ఋగ్వేద వాక్యవిచారణ, (౩) అపౌరుషేయత్వవిచారపర్యవసానము, (౪) వేదకాలము, (౫) అదితియుగాది నిర్ణయము); ౨. భాషలు:— (౧) సంస్కృత, (౨) లాటిన్, (౩) గ్రీకు, (౪) జర్మనీ, (౫) ఇంగ్లీషు, (౬) ఆర్యలిపి, (౭) జ్యోతిర్విజ్ఞానము లిపి, (౮) ఆర్యభాష, వ్యావహారిక భాష, స్థితి, (౯) సంస్కృత ప్రాకృతములు, (౧౦) ప్రాకృతములు దేశభాషలు, (౧౧) సంస్కృతభాష మొ; ౩. వాఙ్మయ విభాగములు:— (౧) వేదములు, (౨) సంహితల పౌర్వా పర్యము, (౩) త్రయి-అథర్వణము, (౪) వేదప్రశంసాదులు; ౪. ఋక్సంహితలు:— (౧) మండలక్రమమున ననువాక విభాగము, (౨) మండలక్రమమున సూక్తవిభాగము, (౩) ఋక్సంఖ్యానిర్ణయము, (౪) సూత్రద్రష్టలు-సూక్తములు, (౫) మండలద్రష్టలు—మండలములు, (౬) మండలములు—ఏర్పాట్లు, (౭) ఋషుల ఇతిహాసములు, (౮) ఋగ్వేద దేవతలు, (౯) ఋగ్వేద శాఖలు, (౧౦) ఋక్సంహిత లోని వర్ణనలు; ౫. సామసంహిత:— (౧) సామసంహిత విభాగము, (౨) సామవేద సంప్రదాయము, (౩) సామగాచార్య పరంపర, (౪) సామగానప్రవచన కర్తృపరంపర, (౫) యజుర్వేదము, (౬) యజుశ్శాఖలు, (౭) యజుశ్శాఖల పౌర్వా పర్యాది విచారణ, (౮) తైత్తిరీయసంహితవిభాగము, (౯) తైత్తిరీయ బ్రాహ్మణ విభాగము, (౧౦) కాండములు—ఋషులు, (౧౧) సంహితా విషయము, (౧౨) పశుమేధము-నరమేధము, (౧౩) దేవతాఛందస్సులు, (౧౪) సంహిత లోని వర్ణనలు, (౧౫) రుద్రప్రశ్నప్రశస్తి, (౧౬) వాజసనేయ సంహిత, (౧౭) అథర్వసంహిత, (౧౮) అథర్వణ శాఖలు, (౧౯) కౌనకీయాధ్వర సంహిత, (౨౦) సంహితా విషయ విచారము, (౨౧) పైప్పలాద సంహితా చరిత్ర, (౨౨) అథర్వసంహిత-మంత్ర ద్రష్టలు, (౨౩) ఆర్షవిచారణ-ఛందో దేవతాదులు, (౨౪) అథర్వమంత్ర విశేషములు, (౨౫) అభిచారిక పిశాచోచ్చాటనాది మంత్ర తంత్రములు, (౨౬) సాంఘిక లక్షణములు, (౨౭) కతిపయకాండ విశేషములు; ౬. బ్రాహ్మణములు:— చూ, బ్రాహ్మణములు; ౭. వేదాంగములు:— చూ, ఉపవిద్యలు; ౮. గృహ్యసూత్రములు:—చూ, కల్పము; ౯. స్మృతులు;— చూ, స్మృతులు; ౧౦. భాష్యములు:— (౧) ఋగ్భాష్యము, (౨) సాయన భాష్యము (మాధవభాష్యము), (౩) సామవేద ఋగ్భాష్యము, (౪) కృష్ణయజుర్వేద భాష్యము, (౫) ఉపనిషద్భాష్యము, (౬) బృహదారణ్యక భాష్యము, (౭) శంకర భాష్యము, (౮) తైత్తిరీయోప నిషద్భాష్యము. ఇత్యాది (ఈ విషయమపారము.)

వాఙ్ముఖము, సం. వి. అ. న. 1. ఉపన్యాసము, ఉపోద్ఘాతము, ఉ॥ (తె.)-వావాదు; 2. ఉదాహరణము: చూ, వృత్తాంతము, 7; 3. వాక్యారంభము, ఉపోద్ఘాతము.

వాచ, సం. వి. చ్. స్త్రీ: చూ, రూ—వాకు.

వాచంయముఁడు, సం. వి. అ. పుం: చూ, మౌని.

వాచఃకర్మాతిరిచ్యతే, న్యా. వట్టిమాటకన్న గట్టిపనిమేలు.

వాచకము, సం. వి. అ. పుం. వాచ్యార్థమును తెలిపెడి శబ్దము: చూ, శబ్దము. 2.

వాచకుఁడు, సం. వి. అ. పుం. అనుప్రాసబంధ నియమాదుల నెఱింగి చెప్పువాఁడు: చూ: కృతికర్త.

వాచస్పతి, సం. వి. ఇ. పుం. వేలుపుబొజ్జ. ల క్ష్మీ. 2, ఆ 43: చూ, సురాచార్యుఁడు.

వాచస్పత్యము, సం. వి. అ. పుం. 1. తారానాథ తర్క వాచస్పతిచే వ్రాయఁబడిన బృహన్నిఘంటువు; 2. కొత్ర ళ్యామల కామళాస్త్రిచే వ్రాయఁబడిన దీపర్యాయపద బృహన్నిఘంటువు అను ఆంధ్ర వాచస్పత్యము.

వాచాటుఁడు, సం. విణ. రూ-వాచాలుఁడు: చూ, వక్త. 1.

వాచాలుఁడు, —పై.—

వాచించు, సం. స. క్రి. 1. చెప్పు. చంద్రా. 1, ఆ: చూ, రూ-వచించు; 2. చదువు. చంద్రా. 3, ఆ: చూ, పఠించు.

వాచికము. సం. వి. అ. న. 1: చూ, వక్కాణము; 2. మాటల చేతఁబుట్టిన శృంగారభావము; అం. 3. వాక్కుచేత కలిగినది. (కావ్య నాటకములను రసోచితముగ నుచ్చరించుట): చూ, వ్యంజకము.1; 4: చూ, కర్మములు; 5: చూ, స్వాధ్యాయము; 6: చూ, అభినయములు.

వాచోయుక్తిపటుఁడు, సం. విణ. పండితుఁడు: చూ, సుధి.

వాచ్యము, సం. వి. అ. పుం. 1. అభిదచేఁ దెలియఁదగిన యర్థము; విణ. 2. చెప్పఁదగినది: అఖేయము. తద్వి:— చెప్ప నిచ్ఛించినది:— వివక్షితము (చూ, శబ్దము. 2.); 3. నిందింపఁదగినది: చూ, హీనము. 2.

వాచ్యవర్జితము, అం: చూ, వాక్యగతదోషములు.

వాచగడము, ద్వ. వి. రూ-వాచరడము-వాచరము-వాచారడము-వాచారపము, దేవరింపు-దేవురింపు, దేవురు, బతిమాలడము, బ్రతిమాలడము, బతిమాలిక—బ్రతిమాలిక, వనట, వనపు, వలపు. (సం.)—దైన్యము, పరిదేవనము, మనుపు, విలవనము-విలాపము. (మి.)—దైన్యపాటు.

వాచరడము, —పై.—

వాచరము, —పై.—

వాచారడము, —పై.—

వాచారపము, —పై.—

వాచచ్చు, వా. అ. క్రి. (వెచ్చఁజేసిన అప్పడములు లోనగునవి) మెత్తఁబడు.

వాచడి, వా. వి. నోటిధ్వని.

వాచఅచు, దే. అ. క్రి. మొఱపెట్టు: చూ, శోకించు. (గట్టిగా అఱచుఅనియు).

వాచవి, వా. వి. రుచిచూచుట.

వాచారు, ద్వ. అ. క్రి. పరిదేవనముచేయు: ఓగులొడుచు, దేవురించు, వలపుఁగొను, వలపులాడు. (మి.)-వైన్యపడు.

వాచూరు, దే. వి. ముంజూరు: చూ, సదనము. 1.

వాజపేయము, సం. వి. అ. పుం. న. 1. ఒకానొక యాగము: చూ, హోమము.3. (యజ్ఞము); అం. 2: చూ, తానములు (సహీనతానములు).

వాజము, సం. వి. అ. న. 1. నెయ్యి: చూ, హవిస్సు. 2; 2. నీరు: చూ, సలిలము; 3. సాన్నాయ్యము: చూ, హవిస్సు. 1; పుం. 4. బాణము తెక్క: చూ, తెక్క. 1; 5. తెక్క: చూ, తెక్క. 1; 6=వెస. వేగము: చూ, స్యదము.

వాజిసనేయ బాహ్మణులు, అం: చూ, ఆంధ్రులు. 653 పుట. (వీరు శుక్లయజుర్వేదులు. ప్రధమ శాఖీయులను నామాంతరము గలవారు. కాత్యాయన సూత్రము. వీరిలో వైదిక లౌకిక వృత్తులవారు కలరు. మీసములుంచి విష్ణు చిహ్నాముల ధరింతురు).

వాజి, సం.వి.న్. పుం. 1, గుఱ్ఱము: చూ, హయము; 2. పిట్ట: చూ, పక్షి; 3. అమ్మ: చూ, బాణము. 1.

వాజికరి, సం. వి. ఈ. స్త్రీ: చూ, వారాహికర్ణి. 1.

వాజిగంధక, సం వి.ఆ.స్త్రీ. అడ్డసరము*: చూ, సింహాస్యము.

వాజిదంతకము, సం. వి. అ. పుం. —వై.—

వాజిపేయము, అం: చూ, సోమయజ్ఞములు.

వాజిబీ, వా. విణ. న్యాయమైనది, సరియైనది (మాట).

వాజీశాల, సం. వి. ఆ. స్త్రీ. గుఱ్ఱపుసాల: చూ, సదనము. 1.

వాఱ, దే.వి. 1. రోఁత: హరిశ్చ. 4, ఆ. 103: చూ, నెగ్గింపు; 2. ఉపశాల. ఆం. భా. ద్వి. 12: చూ, సదనము. 1; విణ. 3. రోఁతగలది, గోరము: చూ, వికృతము. 3.

వాఱము, దే. వి. ఒకానొక పక్షి: చూ, పక్షి.

వాఱమ్మ, వా. వి. దద్దమ్మ, అంబేద: చూ, వ్యాధుఁడు. 2.

వాఱ్ఱము, వై. వి.=వాద్య. మృదంగాది వాద్యము: చూ, స్వరము. 2.

వాటచారి, సం.వి.ఇ.పుం. =బాటసారి: చూ, సమీరణుఁడు. 2.

వాటపడు, ద్వ.అ.క్రి.అనుకూలపడు.కవిక.2.ఆ:చూ,సరిపడు.1.

వాటపద్దెము, వా. వి. ఆట విడుపు పద్యము.

వాటము, సం.వి.అ.పుం.న. 1. రూ-వాటి. కూరలోనగు వాని తోఁట: చూ, వనము. 2—౧౧; అ. పుం. 2=వాడ. రూ-వాటి. త్రోవ: చూ, మార్గము. 1; 3. రూ-వాటి. చుట్టువెలుగు వేసినచోటు; 4. రూ-వాటి. కంచె: చూ, వెలుగు; 5.ఇండ్లవరుస, వాటిక: చూ, శ్రేణి.1; 6.భాగము: చూ, విభాగము. 2; దే.విణ. (1) జాఱుపుగా నుండునది: వాకము; 2. అనుకూలమైనది. య. 1; ఆ. 121: చూ, సంగతము. 3; (3) సక్తమైనది. మార్క. 6, ఆ: చూ, సహితము; (4) పొందికయినది. జై. 2, ఆ. 86: చూ, సంసక్తము; (5): చూ, వక్రిమము. 2. వి. పు. 7, ఆ.

వాటా, వై. వి.=వాటము: చూ, వాటము. 6,

వాటాలజాపితా, వా. వి: చూ, విభాగపత్రము.

వాటి, సం. వి. ఈ. స్త్రీ: చూ, రూ-వాటము. 1*-2-3-4.

వాటిక, సం. వి. ఆ. స్త్రీ. 1. తోఁట: చూ, వనము. 2; 2. పెండ్లియందు నవధాన్యములు వేసి మొలపించుట కాధారమగు పాత్రము. అనఁగా పాలిక; 3. (ఊరి నడుమనుండు) రచ్చ చెట్టు: చూ, రచ్చ. 7; 4. ఇండ్లవరుస: చూ, వాటము. 5; 5. దిరిసెన*: చూ, శిరీషము.

వాటివధూని, సం. వి. ఈ. స్త్రీ. = వాడవదినె: చూ, వేశ్య.

వాటు, దే. వి. 1. వైచుట; 2. దెబ్బ. పంచ. నా. 1. అ. 205—206: చూ, హతి.

వాటుఁగాలు, దే. వి. నడచునపుడు వ్రక్కవాటుగా పోయెడు కాలు. ద్వి. హరిశ్చ. 2, భా: చూ, హజ్జ.

వాటికి, సం. వి. ఈ. స్త్రీ. నక్కదోస*: చూ, హరివాలుకము.

వాటుపడు, వా. అ. క్రి: ఒడ్డగెడవడు, దోరగలువడు—దోరగల్లువడు.

వాటువడుట, వా. వి. ఒడ్డగెడవు, దోరగలు-దోరగల్లు.

వాటురాయి, దే.వి. దొంగలు వైచుటకు అనువుగా ఏఱితీసికొని పోయెడు రాయి. ద్వి. భాగ. 5, స్కం: చూ, స్థూలోచ్చయము. 1. (రత్నములు).

వాటులాడు, దే. అ. క్రి. (నై. 3, ఆ. 95): ఏటులాడు, కాటులాడు, కీఁచట్లాడు, కొట్టులాడు, జగడమాడు, జగడించు, తార్పులాడు, పెనఁగు, పొడుచు, పోటులాడు—పోట్లాడు, పోరాడు, పోరు, మేడము, మొత్తులాడు, రాయు. (సం.)—కలహించు. విగ్రహించు. తద్వి.—మాఱుమసలు.

వాట్యాలకము, సం. వి. అ. పుం. ముక్తవపులగము*: చూ, సహదేవ.

వాట్లీఁడు, దే. విణ.(వాట్లు+ఈఁడు) కొట్లాడువాఁడు. ఉ, హరి. 3, ఆ. 112: వాదులాఁడు.

వాడ, వై.వి. 1.=వాటి. వాట. వీధి. నై. 3, ఆ. 82; చూ, మార్గము. 1; 2. ఇండ్లవరుస: చూ, శ్రేణి. 1; దే. వి. 3. వాడగాలి. పసుపుతావి (అని కొందఱు): చూ, వాసన. 1. (చూ, వాయువు); వా. 4. ఓడ: చూ, హోడము.

వాడఁబాఱు, దే. అ. క్రి. వాడు: చూ, వడలు.

వాడకట్టు, ద్వ. వి: చూ, వాడ 1.

వాడకము, వా.వి. 1: చూ, వెచ్చము.2; 2:చూ, వ్యయము. "ఇంటివాడకము."

వాడగన్నేరు, దే. వి. ఒకరకము గన్నేరు, పచ్చగన్నేరు. (అని కొందఱు)*; చూ, హయమారకము.

వాడగాలి, దే. వి. మలయమారుతము: చూ, వాయువు.

వాడనివువ్వులమ్రాను, ద్వ. వి. కల్పవృక్షము. ఆం, వదా.

సుర. 41: చూ, వేలుపుఁజెట్టు.

వాడపల్లి, వా. వి: చూ, రూ—ఓడపల్లి.

వాడవదినె, వై. వి. 1. కులట: చూ, సైర్వరిణి; 2. = వాటి వధూటీ: చూ, వేశ్య.

వాడిక, దే. వి. చెప్పక చూపక యుంచిన యిల్లడ, ఇల్లడ—ఇల్లడము, కుదవ—కుదువ. (సం.)—ఉపనిధి, నిక్షేపము, నివేశము, న్యాసము.

వాడివత్తలగుట, జా. మిక్కిలి కృశించుట. "అలజడి వాడి వత్తలయి." (కవికర్ణరసాయనము); "ఇక్షుకోదండసాయక వ్యధా, ఖిన్నత వాడివత్తలయి." (మనుచరిత్ర); "కమల నాళములు వాడివత్తలై." (రసికజన మనోరంజనము); "ద్వి. వాడివత్తలయి యేమివాంఛ చేసితివి." (విష్ణుమాయా విలాసము.)

వాడివ్రాలు, దే. అ. క్రి: చూ, సోలు.

వాడు, దే. వి 1. వాడుట. సా. 2, ఆ. 197: చూ, సొగటు; అ. క్రి. 2: చూ, విన్నవోవు ఆం. నా. శే. 26; 3. వడలు: చూ, స్రుక్కు. 14: స. క్రి. 4. ఉపయోగపరచు. (సం.)—వినియోగించు.

వాడుక, దే. వి. 1. ఉపయోగము; 2 అభ్యాసము: చూ, స్వభావము; 3. పాడి: చూ, వ్యవహారము. 3; వా. 4. రివాజు, మామూలు; 5. లోకవ్యవహారసిద్ధము. "వాడుక మాటలు."

వాడుకవడు, ద్వ. వి. పనుపడు: చూ, సరిపడు. 2.

వాడుకొను, దే. స. క్రి. 1. జనులు ప్రవాదముగా చెప్పుకొను; 2. ఉపయోగ పఱచుకొను.

వాడుచు, దే. ప్రే. వాడఁజేయు, వాడించు.

వాడుదల, దే. వి: చూ, వాడుక. 2.

వాడుదెంచు, దే. అ. క్రి. (అని. 3, ఆ. 122.) వాడువడు, వాడుపాఱు.

వాడుపడు, ద్వ. అ. క్రి. —పై.— (ప్రే. వాడుపఱచు:- ఉ. రా. 4, ఆ. 227.)

వాడుపాఱు, దే అ. క్రి, —పై.— ఉ. రా. 4. ఆ. 227.

వాడుముట్లు, వా. వి. బ. వాడుకొనెడు ఉపకరణములు,

వాడెదవ, దే. వి. చెఱకుచివర: చూ, సుకుమారము. 1.

వాణి, సం. వి. ఈ. స్త్రీ. 1. పలుకు: చూ, శబ్దము. 2: 2: చూ, సరస్వతి: ఇ. ఈ. స్త్రీ. 3. నేఁత; చూ, వ్యూతి; అం. 4: చూ, ఆదిశక్తులు.

వాణిజుఁడు, సం. వి. అ పుం: చూ. సార్థవాహుఁడు. 1.

వాణిజ్యము, సం. వి. అ. న. 1: చూ, వర్తకము; అం. 2: చూ, వైశ్యవృత్తి; 3: చూ, అష్టవర్గము; 4: చూ, ఉప విద్యలు; 5: చూ, వృత్తులు (మనుజవృత్తులు.) (వ్యవహారముఁజేయునప్పుడు ధాన్యాదులఁ గొనుకాలము, విక్రయకాలము, లాభవిధి, విక్రయనిషేధవస్తు వివరణములఁ దెలుపునది.)

వాణిద్వారము, అం: చూ, ద్వారములు.

వాణిని, సం. వి. ఈ. స్త్రీ. 1. ఆటకత్తె: చూ, లాసిక; 2. కుంచెనకత్తె: చూ, శంభళి; 3. ముగ్ధ: చూ, స్వీయ (చూ, యౌవనభేదములు); 4: చూ, విదగ్ధ

వాతంగిని, సం. వి. ఈ. స్త్రీ: కాంభోజి, వాతఘ్ని. (తె.)—పులిసరి, పులుగుడు. తద్వి.— ౧. తెల్లపులుగుడు, ౨. నల్ల పులుగుడు*.

వాతకము, సం. వి. అ. పుం. రూ-వాతకి*: చూ, సోమిదము.

వాతకి, సం. వి. ఈ. స్త్రీ. 1. —పై.—; విణ. 2. (న్. ఈ. న్.) వాతరోగము గలవాఁడు.

వాతకుంభము, సం. వి. అ. పుం: చూ, పిన్ననుదురు.

వాతగానివాఁడు, దే. వి, బట్టలకు రంగువేయువాఁడు, రంగ-రంగారి-రంగిరీజు. (సం.)—రంజకుఁడు.

వాతఘ్నము, సం. వి. అ. పుం. ఆముదము*: చూ, వ్యడంబకము.

వాతఘ్ని, సం. వి. ఈ. స్త్రీ: చూ, వాతంగిని.*

వాతనాడి, వా. వి. శ్లేష్మపైత్యవాత నాడులను ప్రధాన నాడులలో నొకటి: చూ, నాడులు. 3. (చూ, వాతప్రకృతి.)

వాతపోదము, సం. వి. అ. పుం: చూ, మోదుగ*.

వాతప్పు, వా. వి. (వాయి + తప్పు) నోటవెలువడిన తప్పు మాట: చూ, వితథము.

వాతప్రకృతి, అం: చూ, ప్రకృతిత్రయము.

వాతప్రమి, సం. వి. ఇ. పుం: చూ, వాతమృగము.

వాతమండలి, సం. వి. ఇ. స్త్రీ. సుడిగాలి: చూ. వాయువు.

వాతము, సం. వి. అ. పుం. 1. గాలి: చూ, వాయువు; వా. 2. వాతము అధికమై వాతనాడి నీరసించిన రోగము.

వాతమృగము, సం. వి. అ. పుం. గాలికెదురు నడచెడి యిట్టి వంటి మృగము, జవి, వాతప్రతి, వాతాయువు: చూ, హరిణము. 1.

వాతరట్టు, ద్వ. విణ: చూ, వక్త. 1.

వాతరథము, సం. వి. అ. పుం: చూ, మేఘము. 1.

వాతవాఁడి, ద్వ. విణ. అప్రియంవదుఁడు.

వాతాటము, సం.వి.అ. న. సూర్యుని గుఱ్ఱము: చూ, హయము.

వాతాపిసూదనుఁడు, సం. విణ. అగస్త్యుఁడు: చూ, సన్న్యాసి.

వాతాయనము, సం. వి. అ. న. 1. గవాక్షము, గృహాక్షము. జాలకము, వధూటశయనము. (తె.)— కిటికి—కిటికీ, జాల, జాలకట్టు. తద్వి:- ప్రగ్రీవము; 2: చూ, వాతాశ్వము.

వాతాయువు, సం. వి. అ. పుం. 1. జింక: చూ, హరిణము. 1; 2: చూ, వాతమృగము.

వాతారి, సం. వి. ఇ. పుం. (తె.)— వాలుడు*.

వాతాలి, సం. వి. ఇ. స్త్రీ: చూ, వాతమండలి.

వాతాశ్వము, సం. వి. అం. ఉత్తమాశ్వము: చూ. హయము.

వాతికము, సం. వి. అ. న. ఒకానొక పులుము: చూ, సితము 1.

వాతికాసు, వై. వి. (వాయి + కాసు) లంచము: చూ, సూడిద. (పామరుల వాడుకమాట.)

వాతిబియ్యము, ద్వ. వి. (వాయి + బియ్యము.) దహనము చేయునపుడు బంధువులు పీనుగునోటవేసెడు బియ్యము:

చూ, నేసఁబ్రాలు (విణ్యము.)

వాతూలము, సం. వి. అ. పుం. 1. గాలిః చూ, వాయువు; 2. సుడిగాలిః చూ, వాయువు; 3. గాలిసయిఁచనిది; 4. వట్టెత్తినది; అం. 5: చూ, ఆగమములు (ఉపవిద్యలు-౧): 6: చూ, తంత్రములు.

వాతూలోత్తరము, అం: చూ, తంత్రములు.

వాతెర, ద్వ. విః చూ, రూ—వాతెఱ.

వాతెఱ, ద్వ. వి. (వా + తెఱపి)ః రూ—వాతెర. అదరము, అపుడు-ఓడు, కెమ్మోవి, పలుకప్పు-పల్కప్పు, పలుదెర—పలుదెఱ, పలునలువ-పల్వల్వ, పెదవి. మోవి. (సం.)—అధరము, ఓష్ఠము, దశనవాసస్సు, రదనచ్ఛదము—రదనచ్ఛదస్సు, తద్వి.— ౧. దవడ-దవుడ-దౌడ, దాఱువ. (సం.)— కాకుదము, తాలువు; ౨. అంకిలి-అంకు. (సం.)-తాలుమూలము; ౩. పెదవి మూలకుః— నెలవి. (సం.)— సృక్వము, సృక్వి. ("చూ, నెలఁ").

వాతెఱకెంపు, ద్వ. వి. (చూ, దంతక్షతములు. 2) కప్పు, కెమ్మోవిగుటి, పలుకెంపు-పల్కెంపు, పలుగంటి-పలుగంటు-పల్గంటి-పల్గంటు, పలునొక్కు-పల్నొక్కు, పల్లొత్తు, పెదవికెంపు, పెదవిగంటు. తద్వి —౧. దంతక్షిత స్థానవిశేషము. (సం.)— కంతము; ౨ అధరమందలి దంతక్షితమునకుః— (తె.)—కెంపుః చూ, కామము. 8.

వాతోర్మి, అంః చూ, వృతము. 1. ("మ. భ. త, వగణములు. 7. యతి. 11. ఛందస్సు".)

వాత్య, సం. వి. ఆ. స్త్రీ. సుడిగాలిః చూ, వాయువు. (వాయువులు.)

వాత్సకము, సం. వి అ న. దూడలగుంపు. (వత్సము = దూడ): చూ, పొరభేయి (ధేనువు.)

వాత్సల్యము, సం. వి. అ. న. (తె.)—అరులు-అర్లుఆయర్లు, అర్మిలి, మాలిమి. (అవ్య.) (సం.)—అహో, ఆఙ్. (చూ, దయ—స్నేహము. 1.)

వాత్స్యాయనవ్యాకరణము, అంః చూ, వ్యాకరణములు.

వాత్స్యాయనుఁడు, సం. విణ. చాణక్యుఁడు.

వాధూలసగోత్రము, అం. (వాధ్వస — వార్ధేయన): చూ, గోత్రము. 13.

వాదడుచు, ద్వ. అ. క్రి. రూ—వాదాడు. కాశీ. 5, ఆ. 89: చూ, వాదించు. 1.

వాదనము, సం. వి. అ. న. = వాదు. వీణాది చతుర్విధ వాద్యధ్వనిః చూ, స్వరము. 2.

వాదము, సం. వి. అ. పుం. 1. = వాదు. వాగ్వివాదముః చూ, సంవాదము; 2. రసవాదముః చూ, విద్యలు; 3. తగవుః చూ, యుద్ధము.

వాదర, వై. వి. (వాఁడి + దార) (ఖడ్గాది) తీక్ష్ణధార. వా — వాయి, దార — దారి. (సం.)— ధారః చూ, బాణము. 1—౧౪.

వాదాడు, ద్వ. అ. క్రిః చూ, వాదడుచు.

వాది, సం. వి. న్. పుం. 1. తగవునకు పోయినవాఁడు; విణ. 2. వాదించువాఁడు.

వాదించు, సం.అ.క్రి.1. వాదడుచు, వాదాడు; 2. తగవాడు.

వాదికుఁడు, సం. వి. అ. పుం. జైనశాస్త్రజ్ఞుఁడుః చూ, శాస్త్రవిదుఁడు.

వాదిత్రము, సం. వి. అ. న. 1. తతము, ఆనద్ధము, సుషిరము, ఘనముఅనెడి వాద్యచతుష్టయముః చూ,ఆతోద్యము; 2. వాద్యధ్వని. చూ, స్వరము. 2.

వాదు, వై. వి.=వాద. 1. వాదముః చూ, సంవాదము. 2; 2. ధ్వనిః చూ, స్వరము. 2; 3. దావాః చూ, వ్యాజ్యెము; 4. విందఃచూ, నెగ్గింపు.

వాదులాట, వా. వి. మల్ల గుల్లముః చూ, వాదు. 1.

వాదులాడు, ద్వ. విణ: చూ, వాట్లాఁడు.

వాదోడు, ద్వ. విణ. (వా + తోడు.) 1. మాటకు సహాయము. నిజ. 2, ఆ. 115; 2. పసులకు నాలికచేఱులలోను గాఁగల తెవుళ్ళను పరిశీలింప నోటఁజొప్పించి నోరు తెఱపించుటకై యేర్పఱచిన దార్వాయస రూపయంత్ర విశేషము (చూ, ముకుబంతి)

వాద్దెము, వై. వి. = వాద్య. రూ — వాయిదము, చూ, వాద్యము. 1—2—3.

వాద్యము, సం. వి. అ. న. = వాయిదము—వాద్దెము—వాజ్జము. 1. వీణలోనగునదిః చూ, వీణ; 2. చప్పుడుః చూ, స్వరము. 2; అం. 3: చూ, తతవాద్యములు; 4: చూ, శోభనములు.

వాద్యభేదములు, అం. 1. (వాద్యములు.) డమరుగము (డమరు), గుమ్మెట (మడ్డువు), రాయిడిగిడిగిళ్ళు (డిండిమము), క్రైమళ్లు (ఝర్ఝరము), మద్దెల (మర్దలము), ఉడుక (పణవము) (6); 2: చూ, వాద్యములు.

వాద్యములు, అం. 1. (వాద్యచతుష్టయము) ౧ వీణాదులు తతములు; ౨. మర్దలాదులానద్ధములు; ౩ మురళ్యాదులు సుషిరములు; ౪ కాంస్యతాళాదులు ఘనములు (4): (చూ, స్వరము. 2.) 2: చూ, వాద్యభేదములు.

వాద్రోణవాయసము, సం. వి. అ. పుం. కొండకాకిః చూ: సకృత్ప్రజిము.

వాధూలము (మా) వాధూలము, అంః చూ, కల్పసూత్రములు.

వాధ్రాణసము, సం. వి. ఆ. పుంః రూ—వాధ్రీణసము, ఖడ్గమృగముః చూ, శరభము.

వాధ్రీణసము, సం. వి. అ. పుం. —పై.—

వాన, దే. వి. 1. చిత్తడి-చిత్తఱి, జడి, జల్లి, జల్లు, తొలకరి, దల్లు, ముసురు, సోన. (సం.)—అంబరీషము, అవసరము, ఆవృష్టి, మారి, మేఘపుష్పము, వర్షము. తద్వి.— ౧. అల్పవర్షమునకుః— చినుకు-చిన్కు, సోన; ౨. తొలకరి వానకుః— తొలకరి—తొలుకరి-తొల్కరి, తొలుకారు—తొల్కారు; ౩. తుపానుకుః—గాలివాన, తుపాను, కసరు. (సం.)— అతిబల, ఝ, ఝంఝ, మహావాతము, సవృష్టికము. తద్వి.—ఉప్పెన, ఉబుకు, పొంగు, పోటు. (సం.)-ఉల్బణము (చూ, సముద్రము; ౪. ధారావర్షమునకుః—

జిడి, జిల్లు, దల్లు, తుంపిళ్లు, తూరజిల్లు, వానతూర. (సం.)- ఆసారము, ధారాసంపాతము, పిండాభ్రము: ౫. నానుడు వానకు:— నానుడువాన, పసపస, ముసాబు, ముసురు; ౬. పటపటమని వచ్చువానకు:—ఎలగోలు, ఎలగోలుజిల్లు; ౭. మంచువంటివానకు:—తుట్ర, తుట్టు; ౮. మట్టివానకు:—(సం.)—పినాకము; ౯. వర్షబిందువునకు:— చినుకు—చిన్కు; ౧౦. వర్షధారలకు:— వానకాళ్లు, ధార. (సం.)—ధార; ౧౧. హెచ్చువానకు:— దెబ్బాటు. (సం.)— అతివృష్టి, మహావాతము; ౧౨. అగ్నివర్షమునకు:-అగ్నివాన; ౧౩. వానకాలము:— అకిరి. ("చూ, సోన. 1—2"); 2. వర్షర్తువు. శ్రావణభాద్రపద మాసములు: చూ, మాసద్వయము. (ఋతువులు.)

వానకాళ్లు, దే. వి. ఐ. ధార. (సం.)— ధరలు. వర్షధరలు. భో. 4, ఆ. 287: చూ, వాన. 1—౧౦.

వానకోయిల, ద్వ. వి. 1. ఒకానొక పాము: చూ, సర్పము; 2. వాననెచ్చెలి: చూ, స్త్రోకము. 2.

వానజాలిపులుఁగు, దే. వి; చూ, హంస,

వానతటి, దే. వి: చూ, వాన. 2.

వానతూర, వా. వి. పిండాభ్రము: చూ, వాన. 1—౪.

వాననెచ్చెలి, దే. వి: చూ, వానకోయిల. 2.

వానపాము, దే. వి. ఎఱ్ఱ, మహీలత: చూ, సర్పము.

వానపేము, —పై.—

వానప్రస్థము, సం. వి. అ. పుం. 1: చూ, సమిత* (మోదుగు); 2. ఇప్ప*: అలిమకము—అళిమకము, అవష్టబ్ధము, గుడపుష్పము, డోలాఫలము, తీక్ష్ణసారము, మధుకము-మధూకము — మధూలకము, మధుద్రుమము, మధుపుష్పము, మధుష్ఠీలము,మధుష్ఠీవము,మృదుద్రుమము, లోధ్రపుష్పము. (తె.)—ఇప్ప. తద్వి.— ౧. వీరిప్పకు: —కీరేష్టము, గిరికాఖ్య, గిరిజము, గైరికాక్షీము, గౌరశాకము, జలమధూకము. (తె.)— నీరిప్ప; ౨. పిన్నయిప్పకు:—గౌరీవాసము, మధుశ్రేణి, మధుష్ఠీల, మధూళిక, హ్రస్వపుష్పము. (తె.)-పిన్నయిప్ప.* ("చూ, హ్రస్వపుష్పము"; అం. 3: చూ, ఆశ్రమము. 2. తద్వి.— విహూనసము.

వానప్రస్థ సన్న్యాసములు, అం: చూ, కలియుగ వర్జ్యములు.

వానప్రస్థుఁడు, సం. విణ. వని: చూ. సన్న్యసి.

వానము, సం. వి. అ. న. 1, కుట్టుపని: చూ, స్యూతి: 1; 2. చాఁప: చూ, చాఁప. 1; 3. గతి: చూ, సమయము. 2; 4: చూ, వాసన. 1; 5: చూ, సౌరంగము (రంధ్రము.1.); విణ. 6. ఎండినకాయ లోనగునది, విశిష్టము, విశీర్ణము. (తె.)— చొక్కు, బొడి; 7. అడవిది.

వానరము, సం. వి. అ. పుం. (నరునివలె నుండునది): 1. ఆగచరము, అధిపికము, ఉక్షిలము, ఌ, కపి, కరి, కశేరువు, కలిప్రియుఁడు, కీఖి—ఖిఖి, కీశము, కుఠారువు, కుధాకువు, కురంగము, కుశాక్షము, కుషాకువు, కృష్ణవక్త్రీఁడు, కేసరి, కేసరిజుఁడు, గోపుచ్ఛము, గోమి, గోలాంగులము-గోలాంగూలము, చపలము, పింగళము, ప్లవంగమము-ప్లవంగము-ప్లవగము-ప్లవము, భల్లుకము, మర్కటకము-మర్కటము, వనచరము—వనేచరము, వనౌకసము, వరాహము, వలీముఖము, శాఖామృగము, సాలావృకము, హరి. (తె ప.)—అడవి తిరుగుడు, అడవినట్టు, అడవినెలవరి, అడవినెలవు, అడవిమనికి, అనుమఁడు-హానుమ-హానుమఁడు, ఎక్కిరింత మెకము, కొండత్రిమ్మరి, కొమ్మచెంకి మెకము, కొమ్మత్రిమ్మరి, కొమ్మదాఁటు మెకము, కొమ్మ మెకము, కోఁతి-క్రోఁతి, కోనత్రిమ్మరి, కోనమనికి, గట్టుఁదిమ్మరి, గాడుపు కొడుకు (గాడుపుచూలి, గాడుపు పట్టి), గాలిచూలి, చెట్టు ద్రిమ్మరి, చెట్టునట్టు, తఱుల మెకము, తఱులమోర మెకము, తిప్పత్రిమ్మరి, తిమ్మఁడు, నేలపట్టి మగనిబంటు, మలమనికి-మలమన్కి, మల్లు, మ్రానుద్రిమ్మరి—మ్రాన్దిద్రిమ్మరి, మ్రానుమనికి—మ్రాన్మనికి, వెకిరింత. తద్విశేషములు: — ౧. వాలికొడుకునకు:-ఆంగదుఁడు, తారేయుఁడు: చూ, సూనుఁడు. 1—౫; ౨. అనిలజుఁడు, అర్జునధ్వజుఁడు, ఆంజనేయుఁడు, ఆనిలి, కపీంద్రుఁడు, పవనతనయుఁడు, పావని, యోగచరుఁడు, రామదూత, సామీరి, హనుమంతుఁడు—హనూమంతుఁడు — హిడింబారమణుఁడు. (తె ప.) — అనుమఁడు-హానుమ-హానుమఁడు, కరువలిపట్టి, గాడుపు కొడుకు, నేలపట్టిమగనిబంటు, వినుమనుమఁడు; ౩. ఎఱ్ఱని మూతిగల కోఁతికి: — అనిలజుఁడు, క్షీవము, క్ష్వింకము. (తె.ప.)—చింకలిక్క; ౪. ఎఱ్ఱని మూతిగల ఆఁడుకోఁతికి: — క్ష్వింక; ౫. కొండ ముచ్చునకు:—అపితానము, గోలాంగూలము, వీలకము. (తె.) — కుండఁగి — కొండంగి-కొండెంగ, కొండముచ్చు-కొండ్రుచ్చు, కొండముసువ, మనికోఁతి; ౬. శింశుమారము-శిశుమారము-మారకము. (తె.)—నీరుకోఁతి; ౭. సుగ్రీవుఁడు, కిష్కింధాధిపుఁడు; ౮. ఋషణము; ౯. కపిత్థాస్యుఁడు; ౧౦. కుముదుఁడు; ౧౧. గంధమాదనము (గంధమాదనుఁడు): ౧౨. గయుఁడు; ౧౩. గవాక్షుఁడు; ౧౪. చందనుఁడు; ౧౫. నలుఁడు; ౧౬. నీలుఁడు; ౧౭. శరభుఁడు; ౧౮. సోముఁడు; ౧౯.(తె.)-వాలఱుగుడు,వాలిఁది.("చూ,హనుమంతుఁడు").

వానరసత్వ, అం: చూ, ద్వాదశసత్వలు.

వానఱాయి, దే. వి: చూ, పడగల్లు.

వానవుఁడు, సం. వి. న్. పుం: చూ, వినాయకుఁడు.

వానస్పత్యము, సం. వి. అ. పుం. పూచికాచెడు చెట్టు (పూవకాచెడు చెట్టు వనస్పతి).

వానాయుజము, సం. వి. అ. పుం: చూ, రూ-వనాయుజము.

వాని, దే. వి. విణ: చూ, రూ-వాఁడి. (నైశిత్యమునకు:—జై. 4, ఆ. 52).

వానించు, దే. స. క్రి: చూ, వలచు. 4. అం. భా. తృ. 134. (చూ, పడఁబోయు).

వానీఁడు, ద్వ. వి. (వానె+ఈఁడు) 1. వానెకులమువాఁడు: 2. కుబేరుఁడు: చూ, శ్రీదుఁడు.

వానీరము, సం. వి. అ. పుం. ప్రబ్బ*: చూ, సహస్రవేధి. 2.

వాను, దే. స. క్రి. (కుండలు) చేయు.

వానె, వై. వి. = వణిక్. వైశ్యకుల విశేషము. కాశీ. 6, ఆ. 63: చూ, వైశ్యుఁడు.

వానెత, వై. వి. వానెకులము నాఁడుది: చూ, (స్త్రీ).

వానేయము, సం.వి. అ.న. కైవడిముస్తె*: చూ, ముస్తకము.

వాపము, సం.వి. అ.పుం. 1. గొఱుగుట: చూ, వపనము.1; 2. విత్తుట: చూ, వెద. 2; 3. నేయుట: చూ, వ్యూతి.

వాపసు, వా. వి. 1. మఱల నిచ్చివేయుట; 2. అంగీకారము లేమి: 3.అక్కఱలేదు; 4.తిరస్కారము: చూ, హేళనము.

వాపి, సం.వి.ఈ స్త్రీ.=బావి, నడబావి, దీర్ఘిక: చూ, సరస్సు.1.

వాపితము, సం. విణ. 1. గొఱుగఁబడినది: పరివాపితము, ముండితము. (తె.)—బోడి; 2. విత్తఁబడినది: ఉప్తము.

వాపిరిగొట్టు, వా. వి. కక్కుర్తికాఁడు: చూ, లోభి.

వాపు, వై. వి: చూ, రూ-వాయింపు

వాపుచ్చు, ద్వ.స.క్రి.1.నోరుతెఱచు; 2: చూ,వచించు.కవిక.6,ఆ.

వాపోక, ద్వ. వి. 1. అఱచుట: చూ, శబ్దము. 2; 2. ఏడ్చుట: చూ, శోకము.

వాపోవు, ద్వ. ఆ.క్రి. 1. ఏడ్చు. కళా. 6, ఆ. 178: చూ, శోకించు; 2. అఱచు. భాగ. 1, స్కం. 337: చూ, శబ్దించు.

వాప్యము, సం. వి. అ. న. రూ-వ్యాప్యము, చెంగల్వకోష్టు*: చూ, వాలుకము.

వామ, సం. వి. ఆ. స్త్రీ. ఉత్తమమైన ఆఁడుది: చూ, స్త్రీ.

వామజుష్టతంత్రము, అం: చూ, తంత్రములు.

వామదేవ ముఖమునఁబుట్టిన చర్చపుటతాళము, అం: చూ, ముఖ్యకళా ప్రాణము.

వామదేవస గోత్రము, అం: చూ, గోత్రము. 13.

వామదేవుఁడు, సం. వి. అ. పుం. 1: చూ, శివుఁడు; అం. 2: చూ, బ్రహ్మలు; 3: చూ, శివాననములు.

వామన, దే. వి. 1. వామనపాతుగాఁడు: చూ, పక్షి; వా. విణ. 2. లేఁతది.

వామనగాయ, దే. వి. లేఁత చింతకాయ; 2. లేఁతకాయ.

వామనగొమ్మ, దే. వి. (వామనము+కొమ్మ) ఊరవేసిన వామనగాయముక్క.

వామనపాతుగాఁడు, దే. వి: చూ, వామన. 1.

వామనము, సం. వి. అ. పుం. 1. దక్షిణపు దిక్కునందలి యాఁడేనుఁగు: చూ, హస్తి; 2. మానమునకు రెండురత్నుల కంటె మీఁదగొఱవడిన యేనుఁగు (ఇది నింద్యము): చూ, హస్తి; 3. ఊడుగు*: అంకోడము, అంకోలము, అతామ్ర ఫలము, కోతరము, కోలక—కోలకము, గంధపుష్పము, గిరికోల, గుప్తస్నేహము, గూఢకల్లిక, నికోచకము, పీత సారము, మహాయమళ పత్రిక. (తె.)—ఊడుగు*; వా. విణ. 4. పొట్టి: చూ, హ్రస్వము; అం. 5: చూ, వామనావతారము; 6. (౧౪౦౦ శ్లో. బ్రహ్మదేవుఁడు కర్త): చూ, పురాణములు; 7: చూ, దిగ్గజములు.

వామనములు, దే. వి. బ. వామనగాయలు.

వామనాయనమః, అం. (వామనః=నా మైర్మంగళ రూపైశ్వేదాది భిర్నీయతే గీయతఇతి): చూ, ఓమ్. (వామనుఁడు)

వామనావతారము, అం. (వామనము): చూ, అవతారములు.

వామనుఁడు, సం. వి. అ. పుం. 1: చూ, విష్ణువు. 1. విణ. 2. అకకునుఁడు, ఆపోగండఁడు, ఖట్టేరకుఁడు, ఖర్వుఁడు, నీచుఁడు, వంతుఁడు, వర్తనుఁడు, హ్రాస్వుఁడు. (తె.)—అఱపొఱఁడు, కురుఁజు, కుఱుచ, కుసులి, కొటిక, కొఱ్ఱ, గిటక, గిడ్డ-గిడ్డి, గిఱక, గున్న, గుజ్జు, గునిసె, గొనను, గొనప-గొనఱ, గొనిసె, టింగ—టింగణ, తంగన—తింగణ, పొట్టి, పొదటు, పొదడు, పొదిటి, పొనుఁగు, బుడుత, బురక-బురికి-బురుక-బురుకఁడు, మట్ట, మట్టసి, మట్టు, మొట్టి. తద్వి.—ం. పొట్టిది:—తంగన; ఎ. కుబ్జుఁడు, గడురుఁడు—గడుల్లుఁడు, గడువు. (తె.)—గూవివాఁడు, మఱగుజ్జు-మఱుగుజ్జు. ("చూ, హ్రాస్వుఁడు").

వామనేత్రము, అం: చూ, నేత్రములు.

వామపాదము, అం: చూ, పాదములు.

వామము, సం. వి. అ. న. 1. ధనము: చూ, హిరణ్యము. 3; 2. ఆవుపొదుఁగు: చూ, స్తనము; విణ. 3. ఎడమ: చూ, సవ్యము.1; 4. సుందరము: చూ, హృద్యము; 5. వక్రము: చూ, వేల్లితము. 3; 6. పొట్టి: చూ, హ్రాస్వము; 7. ప్రతికూలము: చూ, సవ్యము. 3.

వామలూరము, సం. వి. అ. పుం. రూ-వామలూరువు. పుట్ట: చూ, వల్మీకము.

వామలూరువు, సం. వి. ఉ. పుం. —పై.—

వామలోచన, సం. వి. ఆ. (స్త్రీ). 1. చక్కని కన్నులుగల యాఁడుది: చూ, స్త్రీ; 2. ఆఁడుది: చూ, (స్త్రీ).

వామావర్త, సం. వి. ఆ. (స్త్రీ): అగ్నిమేది, తిండుకిని, పీతకి. (తె.)--అగ్గిమేది*.

వామహస్తము, అం: చూ, హస్తములు.

వామావిద్ధము, అం: చూ, ఆకాశమండలములు.

వామి, సం. వి. ఈ. స్త్రీ. 1. ఆఁడుగుఱ్ఱము: చూ, హయము; 2 ఆఁడుగాడిద: చూ, హయము(రాసభము.1.); 3. ఆఁడులొట్టియ: చూ, శృంఖలకము (లొట్టిపిట్ట); 4. ఆఁడునక్క: చూ, శృగాలము; దే.వి. (1)గడ్డిమేటి, కుప్ప: చూ, వెంటి; (2) ప్రోవు. య. 1, ఆ. 119: చూ, రాశి. 1.

వాము, దే వి. 1. ఐంధుత్వము: చూ, వావి; వా. 2. ఓమము: (సం.)—లోచమస్తకము, వల్లి (చూ, యవాని. 1); దే. స. క్రి. 3. చేతులఁగుప్పఁజేసి యెత్తు: జవురు-జౌరు.

వాముఁడు, సం. వి. అ. పుం. (రూ-వామనుఁడు-వామదేవుఁడు) 1: చూ, శివుఁడు; 2: చూ, మన్మథుఁడు.

వాయ, వై. వి. 1.=భాగ. తోటిలో నొకతడవ వంతు, తోటిలో నొక్కొక్కతూరి పోసి దంచెడు ధాన్యాదుల వంతు: చూ, భాగము.4: 2: చూ, ధాన్యము; 3. కొండ సందిచ్చిన నేల: చూ, భూమి. 1.

వాయఁగొట్టు, వా. అ.క్రి. నలఁగఁగొట్టు. "నోరువాయఁగొట్టు"

వాయదండము, సం. వి. అ. పుం. సాలెవాఁడు నేతసరి తట్టెడు వలక: చూ, సరి. 2. (పుగ్గము).

వాయనము, సం. వి. అ. న. 1. వ్రతోద్యాపన కాలమందు

ఉపాయనముగా నిచ్చెడు మోదకము; వై. వి. (1) = ఉపాయన వ్రతాదులయందు స్త్రీలు ముత్తయిదువులకిచ్చుకానుక, నోములందిచ్చు కానుక.

వాయము, వై. విణ. = వ్యర్థము. (దేశ్యమని శర) మార్క.4, ఆ; భార. ఆర. 6, ఆ: చూ, వ్యర్థము.

వాయవ్యము, సం.విణ. 1. వాయుసంబంధమైనది; 2. వాయవ్యమూల: చూ, హరిత్తు. 1; అం. 3: చూ, దిక్కులు.

వాయసతుండకము, సం. వి. అ. పుం. ఎమ్ముల సంధిభేదము.

వాయసము, సం. వి. అ. పుం. 1. కాకి: చూ, సకృత్ప్రజము; 2. ఆగలుద్రోను*: చూ, సుగంధము; 3. సరళమను ధూపద్రవ్యము: చూ, రాజార్హము.

వాయసారాతి, సం. వి. ఇ. పుం, గుడ్లగూబ: చూ, సకినంపుబలుఁగు.

వాయసి, సం. వి. ఈ. స్త్రీ. 1. (కాకుల సంబంధమైనది), కరట, కాకమాచి-కాకమాచిక, కాకమాత, కాకి, గుచ్ఛఫల, గుడఫల, శుకము, సర్పమాచికాకళ. (తె.)—ఉడుసర. కాఁచి,కామంచి,నల్లబుడుసర*: ("చూ, సర్పమాచికాకళ") (చూ, తృణము. 1. రెండవ కాలములో : చూ, కామంచి); 2. బమ్మమేడి*, చూ, వెట్టిమేడి; 3. పొట్టికాఁకర*: చూ, సుషవి. 1.

వాయసోలి, సం. వి. ఈ. స్త్రీ. (కాకివలె చలించునది). కారుకొల్లి*: చూ, స్వాదురస.

వాయి, వై. వి. = వాక్. 1. నోరు. భార. సభా. 1, ఆ : చూ, వదనము.1; 2. వాయురోగము: వాయుగండము; 3. ఖడ్గాదిధార: చూ, వా. (2); 4. ముఖము: చూ, వదనము. 2.

వాయించు, వై. స. క్రి 1. వీణాది వాద్యములను వాదనముచేయు; వా. 2. (చెంపమీఁద) కొట్టు: చూ, ప్రవేయు. 1.

వాయింట, దే. వి: రూ-వావింట*. (సం.)—అజకతము-అజగంధ, అజభక్షము, అజగంధిక, అజగంధిని, అమరసర్షప. అవిగంధ—అవిగంధిక, కబర. కబరి, కవర, ఖరపుష్ప, చక్రంద, తుంగి, బర్బర, వర్వరి. తద్వి.—కుక్కవాయింట-కుక్కవావింట. (సం.)—వసుగంధిక, శ్వానబర్బర. ("చూ, శ్వానబర్బర").

వాయింపు, వై. వి, = వాద్య. వీణాదివాదనము, వాయించుట (ఇంప్వంతము ప్రాచీనకవి సమ్మతము గాదు): చూ, స్వదము. 2.

వాయిదము, వై వి.=వాద్య. రూ-వాద్దెము. —వై.— య.4.ఆ.84.

వాయిదా, వా. వి. 1. గడువు: చూ, మితి; 2. గడువునకు చెల్లించు పైకము; 3.న్యాయాధిపతి విమర్శనపై నియమించిన దినము: హీరింగు.

వాయిదార, వై. వి. వంకలుగల కత్తి ఆం.భా ద్వి: చూ, రిష్టి. 2.

వాయివిళంగము,వై.వి రూ-వాయువిళంగము:చూ,విడంగము.1*.

వాయుగండము, సం. వి. అ. పుం: చూ, వాయి. 2. (ముండవాయి, కోరవాయి ఇందుజేరును). (అజీర్తి అని కొందఱు)

వాయుగుల్మము, సం. వి. అ. పుం: చూ, నుడి. 1.

వాయుదారువు, సం. వి. ఉ. పుం; చూ, మేఘము. 1,

వాయుధాటి, సం. వి. ఈ. స్త్రీ. వాయువేగము, అపరాజయ : చూ, స్యదము.

వాయువంచకము, అం: మనస్సు, ధ్యానము, త్వక్కు, స్పర్శము, పాణి. (5)

వాయులింగము, సం.వి.అ.పుం. శ్రీకాళహస్తీశుఁడు:కలింగుఁడు.

వాయువిళంగము, వై. వి: చూ, రూ-వాయివిళంగము*.

వాయువు, సం. వి. ఉ. పుం. (వాతీతివాయుః. ఉ. పుం. వాగతి గంధనయోః విసిరెడువాఁడు); 1. అ, అంకతి, అంచతి, అగ్నిమిత్రము, అగ్నిసఖుఁడు, అజిరము, అనిలుఁడు, అంతర్యామి, అశిరుఁడు, అర్భకము, అవి, ఆత్మ, ఆధ్మాతము, ఆశుగము, ఆశుగుఁడు, క, కంపలక్ష్మ, కంపాకము, కంబు, కలుషము, కుముదము, కృపీటపాలము, కేతుధరము, క్షీత్వంతుఁడు. క్షిత్వా, క్షిపణువు, క్షేపణ్యువు, ఖగము, ఖచరము, ఖరువు. ఖశ్వాసము, గంధవహుఁడు—గంధవాహుఁడు, గమిష్ణువు, చంచలము—చంచలుఁడు, చణకము, చరణ్యువు, చరయువు, చుపము, జగద్బలుఁడు (జగద్బలము), జగత్తు, జగత్ప్రాణుఁడు, జుహురాణము—జుహూరాణము, ఝు, ఝుంఝూనిలము, తతగము, తతము, ధారావని, ధూలిధ్వజుఁడు-ధూళిధ్వజుఁడు, నభప్రాణుఁడు, (నభప్రాణము), నభస్వంతుఁడు, నాగము, ప, పవనము, పవమానుఁడు, పృషదశ్వుఁడు, ప్రకంపనుఁడు, ప్రభంజనుఁడు, ప్రాణము, ప్రాణవాయువు, బలదేవుఁడు, భోగికాంతుఁడు, మరుతము—మరుత్తు—మరుత్వంతము, మహాబలుఁడు, మాతరిశ్వుఁడు, మారుతము, మృగవాహనుఁడు, వ, వరంధకము, వాతము, వాతూలము, వాహము, వి, శరణ్యుఁడు, శారము, శ్వసనము, శ్వాసము, స, సంఘర్షము, సదాగతి, సమీరణుఁడు, సమీరము, సరయుఁడు, సోముఁడు, స్పర్శనము, హరి. (తె. వ.)—ఈఁదు, ఎదచూలి, ఒంటి ప్రాఁకుల పెనుముప్పు, కఱువలి—కర్వలి, గందపుఁగొండ చెంకి, గాడుపు-గాడ్పు, గాలి, చలినట్టు, చలియిక్క, చిలువ మేఁత, జింకగుట్టము వలంతి, జింక రవుతు, తావిమోపరి, తెమ్మెర, దువ్వఁ గావించుజాణ, నింగిచూలి, నీటితాత, నెత్తమ్మి కొలనిఁకాపు, పయర-పయిర-పయ్యర-పయ్యెర—పైర, పాముమేఁత, బీదల పెనుబాద, మబ్బుపగ, మబ్బుమేపరి, మబ్బువిప్పు, మరుతేరు, మింటిచూలి-మినుచూలు, వలపుమోపరి, వలి, వినుచూలి—విన్నుచూలి, వీవని, సుడిగొట్టు, సుడిగొట్టు జాణ, సుర, సురఁటి వీవనులఁ బుట్టు, సోఁకు, సోఁకుదయ్యము. తద్విశేషములు:— ౧. పంచ వాయువులు:—(౧) ప్రాణము (ఇది హృదయమున నుండి నాసికనుండి వెడలు వాయువు): అసవు-అసువు, ఆప్లజని, ఉచ్ఛ్వాసము, గిత్వము, ప్రాణము. (తె.)—ఉసుఱు, గుండెగాలి, పానము, మందల: (౨) అపానము: (తె.)—ముడిగాలి-మూడిగాలి (ఇది పొత్తికడుపునకు దిగువనుండి మలమూత్రాదులను బయలు వెడలింపఁజేయు వాయువు): (౩) వ్యానము, ఉద్ధ్వము. (తె)—ఒడలుగాలి. (శరీరమునం

దంతటను వ్యాపించిన వాయువు); (4) ఉదానము: (ఇదె గొంతుగాలి. కంఠముననుండి మాటలాడ పీలుకలుగఁ జేయును); (5) సమానము: (తె.)—బొడ్డు గాలి. (నాభి యందుండు వాయువు. అన్నాశయమున జఠరాగ్నికి సమీప మున నుండును); ౨. పంచోపవాయువులు. (1)కూర్మము (దర్శన ప్రవర్తమాన వాయువు); (2) కృకరము (క్షుత ప్రవర్తమాన వాయువు); (3) దేవదత్తము. (జృంభ ప్రవర్తమాన వాయువు); (4) ధనంజయము (శవశరీర ప్రవర్తమాన వాయువు); (5) నాగము(ఉద్గారప్రవర్తమాన వాయువు); ౩. సప్తవాయువులు: ప్రవహము, ఆవహము, ఉద్వహము, సంవహము, వివహము, ప్రతివహము, పరావహము(7); ౪. ఎనిమిది(అష్ట) వాయువులు: (1) గోగంధనము, పురోవాయువు. (తె.)—ఎదురుగాలి; (2) వాసంతము. (తె.)—చిఱుగాలి, తెమ్మెర, నాలిగాలి, పయ్యెర, సన్నగాలి; (3) చరవాయువు—చారవాయువు—చారము. (తె.)—పడమటిగాలి, వడగాలి. వేసఁగిగాలి; (4) కించిలికము-కించులుకము. (తె.)—మీఁదిగాలి; (5) ఇరింగణము, చండవాయువు. (తె.)—వడిగాలి; (6) ఝుంఝు-ఝుంఝూవిలము, ఝుఁఝూవాతము. (తె.)-కసరు-కసుపు, గాలివాన, వానగాలి (ఇదె గొప్పగాలి); (7) చూషకము. (తె.)—సరిగాలి; (8)వాత్య-వాతూలము,వాతమండలి,ఆసంగిని, కథాప్రసంగము, తరుతూలిక, సానువు. (తె.) —మడియుగాలి, మమ్మ్మి, సుడి, సుడిగాలి, సుర, సురగాలి; ౫. అనిలము-అనిలుఁడు (49 వాయువులలో నిదియొకటి. మిగతవి లభింపవయ్యె); ౬. ఉచ్ఛ్వాసము—ఉచ్ఛ్వాసనము-ఉచ్ఛ్వసితము, ఊర్జము, ఆనము. (తె.)—ఎగఊపిరి; ౭. నిశ్వసనము—నిశ్వాసము, అపానము, అవానము. (తె.)—ఎగరొప్పు, ఎగరోజు, నిట్టూరుపు-నిట్టూర్పు, బుస; ౮. అవశిష్టవాయువు; ౯. హంస; ౧౦. ప్రవహము, ఆవహము; ౧౧. మలయమారుతము.(తె.)-కమ్మగాడుపు-కమ్మగాడ్పు; ౧౨. (తె.)—మందవాయి; ౧౩. ప్రకంపనుఁడు. (తె.)—ఓరుగాలి; ౧౪. శీతము, శీతలము, శీతవాయువు. (తె.)—అల్లిగాలి, అల్లితెమ్మెర, ఈఁద, ఈఁదురు-ఈఁదురుగాలి, చలిగాలి, చల్లగాలి, తుపానుగాలి; ౧౫. ఉదజిని; ౧౬. నత్రజని; ౧౭. ముక్కుగాలి; ౧౮. ఈశాన్య వర్షవాయువు; ౧౯. (తె.)—కోరవాయి; ౨౦. తూర్పుగాలికి:—(తె)—తూరుపాఱ-తూర్పాఱ, తూర్పిడి; ౨౧. దక్షిణపు గాలికి:—(తె.)—పయర-పయిర-పయ్యర—పయ్యెర-పైర; ౨౨. (తె.)—అమ్మోనియా; ౨౩. చలింపని గాలికి:—నిర్వాతము; ౨౪. పళ్వాదులమీఁది గాలికి:—(తె.)—పసి; ౨౫. పువ్వులమీఁదిగాలికి:—(తె.)—వసి; ౨౬. వాయుభేదము:—ఈ; ౨౭. వాయులక్ష్మికి:—గాథ; ౨౮. వాయుభార్యకు:—అంజన: చూ, సహధర్మిణి: చూ, (భార్య. 1—౫౫); ౨౯. వాయు సమూహమునకు:—కరుట, కునాభి; ౩౦. చామరపుగాలికి:-కతేరువు, మంథరువు (తె)—విసనకఱ్ఱ గాలి; ౩౧. చేటగాలికి:— నిష్పావము. (తె.)—చేటగాలి; ౩౨. తృతీయస్కంధ మందుండెడి గాలి:-అవహము. (మఱియు బొగ్గుపులును వాయువు. గంధక జల వాయువు, నవాచార వాయువు మొదలగునవి కలవు. ("చూ, హరి.10"); అం. 2: చూ, దిగధిపతులు; 3: చూ, మేఘములు; 4: చూ, భూతములు; 5: చూ, కర్మేంద్రియములు; 6: చూ, మూర్తులు; 7: చూ, ద్రవ్యములు.

వాయువులు, అం: చూ, వాయువు. 1.

వాయువేగి, సం. వి. న్. పుం. వాయువుయొక్క వేగమువంటి వేగముగలిగినదగుటచేత కుక్కకియ్యఁబడినపేరు. స్వా. 4, ఆ. 32: చూ, సివంగి. 2.

వాయువ్యాస్త్రము, అం: చూ, అస్త్రములు.

వాయుసఖుఁడు, సం. వి. అ. పుం. వాననెచ్చెలి: చూ, వహ్ని. 1.

వాయుస్కంధన్యాయము, న్యా. ఆధారము లేకుండ బరువుగల దానిని గాలిలో నిలబెట్టయత్నించు నట్లనుట.

వాయోడు, ద్వ. అ. క్రి. (వా + ఓడు) మాటపెఱికియగు. భార. ఉద్యో. 1, ఆ.

వార, దే. వి. 1. ఎనిమిది పుంజములనూలు; 2. (లెక్కలయందలి) ఎక్కువతక్కువలు; వై. వి. 3.=వారణ.నివారణ.

వారంకము, సం. వి. అ. న. పిట్ట: చూ, పక్షి.

వారంటు, వా. వి. 1. (ఒకనిని పట్టుకొనుటకు) అధికార పత్రిక (హాజరువారంటు); 2. (ఒకనిఆస్తిని జప్తుచేయుటకు) అధికార పత్రిక; 3. ఆజ్ఞ: చూ, నెలవు; 4. తొందరపని.

వారఁడు, వై. వి. = వారణ. చాలింపఁడు.

వారఁబట్టు, ద్వ. స. క్రి. (వా + రాన్ + పట్టు.) ఆపోశింపు. జై. 1, ఆ.100; జై.5, ఆ.3. [పారఁబోయు.

వారఁబోయు, వా. స. క్రి. 1. పారఁబోయు; 2. ఉపయోగముగ

వారఁబోత, వా. వి: పారఁబోక-పారఁబోత.

వారక, దే. అవ్య. నిరంతరార్థకము. ఆం, భా. తృ. 68.

వారకము, సం. వి. అ. పుం. 1. గుఱ్ఱపునడ: చూ, హయము; 2. కష్టస్థానము: చూ, స్థానము. 1; 3. తగదనుట; విణ. 4. వారించునది: దే. వి. (1) తాకట్టు. ఆధి, ఆహకము, బంధకము. బంధనము, బంధము, వినిమయము. (తె. వ.)-అగావు, అడ్డము, ఆయకము, ఈడు, ఉద్దనవు, ఉద్దర—ఉద్ధరువు, ఎగుదల, ఏపు, కుదువ, కోరు, గిరవు, గీవు, తనకా-తనఖా, తాకట్టు, తేగడ, బందకము, మారకము, మార్పు-మాఱుపు, రో-రోయి. తద్వి.—౧. అప్పునకు:—ఉద్ధారము, ఋణము, ధారమల, పర్యుదంచనము, ప్రామిత్యము. (తె.)—అచ్చుదల, అప్పు, అరవడి, తంట-తంటా, బదులు, బాకి-బాకీ, రవడి, లోను: ౨. చేబదులు, పొరచి, బదులు; ౩. ఎరవు-ఎరువు, రో-రోయి; ౪. (చూ, ఋణత్రయము); ౫. వస్తువులమాఱుపునకు:—(చూ, వినిమయము): ౬. ధాన్యాదుల ఋణమునకు:— (తె.)—అరువు-ఎరవు-ఎరువు; 2. లేనికాలమందు వృద్ధ్యాదులులేక యుపయోగార్థ మొకరికిచ్చి కలిగిన కాలమందు మఱలఁబుచ్చుకొనెడి -ధనాధికము. భార. ఆది. 3, ఆ; విక్ర. 7)

ఆ. 62. (ఎరవు-ఎరువు అని కొందఱు)

వారకాంత, సం. వి. ఆ. స్త్రీ: చూ, వేశ్య.

వారట, సం. వి. ఆ, స్త్రీ. ఆఁడుహంస. రూ—వరటः చూ, హంస. 1.

వారడ, దే. వి. తాటాకువారిన చివ్వ.

వారడి, దే. వి. తేడా, నష్టి. "ఆవారడి యిందుఁగలసి వచ్చెను" "బడేవారడి": చూ, సేగి.

వారడు, వై. స. క్రి: చూ, చాలించు. 1—2. (అప్ర.)

వారణ, సం. వి. ఆ. స్త్రీ. చెలియలికట్టः చూ, రోధస్సు.

వారణబుస, సం. వి. ఆ. స్త్రీ. రూ—వారణవృష. ఆరఁటి*: చూ, రంభ. 2.

వారణమాల, అం: చూ, మహాకావ్యము.

వారణము, సం. వి. అ. న. 1. నిరోధముः చూ, సంరోధముः 2. ఏనుఁగుः చూ, హస్తిः 3. = వార. వారించుట, నివారణము, (ఇందుఁగల 1వ అర్థమునకిది వర్తించునని కొందఱు); దే. వి. (1) ఒకరకముడేగः చూ, శ్యేనము.

వారణవృష, సం. వి. ఆ. స్త్రీ: చూ, రూ-వారణబుస*.

వారణాసి, సం. వి. ఇ. పుం. (రూ—వారణసి-వారాణసి-వారాణాసి-వరణసి-వరణాసి-వరాణసి-వరాణాసి): 1: చూ, కాశి. 1—2—3 (దేశములు); 2. "వారణాసి" యను గ్రామనామము వారణాసివారు అనుయింటిపేరుగ మారెను. ఉ॥ సాహిత్యరత్నాకరకర్త, వారణాపిబ్రహ్మబట్టు.

వారధి, సం. వి. ఇ. పుం. 1: చూ, వంతెన; 2. అద్దకట్టः చూ, సేతువు.

వారము, సం. వి. అ. న. 1. మద్యపాత్రముः చూ, పాత్రము. 6; పుం. 2. సూర్యాదివాసరము. (ఉదయాద్యుదయము. ఉదయమునకుండు హోరాధిపతులను బట్టియే ఆయావార ములకట్టి నామములు కలుగును): చూ, వారములు; 3. తడవः చూ, వెండియు: 4: చూ, సమూహము; 5: చూ, వాకిలి; 6: చూ, ఋణము. 1; 7. కుబ్జ, పొట్లa*: చూ, పిఢ్ఢకి; 8 = బారు. వరుసः చూ, శ్రేణి. 1; అం. (బ) 9: చూ, దినాంగములు; దే. వి. (1) గుఱ్ఱము. అచ్చ. యు, కాం. 382: చూ, హయము.

వారములు, అం. ఁ. ఆది, ఆదిత్య, సూర్య. (తె.)—తొలి వారము; ఎ. ఇందు, సోమ. (తె.)—నెలవారము, మలి వారము, రెండవవారము; ఒ. అంగారక, కుజ, జయ, భౌమ, మంగళ; ఈ. బుధ, సౌమ్య. (తె.)- పెద్దవారము, బుధవారము; ఉ. గురు, బృహస్పతి, లక్ష్మ. (తె.)—బేస్తవారము, లచ్చివారము; ఊ. శుక్ర, భృగు; ఋ. శని, మంద. (తె.)—సనివారము. తద్వి:— మూఁడు తిథులుఁ గూడిన వారమునకు:— అవమము, తిద్యుస్పృక్కు-.

వారముఖ్య, సం. వి. ఆ. స్త్రీ. యోగ్యతంబట్టి జనులచేత సత్కరింపఁబడిన భోగముది: చూ, వేశ్య.

వారయాత్రికుఁడు, సం. వి. అ. పుం. పెండ్లిచుట్టము. వై. 6, ఆ. 126: చూ, సంబంధి. 1.

వారవాణము, సం.వి.అ.పుం.న: చూ, రూ-వారవారణము.

వారవారణము, సం. వి. అ. పుం, న 1: రూ-వారివారణము-వారవాణము, అంసత్రము, అయోగము, అక్త్రము, ఆముక్తము, ఉరచ్ఛదము-ఉరశ్ఛదము. కంకటము, కంచుకము, కకటిక, కదళి, కవచము-కవసము, కాయబలనము-కాయవలనము, కాలబలనము—కాలవలనము, కింశుకము, కుకూలము, కూర్చాసము, జిగరము-జాగర్ధము, తనుత్రము, తనుత్రాణము, దంశనము-దంసనము-దశనము, భండనము, యోగము, వరూధము, వర్మము-వర్మువు, సజ్జ, సన్నహనము, సన్నాహము. (తె.)— కత్తళము, చట్ట, జిరా—జిరాయి-జీరా, జోడు, తొడుగు-తొడ్గు, తొడుపు-తొడువు, దగళా, దుప్పటము, పక్కెర, పేరణము-పేరణి-పేరిణి, బొందడము-బొందళము, మఱువు, మయిమఱువు-మెయిమఱుగు-మెయిమరువు—మెయిమర్వు—మెయిమరువు—మేమరుగు-మేమరువు-మేమర్వు-మేమఱువు—మైమఱువు, సమకట్టు. తద్వి.—ఁ. శిరస్త్రాణము-శిరస్కము-శిరస్త్రము, ముఖత్రాణము దలపము, ఉదరత్రాణము, నాగోదము, జంఘత్రాణము మంఖణము, బహుత్రాణము బాహులము, అంగుళిత్రము—అంగుళిత్రాణము—అంగులీత్రాణము గోధ, ఉరస్త్రాణము, తనుత్రాణము, తలము-హస్తకవచము-హస్తత్రాణము. (తె.)— (అత్తెము ఇత్యాది); ౨. ఇనుపకవచమునకుः— అంగరక్షణి, జాలిక. (తె.)— ఉక్కుజీరా; ౩. ఏనుఁగుపక్కెరకుः—గుడము, ప్రఖరము (చూ, రల్లకము; ౨. చూ, హస్తి): ౪. గుఱ్ఱములోనగువాని కవచమునకుः— కంబళము, జియనము, ప్రకరము. (తె.)—కురాళము, పక్కెరः (చూ, వస్త్రముः చూ, హయము); ౫, వాహనాదుల గవుసెనకుः—(తె)—కువాళము, గవుసెన, బురకాः (చూ,వస్త్రము,నిచోళము.1.); ౬. తొడుగఁబడిన కవచమునకుः— అపినద్ధము, పినద్ధము, ప్రతిముక్తము; ౭. ఏనుఁగు చెవివంటి పాదకంచుకమునకుः— రేచకము: ౮. వజ్రమయ కవచమునకుः— వజ్రాంగి; ౯. కవచముల గుంపునకుः— వార్మణము; ("చూ, హస్తత్రాణము") (చూ, వస్త్రము)

వారను, వా. వి. వంశపరంపరలో మిగిలిన అస్తికి కర్త.

వారస్త్రీ, సం. వి. ఈ. స్త్రీ: చూ, వారకాంత.

వారాంగన, సం. వి ఆ. స్త్రీ. —వై. —

వారాంగి, అం: చూ, వృత్తము. 1. (ఇంద్రవజ్రచ్ఛాయను మొదటిచరణమున్ను, ఉపేంద్ర వజ్రచ్ఛాయను రెండవ చరణమున్ను, కలితాంతవృత్తచ్ఛాయను మూఁడవచరణ మున్ను, వాతోర్మి వృత్తచ్ఛాయను నాల్గవ చరణమున్ను నడచును.)

వారాలిక, సం. వి. ఇ. పుం: చూ, సముద్రము. వి. పు. 7, ఆ.

వారాలిక, సం. వి. ఆ. స్త్రీ: చూ, పార్వతి.

వారాశి, సం. వి. ఇ. పుం: రూ—వారిరాశి. వీటికుప్ప. స్వా. 3, ఆ. 23: చూ, సముద్రము.

వారాహకర్ణి, సం. వి. ఈ స్త్రీ: రూ-వరాహకర్ణి—వరాహవర్ణి, అశ్వ, అశ్వగంధ, అశ్వగంధిక, అశ్వారోహ, కంజిక, కంబుక-కాంబుక, కామరూపిణి, కుష్ఠగంధ, గంధపత్రి,

తురగి, బల్య, వాజికరి. (తె.)-దొమ్మడోలు, పెన్నెరు-పెన్నేరు, పెన్నెరుగడ్డ-పెన్నేరుగడ్డ. తద్వి.- మహాశ్వగంధ. (తె.)- పెద్దపెన్నేరు*.

వారాహము, అం. (శ్లో. భూదేవికి వరాహమూర్త్యువదేశము): చూ, పురాణములు.

వారాహి, సం. వి. ఇ. స్త్రీ. 1: చూ, మాతృకలు; 2. రూ—వరాహి. అడవియాఁడుపంది: చూ, సూకరము; 3. పాఁచితీఁగ*: చూ, శైవలము; 4. నేలతాడు*: చూ, శలీంధ్రకము; 5. బ్రహ్మదండి, అవాక్పుష్పి, కంటకపత్రఫల, గుచ్ఛకంటకము. (తె.)—బమ్మదండి*; 6. పొట్టిగుమ్మడి*: చూ, సర్వతోభద్ర;

వారాహీభైరవతంత్రము, అం: చూ, తంత్రములు.

వారి, సం. వి. ఇ. న. నీరు: చూ, సలిలము; 2. కురువేరు*: చూ, హ్రీబేరము; ఇ. స్త్రీ. 3: చూ, సరస్వతి. 1; ఈ. స్త్రీ. 4. కుండ: చూ, హరివాణము (భాండము. 3.); ఇ. ఈ. స్త్రీ. 5 ఏనుఁగుఁబట్టెడు చోటు: చూ, హస్తి; 6. ఏనుఁగుఁబట్టెడు పల్లము: అవపాతము, శ్వభ్రము. (తె,ప)-ఒగ్గము, ఓదము, పంగిడి-పంగిడీ-పంగిణీ-పంగెన. (చూ, హస్తి.)

వారించు, సం. స. క్రి. నివారించు: చూ, సంరోధించు.

వారికర్వారము, సం. వి. అ. పుం. ఇల్లీశమనుచేఁప: చూ, మత్స్యము. 1.

వారిజము, సం. వి. అ. న. 1. తామర: చూ, సహస్రపత్రము; 2. ఉప్పు: చూ, సౌవర్చలము (లవణము. 1.); 3. శంఖము: చూ, సంకు. 1; 4. శంబూకము: చూ, సంకు. 1; 5. బాడిద*: చూ, సూక్ష్మదారువు.

వారిజము, వై. వి. 1.=పారిజాత:. రూ-వారిదము*. ఆం. భా. ద్వి. వనౌ. 43: చూ, సూక్ష్మదారువు; 2. కొండబూరుగు* (సం.)—కూటశాల్మలి, రోచన: చూ, శాల్మలి.

వారిణ, దే. వి. చిన్నచేఁపలఁ బట్టు వల: చూ, వల. 1.

వారిత్ర, సం. వి. ఆ. స్త్రీ: 1. ఆతపత్రము, ఆతపవారణము, ఉత్కుటము, ఉష్ణవారణము, ఖర్పరము, గోత్రము, చక్రాంగము, ఛత్రము, ఛాయామిత్రము, పత్రపిశాచిక, పుటోటజము, ప్రోతోత్పాదనము, మూర్ధఖోలము, లోకసమ్మతము. (తె. వ.)—ఎండచాటు పుట్టువు, ఎండమబ్బు, ఎల్లి, గొడుగు-గొడువు, చుట్టువు. తద్వి.—ఁ. ఆకుల (మొగలియాకులలో నగునవి) గొడుగునకు:— కావారి, జంగమకుటి, జలత్ర, భ్రమత్కుటి, మూర్ధకర్పరి; ఆ. వస్త్ర కుట్టిమము. (తె.)—ఆలవట్టము, గుడ్డగొడుగు; ఇ. చిన్న గొడుగునకు:—ఛత్రి; ఈ. జలతాలము. (తె.)—గూడ, గూడచాఁప, జంబుగూడ-జిమ్ముగూడ; ఉ. తెల్లగొడుగునకు: పుండరీకము; ఊ. రాజునకుఁ బట్టెడు తెల్లగొడుగునకు:—కనకదండము, నృపలక్ష్మము, రాజశృంగము. (ఇది బంగారు తట్టులుగల గొడుగు); ఋ. శ్వేతచ్ఛత్రాది రాజార్హవస్తువునకు: పరిబర్హము, పరివాహము-పరీవాహము; ౠ. వరుణునిఛత్రమువకు:—ఆభోగము; ఌ. కామలేని గొడుగునకు:— (తె.)—గిడుగు, జిగ్గుగొడుగు; ౡ: (చూ, వంజి. 3.)

వారిదము, సం. వి. అ. పుం. 1. మబ్బు: చూ, స్తనయిత్నువు (మేఘము. 1.); 2. ముస్త*: చూ, హరిత (తృణము. 1. ముస్తకము); వై.వి. (1)=చూ, రూ-వారిజము. 5. అచ్ఛ. యు, కాం. 505.

వారిధాన్య, సం. వి. ఆ. స్త్రీ: చూ, వర్ధిని. 1.

వారిధాపయంత, అం: చూ, గోత్రము. 13.

వారిధి, సం. వి. ఇ పుం: చూ, వారాశి.

వారిపర్ణి, సం. వి. ఈ. స్త్రీ: చూ, శైవలము*.

వారిభవ్యము, సం. వి. అ. నః చూ, రూ-పారిభావ్యము*.

వారిమసి, సం. వి. ఇ. పుం: చూ, మేఘము. 1.

వారిరాట్టు, సం. వి. ఙ్. పుం: చూ, బుద్బుదుఁడు.

వారిరాశి, సం. వి. ఇ. పుం: చూ, రూ-వారాశి.

వారివారణము, సం. వి. అ. పుం. నః చూ, రూ-వారవారణము.

వారివాహము, సం. వి. అ. పుం: చూ, వారిమసి.

వారు, వై. వి. 1=వరత్రా. రూ-వాఁటు. తోలుచీలిక: చూ, వరత్ర. తద్వి.—చివ్వు, చెక్కు: వై. అ. క్రి. 2. ఉడుగు, అడఁగు. భార. ఆది. 6,ఆ; భార.శాం.6, ఆ. (దీనికి వ్యతిరేకక్త్వార్థక మందును వ్యతిరేకార్థక విశేషణము నందును మాత్రము ప్రయోగము కానఁబడెడి): చూ, స్రుక్కు. 4; 3: చూ, స్రవించు. "గంజివారెను"; దే. స. క్రి. 4. రెండుచేతులతో తాటాకు ఓరచివ్వు: స. 5. తత్సమ డుమంతంబులకుఁ గొన్నింటికి ద్వితీయా బహువచనంబు మీఁదఁ బూజ్యత యందువారగు. "శ్రీరాముల వారు" మొ. అర్థవిశేషంబున నేక వచనముల మీఁదను గొన్నియెడలఁ గాననగు. "అయ్యవారు, అమ్మవారు, దేవరవారు, (చూ, గారు)"

వారుఁడు, సం. వి. అ. పుం: చూ, శివుఁడు.

వారుచు, వై. ద్రవ్యే. 1. రూ-వార్చు. వారఁజేయు; దే. అ, క్రి. 2. ఆచమించు. రూ-వార్చు: స. క్రి. 3. రూ-వార్చు: చూ, ప్రతీక్షించు.

వారుతము, సం. వి. అ. న. ఖట్టి: చూ, శవయానము.

వారుణము, అం: చూ, ఉపపురాణములు.

వారుణాస్త్రము, అం: చూ, అస్త్రములు.

వారుణి, సం.వి.ఈ.స్త్రీ. 1. పడమటిదిక్కు: చూ, హరిత్తు. 1; 2. సారాయి: చూ, సుర. 2; 3. శతభిషము: చూ, రిక్కు: 4. ఒకగణిక*: చూ, తృణము. 1; ఇ.పుం. 5. అగస్యుఁడు: చూ, సన్న్యసి.

వారుపు, వై. వి. రూ-వారుపుడు-వార్పు: చూ, సాదము (1.) (మెతుకులుగల గంజికిన్ని).

వారుపుడు, —వై.—

వారువపుజన్నము, ద్వ. వి. అశ్వమేధయాగము. అచ్ఛ. బాల. కాం. 68: చూ, హోమము. 3. (యజ్ఞము. 3.)

వారువము, దే. వి. (రూ-వార్వము-వావురము) గుఱ్ఱము: చూ, హయము. భీ. 4, ఆ.

వార్చు, వై. ద్రవ్యే. 1: చూ, రూ—వార్చు; దే. అ. క్రి. 2: చూ,

రూ-వారుచు. 2. స్వా. 2, ఆ. 73; స. క్రి. శి: చూ, రూ—వారుచు. 3.

వార్ధు, వా. వి. కొన్ని యిండ్లయొక్కయు కొన్ని వీధుల యొక్కయు కలిసిన భాగము.

వార్త, సం.వి.ఆ.(స్త్రీ). 1, వృత్తాంతము: చూ, సమాచారము.2; 2. నడవడి: చూ, సమయము 2; 3. జీవనోపాయము: చూ, స్థితి. 5; 4. అర్థానర్థముల తెలుపు శాస్త్రము. (ఇది యొక విద్య): చూ, విద్యలు; 5. వంగ*: చూ, వార్తాకము; అం. 6: చూ, రాజవిద్యలు.

వార్తము. సం. వి. అ. పుం. 1. పొల్లు: చూ, స్తంబకరి (ధాన్యము ౧౩); 2. అనామయము, ఆరోగ్యము, కల్యత్వము: చూ, సంతోషము; విణ. 3. రోగము తీఱినది; 4. జీవనోపాయము గలది.

వార్తాకము, సం. వి. అ. పుం. 1.=వంగ:—కర్షువు, వంగము, వార్త, వార్తాకువు, శాకబిల్వకము. (తె.)—వంగ*. తద్వి.—౧. (సం.)—వృంతాకము, నల్లవంగ, నీరువంగ, నీరెత్తువంగ; ౨. అమ్లగంధకృత్తు,ఉపదంశము,కాకాగ్రము, కోకాగ్రము, గండీరము, సమష్ఠిల-సమష్ఠీల.(తె.)-ఏఱువంగ; ౩. (సం.) కర్తారి. (తె.)— కత్తెరవంగ, పెద్దవంగ, మెట్టవంగ; ౪. కంటకఫలము. (తె.)—ముళ్లవంగ; ౫. కూటవార్తాకి. (తె.)—కప్పురపు వంగ, కప్రపులక; ౬. (తె.)-సీమవంగ, (టొమేటో) ("చూ, సీమ వంగ"); 2: చూ, వార్తికము. 2.

వార్తాకి, సం. వి. ఇ. (స్త్రీ). ములక*: చూ, సింహి. 2.

వార్తార, సం. వి. ఆ. (స్త్రీ): చూ, సూర్యాను వర్తిని*.

వార్తావహుఁడు, సం. వి. అ. పుం. 1. కావడి మోసెడివాఁడు: చూ, భారవాహుఁడు; 2. వృత్తాంతములను తెలిసికొనిపోయి చెప్పువాఁడు: చూ, సందేశహరుఁడు.

వార్తికము, సం. వి. అ. న. 1. ఉక్తానుక్తదురుక్తార్థములను వ్యక్తముచేసెడు గ్రంథము. (వ్యాకరణమునందు వరరుచి చేసిన వార్తిక సూత్రములు): చూ, సంపుటము. 3; పుం. 2 వార్తాక పక్షి: వార్తాకము, వార్ధాకము; అం. 3: చూ, తాళమార్గములు (మార్గప్రాణములు).

వార్తికుఁడు, సం. వి. అ. పుం: చూ, వార్తావహుఁడు. 2.

వార్తుఁడు, సం. విణ. 1. రోగము తీఱినవాఁడు. అరోగి, ఉల్లాఘుఁడు, కల్యుఁడు, నిరామయుఁడు; 2. రోగములేని వాఁడు. అరోగి, కల్యుఁడు.

వార్తృఘ్నుఁడు, సం. వి. అ. పుం. అర్జునుఁడు: చూ, సుభద్రేశుఁడు.

వార్ధాకము, సం. వి. అ. పుం: చూ, వార్తికము. 2.

వార్ధకము, సం. వి. అ. న. 1. ముదిమి (50 ఏండ్లకుపైఁబడిన యీడు): చూ, స్థావిరము; 2. ముదుసలులగుంపు: చూ, సమూహము.

వార్ధక్యము, సం. వి. అ. న. 1: చూ, వార్ధకము. 1; అం. 2: చూ, అవస్థలు.

వార్ధని, సం. వి. ఇ. న: చూ, రూ—వర్ధని. 1.

వార్ధి, సం. వి. ఇ. పుం. 1: చూ, రూ—వారిధి; 2: చూ, సముద్రము.

వార్ధుషి, సం. విణ: చూ, రూ-వార్ధుషికుఁడు.

వార్ధుషికుఁడు, సం. విణ. వడ్డికిచ్చి జీవనము చేయువాఁడు. కుసీదుఁడు, వృద్ధ్యాజీవి-వృద్ధ్యాజీవుఁడు.

వార్ధ్రి, సం. విణ: చూ, రూ—వర్ధి—వర్ధ్రి.

వార్నిషు, వా. వి: చూ, మెఱుఁగునూనె.

వార్పు, వై. వి: చూ, రూ—వారుపు.

వార్మణము, సం. వి. అ. న. వర్మముల సమూహము. (వర్మము=కవచము): చూ, వారవారణము.

వార్వ్యపుటగ్ని, ద్వ. వి. (వార్వ్యము+అగ్ని) బడబాగ్ని. య. 1, ఆ. 95: చూ, వహ్ని. 1—౨౮.

వార్వ్యము, దే. వి: చూ, రూ—వారువము. కళా. 3, ఆ 62.

వార్షిక, సం. వి. అ. స్త్రీ. వానాకాలపుమల్లె*: చూ, హసంతి.2.

వార్షికము, సం. వి. అ. న. 1: కారుజము, కృతత్రాణ, గిరిజానుజ, త్రాణము, త్రాయంతి, త్రాయమాణ, దేవబల, బలభద్రిక, భయనాశని మంగళ్యము, వార్షికి. (తె.)—కలుఁగానుగు-కలుఁగ్రానుగు, కలుక్రాంత. తద్వి:— జర్తిలము. (తె.)—కారునూవు—కాఱునువ్వు—కాఱునూవు. (చూ, నువ్వులు.)*; 2. పండితులు లోనగువారికి యేఁటేఁట దాతలొసంగెడి సన్మానము. వర్షాశనము. (తె.)— పడితరము; విణ. 3. వానకాలమునఁబుట్టినది; 4. సంవత్సర కాలపరిమితి గలది: చూ, వార్షికము. 2.

వార్షికి, సం. వి. ఈ. స్త్రీ: చూ, వార్షికము. 1.

వాఱంటువిల్లు, దే. వి. (వాఱు+అంటువిల్లు.) రాళ్ళపనివారి వాఱుగట్టిన వింటికోల.

వాఱు, వై. వి.=వరత్రా. రూ—వారు. సన్నగాఁగోసిన తోలు: చూ, వరత్ర. (దే. అని. శ. ర.)

వాఱెన, దే. వి. (వాఱు+ఎన) 1. నొగతో కాఁడినిఁజేర్చి కట్టెడు వాఱులోనగునది. ఉ, హరి. 3, ఆ. 88: చూ, సూత్రము.1; 2. ఏఁడికోలతో కాఁడినిఁజేర్చి కట్టెడు వాఱు లోనగునది. శేష. 4, ఆ: చూ, సూత్రము. 1; 3. ముంగిస త్రాసుతో గదనుచేర్చి కట్టెడు త్రాసు లోనగునది: చూ, సూత్రి. 1.

వాఱెనపీఁట, ద్వ. వి. ఏఁడికోలకును కాఁడికిని నడుమ చేరికగానుండెడు కొయ్య.

వాలకము, సం. వి. అ. పుం. న. 1. ఉంగరము: చూ, హావణిక. 2. (భూషణము. 2—౧౨. (౨): 2. నూడిగము: చూ, హావణిక. 2. (భూషణము. 2—౧౨— (3) (ళ.); దే. వి. (1): చూ, వంచన. రామా. 7, ఆ; (2): చూ, వేషము. ప్రభా. 1, ఆ. 51. (నిందయందు వాడుకయనికొందఱు.); వా. (3.) రూపు. "వానివాలకముచూడుము".

వాలకర్కటక న్యాయము, న్యా. నక్క తనతోఁక వీతకన్నములోఁబెట్టి అదిపట్టుకొనఁగా నీవలకులాగితినుననురీతి.

వాలధి, సం. వి. ఇ. పుం. ఏనుఁగు గుట్టము లోనగువాని తోఁక: చూ, వాలము. 1.

వాలపాళ్య, సం. వి. ఆ. (స్త్రీ). జడబిళ్ల, పారితథ్య: చూ, హావణిక. 2 (భూషణము. 2—౧౧ - (౧.)

వాలము, సం. వి. అ. పుం. 1.= వాలు. పిచ్ఛము-పుచ్ఛము,

లలామము, లాంగూలము, లూమము (తె.)–తోంక—తోఁక, మట్ట, లవిటి, వాలు. తద్వి.–ఁ ఏమఁగు గుఱ్ఱము లోనగువాని తోఁకకు:— (సం.) వాలధి; ౨ కేశయుక్తమైన తోఁకకు:— (సం.) వాలహస్తము; ౩. గుఱ్ఱపు తోఁకకు:— (తె) లవిటి; ౪. పందితోఁకకు:— (సం) ఋషభము, వరాహపుచ్ఛము. (తె.)-పందితోఁక; ౫. అడవి పంది తోఁకకు:—ఋషము; ౬. పక్షితోఁకకు:—(తె.)—లవుటి, లావు; ౭. తేలుతోఁకకు:– (తె.)–కొండియ-కొండె; ౮. యజ్ఞ పశువుతోఁకకు:— జాఘని; 2. తలవెండ్రుకకు: చూ, వెండ్రుక; 3.=వాలు. కత్తి: చూ, రిష్టి. ౭; వై. వి. (1.) = వ్యాళ. రూ-వాలాము. బెబ్బులి. సా. 1, అ. 102: చూ, వ్యాఘ్రి.ము.

వాలమృగము, సం. వి. అ. న. = వాలుమెకము. అడవి పంది: చూ, సూకరము.

వాలయించు, దే. అం. క్రి. రూ-వాలాయించు, నిర్బంధించు. భో. 5, ఆ: చూ, సంధించు.

వాలఱుగుడు, ద్వ. వి. (వాలు+అఱుగుడు): చూ, వాలిఁడి.

వాలహస్తము, సం. వి. అ. పుం. 1. వెండ్రుకలుగల తోఁక: చూ, వాలము. 1—౨; 2. వెండ్రుకలగుంపు: చూ, వెండ్రిక. 1.

వాలాము, వై. వి. = వ్యాళ: చూ, రూ—వాలము. (1)

వాలాయము, దే. వి. రూ-వాలెము. 1. నిర్బంధము. స్వా. 3, ఆ. 94: చూ, హఠము. 2; విణ. రూ—వాలెము. 2. తప్పనిసరి. భాగ. 10, స్కం. పూ; భద్రా. 2; ఆ: రూ—వాలెము, పిట్టపిడుగు. (సం)—అనివార్యము; 3. నిరంతరము, పాండు. 5, అ. 67: చూ, సతతము. 2; క్రి. విణ. 4. అవశ్యము. రామా. 3,ఆ. 67: నెట్టన-నెట్టనము. (సం.)-అగత్యము, అవశ్యము, భృశము.

వాలాయించు, దే. అ. క్రి. 1. నిర్బంధపడు, చెఱపోవు: చూ, సంధించు; అం. క్రి.పే.2: చూ,రూ-వాలయించు.భో.7,ఆ.352.

వాలారు, ద్వ. విణ. (వాలు+ఆరు) వాలిక, వాడియైనది. పొ. 5, ఆ. 46; రామా. 4, ఆ: చూ, శితము. 1.

వాలార్చు, ద్వ. స. క్రి. వేయు: చూ, వైచు. 3.

వాలిఁడి, ద్వ. వి. (వాలు+ఇఁడి) 1. వాలఱుగుడు, తోఁకలేని కోఁతి: చూ, వానరము; విణ. 2. తోఁకలేనిది:

వాలిక, సం. వి. ఆ. స్త్రీ. 1. అంగిటిగుంట: చూ. వావిక; దే. విణ. (1.) దీర్ఘము. రామా. 1. ఆ: చూ, సోగ. 3; (2): చూ, వాలారు.

వాలికతూఁపు, దే. వి.వాఁడిబాణము:చూ,హేతి. 4.(బాణము.1.)

వాలిశుఁడు, సం. వి. అ. పుం: చూ, విష్ణువు. 1.

వాలు, వై. వి. 1. = వాల. కత్తి: చూ, రిష్టి. 2; 2: చూ, వాలిక. (1); 3: చూ, వాఁడిమి. 1; 4: చూ, వాలము 1; విణ. 5: చూ, వాలిక. (1.) రామా. 1, అ. 122; 6: చూ, వాఁడి. 1. భార. భీష్మ. 2, ఆ; 7. క్రూరము: చూ, సాధ్వసము. రౌరవము. 2.); అ. క్రి. 8. అతిశయించు: చూ, సందడించు; 9. క్రిందికిదిగు; 10. ఒఱగు: చూ, రూ—వ్రాలు, 8; 11: చూ, వంగు; స. క్రి. 12. అతిక్రమించు. భార. శాం. 3, ఆ. మట్టుమిగులు, మట్టుమీఱు, మించు, మిగులు—మివులు (దాఁటు. 6—9.)

వాలుఁగంటి, దే. వి. రూ-వాలుగకంటి-వాల్గంటి. 1. విశాలాక్షి, దీర్ఘములయిన కన్నులగల యాఁడుది: చూ, స్త్రీ; 2. ఆఁడుది—హరిశ్చ. 3, ఆ, 164: చూ, స్త్రీ.

వాలుఁడు, సం. వి. అ. పుం: చూ, రూ-బాలుఁడు.

వాలుక, సం. వి. అ. పుం; 1. ఇసుక: చూ, సికత. 4; వా. 2. వాలుకాయంత్రము. (కుండయం దిసుకఁబోసి నడుమ మందుంచి వండుట.)

వాలుకము, సం. వి. అ. న. 1. వాలుకమను విషము: చూ, సంగరము. 6; 2. కూఁతురు బుడమ*: చూ, బుడమ.1-3; 3. చెంగలికోష్టు–చెంగల్వకోష్టు, పారిభావ్యము, వావ్యము–వ్యాప్యము, వారిభవ్యము, వ్యాధి.*

వాలుకాన్యాయము, న్యా. ప్రవాహవేగమున ఇసుకకూడివిడునట్లే, దేహాములు కూడి విడుననుట.

వాలుకొంగ, ద్వ. వి: చూ, బకము.

వాలుగ, దే. వి. రూ—వాలువ — వాలుగు ఒకచేఁప: చూ, మత్స్యము. 1; (బ. వాలుగలు.)

వాలుగకంటి, దే. వి: చూ. రూ—వాలుఁగంటి.

వాలుగటెంకి, దే. వి: చూ, వాలుగ.

వాలుగడాలు, దే. వి. మీనకేతనుఁడు: చూ, మన్మథుఁడు.

వాలుగడుపు, ద్వ. వి. రూ-వాల్గడుపు: చూ, బొజ్జ.

వాలుగపాము, దే. వి: చూ, వాలుగ.

వాలుగు, దే. వి: చూ, రూ-వాలుగ.

వాలుచు, దే. క్రి. రూ—వాల్చు. వాలఁజేయు.

వాలుచుక్క, ద్వ. వి: చూ, శుక్రుఁడు.

వాలుచూపు, ద్వ. వి. ఓరచూపు: చూ, వీక్షణము.

వాలుడు, దే. వి: చూ, వాతారి*. పంచ. వేం. 1, ఆ. 688.

వాలుపు, దే. వి: రూ – వాల్చు—వాల్చుట.

వాలుబ్రొద్దు, ద్వ. వి: చూ, లేఁబ్రొద్దు.

వాలుమగఁడు, ద్వ.విణ:చూ.ఖూరుఁడు. పంచ. వేం. 3. ఆ. 86.

వాలుమెకము, వై. వి. = వాలమృగ. అడవిపంది. ఆం, భా. ద్వి. కాం. 82: చూ, సూకరము.

వాలుమొగ్గ, వా. వి పిల్లమిరియము, పిల్లమెఱుము, పిల్లేరుగంతు, మెఱుము, మొగ్గ, లాఁగు. (సం.)—లంఘనము.

వాలురమ్ము, వై. వి: చూ, రూ—వాఁడి. 1.

వాలువ, దే. వి: చూ, రూ-వాలుగ. పంచ. వేం. 4, ఆ, 133.

వాలూరు, దే. అ. క్రి. ఆలవ్యమగు: చూ, వివరించు. 3.

వాలెము, దే. వి. విణ: చూ, రూ—వాలాయము. (విరంతరమునకు:— అచ్చ. యు. కాం. 259; అవశ్యమునకు:— అచ్చ.కిష్కిం.కాం.83.)

వాలోపరీతము, సం. వి. అ. పుం. పంచావటము: చూ, ఉర

వాల్కము, సం. విణ. నారచీర: చూ, వస్త్రము. [పక్కటము (చూ,వస్త్రము.)

వాల్గంటి, ద్వ. విఁ చూ, రూ — వాలుఁగంటి.
వాల్గడుపు, ద్వ. విఁ చూ, రూ — వాలుగడుపు.
వాల్చు, దే. క్రి: చూ, రూ — వాలుచు.
వాల్పు, దే. క్రి: చూ, రూ — వాలుపు.
వాల్మీకము, సం. వి. అ. న. ఇంద్రధనుస్సు: చూ, హేతి. 4 (బాణము. 1.)
వాల్మీకి, సం. వి. ఇ. పుం: చూ, రూ — వాల్మీకి.
వాల్మీకుఁడు, సం. వి. అ. పుం. —పై.—
వాల్మీకి, సం. వి. ఇ. పుం. సంస్కృత రామాయణమును రచించిన మహర్షి. ప్రాచేతసి, వాల్మికి-వాల్మీకి-వాల్మీకుఁడు.
వాల్మీకుఁడు, సం. వి. అ. పుం. —పై.—
వాల్మీకిబ్రాహ్మణులు, అం: చూ, ఘూర్జర బ్రాహ్మణులు. (ఋగ్వేదులును, యజుర్వేదులునుకలరు): చూ, బ్రాహ్మణులు.
వాల్లభ్యము, సం. వి. అ. న. దొరతనము: చూ, స్వారాజ్యము.
వావదూకుఁడు, సం. విణ. విరికితనము లేక యుక్తియుక్తముగా మాటలాడువాఁడు: చూ, వక్త. 1.
వావాదు, వై. వి. (సం.)— ఉపన్యాసము, ఉపోద్ఘాతము, ఉఁ, వాజ్ముఖము.
వావి, దే. వి. బంధుత్వము. భాగ. 10, స్కం. పూ: చూ, సంబంధము.
వావింట, దే. విఁ చూ, రూ — వాయింట*.
వావిక, దే. వి. కుత్తుక మొదటగల గుంట: అంగిటి గుంట— అంగిలిగుంట, అంగిటిముల్లు, అంగుడు, నామగుంట (సం.)-గళగర్తము, వాలిక. (చూ, మెడ.)
వావిరి, దే. వి. 1. క్రమము: చూ, విధము. 1; 2. అనుగతి. భో. 5, అ. 240: చూ, వెంబడి; 3 ఉత్కర్షము: చూ, హెచ్చు 2; విణ. 4. అధికము; చూ, హేరాళము; 5. అనుగతము: చూ, వెంబడి; 6. ఉత్కృష్టము. నిర్వ. 4, అ. 10: చూ, శ్రేష్ఠము.
వావిలి, దే. వి. (వాతముహరించును.) (సం.)-ఇంద్రసురసము, ఇంద్రాణి-ఇంద్రాణిక, నిర్గుండి, సిందుకము, సిందువారము. తద్వి.—ఁ. నల్లవావిలి, (సం.)— కపిక, నిర్గుండి, నీలిక, శేఫాలిక, సువహ; ఁ తెల్లవావిలి, పుల్లవావిలి. (సం.)— భూతవేశి, శ్వేతసురస. ("చూ, సువహ. 4.")
వావురము, దే. వి. (రూ-వారువము-వార్వము-వారము.) గుఱ్ఱము. రా, వి. 1. అ. 71: చూ, హయము. (దీనికి సరియైన ప్రయోగము చిక్కినదిగాదు.)
వావృత్తము, సం. విణ. వరింపఁబడినది.
వాళకము, సం. వి. అ. పుం. (రూ — వాసకము-వాసము-వాళము) అడ్డసరము*: చూ, వైద్యమాత.
వాళము, —పై.—
వాశి, సం. వి. ఈ. స్త్రీ: రూ—వాసి. బాడాసువు, తక్షణి. (తె.)— బాడిత-బాడిద-బాడిస-బాడిసె. తద్వి.—(తె.)— పెద్దబాడిసె.
వాశిత, సం.వి. ఆ, స్త్రీ. రూ—వాసిత. 1. ఆఁడేనుఁగు. చూ, హస్తి; 2. ఆఁడుది: చూ, స్త్రీ.
వాశితము, సం. వి. అ. న. రూ-వాసితము. 1. మృగపక్షిధ్వని: చూ, స్వరము. 2; విణ. రూ—వాసితము. 2. వాసన కట్టఁబడినది; 3. వాసెనకట్టినది.
వాస, దే. వి. రూ—వాసము. అని. 1, అ. 48: చూ, వెదురు.
వాసంతము, సం. వి. అ. పుం. 1: చూ, లొట్టిపిట్ట; 2. కోయిల; చూ, సాఁకుడుపులుఁగు; 3. తెమ్మెర: చూ, వాయువు. 1—ళ—(ఏ); విణ. 4. ఉంచఁబడినది: చూ, వ్యూఢము. 2; 5. వసంత సంబంధమైనది.
వాసంతి, సం. వి. ఈ. స్త్రీ, 1. అడవిమొల్ల*: చూ, హసంతి. 2; 2. పువ్వులగురివెంద*: చూ, స్యందనము; 3. బట్ట కడిమి*: చూ, హరిప్రియము.
వాసంతికుఁడు, సం. విణ: చూ, హాస్యగాఁడు.
వాసకము, సం. వి. అ. పుం. 1. ఇల్లు: చూ, సదనము. 1; 2: చూ, రూ—వాళకము*; 3. కసవోత్పాటనము*.
వాసకసజ్జిక, అం. (రూ—వాసవసజ్జిక.) ("శ్లో. ప్రియాగమన వేళాయాం మండయంతీ ముహుర్ముహుఃl కేళీ గృహాంత ర్ధాత్మానం సాస్యాద్వాసక సజ్జికా") పతివచ్చువేళకు శయనాదు లలంకరించునది: చూ, నాయికలు.
వాసగృహము, సం. వి. అ. న. 1. పడకిల్లు, భోగగృహము: చూ, సదనము. 1; వా. 2. కాఁపురముండెడి యిల్లు: చూ, సదనము. 1.
వాసన, సం. వి. అ స్త్రీ. 1: ఆమోదము, గంధము, చందనము, పరిమళము-పరీమళము, బలము, మలయజము, శ్రీఖండము, శ్రీగంధము, సువాసన, సౌగంధ్యము, సౌరభము. (తె.)— కడి, కమ్మన, గుమగుమ, తావి, పసి, పొలవము, మలాక, వలపు, సిరిగందము. తద్విశేషములు—ఁ. (తె.)—కమరు; ఁఁ. కాలసారము, తైలపర్ణి, పీతచందనము, వర్ణకము; ఁఁఁ. కుచందనము, కుశీదము, క్షుద్రచందనము, తిలపర్ణి, పత్రాంగము, రంజనము, రక్తచందనము, లోహితము. (తె.)—ఎఱ్ఱగందము (చూ, రాజార్హము); ఆ. కుణపము—కుణపి, దుర్గంధము, పూతిగంధము. (తె.)—కంపు, కలము, గదురు, గబ్బు, గవులు—గొలి, చెడుకంపు, పుస్తు, బూఁజు, విస్తు, వేదు; ఇ. కుష్ఠము, లోహితము; ఈ. కృష్ణతామ్రము, గోశీర్షము, హరిచందనము; ఉ. కృత్రిమధూపకము, వృక ధూపము; ఊ. తైరాతము, గంధకాష్టము, శంబరచందనము; ఋ. (తె.)—గత్తు-గొత్తు; ౠ, (తె.)—గాలి, ఌ. ఘ్రాణ తర్పణ మను గంధ ద్రవ్యమునకు:—(చూ, రాజార్హము); ఌఁ. పరిమళము. (తె.)—తావి; ౡ. (తె.)—పొల; ౡఁ. ఆమోది, ముఖవాసన; ౡఁఁ. వికటగంధము. (తె.)— కనరు, చేఁదు, వెగటు, వేదు; ౡఁఁఁ. (చూ, వర్తి. 4); ౡఁఁఁఁ. (చూ, సుగంధము. 4.); (విణ.) ౡఁఁఁఁఁ. ఆఘ్రాతము, ఘ్రాణము, ఘ్రాతము; ౡఁఁఁఁఁఁ. ఇష్టగంధము, జీవణ్యువు, ఘ్రాణతర్పణము, సుగంధి, సురభి; ఁఁ. కటువు, కషాయము, గంధిలము (చూ, సుగంధము. 5); 2. రూ-వాసనము. ముందనుభవించుదానిఁ దలఁచుట; 3. ప్రత్యాశ: చూ, వాంఛ.
వాసనకొడుపు, మి. వి. పెద్దయూదువత్తి: చూ, వర్తి. 1—ఁ,

వాసనము, సం. వి.అ. న. 1. వాసనకట్టుట; 2: చూ, వస్త్రము; 3: చూ, పీఠాసనము. 1; విణ. 4. వసన సంబంధమైనది.

వాసన మొలక, వా.వి. మరువము. (సం.) ఇంద్రమరువకము: చూ, రాజార్హము. 2—౩౦.

వాసన రాజనాలు, అం: చూ, ధాన్యము.

వాసనలు, అం: దేహము, శాస్త్రము, తీర్థనలు (3)

వాసపుచ్చు, వా. అ. క్రి. వాసాలుసఱుపు: వాసపోయు.

వాసపోయు, దే అ. క్రి. —పై.— రా. వి. 3, ఆ. 40.

వాసము, సం.వి.న్.న. రూ-వసనము-వాసస్సు. 1. చూ, వస్త్రము; 2. కోక: చూ, వస్త్రము; అ. పుం. 3.=బస. ఇల్లు: చూ, సదనము. 1; 4. అర్ధసరము*: చూ, వైద్యమాత; 5. కాఁపురము: చూ, స్థానము. 1; 6. చోటు: చూ, స్థానము. 1; అం. 7: చూ, సుషిరవాద్యములు; దే. వి. (1): చూ, రూ—వాస. రా. వి. 3, ఆ. 40.

వాసయోగము, సం. వి. అ. పుం, గందపొడి: చూ, సురుము. (బుక్కా.)

వాసరము, సం. వి. ఆ. పుం. న. 1. అహము—అహస్సు, ఆయత్తి, ఘస్రము, దినము-దివము-దివసము. (తె)—పగలు, ప్రొద్దు. (చూ, రోజు.) తద్విశేషములు:-౧. పగలు నకు:— దినము. (తె.)— నిచ్చ-నిచ్చలు, పగలు-పవలు: ౨. నడిచే పగలుకు:— అద్య; ౩. పట్టపగలుకు:— ఉద్దినము, కుతపము, మధ్యాహ్నము. (తె.)— అంబటిప్రొద్దు, పగలు-పవలు, పట్టపగలు, మిడసరలగ్గము, (మి) మట్ట మధ్యాహ్నము, మిట్ట మధ్యాహ్నము; ౪. అధరేద్యువు. (తె.)— నిన్న; ౫. (తె.)— మొన్న; ౬. దినదినము, ప్రతిదినము, ప్రత్యహము; ౭. పగలు రాత్రి కలిసినకాలము:-దినము; ౮. ఇంగ్లీషుతారీఖునకు:-దినము (డేటు); ౯ సౌర మాసపు దినమునకు:— తిథి, దినము; ౧౦. తద్దినము, దినము, ప్రత్యాబ్దికము. ("చూ, రోజు"); ౧౧: (చూ, రేపకడ); ౧౨: (చూ, ఎల్లుండి.); ౧౩:(చూ, అవలినాఁడు); ౧౪: (చూ, అటుమొన్న); ౧౫: (చూ, కాలములు); ౧౬: (చూ, సందెజాము): (౧) దినముయొక్కభాగములు:

౧. రౌద్రము; ౨. శ్వేతము: ౩: మైత్రము; ౪. కార భటము; ౫. సావిత్రము; ౬. విజయ—విజయము; ౭. గాంధర్వము; ౮. కుతపము; ౯. రౌహిణేయము; ౧౦ విరించము; ౧౧. సోమము; ౧౨. నిర్ఋతి; ౧౩. మహేంద్రము; ౧౪. వరుణము; ౧౫. భటము; ౧౬. ఉత్తమాహము, సుదినము; ౧౭. పూర్వాహ్ణము. (తె.)— లేఁబగలు; ౧౮. త్రికాలములు:-ప్రాహ్ణము, అపరాహ్ణము, పూర్వాహ్ణము; ౧౯. దినము మూడుభాగములైనపుడు కడపటి భాగము:— అపరాహ్ణము: ౨౦. ఉదయాది పదిగంటల వఱకు:—ప్రాహ్ణము. (తె.)— లేఁబగలు. ("చూ హరి వాసరము.")

వాసవసజ్జిక, అం: చూ, రూ—హాసకసజ్జిక.

వాసవుఁడు, సం.వి.అ.పుం.ఇంద్రుఁడు: చూ, సహస్రాక్షుఁడు.

వాసస్థానము, సం. వి. అ. న: చూ, వీడుపట్టు. 3.

వాసి, సం. వి. ఈ. స్త్రీ. 1: చూ, రూ—వాశి; దే. వి. (1) తారతమ్యము: చూ, వేఱుపాటు. 1; (2) భేదము. కళా. 5, ఆ. 54: చూ, వేఱుపాటు. 1; (3) ఆధిక్యము: చూ, హెచ్చు. 2; (4): చూ, లాభము. 1; (5) ప్రసిద్ధి. భాగ. 2, స్క.ం. 123: చూ, సంభావన. 3; (6) మితి, మాత్ర—మాత్రము: చూ, పరిమితి; విణ. (7): చూ; పొడగరి; (8) దీర్ఘము: చూ, సోగ. 2; (9) ఉత్కృష్టము: చూ, హేరాళము; (10): చూ, స్వస్థము; (11) క్షేమము: చూ, శుభము. 1; (12) ఆరోగ్యము: చూ, సహ్యము. 1; (13) భాగు: చూ, సౌందర్యము.

వాసించు, సం. అ. క్రి. 1: చూ, రూ—వసించు; స. క్రి. 2. వాసనకట్టు. కళా. 7, ఆ. 60: పసిగొను, పసిబట్టు.

వాసిక, సం. వి. అ. స్త్రీ, చూ, వాశకము*.

వాసికెక్కినవాఁడు, వా. విణ: చూ, వాసైనవాఁడు.

వాసిగ్రోలు, వై. వి. =వంశి. రూ—వాసెగ్రోలు. (ద్వ. అని. శ. ర.) మురళి: చూ, వీణ. 1.

వాసిత, సం. వి ఆ. స్త్రీ: చూ, రూ—వాశిత.

వాసితము, సం. వి. అ. న, విణ: చూ, రూ—వాశితము.

వాసియ, వై. వి. =వంశ: చూ, హిసిగ్రోలు. రూ—వాసె.

వాసుకము, సం. వి. అ. న: చూ. వైకుంఠము.

వాసుకి, సం. వి. ఇ. పుం. ఒకసర్పరాజు: చూ, సర్పము.

వాసుదేవాయనమః, అం: చూ, ఓమ్. (వాసుదేవ=సర్వత్రా సౌవసత్యాత్మ రూపేణ, విశ్వంభరత్వాదితి)

వాసుదేవుఁడు, సం. వి. అ. పుం. వసుదేవుని కొడుకు, కృష్ణుఁడు: చూ, విష్ణువు. 1.

వాసువు, సం. వి. ఉ. స్త్రీ. 1. నాట్యపరిభాషయందు బాలిక; ఉ. పుం. 2: చూ, వాసుదేవుఁడు.

వాసె, వై. వి. 1. = వంశీ: చూ, రూ—వాసియ. య. 4. ఆ. 12; 2.=వైశ్య. కోమటి: చూ, వైశ్యుఁడు.

వాసెగ్రోలు, వై. వి.=వంశి: చూ, రూ—వాసిగ్రోలు.

వాసెత, వై. వి.=వైశ్య. కోమటిది: చూ, వైశ్య. 1 (భార్య.)

వాసెన, వై. వి. = వాసన్. వాసిన. ఆవిరిపోక యెసటికుండ మూతి మూసికట్టినగుడ్డ: చూ, వస్త్రము.

వాసెనకట్టు, ద్వ వి. వాసెనగుడ్డకట్టువంటికట్టు. అధివాసము. పా. 1, ఆ. 99.

వాసెనకుడుము, ద్వ. వి. 1: చూ, భక్ష్యము; వా. 2. పిట్టు: చూ, సాదము. (1)

వాసెనపోలె, వా. వి. —పై.—

వాసైనవాఁడు, వా. విణ: చూ, వాసికెక్కినవాఁడు.

వాస్తగాయిబ్రాహ్మణులు, అం: చూ, నేపాళదేశపుబ్రాహ్మణులు.

వాస్తవము, సం. వి. అ. న: చూ, సత్యము. 1.

వాస్తవికము, సం. విణ: చూ, సమంజసము. 2.

వాస్తవ్యము, సం. విణ. 1. వసింపఁదగినది; వా. 2: చూ, వాస్తవికము.

వాస్తవ్యుఁడు. సం. వి. అ. పుం. 1. గృహస్థుఁడు. స్వా. 1, ఆ. 88: చూ, స్వామి. 1. (యజమానుఁడు. 1.); వా. 2.

కాఁపురమున్నవాఁడు. "కరపవాస్తవ్యుఁడు".

వాస్తుకము, సం. వి. అ. న. 1: (దీనియందు మంచిగుణములుండును) రూ-వాస్తూకము, చక్రవర్త-చక్రవర్తము-చక్రవర్తిని, రామము*; పుం.2. చల్లుట: చూ. సంప్రోక్షణము.1; 3. పొర్లాడుట: చూ, విలుంఠనము (చూ, లుంఠనము. 1.)

వాస్తుకుఁడు, సం. వి. అ. పుం. వాస్తు పురుషుఁడు.

వాస్తుపతి, సం. వి. ఇ. పుం. రూ-వాస్తోష్పతి. ఇంద్రుఁడు: చూ, సహస్రాక్షుఁడు.

వాస్తువు, సం. వి. ఉ. పుం. న. 1. ఇండ్లు మొదలైనవి యేర్ప ఉపఁదగిన నేల: చూ. హరిప్రియ, 1. (భూమి. 1); 2. ఇల్లు: చూ, సదనము. 1; 3: చూ, వాస్తు శాస్త్రము.

వాస్తుశాస్త్రము, అం. (చూ, శాస్త్రములు) (గృహములు, సౌధములు, దేవాలయములు నిర్మించుటకు యుక్తాయుక్తములఁ దెలియఁజేయునది. అవాంతరము శల్యవాస్తు ఇంటిలో నేదిక్కున నే శల్యములు గలిగినది తెలియఁజేయునది); 2: చూ, కళలు.

వాస్తూకము, సం. వి. అ. న. చక్రవర్తికూర*: చూ, రూ—వాస్తుకము.

వాస్తైనవాఁడు, మి. వి: చూ, విక్రుతుఁడు.

వాస్తోష్పతి, సం. వి ఇ. పుం: చూ, రూ—వాస్తువతి.

వాత్రము, సం.విణ. 1. వత్రముచేతఁ గప్పఁబడినది (రథము); 2. వత్రసంబంధమైనది.

వాహకుఁడు, సం. వి. అ. పుం: చూ, సాది. 1.

వాహద్విషము, సం.వి.ష. పుం, ఎనుపోతు: చూ, మహిషము.

వాహన పదము, అం: చూ, ఆరూఢము:

వాహనము, సం. వి. అ. న. 1. ఎక్కఁదగిన యేనుఁగులోనగునది: అంగనము-అంగణము, అంగతి, ధోరణము, పత్రము, యానము, యుగ్యము, వాహ్యము. (తె.)—ఎకిరింత-ఎక్కిరింత-ఎక్కుడు; అం. 2: చూ, భావములు; (బ) 3: చూ, ఐశ్వరములు, (అష్టైశ్వర్యములు)

వాహనములు, అం: చూ, ఐశ్వర్యములు.

వాహము, సం: వి. అ. పుం. 1. గుఱ్ఱము: చూ, హయము; 2. ఎద్దు: చూ,వృషభము.1; 3.భుజము: చూ, స్కంధము.1; 4: చూ, వాయువు; 5. (తె.)—ఇరస—ఇరుస; ఇరువది పుట్లు (అని కొందఱు) (చూ, ప్రస్థము)

వాహసము, సం.వి అ. పుం. 1. పెనుఁబాము: చూ. సర్పము; 2. తూముకాలువ: ఉచ్ఛ్వాసము, ఉపనాహము, కుల్య, జలనిర్గమము, జలాంచలము, జలోచ్ఛ్వాసము, పరీవాహము, ప్రణాళి-ప్రణాళిక-ప్రనాళము, భ్రమము, వర్తరూకము. (తె.)—అలుగ-అలుగు-అల్గు-అలువు, ఒప్పరము, ఓడిక, కలుఁజు, జిలదారి, జాలారి, తూపరాణ-తూపరాణీ-తూపురాణి, తూము, తూర, దొన, దొరుగండి, దోని, నీరుగండి, మరిగొమ్ము, వరవ. (చూ, నది. (౧౧-౧౨): చూ, ప్రహాదిని); 3. నీరుచెంచలి*: చూ, సునిషణ్ణకము.

వాహితము, సం. విణ. వహింపఁబడినది: చూ, సంసక్తము.

వాహిత్థము, సం. వి. అ. న. ఏనుఁగుయొక్క వాతకుంభము క్రిందిచోటు: చూ, హస్తి.

వాహిని, సం.వి.ఈ.స్త్రీ. 1. ఒకానొక నది: చూ, ప్రహాదిని.2. (నది); 2: చూ, సేన. 1; 3. సేనావిశేషము (ఎనుబది యొక్క రథము అన్ని యేనుఁగులు, ఇన్నూట నలువది మూఁడు, గుఱ్ఱములు ననూట యేవురు కాల్వరును గలది): చూ, సేన. 1; వై. వి. (1)=వాక్. వాగ్ధోరణి: చూ, శబ్దము. 2.

వాహినీపతి, సం. వి. ఇ. పుం. 1. సేనానాయకుఁడు: చూ, సైనికుఁడు; 2: చూ, సముద్రుఁడు.

వాహ్యము, సం. వి. అ. న. 1: చూ, వాహనము. 1; విణ. 2. వహింపఁదగినది.

వాహ్యాళి, సం. వి. ఇ. స్త్రీ..=వయాళి: చూ, స్వారి.

వాళి, దే. వి. 1. పసులుపోవుదారి: చూ, మార్గము. 1—౭; 2. వాడుక. రూ-వాళీ. "ఈ దారిని పోవుట వాళియైనది": చూ, వతను; వా. 3. క్రమము: చూ, విధము. 1.

వాళీ, వా. వి: చూ, రూ-వాళి. 2.

వి

వి, ఉప. 1. (ఁ. వికచము = ఇచట. 'వి' అనునది ధాత్వర్థమును వికసించు అను నర్థమునకుమార్చినది; ౨. విశాలము, విశంకటము=ఈ రెండుచోటుల 'వి' అనునది శాల, శంకట అను తద్ధిత ప్రత్యయములతోఁ గూడినది; ౩. వికత్థనము=ఇచటనిరర్థకము; ౪. వికారము. ఇచటధాత్వర్థమును వికృతి అను నర్థమునకు మార్చినది; ౫. వికిరము=ఇచటధాత్వర్థమును గజకుంభాద్యర్థము గలదిగా మార్చినది. ఇత్యాది): సం. వి. ఇ. పుం, 2. ఒకపక్షి: చూ. విహంగము; 3. కన్ను: చూ, సింగనాదము (లోచనము); 4: చూ, సురవర్త్మము; 5: చూ, వాయువు; 6: చూ, హంసుఁడు; అవ్య. 7. అతిశయము: చూ, హెచ్చు. 2; 8. వలదు; 9. వేఱుగానెంచుట; 10. కదలుట: చూ, సలనము; దే. అవ. (1) 'ది' అను దానికి బహువచనము: చూ, ది.

వింఛము, సం.వి.అ. నః ఖురము, పుటము, రింఛ, వర్తకము, శఫము. (తె.)—గిట్ట, గొరిజ, గొరిజియ-గొరిజె-గొరిసె, డెక్క. తద్వి —ఁ. ఆవుడెక్క-కు-గోకంటకము; ౨. గుఱ్ఱపు డెక్కకుః—(తె.)—గెజ్జె.

వింగడము, వై. విణ. 1: చూ, విస్తీరము. 1; 2. సుందరము: చూ, సౌందర్యము; 3=వ్యంగ్యః చూ, వ్యత్యయము. విజ. 2, ఆ. 7; 4: చూ, వేఱుపాటు.

వింగడించు, వై. స. క్రి: చూ, విభజించు.

వింజామర, వై. వి.=వింధ్య. రూ-వింజామరము. (వెల్ల+చామర) తెల్లనిచామరము, వీచోపు, ప్రకీర్ణము: చూ, సురటి (మిశ్రమని శ. ర.)

వింఁజామరము, వై. వి. = —పై.— (మిశ్రమని శ. ర.)
వింజిలి, దే. వి: చూ, మత్స్యము. 1.
వింఁజిము, వై. వి. = వింధ్య. వింధ్యపర్వతము: చూ, హిమాలయము. (పర్వతము.)
వింట, దే. వి. వినుట: చూ. శ్రవణము. 2.
వింటాలము, అం: (రూ-వింటీళము): చూ, విన్నాణములు.
వింటికొన, దే. వి కొప్పు, వింటికొప్పు.
వింటికోల, దే. వి. (విల్లు + కోల) ఱాళ్లపని వానియొక్క ధనురాకారమైన పనిముట్టు.
వింటినడుము. వా. వి: చూ, లస్తకము.
వింటిపట్టు, దే. వి. (విల్లు + పట్టు): అమ్మవేటునేల. (సం.)-ధన్వంతరము.
వింటిబద్ద, వా. వి. 1. గిలకలబద్ద; 2.పిట్టలఁగొట్టుబద్ద;3. విల్లు.
వింటిపసి, దే. వి. కామధేనువు: చూ, ధేనువు.
వింటిరాసి, ద్వ. వి. (విల్లు + రాసి) ధనూరాశి: చూ, రాసులు. ౯.
వింటివాఁడు, దే. విణ అంపకాఁడు. (సం.)-ధన్వి. విలుకాఁడు.
వింటీళము, అం: చూ, రూ-వింటాలము.
వింత, దే. వి. 1. అక్కఱిము, అచ్చెరియము-అచ్చెరువు—అచ్చెరుపాటు-అచ్చెరువుపాటు, అబ్బురపాటు-అబ్రపాటు—అబ్బరము—అబ్బురము—అబ్రము, అరిది—అరుదు, చిట్ట, చిత్తరువు, చోద్యము, టంకారము, తటకాపాటు—తటుకుపాటు, నివ్వెర-నివ్వెఱ-నివ్వెఱఁగు-నివ్వెఱపాటు, విసుమానము, వెగడు, వెరఁగు—వెఱ—వెఱఁగు, సోదెము—సోద్దెము. (సం. ప.)—అద్భుతము, ఆశ్చర్యము, ఇంగము, క, కుతూహలము, చిత్రము, టంకారము, విచిత్రము విస్మయము, వీక్ష్యము, వ్యళీకము, స్మయము. (అవ్య.)—(తె)— అఁట. (సం.)— అహో, కీనము ఆ, ఇ, హీ, (విణ.)—ఁ. ఆశ్చర్యకరమైనది:—అద్భుతము, చిత్రము, విచిత్రము, వీక్ష్యము, శోధ్యము. చోద్యము. (తె.)—అక్కఱిము, అచ్చెరియము—అచ్చెరువు—అచ్చెఱ్ఱు. విసుమానము, సోదెము-సోద్దెము. (అవ్య.)-ఆశ్చర్యార్థకమునందు:-(తె.ప.)—అకట, అక్క, అగుఁగదె-అగుఁగదే-అవుఁగదె—అవుఁగదే, ఔఁగదె-ఔఁగదే, అగుర—అగురా—అవుర—అవురా—ఔర—ఔరా, అఁటె—అఁటే—అటొ-అటో-అట్టె-అట్టే, అదిర—అదిరా—అద్దిర—అద్దిరా—అన్నన్న—అన్నా, అప్ప—అప్పా, అమ్మ—అమ్మకచెల్ల—అమ్మచెల్ల, అమ్మక్క, అమ్మరొ—అమ్మరో, అయారె—అయారే—ఆయ్యరె—అయ్యరే—అయ్యారె—అయ్యారే, అహహ—అహహా—అహా—అహారె—అహారే--ఆహహ—ఆహహా—ఆహాహ—ఆహాహా-ఆహా, ఆ, ఓహో-ఓహోహో—హో. (మిగతవానికి "చూ, హో. 2.); విణ. 2: చూ, క్రొత్త. 2; 3. అన్యము: చూ, వేఱు. 2.
వింతపడు, దే. అ. క్రి: చూ, వెఱఁగొందు.
వింతరాలు, దే. విణ. (వింత + ఆలు) అన్యురాలు. భాగ. 6, స్కం. 255: చూ, స్త్రీ.
వింతవాఁడు, దే. విణ: చూ, వేఱయినవాఁడు. కాశీ. 2, ఆ.80.
వింతోక్తి, అం: చూ, అలంకారము 3.
విందు, దే. వి. 1. మనుష్య యజ్ఞము; 2. ఆమెత, వబ్బము. (సం)—అతిథిక్రియ, అతిథి పూజ, అతిథి సత్కారము, ఆతిథేయము, అతిథ్యము. తద్వి.—ఁ. అల్లియము-అల్లెము, మనుఁగుడుపు; 3. చుట్టములా లోనగువారికి పెట్టెడు భోజనము. భై. 8,ఆ. 197: చూ, సాపాటు; 4. విందునకు పిలువఁబడినవాఁడు. (సం.)—అతిథి, ఆతిథ్యుఁడు, ఆవేశికుఁడు, కుతపుఁడు, గృహాగతుఁడు, గోష్ఠుఁడు. తద్వి.—ఁ పరదేశమునుండి వచ్చినవానికి:— అరదేసి—అరిదేసి, పరిదేసి. (సం.)—అతిథి, ఆగంతుకుఁడు-ఆగంతువు, అభ్యాగతి-అభ్యాగతుఁడు, పరదేశి; వా 6. మేజువాణి-మేజువాని.
విందుపురుగు, ద్వ.వి.ఒకానొకసాలెపురుగు: చూ,సాలెపురుగు.
విందువు, సం. విణ. (ఉ. టీ. ఉ.) తెలియువాఁడు: చూ, విద్వాంసుఁడు.
వింధ్య, సం. వి. ఆ. స్త్రీ. 1. లవలి*: చూ, వృక్షము; 2. = వింఁజము. రూ-వింధ్యము: చూ, వింఁజము.
వింధ్యకూటుఁడు, సం.వి.అ.పుం. అగస్త్యుఁడు: చూ, సన్న్యాసి.
వింధ్యము, సం. వి అ. పుం. = వింఁజము. 1: చూ, వింజము; అం. 2: చూ, కులపర్వతములు (పర్వతము).
వింధ్యుఁడు, సం. వి. అ. పుం. బోయ: చూ, వ్యాధుఁడు. 1.
వింశతి, సం.స. 1: చూ, ఇరువది; విణ. 2.ఇరువదిసంఖ్యగలది.
వింశతి విగ్రహములు, అం. (విగ్రహములు): రాజ్యము, స్త్రీ, స్థానము, దేశము, జ్ఞానము, ధనాపహారము, వందనము, మానము, విషయపీడ, జ్ఞానార్థము, ప్రభుశక్తి, మంత్రశక్తి, ఉత్సాహశక్తి, దైవము, మిత్రుఁడు, అవమానము, బంధువినాశము, భూతానుగ్రహ విచ్ఛేదము, మండల దూషణము, ఏకార్థాభినివేశము (20) (ఈచెప్పిన పదార్థములన్నియు మొదట నొక్కసమూహమునకు సాధారణ లక్షణమును, తరువాత విశేషలక్షణమును, అవాంతర భేదములును, పిమ్మట దేనివలన నేదిపుట్టినదో అట్టికార్యకారణ భావములను, వాని వినియోగక్రమములను సాంగముగ బోధించుచున్నవి).
వికంకతము, సం. వి. అ. పుం. 1: అగ్నివృక్షము, కంటపత్రము, కంటపాదము, కాకనాసము, కాకపాదము, కింకిణి, కింకిరి, గోపకంటకము, వికంటకము. (తె.)— కానరేఁగు, ములువెలమ*: (చూ, రేఁగు.1.) (చూ, స్వాదుఫల. 3); 2. పుల్లవెలఁగ*: చూ, ములువెలఁగ.
వికంటకము, సం. వి. అ. పుం. 1—2. —పై.—; 3. తీఁటకసింద*: చూ, సముద్రాంత.
వికచము, సం. వి. అ. పుం. 1. కేతువు: చూ, స్వర్భానువు (రాహువు. 2); విణ. 2. వికసించినది: చూ, వ్యాకోచము; 3. వెండ్రుకలు లేనిది,
వికట, సం. వి. ఆ. స్త్రీ. 1. వజ్రవారాహియను దేవత; విణ. 2. మిక్కిలి వంకరైనది: చూ, వేల్లితము.3; 3. విరివియైనది: చూ, విరివి. 3; 4: చూ. సౌందర్యము; 5. చక్కనైనది: వికటము.

వికటకవి, సం. వి. ఇ. పుం: హాస్యకరుఁడు.
వికటము, సం. విణ. 1: చూ, వికట. 2; 2: చూ, వికట. 3; 3: చూ, వ్యత్యయము; 4: చూ, వికట. 5.
వికటించు, సం. అ. క్రి. ఎదురుతిరుగు. "మందువికటించెను"
వికత్థనము, సం. వి అ. నః చూ, స్తోత్రము.
వికము, సం. వి. అ. పుం. 1. కాకిః చూ, సకృత్ప్రసవజము; 2. వికసించుట.
వికర్తనుఁడు, సం. వి. అ. పుం: చూ, సూర్యుఁడు.
వికర్మికుఁడు, సం. వి. అ. పుం: చూ, హట్టాధ్యక్షుఁడు.
వికర్షణము, అం: చూ, హస్తక్రియలు.
వికర్షము, సం. వి. అ. నః చూ, బాణము. 1.
వికలమగు, మి. అ. క్రిః చూ, వైకల్యమగు.
వికలము, సం. విణ: చూ, వైకల్యము.
వికలాంగుఁడు, సం. విణ. అంగహీనుఁడు, అంగవికలుఁడు, అపోగండఁడు-ఆపోగండఁడు, పోగండఁడు. (తె.)—అవిటి. ఆవిడి, లేవఁజాలనివాఁడుః (చూ, సూరసూతుఁడు)
వికల్పము, సం. వి. అ. పుం. 1. భ్రాంతిః చూ, విభ్రమము. 1; 2. మాఱుదలః చూ, వ్యత్యయము; 3. అవాంతరకల్పముః చూ, కల్పము.6; అం. 4: చూ, అలంకారము. 3. (సమానబలములకు విరోధము గలిగించుట).
వికల్పార్థకములు, అం. 1. "ఉన్నె, బలె" అనునవి. తద్వి.—ఁ. వికల్పార్థమునకు-వా, అహో, ఉత, ఉతాహో, కిం, కిము, కిమూత.
వికవిక, దే. వి. రూ-వికావిక. నవ్వుట, కేరుట లోనగువాని యందగు ధ్వన్యనుకరణముః చూ, హూహూ.
వికవికలు, దే. విణ. బఃచూ, రూ-వికావికలు.
వికస, సం. వి. అ. స్త్రీ. మంజిష్ట*ః చూ, సమంగ. 1.
వికసనము, సం. వి. అ. న. 1: చూ, వికాసము. 1; వా. 2: (తె.)—పూచి, పూత.
వికసము, సం. వి. అ, న. ఎఱ్ఱగలిజేరు*: చూ, శోదఘ్ని.
వికసించు, సం. అ. క్రి. ఉల్లసిల్లు, పుష్పించు, విజృంభించు. (తె.)—అలరు, అవియు, ఎలరుచు-ఎలర్చు, చెలఁగు, తొంగలించు, నవయు, నవ్వు, పూచు, పూయు, పొదురు, ప్రిదులు, ముదురు, విడుగు, విరియఁబాఱు, విరియు. (చూ, పల్లవించు).
వికసితము, సం. విణ. వికసించినదిః చూ, సంపుల్లము.
వికసుఁడు, సం. వి. అ. పుం. చంద్రుఁడుః చూ, హిమాంశువు.
వికస్వరము, సం. విణ. 1. వికసించునదిః చూ, సంపుల్లము; అం, 2: చూ, అలంకారము. 3. (విశేష సామాన్యముల విశేషము చెప్పుట. "ఉదా.—అతఁడజేయుఁడు. అల్పైకాధీరు లబ్ధిగంభీరులు").
వికారము, సం. వి. అ. పుం. 1: అభివ్యక్తి. ఆభాసము, ఛాయ, పరిణామము, ప్రతిఫలనము, ప్రతిబింబము. (తె.)—అచ్చు, దాయ, నీడ. మాఱురూపు, వెడఁగుః తద్వి.— ఁ. విణ. ప్రతిబింబించినది.—ప్రతిఫలితము, బింబితము, విస్మృతిః 2. తెవులుః చూ, రోగము, 1; 3. పరిణామము, ప్రతిబింబము, మాఱురూపు, వెడఁగుః చూ, విస్మృతిః అం. బ. 4: చూ, వికారములు.
వికారములు. అం: ఏకాదశేంద్రియములు, పంచభూతములు, (జ్ఞానేంద్రియములు, కర్మేంద్రియములు, ప్రాణవాయువులు, చిత్తము. (16).
వికారహేతౌ నతివిక్రియంతే యేషాం నచేతాం సితఏవధీరాఃన్యా. వికారము గలుగుటకుఁదగిన కారణమున్నను నెవరిమనస్సు వికారమును బొందదో వారేధీరులు.
వికారి, సం.వి.న్.పుం.1: చూ, సంవత్సరములు; విణ. 2. వికారము గలది. వికృతము. (తె.)—ఒఱవ, వెక్కురు, వెడ.
వికావిక, దే. విః చూ, రూ—వికవిక.
వికావికలు, దే. విణ. బఃరూ—వికవికలు, కకవికలు—కకావికలు, చెల్లచెదరు—చెల్లాచెదరు, పటాపంచలు, పికపికలు, వకవకలు—వకావకలు, విచ్చ విచ్చలు. (ఏ.) విచ్చు మొగ్గ. (సం.)—యథాయథలు.
వికాసము, సం. వి. అ. పుం. 1. తెలివిః చూ, హల్లేఖము. 2; 2: చూ, విజృంభణము; 3. పుష్పాదివికాసము, ఉత్కోచము-ఉత్కోళము, ఉద్భోధము, ఉన్మీలనము, ఉన్మేషము. (తె.)—ఉవ్వాయి, ఎలమి, ఎలరు, గెలివి, తెలివి, నవ్వు, పిసాళము, పూఁత, రోకు, లలి, విప్పు, విరియుట; అం. 4: చూ, సంచారీభావమునఁ బుట్టిన దృష్టులు.
వికాసవంతుఁడు, సం. విణ. ఉద్భోధకుఁడు. (తె.)-ఎలమికాఁడు.
వికాసి, సం. విణ. (న్. ఈ. న్.) వికాసముగలది.
వికిరము, సం. వి. అ. న. 1. గజకుంభస్థల మధ్యముః చూ, హస్తి; పుం. 2. రూ-విష్కరముః చూ, పక్షి; 3. ఖండముః చూ, శకలము. 4; 4. శ్రాద్ధకాలమందు నిమంత్రితులు భుజించినపిమ్మట విస్తరకు ముందఱవేసెడు అన్నాదికముః చూ, సాదము. (1); 5. నూయిః చూ, సరస్సు. 1.
వికీరణము, సం.వి. అ.న.1. వెదచల్లుటః చూ, వెద. 2; పుం. 2. అర్కపర్ణము, అర్కము-అర్కాహ్వము, అసారము, అస్ఫోటము, అస్ఫోతము, కండూఘ్నము, కల్యాణగోత్రము, క్రమచ్ఛదము, క్షీవకము, క్షీరకాండకము, క్షీరదళము, క్షీరపర్ణి, క్షీరి, క్షీరిణి, గణాఖ్యము, గణరూపకము—గణరూపము, చక్రమర్దము, మందారము, వనుకము-వసుకము, శిఖరికము, సదాపుష్పి. (తె.)—జిల్లెడు-జిల్లేడు. తద్వి.—ఁ. శ్వేతము, రక్తార్కము. (తె.)— ఎఱ్ఱజిల్లేడు; ౨. అర్కరాజము. అలకము, అలర్కము, ఏకాష్ఠిల, గణరూపి, ప్రతాపసము, వసుకము, శివమల్లిక. (తె.)— తెల్లజిల్లేడు; ౩, అత్యర్కము, కాష్ఠిలము, గణరూపకము, రాజార్కము, వసునామకము. (తె.)– రాచజిల్లేడు, వెట్టి జిల్లేడు; ౪. ఎఱ్ఱజిల్లేడుకాయకుఃఁ శ్వేతము; ౫: చూ, ఏకవిదారణ పుటకఫలము. ("చూ,సదాపుష్పి."); 3.ఉచింత*: చూ, ఱుండ.5.
వికీర్ణము, సం. విణ. 1. వెదచల్లఁబడినది; 2. చెదరినది.
వికుంఠీశ్వరము, అం: చూ, తంత్రములు.

వికుర్వాణుఁడు, సం. విణ. సంతోషమునొందిన మనస్సుగల వాఁడు: చూ, హృష్టుఁడు.

వికృతము, సం. విణ. 1. వికారమునొందినది: చూ, వికారి. 2; 2. తెవులునొందినది; 3. రోఁతయయినది. (తె.)-గోరము, వాఁజ; అం. 4: చూ, ప్రచారములు.

వికృతి, సం. వి. ఇ. స్త్రీ. 1: చూ, విస్మృతి; అం. 2: చూ, ఛందస్సులు; 3: చూ, సంవత్సరములు; విణ. 4. ఆద్య ద్వితీయ ప్రకృతుల వికారరూపమగుటచే నాంధ్రము వికృతి యనఁబడును: చూ, వైకృతము.

వికృతుఁడు, సం. విణ: చూ, వ్యాధితుఁడు.

వికృష్టము, అం: చూ, నాసికాక్రియలు.

వికృము, సం. వి. అ. పుం. ఇరువదేండ్ల వయస్సుగల యేనుఁగు: చూ, హస్తి.

వికృవిరియు, దే.అ. క్రి. (విరియు+విరియు) మిక్కిలివిరియు.

వికూ, దే. అ. క్రి. 1: చూ, విజృంభించు. అచ్చ. కిషికం, కాం, 90; 2. గర్వించు. (చంద్రరేఖావిలాపము. 2, ఆ. శే): చూ, హుంకరించు.

విక్రమ, అం; చూ, సంవత్సరములు.

విక్రమము, సం. వి. అ. పుం. విక్రాంతి, అధికబలము: చూ, శక్తి. 1; 2. ఆక్రమణము: చూ, పురి. (4); 3: చూ: శౌర్యము; 4. చరణము.

విక్రమార్కశకము, అం: చూ, శకములు.

విక్రమించు, సం. అ. క్రి. 1. వీర్యముచూపు; 2. శౌర్యముచూపు.

విక్రముఁడు, సం. అ. పుం. 1: చూ, విష్ణువు 1; 2. విక్రమార్క రాజు, విక్రమార్కుఁడు.

విక్రయము, సం. వి. అ. పుం. 1. విపణము: చూ, వెల. 1. తద్వి.—(తె.)—రోకము; అం. 2: చూ, సౌమ్యములు.

విక్రయాసంప్రదానము, అం, చూ, వ్యవహారపదములు.

విక్రయి. సం. వి. న్. పుం: చూ, విక్రయికుఁడు.

విక్రయించు, సం. స. క్రి. (తె.)-అమ్ము, జిట్టియిచ్చు.జిట్టియిడు, పోకడపెట్టు, విలుచు-విల్చు.

విక్రయికుఁడు, సం.వి.అ పుం.అమ్మెడువాఁడు.విక్రయి,విక్రేత.

విక్రాంతి, సం. వి. ఇ. స్త్రీ. 1: చూ. విక్రమము. 1; 2. అశ్వగతి: చూ, హయము; అం. 3: చూ, అశ్వోత్పత్తులు.

విక్రాంతుఁడు, సం. విణ. 1. విక్రమించినవాఁడు; 2: చూ, శూరుఁడు.

విక్రియ, సం. వి. ఆ. స్త్రీ. వికారము: చూ, విస్మృతి.

విక్రీడితము, సం. విణ. మిక్కిలి ఆడఁబడినది.

విక్రీతము, సం. విణ. విక్రయింపఁబడ్డది.

విక్రీతేకరణి కిమంకుశే వివాదః, న్యా. ఏనుఁగు నమ్మినపిమ్మట నంకుశమునకై వివాదమేల?

విక్రేత, సం. వి. ఋ. పుం: చూ, విక్రయికుఁడు.

విక్రేయము, సం. విణ. విక్రయింపఁదగినది.

విక్లబుఁడు, సం. విణ. భయశోకాదులచేత చేతులు కాళ్లు విలవిల పోవువాఁడు: చూ, వెఱవరి.

విక్షవము, సం.వి.అ.పుం.1:చూ, దగ్గు.1; 2. చూ, తుమ్ము. 1.

విక్షిప్తము, సం. విణ. 1. ఎగురవేయుట. తద్వి — అసనము: క్షేపము-విక్షేపణము-విక్షేపము. (తె.)-చిమ్మనము, చిమ్ముఁడు; 2. విసరివేయుట, విక్షేపణము—విక్షేపము; 3. విక్షేపము, విక్షేపణము, అంగహారము—అంగహారి, అంగవిక్షేపము, చూ, సలనము. (లోలము); 4. చిమ్ముట: చూ, విక్షిప్తము. 1; అం. 5: చూ, కరణములు; 6: చూ, దేశీయక్రియలు.

విక్షిప్తైకకరము, అం. వాఁగె, వల్గ: చూ, ముఖరజ్జువులు.

విక్షేపణము, సం. విణ: చూ, విక్షిప్తము. 1—4.

విక్షేపము, సం. విణ: చూ, విక్షిప్తము. 1-2-3-4; అం. 5: చూ, హస్తక్రియలు; 6: చూ, విశ్శబ్దక్రియలు.

విక్షేపించు, సం. స. క్రి. 1. ఎగురవేయు: చూ, వైచు. 1; 2. విసరివేయు: చూ, వైచు.2; 3. పడవేయు: చూ, వైచు.3.

విఖుఁడు, సం. విణ: చూ, రూ—విఖ్యుఁడు.

విఖ్యాతము, సం. విణ. విఖ్యాతిఁజెందినది.

విఖ్యాతి, సం. వి. ఇ. స్త్రీ. మిక్కిలి ప్రసిద్ధి: చూ, సంభావన 3.

విఖ్యుఁడు, పం. విణ. ముక్కుపోయినవాఁడు: రూ—విఖుఁడు-విక్షుఁడు-విగ్రుఁడు. (తె)—ముక్కుఁడి. తద్వి.—ఁ.ముక్కులేనివానికి:—అనాసికుఁడు; ఁ. చిపిటము:— (తె.)—అవటీటుఁడు--అవనాటుఁడు—అవభ్రటుఁడు, నతనాసికుఁడు, చప్పట ముక్కువాఁడు, చిదక ముక్కువాఁడు, నడ్డిముక్కుగలాఁడు-నడ్డి ముక్కువాఁడు. (చూ, నాసిక. 1—4).

విక్షుడు, —పై.—

విగడియ, వై. వి.=విఘటిక. $\frac{1}{60}$ గడియ, 24 నెకనులు, మూఁడుకళల కాలము. తద్వి.—ఘటిక, నాడి, నాడిక. (తె.)—గడియ-గడి. (చూ, గడియ. 1.)

విగణనము, సం. వి. అ. నః ఋణమోక్షము, ఋణవిముక్తి. (తె.)—అప్పు విడుదల.

విగతము, సం. విణ. 1. బొత్తిగాపోయినది, ప్రగతము: చూ, హితము. 3; 2. వెలుఁగు లేనిది:-అరోకము, నిష్ప్రభము, విరతము.

విగతాలోకము, సం. విణ. కాంతిలేని దివాచంద్రాదులు.

విగమము, సం. వి. అ. పుం. 1. నాశము: చూ, సంస్థ. 3; 2: చూ, విభజనము.

విగళనము, సం. వి. అ. న. మిక్కిలి జాఱుట, విస్ఖలనము: చూ, స్ఖలనము.

విగళితము, సం. విణ. మిక్కిలి జాఱినది: స్ఖలితము. 1.

విగాధము, సం. విణ: చూ, విగాహితము.

విగాహనము, సం. వి. అ. పుం. రూ-విగాహము, మునుఁగుట: చూ, స్నానము. 1.

విగాహము, —పై.—

విగాహించు, సం. అ. క్రి: చూ, స్నానమాడు.

విగాహితము, సం. విణ. మునిఁగినది, గాహితము, విగాధము, మగ్నము. (తె.)—బ్రుంగుడు: చూ, స్నానము. 1.

విగిరి, దే.వి. స్థోటభూమి: విరిగి-విటిగి, విరివి: చూ, భూమి.1.

విగుణము, సం. విణ. విభిన్న గుణముగలది.

విగుర్వించు, దే. స. క్రి. (విఱుచు+విఱుచు) చక్కఁగా విఱుచు. భార. ఆది. 6, ఆ: చూ, విఱుచు.

విగృహ్యము, అం. (విగృహ్యయానము): చూ, యానము. 2.

విగృహ్యాసనము, అం: చూ, ఆసనము. 4.

విగ్రహము, సం. వి. అ. పుం. 1: చూ, శరీరము; 2: చూ, విభాగము. 2; 3: చూ, విస్తారము. 1; పుం. న. 4: చూ, యుద్ధము; 5. రూ-విగ్రాహము: చూ, వఱపు; 6. బొమ్మ: చూ, హరిణి.3; 7. మూర్తి: చూ, హరిణి.3; 8. బింబము: చూ, హరిణి. 3; అం. 9: చూ, షడ్గుణములు (గుణములు)

విగ్రహములు, అం: చూ, వింశతి విగ్రహములు.

విగ్రహ వికల్పము, అం: చూ, ప్రకరణములు.

విగ్రహించు, సం. అ క్రి. పోరు: చూ, వాటులాడు.

విగ్రుఁడు, సం. విణ. చూ, రూ-విఖ్యుఁడు.

విఘటిక, సం. వి. ఆ. స్త్రీ. = విగడియ: చూ, విగడియ.

విఘటితము, అం: చూ, చుంబనములు.

విఘసము, సం. వి. అ. పుం. దేవతాతిథుల భుక్తశేషము, యజ్ఞ శేషము [అనికొందఱు]: అమృతము.

విఘాతము, సం.వి.అ.పుం.న. 1. అడ్డంకి : చూ, సంరోధము, 2. పెద్దదెబ్బ: చూ, హతి; 3. చెఱుపు: చూ, సవ్యము.

విఘాతించు, సం. స. క్రి. 1: చూ, చెఱచు; 2. చంపు: చూ, సంహరించు.

విఘ్నచ్ఛేదము, అం: చూ, తంత్రములు.

విఘ్ననాశకుఁడు, సం. వి. అ. పుం: చూ, వినాయకుఁడు. 1.

విఘ్ననాశనుఁడు, సం. వి. అ. పుం : చూ, వినాయకుఁడు. 1.

విఘ్నపడు, మి. అ. క్రి. [విఘ్నము+పడు] అడ్డిపడు: చూ, నట్టువడు.

విఘ్నము, సం. వి. అ. పుం. అంతరాయము, అవరోధనము, గండకము, గడము, ప్రత్యూహము, వ్యాఘాతము. [తె].-పనిచెఱుపు, దొసఁగు-దొసవు: ["చూ, సంరోధము"].

విఘ్నరాజు, సం. వి. అ. పుం: చూ, వినాయకుఁడు. 1.

విఘ్నవినాయకుఁడు, సం. వి. అ. పుం. —పై.—

విఘ్నశాకము, సం. వి అ. న. కొయ్యతోఁటకూర*: చూ, శాకిని. 2. [మారిషము].

విఘ్నహారి, సం. వి. ఇ. పుం: చూ, విఘ్నరాజు.

విఘ్నేశుఁడు, సం. వి. అ. పుం: చూ, వినాయకుఁడు. 1.

విచకము, సం.వి.అ.పుం. 1. ఖర్జూర*: చూ, హింతాలము; 2. పొగడ*: చూ, వకుళము; 3. పుట్టకొన నున్నపాము. చూ, సర్పము.

విచకుఁడు, సం. వి. అ. పుం: చూ, లోభి.

విచక్షణుఁడు, సం. వి. అ. పుం. 1: చూ, విద్వాంసుఁడు; విణ. 2. నేర్పరి: చూ, సమర్థుఁడు.

విచయనము, సం. వి. అ. న. వెదకుడు: చూ, పరీక్షణము.2.

విచర్చిక, సం. వి. ఆ. స్త్రీ. 1: చూ, విదర్చిక; 2. లక్ష్మీదేవి: చూ, హీర. 2. [లక్ష్మీ. 1.]

విచారణ, సం. వి. ఆ. స్త్రీ. 1. ప్రమాణములచేత విషయమును పరిశీలించుట, చర్చ. విమర్శనము: చూ, సంఖ్య 3; 2; చూ, సంతాపము.

విచారణీయము, సం. విణ. విచారణచేయఁదగినది.

విచారపడు, సం. అ. క్రి: చూ, సంతాపించు.

విచారము, సం. వి. అ. పుం. 1: చూ, యోచన; 2: చూ, సంతాపము; అవ్య. 3. ఉతాహో; పుం 4.వగ: చూ, శోకము; 5. వంత: చూ. శోకము.

విచారించు, సం. అ. క్రి. 1. ఆరయు: చూ, విమర్శించు; 2. చర్చించు: చూ, విమర్శించు; 3. మనస్సునందు ఆలోచించు: చూ, విమర్శించు; 4: చూ, సంతాపించు. కళా. 5, ఆ. 88; 5: చూ, వెదకు; 6: చూ, శోకించు.

విచారితము, సం.విణ. విచారింపఁబడినది: విత్తము, విన్నము.

విచార్యము, సం. విణ. విచారింపఁదగినది.

విచికిత్స, సం. వి. ఆ. స్త్రీ: చూ, సంశయము.

విచికిలము, సం. వి. అ. పుం. 1 ఒకానొక మల్లె*: చూ, హసంతి.2; 2. మల్లె*: చూ, హసంతి. 2; 3. దవనము*: చూ, రుచి. 5.

విచికిలిత, అం: చూ, వృత్తము. 1. ["ఏడు నగణములు, ఒకగురువు. 13 యతి. 22 ఛందస్సు" ఇదె సులక్షణసార మందు తరళవృత్తమని కలదు].

విచిత్రకము, సం.వి.అ.న. 1.ఆశ్చర్యరసము [చూ,రసములు]: విణ. 2. అద్భుతరసము గలది.

విచిత్రము, సం. వి. అ. న. 1. ఆశ్చర్యము : చూ, వింత. 1; పుం. 2. చిత్రవర్ణము: చూ, వర్ణము. 6; విణ 3. ఆశ్చర్య కరము: చూ, వింత. 1; 4. చిత్రవర్ణముకలది : చూ, వర్ణము. 6: అం. 5: చూ, అలంకారము. 3; 6: చూ, ఆకాశమండలములు.

విచిత్రవీర్యసువు, సం.వి.ఊ.స్త్రీ. శంతనుని భార్య: చూ, భార్య.

విచిన్వత్కృము, సం. వి. అ. పుం. 1. పరామర్శము : చూ, విమర్శనము; 2. దేవతలగుంపు: చూ, వేలుపు.

విచిన్వత్కుఁడు, సం. వి. అ. పుం: చూ, శూరుఁడు.

విచిల్లిక, సం. వి. ఆ స్త్రీ. పావలి*.

విచేష్టించు, సం. అ. క్రి. మిక్కిలి చేష్టించు.

విచ్ఛేయము, మి. అ. క్రి. వచ్చు. హరి. ఉ. 5, ఆ. 156; 2. వెళ్ళు. భాగ. 1, స్కం. 253: చూ, పాగు. 2; 3. కూర్చుండు. భాగ. 1, స్కం. 372: చూ, విజయంచేయు.

విచ్చ, దే. వి. నాలుగు వేళ్ళకు చుట్టితీసిననూలు చుట్ట: చూ, సూత్రము. 1.

విచ్చలవిడి, దే. వి 1: చూ, సాతంత్ర్యము; విణ. 2: చూ, స్వతంత్రము. 1; క్రి. విణ. 3. యథేచ్ఛము. అచ్చ. బాల, కాం. 189: చూ, స్వేచ్ఛ.

విచ్చవిచ్చలు, దే. అవ్య: చూ, వికావికలు.

విచ్ఛాయ, వై. వి. = విచ్ఛాయ. రత్నదోష విశేషము: చూ, స్థూలోచ్ఛయము. 1. (రత్నములు ౧౦-(౬.))

విచ్చు, దే. అ. క్రి. 1: చూ, విరియు; 2. చీలు, విదారించు: చూ, స్ఫోటించు; అం. ప్రే. 3. విరియఁజేయు; ప్రే. 4. విడఁజేయు, విమోచనముచేయు, విడుచు-విడ్చు-వీడుచు, విప్పు.

విచ్చుకత్తి, ద్వ. వి. ఒఱదూసినకత్తి: చూ, రిష్టి. 2.

విచ్చుటాకు, దే. వి. (విచ్చు + ఆకు): చూ, చెవియాకు. 1-2.

విచ్చుమొగము, వా.విణ.కంచుమించు, పటాపంచ-పటాపంచము, మాయము. (సం.)— అగోచరము, అతీంద్రియము, అత్యధ్యక్షము, అదృశ్యము, అదృష్టము, అస్తము, దురాలోకము.

విచ్చుమొగ్గ, ద్వ. వి. 1. విరియుమొగ్గ: చూ, మొగ్గ. ౨: 2. చెల్లాచెదరగుట: చూ, వికావికలు; విణ. 3. చెల్లాచెదరైనది; 4. చెల్లాచెదరు చేయునది.

విచ్ఛాయము, సం. వి. అ. పుం. 1.=విచ్ఛాయ. రత్నదోష విశేషము: చూ. స్థూలోచ్ఛయము. 1 (రత్నములు. ౧౦. (౬.); విణ. 2. ఛాయపోయినది.

విచ్ఛిత్తి, సం. వి. ఇ. స్త్రీ. 1. ఎడఁబాటు: చూ, విరహము; 2. పూఁత: చూ, సమాలంభము. 1; 3. నఱకుడు: చూ. హతి; వా. 4. బ్రద్దలగుట; అం. 5. వస్త్రభూషణాద్య లంకారము కొలఁదిగా నుండినను మిక్కిలియొప్పిదమును తోఁపఁజేసెడు స్త్రీలయొక్క శృంగార చేష్టావిశేషము: చూ, శృంగారచేష్టలు.

విచ్ఛిన్నము, సం. విణ. 1. ఎడఁబడినది; 2. పూయఁబడినది. లిప్తకము, లిప్తము, వసితము. ("చూ, సమాలంభము 1"); 3. నఱకఁబడినది. ఖండితము, నికృత్తము, ముషితము, వర్థితము. తద్వి.—౧. చీల్చఁబడినది:— ఆస్ఫోటితము, దారితము, విదారితము, దీర్ణము, పాటితము, విదీర్ణము; ౨. భేదింపఁబడినది:— ఉద్ఘాటితము, కృత్తము, దళితము, ఛేదితము, భేదితము; ౩. చీలినది:- అవదీర్ణము, ద్రుతము, భిన్నము. (తె.)—సొరపు; ౪. చక్కఁగా భేదింపఁబడినది:- నిర్దళితము, నిద్దారితము. నిర్భిన్నము; ౫. భేధిల్లినది. (తె.)- లవలవ; ౬. కోయఁబడినది:— (చూ, వృక్ణము. 2); ౭. చినిఁగినది:— జీర్ణము. (తె.)— చింపి. ("సొరపు"); ౮. ఛేదింపఁబడనిది:-అచ్ఛిన్నము, అచ్ఛేద్యము; ౯. ఛేదింపఁదగనిది:- అచ్ఛేద్యము; 4. వంకరైనది: చూ, వేల్గితము. 3.

విచ్ఛేదనము, సం. వి. అ. పుం. 1. ఎడఁబాటు: చూ, విరహము; 2. నఱకుడు: చూ, హతి.

విజనము, సం. విణ. జనులులేనిది: చూ, రహస్యము.

విజయ, సం. వి. ఆ. స్త్రీ. 1. జయతిథి: చూ, హరివాసరము: 2.గౌరిఃచూ,పార్వతి.అం. 3: చూ,సంవత్సరములు: 4. దినము యొక్క ఆఱవభాగము: చూ, వాసగము. (విజయము.)

విజయంచేయు, మి. అ. క్రి. (రూ-విజయముచేయు-ఓచ్చేయు-వేంచేయు.) 1: చూ, వచ్చు. 2; 2: చూ, వెళ్లు. 3. నిర్వ. 7, ఆ. 134.

విజయక్రియ, అం: చూ, క్రియాంగములు.

విజయచ్ఛందము, సం. వి. అ. పుం. ఏ నూఱు పేటలుగల హారము: చూ, హారము. (భూషణము. 2.)

విరసోక్తి, సం. వి. ఇ. స్త్రీ. పరుషోక్తి: చూ, శబ్దము. 2.
విరహము, సం. వి. అ. పుం. 1.=విరాళి: చూ, హృల్లేఖము. 1; అం. 2: చూ, విప్రలంభము.
విరహి, సం. వి. న్. పుం. విరహముగలవాఁడు.
విరహిణి, సం. వి. ఈ. స్త్రీ విరహముగలది.
విరహితము, సం. విణ. 1. విడువఁబడినది. చూ, హీనము. 3; 2. లేనిది.
విరహోత్కంఠిత, అం, వేళకు నాయకుఁడురాక తడయఁగా విరహముచేత తహతహపడు నాయిక: చూ, నాయికలు.
విరళ, సం. వి. ఆ. స్త్రీ. నల్లయుప్పి*: చూ, లవణి. 2.
విరళము, సం. వి. అ. న. 1. పెరుఁగు: చూ, సోగ. 2; 2: చూ, వెలితి. 1; విణ. 3. ఎడమయినది; 4. పలుచనిది: చూ, పిదపిద 2; అం. 5: చూ, అసంయుతహస్తములు; దే. వి, రూ-విరాళము. (1). ఒకరకమువస్త్రు: చూ, సిస్తు. 1; వా. (2). పారితోషికము, ఒక ఘనకార్యమునకు సంతోష పూర్యకముగ నిచ్చెడు ద్రవ్యాదికము; (3). ఈవి: చూ, స్పర్శము. 3.
విరళవస్త్రము, సం. వి. అ. న. విశాలమైనబట్ట: చూ, వస్త్రము.
విరళి, వై. విణ. విశాలమైనది: చూ, సుర. (3).
విరాగము, సం. వి. అ. న. 1: చూ, విర క్తి; అం. 2: చూ, సాధనచతుష్టయము.
విరాగి, సం. విణ.=వైరాగి: చూ, సన్యాసి.
విరాగుఁడు. సం. విణ —పై.—
విరాజమానము, సం. విణ. 1. మిక్కిలిప్రకాశితము, ఉదర్చి: చూ, శోభితము; వా. 2. ఒకానొకబిరుదము.
విరాటపర్వము. అం: చూ, పర్వతములు.
విరాట్టు, సం. వి. జ్. పుం.=విరటుఁడు. 1: ఆదిదేవుఁడు; 2. విరటుఁడు, క్షత్రియుఁడు: చూ, రాజు. 1; 3: చూ, హరి వాహనుఁడు.
విరామము, సం. వి. అ. పుం. 1 అవసానము, విశ్రాంతి, విరతి, విరామము-విశ్రామము. (తె.)—అరతి, ఉడుకువ, ఊకలు, ఊఱట, నిలకడ-నిలుకడ-నిల్కడ, పాటు, విఱుగడ; అం. 2: చూ, తాళాంగములు (ఇదెఅనుద్రుతము); 3: చూ, అంగ ప్రాణములు; 4: చూ, యతి.
విరాలము, సం. విణ. వలపుఁ బుట్టించునది.
విరావము, సం. వి. అ పుం. ప్రోఁత: చూ, స్వరము. 2.
విరాళము, దే. వి. 1: చూ, రూ-విరళము (1)(2)(3); వై. 4: చూ, వలపు. నీలా. 2, ఆ. 36.
విరాళి, వై. వి. = విరహ. 1; చూ, వలపు. పర 8, ఆ. 134; 2: భక్తి. (తె.)—బత్తి; వా. 2. దయ: చూ, హార్దము. 2.
విరి, దే. వి. 1. పువ్వు: చూ, సుమము; 2. వికసించినది, వ్యాకోచము: చూ, సుర (8); 8. వీడినది: చూ, సమర్జితము; 4. తొలఁగినది: చూ, విమోచనము.
విరింగిణి, సం. వి. ఈ. స్త్రీ. తెఱ: చూ, స్థగనము.

విరించనుఁడు, సం. వి. అ. పుం. నలువఁ: చూ, బ్రహ్మ. 1.

విరించము, సం. వి. అ. పుం. దినముయొక్క పదవభాగము: చూ, వాసరము (దినభాగములు)

విరించి, సం. వి. ఇ. పుం. (రూ-విరించనుఁడు-విరించినుఁడు-విరించుఁడు విరిచనుఁడు-విరిచినుఁడు). 1: చూ, బ్రహ్మ. 1; 2: చూ, విష్ణువు 1; 3: చూ, శివుఁడు.

విరించుఁడు. సం. వి. అ. పుం.—పై.—

విరిగి, దే. వి. (రూ--విరిగె--విరివి–విగిరి–విఱిగి–విఱివి) 1. స్ఫోటభూమి, బహువారకము: చూ, రూ-విగిరి; 2. విరిగె*: చూ, శ్లేష్మాతకము.

విరిగె, దే. వి.—పై.—

విరిఁబోఁడి, దే. వి. 1. పుష్పమువలె మనోజ్ఞురాలైన ఆఁడుది: చూ, స్త్రీ; 2. ఆఁడుది: చూ, స్త్రీ,

విరితేనెత్రావుడు. దే. వి: చూ, షట్పదము.

విరిదట్టు, దే. విణ. ఎడఁబాటునొందినది: వియుక్తము.

విరిపోటు, దే. వి. భేదము: చూ, వేఱుపాటు.

విరిపోటుసేయు, ద్వ. స. క్రి: చూ, వేఱుపడు.

విరియఁబడు, ద్వ. అ. క్రి. చ్యుతమగు: చూ, సడలు. 6.

విరియఁబాఱు, దే. అ. క్రి. 1.—పై.—కళా. 3, ఆ. 156; 2. చూ, వికసించు ఆము. 5, ఆ. 121; 3. చూ, వ్యాపించు; 4. పగులు: చూ, స్ఫోటించు.

విరియఁబోయు, దే. స. క్రి. తలపెండ్రుకల దుయ్యముడిఁదీసి ప్రేలాడవిడుచు.

విరియు, దే. అ. క్రి. 1: చూ; వికసించు; 2. రూ—విఱియు, పగులు. హరి, పూ. 5, ఆ. 199: చూ, స్ఫోటించు; 3. వీడు. హరి పూ. 5, ఆ. 199; చూ, సడలు. 6; 4. చెదరు: చూ, వెల్లివిరియు; 5: ఉజ్జగిలు-ఉజ్జగిల్లు, ఉడివోవు, ఊడనిఁబాడు, ఎడగిలు—ఎడగిల్లు, ఎడయు, ఒత్తుకొను, ఒదుఁగఁబాఱు, ఒదుగు, ఒదుగువడు, ఓరగిలు-ఓరగిల్లు, ఓరసిల్లు, ఓసరిలు-ఓసరిల్లు-ఓసరు, కేడించు-క్రేడించు, గెంటు, చెంగు, జిడియు, జీరువాఱు, తలఁగు—తల్గు—తలవు, తీయు, తూలఁబాఱు, తూలు, తీరు—తీఱు, తెరలఁబాఱు, తెరలు, తేలిపోవు, తొలఁగఁబాఱు, తొలఁగు, పాయగిలు-పాయగిల్లు, పాయవడు, పాయవాఱు, పాయు, పేడెత్తు, ప్రిదులు, బెడఁకు—బెణఁకు, మిడివోవు, వసులు. తద్వి.—(మి)—కృతపడు. (సం.)—అపసరిల్లు; 2. ఉప్పొంగు. పాండు. 5, ఆ. 185; చూ, విజృంభించు.

విరయుట, దే. వి. విప్పు: చూ, వికాసము 3.

విరివాది, దేవి: చూ, విరజాజి*,

విరివాయు, దే. అ. క్రి. చీలు. వసు. 2 ఆ. 73: చూ, స్ఫోటించు.

విరివి, దే. వి. 1; చూ, విగిరి; 2. రూ-విరివిడి: చూ, హేరాళము; విణ. 3. విస్తృతము: చూ, సుర(3); 4: చూ, వెడలుపు.

విరివిడి, దే. వి. (విరివి + ఇడి) 1: చూ, రూ-విరివి. 2; విణ. 2: చూ, రూ-విరివి. 3.

విరివిలుకాఁడు, దే. వి. పుష్పధన్వుఁడు: చూ, మన్మథుఁడు.

విరివిలుతుఁడు, —పై—

విరివివిలుకాఁడు, —పై—

విరుచి, అం: చూ, శస్త్రములు.

విరుద్ధము, సం. విణ. 1. కంటకము. అవ్య—అ. (తె.)—ఏడాకోడము-ఏడాగోడము; అం.2: చూ, వాక్యగతదోషములు ("దేశకాల పాత్రాను గుణముగాని యర్థము. ఉదా.-సమదవి లోలభ్రమరము చంపకవనము, సముదంచిత కైతకంబు చైత్రం బనఁగన్.") (చూ, అర్థదోషములు); 3: చూ, సంధిదోషములు. ("కువలయ వికాసము చెలఁగ మిత్రుఁడుదయించెను. కువలయము=(1) కలువ, (2)భూచక్రము. మిత్రుఁడు=(1) సూర్యుఁడు, (2) స్నేహితుఁడు, సూర్యుఁడుదయింపగాఁ గలువలు వికసించుట యస్వభావము. ఇచ్చట మైత్రికిఁ గారుణము చెప్పలేదుఁ కావున విరుద్ధము.")

విరూప, సం. వి. ఆ. స్త్రీ, అతివస*: చూ, విష.

విరూపము, సం. విణ. 1. విరుద్ధరూపము: చూ, వైరము: 2. వంకరైనది: చూ, వేల్లితము:3;3: బేసి: చూ,విషమము. 2.

విరూపాక్షిలింగము, అం: చూ, జ్యోతిర్లింగములు.

విరూపాక్షుఁడు, సం. వి. అ. పుం. బేసికంటి: చూ, శివుఁడు.

విరేచనము, సం. వి. అ. న. 1. పాసనము: చూ, హనువు. 4 (రోగము 1—౧౩.); విణ. 2. గొలుగు*: చూ, వరగోఁగు.

విరోచనుఁడు, సం. వి. అ. పుం. 1: చూ, సూర్యుఁడు; 2: చూ. హిమాంశువు; 3: చూ, వహ్ని: 1; 4. ప్రహ్లాదుని కొడుకు: చూ, సూనుఁడు. 1; 5: చూ, రూ-విరచనుఁడు.

విరోధనము, సం. వి. అ. న. పర్యవస్థ, పగఁగొనుట: చూ, విరోధము 1

విరోధము, సం. వి. అ. పుం. 1. పగ: చూ, వైరము. 1; 2; మాఱు: చూ, వెండియు; 3. అడ్డంకి: చూ, సంరోధము; 4. ఎడఁబాటు: చూ, హ్యల్లేఖము. 1; అం. 5: చూ, విరోధాభాసము.

విరోధాభాసము, అం: చూ, అలంకారము. 3 ("పరస్పర వైరుధ్యమును అర్థాంతరముచేఁబరిహరించుట, విరోధముగానున్నట్లుగాన్పించి విరోధములేకుంట విరోధాభావము. ఉదా.-ఈ పెన్నెల హంసప్రకాశ దూరంబయ్యు హంసప్రకాశంబయ్యెఁ; మిత్రతేజోహారియయ్యు నారాజమిత్రతేజోహారియయ్యె. ఇచ్చట మిత్రతేజోహరియైనవాండమిత్ర తేజోహారియగుట విరోధము స్ఫురించినది. మిత్రతేజోహరి యనగా=సూర్యునియొక్కవలెఁదేజస్సుచేమనోహరుఁడైనవాఁడనియు, అమిత్రతేజోహరి యనఁగా=శత్రువుల తేజస్సును హరించువాఁడనియునీయర్థముఁ జెప్పుటవలన విరోధముపోయినది గావున విరోధాభాసము.")

విరోధి, సం. వి. న్. పుం, 1: చూ, శత్రువు; అం. 2: చూ, సంవత్సరములు.

విరోధించు, సం, అ. క్రి: చూ, సూడుకొను.

విరోధికృత్తు, అం: చూ, సంవత్సరములు.

విర్గు, దే. వి: చూ, రూ—విఱుగు.

విఱిగి, దే.వి: చూ, రూ-విగిరి. [పెట్రకొలికికట్టు.

విఱిచికట్టు, దే. స. క్రి. (చేతులను) వెనుకకు విఱిచికట్టు:

విఱియు, దే. అ క్రి. రూ-విరియు: చూ, స్ఫోటించు.

విఱివి, దే. వి. (రూ-విరివి-విరివిడి) 1. వితానము, విస్తృతి. మార్క. 2, అ. 165: చూ, హేళాళము; విణ. 2: విస్తృతము చూ, సుర. (3).

విఱివోటు, దే. వి. విద్వేషము: చూ, వైరము.

విఱుగఁబడు, ద్వ. అ. క్రి. 1. గర్వించు: చూ, హంకరించు; 2. ఓడు: చూ, వెనుదీయు.

విఱుఁగబాటు, ద్వ. వి. 1. గర్వించుట: చూ, హంకారము; 2. ఓడుట: చూ, వీఁక. 7.

విఱుగడ, దే. వి: చూ, విరామము. 1.

విఱుగనివియ్యము, దే. వి. దీవెనఁబ్రాలు: చూ, వియ్యము. ౧. (విఱుగని వియ్యపుగింజలను తనవైపునకు ప్రేలితోఁ ద్రోసి కొనుచు శ్రీరామశబ్దము నుచ్చరించుచు శ్రీరామకోటిని లెక్కింతురు. "ఆంధ్రవాచస్పత్యకర్త మాతామహి శిష్టు విశాలాక్ష్మమ్మ 55. కుంచములు శ్రీరామకోటి వియ్యము ఏఁటి బ్రాహ్మణ సంతర్పణము గావించెను.)

విఱుగు, దే. వి. 1. (రూ-విఱుగుడు—విఱుగబాటు—విఱుపు—విర్గు) అపజయము: చూ, వీఁక. 7; 2. తునియుట. ప్రభా. 5, అ. 171: చూ, స్ఫోటము. 1; ఆ. క్రి. 3. తునియు: చూ, నెలగు; 4. ఓడు: చూ, వెనుదీయు; 5. పాకముచెడు: మురియు.

విఱుగుడు, దే వి. 1. అపజయము: చూ, వీఁక. 7; 2. విఱిగిన వస్తువు, "పాలవిఱుగుడు": విఱుపు; విణ. 3. విఱుపైనది. "నల్లమందుకు విఱుగుడు కొంఱిరసము."

విఱుచు, దే. ప్రే. విఱుఁగజేయు: నుసలు (సం.)—భంజించు. తద్వి.—(తె.)—విగుర్వించు.

విఱుపు, దే. వి. 1: విఱుచుట: విఱుగుడు, (సం.) ప్రవరము, భంజనము. విణ. 2: చూ, విఱుగుడు. 2.

విఱ్ఱవీఁగు, దే. అ. క్రి. మిక్కిలినిక్కు.

విలంఘించు, సం. స. క్రి: చూ, రూ-లంఘించు.

విలంబనము, సం. వి. అ న: చూ, రూ-విలంబము. 1-2.

విలంబము, సం. వి. అ. పుం. 1. అతిక్రమము, అలసత, అలసము—ఆలస్యము, కార్యప్రద్వేషము, కౌసీద్యము, క్షేపము, జడత, జాప్యము, జాలము, జిహ్మగము-జిహ్మము, బద్ధకము, మంథరము, మందరము, షంకము, వితానము. విలంబనము, స్త్యానము. (తె.)—అల్ల, ఒల్ల, ఆలసము, ఈడుపు, ఓపమి, కక్కురితి—కక్కుర్తి—కక్కుజీతి—కక్కుజ్జీ—కక్కూరితి—కక్కూర్తి—కక్కూజీతి-కక్కూజ్జీ, చండితనము, జినుఁగు జిలుఁగు, జిడను, జిబ్బు, జిరుపుడు, జాగు, జాపిరము, జాప్యము, జాలము, తడవు—తడువు, తరితీవు, తామసము, తొండుతనము—తొండరుతనము, దుండుబలితనము, దందన, దళసరి, నట్టు, నానేఁత, వాలి, పాలుమాలిక, పాల్మాలిక,—ప్రాలుమాలిక—ప్రాల్మాలిక, మంకుతనము, మక్కువతనము, మసలిక, మదలతనము, మాలగుడు—మాలుగు—మాల్గు, మాలుగుడు, మెతుక, (వా. మెతక)—మెదుక—మెదువు, మెత్తబాటు, ప్రేలుట, సోమరితనము; తద్వి.-కాలక్షేపము, కాలయాపనము, కాలవిలంబము, యాపనము. (విణ) అలసమైనది అనుటకు:— శీతము. ("చూ, స్త్యానము."); 2. ప్రేలుట: విలంబనము; అం. 3. చూ, రూ—విళంబము.

విలంబితము, సం. వి. అ. న. 1. లయప్రాణము, నృత్తగీత వాద్యములయందు చౌకపుకాలము: చూ, స్వరము. 2; విణ. 2. జాగుగలది; 3. ప్రేలునది.

విలంభము, సం. వి. అ. పుం. ఈవిఁ: చూ, స్పర్శము. 3.

విలక్షణము, సం. వి. అ. న. 1. కారణములేని యునికి: చూ, స్థానము: 1; విణ. 2. వేఱైనది: భిన్నము. (తె)—పొరపు, బిద్దము; 3. విశేషమైన లక్షణముగలది.

విలక్షుఁడు, సం. విణ. 1: చూ, వెఱవరి; 2: చూ, సిగ్గరి.

విలగ్నము, సం. వి, అ. పుం. న. 1. నడుము: చూ, వీఁగు. 1. విణ 2. చక్కఁగా తగిలినది.

విలపనము, సం. వి. అ. నఁ: చూ, వాచగడము.

విలపించు, సం.అ. క్రి: రూ-విలాపించు, ఆక్రోషించు. (తె.)-అటలు, అంగలారుచు—అంగలార్చు, ఆఱచు, ఉప్పతించు, క్రందు, తోలు, వనరు, వాచారు.

విలము, వై. వి. = బిలఁ: చూ, రంధ్రము. 1.

విలయము, సం. వి. అ. పుం. ప్రళయము: చూ, సంవర్తము,

విలవిల, దే. వి. రూ—విరవిర. 1. తన్నుకొనుట యందగు ధ్వన్యనుకరణము: చూ. హూహూ; వై. వి 2. = విహ్వల (తె.)—బెగ్గలము, రూ-విరవిర. (సం.)—విహ్వలత.

విలవిలపోవు, ద్వ. అ. క్రి: చూ, విహ్వలించు.

విలసనము, సం. వి. అ. న. 1. క్రీడ: చూ, రూ-విలాసము. 1; 2. ప్రకాశము: చూ, వెలుతురు. 1.

విలసితము, సం. విణ. 1. క్రీడితము; 2 ప్రకాశితము: చూ, వెలుతుఱు. 1.

విలసిల్లు, సం. అ. క్రి. 1. ప్రకాశించు: చూ, హవణిల్లు; 2. ఒప్పు: చూ, రవణించు.

విలాతి, దే వి. రూ-విలాయతి. య. 4, అ. 128: చూ, దేశము.

విలాపనము, అం: చూ, అశ్రుములు.

విలాపము, సం. వి. అ, పుం: చూ, వాచగడము.

విలాపించు, సం. అ. క్రి: చూ, రూ-విలపించు.

విలాయతి, దే. వి: చూ, రూ—విలాతి.

విలాసము, సం. వి. అ. పుం 1: కేళి, క్రీడ, క్రీడనము, ఖేల-ఖేల, తేవనము-దేవనము, లీల, వివంచి-వివంచిక. వినోదము, విలసనము. (తె.)—అలవోక, ఆట, ఆట్లాట, కేళి, కోడిగము-కోడిగెము, గొండ్లి-గొంళ్ళి, గొండిలి, గొళ్ళి, చిటకము-చిట్టకము-చీటకము, చెఱలాట—చరలాట—చరలాటము—

చర్లాట-చర్లాటము, త్రుళ్ళాట, నాటకము, రంతు. తద్వి.— ౧, కకేళి, కరపత్రిక, కరపాత్రము, కహేల, జలక్రీడ, వ్యాత్యుక్షి. (తె.)—చల్లుపోరాట—చల్లుపోరు, నీటియాట, నీరాట-నీరాటము; ౨. కేళి, గాఢావటి; ౩. క్రియ. (తె.)—కేళి; ౪. ఖుర్దనము-కూర్దనము-ఖుర్దనము, క్రీడ, క్రీడనము, కేళి, ఖేర-ఖేల. (తె.)—కేళి, రంతు; తద్వి.—(౧) గోపకుల క్రీడకు:—(చూ, రాసము); (౨) (చూ, రువారము); (౩) చూ, వప్రక్రీడ; (౪) శివుని విలాసము:— ఊకేళి; 2. = వెఱకు. యౌవనాదులవలనఁ గలుగు గర్వచేష్ట, లీల. (తె.)—అగ్గలిక, ఆలవోక, అవుసు-ఔసు-హవుసు-హౌసు, ఎమ్మె, ఒయారము-ఒయ్యారము—ఓయారము, కులుకు, కేరడము, గునుపు-గొనపు-గోఁటు, చిటకము-చిట్టకము—చీటకము, చిట్టంటుచేఁతలు, చిన్నియ-చిన్నె, టక్కు-టీకు, టీవి, తెకుక్కు-తెక్కు, తెక్కరము, నిక్కు, నీటు, పొలుపు, బిటారము, బిత్తరము, బులుపు, బెడఁకు-బెడఁగు-బెళఁకు-బెళఁగు, మస, మిటారము, మిటారింపు, మురిపెము, మురువు, లలి, వగ, వెళకు-వెఱకు, సొగసు, హాళి, హొయలు—హోరంగు—హోరఁగు. ("చూ, హోరఁగు") అం. 3. ప్రియసందర్శనాదులచేతనగు యౌవనాది క్రియావిశేషరూపమైన శృంగార చేష్టావిశేషము: చూ, శృంగార చేష్టలు; 4: చూ, ఉద్ధత; దే. వి. (1) జాబుమీఁదవ్రాసెడు చిరునామ: చూ, శిరోనామము. (ఇది అన్య దేశ్యము).

విలాసి, సం. వి. న్. పుం. 1: చూ, మన్మథుఁడు; 2: చూ, హిమాంశువు; 3: చూ, విష్ణువు; 4: చూ, శివుఁడు; 5: చూ, వహ్ని. 1; విణ. 6. (తె.)—వన్నెకాఁడు, వన్నెలాఁడు.

విలాసిక, అం: చూ, నాటికలు (ఒకచే యంకము. హాస్యరసమైన కథ.)

విలాసిని, సం. వి, ఈ. స్త్రీ. 1. విలాసవతియైన ఆఁడుది: చూ, స్త్రీ; 2. ఆఁడుది: చూ, స్త్రీ; 3: చూ, వేశ్య; అం. 4: చూ, నాటికలు. (ఒకచే యంకము. హాస్యరసమైన కథ)

విలియా, వా. వి. రుజువు: చూ, పరబార్లా.

విలియావేయు, దే. స. క్రి. సరిచూచు, ఏర్పఱచు.

విలీనము, సం. విణ. = వెన్న కరఁగిన నేయియగునది! కరఁగినది: చూ, లీనము. 2.

విలు, దే. వి. ధనువు: చూ, రూ-విల్లు. హరి. ఉ. 1, ఆ. 163.

విలుంఠనము, సం. వి. అ. న. వాస్తుకము: చూ, లుంఠనము 1.

విలుకాఁడు, దే. విణ. 1. ధన్వి, వింటివాఁడు, రామా. 5, ఆ. 315: చూ, మన్మథుఁడు. తద్వి.— ౧. గుఱితప్ప నెగసిన విలుకాఁడు: అపరాద్ధ వృష్కతరుఁడు.

విల్కాఁడు, దే. విణ. —పై.—

విలుకానిస్థానములు, అం: సమము, వైశాఖము, మండలము, ఆలీఢము, ప్రత్యాలీఢము, (చూ, స్థానము. 4.)

విలుచు, దే. స. క్రి. రూ-విల్చు. 1. వెలయిచ్చికొను. (సం.)—క్రయించు; 2. అమ్ము: చూ, విక్రయించు.

విలుదాలుపు, దే. విణ: చూ, రూ-విల్లుదాలుపు.

విలుదాల్పు, —పై.—

విలువ, దే. వి: చూ, వెల. 1. స్వా, 1, ఆ. 72.

విలువకాఁడు, దే.వి. కొనువాఁడు: రూ-విల్వకాఁడు, జిట్టికాఁడు. (సం.) —క్రయికుఁడు-క్రాయకుఁడు.

విలువరమ్ముడు, వా. వి: చూ, బానిసె. 1.

విలేపనము, సం. వి. అ. న. 1. పూఁతపూసికొనెడు చందనాది: 2. చందనాదుల పూఁత: చూ, సమాలంభము. 1.

విలేపి, సం. వి. ఈ. స్త్రీ. = వెలవ. కాఁపుడు గంజి, పేయము: చూ, సాదము. (1)

విలోకించు, పం స. క్రి. ఆలోకించు: చూ, వీక్షించు.

విలోకితము, అం: చూ, దృష్టిక్రియలు.

విలోచనము, సం. వి. అ. పుం. నృణి: చూ, బాణము. 1-౨౧.

విలోమము, సం. వి. అ. పుం. 1. కుక్క: చూ, శునకము; 2. పాము: చూ, సర్పము; విణ. 3. అవరోహణక్రమము గలది: చూ, తలకెడవు.2; అం. 4: చూ, శబ్దాలంకారములు; 5: చూ, వృత్తము. 1. ("సారాకరదాలకువద, యారవ మాధమరపతి—యాదసమాకా, ధారిహధర శదరత, సారసమారాధనతమ-సారదమోదా")

విలోముఁడు, సం. వి. అ. పుం: చూ, వరుణుఁడు.

విల్చు, దే.స.క్రి: చూ, రూ-విలుచు. 1—2. హరిశ్చ. 4, ఆ. 77.

విల్లము, పం. వి. అ. పుం: ఆవాపము-ఆవాపము, ఆధారము, ఆలవాలము-ఆవాలము, కేదారము, తల్లము, ద్విజిస్రవ, పరివాపము. (తె.)—కుదురు, పాది. పాదు.

విల్లు, దే. వి. రూ-విలు: చూ. బాణము. 1-౩౭. (ఇందుల భేదములు:—తడవిల్లు, వెదురువిల్లు, నెలసువిల్లు మొ.)

విల్లుదాలుపు, వా. వి (రూ—విలుదాలుపు—విలుదాల్పు): చూ, మన్మథుఁడు.

విల్వకాఁడు, దే. వి: చూ, రూ-విలువకాఁడు. విక్ర. 1, ఆ. 88.

వివక్ష, సం. వి. అ. స్త్రీ. చెప్పనిచ్ఛ: చూ, వాంఛ.

వివక్షించు, సం. అ. క్రి. చెప్పనిచ్ఛించు: చూ, వాంఛించు.

వివక్షితం హ్యనుక్తమనుతాపం జనయతి, న్యా. చెప్పఁదలఁచినది చెప్పకున్నఁబశ్చాత్తాపముఁ గలిగించును.

వివక్షితము, సం. విణ. చెప్పనిచ్ఛించినది: చూ, వాచ్యము.

వివక్షితాన్యపరవాచ్యము, అం: చూ, అభిధామూలధ్వని.

వివక్షితార్థప్రతిపాదనము, అం: చూ, ఇతివృత్త, విస్తరము.

వివక్షువు, సం. విణ. (ఉ.)చెప్పనిచ్ఛించువాఁడు: చూ, వాంఛితుఁడు.

వివచ్చము, వై. వి. =భీభత్స. రూ-విభచ్చము: చూ, భీభత్సము.

వివధము, సం. వి. అ. పుం. 1. కావడి: చూ, స్కంధాటిక; 2. త్రోవ: చూ, మార్గము. 1; శి. ఆ: రూ—వీవధము, కల-కళ, ధుర-ధురి, గురువు, భరము-భారము. (తె.)—పూటము, పూటు, పొది-పొదుక, బరువు-బలువు-బళువు, భారకము, బెడఁద, మోపిక, మోపు, మోపుదల, వ్రేఁక-వ్రేఁకన, వ్రేఁకము, వ్రేఁగు ("చూ, వ్రేఁగు") తద్వి.—౧. (తె) మోఁత; ౨. (తె.)—అడిగము.

వివరణము, సం. వి. అ. న. = వివరము, వయినము: చూ, వ్యాఖ్యానము.

వివరము, సం. వి. అ. న. 1: చూ, రంధ్రము. 1: 2. దూషణము: చూ, నెగ్గింపు; వై. వి. (1) = వివరణ: చూ, వ్యాఖ్యానము; వా. (2): లోవయినము—లోవైనము, తబిసీలు—తబ్సీలు.

వివరించు, వై. స. క్రి. 1. వక్కాణించు: చూ, శబ్దించు; 2: చూ, విమర్శించు. కాశీ 2, ఆ. 105; 3. ఆలస్యముచేయు. య. 4, ఆ. 86: అండగొట్టు, అండగొను, ఆలయు, అసరవేయు, ఆలసించు, ఒప్పరికించు, కన్నడించు, జాగిడు, జాగుచేయు, తడయు, తరితీపుసేయు, తామసించు, తెగడు, త్రోచు, నట్టుకొట్టు, నుసలు, పంటించు, పాలుమాలు—పాల్మాలు—ప్రాలుమాలు-ప్రాల్మాలు, బద్ధకించు, మసలు, వాలూరు. (సం.)— ఉపేక్షించు.

వివర్ణత, సం. వి. ఆ. స్త్రీ. వెల్లఁబాటు: చూ, వైవర్ణ్యము.

వివర్ణుఁడు, సం. విణ. 1. వెల్లఁబాటినవాఁడు; 2. అధముఁడు: చూ, హీనుఁడు; 3. మూర్ఖుఁడు: చూ, స్తబ్ధుఁడు.

వివర్తనము, సం. వి. అ. న. 1. చుట్టివచ్చుట చూ, వేష్టనము. 1; 2. నృత్యము: చూ, వ్యంజకము. 1; 3: చూ, సమూహము.

వివర్తితము, అం. 1: చూ, పుటక్రియలు; 2: చూ, కరణములు; 3: చూ, అధరము. 6.

వివర్ధనము, సం. వి. అ. న. విశేషవర్ధనము: చూ, వృద్ధి. 1; 2; చూ, సమృద్ధి; 3. అభ్యుదయము: చూ, శుభోదయము.

వివళము, సం. విణ. స్వవళముగానిబుద్ధిగలది. (తె.)-బిమ్మటి.

వివశుఁడు, సం. విణ. 1. (విరుద్ధమైనదాని గోరువాఁడు): చూ,అరిష్టదుష్టధీమంతుఁడు;2.స్వవళముగానిబుద్ధిగలవాఁడు.

వివస్వంతుఁడు, సం. వి. త్. పుం. 1: చూ, సూర్యుఁడు; 2: చూ, వేలుపు; అం. 3. చూ, ఆదిత్యులు.

వివస్వతి, అం. సూర్యునివట్టణము: చూ, సీమ. (1)(దేశములు.)

వివహము, అం: చూ, వాయువులు.

వివాదము, సం. వి. అ. పుం. 1. (సం.)—వ, తగవు: చూ, వ్యాజ్యెము; అం. బ. 2: చూ, వివాదములు.

వివాదములు, అం: అప్పుపుచ్చుకొనుట, సొమ్ముదాఁచుట. ఒకరి సొమ్మును తాను అమ్ముట, ఉమ్మడిబేరము, ఇచ్చినదాని మరలించుట, జీతమియ్యమి, ఒప్పుకొని మరలఁబడుట, క్రయ విక్రయములుచేసి తిరుగఁబడుట, స్వామిభృత్య న్యాయము, సీమా నిర్ణయము, దండవాక్పారుష్యములు, దొంగతనము, బందిపోటులోనగు సాహసము, స్త్రీసంగ్రహణము, భార్యాభర్తృక్రమము, దాయభాగము, ద్యూతము, ప్రాణిద్యూతము. (18,)

వివాహమగు, మి. స. క్రి. (నిర్వ. 2, ఆ. 35). (తె.)—పెండిలియగు—పెండ్లియగు, పెండిలియాడు—పెండ్లాడు—వెండ్లియాఁడు, పెండిలిసేయు—పెండ్లిసేయు.

వివాహము, సం. వి. అ. పుం. 1: ఉత్పాదనము, ఉద్వహనము-ఉద్వాహనము: రూ—ఉద్వహాము—ఉద్వాహాము, ఉపయమము-ఉపయామము, కరగ్రహణము, కల్యాణము, కౌతుకము, దారకర్మ, నివేశము, పరిణయము, పాణీపీడనము, పాణౌకృతి, రణరణము, వాధుక్యము, శుభము, హస్తగ్రహణము. (తె.)—కాలుద్రొక్కు-కాల్దొక్కు, కేల్పట్టు; చెట్టవట్టు, చేపట్టు, చేవట్టి కాలుదొక్కు, పెండిలి-పెండ్లి-పెళ్లి. తద్వి —ఇ మాటుమనువు; 2. భార్యయుండఁగ మఱలఁ బెండ్లియాడుట: అధివేదనము. అం. 2: చూ, కర్మములు; 3. వివాహమైనది: ఉపోఢము: అం. బ 3; చూ, వివాహాములు.

వివాహాములు, అం: బ్రాహ్మము, దైవము, ఆర్షము, ప్రాజాపత్యము, ఆసురము,గాంధర్వము,రాక్షసము,పైశాచము.(8.)

వివాహశ్చ వివాదశ్చ సమయోరేవశోభతే, న్యా వివాహమును వివాదమును సమానులగు వారికే శోభిల్లును.

వివాహితుఁడు, సం. విణ. పెండ్లిచేసికొనినవాఁడు: ఉదూఢుఁడు, ఊఢుఁడు.

వివిక్తము, సం. విణ. 1. ఏకాంతము: చూ, రహస్యము. 1; 2: విభిన్నము; 3. పవిత్రము: చూ, శుద్ధము. 3; 4. వివేకముగలది.

వివిధము, సం. విణ. అనేకవిధములుగలది: నానారూపము, పృథగ్విధము, బహువిధము.

వివిధాలప్తి లావము, అం: చూ, సుగుణములు.

వివీతము, సం. వి. అ. పుం. పసులమేయు కంచె. కంచియ—కంచె: చూ, భూమి 1—ఐం.

వివృతము, సం. విణ. 1. తెఱవఁబడినది; 2. వికసించినది: చూ, హసితము. 1; అం. 3: చూ, ముఖక్రియలు; 4: చూ, కటిక్రియలు.

వివృతోక్తి, అం: చూ, అలంకారము. 3. ("శ్లేషతో దాఁచినది వివరించుట. ఉదా: -వృషభమ పరక్షేత్రము వదలిపొమ్ము ")

వివృత్తము, అం: చూ, కరణములు.

వివేకభ్రష్టానాంభవతి వినిపాతశ్శరముఖః, న్యా. వివేకభ్రష్టులు శతముఖముల వినిపాతమును బొందుదురు.

వివేకము, సం. వి. అ. పుం. 1. దేహాత్మాది విభేదజ్ఞానము: చూ, హృల్లేఖము. 2; 2. విభేదము; 3. విచారము: చూ, హాం. 1 (యోచన.)

వివేకి, సం. వి. న్. పుం. 1. విచారణచేయువాఁడు; విణ. 2. వివేకము గలవాఁడు. (తె.)—ప్రోడ-ప్రోడఁడు; అం. 3: చూ,కృతికర్త; 4 గణయతిప్రాసశబ్దార్థవిజ్ఞాని: చూ,కృతికర్త.

వివేకించు, సం. స. క్రి: చూ, విమర్శించు. 1.పాండు.4,ఆ.159.

వివేచనము, సం. వి. అ. న. వివేకించుట.

వివేచనీయము, సం. విణ. వివేకింపఁదగినది.

వివేచించు, సం. అ. క్రి: చూ, వివేకించు.

విష్వచ్చము, వై. వి. = భీభత్స: చూ, రూ—విషచ్చము.

విష్వచ్చుఁడు, వై. వి,=భీభత్స. అర్జునుఁడు: చూ, సుభద్రేశుఁడు.

విశంకటము, సం. విణ. విరివిగలది: చూ, సుర. (3)

విశదవడు, మి. అ. క్రి. ఏర్పడు: చూ విశదమగు.

విశదపఱచు, మి. స. క్రి: చూ, విదితమగు.

విశదమగు, మి. అ. క్రి. విశదపడు. (తె.) — అచ్చుపడు — ఏరుపడు — ఏర్పడు, తెలియు, తేటపడు, తేరకొను, తేఱు, వసఁగు, వీఁడు.

విశదము, సం. విణ. 1. తెల్లనిదిఁ చూ, వర్ణము. 6; 2. స్పష్టమయినదిఁ చూ, స్పష్టము.

విశదీకరించు, సం. స. క్రి. స్పష్టముచేయు.

విశయము, సం. వి. అ. పుం. 1. వాసస్థానముఁ చూ, వీడుపట్టు. 3; 2ఁ చూ, సంశయము.

విశరఘాతము, సం. వి. అ. పుం. చంపుటఁ చూ, హింస. 1.

విశరము, సం. వి. అ. న. —పై.—

విశల్య, సం. వి. అ. స్త్రీ. 1. తటిగొఱ్ఱ*: చూ, హలిని; 2. తిప్పతీఁగ*ఁ చూ, సోమవల్లి; 3. తెల్లతెగడ*ఁ చూ, సర్వానుభూతి; 4. ఆతపత్రిక, ఉదుంబరపర్ణి, కుంభము, చిత్ర, చిత్రకపత్రిక, జాంబవతి, జాంబవి, దంతి, నికుంభము, ప్రత్యక్‌శ్రేణి, మకూలకము—మకూలము—ముకూలకము, రేచని, వృక్క, వృక్కము, శీఘ్రు. (తె.)—దంతి-దంతె, వెన్నవెదురు*; 5. వటపత్రిక. (తె.)—కుక్కపాల*; 6. తేలుమణి*ఁ చూ, వృశ్చికము. 2; 7. నీరుపిప్పలి*ఁ చూ, శకులాదని. 2; (చూ, కౌండి. పిప్పలి. 1-3.) 8, గోతుంబి (ఐ) (తె.)— పాఁపర, చిన్నపాఁపర, పిన్నపాఁపర*ఁ (చూ, సుపూరము); విణ. 9. శల్యములేనిది.

విశల్యకరణి, సం. వి. ఈ స్త్రీ. ఒకానొక ఓషధి*ఁ చూ, వృక్షము. (దీనితోచేరినవిఁ— సంధానకరణి, సౌవర్ణకరణి, సంజీవకరణి.)

విశసనము, సం. వి. అ. న. చంపుటఁ చూ, హింస. 1; పుం. 2. కత్తిఁ చూ, రిష్టి. 2; అం. 3ఁ చూ, నరకములు.

విశసించు, సం. స. క్రి. చంపుఁ చూ, సంహరించు.

విశాఖ, సం. వి. ఆ; స్త్రీ. 1. కాఁకరఁ చూ, సుషవి. 1; అం. 2; రూ—విశిఖ, విశాఖానక్షత్రముఁ చూ, రిక్క.

విశాఖము, సం. వి. అ. న. 1. విలుకాఁడు రెండుకాళ్లనడుమ జేనెఁడెడము గలుగనిలుచుటఁ చూ, సమపదము; పుం. 2. (నూలువడికెడు)కదురుఁచూ,తర్కువు; విణ.3.శాఖలులేనిది.

విశాఖుఁడు, సం.వి.అ పుం.1.షణ్ముఖుఁడుఁ చూ, స్కందుఁడు; 2. బిచ్చగాఁడుఁ చూ, వేఁడువాఁడు. 1 (యాచకుఁడు.)

విశాయము, సం. వి. అ. పుం. 1. కావలివారు పర్యాయక్రమమున పరుండుటఁ ఉపశాయము; 2. పర్యాయముఁ చూ, విధము. 1.

విశారదుఁడు, సం. విణ. 1. విద్వాంసుఁడుఁ చూ, సుధి; 2. నేర్పరిఁ చూ, సమర్థుఁడుఁ 3. చదువుకొన్న శిష్యుఁడుఁ చూ, వ్యక్తుఁడు. 1.

విశాల, సం. వి. ఆ. స్త్రీ. 1. పెద్దపాఁపర*ఁ చూ, సుపూరము; 2. ఉజ్జయినిఁ చూ, దేశములు; 3. విరివియైనదిఁ చూ, సుర (3); అం. 4ఁచూ గాంధారగ్రామగతమూర్ఛనలుఁ

విశాలత్వక్కు, సం. వి. చ్. పుం. ఏడాకులనఁటి*ఁ చూ, సువర్ణకదళి. (రంభ. 2—ఆ.)

విశాలము, సం. వి. అ. న. 1. అటకమామిడి*ఁ చూ, మామిడి; విణ. 2ఁ చూ, విశాల. 3; అం. 3ఁ చూ, దండవ్యూహాములు.

విశాలముఖసాయకము, సం. వి అ. పుంఁ చూ, పాఱుము.

విశాలాక్షి, సం. వి. ఈ. స్త్రీ. 1ఁ చూ, పార్వతి; 2. విశాలమైన కన్నులుగల ఆఁడుదిఁ చూ, స్త్రీ.

విశిఖ, సం. వి. ఆ. స్త్రీ. 1. రాజమార్గముఁ చూ, మార్గము. 1; 2. పాఱఁ చూ, ముద్గరము; అం 3ఁ చూ, రూ-విశాఖ.2.

విశిఖము, సం. వి. అ. పుం. 1ఁ చూ, బాణము. 1; 2. చిల్లకోలఁ చూ, సర్వల; విణ 3. శిఖలేనిది.

విశిష్టము, సం. విణ. 1. కూడుకొన్నదిఁ చూ, సహితము; 2. మిక్కిలి శిష్టమైనది; 3 చూ, విశీర్ణము. 2.

విశిష్టాద్వైతము, అంఁ చూ, మతములు.

విశీర్ణము, సం. విణ. 1, వదలినది. (తె.) — వలవలన; 2. ఱుష్కించినది, శాతము, శితముఁ చూ, వానము. 6.

విశుఁడు, సం. వి. శ్. పుం. 1. కోమటిఁ చూ వైశ్యుఁడు; 2ఁ చూ, మనుష్యుఁడు. [స్త్రీలరుదు.

విశుద్ధసత్త్వవిదఃఁ పునఃస్త్రియఃఁ, న్యా. శుద్ధ స్వభావముగల

విశృంఖలము, సం. విణ అడ్డులేనిదిఁ అనర్గళము, అనివారణము, అనిరుద్ధము, అబాంధము, అబాధకము, అబాధము, అయంత్రితము, ఉద్దామము, నిరంకుశము, నిరర్గళము, నిర్విఘ్నము. (తె.)—అటిముటి, నిరుకళము.

విశుద్ధము, అం. 1ఁ చూ, షట్చక్రములు; 2ఁ చూ, చక్రములు.

విశుద్ధాంగుఁడు, సం. విణఁ చూ, ఖొ. 3.

విశూచిఁ చూ, రూ — విషూచి.

విశూచికఁ చూ, రూ—విషూచిక.

విశేషకము, సం. వి. అ. పుం, న. 1ఁ నొసటిబొట్టు. (సం.)—లలామము, లోచనము. విశేషము. తద్వి.—ఁ. గుఱ్ఱము నొసటిబొట్టునకుఁ— లలామము; ఎ. నీటిబొట్టునకుఁ— వశిరము—వసిరము, స్తోకము ("చూ, బొట్టు."); విణ. 2. విశేషింపఁజేయునది; అం. 3ఁ చూ, అలంకారము; 3. (కారణముచే విశేషభావ మలరించుట. "ఉదాఁ— నెలవొడమ జలజంబులు నెమ్మొగంబులు దెలియంబడియెడు.")

విశేషణము, అం. 1 గుణవాచకశబ్దము, ఉపాధి (తద్వి.— సహజ, తత్సమ, దేశ్య, సంబంధవిశేషణములును, మఱియు సర్వనామ విశేషణములు నిర్దిష్టము, అనిర్దిష్టము, సంఖ్యార్థకము, సంఖ్యేయార్థకము, పూరణార్థకము అని యైదువిధములు ఇత్యాది.); అ. న. 2. ఉపసర్జనము, అంగభూతము.

విశేషప్రాసలు, అం. (చూ, ప్రాస.) ("ర—ఱు; ల—శ—డ; ద-ధ; న-ణ. ఇవిసరియై ప్రయోగములం జూపట్టుటంబట్టి విశేషప్రాసలయ్యె")

విశేషము, సం. వి. అ. పుం. 1. అతిశయముఁ చూ, హెచ్చు. 2; 2ఁ చూ, భేదము; 3ఁ అంగకము, అంగము, అపఘనము, అవయవము, గాత్రము, ప్రతీకము. తద్వి.—ఁ. (తె.)— దొమ్మ; ఎ. (కరచరణాదులన్నియు దీనియందు వర్తించును. ప్రధానభాగములుఁ—తల, మొండెము, కాళ్ళు, చేతులు.); ఒ. అనయముల సముదాయమునుఁ— అంగ

పంహారి; 4. వింతరూపము. (తె.)-మేలు; 5. నొసటిబొట్టు: చూ, విశేషకము. 1; అం. 6: చూ, అలంకారము. 8. (విశేషోక్తి:— కారణముండియుఁ గార్యముకలుగకుండుట. "ఉదా:—౧. మదనదీపము వెలుఁగుచున్నను మదిని స్నేహక్షయంబు కాకున్నది; ౨. రాజా! నీబాణవర్ష మెల్లెడలఁ గురిసియు శత్రుభార్యల యానందసస్యములు వృద్ధి పొందుటలేదు.")

విశేషించు, సం. అ. క్రి. అతిశయించు: చూ, సందడించు. 2.

విశేషోక్తి, అం: చూ, విశేషము. 6.

విశేష్యములు, అం. వస్తువాచక శబ్దములు. (తద్వి.—౧ కేవల నామము; ౨ జాతివిశేష్యము, ౩ సంజ్ఞావిశేష్యము, ౪ గుణ విశేష్యము, ౫ తద్ధితములు, ౬ క్రియావిశేష్యములు, ౭ భావార్థకము, ౮ కృదంతములు, ౯ మహత్తు—మహతి—అమహత్తు, ౧౦ విభక్తులు ఇత్యాది.)

విశ్రమము, సం. వి అ. పుం. రూ-విశ్రామము. 1. పద్య విరామము: చూ, యతి; 2. ఊఱట; చూ, విశ్రాంతి.

విశ్రమించు, సం. అ. క్రి. ఊఱడిల్లు: చూ, స్రుక్కు. (4)

విశ్రాంతము, సం. విణ: ఊఱడిల్లినది.

విశ్రాంతి, సం వి. ఇ పుం. 1. ఒకానొకగుట్టము: చూ, హాయము; 2: చూ, విరామము. 1; అం. 3: చూ, యతి.

విశ్రాణనము, సం. వి. అ. న. ఈవి: చూ, స్పర్శము. 3.

విశ్రామము, సం. వి. అ. పుం; చూ, రూ — విశ్రమము.

విశ్రావము, సం. వి. అ. పుం. మిక్కిలిప్రసిద్ధి: చూ, సంభావన 3.

విశ్రుతము, సం. విణ. 1. మిక్కిలి ప్రసిద్ధికెక్కినది: చూ, సంభావన. 3; 2. ప్రవహించినది.

విశ్రుతి, సం. వి. ఇ. స్త్రీ. 1. ప్రసిద్ధి: చూ, సంభావన. 3; 2. ప్రవాహము: చూ, వెల్లువ.

విశ్రుతుఁడు, సం. విణ 1. ఖ్యాతుఁడు, ప్రతీతుఁడు, ప్రథితుఁడు, విజ్ఞాతుఁడు, విత్తుఁడు. (అవ్య): వై (తె.)—దొర, పేరిమికాఁడు, పేరైనవాఁడు, మంతుకెక్కినవాఁడు, వాసికెక్కినవాఁడు, వాసైనవాఁడు; 2. తెలియఁబడినవాఁడు.

విశ్లేషము, సం. వి. అ. పుం. 1. ఎడఁబాటు: చూ, హృల్లేఖనము. 1; 2. ఒడఁగూడమి.

విశ్వ, సం. వి. ఆ. స్త్రీ. 1: చూ, భూమి. 1; 2, అతివస*: చూ, విష.

విశ్వంభర, సం. వి. ఆ. స్త్రీ: చూ, విశ్వ. 1.

విశ్వంభరుఁడు, సం. వి. అ. పుం. 1: చూ, విష్ణువు. 1; 2. ఇంద్రుఁడు: చూ, సహస్రాక్షుఁడు.

విశ్వకద్రువు, సం.వి ఉ.పుం. 1. వేఁటకుక్క: చూ, శునకము; 2: చూ, నివంగి. 2; 3. ధ్వని: చూ, స్వరము. 2; విణ. 4. దుర్జనుఁడు: చూ, వ్యాధుఁడు. 2.

విశ్వకర్మ, సం వి. న్. పుం. 1. రూ-విశ్వకర్మ్మఁడు. దేవశిల్పి: చూ, స్వర్ణకారుఁడు; 2: చూ, సూర్యుఁడు; 3. ఒకముని: చూ, సన్న్యాసి.

విశ్వకర్మ్మఁడు, సం. వి. న్. పుం: చూ, విశ్వకర్మ. 1. హరి. ఉ. 4, ఆ, 45.

విశ్వకేతువు, సం. వి. ఉ. పుం. (రూ—విశ్వకేతుఁడు, ముఖ్యకేతుఁడు-ముఖ్యకేతువు) 1.మన్మథుఁకొడుకు: అనిరుద్ధుఁడు, ఉషాపతి, కామసుతుఁడు, కేదంతి. (తె.)—అంచయేనుఁగు మావంతుబిడ్డ; 2: చూ, మన్మథుఁడు.

విశ్వజనీయము, సం. విణ. సర్వజనులకు హితమైనది.

విశ్వజిత్తు, అం: చూ, తానములు (రిహీనతానములు).

విశ్వతోముఖము, సం. వి. అ. న. 1. బ్రహ్మము: చూ, హంసుఁడు. 2; విణ. 2. అంతట వ్యాపించినది: చూ, వ్యాప్తము. 1.

విశ్వదేవి, అం: చూ, వృత్తము. 1. ("మ, మ, య, య. 8 యతి. 12 ఛందస్సు").

విశ్వధారిణి, సం. వి. ఈ. స్త్రీ: చూ, హరిప్రియ. 2. (భూమి.1.)

విశ్వనాథుఁడు, సం. వి. అ. పుం. కాశీక్షేత్రమునందు నివసించియుండు శివుఁడు: చూ, శివుఁడు. (అన్నపూర్ణాదేవిభర్త).

విశ్వప్పువు, సం వి. ఉ. పుం: చూ, వహ్ని. 1.

విశ్వబల, సం. వి. ఆ. స్త్రీ. రూ—విశ్వల. జిబిలిక*: చూ, హ్రస్వగవేధుక.

విశ్వబోధుఁడు, సం. వి. అ. పుం: చూ, బుద్ధుఁడు.

విశ్వభేషజము, సం. వి. అ. న: చూ, ఱుంతి.

విశ్వము, సం. వి.అ.స్త్రీ 1: చూ, ఱుంతి; 2: చూ, లోకము.1; విణ. 3. సమస్తము: చూ, సర్వము.

విశ్వరూపుఁడు, సం. వి. అ. పుం: చూ, విష్ణువు. 1.

విశ్వరేతసుఁడు, సం. వి. స్. పుం: చూ, బ్రహ్మ. 1.

విశ్వల, సం. వి. ఆ. స్త్రీ: చూ, రూ-విశ్వబల*.

విశ్వసనీయము, సం. విణ. విశ్వసింపఁదగినది.

విశ్వసించు, సం. స. క్రి: (తె.)—అనుకొను, నచ్చు, నమ్ము.

విశ్వసుందరుఁడు, సం. వి. అ. పుం: చూ, విష్ణువు. 1.

విశ్వసృజుఁడు, సం. వి. జ్. పుం. (రూ-విశ్వసృక్కు): చూ, బ్రహ్మ. 1. భో. 4, ఆ. 67.

విశ్వస్త, సం. వి. ఆ. స్త్రీ. 1: చూ, విధవ; విణ. 2. విశ్వసింపఁబడినది; విస్రబ్ధము.

విశ్వాత్మ, సం, వి. న్. పుం: చూ, బ్రహ్మ. 1.

విశ్వామిత్రము, అం. 1: చూ, దర్భలు; వా. 2. మోసము.

విశ్వామిత్రుఁడు, అం. 1: చూ, సన్న్యాసి; 2: చూ, సప్తఋషులు; 3: చూ, మహర్షులు

విశ్వాసతంత్రము, అం: చూ, పంచతంత్రములు.

విశ్వాసము, సం. వి. అ. పుం. = విసువాసము: అపవాదము-అవవాదము, ఉదానము, నిహ్నవము, ప్రణయము, ప్రత్యయము, విస్రంభము. (అవ్య.)—ఆఙ్. (తె.)—నచ్చిక—నచ్చిగ, నమ్మకము-నమ్మిక-నమ్మిగ, విసువాసము.

విశ్వాసి, సం. విణ. = విసువాసి. విశ్వాసము గలవాఁడు: (తె.) — విసువాసి.

విశ్వుఁడు, సం. వి. అ. పుం. గణదేవతా విశేషము (వీరు పదుగురు: చూ, విశ్వేదేవులు.)

విశ్వేదేవులు, అం. వసుబంధులు, క్రతుదక్షులు, కాలకాములు, ధురివిలోచనులు, పురూరవాద్రవులు (10) (చూ. కార్తికి.) తద్వి.— (చూ, వసువు. 12; వేలుపు.)

విష, సం. వి. ఆ. స్త్రీ: అతివిష-అపవిష. అరుణ, ఉపవిష,

కాశ్మీరజ, గరము, గుణప్రియ, ఘృణప్రియ, ఘృణవల్లభ, విర్విష, ప్రతివిష, ప్రవిష, భంగుర, భృంగి, భృంగుర, మహౌషధము, మాద్ర, లఘువల్లభ, విరూప, విశ్వ, శృంగి-శృంగిక, శ్వేతవచ. (తె.)— అతివస*. తద్వి.—ం. ఒకరకము అతివసకు:-కలికారి, గర్భనుత్తు; ఆ. ఇంద్రాణి, ఉపవిష, రక్తవచ. (తె.)— ఎఱ్ఱవస; ఇ. మంగళ్య, శ్వేతవచ, హైమవతి. (తె.)— తెల్లవస; ఈ. కచ్చోరము, కర్పూరము, గంధ, గంధపత్ర, గంధపలాశి, గంధమూల, గంధమూలకము, గంధమూలి, గంధమూలిక, గంధవధువు, గంధశటి, గంధోలి, గోలోమి, శటి. (తె.)—నల్లయతివస; ఉ. గ్రంథిక. (తె.)— పచ్చవస; ఊ. గరము, గరళము, వత్సనాభము, విషము, విషసంజ్ఞికము, శృంగి, హాలాహలము; ఋ ఉగ్ర, ఉగ్రగంధ, కాంగ, కుక్కుటమస్తకము, క్షుద్రపత్రి, గానిని, జీవ, లోమశ, వచ, శతపర్విక. (తె.)—వజ-వస, నల్లవస*; ౠ. కర్కటకశృంగి, కర్కటాఖ్య, కర్కటాహ్వ, అఋత ("చూ, హైమవతి")

విషకృమిన్యాయము, న్యా. విషమునఁబుట్టిన పురుగు విషమువలననే పెరుగును.

విషఘ్ని, సం. వి. ఈ. స్త్రీ. పిన్ననీలి*: చూ, విషాణిక. 1.

విషఙి, సం. వి. ఇ. పుం. ఒకపాము: చూ, సర్పము.

విషణ్ణము, అం. (స్తంభమువలెఁ గదలకుండుట) సంచారీభావమునఁ బుట్టిన దృష్టులు.

విషణ్ణుఁడు, సం. విణ. విషాదము నొందినవాఁడు.

విషదివ్యము, నం. వి. అ. న: చూ, దివ్యములు.

విషదుఁడు, అం: చూ, ఆతతాయి. 2.

విషధరము, సం. వి, అ. పుం. 1: చూ. సర్పము; 2. మబ్బు: చూ, స్తనయిత్నువు (మేఘము. 1.)

విషధరుఁడు, సం. వి. అ. పుం. 1: చూ, శివుఁడు, విణ. 2. విషముధరించినవాఁడు.

విషధారి, సం. వి. ఇ. పుం. = విసదారి: చూ, సర్పము.

విషధి, సం. వి. ఇ. పుం: చూ, సముద్రము.

విషనాశని, సం. వి. ఈ, స్త్రీ: అంజలిక, అంధమూషిక, అగరి, అఖువిషఘ్ని, ఊర్ష, కర్కోటి, ఖర-ఖరము, ఖరాగరి, ఖుజ్జాకము, గరాగరి, గరి, గర్దభము, జీమూతము, దేవతాడి, దేవతాళము, వేణి. (తె.)—ఎఱ్ఱవగడ, ఏరవకడ, డంగి, డావర, డావరడంగి-చావరడంగి, దేవతాడి*.

విషచ్ఛము, సం. వి. అ. పుం. తేలు: చూ, వృశ్చికము. 1.

విషమగీతులందు నెత్తుగీతి, అం: చూ, వృత్తము. 1. ("ఇంద్రగణము, రెండు సూర్యగణములు, తిరిగి ఇంద్రగణము, రెండు సూర్యగణములు. మూడవ గణాద్యక్షరము యతి")

విషమ చతుర్భుజము, అం: చూ, అతుల్యలంబము.

విషమచ్ఛదము, సం. వి. అ. పుం. ఏడాకులనఁటి*: చూ, విశాలత్వక్కు.

విషమము, సం. విణ. 1. సమముకానిది: ఓజము, ఝంప, విరూపము. (తె.)—ఎగుడు దిగుడు, ఎచ్చుతగ్గు—హెచ్చుతగ్గు, ఒడుదొడుకు, ఒఱకటము-ఒఱికాటము, ఒఱిగడము-ఒఱిగద్దము, ఓరపారము, దూఁకుడు, నెరడు, బేసి; వి. అ. పుం. 2. బాణమునకు చిక్కని మృగము: అజావయుక్కు; అం. 3. తాళప్రాణ కళాభేదము: చూ, స్వరము.2; 4: చూ, తాళగ్రహములు; 5. (విషమా లంకారము): చూ, అలంకారము. 3. (కార్య విరుద్ధమగు కార్యము గల్గినను ననర్థము గలిగినను విరూపము లగువానికి సంఘటన గలిగినను విషమాలంకారము. ఇది ముత్తెఱఁగులు గలది. "ఉదా.— విషధారవలె నల్లనగు వీకత్తివలన గంగాప్రవాహమువలెఁ దెల్లనగు కీర్తిఁగలిగె. ఇది విరుద్ధకార్య విషమాలంకారము; ఉదా.—ఎలుక యొక వెదురు పేల్ల పాముపెట్టెలోఁ దాను దినుటకుఁ దగిన భక్ష్యమున్నదని యది కొఱకఁగా భక్ష్యము లేకపోవుటయే గాక దానిలోగల పామెలుకను దినెను. ఇది యన్యార్థ విషమాలంకారము; ఉదా.— అకటకటా! రత్నమయ రాజ పీఠాధిష్టాతలగు నీ శత్రురాజు లెక్కడ? కంటక పాషాణ సంకులితంబులగు పర్వతనివాసము లెక్కడ? ఇది విరూపఘటన విషమాలంకారము.")

విషమళరుఁడు, సం. వి. అ. పుం. బేసికయిదువ జోడు: చూ, మన్మథుఁడు

విషమసీసము, అం: చూ, వృత్తము.1. (ఇది సీసపద్యభేదము.)

విషమసూచికము, అం: చూ, ఏకవింశతిస్థానకములు.

విషమాంబుకీర్ణ, అం. చూ, విశ్వసంచార మార్గములు.

విషమాక్షుఁడు, సం. వి. అ. పుం: చూ, శివుఁడు.

విషమాయుధుఁడు, సం. వి అ. పుం: చూ, విషమళరుఁడు.

విషమించు, సం. అ. క్రి. 1: చూ, విరోధించు; వా. 2. వ్యతిరేకించు; 3. బాధించు: చూ, హింసించు. 2.

విషము, సం వి. అ. పుం. న. = విసము. 1. గరళము: చూ, సంగరము. 6; న. 2: చూ, సలిలము; అం. 3: చూ, విషమము. 5.

విషముష్టి, సం. వి. ఇ. పుం, స్త్రీ. 1: ఉరుకాలిక, కాకమర్దకము-కాకమర్దము, కాకస్కరము, కోకస్కరము, మహాకాల, ముష్టి. (తె.)— ముసిఁడి-ముసిణి. తద్వి.— అనుముష్టికము, కాంజీరము, కాకోదరము, కింపాకము, కేశముష్టి-కేశముష్టిక, క్షుపముష్టి, విషవృక్షము*; అం. 2:చూ, తైలములు.

విషయపీడ, అం: చూ, వింశతి విగ్రహములు.

విషయప్రీతి, అం: చూ, చతుర్విధ ప్రీతులు.

విషయము, సం. వి. అ. పుం. 1. గ్రంథాదులయొక్క తెలియఁబడిన యంశము: ప్రస్తవము; 2. లౌకికార్థము; బ. 3. ఇంద్రియార్థము: చూ, హృషీకము; (హృషీకము, విషయి, ఇంద్రియము అనునవి ఇంద్రియముల పేళ్లు.) ("గోచరా ఇంద్రియార్థాశ్చ" విషయముల పేళ్లు): 4. గోచరము: చూ, స్మృతి. 1; 5: చూ, దేశములు; 6: చూ, పాయకట్టు; అం. 7: చూ, అనుబంధములు.

విషయములు, అం: చూ, విషయము. 3.

విషయసూచిక, సం. వి. అ. న: అనుక్రమణిక. తద్వి.—ం. అవతారిక (గ్రంథముఖమున వ్రాయఁబడు తదుత్పత్తి క్రమము.); ఆ. ఉపోద్ఘాతము (ఉదాహరణము); ఇ. పీఠిక

(గ్రంథము మొదట వ్రాసెడు దానిపుట్టుపూర్వోత్తరము); 4. భూమిక (రచనము) మఱియు తెనుఁగున తొలిపలుకు అనియు కొందరు వాడుచున్నారు.)

విషయి, సం. వి. న్. న. 1 ఇంద్రియము: చూ, విషయము. 3; పుం. 2. రాజు: చూ, హంసుఁడు. 5 (రాజు 1); 3. మరుఁడు: చూ, మన్మథుఁడు); 4. విషయాసక్తుఁడు; 5. ఆరోపింపఁబడినది.

విషయించు, సం. స.క్రి. రమించు: చూ, సంభోగించు,

విషయీకరించు, సం. స.క్రి: అభిసరించు, ఉద్దేశించు. (తె.)—కెడయు, గుఱించు.

విషయేచ్ఛవంతుఁడు, సం. విణ: చూ, వలపుకాఁడు.

విషవాదము, అం: చూ, కళలు.

విషవృక్షన్యాయము, న్యా. విషవృక్షమునైనను బెంచి తాను జంపఁగూడదను రీతి.

విషవృక్షము, సం. వి. అ.పుం: చూ, విషముష్టి*.

విషవృక్షోఽపిసంవర్ద్య స్వయంఛేత్తుమ సాంప్రతమ్, న్యా. విష వృక్షమునైనను బెంచి తన చేతులతోడనే త్రుంచుట యుచితము గాదు.

విషవైద్యుఁడు, సం. వి అ. పుం. పాములవాఁడు: చూ, వ్యాళగ్రాహి.

విషసంజ్ఞికము, సం. వి. అ. పుం: చూ, విష*

విషస్పృక్క, సం. వి.ఆ. స్త్రీ. (విషస్పృక్కఅని కొందఱు) కందురీఁగ: చూ, మక్షిక.—

విషస్య విషమౌషధమ్, న్యా. (స్పష్టము).

విషాణము, సం. వి.అ. పుం. న. 1. కొమ్ము: చూ, శృంగము. 1; 2. ఏనుఁగు కొమ్ము: చూ, శృంగము. 1; 3. పందికోఱ: చూ, శృంగము. 1: (చూ, పల్లు. 1.)

విషాణి, సం. వి. ఈ స్త్రీ. 1: అజశృంగి, ఇందీ దీవరము, ఉత్తమకన్య, ఉత్తరవారుణి, కరంభ, యుగ్మఫలి. (తె.)—ఇట్టుపు-జుట్టుపు-దుట్టుపు-దుట్టువు.* (మేఁకకొమ్ముల వంటి ఫలములుగలది); 2. మేఁకకొమ్ము: చూ, శృంగము. 1; 3. పిన్నపాల*: చూ, సుమంగళ; న్. పుం. 4. ఎద్దు: చూ, వృషభము. 1; 5. ఏనుఁగు: చూ, హస్తి.

విషాణీక, సం. వి. ఆ. స్త్రీ. 1. పిన్ననీలి*: చూ, శ్రీఫలి. 2; 2. నులితడ*: చూ, మహాబల,

విషాదము, సం. వి. అ. పుం. 1. ఖేదము: చూ, శోకము; అం. 2. (విషాదనము): చూ, అలంకారము. 3 (అభితార్థమునకు వైరుధ్యము గల్గుట. "ఉదా.— దీవ మెగసన ద్రోయంబోవనంతలో నారిపోయె"; 3: చూ, సంచారీ భావములు. ("అప్పుఁబోడికి పువ్వులు మరుశరంబులు, చంద్ర కిరణములు బాఁకులునైయుండె నిఁకనేమి చేయవచ్చును. భూవరునకు దయ యుదయించదాయెఁగదా"); పుం. 4. అపరాధ ధనహాన్యాదులచే ఉపాయముతోఁచక మనమునఁ గలిగెడు ఖేదము: (చూ, విషాదము. 1)

విషాదించు. సం. అ. క్రి 1. ఖేదవడు (అపరాధ ధనహాన్యాదులచే ఉపాయము తోఁచక మనసున ఖేదపడు. చూ, శోకించు.

విషామృతము, సం. వి. అ. నః అసురము.

విషు, అం. (వృష): చూ, సంవత్సరములు.

విషువత్తు, సం. వి. త్. న. (రూ-విషువము; రేయిపగలు సమమైన కాలము: చూ, వర్షము.

విషువము, సం. వి. అ. న. —పై.—

విషూచి, సం. వి.ఈ. స్త్రీ: చూ, రూ-విషూచిక.—

విషూచిక, సం. వి. ఆ. స్త్రీ. వమనవిరేచనవ్యాధి: విసూచి-విసూచిక. (తె.)— కలరా, (మి.) మరిడివ్యాధి: ("చూ, స్ఫోటకము"). తద్వి.—(తె.)—(ఆట్లమ్మ).

విష్కంభము, సం. వి. అ. పుం. 1. అడ్డంకి: చూ, సంరోధము; 2: అరరవిష్కంభి, అర్గళము, ఘటిక, పరిఘము, వరుటము. (తె.)- అడ్డుగట్ట అడ్డుగుట్ట, గడియ-గడె-గడియ మ్రాను-గడెమ్రాను, మొకరము-మొక్కరము. తద్వి.—(తె.)- కొండి, గొండెము-గొండ్లెము- గొజ్జెము - గొళ్లెము, చిలుకు; 3. నాటకాంగభేదము: చూ, వ్యంజికము. 1. (నాటకము. 1-ఁ); 4. యోగులబంధవిశేషము; 5. విరివి: చూ, హేరాళము; అం. 6: చూ, యోగములు; 7: చూ, కరణములు; 8: చూ, సూచ్యము. ("జరిగిన జరుగుచున్న మథ్యమపాత్రలచేఁ జెప్పఁబడునది. ఉత్తమ పాత్రలు రాజామాత్యులు. మధ్యమపాత్రలు పురోహిత బ్రాహ్మణాదులు. విటచేటీ ప్రభృతులు నీచపాత్రలు. విష్కంభము శుద్ధము సంకీర్ణము వని ద్వివిధము. కేవల సంస్కృతప్రాయము శుద్ధము. సంస్కృత ప్రాకృత మిశ్రమము సంకీర్ణము.")

విష్కిరము, సం. వి. అ. పుం. 1. పులుఁగు: చూ, పక్షి; 2: చూ, శకుంతి. (కొఁజు.); 3. కోడి: చూ, నెలుకాలుది (పుంజు); 4. నెమలి: చూ, శిఖి. 2.

విష్టపము, సం. వి. అ. న: చూ, లోకము. 1.

విష్టరము, సం. వి. అ. పుం. 1. ఆసనము: చూ, సింహాసనము; 2. దర్భపిడికిలి: చూ, హస్తము (పిడి. 1); 3. మ్రాను: చూ, వృక్షము.

విష్టరశ్రవుఁడు, సం. వి.న్. పుం: చూ, విష్ణుపు. 1.

విష్టి, సం. వి. ఇ. స్త్రీ. 1. కూలి: చూ, సంబళిక.2; 2. = వెట్టి. కూలిలేనిది: చూ, వెట్టి; 3. పని: చూ, వ్యాపారము. 1; 4: చూ, వ్యాపారి. 2; 5: చూ, వెట్టివాఁడు.

విష్ణ, సం. వి.ఆ. స్త్రీ: చూ, రూ-విష్ణి.

విష్ణి, సం. వి. ఇ స్త్రీ. మలము: చూ, శమలము. 1.

విష్ణించు, సం. అ. క్రి: శర్ధించు. (తె.)— ఏరుగు, ఐయలు వెడలు. తద్వి.—త. (తె.)— కాలీయపడు, తినుకు; 2. పారు-పాఱు;

విష్ణవేనమః, అం: చూ, ఓమ్. (వేష్టి = వ్యాప్నోతి విశ్వం; వేషతి = సిఞ్చతి, ఆప్యాయతే విశ్వమితి; విశతిసర్వభూతాని అత్రేతి; విశధాతో ప్రవేశనాత్.)

విష్ణుకీర్తనము, సం. వి. అ. న. కకీర్తనము: చూ, స్వరము.2.
విష్ణుక్రమము, అం. చూ, తానములు (రి–ధ–హీనతానములు.)
విష్ణుక్రాంత, సం,వి.ఆ. స్త్రీ. 1. రూ-విష్ణుక్రాంతము*. తద్వి.-ం. దించెనకు.—అశ్వఖురము, ఆస్ఫోట-ఆస్ఫోత-ఆస్ఫోతము, కాలింది–కాళింది, గవాక్షి, గవాదని, గిరికర్ణి–గిరికర్ణిక. చారిణి, రాధ, విష్ణుక్రాంత - విష్ణుక్రాంతము, శ్వేత చందన, సూర్విక, స్థాణుకర్ణిక. (తె.)– గించెన-దించెన, తెల్లగించెన; ఆ. ఎఱ్ఱ విష్ణుక్రాంతకు.— అపరాజిత, విష్ణుక్రాంత-విష్ణుక్రాంతము: ఇ.నల్లవిష్ణుక్రాంతకు.— అతిమేచక, అపరాజిత, కాంభోజిక, గిరికర్ణి - గిరికర్ణిక, గిరిశాలిని, నగ్నచ్ఛద (నర్మచ్ఛద), నీలపుష్పము, నీలపుష్పి, వనిత, విష్ణుక్రాంత-విష్ణుక్రాంతము, స్థూలపుష్పి. (తె.)—నల్లగించెన-నల్లదించెన. (మి). నల్ల విష్ణుక్రాంత.*
విష్ణుక్రాంతము, సం. వి. అ. పుం. 1. -పై.-; అం. 2; చూ. కరణములు; 3: చూ, తానములు (నిహీనతానములు.)
విష్ణుక్షేత్రము, అం: చూ, ఋషభము. 3.
విష్ణుచక్రము, అం. 1: చూ, కాయమానములు; 2: చూ, అస్త్రములు (బాణము. 1-30).
విష్ణుపంచాయుధములు, అం:శంఖము, చక్రము, గద, ఖడ్గము, శార్ఙ్గము (5): (చూ, బాణము. 1-౩౮.)
విష్ణుపదము, సం.వి.అ. న.1. ఆకసము: చూ,సురవర్త్మము; 2. పాలకడలి: చూ, సముద్రము; 3. ఆవులమంద: చూ, సౌరభేయి (ధేనువు ౩౪).
విష్ణుపది, సం. వి. ఈ. స్త్రీ. 1. గంగ: చూ, నది; 2: చూ, ద్వారక; 3. రవిసంక్రమణ విశేషము.
విష్ణురథము, సం. వి. అ. పుం: చూ, హరివాహనుడు.
విష్ణువు, సం. వి. ఉ. పుం. (విశ్వమును వ్యాపించియుండువాడు)=వెన్నుడు. (ఇతని సారథి దారకుడు, తేరు శతానందము, గుఱ్ఱములు సైన్య సుగ్రీవ మేఘపుష్ప వలాహకములు). (హిం-ఆజ్) 1: అ, అంశుమంతుడు, అక్షధరుడు, అక్షరుడు, అచ్యుతుడు, అగ్నిజుడు, అజగుడు, అజయుడు, అజితుడు, అజుడు, అధోక్షజుడు, అనంతశయనుడు, అనంతుడు, అపరాజితుడు, అరరుడు,అరిష్టనేమి, అరిష్టసూదనుడు, అవ్యక్తుడు, అవ్యయుడు, అశోకుడు,అశ్వత్థుడు,ఆత్మభువు,ఆదిదేవుడు,ఆదివరాహుడు, ఆనిర్వృతుడు,ఇందీవరుడు,ఇంద్రావరజుడు,ఇంద్రావరుడు, ఇష్టుడు,ఈరుడు,ఉ,ఉచ్చదేవుడు,ఉపేద్రుండు,ఊర్ధ్వదేవుడు, ఋతధాముడు, ఏ, ఏకశృంగుడు, క, కంసజిత్తు, కంసారాతి, కంసహ, కపి, కపిలుడు, కమలాప్తుడు, కామతాత,కాలనేమియవనారి,కాలనేమిరిపువు, కాలింగుడు, కుందుడు, కుమోదకుడు, కుస్తుభుడు, కూర్మరాట్టు (ఆదికూర్మమగు విష్ణువు), కృష్ణుడు, కేశటుండు, కేశవుడు, కేశి, కేశిసూదనుడు, కేశిహానుడు, కైటభజిత్తు, కైటభహానుడు, కైటభారి, కోకుడు, కోలకంఠుడు, కౌస్తుభవక్షుడు, క్రతుపురుషుడు, ఖగాసనుడు, ఖగేంద్రధ్వజుడు, గదాగ్రజుడు, గదాధరుడు, గదాభృత్తు, గది, గరుడధ్వజుడు, గిరిధరుడు, గోపతి, గోపాలకుడు, గోపాలుడు, గోపేంద్రుడు, గోవర్ధనధరుడు, గోవిందుడు, చక్రధరుడు, చక్రపాణి, చక్రభృత్తు, చక్రి, చతుర్భుజుడు, చతుష్పాణి, చాణూరసూదనుడు, చిరజీవి, జ, జగన్నాథుడు, జనార్దనుడు, జన్మకీలుడు, జలశాయి, జహ్నావు, జినుడు, జిష్ణువు, తమోఘ్నుడు, త్రికకుత్తు, త్రిధాముడు, త్రిపాత్తు, త్రివిక్రముడు, దశరూపభృత్తు, దశావతారుడు, దామోదరుడు, దశార్హుడు, దేవకీనందనుడు, దైత్యారి, ధరణీధరుడు, ధేనుకసూదనుడు, ధ్రువుడు, నగధరుడు, నరకజిత్తు, నరకాంతకుడు, నారాయణుడు-నారాయణుడు, నలినేశయుడు, నిరాకారుడు, నృసింహుడు, నృహరి, పద్మగర్భ, పద్మనాభుడు, పరమపురుషుడు, పరమేశ్వరుడు, పాండవాభీలుడు, పీతాంబరుడు, పుండరీకాక్షుడు, పునర్వసువు, పురాణపురుషుడు, పురుషోత్తముడు, పూతనాసూదనుడు, ప్రభువు, బకవైరి (శ్రీకృష్ణుడు), బభ్రువు, బలిధ్వంసి, బహురూపుడు, బ్రహ్మ, భగవానుడు, భూజాని, భూషణుడు, మ, మధురిపువు, మధుసూదనుడు, మనువు, మాధవుడు, మాయ, మారదుడు, ముంజకేశుడు, ముకుందుడు, మురమర్దనుడు, మురారి, మూర్తి, యజ్ఞపురుషుడు, యాదోధీయుడు (శ్రీకృష్ణుడు), రంతిదేవుడు, రాహుమూర్ధభిదుడు, లక్ష్మీనారాయణ-లక్ష్మీనారాయణుడు, లక్ష్మీవతి, వటువు, వనమాలి, వరాహుడు, వర్ధమానుడు, వామనుడు, వారిజుడు, వాసుడు, వాసుదేవుడు, వాసువు, విక్రముడు, విధువు, విరించి, విరించుడు, విశ్వంభరుడు, విశ్వరూపుడు, విశ్వసుందరుడు, విష్టరశ్రవుడు, విష్వక్సేనుడు, వృషశత్రువు, వృషాకపి, వృష్ణి, వేధ, వైకుంఠుడు, వ్యవస్థానుడు, శంఖధారి, శంఖపాణి, శంభువు, శతధామ, శతబిందువు, శతానందుడు, శతావర్తి, శార్ఙ్గి, శివి విష్టుడు, శిపకీర్తనుడు, శేషశయనుడు, శేషసయనుడు, శేషి, శౌరి, శ్రీకరుడు-శ్రీగర్భుడు, శ్రీధరుడు, శ్రీనివాసుడు, శ్రీపతి, శ్రీమంతుడు, శ్రీవత్సలాంఛనుడు, శ్రీవరాహుడు, శ్రీవరుడు, శ్రీహరి, షడ్బిందువు, సదాతనుడు, సదాయోగుడు, సనాతనుడు, సరసిజనాభుడు, సహస్రపాదుడు, సాత్వతుడు, సింధుశయనుడు, సింధువృషుడు, సీతాపతి (శ్రీరాముడు), సుయామునుడు, సోమగర్భుడు, సోమసింధువు, స్వభువు, స్వయంభువు, స్వర్ణబిందువు, హంసుడు, హరి, హృషీకేశుడు, హేమ శంఖువు. (తె. ప).— అడుగు చెమ్మటలాడు, అడుగు వాకగలాడు, అలగాపు(ఆలకాపు–అలగాపరి-ఆలకాపరి). ఇట్టిదాల్పు బావ,ఉడ్డకేలుగలాడు, ఎదమచ్చగలసామి,కడలియల్లుడు, కన్నడు, కన్నయ్య, కటివేలుపు-కఱవేల్పు, కట్టిసెచ్చెలి, కట్టినేస్తి. కవ్వపుమలదాల్పు, క్రొన్ననిలుకాని తండ్రి, గట్టుతాలుపు, గరుడిరవుతు, చుట్టుగైదువజోడు, చుట్టువాల్జోడు, చుట్టవాలుదారి, తమ్మికంటి, తరిదాలుపు, తలీగట్టుదారి, తామర పొక్కిలివాడు, తెలిదమ్మికంటి, తెలిదీవమన్నీడు, నలమేనిదొర, నల్లనయ్య, నిడుపడుపాన్పు

ఱేఁడు, పక్కిడాల్వేలుపు, వచ్చవలువదారి, వదివేసముల సామి, పసిఁడిపుట్టముదాల్పు (పసిఁడివలువదాల్పు), పాల కడ లల్లుఁడు, పాలమున్నీటి యల్లుఁడు, పుడమినంటు, పుట్టువడుగు, పుడమిరా, పులుఁగుతత్తడిరౌతు, పెరుమాళ్లు, పొట్టివడుగు, ప్రొద్దునెలకనుదోయి, బటువుఁగైదువుజోదు, బమ్మతండ్రి, బమ్మదేవరతండ్రి, బూరఁగొమ్ముతుపాసి, మామ మామ, మొసలివాయొంట్లదాల్పు, రక్కసుఁగొంగ, లచ్చిమగఁడు, వలమురితాలుపు, వెన్నదొంగ, వెన్నముద్దు, వెన్నుఁడు, వేగంటి సైఁదోఁడు, వ్రేతలమేలువాఁడు, సంకుదారి, సిరివరుఁడు, సోఁకుమూఁకలగొంగ: ("చూ, హృషీకేశుఁడు."); అం. 2: చూ, ఆదిత్యులు; 3: చూ, మూర్తులు; 4: చూ, శాస్త్రప్రవర్తకులు; 5: చూ, వసువులు.

విష్ణుస్మృతి, అం: చూ, స్మృతులు (మూలస్మృతులు.)

విష్ణ్వర్చకుఁడు, సం. వి. అ. పుం: చూ, పూజారి 2.

విష్ణ్వాయుధములు, అం: చూ, విష్ణుపంచాయుధములు.

విష్పారము, సం. వి. అ. పుం: చూ, రూ—విస్ఫారము. 1.

విష్వఁడు, సం. విణ. విషముచేత చంపఁదగినవాఁడు.

విష్వక్సేన, సం. వి. ఆ. స్త్రీ. ప్రేంకణము*: చూ, సన్నకద్రువు.

విష్వక్సేనప్రియ, సం. వి. అ. స్త్రీ. 1. పాఁచితీఁగ*: చూ, శైవలము; 2: చూ, లక్ష్మి. 1.

విష్వక్సేనుఁడు, సం, వి. అ. పుం. 1: చూ, విష్ణువు. 1; 2. విష్ణుసేనాధిపతి: చూ, సైనికుఁడు.

విసంధి, అం: చూ, వాక్యదోషములు.

విసంవాదము, సం. వి. అ. పుం. ముందు ఒప్పుకొని వెనుక లేదని వాదించుట: చూ, శబ్దము. 2.

విసదారి, వై. వి. = విషధారీ: చూ, సర్పము.

విసన, వా. వి: చూ, విసనకఱ్ఱ.

విసనకఱ్ఱ, ద్వ. వి. వీవన: చూ, సురఁటి. (వై. అనికొందఱు)

విసనకఱ్ఱగాలి, ద్వ. వి. వీవనగాలి. చూ, వాయువు.

విసపాల, ద్వ. వి. ఒకమందుచెట్టు: చూ, వృక్షము.

విసపాలవిత్తు, ద్వ. విణ నాళకుఁడు: చూ, వేరువిత్తు.

విసపుమేఁతరి, ద్వ. వి: చూ, శివుఁడు.

విసపుమేతరి బలుఁజెంకి, ద్వ. వి. శివాద్రి: చూ, పర్వతము. ఫ.

విసబొంది, ద్వ. వి. రూ-విసబొద్ది: చూ, విద్ధకర్ణి*.

విసబొద్ది, —వై.—

విసమంగళము, వా.వి.లక్ష్మీనారాయణ*: చూ, సుఖదర్శనము.

విసము, వై. వి. = విష. 1. విషము. య. 1, ఆ. 29: చూ, సంగరము. 6; 2. నీరు: య. 1, ఆ, 29: చూ, సలిలము.

విసముదాల్పు, ద్వ వి: చూ, విసదారి.

విసరణము, సం. వి. అ. న. ప్రసరణము: చూ, శిబిరము.

విసరము, సం. వి. అ. పుం. 1. -వై.-; 2: చూ, సమూహము.

విసరాకడ, ద్వ. వి. మల్లయుద్ధములోని మెలఁకువ: చూ, విన్నాణములు. (మల్లబంధములు)

విసరి, వై. వి: చూ, వేసఁగి.

విసరియాడు, ద్వ. స. క్రి: చూ, విసరు 6.

విసరివేయు, వా. స. క్రి. గిరాటువేయు, వయిచు—వైచు.

(సం.)— విక్షేపించు; చూ, వైచు.

విసరు, వై. వి. = విస్. 1. ఆడించుట. హరి. ఉ. 5, ఆ. 149; 2. వీచుట. స్వా. 3, ఆ. 9; 3. వేయుట. అని. 3, ఆ. 77; 4. శస్త్రవిద్యాభేదము. (చూ, కాయమానములు.); అ. క్రి. 5. బయలుపడు. య. 5, ఆ. 36: చూ, సుబ్బు. 2; 6. గాలివీచు. రాజ. 1. ఆ. 92: ఆరుచు-ఆర్చు, వీచు, వీతెంచు, విసరియాడు. తద్వి.— పిసాళించు. (సం.)— పరిమళించు; 7: చూ, వెఱపించు: 8. వేయు: చూ, వైచు.3; 9.ఆడించు: చూ, విదళించు; 10. మిక్కిలిఛేదించు: చూ, నెలగు; 11, ఖండించు: చూ, నెలగు; 12: చూ, స్ఫోటించు; 13: చూ,సలించు; వా.14.(పప్పు, బియ్యములోనగువాని)విసరు.

విసరుమొన, అం: చూ, విన్నాణములు (మల్లబంధములు.)

విసరులు, అం. (చూ, మల్లబంధములు): ధారు, ధాణు, ధోణ, ఉద్దడ, ఆంత్రటీక, టీక, నాట్య, ధారుధాణు, ఝూటు, ధాటుకపాలు, ధారకపాలు, ధాణుధారు, కరాక, ధాణుధాక. (౧౪.) మఱియొకవిధమున:—ఎడమడుగు పరువడి, కుడియడుగు, పరువడి, కదలుపడువడి, దాఁటడుగుపరువడి, కోపుపరువడి, ఆంత్రటీక, నాట్యము, ధారు, ధాణుధోడ, ఉరుదోడ, ఝూటు, ధాణుకపోలు, ధారుకధారుక, ధాతుధాణ, ధాకఝూటు. (౧౫.) అనికొందఱు): చూ, పరువళ్ళు. (పరువళ్ళు విసరులు ఒకటే అనికొందఱు.)

విసర్గము, సం. వి. అ. పుం. 1: త్యాగము: చూ, స్పర్శము. 3; 2. విడుపు: చూ, విమోచనము; 3 మలవిసర్జనము: 4: చూ, దక్షిణాయనము. 1; 5: చూ, హస్తక్రియలు; 6. ఃవిసర్గము; (ం అనుస్వారము. ఃవిసర్గము. ఈరెండును ఉభయములు.)

విసర్గలుప్తము, అం: చూ, వాక్యగతదోషములు.

విసర్గుఁడు, వా. సం. విణ: చూ, గూనుఁడు.

విసర్జనము, సం. వి. అ. న. 1. ఈవి: చూ, స్పర్శము. 3; 2. విడుపు: చూ, విమోచనము; 3. ఉత్తేజనము. (తె.)— పుచ్చుట. విణ. 4. అస్తము, అపగమము, అభ్యక్తము.

విసర్జనీయము, సం. వి. అ. పుం. 1. రెండుసున్నలు: అభినిష్ఠానము; విణ. 2. విడువఁదగినది: విసర్గము. (తె.)-విడి.

విసర్జనీయుఁడు, సం. వి. అ. పుం. ఉదస్తుఁడు.

విసర్జించు, సం. అ. క్రి. అపనయించు, ఉత్సర్జించు, త్యజించు, నిరసించు, నివర్తించు. పరిత్యజించు, పరివర్జించు, పరిహరించు, వర్జించు. (మి.)-అపసరిల్లఁజేయు. (తె.)- ఈఁగు-నీఁగు, ఉక్కఁబట్టు, ఉజ్జగించు, ఉజ్జనచేయు, ఉడుగు—ఉడువు, ఉరువు, ఎడఁబాపు, ఎడఁభాయు, ఎడపు, ఎడపెట్టు, ఎడయు, ఎడలు, ఏదు, ఏవగించు, ఓసరించు, కడపు, డిగఁద్రావు-డిగ్గఁద్రావు-దిగఁద్రావు, దిగ్గఁద్రావు, డిగనాడు-డిగ్గనాడు-దిగనాడు-దిగ్గనాడు, తక్కు, తొఱగు-తొఱవు, తొలఁ

గించు, దిగవిడుచు, పాచు, పాయు, పోయు, బగళంబు వేయు-బగళము నేయు-బగళమ్ము నేయు, మాను, రోయు, వదచు-వడుచు, వదలు, విడఁద్రొక్కు, విడనాడు, విడుచు, వీఁడు, వేయు.

విసర్జిత, అం: చూ, దేశీయక్రియలు.

విసర్పణము, సం. వి. అ.న. 1. ప్రసరణము: చూ, శిబిరము; 2. కండూత్యాది ప్రసరణము.

విసవిస, దే. వి. 1. త్రిప్పుట, నవ్వుట, ముసరుట. విసరుటల యందగు ధ్వన్యనుకరణము. అని, 4, ఆ. 76; రామా. 1, ఆ. 153; రాజ. 1, ఆ, 92: చూ, హూహూ; వై. విణ. 2. = ప్రసర. ప్రసరించునది. నై. 3, ఆ. 72.

విసవు, దే. వి: రూ—విసుగు—విసుపు—విసువు, రేచిక్క, అసహ్యము: చూ, రోఁత. 2.

విసారము, సం. వి. అ. పుం. 1. చేఁప: చూ, మత్స్యము. 1; న. 2. కొయ్య: చూ, వేత్రము. 1.

విసిపలక, ద్వ. వి. పరుండెడు పెద్దపలక.

విసిమాలు, దే. అ. క్రి. మిక్కిలివిసుగు.

విసుగు, దే. వి. 1. రేచిక్క: చూ, రూ—విసవు. అ. క్రి. 2: అలయు, ఇసడిలు, కళాసించు, వేసరు—వేసారు. (సం.)—నిర్వేదించు.

విసుపు, దే. వి. రేచిక్క: చూ, రూ—విసవు.

విసుమానము, వై. వి. = విస్మయ. ఆశ్చర్యము. పర. 1, ఆ. 192: చూ, వింత. 1; విణ. 2. ఆశ్చర్యకరమైనది. కాశీ. 4, ఆ. 173: చూ, వింత. 1.

విసువాసము, వై. వి. = చూ, విశ్వాసము.

విసువాసి, వై. వి. = చూ, విశ్వాసి.

విసువు, దే. వి. అ. క్రి: చూ, రూ-విసుగు. (రేచిక్క-కు:—స్వా. 3. ఆ. 66).

విస్ఖలనము, సం. వి. అ. న: చూ, విగళనము.

విస్కృతము, సం. విణ: చూ, రూ-విస్తృతము.

విస్కృత్వరుఁడు, సం.విణ. ప్రసరించువట్టి స్వభావము గలవాఁడు: విస్మయరుఁడు.

విస్మయరుఁడు, —వై.—

విస్పష్టము, సం. విణ. 1. విసరివేయఁబడినది; విక్షిప్తము; 2. విడువఁబడినది: చూ, హీనము. 3; అం. 3: చూ, అధరము. 6; 4: చూ, గాయక దోషములు.

విస్తర, వై. వి. = విస్తార. రూ-విస్తరి.

విస్తరంట, ద్వ. వి. —వై.—

విస్తరము, సం. వి. అ. పుం. 1. శబ్దవిస్తృతి; 2. విరివి: చూ, హేరాళము; 3: చూ, స్నేహము. 1; 4. పీఠము: చూ, సింహాసనము; అం. 5: చూ, గాయక దోషములు; 6: చూ, గుణములు.

విస్తరి, వై. వి. = విస్తార. రూ-విస్తర. 1. విస్తరంట, అంట, అకు, కుట్టుడాకు, చదర, పులియ-పుల్లియ-పుల్లె, పుల్లాకు: (సం.)—అరరము, ఛదనము—ఛదము, దళము, పత్రపాత్రము, పత్రము, పర్ణము, పలాశము. తద్వి.-గ. అంటాకు, పులియ-పుల్లియ-పుల్లె, పుల్లాకు. (సం.)—ఉచ్ఛిష్టపత్రము; 2. తామరపాకు. ఇత్యాది.

విస్తరించు, సం. స. క్రి: ప్రపంచించు, ప్రస్తరించు.

విస్తరిల్లు, సం. అ. క్రి. విరివియగు.

విస్తారము, సం వి. అ. పుం. 1. విరివి: చూ, హేరాళము; 2. బోడెలేని చెట్టు: చూ, వృక్షము; న. 3. అధికము: చూ, హెచ్చు. 2.

విస్తీర్ణము, సం. విణ. 1. విరివియైనది: (తె.)—వింగడము: చూ, సుర. (3); అం. 2: చూ, ఆరోహివర్ణగతా లంకారములు; 3: చూ, అవరోహివర్ణగతా లంకారములు; వా. విణ. 4: చూ, వైశాల్యము. 2.

విస్తు, దే. వి. పుస్తు: చూ, వాసన. 1.

విస్తృతము, సం. విణ: రూ—విసృతము, వితతము, తతము: చూ, విస్తీర్ణము. 1.

విస్ఫారము, సం. వి. అ. పుం. 1. రూ-విష్ఫారము, వింటి ప్రోఁత: చూ, స్వరము. 2; విణ. 2. మిక్కిలి అధికమైనది: చూ, హేరాళము.

విస్ఫారితము, సం. విణ. 1. ప్రకాశ మొందినది: చూ, శోభితము; 2. కదలింపఁబడినది: చూ, వేల్లితము. 2.

విస్ఫులింగము, సం వి,అ.పుం. అగ్నికణము: చూ, వహ్ని. 1.

విస్ఫూర్జితము, సం. విణ. మిక్కిలి ప్రకాశ మొందినది: చూ, శోభితము.

విస్ఫోటము, సం. వి. అ. పుం. పొక్కు, బొబ్బ: చూ, వ్రణము.

విస్మయము, సం. వి. అ. పుం. 1. = విసుమానము: చూ, వింత. 1; 2. గర్వము: చూ, హంకారము; విణ. 3. ఆశ్చర్యకరమైనది: చూ, వింత. 1; అం. 4. (ఆశ్చర్యము): చూ, రసస్థాయీ భావములు.

విస్మరణము, సం.వి.అ న.మఱపు,అంతర్గతము: చూ, విస్మృతి.

విస్మితి, సం. వి. ఇ. స్త్రీ చూ, విస్మయము, 1

విస్మితుఁడు, సం. విణ. 1. ఆశ్చర్యము పొందినవాఁడు; అం. 2: చూ, దృష్టులు.

విస్మృతము, సం. విణ. విస్మృతి నొందినది: అంతర్గతము.

విస్మృతి, సం.వి.ఇ.స్త్రీ: ఉద్ధానము, పరవశము, పారవశ్యము, వికారము, వికృతి, విక్రియ, విస్మరణము. (అవ్య.)—అనో. (తె.)-అన్ను-అన్నువు, ఒల్లఁబోక, కాడు, చొక్కు, తెరుపుమఱపు, నివ్వెర—నివ్వెఱ—నివ్వెఱఁగు, నివ్వెఱపాటు, బరవనము-బరువసము, మరుపు-మఱపు-మఱుపు, మయిమఱపు-మెయిమఱపు-మైమఱపు, వితాకు, సొగపు, సొగసు, సొగయిక, సొలపు, సోలము. ("చూ, సోలము") తద్వి. —మాఱు రూపునకు: చూ, వికారము 1—8.

విస్మృతినొందు, మి. అ. క్రి: పరవశమగు (తె.)—అన్ను కొను, ఎరగొను. తేలగిలఁబడు, తేలగిలు-తేలగిల్లు, తేలు, నివ్వెరపడు, సొగయు. ("చూ, సొగయు").

విస్రంభము, సం.వి.అ.పుం. 1: చూ, విశ్వాసము; 2. వధము: చూ, హింస. 1; 3: చూ, స్నేహము. 1; 4. కేళీలహాము, నర్మకలహాము: చూ, హారము. 2. (యుద్ధము); 5. ఆజ్ఞ: చూ, వెలవు. 1.

విస్రబ్ధము, సం. విణ. 1. నమ్మఁబడినది: చూ, విశ్వస్త. 2; 2. అణఁగినది: చూ, స్తబ్ధము. 1; 3. శాంతి నొందినది, శమితము: చూ, శాంతము. 3; క్రి. విణ. అ, న. 4. అత్యంతము: చూ, హెచ్చు. 3.

విస్రము, సం. విణ: చూ, ఆమగంధి.

విస్రవ, సం. వి. ఆ. స్త్రీ. జర: చూ, స్థావిరము.

విస్వరము, అం: చూ, గాయక దోషములు.

విస్వరుఁడు, సం. విణ. భేదపడిన కంఠస్వరము కలవాఁడు.

విస్సందు, అం: చూ, కాయమానములు.

విహంగమన్యాయము, న్యా. పక్షి యెగిరిపోయిన విధమునఁ బూర్వజన్మ పరిపాకమున సత్వరముగాఁ గర్మ బంధమునుండి ముక్తుఁడై యెగిరిపోవును. ఇట్టుబోనిది ప్రయుజ్యమాన మగును. (త. చం.)

విహంగమ, సం. వి. ఆ. స్త్రీ: చూ, విహంగిక.

విహంగమము, సం. వి. అ. పుం. రూ-విహంగము-విహగము. పులుఁగు: చూ, పక్షి. (ఇదె 'వి' అమపక్షి).

విహంగము, 1. —పై.—; 2: చూ, బాణము. 1; విణ. 3. ఎగురునది.

విహగము, సం. వి. అ. పుం: చూ, రూ-విహంగమము.

విహరణము, సం. వి. అ. న: చూ, విహారము.

విహరించు, సం.అ.క్రి. పరిభ్రమించు, పరివర్తించు, ఘూర్ణిల్లు, భ్రమరించు, సంచరించు. (తె.)—గుబ్బటిలు—గుబ్బటిల్లు, డిందుపడు, తిరుగు—తిరువు—తిర్గు, తిరుగుడుపడు, దిమ్మ వట్టు, దిమ్మపడు, పరఁగు, మలయు.("చూ,సంచరించు")

విహర్త, సం. విణ. విహారము చేయువాఁడు: విహారి.

విహసితము, సం. వి. అ. న. మృదుధ్వనిగల నవ్వు. (ఇది మధ్యమము): చూ, హాస్యములు. (చూ, హసనము. 1.)

విహస్తుఁడు, సం. విణ. 1. నెమ్మదిలేని మనస్సు గలవాఁడు; 2. చదువుకొన్నవాఁడు: చూ, సుధి.

విహాపితము, సం. వి. అ. న. ఈ. వి: చూ, స్పర్శము. 3.

విహాయము, సం.వి.అ.పుం. 1.ఆకసము: చూ,సురవర్త్మము.

విహాయసము, సం. వి. అ. పుం. న. రూ-విహాయస్సు. 1.—పై.—; పుం. 2: చూ, పక్షి.

విహాయస్సు, సం. వి. న్. పుం: చూ, రూ-విహాయసము. 1-2.

విహాయితము, సం. వి. అ. న: చూ, విహాపితము.

విహారము, సం. వి. అ. పుం 1. వేడుకగాఁదిరుగుట; చూ, సంచారము; 2. త్రిప్పుట: చూ, విభ్రమము. 1; 3. తోఁట: చూ, హొసు తోఁట (వనము. 2.); 4. బౌద్ధాలయము, చైత్యము: చూ, సదనము. 1.

విహారి, సం. విణ: చూ, విహర్త.

విహితము, సం. విణ.విధింపఁబడినది:అప్రాకృతము,ఆదిష్టము.

విహ్వతము, అం. మాటాడఁదగినకాలమందు సిగ్గుచే మాటాడకుండునట్టి స్త్రీలయొక్క శృంగారచేష్టా విశేషము: చూ, శృంగారచేష్టలు.

విహ్వతి, సం. వి. ఇ. స్త్రీ: చూ, విహారము. 1.

విహ్వలత, సం. వి. అ. స్త్రీ. = విలవిల. బాధవలని తపన: చూ, విలవిల, 2.

విహ్వలించు, సం. అ. క్రి. భయాదులచేత అవయవముల స్వాధీనముతప్పినవాఁడగు: (తె.)—పెలుకుఱు-పెల్కు-ఱు—బెగ్గలించు—బెగ్గల్లు, క్రుగ్గు, విరవిరవాఱు, విరవిరలోవు, విలవిలలోవు.

విళంగీలు, దే. వి. ఐ, 1. తిట్లు (అప్ర.): చూ, శాపము. 1; వా. 2. హేళనతోఁగూడిన మాటలు.

విళంబము, అం: రూ—విలంబము: చూ.లయప్రాణలక్షణము.

విళంబి, సం. వి. న్. పుం. 1. విలంబముచేయువాఁడు; అం. 2: చూ, సంవత్సరములు.

వీ

వీండ్రు, దే. స. ఇదమర్థక ప్రథమాబహువచనము.

వీఁక, దే. వి. 1. గర్వము. భో. శి, ఆ. 200: చూ, హంకారము; 2. ఉత్సాహము: చూ, సన్నాహము. 2; 3: చూ, విజృంభణము; 4: చూ, విధము. 1. రామా. 3. ఆ. 137; 5: చూ, శౌర్యము. భార. ద్రోణ. 1, ఆ. 200; 6. ఉన్నతి, శకా. 2,ఆ.61: చూ, సోగ; 7. యుద్ధమువలనఁ బాఱుట: అజ్జ. య, 1, ఆ. 123: ఇఱుగుట, ఈగుట, ఓటమి—ఓటము—ఓటు—ఓటుపాటు, ఓడు—ఓల, ఓలచెంగనాలు, చెంగనలు—చెంగనాలు, తిరుగు, తిరువు--తిర్గు, తీలుపాటు, పీలుపాటు, పొల్లతనము-పొల్లాఁదనము, ఐన్నము, విఱుగఁబాటు, విఱుగు—విఱుగుడు, విఱుపు. (సం.)-అపజయము, పరాజయము. (విణ.) (సం.)—పరాస్తము; 8: చూ, వాచగడము; . సామ్యము: చూ, సమానము. 2.

వీఁగియాఁడు, దే. అ. క్రి: చూ, సలించు.

వీఁగు, దే. వి. 1. మధ్యభాగము: కవును-కౌను, నడుకొన—నడుమంతరము—నడుమంత్రము, నడుము-నడ్ము, నెన్నడుము, మయము, లేఁగౌను. (సం.)—అవలగ్నము, మధ్యమము-మధ్యము, వలగ్నము, విలగ్నము. తద్వి.—ం: రొండి; ఁ: లేఁగౌను; అ. క్రి. 2: చూ, సలించు; 3. అపజయపడు: చూ, వెనుదీయు; 4. యత్నించు: చూ, సమకట్టు. 2; 5. తొంగలించు, విక్కు, నిగుడు-నివుడు, నిగుడుదెంచు, పొంగలించు—పొంగారు, మిటారించు.

వీఁడు, దే. స. ఈశబ్దమునకు మహదర్థక ప్రథమైక వచన రూపము. (ఈమనుష్యుఁడు.)

వీఁపు, 1. పుత్త, వెను-వెన్ను. వెనుకమేను. (సం.)-పృష్ఠము. తద్వి.—ం. మృగముల వీఁపునకు:—(సం.)-పిచండము: ఁ. మధ్యభాగమునకు: (చూ, వీఁగు. 1); ఁ. అపరభాగమునకు: (చూ. వెనుక. 1): అం. 2: చూ, తాడితాంగములు; 3: చూ, కళలుండుస్థలములు.

వీకాళము, సం. వి. అ. పుం. 1. ప్రకాళము: చూ, వెలుతురు:

1; 2. ఏకాంతస్థలము: చూ, స్థానము. 1; 3. దుర్లభము. చూ, వెక్కసము. 3

వీకాళుఁడు, సం. విణ. = వెక్కసి: చూ, వెక్కసి. 1.

వీకు, దే. వి. 1: చూ, వీఁక. 6; 2: చూ, వీఁక. 1. స్వా. 4, ఆ. 27; 3: చూ. వీఁక. 5.

వీక్ష, సం. వి. ఆ. స్త్రీ: చూ, వీక్షణము.

వీక్షణము, సం వి. అ. న. 1: అవలోకము. అవలోకనము, అవలోకితము, ఆదర్శనము, ఆదర్శము, ఆలోకనము, ఆలోకము, ఈక్ష, ఈక్షణము, గోవు, జామదగ్ని, జ్యోతి, ద, దర్శనము, దర్శము, దృక్కు, దృశ. దృష్టి, విద్యానము, నిబోధనము, నిరీక్షణము, నిరూపణము, నిర్వర్ణనము, ప్రేక్ష, ప్రేక్షణము, లక్షణము, లోకనము, వీక్ష, సూచన, స్వప్నము. (అవ్య.)—ఆజ్. (తె.)— కంట, కనుకలి, కనుట, కనుఁబాటు, కమ్న, కానుపు—కాన్పు. చూట్కి—చూడ్కి—చూడికి, ౧౭ చూడునకు. (హి.)-అంకి, చూపు, నిగా, పొడ,పొడగానుపు-పొడగాన్పు.("చూ,స్వప్నము 3") తద్వి.—౧. అరకంటిచూపునకు;— ఆకేకర; ౨. ఉగ్ర దృష్టికి(తె.)-పొరిచూపు; ౩. ఎదురుచూచుటకు: నిరీక్షణము, ప్రతీక్షణము; ౪. కడకంటికొఱఁగిన చూపునకు.—(తె.)—గిల్లచూపు, మెల్ల, మెల్లచూపు. (సం.)- అక్షివికూణితము; ౫. కుత్సితమైనచూపునకు:- కదీక్షణము; ౬. జ్ఞానదృష్టికి:- (తె.)—అంతర్దృష్టి, లోచూపు; ౭. (తె.)— తేరిచూపు; ౮. ప్రథమదృష్టికి:— (తె.)—ఎలగోలచూపు, మొదటి చూపు; ౯. భేదదృష్టికి:— పొరిచూపు; ౧౦. వంకర చూపునకు:— (తె.)— ఓరచూపు, వాలుచూపు; ౧౧.విశద—పరచి చూపుటకు:-ప్రదర్శనము; ౧౨. సన్ననిచూపునకు:- వలజము. (తె.)— సన్నచూపు; ౧౩. సమదృష్టి; ౧౪. సమీక్షణము; ౧౫. వర్పదృష్టి, ఱూ. (తె.)- పాముచూపు; ౧౬. సూక్ష్మదృష్టికి:— (ఉ.) అం. ఆన్; ౧౭. అదృష్టి; ౧౮. అదె—అదే—అదిగొ—అదిగో, ఎ—ఏ; ("చూ, స్వప్నము. 3")

వీక్షవిభ్రమము, సం. వి. అ. పుం చూపుయొక్క విలాసము.

వీక్షించు, సం. స. క్రి. అభిదర్శించు, అభివీక్షించు, అవలోకించు, ఆవేక్షించు, ఆలక్షించు, ఆలోకించు, ఉద్వీక్షించు, దర్శించు, దృష్టించు, నిరీక్షించు, ప్రవీక్షించు, లక్షించు సంవీక్షించు, సముద్వీక్షించు. (తె.)— అదికొను, కను, కనుఁగొను—కన్గొను, కన్నువేయు, కవిచేయు, కవియు, కవియుఁదెంచు, కాంచు-కాఁచు, చూచు, తిలకించు, దరిసించు, నిగుడు, పొడగను, పొడగాంచు, పొడచూచు, మొగపడు. ("చూ, సముద్వీక్షించు") తద్వి.—౧. ప్రతీక్షించు, లక్షించు. (తె) — అఱుము, ఎదురుచూచు, కనిపెట్టు-కనుపెట్టు, కాఁచు, చూపెట్టు, తలపడు, పాటించు, వేచు; ౨. కటాక్షించు. (తె.)— కేకరించు, కడకంటఁజూచు, కడకంటిచూపుఁజూచు; ౩. అలోకించు, విలోకించు; ౪. (తె.)— పులపొడుచు-పుల్పొడుచు; ౫. రూపించు; ౬. చక్కఁగఁజూచు, పారువచూచు, పాఱఁజూచు. ("చూ, సముద్వీక్షించు")

వీక్షితము, సం. విణ. చూడఁబడినది: దృష్టము, గోచరము: చూ, స్పష్టము.

వీక్ష్యము, సం. వి. అ. న. ఆశ్చర్యము: చూ, వింత. 1; విణ. 2. చూడఁదగినది: దర్శనీయము, దృశ్యము, ప్రేక్షణీయము: చూ, స్పష్టము; 3. ఆశ్చర్యకరమైనది: చూ, వింత. 1.

వీఘనస, సం వి. ఆ. స్త్రీ. యజ్ఞమునందు పిండివేఁచుగిన్నె: చూ, హరివాణము. (పాత్రము. 8)

వీఘనసము, అం. వానప్రస్థభేదము: చూ, వానప్రస్థము. 3.

వీచయనము, సం. వి. అ. న. వెదకుట: చూ, పరీక్షణము. 2.

వీచి, సం. వి. ఈ. స్త్రీ. 1: ఉత్కలిక, ఊర్మి-ఊర్మిక, జలకరంకము, జిలలత, తరంగము, థ, భంగము. (తె.)— అక్కలి, అల, కడలు, కర, కరండము-కరడము, కరడు, తరఁగ, తఱి, తెర, తొలఁకు, వాఁగులు. తద్వి.—౧. చిన్న అలకు— తవాయి, తళ్ళు, పెంటికరడు; ౨. పెద్దఅలకు:— అర్గళము, ఉల్లోలము, ఊర్మి కల్లోలము. (తె.)-పెద్దయల, కడలు, దొరగడము, నెత్తఱులు, పోతుకరడు; (విణ.) ఉత్తరంగము, ("చూ, సముద్రము"); ఇ, పుం, స్త్రీ; 2. అప్రకాశము; 3: చూ, స్వల్పము; 4. సుఖము: చూ, సంతోషము; 5. ముంగురుల యుంగరములు; 6. పంక్తి: చూ, శ్రేణి 1; 7. నరకము: చూ, సంహారము. 2 (నరకములు); 8. చలనము: చూ,స్ఫారము. 1(లోలము.1.)

వీచిమాలి, సం. వి. న్. పుం: చూ, సముద్రము.

వీచు, దే. స. క్రి. 1. ఉచ్చాటముచేయు. ఆం, భా. తృ. 116: చూ, వెళ్ళగొట్టు; 2. అ. క్రి. వ. క్రి.=వీజ. గాలివిసురు: చూ, విసరు. 6. స్వా. 5, ఆ. 71.

వీచోపులు, దే. వి. (వీచు+చోపులు) వింజామరలు. స్వా. 5. ఆ. 71: చూ, సురఁటి.

వీజనము, సం. వి. అ. న. విసనకఱ్ఱ: చూ, సురఁటి.

వీటతటము, దే. విణ.=వ్యత్యయము: చూ, రూ-విటతటము.

వీటతాటనము, —పై.—

వీటతాటము, —పై.—

వీటి, సం. వి. ఈ. స్త్రీ. 1.=వీడ్యము—వీడెము—విడియము-పీడియము: చూ, విడెము; దే. వి. (1) కొల్లి: చూ, లూటీ. 4. (చూ, యుద్ధము. 4.)

వీటిఁబుచ్చు, దే. ప్రే వీటిఁబోవఁజేయు.

వీటిఁబోవు, దే. అ. క్రి. 1. (హరి. ఉ. 7, ఆ. 105): ఆగడువడు, ఆదికపడు,ఆఱడివడు,ఆఱడిపెట్టు,ఆఱడిపోవు-ఆఱడివోవు,

తిట్టుపడు, దూఱువడు. (మి.)-నిందింపఁబడు; 2. నష్టమగు. భాగ. 1. స్క్రం. 423: చూ, సురుగు. 1; 3: చూ, వ్యర్థమగు.

వీటిక, సం. వి. ఆ. స్త్రీ. 1. = వీడ్యము-వీడెము-విడియము-వీడియము-విడెము: చూ, వీటి. 1; దే. వి. (1.) శరీరమును పగుల్చు రోగము: చూ, సితము. 1.

వీటికాపేటిక. సం. వి. ఆ. స్త్రీ. తాంబూలదాని: చూ, హడపము. 1. (వక్క-లాకులతిత్తి అనియు)

వీటివాఁడు, దే. వి. ఒకానొకదొమ్మరి: చూ, వంశనర్తి.

వీడియము, వై. వి = చూ, వీటిక. 1. తద్వి.—పోఁకపొడి.

వీడు, దే. వి. 1. పురము. వసు 6, ఆ. 37: చూ, దేశము; 2. కట్నము. వసు. 6, ఆ. 37: చూ, సూడిద; 3. దండు విడిసినచోటు. పా. 2, ఆ. 37: చూ, స్కంధావారము. 1; 4. దండు: చూ, సేన. 1; 5. ఆపమిత్యకము: చూ, వినిమయము; 6. పథికజనసమూహము: చూ, సమూహము; 7. దొమ్మర వాండ్ర గుంపు: చూ, సమూహము; అ. క్రి. 8. భేదమగు: చూ, వేఱుపడు; 9. వదలు: చూ, సడలు. 6; 10: చూ, విశదమగు; 11: చూ, వర్థిల్లు; స. క్రి. 12: చూ, విసర్జించు; ఆం. ప్రే. 13. వీడఁజేయు.

వీడుకొను, దే. స. క్రి. రూ-వీడ్కొను. 1. పోయివచ్చెదనని చెప్పుకొని వదలు. భై. 1, ఆ. 104: చూ, సడలు. 6; 2. వదలు: చూ, సడలు. 6.

వీడుకొలుపు, దే. ప్రే. రూ-వీడ్కొలుపు

వీడుకోలు, దే. వి. రూ-వీడ్కోలు. 1: చూ, విమోచనము. ఉ. హరి. 3. ఆ 147; 2. పోవననుజ్ఞ (సం.)-ఆమంత్రణము; 3: చూ, సావు. భో. 4, అ. 54.

వీడుచు, దే. ప్రే. వీడఁజేయు: చూ, రూ-విడుచు.

వీడుజోడాడు, ద్వ. అ. క్రి. మాఱుపాటుపొందు. ఉ, హరి. 4, అ. 213.

వీడుజోడు, ద్వ. విణ: చూ, రూ-విజ్జోడు.

వీడుపట్టు, దే. వి. 1. శిబిరము: చూ, స్కంధావారము. 1; 2: చూ, విడిది. 2; 3. ఆటపట్టు, నట్టు, నెలవు, పట్టు, బిడారము-బిడారు, మనికి-మన్కి, మనుకువ, విడిమట్టు—(సం.)—వాసస్థానము. ("చూ, సదనము 1.")

వీడుపడు, ద్వ. అ. క్రి. రూ-వీడువడు-వీడ్వడు 1 భేదపడు: చూ, వేఱుపడు; 2. మాఱుపడు-మార్పడు: చూ, వేఱుపడు; 3: చూ, సంభ్రమించు.

వీడువడు, —పై.—

వీడెము, వై. వి: = చూ, రూ-విడెము.

వీడొక్కను, దే. స. క్రి: చూ, రూ-వీడుకొను. ఉ. హరి. 4, ఆ. 171; రామా. 5, అ. 220

వీడొక్కలుపు, దే. ప్రే: చూ, రూ-వీడుకొలుపు. కణా. 2, అ. 20.

వీడోక్కలు, దే. వి: చూ, రూ-వీడుకోలు. (పోవ ననుజ్ఞకు-లక్ష్మీ. 2, అ. 43)

వీడ్వాటు, ద్వ. వి: చూ, రూ-వీడుపాటు. కణా. 3, ఆ. 246.

వీడ్యము, వై. వి: = చూ, రూ-విడెము.

వీడ్వడు, ద్వ. అ. క్రి: చూ, రూ-వీడువడు. (మాఱుపడుటకు.-భో. 5, ఆ. 249; భేదపడుటకు—విక్ర. 4, ఆ. 198)

వీణ, సం. వి. ఆ. స్త్రీ. = వీణియ-వీణె-వీనియ-వీనె. (స్వరము దీనియందుఁబుట్టును.) 1: ఆలాపిని, కంతకూణిక, కంతగుళిక, ఘోషవతి, చండాలిక, వల్లకి, విపంచి, సువహ. (తె.)-దండియ-దండె, వీణియ-వీణె-వీనియ-వీనె. (చూ, స్వరము. 2;) తద్వి శేషములు.—ఁ. నారదునివీణ (నూఱుతంతులవీణ):-మహతి; ఁ. సరస్వతివీణ:-కచ్ఛపి, కేలికల; ఁ. వైవీవీణ (మనుష్యగాత్రము;) ఁ. విశ్వావసునివీణ:-బృహతి; ఁ. ముఖ వీణ. (తె.) మొగవీణె; ఁ. చిన్నముఖ వీణకు: (తె.) మోరచెంగు-మోర్చింగు; ఁ. పినాకిని; ఁ. ఏడుతంతులవీణ:-పరివాదిని, సప్త; ఁ. అష్ట; ఁం. ఏకాదశి; ఁఁ. త్రయోదశి; ఁఁ. చతుర్దశి; ఁఁ మహతి (చూ-వీణ. ఁ); ఁఁ. కండోల వీణ, కండోలి, కటోలవీణ, కిన్నర-కిన్నరి, చండాలవల్లకి, చాండాలిక, దండిక, సిద్ధకిన్నర. (తె.)-కిన్నెర, మాలవీణె, సారంగి, సిద్ధకిన్నెర; ఁఁ. కలావతి-కళావతి-తుంబుర. (తె.) తంబుర—తంబురా—తంబుఱ—తంబుఱా, దండియ—దండె; ఁఁ. కవిలాసిక; ఁఁ. ఔదుంబరము; ఁఁ. కుఞ్చ; ఁఁ. ఆనకము, ఆహతము, కవచము, గుంజ, తమటము-తమ్మటము, పటహము, పూర్ణానకము. (తె.)—తప్పట—తప్పెట. కనకతప్పెట, తమటము; ఁం. (తె.)-చేతముకు, దప్పు; ఁం. తూర్యగంజ, తూర్యము, ద్రగడము; ఁఁ. ఖంజరి; ఁఁ. ఘంట. (తె.)-గంట; ఁఁ. ఘర్ఘరము, ఘర్ఘరి-ఘుర్ఘురి, ఘర్ఘరిక; ఁఁ. కాదంబరము; ఁఁ. ఆరజము, ఆరజము, ఆవజము, రౌంధము, వీరణము. (తె.)—వీరాణము, రంబు, రుంజ, డంగురము; ఁఁ. ఆనకము, ఆహికము, దుందుభి, నాంది, భేరి, సుషిరము. (తె.)-బేరి, (చూ స్వరము. 2.); ఁఁ. అనీకస్థము, వీరమర్దలము—వీరమర్దళము. (తె.)—మద్దల—మద్దెల; ఁఁ. అంక్యము; ఁం. ఆలింగ్యము; ఁఁ ఊర్ధ్వకము; ఁఁ. ఆతోద్యము; ఁఁ. మృదంగము. తద్వి—ఁ. ఒడిలోఁబెట్టుకొని వాయించు మృదంగము:—అంకి; ఁఁ. ఖపురము; ఁఁ. మడ్డువు; ఁఁ. కలాహకము, కాకతుండము, కహల—కాహళ—కాహళము—కాహలము, కాహక, కాహళి—కాహళిక, కుహణము, కుహళ, కూణిక, కోహళము, ఖరముఖము, గభీరిక. (తె.)—కాళియ—కాళె, కొమ్ము, కొమ్ముబోర, గవురు-గౌరు, నఫిరి బాకా, బూర, బూరగొమ్ము ఁఁ ఢోలము. (తె.)-డోలా-డోలు; ఁఁ. (తె.)-తిపిరికిన్నెర; ఁఁ. (తె.)—తిరుచిన్నము, సన్నగాళె; ఁం. కుడుపము; ఁఁ. కోణము; ఁఁ. గంధతూర్యము; ఁఁ. డిండిమము, (చూ, డమామి). (తె)-రాయిడిగిడిగిడి, డమామి, డమాయి, డమారము—డమ్మారము, డవిణ; ఁఁ. కాంస్యము, ఝల్లరి, ద, డమరుకము, డమరువు, పణవము, హుడుక్క-హుడుక్కము, సూత్రకోణకము. (తె.)—ఉడుక-ఉడుక్క-హుడుక-హుడుకు, డమరుగము, డుక్క, డుపుడక్క-డుబుడక్క, బుడిబుడుక్క-బుడుబుడుక్క, పంబ; ఁఁ. చర్మవాద్యములలో నగునవి:— గంధతూర్యము; చూచికము; తద్వి.-ఁ. (తె)-వరుమ, కడవతీటు-కడువతీటు, కయిముడి-కైముడి, కవడె-కవిడి, కరిది, గిడిగి, గిడిబిడి,

గిడియ, గుమ్మెట-గుమ్మెత, చక్కి, తుడుము, నరగ-నరగ జిము, బీకము, మ్రోలు; ౪౬. జేగంటలోనగునవి:-కరటము, ఘనము, జయఘంట, ఝర్ఝరము, కాంస్యతాళము. తద్వి.-(ఁ.) ఘా. (తె.)— గంట, లట్వ. (తె.)— చిటిక, చిటితాళము—చిరితాళము, చెంగు, జేగంట, పిడిగంట, లట్టువ, గిరిగిటలు-గిర్గిటలు, కైతాళము, తాళము, మయ్యంకి; ౪౭. చుల్లి; ౪౮. రాగాలపెట్టె, హార్మోనియము; ౪౯. రాగాలపెట్టె (గ్రామాఫోను); ౫౦. ఆనద్ధము. (తె.)— తోలువాయిదము. (చూ, స్వరము.2.); ౫౧. నాగస్వరము. (తె.)-నాగసరము-నాగసొరము, మంగలికోళ్ళు, సన్నాయి; ౫౨. నపీరు. (చూ, స్వరము. 2); ౫౩. పుటభేదము. (చూ, స్వరము. 2); ౫౪. ప్రియవాదిక; ౫౫. గుంజ. (తె.)— సితారు; ౫౬. మురళి, వంశము, వంశి, వేణువు; (తె.)— అల్లోజా-అల్లోజా, తూఁతకొమ్ము, పిల్లగ్రోలు, పిల్లనగ్రోలు-పిల్లఁగ్రోవి-పిల్లవఁగ్రోవి, మైలక్రోవి, వాసిగ్రోలు-వాసెగ్రోలు, వాసియ-వాసె; ౫౭. కమఠము, కరటము, కుడుపము, కాహళి, గోముఖము, సర్జరనము. (చూ, స్వరము. 2); ౫౮. (తె.)— జీనుఁగ్రోవి, నాగసరము—నాగసొరము, బుట్టి, మగిడి, మవురి—మౌరి, సన్నాయి; ౫౯. (తె.)— జిమిడిక-జిమలిక-జిమళిక-జిమళిగ; ౬౦. క్రోశతాళము, క్రోశధ్వని, ఖపురము, ఘటి, ధ, ధక్క, యశఃపటము, విజయధక్కా, విజయ మర్దలము. (తె.)— డంక-డంకా-డక్క-డక్కి-డక్కీ, తవిణ-దవిణ; ౬౧. నిస్సాణము—నిస్సావము. (తె.)— నిస్సహణము; ౬౨. వాద్యముఖము, పుష్కరము; ౬౩. వీణాగ్రము. (తె.)—మేరువ; ౬౪. వీణాగ్రగళాటువు. (తె.)—గుబ్బకాయ; ౬౫. వీణసర్వాంగము:-కోలంబకము; ౬౬. వీణలోగలుగు వాద్యమునకు:- వాద్యము, ధ. (తె.)- వాద్దెము, వాయిదము, వాపు, వాయింపు; ౬౭. ఆవుమెడ గంటకు:-(తె.)-లొడుగు; ౬౮. కోణము, దంతము. (తె.)—కొడువు; ౬౯. నాగసొరములోనగు వాద్యములజత. (తె.)-మేళము; ౭౦. అహికము, సుషిరము. (తె.)—తార, బూరగ, సింగినాదము. (చూ, స్వరము. 2); ౭౧. (చూ, రేడియో); ౭౨. (చూ, వీణాదండము); ౭౩. (చూ, వీణానుబంధము); ౭౪. రుద్రవీణ. ("ఉదా:— రుద్రవీణకు ౧౨ యిండ్లుకలవు. ఈ యిండ్లలో శుద్ధస్వరములేదు. తారకషడ్జము ౧ కూడాచేరి ౮ అయ్యెను. మిశ్రస్వరములు ౪ కూడాచేరి ౧౨ స్వరములయ్యెను. తక్కిన మిశ్రస్వరములు ౪ ఉన్నవి. అవియీ ౧౨ యిండ్లలోనే పలుకుచుండుటచేత వాటికి ఇండ్లు వేఱుగ నుండనక్కరలేదు.

రుద్రవీణ:—

శు।	చ।రి	ష।రి	అం।	శు।	ప్ర
రి।	శు।గా।	సా।గా	గాం।	మ।	మ।

పం।	శు।	చ।ద్రై	ష।ద్రై	కా।ని	తారక
	ద్రై।	శు।ని	కై।ని		షడ్జము

ఈ ప్రకారము రుద్రవీణలో ౧౨ ఇండ్లలోనే ౧౬ స్వరములు పలుకుచున్నవి. ఆధారశ్రుతిలోనే మంధరషడ్జము పలుకుచున్నది. కనుక దానికియిల్లుపనిలేదు"); ౭౫. అచ్యుతరాయవీణ. "ఉదా:—రుద్రవీణకంటె స్థాయీలు హెచ్చుగా పలికించవలెనని అచ్యుతరాయలువారు వీణలో ౨౪ యిండ్లు పెట్టించి షడ్జమతంత్రిలో ౨ స్థాయీలును కడమతంత్రులలో కడమ మూఁడవదగు మందరస్థాయి పలుకునట్లు ఏర్పఱచియున్నారు. ఎట్లనఁగా ఆధారశ్రుతిలోనే మందరషడ్జము పలుకుచున్నది గనుక మెట్టుపనిలేదు.

అచ్యుతరాయవీణ.

శు।	చ।రి	సా॥గా	అం	శు	ప్ర
రి।	శు।గా।	ష।రి	గాం	మ	మ

పం	శు	చ ైద్రై	ష. ైద్రై	కా। ని	తారక
	ైద్రై	శు. ని	కై. ని		షడ్జము

పైస్థాయి:—

శు	చ।రి శు	ష-రిసా	అం	శు	ప్ర
రి	గాం	గాం	గాం	మ	మ

పం	శు	చ-ద్రై	ష-ద్రై	కా।	తారక
	ద్రై	శు. ని	కై॥ని	ని।	షడ్జము

సారణితంత్రి రెండవస్థాయి యైన తారకషడ్జము మెట్టునుంచి క్రిందు వీణమేరువువఱకు ౧౨ మెట్లుంచితే కడమ తారకస్థాయి పలుకుచున్నది. సందు తక్కువయగుటవల్లను అత్యుచ్చముగాఁబలుకు స్థాయి యౌటచే గాత్రము చేరని హేతువువలనను, వాయించుటకు వీలులేక మొదటి మందరస్థాయి యితరతంత్రులు మెట్లుమీఁదుగాఁబట్టి చూపుచున్నారు. ఈయచ్యుతరాయవీణ మేళగించుక్రమము, వీణక్రింది మేరువునుండి పైమేఱువు వఱకు త్రాడు కొల్తయెత్తి యీ త్రాటిలో నిన్ని యిన్నిభాగములలో ౨౪ మెట్లుంచితే ఒకసారిణి తంత్రిలోనే ౨ స్థాయీలు పలుకుచున్నవి." ౭౬ వీణానుబంధము. (తె.)— బికడ. (సం.)— ఉపకాహము. (మిగతవానికి "చూ, స్వరము. 2."); 2. మెఱుపు: చూ, విద్యుత్తు; అం. శి: చూ, ప్రణవనాదములు.

వీణకరివె, వా. వి: చూ, వీణాదండము.

వీణము, డే. వి: రూ—వీణము. సన్నబట్ట: చూ, వస్త్రము.

వీణాఖ్యము, అం: చూ, తంత్రములు.

వీణాదండము, సం. వి. అ. పుం: కకుభము, కార, ప్రసేవకము, ప్రసేవము. (తె.)- ఒళగు-ఒళవు, పొళవు, కరిది, కరివె, వీణకరివె. (చూ, వీణ, ౭౨.)

వీణాదులుతతములు, అం: చూ, వాద్యములు.

వీణానుబంధము, సం. వి. అ. పుం, ఉపనాహము, నిబంధనము. (తె.)— బిరడ. (చూ, వీణ. ఆ.)

వీణాము, దే. వి. 1: చూ, రూ—వీణము. జై. 3, ఆ. 11; 2: చూ, నిచోళము. 1.

వీణారచనము, అం: చూ, వృత్తము. 1. ("మొదటిచరణమున త, జ, న, స గురువును, రెండవచరణమున త, జ, న, భ, గగమును, మూఁడవ చరణమున త, జ, న, భ, సగణమును, నాలుగవ చరణమున భ, జ, న, జ, న గురువును గలిగి మొదటి మూఁడుచరణముల పదింటను, నాల్గవ చరణమున పదునొకండవ యింటను యతిగలది").

వీణావాదనకౌశలము, అం: చూ, సుగుణములు.

వీణావాదుఁడు, సం.వి.అ.పుం.వీణవాయించువాఁడు, వైణికుఁడు.

వీణియ, దే. వి. 1. కస్తూరిమృగముయొక్క కస్తూరియుండెడి బొడ్డుకాయ: రూ—వీణె; వై. వి. 2.=వీణా. రూ—వీణె: చూ, వీణ. కళా. 5, ఆ. 215.

వీణె, దే. వి. వై. వి=: చూ, రూ-వీణియ.

వీణెకాఁడు, ద్వ. వి: చూ, వీణావాదుఁడు.

వీతంసము, సం. వి. అ. పుం. చూ, రూ—వితంసము.

వీతదంభుఁడు, సం. వీణ: చూ, అకల్కనుఁడు.

వీతము, సం. వి. అ. న. 1. అంకుశముపోటు; 2. సత్తువలేని యేనుఁగు: చూ, హస్తి, 1; 3. సత్తువలేని గుఱ్ఱము: చూ, హయము; వీణ. 4. పోయినది: చూ, హితము. 3.

వీతరాగి, సం. వి. ఇ. పుం: చూ, విరాగుఁడు.

వీతరాగుఁడు, సం. వి. అ. పుం: చూ, బుద్ధుఁడు.

వీతసము, సం. వి. అ. పుం. ప్రబ్బలి*: చూ, సహస్రవేధి. 2.

వీతసి, సం. వి. ఈ. స్త్రీ.—వై.—

వీతి, సం. వి. ఇ. స్త్రీ. 1. చూలుపడుట; 2. జిగి: చూ, వెలుతురు. 1; 3. తిండి: చూ, సాపాటు; 4. పరుగు: చూ, సంచారము (ప్రధావనము); 5. పోక: చూ, సంచారము; 6. క్రొవ్వు: చూ, హామిక; 7. గుఱ్ఱము: చూ, హయము. (పుం. అనికొందఱు).

వీతిహోత్రుఁడు, సం. వి. అ. పుం. 1. అగ్ని: చూ, వహ్ని. 1; 2: చూ, సూర్యుఁడు.

వీతుఁడు, సం. వీణ శాంతుఁడు: చూ, సహనుఁడు.

వీతెంచు, దే. అ. క్రి: చూ, విసరు. 6. (స్వార్థమున తెంచు.)

వీది, వై. వి.=వీథి. ఇండ్లవరుసల రెంటికి నడిమి త్రోవ, చనుప: చూ, మార్గము. 1;

వీధి, సం. వి. ఇ, ఈ, స్త్రీ. (వీథి)=వీది. 1: చూ, వీది; 2. ఇండ్లవరుస; 3. వరుస: చూ, శ్రేణి. 1; 4. రాజమార్గము: చూ, మార్గము. 1; 5. అంగళ్లవాడ: చూ, మార్గము. 1; అం. 6: చూ, దశరూపకముల లక్షణములు. (కథ కల్పితము. ధూర్తవిటుఁడు నాయకుఁడు, పూర్ణశృంగారము ప్రధానరసము. కైశికివృత్తి. ఏకాంకము. ముఖనిర్వహణముల సంధులు. దయ, హాస్యము, నిర్మోక్తి యుండును.)

వీధిసారథి, సం, వి. ఇ. పుం: చూ, శివుఁడు.

వీధులయందు నీళ్లను జల్లించుట, అం: చూ, శోభనములు.

వీధ్రము, సం. వీణ. గరగరికైనది; చూ, శోభితము.

వీనిచ్చు, దే. స. క్రి: చూ, వీను. 2.

వీనియ, వై. వి.=వీణా (రూ-వీనె): చూ, వీణయ. 4. ఆ. 3.

వీను, దే. వి. 1. చెవి: చూ, శ్రోత్రము. 1; 2. ప్రసిద్ధి: చూ, సంభావన. 3.

వీనుమిగులు, దే. అ. క్రి. ప్రసిద్ధికెక్కు. పాండు. 3, అ. 132: చూ, వెలయు. 4.

వీనులకంటి, దే. వి: చూ, సర్పము. వీలా. 2, అ. 37.

వీనులపండువ, జా. చెవుల కింపుగానుండునది. "వీనులకుఁ బండువసేయు" (కవికర్ణ రసాయనము.)

వీనులు చిల్లులువోవుట, జా: చూ, చెవులు చిల్లులువోవుట.

వీనె, వై. వి.=వీణా: చూ, వీణ. (రూ-వీనియ.)

వీప్స, సం. వి. ఆ. స్త్రీ. లిప్స, ఒకటి వెనుక నొకటి వ్యాపింప నిచ్ఛ: చూ, వాంఛ.

వీయము, దే. వి: చూ, రూ-వియ్యము. 1-2.

వీయె, దే. వి. రూ-లీయె. పోఁకచెక్క. (ఆంధ్ర. పదా. 6-68: చూ, పోఁక. ౯.

వీర, సం. వి. అ. స్త్రీ. 1. మగఁడుఁ గొడుకులును గల ఆఁడుది: చూ, స్త్రీ; 2. కల్లు: చూ, సుర. 2: 3. కైలాస పర్వతము: చూ, హిమాలయము (పర్వతము. ౯.)

వీరంధరము, సం. వి. అ. పుం. 1. నెమలి: చూ, శిఖి. 2; 2. వీరంధరమనునది: చూ, హ్రాదిని (నది); 3. పులుల జగడము: చూ, హారము. 2. (యుద్ధము); 4. తోలుతోఁగప్పినది.

వీరకత్తియ, వై. వి. (వీరము+కత్తియ) రూ—వీరకత్తె. నీలా. 3, అ. 87; చూ, వియ్యంకురాలు.

వీరకత్తె, వై. వి: చూ, రూ-వీరకత్తియ.

వీరకము, సం. వి అ. పుం. 1: చూ, వస్త్రము; 2: చూ, చాఁప. 1; 3. వీరకమనుదేశము: చూ, సీమ. (1) (దేశములు); 4. గుడ్లగూబగ్రుడ్డు: చూ, సకినంపుఁబులుఁగు; 5 తాఁబేలు: చూ, వృత్తము. 4.

వీరకాఁడు, ద్వ. వి: చూ, వియ్యంకుఁడు. నీలా. 3; అ. 87.

వీరజయంతిక. సం. వి. అ. స్త్రీ. యుద్ధమునందలి వీరుల నృత్యము: చూ, వ్యంజికము. 1.

వీరడి, దే. వి. తిక్క: చూ, వెఱ్ఱి 1.

వీరణము, సం. వి. అ. న. 1. ఆవురుగడ్డి*: చూ, తృణము. 1; 2.=వీరాణము: చూ, వీణ; (వీరణము వైకృతమని కొందఱు.)

వీరణి, సం. వి. ఈ. స్త్రీ. కంఠము మొదటిగుంట, (చూ, వావిక.)

వీరతరము, సం. వి. అ. న. 1: చూ, వీరణము. 1.*; పుం. 2: చూ, బాణము. 1.

వీరతరువు, సం. వి. ఉ. పుం. 1. ఏఱుమద్ది*; చూ, సాలము; 2. క్రకరము*: చూ, వెణుతురు.

వీరతాయెత్తు, వా. మి. వి. వీరులబిరుదుగా కట్టుకొనెడుతాయెత్తు.

వీరతృణము, సం. వి. అ. నఃచూ, వీరతరము. 1. *.
వీరధన్వుఁడు, సం. వి. అ. పుంఃచూ, మన్మథుఁడు.
వీరపత్ని, సం. వి. ఈ. స్త్రీ. వీరునిభార్యఃచూ, సహధర్మిణి (భార్య.)
వీరపాణము, సం. వి. అ. న. రూ-వీరపానము. యుద్ధమునకు మొదటగాని కడపటగాని వీరులు కల్లుత్రాగుటఃచూ, సరకము. 2.
వీరపుష్పి, సం. వి. ఈ. స్త్రీఃసింధూరి *.
వీరభద్రపల్లెరము, వా. మి. వి. మిక్కిలిపెద్ద పల్లెరముఃచూ, హరివాణము (పాత్రము. 6-౨౧-౩౧.)
వీరభద్రుఁడు, సం. వి అ. పుంఃభద్రుఁడు, వీరుఁడు, వీరేశ్వరుఁడు. తద్వి. ౧. ఏకాదశ రుద్రులలోనొకఁడు; ౨ వీరభద్రుఁడను ప్రమథుఁడు.
వీరభద్రము, సం. వి. అ. పుం. 1. అశ్వమేధ యాగపు గుఱ్ఱముఃచూ, హయము; 2. అవురుగడ్డి*: చూ, హరిత (తృణము. 1); 3. చూ, శ్రైష్ఠ్యము; 4 అతిశయముఃచూ, హెచ్చు. 2.
వీరమద్దియలు, వై. వి. బ. = వీరముద్రిక - వీరమర్దళ - వీరమధ్య. (రూ-వీరమద్దెలు-వీర ముద్దియలు-వీరముద్దెలు.) 1. శత్రువీరుల పేళ్లు నడుమఁజెక్కి తూరులు బిరుదుగా కాలి వ్రేలిని ధరించెడు ముద్రికలుఃచూ, భూషణము. 2-౧౦-(౧౦); 2. స్త్రీలు కాలిపెద్దవ్రేలిని ధరించెడు ముద్రికా విశేషము. య. 4,ఆ.90: చూ, భూషణము. 2-౧౦-(౧౦).
వీరమద్దెలు, వై. వి. = —వై.—
వీరమధ్యములు, సం. వి. అ. న. బ. = వీరమద్దియలు.—వై. —(2వ అర్థమునకు.—ఉ. హరి. 5, ఆ. 19.)
వీరమర్దళము, సం. వి. అ. న. = —వై.—
వీరము, సం. వి. అ. న. 1. కుంకుమపువ్వుఃచూ, వహ్నిశిఖము. 1; 2. పులికడుగుఃచూ, శుక్తము.1; విణ. 3: చూ, శ్రైష్ఠ్యము; అం. 4: చూ, రసములు; 5: చూ, రసదృష్టులు; 6: చూ, ఆగమములు. (చూ, ఉపవిద్యలు 11-౧.); 7: చూ, తానములు (రి-ధ-హీనతానములు.); వై. వి. (1): చూ, రూ-బీరము.
వీరముద్దియలు, వై. వి. బ. = వీరముద్రికఃచూ, రూ-వీరమద్దియలు. (2వ అర్థమునకు.— నై. 6, ఆ. 44.)
వీరముద్దెలు, —వై.—
వీరముద్రిక, సం. వి. ఆ. స్త్రీ. = వీరముద్దియ. —వై.—
వీరముష్టి, సం. వి. ఇ. పుం. 1. కోమట్లను యాచించుకొని జీవించెడు బిచ్చగాఁడు; వా. 2. వీరభద్రోత్సవమునందు భక్తితో తన నైపుణ్యమును జూపు ఒక తెగవాఁడు.
వీరరేణువు, సం. వి. ఉ. పుంఃచూ, వృకోదరుఁడు.
వీరవిక్రమము, అం. చూ, జన్యతాళములు (తాళప్రాణకళా భేదము.)
వీరవృక్షము, సం. వి. అ. పుం. 1. ఏఱుమద్ది*: చూ, వీరతరువు. 1; 2. వల్లయిరుగుడు*: చూ, శింశుప; 3. జీడి*: చూ, స్రోటశోఫ; 4. మహాశతావరి*: చూ, శతమూలి; 5: చూ, స్వాదురస. 1. *;6. క్షీరకాకోలి*:చూ, సుమంగళ; 7: గృహకన్య. (తె)— కలబంద–కలుబంద *
వీరవైష్ణవుఁడు, సం. వి.అ.పుం. విష్ణుభక్తులలో నొకతెగవాఁడు.
వీరశైవుఁడు, సం. వి. అ. పుం. శివభక్తులలో నొకతెగవాఁడు.
వీరసువు, సం. వి. ఊ. స్త్రీ. వీరునిఁగన్నతల్లిఃచూ, సవిత్రి. 1. (ఇదె వీరమాత).
వీరసైన్యము, సం. వి. అ. పుంఃచూ, వెలుల్లి*.
వీరస్కంధము, సం. వి. అ. పుం. దున్నపోతుఃచూ, సైరిభము (మహిషము.)
వీరహుంకారము, సం వి.అ. పుం. ఉఱుముఃచూ, స్వరము. 2.
వీరహుఁడు, సం. వి. న్. పుం. ఉత్సర్గేష్టినిఁజేసి గార్హపత్యాగ్నిని విడిచినవాఁడు. [కాదహ్నుము.
వీరాఖ్యము, సం. వి. అ. పుం. తీఁగెకానుగు*ఃచూ,
వీరాణము, వై.వి. = వీరణము. డంగురముఃచూ, వీణ.1-౩౬.
వీరాయితము, సం. వి. అ. న. పురుషాయితముఃచూ, సంయోగము.
వీరాశరిసనము, సం. వి. అ. న. రూ-వీరాశసనము. భయంకరమైన యుద్ధభూమిఃచూ, హరిప్రియ 2 (భూమి. 1).
వీరాశసనము, —వై.—
వీరాసనము, సం. వి. అ. న. 1. దేవిమీఁదను అనుకొనక కూర్చుండుటఃఅంకబంధముఃచూ, ఆసనములు; 2. రాత్రి పూఁట కత్తిచేతఁబట్టుకొని హెచ్చరికతోఁ గావలియుండుట.
వీరుఁడు, సం. విణ. 1. పోతరిఃచూ, శూరుఁడు; 2: చూ, శ్రేష్ఠుఁడు; 3. చూ, వీరభద్రుఁడు.
వీరుధము, సం. వి. ధ్. స్త్రీ. 1. రూ-వీరుత్తు, పల్లరము. తద్వి.— పొదకు. - అస్కంధము, అస్తంభము, ఉష్ణిక, కందళి, కక్షము,గుల్మము, గుచ్ఛకము-గుచ్ఛము,స్తంబము-(తె.)–ఈరము - ఈఱుము - ఈఱుమి - ఈరాలు, గుండు, చిట్ట-జిట్ట, చెట్టు, జీఱు, జొంపము, డొంక, తుప్ప, పుట్ట, పొద, పొదరు. తద్వి.- కాసమర్దము. ("చూ, వృక్షము."); 2. చిగురుఁగొమ్మఃచూ, శాఖ. 1; 3. తీఁగెఃచూ,వృక్షము.
వీర్యజనక, సం. వి అ. స్త్రీఃపంపర. (మి.)-పంపరవనప.*
వీర్యము,సం.వి.అ.న.1: పరాక్రమము,ఱుఃచూ,శౌర్యము2.చూ, రేతస్సు.1; 3. తేజముఃచూ. వెలుతురు. 1; 4. ప్రభావముఃచూ, శక్తి 1; అం. 5: చూ, గుణములు.
వీవీఁడి, దే. విణ. 1: చూ, రూ-వేవీఁడి. 1; 2. అవివేకిఃచూ, స్తబ్ధుఁడు; 3. వెఱ్ఱిదిఃవెంగలి-వెంగళి-వెకలి-వెక్కలి-వెడఁగు, వేవీఁడి.
వీలు, దే. వి 1. అనుకూల్యముఃచూ, స్నేహము. 1; వా. 2. (మాటలాడుటలోని చమత్కృతిలోవగువాని యందుండు) క్రమము; విణ. 2. అనుకూలము; అ.క్రి. 3. ఉపయోగించు. వై. 6. ఆ 197 చూ, వినియోగించు.
వీలుపడు, ద్వ. అ. క్రిఃచూ, సరివడు.
వీవ, అం. చూ, ఉపవీతములు.
వీవధము, సం. వి. అ. పుం. 1. కావడిఃచూ,స్కంధాటిక; 2. త్రోవఃచూ, నృతి. 1. (మార్గము 1.); 3. ఐరువుఃచూ, రూ—వివధము. 3.

వీవన, వై. వి. = వ్యజన (దే. అని శ. ర.) రూ- వీవెన: చూ, సురఁటి. కళా. 8, ఆ 227
వీవలి, దే. వి. గాలి: చూ, వాయువు.
వీవెన, వై. వి. = : చూ, రూ-వీవన.
వీసబడి, దే. వి. (వీసము + బడి) గ్రామమునందు భాగప్రకారము గలిగిన భూస్వాతంత్ర్యము.
వీసము, దే. వి. రూకలో 1/16 భాగము.
వీసర, ద్వ. వి. (వీసము + అర) రూ-వీసరము. కొఱత: చూ, వెలితి.
వీసరపడు, ద్వ. అ. క్రి: చూ, వ్యర్థమగు.
వీసరపోవు, —వై.—పర. 4, ఆ. 216.
వీసరవోవు, —వై.—
వీసరము, ద్వ. వి: చూ, రూ-వీసర.
వీసియ, వై. వి. రూ-వీసె. 1/8 మణుగు, 120 తులములు, నలుబది పలములు.
వీసె, వై వి.—వై.—

వు

వు, దే. అవ. 1. నామపదముల మీఁదను, క్రియాపదముల మీఁదను వచ్చెడు ప్రత్యయము. "విష్ణువు" "వచ్చుచున్నావు" మొ; వా. 2. పదాదినిషిద్ధాక్షరములలో నొకటి: చూ, శ. 5 (రూ-వూ.)
వుచ్చు, వా. అ. క్రి: చూ, రూ-పుచ్చు, 5. (అప్ర.)

వూ

వూ, వా. అప: చూ, రూ-వు. 2.

వృ

వృంత, అం: చూ, వృత్తము. 1. ("న-న-స- గగ. 9 యతి. 11. ఛందస్సు.")
వృంతపుష్పకము, సం. వి. అ. పుం: చూ, వసంతకడిమి *.
వృంతము, సం. వి. అ. న. 1: పింగ, ప్రసవ బంధనము, బంధనము. (తె.):— కాండ, కామ తొడిమ - తొడిమె, బొండిగ. తద్వి.—(తె.): గజికమ్మ, గరిగమ్మ, ముదురుకమ్మ; 2. చూచుకము: చూ, స్తనము; 3. ఘటోదకధార; 4. ధార, అంచు.
వృతాంకము, సం. వి. అ. పుం. నీరువంగ *: చూ, వార్తాకము.
వృతధూపము, సం. వి. అ. పుం. కృత్రిమధూపము: చూ, వాసన. 1-ఎ.
వృతధూమకము, సం. వి. ఆ. పుం. కటుపత్రము, పప్పణము-పర్పటము-పర్పణము, ఘృతధూపకము. (తె.) పాపట *.

వృకము, సం. వి. అ. పుం. 1: అభరుక్కు, అరణ్యశునకము, ఈహామృగము, కోకము, తస్కరము, సాలావృకము, (తె.):— అడవికుక్క, గొఱియలసూఁడు, తోఁడెలు-తోఁడేలు-తోఁడేలువు, మేఁకతిండి. ("చూ, సాలావృకము.") 2. కుక్క: చూ, శునకము; 3: చూ, వృక్క. (ఇదెకడుపులోని జఠరాగ్ని అనికొందఱు; 4. దుందిలము *: చూ, శోణకము *.
వృకి, సం. వి. ఈ. స్త్రీ. పాఠ *: చూ, విద్ధకర్ణి.
వృకుఁడు, సం. వి. అ. పుం. 1: చూ, సూర్యుఁడు; 2. పెద్ద కడుపువాఁడు: చూ, ప్రేఁకటివాఁడు (లంద); 3. దీనుఁడు: చూ, వెఱపరి.
వృకోదరుఁడు, సం. వి. అ. పుం: కటవ్రణుఁడు, కిర్మీరజిత్తు, కిర్మీరభిత్తు, కిర్మీరసూదనుఁడు, కీచకజిత్తు, కీచకభిత్తు, కీచకారాతి, కీచని సూదనుఁడు, గుణకారుఁడు, గుణుఁడు, జయంతుఁడు, జరాసంధజిత్తు, డ, నాగబలుఁడు, బకజిత్తు, బకవైరి, భీమసేనుఁడు, భీముఁడు, వల్లవుఁడు, వీరరేణువు, సామీరి, హిడింబజిత్తు. (తె)- కరువలిపట్టి, గాడుపుఁబట్టి (గాడువుచూలి, గాలిచూలి), తెమ్మెరకొడుకు, తోఁడేటి కడుపు మేటి, వడముడి, వలిమొలక, వినుమనుమఁడు ("చూ, హిడింబజిత్తు.")
వృక్క, సం. వి. అ. స్త్రీ. 1. (రూ-వృకము-వృక్కము— వృక్య-వృక్యము- బుక్క- బుక్కము, వృత్తు) శ్వాతాదుల యందు ప్రసిద్ధమైన శ్రేష్ఠ మాంసము, అగ్రమాంసము; 2. దంతి *: చూ, విశల్య. 4, వా; 3. మూత్రపిండము: రూ- వృక్కము- వృక్య.
వృక్కము, సం. వి. అ. పుం. న.—వై.—
వృక్ణము, సం. విణ. 1. విటికినది: భుగ్నము. రుగ్ణము-రుగ్నము; 2. కోయఁబడినది: కృత్తము, ఛాతము, ఛితము, ఛిన్నము, దాతము, దితము, లుప్తము, లూనము. తద్వి.—ఁ. చినిఁగినది.- (తె.)- చింపి; ౨. నఱకఁబడినది.—ఆస్ఫోటితము, ఉద్ఘాటితము, ఖండితము, ఛేదితము, నికృత్తము, భేదితము, ముషితము, వర్ధితము, విచ్ఛిన్నము, వృత్తము.
వృక్య, సం. వి. అ. స్త్రీ: చూ, వృక్క. 1—3.
వృక్షకము, సం. వి. అ. పుం. 1: చూ, సురపాది * న; 2. కర్కాటకశృంగిపండు.
వృక్షధూపము, సం. వి. అ. పుం. దేవదారుబంకతోఁజేసిన ధూప ద్రవ్యము: శ్రీవాసము, శ్రీవేష్టము. (చూ, రాజార్హము.)
వృక్షప్రధానిక, సం. వి. ఆ. స్త్రీ: చూ, సురలి *.
వృక్షము, సం. వి. అ. పుం. (ఛేదింపఁబడునది.): 1—అంఘ్రిపము, అగమము, అగము, అద్రి, అనోకహము, అవని (నీ)రుహము, కరద్రుమము, కరేరువు, కుజము, కుటము, కుటి, కుఠి, కుఠము, కుఠాటంకము, కుఠారము—కుఠారువు, కుబ్జకము, కుబ్జము, కోట్టారము, క్ష్మ, క్షితిరుహము, క్ష్మాజము, చంకరము-చంకురము, జర్ణము, తరము, తరువు, ద్రుమము, ద్రువు, నగము, పలాశి, పాదపము, ఫలవంతము, ఫలి, ఫలితము, ఫలినము, ఫలిని, భూజము, భూరుహము, మహీరుహము, వనస్పతి, విటపి, విష్టరము, విష్టి, శాఖి, శిఖరి,

శిఖి, శృంగి, సౌలము, స్థిరము. (తె. ప.):—కొయ్య, చెట్టు, పుడమిపుట్టు, మాఁకు-మ్రాఁకు, మాను-మ్రాను. ("చూ, స్థిరము. 2.") తద్వి.— ౧. సంజీవకరణి, సంధానకరణి, విసల్యకరణి, సౌవర్ణకరణి; ౨. ఓషధి. (తె)-చెట్టు, మందాకు, మూలిక; తద్వి.- (౧) పుంగవము; (౨) (తె.)-పరిపట్టము (౩)(తె.)-పులిచెవులాగు; (౪)(తె.)-పుల్లెన; ౩. పొదకు:- (చూ, వీరుధము. 1.); ౪. కొమ్మలులేని చెట్టునకు:-కీలము, ద్రుమము-ద్రువు, ద్రువము, శంకువు, స్థాణువు. (తె)—కొఱడు, మొద్దు, మొరడు, మోఁట, మోటు మోడు-మ్రోడు; ౫. బోదెలేని చెట్టునకు:-అస్కందము, విటపము, విస్తారము; ౬. గొడ్డుచెట్టునకు:-అవకేశి; ౭. అంఘ్రిస్కంధము:-(తె.)-చెట్టు మొదలు; ౮. అంకురమునకు:- (చూ, మొక్క. 1.); ౯. వృక్షాదుల సంతతికి:— (తె.)-పిల్ల. ౧౦. అవంధ్య: ఫలేగ్రహి. (తె.)—పండ్లమ్రాఁకు; ౧౧. పూవక కాచెడు చెట్టు:-వనస్పతి; ౧౨. తీఁగెకు:- కర్కాటకి, గర్మ్మత్తు, దీవము, ప్రతతి (ప్రతిత-ప్రతతి—పతతి), లత, లతిక, వల్లరి, వల్లి. (తె.)-తివ్వ-తీఁగ--తీఁగియ-తీఁగె--తీవ-తీవియ—తీవె; ౧౩. తీఁగజాతులు:-ఇరావతి, ఉదుంబరావతి, కక్షము, కట్వి, కటుతుండి, కదంబి, కాండీరము; కాకాంద, దేవదాలి, మహా జ్యోతిష్మతి, లమ, లవలి, వింధ్య. (తె.)-ఇసుకబేలు, నిమటాయి, పెంకి, చిక్కుడు కుటుంబము, (౧) ఎక్కుడుఁదీఁగెకు:-లత-లతిక; (౨) చుట్టచుట్టుకొని యెదిగెడు తీఁగెకు.-లత-లతిక; (౩)పెనఁగొన్న తీఁగెకు:-ప్రసువు, లతాప్రతానని; (౪)సానుల ముంగిట మొలచినతీఁగెకు:—కుతీ్కలము; (౫) పుష్పించిన తీఁగెకు:-కణీచి-కణీచి. (చూ, లత.); (౬) పూలచెట్టునకు:-సురంగము; ౧౪. శాల. (తె.)—పేరుటురము, పేరెద; ౧౫. సంస్కృతములో వాడఁబడు గొన్నిరకములచెట్లు:— అలసము, ఉన్మత్తము, ఋషభము, కంచుకి, కంటలము, కటుపత్రిక, కనీయసి, కపిత్థపర్ణి, కరాళికము, కరణి-కరుణి, కర్కటము, కర్మరంగము, కవాటవ్రకము, కవిక, కారి—కార్య, కాలంకతము, కిలాసఘ్నము, కీచకము, కీరకము, కీలసంస్పర్శము, కుజము, కుబ్జకము, కులాహకము--కులాహలము, కేముకము, క్షితిరుహము, గజారి, గవేళక, గుల్మిని, చర్పటము, చికురము, జీవంజీవము, పృథివీపతి, పేచిక, మహిషి, మేఘనాదము, వరాపర (చూ, భండీరము. 2.) రత్నపురుష, వరవర్ణిని, విద్రుమము, వృషభము-వృషము, సదాముత్తె, సిందూరపుష్పి ఇత్యాది, ౧౬. తెనుఁగున వ్యవహరింపఁబడు కొన్ని రకములచెట్లు:—అంకెన, అగంఢపాకు, అబ్బెంద, అయిలారము-ఐలారము, అల్లి, ఆడాలు, ఇబ్బెడ, ఉట్లబొద్ది, ఉల్లంగి, ఉవ్వ, ఊకనబొడ్డు, ఊటబుడ్డిచెక్క, ఊటి, ఊవ, ఎంగున, ఎద్దుమ్రుబ్బె, ఎనుపమోఁకాలు, ఏద, ఒడదామర, ఒద్ది, ఒలిదామర, కబ్బెపాఁవర, కన్నెకోమలి, కాజి, కుందెన, కొమ్మనగోర, కొల్లి, గంపెకామ, గబ్బిస, గావుకోడి, గుంపెన, గున్న, గుబ్బిరి, గ్రాఁజి, చీకిరేను, చెక్కచెట్టు, చందుగు, చుక్కకూర, చుక్కలి, చౌకుచెట్టు, టిల్ల-టిళ్ల, జిన్న-దిన్న, తమ్మి, తొండ్లి, నాగదాళి, నిరుకడము, నీరిజి, నీరుపాది, నూఁక, నెక్కెర, పబ్బెడ, పరిమికంప, పలుమేరు పూరుదొన్నె, పూలి, పెక్కిలి, పెద్దాకుచెట్టు, పొత్రపేను, పొడపత్రి, పోతరి, బందారు, బిగిస, బరగడము, బాఁపనబూరి, బాదము-బాదాము-అడవిబాదము, బొప్పాయి-బొబ్బాయి, (మదనానబ), మంద్ర, మడకట్టి, మడ, మాడ్పు, మిరెపకాంద్ర, ముక్కిడి, ముక్కుదాడిమ, ముక్కుమొంగర, ముగ్గ, మొనకట్టు, మోవి, రోవి. ౧౭. (సం.)-ఓషధి. ఋషభము, (తె.)-ఱాతినార-ఱాతిపాఁచి, వల్లరసి, విసపాల, సుంకేసలము మొదలగునవి లెక్కకు మించియున్నవి. ("చూ, స్థిరము. 2.")

వృక్షరుహ, సం. వి. ఆ. స్త్రీ: చూ, వృక్షోదని*.

వృక్షవాటిక, సం. వి. ఆ. స్త్రీ. 1: చూ, వనము. 2-ఙ, 2: చూ, వనము. 2-ఘ.

వృక్షోదనము, సం. వి. అ. పుం. 1: ఖటము, అశ్మకుట్టకము, టంక-టంకము, కాశ్మీరము, కూటము, వృక్షోదనము శంకుల, (తె.)—ఉలి, ఉలిమి, కానెయులి, ఱాతియులి. తద్వి.—౧: (సం.)—వత్రపరశువు, వృశ్చినము (తె)—చీరణము—చీర్ణము; ౨. (తె)-రేకచీరణము; ౩.(తె.)-గోరుచీరణము; ౪. (తె)పొట్టింపుచీరణము: ౫.(తె)-అకురాయి; ౬.టంక-టంకము; ౭. (తె.)-పొడసుత్తె; ౮. అల్పశంభళికి:-తాడము. [తె.]-సుత్తియ-సుత్తె; ౯. [చూ, వృశ్చినము] ["చూ, సుత్తె"]; ౧౦. ఒకానొకఉలి:- ఉలి-రూ-ఉలిమి, 2. రావి*: చూ, శ్యామలము. 2.

వృక్షోదని, సం. వి. ఈ. స్త్రీ: రూ-వృక్షోదిని. అంధగుహూచి, కాకరుహా, కామిని, కామవృక్షము, కోమలవల్లిక, గంధమాదని, జీవంతి—జీవంతిక, పరాన్నభుక్కు, వంద (వందక-వందాకము-వందాకి, వందారము), వృక్షరుహ. (తె.):- ఐదనిక - ఐవనిక - నదనిక, వదియ - వదె, తద్వి.- (తె) ఱాతిబదనిక*.

వృక్షాధిరూఢము, అం. 1: చూ, జాతస్మరాలింగనములు; 2: చూ, ఆలింగనములు.

వృక్ష్మము, సం. వి. అ. న. చింతవండు: చూ, శుక్లిక.

వృజినము, సం. వి. అ. న. 1. (శిష్టులచేత వర్జింపఁబడునది.): అశుభము, అంకము, అంహస్సు, అకము, అఘము, అతిసర్జనము, అపుణ్యము, అగము, ఏనము-ఏనస్సు, కక్షము, కణ్వము, కదనము, కర్బురము—కార్బురము, కలనము, కల్కము, కలుషము-కల్మషము-కల్మాషము, కాలుష్యము-కుల్మషము - కిల్బిషము, కష్టము, కిణ్వము, కిల్కము, కూటము, కృఛ్రము, కృష్ణము, ఖలము, తూస్తము, దురితము, దుష్కృతము, దోషము, వంకము, పాతకము, పాపము-పాప్మము, ప్రత్యవాయము, వ్యసనము, శల్యము, హింస. (అవ్య):—కు. (తే. వ):— అక్కసము, కలంక-

కలంకు- కళంకు, కలఁక - కలగుండు, కలగుడు; కలచ-కలుచ, కసటు, కావలము. కీడు, కొడిమె, కొఅగామి, కొల, గోసు, దొసఁగు-దోసఁగు, దోసము, నెరసు నేరమి, ప్రావ. తద్వి.—ంఃచూ, మహాపాతకములు. (మఱియు).—కన్నము, పాతకము, ప్రదోషము; ౨. పాపముగలది. (విణ).—కష్టము, కావాళము. ౩. పాపసమూహము: ఏనో నికురుంబము; వనౌఘము, పుం. 2. క్లేశము: చూ, శోకము: విణ ౩. వక్రము: చూ, వేల్లితము. 2.

వృణుతేహివిమృశ్యకారిణం గుణలుబ్ధాస్స్వయమేవసంపదః, న్యా. విమర్శించికార్య మాచరించువానిని సంపదలు వరించును.

వృతి, సం. వి. ఇ. స్త్రీ. 1. వరించుట: వరణము, వరము; 2. చుట్టువేసినవెలుఁగు: చూ, వెలుఁగు; ౩. చుట్టుట: చూ, వేష్టనము. 1. వృతుఁడు. సం. విణ. వరింపఁబడినవాఁడు.

వృత్త, అం; చూ, వృత్తము. 1. ("న-స-త-గగ. 7. యతి. 11. ఛందస్సు.")

వృత్తకంటకము, సం. వి. అ పుం: చూ, విరజాజి *.

వృత్తకర్కటి, సం. వి. ఈ. స్త్రీ. కరుబూజా దోస *: చూ, హరివాలుకము.

వృత్తచటకము, సం. వి. అ. పుం. ఒక ఱరఁబిచ్చుక: చూ, శకుంతి (పిచ్చుక.)

వృత్తపత్రము, సం. వి. అ. నః (తె.)- వన్నెవెదురు*.

వృత్తపర్ణము, సం. వి. అ. నః (తె.)— ఆకుమడుపు, మడుఁగు, మడుపు.

వృత్తపర్ణి, సం. వి ఈ. స్త్రీ తెల్లజనుము*: చూ, శణము.

వృత్తపుష్ప, సం. వి. ఆ. స్త్రీ. కదళి*: చూ, రంభ, 2.

వృత్తప్రాససీసము, అంః చూ, వృత్తము, 1. (సీసపద్య భేదము:- "ప్రతిపాదమునను రెండవ యక్కరము ఒకటిగా నుండి వృత్తమునకు ప్రాసమున్నట్లే యుండునది."

వృత్తమల్లిక, సం. వి. ఆ స్త్రీ. బొడ్డుమల్లె*: చూ, హసంతి. 2.

వృత్తము, అం. (విశేషాంశములకు అప్పకవీయములోని ళ. ఆ. 216-217-218-219 మున్నగు పొరటఁ (జూడుము) 1, పద్దియము-పద్దె-పద్దెము, పద్యము: చూ, శ్లోకము. (చూ, ఛందస్సులు.) (పద్యపాదమునకు.—చరణము, పదము), తద్విశేషములు.— వృత్తాదులు:- అంబురుహము రూ-అంబువు అక్కర, అపరాజితము. అలసగతి, అశ్వగతి. అశ్వలలిత, అష్టమూర్తి, అష్టదళపద్మబంధము, అసంబాధ, ఆపాతలిక, ఆర్యాగీతి, ఇంద్రవంశము, ఇంద్రవజ్ర, ఇల, ఉపేంద్రవజ్ర, ఉపజాతి, ఉత్సుకము, ంఉపస్థితము ంఉపస్థితము(శిఖండివిరుతము), ఉత్పలమాల, ఉత్సాహ, ఉపచిత్ర, ఉద్ధతము, ఉత్కళిక, ఉద్గీతి, ఉపగీతి, ఉదీచ్యవృత్తి, ఏకరూప, ఏకాక్షరి, ఏకపాది, ఔపచ్ఛాందసము, కంకణబంధము, కందము, కనకలత, కన్య, కమలనగీతి, కమలవిలసితము, కరిబృంహితము, కర్ణాటచతుష్పద, కలితాంతము, కవికంఠభూషణము, కవిరాజవిరాజితము, కాంతి, కుండలినాగబంధము, కుమారలలిత (లలిత), కుసుమవిచిత్రము, కుసుమితలతావేల్లిత, కేతుమతి, కౌముది, క్రౌంచపదము, క్షమ, క్ష్మాహారము, ఖచరప్లుతము, ఖడ్గబంధము, గజవిలసితము, గుచ్ఛబంధము, గోమూత్రికాబంధము, చంచరీకావళి, చంద్రకళ, చంద్రరేఖ, చంద్రవదన, చంద్రవర్త్మ, చంద్రశ్రీ, చంద్రిక, చంపకకేసరి, చంపకమాల, చంపకమాలి, చక్రబంధము, చక్రవాళము, చతుర్విధకందము, చతుష్పద, చపల, చారుహాసిక, చిత్రపదము. చిత్రబంధము, జఘనచపల, జలదము, జలధరమాల, జిలోద్ధతగతి, తనుమధ్య, తన్వి, తరలి, తరళ, తరువోజ, తురగము, తురగవల్గనము, తేటగీతి, తోటకము, తోదకము, త్రిపదత్రిభంగి, త్ర్యక్షరి, దండకము, దక్షిణాంతిక, దోధకము, ద్రుతవిలంబితము, ద్విపద, ద్విరదగతి, ద్వ్యక్షరి, ధరణి, ధరణిధరగతి, ధవళము, ధృతమధ్య, నంద, నందిని, నదీప్రఘోషము, నర్కటము, నలిని, నవనందిని, నాగరము, నారాచము, నారీ,నారీసుతము, నిరోష్ఠ్యము, నిళ,వంచ చామరము, పంచదళ, పంక్తి, పణవము, పదభ్రమకము, పద్మకము, పద్మనాభము, పద్యభ్రమకము, పథ్యాకందము, పరాంతిక, పరావతి, పవడగీతి, పాలాశదలము, వృథ్వి, ప్రగుణ, ప్రభాకలిత, ప్రభాతము, ప్రభువృత్తము, ప్రమాణి, ప్రమితాక్షరము, ప్రముదితవదన, ప్రవర్తక, ప్రహరణకలిత, ప్రహర్షణి, ప్రహేయము. ప్రాచ్యవృత్తి, ప్రియంవద, ప్రియకాంత, ప్రీతి, ఫలసదనము, బంధురము, భద్రకము, భాస్కరవిలసితము, భుజంగప్రయాతము, భుజంగ శిశురుతము, భుజగవిజృంభిత, భూతిలకము, భూనుతము, భోగివిలసితము [విలసితము], భ్రమరవిలసితము, మంగళమహాశ్రీ, మంజరి, మంజుభాషిణి, మందాక్రాంతము, మణిగణ నికరము, మణిదీపిక, మణిభూషణము, మణిమాల, మణిరంగము, మత్త, మత్తకోకిల,ముత్తమయూరము, మత్తహంసిని, మత్తాక్రీడ, మత్తేభవిక్రీడితము, మదనదర్పణము, మదనవిలసితము, మదనవృత్తము, మద్రకము, మధుమతి, మధుర, మధురగతి, మధురాక్షర, మధ్యాక్షర, మనోజ్ఞ, మనోరమ, మనోహర వృత్తము, మయూరసారి, మలయజము, మహాక్షర, మహాస్రగ్ధర, మానిని, మాలికాచతుర్విధకందము, మాలికాబంధము, మాలికావృత్తము, మాలిని, ముఖచపల, మృగీ, మేఘవిలసితము, మేఘవిస్ఫూర్జితము, మేదిని, మౌక్తికమాల, రగడ, రతిప్రియము, రథగమన మనోహరము, రథోద్ధతము,రమణకము,రసాలి, రుగ్మవతి, రుచిరము, లయగ్రాహి, లయవిభాతి, లయహారి, లాక్షణి, లోల, వంశపత్రపతితము, వంశస్థము, వడిసీసము, వనమంజరి, వనమయూరము, వరాహము, వసంతతిలక, వసుధ, వసుమతి, వాతోర్మి, వారాంగి, విచికిలిత, విచిత్రము, విజయభద్రము, విజయమంగళము, వితాన, వితాళచతుష్పద, విద్యున్మాల, వినయ, విపుల, విభూతి, విమానము, వియోగిని, విలోమము, విశ్వదేవి, విషమగీతులందు నెత్తుగీతి, విషమసీసము, వీణారచనము, వృంత, వృత్త, వృషభగతి, వృత్తప్రాససీసము, వేగవతి, వైతాళీయము, వ్రీడ, శరభ

క్రీడ, శశివదన, శార్దూలవిక్రీడిత, శాలిని, శిఖరిణి, శుద్ధసరాటి, శ్యేని, శ్రీరమణము, శ్రీవృత్తము, షట్పద, సతి, సమగీతి, సమసీసము, సమాని, సరసిజము ౧, సరసిజము ౨, సర సాంకవృత్తము, సర్వతోభద్రబంధము, సర్వతఃప్రాస సీసము. సర్వలఘుసీసము, సాధ్వీవృత్తము, సావిత్రి, సింహరేఖ, సీసము, సుందరి, సుకాంతి, సుకేసరము, సుగంధి, సుమంగలి, సుముఖి, సురలత, సువాల, స్రగ్ధర, స్రగ్విణి, స్త్రీ, స్వాగతము, హంసమాల, హంసరుతము, హయప్రచారము, హరనర్తనము, హరిగతి, హరిణగతి, హరిణి, హలముఖి ఇత్యాది ("చూ, శబ్దాలంకారములు, హేతువు 2."); సం. వి. అ. న. 2. నడత: చూ, సమయము. 2; 3. జీవనము: చూ, స్థితి 5; పుం. 4: చూ, తాఁబేలు, వీణ, 5 = వట్ట - వట్టన - వట్టువ: కుండలము, నిస్త లము, పరిమండలము, వర్తులము; వలయము, వృత్తము. (తె.):- ఉంట - ఉండ-ఉండ్రము, గుండ్రము, గుడుసు, బటువు, బవిరి-బవ్వి, బిల్ల, బొండు, వట్ట-వట్టవ - వట్టువ, వై; తద్వి.- ౧: చూ, బింబము. ; ౨: (చూ, మాత్ర (1).; 3. వృత్తాంశమునకు.-మాత్ర; ళ: చూ, వఱదగుడి; 6. కొంచెము గట్టియైనది: చూ, వృత్తము. 10; తద్వి.- గట్టిదనమునకు.- ములుచఁదనము (చూ, బెడిదము. 5.); 7. కదచినది: ఉల్లంఘితము, భూతము; 8. చచ్చినది; చూ, సమాప్తము. 2; 9 (గుండెవలె) వట్టువయైనది: చూ, వృత్తము. 5; 10. మిగులగట్టిది:- వ్యాయతము: చూ, బెడిదము. 5; 11. చుట్టఁబడినది: చూ, సంవృతము. 2; పా. 12: (చూ, వృత్తము. 5.) ఇందలి శాస్త్రపరిభాషాపద ములు:- విశేషవృత్తము, పరివృత్తము, మహావృత్తము, అంతర్వృత్తము, నవబిందువృత్తము, అర్ధవృత్తము.)ఇత్యాది.

వృత్తములు, అం. 1: చూ, వృత్తము. 1: 2: చూ, జాతులు. 5—౧౪ పంక్తి.

వృత్తముస్తకము, సం. వి. అ. న. వట్టువముస్తె*: చూ, హరిత (చూ, ముస్తకము, తృణము. 1.)

వృత్తసంఖ్య, అం: చూ, షట్ప్రత్యయములు. ("ఈఛందంబు నందిన్ని వృత్తములు పుట్టెననుట. ఎన్నఁఛందంబున కడుగుదువో అన్నిగురువు లడ్డముగానిడి వానిక్రింద ౧-౨-౪-౮ ఇట్లు రెట్టించుచు వచ్చి తుదిసంఖ్యను రెట్టించఁగా వృత్తసంఖ్య వచ్చును.")

వృత్తాంతము, సం. వి అ. పుం. 1. వర్తమానము: చూ, సమాచారము. 2; 2. కథ: చూ, సమాచారము. 2; 3. అంతయు: చూ, సర్వము; 4 ఏకాంతము: చూ, నైగ. 2 (రహస్యము); 5. ప్రక్రియ: చూ, వ్యాపారము. 1; 6. ప్రస్తావము: చూ, శంసనము. 1; 7. ఉదాహరణము, ఉదాహారము—ఉదాహారము, ఉపన్యాసము. ఉపపత్తి, ఉపోద్ఘాతము, దృష్టాంతము, నిదర్శనము, ప్రామాణ్యము, వాఙ్ముఖము. (అవ్య.)—అథ, అథో. (తె.)—అచ్చు. కరి, గుఱి, చాటువ, తెలివిడి, తేఱుగడ.

వృత్తి, సం. వి. ఇ. స్త్రీ. 1. నడవడిక: చూ, సమయము. 2; 2. జీవనోపాయము: చూ, స్థితి. 5. (ఇది చతుర్విధము:— కృషి పాశుపాల్యము, వాణిజ్యము, సేవ); 3 వివరణ గ్రంథము చూ, కావ్యస్వరూపము; అం 4. అభిధాది:— అభిధ, లక్షణ, వ్యంజన (చూ, అభిధ) చూ, వృత్తులు; 5 కైశిక్యాది: చూ, వృత్తులు.

వృత్తిమంతము, అం. చూ, శస్త్రములు.

వృత్తులు, అం. 1. భారతి, సాత్వతి, కైశికి, ఆరభటి. (4. పీనివివరము లాయాపదములకడఁ జూడవలయును.); 2. మనుజ వృత్తులు:— (చూ, వృత్తి 2.)

వృత్యనుప్రాసము, అం: చూ, అలంకారము. 3. ("ఒకటి రెండు మూఁడు మొదలగు నక్షరములు సంఖ్యానియమము లేకుండఁ దిరిగి తిరిగి వచ్చుట. అనఁగా కడదాఁక నొకే యక్షరము వచ్చుట. ఉదా:— నందనందన వందనమిందు వదన" "అఖండ భూమండల ప్రచండ రిపుప్రకాండ వర కుండల" (ధర్మజరాజసూయము): చూ, శబ్దాలంకారము. (హేతువు. 2.)

వృత్రము, సం. వి. అ. పుం. 1. చీఁకటి: చూ, శ్యామిక. 1; 2. కొండ: చూ, హిమాలయము. (పర్వతము.)

వృత్రహాఁడు, సం.వి న్.పు. ఇంద్రుఁడు:చూ, సహస్రాక్షుఁడు.

వృత్రుఁడు, సం. వి అ. పుం. 1: చూ, శత్రువు; 2 అహి: చూ, సురారి. (రాక్షసుఁడు. 1.)

వృథ, సం. అవ్య,=విత—వితా. వృథాశబ్దమునకు తెనుఁగున హ్రస్వముగావచ్చిన రూపము: చూ, వ్యర్థము.

వృథా, సం. అవ్య =విత-వితా. —పై.— స్వా. 4, ఆ. 87.

వృథావృథా, సం.అవ్య వితావిత.మిక్కిలివ్యర్థము:చూ,వ్యర్థము.

వృద్ధకాకము, సం. వి. అ. పుం. మాలకాకి: చూ, వాయసము.

వృద్ధ, సం. వి. ఆ. స్త్రీ. పలిక్ని. (తె.)—పెరుఁగు—పెర్గు—పెరువు—పెర్వు. ముదియది—ముద్ది, ఎనుబదియేండ్లకు పైఁబడినముసలిది: చూ,స్త్రీ. [లను పొందగోరుట.

వృద్ధకుమారీవరన్యాయము, న్యా. ఒక్కమాటతో ననేకలాభము

వృద్ధదారకము, సం. వి. అ పుం. బొద్ది*: చూ, శ్యామము.7.

వృద్ధదారుకము, సం. వి. అ. పుం. —పై.—

వృద్ధదారువు, —పై.— [విషమనుట.

వృద్ధతరుణీన్యాయము, న్యా. ముసలివానికి పడుచు పెండ్లము

వృద్ధనారీపతివ్రతా, న్యా (స్పష్టము.) [ముపదేశించు ననుట.

వృద్ధవేశ్యాన్యాయము, న్యా. యౌవనముడిగిన వేశ్య ధర్మ

వృద్ధము, సం. వి అ. న. 1: చూ, తాపువ్వు; విణ. 2. వృద్ధిఁ బొందినది: ఏధితము, జఠరము, జరఠము, ప్రవృద్ధము, ప్రౌఢము. (తె.)— పెరుఁగు-పెర్గు-పెరువు, పెర్వు, పుట పుటన, ముదురు, ముది. తద్వి:—ముదిసినది.—(తె.)— డొక్కు. ("చూ, స్థావిరము. 1.")

వృద్ధవారకము, సం. వి. అ. పుం: చూ, రూ—వృద్ధదారకము*.

వృద్ధవేశ్యాతపస్వినీ, న్యా (స్పష్టము.)

వృద్ధశ్రవుఁడు, సం. వి. న్. పుం: చూ, వృత్రహాఁడు.

వృద్ధస్య తరుణీభార్యా ప్రాణేభ్యోఽపి గరీయసీ, న్యా. వృద్ధు నకుఁ బడుచుపెండ్లాము ప్రాణములకన్నను నధికము.

వృద్ధి, సం. వి. ఇ. స్త్రీ. 1. అభివృద్ధి: చూ, హెచ్చు. 2; 2: చూ, సమృద్ధి; 3 అభ్యుదయము: చూ, శుభోదయము; 4. =వడ్డి ఉషి, కల-కళ, కలాంతరము, లాభము. (తె.)-తేమానము, పాయిదా, బ్రోది, వడ్డి-వడ్డీ; (ఇది చతుర్విధము. ౧. రోజువారీవడ్డీకి:- కాయిక, సాంకాలిక; ౨ నెలవడ్డీకి:- కాలిక—కాళిక; ౩. అడిగినప్పుడిచ్చేడు వడ్డీకి:— కారిత. (తె.)— ఒడంబాటువడ్డి; ౪ పెడ్డికి వడ్డి:— (చక్రవృద్ధి); 5. గుణకారము: చూ, హెచ్చవేత; 6. కంతి: చూ, దద్రువు: 7. శమ్. బుద్ధి*: చూ, రాజార్హము. 1-౩; అం. 8: చూ. యోగములు; 9: చూ, ఉదయత్రయము; 10. చూ, వర్గములు, 2.

వృద్ధిచేయు, మి. స. క్రి: వృద్ధియగు. (తె.)- బడాయించు.

వృద్ధిజీవనము, సం. వి. అ. న: అర్థప్రయోగము, కుత్సీరము, కుషీదము కుసీదము, వృద్ధిజీవిక. (తె-)—వడ్డిబ్రతుకు.

వృద్ధిజీవిక, సం. వి ఆ. స్త్రీ. —పై —

వృద్ధియగు, మి. స. క్రి: చూ, వృద్ధిచేయు.

వృద్ధు, సం. విణ రూ—వృద్ధుఁడు. 1. ఎనుబదియేండ్లకు పైఁబడిన ముసలివాఁడు: చూ, స్థవిరుఁడు; 2 తెలిసిన వాఁడు: చూ, సుధి.

వృద్ధుఁడు, —పై.—

వృద్ధులు, అం. జ్ఞానవృద్ధు, తపోవృద్ధు, వయోవృద్ధు. (3)

వృధ్యాజీవి, సం. విణ: చూ, వార్ధుషికుఁడు.

వృధ్యాజీవుఁడు, సం. విణ: చూ. రూ-వృధ్యాజీవి.

వృశ్చికకుట్టితము, అం: చూ, కరణములు

వృశ్చికచోరన్యాయము, అం దొంగవాఁడు దేలుఁగుట్టెననురీతి.

వృశ్చికము, సం. వి.అ పుం. 1:-అళి-ఆలి-ఆళి, కర్కోటకము, కాలిక, కుశీలము, ఖర్జూరము, ద్రుణము-ద్రుణి-ద్రూణము-ద్రోణము, పృధాకువు వలీనము. వస్కవాటిక, విషపుచ్ఛము. [తె.] – తేలు, పొట్టియ, వలపురుగు. (అళిని=ఆఁడుతేలు.) తద్వి.—౧. అళి-ఆళి-ఆలి, ద్రూణము-ద్రోణము. [తె]-ఆకుతేలు-ఎఱ్ఱతేలు; ౨. తేళ్లపుట్టకు.—ఝరి; ౩. నల్లని పెద్ద తేలునకు:— షడ్బిందువు. [తె.] పుట్టతేలు, మందగబ్బ—మంద్రగబ్బ; ౪. వృశ్చికము [తె.]—ఇనుపతేలు, ఎనుపతేలు, నల్లతేలు; ౫ తేలుకొండిముల్లునకు:- [చూ. అలము 2] 2: అలము—ఆలము—ఆళము, అహిదంష్ట్ర. ఉష్ట్రదూమము, కర్కశ, కాకోలి—విశల్య, వృశ్చికాలి, శూకము. [తె.]-తేలుకొండి, తేలుమణి, తేలుమొన*; 3 వృశ్చికరాశి: చూ, రాసులు; 4. కందురీఁగ: చూ, సరఘ [మక్షిక.అ.]; 5. గొంగళిపురుగు: చూ, శూకకీటము; 6. తెలగలిజేరు*: చూ, శోధఘ్ని.

వృశ్చికరాశి, అం: చూ, వృశ్చికము 3.

వృశ్చికరేచితము, అం: చూ. కరణములు

వృశ్చికవానరన్యాయము, అం. అసలే కోఁతి. అందుపైఁదేలు కుట్టిన వికారచేష్టలు మఱికొన్ని యెక్కువచేయునను రీతి.

వృశ్చికవిదూషకన్యాయము, అం. హాస్యగానికిఁ దేలుఁగుట్టిన యెడల నదియును హాస్యమే యనుకొందురను రీతి.

వృశ్చికాలి, సం. వి. ఇ. పుం: చూ, వృశ్చికము 2

వృశ్చికాళిక, సం. వి. ఆ. స్త్రీ.—పై.—

వృశ్చినము, సం వి. అ. న: పత్రపరశువు, వృశ్చినము, ముల్లాకు తాయి: చూ, వృశ్చిదనము 1. (ఇందుల విశేషములకు: చూ, వృశ్చిదనము. 1.)

వృష, సం. వి. ఆ. స్త్రీ. 1. ఎలుకజీడి*: చూ, స్ఫోటశోఫ; 2. దురదగొండి*: చూ, శూకశింబి; 3. పిన్ననీలి*: చూ, రంజని, ఆం, 4. చూ, సంవత్సరములు (వృషసంవత్సరము అనికొందఱు.)

వృషగంధిక, సం.వి ఆ.స్త్రీ, గాడిదగడపర*: చూ, శ్వసనము 3.

వృషణము, సం. వి. అ. పుం. అండకము, అండకోశము, అండము, అండసీమ, కోశకము–కోశము—కోషము, ఫల కోశము, బీజము, ముష్కము. (తె.):– పిచ్చ-పిచ్చు–పిచ్చె, బీరిజము, వట్ట, వట్టకాయ. (తద్వి.-: చూ, వట్టవాఁపు)

వృషణశ్వము, సం. వి. అ, పుం. ఇంద్రుని గుఱ్ఱము: చూ, హయము.

వృషదంశకము, సం. వి. అ. పుం. రూ-వృషదంశకము: చూ, మార్జాలము.

వృషధ్వజుఁడు, సం. వి అ. పుం: చూ, శివుఁడు.

వృషభ, సం. వి. ఆ. స్త్రీ. ఇంద్రాక్షము*:చూ, శృంగి. 7.

వృషభకలహే వత్సపాదభంగ:, న్యా. ఆఁబోతును, ఆఁబోతును, గ్రుమ్ములాడఁగా నడిమిని లేగకాళ్లు విఱిగినవి.

వృషభక్రీడితము, అం: చూ, కరణములు.

పృషభగతి, అం: చూ, వృత్తము. 1. ("నవవిధరగడలలో నొకటి. ఇరువది యెనిమిది మాత్రలుగలిగి పదునేనవ మాత్రయే యతిగాగల వృత్తము: చూ, రగడ.")

వృషభజాతి, అం: చూ, అంతరజాతిత్రయము.

వృషభధ్వజుఁడు, సం. వి. అ. పుం: చూ, శివుఁడు.

వృషభము, సం, వి. అ. పుం.=బసవన్న, 1: రూ-వృషము-బుషభము, అక్షిధూర్తిలము, అనడ్వాహము, అపహంలిహము.అవహంలివహము, ఉక్షము, ఉదర్ది, బుషభము, కంబళి, కకుద్మంతము, గంధమైథునము, గవరాజము, గోనాథుఁడు, గోవు, గోవృషము, నంది, పుంగనము, బలీవర్దము, భద్రము, వహతి, వహాతువు, వాహము, విషాణి, వృషము, శాంకరము, శాక్కరము, శిఖి, సౌరభము, సౌరభేయము. (తె.)—ఆఁబోతు, ఆలపోతు, ఆఁతేఁడు, ఎద్దు, గడిపోతు, గిత్త, గిబ్బ, గోణి, గోద, పోతు, బసవఁడు-బసవన-బసవన్న, ముడిగిబ్బ. తద్విశేషములు.— ౧. అచ్చు పెద్దునకు: ఇంద్రుఁడు, ఇట్చరము, ఇడ్వరము, ఇత్వరము, గోపతి, ఘోణము, ఢ, ధవళము, మహోక్షము, షండము. (తె.)-అచ్చుపెద్దు, ఆఁబోతు, గడిబోతు, గిబ్బ, బసవఁడు; బసవన-బసవన్న, మలవిలుకానితేరు, ముక్కంటియావు, అంకెలిడుమెకము: ౨ తె.)–గంగి–గంగిరెద్దు–గంగెద్దు, ౩. ఆర్షభ్యము. (తె.)—జన్నియ-జన్నె; ౪. దమ్యము, వత్సతరము. (తె.)-కొడియ-కోడె, కోడెదూడ, గిత్త, గిబ్బ; ౫.జరద్గవము; ౬. (తె.)-గుజ్జు; ౭. దండము; ౮. తండువు: నంది: (తె.)— తెలిగిబ్బ; ౯. (తె.)— తణగామొద్దు

౧౦ గోకులికము; గోగుణికము; ౧౧. తుఐరము-తూఐరము; ౧౨. జాతోక్షము; ౧౩. (తె.)—గోనెకెద్దు; ౧౪. గోవు, ప్రాసంగ్యము, శాకటము; ౧౫. ప్రష్ఠవాహము, యుగపార్శ్వికము, యుగ్యము; ౧౬. సర్వధురీణము. (తె.)—మోటబరి; ౧౭. నస్థితము, నస్యోతము; ౧౮. త్రివత్సము; ౧౯. (తె)—నట్టు; ౨౦. బరువు మోయుఎద్దు.-ధురంధరము-ధురీణము-ధుర్యము-ధూర్వహము; ౨౧. బరువుమోయునది:—ధురంధరము- ధురీణము-ధుర్యము-ధూర్వహము తద్వి.—(౧) ఏకధురము-ఏకధురావహము-ఏకధురీణము; ౨౨ కూటము. ౨౩. (తె.)-టిట్టి; ౨౪. (తె)-పప్ప; ౨౫. కడంగరీయము; ౨౬. అడవియావునకు: — గవయము, గవాలూకము; ౨౭. (తె.)మువ్వకోడె, మువ్వపసరము; ౨౮.మహోక్షము, (తె.)—దొడ్డయెద్దు; ౨౯. హాలికము;- (తె)—దుక్కి కెద్దు; ౩౦. ఎడ్లగుంపునకు:- ఔతుకము. (తె)-ఎడ్లగుంపు,కిడుపు. ("చూ,హాలికము"), ౩౧. శివునియెద్దు:-అజకావము;2.రూ-ఋషభము, వృషభరాశి: చూ, రాసులు; 3. రూ-ఋషభము,

వృథివీపతి, వృషము*: చూ. వృక్షము; 4. రూ—ఋషభము, విష్ణుక్షేత్రము, వేంకటాచలము. (తె.)—తిరుపతి, తిరుమల: చూ, పర్వతము, విణ; 5. ఉత్తర పదమైనచో శ్రేష్ఠము ("కవివృషభుఁడు"); 6. చూ, దిక్పాల వాహనములు.

వృషభరాశి, అం: చూ, వృషభము. 2.

వృషభాసనము, అం: చూ, ఏకవింశతిస్థావకములు.

వృషభి, సం. వి ఈ. (స్త్రీ). రూ-ఋషభి. 1: చూ, విధవ; 2: చూ, సైరిణి.

వృషమధ్యము, అం: చూ, హిందోళజభాషలు.

వృషము, సం. వి. అ.పుం.1:చూ, వృషభము. 1; 2.పుణ్యము: చూ, సుకృతము. 2; 3. ఎలుక: చూ, మూషికము; 4. అడ్డసరము*: చూ, వైద్యమాత; 5.ఒకఓషధి*: చూ వృషము. 3; 6. వాస్తుస్థానవిశేషము.

వృషలి, సం. వి. ఈ. (స్త్రీ). 1. శూద్రి: చూ, (స్త్రీ); 2. కన్యక: చూ, (స్త్రీ); 3. గొడ్రాలు: చూ, (స్త్రీ); 4. చచ్చుబుడ్డలుగలది: చూ, (స్త్రీ).

వృషలుఁడు, సం. వి. అ. పుం. 1: చూ, శూద్రుఁడు; 2. చంద్రగుప్తుఁడు; 3. పాపాలముద్ద: చూ, వ్యాధుఁడు. 2.

వృషలులు, అం. ఔపాసనాగ్నికార్యములుచేయనివారు, సంధ్యోపాసనములు సలుపనివారు, వేదాధ్యయనముచేయనివారు.(శి)

వృషవాను, సం. వి. ఆ.(స్త్రీ): చూ, వృషము. 4*.

వృషశత్రువు, సం. వి. ఉ. పుం: చూ, విష్ణువు. 1.

వృషస్యంతి, సం వి. ఈ. (స్త్రీ). కాముకి: చూ, (స్త్రీ).

వృషాంకము, సం. వి. అ పుం. 1. నల్లజీడి*: చూ, శ్లోటశోఫ; విణ. 2; చూ, సాధ్యము. 2.

వృషాంకుఁడు, సం. వి. అ. పుం. 1: చూ, శివుఁడు; 2: చూ, సజ్జనుఁడు; 3: చూ, వినాయకుఁడు. 1.

వృషాంచరుఁడు, సం. వి. అ. పుం: చూ, శివుఁడు.

వృషాకపాయి, సం. వి. ఈ. (స్త్రీ). 1: చూ, లక్ష్మి. 1; 2: చూ, పార్వతి; 3. ఇంద్రునిభార్య, శచి: చూ, భార్య. 1—a; 4. అగ్నిభార్య, స్వాహ: చూ, సహధర్మిణి భార్య. 1—అ); 5. తిప్పతీఁగె*: చూ, సోమవల్లి; 6. 6 పిల్లి పీఁచర*: చూ, శతావరి.

వృషాకపి, సం. వి. ఇ. పుం. 1: చూ, విష్ణువు. 1; 2: చూ, శివుఁడు; 3: చూ, వహ్ని. 1.

వృషాభిఘాతము, అం: చూ, వ్యాకరణ బంధములు (చూ, అదూషితములు.)

వృషాయణము, సం. వి. అ. పుం: చూ, పిచ్చుక.

వృషాహారము, సం. వి. అ. పుం: చూ, వృషదంశకము.

వృషుఁడు, సం. వి. అ. పుం. 1. వీర్యవృద్ధిగలవాఁడు; 2. పుం. 2: చూ, సహస్రాక్షుఁడు; విణ. 3. ఉత్తరపదమైనచో శ్రేష్ఠుఁడు: చూ, శ్రేష్ఠుఁడు.

వృష్టి, సం. వి. ఇ. (స్త్రీ). వర్షము: చూ, సోన. (వాన. 1.)

వృష్ణి, సం. వి. ఇ. పుం. 1. పొట్టేలు: చూ, మేషము. 1; 2 =శ్రేఁడు. గొల్లవాఁడు: చూ, శ్రేఁడు; 3 కృష్ణుడు: చూ, విష్ణువు. 1; 4: చూ, వహ్ని. 1; 5: చూ, సహస్రాక్షుఁడు; 6. పాషండుఁడు:చూ, సర్వలింగి.

వృష్య, సం. వి. ఆ. (స్త్రీ). ఉసిరిక*: చూ, శ్రీఫలి.

వె

వెంకఁడు, వై. వి. = వేంకట. ఒకానొక పేరు.

వెంగలి, వై. విణ.=వ్యంగ్య-వికల. రూ- వెంగళి. 1, మూఢుఁడు. ఉ, హరి. 5, ఆ. 281: చూ, స్తబ్ధుఁడు; 2. జడుఁడు. శకాం. 1, ఆ 38: చూ, స్తబ్ధుఁడు; 3. ఉన్మాదుఁడు: చూ, వెఱ్ఱివాఁడు; 4 వెఱ్ఱిది: చూ, వీటిఁది 3. [చూ, స్తబ్ధుఁడు.

వెంగలివిత్తు, ద్వ. విణ. వెందరవిత్తు. మూఢాగ్రేసరుఁడు:

వెంగళి, వై. విణ. = వ్యంగ్య: చూ, రూ-వెంగలి. (వెంగళప్ప)

వెంగళితనము, వై. వి: చూ, వెఱ్ఱి. 1.

వెంగినాడు బ్రాహ్మణులు, అం: చూ, ఆంధ్రులు, బ్రాహ్మణులు. ("తూర్పుకనుమలకు దిగువ కృష్ణా గోదావరీనదులకు మధ్య ప్రదేశముననుండు వెంగిపుఁములోనివారు. వీరిలో కొందఱు ఋగ్వేదులు. కొందఱు కృష్ణయజుర్వేదులును శుక్లయజుర్వేదులునునై యున్నారు. ఆపస్తంబ ఆశ్వలాయన కాత్యాయన సూత్రములవారు.")

వెంచ, దే. వి. మడుఁగు, హ్రదము: చూ, సరస్సు. 1.

వెంచము, —వై.—

వెంట, దే. వి. 1. దారి: చూ, మార్గము. 1; 2: చూ, సహాయము; 3: చూ, వేఁట. ఉ, హరి. 2, ఆ, 140; 4: చూ, విధము. 1; 5. తలఁపు. ఉ, హరి. 4, ఆ. 257: చూ, స్మృతి. 1; 6. కార్యము: చూ. వ్యాపారము. 1; ద్ర. 7: చూ, వెంబడి. 1; 8: చూ, వెంబడి. 3

వెంటము, దే. వి. కుతూహలము, తమి: చూ, వ్యసనము. 8.

వెంటి, దే.వి.కసవుపిరి,పిరి,తొంట: చూ, సూత్రము, 1. తద్వి.-గడ్డిమేటికి:—కసవుఁగుప్ప, గడ్డిమేటి, గడ్డివామి, వామి. (సం.)— గరళము, వరండము.

వెంటిగొను, దే. అ. క్రి: అల్లిబిల్లికొను, ఉగ్గులువాటు, గుంజులాడు, చిట్టుముట్టాడు, తిరితీపులాడు, దొమ్ములాడు, పిరిగొను, పిరివీఁకులాడు, పిరివీఁకునేయు—పిరువీఁకులునేయు, పీఁకులాడు, పెనఁకువలుగొను, పెనఁగఁబడు, పెనఁగాడు, పెనఁగు, పెనఁగులాడు, పెనఁగొను, పోరాడు, పోరితమాడు. మలగొను, మలయు, మల్లడిగొను, మల్లడించు, మల్లాడు, ముడివడు, ముప్పిరిగొను, మెలిగొను, మెలివడు, లాగులాడు, వడిగొను. (చూ, వడివేయు.)

వెంటినలుఁగు, వా. వి. మండెవెంటినలుఁగు.

వెంట్రుక, వా. వి: చూ, రూ-వెండ్రుక. (అప్ర.) సాంబ మా. 15. "వీవువెంట్రుకముక్కకైన పనికిరావు."

వెంట్రువ, దే.వి.ఒకరకముముంగి: బభ్రువు: చూ, (ముంగిస.)

వెండి, దే. వి. 1. రజితము: చూ, లోహము. 1; అవ్య. 2. మఱి; చూ, వెండియు; 3. పిమ్మట: చూ, వెనుక. 1. (ఇదియు సువర్ణకాంతము నగును: చూ, ను)

వెండికొండ, ద్వ. వి. = శివాద్రి: చూ, పర్వతము.

వెండిగుండు, 1. —పై.—; 2. వెండిగుండువలె నుండుటచే కుక్కకియ్యఁబడిన పేరు. స్వా. 4, అ. 32: చూ, సివంగి. 2.

వెండికొండ ధునీఁడు, ద్వ. వి: చూ, శివుఁడు. సా. 1, ఆ. 3.

వెండిజందెము, ద్వ. వి. పెండ్లిజందెము: చూ, యజ్ఞసూత్రము (ఉత్తరజందెము పైఁడిజందెమునని కొందఱు. ఇందు బంగారు వెండి కలిసియుండును.)

వెండిమించుకొండ, ద్వ. వి: చూ, వెండికొండ.

వెండియు, వా. అవ్య. (కళా. 6, ఆ. 19; ఉ, హరి 1, ఆ. 84.): అప్పటి, ఇఁక-ఎప్పటి, క్రిన్న, క్రిమ్మట, క్రిమ్మఱి, పదంపడి-పదపడి, పొరి, బరువడి, మగుడ, మగల-మఱల, మఱియు, మాటికి, వెండి, సారె. (సం.)— అభి, పీప్స. (వి.)—తడవ, తరవాయి, తూరి, తేప, తోయము, పారి, మాఱు, రువ్వము-రువ్వు, వల్లె, విడుత, సారి. (సం.)—ఆవర్తనము, ఆవృతి, ఆవృత్తి, వారము, విరోధము, శశ్వత్తు. (చూ, శశ్వత్తు. 1—3) (చూ, మరలఁబాటు.)

వెండ్రుక, దే. వి. 1. కురులు, నెఱ—నెఱిక, (బ) బొచ్చు, ఎంట్రుక, వెంట్రుక, వెఱిక, వేనలి. (సం.)— అంకురము, ఆంగజము, అంగరుహము, అక్షము, అగ్రము—అగ్రము, ఆళము, ఋూ, కంజము, కచము, కుంతలము, కేశము, కోషాతకము' గోవు, చకురము, చికురము, చిహురము, తనురుహము-తనూరుహము, రోమము, వాలము, వేనలి, శిరోజము, శిరోరుహము. తద్విశేషములు—ఁ. (సం.)—కనుఱెప్పవెంట్రుకకు: — అక్షిపక్ష్మము, పక్ష్మము; ౨. పక్షిత్రుప్పుడుకు:—(సం.)— పక్ష్మము; ౩. త్రుప్పుడుకు:—ఉన్ని, త్రుప్పుడు, బొచ్చు. (సం.)— రోమము; ౪. కేశసమూహమునకు:— జడ, నెఱి. (సం.)— కచైశ్యము, కచపక్షము, కచపాశము, కచహస్తము, కుంతలపక్షము, కేశకలాపము, కేశపక్షము, కేశపాశము, కేశహస్తము, చైశికము-చైశ్యము, వాలహస్తము. (చూ, సమూహము);

౫. (సం.)— కక్షరోమము; ౬. (సం.)— కేశరము—కేసరము, (తె. — జూలు, లేపు; ౭. (సం.)—కేసరము. (తె.)—జడ, జూటు, జూలు; ౮. కురులు, నెఱికురులు, ముంగురులు. (సం.)—అగ్రకేశము, అరాళవాలము. అలకము—అళకము, అళికము, కర్కరాలము, కురలము—కురుళము, ఖంకరము, చూర్ణకుంతలము, భ్రమరకము—భ్రమరము; ౯. తెప్పనడిమి వెండ్రుకకు:— కొరి. (సం.)—అర్మము, వల్లువు; ౧౦. (సం.)-అవచూలము; ౧౧. పిల్లజుట్టుకు. (చూ, సిక); ౧౨. శిఖకు:— (చూ, సిక); ౧౩. చింపిరి, జుంజురు, బరికె; ౧౪. పిలక; ౧౫. జుంజుఱు వెండ్రుకలు; ౧౬. (సం.)-ఝుల్లరి: ౧౭. తల; ౧౮. ఆతు; (సం.)—శష్పము; ౧౯. నర. (సం.)— పలితము: ౨౦. ముడికి: (చూ, ముడి, 2-3.); ౨౧ స్నానాదిసంస్కారము చేత గరగరియైన తలవెండ్రుకకు: (సం.)—శిరస్యము, శీర్షణ్యము; ౨౨. మూతిపై వెండ్రుకలకు:- అరపమీసము: చూ, శ్మశ్రువు. 1; (కేశమునకును రోమమునకును స్వల్ప భేదము. కొన్నిచోట్ల చూపట్టెడి రోమమునకు:— ఉ, హరి. 2, ఆ. 100.) (చూ, వేనలి.) ౨౩. పక్షియీఁకకు:- అంగరుహము; ౨౪. మేఁకవెండ్రుకకు:- అజలోమము.

వెండ్రుకఁగట్టఁబడుట, జా, నిరసించుట. "కాముతూఁపులు వెండ్రుకఁగట్టఁబడును." (విజయవిలాసము.)

వెంపర, దే వి. 1: హింస. 1;2. పీడనము: చూ, సమ్మర్దము; 3. భేదనము: చూ, స్ఫోటము. 1.

వెంపరలాడు, దే. స. క్రి. 1. పీడించు: చూ, హింసించు. 2; 2. భేదించు: చూ, వేఱుపడు; 3. బారిసమరు. జై. 3, ఆ. 101: చూ, హింసించు. 3.

వెంపలి, దే. వి: చంపలి. 1. (సం).— ఇక్షుపుంఖము, చారటి, బాణపుంఖి, మణికాచము, శరపుంఖ. తద్వి.— ౧: తెల్ల వెంపలి. (సం.)— కాండపుంఖ, శరపుంఖ, శ్వేతపుంఖ: ౨. (తె.)-ములు వెంపలి.(సం.)-కంటకంపుఖి, కంటపుంఖి, కంటాలువు, ఖండపుంఖిక. *.

వెంబ, దే. వి. విశాలము "బిందెమూతి వెంబగానున్నది." చూ, సుర. (3).

వెంబడి, దే. వి. 1: అంత, అనుగలము, ఓఅట, ఒంటింపు, తొడరిక, తోడు, తోడునీడ, తోడుపాటు-తోడ్పాటు తోవాసము, పక్క—పక్కము, బాసట, మద్దతు, వెంట, వెన్నడి,

వెన్నాన, సాయము-సావాసము. (సం.)-అనుబంధము, అనురోధము, అనువర్తనము, అనుశయము, అనుసరణము, అనుసారము, సహాయము - సాహాయ్యము (అవ్య): శశ్వతు. తద్వి.—ం(సం) అనుగతి, అనుగమనము, అనుగమము.; (విణ.)-వావిరి. ("చూ, సహాయము";) ద్ర. 2. పృష్ఠతోర్థకము: చూ, వెనుక. 1; 3. పశ్చాదర్థకము: (వెంట.) (సం). అనంతరము: చూ, వెనుక 1. ("చూ, సాహాయ్యము."); 4. వెంబడింపఁబడినది:- అనుగతము;

వెంబడించి పరుగెత్తించు. వా. అ. క్రి: తఱుము. రొప్పు.

వెంబడించు, దే. స. క్రి: రూ-వెంబళించు. ఎగచు-ఎగుచు-ఎవుచు-ఎయిదు-ఎద్దు, తగులు-తవులు- తొలు, తఱుము, తొడరు, పాఱఁదోలు, పిఱుఁదుకొను, వెనుకొను-వెన్కొను, వెనుచఱచు, వెనుతవులు- వెన్నవులు, వెనుదన్ను - వెన్ను దన్ను, వెన్నంటు, వెన్నడించు, వెన్నడికొను, వెన్నాడు-(సం).— అనుగమించు, అనుబంధించు, అనువర్తించు, అనుసరించు.

వెంబడించువాఁడు, దే. విణ: చూ, సైదోడు.

వెంబర, దే. విణ. 1. దుష్టుఁడు. రని. 5, ఆ. 111: చూ, వ్యాధుఁడు. 2; 2. దుష్టురాలు. రని. 5. ఆ. 111: చూ, స్త్రీ; 3. మూఢుఁడు. ప్రభు. 13, ఆ: చూ, స్తబ్ధుఁడు.

వెంబరవిత్తు, దే. విణ.1. దుష్టాగ్రేసరుఁడు;2:చూ, వెంగలివిత్తు.

వెంబళించు, దే. స. క్రి: చూ, రూ-వెంబడించు.

వెకలి, వై. విణ. =వికల. రూ-వెక్కలి—వెంగలి - వెంగళి, వెడఁగు, వెడద 1: చూ, వెట్టివాఁడు; 2. మూఢుఁడు. ఉ, రా 7, ఆ. 328: చూ, స్తబ్ధుఁడు; 3. వెట్టిది: చూ, వేఁటఁది. 1; 4. ఆసక్తుఁడు. పాండు: 3, ఆ. 62: చూ, లుబ్ధుఁడు.

వెకలితనము, ద్వ. వి: చూ, వెట్టి. 1.

వెకవెకలు, వా. వి. బ. వెట్టినవ్వులోనగువాని యందగు ధ్వన్యనుకరణము: చూ, హూహూ.

వెకిరింత, వై. వి: చూ, వానరము.

వెక్క, దే. వి. 1. వేఁడిమి: చూ, సంజ్వరము; వై. వి. 2.= హిక్కా. (దేశ్యమని శ. ర.) ఎక్కిలి: చూ, హిక్క. 1; దే. వి. 3. జ్వరము: చూ, రోగము 1.

వెక్కలి, వై. విణ. =వికల. 1: చూ, రూ-వెకలి 1—2—3—4; 5. =హిక్కా: చూ, వెక్క. 2.

వెక్కసపడు, ద్వ. అ. క్రి. 1. దుస్సహత్వమునొందు హరి. హూ. 5. ఆ. 14: వెక్కసించు; 2: చూ, వెక్కిరించు 2.

వెక్కసపాటు, ద్వ. వి. వెక్కసపడుట. భార. విరా. 5, ఆ. 112.

వెక్కసము, 1. వై వి. =వీకాళ (దేశ్యమని శ. ర.) వెగటు: చూ, వైరస్యము; దే. విణ 2. అధికము. రామా. 7, ఆ, 16: చూ, హేరాళము; 3: అరిది, కడిది, గగనము; గొట్టు, బంగారము—బంగారు, బాఁతి-బ్రాఁతి, మందు. (సం). — అప్రాప్యము, గుర్లభము, వీకాళము. (వి) అప్రాప్తి; 4: అరిది, డెప్పరము-దెప్పరము, మిడిమేలము.(సం).గురువు, దుర్భరము, దుర్వహము, దుస్సహము.

వెక్కసములు, దే. వి. బ. దుస్సహవచనములు.

వెక్కసి, వై. విణ =వీకాళ (వెక్కసము + ఇ) 1: ఉక్కలుఁడు. (సం): ఆక్షేపకుఁడు, దుస్సహుఁడు, వీకాళుఁడు; 2. దుస్సహురాలు: చూ, స్త్రీ. (దేశ్యమని శ. ర.)

వెక్కసించు, వై. అ. క్రి.=వీకాళ (దేశ్యమని శ. ర): చూ, వెక్కసపడు. 1.

వెక్కిరించు, వై. అ. క్రి. 1: వెక్కిరింతలాడు. భో. 5, ఆ. 253; 2. ఒకరియొక్క వేషభాషాచేష్టల ననుకరించి అపహాస్యము చేయు. అని. 1, అ, 12: అపహసించు, (తె.) కొక్కరించు, గేలికొట్టు, గేలికొను, వెక్కసపడు (చూ, హేళనముచేయు); స. క్రి. 3. పరియాచకము నేయు: చూ, హసించు.

వెక్కిరింత, వై. వి =వికార. రూ-వెక్కురు. వెక్కిరించుట, అపహాస్యము: చూ, హాస్యము 1.

వెక్కిరింతలాడు, ద్వ. స. క్రి: వెక్కిరించు.

వెక్కిలి, వై. వి.=హిక్కా. (రూ—వెక్క-వెక్కళి వెక్కు-ఎక్కిలి): చూ,హిక్క. 1. (దీనినే విదాహమని కొందఱు.)

వెక్కిళి, —వై — (బ. వెక్కిళ్లు—ఎక్కిళ్లు).

వెక్కు, వై. వి. 1 =—వై.—హరి. ఉ, 8, ఆ. 113; అ. క్రి. 2. వెక్కిలివిడుచు: వెగచు; 3. ఏడ్చినపుడు వెక్కిలివలె ధ్వనించు. నిర్వ. 2, ఆ. 24: వెగచు.

వెక్కురు, వై వి. =వికార: చూ, రూ-వెక్కిరింత.

వెక్కుడు, దే. వి. కుండలక్రమము, కుండలద్రుమము *: అంగుళీబీజము.

వెక్కురు, వై. వి. 1. =వికార: చూ, వెక్కిరింత; విణ 2. =వికారీ. వికారము పట్టినవాఁడు, భాగ. 7, స్కం. 254; 2. విక్రృతము: చూ, వికారి. 2.

వెగచు, దే.అ.క్రి. 1: చూ, వెక్కు; 2. విక్ర. 6, ఆ.120; 2: చూ, వెక్కు 3.

వెగటు, వై. వి. =వికట. 1. వేదు. స్వా. 2, ఆ. 63: చూ, వైరస్యము; విణ 2. పెటుకు. వర. 3 ఆ. 37: చూ, విరసము. 2; 3. కనరు, వికటగంధము: చూ, సుగంధము.

వెగడు, దే. వి. 1. ఆశ్చర్యము; చూ, వింత. 1; 2. తల్లడము. లక్ష్మీ. 2. ఆ, 107: చూ, లోలము. 1; 3: చూ, వ్యత్యయము. మార్క. 2. అ. 34; నిర్వ. 8, ఆ. 119.

వెగడుపడు, ద్వ. అ. క్రి. తల్లడపడు: చూ, సలించు. భార. ఆది. 2, ఆ. 131.

వెగ్గలము, దే. విణ. అధికము: చూ, హేరాళము.

వెగ్గలీఁడు, దే. విణ. (వెగ్గలము + ఈఁడు) అధికుఁడు. కాశీ. 5, ఆ. 116: చూ, హేమాహేములు.

వెచ్చించు, వై. స. క్రి వెచ్చముచేయు. జై. 7, ఆ. 188; చూ, వెచ్చపెట్టు.

వెచ్చ, దే.వి. 1.వేఁడిమి.భాగ.4,స్కం. 77: చూ, సంజ్వరము. 2; 2. జ్వరము: చూ, రోగము. 1. విణ; 3. వేఁడి: చూ, సంజ్వరము. 2.

వెచ్చఁదనము, దే. వి: చూ, వెచ్చ. 1.

వెచ్చకాఁడు, ద్వ. వి. (వెచ్చము + కాఁడు) 1: చూ,విటుఁడు; విణ. 2.మిక్కిలి వెచ్చముచేయువాఁడు:చూ,స్థూలలక్షుఁడు. 2.

వెచ్చన, దే. వి. రూ—వెచ్చ—వెట్ట. 1. వేఁడిమి: చూ, సంజ్వరము 2,విణ; 2. వేఁడి: చూ, సంజ్వరము. 2.(విణ. అయినపుడు కడపటి అకారమునకు ఇకారమువచ్చెడి. "వెచ్చనికన్నీరు, వెచ్చనిగారి." మొ.)

వెచ్చపడు, వై. అ. క్రి. 1: వెచ్చపోవు; ప్రే. 2. వెచ్చపఱచు.

వెచ్చపెట్టు, ద్వ. స. క్రి. 1. వెచ్చించు. విక్ర. 2, ఆ. 163: చూ,వ్యయించు: వా. 2.ఏదోయొకరీతినికానిమ్ము; 3. కాఁచు.

వెచ్చపోవు, ద్వ. అ. క్రి: వెచ్చపడు. పర, 4, ఆ. 148: చూ, వ్యయించు.

వెచ్చము, వై, వి. 1. వ్యయమ్. ఖర్చు: చూ, వ్యయము. 1; 2 ఇంటికి వాడుకొనుటకు కావలసిన చిల్లరసరకుల అప్పు: దినవెచ్చము, వాడకము; 3 విజయము. గెలుపు: చూ, విజయము. 1.

వెచ్చు, దే. వి. 1. ఉష్ణము: చూ, సంజ్వరము 2; అ. క్రి. 2: చూ. సంతాపించు.

వెజ్జు, వై. వి =వైద్య. మందరి: చూ, సంచికట్టు 1.

వెజ్జురాలు, వై . వి. వైద్య. వైద్యురాలు: చూ. సంచికట్టు. 4.

వెటకారము, వా.వి: చూ, హేళనము.(అప్ర)(రూ-ఎటకారము.)

వెట్ట దే వి. 1.ఉష్ణము: చూ. సంజ్వరము 2; 2:చూ, వెట్టకారు; విణ. 3. వేఁడి. ఉ, రా. 6, ఆ 43: చూ, సంజ్వరము. 2

వెట్టకారు. ద్వ. వి. గ్రీష్మ ఋతువు: చూ, మాసద్వయము.

వెటచెవులతపసి, ద్వ వి ఉగ్రశ్రవుఁడు.

వెట్టము. దే. వి: చూ, శత్రువు.

వెటి, వై. వి.=విష్టి. కూలిలేక చేసెడుపని. ఉ, హరి. 5, ఆ 89: (సం)—అమిజి-ఆమిజి, విష్టి.

వెట్టికారు, ద్వ. వి: చూ, రూ-వెట్టకారు.

వెటిగొను. ద్వ. స. క్రి వెటిచేయించు.

వెట్టినాఁడు, ద్వ. వి: రూ-వెట్టీఁడు, బారికె అమిజికాఁడు. (సం.)—కర్మకారుఁడు.

వెటీఁడు, ద్వ విణ (వెట్టి+ఈఁడు) —పై —

వెఱ, దే. విణ. 1. తూఁడు: చూ, సహస్రాంశత్రము; 2: చూ, స్వల్పము; 3: చూ, వ్యర్థము. రామా. 6, ఆ 49; 4: చూ వికారి. 2. భాగ, 3. స్కం. 982; 5. తొచ్చెము భా విరా. 2, ఆ. 174: చూ, శబ్దము. 2; క్రి విణ. 6 ఱించుక: చూ, స్వల్పము.

వెఱఁగు, దే. వి. 1. అవివేకము. అచ్చ. సుం. కాం 90: వెఱ్ఱి. 1; 2: చూ, వికారము. 1—3; విణ. 3 అవివేకి. భార. ఆది. 6, ఆ. 279: చూ, స్తబ్ధుఁడు; 4. ఉన్మాదుఁడు: చూ, వెఱ్ఱివాఁడు; 5: చూ, వేఱీఁడి. 2.

వెఱఁగుతనము, దే. వి: చూ, వెఱ్ఱి. 1.

వెఱఁగుపడు, ద్వ. అ.క్రి. 1. అవివేకమునొందు; 2. జడత్వము నొందు.నిర్వ 10,ఆ 76:వెఱఁగుపడు; 3 వికారమునొందు.

వెఱఁగుపాటు, ద్వ. వి. వెఱఁగుపడుట. (జడత్వము నొందుటకు:— ప్రభా. 1, ఆ. 28.)

వెఱఁగురుపడు, ద్వ. అ. క్రి: చూ, వెఱఁగుపడు. 2.

వెఱఁద, దే. విణ. 1: చూ, వెఱఁగు. 4; 2. విరివియైనది: చూ, విశాలము. 3.

వెఱఁదనోటిమెకము, ద్వ. వి: చూ. సింహము.

వెఱఁదమోముమెకము, —పై.—

వెఱఁదవాతియమ్ము, ద్వ. వి. (వెఱఁదవాయి+ఆమ్ము) పాఅవాతి యమ్ము: చూ, హేతి. 4 (భాణము. 1—౬౬.) భార. విరా. 5, ఆ. 149.

వెఱజాణతనము, ద్వ. వి: చూ, సంశయము.

వెఱబము, వై. వి.=విడంబ. (దేశ్యమని శ.ర.) అనృతము: చూ, వితథము.

వెఱలఁగ్రక్కుట, వా. వి. 1: చూ, వాంతి; 2. అభిప్రాయమును వెల్లడించుట.

వెఱలఁబడు, ద్వ. అ. క్రి: చూ, వెఱలు. జై. 1, ఆ. 106.

వెఱలఁబాటు, ద్వ. వి. వెఱలుట, వెలువడుట—వెల్వడుట. (సం.)—అవకర్షణము, ఉద్యానము, నిర్గతి, నిర్గమనము, నిర్గమము, నిష్క్రమము, నిష్క్రాంతి, నిస్తరణము, నిస్సరణము, వణము. (అవ్య) అవ. (విణ.)-అవకృష్టము. నిష్క్రాసితము.

వెఱలఁబాటు, దే. అ. క్రి: చూ, వెఱలు. హరి. పూ. 7. అ. 16.

వెఱలించు, దే. స. క్రి. ఉచ్చాటనముచేయు: చూ, వెళ్లగొట్టు.

వెఱలు, దే. అ. క్రి. బయలువెడలు: చూ, సాగు.

వెఱలుచు, దే. ప్రే. (య 3, ఆ. 46): రూ-వెఱల్చు-వెలుచు-వెలువుచు—వెల్చు.

వెఱలుట, దే. వి: చూ, వెఱలఁబాటు.

వెఱలుపు, దే. వి. రూ—వెఱల్పు 1: చూ వైశాల్యము 1; వా. 2 వెఱలుపుబట్ట, పరిణాహము: చూ, వక్షము 1-ఐ.

వెఱ ్చు, దే ప్రే: చూ, రూ — వెఱలుచు.

వెఱల్పు, దే. వి: చూ, రూ—వెఱలుపు

వెఱవింటి, దే. వి (వెఱ+విల్లు): చూ, మన్మథుఁడు.

వెఱవిలుకాఁడు, దే. వి. —పై.— రామా. 6, ఆ. 147.

వెఱవిలుతుఁడు, దే. వి. —పై.—

వెఱవిల్కానిబాబా, దే. వి: చూ, శుకము.

వెఱవెఱ, దే. విణ. 1 అత్యల్పము: చూ, స్వల్పము; క్రి. విణ. 2. సూక్ష్మముగ; 3 మందముగ; 4. మృదువుగ. భార. ఉద్యో. 2, ఆ. 111.

వెఱ్ఱరి, దే. విణ: చూ, వంచకుఁడు.

వెఱ్ఱు, దే. వి 1. కపటము: చూ, సూక్ష్మము. 2; 2: చూ, వంచన. ప్రభా. 3, ఆ. 10.

వెఱ్ఱువెట్టు, దే. స. క్రి: (సం.)— విడంబించు. భో. 5, ఆ. 130: చూ, వంచించు.

వెణవ, దే. విణ: చూ, రూ — వెఱఁద. 2.

వెణుతురు, వై. వి. = వేల్లంతర*: రూ—వెలుతురు. (సం.)-

కదరము, కరీరము, క్రకచము, క్రకరము, గ్రంథికము, గ్రంథిలము, గూఢపత్రము, వీరతరువు, వేల్లంతర. (వేల్లంతరము.)

వెత, వై. వి. = వ్యధా: చూ, శోకము. నీలా. 2, ఆ. 47.

వెతకు, దే. స. క్రి. (ఉ, రా. 4, ఆ. 6): రూ — వెదకు — వెనకు—నెమకు, ఆరయు — ఆరయు, ఒరయు, గాలించు, గుద్దలించు, దేవు, తడవు, పరికించు, పుడుకు, రోయు. (సం.)— అన్వేషించు, గవేషించు, చర్చించు, విచారించు, శోధించు.

వెతారము, వై. వి. = వృథా. (దేశ్యమని శ. ర.): చూ, వెత.

వెద, దే.వి. 1. కొప్పు. అచ్చ సుం. కాం. 31: చూ, వేనలి.2; 2. విత్తడము, విత్తుట, నాటు, నాట్నము. (సం.)— ఉప్తి, బీజము, బీజావాపము, వపనము, వాపము, వికీరణము. (అవ్య.)— ఆఙ్; 3. గోమహిష్యాది ప్రథమగర్భము: చూడి, చూలు. (సం.)— ఉపచరము-ఉపసరము, ప్రజనము; 4. పక్షిగర్భాధానము. నీలా. 3, ఆ. 10: చూ సంయోగము. ంఒ; 5. గోమహిష్యాదులు చూలౌనట్టి కాలము: చూడి-చూడు-చూలు. (సం.)—ఉపచరము—ఉపసరము, ప్రజనము; 6. పశుబుతువు.

వెదకిపట్టు, దే. స. క్రి: చూ, కనిపట్టు.

వెదకు, దే. స. క్రి: చూ, రూ-వెతకు. భార, ఉద్యో 1, ఆ. 333.

వెదకుడు, దే. వి: చూ, సమీక్షణము. 2.

వెదకులాడు, వా. స. క్రి. 1. దేవులాడు; 2. వెదకుకొను.

వెదకెకువాడు, దే. విణ: (సం)—అనుపది, అన్వేష్ట.

వెదగొట్టు, దే. వి. విత్తులు వెదవేసెడు గొట్టు.

వెదచల్లు, దే. స. క్రి. 1. కులుకు, చల్లు: చూ, సంప్రోక్షించు; 2. వ్యాపింపఁజేయు, ప్రభా. 4, ఆ. 54.

వెదచిందు, దే. అ. క్రి: చూ, వ్యాపించు. పా. 1, ఆ. 56.

వెదపెట్టు, దే స. క్రి. విత్తులుచల్లు. మార్క. 4, ఆ. 41: చూ, వెదచల్లు.

వెదమొదవు దే. వి. వెదావు, సంధిని: చూ, ధేనువు. ంఒ.

వెదావు, దే. వి.—పై.—(రూ-ఎదావు)

వెన్నికిలఁబడుఁదొడుకు, దే. వి కామధేనువు: చూ, ధేనువు.ర.

వెదురు, వై. వి. 1. = వేణువు*, గడ-గెడ, (సం.)—అపవరకము, కంటకము, కంబి, కర్మారము, కార్ముకము, కిలాటి, ఖలము తృణకేతువు తృణధ్వజము. త్వక్సారము—త్వచిసారము తేజనము, మస్కరము, మృత్యుబీజము, యవఫలము, వంశము, వేణువు, శతపర్వము. సతీలము తద్వి - ంగ. కణాదిబొంగు, దండియ—దండె, పల్లకీబొంగు, బొంగు, బొంగువెదురు; ఎ చేపాటికఱ్ఱ, (సం.)-భల్లాంగము; ఒ.నల్ల వెదురు, (సం.)—కృష్ణసారకము; ఘ (సం)—కీచకము, ధ్వనిద్వేణువు; ఙ. (సం.)—శతఘ్ని; ఓ. (సం.)--అంగార వేణువు, 2 వాస—వాసము.

వెదురుకంపజుట్టు, ద్వ. వి. ఒకపిట్ట: చూ, పక్షి.

వెదురుకోల, వా. వి: చూ, రంభము.

వెదురుపాలు, వై. వి. 1. త్వక్షీరము*: చూ, వంశరోచన: 2. వెదురుప్పు.

వెదురుపిచ్చిక, ద్వ. వి. ఒకపిట్ట: చూ, పక్షి.

వెదురుప్పు, ద్వ. వి: చూ, వెదురుపాలు. 1—2.

వెదురుబియ్యము, వా. వి:—(సం.)—వైణవము.

వెదురుమిడుత, ద్వ. వి. ఒకానొకమిడుత: చూ, శలభము.

వెదురుమొలక, ద్వ. వి:-చోళకి, కమఠము, కరీరము: చూ, మొక్క. 1—ఇ.

వెదురువిల్లు, ద్వ. వి. వెదురు బద్దలతోఁజేసిన విల్లు:—గిలక బద్ద, వింటిబద్ద. (బాణము. 1- ఇఇ) (చూ, విల్లు)

వెధవ, వా. వి. 1: చూ, రూ-విధవ; 2. నిష్ప్రయోజకుఁడు: చూ, వ్రాజె; 3. దుష్టుఁడు: చూ, వ్యాధుఁడు. 2.

వెనక, ద్వ. వి. విణ. ద్ర: చూ, రూ-వెనుక. 1.

వెనకయ్య, వై. వి. = వినాయక: చూ, వినాయకుఁడు.

వెనకయ్య తల్లి, ద్వ. వి: చూ, పార్వతి.

వెనకయ్య వెనకయ్య, ద్వ. వి: చూ, స్కందుఁడు.

వెనకు, దే. స. క్రి: చూ, వెతకు. య. 2, ఆ. 76

వెనకుఁడు, దే. వి: చూ, వెదకుఁడు.

వెను, దే. వి. అవ్య: చూ, రూ-వెన్ను. 1-2-3-4.

వెనుఁబడు, ద్వ. అ. క్రి. రూ-వెన్నుడు: 1 విషాదించు. భార. విరా 2, ఆ. 60: చూ, శోకించు; 2. దుఃఖించు. నిర్వ. 7, ఆ. 157: చూ, శోకించు.

వెనుఁబాటు, ద్వ వి. రూ-వెన్నాటు. 1. విషాదము భార. విరా. 1, ఆ. 103: చూ, శోకము; 2. దుఃఖము. భార. ఉద్యో. 2, ఆ. 295: చూ, శోకము.

వెనుక, ద్వ. వి. రూ-వెనక-వెన్క. 1. పశ్చాద్భాగము:-అంద, అవతల, అవల-అవ్వల-ఆవల, ఆదట, పజ్జ, పిదప, పుత్త, మయి-మెయి-మే—మై, వీఁపు, వెంట, వెను—వెన్ను — వెనక-వెన్క. వెనుకమేను, వెనుకల, సంగడి. (సం.)—అపరభాగము, కుల్యము, పశ్చాద్భాగము, పార్ష్ణి, పృష్ఠము. తద్వి.-ంగ. (విణ.) పశ్చాద్భాగమున నున్నది:- వెనక-వెన్క వెనుకటిది, పింఁగలి, పిదప, పెడ. (సం.) పశ్చిమము: ఎ. పృష్ఠతోర్థకమునకు:-- (అవ్య) రూ — వెనక — వెన్క. వెనుకల, అంత, అంతట, అవతలి, ఆదట, ఐద, కలయ-కలయఁగ. క్రన్న, తరువాత—తరువాయి, తర్వాత, పదంపడి-పదపడి, పిదప, పిమ్మట, మఱి, వెంబడి, వెన్న, (సం)—(అవ్య.)— అనంతరము, అపరము, అథ, అథో, యత; ఇ. (అవ్య.)- పశ్చాదర్థకమునకు:-అను. (తె.)-రూ-వెనక-వెన్క, వెంట; ఈ. దండువెనుకకు:— (సం.)— పార్ష్ణి; ఉ వెనుకప్రక్కకు:-(సం)—పుచ్ఛము; ఊ. (చూ, వీఁపు;) ఋ (చూ, వెంబడి.) ("చూ, రెలు.") 2. పూర్వకాలము. రామా. 6, ఆ. 198: చూ, లోను. 2; 3. పశమటిదిక్కు. య 5 ఆ.ఴ0: చూ, హరిత్తు 1; 4. ఉపేక్ష. భో. 6, ఆ 370:

చూ, సయాట: విణ; 5. ముందటిది ఫై. 4, ఆ. 103: చూ, తొలి. 7.

వెనుకంజవేయు, దే. అ. క్రి: చూ, వెనుదీయు. 1.

వెనుకఁబోవువాఁడు, దే. విణ: చూ, సహాయుఁడు. 1.

వెనుకచిక్కు, దే. అ. క్రి. వెనుకనుఁడు, వెనుకపడు.

వెనుకచూపులమెకము, ద్వ వి: చూ, రూ-వెనుచూపుమెకము.

వెనుకటిది, దే. విణ. పశ్చిమము (వెనుకభాగము): చూ, వెనుక. 1.

వెనుకటిపని, దే. వి. అపరకర్మము (గతించిన పని).

వెనుకటివాఁడు, దే. వి. (వెనుక+వాఁడు) 1. తమ్ముఁడు (అన్నగలవాఁడు): చూ, సహోదరుఁడు. విణ; 2. వెనుక నున్నవాఁడు, పింగలి. (సం.)—పాశ్చాత్యుఁడు.

వెనుకదీయు, దే. అ. క్రి. 1: చూ, వెనుదీయు; 2: చూ, సంకోచించు.

వెనుకద్రొక్కు, దే. అ. క్రి చూ, వెనుదీయు.

వెనుకపడు, ద్వ. అ. క్రి 1: వెనుకచిక్కు; 2. ధనము వెచ్చముకాక కూడఁబడు.

వెనుకపాటు, ద్వ. వి. వెనుకపడుట. స్వా. 3, ఆ. 28.

వెనుకమేను, దే. వి. (వెన్నుగల వెనుకశరీరము): చూ, వీఁపు. 1.

వెనుకమ్రానును, దే. వి. ఏతపుబానకు నీళ్లెత్తువాఁడు కూర్చుండుకై నిలుపుకాళ్లమీఁద అడ్డముగా నుంచినమ్రాను.

వెనుకల, ద్వ. వి: చూ, వెనుక. 1.

వెనుకవేయు, దే. స. క్రి. ధనము వెచ్చముచేయక కూడఁబెట్టు: చూ, సేకరించు. 2.

వెనుకుట. దే. వి. రూ-వెనుకుడు; చూ, సమీక్షణము. 2,

వెనుకుడు,—పై.—(రూ-వెన్కుడు).

వెనుకొను, దే. స క్రి. రూ—వెనొక్కను: చూ, వెంబడించు. మార్క. 2, ఆ. 312.

వెనుచఱచు,—పై —ఉ, రా. 3, ఆ. 401.

వెనుతవులు,—పై. —(రూ-వెన్తవులు).

వెనుచూపుమెకము, దే. విణ: చూ, వెలుఁగుబంటి.

వెనుదన్ను, దే. అ. క్రి. 1. వెనుకనిల్చు. రూ--వెనుదన్ను; స. క్రి. 2: చూ, వెంబడించు. (రూ-వెనుదన్ను)

వెనుదీయు, దే. అ. క్రి. వెనుకకుమఱలు, యుద్ధము వలనఁ బాఱు. ఉ. రా. 7. ఆ. 132: చూ, స్రుక్కు. (7)

వెనుదీయువాఁడు, వా. వి. (సం.) — భయద్రుతుఁడు, కాంది గ్భూతుఁడు, కాందిశీకుఁడు.

వెనువెంట, దే. ద్ర. మిక్కిలివెంబడి.

వెన్క, దే. వి. విణ. ద్రః చూ, రూ-వెనుక. (పశ్చాద్భాగమునకు:- విజ. 3, ఆ. 206.)

వెన్కుడు, దే. వి: చూ, రూ-వెనుకుడు.

వెనొక్కను, దే. స. క్రిః చూ, రూ-వెనుకొను.

వెన్తవులు, రూ-వెనుతవులు.—పై —

వెన్న, పై.=విలీన. (వెల్ల+నేయి) పెరుఁగుచిలికియెత్తినది. మిసిమి. (సం.)—కట్వరము. దధిత్థము, దధిఫలము, దధిసారము, నవనీతము, నవోద్ధృతము, సరజము (చూ, స్తన్యము.")

వెన్నంటు, దే. స. క్రి: చూ, వెంబడించు.

వెన్నచెఱకు, వా. వి. వెన్నదేవికూర*.

వెన్నడాయి, ద్వ. వి ఒకపిట్ట: చూ, పక్షి.

వెన్నడి, దే వి: (వెనుకనంటివెళ్ళుట చూ, వెంబడి. 1. హరి. పూ. 3. ఆ. 210.

వెన్నడించు, దే.స.క్రి:చూ, వెంబడించు ఉ,హరి 3,ఆ. 107.

వెన్నడికొను, —పై.—

వెన్నతోడ, జా. చిన్నప్పటినుండియు. "ననవిల్తు శాత్రంబు మినుకులావర్తించుపని వెన్నతోడఁబెట్టినదిమాకు."మను చ.

వెన్నదేవికూర, ద్వ. వి: వెన్నచెఱకు*.

వెన్నదొంగ, ద్వ వి. నవనీతచోరుఁడు, వెన్నముచ్చు, కృష్ణుఁడు: చూ, విష్ణువు. 1.

వెన్నదొంగయన్న, ద్వ.వి.బలరాముఁడు:చూ,హలాయుధుఁడు.

వెన్నపడిదము, ద్వ. వి: చూ, భక్ష్యము. నై. 6, ఆ. 120.

వెన్నపాలకాయ, ద్వ. వి.—పై.—

వెన్నపూస, ద్వ. వి; వెన్నముద్ద. 1.

వెన్నపము, వై. వి: చూ, భక్ష్యము. కళా. 7, అ. 81.

వెన్నమడుగు, ద్వ. వి. ఒకరకముబిట్ట: చూ, స్థూలశాటకము (వస్త్రము.)

వెన్నముచ్చు, ద్వ. వి: చూ, వెన్నదొంగ. [హిమాంశువు

వెన్నముద్ద, ద్వ. వి. 1: వెన్నపూస; 2 చంద్రుఁడు: చూ,

వెన్నముద్దకోడి, వా. వి. ఒకపిట్ట: చూ, పక్షి.

వెన్నముద్దలు, ద్వ. వి. బ. 1. శాలిధాన్యవిశేషము: చూ, ధాన్యము; 2. (బ: చూ, వెన్నముద్ద 1.

వెన్నమెఱుఁగు, ద్వ. వి: చూ, భక్ష్యము.

వెన్నయుండ, ద్వ. వి: చూ, భక్ష్యము.

వెన్నవెదురు, వై. వి. 1. తటిగొబ్బ*: చూ, శిశల్య. 1; 2. దంతి*: చూ. శిశల్య. 4.

వెన్నాడు, దే. స. క్రి: చూ, వెంబడించు.

వెన్నాన, దే. వి. 1: చూ, సహాయము; 2: చూ, వెంబడి. (వెన్నంటుట).

వెన్నిచ్చు, ద్వ. అ. క్రి: చూ, వెనుదీయు.

వెన్ను. దే. వి. రూ-వెను. 1: (వెన్ననపుట్టునది) కంకి, కండె. (సం.)—కణిశము. సస్యమంజరి. తద్వి.— ౧: గగ్గులకాఁడు; ౨: గగ్గులు; ౩ జిట్ట; ళ: (చూ, పొటకిఱు): 2: చూ, వీఁపు; 3. ఇంటినడికొప్పు: చూ, సదనము. 1; వా. ఆవ్య 4. పృష్ఠతోర్ధకము: చూ, వెనుక. 1.

వెన్నుఁడు, వై. వి. = విష్ణు: చూ, విష్ణువు. 1.

వెన్నుకట్టె. ద్వ వి. పృష్ఠబంధము

వెన్నుగంట, ద్వ. వి. కేశబంధవిశేషము: చూ, వేనలి.

వెన్నుగాఁడి, దే. వి: చూ, వెన్నుబద్ద.

వెన్నుచూపుట, జా. ఓడిపోవుట. "మున్నుగనె వానికిఁదన వెన్నుఁజూపమికై." (ధర్మజరాజసూయము.)

వెన్నుదన్ను, దే. అ. క్రి, స. క్రి: చూ, రూ-వెనుదన్ను. 1, 2.
వెన్ననంటు, ద్వ. వి. అర్జునుఁడు: చూ, సుభద్రేశుఁడు
వెన్ననడుగుపాప, ద్వ. వి. గంగ: చూ, నది.
వెన్ననరదము, వై. వి. గరుడుఁడు: చూ, హరివాహనుఁడు.
వెన్ననికొడుకురాణి, వై. వి చూ, సరస్వతి.
వెన్ననిలెంకి, ద్వ. వి: చూ, సముద్రము
వెన్ననిమడుంగుపాన్పు, ద్వ. వి. శేషఫణి: చూ, సర్పము.
వెన్ననివలకన్ను, ద్వ. వి: చూ, సూర్యుఁడు.
వెన్ననెడమకన్ను, ద్వ వి: చూ, హిమాంశువు,
వెన్ననెదకొమ్మ, ద్వ. వి: చూ, లక్ష్మి. 1.
వెన్నుపట్టె, ద్వ. వి. 1: చూ, వెన్నెముక; 2: చూ, వెన్నుబద్ద.
వెన్నుపాన్పు, ద్వ. వి. శేషఫణి: చూ, సర్పము.
వెన్నుపాము, దే. వి. మజ్జారజ్జువు, సుషుమ్ననాడి, కశేరుక నాడి. (చూ, నాడులు. 3.)
వెన్నుపూస. దే. వి: చూ, వెన్నెముక.
వెన్నుబద్ద, దే. వి. ఇంటినడికొప్పుత్రాను: వెన్నుగాఁడి, వెన్నుపట్టె, వెన్నుత్రాను.
వెన్నుత్రాను, దే వి: చూ, వెన్నుబద్ద.
వెన్నుమచ్చదునీఁడు, ద్వ. వి అర్జునుఁడు: చూ, సుభద్రేశుఁడు
వెన్నువలచూపు, ద్వ. వి: చూ, సూర్యుఁడు.
వెన్నెముక, దే. వి: కోలెముక - కోలెమ్ము-కోలెమ్ముక-క్రోలెముక, పూసయెముక, వెన్నుపట్టె, వెన్నుపూస. (సం.) ఆధారదండము, ఏకవింశన్మహామణి, కశేరుక-కశేరుక—కనేరుక, గాంగేయము, వంశము: (చూ, శల్యము. 1.)

వెన్నెల, ద్వ. వి. (వెల్ల+నెల) 1: చందిరిక, నెలవెలుఁగు, రేయెండ (సం.)-అకల్క, కక్ష్యము-కామవల్లభ, కార్తికోత్సవము, కైరవి, కౌముది, చంద్రశాల, చంద్రిక, చాంద్రి, చార్వి, జ్యోత్స్న-జ్యోత్స్ని, జ్యోత్స్నిక—జ్యోత్స్నికి. హరిచందనము. తద్వి.- ౧. పండువెన్నెల, తటిపి వెన్నెల. (చూ, పున్నమ) ("చూ, హరిచందనము.2"); 2. నతి: చూ, హాణిగలు; 3. నతి విశేషము: చూ, హాణిగలు.
వెన్నెలకారు, ద్వ. వి. శరదృతువు: చూ, మాసద్వయము.
వెన్నెలకుప్పలు, ద్వ. వి. బ: చూ, బాలక్రీడ.
వెన్నెలకోలు, ద్వ. వి. నతి: చూ, హాణిగలు.
వెన్నెలగుత్తి, ద్వ. వి: చూ, హిమాంశువు.
వెన్నెలచిన్నిపువ్వులు, ద్వ. వి. బ. నతివిశేషము: చూ, హాణిగలు.
వెన్నెలనారి, ద్వ. వి. మన్మథుని అయిదవదియగు వింటియొక్క నారి. (దీనిబాణములు.— మొదలిజొన్న, దిరిసనము, మొగలిపూలు): స్థావరము. 1.
వెన్నెలపిట్ట, ద్వ. వి: చూ, వెన్నెలపులుఁగు.
వెన్నెలపులుఁగు, ద్వ. వి: చందమామపులుఁగు, నిప్పుదిండి, నిప్పులనుమ్రింగుపులుఁగు, నెలత్రావడము, నెలపులుఁగు - నెలసుల్గు, మంచుత్రాగుడుపులుఁగు, వన్నియలపిట్ట, వన్నెపులుఁగు, వెన్నెలపిట్ట, వెన్నెలపులుఁగు. (సం).— ఊతి భము, గుంద్రాలము,చ,చకోరకము,చకోరము, జీవంజీవము-జీవజీవము, జ్యోత్స్నప్రియము. తద్వి.— చకోరముల గుంపునకు (సం).—చాకోరము.
వెన్నెలత్రోవులు, ద్వ. వి. బ: చూ, వెన్నెలకుప్పలు.
వెన్నెలరాయఁడు, ద్వ. వి: చూ, హిమాంశువు.
వెన్నెలతేఁడు, —వై.—
వెన్నుడు, ద్వ అ. క్రి. చూ రూ-వెనుఁబడు. (విషాదించుటకు:-భార. ఆది. 2, ఆ. 9.)
వెన్నాటు, ద్వ. వి: చూ, రూ-వెనుబాఁటు. (విషాదమునకు.—భార విరా. 2, ఆ. 105.)
వెన్వెంట, దే. ద్ర. మిక్కిలి వెంబడి: చూ, వెంబడి.
వెప్పు, దే. వి ఉష్ణము. స్వా. 4 ఆ 60: చూ, సంజ్వరము. 2.
వెమ్ము, దే. అ క్రి. తప్పించు: చూ, సంతాపించు.
వెయి, దే. స. రూ-వెయ్యి—వే-వేయి: చూ, సహస్రము. (చూ, సంఖ్య)
వెయ్యి, దే. వి. —వై.—
వెరఁగు, దే. వి: చూ, రూ-వెఱఁగు. 1-2-3. (వింతకు—ప్రభా. 4, ఆ. 47)
వెరఁజొడు, దే. స. క్రి. జొరుకొను: వెరఁజు.
వెరఁజు, —వై.— [ఉపాయశాలి)
వెరవరి, దే. విణ. నేర్పరి: చూ, సమర్థుఁడు (ఇతఁడె
వెరవిఁడి, దే. విణ ఉపాయహీనుఁడు.

వెరవు, దే. వి. రూ-వెరుపు, 1. అనువు, ఇమ్ము, ఉత్తి, ఉపమ, ఎత్తు, ఎత్తుగడ, ఒడికము, ఒఱపు, కీలు, జితనము, జిత్తు, తెఱకువ, తంతు, దీమసము నెప్పు పొక్కి, మందు, మేవడి, వజ్జు, వయినము-వైనము, వయిపు-వైపు, వలను, వళవు. (సం.)— అంగము, ఉపమ, ఉపాయము, క్రియ, గండకము-గండము, గతి, తంత్రము తీర్థము, ద్వారము, నిస్తరణము, నిస్సరణము, ముఖము, యుక్తి, యోగము, విధానము. తద్వి.—౧. ఉపాయములు నాలుగు:— సామ, దాన, భేద, దండములు; ౨. ఉపాయములు ఏడు:— సామ, దాన, భేద, దండ, మాయ, ఉపేక్ష, ఇంద్రజాలములు; ౩. ఉపాయములు ఆఱు: — సామ, దాన, భేద, నతి, ఉపేక్ష, రసాంతములు; 2. జీవనోపాయము. హరి. పూ. 7, ఆ, 130: చూ, స్థితి. 5; 3: చూ, విధము. 1. య. 2, ఆ. 92; విణ. 4. యుక్తము. ఉ, హరి. 4, ఆ. 168: చూ, యోగ్యము. 2; 5. వళము. నిర్వ. 3, ఆ, 5: చూ, స్వాధీనము.
వెరవేఁకి, ద్వ. వి. విరహతాపము. హరి. ఉ. 7, ఆ. 190: చూ, సంతాపము.
వెరసి, దే వి. 1. లెక్క మొత్తము: చూ, సంకలనము: విణ 2, కడపటిది. కళా. 5, ఆ. 78 అంత, కడగొట్టు. (సం.)— అంతము, అంతిమము, అంత్యము, ఉత్తమ, చరమము. జఘన్యము. పశ్చిమము, పాశ్చాత్యము, సాంతము, సాకల్యము.(అవ్య.)-కించ. ("చూ,సాకల్యము")

వెరసు, దే.వి రూ—వెరుసు. అంకెలు లోనగువాని సంకలనపు పంక్తులు, "పుట్లవెరుసు; టంకాలవెరుసు" మొ.

వెరువు, దే. వి: చూ, రూ—వెరవు విక్ర. 7, ఆ. 61.

వెరుసు, వా. విఃచూ, రూ—వెరసు

వెఱ, దే. వి. 1. రూ—వెఱఁగు-వెఱపు-వెరఁగు, భయము: చూ, సాధ్వసము; 2: చూ, వింత. 1.

వెఱఁగు, దే. వి. రూ—వెరఁగు. 1. భయము: చూ, సాధ్వసము; 2: చూ, వింత. 1. జై 1, ఆ. 114; 3: చూ, వెఱవెఱపాటు. ఉ, హరి. 5, ఆ. 33.

వెఱఁగుపడు, ద్వ. అ. క్రి. 1. అక్కజపడు: చూ, వెఱఁగొందు. 1, భార. ఆర 7, ఆ 158; 2. తటకాపడు: చూ, వెఱఁగొందు. 2.

వెఱఁగుపడువాఁడు, ద్వ. విణ. విస్మయాస్వితుఁడు.

వెఱఁగుపాటు, ద్వ.వి: చూ, వెఱఁగు. 1-2-3. (వింతకు:—భార. విరా. 5, ఆ. 126.)

వెఱఁగొందు, దే.అ.క్రి. 1. అక్కజపడు, అచ్చరువడు, అచ్చెరుపడు-అచ్చెరువుపడు, అబ్బురపడు—అబ్బపడు, అరుదందు, వింతపడు, వెఱఁగుపడు. (మి.)-అద్భుతపడు, ఆశ్చర్యపడు; 2. ఉబ్బరపోవు, తటకాపడు, నివ్వెరపడు, ముడుగు, జీచ్చవడు, వెఱఁగుపడు. (మి):చేష్టలుడుగు. ("చూ, స్రుక్కు(6)")

వెఱక, దే. వి: చూ, వెంఱ్రుక.

వెఱచఱచు. దే. అ. క్రి. భయపడు: చూ, స్రుక్కు. (6)

వెఱచు, దే. అ. క్రి.—పై.--ఉ, హరి 6, ఆ. 134, రామా. 2, ఆ, 13.

వెఱపరి, దే. విణ. 1. అదురుగుండియ—అదురుగుండె, అఱి. కోశె, పంద, పిటికి, బెదిదుఁడు. (సం.)—అధీరుఁడు, అశూరుఁడు, ఆతంకితుఁడు, ఆపోగండఁడు, ఉగ్రంపశ్యుఁడు, ఉగ్రుఁడు, కాకరూకుఁడు, కాకలూకుఁడు కాఁతరుఁడు, ఘోరుఁడు, చకితుఁడు, త్రస్నువు, దీనుఁడు, భయంకరుఁడు, భయశీలుఁడు, భీకరుఁడు, భీరుకుఁడు, భీరువు, భీలుకుఁడు, భీముఁడు, భీష్ముఁడు, భేలుఁడు. విక్లబుఁడు, విలక్షుఁడు, వృకుఁడు, శంకితుఁడు తద్వి.— ౧. భయమును పుట్టించువానికి:-భయంకరుఁడు, భీకరుఁడు, భీముఁడు; ౨. భయపడినవాఁడు:—దరితుఁడు, దీనుఁడు; 2. భయశీలురాలు: చూ, స్త్రీ.

వెఱపించు, వా. స. క్రి. అంకించు, అదలఁగొట్టు, అదలించు, అదరించు-అదలించు, అదలు, అదలుచు-అదల్చు, ఆడించు, ఆరుచు-ఆర్చు-ఆఱుచు, కంకు, గదుము, గదుముకొను, గద్దించు, జంకించు, జంకెయొనర్చు, జళిపించు, బెదరించు, విసరు. (సం.)- అధిక్షేపించు, తర్జించు, నిర్భర్త్సించు (మి)-భయపెట్టు. (తె.)—అదలు.

వెఱపిఁది, దే. విణ 1 భయములేనివాఁడు: 2. భయములేనిది

వెఱపు. దే. వి. భయము: చూ, సాధ్వసము.

వెఱపుఁదీర్చి కాపాడినవాఁడు, అం: చూ, పితలు.

వెఱబొమ్మ, దే. వి. పళ్ళాదులకు వెఱపు పుట్టుటకై భీకరాకారముగఁ బ్రతిష్ఠించెడు ప్రతిమ. విక్ర. 2, ఆ. 179. (గండారపుబొమ్మ అని కొందఱు): చూ, హరిజ. 3.

వెఱవెఱపాటు, ద్వ. వి. తటకా, నివ్వెర-నివ్వెఱ-నివ్వెఱఁగు. నివ్వెఱపాటు, జీచ్చ, వితాకు, వెరఁగు-వెఱఁగు. (సం.)--నిశ్చేష్టత. (చూ, విభ్రమము. 1)

వెఱ్ఱి, దే. వి. 1. (ఉ, హరి. 4, ఆ. 48): ఉమాదము-ఉమ్మాదము, కయివు-కైవు. తిక్క-త్రిక్క, పిచ్చ. పిచ్చి. పిచ్చితనము, రింబ-రిబ్బ-రిమ్మ, వీరడి, వెంగళితనము—వెకలితనము, వెఱఁగుతనము, వేఁదుఱు, వేలాకోలము, సీసము. (సం.)—ఉన్మాదము-చిత్తవిభ్రమము, పిత్తము పైత్యిషము ("చూ, సీసము. 2."); (పిచ్చికిని వెఱ్ఱికిని కొద్దిభేదము కలదని కొందఱు): 2. అవివేకము రామా 6, ఆ. 152: చూ, స్వాపము. 3; 3. తిక్క, పిచ్చివాఁడు, లేమరి, వీరఁడి-వీఱిఁడి, వెంగలి—వెంగళి, వెకలి—వెక్కలి, వెఱఁగు, వెఱఁద. వెఱ్ఱివాఁడు, వేందుఱు, వేఱిఁడు. (సం.)—ఉన్మత్తుఁడు, ఉన్మదితుఁడు, ఉన్మదిష్ణువు, ఉన్మాదకుఁడు, ఉన్మాదవంతుఁడు—ఉన్మాదవతుఁడు, ఉన్మాదుఁడు, కాట్యకూటుఁడు. తద్వి.— పుట్టువెఱ్ఱి; 4. అవివేకి: చూ, స్తబ్ధుఁడు; 5. వికారముగలవాఁడు:— భీభత్సుఁడు; 6. వివేకము లేనిది:— వెఱ్ఱిబాగులు.

వెఱ్ఱికుక్క, దే. వి. పిచ్చికుక్క: చూ, ఱునకము.

వెఱ్ఱిచెఱకు, దే. వి. చెఱకువంటి యొకానొకగడ్డి*: చూ, తృణము. 1.

వెఱ్ఱిజిలేడు, దే. వి. అలర్కము*: చూ, వికీరణము.

వెఱ్ఱితుమ్మ, దే. వి. ఒకరకముతుమ్మ*: చూ, విట్ఖదిరము.

వెఱ్ఱిదీరె రోఁకలితలఁ జుట్టుమన్నట్లు, జా రోఁకలి తలఁ జుట్టుమనుటచే వెఱ్ఱి తీరలేదనుట. "వెఱ్ఱిదీరెరోఁ, కలిఁదలఁ జుట్టుమన్న క్రియగా." (కళాపూర్ణోదయము.)

వెఱ్ఱినిమ్మ, దే. వి ఒకానొకనిమ్మ*: చూ, నిమ్మ.

వెఱ్ఱినీళ్లమేలువాఁడు, దే వి. బలరాముఁడు: చూ, హలాయుధుఁడు.

వెఱ్ఱినేళ్ళు, ద్వ. వి బ. మధ్యము. అచ్చ. యు, కాం 231: చూ, సుర. 2.

వెఱ్ఱిపుచ్చ, దే. వి. ఒకరకముపుచ్చ: చూ, హరివాలుకము.

వెఱ్ఱిబచ్చలి, దే. వి. ఒకరకముబచ్చలి*: చూ, హీలమోచి.

వెఱ్ఱిబాగులు, దే. వి. 1: చూ, వెఱ్ఱి. 4; 2 చూ, వెఱ్ఱి. 6.

వెఱ్ఱిబీఱ, దే. వి. చేఁతిబీఱ*: చూ, హ్రస్వగవేధుక.

వెఱ్ఱిమేడి దే వి. కాకిమేడి, కుక్కమేడి, బమ్మమేడి-బొమ్మమేడి-బ్రమ్మమేడి. (సం.—అరాజి, ఆదుంబరి, కాక, కాకోదుంబరము-కాకోదుంబరిక-కాకోదుంబరిక, కుష్ఠఘ్ని, కృష్ణోదుంబరిక, ఝిల్లోదుంబరిక, చిత్రౌషధము, జఘనేఫల, ఫల్గువు మలపువు మలయువు, వాయసి.*; (చూ, మేడి 1.) కాకిమేడి = వాయసి, కుక్కమేడి=మలపువు, మలయువు.) ("చూ, హేమదుగ్ధకము.")

వెఱ్ఱిమొగము, వా. వి. తెలివిలేనివాఁడు: చూ, స్తబ్ధుఁడు.

వెఱ్ఱియావలు, దే. వి. బ. తెల్లావలు: చూ, సర్షపము.

వెట్టివాఁడు, దే. విణ. పిచ్చివాఁడు: చూ, వెట్టి. 3.

వెట్టెత్తు వా. అ. క్రి. తిక్కగొను, పిచ్చెత్తు.

వెల, దే. వి. 1. కొనువస్తువులు లోనగువాని కిచ్చెడు విలువ అమ్మెడువస్తువులు లోనగు వానికిఁజెప్పెడుధర):—అగ్గువ-అగ్గువు, అమ్మకము, అమ్ముడు, కిమ్మతు-కిమ్మత్తు, ఖరీదు, జట్టి, తెగుబడి, దర, బోగము, మొల్లమి-మొల్లము, రో—రోయి. (సం.)—అపక్రయము, అవక్రయము, అర్ఘము, అర్ఘువు, క్రయము, పణము, భృతి, మూల్యము, ఋచకము, రోకము. వస్నము, విక్రయము, విపణము, శూలము. (అవ్య):-ఓ; తద్వి.—ఁ. కిమ్మతు-కిమ్మత్తు-ఖరీదు, అగ్గువ-అగ్గువు; ఁ. ఎండినమాంసముయొక్క వెలకు:-శౌష్కలము; 2. పందెము. ఉ, హరి. 3, ఆ. 112: చూ, వ్యవహారము. 4.

వెలందుక, వై. వి. = వనితా: చూ, రూ—వెలఁదుక.

వెలఁగ, దే. వి. 1. (సం. ప.)—అతిస్యందము, కపిప్రియము, కపిత్థము-కపిత్థము, కరంజిఫలకము, కరభవల్లభము, కాతిన్య ఫలము, ఖరపాదాధ్యము, గంధఫలము, గ్రంధిఫలము, గ్రాహి, చిరపాకి, దంతశఠము, దధితము, దధిఫలము, దధిసారము, పుష్పఫలము, మన్మథము తద్వి.—ఁ. నల్లవెలఁగకు:—(సం.)—టంకము; ఁ. పుల్లవెలఁగ. (సం.)—వ్యాఘ్ర పాదము; ఇ. ముల్లవెలఁగ. (సం.)—కంటకపిత్థము, కశేరుకము, గ్రంధిలము, చతురశ్రికము, వ్యాఘ్రపాదము. (ఁ. ఇ. లకు భేదము లేదని కోందఱు) (పైపెంకు కండకాయజాతిలో నిది.) అం. 2: చూ. దోహదశాస్త్రము. (తేనె నెయ్యి బెల్లము పాలు దీనికి మంచియెరువులు.)

వెలఁది, వై. వి. 1 = వనితా. (దేశ్యమని శ-ర) ఆఁడుది. విజ. 1, ఆ. 146: చూ, స్త్రీ; 2. = వనితా. (దేశ్యమని శ-ర.) గరగరికయైన ఆఁడుది: చూ, స్త్రీ, దే. వి; 3. ధాళధళ్యము. విజ 1, ఆ. 195, విణ; 4. నిర్మలము. భో. 2, ఆ 91; స్వా. 3, ఆ. 31: చూ, శుద్ధము. 3; 5 ప్రసన్నము: చూ, శుద్ధము 3.

వెలఁదుక, వై. వి. = వనితా. రూ-వెలందుక. (దేశ్యమని శ-ర): చూ, వెలఁది. 1—2. అచ్చ. సుం, కాం. 61.

వెలచు, వై. స. క్రి: చూ. రుద్దు. పర. 4, ఆ. 186.

వెలనాడు, దే, వి. రూ—వెల్నాడు ఒకానొక దేశము: చూ, సీమ (1) (దేశములు)

వెలపట, దే. ద్రః చూ, రూ—వెలపల.

వెలపలుండు, వా. అ. క్రి. 1. బుతుమతియగు: చూ, సమర్తుడు; 2. బయటనుండు.

వెలపల, వా ద్ర. 1: చూ, వెలపట; 2. ఎడమ: చూ, సవ్యము 2.

వెలపోవు, దే. అ. క్రి. అమ్ముడుపోవు.

వెలమ, దే. వి. శూద్రజాతి విశేషము, దొర. (మి)పద్మవెలమ. (సం.)-పద్మనాయకుఁడు. వీరు గౌరవముగ పిలిపించుకొనుట యందును తమ నామముతుదను గౌరవచిహ్నముగా 'గారు' లోనగువానిని పెట్టుకొనుట యందును ఇష్టముగలవారు.)

వెలమసంది, దే. వి. రూ-వెలుమసంది, వెలుమ, చివికివెలమ, చెలికవెలుఁగు. (సం.)--కాక, కాకకల, కాకజంఘ, జీవన—జీవని, లోమశ*.

వెలయాలు, దే. వి. (వెల + ఆలు): చూ, వేశ్య.

వెలయించు, దే. స. క్రి. వెల్లడించు, వెల్లడిచేయు. (సం.)—ఆవిష్కరించు, ప్రకటించు.

వెలయు, వై. అ. క్రి. 1. ఒప్పు: చూ, సమ్మతించు; 2. = విలస్. ప్రకాశించు: చూ, హవణిల్లు: 3. ప్రసన్నతనొందు. హరి. పూ. 6, ఆ. 95. తిలకించు, తెలియు, తేలు; 4. ప్రసిద్ధికెక్కు. మార్క. 2, ఆ. 340. పొంపిరివోవు, పీనుమిగులు; 5. ప్రకాశిత మగు. భార. విరా. 4, ఆ. 75: చూ, సుబ్బు. 2.

వెలయెలనాగ, దే. వి: చూ, వెలయాలు.

వెలరాఁడు, ద్వ. అ. క్రి. 1. తెల్లనగు: చూ, వేవు; 2: చూ, వెల వెలఁబాఱు.

వెలరు, వై వి. = ధవళ. తెల్లన: చూ, వర్ణము. 6.

వెలరువాఱు, ద్వ. అ. క్రి. 1. తెల్లనగు. లక్ష్మీ. 3, ఆ. 131: చూ, వేవు; 2: చూ, వెలవెలఁబాఱు.

వెలలఁబన్ను, ద్వ. స. క్రి: చూ, వెల్లగొట్టు.

వెలలు, దే. అ. క్రి రూ-వెడలు భార. ఉద్యో. 1, ఆ. 126: చూ, సాగు.

వెలలుచు, దే. ప్రే: చూ, రూ-వెడలుచు.

వెలవ, వై. వి. = విలేపి. కాఁపుడుగంజి, పేయము: చూ, సాదము (1)

వెలవెలఁది, దే. విః చూ, వెలయాలు.

వెలవెలఁబాఱు, ద్వ. అ. క్రి. వివర్ణమగు. స్వా. 5, ఆ. 62: రూ—వెలవెలనగు—వెఁ వెల్లనగు-వెలవెలనవోవు—వెల వెలఁబోవు, వెలరాఁడు—వెలరువాఱు, వెలుకఁబాఱు, వెల్లఁబాఱు, వెల్లనగు, వెల్వెలఁబాఱు, గాజువాఱు. తెలతెలఁబోవు, తెలతెలవాఱు, దిల్లపడు-దీలుపడు—దిల్లపోవు, పీరు విడుచు, పుల్లసిడు—పుల్లసిల్లు, విన్నఁబడు, విన్నఁబోవు. తద్వి.—వెలువెలుకఁబాఱు-వెల్వెలుకఁబాఱు.

వెలవెలబోవు, —పై.—

వెలవెలన, వై. విః చూ, వెలవెలపాటు. (విణయందు.-పంచ. వేం. 1, ఆ. 221.)

వెలవెలనగు, ద్వ అ. క్రిః చూ, వెలవెలఁబాఱు. పంచ. నా. 5, ఆ. 19.

వెలవెలనవోవు, పై.—శకాం. 4, ఆ. 125.

వెలవెలపాటు, వై. విః చూ, వైవర్ణ్యము.

వెలవెల్లనగు, ద్వ అ క్రిః చూ, వెలవెలఁబాఱు.

వెలారించు, దే. స. క్రి. రూ-వెలారుచు-వెలార్చు. 1: చూ, వెళ్లగొట్టు; 2: చూ, వెలిపుచ్చు.

వెలారుచు, -పై.-(బయలుపఱచు అనుటకు.-కళా. 2, ఆ. 117.)

వెలార్చు, —పై.—

వెలి, దే. వి. 1. బహిఃప్రదేశము: చూ, వెలుపల. 1; 2. వెలి వేయుట. (సం.)-ఆంక్షి, బహిష్కరణము, బహిష్కారము; 3. దేహముయొక్క బహిఃప్రదేశము; 4. బయలుపాటు. పాండు. 3, ఆ. 59; విణ. 5. బాహిరము, బాహ్యము. మార్క. 3, ఆ 368: చూ, స్పష్టము; వై. వి. 6 = వలక్షి. తెలుపు: చూ, వర్ణము. 6; విణ 7. తెల్లనిదిః చూ, వర్ణము. 6; అవ్య. 8: చూ, వెలపల 1.

వెలికత్తె, వా. వి. తోపనంగొఱవి.

వెలికత్తెరనేల, ద్వ. వి. కంకరమన్ను కలిసిన భూమి: చూ, హరిప్రియ. 2, (భూమి. 1)

వెలికి, దే. వి: చూ, వెలిచ*.

వెలికిలు, దే. అ. క్రి. 1. వీఁపుక్రిందగు, తిరుగఁబడు; 2 వీఁపుక్రిందుగా పరుండు హరి. పూ. 8, ఆ. 135.

వెలిగడ, ద్వ. వి. మెట్టనేల: చూ, హరిప్రియ. 2, (భూమి.1.)

వెలిగారము, వై. వి. గవ్వచౌకము: చూ, లవణము. 1-ళ.

వెలిగిడ్డి, వై. వి. కామధేనువు: చూ, ధేనువు

వెలిగుల్ల, వై. వి. కూఁతకైదువు, శంకము: చూ, సంకు. 1.

వెలిగొండ, ద్వ. వి. కైలాసము: చూ, పర్వతము.

వెలిగొరు, ద్వ. వి ఐరావతము: చూ, హస్తి.

వెలిగ్రుక్క, దే. వి. రతికూజితము: చూ, స్వరము. 2.

వెలిచ, దే. వి. పిండీతకము*: చూ, శ్వసనము. 3.

వెలిచంద్ర, ద్వ. వి. ఉంద్ర-ఉంద్రన-ఉంద్రెర-ఉంద్రస, ఉలిద్రమాను, కంపుఁదుమ్మ, చంద్ర, తెల్లతుమ్మ, వెలితుమ్మ. (సం.)— అనుసారము, అవతారము, అహిమాకరి, అరిమేదము, అహిమేదము, కంటకి, కంటకీద్రుమము, కదరము, కల్పకము, కాంభోజము, కాంభోజి, కార్ముకము, కుబ్జకంతకము, కుష్ఠఘ్నము, కుష్ఠహృత్తు, కుష్ఠారి, కుహరము, క్రిమిశత్రపము, క్షితిక్షమము, ఖదిరము, ఖదిరసారము, గండకారి—గండకాలి, గాయత్రి, గిరిమేదము, గువాకము—గూవాకము, గోధాస్కంధము, తిక్తశాకము, దంతధావనము, ధవము, బాలతనయము, రోహిణి, విట్ఖదిరము, శ్యామసారము, సారము, సోమవల్కము*, ("చూ, సోమవల్కము.")

వెలిచవి, దే. వి. అంకాట: చూ, వ్యభిచారము. 2.

వెలిచవుల్‌గన్నతొయ్యలి, ద్వ. వి. అంకులాఁడి. వేం. ఆం. 34: చూ, సైరిణి.

వెలిబిత్తరి, అం: చూ, కాయమానములు.

వెలిచియ, దే. వి: రూ-వెలిచె-వెల్చె: చూ, వర్తిక. 1.

వెలిచె, దే. వి. —పై.—

వెలిత, రూ-వెల్తి. 1. జీబు, దట్టము, వలపల—వలపలన—పలుచన-పల్చన. (సం.)— విరళము; 2. న్యూనము: చూ, సొడ్డు 1. తద్వి.—తొట్టి, రిప్పు, వీసర—వీసరము: చూ, సొడ్డు 1; 3. తఱచుఁదనములేమి; విణ. రూ—వెల్తి 4. తక్కువైనది; 5. తఱచుకానిది.

వెలితిప్ప, వై. వి: చూ, వెలిగొండ.

వెలితిమానిసి, ద్వ. వి. అల్పుఁడు: చూ, హీనుఁడు.

వెలితుమ్మ, ద్వ వి: చూ, వెలిచంద్ర*.

వెలిదమ్మి, ద్వ వి. తెలిదమ్మి. విజ. 2, ఆ. 194: చూ, సహస్రపత్రము.

వెలిదుక్కి, దే. వి. వానతడిదుక్కి. దుక్కి: చూ, నేద్యము. (చూ, రొంపిదుక్కి.)

వెలినాడుబ్రాహ్మణులు, ఆం: చూ, ఆంధ్రులు: చూ, బ్రాహ్మణులు. ("కృష్ణయజుర్వేదులు ఆపస్తంబ సూత్రమును, ఋగ్వేదులు ఆశ్వలాయన సూత్రమును, శుక్లయజుర్వేదులు కాత్యాయన సూత్రమును, ఆయి ఆశ్వలాయనులకును ఆపస్తంబులకును సంబంధములు గలిగియున్నవి. ఈ వెలినాడులు నైజాము రాజ్యములోఁ జేరిన యాంధ్రదేశమున నుండువారు. వల్లభ మతోద్ధారకుఁడను వల్లభాచార్యులీ వెలినాడులలోనివాఁడు, వీరిలో మూఁడుతెగలు గలవు (ఁ) శుద్ధవెలినాడులు, (ఎ) పేరుంబేడి వెలినాడులు, (ఇ) వెలినాడులు. మొదటిరెండును లౌకిక వైదికములయందు వర్తించువారు. మూఁడవతెగ గ్రామపాచకాది పురోహిత వృత్తిగల వారగుటచే కొంతకాలము వఱకు నింద్యముగఁ జూడఁబడిరి.")

వెలినోటిమెకము, ద్వ. వి: చూ, వెలుఁగుబంటి.

వెలిపము, దే. వి, విణ: చూ, రూ—వలిపము.

వెలిపుచ్చు, దే. స. క్రి: కక్కు, పెట్టు, బయలుపఱచు, బుగులుపుచ్చు, వెలారించు, వెలారుచు—వెలార్చు, వెలిపుచ్చు. (మి) బహిరంగ పఱచు.

వెలిపెట్టు, దే. స. క్రి: చూ, వెలివేయు. స్వా. 2, ఆ. 73.

వెలిబిత్తరి, అం: చూ, కాయమానములు.

వెలిమాడు, దే. వి. విదేశముల కంపఁబడు ధాన్యాదులు. (చూ, లోమాడు.)

వెలిమావు, ద్వ. వి. ఉచ్చైశ్రవము, ఇంద్రుని గుఱ్ఱము: చూ, హయము.

వెలిమిడి. ద్వ. వి. (వెలి + మిడుగు) రూ-వెల్మిడి. పంచ. నా, 1, ఆ. 384: చూ, భస్మము.

వెలిమొట్ట, ద్వ. వి ఒకచేఁప: చూ, మత్స్యము. 1.

వెలిమొన, ఆం: చూ, మొనలు.

వెలిమాను, ద్వ. వి: చూ, వేలుపుఁజెట్టు.

వెలియాలపోతురౌతు, ద్వ. వి: చూ, శివుఁడు.

వెలియాలు, దే. వి: చూ, రూ-వెలయాలు. ఆం, భా. ద్వి. 111.

వెలియు, దే అ క్రి. 1. వానకురిసి నిలుచు; 2. చాయయెత్తిపోవు.

వెలియునికి, దే. వి. (వెలి + ఉనికి) పరదేశమునందలియునికి: చూ ప్రవాసము. 2.

వెలిరతి, అం: చూ, రతి (సమరతులు.)

వెలివడు, వా. అ. క్రి: చూ, పాయవడు.

వెలివాఁడు, దే. వి. 1. మాల: చూ, సురియాళువు; 2. భ్రష్టుఁడు: చూ, సురియాళువు.

వెలివాడ, ద్వ. వి మాలపల్లె: చూ, సీమ. (1) (దేశములు)

వెలివాడవాఁడు, ద్వ. వి: చూ, వెలివాఁడు. 1. కాశీ. 7, ఆ. 241.

వెలివాఱు, దే.వి వేఁటాడెడుచోటబయటచుట్టుపాటించెడుపోఁగు.

వెలివిరియు, దే. అ క్రి: చూ, రూ-వెల్లివిరియు; 2: చూ, ముమ్మరించు; 3: చూ, వ్యాపించు; 4 ప్రకటితమగు; 5. కొదరు, చెదరు.

వెలివిసరు, దే. అ. క్రి. ప్రకాశితమగు. పంచ. వేం. 4, ఆ. 14: చూ, సుబ్బు 2.

వెలివెల్లు, ద్వ. వి: చూ, హిమాంశువు.
వెలివేయఁబడు, వా. అ. క్రి. బహిష్కరించబడు.
వెలివేయు, దే. స. క్రి: బహిష్కరించు, వెలివడు.
వెలిసె, దే. వి. పటలప్రాంతము: ఇంటిచూరు: చూ, సదవము. 1.
వెలు, దే.వి.వృత్తియందు వెలికివచ్చెడు ఆదేశము. "వెలుపల."
వెలుఁగు, దే. వి. 1. కిరణము: చూ, హాయనము. 2; 2 ప్రకాశము: చూ, వెలుతురు. 1; 3. (అచ్చ. ఆ, కాం. 42): ఎండ. (సం.)-ఆతపము, ఆభాసము, ఆలోకనము, ఉష్ణము, ఊష్మము, ఓజస్సు, ఘర్మము. ద్యోతము, ప్రకాశము, రౌద్రము. తద్వి.—ఁ పాటము; ఁ. ఈరెండ—నీరెండ; ఁ పొడయెండ; అ. క్రి. 4. ప్రకాశించు: చూ, హవణిల్లు; 5. (మార్క. 7, ఆ. 57); అడిచిపడు, ఎగసిపడు, ఎరియు, కనలు, కమరు-కమలు, కాలు, చిటచిటమను, చిటచిటలాడు, చిఱచిఱలాడు, చురచురమోవు, తనుకు, తీండ్రించు, దరికొను, మండిపడు, మండు, మటమటలాడు, మాఁడు, ముసముసమను—ముసముసయను, మెలకు. (సం.)—జ్వలించు. (మి.)—దగ్ధమగు. (స. క్రి.)— దహించు. తద్వి.—ఁ. (వి.) ఎఱమంట; ఁ. బగ్గుమను.
వెలుఁగుబంటి, దే వి: రూ—వెలుఁగుమంటి—ఎలుఁగుబంటి (ఎలుఁగుమంటి), ఎలుఁగు—ఎల్గు--ఎలువ, ఎలుఁగుగొడ్డు, ఎలువెలినోటిమెకము, ఇబ్బందిగాఁడు, పుట్టకాఁపు, పుట్టకూటిమెకము, పుట్టకూడు దిండి, పుట్టకూడు మెక్కు-మెకము, బొచ్చుమెకము, బొల్లిమోర మెకము, మొగము తెలుపు మెకము, లేదు, వెనుకచూపుల మెకము, వెనుచూపు మెకము, వెలినోటి మెకము. (సం.)—అక్షము, అచ్చ ఫల్లము, అచ్చభల్లము, అచ్ఛము, ఋక్షము, గుహాశయము, భల్లము-భల్లుకము-భల్లూకము—భాలూకము, మృగదంశకము. తద్వి.—ఏదడి. (చూ, భల్లము. 2).
వెలుఁగుమంటి, —పై.—
వెలుఁగుతేఁడు, దే. వి. త్విషాంపతి: చూ, సూర్యుఁడు.
వెలుఁగొందు, దే. అ. క్రి: చూ, వెలుఁగు. 4.
వెలుక, ద్వ. వి. (వెలి+ఉక) తెల్లన: చూ, వర్ణము. 6.
వెలుకఁబాఱు, ద్వ.అ క్రి: చూ, వెలవెలఁబాఱు.పాండు 4,ఆ.35.
వెలుగు, దే.వి: రూ-వెల్గు, అలవ, కంచియ-కంచె, కంచెకోట, కంచెగోడ, కంపకోట, కంపగోడ, కట్టువ, కల్ల-కల్లి, కాట్రగడ, తడుకు, దడి, తెట్టు—తెట్టువు. (సం.)—అవహాలిక, అవేష్టకము, ఓక, ఓద్యోలి, దళాలి,ప్రాచీనము, ప్రాచీరము, వాటము, వేష్టము. తద్వి.—ఁ: కరగోడ, కోరడి, గోడకాలు; ఁ: (సం.)—కుంబ:ఁ: చూ, మఱుఁగుగోడ. ("చూసరాతి.") ఁ. మోఁపు, అట్టము.
వెలుచ, దే వి. రూ-వెల్చ: చూ, సర్పము.
వెలుచు, దే. స. క్రి; రూ-వెలలుచు-వెల్చు. 1: కడపు,తోలు-త్రోలు, నడపు, నూకు, చఱపు, పూరగించు; ప్రే. 2: చూ, వెడలుచు, ఉ, హరి 5, ఆ 112; ఁ. (నూలు) తోఁడు; చుట్టు, తోఁడు
వెలుతురు, దే. వి. రూ—వెల్తురు. 1: ఒప్పు, కళకు-కళ్కు, గచ్చు, చెన్ను, చెలువము-చెలువు-చెల్వు, చాయ, జిగి,జోతి, జోత- జోతము- జోతాము— జోతి, డంబు, డాల్- డాలు, తీండ్ర, తుఱఁగలి, తులకింపు, తెలివి, తేజు, తొంగలి, తొలఁకు, దవురు—దొరు, పగటు, పిసాళము, పొలపము, పోసనము, బాజు, బిత్తరము, మించు, మిన, మిస, మెఱఁగు-మెఱుఁగు, మెఱపు- మెఱుపు, మేని, మొక్కళి, రంగు, రాణి, రువాణము, వంచియ—వంచె, వన్నియ-వన్నె, వెలుఁగు, వేఁడి, సిరి, నెర, సొంపు, సోయగము. (సం. ప): — అంకువు, అభిఖ్య, అభిరుచి, అర్చి, ఆర్చిస్సు, అవభాసము,అవి, అవద్యోతనము, ఆభ,ఆభాసము, ఇద్ధము, ఈశానము, ఈహ, ఉద్దీపనము, ఉమ, ఉల్లసము— ఉల్లాసము-ఊర్మి, ఓజస్సు, కకుప్పు, కచ, కమ, కలహము, కాంతి, కాశకము, కాశము, కాసువు, కేతువు, గోవు, చార్వి, ఛలి, ఛాయ, జ, జ్యోతి, తేజము, త్విట్టు, దీప్తి, ద్యుతి, ద్యోతము, ధామము, నీకాశము, ప్రకాశము, ప్రభ, భా, భాతి, మయూఖము, మహస్సు, రశ్మి, రుక్కు-రుచి, రోకము, రోచిస్సు, వర్చస్సు, వర్ణము, విలసనము, వికాశము, వీతి, వీర్యము, వ్యవాయము, శమ్, శోచిస్సు, శోభ, శ్రీ,సహము. (అవ్య):— ఆపి, ఇ, ఇదానీమ్, ఏ, చ. తద్వి.— ఁ. అధిక ప్రకాశమునకు- జగ్గు, తలుకు-తళుకు, తళతళ, నిగనిగ, నిగ్గు, పస, బెళఁకు-బెళుకు,మినమిన,మిలమిల, మెఱఁగు-మెఱుఁగు, రవరవ. (సం.):- క; ఁ. నిప్పునందలి యధిక ప్రకాశమునకు.- కనకన; ఁ: చాయ. (సం.) ఛాయ, శోభ; ఄ. ఎండజిగికి —(సం)— ఝిల్లి ఝిల్లిక; అ.వజ్రకాంతికి:- తనుపు—తన్పు; ఆ: ఎఱ్ఱనిజిగి; ఇ. విడి. (సం.)-అరుణాభము, రక్తకాంతి; ఈ.కృత్రిమ పద్మరాగకాంతికి.-విడి; ఉ మిసిమి; ఊ: (సం.)—పరిస్ఫోటనము; ఁఁ; చాయ, నీడ. (సం) ఛాయ; ఁఁ పొడనీడ; (విణ) ఁఁ. వెలిగినది:-ఘృతము, దీప్తము; ఁఁ. వెలిగించునది:- ఉద్దీపకము, దీపకము, ఁఁ వెలిగింపఁబడినది:- ఇద్ధము, ఉద్దీపితము, ఉద్యోతితము, ఉద్భాసితము, ఉపశోభితము, ఉల్లసితము, ప్రకాశితము, రాజితము. విలసితము; ఁఁ. కాఁచఁబడినది:— తప్తము, క్షౌణశృతము; ఁఁ. తపింపఁజేయఁబడినది:— ఇద్ధము, ఉత్తప్తము, క్షౌణ. (తె.)—ఉదిరి. (వి.) కాంతి విశేషమునకు-రవరవ. ఁఁ. మృదుకాంతికి-అంకుశ, ఁఁ. ప్రకాశముగలది; అంకుమంతము, అంకులము, ఁఁ. స్థిరమైన కాంతికి. అచలత్విట్టు. ఁఁ. విణ స్థిరమైన కాంతి గలది.=అచలత్విట్టు. ఁఁ. బ్రహ్మతేజస్సునకు - అంతర్జ్యోతి, ఁఁ. ప్రకాశించుటకు-అవద్యోతనము. ఁఁ. ప్రకాశింపజేయుట- అవద్యోతనము వై. వి. 2.= వేల్లంతరా.*: చూ, రూ-వెణుతురు.
వెలుపల, దే. వి (వెలి+పల). 1. (ఉ, హరి 6, ఆ. 28): రూ-వెల్పల, బయలు-బయిలు-బైలు. మయిదానము-మైదా

నము, మెలన, వెలి, వెల్లడి. (అవ్య) వెలపట-వెలపల, వెలి, బయట, వరపట (సం.)— అంతరము. తద్విః- బంగనబయలు ఒటాకబయలు- బటాబయలు- బట్టబయలు; విణ. 2. వెలియైనది. అంతరము కళా. 8, అ 152.

వెలుపలించు, దే.స.క్రిఃరూ-వెల్పలించు-వెలుపించు-వెల్పఅచు.

వెలుపలుండుట, దే. వి. బహిష్కయగుటఃచూ, సమర్థ.

వెలుపించు, దే. స. క్రిఃచూ, వెలుపలించు.

వెలుపు, దే. విఃచూ, రూ—వెడలుపు.

వెలుపుడు, దే. విఃతోఁడుడు.

వెలుమ, దే. విఃచూ, వెలమసంధి *

వెలుమసంది, —పై.—

వెలువడము, దే. వి. రూ-వెల్వడముఃచూ, సస్యము 1.

వెలువడములు, దే. వి. బఃచూ, ధాన్యము.

వెలువడు, ద్వ. అ. క్రి. 1. ప్రకాశితమగుఃచూ, సుబ్బు 2;2. బయలుదేఱుఃచూ, సాగు.

వెలువడుట, ద్వ. వి. రూ-వెల్వడుటఃచూ, వెడలఁబాటు

వెలువరించు,ద్వ ప్రేఃరూ-వెల్వరించుఃవెలువఱుచు.స్వా 4,అ.48.

వెలువఱుచు, —పై.—

వెలువెలుకఁబాఱు, ద్వ. అ. క్రిఃచూ, రూ-వెల్వెలుకఁబాఱు.

వెలువెల్ల, వా. వి. తెలుపుఃచూ, వర్ణము. 6

వెల్కఁబాఱు, ద్వ. అ. క్రిఃచూ, రూ-వెలుకఁబాఱు.

వెల్గు, దే. విఃచూ, రూ—వెలుగు.

వెల్చ, దే. విఃచూ, రూ—వెలుచ.

వెల్చు, దే. స. క్రి. ప్రేఃచూ, రూ—వెలుచు.

వెల్చె, దే. వి చూ, రూ—వెలిచె.

వెల్తి, దే వి విణఃచూ, రూ—వెలితి.

వెల్తుకు, దే.వి. వై. వి. చూ, రూ—వెలుతురు.

వెల్నాడు, దే. వి. చూ, రూ—వెలనాడు.

వెల్పల, దే విఃచూ, రూ-వెలుపల

వెల్పలించు, దే. స. క్రిఃచూ, రూ—వెలుపలించు.

వెల్మ, దే. విఃచూ, రూ-వెలమ

వెల్మిడి, ద్వ. విఃచూ, రూ-వెలిమిడి.

వెల్లి. వై. విణ. 1.=వళఱు. తెల్లనిదిఃచూ, వర్ణ్యము. 6; 2. కర్షణము.

వెల్లఁకి, దే. విఃచూ. లోష్టము. నిర్వ. 10, ఆ 122; "వెదకి తేరపోయి వేరు వెల్లంకి" (శ్లేషయపదములు.)

వెల్లఁగొమ్ములమెకము, ద్వ. విఃచూ, హస్తి.

వెల్లఁబాటు, వై. వి. చూ, వైవర్ణ్యము.

వెల్లఁబాఱు, ద్వ అ.క్రి. 1ఃచూ, వేవు; 2. వైవర్ణ్యమునొందుఃచూ, వెలవెలఁబాఱు

వెల్లచఱపు. ద్వ. వి. సున్నపుపూఁతఃచూ,సమాలంభము. 1.

వెల్లజక్కిసామిచెంకి, ద్వ. విఃచూ, స్వర్గము.

వెల్లజొల్లలవీఁడు, ద్వ. వి. —పై.—

వెల్లడి, వై. వి. 1ఃచూ, వెలుపల; 2. ప్రసిద్ధిఃచూ, స్పష్టము.

వెల్లడించు, వా. స. క్రిఃపచరించు, పగటు, వెల్లడిచేయు, (సం.) ప్రకటించు.

వెల్లడిచేయు, వా. స. క్రి.—పై.—

వెల్లదమ్మి, ద్వ. విఃచూ, రూ-వెలిదమ్మి.

వెల్లన, వై. వి.=వళఱి. తెల్లనఃచూ, వర్ణము. 6.

వెల్లనగు, ద్వ. అ. క్రిఃచూ, వెల్లఁబాఱు. 1-2. భార. ఆర. 6, అ. 245.

వెల్లనిడాల్గలయింతి, ద్వ. విఃచూ, సరస్వతి.

వెల్లపోలిక, ద్వ. వి క్షుద్రజలచరముఃచూ, మత్స్యము.1.

వెల్లముత్తైదువ, ద్వ విఃచూ, సరస్వతి.

వెల్లయెలుఁక, ద్వ. వి. రూ-ఎల్లెలుకఃచూ మూషికము.

వెల్లాటకత్తియ, ద్వ. వి. రూ— వెల్లాటకత్తెఃచూ, స్త్రైరిణీ; 2ఃచూ, వేశ్య.

వెల్లాటకత్తె, ద్వ. వి —పై.—

వెల్లాటకము, ద్వ. వి ప్రసిద్ధిఃచూ, స్పష్టము.

వెల్లి, వై. వి. 1.=వళఱి, తెలుపుఃచూ, వర్ణము 6; దే. వి. 2ఃచూ, వెల్లువ 1; 3 అధికప్రవాహముఃచూ, వెల్లువ. 1; 4. కాలువ-కాల్వ, తెర, తెరతెర- తెరలు, దొంతర, పరంపర, వరుస. (సం.)— ఊర్మి, ఓఘము, ధార పరంపర, ప్రవాహము (క్రమపద్ధతియని కొందఱు.)

వెల్లిక, దే. విఃచూ, వెల్లువ. వసు, 4. ఆ. 52.

వెల్లిగొను, దే. అ. క్రి. 1. అవియు, ఓడిగిల్లు, జొలుకొను, జొలువాఱు, తొట్టు, తొరఁగు-తొరుఁగు, పరఁగు, సార్తైంచు, పారు—పాఱు, పాఱుతెంచు, వరదవాఱు, వట్టొడ్డు, వెలివిరియు-వెల్లివిరియు. వెల్లివొడుచు, వెల్లువగట్టు. (సం.)— ప్రవహించు; 2 పరంపరగావెడలు. పా. 5, అ. 16; ప్రే. 3. వెల్లిగొలుపు.

వెల్లివాఁక, ద్వ వి. గంగఃచూ, నది.

వెల్లివిరి, దే. వి. ప్రకటితము.

వెల్లివిరియు, దే అ. క్రి. రూ-వెలివిరియు, 1ఃచూ, వెల్లిగొను. తద్వి.— సీటిబొట్టులోనగునవి ఎగిరిపడుఃచెదరఁబడు, చెదరు, బెగ్గిలు—బెగ్గిల్లు; 2. ఉలుకు. భార. విరా. 2, అ. 146ఃచూ, స్రుక్కు. 6; 3ఃచూ, వ్యాపించు; 4. ప్రకటితమగు. అచ్చ. యు, కాం. 501; 5 కొదరు,చెదరుఃచూ, ముమ్మరించు.

వెల్లివొడుచు, దే. అ. క్రిఃచూ, వెల్లిగొను.

వెల్లుల్లి, ద్వ వి (వెల్ల+ఉల్లి)తెల్లఉల్లి*ఃచూ, సుకందము 1.

వెల్లువ, దే. వి. అంపాచారము, ఓడిక, జక్కర, నిట్ట, నీళ్ల పాఱుడు, పఱత-పఱతి-పఱద-పఱవ, పాఱుడు, వరద—వఱద, వట్టు వెల్లి, వెల్లిక, వేగము. (సం.)-అంబుసరణము, అంబుపాతము, అంభశ్చారము, ఆట్టము, ఊర్మి, ఓఘము, పూరము,ప్రవాహము, ప్రవృత్తి, వనము, విక్షుతి, స్రోతస్సు. (అవ్య.) —ఆరము. తద్వి.— ౧. అధిక ప్రవాహమునకుఃపెనువెల్లి, ముంపు, ముఱుగుడు, వరద, వెల్లి—వెల్లువ.

(సం.)-రయము, ప్రవాహము; ఎ అల్ప ప్రవాహమునకుఁ జాలు-జాలువు; 2. అధిక ప్రవాహము: చూ, వెల్లువ 1-ఁ; 3: చూ, సేన. 1. య. 3, ఆ. 36; 4 ఇటికగోడల యింటి చూరు: చూ, సదనము. 1.

వెలువగట్టు, దే.అ క్రి. 1: చూ, వెల్లిగొను.1; 2. మడుఁగుకట్టు.

వెల్లెలుక, ద్వ. వి: చూ, రూ-వెల్లయెలుక.

వెల్వడము, దే. వి: చూ, రూ-వెలువడము. రసి. 1, ఆ. 48.

వెల్వడు, ద్వ.అ క్రి: చూ, రూ-వెలువడు. భార.ఆది.6,ఆ 174.

వెల్వరించు, ద్వ క్రి: చూ, రూ-వెలువరించు.

వెల్వెలఁబాఱు, ద్వ. అ. క్రి: చూ, రూ-వెలవెలఁబాఱు.

వెల్వెలుకఁబాఱు, ద్వ. అ. క్రి. మిక్కిలి వెలుకఁబాఱు: రూ-వెలువెలుకఁబాఱు: చూ, వెలవెలఁబాఱు.

వెల్వెల్ల, వై. విణ. (వెల్ల+వెల్ల) మిక్కిలి వైవర్ణ్యము: చూ, వైవర్ణ్యము.

వెస, వై. వి 1.=వాజి. వేగము: చూ, స్యదము; ద్ర. క్రి. విణ. 2. శీఘ్రముగ: చూ, స్యదము.

వెసవము, వై. వి.=వ్యసన, 1. జిజ్ఞాస: చూ, శోకము; 2: చూ, విపత్తు.

వెసల, దే.వి. వంటకుండ. విజ.2,ఆ. 150: చూ, హరివాణము (భాండము. శి—ఇ).

వెళకు, వై. వి.=విలాస. రూ-వెళుకు : చూ, విలాసము. 2.

వెళుకు, —వై.—

వెళ్లగొట్టు, వా. స. క్రి. ఉచ్చాటనముచేయు. సాంబ. మా. 27: వీచు, వెడలించు, వెలలఁబన్ను, వెలారించు—వెలారుచు—వెలార్చు.

వెళ్లు, దే. అ. క్రి. రూ-వెడలు. 1. ధావనమొనర్చు: ఉఱుకు, ఉఁడనిఁబాడు, ఉఱు, ఓడిగిల్లు, ఓడు, కదలు, డుయ్యు—డూయు-మూయు పరుగిడు, పరుగుగొను, పరుగువాఱు, పరుగువెట్టు, పరుగెత్తు, పరువిడు, పరుపుగొను, పరువువాఱు, పరువెట్టు, పరువెత్తు. పారు, పాఱాడు, పేరెమువాఱు, సురుఁగు (సం.)-ఉపధావించు, ప్రధావించు. (మి.) ధావనమొనర్చు తద్వి.—గునుకు ("చూ, సురుఁగు. 2"); 2. నిర్గమించు. పోవు: చూ, సాగు.2; 3, గమనించు: చూ, సాగు. 2.

వే

వే. దే. స. 1 రూ-వేయి: చూ, సహస్రము; విణ. 2. అనేకము. "వేమాఱులు.": చూ, హేరాళము; వై. క్రి విణ. 3: చూ, స్యదము.

వేంకటాచలము, సం. వి. అ. పుం. 1. తిరుమల: చూ, ఋషభము. 3; అం. 2: చూ, క్షేత్రములు.

వేంకటేశ్వరస్వామి, సం.వి.న్. పుం.తిమ్మప్పఁడు:చూ,వేలుపు.

వేంచేయు, వా. అ. క్రి. 1: చూ, వచ్చు. 2; 2. గమనించు, పోవు భాగ. 4, స్కం. 211: చూ, వెళ్ళు. 3; 3:చూ, కూర్చుండు; 4. నివసించు: చూ, వసించు.

వేండ్రము, దే.వి.తాపము.భాగ.7, స్కం. 315:చూ,సంతాపము.

వేంబరించు, వై వి.=వ్యాపన: చూ, వ్యాపించు.

వేఁకటి, దే. వి. రూ-వ్రేఁకటి: చూ, భ్రూణము.

వేఁకరము, దే. వి. ఉపద్రవము: చూ, విపత్తు

వేఁకరి, దే.వి.(వేఁకము+అరి)కిరాతభేదము:చూ,వ్యాధుఁడు.1.

వేఁకి, దే. వి. జ్వరము. ఉ, హరి 6. ఆ 77: చూ,రోగము1.

వేఁగి, వై. వి. 1; చూ, వేగుజాము; దే. 2: చూ, సర్జకము. 2*; అం. 3: చూ, సీమ (1) (దేశములు)

వేఁగిస, దే. వి: చూ, సర్జకము 2. *

వేఁగు, దే. అ. క్రి. చూ, సంతాపించు. విజ. 3, ఆ. 25.

వేఁచు, దే. ప్రే. వేఁగజేయు: వేఁగించు, గోలించు,ప్రేలుచు. (సం.)—భర్జించు.

వేఁచుట, వా. వి: (సం.)—భర్జనము, భృష్టి.

వేఁట, దే. వి. 1. మేఁకపోతు: చూ, మేషము. 1;2. పొట్టేలు: చూ, మేషము 1; 3: వెంట, షికారు. (సం.) ఆఖేటము, ఆచోదనము—ఆచ్ఛోదనము, ఖేటము,గోకర్ణము, మృగయ, మృగవ్యము.(ఇదిద్వివిధము.-మృగములవేఁట. పక్షులవేఁట. అందు మృగముల వేఁట:— ఏదువేఁట, గంటవేఁట,తెరవేఁట ఆని త్రివిధము పక్షులవేఁట: — పాది—పాది వేఁట—పారి వేఁట. విడివేఁట అని ద్వివిధము) (ఏదువేఁట ఆఖేటనము. విడివేఁట దేగవేఁట); అం.4; చూ, కామజంబులు: 5 వేఁటాడుట) చూ, వ్యసనములు.

వేఁటకాఁడు, దే. వి. 1: బోయ, వలకాఁడు; వేఁటగిరి, వేఁటరి, షికారీ. (సం).— ఆఖేటకుఁడు, ఖట్టికుఁడు, జాలికుఁడు జీవాంతకుఁడు, మృగయుఁడు, వాగురికుఁడు, శాకునికుఁడు. తద్వి.— తెరవేఁటకాఁడు; విణ. 2: చూ, సంహారకుఁడు. అచ్చ. అ కాం. 42.

వేఁటకుక్క, ద్వ వి. 1. విశ్వకద్రువు:చూ, శునకము; 2: చూ; సివఁగి. 2.

వేఁటగిరి, దే. వి: చూ, వేఁటకాఁడు.

వేఁటతెర, ద్వ. వి: తట్టి, తెర.

వేఁట పల్లియ ద్వ.వి. బోయపల్లె:చూ, దేశములు

వేఁటపల్లె, —వై.—కాశీ. 4, ఆ. 60.

వేఁటపిట్ట, ద్వ. వి. దీమపుపిట్ట: జలగండె, దీమము-దీము.

వేఁటరి, దే. వి: చూ, వేఁటగిరి.

వేఁటలాడు, దే. స. క్రి. 1. అడవియందు మృగములను పక్షులను వధించు: చూ, సంహరించు; 2. వధించు. భార. ఉద్యో. 4, ఆ 144: చూ, సంహరించు.

వేఁటాడు, —వై.—

వేఁడఁబడినవాఁడు, వా.వి.విణ:(సం)..అభ్యర్థితుఁడు,ప్రార్థితుఁడు

వేఁడి, దే. వి. 1. తాపము. లక్ష్మీ. 2, ఆ. 118: చూ, సంతాపము; 2. వేఁడిమ. నై. 1, ఆ 70: చూ, సంజ్వరము,

2; 3. చూఁచుకు. భార. ఆర. 4. ఆ. 245: చూ, స్యదము; 4. ప్రతాపము. మార్క. 7, ఆ. 84: చూ. వాఁడిమి; 5. ప్రకాశము: చూ, వెలుతురు. 1; ఏణ. 6 ఉష్ణము. సా. 3, ఆ. 79: చూ సంజ్వరము 2; 7. ఎక్కడనున్నాఁడు. భో. 1, ఆ. 74: ఏఁడి-ఏఁడీ- (బ) ఏరి—ఏరీ. (దీనికి నీరు శబ్దముపరమగునపుడు డివర్ణలోపము చూపఁబ్డెడు. మార్క. 3, ఆ. 254.)

వేఁడికంటి, దే. వి. (వేఁడి+కన్ను) ఉగ్రాక్షుఁడు య. 1, ఆ. 16: చూ, శివుఁడు.

వేఁడికొను, దే. స. క్రి: రూ-వేఁడుకొను, వేఁడు, అడిగికొను-అడుగుకొను, అడుగు-అడ్గు, కొసరు. బతిమాలు-బ్రతిమాలు-బతిమాలుకొను, సాఁగఁదీయు. (సం).—అభ్యర్థించు, అర్థించు, ప్రార్థించు, యాచించు తద్వి.— (చూ, వేఁడు. 4) ("చూ, స్తుతించు.").

వేఁడికోలు, దే. వి. రూ-వేఁడుకోలు: చూ, యాచన

వేఁడిమి, దే. వి. వేఁడి-వేఁడ్రము. 1 కాఁక, తాపము. భార. ఉద్యో. 3, ఆ.197: చూ, సంతాపము; 2. వెచ్చనఁ: చూ, సంజ్వరము. 2. తద్వి.-(విణ) వేఁడిమిగలది యనుటకు.—(చూ, సంజ్వరము. 2); 3. ప్రతాపము: చూ, వాఁడిమి.

వేఁడిమిలేనివాఁడు, దే విణ: (సం.) అనుష్ణుఁడు

వేఁడివెలుఁగు, దే. వి: చూ, సూర్యుఁడు. భో 4, ఆ. 351.

వేఁడివేలుపు, దే.వి. రూ-వేఁడివేల్పు. 1-పై-రామా. 7, ఆ. 180; 2: చూ, వహ్ని. 1. వసు. 4, ఆ. 12.

వేఁడివేల్పు, —పై—

వేఁడు, దే. స. 1. ఏపూజ్యుఁడు: రూ—ఎతండు—ఏతఁడు, ఎవఁడు-ఎవ్వఁడు—ఎవ్వాఁడు-ఏవాఁడు-ఏఁడు (రామా. 7, ఆ. 192): తద్వి.— ఏ పురుషుఁడు: రూ-ఎతఁడు-ఏతఁడు-ఎవఁడు-ఎవ్వఁడు-ఎవ్వాఁడు-ఏవాఁడు-ఏఁడు; ఏ. ఎవ్వఁడును: రూ-ఎతఁడు-ఏతఁడు—ఎవఁడు—ఎవ్వఁడు—ఎవ్వాఁడు-ఏవాఁడు—ఏఁడు, ఎల్లవాఁడు; స. క్రి. 2. ప్రార్థించు: చూ, వేఁడికొను; 3; చూ. వాంఛించు. భార. విరా. 4, ఆ. 200; 4: అడిగికొను, అడుగుకొను, అడుగు-అడ్గు, తిరిపమెత్తికొను (సం): —భక్షించు, యాచించు. (చూ, వేఁడికొను.)

వేఁడుకొను, దే. స. క్రి: చూ, రూ-వేఁడికొను.

వేఁడుకోలు, దే. వి: చూ, రూ-వేఁడికోలు.

వేఁడువాఁడు, దే విణ. 1: చూ, యాచకుఁడు; 2: (సం).—ప్రార్థకుఁడు.

వేఁత, దే. వి: చూ, రూ-వ్రేఁత.

వేఁదుఱు, దే. వి. 1. ఉన్మాదము. లక్ష్మీ. 5, ఆ. 12: చూ, వెఱ్ఱి; విణ. 2 మూఢుఁడు: చూ, స్తబ్ధుఁడు; 3: చూ, వెఱ్ఱివాఁడు.

వేఁపి, దే. వి. రూ-ఏపి. కుక్క. (బేపి అని కొందఱు): చూ, శునకము. (ఇది వేఁగుధాతు కృదంతము.)

వేఁపు, దే. వి రూ—వేఁపుడు—వేఁపు-వేఁపుడు. (సం).—భర్జనము, భృష్టి.

వేఁపుడు, దే. వి. 1.—పై.—; 2. వేఁచెడుచట్టి: చూ, పాత్రము. 6—౪౧; విణ. 3. వేఁచినది.

వేఁపుడుచట్టి దే. వి. చూ. వేఁపుడు 2.

వేఁపుడుపిండి, దే. వి. జ్యోతిర్గంధ, వల్లరిః చూ, సాదము (1).

వేఁబోక, దే. వి: చూ, రూ-వేగుఁబోక.

వేకువ, దే. వి: చూ. వేగుజాము.

వేకువతానము, ద్వ. వి. ప్రాతస్నానము, అవగాథము: చూ, స్నానము.

వేగ, దే. వి. 1. వడి: చూ, స్యదము; 2 త్వర. భార. ఉద్యో. 3. ఆ. 25: చూ, సంభ్రమము; క్రి. విణ. 3. త్వరితము: చూ, స్యదము; ద్ర. 4. యుడిత్యర్థకము: చూ స్యదము.

వేగంటి, దే. ద్ర. (వే+కన్ను) ఇంద్రుఁడు. రామా. 6, ఆ. 104: చూ, సహస్రాక్షుఁడు.

వేగంటికచ్చేరి, దే వి: చూ, స్వర్గము సాంబ. దే. 18.

వేగంటికొమరుఁడు, ద్వ వి. అర్జునుఁడు సాంబ. దే 16: చూ, సుభద్రేశుఁడు

వేగంటిగొంగ, దే. వి. రక్కసుఁడు: చూ, రాక్షసుఁడు. 1

వేగంటియెక్కుడు, దే. వి. ఐరావతము: చూ, హస్తి.

వేగంటికొతు గావించినదణి, వా. వి: చూ, సముద్రము.

వేగంటిసైదోఁడు, దే. వి: చూ విష్ణువు. 1. సాం బ. దే. 4.

వేగన్నులసామి, ద్వ. వి: చూ, వేగంటి.

వేగపడు, మి. అ. క్రి. త్వరపడు: చూ, సంభ్రమించు.

వేగపాటు, మి. వి: చూ, సంభ్రమము.

వేగమధ్యము, అం: చూ, సౌవీరజభాషలు.(చూ,ఉపవిద్యలు.)

వేగము, సం. వి. అ. పుం. 1. సత్తువ: చూ, శక్తి. 1; 2. ప్రవాహము: చూ, వెల్లువ; ౩=వేగ-వే-వేగిరము. వడి: చూ, స్యదము; 4. విషవృక్షఫలము; 5. మలమూత్రాది ప్రవృత్తి; విణ. 6. త్వరితము. హరి ఉ. 1, ఆ. 75; చూ, స్యదము

వేగరంజి, అం: చూ, టక్కజభాషలు.

వేగరి, దే వి. రూ-వేగురి: చూ, వేగువాఁడు.

వేగవతి, సం. వి. ఈ. స్త్రీ. 1: అశ్వంతరి; అం. 2: చూ, వృత్తము 1 ("బేసిపాదములందు మూఁడు సగణములున్ను ఒక గురువును, సరి పాదంబుల భ-భ-భ-గగములున్ను 7 యతి.")

వేగి, సం. వి న్. పుం. 1: చూ, హయము; విణ. 2. వడిగలది: చూ, సత్వరము; వై. వి. (1)=వ్యాఘ్రు. పులి: చూ, శార్దూలము.

వేగించు. దే. అ. క్రి. జాగరముచేయు పర. ౩, ఆ. 219.

వేగినాటిబ్రాహ్మణులు, అం: చూ, ఆంధ్రులు. (వీరు ఋగ్వేదులు. ఆశ్వలాయన సూత్రములవారు).

వేగిరకత్తియ వై. విణ త్వరఁగలది ఆఁడుది) రూ-వేగిరకత్తె: చూ, స్త్రీ.

వేగిరకత్తె, —పై— విజ. 3, ఆ. 206.

వేగిరకాఁడు, ద్వ. విణ. (విజ 3. ఆ. 206): ఆతగాఁడు, తమకి, తుఱుగు, పరవాది, వడికాఁడు. (సం.)—అరుఁడు, చపలుఁడు, జవనుఁడు, జవుఁడు, తరస్వి, ప్రజవి, వ్యగ్రుఁడు.

వేగిరపడు, వై. అ. క్రి: చూ, సంభ్రమించు.
వేగిరపాటు, వై.వి: చూ, సంభ్రమము. భార.విరా.2,ఆ.48–61.
వేగిరపెట్టు, ద్వ. స. క్రి. త్వరపఱచు. భార. విరా. 5, ఆ. 267.
వేగిరము, వై. వి. 1. = వేగ. వేగము. శీఘ్రము. ఉ, హరి. 6. ఆ. 22: చూ, స్యదము; 2. త్వర. నై. 4, ఆ. 82: చూ, సంభ్రమము. క్రి.విణ. 3. త్వరితము. పాండు. 4, ఆ.153: చూ, స్యదము.
వేగిరించు, వై. అ. క్రి: చూ, సంభ్రమించు. కళా. 3, ఆ.115.
వేగు, దే. వి. 1: చూ, వేగుజాము; 2. రాజ్యసమాచారము. రామా. 7, ఆ. 49: కొట్టి, కోటి; 3 చూ, వేగువాఁడు; అ. క్రి. 4. ఉదయమగు; చూ, వేవు తద్వి.— తెల్లగా తెల్లవాఱుటకు.- తెలతెలవాఱు-తెలతెల్లవాఱు; 5. శుభోదయమగు: రూ-వ్రేగు. హరి. పూ. 9, ఆ. 87.
వేగుఁజుక్క, ద్వ. వి: చూ, శుక్రుఁడు. రామా. 2, ఆ. 102.
వేగుఁజుక్కవారము, ద్వ. వి. శుక్రవారము: చూ, వారములు.
వేగుఁబోక, దే. వి. రూ-వేఁబోక. నై. 7, ఆ. 129 చూ, వేగుజాము.
వేగుజాము, ద్వ. వి. (కళా. 4, ఆ. 112): రూ—వేవుజాము, చీఁకటి, తెల్లవాఱగ, తెల్లవాటి, తెల్లవాఱుగడ, పొద్దు-ప్రొద్దు, ప్రేపు వఱువాయి, వేకువ, వేఁగి, వేగు-వేవు, వేఁబోక-వేగుఁబోక, వేవిన. (సం.)-అహర్ముఖము, ఉషఃకాలము, ఉషస్సు, ఊషము, జౌషసి, కల్యము — కాల్యము, క్షిపాత్యయము, గోపీథము, గోసంగము, గోసర్గము, గోసము, నిశాంతము, ప్రత్యుషము — ప్రత్యూషము, ప్రభాతము, వ్యుష్టము, సాయోత్సవము. (అవ్య.)- ఉపాంసమ్. (“చూ, సూర్యోదయము”)
వేగురిక్క, ద్వ. వి: చూ, వేగుఁజుక్క.
వేగురు, దే. స. బ. వేయిమంది. రూ — వేవురు. (వేయికి మహన్మహత్యర్థక బహువచనాదేశము.)
వేగురుఁజుక్క, ద్వ. వి. (వేగు + చుక్క): చూ, రూ—వేగుఁజుక్క, పా. 2, ఆ. 53.
వేగురులు, దే. వి. బ: చూ, వేగరి. (ఇట్లు వేగులవారు — వేగులు — వేగువారు.)
వేగువాఁడు, దే. వి. చారుఁడు. రా. యు, కాం. 172: చూ, సందేశహరుఁడు.
వేచు, దే. అ. క్రి. 1. గర్వించు: చూ, హంకరించు; స. క్రి. 2: చూ, ప్రతీక్షించు.
వేచుంగలపాగ, దే. వి. సహస్రఫణుఁడు: చూ, సర్పము.
వేటు, దే. వి. రూ—వ్రేటు—వేఁత—వ్రేఁత. 1. వేయుట; 2. దెబ్బ: చూ, హతి.
వేట్క, దే. వి: చూ, సంతోషము.
వేడబము, వై. వి. 1 బొంకు: చూ, వితథము; 2. కూతూహలము: చూ, వ్యసనము. 8; 3 = విడంబనమ్. దగా: చూ, వంచన; 4. = విడంబనమ్: చూ, వేసము. కాశీ 5, ఆ. 75; 5. = విడంబనమ్. మాయ. ఉ, రా. 5, ఆ. 228: విడంబన—విడంబనము: చూ, మాయము. 1. తద్వి.— (సం.)— యక్షిణి.
వేడము, వై. వి. = వేలా. మండలాగ్రము: రూ—వేలము.
వేడించు, వై. స. క్రి.=వేష్టన: చూ, వేష్టించు. కళా. 6. ఆ. 222.
వేడు, దే. అ. క్రి: చూ, వాంఛించు.
వేడుక, దే. వి. రూ-వేడ్క. 1: చూ, హ్లాదనము; 2: చూ, వాంఛ. భో. 4, ఆ. 235; 3. కుతూహలము: చూ, వ్యసనము. 8; 4: రూ—వేడ్క. (సం.)— వినోదము; 5. వినోదకార్యము: చూ, గొబ్బి. 2—3; విణ. 6. వినోదకరము. “అది విన విన వేడుక”.
వేడుకకత్తియ, ద్వ. వి. రూ—వేడుకకత్తె—వేడ్కకత్తె. 1. జారిణి: చూ, స్వైరిణి; 2: చూ, వేశ్య.
వేడుకకత్తె, ద్వ. వి, —వై.— (వేశ్యకు:—రాజ. 3, ఆ. 31)
వేడుకకాఁడు, దే. వి. రూ-వేడ్కకాఁడు. 1. జారుఁడు. కళాం. 4, ఆ. 44; ఉ, రా. 4, ఆ. 204: చూ, విటుఁడు; వా 2. ఆనందుఁడు: చూ, హృష్టుఁడు; విణ. రూ—వేడ్కకాఁడు. 3. కుతూహలపరుఁడు; 4 అపేక్షకుఁడు; 5. క్రీడాసక్తుఁడు. కాశీ. 6, ఆ. 50; 6. వినోదకరుఁడు
వేడుకచెలి, దే. వి: చూ, వేశ్య. పాండు. 2, ఆ. 13.
వేడుకజూదము, ద్వ. వి. కరిఖలము: చూ, వ్యవహారము. 4.
వేడుకపడు, ద్వ. అ. క్రి: రూ—వేడ్కపడు. 1. కుతూహలపడు; స. క్రి. 2: చూ, వాంఛించు.
వేడుకసేయు, ద్వ. అ. క్రి. —వై.— రూ—వేడ్కసేయు.
వేడెవెట్టు, ద్వ. స. క్రి. (వేడెము + పెట్టు) పరివేష్టింపఁజేయు.
వేడెము, వై వి=వేష్టన. 1. రేచితము: చూ, హాయము; 2. మండలగతి.
వేడ్క, దే. వి. విణ: చూ, రూ — వేడుక.
వేడ్కకత్తె, ద్వ. వి: చూ, రూ—వేడుకకతియ.
వేడ్కకాఁడు, దే. వి, విణ: చూ, రూ—వేడుకకాఁడు.
వేడ్కకోమ, దే. వి: చూ, వేశ్య.
వేడ్కపడు, ద్వ. అ. క్రి, స. క్రి: చూ, రూ—వేడుకపడు.
వేడ్కసేయు, —వై.—
వేణి, సం. వి. ఇ. స్త్రీ. 1. అనేక ప్రవాహములయొక్క కూడిక: చూ, సంభేదము. 1; ఇ, ఈ. స్త్రీ. 2. = వేనలి. సర్పాకారముగ అల్లినజడ: రూ—ప్రవేణి, వేణిక. తద్వి.— (తె.)— పింపిణి: చూ, వేనలి; ఈ. స్త్రీ. 3. కాలువ: చూ, ప్రవాహిని. 2. (నది ; 4. డావరడంగి*: చూ, విషనాశని)
వేణిక, సం. వి. ఆ. స్త్రీ: చూ, వేణి. 2.
వేణివేధిని, సం. వి. ఈ. స్త్రీ. జిలగ: రక్తప, ఋక్తి: చూ, బుద్ధపిడుఁదు.
వేణుకము, సం. వి. అ. న: రూ—వైణుకము. 1. ఏనుఁగును బొడిచెడి బరికోల: చూ, హేతి. 4. (బాణము. 1-౨౧-౪౮); 2. పసులను దోలెడుమునికోల: చూ, సిక్లు.

వేణుకాఖ్యము, అం: చూ, తిర్యక్కరణబంధములు.
వేణుగోత్రము, అం: చూ, గోత్రము 13.
వేణుధ్ముఁడు. సం. వి. అ. పుం. పిల్లంగ్రోవి యూఁదువాఁడు: చూ, వైణవికుఁడు.
వేణునాదానములు, అం: చూ, వ్యవహారపదములు.
వేణులావకుఁడు, సం. వి. అ. పుం. కటకారుఁడు, కులకుఁడు-కులికుఁడు—కులుఁడు, కులశ్రేష్ఠుఁడు—కులశ్రేష్ఠి, బురుడుఁడు. (తె.)— ఏతుల, చాఁపలల్లువాఁడు, దబ్బవాఁడు, మేదరవాఁడు—మేదరి.
వేణువిదారితము, అం: చూ, ఉత్తానకరణబంధములు.
వేణువు, సం. వి. ఉ. పుం. = వెదురు. 1: చూ, వెదురు; 2. పిల్లంగ్రోవి: చూ, వీణ. 1—౫; 3. ఒకరాజు: చూ, హంసుఁడు. 5. (రాజు); అం. 4: చూ, అవరోహివర్ణ గతాలంకారములు; 5: చూ, ఆరోహివర్ణ గతాలంకారములు; 6: చూ, సంచారివర్ణ గతాలంకారములు; 7: చూ, ప్రణవనాదములు; 8: చూ, ముప్పది రెండాయుధములు. (బాణము. 1)
వేతనము, సం. వి. అ. న. జీతము: చూ, సంబళిక. 2.
వేతసన్యాయము, అం. ప్రబ్బలిచెట్టు ఏటియొడ్డుననుండి నీరు వచ్చునపుడు వంగినీరుపోయునపుడుమరలనిలఁబడుననురీతి.
వేతసము, సం. వి. అ. పుం. ప్రబ్బలి*: చూ, సహ్రసవేధి. 2.
వేతస్వంతము, సం.విణ మిక్కుటమైనప్రబ్బలుగలది.(దేశము)
వేత్త, సం. విణ. తెలిసినవాఁడు: చూ, సమర్థుఁడు.
వేత్రధరుఁడు, సం. వి. అ. పుం: చూ, వేత్రహస్తుఁడు.
వేత్రము, సం. వి. అ. న. 1: ఛడి, యష్టి, వంశము, శబ్దవతి. (తె.)-చివర-చివ్వ, చేతికఱ్ఱ, చువక-చువ్వ-జువ్వ, జూఁక, పేపజువ్వ, పేపబెత్తము, పేము-ప్రేము, బరికె, బెత్తము-బెత్తు, బ్రద్ద, రువ్వ, లాతము-లాతాము, సజ్జనకోల.తద్వి.-౧. యోగివేత్రమునకు:- ఔశీరము, దండము, వేత్రము. (తె.)- ఉండక్రోవి, లాతము-లాతాము; ౨. (తె.)- పొణుకుకఱ్ఱ; ౩. కఠము, దండము, లఘుడము. (తె.)- దుడ్డు-ద్రుడ్డు, దుడ్డుఁగఱ్ఱ, దుడ్డుగ్రోల, లగుడము-లవుడి, లాటి, లోడి; ౪. (తె.)- బడియ-బడె; ౫. కాష్ఠము, దారువు, విసారము. (తె.)- కఱ్ఱ, కొయ్య; ౬. (చూ, వెదురు.) ("చూ, సమిధ"); పుం. 2 బెత్తపుచెట్టు: ఉండక్రోవి, పేము-ప్రేము, బెత్తము-బెత్తు, బ్రద్ద, సజ్జనకోల. (సం.)- అర్కమచ్ఛంది, అర్పము. తద్వి.- (తె.)- వేపపొద.
వేత్రవతి, సం. వి. ఈ. స్త్రీ. ఒకానొకనది: చూ, నది.
వేత్రహస్తుఁడు, సం. వి. అ. పుం. వేత్రధరుఁడు, ప్రతిహారి-ప్రతీహారి-ప్రతిహారుఁడు-ప్రతీహారుఁడు. (తె.)— కటిక, కట్టిక, కటికవాఁడు—కటికివాఁడు—చోపుదారుఁడు, నకీబు, పడిహారి-పణిహారి-పడిహారుఁడు-పణిహారుఁడు, (బ)బ్రద్దలవారు, రిక్కలు.
వేదండము, సం. వి. అ. పుం. ఏనుఁగు: చూ, హస్తి.
వేదకబ్రాహ్మణులు, అం: చూ, ఆచార్యేఅనుబ్రాహ్మణులు.
వేదగర్భుఁడు, సం. వి. అ. పుం. నలువ: చూ, బ్రహ్మ. 1.
వేదన, సం. వి. ఆ. స్త్రీ. 1: రూ-సంవేదము. (తె. వ.)—చుమ్మ, నొవ్వి—నొవ్వు-నోవి-నోవు. తద్వి.— ౧. (తె,)—చుమ్మచుట్లు; ౨. అమానస్యము-ఆమనస్యము. (తె.)—బిడ్డకుట్టు; ౩. కారణ, కారిక, యాతన, విపణి. (తె.)—కాటీయ, తినుకు, తీపు; 2. తెలివి: చూ, హ్యల్లేఖము. 2; అం. 3: చూ, బౌద్ధశాస్త్ర స్కంధములు.
వేదనాస్కంధము, అం: చూ, వేదన. 3.
వేదము, సం. వి.అ. పుం. (దీనిచేత ధర్మాధర్మముల నెఱుఁగుదురు): 1. ఆమ్నాయము, ఆసారము, ఋషి, ఛందస్సు, నిగమము, ప్రవచనము, బ్రహ్మ-బ్రహ్మము, శాఖి, శివము, శ్రుతి. (తె.)—ఉడివోనిపల్కులు, చదువు తొలిచదువులు-తొలుచదువులు-తొల్చదువులు, తొలుఁబలుకులు, తొలుమినుకులు, పెనుమినుకులు, ప్రాఁగబ్బములు, ప్రాఁజదువులు, ప్రాఁతఁబలుకులు, ప్రాఁబలుకులు-ప్రాఁబల్కులు, ప్రామినుకులు-ప్రామిన్గులు, మినుకులు-మిన్గులు, మొదటిపలుకులు;తద్వి.-౧: చూ, వాఙ్మయము; ౨: చూ, బ్రాహ్మణములు; ౩: చూ, ఉపవిద్యలు.1-2-3-4-5 6; ౪:చూ,ఉపవిద్యలు.7-9-11-13, 8-10-12-14; ౫:చూ, ఋగ్వేదము; ౬:చూ,యజుర్వేదము; ౭. (మంత్రము): చూ, అథర్వణవేదము; ౮. (ఉద్గీథము, గాంధర్వి): చూ, సామవేదము; ౯: చూ, మహావిద్యలు; ౧౦. వ్యాసప్రోక్తమైన యైదవవేదము: భారతము; ౧౧. వేదోపాంగములు:-మీమాంస, న్యాయశాస్త్రము, పురాణము, ధర్మశాస్త్రము (స్మృతి): (చూ,ఉపవిద్యలు. 15-16-17-18); ౧౨: చూ, వేదాంగములు; ౧౩: చూ, ఉపనిషత్తులు: ౧౪. వేదస్వరములు:— ఉదాత్తము, అనుదాత్తము, స్వరితము: (చూ, స్వరము. 2); ౧౫. అష్టకమునకు ప్రశ్నలును ప్రశ్నకు అనువాకములును అనువాకములలోనుండి కండికలు లేక పంచాశత్తులుగాను విభజింపఁబడినవి. (౧) అష్టకము. (తె.)— అట్టము—అట్టము; (౨) ప్రశ్న—ప్రశ్నము. (తె.)— పన్నము; (౩) అధ్యాయము, అనువాకము. (తె.) అజ్జము; (౪.) పంచాశత్తు లేక కండిక. (తె.)— పనస (ఏఁబదిపదముల సమూహము): ౧౬. కొన్ని యనువాకములుగల వేదభాగమునకు:— ప్రపాఠకము; ౧౭. అగ్నిహోత్రుని ఆరాధించు వేదభాగమునకు:— అగ్నిముఖము; ౧౮: చూ, అంతర్యామి బ్రాహ్మణము; ౧౯. ద్రవిడవేదములోని భాగమునకు:— పాశురము: ౨౦. ప్రకరణముల సమూహమునకు:— అహ్నికము: ౨౧. యజుర్వేదమునందలి పరాయితములో మూఁడవ అష్టకమునందు ఒకవన్నమునకు:— అచ్ఛిద్రము, అధ్యాయము, అనివాకము, అష్టకము, ఋక్, ఋక్కు. (తె.)—అజ్జము, అట్టము-అట్టము. (౧) అర్థర్చ: ౨౨. వేదభాగమునకు:— తంత్రము, శాఖ; ౨౩. అసౌత్రామణి; ౨౪. వేదవాక్యమునకు:— (తె.)— మిడియ; ౨౫. వేద

పాఠమునకు:— బ్రహ్మయజ్ఞము; ౨౬. సామవేద ప్రకరణ మునకు:— ఉద్గీథము; ౨౭. సామవేదభాగమునకు:— ఉద్గీథము; ౨౮. బ్రహ్మయొక్క మొదటిజ్ఞాత రూపమైన వేదమునకు:— కోపజ్ఞము; ౨౯. సామవేదవేత్తకు:— గిష్ణుఁడు. (వు); ౩౦. వేదాంతమునకు:— ఉపనిషత్తు, ధర్మము, నైగమము, వేదాంతము; ౩౧: చూ, కల్పము. 15; ౩౨: చూ, కల్పసూత్రములు; ౩౩: చూ, ఓమ్; ౩౪: చూ, గాయత్రి; ౩౫: చూ, మంత్రము; ౩౬. వేదమునందు కొంతభాగమునకు:— సంహిత; ౩౭. అశీతిద్వయము. ఇత్యాది; జా. 2. ప్రమాణము. "వారివచోగుంభము వేదమే కవుల వారింపందరంబే" (శ్రీనివాస విలాసము.)

వేదముఖ్య, సం. వి. ఆ, స్త్రీ. జవాజిపిల్లి: చూ, మార్జాలము. 1-౩. (పునఁగు బిల్లి అనికొందఱు.)

వేదముఖ్యము, సం. వి. అ. పుం. కచోరము*: చూ, షడ్గ్రింథ,

వేదవతి, అం: చూ, మాళవ పంచమిజభాషలు.

వేదశాస్త్రాభ్యాసము, అం: చూ, నియమములు

వేదస్వరములు, అం: చూ, వేదము. 1—౧౪.

వేదాంగములు, అం: చూ, ఉపవిద్యలు. (1. శిక్ష:— వర్ణస్వరస్థాన ప్రయత్నాదులను శిక్షించునది; 2. వ్యాకరణము:— ప్రకృతిప్రత్యయ పదస్వరూప తదర్థాదులు వివరించునది; 3. ఛందస్సు:—మంత్రముల వృత్తలక్షణములను నిరూపించునది; 4. నిరుక్తము:- శబ్దముల యర్థములను నిరపేక్షముగా నిర్వర్తించునది; 5. జ్యోతిషము:— యాగాదుల యాచరణమునకును, తదర్థసిద్ధికిని దగిన గ్రహనక్షత్రాదుల యుదయాస్త మయాదులను దెలుపునది; 6. కల్పము:— యాగప్రయోగమును సమర్థించునది.)

వేదాంతము, సం. వి. అ. పుం: చూ, వేదము. 1—౩౦.

వేదాంతి, సం. వి. న్. పుం. 1. వేదాంతము తెలిసినవాఁడు: గిష్ణుఁడు (వు), బ్రహ్మవాది. తద్వి.—౧: చూ, వేదము. 1-౨౯; ౨. వేదము తెలిసినవానికి:— త్రైవిద్యుఁడు; 2. బ్రహ్మచారి: చూ, పటువు.

వేదాధ్యయనము చేయించినవాఁడు, అం: చూ, ఉపదేశకులు.

వేది, సం. వి. ఇ, ఈ. స్త్రీ. 1. యజ్ఞాదులకై చదరముగా నేర్పఱచినతిన్నె: చూ, వేదిక; 2. తిన్నె: చూ, వేదిక; 3. ముద్దుటుంగరము: చూ, హవణీక. 2 (భూషణము. 2-౧౨-(౨); ఇ. న్. పుం. 4. విద్వాంసుఁడు: చూ, సుధి; న్. 5. నలువ: చూ, బ్రహ్మ. 1; విణ. 6. తెలిసినవాఁడు: చూ, సమర్థుఁడు.

వేదిక, సం. వి. ఆ. స్త్రీ. 1. అంకపాలి—అంకపాలిక, అంకపాళి—అంకపాళిక, జాంగలము, విత్తర్ధి, వేది, వేదిక. (తె.)— అరఁగు—అరుఁగు—అఱుఁగు, జగతి, జగిలె—జగ్గిలె—జవిలె, తిన్నియ-తిన్నె-తీనియ-తీనె. తద్వి.-౧: చూ, వేది. 1; ౨. రత్నఖచితవేదికకు:— పీ; 3. హస్తినఖము; ౪. (తె.)—పుట్టకోట; ౫ లోపలితిన్నెకు:— వరండము; ౬. యజ్ఞమున వేదికమధ్యమునకు:- వరండము; 2. వేదికయను గ్రంథద్రవ్యమునకు:— అంకపాలి—అంకపాళి—అంకపాళిక.

వేదిమధ్యము, అం: చూ, యతిప్రాణము.

వేదీశుఁడు, సం. వి. అ. పుం: చూ, వేది. 5.

వేదు, దే. వి. 1. గంధము: చూ, వాసన; 2. వికటగంధము: చూ, వాసన; 3: చూ, వైరస్యము; బ. 4. వెగటుమాటలు.

వేదోదయుఁడు, సం. వి. అ. పుం: చూ, సూర్యుఁడు.

వేద్యము, సం. విణ. తెలియఁదగినది: జ్ఞేయము, జ్ఞాతవ్యము.

వేధ, సం. వి. స్. పుం. 1. నలువ: చూ, బ్రహ్మ. 1; 2. వెన్నుఁడు: చూ, విష్ణువు. 1; 3. విద్వాంసుఁడు: చూ, సుధి.

వేధకము, సం. వి. అ. పుం కర్పూరము: చూ, సిరము.

వేధము, సం. వి. అ. పుం. తొలిపుచ్చుట.

వేధముఖ్యకము, సం. వి. అ. పుం. రూ—వేదముఖ్యకము: చూ, షడ్గ్రింథ*.

వేధించు, సం. స. క్రి. 1: తూఁటాడు; 2. బాధించు: చూ, హింసించు. 2.

వేధితము, సం. విణ. 1. తొలిపుచ్చఁబడినది; 2. బాధింపఁబడినది: చూ, హింసితము.

వేధ్యము, సం. వి. అ. న. 1. గుఱి: చూ, సూటి. 1 (లక్ష్యము. 1); విణ. 2. తొలిపుచ్చఁదగినది.

వేనలి, వై. వి. కేళము: చూ, వెండ్రుక. 1; తద్వి.-౧ =వేణి: కొప్పు, గ్రొవ్వేద, తుఱుము, వెద. (సం.)— కబరి-కవరి, కరవి, కూటకము, కేళవేళము, కేళగర్భకము, ధమ్మిల్లము-ధమ్మిల్లము, మౌళి; ౨. తుఱుము. (సం.)— కునుమగర్భకము, కేళబంధము, తురుంబము; ౩. గంటు. దుయుముడి-దూముడి-దూయుముడి, ముడి. (సం.)— కేళకలాపము, గ్రంథి; ౪. కీలుగంటు-కీల్గంటు (కీలుజడ-కీల్జడ. కీలుముడి-కీల్ముడి); ౫. అల్లికజడ, జడ, తిరి, వేనలి. (సం.)-కకుప్పు, కుథము, కోటిరము, జటి, ప్రవేణి, వేణి, వేణిక; 6 పింపిణీ. (చూ, వెండ్రుక.)

వేనవేలు, దే. విణ. బ. పెక్కువేలు: చూ, సంఖ్య. 1.

వేను, దే. వి. చాటుమాట: చూ, శబ్దము. 2.

వేపథువు, సం. వి. ఉ. పుం 1. (చూ, లోలము. 1—౧): కంపము. (తె.)— నడుకు, వడఁకు; 2. స్వరకంపము.

వేపనము, సం. వి. అ. న. కంపనము: చూ, స్ఫారము. 1 (లోలము. 1.)

వేపితము, సం. విణ. కంపితము: చూ, స్ఫారము. 1 (వలితము.)

వేమము, సం. వి. న్. పుం నేతపలక: చూ, సరి. 2 (మగ్గము.)

వేమరు, దే. ద్ర. క్రి. విణ మాటిమాటికి. రూ—వేమారు—వేమఱు-వేమాఱు: చూ, శశ్వత్తు. 1.

వేమఱు, —పై.—

వేమారు, —పై.—

వేమాఱు, —పై.—

వేము, దే. వి: వేఁప*. (సం.)— అరిష్టము, అర్కపాదపము, అవటము, కషాయి, కాకేష్టము తైటర్యము భర్దనము, చీర్ణపర్ణము, నింబము, పారిభద్రము, పిచుమందము—

పిచుమర్దము, మాలకము, సర్వతోభద్రము, సాలము, హింగు నిర్యాసము. తద్వి.—౧. పెద్దవేము. (సం.)—కాకాండము, కాకాంధము, కార్ష్మకము, కేశముష్టి, కైటర్యము, మహా రిష్టము, హిమద్రుమము; ౨. తురకవేము*: ("చూ, హింగునిర్యాసము.")

వేయంచులవాలు, ద్వ. వి. శతారము, విష్ణుచక్రము: చూ, బాణము. 1-3-3. (ఇదె వజ్రాయుధము.)

వేయి, దే.స: చూ, రూ—వే.1. [సహస్రబాహువు.

వేయిచేతులయెకివీఁడు, ద్వ. వి. కార్తవీర్యార్జునుఁడు: చూ,

వేయిచుంగలపాగ గలదిట్ట, ద్వ. వి: చూ, శివుఁడు.

వేయిచేతులదిట్ట, ద్వ. వి. సహస్రకరుఁడు: చూ, సూర్యుఁడు.

వేయు, దే. స క్రి. రూ-వ్రేయు: చూ, వైచు. 1—2—3; 4. దిగవిడచు: చూ, విసర్జించు; 5. పెట్టు: చూ, హవణించు; 6. (దెబ్బ) కొట్టు: చూ, రూ-వ్రేయు. 1; 7. నటకు: చూ, రూ-వ్రేయు. 2; 8. పొడుచుకొను: చూ, రూ-వ్రేయు. 3.

వేరమి, వై. వి.=వైరమ్. (రూ-వేరము): చూ, వైరము. భార. ఉద్యో 3, ఆ. 74.

వేరము, 1. —పై.—; 2. వేగము: చూ, స్యదము.

వేరు, దే. వి. 1. చెట్టుయొక్క మూలము: గడ్డ-గెడ్డ, దుంప, మోను. (సం.)— అంఘ్రి, అంఘ్రినామకము—అంఘ్రి నామము, అంకురము-అంకూరము, చరణము, నేత్రము, పదము-పాదము, బుధ్నము-బ్రధ్నము, మూలము, శఫము, తద్వి—౧ ద్విబీజిదళవృక్షముల వేరు:—కుంకటివేరు-కూఁకటి వేరు(తల్లివేరు); ౨.ఏకబీజిదళవృక్షముల వేళ్ళు:-(గుబురు వేళ్ళు), జల్లివేళ్ళు, నారవేళ్ళు; ౩ పసుపుగడ్డకు:- కొమ్ము; ౪. అల్లమునకు:— (చూ, శృంగబేరము); ౫. శలాటువు; ౬. (చూ, సన్నరాష్టము); ౭. (చూ. వృక్షము): స ఏ. 2. అన్యము. భార. ఉద్యో 2, ఆ. 116: చూ, వేఱు 3

వేరుపడు, దే. అ. క్రి: చూ, రూ-వేఱుపడు.

వేరుపనస, ద్వ. వి. వేరునందు పండు పండెడు పనస*: (సం.)—అంఘ్రిపణస, బహిర్గంధి, శణము. తద్వి.—౧. పనస. (సం.)- కంటకఫలము-కంటకిఫలము-కంటఫలము-కంటాఫలము-కంటకాలము, చంపకోల్వము, పణస, మురజ ఫలము; ౨. కొమ్మపనస. (సం.)— కాష్ఠ; 3 (చూ, పంవరవనస); ౪. (చూ, పుల్లపంవరపనస); ౫. పూయక కాచెడు పనసచెట్టునకు:— (సం.)— వనస్పతి.

వేరువరువు, దే. వి. కడుగు: చూ, శోధనము.

వేరువిత్తు, దే. విణ. 1. నాశకము: చూ, సంస్థ 3; 2, చెఱుచువాఁడు, తుట్టు, విసపాలవిత్తు. (సం.)- అంతకుఁడు: నాశకుఁడు.

వేర్పడు, ద్వ. అ. క్రి: చూ, రూ-వేరుపడు.

వేర్పాటు, ద్వ. వి.1: చూ,రూ-వేఱుపాటు.1; 2: చూ,వైరము.

వేఱిడము, దే. వి: చూ, వేఱుపాటు 1.

వేఱయినవాఁడు, దే. విణ: రూ-వేఱైనవాఁడు, అంది పొందని వాఁడు, ఉన్నవాఁడు, ఎడకడవాఁడు, ఎడవాఁడు, ఎదురు, ఒండొకఁడు, ఒకరుఁడు-ఒకరువుఁడు,ఒకొఁడు-ఒకొరుఁడు-ఒకొరువుఁడు, ఒకఁడు- ఒక్కఁడు, ఒక్కరుఁడు-ఒక్కరువుఁడు, ఒక్కొఁడు- ఒక్కొరుఁడు- ఒక్కొరువుఁడు, ఒడ్డు, కడవాఁడు, తేరకాఁడు, పరాయివాఁడు, మఱియొకఁడు, రిత్తకాఁడు, వింతవాఁడు. (సం. ప).— అన్యతరుఁడు, అన్యుఁడు, ఇతరుఁడు, పరుఁడు.

వేఱిడి, దే. విణ. 1 వెట్టివాఁడు: చూ, వెట్టి. 3; 2: వెట్టిది; చూ, వీఱిఁడి. 3; 3. అవివేకి. భార. ఉద్యో. 3, ఆ. 107: చూ, సభుఁడు.

వేఱిడించు, దే. స. క్రి. అవివేకమొందఁజేయు.

వేఱిమి, దే. వి: చూ, వేఱుపాటు. 1.

వేఱు, దే. వి. 1: చూ, వేఱుపాటు 1; 2. (భేదము) చతురు పాయములలో నొకటి: చూ, ఉపాయములు; స. ఏ. 3. (భార. విరా. 1, ఆ. 76): రూ-వేరు, (సం.) అపదము, అన్నెము, ఎడకడ, ఎరవు, ఒండు, ఒండువలను, ఒకటి, కడము, తక్కు, పరాయి, పఱు, పెర-పెర, మఱియొకటి, మాఱు, లాఁతి, వింత (సం.) అన్యము.

వేఱుపడు, ద్వ. అ. క్రి: అగు – అవు - ఔ - అగుదెంచు, రూ-వేరుపడు- వేర్పడు- ఏరుపడు- ఏర్పడు, ఎడఁబాయు-పెడఁబాయు, ఎడమగు, కత్తిరిల్లు, కెడయు, కేడించు, గాతి కలఁగు, గివురు, చెంగు, తెగువడు, తొట్రిలు - తొట్రిల్లు, పాయు, పురివిచ్చు, పేటాఁడు, మార్పడు —మాఱుపడు, విజ్జోడుపడు, విరిపోటునేయు, వీడు, వీడుపడు-వీడువడు-వీడ్వడు, వెంపరలాడు, వేఱుపోవు. (సం.)— భేదిల్లు. తద్వి.— ౧. అతలకుతలపడు, ఉత్తలపడు, ఎదురెక్కు, తడఁబడు, తారుమారగు—తాఱుమాఱువడు, పల్లటిలు—పల్లటిల్లు. (మి.)—వ్యత్యస్తమగు. ("చూ, స్ఫోటించు.")

వేఱుపఱచు, వా. స. క్రి: చూ, విభజించు.

వేఱుపాటు, ద్వ వి. రూ-వేర్పాటు 1. భేదము: చూ, వ్యత్యయము. తద్వి.— పృథగ్భావమునకు - (సం.)— పార్థక్యము; 2: చూ, వైరము.

వేఱుపోవు, దే. అ. క్రి: చూ, వేఱుపడు. (పై. వేఱుపుచ్చు.)

వేఱుబందము, ద్వ. వి. వేఱుపాటు: చూ, వ్యత్యయము.

వేఱువేఱగు, వా. అ. క్రి: (సం.)— ప్రత్యేకించు.

వేఱువేఱు, వా. వి; విడిమట్టు. (సం.)—ప్రత్యేకము.

వేఱైనవాఁడు, దే. వి: చూ, రూ-వేఱయినవాఁడు.

వేల, సం. వి. ఆ. స్త్రీ. 1. చెలియలికట్ట: చూ, రోధస్సు: 2. పొలిమేర: చూ, సీమ. 1; 3. ఉప్పెన: చూ, సముద్రము; 4. రాజుభోజనము: చూ, సాపాటు; 5. అనాయాస మరణము: చూ, సావు; 6. వ్యాధి: చూ, హానువు. 4(రోగము.1.); 7. బుధునిభార్య: చూ, సహధర్మిణి. (భార్య. 1—ళం.)

వేలము, వై. వి. 1. = వేలా: చూ, రూ-వేడము; 2. శిబిరము: చూ, స్కంధావారము. 1; 3. వేగము: చూ, స్యదము; 4: రూ—ఏలము—ఏలాము, పాట, సేలు. "వేలము పాడుచున్నారు."

వేలాకోలము, దే. వి. 1: చూ, వెట్టి. 1; వా. 2: చూ, రూ—వేళంకోళము.

వేలిమి, దే వి.రూ-వ్రేల్మి.1:చూ,హోమము; 2:చూ,యజ్ఞము.

వేలిమికట్టియ, ద్వ. విः చూ, సమిధ. 1. (ఇట్లువేలిమికట్టె.)

వేలిమిబొట్టు, ద్వ. వి. రఱిః చూ, సిగరి. 1 (భస్మము.)

వేలు, దే. వి. రూ—వ్రేలు. 1. అంగుళిः చూ, హస్తము; 2. అంగుళము: చూ, హస్తము; స. బ. 3. వేయికి బహువచన రూపము. "పదివేలు, అయిదువేలు"; అ. క్రి. 4: చూ, వ్రేలాడు; 5. మునుకవేయు: చూ, స్నానమాడు.

వేలుచు, దే. స. క్రి. హోమాగ్నియందు నేయి మొదలగువాని సమర్పించుఃరూ—వేల్చు.

వేలుపు, దే. విः రూ—వేల్పు. 1. అంకుఁడు, ఈసరుఁడు, చదలుకాఁపు, చావనివారు, జిన్నపుఁదిండి, జియ్య, జేజె—జేజే, తక్కురుఁడు—ఠాకురు. తెఱగంటి, తొలివేల్పు పగతురు, దయ్యము, దేవర—దేవుఁడు, పల్కుటల్లుమేటులు, బాసవాలు, బాసవాలుదిట్టరులు, బుదుఁడు, మింటితెరువరి, ముదియనివారు, ముప్పోకలాఁడు. వినుద్రిమ్మరి, సుకులు. (ఇందుకొన్ని బహువచనపదములు చూపఁబడియె.) (సం.)-అగ్నిముఖుఁడు, అజరుఁడు, అదితినందనుఁడు, అనిమిషుఁడు, అనిమేషుఁడు, అప్రమేయుఁడు, అమరుఁడు, అమర్త్యుఁడు,అమృతాంధసుఁడు,అమృతుఁడు,అస్వప్నుఁడు, ఆదితేయుఁడు, ఆదిత్యుఁడు, ఉఃబు. ఋభువు, ఋషి, ఋ, క్రతుభుజుఁడు, ఖగుఁడు, ఖచరుఁడు, (ఖేచరుఁడు), గీర్వాణుఁడు, తక్కురుఁడు, త్రిదశుఁడు, త్రిదివేశుఁడు, దానవారి, దివిజుఁడు, దివిషదుఁడు,:దివౌకసుఁడు, దేవుఁడు, దైత్యారి, దైవతము, దైవము, నిర్జరుఁడు, నిర్ఋణుఁడు, నిలింపుఁడు, పూజితుఁడు, బుధుఁడు, బృందారకుఁడు, మరుత్తు, లేఖుఁడు, విబుధుఁడు, వివస్వంతుఁడు, సుపర్వుఁడు, సుమనస్సు, (బ) సురలు. తద్వి.-౧. (సం.)— వియచ్చరుఁడు; ౨. (సం.)-కృత్తి, కృత్య, దేవత; ౩ తిమ్మప్ప, తిమ్మప్పఁడు. (సం.)-వేంకటేశ్వరస్వామి; ౪. దేవగణ విశేషము:— కార్తికి, కువేరుఁడు (చూ, దేవతాభేదములు); ౫. దేవతలగుంపునకు:— (సం.)— విచిన్వత్కము; ౬. చూ, అజైకపాత్తు. 2. దేవతాస్త్రీ: చూ, స్త్రీ; 3: చూ, జోస్యము. ౧.

వేలుపుఁజెట్టు, దే. వి. ఈగిమ్రాను (ఈవిమ్రాను), ఈవుల మ్రాను, కడలికానుపు, జాల్మొలక, తెఱగంటిమ్రాఁకు, తెల్లమ్రాను, పుడుకుమ్రాను, పెట్టుఁజెట్టు, మింటిఁజెట్టు, మెచ్చులచెట్టు, వాడనిపువ్వులమ్రాను, వినుమ్రాను, వెలిమ్రాను, వేలుపుమ్రాను-వేల్పుమ్రాను. (సం. ప.)-అబ్జము, అబ్ధిజము, కల్పకము, కల్పపాదపము, కల్పము, కల్పవృక్షము, దేవతరువు, పారిజాతకము-పారిజాతము, మందారము, సంతానము, హరిచందనము. (ఇవి 5—మందారము, పారిజాతము, సంతానము, కల్పవృక్షము, హరిచందనము.)

వేలుపుఁదెరువు, దే.వి రూ-వేల్పుఁదెరువుఃచూ, సురవర్త్మము.

వేలుపుఁబెద్ద, ద్వ. వి. సురజ్యేష్ఠుఁడుఃచూ, బ్రహ్మ. 1.

వేలుపుగమికాఁడు, దే.వి.1.—పై.—; 2: చూ, స్కందుఁడు. (రూ-వేల్పుగమికాఁడు.)

వేలుపుగాణ, ద్వ. వి రూ—వేల్పుగాణ. గంధర్వుఁడు. (చూ, దేవతాభేదము.)

వేలుపుగిడ్డి, ద్వ. వి. కామధేనువు. కాశీ. 6,ఆ. 61:చూ, ధేనువు.

వేలుపుజడదారి, ద్వ.వి సురమౌని. నారదుఁడుఃచూ,సన్న్యాసి.

వేలుపుటావు, దే. వి. రూ—వేల్పుటావుఃచూ, వేలుపుగిడ్డి.

వేలుపుఁజెంకి, దే. విఃచూ, రూ—వేల్పుఁజెంకి.

వేలుపుఁజేఁఱు, దే. వి. రూ—వేల్పుఁజేఁఱు. సురనిమ్నగ, గంగఃచూ, నది.

వేలుపుఁజేలిక, దే. విఃచూ, వేలుపుఁజేఁడు.

వేలుపుటొజ్జ, ద్వ. వి. బృహస్పతిఃచూ, సురాచార్యుఁడు.

వేలుపుదాయ, ద్వ. వి. రూ—వేల్పుదాయ. సురద్విషుఁడుఃచూ, రాక్షసుఁడు. 1.

వేలుపుబానిస, ద్వ. వి. రూ-వేల్పుబానిసఃచూ, వేశ్య.

వేలుపుబాస, ద్వ. వి. దేవభాషఃచూ, సంస్కృతము. 1.

వేలుపుబోనము, ద్వ. వి. రూ-వేలుపులబోనము-వేల్పుబోనము-అమృతముఃచూ, సుధ. 1.

వేలుపుమల, ద్వ. వి. రూ—వేల్పుమల. సురాలయము, మేరుపర్వతముఃచూ, పర్వతము.

వేలుపుమానికము, ద్వ. వి. చింతామణి, ఈవులరతనముఃచూ, రత్నములు. ౧౦.

వేలుపుమావు, దే. విఃచూ, రూ-వేల్పుమావు.

వేలుపుమ్రాను, దే. విఃచూ, రూ—వేల్పుమ్రాను.

వేలుపురాయఁడు, దే. వి. ఇంద్రుఁడు, సురపతిఃచూ, సహస్రాక్షుఁడు.

వేలుపుఱేఁడు, దే. వి.—పై.—(రూ-వేల్పుఱేఁడు.)

వేల్పుసాని, ద్వ. వి. రూ-వేల్పుసాని:చూ, సోదికత్తియ.

వేలుపులగౌరు, ద్వ. వి. ఐరావతముఃచూ, హస్తి.

వేలుపులబోనము, ద్వ వి. 1: చూ, హిమాంశువు; 2: చూ, రూ-వేలుపుబోనము.

వేలుపులమూఁకపేరిటి వెలఁదిమగఁడు, ద్వ. విఃచు, వేలుపుగమికాఁడు. 2.

వేలుపులయిల్లు, దే. వి. మేరుపర్వతముఃచూ, పర్వతము.

వేల్చు, దే. స. క్రిఃచూ, రూ-వేలుచు.

వేల్పు, దే. విఃచూ, రూ-వేలుపు. (దేవతాస్త్రీకిఃభార. ఆది. 3, ఆ. 79; భార. ఆర. 2, ఆ. 102.)

వేల్పుఁదెరువు, దే. విఃచూ, రూ-వేలుపుఁదెరువు.

వేల్పుఁబెద్ద, ద్వ. విఃచూ, రూ-వెలుపుఁబెద్ద.

వేల్పుగమికాఁడు, దే. విఃచూ, రూ-వేలుపుగమికాఁడు.

వేల్పుగాణ, ద్వ. విఃచూ, రూ-వేలుపుగాణ.

వేల్పుగిడ్డి, ద్వ. విఃచూ, రూ-వేలుపుగిడ్డి.

వేల్పుటావు, దే. విఃచూ, రూ-వేలుపుటావు

వేల్పుచెలులు, ద్వ. వి. అచ్చరలు.

వేల్పుఁజెంకి, దే. వి. 1: చూ, స్వర్గము; 2. గుడి, దేవళముఃచూ, సదనము. 1.

వేల్పు టేటిమగఁడు, ద్వ. వి: చూ, శివుఁడు.
వేల్పు టేటిసవతి, ద్వ. వి: చూ, పా ్వతి.
వేల్పు టేటిసవతి కొడుకు, ద్వ. వి. కుమారస్వామి: చూ, స్కందుఁడు.
వేల్పు టేఱు, దే. వి: చూ, రూ–వేలుపు టేఱు.
వేల్పుడు, దే. వి. పూజ: చూ, సపర్య.
వేల్పుదణిఁగన్నతఁడు, ద్వ. వి: చూ, వేల్పు టేటి మగఁడు.
వేల్పుదాయ, ద్వ. వి: చూ, రూ–వేలుపుదాయ.
వేల్పుదొరతేజి, ద్వ. వి. ఉచ్చైఃశ్రవము: చూ, హయము.
వేల్పుబానిస, ద్వ. వి: చూ, వేశ్య.
వేల్పుబోనము, ద్వ వి: చూ, రూ, రూ-వేలుపులబోనము. 1-2.
వేల్పుమల, ద్వ. వి: చూ, రూ-వేలుపుమల.
వేల్పుమావు, దే. వి: చూ, వేల్పుదొరతేజి.
వేల్పుమ్రానుు, దే. వి: చూ, వేలుపుఁజెట్టు.
వేల్పురాచుక్క, ద్వ. వి. జ్యేష్ఠ, తాటిరిక్క: చూ, రిక్క-.
వేల్పుఱేఁడు, దే. వి: చూ, రూ-వేలుపుఱేఁడు.
వేల్పులకూడు, దే. వి. అమృతము: చూ, సుధ. 1.
వేల్పులబోనము, ద్వ. వి: చూ, రూ-వేలుపుల బోనము. 1-2.
వేల్పులమిత్తి, దే. వి. అడవిపంది: చూ, సూకరము.
వేల్పులమొగము, ద్వ. వి: చూ, వహ్ని. 1.
వేల్పులసాని, ద్వ. వి: చూ, రూ-వేలుపుసాని.
వేల్పువెజ్జు, ద్వ.వి. 1. మందరి: చూ, వైద్యుఁడు; వా. 2. దేవవైద్యుఁడు: చూ, వైద్యుఁడు.
వేల్పుసువారంపు విడిది, ద్వ. వి: చూ, సముద్రము.
వేల్మి, దే. వి: చూ, రూ-వేలిమి.
వేల్లంతర, సం. వి. ఆ. స్త్రీ = వెలుతురు*: చూ. వెణుతురు.
వేల్లజము, సం. వి. అ. న. అజకర్ణము, అయోనామము, ఉషణము-ఊషణము, కఫవిరోధి, కృష్ణము, కేవలద్రవ్యము, కోలకము, ధార్తవత్తనము, మరీచము మూషణము. (తె.)—మిరియము—మిరెము–మిర్యము* (మిరియాల చెట్టునకును, మిరియమను గింజకును గూడఁజెల్లును) తద్వి.-౧. వేశ్యాకన్య. (తె.)—పిల్లమిరియము.
వేల్లనము, సం. వి. అ. న. 1: చూ, వేష్టనము; 2: చూ, సలనము (లోలము).
వేల్లము, సం. వి. అ. నః చూ, వాయువిడంగము*.
వేల్లితము, సం. వి. అ. న. 1. ప్లుతము: చూ, హయము; విణ. 2. కదలింపఁబడినది:— ఆకంపితము, చలితము, ధుతము–ధూతము, ప్రేంఖితము, విధుతము—విధూతము, విస్ఫారితము. (తద్వి.—వంకరైనది, వంకరలోనగువానికి:-చూ, వేల్లితము.౩; ౩. వంకరయైనది: (విణ.) అంచితము, అరాళము, అష్టవక్రము, ఆవిద్ధము, ఊర్మి, ఊర్మిమత్తు (ఊర్మిమంతము), కరాళము, కుంచితము, కుటితము, కుటిల-కుటిలము, శ్వేడము, గ్రంథి, జిహ్మము, నతము, భంగురము, భుగ్నము, మంథరము, వక్రము, వికటము, విచ్ఛిన్నము, వినత, విరూపము, వృజినము. (తె.)-ఈఅతాఅలు, ఒరగు-ఒఱగు, ఒఅవ, ఒట్టీయ ఒట్టె, ఓర గోడి, చొక్కలి, చొట్ట-సొట్ట, నెఱి, మలఁక, వంకర, వంపు, వక్కరము, వాఁక; తద్వి.—౧. వంగినది అనుటకు:-(తె.)—వంపు: చూ, వక్రిమము. 2; ౨. అత్యరాళము. (తె.)—వంకరటింకర; ౩. (విణ.) మిక్కిలి వంకరయైనది (మాట). (తె.) —ఎకసకియము—ఎకసకెము—ఎకసక్కియము—ఎకసక్కెము-ఎకనెకియము-ఎకనెకెము -ఎకనెక్కియము—ఎకనెక్కెము·ఎక్కసకియము—ఎక్కసకెము—ఎక్కసక్కియము-ఎక్కసక్కెము- ఎక్కనెకియము-ఎక్కనెకెము—ఎక్కనెక్కియము-ఎక్కనెక్కెము. (సం. ప.)—వికట—వికటము. తద్వి.-(౧) కొంచెము వంకరైనది:-ఆభుగ్నము: ౪. ఏటివంకరకు:— వక్రము; ౫. (వి.) వంకరకు:—అంకము, వంకము, వక్రిమ-వక్రిమము. (తె.)—ఈచ, ఏచ-ఏస, ఏటవాలు, ఒరగు-ఒఱగు, కొంకర, చొట్ట-సొట్ట, టొంప-టొంపు, డొంకు, నెరి-నెఱి, రోటు, వంక-వంకర, వంపు, వక్కరము; ౬. వంపఁబడినది: అంచితము.
వేవన్నెలపసిండిగట్టు, ద్వ.వి. మేరుపర్వతము: చూ, పర్వతము.
వేవిన, దే. వి: చూ, వేగుజాము.
వేవిలి, దే. వి. పొలము. పర. 2, ఆ. 169: చూ, భూమి. 1—౪౫, ౪౯; 2. దున్నని పొలము: చూ, హరిప్రియ (భూమి. 1.)
వేవిలిపొలము, దే. వి. నిరుడు దున్నని పొలము: చూ, హరిప్రియ (భూమి. 1.)
వేవిళ్లు, దే. వి. ఐ. భక్షణవస్తు వాంఛాతిశయ రూపగర్భ లక్షణ విశేషము, య. 4, ఆ. 9; పర. 2, ఆ. 169: గంట్లము, బయికలు—బయ్యంకలు—బైకలు. (సం.)—దోహదము, దౌహృదము.
వేవు, దే. అ: క్రి: రూ-వేగు, తెలవాఱు-తెల్లవాఱు, తెలతెలవాఱు—తెలతెల్లవాఱు, తెలుపాఱు–తెలుపువాఱు, పల్లటిలు-పల్లటిల్లు, పలుకఁబాఱు, పాలు, పొడతెంచు, పొడుచు, వెలుకఁబాఱు—వెల్కబాఱు, వెఱారు—వెలరువాఱు, వెల్లఁబాఱు, వెల్లనగు.
వేవురు, దే. స. బ: చూ, రూ-వేగురు. భార ఆర. 2, ఆ. 349.
వేవుజాము, ద్వ. వి: చూ, రూ—వేగుజాము.
వేవెలుఁగు, దే.వి.రూ-వేవెల్గు సహస్రాంశువు:చూ,సూర్యుఁడు.
వేవెల్లు, —పై.—
వేశంతము, సం. వి. అ పుం. నీళ్ళగల చిన్నపల్లము, పడియ: చూ, సరస్సు.
వేశము, సం. వి. అ. పుం. 1. వేశ్యలవాడ: వేశ్యము. (విటుల వాడకు పింత): చూ, సదనము. 1; 2. ఇల్లు: చూ, సదనము. 1; ౩: చూ, వేషము. 1—2.
వేశవారము, సం. వి. అ. పుం. రూ-వేషవారము-వేసవారము, ఉపస్కరము. సంభారము. (తె. వ.)—మసాలా, సంబారము-సంబారు-సంబారువు.
వేశ్మజాలము, సం. వి. అ. న. ఇండ్లవరుస: చూ, సదనము. 1.
వేశ్మము, సం. వి. న్. న. ఇల్లు: చూ, సదనము. 1.
వేశ్య, సం. వి. ఆ. స్త్రీ. (అలంకారముచేత ప్రకాశించునది)

అన్యబంధుర, అసుర, ఋచ్ఛర, కణేర—కణేరువు—గణేరువు, కామరేఖ, కావేరి, కాఱూర, కుంభ, కైరాలి, క్షుద్ర, గణిక, గ్రామీణ, నటి, పణ్యాంగన, బంధుర, భుజిష్య, భోగిని, మసుర-మసూర, రూపాజీవ, వసుల, వాటివధూని, వారకాంత, వారవాణి, వారస్త్రీ, వారాంగన, విలాసిని, శూల. (తె. ప.)— ఆటవెలఁది, గడనకత్తె, గడనపడఁతి, గడించుపడఁతి, తొత్తు, పడపుఁగొమ్మ (పడపుఁజేడియ-పడపుచేడియ), పడుపుకత్తియ, పెల్లాటకత్తె, పొత్తుటాలు, బోగపుచేడియ, బోగముది, బోగములేమ, మానికదారి, ముండ, మేల్దాపరి, రంజి-లంజియ-లంజె-లంజెత, రేచెల్వ, రోవెలఁది, లయ్యె, వాడవదినె, వెలయాలు—వెలియాలు, వెలయెలనాగ, వెలవెలఁది, వెల్లాటకత్తియ—వెల్లాటకత్తె, వేడుకత్తియ-వేడుకకత్తె, వేడుకచెలి, వేడ్కకోమ, వేలుపుబానిస—వేల్పుబానిస, సాని. తద్విశేషములు:—ఁ. కన్నెటికమైన వేశ్యకు:— కాదరి. (తె.)—సాని; ఁ. కన్నెటికముకాని వేశ్యకు:—వేశ్యాకన్య. (తె.)—పడుచు; ఁ. స్వర్గమందుండు నాకవేశ్యకు:- అనంగలతిక; ఴ. ఆటమేళమునకు:— నాగవాసము. (తె.)—మేజువాణి—మేజువాని; వ. వేశ్యాసమూహమునకు:— గాణిక్యము, నాగవాసము. (తె.)— ముండలు, ముండగుంపు; ౬. పింగళ;౭.నాట్యపరిభాషయందువేశ్యకు:అజ్జుక-అర్జుక,గణిక.

వేశ్యము, సం. వి. అ. న: చూ, వేశము. 1.

వేశ్యాకన్య, సం. వి. ఆ. స్త్రీ. పిల్లమిరియము: చూ, శ్యామము. 2; వా. 2. బోగముపిల్ల: చూ, వేశ్య.

వేశ్యాకాంతన్యాయము, న్యా. బోగముదానికి మగఁడు ఒకఁడు ఏర్పాటులేదను రీతి.

వేశ్యాపుత్రజనకన్యాయము, న్యా. బోగముదాని కొడుకునకుఁ దండ్రియెవఁడో తెలియదనురీతి.

వేషణము, సం. వి. అ. పుం:- కర్కశము, కాశమర్దము—కాసమర్దకము—కాసమర్దము, కాసఘ్ని, కాసారి, గాంగేరుకము. (తె.)-కసింద-కసివెంద, కారకసివింద, బలుసు*. తద్వి.—(తె.)—కొండకసింద*.

వేషము, సం. వి. అ. పుం. రూ-వేళము. 1= వేసము. వస్త్ర భూషణాద్యలంకారము, కైనేఁత. (మజ్జానాను లేపనమాల్య వస్త్రాభరణముల చేత నిది పంచవిధము): చూ, భూషణము. 2; 2.= వేసము. స్త్రీలలోనగు వారివలె వేయు వేషము; చూ, భూషణము. 2; తద్వి.— మారువేషమునకు:— భూమిక. (తె.)—బూమియ—బూమె: చూ, వేసము.

వేష్టనము, సం. వి. అ. న. చుట్టుకొనుట: చూ, సంవృతము; 2. పాగ: చూ, సీసకము. 1; 3. చెవివెలుపలభాగము.

వేష్టము, సం. వి. అ. పుం. 1. చుట్టువెలుఁగు: చూ, వెలుఁగు; 2. చెట్టుబంక (చూ, బందన.)

వేష్టించు, సం. స. క్రి.ఆవరించు, పరివేష్టించు,(మి.) ఆవరించుకొను. (తె.)— అరికట్టు, ఉమ్మిలించు' ఒమ్ము, ఒలయు, కమ్ము, క్రచ్చు, క్రచ్చుకొను, గిఱికొను, గుండుకొను, గువ్వకరికొను, గువ్వకోలుకొను—గువ్వకోల్కొను, చుట్టివచ్చు, చుట్టు, చుట్టుకొను, చుట్టువాఱు, తట్టుముట్టాడు, తిరిగివచ్చు. తిరుగు-తిరువు-తిర్గు, తిరుగువాఱు, దాపలించు, పరవంజ్జు, పరిగొను, పిరిగొను, పొదిగొను, పోఁగువాఱు, ప్రమ్మ్మి, బలయు, మేఁగు-మ్రేఁగు-మేవు-మ్రేవు, వేడించు. తద్వి:—ఁ. (తె)—అట్టాడు; ఎ. (తె.)-క్రాలు; ఴ. (పాము) చుట్టుకొనుటకు:— (తె.)— పెట్టెవెట్టు, పెనఁగు, బ్రమరిదిరుగు, బ్రమరివాఱు, సుడియు, సుడివడు, స్రుక్కు.

("చూ, స్రుక్కు. 15.") (చూ, వ్యాపించు.)

వేష్టితము, సం. వి. అ. న. 1: చూ, హల్లీసకము; వీణ; 2. చుట్టుకొనఁబడినది: చూ, సంవృతము; అం. 3: చూ, ఉత్తానకరణబంధములు.

వేష్టువ, వా. వై. వి. = వేష్టన. దోవతి: చూ, వస్త్రము.

వేసఁగి, వై. వి. =వైశాఖ. రూ-వేసవి, విసరి. గ్రీష్మర్తువు: చూ, మాసద్వయము.

వేసఁగిగాలి. వా. వి. చారవాయువు: చూ, వాయువు.

వేసగాఁడు, ద్వ. వీణ. (వేసము + కాఁడు) స్త్రీలు మొదలయిన వారి వేషములు వేయువాఁడు.

వేసట, దే వి. అలసట: చూ, శ్రమము. 1.

వేసడ, దే. వి. ఒకానొకడేగ: చూ, శ్యేనము.

వేసడము, దే. వి. 1. —పై.— స్వా. 4, ఆ. 58. (రూ—వేష్టనము); వై. వి. 2. = వేసర. కంచరగాడిద; సంకట గార్దభము. జై. 2, ఆ. 113: చూ, రాసభము.

వేసము, వై వి. = వేష. 1. కోలము, బారిసము, బేసము, బోరిసము, వాలకము, వేడబము. (సం.)— వేషము, తద్వి:— చూ, వేషము. 2; 2. అలంకారశోభ: చూ, భూషణము. 2.

వేసరపుదండ, అం: చూ, దండలు.

వేసరము, సం. వి. అం. పుం. 1.=వేసడము: చూ, రాసభము; దే. వి. (1): చూ, శ్రమము. 1; వై. వి. (1)=వ్యాసటికా. కంచరగాడిదె: చూ, వేసరము. 1.

వేసరషాడవజభాషలు, అం. ఁ నాంది; ఎ బాహ్యాషాడవ.

వేసరషాడవజవిభాషలు, అం. ఁ పార్వతి; ఎ శ్రీకంఠి.

వేసరి, దే. విణ. 1. నచ్చుకాఁడు, ముక్కుకొయ్య. (సం)— బాధకుఁడు; అం. 2: చూ, టక్కజిభాషలు; 3: చూ, హిందోళజ భాషలు.

వేసరించు, దే. ప్రే. శ్రమవఱచు. భాగ. 1, స్కం. 468.

వేసరు, దే. అ. క్రి. రూ—వేసారు. 1. దుఃఖించు: చూ, శోకించు; 2: చూ, శ్రమపడు; 3. నిర్వేదించు: చూ, విసుగు. 2; 4. కంటగించు, కంటగిలు—కంటగిల్లు, నొగులు నొచ్చు, నోయు, మ్రందు.

వేసలు, దే. వి. చిన్నకుండ: చూ, భాండము. 3.

వేసవారము, సం. వి. అ. పుం: చూ, రూ—వేశవారము.

వేసవి, వై. వి. = వైశాఖ: చూ, రూ—వేసఁగి.
వేసారు, దే. అ. క్రి: చూ, రూ—వేసరు. 1—2—3—4.
వేస్టర్గిము, దే. వి: చూ, రూ—వేసడము.
వేహత్తు, సం. వి. త్. స్త్రీ. చూలుపడినవెనుక అఁబోతువై కొనుటచే ఈచుకపోయినఆవు: చూ, సారభేయి (ధేనువు)
వేళ, సం. వి. ఆ. స్త్రీ. తఱి: చూ. సమయము
వేళంకోళము, దే. వి. రూ—వేలాకోలము—వేళాకోలము. పరిహాసము: చూ, హాళి.
వేళము, క్రి. విణ. త్వరితముగ, పొసపొస: చూ, స్యదము.
వేళాకోళము, దే. వి. 1, చిక్కు, చికమక: చూ, స్రుక్కు. (3); 2: చూ, రూ-వేళంకోళము; విణ. 3. చిక్కయినది.
వేళావళి, అం: చూ, పంచమషాడవజిభాషలు.
వేళావళ్యపాంగములు, అం: చుంబి, ఛాయ, శాంత, ప్రతాపము (4) (చూ, ఆంగము. 9.)

వై

వై, సం. అవ్య. 1. పాదపూరణము; 2. ఓయి. ఓసి: చూ. సంబోధనార్థకములు; 3. ఈఅడించుట: చూ, సమాశ్వాసము; 4. వాక్యారంభము; 5. ప్రఖ్యాతుఁడు: చూ, విఖ్యాతుఁడు; 6. సొంపగువ్యాపారము: చూ, వ్యాపారము; 7. నిశ్చితమగు పని: చూ, వ్యాపారము.
వైకక్షికము, సం. వి. అ. న రూ-వైకక్ష్యకము జందెమువలె వేసికొనెడు పూదండ: చూ హావణిక. 2 (భూషణము. 2.)
వైకక్ష్యకము, —వై.—
వైకల్పికము, సం. విణ. (ఆ.) వికల్పముచేత కలిగినది.
వైకల్యమగు, మి.అ.క్రి.వికలమగు (తె.)-ఆరుమూడగు-ఆఱుమూడగు, ఎడలు, గచ్చువిచ్చగు, నొగులు, బెడియు, బెసుకు
వైకల్యము, సం. వి. ఆ. న. ఉకము, వికలము, విధురము. (తె.)—ఆరుమూడు-ఆఱుమూడు, గచ్చువిచ్చు.
వైకుంఠము, సం వి. అ. పుం. వానుఁము, అక్షియలోకము. విష్ణుస్థానము: చూ, స్వర్గము.
వైకుంఠుఁడు, సం. వి. అ. పుం. 1: చూ, విష్ణువు. 1, 2: చూ, సహస్రాక్షుఁడు.
వైకృతము, సం. విణ. వికృతినొందినది (వికృతి=వికారము) తద్భవరూపము. (ప్రాకృతసమమును సంస్కృతపాళికృత భవమునైన పదము.)
వైఖరి, సం. వి. ఈ స్త్రీ. వాక్యరూపమైనవాక్కు.
వైఖానసబ్రాహ్మణులు, అం: చూ, శ్రీవైఖానస బ్రాహ్మణులు.
వైఖానసము, అం: చూ, కల్పసూత్రము.
వైఖానసుఁడు, సం. వి. అ. పుం. 1. వానప్రస్థుఁడు: చూ, సన్న్యాసి; 2. విష్ణ్వర్చకులలో నొకఁడు.
వైగుణ్యము, సం. వి. అ న విగుణత్వము.
వైఖు, సం. వి. ఆ. స్త్రీ. మధుర మండలములలోని యొక నొక నదిఁ చూ, ప్రహాదిని (నది.)
వైచక్షణ్యము, సం. వి అ. న. విచక్షణత. విచక్షణత్వము.
వైచిత్తి, సం. వి. ఈ. స్త్రీ: చూ, వైచిత్ర్యము.
వైచిత్ర్యము, సం. వి. అ. న. విచిత్రత, విచిత్రత్వము, వైచిత్రి.
వైచు, దే. స. క్రి. రూ—వయిచు. 1. గిరాటువేయు, ఉస్సు—ఉవ్వు ఊవు, విసరియాడు, విసరివేయు. తద్వి.- కులుకు, చిమ్ము తీమ్ము,వాలార్చు,వెదచల్లు; 2. ఎగురవేయు, వేయు. (సం.)— విక్షేపించు; 3. పడవేయు. పంచ. నా. 4, 13. అదరించు, వేయు.
వైజననము. సం. వి. అ. పుం. ప్రసవమగునెల, ఉల్బము, ప్రొద్దునెల-ప్రొద్దులనెల: చూ, మాసము.
వైజయితము, సం. వి అ. పుం. ఇంద్రునినగరు: చూ, సదనము. 1.
వైజయంతి, సం. వి. ఈ స్త్రీ. 1. పెకెక్కము: చూ, సిడము. 1; 2. విష్ణుమాలిక: చూ, హావణిక. 2 (భూషణము. 2); 3. విష్ణుప్రాకారము; 4: రూ-వైజయంతిక, అకోల, అగ్ని మంథని, అపరాజిత, ఏలాపత్రము, కక్కోలకము, కటుకము, కటురోహిణి, కర్కోలకము-కర్కోలికము. కర్ణిక, కాండరుహ-కాండేరుహ, కృష్ణఫలము, కేతువు, కోరకము-కోలకము, కోషఫలము, గంధవ్యాకులము, జయ, జయంతి, తక్కోలకము, తర్కారి, నాదేయి (తె ప.)—తక్కలి—తక్కిలి-తక్కిడి-తక్కె-తక్కెడ-తక్కేడ—తక్కెల—తక్కేల*. తద్వి.—తక్కోల ఫలమునకు:—కక్కోలకము, కులము, కృతఫలము, కోశఫల-కోశఫలము, గంధవ్యాకులము*.
వైజయంతిక, సం. వి. ఆ. స్త్రీ: చూ, వైజయంతి. 4*.
వైజయంతికుఁడు, సం. విణ. పెకెక్కముపట్టువాఁడు, పతాకి.
వైజాత్యము, సం. వి. అ. న. విజాతిత్వము: విజాతి.
వైజ్ఞానికుఁడు, సం. విణ =విన్నాణి. నేర్పరి: చూ, సమర్థుఁడు.
వైజాతి, వై. వి: చూ, రూ-వయిజాతి.
వైజాతితొండ, ద్వ. వి: చూ, రూ వయిజాతితొండ పంచ. వేం. 1, ఆ. 763.
వైడము, దే. క్రి. విణ. రూ-వైళము-వయిళము. శ్రీఘ్రముగ: చూ, స్యదము.
వైడూర్యము, సం. వి అ. న. రూ—వైదూర్యము. పిల్లికన్ను తనము: చూ, రత్నములు.
వైణవము, సం. వి. అ. న. (తె.)- వెదురుబియ్యము.
వైణవికుఁడు, సం. వి. అ. పుం. వేణుధ్ముఁడు.
వైణికుఁడు, సం. వి. అ. పుం. =వీణెకాఁడు, బయకాఁడు. (సం.)— వీణావాదుఁడు
వైణుకము, సం. వి. అ. న: చూ, రూ — వేణుకము 1—2.
వైతంసికుఁడు, సం.వి.అ.పుం.కటికవాఁడు: చూ,సంహారకుఁడు.
వైతనికుఁడు, సం. వి.అ.పుం కూలివాఁడు: చూ, సఁబళకాఁడు.
వైతరణి, సం. వి. ఇ, ఈ. స్త్రీ 1. నరకము నందుండెడి నిప్పులయేఱు: చూ, ప్రహాదిని (నది); 2. రాక్షసులతల్లి; చూ, సవిత్రి. 1; అం. 3: చూ, నరకములు.
వైతాళీయవృత్తము, అం.1.(“బేసిపాదంబులనాఱులఘువులును

ర—వ గణములును, సరిపాదంబుల యెనిమిది లఘువులును, ర—వ గణములును యుండవలెను. ఒకప్పుడు రెండు లఘువులకుబదులు గురువును బెట్టవచ్చును. ఈ నియమము వైతాళీయ వృత్తములకన్నిటికిఁ జెల్లును. యతులు బేసిపాదంబుల యేడింటను, సరిపాదంబుల తొమ్మిదింటను నుండవలెను. ఈజాతివృత్తములు తొమ్మిది:— దక్షిణాంతిక, ఔపచ్ఛాందసము, ప్రవర్తక(వర్తక), ఆపాతలిక, పరాంతిక, వైతాలీయము, చారుహాసిక, ప్రాత్యవృత్తి, ఉదీత్యవృత్తి. (9)

వైతాళికుఁడు, సం. వి, ఆ. పుం. 1. వేఁకువను రాజులకు మేలుకొలుపులు పాడువాఁడు:— ఘంటాశీర్షుఁడు, ఘాంటికుఁడు, చాక్రికుఁడు, బోధకరుఁడు; విణ. 2. ఉద్బోధకుఁడు. (తె.)— మేలుకొలుపువాఁడు.

వైదగ్ధి, సం. వి. ఈ. స్త్రీ. 1. వైదగ్ధ్యము. నేర్పు: చూ. సామర్థ్యము 1; అం. 2: చూ, వృత్తులు.

వైదగ్ధ్యము, —పై.— (చూ, నాయకగుణములు.)

వైదర్భి, సం. వి. ఈ. స్త్రీ. 1. నలునిభార్య, దమయంతి: చూ, సహధర్మిణి (భార్య 1—౨౯); 2. శ్రీకృష్ణునిభార్య రుక్మిణి: చూ, సహధర్మిణి. (భార్య, 1—౨౦); అం. 3: చూ, రీతులు; 4: చూ, కావ్యరీతులు.

వైదికబ్రహ్మచారి, అం: చూ, వటువు: చూ, బ్రహ్మచారులు.

వైదికము, సం.విణ. 1. వేదమునందుఁ జెప్పఁబడినది; వా.వి. 2. తద్దివము, ఆబ్దికము. (తె.)— ఏఁడుది: చూ. సాంవత్సరికము; 3. బ్రాహ్మణకృత్యము; 4. బ్రాహ్మణవృత్తి. (వేదమునకు సంబంధించినది.)

వైదికవాఙ్మయము, వా. వి: చూ, వాఙ్మయము.

వైదికుఁడు, సం. వి. అ. పుం. 1. వేదము తెలిసిన బ్రాహ్మణుఁడు: చూ, స్వస్తిముఖుఁడు; వా 2. పండితుఁడు: చూ, సుధి.

వైదుషి, సం. వి. ఈ. స్త్రీ: రూ—వైదుష్యము, పాండితి, పాండిత్యము, వైశారద్యము.

వైదుష్యము, సం. వి. అ. న. —పై.—

వైదూర్యము, సం. వి. అ. న: చూ, రూ-వైడూర్యము.

వైదేహకుఁడు, సం. వి. అ. పుం. 1. ఐట్టువాఁడు: చూ, వంది; 2: చూ, వర్తకుఁడు.

వైదేహి, సం. వి. ఈ. స్త్రీ. 1: చూ, సీత; 2. వర్తకురాలు: చూ, స్త్రీ; 3. గోరోజనము: చూ, సౌగంధ్యము. (రాజార్హము 1—౩౩); 4: చూ, పిప్పలి*.

వైద్యబ్రాహ్మణులు, అం: చూ, ఆమగోత్రబ్రాహ్మణులు.

వైద్యమాత, సం.వి.ఋు.స్త్రీ. అడ్డసరము*: చూ.సింహాస్యము.

వైద్యము. సం. వి. అ. న. రోగచికిత్సా శాస్త్రము. ఆయుర్వేదము, క్రియ, చికిత్స, చికిత్సితము. (చూ, శాస్త్రములు): తద్వి:— (చూ, మందు.)

వైద్యశాల, సం.వి.ఆ.స్త్రీ. ఆసుపత్రి-ఆస్పత్రి:చూ,సదనము.1.

వైద్యశాస్త్రము, అం: చూ, శాస్త్రములు.

వైద్యశాస్త్రసంధములు, అం.ఆదానము, నిదానము, చికిత్స.(3)

వైద్యుఁడు, సం. వి. అ. పుం. = వెజ్జు: అగదంకారుఁడు, అబ్జుఁడు, అబ్ధిజుఁడు, అమృతహస్తుఁడు, అమృతుఁడు, గుల్మాఁడు, చికిత్సకుఁడు, జీవదుఁడు, జైవాతృకుఁడు, దోషజ్ఞుఁడు, ధన్వంతరి, భిషక్కు, రోగహారి. (తె.)— మందరి, మందులవాఁడు, వెజ్జు, వేల్పువెజ్జు, సంచికట్టు. తద్వి:— దేవవైద్యునకు:— (తె.)— వేల్పువెజ్జు.

వైధనిక, సం. వి. ఆ. స్త్రీ. రత్నముఁ దొలిపుచ్చెడిసూది: ఆస్ఫోటని, లాస్ఫోటని, ఆవిధము—ఆవిద్ధము, కూర్చి. (తె. వ.)— ఇరివిలి, ఒడిస—ఒడిసియ—ఒడిసె, తొరపణము, పిడిసాన, పోగర, బరమా-బురమా-బురుమా. ("చూ, సూది")

వైధవ్యము, సం. వి.అ.న. ముండమోపితనము: ఛత్రభంగము.

వైధాత్రుఁడు, సం. వి. అ. పుం. వైద్యశాస్త్ర కర్తయగు సనత్కుమారుఁడను దేవర్షి,సనత్కుమారుఁడు:చూ,సన్నాస్యని.

వైధేయుఁడు, సం. విణ. మూర్ఖుఁడు: చూ, స్తబ్ధుఁడు.

వైధృతి, అం: చూ, యోగములు.

వైనతేయుఁడు, సం. వి. ఆ. పుం. 1. గరుడుఁడు: చూ, హరివాహనుఁడు; 2. అనూరుఁడు: చూ, సూరసూతుఁడు; అం. 3: చూ, ప—రి—హీనతానములు (తానములు.)

వైనము, వై. వి. =: చూ, రూ—వయినము.

వైనాయికుఁడు, సం. వి. అ. పుం: చూ, బుద్ధుఁడు.

వైనీతకము, సం. వి. ఆ. పుం. 1. రథశిబికాది పరంపరావాహనము; 2. తేరుమోకు: చూ, సూత్రము. 1; 3. అనేకులు మోయునట్టి యందలములోనగునది: చూ, సవారి.

వైన్యుఁడు, సం.వి.అ.పుం.పృథుచక్రవర్తి,ఆదిరాజు:చూ,రాజు.1.

వైపరీత్యము, సం. వి.అ. న.విపరీతత్వము: చూ, వ్యత్యయము.

వైపు, దే. వి: చూ, రూ—వయిపు.

వైపుకాఁడు, దే. విణ: చూ, రూ—వయిపుకాఁడు.

వైపుల్యము, సం. వి. అ. న. విపులత్వము: చూ, సుర. (3.)

వైభవము, సం. వి. అ. పుం. విభవము: చూ, సంపత్తి. 1; పా. 2. ఉపమానములు:— ఇంద్రుఁడు.

వైభ్రాజిము, సం. వి. అ. న. దేవోద్యానము: చూ, వనము.1.

వైమనస్యము, సం. వి. అ. న. విమనోభావము, దుఃఖమునొందిన మనసుగలవానితనము.

వైమాత్రేయుఁడు, సం. వి. అ. పుం. సవతితల్లి కొడుకు: చూ, సూనుఁడు.

వైమానికుఁడు, సం. విణ. విమానమెక్కి సంచరించువాఁడు.

వైమాలము, దే. విణ: చూ, రూ—వయిమాలము.

వైముఖ్యము, సం. వి. అ న. విముఖత్యము, పరాఙ్ముఖత్వము: చూ, వదనము. 2—౬.

వైయర్థ్యము, సం. వి. అ. న. వ్యర్థత, వ్యర్థత్వము.

వైయాకరణుఁడు, సం. వి. అ. పుం. 1: వ్యాకరణజ్ఞుఁడు: విణ. 2. వ్యాకరణసంబంధము గలవాఁడు.

వైయాఘ్రము, సం. విణ. పులితోలు కప్పఁబడినది. (రథము.)

వైయాత్యము, సం. వి. అ. న. వియాతత్వము. దిట్టతనము: చూ, స్థిరము.

వైరంజి, అం: చూ, టక్కజిభాషలు.

వైరనిర్యాతనము, సం. వి. అ. న: చూ, వైరశుద్ధి.

వైరము, సం. వి. అ. న.=వేరమి. అనుశయము, అభ్యాగమము, అరివీర్యము, ఋతి, ఋ, ద్వేషము, పక్షిము, ప్రతియోగము, విద్వేషణము, విద్వేషము, విరోధము. (అవ్య.)—ఆజ్, ఔ, నజ్. (తె. ప.)— అంకపొంకములు—అంకపొంకాలు, అంకాపొంకములు-అంకాపొంకాలు,అక్కసు, అరివేరము—ఆరివేరము—ఆర్వేరము, ఈరస-ఈరసము, ఈసు, ఒంటమి, ఒంటరము, ఒడ్డారము, ఒమ్మామి, ఒల్లమి, కంటు, కరకరి, కిట్టమి—గిట్టమి, గొడగొడ, చేఁతరికము, దేసము, పగ. (బ. పగలు) మచ్చరము, మచ్చరికము, విరిపోటు, వేరమి—వేరము, వేర్పాటు—వేఱుపాటు, సూడు. (వా.)— కావేషము, హక్కసు (అక్కసు.) తద్వి.—ఁ. పర్యవస్థ, విరోధనము; ౨. (విణ.)-అవకటము, విరుద్ధము, విరూపము. (తె.)— అవగడము; 3: చూ, వైరశుద్ధి.

వైరవులు, దే. వి: చూ, రూ—వయిరవులు.

వైరశుద్ధి, సం.వి.ఇ.స్త్రీ.అపచితి, ప్రతీకారము, ప్రతియత్నము, వైనిర్యాతనము. (తె.)— పగయీఁగుట, సూడు.

వైరస్యము, సం. వి. అ న. విరసత్వము:— (తె.)—వెగటు, వేదు, వెక్కసము.

వైరాగి, సం. వి. న్. పుం. బైరాగి: చూ, సన్న్యాసి.

వైరాగ్యన్యాయము, అం. ఒకానొకన్యాయము.

వైరాగ్యము, సం. వి. అ. న. 1. విరాగత్వము, విషయేచ్ఛారహితత్వము:—కైవల్య, భగము.(అవ్య.)—ఆ; ఆం. 2: చూ, ఐశ్వర్యములు. ఫా; 3. దీనికి ఉపమానము:— మహర్షులు.

వైరారోహము, సం. వి. అ. పుం. అంతకంతకు చలమెచ్చేది గొప్పయుద్ధము: చూ, హారము. 2 (యుద్ధము. ౧౮.)

వైరాలు, దే. వి: చూ, రూ-వయిరాలు.

వైరి, సం వి. న్. పుం: చూ, శత్రువు. 1.

వైరించు, సం. అ. క్రి. పగగొను: చూ, సూడుకొను.

వైరూప్యము, సం. వి. అ. న. విరూపత, విరూపత్వము.

వైల, దే. వి: చూ, రూ—వయిల.

వైలక్షిణ్యము, సం. వి. అ. న. విలక్షణత, విలక్షణత్వము.

వైలక్ష్యము, సం. వి.అ.న. విలక్షత్వము, విస్మయాన్వితత్త్వము.

వైవధికుఁడు, సం. వి. అ పుం. కావడిమోసెడువాఁడు (చూ, భారవాహుఁడు.)

వైవర్ణ్యము, సం. వి. అ. న. 1. కాలిక, వివర్ణత. (తె)-కాలిక, వెలవెలన, వెలవెలపాటు, వెల్లఁబాటు, విన్నన, విన్నఁబాటు. తద్వి.—వెల్వెల్ల; అం. 2: చూ, సాత్వికభావములు.

వైవశ్యము, సం. వి. అ. న. వివశత, వివశత్వము.

వైవస్వతుఁడు, సం. వి. అ. పుం 1: చూ, యముఁడు; 2: చూ, శని. అం; 3: చూ, మనువులు.

వైవాహికఘటంబులు, సం. వి. అ. పుం. బ. అయిరేని: చూ, హరివాణము. (భాండము. 8. ౨.)

వైవాహికము, సం.విణ.వివాహసంబంధమైనది:ఔద్వాహికము, వైహాయనము.

వైశసము, సం. వి. అ. న. కీడు: చూ, హాని. 2.

వైశాఖము, సం వి. అ. పుం. 1=వేసఁగి. ఎండకారు.వైశాఖమాసము:చూ, మాసములు; 2. కరఘర్షణము,కరధర్షణము, కరఘర్షి, ఝుంబము, ఖజి, ఖజికము, తక్రాటము, దండము, దధిచారము, మంథరము, మంథము, మంథనము, మంథానము. (తె.)—కవ్వము, తరిగోల. తద్వి.—కవ్వపుగుత్తికి. ౧. కుటరి. (తె.)—గుత్తికవ్వము; ౨. (తె.)-ముద్దకవ్వము; అం. 3: చూ, పుంస్థానకములు; 4: చూ, విలుకానిస్థానము. (వైశాఖము అని కొందఱు.)

వైశాఖరేచితము, అం: చూ, కరణములు.

వైశాఖి, సం. వి. ఈ. స్త్రీ. విశాఖానక్షత్రముతోఁ గూడిన పున్నమ: చూ, హరివాసరము (పున్నమ.)

వైశారద్యము, సం. వి. అ. న. 1: చూ, వైదుషి; 2. నేర్పు: చూ, సామర్థ్యము. 1.

వైశాల్యము, సం. వి. అ. న. 1. ఉరరి—ఉరి—ఊరరి—ఊరి ఊరురి, పరిణాహము. (తె.)—అగలము, పట్టు, పరపు—పరుపు, విప్పు, విరివి, విరివిడి, విఱివి, వెడలుపు-వెడల్పు-వెలుపు; 2. పొడుగును వెడల్పుచేతగుణించఁగావచ్చినసంఖ్య (ఏరియా):-విస్తీర్ణము, చతురము, చతురస్రము. (తె)—అగలము, చదరము, చవుకము-చౌకము. తద్వి.-నాలుగు నూలలుగలభాగము:—విస్తీర్ణము, చతురము, చతురస్రము. (తె.)—చదరము, చవుకము-చౌకము.

వైశిక, సం. వి. అ. న. 1, కపటము: చూ, వ్యాజము. 1; 2. భోగముతనము; విణ. 3. భోగముదానిది; 4. దూష్యము; అం. 5: చూ, సప్తాధికరణములు (చూ, కామము).

వైశికుఁడు, సం. వి. అ. పుం. 1. బహూపేక్ష్యోపభోగరసికుఁడు: కుంభుఁడు. (తె.)—ముండరి: (చూ, విటుఁడు); అం. 2: చూ, నాయకులు. [తర్కశాస్త్రము.

వైశేషికము, సం. వి. అ. పుం. సప్తపదార్థములను చెప్పునట్టి

వైశేషికుఁడు, సం. వి. అ పుం. సప్తపదార్థములను చెప్పునట్టి తర్కశాస్త్రము నెఱిఁగినవాఁడు.

వైశ్య, సం. వి. అ. స్త్రీ. 1. కోమటిది:-అర్య, ఆర్యి, వానెత, విడంగ: (చూ, భార్య. 1-ళం); 2. కోమటికులము: చూ, సంతతి, 1; 3. బౌద్ధదేవి: చూ, స్వాహా. 2.

వైశ్యవృత్తి, అం. కృషి, వాణిజ్యము, పాశుపతము. (శి)

వైశ్యుఁడు, సం. వి. అ. పుం.=వానిఁ- అర్యుఁడు, ఊరవ్యుఁడు, ఊరుజుఁడు, ఊరుత్థుఁడు, కాయుఁడు, కార్పటికుఁడు, కుబేరుఁడు, ద్విజన్ముఁడు, ద్విజుఁడు, భూమిస్పృశుఁడు. వణిక్కు, విట్టు, విశుఁడు. (తె.)—కోమటి, తొడపుట్టువు, తొడబిడ్డ, నల్లనయ్య, నాణెకాఁడు, బచ్చు, బేరి, బేహరి—బేహారి, మూఁడవకొలము మనిసి, సంసారి. తద్వి.—ఁ. (తె.)—వాని; ౨. (తె.)—వయిజాతి-వైజాతి; ౩. కోమటి పేరున కనుబంధము. (సం.)—శ్రేష్ఠి. (తె.)—సెట్టి; ళ: చూ, గుప్త: (చూ, శర్మ.)

వైశ్యులు, అం: చూ, మనుష్యవర్ణములు.

వైశ్రవణుఁడు, సం. వి. అ, పుం. కుబేరుఁడు: చూ. శ్రీదుఁడు.

వైశ్యోవిశ్వాసఘాతుకఃన్యా. కోమటి, నమ్మినవారికి ద్రోహము సేయును.

వైశ్వదేవకాండములు, అం: చూ, తైత్తిరీయ బ్రాహ్మణము.
వైశ్వదేవము, సం. వి. అ. న. 1. విశ్వదేవతలను గూర్చి చేసెడు హోమాది: చూ, కర్మములు; విణ. 2. విశ్వదేవ సంబంధమైనది.
వైశ్వానరుఁడు, సం. వి. అ. పుం: చూ, వహ్ని. 1.
వైషమ్యము, సం. వి. అ. న. విషమత్వము. (తె.)—ఒడు దొడుకు, వేఱిమి: చూ, వ్యత్యయము.
వైషయికము, సం. విణ. 1. విషయసంబంధమైనది; అం. 2: చూ, ప్రేమపంచకము.
వైష్ణవము, సం. వి అ. న. 1. విష్ణువే దేవుఁడు అను ఒక మతము: చూ, మతములు; విణ. 2. విష్ణు సంబంధమైనది; అం. 3. విష్ణు ప్రతిపాద్యము. (ఈ అంశములు ౯౦౦ శ్లోకములు): చూ, పురాణములు; 4: చూ, పుంస్థానకములు.
వైష్ణవ బ్రాహ్మణులు, అం: చూ, ఆంధ్రులు. (వీరు కృష్ణ యజుర్వేదులు. ఆపస్తంబ సూత్రప్రవర్తకులు. శ్రీపాంచరాత్రోక్త పంచసంస్కారపరులై వైష్ణవేష్ట్యాదికము లొనర్చి వైష్ణవత్వమునొంది విశిష్టాద్వైత మత ప్రవర్తకులైనవారు).
వైష్ణవి, అం: చూ, మాతృకలు.
వైష్ణవీ భైరవతంత్రము, అం: చూ, తంత్రములు.
వైష్ణవుఁడు, సం. వి. అ. పుం, విష్ణుభక్తుఁడు, తిరుముడి: చూ, స్వస్తిముఖుఁడు. 1.
వైసారిణము, సం. వి. అ. పుం. చేఁప: చూ, మత్స్యము. 1.
వైసిక, వై. విః చూ, రూ-వయిసిక.
వైస్వర్యము, సం. వి.అ.న. 1. విస్వరత్వము, ఎలుఁగుయొక్క రాలుపాటు; అం 2: చూ, సాత్విక భావములు.
వైహాయనము, సం. విణ: చూ, వైవాహికము.
వైహాయసి, అం: చూ, ముఖరజ్జువులు.
వైహాళి, దే. వి. పెద్దసభ: చూ, సభ. 2.
వైళము, దే. క్రి. విణ: చూ, రూ-వయిళము.

వొ

వొ, వ. అప. పదాది నిషిద్ధాక్షరములలో నొకటి: చూ, శ. 5. (వాడుకయందు వొంక, వొంగు, వొఁద, వొడి, వొడ్డు, వొద్దు, వొమ్మంగియను గ్రామము, వొల్టు, వొల్లమ్మ ఇత్యాది పదములు కలవు ఇవి నిషిద్ధములు.) రూ-వో.

వో

వో, వ. అపః చూ, రూ-వొ.
వోఢ, సం. వి. ఋ. పుం. 1: చూ, సారథి; 2. మోపు మోయువాఁడు: (తె.)— మోపరి. (చూ, భారవాహుఁడు)
వోదము, సం. విణ. తడిసినది: చూ, స్తిమితము. 2. (తడియుటకు.- చూ, స్తేమము)
వోదూరు, వ. వి. (ఓదూరు, ఓంకారపురము). (దాక్షారామ భీమేశ్వరాలయములో కొట్టినగంట వినఁబడగానే ఓదూరులోని బ్రహ్మాలయమునను, వేములవాడలోని భీమేశ్వరాలయమునను నివేదనలు గావింపఁబడుచుండెనని వదంతి. ఈ మూఁడును త్రిభుజాకారముగలిగిన గ్రామములు. ఆగంట ధ్వని 'ఓం' అని పలికెడిదట) (అందుచే ఓదూరు ఓంకారపురమయ్యె నని వదంతి.)

వ్య

వ్యంగకము, సం. వి. అ. పుం. కొండ: చూ, పర్వతము.
వ్యంగము, సం. వి. అ. పుం. 1. కప్ప: చూ, హరి. 12.
వ్యంగుఁడు, సం. విణ. కొనటి: చూ, సూరసూతుఁడు.
వ్యంగ్యము, సం. వి. అ. పుం. 1 = వెంగలి. వ్యంజనచేతఁ దెలియఁదగిన యర్థము; విణ. 2 = వింగడము: చూ, వ్యత్యయము.
వ్యంజకము, సం. వి. అ. పుం. 1. అభినయము, ఆకృతి, చేష్ట, చేష్టితము, భావబోధకము, సంజ్ఞ (తె.)- చేసన్న.(అర్థము సువ్యక్తముగాఁజేయునది అభినయము = దీనిచేత నభిముఖముగా నర్థము పొందింపఁబడును. హస్తవిన్యాసాదులచేత భావార్థమును దెలుపుట.) (చూ, నాటకము, ఉద్ధతము. 2.) తద్విశేషములు:- (ఁ) నాట్యము ఆఱువిధములు:- ఁ తాండవము, ఁ నటనము, ఁ నాట్యము, ఁ లాసము-లాస్యము, ఁ నృత్తము, ఁ నర్తనము; (ఁ) అభినయములు:-ఁఅంగికము, ఁ వాచికము, ఁ ఆహార్యము. ఁ సాత్వికము; (ఁ): (చూ, అసంయుత హస్తములు); (ఁ):- (చూ, సంయుత హస్తములు); (ఁ):- (చూ, నాట్యోపయోగములైన యంగములు); (ఁ) (చూ, అభినయములు); (ఁ):— (చూ, నృత్యములు); (ఁ): (చూ, నృత్తహస్తములు; (ఁ): (చూ, అనుభావము, భావబోధకము); ఁ౦ భాండోపరి నృత్తమునకు:—ప్రేంఖ (పేంఖణము. (తె.)—పెరవణి—పేరణి—పేరిణి — పేరణము — పెక్కణము, ప్రెక్కణము-బెక్కణ; ఁఁ: (చూ, భావములు); ఁఁ: (చూ, ఉపవిద్యలు గాంధర్వవేదము); ఁఁ. వాక్యార్థమునభినయించుటకు.- అంకము, అంగవిక్షేపము, అక్షిజము, అధిష్ఠానము, నర్తనము, నాటకము, నాట్యము, నృత్తము, నృత్యము, విష్కంభము. (తె. ప).— ఆట, ఎడాటము, కేళిక, కోపు, గొండిలి-గొండ్లి-గొంళ్ళి, చిందు, నట్టువ-నట్టువము-నట్టువు, నాటకము, పాతరలు, మలఁపు; ఁఁ కుండలాకారనృత్యమునకు.- కుండలి. (తె.)- గొండిలి-గొండ్లి-గొంళ్ళి: ఁఁ కోలాటమను నృత్యమునకు:— వేష్టితము, హల్లీసకము. (తె.) కొట్టము, కోలాట-కోలాటము; ఁఁ. మాంతగనాట్యమునకు.- (తె): చిందు, చిందువాలు; ఁఁ అభినయాది భేదములు.-సంస్కృతమున వాడఁబడునవి:- అంజలి; ఆరాళము; అర్ధచంద్రము; అర్ధపతాకము; అలపద్మము; అవహిత్థము; ఉత్తానవంచితము; ఉత్సంగము;

ఊర్ణనాభము; కటకాముఖము; కపిత్థము; కర్కటము; కర్తరీ ముఖము; కర్తరీస్వస్తికము; కలశము; చతురము; గజదంతము; డోలము; తామ్రచూడము; త్రికకుత్తు; భావ బోధకము, భ్రమరము; మకరము; ముకుళము; ముష్టి; మృగశీర్షకము; రింఖ: లాంగూలము; వర్ధమానము; వివర్తనము; విష్కంభము; శిఖరము; శుకతుండము, సందంశము; సర్పశిరము (తెనుగున వాడఁబడునని.) అచ్చనలు. కరణము; కుఱుచలు; గుజరాతి: చానరి; జిక్కణి, పదచాళి: బోగమాట; ౧౮. వీరులనృత్యమునకు:- వీరజయంతిక; ౧౯. మల్లరంగమునకు:- (తె.)-పెక్కణము; ౨౦. నృత్త గీతవాద్యమునకు:- తౌర్యత్రికము, లాస్యము; ౨౧. కపట నాటకమునకు:-నటనము(మిగతవానికి "చూ, హల్లీసకము.")

2. వ్యంగ్యార్థమును దెలిపెడి శబ్దము: చూ, శబ్దము. 2.

వ్యంజన, సం. వి. ఆ. స్త్రీ. ఒకశబ్దవృత్తి: చూ, వృత్తి. 4. (చూ, అభిద)(చూ, వ్యంజనములు).

వ్యంజనము, సం. వి. అ న. 1. కూర: చూ, శాకము. 1; తద్వి.—౧. (తె.)-దప్పళము, కొళంబు, తొందళము; ౨: (తె)-పులుసుఁగూర-పుల్లఁగూర; 3: చూ, లేహ్యము; ళ: చూ, సంభారము; 2. ఆలుమగలగుఱి: చూ, భగము. 12; 3. గుఱుతు:చూ, లక్షణము. 1;4.మీసము: చూ, శ్మశ్రువు; బ. ర్. హల్లులు, పొల్లులు హల్లుల నిజరూపములకు వ్యంజనములు (పొల్లులు) అని పేళ్ళు. ఉదా — క్, ఖ్, గ్, చ్. ట్, న్, మ్, య్, ర్, మొ;6 పర్యగ్నికరణాది పశుసంస్కారము: చూ, వహ్ని. 1

వ్యంజనములు, అం. శబ్దశక్తిమూలము, అర్థశక్తి మూలము, ఉభయశక్తిమూలము (3).

వ్యంజనయతులు, అం. చూ, యతులు.

వ్యంజితము. సం. విణ. బయలుపఱుపఁబడినది:ఆవిష్కృతము, ప్రకటితము, ప్రకాశము, బహిరంగము; తద్వి — బయలు పడినది — ప్రకాశము, బహిరంగము. (చూ, శోభితము.)

వ్యంసకుఁడు, సం. వి. అ. పుం: చూ, వంచకుఁడు.

వ్యంసికుఁడు, సం. వి. అ. పుం. మాయాకారుఁడు, గారడి వాఁడు: చూ, వ్యాళగ్రాహి.

వ్యంసితము, అం. చూ, కరణములు.

వ్యక్తము, సం. విణ. 1. తెల్లమైనది: చూ, స్పష్టము; 2. తెలియఁబడినది: చూ,స్పష్టము; అం. 3: చూ, లక్ష్యములు.

వ్యక్తి, సం. వి. ఇ. స్త్రీ.జాతికివేఱై జాతికిఆశ్రయమైనరూపము.

వ్యక్తుఁడు, సం. విణ. 1: చూ, విశారదుఁడు. 3; 2: చూ, సమర్థుఁడు.

వ్యగ్రుఁడు, సం. విణ. 1. వేగిరపడువాఁడు:చూ, వేగిరకాఁడు; 2. ఒకట తగిలిన మనసుగలవాఁడు.

వ్యజనము, సం. వి. అ. న, =వీవన. విసనకఱ్ఱ: చూ,సురటి.

వ్యడంబకము, సం. వి. అ. పుం.ఆముదము*: 1 అమండము-ఆమండము, ఉచకము, ఉత్తానపత్రకము, ఏరండము,కలభి, గంధర్వ హస్తకము-గంధర్వహస్తము, చంచువు, చిత్ర, చిత్రకము, త్రిపుటీఫలము, డింబము, పంచాంగులము, మండము, రుచకము,రుబుకము,వర్ధమానము, వాతఘ్నము, వ్యాఘ్రపుచ్ఛము. (తె.)—ఆముదపుఁజెట్టు. తద్వి.— ౧. ఉత్తానపత్రకము, రక్తైరండము, వ్యాఘ్రము, వ్యాఘ్రత లోపము, హస్తిపర్ణి. (తె.)—పేరాముదపుఁజెట్టు; 2. వనయేరండము. (తె.)-అడవియాముదము; 3. అతిబల, ఉరుబుకము-ఉరుబూకము బుష్యప్రోక్త:-బుష్యప్రోక్త, (తె.)-చిట్టాముదపుఁజెట్టు. తద్వి.—ముత్తవపులగమునకు:—(చూ, సహదేవ.)

వ్యతికరము, సం. వి. అ. పుం. 1. క్షోభము: చూ, సంతాపము; 2 ఆపద, వ్యసనము: చూ, విపత్తు; 3. పరస్పరమేళనము.

వ్యతిక్రమము, సం.వి. అ.పుం క్రమవిపర్యయము, అక్రమము.

వ్యతిరిక్తము, సం. విణ. 1. వేఱుపడినది: చూ, విభాజితము; 2. మాఱుపడినది.

వ్యతిరేకము, సం. వి. అ. పుం. 1. వేఱు: చూ, వ్యత్యయము; అం. 2. వ్యతిరేకాలంకారము: చూ, అలంకారము; 3. ("ఉపమానోప మేయములం దొకదానికి విశేషము విరుద్ధముగఁ జెప్పుట ఉదా.—నగములవలె ధీరులున్నతులె గాని ప్రకృతికోమలులు.")

వ్యతిరేకుఁడు, సం. వి. అ. పుం: చూ, శత్రువు. 1.

వ్యతీపాతము, సం. వి. అ. పుం. 1. యుద్ధమున వెనుదీయుట; 2. అత్యుత్పాతము; అం. 3. (వ్యతీపాత్తు): చూ, యోగములు.

వ్యత్యయము, సం వి అ. పుం అతిక్రమము, అతిపాతము, అత్యయము, అత్యాదానము, అవాచీనము, ఆలస్యము, ఉపాత్యయము, ఉల్లంఘనము, చపలత, పర్యయము, ప్రపంచము, వికటము, వికల్పము, విపర్యయము, విపర్యాసము, వైపరీత్యము, వ్యంగ్యము, వ్యత్యాసము, వ్యాఘూర్ణనము. (తె.)—అకటవికటము—అకటావికటము, అదవద, అల్లకల్లోలము-హల్లకల్లోలము. ఈరతార, ఉత్తలము, ఎడమడుగు--ఎడమడువు, ఒఱవ, కక్కిరిబిక్కిరి, గచ్చువిచ్చ, చిదగొద, తడఁబాటు, తబ్బిబ్బు, తారుమాఱు-తాఱుమాఱు, తిబిరి, తిరుగుడు,తుటారము,తెఱపుమఱపు. పల్లట-పల్లటము, పెడ, మాఱుదల, మాఱుపాటు, మించుదల, మీఱుట, వింగడము, విటతటము—విటతాటనము—విటతాటము-వీటతటము-వీటతాటనము—వీటతాటము, వీడుపాటు, వీడ్పాటు, వెగడు. తద్వి.—౧. వైషమ్యము. (తె.)—ఒడుదొడుకు, వేఱిమి; ౨. అంతరము, అర్థభేదము, అవచ్ఛేదము, ఆపీతము, ఉపజాపము, గండకము, ఛిన్నము, ప్రకారము, భిద, భేదము, వర్ణము, విశేషము, వ్యతిరేకము, వ్యత్యయము, వ్యవచ్ఛేదము. (అవ్య.)-అంతరము, అతి, ఏ; (తె.)—అంతరువు—అరమర-అఱమర--అరమరము, అరమరిక—అఱమరిక, అఱ, ఎడమడుగు, ఎడమడువు, ఎరవు, కేవీసు, చిరమర, నడుగు, పెనపు, పొరపు, బిడ్డము, బెరుకు, మెరమెర, రెండు, వాసి, వింగడము, విరిపోటు, వేర్పాటు. వేఱడము,వేఱిమి,వేఱు, వేఱుపాటు, వేఱుబందము; 3. (చూ, వ్యస్తము. 1)("చూ, హల్లకల్లోలము") (చూ, యద్వ: చూ, అహో. (తె.)—మారుదల—మాఱుదల. (సం.)--అధ—అథో.)

వ్యధికరణతత్పురుషము, అం. భేదమయినయాధారము గలది: చూ, సమాసము.

వ్యత్యస్తమగు, మి. అ. క్రి: చూ, వేఱుపడు.
వ్యత్యస్తము, సం. విణ. వ్యత్యాసపడినది, తడఁబడినది:—విపరీతము, విపర్యము.
వ్యత్యాసము, సం. వి. అ: పుం: చూ, వ్యత్యయము.
వ్యధ, సం. వి. ఆ. స్త్రీ.=వెత-వెతారము. బాధ: చూ, శోకము.
వ్యధము, సం. వి. అ. పుం. తొలిపుచ్చుట.
వ్యధికరణము, అం: చూ, పూర్వవాదములు.
వ్యధితము, సం. విణ. 1. బాధింపఁబడినది: చూ, వేధితము, బాధితము; 2. తొలిపుచ్చఁబడినది
వ్యధ్వము, సం. వి. అ. పుం. చెడ్డత్రోవ: చూ, సృతి. 1. (మార్గము. 1—ర.)
వ్యపదేశము, సం.వి అ.పుం మిక్కిలికపటము: చూ, వ్యాజము 1.
వ్యపదేశిన్యాయము, అం, ఒకనికి నొక్కఁడె కొడుకున్నయెడల వానినే జ్యేష్ఠుఁడనియు వానినే కనిష్ఠుఁడనియు వ్యవహరించిన రీతి.
వ్యపేతము, సం.విణ. మిక్కిలితొలగినది: చూ, విమోచనము.
వ్యభిచరించు, సం. అ. క్రి. 1. తప్పిచరించు; 2. బజాటించు, అంకాడు, అంకువోవు.
వ్యభిచారగుణములు, అం. పరస్త్రీలఁదలఁచుట, వారితోనేకాంతమాడుట, వారిదోషముల నెన్నుట, వారితోఁబరిహాసమాడుట, వారినిశ్చయించుట, వారినిఁబొందఁగోరుట, వారిపొందునకై ప్రయత్నించుట, అందుకుఁదగిన చేష్టలనుగనఁబఱచుట. (8)
వ్యభిచారము, సం. వి. అ. పుం. 1. తప్పిచరించుట; 2. (తె,)-అంటు, చీఁకటితప్పు, పంపు, పడుచుఁజేత, పడుపు, పయాట, బజాఅము—బాజాఅము, ముండరికము, రంకు—అంకాట—అంకు, రిజాలా, లోఁదప్పు, వెలిచవి.
వ్యభిచారీభావములు, అం: చూ, సంచారీభావములు.
వ్యభిచారి, వా. వి. పోకిరి.
వ్యభిచారిణి, సం. వి. ఈ. స్త్రీ అంకుటాలు చూ, స్వైరిణి.
వ్యయ, అం: చూ, సంవత్సరములు.
వ్యయము, సం. వి. అ. పుం. 1.=వెచ్చము:—అపచితి. తె)—ఖర్చు, తగులుడు, తగులుదల, తగులుబడి, పెట్టుబడి, వాడకము, వెచ్చము: చూ, భావములు.
వ్యయించు, సం. స. క్రి. కొట్టుపడు, చిందు, వెచ్చించు, వెచ్చపెట్టు. తద్వి —(అ. క్రి.) వెచ్చపడు, వెచ్చపోవు. అగు—అవు—ఔ-అగుదెంచు.
వ్యయితము, సం. విణ. వెచ్చింపఁబడినది.
వ్యర్థభాషణుఁడు, సం. విణ. (తె.)— వఱావళికాఁడు.
వ్యర్థమగు,మి అ.క్రి.(తె.)-అవధిఁబోవు,ఆఅడిపడు,ఆఅడిపెట్టు. ఆఅడిపోవు-ఆఅడివోవు. ఈటువోవు, ఉడివోవు,గొడ్డువోవు, చెన్నఁటివోవు, పొనుఁగువడు, పొనుపడు—పొన్నడు, పొలివోవు, పొలువడు-పొల్లవడు-పొల్లువడు, పొల్లవోవు, బీఱువడు, బీఱువాఱు, బీఱువోవు, ముండమోయు, మేల్కనఁబోవు, రిత్తవోవు, వమ్మువోవు, వీటిఁబోవు, వీసరవడు, వీసరపోవు-వీసరవోవు, సుడిపోవు.
వ్యర్థము, సం. విణ. 1=వమ్ము—వాయము:—అంతర్గడువు, అప్రయోజికము,అప్రయోజిము,నిరుపయోగము,నిరర్థకము, నిష్ప్రయోజికము, ముధ. (అవ్య.)—వృథ—వృథా. (తె. ప.)—అటమట అటమటము, అటమర, అడి, ఆఅడి, ఈటు, ఉడి, కాకు, చెనఁటి-చెన్నఁటి, పొల్ల-పొల్లు, పోరచి, ప్రోచికోలు, బీఱు, మొక్క, లేబరము, వమ్ము, వయ్యము-వాయము, వెడ. (అవ్య)—విత--వితా. తద్వి.—వృథావృథా, వ్యాహతము. (తె.)—తెకతేర, వితావిత; అం. 2: చూ, అర్థదోషములు.
వ్యర్థముగసొమ్ము వినియోగించుట. అం: చూ, వ్యసనములు.
వ్యర్థుఁడు, సం. విణ: చూ, వార్ధజె.
వ్యవక, సం. వి. ఆ. స్త్రీ. నాఁచు*: చూ, శైవాలము.
వ్యవకలనము, సం. వి. అ.న.తీసివేఁత, రద్దు.(మైనస్'—')
వ్యవకలితము, సం. విణ. తీసివేయఁబడినది.
వ్యవచ్ఛిన్నము, సం. విణ. వ్యవచ్ఛేదము నొందినది.
వ్యవచ్ఛేదము, సం. వి. అ. పుం. 1. ఖండించుట; 2. భాగించుట; 3: చూ, భాగాహారము; 4. తారతమ్యము:చూ, వ్యత్యయము; 5 బాణగమనము.
వ్యవధ, సం. వి. ఆ. స్త్రీ. 1. కప్పు: చూ, స్థగనము; 3. మఱుఁగు: చూ. స్థగనము. (హిం.—అంతరా)
వ్యవధానము, సం. వి. అ. న: అవకాశము. (తె)-తెఅవతెఅపి: చూ, సందు. 6; 2. కప్పు; చూ, స్థగనము; 3. మఱుఁగు: చూ, స్థగనము.
వ్యవధాపితము, సం. విణ. ఎడముకలుగఁజేయఁబడినది: అంతరితము.
వ్యవధి, సం. వి. ఇ. పుం. 1. మేర: చూ, సీమ. 1; 2: చూ, వ్యవధానము. 1.
వ్యవసాయము, సం. వి. అ. పుం. 1. ప్రయత్నము: చూ, సన్నాహము. 2; 2. కృషి: చూ, సేద్యము.
వ్యవసాయి, సం. విణ. (న్. ఈ న్:) చూ, సేద్యకాఁడు. తద్వి.- (తె):— పాలికాఁపు, పాలిచుట్టము, పాలివాఁడు, పాలేరు, పాలేరువాఁడు.
వ్యవసితము, సం. వి. అ. న. 1. నిశ్చయము: చూ, సత్యము. 1; 2. చూ, వ్యవసాయము. 2;విణ. 3 అనుష్ఠింపఁబడినది; 4. నిశ్చయింపఁబడినది: చూ, స్థితము. 3; 5. మోసపుచ్చఁబడినది: నికృతము.
వ్యవస్థ, సం. వి. ఆ. స్త్రీ. శాస్త్రనిరూపిత.
వ్యవస్థానుఁడు, సం. వి. అ. పుం: చూ, విష్ణువు. 1.
వ్యవస్థితము, సం. విణ. వ్యవస్థచేయఁబడినది.
వ్యవహరించు, సం. అ. క్రి. 1. వివాదముచేయు; స. క్రి 2. వాడుకచేయు.
వ్యవహర్త, సం. వి. ఋు. పుం. 1. న్యాయాధిపతి: చూ, స్వామి. 3; 2. వ్యవహరించువాఁడు: కార్యకర్త, కార్యదర్శి,

కార్పారి, భటుఁడు, వ్యవహారికుఁడు (తె.)—పనివాఁడు, వితమరి, హారువుకాఁడు- హార్వుకాఁడు. తద్వి.—మహా శూద్రుఁడు.

వ్యవహారపదములు, అం. ఇవి. పదునెనిమిది:— ౧. ఋణా దానము, ౨ నిక్షేపము, ౩ సీమావివాదము, ౪ స్వామిపాల వివాదము, ౫ అస్వామి క్రయము, ౬. దత్తాప్రదానికము, ౭. క్రీతానుశయము, ౮. సమయానపకర్మము, ౯. వేతనా దానము, ౧౦ ద్యూతసమాహ్వయము, ౧౧ వాక్పారుష్యము, ౧౨. దండపారుష్యము, ౧౩ సాహసము, ౧౪. విక్రయా సంప్రదానము. ౧౫సంభూయ సముద్ధానము, ౧౬. స్తేయము, ౧౭. స్త్రీసంగ్రహణము, ౧౮. స్త్రీపుంసయోగము. చూ, ధర్మములు; (జాతిధర్మములు)

వ్యవహారము, సం. వి. అ. పుం. 1. తగవు: చూ, యుద్ధము; 2. న్యాయము: చూ, సత్యము. 1; 3. వాడు, పాడి, మంద లింపు; 4. జూదము: అంధిక, అక్షగ్లహము, అక్షద్యూ తము, అక్షము, అక్షవతి, అపహారము. ఆకర్షము, కైత వము, గ్లహము, చుంచురి, తిండి, దాయము, దురోద రము, దేవనము, ద్యూతము,నృత్తము, పణము,పూయుము, సభ. (తె.)—ఒడ్డనము, ఒడ్డు, జూజిము-జూదము—నెత్త కమ్మ, నెత్తము, పందియము—పందెము—పన్నిదము, పాళి, ముడియ, రో—రోయి, వెల తద్వి,— ౧: కరిఖలము, క్రీడాద్యూతము. (తె.)— వేడుకజూదము; ౨:పాటకము; ౩: అక్షవాటము, అక్షితపనము తద్వి.— (తె.)—నెత్తము, సొగటము—సొగటాలు; ౪: (తె.) పులిజూదము; ౫: (తె.) దాయము; ౬. అక్షము, ఆకర్షము, ఆణి, దేవకము, దేవ నము, చేలని పాళకము, శారము, శారి, (తె.)— అచ్చు, అడ్డసాళులు-అడ్డసాళ్లు, కవఱలు, కాయ, నట్ట, నామరులు, పాచిక—పానిక, సారె, సొగటము—సొగటాలు; ౭: ప్రాణి ద్యూతము, సమాహ్వయము; ౮: (తె.) పగడసాల; ౯. జూదమాడెడి పలకకు:— చూ, శారిఫలము; ౧౦ సారెల పోఁతకు.— (తె.) పాళి; ౧౧. జూదమాడెడి కంబళికి:- పర్వరీణము; ౧౨. పాచికలు గవ్వలులోనగువాని పొర్లికకు:- (తె.)—పన్నిదము; ౧౩. పందెములోని ధనాదికమునకు.— పణము. (తె.)— పందియము— పందెము— పన్నిదము; ౧౪. పాచికలమీఁది ఒంటిచుక్కకు.— (తె): పగడ; వ్రాయి: ౧౫. జూదములోని జగడమునకు.- పణము; ౧౬. జూదములభేదములు:- కిరికము; చరము; నయము. ౧౭. తెనుఁగునవాడఁబడు పందెము:- సోళాందొప్పి-సోళాఁదొప్పి- సోళాదొప్పి, ౧౮: చుంచులికి; ౧౯. పగడసాలకాయకు.- (తె.): సారె: ౨౦. ద్యూతకళకు.- అక్షతత్త్వము. అక్ష విద్య ౨౧ జూదమున ఓడినవాడు: అక్షద్రుగ్ధుఁడు. ౨౨. ద్యూతవ్యసనము = అక్షమదము. అమ్తము, ౨౩. జూదపు గుట్టు:- అక్షహృదయము. 5. బేరము- బేహారము- బేవ రము. వ్యాపారము, చూ, వర్తకము 1.

వ్యవహారి, సం. వి. ఇ. పుం =బేహారి-బేరి వర్తకుఁడు: చూ, సార్థవాహుఁడు:

వ్యవహితము, సం. విణ. వ్యవధానముగలది.

వ్యవాయము, సం. వి. అ. న. 1. తేజము: చూ. వెలుతురు. 1: పుం. 2. మఱుఁగు, కప్పు: చూ, స్థగనము; 3. గ్రామ్య ధర్మము: చూ, సంయోగము.

వ్యష్టి, సం. వి. ఇ స్త్రీ. సమిష్టిలేమి: ఒంటరిపాటు. "వ్యష్టి సోదరులు."

వ్యసనము, సం. వి. అ. న. 1.=వెసనము. ఆపద: చూ,విపత్తు: 2. ఆసక్తి: చూ, వాంఛ; 3. పాపము: చూ, వృజినము: 4. = వెసనము. దుఃఖము: చూ, శోకము;5. అపాయము: చూ, హాని. 2; 6. నిష్ఫలమైన ప్రయత్నము: చూ, సన్నాహము. 2; 7. దైవము వలనియనిష్టఫలము; 8.కుతూ హలము. (తె.)తమి,వళావళి,వెంటము, వేడబము, వేడుక-వేడ్క (చూ, వలపు.2) చూ,స్కలనము చూ, సంభ్రమము.

వ్యసనములు, అం: (కామక్రోధముల వలనఁబుట్టినదోషములు) [ఇవి యేడు.— ౧ పానము (కల్లుద్రాగుట), ౨ స్త్రీలఁ గోరుట, ౩ మృగయ (వేఁటాడుట), ౪ ద్యూతము. (జూద మాట) (ఇవి కామమువలనఁ బుట్టినవి.), అంబరము, అన యము, ౫ వాక్పారుష్యము (కఠినముగఁ బలుకుట), ౬ దండపారుష్యము (కఠినదండనము), ౭ అర్థదూషణము (ధన మూఁకఖర్చుచేయుట)(ఇవికోపమువలనఁబుట్టినవి.)] సప్తవ్యసనములు.

వ్యసనార్తుఁడు,సం.విణ:ఉపధూపితుఁడు,ఉపప్లుతుఁడు,ఉపరక్తుఁడు

వ్యసనాశ్చర్యము, వా. వి. అబ్బ-అబ్బా. అబ్బబ్బ అనునవి.

వ్యస్తము, సం. విణ. 1. వేఱుపడినది: భిన్నము. అవ్య-అ; తద్వి.- ప్రభిన్నము; 2. వ్యాకులతఁ బొందినది; 3. వ్యాపించి నది: చూ, హిండితము.

వ్యళీకము, సం. వి. అ. న. 1. ఇష్టములేనిది (పని): అప్రి యము, అళీకము, వ్యళీకము; 2: అకార్యము, కటువు, కాకృత్యము,కౌపీనము,దుర్గణము,దౌరాత్మ్యము,దౌర్జన్యము, దౌష్ట్యము, ద్రోహము, సాహసకృత్యము. (తె.)— అఱ గొండెతనము- అఱగొండెము- అఱగొట్టెము, అఱగొడ్డి యము—అఱగొడ్డెము, కానిపని, కొఱగామి, గొట్టు, చెడ్డ పని, జులిమి, దుండగము, దుండఱికము, దుడుకు, మొఱ కడము; 3. అచ్చెరుపాటు: చూ, వింత. 1; 4. అసత్యము: వింత. 1; 4. అసత్యము: చూ, వితథము; 5 బాధ: చూ, శోకము; 6: చూ, సిగ్గు; 7. మోసపుచ్చుట: చూ, వంచన; 8. మన్మథావేశముచేఁ జేయబడిన కామినీ జనాపరాధము, కామిని యపరాధము; 9. పండినపంట: చూ, సస్యము. 1; పుం. 10: చూ, సముద్రము.

వ్యళీకుఁడు, సం. వి. అ. పుం. లంజెకొఁడు: చూ, విటుఁడు.

వ్యా

వ్యాకరణజ్ఞానము, అం: చూ, సుగుణములు.

వ్యాకరణజ్ఞుఁడు, సం. విణ: చూ, వైయాకరుణుఁడు. వయ్యాకరుణుఁడు (అనికొందఱు.)

వ్యాకరణము, సం. వి. అ. న. 1: శబ్దశాస్త్రము: ఋ,తంత్రము, లక్షణము, వ్యాకృతి. (తె.)— లక్కనము - లచ్చనము: చూ, శాస్త్రములు; అం. 2: చూ, శాస్త్రములు; 3; చూ, ఉపవిద్యలు. 2; 4: (చూ, వేదాంగములు) ఇది ఋగ్వేద-సామవేద-కృష్ణయజుర్వేద-శుక్లయజుర్వేద అథర్వ ప్రాతిశాఖ్యములు అని ✱ విధములు.

వ్యాకరణములు, అం. 1. శాక్త-శంభు-కుమార-ఇంద్ర-సూర్య-చంద్ర-స్మర- వాత్స్యాయన- అగస్త్య వ్యాకరణములు (9). తద్వి.— ంఁ: చూ, చూర్ణి. 1; 2: సంస్కృతము, పాకృతము, సౌరసేని, మాగధి, పైశాచి, చూళిక, అపభ్రంశము, ఆంధ్రము (8).

వ్యాకీర్ణము, సం. విణ. 1. చెదరినది: చూ, హిండితము; అం. 2: చూ, వాక్యగతదోషములు.

వ్యాకులము, సం. విణ. 1. కలఁతనొందినది: వ్యాకులితము, పింజము, పింజరము. (తె).— కలంక, తటమట, తల్లడపాటు, తల్లడింపు; అం. 2: చూ, గాయకదోషములు.

వ్యాకులితము, సం. విణ: చూ, వ్యాకులము. 1.

వ్యాకృతి, సం. వి. ఇ. స్త్రీ. 1 వేఱుపఱచుట; 2. విశదపఱచుట; 3. భాషాంతరపఱుచుట; 4 చూ, వ్యాకరణము 1.

వ్యాకోచము, సం. విణ. విరి, వికసించినది: చూ, సుర. (3). (రూ-వ్యాకోశము-వ్యాకోషము.)

వ్యాకోచి, సం. వి. ఈ. స్త్రీ చూ, సంపుల్లము.

వ్యాకోశము, సం. విణ: చూ, రూ-వ్యాకోచము.

వ్యాకోషము. —వై.—

వ్యాఖ్య, సం. వి. ఆ. స్త్రీ. అర్థవివరణము.

వ్యాఖ్యాత, సం. విణ. చూ, ఆఖ్యాయకుఁడు.

వ్యాఖ్యాతము, సం. విణ. 1. వ్యాఖ్యానము చేయఁబడినది; 2. చెప్పఁబడినది: చూ, సంభాష్యము. తద్వి.—వంకరమాటకు, (చూ, శబ్దము. 2.)

వ్యాఖ్యానము, సం. వి. అ. న. = వక్కణ: వివరణము. (తె)— ఒక్కణ-వక్కణ-వక్కణము - వక్కన—వక్కాణ- వక్కాణము, ఏరుపాటు-ఏర్పాటు, కడముట్టు, వయినము-వైనము, వివరము.

వ్యాగూఢము, అం: చూ, ముఖరజ్జువులు.

వ్యాఘాతము, సం. వి. అ. పుం. 1: చూ, విఘ్నము; 2. దెబ్బ: చూ, హతి; అం. 3: చూ, యోగములు; 4: చూ, అలంకారము. 3, ("మంచిచేతనే చెడ్డచేసినట్లు చెప్పుట. ఉదా: — ఏవి లోకప్రియములో వానిచేతనే మదనుఁడు హించుచున్నాఁడు.")

వ్యాఘూర్ణనము, సం. వి. అ. న. తిరుగుడు: చూ, వ్యత్యయము, వ్యాఘూర్ణితము, సం. విణ తిరుగుడువడినది:- ఆఘూర్ణితము. ఆవృత్తము, ఉద్భ్రాంతము, ప్రఘూర్ణము.

వ్యాఘ్రతలోపము, సం. వి, అ. స్త్రీ: చూ, వ్యాఘ్రము. 2*.

వ్యాఘ్రినఖము. సం, వి, అ. న:—కరంజము—కరజము—కరజాఖ్యము, ఘృతపూర్ణకము, చక్రకారకము. (తె.)—పులిగోరు*; 2. పులిగోరుఅనునగ: చూ, భూషణము. 2; 3. ఒకానొక గ్రంధద్రవ్యము: చూ, రాజార్హము. 1—అళ; 4. ఒకానొక నఖక్షితము; చూ, స్ఫుటత (నఖక్షితము.)

వ్యాఘ్రపాదము, సం. వి. ద్. పుం. 1. ములు వెలఁగ*: చూ, వెలఁగ. 1; 2. పుల్లవెలఁగ*: చూ, వెలఁగ. 1.

వ్యాఘ్రపుచ్ఛము, సం.వి.అ పుం.ఆముదము*: చూ,వ్యడంబకము.

వ్యాఘ్రము, సం. వి. అ. పుం. 1. వేగి, పులి. వాలము—వాలాము: చూ, శార్దూలము; 2. పెద్దాముదపుఁజెట్టు*: చూ, వ్యడంబకము; 3. వాఁకుడు*: చూ, స్పృశి; 4. ఉత్తరపదమైనచో శ్రేష్ఠము: చూ, శ్రైష్ఠ్యము; అం. 5: చూ,గతలు; 6: చూ, ఆసనములు. [పెద్ద పులినని భావించుట.

వ్యాఘ్రముఖ న్యాయము, న్యా. పెద్దపులి ముఖవేషముతో తాను

వ్యాఘ్రితము, సం. వి. అ. పుం: కర్కరాటకము, కలాటీనము, కాలకంఠము, కీప్రశ్యేనము, ఖంజనము, ఖంజలేఖము. ఖేగమనము, చాటకైరము, భరద్వారము—భారద్వాజము.

(తె.)-ఏటిరింత-ఏట్రింత, కూకటిగువ్వ, చాకలిపిట్ట, నల్లచ్చిగాఁడు, పసులపోలిగాఁడు, పులుఁగులగదుమరి, పోలఁడు, పోలిగాఁడు, మంగలపిట్ట: (చూ, శకుని; పక్షి.)

వ్యాఘ్రి, సం. వి. ఈ. స్త్రీ. వాఁకుడు*: చూ, స్పృశి.

వ్యాఘ్రోపవాసన్యాయము. న్యా. దుష్టుని వినయపరిమాణము పరులధనమాన ప్రాణాపహారమ ననుగుట.

వ్యాజనింద, అం: చూ, అలంకారము. 3 ("నిందవలెనున్నస్థితి. ఉదా:- బ్రహ్మననఁ బనిలేదు. వానియొక శిరమె నలియఁ జేసిన శిపుననవలయుఁగాని.")

వ్యాజము, సం.వి.అ.పుం.1.అపదేశము,ఆయోగము-ఆయోగము, ఆటోపము, ఉపధి-ఉపాధి, కపటము-కాపట్యము, కల్కము, కాకరూకము—కాకలూకము, కుక్కుటము, కుచోద్యము, కుసృతి, కూటము, కూర్చ, కూర్చము, కైతవము, ఖేటము, గజనిమీలనము, గహ్వారము, గుహ్యము, చంద్రకాంతము, ఛద్మము, ఛలము, జింభము, జాలకము, జాలము, దంభము, నికృతి,నిభము,నిహ్నవము,నేమము,పదము,పారిహార్యము, భూమిక, మిష, లక్షము, వైశికము, శాఠ్యము, సత్రము, సూక్ష్మము, హారీతము. (తె.)—అడిగొంటుతనము, ఉక్కిపము, ఓల, కన్ను, కపుడు-కౌడు, కిటుకు, కీలు, కువాదము—కువాళము—కువ్వాడము, కయిపు—కైపు, గజను, గబ్బ—గబ్బి, గవురు-గౌరు, గుబుసు, గుబ్బు, చిటకము-చిట్టకము-చీటకము, జిత్తు, టవళిక, టాటోటు, తవళి, డంబము, డంబు, డబ్బు, తచ్చన, దుత్తూరము, నయగారము,నెపము-నెవము, పిక్కు, పొచ్చెము, పొర, బవంతము, బూమియ—బూమె, మడత, మతకము, మెలఁత, వయినిక-వైనిక, వెడ్డు, సట, సాకము, సాకు, నెగ్గింపు. తద్వి.—ం. కుసృతి, నికృతి;

ఎ. నెపము లేనిది-అవిలక్ష్యము, ("చూ, హారీతము. 2"); 2. చెడ్డతనము; అం. శి: చూ, అలంకారము. 3. ("తన గుట్టు బైటఁబడకుండఁ దచ్ఛిహ్నములకు హేత్వంతరకల్పన మొనర్చుట. ఉదా:- చెలి చూచితివా, మార్గాయాసముచేత సుమీ చెమ్మటపట్టినది.")

వ్యాజస్తుతి, అం: చూ, అలంకారము. 3. ("నిందచేస్తుతి, స్తుతిచే నిందతోఁపఁజెప్పుట. ఉదా:—గంగ, నీకువివేక మెక్కఁడిదిఁ పాపులనె స్వర్గ మొందింతువు")

వ్యాజోక్తి, అం: చూ, వ్యాజము. 3.

వ్యాజ్యెగాఁడు, వా. వి. వివాదపడినవాఁడు.

వ్యాజ్యెము, వా. వి. (వ్యాజ్యము) తగవు—తగువు. దావా, పెనఁకువ—పెనుఁకువ, వాదు. (చూ, యుద్ధము)

వ్యాడము, సం. వి. అ. పుం.=వాలము: చూ, రూ-వ్యాళము. 1—2—3—4.

వ్యాడాయుధము, సం.వి.అ న. రూ-వ్యాళాయుధము. 1: చూ, వ్యాఘ్రనఖము. 1; 2: చూ, వ్యాఘ్రనఖము. 3.

వ్యాత్యుక్షి, సం. వి. ఈ స్త్రీ. జలక్రీడ: చూ, విలాసము. 1.

వ్యాదీర్ణము, అం: చూ, చిబుక క్రియలు.

వ్యాధి, సం. వి. ఇ. పుం. 1. తెవులు: చూ, రోగము. 1; 2. చెంగల్వకోస్టు*: చూ, వాలుకము.

వ్యాధిఘాతము, సం. వి. అ. పుం: చూ, తేల*.

వ్యాధితుఁడు, సం. విణ. 1. అపటువు, అవరుగ్ణము, అభ్యమితుఁడు, అభ్యాంతుఁడు, ఆతురుఁడు, ఆమయావి, ఉష్ణకుఁడు, గది, గ్లానుఁడు, గ్లాస్నువు, పాశి, మందుఁడు, రోగి, వికృతుఁడు, వ్యాధిస్థుఁడు. (తె.) — తెగులుగొంటు-తెవులుగొంటు-తెవ్లుగొంటు, నొప్పిగుంటి, నోవరి తద్వి.-ఁ. జ్వరితుఁడు; ఎ. అతిసారకి; ఐ. శోధరోగి, శోఫరోగి. (తె.)-ఉలుపఁడు—ఉల్పఁడు—ఉలుపి; వాపి; ఒ. మందుభాయి; ఓ. కచ్చురుఁడు, పామనుఁడు.

వ్యాధిస్థుఁడు, సం. విణ. —పై —

వ్యాధుఁడు, సం. వి. అ. పుం. 1. కోయవాఁడు: అల్పతనువు, ఆషేపకుఁడు, కంకుఁడు, కిరాతుఁడు, గుహుఁడు, గైరికుఁడు, చంచుఁడు (చంచువు), సిలింపుఁడు, పుళిందుఁడు, భిల్లుఁడు, మృగయుఁడు, మృగవధాజీవుఁడు, మృగాజీవుఁడు, మృగాదనుఁడు, లుబ్ధకుఁడు-లుబ్ధుఁడు, వింధ్యుఁడు, శబరుఁడు, శైబికుఁడు (తె.)-ఆకరి, ఆనాది, ఎనకరి, ఎరుక-ఎఱుకు-ఎఱుకవాఁడు, ఏఁకరి, ఏనాది, కొరవంజి, కోయ, కోయవాఁడు, చెంచు, చెంచువాఁడు, చొటిగాఁడు, పట్ర, పట్రవాఁడు, పరికి, బోయ-బోయఁడు-బోయి, వేఁకరి, సింగఁడు. తద్వి.—ఁ. కొండవాఁడు; ఎ. నిషాదుఁడు:- పుల్కకుఁడు—పుల్కసుఁడు—పుక్కసుఁడు; ఒ (తె.)—మందులవాఁడు; 2. ఁ. జాత్యాచారాదులచేతనిందితుఁడు:- దుష్టుఁడు, దురాచారుఁడు. (తె.)-అడిబండ; ఎ. కుత్సితుఁడు (కుటిలహృదయముగలవాఁడు. ఇందులఁబర్యాయ పదములు ప్రయోగానుసరణినిబట్టిఁగొన్ని చోట్ల ఁవ అర్థముయొక్క భావమును చూపట్టును):— అణకుఁడు-అణుకుఁడు, అధముఁడు, అధిక్షిప్తుఁడు, అన్యజుఁడు, అనేడమూకుఁడు, అనేడుఁడు, అపరాధి, అభీకుఁడు, అర్వంతుఁడు, అర్వుఁడు, అలక్ష్మణుఁడు, అవద్యుఁడు, అవముఁడు, ఆతతాయి, ఉగ్రుఁడు, ఏడమూకుఁడు, కంకరుఁడు, కంకుఁడు, కంసుఁడు, కఠినుఁడు, కఠోరుఁడు, కఠోలుఁడు, కపాలుఁడు, కపురుషుఁడు, కర్కటకుఁడు, కలాదుఁడు, కాహళి, కిష్కువు, కీటకుఁడు, కీనాశుఁడు, కుజనుఁడు, కుటిలుఁడు, కుతాకువు, కుత్తు, కుత్సితుఁడు, కుపూయుఁడు, కుశాలి, కుళుఁడు, కృతాంతుఁడు, కృపణుఁడు, కృష్ణకర్ముఁడు, కృష్ణవర్త్మ, కౌటిలికుఁడు, క్రూరుఁడు, క్షౌరితుఁడు, క్షేపుఁడు, ఖంఖటుఁడు, ఖర్పరుఁడు, ఖర్వుఁడు, ఖలుఁడు, ఖేటుఁడు, గంధవహుఁడు—గంధవాహుఁడు, గర్హ్యుఁడు, ఘనాఘనుఁడు, చపలుఁడు, చలుఁడు, చుంబకుఁడు, ఝూణి, డుండుకుఁడు, తామసుఁడు, తుచ్ఛుఁడు, దహనుఁడు, దురాచారుఁడు, దురాత్ముఁడు, దుర్జనుఁడు, దుర్మతి, దుర్మదుఁడు, దుర్మార్గుఁడు, దుర్విధుఁడు, దుర్హృదుఁడు, దుశ్శీలుఁడు, దుష్టుఁడు, దోషకారి, దోషి, ద్రోహి, నారంగఁడు, నికృష్టుఁడు, నిష్ఠురుఁడు, పరాకుఁడు, పాండుపృష్టుఁడు, పాంసనుఁడు, పాపి, పాపిష్టుఁడు, పాపుఁడు, పిశునుఁడు, ప్రతికృష్టుఁడు, ప్రతిక్షిప్తుఁడు, భీభత్సుఁడు, భండుఁడు, భ్రష్టుఁడు, మ్లేచ్ఛుఁడు, రేపుఁడు—రేఫుఁడు, విశ్వకద్రువు, వృషలుఁడు, వెధవ, శఠుఁడు, శిశ్వాదనుఁడు, ఱంఠ-ఱంఠుఁడు. (అవ్య.)—అవ. (తె. ప.)—అగచాట్లపోతు—అగచాట్లమారి-అగసాట్లమారి, అడిగొంటు-అడిగొట్టు, అరుజాతి-అఱజాతి, అఱవ, అలఁతి, అవదగాకి, ఆకతాయ, ఆట్లఁడు, ఆలరి, ఉక్కువుఁడు, ఉలిపి, ఉలిపికట్టె, ఉలిపిగొట్టు, ఎల్లిదుఁడు, ఏతరి, ఒఱటు, ఒఱపిఁడి, కటికి, కట్టఁడి, కట్టిఁడి, కఱతలాఁడు, కఱటి, కఱకరి, కల్లరి—కల్లరిఁడు, కావరి, కావరుఁడు, కిగ్గాడి—కిగ్గాడీ—కీగాడి, కుచ్చితుఁడు, కూళ-కూఱుఁడు, కుట్టుతేలు, కేడ, కొంఱె, కొద్దికాఁడు, కొయ్యఁదిప్పు, కొఱతనుఱుకు, గట్టివ-గట్టివా, గడుసరి, గడుసు, గరాసు, గుండకొయ్య, గొంటరి, గొంటు, గొంటుకాఁడు, గొడ్డ, గోపు, చిలిపి, చిలుమువాలు, చెట్ట చెడగరము—చెణగరము, చెడుగఁడు, చెడుగు, చెడుజాతి, చెనఁటి-చెన్నఁటి, చెరపంజాట-చెరపనచేట, చెరికి, చేట్లకొఱవి, చండి, టంకు, టక్కరి, టవళి, టవళికాఁడు, టాటోటు, టాటోటుకాఁడు, ఠవళికాఁడు, తక్కలాఁడు, తఱ్ఱ-తఱ్ఱు, తిప్పకాయ, తుంట—తుంటరి, తులువ, తూఁట-తూఁటరి—తూఁడరి, దుండగీఁడు, దుండెకాఁడు, దుడుకఁడు, దుడ్డె, దోసకారి, దోసి, నరకఁడు, నాలిబూతము, నాలిముచ్చు, నీచు, పడినేటు, పరుస, పలుగాకి—పల్లాకి, పలుగు—పలువ, పాట్లని, పాడెగట్టు, పాలసుఁడు, పావి, పింజారి, పిసాళి, పెంకి, (పెంకియ)—పెంకె, పెఱగాయ, పొడువ, పొడువఁడు, పోకిరి, పోకులాఁడు, పోఁచవాఁడు, పోలెవాఁడు, ప్రల్లదకాఁడు—ప్రల్లదీఁడు-ప్రల్లదుఁడు, ప్రామిడి, బండ, బండగుఁడు, బండఁడు, బరికాయ, బాకిళ్లమారి, బిగాది, బిఱుసైనవాఁడు, బెట్టిదుఁడు,

బెడిదుఁడు, బేరఁజిము, బోటు, మల్లకుఁడు, ముడికాఁడు, ముప్పె, ములుచ, మొండికట్టె, మొక్కటీఁడు, మొక్కలి, మొక్కలికాఁడు, మొక్కలీఁడు, మోటవాఁడు, రాలుగాయ, ఱాగ, లండి-లండీ-లండు, లండుఁబోతు, లాకలూకాయ, లొడారివాఁడు, వాజమ్ము. వెంబర, సుడియ, సుద్దులమారి, సొరదోఁకి. తద్వి.—౧. అఘాయువు, అఘుఁడు, అభిపన్నుఁడు, అభియుక్తుఁడు, కల్కిఁడు, కుళుఁడు, క్రూరుఁడు, ఘాతకుఁడు, దోషి, పాపాత్ముఁడు, పాపి, పాపిష్ఠుఁడు, పాపుఁడు, పృధగ్జనుఁడు. (తె.)–దోసకారి, పాపాలముద్ద; ౨. పాపిష్ఠుఁడు; ౩. (తె.)—తలకొట్లమారి, ప్రల్లటీఁడు–ప్రల్లదీఁడు-ప్రల్లదుఁడు; ౪. ఉపదూషితుఁడు; ౫. కద్వదుఁడు, గర్హ్యవాది; ౬. గర్హ్యుఁడు, నింద్యుఁడు.

వ్యానకరణబంధములు, అం.ఇవి. ౨౧:(అందుఅదూషితములు ౧౦. భావదూషితములు; ౧౧, అదూషితములకు: చూ, అదూషితములు, భావదూషితములకు: చూ, భావదూషితములు.)

వ్యానతము, అం.—పై.— (చూ, అదూషితములు.)

వ్యానము, సం. వి. అ. పుం. 1. (వ్యానవాయువు) శరీరమంతటను వ్యాపించినవాయువు: చూ, వాయువు; అం. 2: చూ, ప్రాణములు.

వ్యాపకము, సం. విణ. ప్రచారము, వెరవు: చూ. వ్యాపనము.

వ్యాపకుఁడు, సం.విణ: అవఘళుఁడు తద్వి.-సర్వవ్యాపకుండగు.

వ్యాపనము, సం. వి. అ.న. వ్యాపించుట: చూ,సంవృతము.

వ్యాపనీయము, సం. విణ. వ్యాపింపఁదగినది, వ్యాప్యము: చూ, సంవృతము.

వ్యాపాదనము, సం. వి, అ. న. 1. చంపుట: చూ, హింస. 1; 2. ద్రోహముతలఁచుట: చూ, స్మృతి. 1.

వ్యాపాదనము, సం.వి.అ.పుం.ద్రోహముతలఁపు:చూ,స్మృతి1.

వ్యాపాదితము, సం. విణ. 1. చంపఁబడినది: చూ, నూదితము; 2. ద్రోహముతలఁపఁ బడినది.

వ్యాపారము, సం. వి. అ. పుం. 1. పని, ఆద్వేషణ, అర్థము, ఆయోగము, ఆస్పదము, ఉజ్జృంభితము, కర్మము–కర్మువు, కార్యము, క్రియ, చేష్ట, ప్రక్రీయ, ప్రయోజనము, లీల, విజ్ఞానము, విధము, విష్టి, వృత్తాంతము, వ్యాపృతి. (అవ్య.)— అధి. (తె.) — అక్కఱ, అగవు, కర్జము, కఱత, కారియము, కెలసము, చేఁత, చైదము—చైది, చక్కటి, తీఱుమి, పని, పోరామి, వెంట. తద్వి.—౧, ప్రయోజనమునకు:— అర్థము, ఉద్యానము, ఉపకృతము, కరణము, కార్యము, క్రియ, ప్రయోజనము, ఫలము, వ్యుష్టి. (తె.)— అక్కఱ, కొఱ, జోలి, పని, బెరుకు; ౨ చేయుటకు:— కారిక, కృత్య, కృతి; ౩. కర్మ, కృతి, కృత్య, క్రియ, విధానము, విధి; ౪. దుష్కార్యము. (తె.)-క్రొవ్విదము; ౫. కొలీనము; ౬. (విణ.) కారకము; ౭. ఆహితము, ఉధృతము. కృతము ప్రణీతము. (తె.)—చెయిదము-చెయిది-చెయ్దము-చెయ్ది-చెయువు-చెయ్వు: ౮. కరణీయము; ౯. అపదానము, వై; ౧౦. సొంపగుపనికి:—వై; ౧౧. (తె.)–కొఱ; ౧౨. మంచిపనికి:— సుకర్మము: ౧౩. మట్టుమీఱిన కార్యమునకు:— అతర్కణము, అధఃకరణము; ౧౪. బ్రతుకఁగోరు పనికి:— అణ్యాహితము: ౧౫. అద్వేషణ; 2. ఉద్యోగము: చూ, సన్నాహము. 2; వా. 3: చూ, వర్తకము. 1.

వ్యాపారి, సం. వి. న్. పుం. 1. మాధ్వబ్రాహ్మణుఁడు (మాధ్వబ్రాహ్మణులు); విణ. 2. (న్. ఈ. న్.) వ్యాపారముగలవాఁడు: చూ, సార్థవాహుఁడు.

వ్యాపి, సం. విణ. (న్. ఈ. న్.) వ్యాపించువాఁడు.

వ్యాపించు, సం. అ. క్రి. (చూ, వేష్టించు.) 1. అభివ్యాపించు. ప్రసరించు, ప్రసరిల్లు, (మి) ఘనమగు. (తె. ప.) అంకెగొను, అడరు, అడరుదెంచు, అత్తమిల్లు, అఱుకమ్ము, అలము, అలముకొను, అలయించు, అవఘళించు, ఆముకవియు, ఆముకొను, ఉసికొను, ఎసకొను, ఒత్తు, ఒదువు–పొదు,వు ఒలయు, కడలుకొను—కడల్కొను, కడలొత్తు, కప్పు, కప్పుదెంచు, కమియు, కలకొను, కవించు-కవియించు, కవిచేయు, కవియు, కవియుడెంచు, క్రమ్ము, గుడికొను, గుదిగొను, చిందు, చిట్టాడు, చిలుకు, చెరలాడు, జీరువాఱు, డీకొను-దీకొను, తరుము, తారసించు, తారసిలు-తారసిల్లు, తిపురుకట్టు-తిపురులుకట్టు,తీఁగలువాఱు,తొట్టు, తొట్టుకొను, త్రోచు, దట్టమగు, నిగిడారు, నిగుడు-నివుడు, నివ్వటిలు-నివ్వటిల్లు, నూలుకొను—నూల్కొను, నెరయు—నెఱయు, పంచారించు, పచరించు-పచారించు-పసరించు, పటవణించు, పయికొను-పైకొను, పయిపడు-పైపడు, పరఁగు-పరువు-పర్వు-పఱఁగు, పఱచు, పారు-పాఱాడు, పిక్కటిలు-పిక్కటిల్లు, పిసాళించు, పురికొను, పేరు, పొంపిరివోవు, పొక్కు, పొలయు, ప్రబ్బు, బలకరించు, బుగులుకొను, బెరయు-బెలయు, మట్టాడు, మలయు, ముసురు, ముసురుకవియు, ముసురుకొను, మూఁగఁబాఱు, మూఁగు, మొగియు, అంపిలు—అంపిల్లు, లాఁచు, వఱలు, విజ్జు, విరియఁబాఱు, వెదచిందు, వెలివిరియు—వెల్లివిరియు, సందుకొను, సోమించు. తద్వి:— ౧. (తె.)–క్రిక్కిరించు, క్రిక్కిఱియు; ౨. (తె.)—చూ, మొగరించు; ౩. (తె.)—సోడుముట్టు.

వ్యాపృతి, సం. వి. ఇ. స్త్రీ: చూ, వ్యాపారము. 1.

వ్యాపృతుఁడు, సం. విణ. 1. వ్యాపారము నొందినవాఁడు.

వ్యాప్తము, సం. విణ. 1. వ్యాపించినది: చూ, సంవృతము; 2. ప్రసిద్ధికెక్కినది: చూ, సంభావన. 3; 3. పొందఁబడినది: చూ, సంసక్తము; 4: చూ, సంపూర్ణము.

వ్యాప్తి, సం. వి. ఇ. స్త్రీ. 1. అభివ్యాప్తి: చూ, సంవృతము; 2. ప్రసిద్ధికెక్కుట: చూ, సంభావన. 3; 3. పొందుట: చూ, సంసక్తము. [చూ, వ్యాపనీయము.

వ్యాప్యము, సం. వి. అ. న. 1: చూ, వ్యాధి. 2*; విణ. 2:

వ్యాభుగ్నము, అం: చూ. ముఖక్రియలు.

వ్యామము, సం. వి. అ. పుం. 1. దండము, న్యగ్రోధము, యుక్తము, యుగము, యుతము, వ్యాయామము. (తె.)—బార; 2. పాగ: చూ, సీసకము. (1.)

వ్యామోహము, సం. వి. అ. పుం. అత్యంత మోహము: (చూ, వలపు. 2.)

వ్యాయతము, సం. విణ. 1. దృఢమైనది: చూ, వృత్తము. 10; 2. దీర్ఘమైనది, లంబము: చూ, సోగ. 3; 3. అధికమైనది: చూ, హేరాళము; 4. వ్యాపారముగలది.

వ్యాయామము, సం. వి. అ. పుం, 1: చూ, శ్రమము. 1; 2: చూ, సాము. 3; 3. బార: చూ, వ్యామము. 1; 4. నిలుచుట. (తె.)— నిలక, నిలుగు, నిలుపు—నిల్పు, నిలువు.

వ్యాయోగము, అం: చూ, రూపకములు. ('కథ ఒకనాటిది ప్రసిద్ధము. ధీరోద్ధతుఁడు నాయకుఁడు. వీరము రసము. సాత్వతివృత్తి. గర్భావమర్శసంధులు లేవు. సేనాసంబంధమైనదిగనుక స్త్రీలె యుండరాదు. ఉండిరా శృంగార హాస్యములు లేని ఒకరిద్దఱు మాత్రమే.) (చూ, దశరూపకముల లక్షణములు.)

వ్యాలకము, సం. వి. అ. న. మదపుటేనుఁగు: చూ, హస్తి.

వ్యాలోలము, సం. విణ. ప్రఘూర్ణము. మిక్కిలి చలించునది: చూ, స్ఫారము. 1 (లోలము. 1; చలితము. 3)

వ్యావర్తకము, అం: చూ, హస్తప్రాణములు.

వ్యావర్తనము, సం. వి. అ. న. 1. వెనుకకు మరలుట; 2. చుట్టుట: చూ, సంవృతము.

వ్యావర్తము, అం: చూ, దృష్టిక్రియలు.

వ్యావర్తితము, అం; చూ, హస్తకరణములు.

వ్యావహారికుఁడు, సం. వి. అ. పుం. 1. మంత్రి: చూ, సచివుఁడు; విణ. 2. వ్యవహారము తెలిసినవాఁడు: చూ, వ్యవహర్త; 3. = బేహరి. వర్తకుఁడు: చూ, సార్థవాహుఁడు; అం. 4: చూ, జాతులు.

వ్యావృతము, సం. విణ. 1. రూ—వ్యావృత్తము. వెనుకకు మరలినది; 2. చుట్టఁబడినది: చూ, సంవృతము (ఇందుకు సంబంధించిన వానికొఱకు ("చూ, సంవృతము.")

వ్యావృతి, సం,వి.ఇ.స్త్రీ. కొఱవిదయ్యము: చూ. సోఁకుడు 1.

వ్యావృత్తము, సం, విణ: చూ, రూ—వ్యావృతము, 1—2; అం. 3: చూ, సంచారివర్ణగతా లంకారములు.

వ్యాసంగము, సం. వి. అ. పుం. మిక్కిలి ఆసంగము.

వ్యాసక్తుఁడు, సం. విణ. మిక్కిలి ఆసక్తిఁగొన్నవాఁడు.

వ్యాసఘట్టము, న్యా. గ్రంథములందుఁ గలిగినభాగము.

వ్యాసపీఠము, సం. వి. అ. పుం. రామాయణాదులనుంచి చదువు కొనుట కనువగు రెండుచెక్కల కూడికగల పీఠము.

వ్యాసము, సం. వి. అ. పుం. 1. విరివి: చూ, హేరాళము; 2. ఏదేని యొకచరిత్రాంశము.

వ్యాసమాత, సం.వి.ఋ.స్త్రీ.శంతనునిభార్య: చూ, భార్య.1-ఇఁ.

వ్యాససంహిత, అం: చూ, సంహితలు.

వ్యాసస్మృతి, అం: చూ, మూలస్మృతులు.

వ్యాసుఁడు, సం. వి. అ. పుం. 1. పరాశరుని కొడుకు:—ద్వైపాయనుఁడు, మాతరుఁడు: చూ, సూనుఁడు. 1; 2. చిరజీవి: చూ, సన్నాస్యని.

వ్యాహతము, సం. విణ. 1. మిక్కిలి కొట్టఁబడినది (చూ. ప్రహతము. 1); 2 తెక తేర: చూ, వ్యర్థము.

వ్యాహారము, సం. వి. అ. పుం. పలుకు: చూ, శబ్దము. 2.

వ్యాహృతము, సం. విణ. వచింపఁబడినది: చూ, సంభాష్యము.

వ్యాహృతి, సం. వి. ఇ. స్త్రీ. 1: చూ, వ్యాహారము; 2. ఒకానొకమంత్రము: చూ, హృద్యము. 5.

వ్యాళగ్రాహి, సం. వి. న్. పుం. పాములవాఁడు: అహితుండికుఁడు, కౌశికుఁడు, గారుడికుఁడు, చక్రాటుఁడు, జాంగలికుఁడు—జాంగులికుఁడు, జీవకుఁడు, తాంత్రికుఁడు, నరేంద్రుఁడు, వర్తకుఁడు, విషవైద్యుఁడు, వ్యాళగ్రాహుఁడు. (తె.)— కుడిమిగాఁడు—కుడిమివాఁడు, పాములవాఁడు. తద్వి:—ం. గారడివానికి:— అన్నజుఁడు, అన్యజుఁడు, ఇంద్రజాలికుఁడు—ఐంద్రజాలికుఁడు, కథాప్రసంగుఁడు, కాపటికుఁడు, కుహకజీవి, కుహరి, కౌసృతికుఁడు, జాంగలికుఁడు—జాంగులికుఁడు, డాంబికుఁడు, ప్రతిహారకుఁడు—ప్రతిహారికుఁడు-ప్రాతిహారకుఁడు, మంత్రకాఁడు, మాయాకారుఁడు, మాయావి, మాయి, మాయికుఁడు, వ్యంసికుఁడు, సౌభికుఁడు, (తె.)— కయిలాటకాఁడు—కైలాటకాఁడు, గారడి-గారడివాఁడు-గారడీఁడు, జగజంత, టంకు, టక టంకు-టకటొంకు, టక్కరి టక్కులాఁడు, చెక్కులాఁడు, తవళికాఁడు, డాంబికుఁడు, తక్కరి, తక్కులాఁడు, బూటకీఁడు—బూటకుఁడు, మటుమాయకాఁడు, మటుమాయలాఁడు, మతకరి, మాయకాఁడు, మాయదారి, మాయపోతు, మాయలమారి, మాయలాఁడు.

వ్యాళగ్రాహుఁడు, సం. వి. అ. పుం. —పై.—

వ్యాళము, సం. వి. అ. పుం. రూ—వ్యాడము. 1. పాము: చూ, సర్పము; 2. = వాలాము. పులి: చూ, శార్దూలము; 3. తులువయేనుఁగు: చూ, హస్తి; విణ. 4. క్రూరమైనది: కరాళి, వక్రము: చూ, సాధ్వసము. (చూ, రౌరవము. 2,)

వ్యాళాయుధము: చూ, రూ—వ్యాడాయుధము.

వ్యాళీముఖము, అం: చూ, తతవాద్యములు.

వ్యు

వ్యుత్క్రమము, సం. వి. అ. పుం. క్రమవిపర్యయము, వ్యతిక్రమము.

వ్యుత్థానము, సం. వి. అ. న. 1. అడ్డపాటు: చూ, సంరోధము; 2. సమాధినుండి మరలుట; 3. ప్రతికూలప్రవర్తనము; 4. చూ, స్వాతంత్ర్యము.

వ్యుత్పత్తి, సం. వి. ఇ. స్త్రీ. 1. శాస్త్రాదిజన్యపరిజ్ఞానము: చూ, హృల్లేఖము. 2; 2. శబ్దసంభవ ప్రకారము.

వ్యుత్పత్యర్థము, సం. వి. అ. వుం: చూ, అవయవార్థము.

వ్యుత్పన్నుఁడు, సం. విణ శాస్త్రాదిజన్యపరిజ్ఞానము కలవాఁడు: ప్రవీణుఁడు.

వ్యుత్పాదకము, సం. విణ. వ్యుత్పత్తిని కలిగించునది.

వ్యుషితము, సం. వి. అ.న. చలిది-చల్ది-చద్ది: చూ, సాదము(1)

వ్యుష్టము, సం. వి. అ. న. 1. వేకువ: చూ, వేగుజాము; విణ. 2. వేగినది.

వ్యుష్టి, సం. వి. ఇ. స్త్రీ. 1. ప్రయోజనము: చూ, వ్యాపారము. 1; 2: చూ, సమృద్ధి.

వ్యూ

వ్యూఢము, సం. విణ. 1. వ్యూహముగా ఉంచఁబడినది (సేన); 2. ఉంచఁబడినది; అధిక్షిప్తము, ఆయస్తము, ఆవిద్ధము, ఆహితము, ఉచితము, ఉపహితము, నిహితము, న్యస్తము, పర్యుషితము, ప్రణిహితము, వాసంతము, విన్యస్తము; 3. దట్టమైనది: చూ, సాంద్రము. 2; 4. విశాలమైనది: చూ, సుర. (3).

వ్యూతి, సం. వి. ఇ. స్త్రీ. = నేత. నేయుట: వాణి, వాపము. (తె.)- అని-అనికి, అల్లకము, అల్లి-అల్లిక, అల్లుడు, నేత.

వ్యూహపార్ష్ణి, అం. ప్రత్యాసారము: చూ, వ్యూహాభేదములు.

వ్యూహభాగము, అం. చూ, ప్రకరణములు.

వ్యూహము, సం. వి. ఆ. పుం. 1. మిక్కిలి ఊహ: చూ, యోచన. 3; 2: (తె,)— ఒడ్డణము— ఒడ్డన— ఒడ్డనము- ఒడ్డము-ఒడ్డు, మొగరము- మొగ్గరము, మొన, మోహరము. తద్వి.— ౧. వలయాకారముగఁదీర్చిన వ్యూహమునకు.- మండలము: ౨: బండి మొగ్గరము; ౩. దండవ్యూహమునకు.— (తె.) వరుస మొగ్గరము. (చూ, వ్యూహములు): ౪. చూ, సమూహము; 3: చూ, విన్యాసము. 2.

వ్యూహములు, అం. ఇందు ప్రధానవ్యూహములు.- శ్యేనము, సూచి, వజ్రము, శకటము, మకరము, ధ్వజము, పద్మవ్యూహము, క్రౌంచవ్యూహము మొ॥

వ్యూహాంగములు, అం: (చూ, గురుమతమునవ్యూహాంగములు; చూ, శుక్రమతమున వ్యూహాంగములు.) (పృష్ఠము 9-10).

వ్యూహాభేదములు, అం. (వ్యూహశాస్త్రము): దండ, భోగ, మండల, అసంహత వ్యూహములునుచక్రగోమూత్రికాదులు వీనియవాంతర భేదములు. మఱియొకవిధమున:—ప్రకృతి, అసంహత, భోగ, మండలప్రధానవ్యూహములును గురుమతమున వ్యూహాంగములు శుక్రమతమునవ్యూహాంగములు (ఆనికొందలు). తద్వి.— ౧. పద్మము; ౨: బలవిన్యాసము; ౩: వ్యూహపార్ష్ణి, ప్రత్యాసారము ఇత్యాది.

వ్యూహశాస్త్రము, అం. —పై.— (చూ, శాస్త్రములు).

వ్యో

వ్యోకారుఁడు, సం. వి. అ. పుం. 1. ఇనుముచేయువాఁడు: చూ, స్వర్ణకారుఁడు; 2. కమ్మరి: చూ, స్వర్ణకారుఁడు.

వ్యోమకేశుఁడు, సం. వి.అ. పుం. వినుసిగదేవర: చూ: శివుఁడు.

వ్యోమచారి, సం. వి. స్ న: చూ, పక్షి.

వ్యోమధూమము, సం. వి. అ. పుం. చూ, మేఘము. 1,

వ్యోమనాసిక, సం. వి. ఆ. స్త్రీ: గరుడ్యోధి భారతి.

వ్యోమపదము, అం. చూ, ఉత్తానకరణబంధములు.

వ్యోమము, సం. వి. న్. న 1.ఆకసము: చూ, సురవర్త్మము, 2. నీరు: చూ, సలిలము.

వ్యోమయానము, సం. వి. అ. న. ఆకాశమందు తిరిగెడు విమానము: చూ, విమానము 1.

వ్యోమాభుఁడు, సం. వి. అ. పుం: చూ, బుద్ధుఁడు.

వ్యోషము, సం. వి. అ. న: చూ, త్రికటుకము.

వ్ర

వ్రంత, దే. వి. రూ-వరఁత. 1. పల్లము: చూ, రంధ్రము. 1; 2. ఏఱు: 3. కొండికాలువ చూ, రుధిరము చూ, నది.

వ్రక్క, వై. వి. ముక్క: చూ, శకలము. 4.

వ్రక్కలించు, వై. స. క్రి. తునుమాడు: చూ సెలగు.

వ్రక్కలింత. వై. వి: చూ, వ్రచ్చుట.

వ్రక్కవాయు, ద్వ. అ. క్రి: చూ, వ్రక్కవాఱు.

వ్రక్కవాఱు, ద్వ.అ.క్రి: కోఁతపడు, చీలు, తునియు, తునుఁగు, తూఁటకట్టు, త్రుంగు, త్రెగు, త్రెయ్యు, త్రెవ్వు, నఱుకుడువడు, పెరుగు, మురియు, మోడుపడు-మోడ్పడు, విఱుగు, వ్రక్కవాయు, వ్రయ్యఁబడు. వ్రయ్యవాఱు, వ్రయ్యు, ("చూ, స్ఫోటించు.")

వ్రచ్చు, వై. స. క్రి.= వ్రశ్చ చీల్చు, భేదించు: చూ, సెలగు

వ్రచ్చుట, వా. వి. చీల్చుట, విదరము: చూ, స్ఫోటము. 1.

వ్రజము, సం. వి. అ. పుం. 1. పసులమంద: చూ, సౌరభేయి (ధేనువు); 2. పసులకొట్టము: చూ, సదనము. 1; 3: చూ, సమూహము; 4. త్రోవ: చూ, మార్గము. 1.

వ్రజ్య, సం. వి. ఆ. స్త్రీ. 1. అటాట్య: చూ, సంచారము; 2 ప్రయాణము: చూ, సంచారము; 3. ఒకతెగ: చూ, సమూహము.

వ్రణము, సం. వి అ. పుం. న: అరుస్సు, ఈమ, ఈర్మము, ఉపనాహము, కందము, గండము, త్వక్కందురము, పీటకము-(పీటకము). (తె.)— కురుపు-కుఱుపు, గడ్డ- గెడ్డ, పుండు. తద్వి.— ౧: (తె.) ఎఱ్ఱగడ్డ, నెత్తురుగడ్డ; ౨:గతి, నాడి, నాడీవ్రణము. (తె.): నాడి, నారికుఱుపు, నెలపుండు; ౩: కఱిరువు; ౪: చూ, విదర్చిక; ౫: (తె.) చుల్లజుండు; ౬. (తె.) జింతికపుండు, లూటి-లూటీ; ౭ భగంధరము; ౮: (తె) మండలూటి - మండిలూటి; ౯. (తె) మోఁద, ౧౦: గులి, విస్ఫోటము. (తె.)-గంజిగుల్ల,గుల్ల,చెమటకాయ; చెమరకాయ, బొక్క, బొబ్బ; ౧౧: (తె)—కప్పకుఱుపు;

౧౨: (తె.)—గోరుచుట్టు, పుప్పి—ప్రుప్పి; ౧౩: కంఠమాల, గండమాల, గలగండము-గళగండము. (తె.) వలయము; ౧౪: మసూరి-మసూరిక; ౧౫: పూరము, ప్రతిసరము; ౧౬: కేమము, పాటనము. (తె.) పుంగుడు, పులిపిరి, పులి పులి,పులిపిరికాయ-పులిపురికాయ.
౧౭: కచము; ౧౮: (తె.)మాద; ౧౯:పిచ్చ;౨౦: కుసుమ; ౨౧. (పుం): కిణము; ౨౨: రణము. (తె) లాడి; ౨౩. (తె.)-అనాసపుండు;౨౪:మక్కల్లము.(తె.)మక్క,మక్కనగాయ; ౨౫: (తె) రాచకుఱుపు, రాచపుండు; ౨౬. (మి) దొడ్రవణము:- (తె) లూటి-లూటీ. ౨౭: నఱుకు,గాయము: చూ, హతి. ౨౮: చంకకుఱుపు: అగ్నిరోహిణి. ౨౯. కండువు, కండూపి, సామ, ఖరుజువు (తె.) తేఁట (సం.) కండూయ-కండూయనము.

వ్రతతి, సం. వి. ఇ, ఈ. (స్త్రీ). 1. రూ-ప్రతతి. తీఁగ*: చూ, వృక్షము; 2. విరివి: చూ, హేరాళము.

వ్రతమాచరించు, సం. స. క్రి. నోఁచు, నోము.

వ్రతము, సం. వి. అ. పుం. 1: నియమము, పుణ్యకము, సంయమనము. (తె):- జన్నియ-జన్నె, నేమము,నోము, బతము, బాస. (వ్రతములు.—365 వ్రతములుకలవు. ౧లక్ష వర్తీవ్రతము; ౨. పండ్రెండు దినములలో ముగింపఁదగిన వ్రతము.— ప్రాజాపత్యము ఇత్యాది); అం. 2: చూ, పాశములు.

వ్రతముచెడ్డ సుఖముదక్కదు, లో. "వ్రతముచెడ్డ సుఖముదక్కదటన్న వచోనిరూఢి." (వైజయంతీవిలాసము).

వ్రతసూత్రము, సం. వి. అ. న: కంకణము, కౌతుకము, ప్రతిసరము. (తె).— తోరము. ("చూ, సూత్రము. —1.")

వ్రతి, సం. వి. న్. పుం. 1: చూ, యజ్ఞకర్త; 2: చూ, అనువర్తుఁడు.

వ్రతిభేదములు, అం. ఋషి, స్నాతకుఁడు,యతి, స్థాండిలుఁడు, ద్వ్యాతిగుఁడు, మూలికుఁడు, లోచకుఁడు, ఔర్వుఁడు, ఖపుటుఁడు (9).

వ్రీప్పు, వై. వి. = వ్రీళ్ళ. చీలిక: చూ, శకలము. 4.

వ్రయ్య, వై. వి. —పై.—

వ్రయఁబడు, వై. అ. క్రి: చూ, వ్రక్కవాఱు.

వ్రయ్యబము, వై. వి: చూ, వ్రయ్య.

వ్రయ్యవాఱు, ద్వ. అ. క్రి: చూ, వ్రక్కవాఱు.

వ్రయ్యు, వై. అ. క్రి. —పై.—

వ్రశ్చనము, సం. వి. అ. న. 1. భేదనము; చూ. స్ఫోటము; 2. పత్రపరశువు, వృశ్చనము. (తె.)— అకురాయి (చూ, వృక్షభేదనము. 1.)

వ్రా

వ్రాఁకుడు, వై. వి = వ్యాప్తి రూ-వాఁకుడు*.చూ,స్పృశి.

వ్రాఁత, దే. వి. 1: దస్తూరి, వ్రాయసము, వ్రాయి. (సం). అక్షర న్యాసము, అక్షర సంస్థానము, ఆలేఖనము—ఆలేఖ్యము, ఉత్పాదనము, లిఖితము, లిపి—లిఖి; లేఖ, లేఖనము. తద్వి.—౧. చిత్తరువు. (సం.)—ఆలేఖనము—ఆలేఖ్యము. (అవ్య.)—ఆఙ్; ౨. జిలుఁగు, తీఁగమోడి—మోడి. (సం.)—చీరము; ౩: చూ, సంతకము: ౪: చూ, వాగిలు; ౫. (సం.)-లేఖ్యము; ౬. ముసాయిదా; ౭. సాపు; వా. 2: చూ, వాగిలు. 2.

వ్రాఁతకాఁడు, దే. విణ;- లేకరి, వ్రాయసకాఁడు, మునిసి-మునిషి, రాయసకాఁడు. (సం.)—అక్షరచరణుడు, అక్షరచుంచువు, కీరకుఁడు-కిరికుఁడు, లిపింకరుఁడు—లిపికరుఁడు-లిపికారుఁడు—లిపీకరుఁడు, లేఖకుఁడు, వర్ణి. తద్వి.—చూ, సంప్రతి.

వ్రాఁతచావిడి, దే. వి. వ్రాసెడుచోటు; చూ, గ్రంథకుటి, (చూ, సదనము. ౬౮.)

వ్రాఁతపని, దే. వి 1. రంగువేయువాఁడు వస్త్రములయంచులయందు రంగుతో వ్రాసెడు చిత్రము; 2. అక్షరములులోనగువానిని వ్రాసెడు చిత్రము.

వ్రాఁతబల్ల, దే. వి. వ్రాసికొనెడుపలక.

వ్రాఁతసాకిరి, ద్వ. వి. లిఖితుఁడు: చూ, సాక్షి.

వ్రాజె, వా. వి:- అంబేద, ఈబరి, ఈబరిగొట్టు, ఎంగిలికాయ, ఎంబన్న, ఎసగొట్టు, ఏబరాసి, కలుమ్రుచ్చు, కానివాఁడు, కిగ్గాడి, కొఅగానివాఁడు, కొంపచెఱుపు, గలపడింపు, గొడ్డుఁబోతు, చవట, చూపుగుఱ్ఱము, డాకూళ్లమారి, దూబ, నడపీనుఁగు, నేరఁబోతు. పీతమ్మ. పెంటగాడిద, పెడతెక్కల గొడ్డు, పెయ్యమ్మ్మ, బచ్చెప్ప, బికారి, బికాసి, మూసనముఱికి, మోటవాఁడు, లేకి, లేకివాఁడు, వాజమ్మ, (సం.)-అకించిజ్ఞుఁడు, అగస్త్యఖ్రాత, అంతర్గడుఁడు, అకౌశలుఁడు, అక్షముఁడు, అధృష్టుఁడు, అప్రయోజకుఁడు, అమిత్రుఁడు, కింజుఁడు, కింపాకుఁడు, ఋణుఁడు, క్షుద్రుఁడు, త్వాష్టుర్రిఁడు, దివాభీతుఁడు, నిష్ప్రయోజకుఁడు,ప్రబుద్ధుఁడు, మందుఁడు, వెధవ, వ్యర్థుఁడు, శాలీనుఁడు.

వ్రాతము, సం. వి అ. పుం. గుమి: చూ, సమూహము.

వ్రాత్యసంస్కారన్యాయము, న్యా.కర్మధర్మచ్యుతునిబాగుచేయుట.

వ్రాత్యుఁడు, సం వి. అ. పుం. ఉపనయనాది సంస్కారము లేని బ్రాహ్మణుఁడు లోనగువాఁడు: చూ, స్వస్తిముఖుఁడు.

వ్రాయసకాఁడు, దే.వి: చూ, వ్రాఁతకాఁడు.

వ్రాయసము, దే వి. 1: చూ, వ్రాఁత; 2, జాబు: చూ, లేఖ 3.

వ్రాయి, దే. వి. 1: చూ, వ్రాఁత; 2. అక్కరము: చూ, వర్ణము. 1; 3. పాచికమీఁది బొట్టు: చూ, వ్యవహారము; 4. గీటు: చూ, రేఖ. 3.

వ్రాయు, దే. స. క్రి:- రూ-రాయు, గీచు, గీయు. (సం.)—లిఖించు-లిఖియించు. తద్వి.-సవరుచు, పూజెసేయు. (సం.)-చిత్రించు.

వ్రాయుట, అం: చూ, అవధానములు.

వ్రాలు, దే.వి. 1: చూ, సంతకము. తద్వి.-ం. గొలుసుమోడి

౨. ఇతరులవ్రాలునకుఁ—దస్తూరీ; ౩ చేవ్రాతకుఁ—దస్తూరీ; 2. బ్రహ్మనుదుటవ్రాసినవ్రాత: వ్రాత; అ. క్రి ౩. రూ-వాలు, అత్తమిల్లు, ఇగ్గు-ఈగు, ఒడ్డగిలు-ఒడ్డగిల్లు, ఒరగఁబడు, ఒరగు-ఒఱగు-ఒఱవు, ఒరగువోవు—ఒఱగువోవు, ఒఱగఁబడు-ఒఱవఁబడు, ఓరగిల్లు-ఓరవోవు, కయిజాఱు-కైజాఱు, కయివ్రాలు—కైవ్రాలు, కొంగోడువడు, కొంగోడువోవు, చేరు, చాగిలు-చాగిల్లు. చాఁగు-సాఁగు, తట్టువిఱుగఁబడు, తొంగు, తొప్పరిలఁబడు, తొప్పఱిలు—తొప్పఱిల్లు—తొప్పఱు, తొరఁగు—తొరుఁగు, దోరగిలు-దోరగిల్లు, దోరు, సాల్వడు. (మి):- అవనతమగు. తద్వి – దండాకారముగావ్రాలు:- చాఁగు-సాఁగు; 4. మీఱు; చూ, సందడించు; ౬. పక్షులు క్రిందికిదిగు, కొమ్మపైవ్రాలు, నేలపైవ్రాలు, ప్రక్కపై పరుండు: చూ, వ్రాలు. ౩; 6. తగ్గు, ఒత్తగిల్లు, ఓరగిల్లు: చూ, క్రుక్కు. ౭.

వాల్చుచు, దే. ప్రే. వ్రాలఁజేయు. రూ-వ్రాల్చు.

వాల్చు, —పై.—

వి

వీఱిడ, సం. వి. ఆ. స్త్రీ. 1.=బిడియము: చూ, సిగ్గు: అం. 2: చూ, వృత్తము. 1. ("ఒక్కొక్క పాదమునకు ఒక యగణము, ఒక గురువుగలదై నాల్గవ ఛందస్సునందుఁబుట్టినవృత్తము".)

వీఱిలు, దే. అ. క్రి. 1. చీలు: చూ, స్ఫోటించు; 2. చ్యుతమగు. సాం. మాన. 40: చూ, వీడుకొను.

వీఱిలుపడు, ద్వ. అ. క్రి. దౌర్బల్యముఁ బొందు.

వీఱిహి, సం. వి. ఇ. పుం. 1. వడ్లు: చూ, ధాన్యము; 2. ఎఱ్ఱవడ్లు: చూ, ధాన్యము. ఴ౧; అం. ౩: చూ, దర్భలు.

వీఱిహ్యాగారము, సం. వి. అ. న: చూ, పంటసాల.

వ్రై

వేఱి, దే. వి. గొల్లకులము. (వ్రేఁడు-వ్రేత.)

వేఱిక, వా. వి. 1. అతిశయము: చూ, హెచ్చు. 2; 2. బరువు: చూ, భారము. 1.

వేఱికటి, దే. వి (వ్రేఁగు+కట్టు) రూ—వేఁకటి: చూ, భ్రూణము. 1. తద్వి.—వాఁగడుపు.

వ్రేఁకటివాఁడు, వా. వి. వృకుఁడు: చూ, లంద.

వ్రేఁకన, దే. వి. బరువు: చూ, భారము. 1.

వ్రేఁకము, 1.—పై —; 2 అతిశయము: చూ, హెచ్చు. 2.

వ్రేఁగు, 1. బరువు: చూ, భారము. 1; అ. క్రి. 2:— రూ— వేఁగు, తపించు: చూ, సంతాపించు; ౩. శుభోదయమగు: చూ, రూ—వేఁగు. 5.

వ్రేఁగుపడు, ద్వ అ. క్రి. భారమునొందు, భారపడు.

వ్రేఁచు, దే వ్రే. రూ-వేఁచు, వ్రేగఁజేయు: వ్రేలుచు-వ్రేల్చు.

వ్రేఁడు, వై. వి.=వృష్ణి. (దేశ్యమని శ. ర.):- ఆలఁగాపరి–ఆలకాఁపరి-ఆలకాఁపు, కాటిపాపఁడు. కిలారి-కీలారి, గొల్లకిలారి-గొల్లకీలారి, గొల్ల-గొల్లఁడు, గొల్లవాఁడు, పసిగాఁపు, పసిమనుపరి, పసులకాఁపరి, పసులవాఁడు. (సం.)—అనుగవీనుఁడు, ఆభిరుఁడు, ఔరభ్రీకుఁడు, కోమలుఁడు, గోత్రుఁడు, గోధుహుఁడు, గోపాలుఁడు, గోపుఁడు, గోసంఖ్యుఁడు ఘోషుఁడు, టంకుఁడు-టకుఁడు, దోగ్ధ, వల్లవుఁడు, వృష్ణిఁ తద్వి.—౧. ఎఱ్ఱగొల్ల. (సం.)-మహాభూద్రుఁడు; ౨. పూని గొల్ల: ౩. (సం.)—భూరుఁడు.

వ్రేఁత, దే. వి. రూ—వేఁత–వేటు–వ్రేటు. 1. వ్రేయుట:- 2. దెబ్బ. నిర్వ. 4, ఆ. 56: చూ, హతి.

వ్రేఁపు, దే. వి: చూ, రూ-వేఁపు-వ్రేఁపుడు.

వ్రేఁపుడు, —పై.—

వ్రేటు, దే. వి: చూ, రూ-వ్రేఁత.

వ్రేటుగొను, దే. స. క్రి, కొట్టు: చూ, వ్రేయు. 1.

వ్రేత, దే. వి. గొల్లత—గొల్లెత—గొల్లది, మందభ్రోయాలు. (సం.)—ఆభీరి, గోపి, గోపిక, గోపాలి, పార్వతి, మహాభూద్రి, రాధ. తద్వి.-ఒకానొక గోపికకు: (సం.)–పార్వతి.

వ్రేతలమేలువాఁడు, దే. వి: చూ, విష్ణువు. 1

వ్రేపల్లియ. ద్వ. వి గొల్లపల్లె:చూ, దేశము.

వ్రేపల్లె, —పై.—

వ్రేయు, దే. స. క్రి: రూ-వ్రేయు. 1. అంచు, అడుచు, కొట్టు, కొను, చదుపు, చఱచు, చాఁగఱగొను, జవురు—ఱొరు, తాటించు, తాపించు, నుఱుపు, పులుము, పెట్టు, బాఁదు, బాఁదుకొను, మొత్తు, మోఁదు, రాకించు, రుత్తు, లగాయించు, వ్రేటుగొను. (సం.)—తాడించు. ప్రహరించు, వాయించు; 2. నఱుకు: చూ, నెలగు. భార. ఆది. 4, ఆ. 13; 3: కొను, పొడుచు; 4: చూ, రూ-వైచు. 1; 5: చూ, రూ-వైచు, 2; 6: చూ, రూ-వైచు. 3; 7. దిగవిడుచు: చూ, విసర్జించు; 8. పెట్టు: చూ, హవణించు.

వ్రేలఁబడు, ద్వ. అ. క్రి: చూ, రూ-వ్రేలాడు.

వ్రేలాడు, ద్వ. అ. క్రి:- రూ-వ్రేలఁబడు-వ్రేలియాడు. ఈఁదులాడు, ఉరియాడు, ఊఁగాడు—ఊవాడు, ఊఁగు—ఊవు, ఊఁగులాడు, ఊటాడు, తుంపెసలాడు, తూఁగాడు–తూఁగియాడు-తూఁగు, దింపులువోవు, బిత్తరించు, దేలు, వ్రేలు, వ్రేలుకాడు. (సం.)—ఆందోళించు.

వ్రేలినగ, వా. వి. అంగుఠీయకము: చూ, భూషణము. 12-(౨)

వ్రేలియాఁడు, ద్వ. అ. క్రి: చూ. రూ—వ్రేలాడు.

వ్రేలు, దే. వి, అ. క్రి: చూ, రూ—వేలు.

వ్రేలుకాడు, దే. అ. క్రి: చూ, రూ—వ్రేలాడు.

వ్రేలుచు, దే. వ్రే. రూ—వేల్చు. 1. వ్రేలఁజేయు; 2. కడుగు-కడువు-కడ్గు-కణఁగు, తొడయు. (సం.)—ప్రక్షాళించు.

వ్రేలుట, వా. వి. ఆలస్యము: చూ, విలంబము. 1.

వ్రేలుడు, దే. విణ. 1. వ్రేలాడినది: లంబితము. తద్వి:-ఁ. (వి.)—(సం.)—లంబనము-లంబము. (తె.)—డింపు—దింపు; ఎ. (వి.) మిక్కిలివ్రేలుడుకు:— (సం.)— ప్రలంబము; ఇ.(విణ)వ్రేలాడునది:-అవలగ్నము,లంబమానము-లంబము

వ్రేలుబొట్టన, వా. వి: చూ, బాలక్రీడ.

వ్రేలుమడఁచుట, జా. లెక్క-పెట్టుట. "వ్రేలుమడఁచి యొక్క-ని నెఱిఁగింపుము." (నీతిచంద్రిక—విగ్రహము.)

వ్రేలుమిడి, దే. వి: రూ-వ్రేల్మిడి-వ్రేల్నాడి, చిటిక-చిటికె, చిటికిరింత. (సం)— ఆజి, అంగుళిమోటనము, అంగుళిస్ఫోటనము, ఋణము, ఋణికము, ఋతి, ఛోటిక, తృటము-తృటి: చూ, స్వరము. 2; 2. భూతి: చూ, భస్మము.

వ్రేల్చు, దే. వ్రే: చూ, రూ—వ్రేలుచు.

వ్రేల్నాడి, వా. వి: చూ, రూ—వ్రేలుమిడి. తద్వి:— అంగుళిమోటనము—అంగుళిస్ఫోటనము, పుచ్ఛటి,

వ్రేల్మి, వా. వి: చూ, రూ—వేలిమి. 1—2.

వ్రేల్మిడి, దే.వి: రూ-వెలిమిడి-వెల్మిడి:చూ,రూ-వ్రేలుమిడి.2.

వ్రేళ్లు, అం. దీనికిఉపమానములు:— పద్మపుఁదేఁగలు, చిగుళ్ళు, పెసరకాయలు, పగడపుతీఁగలు.

వ్రై

వ్రైహీయము, సం. విణ. వ్రీహిపంట పెట్టఁదగినది (నేల): చూ, భూమి. 1—౯ం.

శ

శ. ఒకయక్షరము, అం. 1: చూ, ఋూ. 21; 2: చూ, తాలవ్యములు. 1; 3: చూ, ఊష్మములు.

శమ్, సం. వి. అ. పుం. 1: చూ, శివుఁడు; 2: చూ, శిష్యుఁడు; 3. రాజు: చూ, హంసుఁడు. 5; 4: చూ, తాఁబేలు (తాఁబేలు); 5. చిన్నసఅచుట; స్త్రీ. 6. దేవపూజ: చూ, సపర్య; 7: 7: చూ, శక్తి. 1; 8: చూ, వెలుతురు; 9. రమ: చూ, హీర. 2. (లక్ష్మ. 1); 10: చూ, శ్రైష్ఠ్యము; 11: చూ, శాస్త్రము; 12: చూ, శుభము. 1; 13. కీర్తి: చూ, సమాఖ్య; 14: చూ, బాణము. 1—౧౬; 15: చూ, స్వర్గము; న. 16. కోరిన వస్తువు; 17. బుద్ధి*: చూ, వృద్ధి. 7; విణ. 18. సుందరము: చూ, హృద్యము; 19. ఎదురులేనిది; పు. 20: చూ, శకునము; 21: చూ, శాంతము; 22: చూ, సంతోషము; అవ్య. 23: చూ, సంతోషము; 24: చూ, శుభము. 1; 25. సుందరము: చూ, హృద్యము.

శంక, సం. వి. ఆ. స్త్రీ. 1: చూ, సంశయము; 2. = బింకు: చూ, వెఱపు; 3: చూ, యోచన; అం. 4: చూ, సంచారిభావములు ("తనచెలికత్తెలు వలుకుచుండఁ జిలుకలు పలుకుచున్నవో యనియు నిగ్గుటద్దముగాంచి కలువఱేఁడోయనియు నచ్చెలి తలఁకుచుండె")

శంకరనారాయణము, అం: చూ, క్షేత్రములు.

శంకరాభరణము, సం. వి. అ. న. ఒకరాగము: చూ, స్వరము.2.

శంకరుఁడు, సం. వి అ. పుం. 1: చూ, శివుఁడు; విణ. 2: చూ, శుభంకరుఁడు.

శంకానివృత్తి, వా. సం. వి. ఇ. స్త్రీ. 1, అనుమానరాహిత్యము; 2. మలవిసర్జనము చేయుట.

శంకించు, సం. అ. క్రి: రూ—శంకిల్లు. 1: చూ, సందేహించు; 2: చూ, భయపడు.

శంకిల్లు, —పై.—

శంకితుఁడు, సం.విణ.1:చూ, సంశయాళువు; 2: చూ,వెఱపరి.

శంకిని, సం. వి. ఈ. స్త్రీ: చూ, రూ—శంఖిని.

శంకుల, సం. వి. ఆ. స్త్రీ. 1, అడకత్తు, అడకత్తెర, అడకొత్తు, పోఁకొత్తు. (సం.)— పూగదళని; 2. ఉలి: చూ, వృక్షఛేదనము. 1.

శంకువు, సం. వి. ఉ. పుం. 1. మోడు: చూ, వృక్షము; 2. మేకు: చూ, శూలము. 8; 3. నీరుపంది: చూ, సూకరము; 4. ఒకానొకసంఖ్య: చూ, సంఖ్య. 1; అం. 5: చూ, ముప్పదిరెండాయుధములు (ఆయుధములు, బాణము. 1.)

శంఖచరి, సం. వి. ఈ. స్త్రీ. చేర్చుక్క: చూ, భూషణము. 2

శంఖచూడ, అం: చూ, రి-ధ-హీనతానములు (తానములు.)

శంఖధారి, సం. వి. ఇ. పుం: చూ, శంఖపాణి.

శంఖనఖము, సం. వి. అ. పుం నత్తగుల్ల: చూ, సంకు. 1.

శంఖపాణి, సం. వి ఇ. పుం. వలమురితాలుపు: చూ, విష్ణుపు.1.

శంఖపుష్పి, సం. వి. ఈ. స్త్రీ. శంఖపుష్పిక*: చూ, ఱుక్లకంద.

శంకపుష్పిక, సం. వి. ఆ. స్త్రీ: చూ, శంఖపుష్పి.*

శంఖమర్దళము, అం: చూ, తంత్రములు.

శంఖము, సం. వి. అ. పుం, న.=సంకు. 1: చూ, సంకు. 1; పుం. 2. నొసటియెముక: చూ, శల్యము. 1; 3. గజదంతమధ్యభాగము, కటము: చూ, హస్తి; 4. ఒకానొక నిధి. (దుఃఖమును శమింపఁజేయునది): చూ, లిబ్బి. 2; 5. ఒకపాము: చూ, సర్పము; 6. నఖమనెడి గంధద్రవ్యము. (శంఖసామ్యముగలది): చూ, రాజార్హము. తద్వి:-కంబువు, జలజము, దీర్ఘనిస్వనము, శంకము, వారిభవము*; అం. 7: చూ, సంయుతహస్తములు; 8: చూ, సుషిరవాద్యములు; : చూ, పంచమహావాద్యములు; 10: చూ, విష్ణ్వాయుధములు; 11: చూ, నిధులు; 12: చూ, ప్రణవవాదములు; 13: చూ, సంఖ్యాభేదములు. (శంకువు.)

శంఖస్మృతి, అం: చూ, మూలస్మృతులు

శంఖిణి, అం: చూ, స్త్రీజాతులు.

శంఖిని, సం. వి.ఈ. స్త్రీ. 1: రూ-శంకిని, కేశిని, చోరపుష్పి. (తె.)— ఎఱచిపిడుక, కట్ల-కట్లి-కట్లె, కడిల-కడిలము, పద్మపుఁదీఁగ; 2. గయాళి, అంకిని—అంకిణి: చూ, స్త్రీ.

(ఇదె రాక్షసజాతి ఆఁడుది); 3. బౌద్ధదేవిః చూ, స్వాహా. 3. (చూ, భార్య. 1-ళం); అం. 4: చూ, స్త్రీ. ఎళల. స్త్రీజాతులు ("దృఢమైన కుటిలకేశములును, దీర్ఘస్తన ములును, దీర్ఘదంతములును, క్షీరగంధమును, రూక్షస్వర మును, పాదసౌభాగ్యమును, కలహప్రియమును గలిగి యుండునది")

శంఖినీనాడి, అం: చూ, నాడులు.

శండము, సం వి. అ. పుం, నః చూ, షండము. 1.

శండుఁడు, సం. వి. అ. పుం.=సన్నగండుః చూ, షండుఁడు.

శంప, సం వి ఆ. . 1స్త్రీ. రూ-సంపః చూ. విద్యుత్తు; 2. శంఖ ధ్వనిః చూ, స్వరము. 2.

శంపాకము, సం. వి. అ పుం. తేల*: చూ సువర్ణకము.(రూ-సంపాకము-శమ్యాకము.)

శంబము, సం. వి. అ. పుం. 1. వజ్రాయుధముః చూ బాణము. 1; 2. రోఁకలిపొన్నుః చూ, శంబరము. 4; విణ. 3. సుఖము కలదిః చూ, సుభము.

శంబరదారువు, సం. వి. ఉ. పుం. పెద్దచేఁకు వ్రాను*: చూ, శాకోటము.

శంబరము, సం. వి. అ. న. రూ—సంవరము. 1. నీరుః చూ, సలిలము; పుం. 2. చేఁపః చూ, మత్స్యము. 1; 3, ఎఱ్ఱని చిన్నజింకః చూ, హరిణము. 1; 4. రోఁకలిపొన్నుః శంబము. (తె.)—పొన్న, బొందియ, తద్వి.—ం. ఏనుఁగుకొమ్మునకు వేసెడు పొన్ననకుః—కటకము; ఆ. బండికల్లులోనగువాని మొనను వేసెడు లోహవలయమునకుః- (తె.)—తొడప.

శంబరారి, సం, వి. ఇ. పుం: చూ, మన్మథుఁడు.

శంబరి, సం. వి. ఈ. స్త్రీ ఎలుకజీడి*: చూ, స్ఫోటశోఫ.

శంబరుఁడు, సం.వి అ.పుం.ఒకరకక్రసుఁడుఃచూ,రాతుసుఁడు.1.

శంబలము, సం. వి. అ. పుం. న. 1.=సంబడముఃచూ, రూ—సంబళము; 2: చూ, మాత్సర్యము;3.తీరముఃచూ,రోధస్సు.

శంబాకృతము, సం. విణ. రెండుచాళ్లదున్నినది (నేల,) నిడివి యొకచాలును అడ్డమొకచాలును దున్నినది.(అనికొందఱు.) రూ-సంబాకృతముఃచూ, భూమి. 1.

శంబుఁడు, సం. వి. అ. పుం. 1. రామునిచేతఁ జచ్చిన శూద్ర తపస్విః చూ, సన్న్యాసి; 2: చూ, శంబరుఁడు.

శంబుకము, సం. వి. అ. పుం. ఆ. స్త్రీ. రూ—శంబూకము-కాంబుకము—శంబువు. 1. కప్పచిప్పఃచూ, సంకు. 1; అ. పుం. 2. రూ-శంబూకము, కణిక. (తె.)—నూక. తద్వి.—ం. (తె.)-పూనూక; ఆ. (తె.)-గంద్రనూక, ముదురునూక; ఇ. (తె.)-చీరు, నెచ్చు; ఈ. (తె.)-రవ-రవ్వ—అవ—అవ్వ; ఉ, (తె.)—చిట్టు; ఊ. (తె.)—దూగర-దూవర; ఋ. కంజాకము, కంబూకము. (తె.)—తవుడు-తౌడు; ఎ. (తె.)—ముక్కలు (ముక్కళ్లు.); ఏ. ఏనుఁగు కుంబస్థలముకడ చోటుఃచూ, హస్తి.

శంబూకము, —పై.—

శంబూకుఁడు, సం, వి. అ. పుం: చూ, శంబుఁడు. 1—2.

శంభళి, సం. వి. ఈ. స్త్రీ.=సంబరి, వేశ్యావిట సంధానకర్త్రి.

అభ్యుండి, అర్జుని-ఆర్జుని, అర్థతి, ఆర్వది, ఇజ్య, కర్ణిక, కార, కిరాతి, కుంభదాసి, కుట్టని, గణేరుక, ఘటదాసి, ఘటోద్భిక, చుందరి, దూతి-దూతిక, బదబ-వడవ, మాధవి, వాణిని, విభావరి, సంచారిక. (తె.)—ఎడకత్తియ--ఎడకత్తె, కుంటికత్తె-కుంటినకత్తియ-కుంటినకత్తె- కుంటెనకత్తియ—కుంటెనకత్తె, కొమ్మతారుపుగుల్ల, తాపికత్తియ—తాపికత్తె, తారుపుకత్తియ-తారుపుకత్తె, తార్పుకత్తియ-తార్పుకత్తె,తారుపుది, దొంతకత్తియ—దొంతకత్తె, బదవ, బొంతకత్తియ, బోటి, బోటికత్తియ, వంతకత్తియ, సంబరి.

శంభువు, సం. వి. ఉ. పుం. 1: చూ, శివుఁడు; 2: చూ, విష్ణువు. 1; 3: చూ, బ్రహ్మ. 1; 4: చూ, బుద్ధుఁడు. 1.

శంభువ్యాకరణము, అం: చూ, వ్యాకరణములు.

శంస, సం. వి. ఆ. స్త్రీ. 1. మాటఃచూ, శబ్దము. 2; 2: చూ. స్తోత్రము; 3: చూ, వాంఛ.

శంసనము, సం. వి. అ. న. 1.చెప్పుటఃఆఖ్యానము, ఆముఖము, ఆరంభము, కీర్తనము, నిదేశము, నిర్దేశము, పర్వము, ప్రసంగము, ప్రసక్తి, ప్రస్తావము, వృత్తాంతము, శుశ్రూష. (తె.)-అంట—అనుట, చెప్పుట. తద్వి.—ం. స్పష్టముగాఁ బలుకుటకుఃـ(తె.)—నిగదము-నిగాదము; ఆ. చెప్పినది మరలఁజెప్పుటకుఃـ (తే.)—తొడుపుఃـ(చూ, శబ్దము. 2;) 2. స్తుతించుటఃచూ, స్తోత్రము; 3. ఇచ్చించుటఃచూ, వాంఛ.

శకటము, సం. వి. అ. పుం. న.=చెకడా. బండిఃـఅక్షము, అనస్సు, కణీచి—కణీచి,కుటీరము, కుబ్జము, కూబరి—కూవరి, చంకరము—చంకురము, చక్రపాదము, చక్రి, నేత్రము, రథము, స్యందనము. (తె.)– అరదము, తేరు. బండి, తద్వి.—ం. (తె.)—కట్టుబండిఃـఆ. ఇంద్రరథమునకుఃـ అపరాజితము, కౌతుకము; ఇ. బ్రహ్మరథముఃـ ఈ. విష్ణురథమునకుఃـ శతానందము; ఉ. దేవతలరథమునకుఃـచూ, విమానము; ఊ. పుష్పరథము, పుష్యరథముఃـ ఋ. యుద్ధరథమునకుఃـశతాంగము, స్యందనముఃـ ఎ. తేలికగాఁ బోవురథమునకుఃـత్వాష్ట్రి, రథి, లఘ్వి; ఏ. కప్పఁబడిన రథమునకుఃـకాంబలము, కాంబళము, కూవరిఃـ ఐ. దేవతాదుల కుపయుక్తమగు బండికిఃـ(తె. -బండిఃـ ఒ. ధూమశకటము. (తె.)— కమ్మిబండి, కమ్మలపైబండి, కేకలబండి, పొగబండి, పైలా. (ట్రాము. మొ॥); ఓ. (తె.)—సారటుఃـ ఔ. (తె.)-గిలకబండిఃـ ం. (తె.)-గూఁడుబండిఃـ ః. (సం.)– అక్షము. (తె.)—పెబ్బెబండిఃـ క. (తె.)—కచ్చడము, చెకడాఃـ ఖ. అమరము, గంత్రీరథము. (తె.)—పెంటబండిఃـ గ. కంతీరథము, కర్ణీరథము, దయనము, ప్రవహణముఃـ ఘ. కంబళవాహ్యకము-కంబళివాహ్యకము, కణి, గంత్రి-గాంత్రి, గంతీరథము. తె.)— కంచరము, కొలారుబండి—కొల్లారుబండి—కొల్లాబండి, గాడి—గాడీ, గొల్లెనబండి, పాటబండి, హొయలుబండిఃـ చ. నేమి, ప్రధి. (తె.)-నెమ్మి—నెమ్మి, కమ్మి, దాకల్లుఃـ ఛ. బండికన్నునకుఃـ (చూ, బండికన్ను); జ. రథకట్య-రథకట్ర్య, రథ్య; ఝ. టాకుబండికిఃـ (తె.)- మసిలె; ఞ. టాంగాఃـ

(చూ, బండి); ౨౫: చూ, చక్రము, 10; వా. 2. శకటు, (తె.)- సగటు; పుం. 3. రెండువేల పలముల పరిమాణము: చూ, పరిమితి; 4. తినాసము*: చూ, స్యందనము. 2: అం. 5: చూ. భోగవ్యూహములు.

శకటవ్యూహము, సం. వి. అ. పుం: చూ, బండిమొగ్గరము.

శకటాస్యము, అం. 1: చూ, భూచారులు; 2: చూ, భౌమ మండలములు; 3: చూ, కరణములు.

శకటి, అం: చూ, కకుజిభాషలు.

శకటు, వా. వి. చదరంగములోని జంతువు: చూ, శకటము. 2: (ఇది ఐమూలగా నడచును.)

శకము, సం. వి అ పుం. 1. ఒకని పరిపాలనతో జేరిన వత్సరము: చూ, సంవత్సరములు; 2. ఒకదేశము: చూ, దేశములు; 3. ఒకజాతి.

శకములు, అం. యుధిష్ఠిర, విక్రమార్క, శాలివాహన, విజయాభినందన, నాగార్జున, కలిభుజశకములు. (6)

శకలము, సం. వి. అ. న. 1. చెట్టుమీదిపట్ట: చూ, వల్క-ము-వల్కలము. తద్వి — ౧: చూ, పడదోలు. 1: ౨: చూ, పడదోలు. 2. ("చూ, బెరడు".); 2. నార, బెరడు చూ, వల్కలము. 2; 3. గవ్యము: చూ, రాగద్రవ్యము; పుం. న, 4: రూ-శాకలము, అర్థము, అస్ఫోటనము, ఖండము, తోడనము, త్వష్ట, భాగము, భిత్తము, వల్కము, వికిరము, శల్కము. (తె.) — అరవరలు-అఱవఱలు, అరవుడు-అరువుడు, ఇండె, ఇడుపు, ఈరిక, కనియ-గనియ-గనె, గండరులు-గండ్రికలు, చిందఱ, చిందఱవందఱ, చిదుర, చివ్వ, చీరిక-చీలిక, చెక్క, తుంట, తుండము- తుండు- తుండె-తుండెము, తునక-తునుక,తునియ-తునె, త్రుంపు-త్రుంపుడు, నుగ్గు, నెఱియ-నెఱె-నెఱ్ఱియ-నెఱ్ఱె, నేమము, పచ్చడి,పరియ పఱియ-పఱె-పఱ్ఱియ-పఱ్ఱె, పలక, పలుకు-పల్క, పాయ, ప్రవ్వు-ప్రవ్వు, బద్ద-బద్దర—బ్రద్ద-బ్రద్దర. బిల్ల, ముక్క, మురియు, ముఱు, మొటిక-మొట్టిక, మోసు, రవ- రవ్వ, వందఱ, వకవకలు—వకావకలు, వ్రక్క, వ్రయ్య, వ్రయ్యబము. తద్వి.— ౧: (తె.) బద్ద; ౨: (తె.)- చెక్క; ౩: లవము: (తె.)—రవ-రవ్వ; ౪: సూక్ష్మఖండములు. (తె.)- అరవరలు-అఱవఱలు, కడికండలు, తుందునుకలు - తుత్తునియలు, తుమురు; ౫: (తె) పాయ; ౬: పీలుపు; ౭ బంగారులోనగువాని చీలికకు: స్ఫారము.

శకలి. సం. వి. న్. పుం: చూ, రూ-శకిలి.

శకాద్యావళి, అం. చూ, పంచమషాడవజ్రాంతరభాషలు.

శకిలి, సం. వి. న్. పుం. చేఁప: చూ, మత్స్యము. 1

శకుంతము, సం. వి. అ. పుం. 1. పులుఁగు: చూ, పక్షి; 2. చమురుకాకి: చూ, వాయసము 1; 3. ఒక పురుగు: చూ, పురుగు.

శకుంతి, సం. వి. ఇ. పుం. 1. పక్షి: శకుంతము, మఱాకువు. తద్వి.— ౧: బంగాళము; ౨: (తె)-వడ్లకంకణము; 3. వక్రాంగము; ౪: వరకము; ౫: విష్కిరము; ౬: వృత్తచటకము; ౭: సూచీముఖము; ౮: బిలబిలాక్షులు; ౯: (తె)-బేరుండము; ౧౦: (తె.)— ముక్కువూరెడు; ౧౧: బలిభుక్కు; ౧౨: రథాంగము, రథాంగాహ్వాయము; ౧౩:రామదాసు: ౧౪: లావిల; ౧౫: మంజులము; ౧౬: భద్రము: ౧౭: (తె)—పాదిగువ్వ: ౧౮: పెద్దపెంటి కొక్కెరకు.— బిసకంఠిక; ౧౯. పెంటి కొక్కెరకు-బిసకంఠిక; ౨౦.పెద్ద కొక్కెరకు.— బలాకము; ౨౧. కొక్కెరకు. బలాకము; ౨౨. పక్షిలోనగువానిపిల్లకు.- పిల్లాకము, పోతము, పీలుకము, శాబకము (తె.) కందు, పిలక.పిలుక-పిల్క,బోద-(బోదలా-బోదు-బోదులా- బోదె). (చూ, శిశువు ; ౨౩. (తె)-పెంట; ౨౪. గ్రుడ్డునకు: చూ, పేశీకోశము; ౨౫: (తె.)—నీర్పిచ్చుగాఁడు; ౨౬. నల్లపిచ్చుకకు.-శ్యామ; ౨౭. పిట్టకు.— సువర్ణము (చూ, పక్షి); ౨౮: (తె.)—పాదిగువ్వ.

శకుఁడు, సం. వి. ఆ. పుం. 1. (నాయికామాత్ర విదితవిప్రియకారి: చూ, నాయకులు.2; 2. ఒకరాజు: చూ, రాజు 3-౭౭.

శకుటము, సం.వి.అ.పుం. (తె.)అడవిచేమ*.తద్వి.-౧.చేమకు: ఆలుకము,ఆలువు-ఆలూవు. (తె.)-చేమ;౨:(తె.)-నల్లచేమ.

శకునము, సం. వి. అ. న. 1. శుభసూచకము నిమిత్తము: నిమిత్తము. (తె.) వలను, సకినము; పుం. 2 (రూ-శకుంతి శకుంతము-శకుని) పిట్ట: చూ, పక్షి ;౩=సకినంపుఁబక్కి: చూ, సకినాలఁబులుఁగు.

శకునరహితములు, అం: దేవునిదర్శనము, స్వస్త్రీ, సంగమము, నిత్యకర్మానుష్ఠానము, తీర్థయాత్ర,పుణ్యక్షేత్రయాత్ర భోజనము,శయనము,గురుసేన,భిక్షుకసేవ,అర్భకర్మము(10)

శకునశాస్త్రము, అం. 1: చూ, మహావిద్యలు.

శకుని, సం. వి. ఈ స్త్రీ. 1. నల్లపిచ్చుక: చూ, పిచ్చుక; ఇ. పుం. 2. పులుఁగు; చూ, పక్షి: 3. దుర్యోధనుని మేనమామ; అం. 4: చూ, కరణము. 14; 5: చూ, దుష్టులు.

శకునుండు, అం: చూ, దుష్టులు.

శకుల, సం. వి ఆ. స్త్రీ: అరణ్యవాసిని, ఆతపత్రిక,కపిత్థపత్ర, కువకాలుక, క్షుద్ర, ఖరపత్రిక, గౌరి, ఘోలి-ఘోళి, చిత్ర, జాతి, ఝురసి, ఝల్పపత్రిక.(తె.)-కుచ్చలి-కుచ్చెలి గుచ్చలి, చేఁతరాసి-చేఁతలాసి*. తద్వి.— మహాఝురసి. (తె) పెద్ద చేఁతరాసి*.

శకులము, సం వి. అ. పుం. (రూ- శకలము- శకులి—శల్క-) బేడిసచేఁప: చూ, మత్స్యము. 1.

శకులాఢకము, సం. వి. అ. పుం. తీఁగగటిక*.తెల్లగటిక *. (అనికొందఱు): చూ, తృణము.1.

శకులాదని, సం. వి. ఈ. స్త్రీ. 1: అంబిక అంజని, అశోక, అశోకరోహిణి, కటంభర—కటుంభర, కటుక - కటుకము, కటుకరోహిణి-కటురోహిణి, కటువు, కట్వి, కాష్ఠవల్లిక, కృష్ణ, కృష్ణభేద, కృష్ణభేది, కేదారకటుక, కైతవము, చక్రగుచ్ఛము, చక్రాంగి, తపస్విని, తిక్త, తీవ్ర, మత్స్యపిత్త, రోహిణి, వజ్రాంగి. (తె)— అసోగము*; 2: అనంత, నీరుపిప్పలి*: చూ, శొంఠి 1 (పిప్పలి. 1—౩.)

శకులార్భకము, సం. ష. అ. వుం. గడకము, కుచ్చుమీను. పిల్లవంటిమీను, జెల్ల (అని కొందఱు): చూ, మత్స్యము.1,

శకులి, సం. వి. న్. పుం. రూ-శకలి-శకిలి, చేఁపः చూ, మత్స్యము. 1.

శకృత్కరి, సం. వి. ఇ. పుం. ఏఁడాదిలోపుదూడ, వత్సము: చూ, ధేనువు.

శకృత్తు, సం వి. త్. న. పురీషము: చూ, శమలము.

శక్కరి, సం. వి. ఇ. పుం. ఎద్దు: చూ, వృషభము 1.

శక్తి, సం. వి. ఇ. స్త్రీ. 1=సత్తిः అంజిస్సు, అంతస్సత్వము, అంతస్సారము, అనుభావము, అవధి, అ, ఉపక్రమము, ఊర్క్, ఊర్జము, ఓజస్సు, క్రమము, ఖర్మము, గోత్రము, ఘనము, తరము-తరస్సు, తేజము—తేజస్సు, దార్ఢ్యము, దృష్టము, ద్యుమ్నము, ద్రవిణము, ధిష్ణ్యము, నిర్వాహము, పక్షము, పరాక్రమము, పరాక్రాంతి, పర్యాప్తము, పాటవము, పింజము, పిండము, పుష్టి, పౌరుషము, ప్రభవము-ప్రభావము, ప్రాణము, బలము, బీజము, భగము, భవము-భావము, లలామము, విక్రమము, వీర్యము, వేగము, శమ్, శాకము, ఋష్మము, శౌర్యము, సత్వము, సహము, సారము, స్థామము, స్థేయము, స్థౌల్యము. (తె.) అలవు, అవఘళము, అవాలు, ఆనిక, ఆనువు, ఉఱిది, ఊట, ఊనిక, ఒమ్ము, ఓపిక, ఓపు, కొమ్ము, క్రొవ్వు, ఖద్ది, గండు, గడి, చిక్కన, చెగ-చేవ, జెవ, జోరు-జోఱు, డంక, త్రాణ, దిట-దిట్ట-దిట్టము, దిటవు, దిమాకు, నిగరము, పించ-పీఁచము, పూఁపు, బలిమి-బల్మి బలుపు-బల్పు, బలువు లావు, లేవ, సత్త-సత్తి-సత్తు-సత్తువ, హొమ్ము. తద్వి:—ం. అతిశక్తిత, విక్రమము, విక్రాంతి; ఎ. పౌరుషము. (తె.)-గండు, గెండ గెండకము, పంతము. ప్రాయి, మగఁటిమి—మగఁటిమి, మగతనము; ఙ. సుజను పటిమకు:- సాధుశక్తి; ఆ. బలముగలది:- చూ, స్థౌల్యము; ఇ. అశక్తతకు:— అచాపుర్యము, అశక్తి. (తె.)— చేత గాని తనము; 2.=సత్తి, గౌరి: చూ, పార్వతి. 1; 3. చిల్ల కోల: చూ, సర్వల (బాణము. 1); అం. 4. ప్రభుత్వాది శక్తులు. ఇచ్ఛాది.— ఇచ్ఛాశక్తి, జ్ఞానశక్తి, క్రియాశక్తి, ఇచ్ఛాశక్తికి ద్రవ్యశక్తియనియు పేరు:చూ,త్రయము;5. ఉత్సాహాది:— ఉత్సాహము, ప్రభుత్వము, మంత్రము: చూ, త్రయము; 6. సత్వాది:— సత్వము, రజస్సు, తమస్సు: చూ, త్రయము; 7: చూ, ముప్పదిరెండాయుధములు (ఆయుధములు); 8: చూ, గుణములు; 9: చూ, దిక్పాలాయుధములు; పుం. 10. వశిష్టపుత్రుఁడు: చూ, సూనుఁడు. 1; 11.=సత్తి. పిశాచము: చూ, సోఁకుడు. 1.

శక్తిత్రయము, అం: చూ, శక్తి. 4.

శక్తిధరుఁడు, సం. వి. అ. పుం: చూ, స్కందుఁడు.

శక్తిభైరవతంత్రము, అం: చూ, తంత్రములు.

శక్తిహేతికుఁడు, సం. వి. అ. పుం. శాక్తికుఁడు-శాక్తీకుఁడు.

శక్తుఁడు, సం. విణ. అండీరుఁడు, అంసలుఁడు, అతిబలుఁడు, ఉదారుఁడు, ఉపోఢుఁడు, ఊర్జస్వలుఁడు, ఊర్జస్వి, ఓజస్వుఁడు, ఔజసికుఁడు, కుండీరుఁడు, క్షముఁడు, తరస్వి, బలవంతుఁడు, మహాబలుఁడు, బలుఁడు, మాంసలుఁడు, యువ. (తె.)—కలవాఁడు, బంబోతు, బలితుఁడు, బలిమికాఁడు, బలియుఁడు, బలిసినవాఁడు, బలువుఁడు, బల్లిదుఁడు, బళాయ, బొసుక, బోరెంబోతు, మొక్కఁడు, మొద్దఁడు, మొద్దు, మోటవాఁడు, లావరి.

శక్తులా, అం. చూ, శక్తి, 3-4-5-6; తద్వి:- చూ, మాతృకలా.

శక్యమగు, మి. అ. క్రి. అగు-అవు-ఔ-అగుదెంచు.

శక్యము, సం. విణ. ఆఘాటము, వశము, సాధ్యము. (తె.)—అయితి—ఐతి, అలవి, కొలఁది—కొల్ది, తరము—తలము, వల్ల, వసము,

శక్రధనువు, సం.వి.న్.న.ఇంద్రాయుధము. (చూ, బాణము.1.)

శక్రపాదపము, సం.వి.అ.పుం. దేవదారువు*: చూ,సూక్ష్మదారువు.

శక్రపుష్పి, సం.వి.ఈ.స్త్రీ. వెన్న వెదురుకూర*: చూ,హాలిని.

శక్రభవనము, సం. వి. అ. నः చూ, స్వర్గము.

శక్రవల్లిక,సం.వి ఆ.స్త్రీ.(తె.)-బుడ్డకాకర*("చూ,సుషవి.1.")

శక్రవృక్షము, సం. వి. అ. పుం: చూ, వత్సకము*.

శక్రుఁడు, సం. వి. ఇ. పుం. ఇంద్రుఁడు:చూ, సహస్రాక్షుఁడు.

శక్వరి, సం. వి. ఈ. స్త్రీ. 1. ఏఱు: చూ, నది; 2. వర్ధణము: చూ, భూషణము. 2; అం. 3: చూ, ఛందస్సులు.

శచి, సం. వి. ఈ. స్త్రీ. 1. ఇంద్రువిభార్య: వృషాకపాయి: చూ, భార. 1—ఙ; 2. పిల్లపీఁచర*: చూ, శతమూలి.

శచీదేవి, అం: చూ, దిక్పాలభార్యలు.

శచీపతి, సం. వి. ఇ. పుం: చూ, శక్రుఁడు.

శటి, సం. వి. ఈ స్త్రీ. శఠి*: చూ, షడ్గ్రంథ.

శటితము, సం. వి. అం. పుం: చూ, రోషము,

శఠత్వము, అం: చూ, అజ్ఞానదాయకములు.

శఠి, సం. వి. ఈ. స్త్రీ: చూ, రూ—శటి*.

శఠుఁడు, అం. 1: చూ, నాయకులు 2; పుం. 2. మధ్యస్థపురుషుఁడు; విణ. 3.=చిట్లకట్టె: చూ, స్తబ్ధుఁడు; 4. కుత్సితుఁడు: చూ, వ్యాధుఁడు. 2.

శణపర్ణి, సం. వి. ఈ. స్త్రీ. బ్రాహ్మ్యా: చూ, సోమెదకూర.

శణపుష్పి, సం. వి. ఈ. స్త్రీ. పచ్చజనము*: చూ, శణము.1.

శణపుష్పిక, సం.వి.ఆ.స్త్రీ. కింకిణి, ఘంటారవ. (తె.)—కారుజనము, గిలక-గిలగిచ్చ,గిలిగిచ్చ-గిలుగిచ్చ-గిలిగింత-గిలగిల-గిలగిట్ట*.

శణము, సం. వి. అ. న. 1=జనము-జనుము. (సం.)- కటుతిక్తకము. తద్వి:—ం: చూ, వృత్తపర్ణి; ఎ: చూ, శణపుష్పిక; 2: చూ, బాణము. 1: 3. తెల్లు*: చూ, తృణము. 1; 4. వేరుపనస*: చూ, పనస. 2,

శణసూత్రము, సం. వి. అ. న. రూ—సణసూత్రము. జనపనారతోనల్లిన వలత్రాఁడు, పవిత్రకము: చూ, సూత్రము. 2.

శతంవిహాయ భోక్తవ్యమ్, నా. (స్పష్టము.)

శతకము, సం. వి. అ. న. 1. నూరుపద్యముల గ్రంథము: చూ,సంపుటము.3;విణ. 2 నూఱుసంఖ్యగలది: చూ,సంఖ్య.1.

శతకోటి, సం. వి. ఇ. పుం 1. వజ్రాయుధము: చూ, బాణము. 1; అం. 2: చూ, సంఖ్యాభేదములు.

శతఘ్ని, సం. వి, ఈ. స్త్రీ. 1. నాలుగుమూరల నిడివిగల యినుప ముండ్లకఱ్ఱ: చూ, వెదురు. 1—ఇ; 2. కానుగు*: చూ, కాదఘ్నము.

శతద్రువు, సం. వి. ఉ. స్త్రీ. ఒకనది: చూ-శతద్రువు. (పుత్ర శోక దుఃఖితుఁడై కంఠంబున తాయిఁగట్టుకొని తనయందు దుమికిన వశిష్ఠునిఁజూచి సూఱుపాయలుఁగాఁ బ్రవహించి నది): చూ, నది.

శతధృతి, సం. వి. ఇ. పుం. 1: చూ, బ్రహ్మ, 1;2: చూ, శక్రుఁడు.

శతపత్రపత్ర శతభేదన్యాయము, న్యా. నూఱుతామరతేకులను బట్టుకొని సూదితోగ్రుచ్చఁగా సూదివానిలోఁ గ్రమముగాఁ బ్రవేశించినను ఆక్రమము గోచరముగాదు. ఈ న్యాయ మసంలక్ష్య క్రమవ్యంగమున కుపయుక్తము.

శతపత్రము, సం. వి. అ. న. 1. తామర: చూ, సహస్ర పత్రము; పుం. 2. నెమలి: చూ, శిఖి. 2; 3. బెగ్గురు: చూ, సారసము; 4. దార్వాఘాటము. (తె.)— బెబ్బులుఁగు, మానిపుక్కిటి పులుఁగు, మానుపోటువు, మానిపోటు పులుఁగు—మ్రానిపోటుపులుఁగు, మ్రానుగోయిల, మ్రాను తొలుచుపిట్ట, వడ్రంగిపిట్ట—వడ్లంగిపిట్ట; 5. రాచిలుక: చూ, శుకము.

శతపత్రిక, సం. వి. ఆ. స్త్రీ: చూ. సేమంతి*.

శతపతి, సం. వి. ఆ. స్త్రీ. 1. కట్లజెట్టి, నల్లజెట్టి: చూ, సర్పము; 2. చెవిచొరుపాము: చూ, సర్పము; 3. రోఁకటిబండ: చూ, సర్పము; 4: చూ, ఆగంతుకములు.

శతపర్వ, సం. వి. ఆ. స్త్రీ. శుక్రునిభార్య: చూ, భార్య.

శతపర్వము, సం. వి. న్. పుం. 1: చూ, వెదురు*; 2. ఒక రకము చెఱకు*: చూ, రసాలము. 3.

శతపర్విక, సం. వి. ఆ. స్త్రీ. 1. గటిక*: చూ, తృణము. 1; 2. వస*: చూ, విష.

శతపర్వేశుఁడు, అం. శుక్రగ్రహము: చూ, శుక్రుఁడు

శతప స్త్రీబ్రాహ్మణులు, అం. చూ, శాలీనబ్రాహ్మణులు.

శతపుష్ప, సం. వి. ఆ. స్త్రీ. = సదాప*: చూ, సదాప.

శతప్రాసము, సం.వి.అ పుం. గన్నేరు*: చూ, హయమారకము.

శతబిందువు. సం. వి. ఉ. పుం: చూ, విష్ణువు. 1.

శతభిషము, సం.వి.జ్ స్త్రీ.(రూ—శతభిష-శతభిషక్కు) చూ, రిక్క.

శతమన్యువు, సం. వి. ఉ. పుం: చూ, శక్రుఁడు.

శతమానము, సం. వి. అ. న. 1: చూ, పలము. 2; 2. కర్ష ద్వయము; 3. నూటికొలఁది; వా. పుం; న. 4. పుస్తె: చూ, మంగళసూత్రము (సూత్రము. 1); పుం. న. 5. ఫలపరి మితమైనవెండి. తూమెడుధాన్యము మొదలైనవి (అని కొందఱు): చూ, లోహము. 1.

శతము, సం. వి. అ. న. నూఱు: చూ, సంఖ్య. 1.

శతమూలి, సం. వి ఈ. స్త్రీ:— అభీరు పత్రి, అభీరువు, అహేతువు, ఆహేతువు, అహిజిహ్విక, ఇందీవరి, ఊర్ధ్వ కంటక, ఋష్యప్రోక్త-ఋష్యప్రోక్త, కాంచనకారిణి, కార్ష్ణి కేశిక, తుంగిని, ద్వీపిశత్రువు, ద్వీపిన, నారాయణి, బహుసుత, భిత్తిక, భీరువు, వరము, వరి, వృషాకపాయి, శచి, శతావరి, సూక్ష్మపత్ర. (తె.):- చల్లగడ్డ, పిల్లపిచ్చర—పిల్లపీఁచర—(పిల్లిపీఁచర.) తద్వి.—మహాశతావరి, పీవరి. వీరవృక్షము. (తె.)—పెద్దపీఁచర.

శతర్చులు, అం:- మధుచ్ఛందుఁడు, మేధాతిథి, ఋనశ్శేపుఁడు, హిరణ్యస్తూపుఁడు, కణ్వుఁడు ప్రస్కణ్వుఁడు, సవ్యుఁడు, నోధసుఁడు, పరాశరుఁడు, గోతముఁడు, కుత్సుఁడు, కశ్యపుఁడు, కక్షీవంతుఁడు, పరుచ్ఛేపుఁడు, దీర్ఘతముఁడు, అగస్త్యుఁడు. (16); (చూ, సూక్తద్రష్టలు.)

శతవక్త్రము, అం: చూ, శస్త్రములు.

శతవీర్య, సం. వి. ఆ స్త్రీ. తెల్లగటిక*: చూ, తృణము. 1.

శతవేధి, సం. వి. న్. పుం. పుల్లప్రబ్బలి*: చూ, సహస్రవేధి.

శతశ్లోకే నపండితః, న్యా. (స్పష్టము.)

శతహ్రద, సం. వి. ఆ. స్త్రీ. 1. మెఱపు: చూ, విద్యుత్తు; 2. వజ్రాయుధము: చూ, బాణము. 1.

శతాంగము. సం. వి. అ. పుం. స్యందనము: చూ, శకటము. 1.

శతాంధాఃకూపంప్రవిశంతి, న్యా. నూఱుగురు గ్రుడ్డివారు బావిలోఁ బడుచున్నారు.

శతానందము, సం. వి.అ.పుం. విష్ణురథము: చూ, శకటము. 1. (రథము. 1,)

శతానందుఁడు, సం.వి.అ పుం.1: చూ, బ్రహ్మ 1;2: చూ, విష్ణువు.1.

శతారము, సం. వి. అ. న: చూ, శతహ్రద. 2.

శతావధానము, సం. వి. అ. పుం. భిన్నాభిప్రాయముల నూటింటి నొక్కసారి వెలిఁబుచ్చు శక్తి: చూ, అవధానములు.

శతావధాని, సం. వి. ఇ. పుం: భిన్నాభిప్రాయముల నూటింటి నొక్కసారి వెలిఁబుచ్చుశక్తిగల మేధావి: చూ, అవధాని.

శతావరి, సం. వి. ఈ. స్త్రీ. 1. పిల్లపీఁచర*: చూ, శతమూలి; 2: చూ, శచి. 1.

శతావర్తి, సం. వి. న్. పుం: చూ, విష్ణువు. 1.

శతాహ్వయ, సం. వి. ఆ. స్త్రీ. పెద్దసదాప*: చూ, సదాప.

శతేపంచాశన్యాయము, న్యా నూటిలోనేయేఁబదియిమిడియున్నట్లు.

శతోదరము, అం: చూ, శస్త్రములు.

శత్రువు, సం. వి ఉ. పుం. 1. (శత్రుఁడు) అభిభూతి, అభిసూతి, అభిమాని, అభియాతి, అమిత్రుఁడు, అమృష్యుఁడు, అరాతి, అరి, అరుఁడు, అసహనుఁడు, అసహ్యుఁడు. అసుహృత్తు, అహి, అహితుఁడు, ఋు, కల్లోలుఁడు, కైరవుఁడు, ఛిత్వరుఁడు, జిఘాంసువు, జీవదుఁడు, దస్యుఁడు, దుర్హృదుఁడు, ద్విషత్తు-ద్విషుఁడు, ద్వేషణుఁడు-ద్వేషి—ద్వేష్యుఁడు, పరిపంథి, పరుఁడు, ప్రతిపక్షుఁడు, ప్రతియోగి, ప్రతిరోధి, ప్రతీపుఁడు, ప్రత్యనీకుఁడు, ప్రత్యర్థి, రిపువు, విద్విషుఁడు, విద్వేషి, విపక్షుఁడు, విమతుఁడు, విరోధి, వృత్రుఁడు, వైరి, వ్యతిరేకుఁడు, శాత్రవుఁడు, సపత్నుఁడు. (తె. ప.)—ఎదిరి—ఎదురు, ఒంటనివాఁడు, కంటు, గొంగ, గొట్టు, తొలఁగుబావ, దాయ, పగ, పగతుఁడు-పవతుఁడు, (బ) పగఱు, పగవాఁడు, బరి, మచ్చరి, మాఱు, మారుతుఁడు—మాఱుతుఁడు—మార్తుఁడు, వెట్టము, సూడు, సూడుకాఁడు. తద్వి.-ఁ. అల్ప శత్రువు, కంటకుఁడు, క్షుద్రశత్రువు; -ఎ. అహీంద్రుఁడు; ఒ. ద్వేష్ట; ఓ. ద్వేష్యుఁడు. (తె.)-పగదారి; ఔ. అక్షిగతుఁడు, అభియోక్త, అభియోగి. అభ్యమిత్రీణుఁడు—అభ్యమిత్రీయుఁడు-అభ్యమిత్ర్యుఁడు, ప్రతిపక్షుఁడు, ప్రతిరోధి, ప్రతివాది,

ప్రత్యర్థి, ప్రత్యుద్ధతుఁడు (తె.)—పగదారి: 2. దండెత్తి పోవుచాని దేశమునకు ఆవలిదేశపురాజు (శత్ర్వాదిరాజమండలము.—శత్రుమిత్రులు, తన్మిత్రులు, తన్మిత్రమిత్రులు, పార్ష్ణిగ్రాహుఁడు, ఆక్రందనుఁడు, ఆసారులిరువురు, మధ్యముఁడు, ఉదాసీనుఁడుఁవీరుపన్నిద్దఱు;) అం.శి: చూ, భావములు.

శత్రువుతోడి సంధుఁ, అం:—కోశప్రధానహేతుకము, దండప్రధానహేతుకము, భూమిప్రధానహేతుకము అనునవి.

శత్రోరపిగుణావాచ్యాదోషా వాచ్యాగురోరపి, న్యా. శత్రువుయొక్కయు గుణములను జాటింపవలెను, గురువుయొక్కయు దోషముల నుద్ఘాటింపవలయును.

శని, అం. = సని—నెని: అచ్యుతుఁడు, అర్కజుఁడు, అర్కనందనుఁడు, ఆపితుఁడు, కాలానుజుఁడు, కాలుఁడు, కోణుఁడు, క్రూరదృక్కు, క్రూరలోచనుఁడు, క్రోదుఁడు, ఛాయాత్మజుఁడు, నీలాంబరుఁడు. పంగువు, పదిలుఁడు, బ్రాహ్మణ్యుఁడు, మందుఁడు, యముఁడు, వైవస్వతుఁడు, శనైశ్చరుఁడు, సౌరి, సిద్ధుఁడు. (పాతాంగి, కృష్ణదేహి మొ) (తె)—కప్పుమేనిగాము, కుంటిగాము, చాయకొడుకు, చాయపట్టు, ప్రొద్దుఁగొడుకు, ప్రొద్దుబట్టి, ప్రొద్దుకూన, ప్రొద్దుచూలి, సని.

శనివారము, అం: చూ, వారములు.

శనైఃశనైఃక్షిపేత్పాదమ్, న్యా. అడుగుమెల్లమెల్లగానుంచవలెను.

శనైశ్చరుఁడు, అం: చూ, శని.

శపథము, సం. వి. అ. పుం:- 1. అభియోగము, కటము, ప్రత్యయము, ప్రమాణము, భాష, శపనము, శాపము, సత్యము. (తె.)—ఒట్టు—వట్టు పాటి, పూనిక—పూనికి—పూన్కి. బా. (చూ, శాపము. 1.) తద్వి.—ఘ. అఘోర ప్రమాణము.

శపనము, సం. వి. అ. న, —పై.—

శపించు, సం. స. క్రి:- రూ—శాపించు, అక్రోశించు, శాసించు. (తె.)—కంకు, కంకులుపెట్టు, జోకు, తిట్టాడు, తిట్టు, సాపించు—నెపియించు.

శఫము, సం. వి. అ. పుం. 1. గుఱ్ఱములోనగు వానిగొరిసె:—విఖము; 2. చెట్టువేరు: చూ, వేరు. 1.

శఫరము, సం. వి. అ. పుం. ప్రోష్ఠి:— ఎగసిపడెడు చేఁప: చూ, మత్స్యము. 1.

శఫరి, సం. వి. ఈ. స్త్రీ. —పై —(పుల్లింగమనికొందఱు.)

శఫరాధిపము, సం. వి. అ. పుం. ఇల్లీశమను చేఁప: చూ, మత్స్యము. 1,

శబరము, అం: చూ, దేశములు. [చూ, దేశములు.

శబరాలయము, సం. వి. అ. పుం. బోయపల్లె, పక్కణము

శబరి, సం. వి. ఈ. స్త్రీ. శబరస్త్రీ: చూ, స్త్రీ.

శబరుఁడు, సం. వి. అ. పుం. 1. ఆకులుకట్టుకొని యడవియందు తిరిగెడువాఁడు: చూ, వ్యాధుఁడు. 1. 2: చూ, శివుఁడు.

శబలము, సం. వి. అ. పుం. 1. చిత్రవర్ణము: చూ, వర్ణము. 6; విణ. 2. చిత్రవర్ణముగలది: చూ, వర్ణము. 6; అం. 3, చూ, నరకవిలు

శబలి, సం.వి.ఈ.స్త్రీ.రూ-శబలి. మైలవన్నెయావు: చూ, ధేనువు.

శబళి, సం. వి. ఈ. స్త్రీ.—పై.—

శబ్దగుణము, సం. వి. అ. పుం. ఆకాశము: చూ, సురవర్త్మము,

శబ్దగ్రహము, సం. వి. అ. పుం. చెవి: చూ, శ్రోత్రము.

శబ్దదోషములు, అం: చూ, పదదోషములు—(దోషములు.)

శబ్దనుఁడు, సం.విణ. 1: చూ, రవణుఁడు. 1; 2: చూ, రవణుఁడు. 2.

శబ్దము, సం. వి. అ. పుం. 1. = సద్దుధ్వని: చూ, స్వరము. 2; తద్వి:—ఁ. (తె.) వాకొనుట-వాక్కుచ్చుట, 2. ప్రపంచము, ("చూ, స్వరము. 2"); 2. వ్యాకరణ శిక్షితమైనమాట (శబ్దముఅనఁగా ఆక్రోశింపఁబడునది. ఆస్వాదింపఁబడునది. స్పృశింపఁబడునది. ఇంద్రియములను బంధించునది. అర్థము నెఱింగించునది.) ఇడ, ఉక్తి, కల్య, కాసువు, గిర, గోవు, జ, పదము, ఫణితము-ఫణితి, భాష, భాషణము, భాషితము, ముఖము, లపనము, లపితము, వచనము—వచస్సు, వాకు-వాక్కు, వాచకము, వాచము, వాణి, వ్యాహారము, వ్యాహృతి, శంస, శ్రుతి, సంభాషణము, సంవిత్తు. (అవ్య.)- ఆఙ్, ఇ, ఋు, ఋూ, గీ. (తె.) — కరుదు—కఱచ, దబ్బు. నుడి-నుడు-నోడి, నుడికారము-నోడికారము, నుడుగు-నుడువు-నోడుగు-నోడువు, పలుకు-పల్కు, బాస. మాట, ముక్క, వాకు, సాకు, సుద్ది. తద్విశేషములు:—ఁ. అత్యర్థమధురము, అమృతవాక్కు: చూ, సాంత్వము; ౨. అనఱురము, పరిఘోషము; ౩. అబద్ధము. (తె.)—బద్దు-బద్దుర. (చూ, వితథము.); ౪. అపభ్రంశము, అపశబ్దిము, అశ్లీలము, కలాపము, గ్రామ్యము, దురాలాపము. (తె.)—చెడ్డమాట, చెనుపరి, తొచ్చియము—తొచ్చెము, వెడ, తిట్టు; ౫. అపలాపము, అపహ్నవము, అవేలము, జినాంతికము, నిహ్నవము. (తె.)—అటమట, నానుడి—నానుడు, మఱుఁగుమాట, వేను, సామెత; ౬.అరుంతుదము, మర్మస్పృక్కు; ౭. అవిస్పష్టము, మ్లిష్టము; ౮. అనులాపము, ముహుర్భాష; ౯. అతివాదము, ఉక్తి, కంటకము, కంటసము, కఠినము, కఠినోక్తి, కర్కశవాక్యము, కోపోక్తి, గజనిమీలిక, నిష్ఠురము, పరుషము, పరుషోక్తి, పారుష్యము, ప్రలాపము, రుషోక్తి, విప్రలంభము, విప్రలాపము, విరసోక్తి, విసంవాదము. (విణ.) ఉక్తము. (అవ్య.)- ఊమ్. (తె.)— ఈఅతాఅలు, కంకర, కంటకము, కంటసము, కచ్చె. కట్టెవిరుపుమాట, కరసు-కరుసు, కఱకు-కఱుకు, కల్ల, కాఱులు, కాతొడ్డెము, క్రొవ్విదము, గండ్రలు, గెంటసము, గొడ్డి, చిడిపి, తుటారము, దురుసు, పగటు, పదరు, పరుసదనము, పరుసనము, పరుసు, పలుసము, వెఱుము, పెటుకుమాట, పెడకట్టెమాట, ప్రల్లదము, బెట్టిదము, బెడిదము, బేరజీము, మొఱకు—మొట్ట. (చూ, పరుషము): ౧౦. ఆదేశము, ఆమ్నాయము, ఉపదేశము, ఓఘము, చటుచాటుని, చటువు, పరిభాష, సంగతము, సంప్రదాయము, సామము, సుప్రలాపము, స్వాంతనము, హితవచనము, హృదయంగమము. (తె.)—అచ్చికబుచ్చిక-అచ్చికబుచ్చికము, అచ్చక్కబుచ్చక్కలు — అచ్చికలు బుచ్చికలు,

బెల్లింపుమాట, మంచి, మంచిమాట; ౧౧. ఆభాషణము, ఆలాపనము, ఆలాపము, పరిభాషణము, ప్రవచనము, సంభాషణము, సంలాపము. (తె.)- నిండుమాట; ౧౨. ఉచ్చరణము, ఉచ్చారణము, ఉల్లేఖము. (తె.)— పలుకుబడి— పల్కుబడి; ౧౩. ఉచ్చైర్ఘుష్టము, ఘోషణ (తె)-బెట్టుసరి-బెట్టుసరి; ౧౪. ఉత్ప్రాసము, ఉపాలంభము, ఉల్లుంఠనము, పరిభాషణము. (తె.)- ఉల్లకుట్టు, ఉల్లసము, పాడుమాట; ౧౫. ఉత్సాదనము; ౧౬. కింవదంతి, కోహళము, జనశ్రుతి, ప్రవాదము, లోకోక్తి, వదంతి. (తె.)— ఉత్తమాట, ఓటు పలుకు, గాలిమాట, నానుడి-నానుడు-నానొడి-నానోడు, పుకారు, పొక్కిపోవడి, పొక్కు, బజాయు, బాస, సామిత-సామెత, సుబ్బు; ౧౭. (తె.)— కేరడము; ౧౮. క్లిష్టము; ౧౯. (తె.)-కోఅడము; ౨౦. కాసువు; ౨౧. కుతస్త్యము; ౨౨. కురుకుంచిత; ౨౩. గ; ౨౪. గద్గదము; ౨౫. (విణ.)- ఆఖ్యేయము, గద్యము, వాచ్యము; ౨౬. గుహ్యాభాషితము; ౨౭. (తె.)—గుటగుట; ౨౮. (తె.)—గంభెసము; ౨౯. (తె.)— గయాళము—గయ్యాళము; ౩౦. (తె.)— గద్దె పొంకము; ౩౧. గ్రస్తోక్తికిఃలు (తె.)- కొచ్చెమాట, కొతుకు—కొదుకు, గచ్చు—గ్రచ్చు, తొందఅ మాట, పదరు; ౩౨. (తె.)- చదురు; ౩౩. (తె.)- చిచ్చి-చిచ్చీ; ౩౪.(తె.)- చీవాట్లు; ౩౫. (తె.)- చెవ్వాకు; ౩౬. (తె.)- (తె.)- చివర మాట: ౩౭. వక్రోక్తికిఃలు— జిల్పము. (తె.)— ఒడ్డారము, ఒరగొడ్డియము—ఒరగొడ్డెము—ఒఅగొడ్డియము—-ఒఅగొడ్డెము—వఅగొడ్డము, కేరడము, వంకరమాట, (బ) సడుగు; ౩౮. జ్యోక్స; ౩౯; (తె.)—జిడికిరింత; ౪౦. ట; ౪౧. త. 5; ౪౨, త. 9; ౪౩. (తె.)— తియ్యము-తీయము; ౪౪. (తె.)- తొకతొక; ౪౫. (తె.)-తొక్కు-; ౪౬, (తె.)— తోడు (చూ, శపథము. 1.); ౪౭. తుంబకము. (తె.)— నంగి, నంగిమాట; ౪౮. దాయము; ౪౯. నికృతి, నిగ్రహము; ౫౦. నిదేశము. (తె.)-చెప్పుడుమాట; ౫౧. నిజము. (తె.)- నిజము; ౫౨. నిరూహము; ౫౩ (తె.)- పదరు; ౫౪. (తె.)-పల్లెమాట; ౫౫. (తె.)-పేలాపన; ౫౬. ప్రజ్ఞ. (తె.)- పగ్గియ-పగ్గె, బింకము; ౫౭. ప్రశంస; ౫౮. ప్రలాపము, స్వప్నభాషణము. (తె.)— పదరు, పయిజు, పలవరము—పలువరము, పలవరింత—పలువరింత—పలవరింపు—పలువరింపు, పలుము, పలువ, పల్లఅపులు, పల్లదము-ప్రల్లదము, ప్రేలదము (ప్రేలుడు), రజ్జు, రొంజుడు-రొండుడు-రొడ్డుడు-రొల్లు, రోజుడు, వదావళి; ౫౯. (తె.)— పలుకరింత—పల్కరింత—పలుకరింపు; ౬౦. భర్త్సనము; ౬౧. మధ్యము; ౬౨. మన్మనము; ౬౩. (తె.)- ములికి-ముల్కి-; ౬౪. (తె.)— మొక్కలము; ౬౫. (తె.)— మాట (ప్రతిజ్ఞా వచనము); ౬౬. (తె.)- లాచారీమాట; ౬౭. సంకులము; ౬౮: (చూ, వ్యంజకము. 1); ౬౯. (తె.)— వాహిని; ౭౦. (చూ, శంసనము. 1); ౭౧. (విణ.) చెప్పబడినది: అభిహితము, అవగీతము, ఆఖ్యాతము, ఇర, ఇల—ఇళ, ఉక్తము, ఉచ్చరితము, ఉదితము, ఉద్గాహితము—ఉద్గ్రాహితము, ఉల్బణము, ఉల్లాపము, ఉళతి-ఉషతి-ఉర్ష-రుళతి, కథితము, కల్యము, కాసువు, జటాజ్వాలము, జల్పితము, నిరస్తము, నిరుక్తము, ఫణితము, ప్రస్తుతము, భాషితము, యోగ్యము, లపితము, వ్యాఖ్యాతము, వ్యాహృతము, సంభాష్యము. తద్విఃలు—(౧.) వింతతోగూడిన దుర్వాక్యము:— ఉపాలంభము, ఉల్లుంఠనము, పరిభాషణము; (౨.) జల్పితము; (౩.) వివక్షితము; (౪.) శబ్దితము; (౫.) ధ్వనితము: చూ, రవణము. 1; ౭౨: చూ, సూనృతము. (“చూ, సంభాషణము”)(చూ, స్వరము. 2); ౭౩. ప్రత్యయమునకు పూర్వమందున్న శబ్దభాగ విశేషము:- అంగము; ౭౪. వ్రేళ్ల సంజ్ఞలచేత మాటలాడుట:== అక్షరముష్టిక; ౭౫. ముద్దు పలుకు:- (తె.)- అచ్చబంగారు; ౭౬. ఉసూరితము. అం. 1: చూ, ఇంద్రియార్థము-ఇంద్రియవిషయములు; 4: చూ, ప్రత్యక్షప్రమాణములు; 5: చూ, రసవదలంకారములు; 6: చూ, ప్రకృతులు.

శబ్దపతి, సం. వి. ఇ. న. చేతికట్టు: చూ, వేత్రము.

శబ్దశక్తిమూలము, అం: చూ, వ్యంజనములు.

శబ్దశక్తిమూలానురణనరూపవ్యంగము, ళ. అం: చూ, సంలక్ష్యక్రమ వ్యంగము.

శబ్దశాస్త్రము, సం. వి. అ న: చూ, వ్యాకరణము. 1.

శబ్దహీనము, అం: చూ, వాక్యదోషములు.

శబ్దాతిదేశము, పా. (ఉదా:— వాక్యము. ఒకచిట్టెలుక విచ్చల విడిగా సంచరించుచుసింగమునకునదరిపాటుననెదురుపడెను.)

శబ్దాధిష్ఠానము, సం. వి. అ. న. చెవి: చూ, శ్రోతము.

శబ్దాలంకారములు, అం: (చూ, అలంకారము 3 లో 1—2; 1-2-3-4-5-6. వీని వివరము లాయాపదములకడ జూచుకొన వలయును: చూ, యమకము. 3.) ఛేకానుప్రాసము, వృత్యనుప్రాసము, లాటానుప్రాసము, పునరుక్తవదాభాసము, యమకము, ఇందు పదయమకము, పాదయమకము, ముక్తపద గ్రస్తము, సింహావలోకనము), అంత్యనియమము, అంత్యనుప్రాసము, పునరుక్తవదాభాసము ఇత్యాది. (మఱియు):- చక్రబంధము, చాపబంధము, గోమూత్రికా బంధము, నాగబంధము, అష్టదళపద్మబంధము, షోడశదళపద్మ బంధము, మద్దలబంధము, మురజిబంధము, కంకణబంధము, సర్వతోభద్రము—సర్వతోభద్రబంధము, ఖండ్గబంధము, ఝరికా బంధము, హలబంధము, ఛత్రబంధము, గుచ్ఛబంధము, త్రయక్షరి, మత్స్యబంధము, పుష్పమాలికా బంధము, రథబంధము, గోపురబంధము, ఎకాచ్చము, సర్వలఘువు, నిరోష్ఠ్యము, నిస్తాలవ్యము, నిష్కంత్యము, నిర్దంత్యము, నిర్మూర్ధన్యము, నిరంతస్థము, నిరూష్మకము, ఏకాక్షరము, ద్వ్యక్షరము, సర్వశ్లోకయనుకము, అంతర్లాపిక, అచలజిహ్వ, అనులోమము, విలోమము (మిగతవానికి “చూ, హేతువు. 2.”)

శబ్దావధానము, అం: చూ, కళలు.

శబ్దించు, సం. అ. క్రి:- 1. ఆఘోషించు, గర్జించు, ఘోషించు,

ధ్వనించు, నాదించు, హుంకరించు. (తె. వ.): ఆఱచు—ఆరుచు—ఆఱుచు—ఆర్చు, ఉగ్గడించు, ఉలియు, ఎలుఁగించు, ఒఱలు, కరాళించు, కిచకిచకొట్టు, కీచకొట్టు, కిలకొట్టు, కిలారించు, కిలారుచు-కిలార్చు, కుట్లు, కూపెట్టు. కూయు, కెరలు, క్రందిలు-క్రందిల్లు —క్రందు, క్రేఁటు, క్రోలుచు—క్రోల్చు, గఱగఱలాడు, గీపెట్టు, గుండ్రలుకొలుపు, గోడగించు, చిటుకను—చిటుక్కను — చిటుకురను, చెలఁగు, చప్పుడించు, చుఱుకగు, జడియు, తివురు, పెళపెళయను, బిబ్బిరించు—బిబ్బరిల్లు, బెకొక్కట్టు, బొబ్బరించు, బోరుకలఁగు, బోరుకొను, ములుగు—మూలుగు—మూల్గు, మొగకట్టు, మొఱుఁగు — మొఱువు, క్రోఁగు—క్రోయు—క్రోవు, రవళించు—రవాళించు, రొదాళించు, రొప్పు, అంపిలు—అంపిల్లు, లొటలొటమను, వాఁగు, వాకొను, వాపోవు. తద్వి.—ఁ. యోధులు బొబ్బరించుఃఁ- అఱచు—ఆఱుచు—ఆర్చు, శబ్దించు; ౨. (తె.)-కిలకిలఁబలుకు, కిలకిలలాడు, కిలారించు, కీలారుచు-కిలార్చు, కెరకొట్టు; ౩. (తె.)-కేకరించు (1); ౪. (తె.)—కేకరించు (2); ౫. (తె.)-కేఁటు, క్రేఁటుకొను; ౬. (తె.)—గుండ్రలు కొలుపు, గూడ్రించు; ౭. పులికూయు. (తె.)—గోడ్రించు, గోండ్రిలు-గోండ్రిల్లు; ౮. ఎలుఁగుకూయు. (తె.)—గోండ్రించు, గోండ్రిలు—గోండ్రిల్లు, రొప్పు; ౯. (తె.)—గీపెట్టు; ౧౦. ఘుర్ఘురించు; ౧౧. ప్రతిధ్వనించు. (తె.)—ఎదురుక్రోయు, మాఱుచెలఁగు, మాఱుక్రోయు; ౧౨. (తె.)—బావురుమను; ౧౩. (తె.)—బెకబెకలాడు; ౧౪. (తె.)—ముసముసయను—ముసముసయను; ౧౫. (చూ, రొల్లు. 2.); ౧౬. (తె.)—అంతిలు—అంతిల్లు; ౧౭. (తె.)—లొట్టవేయు; ౧౮. చెప్పు, వచించు, ఉచ్చరించు, భాషించు, వచించు—వాచించు, శబ్దించు, సంభాషించు. (తె.)-అంకించు, అను, ఆడు, ఉగ్గడించు, ఎత్తు, గోడగించు, చిటుకుపాటుకుమను, చెలఁగు, చెప్పు, డాఁగురించు, తడవు, తలపెట్టు, దబ్బు, నుడుగు- —నుడువు-నొడుగు-నొడువు, పలుకరించు—పలక్కరించు, పలుకు—పల్కు, పేరుకొను—పేర్కొను, పేరుగ్రుచ్చు, బాసాడు, మందలించు, మాటాడు, ముసుకు, వక్కణించు—వక్కాణించు-వాకొను, వాక్రుచ్చు, వాపుచ్చు, తద్వి.—(ఁ) ఏదేని యొకవిషయమును, విస్తరించిచెప్పు—ప్రసంగించు; (ఁ) నిద్దురలేపిమాటాడుఃఁ — (తె.)—పలుకరించు—పల్కరించు; (౩) పిలిచిమాటాడు, (తె.)—పలుకరించు—పల్కరించు; (౪) ప్రస్తావనకు తెచ్చు—ప్రసంగించు, ప్రస్తావించు; (౫) మాటాడించు—(తె.)— పలుకరించు—పల్కరించు, మాటాడించు; (౬) వ్యతిరేకముగా సంభాషించుఃఁ (తె.)-ఎదురాడు, మాఱాడు, మాఱుపలుకుఃఁ (౭)—స్పష్టముగాచెప్పు—నిగదించు. ("చూ, హుంకరించు.")

శబ్దితము, సం. విణ. శబ్దము చేయఁబడినదిఃఁ చూ, శబ్దము. 2. తద్వి —క్రోయునదిఃఁ చూ, రవణము. 1. (చూ, శబ్దము 2.)

శమంతకము, సం. వి. అ. పుం. విష్ణుహస్తమునందలి మణిఃఁ చూ, రత్నములు.

శమథము, సం. వి. అ పుం. శాంతిఃఁ చూ, శాంతము. 1.

శమధుఁడు, సం. వి. అ. పుంఃఁ చూ, మంత్రి. 1.

శమనము, సం. వి. అ. న. 2ఃఁ చూ, శమథము; 2. రూ—శమనముఃఁ చూ, వధము.

శమనస్వస, సం. వి. బు. స్త్రీ. యమునానది. (యమునిచెల్లెలు అనికొందఱు)ఃఁ చూ, నది.

శమనుఁడు, సం. వి. అ. పుంఃఁ చూ, యముఁడు.

శమము, సం. వి. అ. పుం. రూ-శాంతి. 1ఃఁ చూ, శమథము; అం. 2ఃఁ చూ, రసస్థాయీభావములు; 3ఃఁ చూ, మానసిక పూజాకుసుమములు.

శమలము, సం. వి. అ. నఃఁ అంకచండాలము, అమేధ్యము, అవస్కరము, ఉచ్చారము, కల్కము, కిట్టము, గూథ వర్చస్కము, గూథము, ఝిల్లిక, పురీషము, మలము, వర్చస్కము, వర్చస్సు, విట్టు, విష్ఠ, విష్ఠి, శకృత్తు, శమలము, శోదనము. (తె.)-ఏరుగడము, ఏరుగు,చెంబట్టిక-చెంబట్టికి, నింకిరి, నింపిరి, పియ్యి, పీయి, పిసరు, మసటు-మస్టు, రోఁత, సలగము. తద్వి.-ఁ. పురాతనమలమునకుఃఁ చిరిక; ౨. కర్ణగూథము, కర్ణజమలము, కర్ణమలము, కర్ణవిట్టు, కర్ణ్యము, కళ్కము, తోక్మము, పింజూషము,(తె.)-గుబిలి-గులిబి-గులిమి-గుల్మి; ౩ (తె)—పుట్టు; ౪. కంకష్యము, కాచనికము, దంతమలము, పుష్పిక. (తె.)—వండ్లపాఁచి, పాఁకుడు—ప్రాఁకుడు, పాఁచి—ప్రాఁచి, బంపుఃఁ ౫ లింగమలమునకుఃఁ-పుష్పిక; ౬ఃఁ (చూ, రసనామలము); ౭. దంతమలమునకుఃఁ- పిప్పిక; ౮. దూషి—దూషిక, దూషము, అశ్రువు. (తె.)—పుసి—పుసె; ౯. మల సామాన్యముఃఁ- అత్యుషిత, కల్కము, కిట్టముఃఁ (చూ, మలములు); ౧౦. (తె)—ఒంటిమన్ను; ౧౧. (విణ) గూనము; ౧౨. (తె.)-గొట్లెనుచ్చు, నుచ్చు, పెంటిక—పెంట్రిక—పెంట్రుక, రొచ్చుఃఁ ౧౩. (తె.)—లద్ది; ౧౪. (తె.)—రెట్టఃఁ ౧౫. గ్రహణికిఃఁ- (చూ, రోగము. 1-౧౩; (ఁ) (౨)); ౧౬. పందిలోనగువాని మలమునకుఃఁ-(తె.)-గొద్ది-గొద్దియ-గొద్దె; ౧౭. గోమయమునకుఃఁ—(చూ, పిడక. ౪, ౬.)

శమాంతకుఁడు, సం. వి. అ. పుంఃఁ చూ, మన్మథుఁడు.

శమాదిషట్కము, అంఃఁ చూఃఁ సాధనచతుష్టయము.

శమాదులు, అంఃఁ- శమము, దమము, ఉపరతి, తితిక్ష, సమాధానము. క్రద్ధ (6) (చూ, శమాది షట్కము.)

శమి, సం. వి. ఈ. స్త్రీ. 1.=అగ్నిగర్భ, జంబ-జంబు-జమ్మి*ఃఁ కచరిపుఫల, కట్వాఙ్గిక, కర్కరాహ్వా, కానారి, కేశమధని, కేశహంత్రి, కేశహంత్రిఫల, గోఫెూంట, చీన,

జీవంతి, తపనతనయ, న్యగ్రోధము, మంగళ్య, వహ్నిగర్భ, శివ, శీతశివము, సక్తుఫల. (తె)—జింబ, జంబు, జిమ్మి*: తద్వి.—శమీరము. (తె.)—నేలజిమ్మి*: 2. పెసలులో నగువానిపైపొట్టు: చూ, శింబ; విణ.శి.(న్. ఈ. న్.) శమము గలవాఁడు: చూ, సహానుఁడు.

శమించు, సం. అ. క్రి.=సమయు. అడఁగు: చూ, స్రుక్కు.4.

శమితము, సం. విణ. శమించినది: చూ, శాంతము. 1.

శమిరోహుఁడు, సం. వి. అ. పుం: చూ, శివుఁడు.

శమిగర్భుఁడు, సం.వి.అ.పుం. విప్రుఁడు: చూ,స్వస్తిముఖుఁడు.

శమిధాన్యము, అం. మినుములు పెసలులోనగు కాయధాన్యములు: చూ, ధాన్యము.

శమీరము, సం. వి. అ. పుం. నేలజిమ్మి*: చూ, శమి. 1.

శమ్య, సం. వి ఆ. స్త్రీ. 1. యుగకీలకము. (తె.)—తమిరె; 2. యజ్ఞపాత్రవిశేషము : చూ, పాత్రము. 6; 3. నెమ్మె. దీపస్తంభము: చూ, స్తంభము.

శమ్యము, అం: చూ, సశబ్దక్రియలు.

శమ్యాకము, సం. వి. అ. పుం. తేల*: చూ, సువర్ణకము (శంపాకము-సంపాకము).

శయదీపము, సం.వి.అ.న.=చేదివియ. కరదీపము: చూ, దివిటి.

శయనము, సం.వి.అ.న. 1. పడక: చూ, శయ్య.1. 2. నిద్ర: చూ, స్వప్నము. 2; 3. సురతము; చూ, సంయోగము; అం. 4: చూ, శకునరహితములు.

శయనసమయము, అం. (సౌభాగ్యవిహీనము) : చూ, గ్రహసమయములు.

శయనించు, సం. అ. క్రి: రూ-శయించు. (తె.)—అత్తమిల్లు, తెండు, తెనమణు, తెన్నుండు, తేఁడు,తొంగు, తొన్నుండు, పండు, పండుకొను, పడు, పన్నుండు, పరుండు, పవడించు—పవళించు-పవ్వడించు—పవ్వళించు.

శయనీయము, సం. వి. అ. న. 1. పడక: చూ, శయ్య. 1; విణ. 2. శయనింపఁదగినది: చూ, శయ్య. 1.

శయపేటి, సం. వి. ఈ స్త్రీ. చేపెట్టె: చూ, సందుకా.

శయము, సం వి.అం.పుం. 1. చె-చెయ్యి-చేయి. పంచశాఖము, పాణి: చూ,హస్తము;2.పడక:చూ,శయ్య.1;3:చూ,సర్పము.

శయాలువు, సం. వి. అం. పుం. రూ—శయాళువు. 1. కుక్క: చూ, శునకము; 2. నక్క: చూ, సృగాలము; 3. కొండచిలువ: చూ, సర్పము; విణ. 4. నిదురపోతు: చూ, శయితుఁడు.

శయాళువు, సం. వి. అ. పుం. —పై.—

శయించు, సం. అ. క్రి: చూ, రూ-శయనించు.

శయితుఁడు, సం. విణ: శయాలువు-శయాళువు-నిద్రాణుఁడు (నిద్రాళువు), సుప్తుఁడు, స్వప్నకుఁడు-స్వప్నక్కు. (తె.)—నిదురపోతు-నిద్దురపోతు. తద్వి.—చూ, సుప్తస్యన్ముఖుఁడు.

శయువు, సర. వి. ఉ. పుం: చూ, శయాలువు. 3.

శయ్య, సం. వి. ఆ. స్త్రీ. 1.=నెజ్జు: ఆస్తరణము, ఆస్తరను, ఔశీరము,కశిపువు-కసిపువు,తల్పము, పిచండము, మందుర, శయనము-శయనీయము-శయ్యము, స్వాపము. (తె.)—ఒత్తు, తలిమము-తలివము, దడిబము-దడిమము-దడివము (దలివము), పడక-పడుక-వక్క, పరపు-వరుపు-పఱుపు—పఱుపు, పరియంకము, పలంగు, పవళింత-పవళింపు-పవ్వళింపు, పానుపు-పాన్పు, మెత్త, నెజ్జు. తద్వి.—ఁ. శయ్యపైపఱుపునకు: (తె.)—రేబ, లేపు; ౨. చిగుళ్లలోనగువానినెజ్జుకు:- ప్రస్తరము, సంస్తరము. (తె)—నెజ్జు; ౩: హంసతూలికాతల్పము. (తె)—అంచగరుల పాన్పు; ౪. (విణ) శయనింపఁదగినది: శయనీయము; ౫. మంచమునకు:—అవసక్థిక, ఆసంది-ఆసంధి, కర్ణవంశము, ఖట్ట, ఖట్టిక. ఖట్వ, నిషద్య, పరికరము, మంచము. తె. అరప, కంకటి—కంగటి, పానుపు-పాన్పు, మంచము. మంచియ-మంచె, కురంజు, తద్వి:—(ఁ.) రవమంచము. (తె.) సకినల మంచము-సకినెలమంచము; (౨.) పట్టికామంచము. (తె.) పట్టెమంచము-పట్టెమంచము-పట్టెదమంచము; (౪.)(తె.)-చప్పరమంచము; (౫.) లఘుఖట్వికకు: పర్యంకము-పల్యంకము. (తె.)— పరియంకము, పలంగు, పలకము, కుక్క, (ఇదె చిన్నమంచము): (౬.) చతుష్పథము; (౭.) మంచపు పట్టెకు: (తె.)— పట్టియ-పట్టె; (౮.) మంచపుచట్రమునకు: పట్టిక; (౯.) ఉయ్యాలమంచము-ఉయ్యెలమంచము-ఉయ్యెల మంచము; 2: చూ, విధము. 1; 3. పదగుంభనము (వచ్చిన యర్థమె రాకుండ శబ్దములు మరల మరలఁబ్రయోగించి చెప్పుట.); 4: చూ, కావ్యస్వరూపము.

శరండము, సం. వి. అ. న. 1.=సరడు. మెడనగ: చూ, హావణిక. 2 (భూషణము. 2-౬— (౩౬.); 2. తొండ: చూ, సరటము.

శరండుఁడు, సం. వి. అ. పుం. జూదరి: చూ, పందెకాఁడు.

శరగమనగుణదోషవిభాగము, అం: చూ, ప్రమేయములు.

శరగ్రహణహస్తప్రతిపాదనము, అం: చూ, ప్రమేయములు.

శరజన్ముఁడు, సం. వి. న్.పుం. తెల్లచూలి; చూ, స్కందుఁడు.

శరణము, సం. వి. అ. న. 1. రూ-శరణు, దిక్కు, చేరుగడ: చూ, సంరక్షణము; 2. రూ-శరణు. రక్షణము: చూ, సంరక్షణము; 3. ఇల్లు, చూ, సదనము; 4. చంపుడు, వధము: చూ, హింస. 1; 5. నతి: చూ, హాణిగలు.

శరణీయుఁడు, సం. విణ: అభిపన్నుఁడు, శరణ్యుఁడు (తె.)—ఎరఁగుడుకాఁడు.

శరణు, సం. వి. ఉ. న. 1: చూ, రూ-శరణము. 1; 2: చూ, రూ-శరణము. 2; 3. శరణాగతి. 4: చూ, శరణము. 5.

శరణ్యుఁడు, సం. వి. ఆ. పుం. 1. గాలి: చూ, వాయువు; విణ. 2: చూ, శరణీయుఁడు.

శరత్తు, సం. వి. ద్. స్త్రీ. రూ-శరద. 1: చూ, ఋతువులు.

(ఆశ్వయుజ కార్తీకమాసములు): చూ, మాసద్వయము; 2. ఏఁడాది: చూ, సంవత్సరము.

శరద, సం. వి. ఆ. స్త్రీ: చూ, శరత్తు.

శరధారి, సం. వి. ఇ. పుం. = సరదారు-సర్దారు: శూరుఁడు; చూ, హంవీరుఁడు.

శరధి, సం. వి. ఇ పుం. 1: చూ, సముద్రము; 2. అమ్ములపొది: చూ, బాణము 1.

శరనిధి, సం వి. ఇ. పుం.—పై.—

శరపుంఖ, సం.వి. ఆ. స్త్రీ రూ-శరపుంఖము— 1. వెంపలి*: చూ, వెంపలి; 2. తెల్ల వెంపలి*: చూ, వెంపలి.

శరపురుషీయన్యాయము, న్యా. శరమువచ్చినది, పురుషుఁడు వచ్చినాఁడు. శరమువానికిఁ దగిలినది, ఇది "ఆజ్ఞా కృపాణీయము" వంటిది

శరప్రయోగ సమయాసమయ నిరూపణము, అం: చూ, ప్రమేయములు.

శరభక్రీడ, అం: చూ, వృత్తము. 1; ("చంద్ర శ్రీచ్ఛాయను ప్రథమచరణమును, విశాల వృత్తచ్ఛాయను కడమమూఁడు చరణములున్ను నడచును.)

శరభము, సం. వి. అ. పుం. 1.= నెరబము. (ఎనిమిది కాళ్లు గలిగి సింహమును జంపెడు మృగము): చూ, నెరబము; 2. ఒంటెపిల్ల, కరభము: చూ, శృంఖలకము (లొట్టిపిట్ట.)

శరభలీలము, అం: చూ, జన్యతాళములు,

శరభుఁడు, సం. వి. అ. పుం. శరభుఁడను కోఁతి: చూ, వానరము.

శరము, సం. వి.అ. న. 1=సరుదు—సరము: చూ, బాణము.1; 2 తెల్లి*: చూ, తృణము. 1; 3. నీరు: చూ, సలిలము; 4 మీఁది పెరుఁగు (అడుగు పెరుఁగు ద్రప్పము, నడిమి పెరుఁగు ఘనము, మీఁది పెరుఁగు శరము:) చూ, స్తన్యము: 5: అతిశరము, ఇక్షుగంధ, ఇక్షురంక, క్షీరము, గంధోత్కట, పోటగళము, భద్రముంజము, ముంజేక్షువు. (తె;) కాకివెధురు, కుందుతెల్లా*. (చూ, తృణము. 1.)

శరమోచనప్రకారము, అం: చూ, ప్రమేయములు.

శరవ్యము, సం. వి. అ. న. గుఱి: చూ, లక్ష్యము. 1.

శరవ్యాపారయోగ్య తిథివారాది వివరణము, అం: చూ, ప్రమేయములు.

శరాఫల, సం. వి. ఆ. స్త్రీ: చూ, శ్రీతాళము*.

శరాభ్యాసము, సం. వి.అ. పుం. విలువిద్యనేర్చుట:వుపాసనము.

శరభ్యాసోచితమాసోపన్యాసము, అం: చూ, ప్రమేయములు.

శరారి, సం. వి. ఇ. స్త్రీ. 1. ఆటి—ఆడి—ఆతి, పిప్పలము. (తె.)-ఆడెలు-ఆదేలు, బాతు-బాతువు. తద్వి:—ఁ. (తె.)-అడవిబాతు, కాకిబాతు; ఁ. (తె.)-గూడబాతు.

శరారువు, సం. విణ. 1. చంపునది: చూ, హింస్ర. 2; 2. చంపు స్వభావము గలవాఁడు: చూ, హింసకుఁడు.

శరావతి, సం. వి. ఈ. స్త్రీ. ఒకానొకనది: చూ, నది.

శరావము, సం.వి.అ.పుం.న.=సావ.మూఁకుడు:చూ,పాత్రము.6.

శరాశరాసనగ్రహణ సౌర్వావర్య సూచనము, అం: చూ, ప్రమేయములు.

శరాసనము, సం. వి. అ. న. రూ—శరావాసము–శరాసము, విల్లు, ధనుస్సు: చూ, బాణము. 1.

శరీరంవ్యాధిమందిరమ్, న్యా. (స్పష్టము.)

శరీరము, సం. వి. అ. న. (నశించునది) 1. అంగకము అంకము, అంగము, అజిరము, అపహ్నవము, అవతారము, అకారము, ఆకృతి, ఆత్మ, ఉత్సేధము, ఓ, కరణము, కర్మ, కలాపము, కళేబరము, కాయము, కుటి, కుడి, కులము, కులాయము, కోశము, క్షత్రము, క్షిపణ్యువు, క్షేత్రము, ఖగము, గాత్రము, చుకము, తనువు, దేహము, ధామము, పంజరము, పురము, భూతాత్మము, మూర్తి, రథము, వపువు, వర్ష్మము, విగ్రహము, సంహాననము, స్కంధము. (తె)— ఒడలు–ఒళ్లు, ఓలము, నెమ్మయి–నెమ్మేను, పై, బొంది, మయి–మెయి–మే–మేను–మై. తద్వి—ఁ. కోమలశరీరమునకు:– అంగము; ఁ. దిగంబర దేహమునకు:— (తె.)— బరిమేను; ఁ: చూ, ౫. 11; ఴ. బేతాళము; ఁ: (చూ, పిండము. 7); ఁ: (చూ, అంగి. 2); ఁ: (చూ, శల్యము. 1); ఁ: (చూ, ఎముకలగూఁడు); ఁ: చూ, కండరములు); ౧౦: చూ, సంధి. 7. విణ; ౧౧. శరీరసంబంధమైనది:—అంగీయము, అంగ్యము, 14; అం. 2: చూ, దేహము. 3; 3: చూ, దేహము. 4.

శరీరశాస్త్రము, అం: చూ, శాస్త్రములు.

శరీరమాద్యంఖలు ధర్మసాధనమ్, లో. దేహము ధర్మములను సాధించువానిలో మొదటిది. "ఉదా. "శరీరమాద్యంఖలు ధర్మసాధన"మ్మని ప్రాజ్ఞులవక్కాణింతురు" (నీతిచంద్రిక.)

శరీరములు, అం. స్థూలము. సూక్ష్మము. (2.)

శరీరి, సం. వి. న్. పుం. 1. జంతువు: చూ, సత్వము. 10; విణ. 2. శరీరముకలవాఁడు: దేహి, జంతువు, జగత్తు (న్ను) వు, జన్మి. (తె.)— మయితాలుపు–మెయితాలుపు-మేతాలుపు-మేనుతాలుపు-మైతాలుపు. తద్వి:—ఁ. అల్పతనువు, కిరాతుఁడు, పుళ్ని. (తె.)— అలివిరి-అల్పిరి; ఁ. పరివారము—పరీవారము; ఁ: (చూ, ప్రాణి. 1); ఴ: చూ, హంసుఁడు. 2.

శరీరిశరీరసంబంధము, అం: చూ, సంబంధములు.

శర్కర, సం. వి. ఆ. స్త్రీ. 1. = చక్కెర, (రూ-శర్కరము-శర్కరిలము-శర్కరావంతము-శార్కరము-శార్కరిలము.) ఖండము, ఖేటము, గుడశర్కర, గుడోద్భవ, పంచసారము, మత్స్యండి-మత్స్యంది, మాధవి, రసాల, సికత, సితసికత. (తె.)- ఇసుకపులకండము, కండ, కండచక్కెర, కలకండ-కల్కండ, చక్కీపంచదార, చక్కెర, నవాతు: పంచదార, పటికబెల్లము, పులకండము-పులుకండము, పులోజు, బాతు, తద్వి:—ఁ. కఠిన, ఖండజము, గండోలము, గుడము, గులము, గూడము, స్వాదువు. (తె.)- అచ్చు, చెఱకడము, బెల్లము; ఁ. (తె.)- మంచిబెల్లము; ఁ. పణీదము, పాకము, (తె.)- పాగు; ఴ. (తె.)- తాటిబెల్లము; ౫. (తె.)- పెద్దాపురి; ౬. మహాశ్వేత, మధుజ; ఁ. (తె.)- కరుగు-కరువు,

పోఁతఅచ్చు: ఁ. (తె.)- చీనాపంచదార, సీనా; 2. మొరప నేల: చూ, భూమి. 1-ఁ-౨; 3. (తె.)— పెంకు, పెంచి-పెంచిక—పెంచు, ఓడుబిల్ల. తద్వి:—బంగాళాపెంకు; 4. వ్రయ్య: చూ, శకలము 4; 5. తెవులువగ: చూ, రోగము. 1.

శర్క-రాంకము, సం. వి. అ. పుం. 1. (తె.)— కమ్మనిమ్మ, తియ్యనిమ్మ*. తద్వి:—ఁ. ఐరావతము. పారేవతము. రుద్రాక్షము, వైవతకము. (తె)- ఈద, ఎఱ్ఱకిత్తలి; ౨. చక్రవాకము-ప్రియము, నారంగము, సుగంధము. (తె.)— కంచెయీడ; ౩. ఖారీభము, మహాపారేవతము, సువర్ణపారేవతము. (తె.)— పెద్దయీడ; ౪. (తె.)—చిట్టీడ; ౫. కమల. కమలాఫలము, నాదేయి. (తె.)— కమలాపండు, కిత్తలి; ౬. కిమ్మీరము, నాదేయి. (తె.)— నారదబ్బ: ౭. (తె.)— కోలదబ్బ; ౮. (తె.)— దూదిదబ్బ: ౯: (చూ, దబ్బ. 4); ౧౦. (తె.)— బత్తాయి, బత్తాయినారింజ; ౧౧. అధివాసము, ఐరావణము—ఐరావతము, కంటకి, కర్మి, కిమీరము—కిర్మీరము, కిర్మీరత్వక్కు, గంధపత్రము, గంధాఢ్యము, గోధూమము, గోరక్ష—చక్రాధివాసి, చోళకి, తిలభావి, దంతశఠము, నాదేయి, నాగరంగము—నారంగము, నారదము, భూమిజంబుక. (తె.)—నారింజ; ౧౨. నిమ్మకు:— వక్త్రశోధనము. తద్వి—వెట్టినిమ్మ. (చూ, నిమ్మ.)

శర్క-రిలము, సం. విణ. మొరపనేల: చూ, శర్కర. 2.

శర్ధనము, సం.వి.అ.న.అపానవాయువువిడుచుట:చూ, వాయువు.

శర్ధించు, సం. అ. క్రి. 1. అపానవాయువు విడుచు; వా. 2: చూ, విష్ఠించు.

శర్మ, సం. వి. న్. పుం. రూ-శర్మము. బ్రాహ్మణుల పట్టపుఁబేరు "విష్ణుశర్మ" (వర్మ=క్షత్రియుల పట్టపుఁబేరు; గుప్త=వైశ్యులపట్టపుఁబేరు, దాస = శూద్రులపట్టపుఁబేరు.)

శర్మము, సం. వి. న్. న. సంతోషము: చూ, హ్లాదనము; పుం. 2: చూ, శర్మ; విణ. 3. సంతోషముకలది: చూ, హ్లాదనము.

శర్వరి, సం. వి. ఈ స్త్రీ. 1. రూ-శార్వరి. శ్యామ, సంధ్యారాత్రి: చూ, రాత్రి.1; 2.పసుపు:చూ,వర్ణము.6; 3.ఆఁడుది:చూ,స్త్రీ.

శర్వాణి, సం. వి. ఈ. స్త్రీ: చూ. పార్వతి. 1.

శర్వుఁడు, సం. వి. అ. పుం: చూ, శివుఁడు. 1.

శలకము, సం. వి. అ. పుం. = చెలగము: చూ, సాలెపురుగు.

శలభము, సం. వి. అ. పుం. చీరకము, పతంగము. (తె.)— మిడత—మిడుత. తద్వి:—ఁ. (తె.)— ఆకుపురుగు, ఆకుమిడుత; ౨. త్రిశంకువు. (తె)— దివ్వార్పుపులుఁగు-దివ్వాఅపుఁబ్రువ్వు-దివ్వెయార్పు(దీనినేమిడుతఅని కొందఱు); 3. (తె.)- వెదురుమిడుత.

శలము, సం. వి. అ. పుం. న. = సెల. 1. ఏదుపందిముల్లు: చూ, సితాగ్రము; పుం. 2. ఏదుపంది: చూ, సూకరము.

శలలము, సం. వి. అ.న. 1:చూ,శలము. 1;పుం.2:చూ,శలము 2.

శలవి,సం.వి.ఈ.స్త్రీ.1:చూ,శలము.1;న్.పుం.2:చూ,శలము.2.

శలాక, సం. వి. ఆ. స్త్రీ. 1.= సలాక. 1. గొడుగులోనగువాని కమ్మి: చూ, వంశాంశము; 2. వీణలోనగువాని వాయించెడుకొడుపు: నఖము,పరివాదము-పరీవాదము,శారిక. (తె.)— కొడుపు, గోరు, సుడిగోరు. (చూ. నఖము): 2= సలాక, అంజనశలాక, ఏషణి-ఏషణిక, శల్యము. (తె.) — కడ్డి-కడ్డీ, కోపు, గసిక, పాళము-పాళా; వాగఱు, సలాక. తద్వి.—ఁ. (తె.)-క్ష్వేద; ౨. (తె)—గజము; 4: చూ. బాణము. 1; 5. ఎముక: చూ, శల్యము. 1; 6.= సలుగు. ఏదుపంది: చూ, సూకరము; 7. మంగ*: చూ, శ్వసనము,

శలాటువు, సం. వి. ఉ. పుం. 1. ఒకానొక వేరు: చూ, వేరు. 1; విణ. 2. పండనిది (కాయ) (తె.)—అలము, కాయ, పచ్చికాయ. తద్వి.—ఁ. (తె.)-దోరకాయ; ౨. (తె.)— పసరుగాయ; ౩. (తె.)-పడుగాయ; ౪. ఔరకము, జాలకము, బాలశలాటువు. (తె.)—అలము, కసుగాయ, కసురు, పిందపిందియ-పిందె, పచ్చికాయ, పూఁబిందియ-పూఁబిందె, పూప, లేఁతకాయ; ౫. (తె.)-కుక్కమూతిపిందె; ౬:(చూ, ఫలము, 1); ౭: (చూ. ఫలములు.)

శలుఁడు, సం. వి. అ. పుం: అస్థివిగ్రహుఁడు, తుండి, నంది, నందీశ్వరుఁడు, నాడీదేహుఁడు, భృంగి, భృంగిరిటుఁడు, భృంగీశ్వరుఁడు.

శల్క-ము, సం. వి. అ. న. 1.=చక్క-. తునుక: చూ, శకలము. 4; 2: చూ. నార, 1-2-3-4.(చూ, బెరడు; చూ, వల్కలము: చూ, శకలము. 1-2); 3. చేఁప పొలసు; చూ, ఖుక్తము. 2.

శల్మలి, సం.వి.ఇ. పుం స్త్రీ. రూ-శాల్మలి. 1: చూ, నరకములు; 2. బూరుగు*: చూ, రూ-శాల్మలి. 1; 3. రూ-శాల్మలి. ఒక ద్వీపము: చూ, లంక. 1.

శల్యకము, సం. వి. అ. పుం. ఆకువ: చూ, సూకరము.

శల్యకాష్ఠము, సం. వి. అ. న. = నెలకట్టె, బాణము: చూ, హేతి. 4. (బాణము. 1.)

శల్యపంజరము, సం. వి. అ. పుం: చూ, ఎముకలగూఁడు.

శల్యపర్వము, అం: చూ, పర్వములు. 2.

శల్యము, సం. వి. అ. న. 1; అస్థి, ఱా, కీకసము, కుల్యము, భవ్యము, శలాక. (తె.)—ఎమికె—ఎముక—ఎమ్మిక—ఎమ్మ, ఎఱక, దుమ్ము, నెమ్ము, బొమిక, బోఁకె, మక్క-మకెక్క, ముడును. తద్వి.-ఁ. అళి, శంఖము. (తె.)-నొసటియెముక; ౨. కందళము, కపాలము, కరంకము, కరోటము-కరోటి- (కరోటీ), కర్పరము—ఖర్పరము, కోలము, ఖుక్తి. (తె.)—కబ్బెర, కప్పెర, చిప్ప, తలపాలా, పించు, పుచ్చి—పుచ్చియ—పుచ్చె, పునుక—పున్క, పుఱియ—పుట్టీయ-పుట్టె, పెంకు, పెంచి—పెంచిక—పెంచు, పెరక, బుట్ట బొంకి, బొచ్చి, బోఁకి, బోలె; ౩. కపికందుకము, మస్థికాస్థి, శిరోస్థి; ౪. (తె.)—కొంకి, మెడకొంకి; ౫. (తె.)—(చూ, కొంకి. 4); ౬. (చూ, ఎముకలగూఁడు; ౭. కోరకము, సంధి:—(తె.) —అతుకు, ఇండె, ఎముకకీలు, కీలు, టంకపుపొడి, పూస, మాటు. (వస్తువుల యొక్క రంధ్రముల అతుకునందును వర్తించును); ౮. (తె.)—చిప్ప, మోఁకాలిచిప్ప; ౯. జిత్రువు; ౧౦ (చూ, వెన్నెముక); ౧౧:చూ, పర్శుక; ౧౨. (చూ, మహాశంఖము); ౧౩. (చూ, ముడును); ౧౪. త్రికము. (తె.)—టికము-తికము, ముచ్చ, ముడుసు,

ముడ్డిపూస; ౧౫. (తె.)-ముకుదూలము—ముక్కుదూలము, ముక్కుకంబము; ౧౬ చూ, వలయము; ౧౭. అంత శ్శల్యము. (తె.)—అక్కుగొట్టు, ఇత్యాది; 2: చూ, శల్య కాష్ఠము, 3. = సలాకః చూ, శలాక, 3; 4: చూ, విసము. 1; పుం. న. 5. = నెల్లుఁడు-చిల్ల-చీల--సీల-నెల, బాణపు ములికి (లేక) మేకు, వసిః చూ, శూలము; 6. చిల్లకోలః చూ, సర్వల (చూ, బాణము. 1); పుం. 7. ఏదుపంది, ముండ్లపంది-ములుపంది: చూ, సూకరము; 8 మంగ*: చూ, శ్వసనము; 9. దోసముః చూ, వృజినము; అం. 10: చూ, తంత్రములు.

శల్యములు, అంః చూ, ధాతువులు.

శల్యాంగారము, అంః చూ, అంగారములు.

శల్యుఁడు, సం. వి. అ. పుం ఒకరాజుః చూ, రాజు. 1.

శల్లకి, సం వి. ఈ. స్త్రీ. 1. ఏదుపందిః చూ, సూకరము; 2. ఆందుగు*: చూ, రూ-సల్లకి.

శవజాగరణ న్యాయము, న్యా. (స్పష్టము.)

శవము, సం. వి. అ. న. 1, నీరుః చూ, సలిలము; పుం. న. 2. = సబము, కటము, కుణపము, కుణపి, కుముదము, క్షితివర్ధనము, పూయము, స్థౌగము. (తె.)—పీనుఁగు-పీన్గు, బడుగు, సపము-సబము—సబరము. తద్వి.—౧. మృత జీవుఁడు; ౨. జీవన్మృతుఁడు; ౩. జీవచ్ఛవము; ౪. ఆకారుఁడు, పరాసువు, పరేతుఁడు, ప్రమీతుఁడు, ప్రాప్తపంచత్వుఁడు, ప్రేతుఁడు, మృతుఁడు, సంస్థితుఁడు. (తె.)—చనిపోయినవాఁడు.

శవయానము, సం. వి అ. పుం. అంకశయ్య, అంతశయ్య, ఆసంది, ఖట్టి-ఖట్టిక, ఖటువు. కాష్ఠమల్లము, ఖాచి, ఖాటము, ఖాటి, వారుశము, శవవాహనము. (తె.)—కంపరము, కటుగు-కటువు, పాడె, బడియ-బడె. తద్వి.--మృతినొందిన సన్న్యాసులను తీసికొనిపోయెడి వాహనమునకుః—బ్రహ్మ రథము. (చూ, మృతశయ్య.)

శవవాహనము, సం. వి. అ. పుం.—పై.—

శవోద్వర్తన న్యాయము, న్యా. "పీనుఁగునకు నలుఁగుపెట్టుట" "పీనుఁగునకుఁ జేసిన జాతర" అని ఆంధ్రభాషీయము.

శశకపింజలన్యాయము, న్యా. కుందేలువలె భయపడున దనుట.

శశకము, సం. వి. అ. పుంః చూ, రూ—శశము. 1.

శశజాతి, అం; చూ, అంతరజాతిత్రయము.

శశధరుఁడు, సం. వి. అ, పుం. శశిః చూ, హిమాంశువు.

శశము, సం. వి. అ. పుం. 1:- రూ-శశకము. (తె.)-కుందెలు-కుందేలు, చెవులపిల్లి, చెవులపోతు; 2. బోళముః చూ, సౌరభము. 3; 3ః చూ, లొద్దుగు*.

శశవిషాణన్యాయము, న్యా. చెవులపిల్లికి కొమ్ములేదనురీతి. "కుందేటికొమ్ము" "గగనారవిందము" వంటిది.

శశవిషాణము, జా. లేనిది. "దేశాంతరమందున్న నాఁటి నాకుశలమో శశవిషాణము" (నీతిచంద్రిక-విగ్రహము) "శశవిషాణంబు దీర్ఘమై" (కవికర్ణరసాయనము.)

శశశృంగము, సం. వి. అ, న. (తె.)— కుందెన కొమ్ము, కుందేటికొమ్ము.

శశాంకుఁడు, సం. వి. అ. పుంః చూ, శశధరుఁడు.

శశాదనము, సం. వి. అ. పుం. (కుందేటిని భక్షించునది) దేగఃచూ, శ్యేనము.

శశి, సం. వి. న్ఁ: పుంః చూ, శశధరుఁడు.

శశికళ, వా. సం. వి. అ. స్త్రీ. చంద్రకళ. (తె.)—నెలతనియ, నెలపాలు, నెలవీసము. (చంద్రకళలు, హిమాంశువు.)

శశిబిందువు, అంః చూ; మహారాజులు.

శశివదన, అంః చూ,వృత్తము. 1. (ఒకనగణముఒకయగణము. 6వ ఛందస్సు.)

శశోర్ణము, సం. వి. అ. న. కుందేటి త్రుప్పుకంబళిః చూ, రల్లకము (కుందేటి వెండ్రుక అని కొందఱు.)

శశ్వత్తు, సం. అవ్యఃఅభిష్ణము-అభీష్ణము, అసకృత్తు, ఆజ్, పునఃపునఃముహుఃముహుర్. (తె.)-అరముడి, అఱిముఱి, చీటికి మాటికి - పలుమరు—పలుమఱు—పలుమారు—పలుమాఱు—పల్మరు—పల్మఱు—పల్మారు-పల్మాఱు, మాటికి, మాటి మాటికి, మాఱు, వేమరు—వేమఱు-వేమారు-వేమాఱు-సారె-సారెకు, సారెసారెకు. (ఇవి ముహుర్ముహుర్ధకమందును, అసకృదర్థక మందునుఁగూడఁ జెల్లును.) (చూ, వెండియు); 2. ఎల్లప్పుడు, సదాఃచూ, సతము. 2; 3 మఱియుఃచూ, వెండియు; 4: చూ. వెంబడి. 1.

శష్కులి, సం. వి. ఈ. స్త్రీ. 1.=చక్కిలముఃచూ, భక్ష్యముఃః 2. బయటిచెవిఃచూ, శ్రోత్రము.

శష్పము, సం.వి అ. న. 1. లేఁతకసవు*ఃచూ, తృణము.1; 2. శాంభవి, నల్లగటీక*ఃచూ, తృణము. 1; పుం. 3. అప్పటప్పటికి వికసించెడు బుద్ధియొక్కహాని, ప్రతిభాహానిఃచూ, హాని. 2; వా. వి. అ. న. 4. స్త్రీపురుషుల గురుల చుట్టునంటియుండు వెండ్రుకలుఃచూ, వెండ్రుక. 1.

శసవము, సం వి. అ. న. యజ్ఞమునందలి పశువధము. రూ—శమనము, పరంపరాకము, ప్రోక్షణము.

శస్తము, సం. వి. అ. న. 1. మేలుఃచూ, శుభము. 1; విణ. 2. శుభకరమైనదిఃచూ, శుభము. 1; 3. = సిస్తు. స్తుతింపఁబడినదిఃచూ, స్తోత్రము; 4. శ్రేష్ఠమైనదిఃచూ, శ్రైష్ఠము.

శస్త్రకారుఁడు, సం. విణఃచూ, కుఠారువు. 2.

శస్త్రమార్జకుఁడు, సం. వి. అ. పుం. (రూ—శస్త్రమార్జుఁడు.) ఆయుధములు కడుగువాఁడుఃచూ, సానలవాఁడు.

శస్త్రమార్జుఁడు, —పై.—

శస్త్రము, సం. వి. అ. న. 1. అస్త్రముఃచూ, బాణము. 1; 2. ఇనుముఃచూ, లోహము. 1.

శస్త్రములు, అం. ఇ. వి. 47:-సత్యవంతము, సత్యకీర్తి, దృష్టి, రభసము, ప్రతిహారతరము, పరాఙ్ముఖము, అవాఙ్ముఖము, లక్షవిషమము, దృఢనాభము, సునాభము, దక్షము. శతవక్త్రము, దశశీర్షము, శతోదరము, పద్మనాభము, మహానాభము, సునాభకము, దుందునాభము, జ్యోతిషము తృళనము, నైరాశ్యము, విమలము, యోగంధరము, హరిద్రము, దైత్యము, ప్రశమనము, శుచిర్బాహువు, మహాబాహువు,

నిష్కులి, విరుచి, సార్చిర్మాలి, ధృతిర్మాలి, వృత్తిమంతము, పితృసౌమనసము, విధూతము, మకరము, కరవీరకనము, ధనధాన్యము, కామరూపము, కామరుచి, మోహనము, మారణము, జృంభకము, సర్వనాభము, సంతానము, వరణము, రుచిరము. (ఈ శత్రములును అస్త్రములును కామరూపములనియు భృశాశ్వుని పుత్రులనియు శ్రీమద్రామాయణము బాలకాండములో విశ్వామిత్రముని శ్రీరామచంద్రునకు ఉపదేశించినట్లు చెప్పియున్నది.) (చూ, బాణము. 1: చూ, అస్త్రములు: చూ, ముప్పది రెండాయుధములు: చూ, ఉపవిద్యలు)

శత్రుశ్లోకము, అం: చూ, నిహీనతానములు (తానములు)

శస్త్రాజీవుఁడు, సం. విణ. ఆయుధములచేత బ్రదుకువాఁడు: ఆయుధికుఁడు, ఆయుధీయుఁడు, కాండపృష్ఠుఁడు, కాండస్పృష్ఠుఁడు, స్పృష్టకాండుఁడు. తద్వి:—శస్త్రి.

శస్త్రి, సం. వి. ఈ. స్త్రీ. 1. చురకత్తి: చూ, రిష్టి. 2 (బాణము. 1): 2. మాదిగకత్తి: చూ, రిష్టి. 2; విణ. 3. శస్త్రమునుధరించువాఁడు: చూ, శస్త్రాజీవుఁడు.

శా

శాంకరము, సం. వి. అ. పుం. ఎద్దు: చూ, వృషభము. 1.

శాంఖికుఁడు, సం. వి. అ. పుం. 1 =సంకులవాఁడు. (సం.)—కాంబవికుఁడు, జంగముఁడు (అని కొందఱు); శంఖమునూఁదువాఁడు.

శాండిల్య, అం: చూ, గోత్రము. 13.

శాండిల్యము, సం. వి. అ. పుం. 1. మారేడు*: చూ, శ్రీఫలము; అం. 2: చూ, కల్పసూత్రము.

శాండిల్యుఁడు, సం. వి. అ. పుం. 1. శాండిల్యమునిః చూ, సన్న్యాసి; అం. 2: చూ, శాస్త్రప్రవర్తకులు.

శాంత, అం: చూ, సంచారీభావమునఁ బుట్టిన దృష్టులు.

శాంతనవుఁడు, సం. వి. అ. పుం. కౌణపదంతుఁడు, గంగాజుఁడు, గంగాపుత్రుఁడు, గంగాసుతుఁడు, గాంగేయుఁడు, గాంగుఁడు, గాంగాయని, గాందినీసుతుఁడు, దేవవ్రతుఁడు, పురావసువు, భీష్ముఁడు, స్వేచ్ఛామృత్యువు.

శాంతము, సం. వి. అ. పుం. 1. శాంతరసము: రసములు; 2. ఉపశమము, ఉపశాంతి, క్షమ, క్షమ, క్షి, క్షింతి, ప్రశాంతి, మర్షము, విస్రబ్ధము, శమ్, శమథము, శమనము, శమము, శాంతి, శామనము, సహనము, సహము. (తె.)— అడకర, ఓపిక, ఓపు, ఓరిమి, ఓరుపు-ఓర్పు, కుదిరిక, డిందుపాటు, తాలిమి-తాల్మి—(తాళిమి), తాళిక, తెఱపు, నిమ్మళము, నిమ్మళి, నెమ్మది, పటిమ మెత్తన, సయిఁపు—సైఁపు, సయిఁపుడు-సైఁపుడు, సయిరణ-సైరణ; విణ. 3. శమించినదిः— శమితము, శాంతము; తద్వి.-క్షమము. (తె.)—తాళిక; అం. 4: చూ, రసదృష్టులు; 5: చూ, వేశావ్యుపాంగములు. పా. 6. దీని ఉపమానము:— ధర్మరాజు.

శాంతములేనిచదువు, అం: చూ, నిరర్థకములు.

శాంతారము, సం. వి. అ. పుం. ఒకరకము చెఱుకు*: చూ, సుకుమారము. 1.

శాంతి, సం. వి. ఇ. స్త్రీ. 1. కామక్రోధాది రాహిత్యము: చూ, శాంతము. 2; అం. 2: చూ, ప-రి-హీనతానములు (చూ, తానములు, సర్వతానములు); పా. 3. దీని ఉపమానము:-భూమి; వా. బ. 4. శాంతులు:— గ్రహశాంతి, నక్షత్రశాంతి, గృధ్రశాంతి మొదలగునవి; విణ 5. ముగిసినదిः చూ, సమాప్తము.

శాంతించు, సం. అ. క్రి. సహించు. (తె.)-ఱఁటు, తాళికయగు, తాళు. తాళుకొను, సంచు-సయిఁచు-సైఁచు.

శాంతిపర్వము, అం: చూ, పర్వములు. 2.

శాంతుఁడు, సం. విణ: చూ, సహనుఁడు.

శాంబరి, సం. వి. ఈ. స్త్రీ. 1. మాయ. (ఇంద్రజాలాదులు): చూ, మాయము. 1; 2. రతీదేవి, మన్మథునిభార్యः చూ, సహధర్మిణి (భార్య. 1—౪౭.)

శాంభవి, సం. వి. ఈ. స్త్రీ. 1: చూ, పార్వతి. 1; 2. శష్పము. నల్లగటిక*: చూ, తృణము. 1; అం. 3: చూ, ముద్రలు.

శాంభవీయము, అం: చూ, కల్పసూత్రము.

శాకకారుఁడు, సం. వి. అ, పుం. కూరలమ్మువాఁడు: కటంపకుఁడు—కటంబకుఁడు.

శాకటము, సం. వి. అ. పుం. 1. బండియెద్దుः చూ, వృషభము, 1; విణ. 2. బండిది. (బండిచే మోయఁదగినది) బరువుः ఆచితము, (తె.) బండిబరువు.

శాకటికన్యాయము, న్యా. మూర్ఖులు పట్టినపట్టు విడువరనుట.

శాకద్వీపము, అం: చూ, ద్వీపములు.

శాకబిల్వకము, సం. వి. అ. పుం. వంగ*: చూ,వార్తాకము.

శాకము, సం. వి. అ. న. 1. కూరः (చూ, వ్యంజనము. 1.): తద్వి.— (౧. కడంబము—కదంబము. కలంబము: ౨. కట్వరము; ౩. వ్యంజనము; ౪. శిగ్రువు; ౫. కుకురము; ౬. సితావరము; ౭. హరితకము; (తె)-కూర, కూరకాడ, కూరనార; తద్వి.— ౧. (తె)— కలగూర; ౨. (తె.)- కలగలపు-కలగల్పు, కలుసుఁగూర; ౩. (తె.)- తియ్యఁగూర; ౪. అనుపానము; ౫. కుకుభ, రాగిణి (చూ, మారిషము): ౬. జామాత; ౭. (తె.)- అలము, కూర; ౮. పుక్క-క్క. నాడి. (తె.)-కూరకాడ; ౧౦. ఈనెకుः శిర-సిర ౧౧. చూ, ఇగురుకూరः (చూ, పొరక. 2). పుం. 2.= చేఁకు, పెద్ద చేఁకుమానుకు*; చూ, శాకోటము; 3. చిఱుచేఁకు*: చూ, హంజిక; 4= చేఁకు. చేఁకుదీవిः చూ, లంక. 1; వా. 5: (తె.)—తాలింపు; 6: చూ, శక్తి. 1.

శాకాయవాస్యాత్, లవణాయవాస్యాత్, న్యా.కూరకాఁఉప్పునకాఁ

శాకిని, సం. వి. ఈ. స్త్రీ. 1. ఒకానొక పిశాచస్త్రీः చూ, సోఁకుడు. 1; 2. పెరుఁగుతోఁటకూర*. చూ, మారిషము. తద్వి.—౧. కొయ్య తోఁటకూరకు.- విష్ణుశాఖము; ౨. ఎఱ్ఱతోఁటకూరకు—గుంజరి-గుజ్జరి-గుర్జరి,గుడకరి, రాగిణి*.

శాకునము, సం. వి. అ. పుం. 1. శకునశాస్త్రముः చూ, శాస్త్రములు; విణ 2. శకునసంబంధమైనది.

శాకునికుఁడు, సం.వి.అ.పుం.జీవాంతకుఁడు:చూ, వేఁటకాఁడు.
శాకోటము, సం, వి. అ. పుం; రూ-శాఖోటము, ఆపంచనఖము, కుష్ఠఘ్నము, కైశిక్యము, క్షీరనాశకము—క్షీరనాశము, ఖర చ్ఛదము, గంధమూలఘ్నము, గవాక్షి, గృహద్రుమము, ఘూకావాసము, పాలితము, వరదారువు. (తె.)—పెద్ద చేఁకుర్మాను, సిందురము. ("చూ, హంజిక"); తద్వి.—౧. చేఁకునకు: (చూ, సర్వతోభద్ర); ౨. పాలచేఁకునకు; (చూ, సర్వతోభద్ర); ౩. చిఱుచేఁకునకు: (చూ, హంజిక); ౪. గుమ్ముడుకు: (చూ, సర్వతోభద్ర.)*.
శాక్కరము, సం- వి. అ. పుం. ఎద్దు: చూ, వృషభము. 1.
శాక్తము, అం: చూ. మతములు.
శాక్తవ్యాకరణము, అం: చూ, వ్యాకరణములు.
శాక్తికుఁడు, సం. వి. అ. పుం: రూ-శక్త్యాయుధమును ధరించిన వాఁడు: రూ-శాక్తికుఁడు.
శాక్తీకుఁడు, సం. వి. అ. పుం: చూ, రూ-శాక్తికుఁడు.
శాక్తుఁడు, సం. వి. అ. పుం. శక్తిమతప్రవర్తకుఁడు.
శాక్తేయబ్రాహ్మణులు, అం: చూ, బ్రాహ్మణులు. (శైవబ్రాహ్మణులలో నొక తెగ. ఋగ్యజుస్సామశాఖ ప్రవర్తకులై ఆశ్వలాయన కాత్యాయనాపస్తంబాది సూత్రములకుఁ జెందినవారు. తంత్రోపాసకులు. "సర్వంశక్తి మయంజగత్." అను శక్తియందు సృష్ట్యాదికర్తృత్వమును స్థాపించి అర్ధనారీశ్వరుఁడగు శివునియందలి శక్త్యంశమును విశేషము విశ్వసించి వామాచారసంప్రదాయము నవలంబించియున్నవారు): చూ, శైవబ్రాహ్మణులు.)
శాక్యముని, సం.వి.ఇ.పుం.శాక్యబుద్ధదేవుఁడు;చూ.బుద్ధుఁడు.1.
శాక్యసింహుఁడు, సం. వి. అ. పుం. —పై.—
శాఖ, సం. వి. ఆ. స్త్రీ. 1. కీర్మి, ప్రకాండము, ప్రలంబము, లత, విటపము, శిఖ (తె)-కొమ-కొమ్మ-కొమ్మ, మండ, లేట. తద్వి. ౧. శాఖ,స్కంధశాఖ. (తె.)-కవట,పెద్దకొమ్మ, పెనుఁగొమ్మ; ౨. ఉపశాఖ. (తె.)-అన,కళ, గోల, చివక, చివర, చివ్వ, చువక, చువ్వ, జబర-జెబర, జూంపము, బలుగు, మండ, మల్లె, మెణత, మల్లె, రివట, రివ్వ, రెంబ-రెబ్బ-రెమ్మ, రొట్ట, లేట, సురిగ-సురిగె, సెల, సెలగ, సెలగొమ్మ, సోగ: ౩. చమరి, వీరుధము; ౪. వల్లవము, మంజరి, వల్లరి, విటపము; ౫. విత్తశాఖకు:- (తె.)— మండ; ౬. రెండుకొమ్మల మొదలునకు:- (తె.-)పలవకొమ్మ, పంగ, పలవ, పాయగొమ్మ,ప్రగ్గ; ౭. (తె)-మట్ట; ౮.ప్రమానకు: చూ, స్కంధము. 2; 2. వేదభాగమునకు:- చూ, వేదము. ౨౨. 3. చేయి: చూ, హస్తము; వా. బ. 4: చూ, శాఖలు.
శాఖలు, అం: (చూ, నాడులు. 1: చూ, గోత్రములు 13: చూ, వాఙ్మయము: చూ, వేదము,)
శాఖాచంక్రమణ న్యాయము, న్యా. ఒకకొమ్మ మీఁదనుండి యింకొకకొమ్మ యెక్కెనురీతి.
శాఖాచంద్ర న్యాయము, న్యా. ఆకాశమందున్న చంద్రుఁడు చెట్టుకొమ్మ దగ్గఱగానుండెనని చూపించినరీతి.
శాఖాదండుఁడు, సం. వి. అ. పుం. అన్యశాఖ పాఠకుఁడు: చూ, సంతచెప్పువాఁడు.
శాఖానగరము,సం.వి అ.పుం ఉపనగరము,పేఁట:చూ,పెంట.4-5.
శాఖామృగము, సం. వి. అ. పుం. కోఁతి: చూ, వానరము.
శాఖి, సం. వి. న్. పుం. 1. చెట్టు (కొమ్మలుగలది): చూ, వృక్షము; 2. వేదము: చూ, వేదము. 1; 3 తురక: చూ, మ్లేచ్ఛుఁడు; విణ. 4. అంతర్భాగములుగలది.
శాఖోట, సం. వి. అ. స్త్రీ: చూ, రూ-శాఘోట*.
శాఖోటకము, (సం. వి. ఆ. పుం. : చూ, రూ-శాఖోట*.
శాఖోపశాఖలు, బ. 1 ఒకకొమ్మకు బయలుదేరిన మఱికొన్ని చిన్నకొమ్మలు; 2. ఒక మాటవెంబడి దానితోఁగలసిన మఱి యొక మాట. "శాఖోపశాఖవారి, వైఖరిఁదెలుపంగ." (శంతనూపాఖ్యానము.)
శాఘోట, సం. వి. అ. స్త్రీ: (రూ— శాఖోట—శాఖోటకము శాఘోటము—శాఘాటము—శ్వాఘోట—స్వాఘాటము), అక్షధరము, అధోపుష్పి, అధోముఖి, కరచ్ఛద-కరచ్ఛదము, కర్కటచ్ఛద, కౌశికోజ్యము, క్షురిక, ఖరపత్ర, గోజిహ్వా, చరచ్ఛద,జలవర్ధనము,ఝూటకము,పిచులము, భూతవాసము, సిందూరపుష్పి. తె—. పక్కెయ-పక్కె—ప్రక్క—ప్రక్కి—ప్రక్కె, బరివెంక * (చూ, శాకోటము)
శాఘోటము, సం వి.అ. పుం. 1.-పై.-;2:చూ, రూ-శాకోటము.
శాటి, సం. వి. ఈ. స్త్రీ=జడక. రూ-శాటిక. 1. యతిలో నగువారిబట్ట: చూ, వస్త్రము. 1.—౨౭; 2. దుప్పటి: చూ, వస్త్రము. 1—౧౦౬.
శాటిక, సం. వి. ఆ. స్త్రీ.—పై.—
శాఠ్యము, సం.వి.అ.న.శఠత్వము, కపటము:చూ,సూక్ష్మము.2.
శాడ్వలము, సం. విణ: చూ, రూ-శాద్వలము.
శాణతనము, వా. మి. విణ: చూ, సమర్థనము (జాణతనము అని కొందఱు).
శాణము, సం. వి. ఆ. పుం. 1. రూ-శాణి, శానము.=సాన. ఒఱగల్లు: చూ, సాన. 1-2-౩.
శాణి, సం.వి.ఇ.పుం సాన:చూ,రూ-శాణము.1.(చూ,రత్నములు)
శాణికుఁడు, సం. వి. అ. పుం: చూ, సానలవాఁడు.
శాణితము, సం. విణ. సానపెట్టఁబడినది: చూ, శాతము. 2
శాతకుంభము, సం. వి. అ. న. 1. బంగారు: చూ, లోహము. 1; 2. ఉమ్మెత్త*: చూ, హలాపుష్పము.
శాతనీవరాటి, అం: చూ, వరాట్యుపాంగములు. (అంగము 9.)
శాతము, సం. వి. అ. న. 1. రూ-సాతము. సుఖము: చూ, సంతోషము; విణ. 2. వాఁడి చేయఁబడినది: ఉత్తేజితము, క్షుతము,క్షుణ్ణము,తేజితము,నిశితము, నిశాతము, శాణితము. (తె.)-వాఁడి; 3. కృశించినది: చూ. విశీర్ణము. 2.
శాతల, సం. వి, అ.స్త్రీ. అంతిక అను ఓషధి.*: చూ, వృక్షము, రూ-సాతల-శాతలము.
శాతలము, సం. వి. అ. పుం. —పై.—
శాతాతపస్మృతి, అం: చూ, మూలస్మృతులు.
శాతుఁడు, సం. వి. అ. పుం. రూ— ఛ్యాతుఁడు—ఛాతుఁడు, అమాంసుఁడు, అర్భకుఁడు, కృశుఁడు, క్లైవాత్యకుఁడు, దుర్బలుఁడు. (తె.)—అతగుఁడు, ఎముకలవట్టు, చిక్కినవాఁడు, నల్లికనగము, పేద, బక్క, బక్కవాఁడు, బడుగు-

బడువు, బెండుమానిసి, వక్కికట్టియ — వక్కికట్టె. (చూ, బీదవాఁడు.)

శాతోదరి, సం.వి.ఈ.స్త్రీ. 1. కృశించిన కడుపుగల ఆఁడుది. (కడుపు కృశించియుండుట భాగ్యవతీ లక్షణము): చూ, స్త్రీ; 2. ఆఁడుది: చూ, స్త్రీ.

శాత్రవము, సం.వి.అ.న.1. శత్రుత్వము;2 శత్రుసమూహము.

శాత్రవుఁడు, సం. వి. అ. పుం. పగవాఁడు: చూ, శత్రువు.

శాదఘ్నము, సం. వి. అ. పుం. 1. అంగారవల్లి-అంగారవల్లిక, అవకీర్యకము, ఆమిషము, ఉదకీర్యము, కరంజికము—కరంజము, కాకభాండి, క్షుద్రరస ఫలము, గుచ్ఛకరంజము, గుచ్ఛి, చిరిబిల్వము, ఛాయాప్రియము, చిత్తి, తమాలము, తిక్తగుంజ, ధృతమాలకము, నక్తమార(ల)ము, మంజరీపుష్పము, మహాకరజము, మాతృనందనకము—మాతృవందనకము, లాజపుష్పము, విద్ధవర్కటి, సరఘ. (తె.)—కానుగు—క్రానుగు. తద్వి—ఁ. కంటఫల—కంటఫలము, మర్కటి, లతాకరంజము, వజ్రబీజకము, వీరాఖ్యము. (తె.)-తీఁగెకానుగు; ఎ. షడ్గ్రింథము. (తె.)—గంట్లకానుగు; ఐ. అంగారమంజరి-అంగారమంజి, అంగారవల్లరి, అంగారవల్లి, అంగారవల్లిక, కరతాళిక, కాకఘ్ని, కాకస్త్రీ, కుబేరాక్షి. (తె.)- నిప్పువన్నెగుత్తులకానుగు. ఒ. వల్లికరజము, (తె.)— కోఁతివన్నెకానుగు.

శాదము, సం. వి. అ. పుం. 1. లేఁతపచ్చిక, శష్పము*: చూ, హరిత (తృణము. 1); 2. కట్టరము, కర్దమము—కర్దము, కీర్తి, చికిలీలము, జంబాలము, జలకల్కము, జలేంద్రము, దమము, నిషద్వరము, పంకము, పద్ధతి,పలలము,పలితము. (తె.) అడుసు, అవుఁజు-ఔఁజు, అసలు, ఉబ్బలి-ఉమ్మలి, ఊబి, ఒండు, కేజు, చదుకు-చవుకు-చౌకు, జివుకు-జౌకు, జొతుకు, దమ్ము, పంకి, బంద, బందన, బాడి-బాడియ, బాడె, బురద, బెందడి, రొంపి, రొచ్చు-తొచ్చు, వండడు-వండు, సుబ్బలి. తద్వి:—ఁ. గొప్పబురదకు:— ఘనజంబాలము. చులకము; ఎ. నీటితోనుండు బురదకు:— దలాధ్యము, పంకకర్వటము; ఐ. (తె.) — పుట్లు; ఒ. వానబురదకు:— (తె.)—కర్షమము, పంకము. (తె.)—రొంపి, లతాడు; ఓ. తూములనుండిపాఱెడు ముఱికిబందకు:— (తె.)—రొచ్చు-తొచ్చు; ఔ. ఎండినబురదకు:—(తె.)—వండ—వండలి—వండు.

శాద్వలము, సం. విణ. 1. లేఁతపచ్చికకల దేశము: వల్లరము. (తె.)— కడిమడి: చూ, దేశములు.

శానము, సం. వి. ఆ. పుం. స్వర్ణచ్ఛేదన సాధన విశేషము: చూ, రూ—శాణము.

శానీనబ్రాహ్మణులు, అం: చూ, ఉత్కళబ్రాహ్మణులు.(ఉత్కళులలో నొకతెగవారు శుక్లయజుర్వేదులై మాధ్యందిన శాఖకుఁజెందిన వారును, కృష్ణయజుర్వేదులై ఆపస్తంబసూత్రము కలవారునై యున్నారు): చూ, బ్రాహ్మణులు.

శాపము, సం. వి. అ. పుం. 1: అకరణి, అనక్షరము, అభియోగము, అభిషంగము—అభిష్వంగము—అభీషంగము, అవాచ్యము, ఆక్రోశనము-ఆక్రోశము, ఆక్షేపము, ఇంద్రకోశము, ఉరణము, గాలనము, గాలి, చోద్యము, పరిగ్రహము, లంభనము. (అవ్య.)- అబ్. (తె.)— అనరాని మాట, కసరు—కసురు, జోకు, తిట్టాట, తిట్టు, బండాట—బండాటము, బండు, బడవ—బడవా, బాస, బూతు, బూతు మాట, లంబిడి-లంబ్డి-లమిడి-లమ్డి, విళంగిలి. తద్వి:—ఁ. అక్షేరణ; ఎ. (తె.)-బండబూతు; 2. ఒట్టు: చూ, శపథము.

శాపించు, సం. స. క్రి. = సాపించు—సపియించు, తిట్టు: చూ, రూ—శపించు.

శాబకము, సం.వి.అ.పుం.రూ-శాబము, పిల్ల, కూన: చూ,శిశువు.

శాబకుఁడు, సం. వి. అ. పుం: చూ, శిశువు.

శాబము, సం. వి. అ. పుం: చూ, రూ—శాబకము.

శాబరము, సం. వి. అ. పుం. 1. రూ-సాబరము. లొద్దుగ*: చూ, హేమపుష్పకము (లొద్దుగు): 2. శవకృత తంత్ర విశేషము: చూ, తంత్రములు): విణ. 3.శబరసంబంధమైనది.

శాబాసు, వా. వి: చూ, రూ—సెబాసు.

శాబ్దము, సం. విణ 1. శబ్దసంబంధమైనది; అం. 2: చూ, తార్కికప్రమాణములు; 3: చూ, ప్రత్యక్షాది ప్రమాణములు.

శాబ్దికుఁడు, సం. వి. అ. పుం. శబ్దశాస్త్రము తెలిసినవాఁడు.

శాబ్దిలక్ష్యశరాభ్యాసవిలాసము, అం: చూ, ప్రమేయములు.

శామనము, సం. వి. అ. న. 1: చూ, శాంతి. 2; 2. వధము: చూ, హింస. 1.

శామాకము, సం. వి. అ. పుం. = చామలు: చూ, సస్యము. 1.

శామిత్రము, సం. వి. అ. న. 1. జన్నము: చూ, హోమము, 3 (యజ్ఞము); 2. పశుబంధనము; 3. యజ్ఞపాత్రము: చూ, హరివాణము (పాత్రము. 6—౪౭.)

శామ్యేత్ప్రత్యపకారేణనోపకారేణ దుర్జనః, న్యా. దుర్జనుఁడు ప్రత్యపకారముచేశాంతిఁబొనుగానియుపకారముచేశాంతిల్లఁడు.

శార, సం. వి. ఆ.స్త్రీ.=చాఅ.రేఖ,జీడిమామిడి*:చూ, ప్రవ.1.

శారంగము, పం. వి. అ. పుం: చూ, వానకోయిల.

శారద, సం.వి.ఆ.స్త్రీ.1:చూ,సరస్వతి;2.గౌరి:చూ,(పార్వతి.)

శారదగాఁడు, మి. వి: చూ, హాస్యగాఁడు,

శారదము, సం. వి. అ. పుం. 1. పచ్చపెసర*: చూ, స్తంబకరి (పెసర. ౫); పుం. 2. ఏఁడాదిః చూ, సంవత్సరము; 3. ఏడాకులరఁటి: చూ, సువర్ణకదళి (రంభ. 1. ఎ); విణ. 4. శరత్కాలమందుఁ బుట్టినది; 5. క్రొత్తది: చూ, హాస; 6, ప్రతిభలేనిది: చూ, నిష్కళ. 2.

శారది, సం. వి. ఈ. స్త్రీ 1. ఏడాకులరఁటి*: చూ, శారదము. 3; 2. నీరుపిప్పలి*: చూ, కొండి.

శారభటము, సం. వి. అ. పుం. దినముయొక్క నాలుగవ భాగము: చూ, దినభాగములు (చూ, వాసరము.)

శారము, సం.వి.అ. పుం. 1. చిత్రవర్ణము: చూ, హరితము.1. (వర్ణము. 6-ఎ); 2. జూదపుసారె: చూ, వ్యవహారము. 4—౬; 3 గాలి: చూ, వాయువు; విణ. 4. చిత్రవర్ణము కలది: చూ, హరితము. 1. (వర్ణము. 6-ఎ.)

శారి, సం. వి. ఇ. స్త్రీ. 1. = సారియ. గోరువంకపిట్ట: చూ,

శారిక. 1; 2. యుద్ధార్థము ఏనుఁగుమీఁదఁబఱచిన పల్లము: చూ, హ స్తి; 3. వ్యవహారవిశేషము; పుం. 4. = సారె. జూదపుసారె. సొగటాలకాయ: చూ, వ్యవహారము. 4.

శారిక, సం. వి. ఆ. స్త్రీ. 1. = సారియ—సారె: రూ-శారి, ఉత్కోక్రిశము, కలహప్రియ, కాహలప్రియ, కురరము, గోకిరటి-గోకిరాటి, గోకిరాటిక, గోరంకువు, గోరాండిక, గోరాటక-గోరాటి, గౌరిక-గౌరీక, చిత్రనేత్ర, చిత్రపాద, చిత్రలోచన, చిత్రాక్షి, వచ. (తె.)— గొరంకి-గొరక-గొరవంక-గొరవక-గొరువంక-గోర-గోరంక-గోరంకి—గోరఁకి—గోరవంక—గోరింక—గోరువంక—గోర్వంక, బట్టికాఁడు, సారియ-సారె. తద్వి:—ఁ. కాదంబరి. (తె.)— ఆఁడు గోరింక: (చూ, పక్షి); ఎ. కుణపి, విట్చారిక. (తె.)- పీతి గోరువంక; 2 నఖక్షితము: చూ, స్ఫుటత; 3 వీణలోనగు వాని వాయించెడు కొడుపు, నఖము, కొడుపు: చూ, శలాక.

శారిఫలము, సం. వి. అ. పుం. న. జూదమాడెడుపీఁట: అష్టాపదము (తె.)—చదరంగపు పలక, నెత్తఁపు పలక—నెత్త పలక, పలక, పాళి, పాళియ—పాళీ—పాశె. (చూ, వ్యవహారము. 4—ఈ.)

శారిబ, సం. వి. ఆ. స్త్రీ. 1. అనంత, ఉత్పల, ఉత్పలశారిబ, కన్యాగోపి, కరాళత్రిపుట, కాలానుసారి, కాష్ఠ, కాష్ఠకోష్ఠ, కృష్ణవల్లి-కృష్ణవల్లిక, గోపవధువు, గోపి, చందన, పత్రానిక-ప్రతానిక, ఫణీజిహ్విక, బస్తాంద్రి, వధువు, శారద, శ్యామ-శ్యామము. (తె.)—గూడపాల, దూడపాల, మామెన. తద్వి.—ఁ. సుగంధ—సుగంధి, గోపవల్లి, మూలభద్ర. (తె.)—సుగంధిపాల; ఎ. ఉత్పలశారిబ; కాష్ఠశారిబ, గంధమూల, గోపి, సుగంధిమూల. (తె.)—తెల్లసుగంధిపాల, మావలి; ఇ. కృష్ణ, కృష్ణమూలి. (తె.)—నల్లసుగంధిపాల; ఈ (తె.)—అడవిమామెన*.

శారీరము, సం. వి. అ.పుం 1. కంఠస్వరము: చూ, స్వరము. 2; విణ. 2. శరీరసంబధమైనది:—శారీరికము, కాయికము.

శారీరి, అం: చూ, ప—రి—హీనతానములు (తానములు) (చూ, సర్వతానములు.)

శారీరికము, సం.విణ. శరీరసంబంధమైనది: చూ, శారీరము. 2.

శార్కరము, సం. వి. అ. పుం. 1. పాలనురుగు:- నురగ—నురుగు, ఖడ్గికము: చూ, స్తన్యము; విణ 2, మొరము గలది (నేల): చూ, హరిప్రియ. 2 (భూమి. 1—ఈ.)

శార్జదేవుఁడు, అం: చూ, శాస్త్రప్రవర్తకులు,

శార్ఙము, సం. వి. అ. న =సింగిణీ. 1. విష్ణువు యొక్క విల్లు: చూ, హేతి. 4; విష్ణుపంచాయుధములు (బాణము 1-ఐ); 2. విల్లు: చూ, హేతి. 4 (బాణము. 1-ఐఐ); విణ. 3. శృంగసంబంధమైనది.

శార్ఙి, సం.వి. న్.పు. శార్ఙమనుధనుస్సు కలవాఁడు, వెన్నుఁడు: చూ, విష్ణువు. 1.

శార్దూలము, సం. వి. అ. పుం. 1. పులి:- కర్బరము, కర్వరము, గుహాశయము, ఘోరదర్శనము, చండకము, తరస్వి, ద్వీపి, పంచనఖము, పండరీకము, పృదాకువు, భయానకము, వ్యాఘ్రము, వ్యాదము—వ్యాళము, శ్వాపదము. (తె.)—కోల్పులి, చాఅల మెకము, తెఅవుగాఁపరి, దువ్వి-దువ్వు, పసితిండి, పులి, పెద్దపులి, బల్చాఅల మెకము, బెబ్బులి, మువ్వగలవన్నెమెకము, మువ్వన్నెమెకము, మెకముల తిండి, వాలము—వాలాము, వేగి. తద్వి —ఁ.ఆఁడుపులికి: కర్బరి; ఎ. పులిపిల్లకు:- అర్భకము; ఇ. అల్పశార్దూలము, చిత్రకము, చిత్రకాయము, చులకము, ద్వీపి, పృదాకువు. (తె.)—చిఱుత, చిఱుతగండు, చిఱుతపులి—చిఱుపులి, దువ్వి—దువ్వు; ఈ. ఆకుచిఱుత; 2. ఏట్రింత: చూ, వ్యాఘ్రాటము; అం. 3.శార్దూలవిక్రీడితము: చూ. వృత్తము. 1.("మ, స, జ, స, త, త, గ. 13 యతి. 21 ఛందస్సు.")

శార్దూలవాహనుఁడు, సం. వి. అ. పుం. పూర్వజైనవిశేషము: చూ, బుద్ధుఁడు

శార్దూలవిక్రీడితము, అం:చూ,వృత్తము.1.(చూ,శార్దూలము 3.)

శార్దూలుఁడు, సం. వి. అ. పుం. 1. ఒక అసురుఁడు: చూ, సురారి.(రాక్షసుఁడు. 1); 2.(ఉత్తరపదమైనచో)శ్రేష్ఠుఁడు: చూ, శ్రేష్ఠుఁడు.

శార్వరము, సం. వి. అ. న. 1. కటిక చీఁకటి: చూ, శ్యామిక, 1; విణ. 2. చంపునది: చూ, హింస.

శార్వరి, సం. వి. ఈ. స్త్రీ. 1: చూ, రాత్రి; న్. పుం. 2; చూ, సంవత్సరములు.

శాల, సం. వి. ఆ. స్త్రీ =సాల. 1. ఇల్లు: చూ, సదనము. 1; 2. చావడి: చూ, సదనము. 1; తద్వి.—ఁ. ఇంటిలోని భాగము: చూ, సదనము. 1; ఎ. పశువులసాల: చూ, సదనము. 1; ఇ పెనుఁగొమ్మ: చూ, శాఖ. 1-ఁ; 4. ఒక చెట్టు:- (తె.) — పేరుటురము, పేరెద*: చూ, వృక్షము.

శాలంకాయనుఁడు, సం, వి. అ. పుం నందికేశ్వరుఁడు, తాండవతాలికుఁడు.

శాలపర్ణి, సం. వి. ఈ. స్త్రీ: చూ, రూ-సాలపర్ణి*.

శాలభంజిక, సం.వి ఆ.స్త్రీ కొయ్యబొమ్మ:చూ,రూ-సాలభంజిక,

శాలము, సం. వి. అ. పుం. వేగముగాఁబోయెడు చేఁప: చూ, మత్స్యము. 1.

శాలవము, సం. వి. అ. పుం. లొద్దుగ*: చూ, హేమపుష్పకము (లొద్దుగు.)

శాలావృకము, సం. వి. అ. పు. 1. కుక్క: చూ, శునకము; 2. నక్క: చూ, సృగాలము.

శాలావృకము, సం. వి. అ. పుం: చూ, రూ—సాలావృకము.

శాలి, సం. అప. న్. 1. ఒకప్రత్యయము. "బుద్ధిశాలి, ధీశాలి" మొ; వి, ఇ. పుం, 2. వరి. శాలియనుసస్యము: చూ, సస్యము. 1; 3 గంధమార్జాలము: చూ, సూచకము. 5 (మార్జాలము); విణ. 4: చూ, హృద్యము.

శాలికుఁడు, సం. వి. అ, పుం. 1. = సాలె-సాలీఁడు: చూ సాలెవాఁడు; 2: చూ, సుంకరి.

శాలిని, అం: చూ, వృత్తము. 1. ("మ, త, త, గగములు. 7 యతి. 11 ఛందస్సు".)

శాలివాహనరాజు, సం. వి. న్. పుం. కుమారపాలుఁడు: చూ, రాజు. ళం.

శాలివాహనశకము, అం: చూ, శకములు.

శాలిహోత్రము, సం. వి. అ. పుం. గుఱ్ఱము: చూ, హయము.

శాలిహోత్రుఁడు, సం. వి. అ.పుం,ఒకసిద్ధుఁడు: చూ, సిద్ధుఁడు.

శాలీనుఁడు, సం. విణ దిట్టతనములేనివాఁడు: చూ, వాగ్మిత.

శాలువు, వా. వి: చూ, రూ-సాలువు.

శాలూకము, సం. వి. అ. న. 1. తామరమొదలగువానిదుంప: చూ, సహస్రపత్రము; 2. జాజీఫలము, జాతిఫలము, జాతికోశము. (తె.)—జాజికాయ.

శాలూరము, సం. వి. అ. పుం. రూ—సాలూరము. కప్ప: చూ, హరి. 11.

శాలేయము, సం. వి. అ. పుం. 1: చూ, సదాప*; 2. అడవిసదాప*: చూ, సదాప; విణ. 3. (రాజనములు పండునది) పొలము: చూ, హరిప్రియ. 2 (భూమి. 1.)

శాల్మలి, సం, వి. ఇ పుం. స్త్రీ. రూ-శల్మలి. 1:—కంటకాశి, కంటకి, కంటద్రుమము, కదళ, కర్కశ, కుకూటి-కుక్కుటి, చిరజీవి, చిరాయువు, తూలఫల, దీర్ఘాయువు, దురారోహ, పిచులము, పిచ్చిల, పుష్పరమ్యత్వక్కు, పూరణి, మాతులద్రుమము, మోచ, రక్తపుష్పిక, వయస్థ, శాఽద. (తె.)—బూరుగ-బూరుగు—బూరువు*. తద్వి.—ం. కాశాల్మలి, కుశాల్మలి, హంసమోచ. (తె.)—పిన్నబూరుగు; ఆ. (తె.)—కుక్కబూరుగు; ఇ. కూటశాల్మలి, రోచనము. (తె.)—కొండబూరుగు, వారిజము*; 2: చూ, ద్వీపములు. (ఇందులనదులకు: చూ, నది (ఎ) ఎ); 3: చూ, హరివాహనుఁడు; 4: చూ, నరకములు.

శాల్మలిశలాటువు, సం. విణ. (ఉ):- కర్కటము (తె.)—బూరుగుకాయ.

శాల్మలీవేష్టము, సం. వి. అ పుం: అజమోద, అజమోదిక, నిర్యాసము, పిచ్చ, మోచారసము (తె.)-బూరుగుబంక.

శాశిత, సం. వి. ఋ పుం: చూ, శాస్త 3. (శాశితుఁడు అనియు)

శాశ్వతము, సం. విణ. అజరము—అజర్యము, అక్షితము, అక్షయము, అక్షీణము, అప్రతిహతము, ధ్రువము, నిత్యము, సదాతనము, సనాతనము, స్థాణువు, స్థిరము (తె.)-నిజము, నిలుపు, నిలువరము—నిలువారము—నిలవరము—నిల్వరము, నెప్పు, పొలుపు, మొక్కలము-మొగ్గలము, సతము. తద్వి.- ం. ప్రతిష్ఠితము; ఎ. అనశ్వరము, అవశ్యము, ఆద్యంతరహితము, నిత్యము, శాశ్వతము; ఇ. క, క్షితము, జమ్, ఛ, దురత్యయము, నిజము, నియతము, నిరత్యయము, ఋచి; ళ. నిలుకడైనది:- చూ, స్థిరము. 4.

శాశ్వతుఁడు, సం. వి. అ పుం. అక్షరుఁడు, సదాతనుఁడు, సనాతనుఁడు, స్థిరుఁడు (తె.)-చెడనివాఁడు (చూ,స్థిరుఁడు")

శాష్కలుఁడు, సం. విణ: చూ, రూ-శౌష్కలుఁడు.

శాష్కలికము, సం. వి. అ న. చక్కిలముల సమూహము: చూ, సమూహము (భక్ష్యము).

శాష్కలికుఁడు, సం. విణ: ఆమిషాశి, మాంసాశనుఁడు, మాంసాహారి. (తె)- కాచుమేపరి, పొలసుదిండి. తద్వి.- శాష్కలుఁడు—శౌష్కలుఁడు.

శాసకుఁడు, సం, విణ. శాసించువాఁడు: శాస్త.

శాసనము, సం. వి. అ. న. 1. రాజు తానుదానముచేసిన భూమికై వ్రాసియిచ్చిన కవుఱు, భూదానధర్మశాసనపు పట్టా (అనికొందఱు), రాజశాసనము, శిలాశాసనము (అనిమఱికొందఱు); 2. ఆజ్ఞ: చూ, నెలవు; 3. శిక్షించుట: చూ, శిక్ష. 2; 4. ఆట్టు, చట్టము, లా: చూ, శాస్త్రములు; వా. 5, ఫర్మాన-ఫర్వానా; వా. 6. విల్లు, వియులు, వీలు. "మరణశాసనము" 7. ఏర్పాటు: చూ, సత్యము. 1.

శాసించు, సం. స. క్రి. 1. ఆజ్ఞాపించు, విధించు: చూ: నెలవిచ్చు; 2: చూ, శిక్షించు; 3. తిట్టు: చూ, శపించు.

శాస్త, సం. వి. ఋు. పుం. 1: చూ, బుద్ధుఁడు. 1; విణ. 2. శాసించువాఁడు: శాసకుఁడు; 3. శిక్షకుఁడు, అవ్యవసాయవంతుఁడు, దేశకుఁడు,శాసిత,శాసితుఁడు,సంసక్తుఁడు.

శాస్తి, సం. వి. ఇ. స్త్రీ. 1. శాసనము: చూ, శిక్ష. 2; 2: చూ, శాస్త్రము. 1.

శాస్త్రకృత్తు, సం. వి. త్. పుం. ఋషి: చూ, సన్న్యాసి.

శాస్త్రప్రవర్తకులు, అం. శివుఁడు, పార్వతి, బ్రహ్మ, విష్ణువు, నందీశ్వరుఁడు, దత్తులుఁడు, కోహలుఁడు, యాజ్ఞవల్క్యుఁడు, నారదుఁడు, హనుమంతుఁడు, వినాయకుఁడు, కుమారుఁడు, బృహస్పతి, అర్జునుఁడు, రావణుఁడు, బాణాసురుఁడు, ఉషాకన్య, ఉత్తర, వశిష్ఠుఁడు, భారద్వాజుఁడు, చ్యవనుఁడు, శాండిల్యుఁడు, శుక్రుఁడు, గౌతముఁడు, శార్ఙ్గదేవుఁడు, సోమేశ్వరుఁడు అభినవగుప్తుఁడు 27. మొదలగువారు.

శాస్త్రము, సం. వి. అ. న=చట్టము (దీనిచేతశిక్షింపఁబడును.) 1. నియమనగ్రంథము: కల్పము, కార్ముకము, కోశము, తీర్థము, దర్శనము, దృష్టాంతము, పురుషము, ప్రస్థానము, మతము, శమ్, శాసనము, శాస్తి, శ్రుతము, సంహిత. తద్వి.—ం: (చూ, శాసనము. 3.); ఎ: (చూ, శాస్త్రములు.); ఇ: (చూ, శాసనము. 4); 2. ఆజ్ఞ: చూ, నెలవు; విణ. 3 శస్త్రమువలనఁగలిగినది; అం 4: చూ, వాసనలు

శాస్త్రములు, అం. 1: (షట్‌శాస్త్రములు:—శిక్ష, వ్యాకరణము, ఛందస్సు, నిరుక్తము, జ్యోతిషము, కల్పము. (తర్కము, వ్యాకరణము, ధర్మము, మీమాంస, వైద్యము, జ్యోతిషము అని మఱియొకక్రమము); 2: చూ, విద్యలు. 3: చూ, ఉపవిద్యలు; 4: చూ, వాఙ్మయము; 5: చూ, వేదము; (ం. శిక్ష=దండనము; ఎ. వ్యాకరణము=తంత్రము, లక్షణము, వ్యాకరణము. (తె.)- లక్కనము-లచ్చనము.) (తద్విశేషములు,—ం. కకుప్పు; ఎ.ప్రమాణము; ఇ. సాముద్రికము; ళ హోర; ఱ. వాస్తు; ఋ. మల్ల; ఌ. సూత; ౠ. వైద్య; ౯. శకున; ం౦ స్వర (శారీర); ం౧. శకునశాస్త్రాదులు ఉపవిద్యలు అను శబ్దమునందుఁ జూడ వలయును.);

౧౨. వేదాంగమగు వ్యాకరణశాస్త్రము; అంగవిద్య. (చూ, శాస్త్రము. 1.)

శాస్త్రలక్షణములు, అం. స్వరము, వర్ణము, పదము, ధాతు కృత్తులు, తద్ధితములు, కృత్ప్రత్యయములు, తద్ధితము, కారకము, సమాసము. (10)

శాస్త్రవిదుఁడు, సం. విణ. (ద్). శాస్త్రము తెలిసినవాఁడు: అంతర్వాణి, ప్రామాణికుఁడు. శాస్త్రి —తద్వి.—జైన శాస్త్రజ్ఞునకు వారికుఁడు. (చూ, సమర్థుఁడు.)

శాస్త్రీద్రూఢిర్బలీయసీ, న్యా. శాస్త్రముకన్న రూఢిబలవత్తరము. "యోగాద్రూఢిర్బలీయసీ" అనియుఁగలదు.

శాస్త్రీభ్యాసము చేయించినవారు, అం: చూ, ఉపదేశికులు.

శాస్త్రి, సం. వి. న్. పుం: చూ, శాస్త్రవిదుఁడు.

శాస్త్రీయము, సం. విణ. శాస్త్రసంబంధమైనది.

శాస్యము, సం. విణ. శాసింపఁదగినది.

శి

శింఘాణము, సం. వి. అ. న. రూ—సింహాణము. 1. ఇనుప చిప్పెము: చూ, లోహము. 1—౧౫. తద్వి—మండూరము; 2. రూ—సింఘాణము—సింహాణము. (తె.)- చీమిడి, చీఁదు; 3.కాచప్రాతము.ఆవిలి.చూ, హరివాణము.(పాత్రము 6-౫.)

శింజ, సం. వి. ఆ. స్త్రీ. 1. వింటినారిమ్రోఁత: చూ, స్వరము. 2; 2. అందెలమ్రోఁత: చూ, స్వరము. 2.

శింజానము, సం. విణ. శింజయనుధ్వనిగలది.

శింజితము, సం.వి ఆ న భూషణములమ్రోఁత:చూ,స్వరము.2.

శింజిని, సం. వి. ఈ. స్త్రీ. 1. వింటినారి చూ, స్థావరము. 1; 2. కాలియందె: చూ, భూషణము. 2.

శింబ, సం. వి. ఆ. స్త్రీ. పెసలులోనగువానిపై పొట్టు: రూ—శింబి-సింబ-సింబి, శమి, డాకిని, డుండువు. (తె.)- కాయ, పొట్టు, బుసి, బూగర. తద్వి.—౧. పెసరపొట్టు; ౨. కంది పొట్టు; ౩.నెనగపొట్టు.మొ. (చూ, బరడు. 1.) (చూ, పెసర.)

శింబళి, సం. వి. ఈ. స్త్రీ=సంబెళ: చూ, సమ్మెట.

శింబి, సం. వి. ఈ. స్త్రీ. 1.=చెమ్మ. (తె.)- చెమ్మ, తంబ-తమ్మ*. తద్వి.—వల్మీక శింబి. (తె.)- పుట్టచెమ్మ, పుట్ట తమ్మ.*; 2: చూ, రూ-శింబ.

శింబికము, సం. వి. అ. పుం. నల్లపెసలు: చూ, పెసర*.

శింశప, సం. వి. ఆ. స్త్రీ: చూ, రూ-శింశుప*.

శింశుప, సం.వి.ఆ.స్త్రీ:రూ-శింశప,అగరువు-(అగురువు),కాముకము,కాలానుసార్యము, కృష్ణశార,కృష్ణశారము-కృష్ణసారకము,కృష్ణసారము,గురునాభము, జోంగకము,తీక్ష్ణసారము, నటము, పిచ్ఛిల, ప్రసారణి, బింబచ్ఛద, భస్మగర్భ, మండలచ్ఛదము, మహాశ్యామము. (తె.)- ఇరుగుడు-ఇరువుడు, నల్లదిరిసెనము (అనికొందఱు)*. తద్వి —౧. కృష్ణశింశుప, నీపము, వీరవృక్షము. (తె.)- నల్లయిరుగుడు; ౨. కుశింశప-కుశింశుప, కపిల, భస్మగర్భ. (తె.)- కంపి ఱుగుడు—కంపుటిరుగుడు: ౩, కపిలశింశుప, కపిలాహ్వ, కుశింశప-కుశింశుప,సారిణి. (తె.)-పచ్చయిరుగుడు; ౪. శ్వేతపత్రము.(తె.)తెల్లయిరుగుడు*. (ఇరుగుడు-రూ-ఇఱుగుడు)

శింశుమారము, సం. వి. అ. పుం. రూ—శిశుమారము. 1. మొసలి: చూ, మత్స్యము. 1—౭; 2. నీరుకోఁతి: చూ. వానరము; 3. నీరుద్రిమ్మరి: చూ, మత్స్యము. 1—౧౦.

శిక్కుఁడు, సం. వి. అ. పుం. అవ్యవసాయవంతుఁడు, శాస్త్ర.

శిక్యము, సం. వి, అ. న.=చిక్కము, 1 కావడియుట్టి; (తె.)- ఉట్టి, చిక్కము; 2. కావడిమట్టు:- కాచము. (తె.)— ఉట్టి, కావడిమట్టు. తద్వి.—త్ర్యంగటము; 2.=చిక్కము. ఒకరకముకావడియుట్టి: (తె.)—ఉట్టి, చిక్కము; 3. ఏనుఁగుచనుమొనలఁబుట్టిడి మదము: చూ, గజమదములు.

శిక్యితము, సం. విణ. ఉట్టియందుంచఁబడినది:- కాచితము.

శిక్ష, సం. వి. ఆ, స్త్రీ: (చూ, షండగములు: చూ, అంగము. 9: చూ, వేదాంగములు: చూ,ఉపవిద్యలు: చూ, వాఙ్మయము.) 1. దోషనివృత్తికిశిక్ష:— పాచనము, ప్రాయశ్చిత్తము. (తె.)—పాచితము-ప్రాచితము; 2. శిక్షించుట:- అపచితి, క్రియ. దండనము, దండము, దమధము, నిష్కృతి, పాచనము, ప్రాయశ్చిత్తము. (తె.)—దిద్దుగడ, దిద్దుడు, దిద్దుపాటు, దిద్దుబడి, పాచితము-ప్రాచితము. తద్వి.—౧. ఉపగ్రహము, కరమరి, బంది. (చూ, బంది); ౨. (తె.)- వరకము; 3. విద్యాభ్యాసము; అం. 4: చూ, మహావిద్యలు.

శిక్షాకాలములు, అం:- ఉపవేశకాలము, నిద్ర, స్థలితము: దుష్టచేష్ట,బడబాలోకనౌత్సుక్యము,విత తహేషితము, సంత్రాసము, దురుద్ధానము, విమార్గగమనము, భయము, శిక్షాత్యాగము, చిత్తచాంచల్యకాలము. (12).

శిక్షాత్యాగము, అం: చూ, శిక్షాకాలములు.

శిక్షించు, సం. స. క్రి:- శాసించు. (తె.)—దండించు, దిద్దు, మందలించు.

శిక్షితాక్షరుఁడు, సం. వి. అ. పుం: అక్షరముఖుఁడు, కాలాక్షరికుఁడు, కావ్యకర్త.

శిక్షితుఁడు, సం. విణ. 1. శిక్షింపఁబడినవాఁడు: ఆమ్నాతుఁడు, కారితుఁడు, దండితుఁడు, ప్రణతుఁడు, తద్వి.—౧. దండించువానికి;- దండుఁడు; ౨ దండింపఁదగినవానికి: దండుఁడు; 2. నేర్పరి: చూ, సమర్థుఁడు.

శిఖ, సం. వి. ఆ. స్త్రీ. 1.=సిగ. జుట్టుముడి: చూ, సిగ. 3; తద్వి.—జుట్టునకు:—శిఖ: (చూ, సిగ. 3); 2. నెమలిసిగ: చూ, సిక. 1; 3 జ్వాల: చూ, హుతాశనుఁడు (వహ్ని 1-౭); 4. కొన: చూ, సుద; 5. ఊడ: చూ, శిఫ. 1; 6. కొమ్మ: చూ, శాఖ. 1; 7. తటిగొట్టు*: చూ, హాలిని; 8. కిరణము: చూ, హాయనము. 2; 9. కాకపక్షము, పిల్లజుట్టు: చూ, సిగ. 3; 10. సిగబంతి: చూ, భూషణము. 2.

శిఖండకము, సం. వి. అ. పుం. 1. పిల్లజుట్టు: చూ, సిగ. 3; 2: చూ, రూ-శిఖండము.

శిఖండము, సం. వి. అ. పుం:- రూ—శిఖండకము, శిఖండి,

కలాపము,పించము, పిచ్ఛము, బర్హము. (తె.)-పించియము-పించెము-పీఁచము, పెంచము, పురి.

శిఖండి, సం. వి ఆ. స్త్రీ. 1. అడవిమొల్ల*: చూ, హరిణి. 5; న్. పుం. 2. ధృష్టద్యుమ్ననియన్న; 3. నెమలి: చూ, శిఖి. 2; 4. నెమలిపురి: చూ, శిఖండము; 5. కోడి: చూ, నెలుకాలుది(పుంజు); 6.అమ్ము: చూ, హేతి. 4(బాణము. 1.)

శిఖండిని, సం. వి. ఈ. స్త్రీ. తెల్లగురిజ*: చూ, శ్వేతపాకి.

శిఖధరుఁడు, సం.వి,అ.పుం.పూర్వాజైనవిశేషము:చూ,బుద్ధుఁడు.

శిఖరము, సం. వి అ. పుం. న. 1.=సిగరము కొండకొన. ఐ, ఐక్యము, కంకణము, కూటము, కూలము, జిష్ణువు, శృంగము, శేఖరము. (తె.)—కొండకొన, కొండకొమ్మ, కొండసిక, కొపురు, కొప్పరము-కొప్రము, కొమ్ము, పీటు, మోరు, సిగరము. తద్వి.-ంక.కపిశృంగము; ఎ.ప్రాగ్భారము. (చూ, సుద ; 2 = చివర. చెట్టుకొన: చూ, సుద; 3=చివర. మంచపుకోడుకొన: చూ, సుద; 4=చివర. కొన: చూ, సుద; 5 కచ్చ (అనికొందలు)(చూ, వళి ంక-ఎ-3-4); 6. పండిన దానిమ్మవిత్తువంటి కెంపుతునక; 7. శిలావిశేషము: చూ, స్థూలోచ్చయము(రత్నములు); 8. అభినయహస్తవిశేషము: చూ, వ్యంజికము. 1; అం 9 చూ, అసంయుతహస్తములు.

శిఖరవాసిని, సం. వి. ఈ. స్త్రీ. గౌరి: చూ, పార్వతి. 1.

శిఖరాస్త్రము, అం: చూ, అస్త్రములు.

శిఖరి, సం. వి. న్. పుం. 1. కొండ: చూ, పర్వతము; 2. చెట్టు: చూ, వృక్షము; 3. ఉత్తరేను*: చూ, శైఖరికము; 4: చూ, మొక్కము*.

శిఖరికము, సం. వి. అ. పుం: జిల్లేడు*: చూ, వికీరణము. 2.

శిఖరిణి, సం.వి ఈ.స్త్రీ. 1. = సిగరి. చల్లపులుసు: చూ,సిగర: 2: చూ. వృత్తము. 1. ("య, మ, న, స, భ, వగణములు. 13 యతి 17 ఛందస్సు"); 3. ఉత్తమస్త్రీ: చూ, స్త్రీ; 4. రోమరాజి, రోమావళి, కాలిక. (తె.)—ఆరు—ఆఱు, నూఁగారు-నూఁగాఱు; 5. మల్లె*: చూ, హసంతి. 2.

శిఖలు, అం. బ్రహ్మశిఖ, ఇంద్రశిఖ, యమశిఖ. వరుణశిఖ, కుబేరశిఖ (5)

శిఖాతరువు, సం. వి. ఉ. పుం. దీపస్తంభము: చూ, నెమ్మె.

శిఖాఫలము, సం. వి. అ. పుం: చూ, సీకాయ.

శిఖావంతుఁడు, సం. వి. త్. పుం. అగ్ని: చూ, వహ్ని. 1.

శిఖావళము, సం. వి. అ పుం. నెమలి: చూ, శిఖి 2.

శిఖి సం. వి న్. పుం. 1. అగ్ని: చూ, వహ్ని. 1; 2.నెమిలి: అపస్వన్యము, అర్జునము, అహిద్విషము, అహీభుక్కు, క, కంబు, కలధ్వని, కలాపి, కాంతపక్షి, కాలకంఠము, కాలాపుఁడు, కుండలి, కుమారవాహిని, కృకవాకువు, కేకాలము, కేకావలము, కేకి, గంధవహము, గరవ్రతము-గలవ్రతము, చంద్రకి. చిత్రపక్షము, చిత్రపింగలము, చిత్రపించకము, చిత్రమేఖలము, నీలకంఠము, బర్హి. బర్హిణము, భుజంగభుక్కు, మధుకము, మయూరము, మేఘనాదానులాని, లానకము, విష్కిరము, వీరంధరము, శతపత్రము, శిఖావళము. (తె. ప.)— కన్నులుగలపక్కి, కప్పుఁగుత్తుక పుల్లు, చిలువతిండి, జుట్టుఁబులుఁగు, నట్టుపులుఁగు—నట్టువపులుఁగు నట్టువపిట్ట, నమిలి-నమ్మి-నెమ్మి-నెమలి-నెఁమలి—నెమ్మిలి-నెవిలి, పాఁపమేపరి, పాఁపమేపుడు, పురిడిపిట్ట, పురిపులుఁగు, పురివిదర్చుపిట్ట, పురివిప్పియాడెడు పులుఁగు. తద్వి:—ం. ఆఁడునెమిలికి:— కేకి; ఎ తిలమయూరము నకు:—గురుంటకము, తిలమయూరము; 3. నెమిళ్లగుంపు నకు:-మాయూరము; 4. కోడి: చూ, నెలుకాలుది (పుంజు); 4. చెట్టు: చూ, వృక్షము; 5. కేతువు: చూ, సుకేతనము; 6. అమ్ము: చూ, బాణము. 1; 7. ఎద్దు: చూ, వృషభము. 1; విణ. 8. సిగగలవాఁడు.

శిఖికర్పూరన్యాయము, న్యా. కర్పూరము, అగ్నిహోత్రము తేజస్సునిచ్చి రెండును కనబడకుండ పోవుననుట.

శిఖిగ్రీవము, సం. వి.అ.న.మయిలుతుత్తము: చూ,రసాంజనము.

శిఖిధ్వజము, సం, వి. అ. న: చూ, పొగ.

శిఖిధ్వజుఁడు, సం. విణ. కేతువు: చూ, సుకేతనము.

శిఖిముఖి, సం వి.న్.పుం. చెకుముకిఱాయి: చూ,స్థూలోచ్చయము. 1. (రత్నములు ంఎ-(ం)

శిఖివాహనుఁడు, సం. వి. అ. పుం: చూ, స్కందుఁడు.

శిగ్రుజము, సం. వి. అ. న. మునగవిత్తు.

శిగ్రువు, సం. వి. ఉ పుం. 1. మునగ*: అక్షీబము-అక్షీబము-అక్షీబము, ఆసారము, అపదంశక్షమము, కటుకందము, కాక్షీవకము, కాక్షీవము, కామనీశము, కృష్ణగంధ, కృష్ణశిగ్రువు, క్షీమాదంశము, గంధకము, ఘటచ్ఛదము, ఘనపల్లవము, ఘనపుష్పము, చక్షుష్యము, తీక్ష్ణగంధము, బహుశపల్లవము, మోచకము-మోచము, యువతి, శోభాంజనము. (తె.)— మునగ-మునుగ*. తద్వి:—ం. మునగకాయకు:- జాలకము; ఎ. మునగవిత్తునకు:- గరాత్మకము, శ్వేతమరిచము; 3. ఉదది, శమి, గృంజనము, మురంగి, మూలకదళ, వనశిగ్రువు, సునాభము, హరితము. (తె.)—అడవిమునగ, కారుమునగ-కార్మునగ*; 4. కృష్ణబీజము, కేసరి, గర్భపాతకము, గుగ్గులువు, గుడశిగ్రువు, మధుశిగ్రువు, రక్తశిగ్రువు, రక్తశోభాంజనము. (తె.)— ఎఱ్ఱమునుగ, తీమునగ-తీయమునగ-తియ్యమునగ*; 2. కూర. చూ, శాకము. 1.

శితద్రువు, సం. వి. ఉ. స్త్రీ: చూ, రూ—శతద్రువు.

శితము, సం.విణ 1. వాఁడియైనది: కటువు, తీక్ష్ణము,ప్రచండము, రౌద్రము. (తె.)-చుఱుకు, వాలారు, వాలిక. తద్వి:- వాఁడిచేయఁబడినది అనుటకు (చూ, శాతము. 2); 2. బక్కయైనది: చూ, విశీర్ణము. 2.

శితశూకము, సం.వి.అ.పుం యవధాన్యము: చూ, ధాన్యము ఐఒ.

శితసారకము, సం. వి. అ. పుం, తుమ్మిక*: చూ, స్ఫూర్జకము.

శితాగ్రము, సం. వి. అ. న. చెట్టుముల్లు: చూ, రూ-సితాగ్రము.

శితి, సం. విణ. (ఇ.) 1. తెల్లనిది: చూ, హరితము. 1. (వర్ణము. 6-ఇ-(ం); 2. నల్లనిది: చూ, వర్ణము.6-ఓ-(ం.)

శితికంఠుఁడు, సం. వి. అ. పుం. కఱుకంఠుఁడు: చూ, శివుఁడు.1.

శితుఁడు, సం. వి. అ. పుం: చూ, శుక్రుఁడు.

శిధిలము, సం. విణ. 1. సంధులువదలినది: శైధిల్యము, శ్లథము. (తె.)-అఱుగుళ్ళు-అఱువుళ్ళు; అం. 2: చూ, ముఖరజ్జువులు.

శిధిలి, సం. వి. ఈ. స్త్రీ =చెద-చెదలు: చూ, పిపీలిక.

శిపివిష్టుఁడు, సం. వి. అ. పుం. 1: చూ, విష్ణువు. 1; 2: చూ, శివుఁడు; 3: చూ, బట్టతలవాఁడు; 4: చూ, కుష్ఠి.

శిప్ర, సం. వి. ఆ. స్త్రీ. గంగ: చూ, ప్రాదిని (నది.)

శిఫ, సం. వి. ఆ. స్త్రీ. 1: రూ-శిఫము, అవరోహము, జట, బుధ్నము, మూలము. (తె.)-ఊడ, పడుగొమ్మ (చూ, వేరు); 2. పడుగొమ్మ; 3. తామరదుంప: చూ, సహస్రపత్రము; 4: చూ, మాంసి. 1; 5. ఏఱు: చూ, ప్రాదిని (నది)

శిఫము, సం. వి. అ. పుం: చూ, రూ—శిఫ. 1.

శిబి, సం. వి ఇ. పుం. 1. హింసించెడి పశువు; 2. శిబిచక్రవర్తి: చూ, రాజు. ఆ.

శిబిక, సం. వి. ఆ. స్త్రీ. పల్లకి: చూ, సవారి.

శిబిరబ్రాహ్మణులు, అం. సారస్వతులలోని మూఁడవతెగవారు: చూ, ఆమగోత్ర బ్రాహ్మణులు (బ్రాహ్మణులు.)

శిబిరము, సం. వి.అ. న. 1. దండువిడిసినచోటు: చూ, స్కంధావారము. 1; 2. డేరా: చూ, సదనము. 1.

శిర, సం. వి. ఆ స్త్రీ. 1. నరము: చూ, రూ—సిర. 1; 2. ఈనె: చూ, శాకము. 1—ంం. (పారక)

శిరఃకంపనము, అం: చూ, గాయకదోషములు.

శిరఃక్రియలు, అం. ధుతము, విధుతము, ఆధూతము, అంచితము, కంపితము, ఆకంపితము, పరావృత్తము, అవధూతము, అధోముఖము, నికుంచితము, ఉత్షిప్తము, లోలితము, పరివాహితము, సమము, ఆలోలితము, ఉద్వాహితము, సౌందర్యము (17) (చూ, శిరోభేదములు.)

శిరము, సం. వి. అ. పుం. 1. రూ-శిరసు-శిరస్సు-శీర్షము. = సిరసుఃఉత్తమాంగము, క, కంబు, కరంకము, కరణత్రాణము, ఇ. పురువు, మస్తకము-మస్తము, ముండము, మూర్ధము, వరాంగము. శిరసు-శిరస్సు-శీర్షము. (తె)— అవుదల-ఔదల, తల, తలకాయ, తలాటము, నెత్తి, నెత్తికాయ, పోలు, బుఱ్ఱ, బుఱ్ఱకాయ, సిరము-సిరసు. తద్వి:-ం. తలవెనుకటిభాగమునకు:— అవటువు, కృకాటిక, ఘాట-ఘాటము-ఘాటి-ఘాటిక, సీమ. (తె.)-పెదతల; ఎ (తె.)-బోడిగుండు, బోడితల; ఒ. (వెండ్రుకలు గొఱుగఁబడిన) తల: (తె.)-గుండు; ఓ. బ్రహ్మరంధ్రమునకు; చూ, సోడు; ఔ. లోమెడకు:- వరుటము. (తె.)- లోమెడ. క. శిరోధి: (చూ, మెడ. 1.); ఖ. (చూ, మెదడు); గ. కోడితలకు; ఘ. 2. పిప్పలివేరు: చూ, శౌండి; ఙ. న. 3. రూ-శిరసు-శిరస్సు. తల: చూ, శిరము. 1; 4. శిఖరము: చూ, సుద; 5. సేనాగ్రము: చూ, సేన. 1; 6 బుద్ధి: చూ, హృల్లేఖము. 2; 7: చూ, శ్రైష్ఠ్యము; 8. చెట్టుకొన: చూ, సుద; అం. 9: చూ, తాడితాంగములు; 10: చూ, లక్షణాంగములు. (తల:-"బుడుపులుగలిగి నరములుగనఁబడుచు మిక్కిలియెండినట్లున్న దరిద్రుఁడై కష్టమనుభవించును. విశాలమైనరాజగు. మచ్చయున్న రాజ్యలాభమగు"); 11: చూ, స్త్రీలక్షణాంగములు. ("శిరమునడుమ సుడియున్న విధవయగు. విరివియైన నల్వాయువగు."); 12: చూ, నాట్యోపయోగములైన యంగములు (చూ, శిరఃక్రియలు—శిరోభేదములు). 13: చూ, శరీరాంగములు.

శిరశ్చాలి, అం: చూ, గతివిశేషములు.

శిరసావహించు, సం. స. క్రి. 1. తలయందు ధరించు: చూ, స్వీకరించు. 3; వా. 2. అంగీకరించు: చూ, సమ్మతించు: 3. తీసికొను.

శిరస్కము, సం. వి. అ. న. 1. కిరీటము: చూ, సీసకము. 1; 2. కవచము: చూ, వారవారణము.

శిరస్త్రము, సం. వి. అ. న —పై.—

శిరస్త్రాణము, సం. వి. అ. న. —పై.—

శిరస్యము, సం. వి. అ. పుం. స్నానాది సంస్కారముచేత గరగరికయైన తలవెండ్రుక: చూ, వెండ్రుక. ఐ.

శిరస్నాతము, సం. వి. అ. న. ఉన్మక్తకము, పాదములదాఁక నుండెడి అంగి: చూ, వస్త్రము.

శిరాలుఁడు, సం విణ. లావునరములుగలవాఁడు.

శోకము, సం. వి. అ. పుం. 1. = చూకురు. (పుత్రమరణాది దుఃఖములచేత తపించుట): అంబరీషము, ఆక్రందనము, ఆక్రందము, కందనము, కష్టము, కామాంతకము, క్రందనము, క్రందితము, క్లేశము, ఖేదము, తమము, (మి) దుఃఖపాటు, ప్రలాపము, మన్యువు, రాగము, రుదితము, రోదనము, లాపము, విచారము, వియమము-వియామము, విషాదము, వృజినము, వ్యసనము, వ్యళీకము, శుక్కు, సంకటము, సాదము (తె.) అడలు, అలఁత, అశిఅ-అశిఅపాటు, అవియు, ఇబ్బంది, ఉమ్మ — ఉమ్మలము-ఉమ్మలిక — ఉమ్మలికము, ఏడుపు-ఏడ్పు: కనికరము, కస్తి, కుందు, కుతి, కుతిలము, గోడు, చుమ్మ, చూకురు, జాలి, నెట్టు, నెవ్వగ — నెవ్వము, వగ, వగపు, వదావళి, వనట, (మి) సంకటపాటు, స్రుక్కు. తద్విశేషములు.—౧. దుఃఖమునకు. (దీనియందు ఇంద్రియములు దుష్టములౌను, దుష్టముగా ఖేదపెట్టునది): అంకము, అకము-అఘము, అతిథి, అత్యయము, అన్వాసనము, అపమర్దము, అవపీడన — అవపీడనము, అవమర్దనము, అభిష్యందము, అమానశ్యము — ఆమనస్యము, ఆర్తి — — ఆర్తి, అహోబత, ఆస్రువు, ఆధి, ఆబాధ, ఆవాపము, ఆశ్రవము, ఉద్వేగము, ఊర్మి కూటము, కృచ్ఛము, కృతి, క్లేశము, క్వాథము, గహానము, గహ్వారము, తాపము, దుఃఖము, పరంపర, పీడ, ప్రసూతిజము, ప్రైషము, బాధ, విచారము, వ్యధ, సంకటము, హింస. (అవ్య: ఆ, ఇ, ఈ, (తె, ప.) — అంగద, అంగలారుపు-అంగలార్పు, అటమట, అటమటింపు, అడజడి, అడలు, అలందురు — అలఁదురు, అలఁత అలజడి-అల్లడి అలమట, అలుగుల-అలుగులము, అల్లట, ఆటుపోటు, ఇడుమ, ఉత్తలపడుట, ఉత్తలపాటు, ఉమ్మలము-ఉమ్మలింపు-ఉమ్మలిక — ఉమ్మలికము, ఎడరు, ఎర, ఏఁపు, ఒంజిలి-ఒందిలి, ఒత్తడి, కక్కసము, కన్నఅ, కఱకఱి, కసటు-కస్తి, కారియ-కాఱియ, కిసమస, కుందు, కుతికలపాటు-కుతిలపాటు-కుతిల, కుసి, కొందలము, కోఅడము, గంటి, గొడవ, గోడు, జడి, తొందర — తొందఅ, తొక్కట-తొక్కటము — త్రొక్కట-త్రొక్కటము, తొక్కటపాటు-త్రొక్కటపాటు, త్రిక్కు, దావంతము, దునుకు, దురపిల్లు, దొనుకు, దోఁకరి, నచ్చు, నలఁక-నలఁకువ — నలుకువ, నవఁత, నెగులు-నెవులు, నొగులు-నొవులు. నొలి, నొప్పి — నొవ్వ-నొవ్వు-నోవి-నోవు. పిరువీఁకు — పిర్వీఁకు, పొక్కు, బాద, బాము, బారి, బెడఁద. వంత, వందురు, వగ, వాపోక, వెత, వెతారము. వెనుఁబాటు — వెన్నాటు, వెసనము, (మి) సంకటపాటు, సణుగు, సలువు, సేగి, స్రుక్కు: ౨. మనోవ్యధకు:- అంబరము, ఆధి, ఆవద, ఉపరాగము, విపత్తు, వ్యధ, వ్యసనము, సంగరము. (తె.) — అంగద, అంగలారుపు-అంగలార్పు, ఆద, ఆరటము-ఆరాటము, క్రుళ్ళగింత, జాలి, తుందుడుకు, నింజిలి — నెంజిలి, పిమ్మట, పొక్కడ, బిమ్మటి, మనికితపాటు, ముచ్చిరితనము, మెర మెర, వంత (చూ, విపత్తు); ౩. శరీరపీడకు:- అళ్మంతము, ఆభీలము, కష్టము, గహనము, సంకటము, (మి) సంకట పాటు; ళ. సంకటమునకు:- అవిధి, సంకటము. (అవ్య) అయె, ఆజ్, ఈ, ఏ. (తె. ప.) అనరు, ఇంటరము-ఇంట్రము, ఇక్కట్టు, ఇక్కము, ఇక్కుపాటు, ఇజుకు, ఇమ్మొదప్పు, అఱకడము — ఇఱకటము-ఇఱకొటము-ఇఱుకటము — ఇఱుకొటము-ఇఱుకు, ఒడుదొడుగు, ఒఱకటము-ఒఱకొటము — ఒఱగడము-ఒఱగడ్డము, ఒఱకము, కక్కసము, చిక్కు, జిడ్డ, తనకలి, తొక్కట-తొక్కటము — త్రొక్కట — త్రొక్కటము, నిక్కచ్చి, పోరామి, ముట్టుపాటు, సంగడము. (మి) సంకటపాటు; ౫. విరహవ్యధకు: — సంకటము. (తె.) — బెంగ, (మి) సంకటపాటు; ౬. కష్టమునకు:- అంకము, ఆదీనవము, ఆభీలము, ఆళి, ఉపాసనము, కష్టము, కాహళము, శ్రమము, సంకటము. (తె. ప.) — అందెబందెలు, అగబాటు, అల్లట, ఆవళి, ఇడుము, ఇడుముడి, ఇబ్బంది, ఎవ్వ, కక్కసము, కడగండ్లు, కడిఁది, కాఱియ, కొడిమె — కొడివె-గొడివె, గండు, చిక్కు, చోడుమ, చోద, డెప్పరము, తొగ, పల్లటము, పాటు, పాము, పీనుఁగుపెంట, బడప; ౭. రాగద్వేషాదిప్రయుక్తమగు దుఃఖమునకు:- ఆదీనవము; ౮. బలాత్కారముగా నరకమునందుద్రొబ్బుటవలనిబాధకు: ఆజువు; ౯. అత్యధిక దుఃఖమునకు:- (తె.) — పంచకర పాటులు; ౧౦. బాధించుటకు:- హింస, హింసనము. (తె.) — హేరామి; ౧౧. ఆపదకు:- (చూ, విపత్తు); ౧౨, (విణ) కష్టముగలది:- కష్టము; ౧౩. (విణ) శోకమునొందినది: — ఆయస్తము, ఆర్తము, క్లిశితము, క్లిష్టము, క్లేశితము, ఖిన్నము, దుఃఖితము. (తె) — ఒంజిలి-ఒందిలి, చీకాకు; ౧౪. గొప్ప వెతకు. (తె.) — ఆళంత; ౧౫. మిక్కి. తద్వి. — శోకింపఁదగినది అనుటకు: చూ, శోచ్యము; ౧౬. దుఃఖార్థకము:- అహహ-అహహా-అహో-ఆహో, ఖలు, ఏ, హా. (తె.) — అబె-అబొ-అటో-అట్టె-అట్టే: ౧౭. వ్యధార్థకము: — హా; ౧౮. పీడార్థకము:- హా; ౧౯. విచారార్థకము: — ఏ; ౨౦. తాపమునకు:- (చూ, సంతాపము); ౨౧. శోచనము, (చూ. స్రుక్కు. (1) (2).) (ఇవి అన్నియు కొద్దిభేదముకలవి): అం. 2 స్థాయీభావము: చూ, రసస్థాయీ భావములు; 3: చూ, షడూర్ములు. (చూ, ఊర్ములు).

శోకించు, సం. అ. క్రి = జూకించు. (పుత్రమరణాది దుఃఖము చేత తపించు.) 1. విచారించు, విషాదించు. (తె.) — అడలు, అడలుకొను, అలఁగు, ఉమ్మలికించు-ఉమ్మలించు, కనికరించు, కుందు, చూకురుపడు, దురపిల్లు, ప్రేముడించు, ముచ్చిరు, వగచు, వనరు, వేసరు-వేపారు. తద్వి. — ౧. రోదించుటకు: — ఆక్రందించు, (మి) దుఃఖపడు, రోదించు,

శోకించు. (తె.)-అడలు, అఱచు, ఆవురుమను, ఏడు-ఏడుచు-ఏడ్చు, కనికరించు, కూపెట్టు, కూయు, గీపెట్టు, గుదగుదలాడు, చికిలి, జూకించు, మొఱయిడు వగచు, వాచఱచు, వాపోవు; ఎ:—(చూ, విలపించు); 3. దుఃఖించుటకు.—దుఃఖించు, శోకించు, (తె.)- అంగలారుచు—అంగలార్చు, అగలు-అగులు, ఆలఁదురు, ఉమ్మరించు-ఉమ్మలించు-ఉమ్మలికించు, (మి) కష్టపడు, కుందు, కుళ్లు-క్రుళ్లు, క్రుళ్లగించు, గోడాడు, జాలిగొను, జాలిఁబడు, (మి)దుఃఖపడు, దురపిల్లు, పల్లటిల్లు, పొక్కు, బావురుమను, మనికితపడు, ముచ్చిరు, వందురు, వగచు, వెనుఁబడు-వెన్నుడు, వేసరు—వేసారు, సళించు, స్రుక్కఁబడు-స్రుక్కు. 4. చింతించుటకు: చూ, స్రుక్కు. 11; (ఇవిఅన్నియు కొద్దిభేదముకలవి).

శోచనము, సం. వి. అ. న. వగచుట: చూ, శోకము. 1.

శోచనీయము, సం. విణ. శోకింపఁదగినది:—శోచ్యము, శోచితవ్యము: (చూ, శోకము. 1-౧౩.)

శోచితవ్యము, —పై.—

శోచిష్కేశుఁడు, సం. వి. అ. పుం.జ్వలనుఁడు:చూ,వహ్ని.1.

శోచిస్సు, సం. వి. న్. న. 1. వెలుఁగు: చూ, వెలుతురు: 1; 2. సూర్యకిరణము: చూ, హాయనము. 2.

శోచ్యము, సం. విణ. శోకింపఁదగినది; చూ, శోచనీయము. తద్వి —శోకింపఁబడినది అనుటకు:(చూ, శోకము. 1-౧౩).

శోణకము. సం. వి. అ. పుం. రూ-శోనకము —శోణము—శ్యోనాకము-స్యోనాకము, అరుణువు—ఆరుణువు, ఋషము, కట్వంగము, కుటంనటము—కుటన్నటము. కేశటము, జంబుకము, డింబిక, డుండుకము, దీర్ఘవృంతము, నటము, పత్రోర్ణము, మండూకపర్ణము, మహానింబము. వృకము, శుకనాసము. (తె,)— దుండిగము-దుండిలము-దుందిలము-దుండుకము-దుందుకము, పెద్దమ్రాను, పెన్నుమ్రాను*.

శోణము, సం. వి. అ. పుం. 1. ఎఱుపు: చూ, వర్ణము. 6; 2. ఎఱ్ఱగుఱ్ఱము: చూ, హయము; 3. నదవిశేషము: చూ, సముద్రము; తద్వి:—ఒకానొకనది: చూ, నది; 4. నిప్పు: చూ, వహ్ని. 1; 5. దుండిగము*: చూ, రూ—శోణకము; 6. కేశటమను బాణము, శోషము-శోషణము (అనికొందఱు): చూ, మన్మథబాణములు; విణ. 7. ఎఱ్ఱనిది: చూ, వర్ణము. 6; అం; 8: చూ, వర్ణములు (అశ్వశాస్త్రములోనివి.)

శోణమృత్తిక, సం. వి. ఆ. స్త్రీ. ఎఱ్ఱమన్ను:చూ,భూమి.1.

శోణరత్నము, సం. వి. అ. న. కెంపు: చూ, స్థూలోచ్చయము (రత్నములు ఎ.)

శోణితము, సం. వి. అ. న. 1. నెత్తురు: చూ, రక్తము, 1; అం 2: చూ, లక్షణాంగములు. ("లత్తుకవలెనున్న ధనియును భోగియునగు. పగడమువలె నునుపుగలిగిన రాజగు. పద్మపత్ర సమమైన బహుకన్యకలు గలిగి సతతదుఃఖియగు. గోమయవర్ణము, శ్వాన, ఉష్ట్ర, మహిషరక్తసమమైన నిర్ధనుఁడగు); 3. బాణపురమను దేశము: చూ, దేశములు: 4: చూ, ధాతువులు.

శోణిమ, సం.వి.న్ పుం.రూ-శోణిమము.ఎఱుపు:చూ,వర్ణము.6.

శోణిమము, సం. వి. అ. పుం. —పై.—

శోథము, సం. వి. అ. పుం: చూ, రూ—శోధము.

శోధకుఁడు, సం.విణ కారణికుఁడు,పరీక్షకుఁడు,ప్రక్షాళకుఁడు.

శోధఘ్ని, సం వి.ఈ స్త్రీ.కటిల్లకము-కఠిల్లకము-కఠిల్లము జీవలోధని,పునర్నవ,పూరము—పూరణము,వర్షాభువు,శోఫఘ్ని. (తె.)— గలజర—గలజేరు—గలిజెర—గలిజెరు—గలిజేరు*. తద్వి:—౧. దీర్ఘపత్రము, విటాలిక, వృశ్చికము. (తె)—తెల్లగలిజేరు; ఎ. కృష్ణ, నీలపునర్నవ. (తె.)— నల్లగలిజేరు; ౩. కఠిల్ల, యోగ్య, వర్షకేతువు. వికసము. (తె.)—ఎఱ్ఱగలిజేరు; ౪. పావనము. (తె.)—పచ్చగుంటగలిజేరు*.

శోధన, సం. వి. అ. స్త్రీ: చూ, శోధనము.

శోధనము, సం.వి.అ న. 1.సోదన.(రూ-శోధన)శుద్ధిచేయుట: అవనేజనము, అవమార్జనము, దావము, ధావనము, పరిశీలనము, పరిశుద్ధి,పరిశోధనము,పరీక్ష,శీలనము,శుద్ధి, శోధన, సమ్మార్జనము. (తె.)— కడుగు-కడ్గు, గాలింపు, తెలుపు, మడుఁగు—మడువు—మడ్గు—మణుఁగు, మణువు, వడిఁగట్టు, వేరుపరువు, సుద్ధి, సోదన. తద్వి:- క్షాళనము, ప్రక్షాళనము. (తె.)-ఉతుకుట, కడుగుట; 2. పరిష్కరించుట: పరిష్కారము, పరిష్కృతి; 3:చూ,వెదకుడు; 4.మలము:చూ,శమలము.1.

శోధని, సం. వి. ఈ. స్త్రీ. చీఁపురుకట్ట: చూ, సమ్మార్జని.

శోధము, సం. వి. అ. పుం. వాఁపు; చూ, శోఫ.

శోధరోగి, సం. విణ: చూ, శోఫరోగి.

శోధించు, సం. స. క్రి. 1. (కడుగుటలోనగు వానిచే) శుద్ధిచేయు. తద్వి:— ప్రక్షాళించుటకు:— (తె.)—కడుగు—కడ్గు-కడువు, తొడయు, సుద్దిచేయు; 2. పరిష్కరించు:చూ, సవరించు. 2; 3: చూ, వెతకు; 4. పరిశోధించు, పరిశీలించు: చూ, విమర్శించు. 1; 5: చూ, సోదించు.

శోధితము, సం. విణ. 1. శోధింపఁబడినది: అనవస్కరము, నిర్ణిక్తము, నిశ్శోధ్యము, మృష్టము, సంసృష్టము, సమ్మృష్టము. (చూ, శోభితము. ౭.) (తద్వి:—౧. అవనేజనము, క్షాళితము, ప్రక్షాళితము.) తద్వి:-౧. కాలినది:—ఉపచితము, జ్వలితము, దీప్తము, నిర్దగ్ధము, ప్రజ్వలితము; ఎ. ప్రకాశించినది:-ప్రజ్వలితము; ౩. కాల్పఁబడినది: చూ, ప్లుష్టము.

శోధ్యము, సం. విణ. 1. శోధింపఁదగినది; వా. 2. ఆశ్చర్యమైనది: చూ, వింత 1.

శోనకము, సం. వి. అ. పుం: చూ, రూ—శోణకము*.

శోఫ, సం. వి. ఆ. స్త్రీ. (పుం. అనికొందఱు)=సోపు-సోబె: రూ-శోఫము, కిలాసము, శోథము-శోధము, శోషము, శ్వయథువు, సిధ్మ—సిధ్మము. (తె.)— ఉలుపడ—ఉల్పడ, ఉఁద-ఉఁదు, కులుప, జోబ, బొల్లి, వాఁపు, సిబ్బియము—సిబ్బెము, సోపు-సోబ-సోబు, సోబియ-సోబె.(రోగము. 1.)

శోఫము, సం వి. అ పుం. —పై.—

శోఫఘ్ని, సం. వి. ఈ. స్త్రీ; చూ, శోధఘ్ని*.
శోఫరోగి, సం. విణ. సోబెరోగముగలవాఁడు: చూ, వ్యాధితుఁడు.
శోభ, సం. వి. ఆ. స్త్రీ. 1. వస్త్రభూషణాది ప్రయుక్తమైన కాంతి: చూ, వెలుతురు. 1; 2. కాంతి: చూ, వెలుతురు. 1; 3. ఇచ్ఛ: చూ, వాంఛ; 4. మిక్కిలిశోభ: చూ, సుషమ 1.
శోభకృత్తు, అం: చూ, సంవత్సరములు.
శోభనము, సం. వి. అ. పుం. 1: చూ, యోగములు; వా. 2. = సోబనము, గర్భాదానము: చూ, సంయోగము; 3. = సోబాన. పెండ్లిపాట; విణ. 4. సుందరము: చూ, హృద్యము.
శోభనములు, అం: పెక్కేము లెత్తించుట, వీధులయందు నీళ్ళనుజల్లించుట, పూవులనిండించుట, గోడలయందుఁ జిత్రములు వ్రాయించుట, మకరతోరణములు గట్టించుట, ఆట, పాట, వాద్యము. (8)
శోభాంజనము, సం. వి. అ. పుం; చూ, శిగ్రువు*.
శోభించు, సం.అ.క్రి:రూ-శోభిల్లు.ప్రకాశించు: చూ, హవణిల్లు.
శోభిల్లు, సం. అ. క్రి. —పై.—
శోభితము, సం. విణ. ప్రకాశమొందినది: జ్వలితము, ప్రజ్వలితము, భ్రాజితము, విస్ఫారితము. తద్వి:—౧. మండినది అనుటకు:—జ్వలితము, ప్రజ్వలితము; ౨. ప్రకాశించునది అనుటకు:— ఉల్బణము, తరళము, భాసురము, రోచనము, విలసితము. శుభ్రము; (చూ, వెలుతురు. 1); ౩. ప్రకటింపఁబడినది అనుటకు:— ఆవిష్కృతము, ప్రకటితము: (చూ, వ్యంజితము); ౪. ప్రకాశించుచున్నది అనుటకు:— ద్యోతమానము, భాసమానము; ౫ మిక్కిలి ప్రకాశమొందినది అనుటకు:— ఉదర్చి, విరాజమానము, విస్ఫూర్తితము, సుషమ; ౬. గరగరికైనది అనుటకు:— వీభ్రము: (చూ, శోధితము); ౭. ప్రకాశముగలది అనుటకు:-(తె)-పిసాళి.
శోషణము, సం. వి. అ. న. 1. శోషిల్లుట: ఆస్కందనము, శోషము. (తె.)— ఇంకుట, ఇంకుడు; పుం. 2. ఒకానొక మన్మథబాణము: చూ, శోణము. 6.
శోషము, సం. వి. అ. పుం. 1. శోఫరోగము: చూ, శోఫ; 2. క్షయరోగము: చూ, హానువు, 4 (రోగము. 1-౧౦); 3: చూ, శోషణము. 1; అం. 4: చూ, శోణము. 6; 5: చూ, అస్త్రములు.
శోషించు, సం. అ. క్రి: రూ-శోషిల్లు. 1. చిక్కు: చూ, సొట సొటవోవు; 2. ఎండు: చూ, సొటసొటవోవు.
శోషిల్లు, —పై.—

శ్చా

శ్చొంత్యము, సం.వి,అ.న.ఔంతత్వము,మూఢత్వము.(తె.)సొడ్డు.
శ్చొండి, సం. వి. ఈ. స్త్రీ: చూ, పిప్పలి. 1*. తద్వి.— ౧. గజపిప్పలికి.-భవ్య: ౨. నీరుపిప్పలికి:- అనంత, విశల్య: చూ, పిప్పలి. 1—౩; ౩: పిప్పలివేరునకు.—శిరము, సిరము. (చూ, పిప్పలి. 1.)
శ్చొండికుఁడు, సం.వి.అ.పుం.1. కబ్బిలివాఁడు: చూ, సురాజీవి; 2: చూ, సమర్థుఁడు.
శ్చొండుఁడు, సం. విణ. సుమాళి, లొట్టిముచ్చు, తాగుఁబోతు, పాయి,కల్లుత్రాగుటలోనగువానిచేమత్తిలినవాఁడు:చూ,సోమరి.
శ్చొకము, సం. వి. అ. న. చిలుకలగుంపు: చూ, శుకము.
శ్చొక్తికేయము, సం. వి. అ. వ. ముత్యము: చూ, స్థూలోచ్చయము (రత్నములు. ౧.)
శ్చొక్లికేయము, సం. వి. అ. పుం. విషభేదము:చూ,సంగరము.6.
శ్చొక్ల్యము, సం. వి. అ. న. 1. శుక్లభావము; 2. శుక్లకర్మము.
శ్చొచము, సం. వి. అ. న. 1. నైర్మల్యము: చూ, సమీచీనము. 2; అం. 2: చూ, సాత్వికగుణములు; 3: చూ, యోగయమాంగములు.
శ్చొచములు, అం: బాహ్యము, ఆంతరము (2).
శ్చొద్ధోదని, సం. వి. ఇ.పుం. శాక్యబుద్ధదేవుఁడు;చూ,బుద్ధుఁడు.1.
శ్చొనకీయము, అం; చూ, కల్పసూత్రములు.
శ్చొరసేని, అం: చూ, ప్రాకృతభాషాభేదములు. (చూ, భాషలు.)
శ్చొరి, సం. వి. ఇ. పుం. కృష్ణుఁడు: చూ, విష్ణువు. 1.
శ్చొర్యము, సం. వి. అ. న. 1. శూరత్వము: చండిమ, రుపరాక్రమము, విక్రమము, వీర్యము. (తె.)- అగ్గలిక-అగ్గలికము, అఱుము, ఇలువడి—ఇల్వడి, ఉక్కు, ఏడ్తెఱి, కడిఁది, కడిమి-కడ్మి, కడుదు, కఱుకు, గట్టి, గురుసు, గోహరి, చుఱుకు, డాక, దండ, నెటి, పూఁపు, సొంపు, పొనుపు, పోటు, బంటుతనము, బింకము-బింకెము, బిగువు, బీరము, మగఁటిమి, మగతనము, మగపాటి—మగపాడి, ముటి, మొక్కలము—మొగ్గలము, వడి, వడిగలతనము, వడితనము, వాఁడి—వాఁడిమి, వాని, విడి, వీఁక-వీఁకు, సోమ-సోమము; 2: నేర్పు, ప్రౌఢిమము:చూ,సామర్థ్యము.1.
శ్చొర్యవంతుఁడు, సం. విణ. దండి: చూ, సమర్థుఁడు.
శ్చొల్కికుఁడు, సం. వి. అ. పుం. శుల్కాధ్యక్షుఁడు:చూ,సుంకరి.
శ్చొల్పికుఁడు, సం వి.అ. పుం.రాగిపనివాఁడు: చూ,స్వర్ణకారుఁడు.
శ్చొష్కలము, సం. వి. అ. పుం.ఎండిన మాంసముయొక్క వెల: చూ, వెల. 1.
శ్చొష్కలాఁడు- సం. విణ. రూ-శాష్కలాఁడు-ఎండినమాంసము తినువాఁడు: చూ, శాష్కలికుఁడు.

శ్చో

శ్చోత్యతము, సం. వి. అ. పుం. జలధార, కాఱుట (అనికొందఱు): చూ, స్రవము.

శ్మ

శ్మశాన కుసుమన్యాయము, న్యా. వల్లకాడులో పూచినపూలు నిష్ప్రయోజనమైనట్లు.

శ్మశానము, సం వి.ఆ.న.=మసనము: 1. అంకశయ్య, అంతశయ్య (అంతశ్శయ్య), కటము, చితి, చుల్లి, చైత్యము, పితృవనము, ప్రేతవనము, రుద్రభూమి, (తె.)- ఒలికి, ఒలికికాడు, ఒలుకులమిట్ట, కాడు, మసనము, వలికి, వల్లకాడు. తద్వి.—౧. కాష్ఠమతి, చిత—చితి—చిత్య—చిత్యము, చైత్యము. (తె.)— సొద, సొర.

శ్మశానవైరాగ్యము. అం. ఒకానొకవైరాగ్యము: చూ, వైరాగ్యములు.

శ్మశ్రువు, సం. వి. ఉ. న. 1:=మీసము. మీస— (సం) వ్యంజనము. (మూతిపై వెండ్రుకలు): చూ, వెండ్రుక; తద్వి.— ౧. పెరిగినమీసము గడ్డములకు.—కూర్చము; ౨. గడ్డమును మీసమును.-గడ్డము; ౩. గడ్డమునకు.-(తె.)-గడ్డము, గద్దువ: చూ,చంబుకము; ౪: (తె.)-బావురుగడ్డము; ౫. (తె.)— పిల్లగడ్డము; ౬. (తె.)— మేకగడ్డము; అం. 2: చూ, లక్షణాంగములు. (మీసలు-కొనలుగలిగి మృదువులై సూక్ష్మములై నదుఃఖి. కపిలవర్ణమైనభూరుడగు. తుమ్మెదలవలె నీలములై దీర్ఘములైనరాజగు. ముందు మీసము వచ్చినపిమ్మట గడ్డమువచ్చిన దీర్ఘాయువగు. వ్యత్యయమైన అల్పాయువగు.)

శ్యా

శ్యామ, సం. వి. ఆ. స్త్రీ. 1.=చాన—చామ. యౌవనమధ్యస్థురాలు: చూ, స్త్రీ. (చూ, యౌవనభేదములు.); 2: యమున: చూ, హ్రాదిని (నది. (3).); 3. నల్లపిచ్చుక: చూ, శకుంతి (పిచ్చుక); 4. రేయి: చూ, శర్వరి. 1 (రాత్రి. 1.); 5. నల్లతెగడ*: చూ, సర్వానుభూతి; 6. నీలి*: చూ, శ్రీఫలి. 2; 7. ప్రేంకణము*: చూ, సన్నకద్రువు; 8. బావంజి*: చూ, సోమరాజి; 9. మామెన*: చూ, శారిబ.

శ్యామకము, సం. వి. అ. పుం.=చామలు: చూ,రూ-శ్యామాకము.

శ్యామము, సం. వి. అ. న. ఇందుప్పు: చూ, లవణము. 1; 2. అయోనామము, ఉషణము-ఊషణము, కఫవిరోధి, కృష్ణము, కేవలద్రవ్యము, కోలకము, ధార్మపత్తనము, మరీచ్యము, మూషణము, వరిష్టము, (తె)— మిరియము—మిరెము—మిర్యము: చూ, వేల్లజము. తద్వి.-౧. వేశ్యాకన్య. (తె.)— పిల్లమిరియము; ౨. (తె.)- చలువమిరియము, తోకమిరియము; ౩. శ్వేతమరిచము. (తె.)- తెల్లమిరియము; ౪. మిర్యాలచెట్టునకు.— ఉషణము-ఊషణము, వల్లీజము: (చూ, వేల్లజము): పుం. 3. ఆకుపసుపు: చూ, హరితము. 1. (వర్ణము 6-౭); 4. నలుపు: చూ, వర్ణము, 6; 5. మబ్బు. చూ, మేఘము. 1; 6. కోయిల: చూ, సాకుడుపులాగు: 7. అజిర, అజిరము, ఆవేగి,ఋషిగంధ, ఋషిజాంగలము-ఋషిజాంగలికి, కోకిలపుష్పి, క్షితవిధ్వంసి, గుంజకము: ఛగల, ఛగలాండి, ఛాగలాత్మిక, జాంగము, వృద్ధదారకము-వృద్ధదారుకము—వృద్ధదారువు—వృద్ధవారకము. (తె.)— బొద్ది, బొద్దికూర*; 8. ప్రయాగయందలిమట్టి*: చూ, స్కంధజము: 9. మామెన*: చూ, శారిబ; విణ. 10. ఆకుపచ్చనిది: చూ, హరితము. 1. (వర్ణము. 6-౭); 11. నల్లనిది: చూ.వర్ణము. 6.

శ్యామలత, సం. వి. ఆ. స్త్రీ. నల్లతెగడ*: చూ, సర్వానుభూతి.

శ్యామలము, సం. వి. అ. పుం. న. 1=చామన. నలుపు: చూ, వర్ణము. 6; 2, అశ్వత్థము, ఆమలము, అచ్యుతవాసము, కపీతనము, కుంజిరాశనము, కుంభజము, కృష్ణావాసము, కేశవాలయము, కేశవావాసము, క్షీరద్రుమము, గజభక్షకము, గజాశనము, గుహ్యాపుష్పము, చలదళము, చలపత్రము, చైత్యద్రువు, చైత్యము, చైత్యవృక్షము, చైత్రపాదము, దీర్ఘాయువు, నారాయణము,పవిత్రకము.పిప్పలము, ప్లక్షము, బోధి, బోధిద్రుమము, మంగళ్యము, రోహి, వనస్థ, వహ్నిగర్భకము, వృక్షాదనము, శ్రీవృక్షము, (తె.)- కండ్లరావి, రాగి-రావి*. తద్వి. — ౧. కండ్లరావికి.—అశ్వత్థిక—(అశ్వద్ధిక- (అశ్వద్ధిక), అశ్వత్థసన్నిభ కంభూష, నేత్రాశ్వత్థము. (తె.)-కండ్లరావి; ౨. గంగరావికి:- క్రముకము, తూదము, తూలము, పూగము, బ్రహ్మచారి, బ్రహ్మణ్యము, బ్రహ్మదారువు, యూపము. (తె.)- గంగరావి*; విణ. 3. నల్లనిది: చూ, వర్ణము. 6.

శ్యామవర్ణ, సం. వి. ఆ. స్త్రీ. దిరిసెన*: చూ, శిరీషము.

శ్యామలాంబ, సం. వి. ఆ. స్త్రీ. =సోమాలమ్మ. శ్యామలాదేవి: చూ, మహాలక్ష్మి. 3.

శ్యామలాదేవి, సం. వి. ఈ. స్త్రీ. సోమాలమ్మ. 1-పై.—: అం. 2: చూ, దిక్పాలభార్యలు.

శ్యామసారము, సం. వి. అ. పు: చూ, వెలిచంద్ర*.

శ్యామాంగుడు, సం. వి. అ. పుం,బుధుడు:చూ,సౌమ్యుడు.1.

శ్యామాకము, సం. వి. ఆ, పుం. =చామలు. రూ—శ్యామకము: చూ, ధాన్యము. 3ం.

శ్యామిక,సం,వి.ఆ స్త్రీ. 1.ఆగువు,హి.అంధ్-అంధకార్-అంధేరీ. అంధము, అంధకారము, అంధిక, ఆకల్పకము. కజ్జలము, కాలిక, ఖలుకు, తమము, తమి, తమిస్రము-తామిస్రము, తమసము, తామసి, తిమిరము, ధ్వాంతము, పాణింధమము, మేచకము, వృత్రము. (తె.)-ఇరులు-ఇర్లు, కప్పు, గుయ్యారము, చీకటి, చీకు-చీకు, చీకువాలు, మబ్బు, మయిల—మైల, తద్వి —౧. అంధతమసము (అంధాతమసము), అంధతామసము — అంధతామిస్రము. గాఢాంధకారము, తమస్ర, శార్వరము, సంతమసము. (తె)—కటికచీకటి, గబ్బుచీకటి,చిమ్మచీకటి,పెంజీకటి, పొడిచీకటి, మసక-మసకన, మునిచీకటి, ముటీచీకటి—ముటీముటీచీకటి,

౨. తగ్గినచీఁకటికిఁ:— అవతమసము. (తె.)—కప్పిరి, పొడిచీఁకటి, మసమసన; ౩. (తె) కనుచీఁకటి; ౪. అంధునిఁ జేయునది:- అంధంకరణము; ౫. గ్రుడ్డియగునది, అంధంభ విష్ణువు, అంధంభావుకము; 2. కందుచూ, వర్ణము, 6.

శ్యాలకుఁడు, సం. వి. అ. పుం. 1. భార్యతోడఁ బుట్టినవాఁడు: రూ-శ్యాలుఁడు-స్యాలకుఁడు-స్యాలుఁడు, కుంఖిలుఁడు; అం 2: చూ, గయాపిండ దానార్హులు.

శ్యాలిక, సం. వి. ఆ. స్త్రీ. భార్యతోడఁబుట్టినది:- రూ-శ్యాలిక.

శ్యాలుఁడు, సం. వి. అ. పుం: చూ, శ్యాలకుఁడు.

శ్యావము, సం. వి. అ. పుం. 1 కోఁతివన్నెఁ: చూ. వర్ణము 6; విణ. 2. కోఁతివన్నెగలది: చూ, వర్ణము. 6.

శ్యే

శ్యేతము, సం. వి. అ. పుం. 1. తెలుపు: చూ, హరితము. 1 (వర్ణము. 6-౫); విణ. 2. తెల్లనిది: చూ, హరితము. 1. (వర్ణము6-౫).

శ్యేనము, సం. వి. అ. పుం:- 1. కపోతారి, క్రూరము, గ్రాహకము, ఘాతి, పత్రి, మృగేంద్రచటకము, శశాదనము. (తె.)—డేగ. తద్వి.—౧. ఉతిజము. (తె.)—వేసడ—వేసడము-వేస్ట్రిము; ౨. వారణము. (తె.)—వయిల—వైల; ౩. (తె.)-సారణము, సాలువము-సాళువ-సాళ్వము; ౪. (తె.)—అడుజు-అణుజు, కడుజు-కణుజు; ౫. (తె.)—ఈలగ్రద్ద; ౬. (తె.)—ఓరణము; ౭. (తె.)-కంచుమించు; ౮. (తె.)-కడసరము-కణసెరము-కనిసెరము; ౯.(తె.)—కురుజు; ౧౦. (తె.)—గిడ్డు-గిద్దు; ౧౧. (తె.)—చంచడము-చెంచడము—చెంచెడము; ౧౨. (తె.)—చాఁపగద్ద; ౧౩. (తె)—జలకట్టియ-జలకట్టె, జెలాకంచె-సెలకట్టియ-సెలకట్టె; ౧౪. (తె.)—జాలి-జాలియ-జాలె; ౧౫. (తె.)—జావడము; ౧౬. (తె.)—తఱకు; ౧౭. (తె.)—తోఁచిగాఁడు, తోనికాఁడు; ౧౮. (తె.)—నేలాఁపు; ౧౯. (తె.)-బయిరి-బైరి; ౨౦. (తె.)—బాఁజు: ౨౧. (తె.)—బెళఁకు—బెఱకు; ౨౨. (తె.)—లగడు—లగుడు. (చూ, పక్షి); 2. తెలుపు: చూ, వర్ణము. 6; అం. 3: చూ, వ్యూహములు: 4: చూ, సంచారివర్ణ గతాలంకారములు.

శ్యేని, అం: చూ, వృత్తము. 1. ("ర-జ-ర-వ గణములు. 7 యతి. 11 ఛందస్సు.")

శ్రీ

శ్రీంధుఁడు, సం. వి. అ. పుం: చూ, విష్ణువు. 1,

శ్రీధనము, సం. వి. అ. న. 1. కట్టు: చూ, బంధము. 1; 2. కూరుపు: చూ,సంధానము.1; 3.విడువు: చూ,విమోచనము.

శ్రీద్ధ, సం. వి. ఆ. స్త్రీ. 1.=జడ్డు:- అవధేయము, అవసరము, దీక్ష. (తె)—అక్క-ఱ. తద్వి.—శ్రద్ధయుంపఁదగినది:- అవధేయము; 2. ఆసక్తి: చూ, హాళి (వాంఛ); 3.=సడ్డ:చూ,సూటి.1(లక్ష్యము.1.);అం 4:చూ,శమాదులు.

శ్రద్ధానుఁడు, సం. విణ. శ్రద్ధగలవాఁడు:— ఆస్తికుఁడు, శ్రద్ధాళుఁడు-శ్రద్ధాళువు-శ్రద్ధాళుఁడు-శ్రద్ధాళువు శ్రద్ధావంతుఁడు. (తె.)—అక్క-ఱిగండఁడు, ఓపికగలవాఁడు, పాటుమానిపాట్లమారి.

శ్రద్ధాళుఁడు, —పై.—

శ్రద్ధాళువు, —పై.—

శ్రద్ధావంతుఁడు, —పై.—

శ్రద్ధాళుఁడు, —పై.—

శ్రద్ధాళువు, సం. విణ. 1.—పై.—; ఉ. స్త్రీ. 2. వేవిళ్లుగలఆఁడుది: చూ, స్త్రీ. (భూణ): విణ. 3. శ్రద్ధగలది.

శ్రద్ధావతి, అం: చూ, దిక్పాలపట్టణము.

శ్రమణుఁడు, సం. వి. అ. పుం. 1. ఒకానొకయతి: చూ, సన్న్యాసి; విణ. 2. నింద్యజీవనము గలవాఁడు.

శ్రమపడు, మి. అ. క్రి. ఆయాసపడు: చూ. శ్రమపెట్టు.

శ్రమపఱచు, మి. స. క్రి: చూ, శ్రమపెట్టు.

శ్రమపెట్టు, మి.స.క్రి. 1. ఆయాసపెట్టు, ప్రయాసపెట్టు, శ్రమపఱచు. (తె.)—అలఁగఁజేయు, అలఁచుఁ, అలసటపెట్టు, అల్లటపెట్టు, ఆవధిఁబెట్టు, ఏడాటలాడించు, తాఁకించు. తద్వి.—౧. శ్రమపడు అనుటకు:- (చూ, బాధపడు.) అలయు, అలసటపడు, అలుగులపడు, అవధిఁబోవు, ఓలాకుపడు, గానిలు-గాసిల్లు, చీకాకుపడు,నలఁగు,పడు,పాటుపడు, ప్రేముడించు, బడలు, బడలుపడు, లంపటపడు, లోలాయపడు, వేసరు—వేసారు, సరమగొను, సేదగొను, (మి) ఆతురపడు, ఆయాసపడు, ప్రయాసపడు, శ్రమపడు.

శ్రమము, సం. వి. అ. పుం. 1:- ఆదీనవము, ఆయాసము, ఆస్రవము, కాశి, క్లమము, తాంతి, ప్రయాసము, వ్యాయామము. (తె.)—అతలకుతలము-అతలాకుతలము, అలఁత. ఆలకువ, అలజడి—అల్లడి, అలపు-అలవు, అలయిక, అలవోక, అలసట, (మి) ఆయాసపాటు, ఇజుకు, ఇడుము, ఓలాకు, కాకు, కుసిగుంపులు, గాసి, చిరాకు, చీకాకు, చెక్కు చెమర్చు, జంజాటము, తవతవ, దప్పి-దప్పి-దప్పిక, తంట-తంటా, తహతహ, నలఁక-నలఁకువ—నలఁగుడు, నిక్కచ్చి. నెగులు—నెవులు, నొగులు—నొవులు, నొప్పి,

నొవ్వి-నొవ్వు—నోవి-నోవు, పాటు, బడలిక, బవవసము, బాదరబంది, లంపట, లాయిలాసా, వడ. వేసట, సరమ, సేద, సొమ, తద్వి.—౧. దుఃఖరూపమైన విచారమునకుఁ నెగులు-నెవులు; ౨. మిక్కి-లి అలపుఁ పరిశ్రమము. (తె.)—అలవు, తుటారము, హొంత; 3: చూ, వేదన; 2. అలవాటు: చూ, స్వభావము: 3.=సాము, గడసాదన, గరిడి—గరిడీ. (సం.) వ్యాయామము; 4 =చెమట: చూ, స్వేదము; 5.=సరమ. కష్టము: చూ, శోకము; 6.=సొమ్మ. మూర్ఛ: చూ, సొమ్మ; ఆం. 7: చూ, సంచారీ భావములు. ("అమ్మగనింజూచిన యమ్మగువకు నొడలెల్ల నాయాసకలితంబై చంద్రుం జూచిన చంద్రకాంతపు బొమ్మవలె స్వేదబిందు సంపూరితంబయ్యె.")

శ్రయణము, సం. వి. అ. న: చూ, శ్రాయము. 1.

శ్రవణము, సం; వి. అ. న. 1. = చెవి: చూ, శ్రోత్రము; 2. ఆకర్ణనము, శ్రుతి. (తె.)— వింట-వినికి-విన్కి--వినుకలి—, విన్క-లి-వినికిడి. తద్వి:-౧. అనుశ్రుతి, ఉపశ్రుతి, చిత్రోక్తి. పుష్పశకటి; 2. శ్రావణము; ౩. కొద్దిగావినుట, సవసవ; అం. పుం, ఆ. స్త్రీ. 3. తూపురిక్క: చూ, రిక్క; 4: చూ, అధమక్షేత్రములు; 5: చూ, భక్తిరసములు.

శ్రవణరంధ్రములు, అం: చూ, రంధ్రములు.

శ్రవణీయము, సం. విణ. 1. వినఁదగినది: శ్రవ్యము-శ్రావ్యము, శ్రోతవ్యము, సంశ్రవణీయము (అనికొందఱు.) తద్వి:—౧. వినఁబడినది:- ఆవధృతము.

శ్రవము, సం. వి. అ. పుం. స్. న. చెవి: చూ, శ్రోత్రము.

శ్రవిష్ఠ, సం. వి. ఆ. స్త్రీ. ధనిష్ఠ: చూ, రిక్క.

శ్రవిష్ఠాజుఁడు, సం. వి. అ పుం. బుధుఁడు: చూ, సౌమ్యుఁడు. 1.

శ్రవ్యము, సం. విణ. 1. వినఁదగినది: చూ, శ్రవణీయము: అం. 2. (ఇదెప్రబంధాదికము): చూ, కావ్యము. 4.

శ్రా

శ్రాంతి, సం. వి. ఇ. స్త్రీ = సేద: అవరతి, ఆరతి, ఉపరతి, ఉపరమము-ఉపరామము, పరిశ్రాంతి, విశ్రమము-విశ్రామము. (తె.)-ఉడుకుప-ఉడ్డువ, ఊరట-ఊఱట. (చూ, విశ్రామము. 1.)

శ్రాంతుఁడు, సం. వి. అ. పుం. 1. యతి: చూ, సన్న్యాసి; విణ 2. శాంతిబొందినవాఁడు; 3. అలసినవాఁడు: మిసిమంతుఁడు.

శ్రాణ, సం. వి. ఆ. స్త్రీ. 1. కాఁపుడుగంజి: చూ, సాదము(1); విణ. 2. కాంచఁబడినది: ఇద్ధము, ఉత్తప్తము, తప్తము, ప్రతప్తము, శృతము. (తె.)— ఉదిరి; 3. పక్వమైనది: చూ, సంస్కృతము. 5.

శ్రాద్ధకర్మము, అం: చూ, శకునరహితములు.

శ్రాద్ధదేవుఁడు, సం. వి. అ. పుం. యముఁడు: చూ, కలి. 5.

శ్రాద్ధము, సం. వి. అ. న. 1. కాలపాత్ర నియమములచేతఁ జేసెడు శ్రాద్ధబోధిత పితృకర్మము. (అంత్యకర్మాదులు.) తద్విశేషములు:—౧. మొదటిసంవత్సరమున చచ్చినవారిం గూర్చి ప్రతిమాసమునను జేయు శ్రాద్ధకర్మము: అన్వాహార్యము, మాసికము; ౨. చచ్చినవారింగూర్చి సంవత్సరాంతమునఁ జేయు శ్రాద్ధకర్మము: సంవత్సరీకము-సాంవత్సరికము. (తె.)— ఏఁడుడి; ౩. చచ్చినవారింగూర్చి ప్రతి వత్సరమునను జేయు శ్రాద్ధకర్మము: ఆబ్దికము, ఆర్యకము, తద్దినము, తిథి, దినము, ప్రత్యాబ్దికము, వైదికము, సాంవత్సరికము-సంవత్సరీకము. (తె.)—ఏఁడుడి; ఈ: చూ, సపిండీకరణము; ఋ: చూ, షాణ్మాసికము; ౬: చూ, షోడశము. 2. (ఇందుల విశేషములు:— ఆగ్నేయము, సాక్ష్యము, సంప్రేషణము, మాసికము.) (చూ, కర్మములు.) (చూ, సావత్సరికము); విణ. 2. శ్రద్ధతోఁగూడినది.

శ్రాద్ధములయందు మాంసపరిగ్రహము, అం: చూ, కలియుగ వర్జ్యములు.

శ్రాద్ధేశాకచతుష్టయమ్, న్యా. తద్దినమునాఁడు నాలుగుకూరలు వండవలెను.

శ్రామము, సం. వి. అ. పుం: చూ, మాసము. 1.

శ్రాయము, సం. వి. అ. పుం. 1. శ్రయణము. ఆశ్రయించుట: చూ, సన్నిధానము. 2; విణ 2. శ్రీ సంబంధమైనది.

శ్రావటికుఁడు, సం. వి. అ. పుం. గొడుగు పట్టెడువాఁడు: ఛాయాకరుఁడు.

శ్రావణము, సం. వి. అ. న. 1. వినిపించుట: చూ, శ్రవణము. 1; అం. పుం. 2. శ్రావణమాసము: చూ, మాసములు.

శ్రావణి, సం. వి. ఈ. స్త్రీ. 1. బోడతరము*: చూ, హపుష; 2. శ్రవణానక్షత్రముతోఁగూడిన శ్రావణపౌర్ణమి.

శ్రావణిక, అం.శ్రావణమాసము: చూ, సంవత్సరము (మాసములు.)

శ్రావ్యము, సం. విణ. 1. వినఁదగినది: చూ. శ్రవణీయము: అం. 2. అనూచ్యము దృశ్యముశ్రావ్యము అని ద్వివిధము. అందుశ్రావ్యమొకటి. ("చూడఁదగినది దృశ్యము; శ్రావ్యము సర్వశ్రావ్యము నియతశ్రావ్యమునయ్యె సర్వశ్రావ్యము ప్రకాశము) నియతశ్రావ్యము (స్వగతము) కొందఱు దరినున్నవారికి వినఁబడుట యనియు నందురు.")

శ్రి

శ్రితుఁడు, సం. విణ. 1. ఆశ్రితుఁడు; 2: చూ, సేవితుఁడు.

శ్రియస్సమృద్ధాఅపిహింతిదుర్నయః, న్యా. చెడ్డతనము సమృద్ధమైన సిరినిహరించును.

శ్రీ

శ్రీ, సం. వి. ఈ. స్త్రీ. 1. సిరి-సీ-తిరు, శ్రీదేవి: చూ, లక్ష్మి. 1; 2. = సిరి-సీ-తిరు. సంపద: చూ, సంపత్తి. 1; 3 =సిరి.

ఐశ్వర్యము: చూ, సంపత్తు. 1. 4: చూ, త్రివర్గము. 1 (ధర్మార్థకామములు); 5. వృద్ధి: చూ, హెచ్చు. 2; 6. శోభ: చూ, వెలుతురు. 1; 7. అలంకరణము: చూ, భూషణము. 2; 8. కీర్తి: చూ, సమాఖ్య. 1; 9. బుద్ధి: చూ, హృల్లేఖము. 2; 10: చూ, సరస్వతి; 11. విషము చూ, సంగరము. 6; 12. ఉపకరణము: చూ, సాధనము. 2; 13. మారేడు*: చూ, శ్రీపర్ణము; పుం. 14. శ్రీయనురాగము. చూ, స్వరము. 2; స్త్రీ. 15. బౌద్ధదేవి: చూ, భార్య.1-ళం: శ్రీకంఠి, అం: చూ, వేసరషాడవజవిభాషలు.

శ్రీకంఠిక, అం: చూ, భిన్నషడ్జకజభాషలు.

శ్రీకంఠుఁడు, సం. వి. అ. పుం: చూ, శివుఁడు. 1.

శ్రీకరుఁడు, సం. విణ. 1. సంపత్కరుఁడు: చూ, సంపన్నుఁడు; 2. శ్రీరాగము పాడువాఁడు; 3: చూ, విష్ణువు. 1.

శ్రీకార్యము, సం.వి.అ.న. గుడిపాడుపత్తెము (చూ, రపము.1.)

శ్రీకాళహస్తీశుఁడు, సం. విణ: చూ, కలింగుఁడు. 2.

శ్రీకీర్తి, అం: చూ, జన్యతాళములు.

శ్రీకృష్ణాయనమః, అం. (కృష్ణః = కర్షతి = ఆత్మసాత్కరోతి, ఆనన్దత్వేన భక్తానాంమనః పరిణమయతి) భక్తులయొక్క మనస్సును ఆనందమయముగాఁజేయు వస్తువుకొఱకు నమస్కారము: చూ, ఓమ్.

శ్రీఖండము, సం. వి. అ. పుం.=సిరిగందము—శ్రీగంధము: చూ, వాసన. 1.

శ్రీగంధము, సం. వి. ఆ. పుం. = సిరిగందము. 1: చూ. శ్రీఖండము; అం. 2: చూ, కంధములు.

శ్రీగర్భుఁడు, సం. వి. అ. వుం: చూ, విష్ణువు. 1.

శ్రీఘట్టము, సం. వి. అ. పుం.=సిరిగట్టు: చూ, శ్రీశైలము.

శ్రీఘనము, సం. వి. అ. న. మీఁగడపెరుఁగు: చూ, స్తన్యము.

శ్రీఘనుఁడు, సం. వి. అ. పుం: చూ, బుద్ధుఁడు.

శ్రీచూర్ణము, సం. వి. అ. న; చూ, తిరుచూర్ణము.

శ్రీతాళము, సం. వి. అ. వుం. ఒకరకముతాడి*. కుంతాళము-కుంతాళి, గుడపాకి, గూధపాకి, తృణపుష్పిక, బృహస్కంధము, మహాతాడి, మృదుఫలము, శరాఫల, శిలాఫల, హింతాళి. (తె.)- కోఁదాడు. తద్వి.— ౧. తాడికి:—అక్షము. కరపత్రవంతము, కాలము, కుశికము, తరురాజము, తాళ—తాళము-తాళి, పత్రల, లాంగలము, లేఖ్యపత్రకము, వరాంగన. (తె.)- తాటి, తాడి-తాడు-త్రాడు; ౨. పెద్దతాడికి.—(మి) రామతాడు; ౩. (తె)-ముసుఁగుబొంద*; ౪. తాటి వండునకు:- చోచము; ౫. ఈఁదాడికి: చూ, హింతాలము.

శ్రీదుఁడు, సం.వి.అ.పుం. (సంపదనిచ్చువాఁడు) 1.అర్థపుఁడు, అర్భకుఁడు, అసిధరుఁడు, ఇచ్ఛావసుఁడు, ఏకకుండలుఁడు, ఏకపింగళుఁడు—ఏకపింగుఁడు, ఏలబిలుఁడు—ఐలబిలుఁడు, ఓ, కిన్నరేశుఁడు, కిన్నరేశ్వరుఁడు, కుండలి, కుతనువు, కుబేరుఁడు, కుహువు, కైలాసనాథుఁడు, కైలాసౌకసుఁడు, గుహ్యకేశ్వరుఁడు, చక్రోధుఁడు, జాతిదైత్యుఁడు, త్రిశిరుఁడు, త్ర్యంబకసఖుఁడు, ధనకేలుఁడు, ధనదుఁడు, ధనాధిపుఁడు, నరవాహనుఁడు, నిధినాథుఁడు, నృపతి, పిశాచకి, పుణ్యజనేశ్వరుఁడు, పౌలస్త్యుఁడు, మనురాట్టు, మనుష్యధర్మ్మఁడు, యక్షిరాట్టు, యక్షుఁడు, రత్నగర్భుఁడు, రాజరాజు, వసువు, వైశ్రవణుఁడు, శ్రీమతుఁడు, శ్రేష్ఠుఁడు, శ్వేతోదరుఁడు, సత్యసంగరుఁడు, సరస్వతుఁడు, సోముఁడు, హర్యక్షుఁడు. (తె)-కాయకంటి (కాయకన్నేటి), గిబ్బరౌతుసకుఁడు, గుడ్డికన్నాదుసా, గొల్ల, చాగకాఁడు, జక్కినీఁడు, జక్కులజేఁడు, తత్తడినెక్కుదంట, పయిఁడిజేఁడు - పైఁడిజేఁడు - పసిఁడిజేఁడు, బాబారౌతు, మానిసిరౌతు, ముక్కంటిచెలి, రాజరాజు-రారాజు రాజేఁడు, రొక్కపుదొర, రొక్కములజేఁడు, లిబ్బిదొర, లిబ్బులమేటి, వజక్కేలిక, వానీఁడు; 2: చూ, సంపన్నుఁడు; అం. 3: చూ, దిగధిపతులు.

శ్రీధరము, నం. వి. అ. పుం.=సీదరము: చూ, సర్పము. 1.

శ్రీధరాయనమః, అం. (శ్రీధరః = శ్రియంధరతీతి) కీర్తి వహించిన వస్తువుకొఱకు నమస్కారము: చూ, ఓమ్.

శ్రీధరుఁడు, సం. వి. అ. పుం. 1: చూ, విష్ణువు. 1; 2. బుద్ధదేవుఁడు: చూ, సన్యాసి (బుద్ధుఁడు. 1.)

శ్రీనందనము, అం: చూ, జన్యతాళములు.

శ్రీనివాసుఁడు, సం. వి. అ. పుం. 1: చూ, విష్ణువు. 1; 2: వెంకటేశ్వరుఁడు. (తె.)- తిమ్మప్ప, తిమప్పఁడు.

శ్రీపతి, సం. వి. ఇ. పుం. 1: చూ, విష్ణువు. 1; 2: చూ, రాజు.1.

శ్రీపదము, సం. వి. అ. పుం. బోదకాలు: చూ, హాజి.

శ్రీపర్ణము, సం. వి. అ. న. 1: అగ్నిమంథము, అగ్నిమంథనము, అరణి, కటుశృంగాలము, కణిక-గణిక, కాంచనపుష్పి, గంధకుసుమ, గంధపత్ర-గంధపత్రిక, గంధపీత, గంధపుష్పి, గంధశాకము, గంధాఢ్య, గణికారిక, గౌరసువర్ణము-గౌరసౌవర్ణము, జయ, పావకము. (తె.)- కూరనెల్లి, నెల్లి, తక్కడ-తక్కెడ. తద్వి.—౧. అగ్నికము, అరణి, తపనము. (తె.)- చిఱునెల్లి, పిన్ననెల్లి; ౨. వనాగ్నిమంథము. (తె.)- అడవినెల్లి.*; 1. తామర*: చూ. సహస్రపత్రము; పుం. 3. మారేడు*: చూ, శ్రీఫలము.

శ్రీపర్ణి, సం. వి. ఈ. స్త్రీ. 1. గుమ్మడు*: చూ, సర్వతోభద్ర; 2. చేఁకు*: చూ, సర్వతోభద్ర; 3. పాఁపరబుడమ*: చూ, సర్వతోభద్ర.

శ్రీపర్ణిక, సం. ఆ. స్త్రీ. —పై.—

శ్రీపాంచరాత్రబ్రాహ్మణులు, అం. వీరు ద్రావిడులలో నొక తెగవారు. ఏకాయన యజుశ్శాఖాప్రవర్తకులు. కాత్యాయన సూత్రానుష్ఠాతలు. వైదికులు. భగవచ్ఛాస్త్రోక్తపంచసంస్కార దీక్షాపరులు. ఆత్మార్థపరార్థయ జనముల నారాయణునితప్ప యితరదైవముల నారాధింపని ఏకాంతవైష్ణవులు. వీరుదక్షిణదేశమందు విస్తారముగను క్వచిత్క్వచిదాంధ్ర దేశమునను క్వచిత్ కన్నడదేశమునను గనుపించుచున్నారు: చూ, ద్రావిడులు.

శ్రీపుత్రము, సం. వి. అ. న. గుఱ్ఱము: చూ, హయము.

శ్రీపుత్రుఁడు, సం. వి. అ. పుం. సిరిచూలి: చూ, మన్మథుఁడు.

శ్రీఫలము, సం. వి. అ. పు: కందకము, కర్కటాహ్వము,

కర్కోటకము, గంధపత్రము, గంధఫలము, గోహరితకి, గోహితము, బిల్వము, మంగళ్యము, మాలూరము, వర్షపాకి, శాండిల్యము, శ్రీపర్ణము, శ్రీవృక్షము, శైలూషము. (తె.)-బిలువము, మారెడు-మారేడు*. తద్వి – ఁ. గంధగర్భము. (తె.)- కొండమారేడు*; ఁ. మారేడుపండునకు.-బిల్వము. (తె.)- బిలువము.

శ్రీఫలి, సం. వి. ఈ స్త్రీ. 1. ఆకర, అనంత, అమలకికము, అమృతము, అమృతఫల, అసన, ఆమలకము-ఆమలకి, కయస్థ-కాయస్థ, కర్షఫల, కాష్ఠధాత్రీఫలము, కూపాండక, కోరంగము, క్షుద్రజాతిఫలము, క్షుద్రామలకము, గుల్మ-గుల్మి, జాతి, తిష్యఫల, దివ్య, ధన్య, ధాత్రి, మండ, రంగ, రాధ, వయస్థ, వృష్య, శివ. (తె.)-ఉసిరిక, నెల్లి*. తద్వి.- ఁ. పుల్లయుసిరిక; ఁ. రాచయుసిరిక*; ఇ. ఉసిరికకాయకు.-గంధమూలిక; 2. అస్పృశ, అక్లిక, కాల, కాలి, కుత్సల, కృష్ణ, కేశి, క్రీతకిక, క్లితకిక, గంధపుష్ప, గ్రామీణ, చండాలి, డోల, దుర్గ, ద్రోణీ, నీలము, నీలి-నీలిని, బహుళ, మధుపర్ణి, రంజని–రజని, రేవ, శ్యామ. (తె)- అవిరి, నీలి*. తద్వి.— ఁ. అజలోమ, ఆలకము, కేశార్హ. (తె.)-పెద్దనీలి, పెద్దవిరి; ఁ. చండాలిక, విషఘ్ని, విషాణిక, వృష. (తె.)- పిన్ననీలి.* (చూ, రంజివి)

శ్రీఖాసి, సం. వి. ఈ. స్త్రీ = తివాసి. చిత్రాసనము: చూ, సాళూకము (రల్లకము.)

శ్రీమంతము, సం. వి. అ. పుం. 1. బొట్టుగు*: చూ, శ్రీమాన్; విణ. 2. సంపదగలది: శ్లీలము; 3. ఒప్పిదముగలది, నలువు: చూ, హృద్యము. 2.

శ్రీమంతుఁడు, సం. వి. త్. పుం. 1: చూ, విష్ణువు. 1: 2: చూ, శ్రీదుఁడు; 3: చూ, సహస్రాక్షుఁడు; విణ 4 =సిరిమంతుఁడు, లక్ష్మనుఁడు: చూ, సంపన్నుఁడు; 5. ఒప్పిదముగలవాఁడు: చూ, సజ్జనుఁడు. 2.

శ్రీమతి, సం. వి. ఈ. స్త్రీ. = సీమాటి, భాగ్యశాలిని: చూ, సౌభాగ్యవతి.

శ్రీమలిబ్రాహ్మణులు, అం: చూ, ఘూర్జరబ్రాహ్మణులు. ("ఘూర్జర బ్రాహ్మణులలో నొకతెగ. ఋక్లయజుర్వేదులు. విష్ణుమతస్థులు. వీరిలో ననేకతెగలు కలవు. మాఘుఁడనుకవి యీ తెగలోనివాఁడు".)

శ్రీమాన్, సం. వి. న్. పుం. 1. తిలకము*, మంజరి, శ్రీమంతము: చూ, నువ్వు (నువ్వులు.) తద్వి:— ఁ. పెద్దనువ్వునకు:— మహాతిలకము. (తె.)– పెద్దనువ్వు; ఁ. పొట్టినువ్వునకు:– (తె.)—పొట్టినువ్వు; ఇ. నూఁబొడికి:–పిష్టకము: ఴ. నువ్వుపువ్వునకు:— వజ్రపుష్పము; 2. శ్రీమంతునిబిరుదు; 3. విష్ణుభక్తులయొక్కయు, శ్రీవైష్ణవులయొక్కయు బిరుదు.

శ్రీముఖ, అం: చూ, సంవత్సరములు.

శ్రీముఖము, సం. వి. అ. న, (గురువు మున్నగుపెద్దలు వ్రాసిపంపెడు) శుభలేఖ.

శ్రీరంగఁడు, సం. వి. అ. పుం.=సిరంగఁడు. శ్రీరంగనాథుఁడు. (తె.)-నంబెరుమాళ్లు, రంగఁడు, సిరంగఁడు-సీరంగఁడు.

శ్రీరంగము, సం. వి. అ. పుం. = సిరంగము. ఉభయకావేరీల మధ్యముననుండు ఒక దివ్యక్షేత్రము. దీనినే వైకుంఠమందురు. రంగము: చూ, క్షేత్రములు.

శ్రీరమణము, అం: చూ, వృత్తము. 1. (ఇదిరుగ్మవతీఛాయను తొలిచరణమున్ను, దోదకవృత్తఛ్ఛాయను కడమ చరణములన్ను నడచును.)

శ్రీరాగము, అం: చూ, పురుషరాగములు. (స్వరము. 2.)

శ్రీరామావతారము, అం. (శ్రీరాముఁడు: చూ, అవతారములు. (రావణుఁడను రాక్షసరాజు భూలోకమంతను జయించెను. వానికందఱును భయపడుచుండిరి, శ్రీరాముఁడు తనభార్యయగు సీతతోడను, తమ్ముఁడగు లక్ష్మణునితోను, దండకాటవినిఁ దిరుగుచుండెను. అందే పర్ణశాలలో నొంటిగానున్న సీతను రావణుఁడెత్తుకొని పోయెను రామలక్ష్మణులు సీతకొఱకు వెదుకఁగ సీత రావణునిలంకలో నుండినట్లు తెలిసెను. రామలక్ష్మణులు వానరులసహాయమున సముద్రమునుదాఁటి రావణుని, వానికొడుకులు మొదలగువారినిఁజంపిఁ సీతనుదీసికొని అయోధ్యకు వచ్చిరి. ఇదియె రామావతారము.

శ్రీరాముఁడు, అం. 1.=సీరాముఁడు. ఏకవీరుఁడు, ఐక్ష్వాకుఁడు, కపిప్రభుఁడు, కపిరథుఁడు, కాకుత్సుఁడు, కౌశలేయుఁడు, కౌశికప్రియుఁడు, కౌసల్యాజని, క్షీరశీర్షుఁడు, ఖరధ్వంసి, దనకంఠజిత్తు, దాశరథి, నాథుఁడు, పురందరుఁడు, రఘునాథుఁడు. రఘురాముఁడు, రామచంద్రుఁడు, రామభద్రుఁడు, రాముఁడు. సీతాపతి. (తె.)— రాఘవుఁడు, సీరాముఁడు; అం. 2: చూ, మహారాజులు.

శ్రీలము, సం. వి. అ. పుం: చూ, శూలము. 8.

శ్రీలుఁడు, సం. విణ. 1: చూ, సంపన్నుఁడు; 2: చూ, సజ్జుఁడు2.

శ్రీవత్సము, సం. వి. అ. పుం. 1. విష్ణువుయొమ్మునందలి మచ్చ, లాంఛనము: చూ, లక్షణము. 1—౩; 2. సురంగభేదము: చూ, రంధ్రము. 1.

శ్రీవత్సలాంఛనుఁడు, సం. వి. అ. పుం: చూ, విష్ణువు. 1.

శ్రీవత్సగోత్రము, అం: చూ, గోత్రము. 13—8—2.

శ్రీవరాహుఁడు, సం. వి. అ. పుం: చూ, విష్ణువు. 1,

శ్రీవరుఁడు, సం. వి. అ. పుం.=సిరివరుఁడు. —పై.—

శ్రీవల్లి, సం. వి. ఈ. స్త్రీ. 1. అటికము, ఉర్జకము, ఏకాష్ఠీలము, కంటవల్లి, కాకనామము, కాకశీర్షము, కునళి, క్రమపూరకము, పాశుపతము, బకపుష్పము, బకము-బకము, వల్లిక, వసుకము, వసువట్టము, వసువు*;2; చూ, లింగదొండ*.

శ్రీవాసము, సం. వి. అ. పుం. 1: చూ, వృషధూపము; 2. తామర*: చూ, సహస్రపత్రము.

శ్రీవృక్షకము, సం. వి. అ. పుం. గుఱ్ఱముయొమ్మునందుఁగల సుడి: చూ, సుడి.

శ్రీవృక్షకి, సం. వి. న్. పుం. శ్రీవృక్షకమను సుడిగలగుఱ్ఱము: చూ, హయము.

శ్రీవృక్షము, సం. వి. అ. పుం. మారేఁడు*: చూ, శ్రీఫలము; 2 రావి*: చూ, శ్యామలము.2; అం.3: మా, అశ్వత్థము.

శ్రీవృత్తము, అం: చూ, వృత్తము. 1.(పాదమునకుఒక్కొక్కయక్షరము గురువుగాఁగల మొదటి ఛందస్సునందు పుట్టిన

వృత్తము. ఉదా: — "శ్రీ—గో—పా—లా".)

శ్రీవేష్టము, సం. వి. అ. పుం: చూ, శ్రీవాసము. 1.

శ్రీవైఖానస బ్రాహ్మణులు, అం. (వైఖానస బ్రాహ్మణులు): చూ, ద్రావిడులు (ద్రావిడులలో నొకతెగ. వీరు ఏకాయన యజుశ్శాఖీయులు. వైఖానససూత్రానుష్ఠాతలు. వైదికులు. భట్టాచార్యులు అను బిరుదముకలవారు. గర్భచక్రాంకనపరులు. ఆత్మార్థయజనమును శ్రీశాస్త్రోక్త పరార్థయనముల నారాయణునితప్ప యితరదైవముల నారాధింపని ఏకాంతవైష్ణవులు. వీరు ద్రవిడ, ఆంధ్ర, కన్నడదేశములందున్నారు.)

శ్రీవైష్ణవబ్రాహ్మణులు, అం: చూ, ద్రావిడులు ("యజుర్వేదులు కొందఱును, ఋగ్వేదులు కొందఱును, సామవేదులు కొందఱును, శుక్లయజుర్వేదులొక కొందఱును కలరు. ఆశ్వలాయన ఆపస్తంబ బోధాయన ద్రాహ్యాయనకాత్యాయన సత్యాషాడాది సూత్రప్రవర్తకులై శ్రీపాంచరాత్రోక్త పంచసంస్కారపరులై వైష్ణవేష్ట్యారులచే శ్రీవైష్ణవులని ప్రసిద్ధిఁ జెందినవారు. వీరిలో వడహలా తెంగలయను సంప్రదాయభేదములచే ద్రావిడ ప్రబంధ ప్రాధాన్యముగల వారొక కొందఱును వేదమును ప్రబంధములు రెండును ప్రధానమనువారు కొందఱునునై పురశ్శిఖాది భేదములతోవర్తింపుచు అందఱును విశిష్టాద్వైత ప్రవర్తకులై యున్నారు.")

శ్రీశైలము, సం. వి.అ. పుం.1.ఒకశ్రేష్ఠపర్వతము: శ్రీఘట్టము, సిరిగట్టు: చూ, హిమాలయము (పర్వతము); అం. 2: చూ, లింగములు.

శ్రీసంజ్ఞము, సం. వి. అ. న. దేవకుసుమము*: వరాళము: చూ, లవంగము. తద్వి:-లవంగపు పువ్వునకు:-శృంగారము.

శ్రీసర్వదండిని, అం: చూ, తంత్రములు.

శ్రీహస్తిని, సం.వి.ఈ స్త్రీ. గురువు, భూరుండి*: చూ, హస్తిని.

శ్ర

శ్రుతమగు, సం. న. క్రి: చూ, విను. 2.

శ్రుతము, సం. వి. అ. న. 1. వినికి: చూ. శ్రవణము. 2; 2. శాస్త్రము: చూ, శాస్త్రము. 1; విణ. 3. వినఁబడినది.

శ్రుతి, సం వి. ఇ. స్త్రీ. 1: చూ, వేదము; 2. చెవి: చూ, శ్రోత్రము; 3. వినికి: చూ, శ్రవణము. 2; 4.=సుతి. సంగీతమందలి మేళగింపు: చూ, సుతి. 2; 5.=సుతి. కంఠస్వరాదులకు సహాయమగు తంత్రి లోనగువాని ధ్వని: చూ, సుతి. 3; 6. = సుతి. ఒలిచి సుతిపోయుట కేర్పఱచిన తోలుతిత్తి: ఉపాంగము. (తె.)—తిత్తి, సుతి (చూ, సంచి): చూ, సుతి. 4; 7.=సుతి. కొలిమితిత్తి (అనికొందఱు) చూ, భస్త్రి; 8.=సుద్ది. వృత్తాంతము: చూ, సమాచారము. 2; 9. చూ, శబ్దము. 2; అం. 10: చూ, రసవద లంకారములు; 11: చూ, అష్టాదశపదార్థములు.

శ్రుతికారి, సం. వి. ఇ. పుం.=సుతివాఁడు, తిత్తినూఁదువాఁడు: చూ, సుతికాఁడు.

శ్రుతులు, అం. (శ్రుతిస్థానములు.) (చూ, ఉచ్చతమము):— తీవ్రము, కుముద్వతి, దయావతి, ఛందోవతి మందము, రంజనము, రక్తిక, రౌద్రి, క్రోధము, వజ్రిక, ప్రసారిణి, ప్రతి, మార్జని, క్షితి, రక్తా, సందీపము, ఆలాపి, మదంతి, రోహిణి, రమ్యా, ఉగ్ర, క్షోభిణి. (22)

(శ్రే)

శ్రేణి, సం. వి. ఇ. పుం. స్త్రీ. 1. అళి-ఆళి-ఆలి—ఆవలి—ఆవళి, ఛట, ఛాయ, ధోరణి, వంక్తి, పాళి, పిచ్ఛ, వారము, వీచి, వీథి, సరణి. (తె.)—అంచె (బ), ఓలి, చాలు—చాలుపు-చాల్పు, తరబడి, తరము, తోరణ, దొంతి, దోర, పదుగు, పరి, పవుఁజు-పౌఁజు, బంతి, బారు, మునుము—మున్ము, రాజి, రాజిక, రేక, వంతు, వరుస, సంతతి, సొరిది, సొలపు, సోరి, తద్వి.—ఁ. చుక్కలచాలుకు:—(తె.)—చుక్కలచేఱు; ౨. ఉత్పంక్తికి-ఉత్పంక్తి. (తె.)—అడుకు, దొంతర-దొంతి, దోర, పేరుపు-పేర్పు, వరుస; ౩. క్రిక్కిఱిసిన పంక్తికి:—రాజి. (తె.)—లేక; ౪. ఇండ్లవరసకు:—వాటము, వాటిక. (తె.)—వాడ (చూ, మార్గము. 1); 2. సమానులైన శిల్పులవరుస: చూ, స్వర్ణకారుఁడు; 3. బొక్కన: చూ, హరివాణము. (పాత్రము. 6-౩); అం. 4. శ్రేణి, మాల, క్రమము, పరంపర. ఁ. ఆరోహశ్రేణి, ఉచ్చశ్రేణి; ౨. పరిచ్ఛిన్నశ్రేణి: 3. అవరోహణ శ్రేణి; ౪. అపసృతశ్రేణి; ౫. అనంతశ్రేణి. మొ.

శ్రేణిక, సం. వి. ఆ. స్త్రీ. గుడారము: చూ, సదనము. 1.

శ్రేణుఁడు, సం. వి. అ. పుం. మగధదేశీయరాజవిశేషము.

శ్రేయము, సం. వి. స్. న. రూ-శ్రేయస్సు. శమ్. 1: చూ, శుభము. 1; 2. ధర్మము: చూ, సుకృతము. 1; 3: చూ, మోక్షము. 1; 4. ముఖ్యము: చూ, శ్రైష్ఠ్యము; విణ. 5. శ్రేష్ఠమైనది: చూ, శ్రైష్ఠ్యము.

శ్రేయసి, సం. వి ఈ. స్త్రీ. 1. కరక*: చూ, హరీతకి: 2. గజపిప్పలి*: చూ, పిప్పలి. 1-౨; 3. చిఱుబొద్దిక*:చూ, విద్ధకర్ణి.

శ్రేయసికేనతృప్యతేఽన్యా. మేళ్ళుచాలుననియెవ్వఁడుతృప్తిపడునుఽ

శ్రేయస్సు, సం. వి. స్. న. విణ: చూ, రూ-శ్రేయము.

శ్రేయాంసిబహువిఘ్నాని భవంతి మహతామపి, న్యా. పెద్దపెద్దలకును, శ్రేయములకు విఘ్నములు గలుగును.

శ్రేష్ఠమగు, మి. అ. క్రి:- (తె.)—ఉరు-ఉఱు.

శ్రేష్ఠము, సం. విణ. ముఖ్యము: చూ, శ్రైష్ఠ్యము.

శ్రేష్ఠవాచకములు, అం:- మతల్లిక, మచర్చిక, ప్రకాండము, ఉద్ధ్వము, తల్లజము. (5)

శ్రేష్ఠి, సం.వి.న్.పుం. 1. కులమునందు శ్రేష్ఠుఁడైనశిల్పి: చూ, స్వర్ణకారుఁడు; 2. కులశ్రేష్ఠుఁడైనవాఁడు: చూ, సజ్జనుఁడు; 3.=సెట్టి. కోమటిపేరునకు అనుబంధము: చూ, వైశ్యుఁడు.

శ్రేష్ఠుఁడు, సం. వి. అ. పుం. 1. కుబేరుఁడు: చూ, శ్రీదుఁడు;

విణ. 2. మేలిమిఁబొందినవాఁడు:- అగ్రగణ్యుఁడు, అగ్రజన్ముఁడు, అగ్రతస్పరుఁడు, అగ్రసరి, అగ్రణి, అగ్రయాయి, అగ్రసరుఁడు-అగ్రేసరుఁడు, అగ్రిముఁడు, అగ్రియుఁడు—అగ్రీయుఁడు—అగ్రుఁడు (అగ్ర్యుఁడు) అనవరార్థ్యుఁడు-అనవరార్థ్యుఁడు, అనుత్తముఁడు, అనుత్తరుఁడు, ఉత్తముఁడు, ఉదీచ్యుఁడు, ఋషభుఁడు, జ్యాయుఁడు, నాయకుఁడు, పరార్థ్యుఁడు, పారమార్థికుఁడు, పుంగవుఁడు, పున్నాగము, ప్రధానుఁడు, ప్రబర్హుఁడు, ప్రముఖుఁడు, ప్రవరుఁడు, ప్రవేకుఁడు, ప్రాగ్రహరుఁడు-ప్రాగ్ర్యుఁడు, బృందారకుఁడు, మల్లుఁడు, ముఖ్యుఁడు, యువ, వరిష్ఠుఁడు, వరీయుఁడు, వరుఁడు, వరేణ్యుఁడు, వర్యుఁడు, వీరుఁడు, వృషుఁడు, శార్దూలుఁడు, సత్తముఁడు, సార్థవాహుఁడు, స్థపతి. (తె.)- అంకకాఁడు, అనుఁగు, కన్నాకు, గమికాఁడు, గామిడి, గ్రామణి, జెట్టి, తలకట్టు, దొడ్డవాఁడు, నాఁడెకాఁడు—నాఁడెకాఁడు, పెగడ-ప్రెగడ-ప్రెగ్గడ-ప్రెవడ, మాసటి—మాసటీఁడు-మాస్టీఁడు, మేటరి, మేటి, మేలుబంతి, మొదటివాఁడు, హసదు. తద్వి.—ఉత్తమోత్తముఁడు, పరాత్పరుఁడు, వరీయుఁడు. ("చూ, హసదు. 1.")

శ్రై

శ్రైష్ఠ్యము, సం. వి. అ. న. 1. శ్రేష్ఠత్వము:- ఆకరము, ఉత్కర్షము, ఔత్కృష్టము, కల్యము, కుంజరము, తంత్రము, నాగము, ప్రధానము, లక్ష్మము, లలామము, వీరభద్రము, వ్యాఘ్రము, శమ్, శిరము. శ్రేయము-శ్రేయస్సు, సింహము, (తె.)—ఆణిమ, ఎక్కువ, ఒసపరి, తరము, తలకట్టు, నేటు, పచరణ, మంచి, మిహి, మేలుబంతి—మేల్బంతి. తద్వి.—ఁ. (విణ) శ్రేష్ఠమైనది:-అంగి, అగ్రణి, ఆగ్రను-అగ్రిమము-ఆగ్రియము-అగ్రీయము-అగ్ర్యము, అచ్ఛాణి, అతిశోభనము, అనవద్యము, అనవరార్థ్యము, అనుత్తమము, అనుత్తరము, అనుపము, అర్ఘ్యము, అవదాతము, ఉత్తమ—ఉత్తమము, ఉత్కృష్టము, ఉరము, ఏకము, కకుత్తు—కకుదము, కుతూహలము, జ్యేష్ఠము. తిలకము, నాగరికము, నికరము, పరమము—పరము, పరార్థ్యము, పుష్కలము,ప్రథమము, ప్రబర్హము,ప్రశస్తము,ప్రముఖము, ప్రాగ్రహరము-ప్రాగ్ర్యము, భద్రము, ముఖ్యము, వరము, వరేణ్యము, వర్యము, వీరము, వృషభము, శస్తము, శ్రేయము-శ్రేయస్సు, శ్రేష్ఠము, సంస్కృతము, సత్తమము, సత్తు, సారము. (అవ్య):- ఆ, అభీక్ష్ణము-అభీక్ష్ణము, ఉరు. (తె ప.)—ఎక్కుడు, కన్నాకు, కుంకటి—కూఁకటి, తలమానికము, తల్లి, నయము, నిగరము-నిగారము, పెద—పెద్ద, మిక్కిలి, మిన్న, మిహి, మీసరము, మేటి, మేలు, మేలుతరము, మేలుబంతి—మేల్బంతి, మొగము, రకము, లెస్స, వంచ-వంచము, వావిరి, సిరాజీ; ఁ. మిక్కిలియురు వైనది:- అర్ఘ్యము, వరిష్ఠము; 3. అగ్రగణ్యము.

శ్రో

శ్రోణి, సం. వి. ఇ. ఈ. స్త్రీ:- అవరోహము, ఆరోహము, కకుద్మతి. కటకము, కటీరకము, కలత్రము—కళత్రము, కాంచీపదము, ఖల్లము, జ, జఘనము,నితంబము, ప్రోథము. తద్వి.—ఁ. మొలస్థానమునకు. (తె.)—మొత్త; ఁ పిఱుదులయున్నతికిఁ:- కటిప్రోథము, స్ఫిక్కు; ఁ. పిఱిఁదిమీదిగుంటకు;- కుకుందరము, కూపకము, కూపము, (తె.)—గుంట-గుంత; ఴ. కటిప్రదేశమునకు:- కకుద్మతి, శ్రోణిఫలకము. (చూ, మొల. 1)(ఇదె పలకలవలె నుండు శ్రోణి).

శ్రోణిఫలకము, సం. వి. అ న: చూ, శ్రోణి. ఴ.

శ్రోణుఁడు, సం. విణ. పిచ్చుకకుంటు: చూ, సూరసూతుఁడు.

శ్రోత, సం. విణ. (బు.ఈ.బు): (తె)—వినువాడు.

శ్రోతవ్యము, సం. విణ. వినఁదగినది శ్రవణీయము,శ్రావ్యము.

శ్రోత్రము, సం. వి. అ. న: కర్ణము, కుహరము, ధ్వనిగ్రహము, శబ్దగ్రహము, శబ్దాధిష్ఠానము, శ్రవణము, శ్రవము, శ్రుతి, (తె)- ఉలివులాగ. చెవి, జానుగ-జానుగు, లాఁగరి, వీను. తద్వి.— ఁ. బయటిచెవికి—శష్కులి; ఁ. చెవి వెనుకటిభాగమునకు.— (తె.)- పెద అం. 2: చూ, ఇంద్రియములు.

శ్రోత్రశృంగ న్యాయము, న్యా. ముందువచ్చిన చెవులకన్న వెనకవచ్చిన కొమ్ములు పొడవు.

శ్రోత్రియబ్రాహ్మణులు, అం: చూ, మైధిలులు (మైధిలులలో నొకతెగ. కృష్ణయజుర్వేదులు సామవేదులు ఋగ్వేదులునై ఆపస్తంబగోభిలఆశ్వలాయనశాఖాప్రవర్తకులునై యున్నారు)

శ్రోత్రియము, సం. విణ. 1. కొద్దిపన్ను (క్విటిరెంటు) గల యీనాముభూమి; అం. 2: చూ, ఇంద్రియములు.

శ్రోత్రియ విటన్యాయము, న్యా. ఒకశ్రోత్రియుఁడు బోగముదాని పద్దకుఁబోవ నదియు నాతని యధరపాన మాచరింపఁగా నాతఁడిట్లనెనఁట, "వేదాధ్యయనముచేఁ పవిత్రమగు నాముఖమును నెంగిలిసేయకుము. నీకంతప్రీతియున్నచో నాయెడమచెవినిఁగొనుకుము" ఎడమచెవినని యేల చెప్పవలెనన్నఁ గుడిచెవి గాయత్రీమంత్రోపదేశముచేఁ బవిత్రమైనదిగదా. "సామగాయన పూతంమే నోచ్ఛిష్టమధరేతురు, ఉత్కంఠితాసిచేద్భద్రే! వామంకర్ణం దశస్వమే."

శ్రోత్రియుఁడు, సం. వి. అ. పుం, వేదముఁజదివిన బ్రాహ్మణుఁడు, ఛాందసుఁడు: చూ, స్వస్తిముఖుఁడు, 1.

శ్రౌ

శ్రౌతము, సం. వి. అ. న. 1. గార్హపత్యాహవనీయ దక్షిణాగ్నులు. (చూ, వహ్ని.): చూ, అగ్నులు; విణ. 2. వేదమునందు విధింపఁబడినది. [భేదము.

శ్రౌతి, సం. వి. ఈ. స్త్రీ. ఇవాదిశబ్దప్రయోగముగల పూర్ణోపమా

శ్ల

శ్లక్ష్ణుఁడు, సం. విణ: చూ, రూ-శ్లక్ష్ణుఁడు.
శ్లక్ష్ణత్వక్కు, సం. వి. చ్. స్త్రీ. ఏఱుజాజి*: చూ, సుఖిక.
శ్లక్ష్ణము, సం. విణ. సన్నపునూలుపోఁగు; చూ, సూత్రము. 1.
శ్లక్ష్ణుఁడు, సం, విణ. రూ-శక్లుఁడు-శ్లక్ష్ణుఁడు. 1. అల్పుఁడు: చూ, హీనుఁడు; 2: ప్రియంవదుఁడు, ప్రియవాది. (తె.)- ఇచ్చకాలమారి, ఇచ్చకుఁడు, ఇచ్చగొండి.
శ్లథము, సం: విణ: శిథిలమయినది; జర్జరము-జర్జిరితము-జర్జరీకము, శిథిలము, శైథిల్యము. (తె.)-పడుబాటు, అఱుగుళ్లు,

శ్లా

శ్లాఘ, సం. వి. ఆ. స్త్రీ: 1. ప్రశంస, మిక్కిలిస్తుతి: చూ, స్తోత్రము; 2. పరిచర్య: చూ, సేవ; 3. ఇచ్ఛ: చూ, హొళి (వాంఛ.)
శ్లాఘన, సం. వి. ఆ. స్త్రీ: చూ, శ్లాఘ. 1.
శ్లాఘనీయము, సం. విణ: చూ, శ్లాఘ్యము.
శ్లాఘించు, సం. స, క్రి. ప్రశంసించు: చూ, స్తుతించు:
శ్లాఘ్యము, సం. విణ. శ్లాఘింపఁదగినగినది: శ్లాఘనీయము. (తె.)- పెచ్చు.

శ్లి

శ్లిష, సం. వి. ఆ. స్త్రీ. కౌఁగిలింత: చూ, సంశ్లేషము.
శ్లిష్టము, సం. విణి. శ్లేషతోఁగూడినది.

శ్లీ

శ్లీలము, సం. విణ. సంపదగలది: చూ, సంపన్నము. 1.

శ్లే

శ్లేష, సం. వి. అ. పుం. 1. కలయిక: చూ, సంయోగము; అం. 2: చూ, రూ-శ్లేషము; 3. రూ-శ్లేషము. కావ్యగుణములలో నొకటి: చూ, గుణములు, కావ్యగుణములు.
శ్లేషము, అం: 1(శ్లేష): చూ, అలంకారము 3("ఒకవాక్యమునకే యర్థాంతర కల్పనముచేయుట ఇదిప్రకృతఅప్రకృతప్రకృతాప్రకృత భేదముచేఁద్రివిధము. ఉ. మమ్ముమాధవుఁడేలుత. ఉ. మాదవ-మాధవ.") ("ప్రకృతాప్రకృతములకు శబ్ద మాత్రసామ్యముకలిగి రెండుపక్షములయందు రెండర్థముల నిచ్చునది శ్లేషాలంకారము. ఉదా.— ఉచ్చతరులచే నొప్పు మీఱుచు మంజులతలచే మించుకొమ్మల కాకరంబగు నప్పురంబారామంబు కడింది నొప్పుమీఱు". ఇచట సమాన ధర్మము లేకున్నను నగరమునకును నారామమునకును నుచ్చ తరులచే నొప్పుమీఱుచు నిత్యాది శబ్దములు రెండుపక్షముల యందు సమానముగా నుండుటవలన శ్లేషాలంకారము. ఉచ్చ తరులచేతన్=మిక్కిలి యున్నతులైనవారిచే=పురవరము. పొడవగుచెట్లచే=ఆరామపరము. మంజులతలచే=మృదు లత్వముచే, మించు=ఒప్పుచున్న, కొమ్మలకు=స్త్రీలకు, అని పురపరము. మంజులతలచే=మృదువగు తీఁగలచే, మించు= ఒప్పుచున్న. కొమ్మలకు=వృక్షశాఖలకు. అని యారామ పరము."); 2: చూ, శ్లేష. 3.
శ్లేష్మణుఁడు, సం. విణ: చూ, శ్లేష్మలుఁడు.
శ్లేష్మనాడి, వా. వి. కఫనాడి: చూ, వాతనాడి.
శ్లేష్మప్రకృతి, అం: చూ, ప్రకృతిత్రయము.
శ్లేష్మము, సం.వి న్.పుం. అవలాశము, కఫము, కషాయము, కల్కము, ఖటము-ఖేటము-ఖేటకము. (తె.)-కళ్ల-కళ్లి-కళ్ళె, తెమడ. (చూ, రోగము. 1). తద్వి.-చూ, శింఘాణము; అం. 2: చూ, దోషములు.
శ్లేష్మలుఁడు, సం. విణ. శ్లేష్మరోగముగలవాఁడు: శ్లేష్మణుఁడు.
శ్లేష్మాంతకము, సం. వి. అ. పుం. 1: చూ. రూ-శ్లేష్మాతకము; 2 ఒకమందు.
శ్లేష్మాతకము, సం. వి. అ. పుం: రూ-శ్లేష్మాంతకము-శ్లేష్మాతము, ఉద్దాలము, కందరటము, కర్బుదారకము, కర్బురటము. కోలకము, గంధపుష్పము, బహువారకము-బాహువారకము, వసంతకుసుమము, లేఖశాటము, శీతము, శేలువు. (తె.)— విరిగి-విరిగె-విరిఁ-విగిరి-విఱిగి-విఱివి.*. (నక్కేరు—సీమనక్కేరు అనియు వాడుక.)
శ్లేష్మాతము, —పై.—

శ్లో

శ్లోకము, సం వి.అ.పుం. 1.సంస్కృతపద్యము. ఛందోబద్ధమైన వృత్తము (కూర్చఁబడునది): కారిక, గాథ, ఈ, పద్యము, వృత్తము. (తె.)-పద్దియము-పద్దె-పద్దెము. (చూ,వృత్తము. 1.); తద్వి.—ం. అంతర్లాప; 2. కీర్తి: చూ, సమాఖ్య.

శ్వ

శ్వగడి, సం. విణ. వేఁటకుక్కలగుంపువాఁడు.
శ్వదంష్ట్ర, సం. వి.ఆ. స్త్రీ. పల్లేరు*: చూ, స్వాదుకంటకము.
శ్వనము, అం: చూ, తానములు.

శ్వనాడికము, సం వి. అ. న. అటకమామిడి*: చూ, మామిడి.
శ్వపచుఁడు, సం. వి. అ. పుం. చండాలుఁడు: చూ, సురియాళువు.
శ్వపుచ్ఛన్యాయము, న్యా. కుక్కతోఁక యెంతవంచికట్టినను వంకర తీరదను రీతి.
శ్వభోజనము, అం: చూ, నరకములు.
శ్వభ్రము, సం. వి. అ. న. 1. బెజ్జము: చూ, రంధ్రము. 1; 2. ఏనుఁగునుబట్టు పల్లను: చూ, వారి. 6.
శ్వయధువు, సం, వి. ఉ. పుం. వాఁపురోగము: చూ, శోఫ.
శ్వవృత్తి, సం. వి. ఇ. స్త్రీ. కొలువు: చూ, సేవ. 1.
శ్వశితము, అం: చూ, రతిధ్వనులు.
శ్వశురుఁడు, సం. వి. అ. పుం. 1. అలుమగలతండ్రి: గురువు, పూజ్యుఁడు. (తె.)—మామ; వా. 2: చూ, పూజ్యుఁడు. 2.
శ్వశురులు, సం. వి. అ. పుం. (బ.) అత్తమామలు.
శ్వశుర్యుఁడు, సం. వి. అ. పుం. 1. మగని అన్న. (తె.)—బావ, బావగారు; 2. భార్యఅన్న: బావ, బావగారు.
శ్వశ్రువు, సం. వి. ఊ. స్త్రీ. అలుమగలతల్లి. (తె.)— అత్త.
శ్వశ్రూభిక్షాన్యాయము, న్యా కోడలులేదనిన దానమున కడ్డు తగిలి అత్త స్వతంత్రురాలై తాను లేదనినరీతి.
శ్వశ్రేయసము, సం. వి. అ. న. 1: చూ, శుభము. 1; 2. సుఖము: చూ, సంతోషము; 3. ముక్తి: చూ, స్వర్గము. 2 (మోక్షము. 1): విణ. 4. శుభకరము: చూ, శుభము. 4.
శ్వసనము, సం. వి. అ. న. 1: చూ, శ్వాసము. 1; పుం. 2. గాలి: చూ, వాయువు; 3. మంగ*: అరాళము, కంఠము, కట (ఠ) హాటకము, కరహాటకము, కులకము, గాలవము, గాళము, ఛగలాండి, జగలము, తస్కరము, పిండి, పిండీతకము, బస్తాంద్రి, మదనము, మరువకము, వృషగంధిక, శల్యము. (తె.)—గాడిదగడపర, చాగరాడి, చాగరాడివెలికి, మంగ-ఱ్రమంగ. తద్వికేములు:— ఁ. కృష్ణపిండీతకము, కృష్ణపిండీరము. (తె.)— నల్లఱ్రమంగ; ఁ. కరహాటము, ఖీరము, మహాపిండీతకము, మహాపుత్రజీవి, స్థూలఫలము. (తె.)— పెద్దఱ్రమంగ*; ఇ. వేమునకు:-(చూ, వేము.1*.) (ఇందుకొన్ని శీర్షికాపదముల కడగల "శ్వసనము 2" ను "శ్వసనము 3" అని సవరించుకొనవలయును".)
శ్వసభన్యాయము, న్యా. వాద ప్రతివాదములతో అప్రయోజకమైన సభయనుట. (కుక్కలసభ పోరుతోనుండును)
శ్వసితము, సం. వి. అ. న. 1: చూ, శ్వాసము. 1; 2. బాహ్యరతియందు హస్తతాడనము వలనఁకలిగిన యొకానొకధ్వని: చూ, స్వరము. 2; అం. 3: చూ, చిబుకక్రియలు.

శ్వా

శ్వాఘాటము, సం. వి. అ. పుం. బరివెంక*: చూ, శాఘాట.
శ్వాఘాట, సం. వి. ఆ. స్త్రీ. —పై.—
శ్వానజిహ్వా, సం.వి.ఆ.స్త్రీ.ఆకుజెముఁడు*: చూ, సువిరేచని.
శ్వానబర్బర, సం.వి.ఆ.స్త్రీ.కుక్కవాయింట*: చూ, వాయింట.
శ్వానమకరన్యాయము, న్యా. మొసలి వీటిలోనుండి యేనుఁగు నైనలాగును. కాని పైకివచ్చిన కుక్కచే భంగపడుననురీతి.
శ్వానము, సం. ని. అ. పుం. కుక్క: చూ, శునకము. 1.
శ్వానమైథునము, సం. వి. అ. న. 1. కుక్కలరతి: చూ, సంయోగము; వా. 2. లంకెవీడని చిక్కు. "ప్రవేశేసుఖ మాప్నోతి నిర్గమే ప్రాణసంకటమ్."
శ్వాపదము, సం. వి. ఆ. పుం. 1. వ్యాఘ్రము: చూ. శార్దూలము; 2. హింసించెడి పశువు.
శ్వావత్కుక్షీ, అం: చూ, దండవ్యూహములు.
శ్వావత్తు, అం. —పై.—
శ్వావిధము, సం. వి. ధ్. పుం. ఏదుపంది: చూ, సూకరము.
శ్వాసకాసము, సం. వి. అ. పుం. 1. ఉబ్బసముతోడి దగ్గు: చూ, హనువు. 4 (రోగము. 1-ం; దగ్గు. 1.); 2. ఉబ్బసమును పుట్టించెడిదగ్గు: చూ, హనువు. 4 రోగము. 1—ం; దగ్గు. 1.)
శ్వాసబంధము, సం. వి. అ. పుం: యోకము; (తె.)- ఊపిరికుట్టు, ఒగరపు—ఒగర్పు.
శ్వాసము, సం. వి. అ. పుం. 1: ఆవి, శ్వసనము. (తె.)—ఊడుపు-ఊడ్పు. ఊపిరి, ఊరుపు—ఊర్పు, గుక్క-గ్రుక్క, గ్రుక్కిలి,సరము. తద్వి.—ం. వేఁడియూపిరికి:— ఆశుశుక్షణి, ఉష్ణనిశ్వాసము; ఆ. ఆశ్వాసము, ఉచ్ఛ్వాసము, ఉద్గ్రీహము, ఉద్వహనము, ఊర్ధ్వశ్వాసము, ఘటము, ప్రాణము. (పాణివాయువు.) (తె.)- ఎగఊపిరి. (చూ, వాయువు); ఇ, పీనశము-పీనసము, ప్రతిశ్యాయము. (తె.)- పడిసెము, ముక్కుతెవులు, రొంప; ఈ. ఊపిరికుట్టునకు:- (చూ, రోగము. 1: చూ, హనువు. 4); ఉ. ఊపిరితిరుగనిది: ఉక్కిరిబిక్కిరి-ఉక్కిబిక్కిరి; ఊ. ఊపిరితిరుగకుండుట:-ఉక్కిఅ; ఋ. ఊపిరిపుచ్చుట ఉక్కిఅుట.2 గాలి: చూ, వాయువు; 3. దగ్గు: చూ, హనువు. 4 (రోగము. 1-ం); అం. 4: చూ, లక్షణాంగములు. (ఊపిరి పద్మగంధమైన భూపతియగు.)

శ్వి

శ్విత్రము, సం. వి. అ.న, తెల్లపులుము: చూ, సితము 1.
శ్విత్రి, సం. విణ. శ్విత్రిరోగముగలవాఁడు: (చూ, కుష్ఠి).

శ్వే

శ్వేత, సం. వి. అ. స్త్రీ. 1. గవ్వ: చూ, వరాటకము. 1; 2. కట్లతీఁగ*: చూ, శంఖిని; 3. తెల్లకలిగొట్టు*: చూ, స్థాలి. 2.
శ్వేతకంటకారి, సం. వి. ఈ. స్త్రీ. 1. తెల్లవాఁకుడు*: చూ, వాఁకుడు; 2. శ్లాఘ్యా శ్లాఘ్యగుణోత్కర్షసారము.

శ్వేతకరవీరము, సం. వి. అ. పుం. తెల్లగన్నేరు*: చూ, హయమారకము.
శ్వేతకాంభోజిక, సం. వి. ఆ. స్త్రీ. తెల్లగురిజ*: చూ, శ్వేతపాకి.
శ్వేతకుటజము, సం.వి.అ.పుం.పాలకొడిస*:చూ,వత్సకము. ౧.
శ్వేతకుబేరకము, సం వి.అ.పుం.తెల్లగగ్గెర*: చూ,సుగంధికము.
శ్వేతకేతుఁడు, సం. వి. అ పుం: చూ, బుద్ధుఁడు.
శ్వేతగరుత్తు, సం. వి. త్, పుం. తెలిపిట్ట: చూ, హంస.
శ్వేతజీరకము, సం. వి. అ. పుం. తెల్లజీలకఱ్ఱ: చూ, సుషవి.
శ్వేతతులసి, సం. వి.ఈ. స్త్రీ. తెల్లతొళసి*: చూ, హరిప్రియ.
శ్వేతద్వీపము, సం. వి. అ. పుం. 1. ఇంద్రుని యేనుఁగు: చూ, హస్తి; 2. తెల్లదీవి (చూ, లంక. 1.); తద్వి. —౧. జంబూద్వీపమునకు.- వర్షము; ౨. సింహళము. (తె.)-సింగళము. (చూ, ద్వీపములు. లంక. 1.)
శ్వేతపత్రము, సం. వి. అ. పుం. 1: చూ. హంస; 2. తెల్లయిరుగుడు*: చూ, హస్తి.
శ్వేతపాకి, సం. వి. ఈ. స్త్రీ. 1. ధ్వాంక్ష, మధుస్రవ, శిఖండిని, శ్వేతకాంభోజిక. (తె.)-తెల్లగురిగింజ-తెల్లగురిజ*. తద్వి.—౧. గురువెందకు:-అంగారవల్లి—ఆంగారవల్లిక, అజ్జటాఫల, ఉత్తుండిక, కణిచి-కణిచి—కణీచి, కాంచి, కాంభోజి, కాకచించ-కాకచించి-కాకచించిక, కాకజంఘ, కాకణంతి—కాకణంతిక, కాకతిక్త, కాకతుండి-కాకతుండిక, కాకదక్షి, కాకనచి, కాకనాసిక, కాకపీలి, కాకపీలువు,కాకభంజి, కాకరక్త, కాకస్వాహ, కాకాదని, కుంచిక, కృష్ణచూడిక, కృష్ణరక్తకము, కృష్ణరక్తిక, కృష్ణల, కృష్ణలకము, కృష్ణశీర్షక, గుంజ, చించి, చూడామణి. తామ్రిక, తిలబీజ, తులాబీజము, మార్కవల్లి, వరాసవ, వాయసి, శార్ఙ్గేష్ట, శితిక, శిలాపాకి, శీర్షాహ్వ, సప్తల. (తె.)—గురిగింజ-గురుగింజ-గురిజ—గురివెంద; ౨. బండిగురివెందకు:- అంగారవల్లి—అంగారవల్లిక, ఉత్తండకి, కాంభోజి, కాకతిక్త, కాంతుండిక, గార్ఙేష్ట, మాధవి, వాసంతిక. (తె)—బండిగురిగింజ-బండిగురివెంద—బండిగురుగింజ-బండిగురువెంద; ౩. పూలగురివెందకు:—అతిముక్తకము-అతిముక్తము, ఉదుంబరము కపిళ-కపిళి, కాముకకాంత, కాముకము,పుంద్రకము-పుంద్రము,మాధవి, లత, వసంతదూతి, వరాశ్రయము, వాసంతి. (తె.)--పూలగురిగింజ—పూలగురివెంద*; ౪. అధ్యక్షము, కాలగుంజ, కృష్ణకాంభోజి, కృష్ణపాకి, కృష్ణల, కృష్ణలకము, శితిశిని. (తె.)—నల్లగురిగింజ*; ౫. కాకిణి. (తె,)—ఎఱ్ఱగురిజ*. (ఇదె గురివెందఅని కొందఱు).
శ్వేతపుంఖ, సం. వి. ఆ. స్త్రీ. తెల్లవెంపలి*; చూ, వెంపలి.
శ్వేతపుష్పము, సం. వి. అ. పుం:- అవరణము, అశ్మరీఘ్న, కుమారకము—కుమారము, కృష్ణతాలము, తమాలము, తిక్తశాకము, పీతపుష్పము, మారుతాపహ, వరణము—వరుణము, శేలుద్రుమము, సేతువు. (తె)—ఇసుకమ్రాను, ఉలిమిడి-ఉలిమిరి, మావెలఁగ, మొగలింగ*.
శ్వేతబిందుకము, సం. వి అ. పుం. నిష్పావము అనుపైరు ధాన్యము (ఇవె అనుములు): చూ, ధాన్యము.
శ్వేతబృహతి, సం. వి. ఈ. స్త్రీ. తెల్లములక*: చూ, హింగుళి.
శ్వేతమరిచము, సం. వి.అ. న. 1. మునగవిత్తు: చూ, శిగ్రువు: 2. తెల్లమిరియము: చూ, శ్యామము. 2.
శ్వేతము, సం. వి. అ. న. 1. వెండి: చూ, లోహము. 1; 2. తెలుపు: చూ,వర్ణము. 6; 3 ఒక ద్వీపము: చూ, లంక.1. 4. కైలాసపర్వతము: చూ, హిమాలయము (చూ, పర్వతము. ౯); 5. తెల్లపులుము: చూ, శ్విత్రము; 6. సీసము: చూ, లోహము. 1—౬; 7. శంఖము: చూ, సంకు. 1: 8. తెల్లమబ్బు: చూ, స్తనయిత్నువు (మేఘము. 1); 9 చూ దినభాగములు (వాసరము); 10: చూ, మృగమదము; విణ. 11. తెల్లనిది: చూ,వర్ణము.6;అం.12:చూ,వర్షపర్వతములు.1-2
శ్వేతముఖుఁడు సం.విణ.అవదాతుఁడు.(తె.)తెల్లనివాఁడు:వరంగి.
శ్వేతమృగాండజము, సం, వి. అ. న: చూ, మృగమదము. తద్వి.—౧. కస్తూరికి:— లత.
శ్వేతయూకము, సం. వి. అ. పుం. చీరపేను: చూ, యూకము.
శ్వేతవచ, సం. వి. ఆ. స్త్రీ. తెల్లవస*: చూ, విష.
శ్వేతవాహనుఁడు, సం. వి. అ. పుం. 1. అర్జునుఁడు: చూ, శుభద్రేశుఁడు; 2. చంద్రుఁడు: చూ, హిమాంశువు.
శ్వేతసర్షపము, సం. వి. అ. పుం. తెల్లావలు: చూ, సర్షపము.
శ్వేతసురస, సం. వి. ఆ. స్త్రీ. తెల్లవావిలి*.(సం.)-భూతవేశి. (తె.)—పుల్లవావిలి: చూ, వావిలి.
శ్వేతహయము, సం.వి.అ.పుం.ఇంద్రునిగుఱ్ఱము;చూ,హయము.
శ్వేతుఁడు, సం.వి అ.పుం. 1:చూ,శుక్రుఁడు; 2:చూ, సితుఁడు.
శ్వేతేక్షువు, సం.వి ఉ.పుం.తెల్లచెఱకు*:చూ,సుకుమారము1-౨.
శ్వేతోత్పలము, సం.వి.అ న.తెల్లగలువ*:చూ,సహస్రపత్రము.
శ్వేతోదరుఁడు, సం. వి. అ. పుం. కుబేరుఁడు: చూ, శ్రీదుఁడు.

ష

ష, ఒకయక్షరము.
షండత్వము, సం. వి. అ. న:- క్లీబము, నపుంసకత్వము, వర్షము, షండము. (తె.)—ఁబ, పేడితనము.
షండము, సం. వి. అ. పుం. న. 1. రూ-శండము. తామరపువ్వులోనగువాని సమూహము. (భ్రమరములకు మకరందమునిచ్చునది): సహస్రపత్రము; పుం. 2. ఆఁబోతు: చూ,వృషభము. 1;న.3:చూ,షండత్వము;పుం.4.పేడి:చూ, హొగ్గడి. 2.
షండుఁడు, సం. వి. అ. పుం.=సన్నగండు. (రూ-శండుఁడు—సండుఁడు): చూ, హొగ్గడి. 2.
షటి, సం. వి. ఈ. స్త్రీ. గంట్లకచోరము*: చూ, షడ్గ్రంథ.
షట్కము, సం. వి. అ. న.=చక్కు: ఋతువు, కర్మము, కారకము. (తె.)—ఆఱు, ఇత్తిగ-ఇరుతిగ—ఇర్తిగ, ఇరుమూఁడు, ఐదునొకటి, చక్కు; ఆఱింకములుగలవి:- చక్రవర్తులు, రసములు, శరీరాంగములు, శాస్త్రములు, వాద్యములు, ఋతువులు, మతములు, అరివర్గములు, కర్మములు, ఈతిబాధలు, గుణములు (సంధ్యాది) శమాదులు, గుణములు

(శక్త్యాది) ఐశ్వర్యములు, అభిజ్ఞలు, విద్యలు, కారకములు, కాండలు (కాండములు) వర్గములు, శకములు, చక్రములు, లక్ష్యములు, తాళాంగములు (అంగప్రాణములు) తాళమార్గములు (మార్గప్రాణములు) వేదాంగములు, స్త్రీరక్షకులు, ఆతతాయులు, భావవికారములు, వంధ్యలు, ఉపాయములు, ఊర్ములు, పాకృత భాషాభేదములు, అకృతసాక్షులు, స్త్రీధనములు, షట్కర్మములు, షట్కాలములు, షళ్ళింగములు, షట్కళలు, జాతకభాగమున షష్టాష్టమ వ్యయములు, షడ్వర్గు, షడ్బలము, ఇత్యాది.

షట్కర్ణోభిద్యతేమంత్రః, న్యా. ఆఱుచెవులుగలఅనఁగాముగ్గురికిఁ దెలిసిన రహస్యము బ్రద్దలగును.

షట్కర్ణుఁడు, సం. వి. న్. పుం. యజనయాజనాధ్యయనాధ్యాపన దానప్రతిగ్రహాము లనెడు షట్కర్మములుగల స్మార్త బ్రాహ్మణుఁడు, గృత్సుఁడు: చూ, స్వస్తిముఖుఁడు.

షట్చక్రములు, అం: చూ, చక్రములు, (అజ్ఞాతచక్రము అనిమఱియొకటి గలదు).

షట్తారక, సం. వి. ఆ. స్త్రీ. కృత్తికః చూ, రిక్క. 1—3.

షడ్జగ్రామగత మూర్ఛనలు, అం: తారమంద్ర, రజని, ఉత్తరాయత, క్షుద్రషడ్జ, మత్సరకృత్తు, అశ్వక్రాంత, అభిరుద్గత(7)

షడ్జగ్రామము, అం: చూ, గ్రామములు.

షడ్జభాష, అం: చూ, భిన్నషడ్జకజభాషలు.

షట్తాళము, అం: చూ, బన్యతాళములు.

షట్పద, అం: చూ, వృత్తము. 1. (ఇంద్రగణము లాఱును, ఒక చంద్రగణమును గలిగి మూఁడవ గణాద్యక్షరము ఆఱవగణాద్యక్షరము యతిగలది.)

షట్పదము, సం వి. అ. పుం. (ఆఱుకాళ్లుగలది.) అళి, అధిపికము, అళిపకము, ఇందిందిరము, కలానునాది, కలాలాపము, కాలానునాది, కింకిరము, కృష్ణదేహము, గంధమాదనము, గంధవాహము, గాతువు, గుంజత్కృత్తు, ఘుండము-ఘుండము, చంచరీకము, ద్విరేఫము, పుష్పంధయము, పుష్పకీటకము, పుష్పలిహాము, బంభరము, భసలము, భృంగము, భ్రమణము, భ్రమరకము—భ్రమరము, మధుకరము, మధుకేశటము, మధుద్రము, మధుపము, మధులిహాము, మధువ్రతము, మధుసూదనము, మిళిందము, రేణువాసము, రోలంబము-లోలంబము, శీలీముఖము, శ్వైలేయము, సారంగము. (తె. ప.)— జంటముక్కాలి, జమలిముక్కాలి—జమిలిముక్కాలి, తుమ్మెద, తేఁటి, తేనియతిండి-తేనెతిండి, నెరయొంటరి, పగడచొవంచయడుగులుగలపక్కా, బమపుర్వు, బమి, మరునల్లె, ముద్దుగలకాళ్లపురువు, మొగరంబము, విరితేనెత్రావుడు, రేతలి. తద్వి:—ఁ. ఆలిక, కంటక, గండోలి-గంధోలి, గృహిణి. (తె.)— ఎఱ్ఱతుమ్మెద: ౨. భృంగరాజము. (తె.)-గండుతుమ్మెద,మానీఁగ.

షట్పదాహాము, సం. వి. అ. పుం: చూ, సంపెఁగ*.

షట్పల, అం: చూ, ఘృతములు.

షట్పలి, సం. వి. ఇ. స్త్రీ (తె.)— ఆఱుపలము-ఆఱ్పలము.

షట్పతాపుత్రిక, అం: చూ, తాళకళలు. (షట్పుతాపుత్రితాళము.)

షట్పుత్రిజ్ఞుఁడు, సం. వి. అ. పుం: చూ, వీటుఁడు.

షట్పుత్యయములు, అం. ౧ వృత్తసంఖ్య, ౨. ప్రస్తారము, ౩. నష్టలబ్ధి, ౪. ఉద్దిష్టము, ౫. గురులఘుక్రియ, ౬. అధ్వవిభాగము. (6)

షట్పుష్టి, సం. వి. ఇ. స్త్రీ. ఆఱుకుంచములు.

షట్స్వరయుక్తరాగములు, అం.(షాడవములు): చూ, రాగములు.

షట్పుతాపుత్రతాళము, అం. (ఇదిఅహోరమునఁబుట్టినషట్పుతాపుత్రతాళము): చూ, ముఖ్యకళాప్రాణము. (చూ, తాళకళలు.)

షడభిజ్ఞుఁడు, సం. వి. అ. పుం: చూ, బుద్ధుఁడు.

షడాననుఁడు, సం.వి.అ.పుం.షణ్ముఖుఁడు: చూ, స్కందుఁడు.

షడూషణము, అం. పంచకోలము (శుంఠి, చవ్యము, మోడి, పిప్పళ్లు, చిత్రమూలము)తోమిరియముచేర్చినషడూషణము,

షడ్గుణములు, అం: (చూ, గుణములు): చూ, సంధి. 10.

షడ్గ్రంథ, సం. వి. ఆ. స్త్రీ. 1: రూ-షడ్గ్రంథి-షడ్గ్రంథిక, గంధమూలి, వధువు, షటి (తె.)— గంట్లకచోరము. తద్వి:-ఁ, కచోరి-కచ్చూరము—కచ్చుర—కచ్చూరకము—కచ్చూరము—కర్చూరకము—కర్చూరము, కర్పూరకము—కర్పూరము—కర్మము, కాల్యకము, గంధమూల-గంధమూలము-గంధమూలి—గంధమూలిక, గంధాహ్వము, గంధాళి, చీరము, చీరి, చోరకము, తస్కరి, ద్రావిడకము—ద్రావిడము, పర్ణి, పలాశి, పలాశము-పాలాశము, వేదముఖకము-వేధముఖ్యకము, శటి-శఠి, సామసంభవము. (తె.)— ఒట్టికసింద, కచోరకము—కచోరము, కప్పురపుబెండ*. తద్వి:—ఁ. అడవికచోరమునకు:— గంధమూలము; ౨. నల్లకచోరమునకు:— (చూ, రాజార్హము. 1-ఁ౩.) (ఇదె చౌరమను గ్రంథ్యము అనికొందఱు); ౩. కొండబెండకు:— క్రోధన, పిశున, చండ, చర్మచోర, గంధమూలము, వంద. (తె.)—కొండబెండ*; 2. వస*: చూ, విష.

షడ్గ్రంథము, సం. వి. అ. పుం. గంట్లకానుగు*: (ఆఱుకణుపులు గలది): చూ, శాదఘ్నము.

షడ్గ్రంథి, సం.వి ఈ. స్త్రీ.రూ-షడ్గ్రంథిక: చూ,రూ-షడ్గ్రంథ*.

షడ్జత్రైశిక, అం: చూ, జాతులు. (అంశములు.)

షడ్జమధ్యమ, అం. —పై.—

షడ్జము, సం. వి. అ. పుం. 1. ఒకస్వరము: చూ, స్వరము. 2. (షడ్జము:-షట్ = నాశిక, కంఠ, వక్షి, తాలు, జిహ్వా, దంతములను వీయాఱుస్థానములయందు, జము=పుట్టినది): చూ, సప్తస్వరములు (సంగీతస్వరములు.)

షడ్జోదీచ్యత, అం: చూ, జాతులు (అంశములు.)

షడ్డకుఁడు, సం. వి. అ. పుం. = సడ్డకుఁడు. తోడియల్లుఁడు: చూ, సడ్డకుఁడు.

షడ్బిందువు, సం. వి. ఉ. పుం. 1. మంద్రగబ్బు: చూ, వృశ్చికము. 1; 2: చూ, విష్ణువు. 1.

షడ్భాగము, సం. వి. అ. పుం. 1. కప్పము: చూ, సిస్తు. 1; 2. మిడుఁగుఱు: చూ, వహ్ని. 1—౧౪.

షడ్వర్గపురి, అం: చూ, పురులు.

షడ్వింశ బ్రాహ్మణము. అం. ఇందు 6 ప్రపాఠకములు,

68 ఖండములు, 520 గ్రంథములు గలవు. (చూ, సామవేద బ్రాహ్మణము; బ్రాహ్మణము.)
షణ్ముఖి, అం: చూ, ముద్రలు.
షణ్ముఖుఁడు, సం. వి. అ. పుం: చూ, షడాననుఁడు.
షరతు, వా. వి. 1. యేర్పాటు. 2. కాలపరిమితి; 3. ఒడంబడికె; 4. హద్దు; 5. ప్రతిబంధము.
షరా, వా. వి. (రిమార్కు) 1. చిట్టచివర వ్రాయువాక్యములు; 2. అనుబంధము.
షరాబు, వా.వి.1.నాణ్యాదులనుకొని అమ్మువర్తకుఁడు; 2.కొతీదారుఁడు;3.సాహుకారు;4.చిల్లరమార్చువాఁడు;5.ధనికుఁడు
షరాయి, వా. వి. లాగు: చూ, వస్త్రము. 1—౧౦.
షర్టు, వా. వి. లోపలిధరించుచొక్కాయి: చూ, వస్త్రము.1-ఎ.
షర్బత్తు, వా. వి. చలువనిచ్చు తియ్యనిపానకము.
షష్టి, సం. స. 1. అఱువది (60) (రూ-షష్టి అనికొందఱు); ఈ. స్త్రీ 2: చూ, పార్వతి. (రూ-షష్టి అనికొందఱు.)
షష్టిక, సం. వి. ఆ. స్త్రీ. అ. పుం. అరువది దినములలో పండెడుధాన్యము: చూ, స్తంబకరి (ధాన్యము.)
షష్టిక్యము, సం. విణ. షష్టికలు పండునది (పొలము.)
షష్ఠము, సం. విణ. ఆఱవది. (షష్ఠముఅనికొందఱు).
షష్ఠి, సం. వి. ఈ. స్త్రీ. 1, పక్షమునందు ఆఱవతిథి: చూ, హరివాసరము; 2. రూ-షష్టి-గౌరి: చూ, పార్వతి.
షహరు, వా. వి. పట్టణము.

ష

షాడబము, సం. వి. అ. పుం. మధురాదిరసము.
షాడవము, సం. వి. అ. పుం. ఆఱుస్వరములుగల రాగము: చూ, స్వరము. 2.
షాడ్గుణ్యము, ఆం. 1. ఐశ్వర్యవీర్యాది భగవంతుని షడ్గుణములు: 2. సంధివిగ్రహాది రాజషడ్గుణములు: చూ, గుణములు.
షాణ్మాతురుఁడు, సం. వి. అ. పుం: చూ, షడాననుఁడు.
షాణ్మాసికము, సం. వి. ఆ. న. ఆఱువనెలయందుఁజేసెడు మాసికము: చూ, శ్రాద్ధము. 1.

షి

షికారి, వా. వి: చూ, వేఁటకాఁడు.
షికారు, వా. వి. 1: చూ, వేఁట; 2. దేహపరిశ్రమకును, చల్లగాలికినిఁబోవుట: చూ, సంచారము. (షైరందురు).
షిద్దుఁడు, సం. వి. అ. పుం: చూ, విటుఁడు.

షు

షుమారు, వా. వి. 1. సుమారు; 2. ఒడలెఱుంగమి
షురువు, వా. వి. ఆరంభము.

ష్టో

షోడశకర్మములు, అ: చూ, కర్మములు.
షోడశదళపద్మబంధము, అం: చూ, శబ్దాలంకారములు.
షోడశమహారాజులు, అం: చూ, మహారాజులు.
షోడశము, సం.వి. న్, త్రి. 1. పదునాఱు; వా. 2. మరణించినవారికి పదునొకండవరోజునఁజేయు శ్రాద్ధము:చూ,శ్రాద్ధము; విణ. 3. పదునాఱవది. (పదునాఱంకములు గలవి:- మహారాజుల,కర్మములు, ఉపచారములు, మహాదానములు, హేయగుణములు, వికారములు,కళాస్థానములు,దానములు,మానసికపూజాకుసుమములు, ఋత్విజులు, చంద్రకళలు ఇత్యాది).
షోడశసంధులు, అం: కపాలసంధి, ఉపహారము, సంతానము, సంగతము, ఉపన్యాసము, ప్రతీకారము, సంయోగము, పురుషాంతరము, అదృష్టతరము, ఆదిష్టము, ఆత్మామిషము, ఉపగ్రహము, పరిక్రియ, ఉచ్ఛిన్నము, పరదూషణము, స్కంధోపనీయము (16
షోడశార్చి, సం. వి. న్ పుం. శుక్రుఁడు: చూ, రాహువు. 2-ఎ.
షోడశి, అం: చూ, తానములు (నహీనతానములు.)
షోకీబ్రాహ్మణులు, అం: చూ, కపూరియె బ్రాహ్మణులు.

ష్ఠి

ష్ఠివనము, సం.వి.అ.న.రూ-ష్ఠీవనము.ఉమియుట,తూపొడుచుట.

ష్ఠీ

ష్ఠీవనము, సం. వి. అ. న: చూ, రూ-ష్ఠివనము.

స

స, ఒకయక్షరము, సం. వి, అ. పుం. 1. గాలి: చూ.వాయువు.
సం, ఇది సంస్కృతమునందలి సమ్ అను నుపసర్గమునకు హల్లు పరమగుచో మకారమునకు అనుస్వారము వచ్చిన రూపము.
సంకట, సం. వా. వి. పణద్రవ్యము: చూ, సరకు. 2.
సంకటగార్దభము, సం. వి. అ. పుం. =కంకర గాడిద: చూ, హయము (రాసభము.)
సంకటపడు, మి. అ. క్రి. ఇంట్రపడు: చూ, సంతాపించు.
సంకటపఱచు, మి. ట్రాన్సి. ఇంట్రపఱచు: చూ, హింసించు. 2.

సంకటపాటు, మి. వి. 1. ఇఱుకుపాటు: చూ, శోకము; 2. కష్టము: చూ, శోకము: 3. దుఃఖము: చూ శోకము; 4. మనోవ్యధ: చూ, శోకము; 5. విరహావ్యధ: చూ, శోకము; 6. ఏడుపు: చూ. శోకము.

సంకటము, సం. వి. అ. న =సంగడము.-పై.-: వా. 7 సవాయిరోగము: చూ, రోగము. 1-ఓ; 8. తెవులు: చూ, రోగము. 1.

సంకటి, దే. వి. చోడిఅంబలి, తోఁప: చూ, సాదము. (1.)

సంకరమగు, మి. అ. క్రి: (తె.)- అత్తుకొను, ఎనియు, కలిసికొను, కత్తరిఁగలయు.

సంకరము. సం. వి. అ. పుం. 1. (తె.)—కత్తరి. తొత్తటము; 2. అవకరము, కటంగరము, సంక్రమము. (తె.)- ఇంటి పెంట, కసవు, కసవుఁగుప్ప, గాదముపట్టు, చెత్త, తుక్కు-తుక్కుడు, పెంట, (పనికిమాలినది. =తుక్కుడు; ఎరువు కుప్ప=పెంట). తద్వి.—గడ్డిమేటికి: చూ, వెంటి; 3. పాలును నీరుకలిసిన విధమునైన అర్థాలంకారముయొక్క పరస్పర సంబంధము; విణ 4. వర్ణసాంకర్యముగలది. (తె. - కత్తరి; అం. 5: చూ, రసవదలంకారములు. [యుధుఁడు.

సంకర్షణుఁడు, సం. వి, అ. పుం. బలరాముఁడు: చూ, హాలా

సంకలనపుగుఱుతు, వా. మి. వి. ప్లస్సు. (+): (ఇందుకు వ్యతిరేకము "మైనస్సు—").

సంకలనము, సం. వి. అ.న. సంఖ్యలనుకూర్చుట: అన్వితము, ఐక్యము, యోజితము, (తె.)-అంతకము, అంతు, కలపడము, కలుపుట, బోకు, తల, మెట్టు, మొత్తము, వెరసి. తద్వి.—లెక్క కలియకూడినది:- యుక్తము, యుతము.

సంకలితము, సం. విణ. 1. కూర్పఁబడినది (సంఖ్య): 2. భూమియందు పాతినది.

సంకలియ, వై. వి.=శృంఖలికా: చూ, రూ—సంకెల (అరదండాలకు.—నిర్వ. 7, అ. 65.)

సంకల్పజన్ముఁడు, సం. వి. న్, పుం: చూ, మన్మథుఁడు.

సంకల్పజుఁడు, సం. వి. జ్. పుం.—పై.—

సంకల్పభవుఁడు, సం. వి. అ. పుం.—పై.—

సంకల్పయోని, సం. వి. అ. పుం. —పై.—

సంకల్పము, సం. వి. ఇ. పుం. 1: ఆకలనము, ఉద్దేశము, కల్పనము, కుశము, గణన, పరిగణనము, సంస్కారము. (అవ్య): కిము. (తె.): (చూ, యోచన); ఎత్తికోలు, ఎనిక-ఎనికె-ఎన్నిక, గడ-గడన, గణుతి. (చూ, యోచన); 2: చూ, యోచన: అం. 3: చూ, ద్వాదశావస్థలు; 4: చూ, అవస్థ.

సంకల్పించు, సం. స, క్రి. (భగవంతుఁడు) ఎంచు అనుమానించు, ఆలోచించు, ఊహించు, గమనించు, భావించు, మాననించు, యోచించు, వితర్కించు, సంభావించు.(తె.)-అంకించు, అంచించు, ఉజ్జగొను, ఉజ్జాయించు, ఎంచు, ఏకతమాడు, చిత్తగించు, తడుము, తలఁచు-తల్చు. తలఁపు చేయు, తలపోయు, మందలించు, మదించు, వగచు.

సంకల్పించుట, అం: చూ, మన్మథావస్థలు.

సంకసుకుఁడు, సం. విణ: చూ. రూ-సంకుసుకుఁడు.

సంకాశము, సం. విణ. 1. సమానమైనది: చూ, సుషమ. 2; 2. సమీపమైనది: చూ, సమీపము. 2.

సంకిలయ, వై. వి.=శృంఖలికా: చూ, రూ=సంకెల.

సంకీర్ణము, సం. విణ. 1. ఒకటితోనొకటి కలసినది: చూ, సంకులము. 2; 2. వ్యాపించినది, సంకులము: చూ, హిండితము; అం. 3: చూ, శుద్ధము. 6. (సంస్కృత ప్రాకృత మిశ్రము సంకీర్ణము.); 4: చూ, జాతిక్రియలు; 5: చూ, తాళజాతులు.

సంకు, వై. వి.=శంఖ. 1. కూఁతకైదువు, చిందము, చుట్టువాల్జోడు, నీరుపుట్టువు—నీరుపుట్టువు, లచ్చిదొరబూఁగొమ్మ, వలమురి, వెలిగుల్ల. (సం): అంతఃకుటిలము, అంబుజన్మము, అంబుజము, అర్ణోభవము, అబ్జము, కంబువు, జలకరంకము, జలజము, దరము, వారిజము, శంఖము, శుక్తి, శ్వేతము, సూచికాముఖము. తద్వి.— ౧. అర్జునుని శంఖమునకు —(సం) దేవదత్తము; ౨. ఇంద్రుని శంఖమునకు.—(సం) రుుఁరుకము, లాటి; ౩. కుబేరుని శంఖమునకు.-(సం) జాతివైద్యము; ౪ ధర్మరాజుశంఖమునకు.-(సం) అనంతవిజయము; ౫. యమునిశంఖమునకు.—(సం) ఇలింగము; ౬. విష్ణుశంఖమునకు.—వలమురి. (సం) పాంచజన్యము; ౭. శివునిశంఖమునకు.— (సం) కుముదము; ౮. సూర్యునిశంఖమునకు.— (సం) గాంగవరితము; ౯. శ్రేష్ఠమైన శంఖమునకు.—(సం) కంబూత్తమము, కంబోజము—కంభోజము-కాంభోజము; ౧౦. వలయాకారపు శంఖమునకు—చుట్టుగుల్ల; ౧౧. ఆలిచిప్ప, కప్పచిప్ప, కాకిచిప్ప, గుల్ల, చిప్ప. (సం.)—కంబువు, కృమిశుక్తి, క్షుద్రశుక్తి, జలశుక్తి, వారిజము, శంబుకము-శంబూకము; ౧౨. గతి చిప్ప, చిప్ప, సీపి. (సం.)—ముక్తాస్ఫోటము, శుక్తి; ౧౩. నత్తగుల్ల, గుల్ల. (సం.)— కంబువు, క్షుద్రకంబువు, క్షుద్రశంఖము, క్షుల్లకము, జలడింభము, దుశ్చరము, పంథమండుకము, శంఖనఖము, శుక్తి; ౧౪. గవ్వ. (సం.)—వటము, వరాటము, వరాటిక; ౧౫, తాఁబేటిచిప్పకు:—చిప్ప. బొరుసు. (సం.)—వరకము; 2.=శుల్క. కన్యాశుల్కము: చూ, శుల్కము. 2; 3. వేశ్యకిచ్చెడు తోయి: చూ, శుల్కము. 3.

సంకుచించు, సం. అ. క్రి: చూ, రూ-సంకోచించు.

సంకుచితము, సం. విణ సంకోచము నొందినది: కుంఠితము, ముద్రితము, ముకుళితము.

సంకుడు, వై. వి.=శుల్క: చూ, రూ-సంకు. 2—3.

సంకుదారి, వై. వి.=శంఖధారి: చూ, విష్ణువు. 1.

సంకుమదము, సం. వి. అ. పుం. జివ్వాజి: చూ, రాజార్హము, 2-౧౪; ౪౩-(౧.)

సంకులము, సం. విణ. 1. పూర్వోత్తర విరుద్ధమైనది (మాట): చూ, శబ్దము. 2; 2. ఒకటితో నొకటికలసినది: ఆకీర్ణము, సంకీర్ణము. (తె.)- సందడి; 3. వ్యాపించినది. సంకీర్ణము: చూ, హిండితము.

సంకులరణము, సం. వి. అ. పుం. న. దొమ్మి: చూ. యుద్ధము.

సంకులవాఁడు, వా. విణ.=శాంఖిక, శాఁఖికుఁడు, కాంబవికుఁడు.

సంకులు, వై. వి. బ. శంఖవలయములు.

సంకువు, సం.వి ఉ.స్త్రీ.=జింగు.జివ్వాజి,జివ్వాజిపిల్లి (సం)మదని.

సంకుసుకుఁడు, సం. విణ. రూ-సంకసకుఁడు, అస్థిరుఁడు. (తె.)- కంత్రీవాఁడు-కంతిరీవాఁడు.

సంకృతి, సం. వి. ఇ. స్త్రీ. 1; చూ, ఛందస్సులు; 2. అగ్ని సంకారము: చూ, వహ్ని. 1

సంకెల, వై. వి.=శృంఖలా. రూ-సంకలియ-సంకిలియ. 1. కాలికట్టగు ఇనుపగొలుసు: చూ, శృంఖల. 3; 2. ఏనుఁగు కాలిగొలుసు, (గజమును బీడించునది): చూ, శృఖలము. 2; 3, చేతియినుపగొలుసు: చూ, శృంఖల. 4.

సంకేతము, సం. వి. అ. పుం. 1: అభిఖ్య, అభిధానము, అభిధేయము, ఆఖ్య, ఆహ్వా, ఆహ్వాయము, గోత్రము, నామధేయము, నామము, ప్రవరము, లక్షణము—లక్ష్మణము, లాంఛనము, సంజ్ఞ, సంవిత్తు, సమాహ్వాయము. (తె.)-పేరు; 2. నిలుకడగలది: ధ్రువము, నియమము, నిరూఢి, పరిభాషణము, స్థిరము. (తె.)—ఏరుపాటు-ఏర్పాటు, కట్టడ-కట్టడి, కడమట్టు, గరువతనము, నిమితము-నీతకము-నీతము, నేమకము—నేమము, పడితరము, బవిసి-బైసి. ("చూ, స్థిరము. 5"); 3. ఒడఁబాటు: చూ, సమ్మతి. 1; 4: చూ, రహస్యము. 1; 5. సయిగ, బాస: చూ, సైగ. 1; అం. 6: చూ, హస్తప్రాణములు.

సంకేతించు, సం. స. క్రి. 1. పేరుపెట్టు, నామకరణముచేయు; 2. ఏర్పాటుచేయు.

సంకోచపిఱునము, సం. వి. అ. న. కుంకుమపువ్వు: చూ, వహ్నిశిఖము. 1.

సంకోచము, సం. వి. అ. న. 1. కుంకుమపువ్వు: చూ, వహ్నిశిఖము. 1; పుం. 2. =జంకెముకుళీభావము: సంక్షేపము, సంగ్రహము. (తె.)— అరవాయి, ఓట, కొంకు, కొతుకు, కొసరు, జంకు-జంకె-జంకెన, పుయిలోట-పుయిలోటము, బిమ్మటి, ముదమాద, మొగమాట—మోమోట—మోమోటము. ("చూ, సిగ్గు"); 3. సంక్షేపము: చూ, సంగ్రహము. 2; 4. ఒకానొకచేప: చూ, సోరంగి (మత్స్యము. 1); 5: చూ, మొగమాట.

సంకోచించు, సం. అ. క్రి: రూ—సంకుచించు. (తె.)- అరవాయిగొను, అలఁగు, అవుకు-ఔకు, ఓటిల్లు, ఓడు, కొంకు, కొంచించు-కొంచు-కొంజు, కొతుకు-కొదుకు, కొతుకుపడు, కొసరు, గ్రుక్కలుమ్రింగు—గ్రుక్కిళ్ళుమ్రింగు, గ్రుక్కిమిక్కుమను, జంకించు—జంకు, పుయిలోడు, ముడుగు, మొగమోడు, మోమోడు, వెనుకదీయు, స్రుక్కు. ("చూ స్రుక్కు. 13")

సంక్రందనుఁడు, సం.వి.అ.పుం.ఇంద్రుఁడు: చూ, సహస్రాక్షుఁడు.

సంక్రమణము, సం. వి. అ. న. 1. సూర్యుఁడు ఒకరాశినుండి మరియొకరాశికి ప్రవేశించుట: చూ, సంక్రమణములు: 2. చక్కఁగా నడచుట: సంక్రమము-సంక్రామము-సక్రమము. సంక్రమణములు, అం. కర్కాటక సంక్రమణము, మకర సంక్రమణము. (2.)

సంక్రమము, సం. వి. అ. పుం. న. రూ-సంక్రామము, 1. నీటికట్టలోనగునది, వరణము: చూ, సేతువు. 1; 2: చూ. సంకరము. 2; పుం. 3: చూ, సంక్రమణము. 2.

సంక్రమించు, సం. అ. క్రి. 1. ప్రవేశించు, చొచ్చు: చూ, పోఁకు. 4; 2. (ఆస్తిలోనగునవి) కలియు. తద్వి:— అ. క్రి: చూ, సంయుక్తమగు.

సంక్రాంతి, సం. వి. ఇ. స్త్రీ. 1. మేషాదిసంక్రమణము: చూ, సంక్రణము. 1; వా. 2. మకర సంక్రమణము, పొంగటి పండుగ: చూ, సంక్రమణములు.

సంక్రమము, సం. వి. అ. పుం: చూ, సంక్రమణము. 2.

సంక్షిప్తము, సం.విణ.సంక్షేపింపఁబడినది: చూ, సంగ్రహము.2.

సంక్షేపణము, సం. వి. అ. న. సంక్షేపపఱచుట.

సంక్షేపమగు, మి. అ. క్రి. అడుచుకొను: చూ, సంక్షేపించు.

సంక్షేపము, సం. వి. అ. పుం. 1: చూ, సంగ్రహము. 2. (ఉటంకము); అం. 2: చూ, గుణములు.

సంక్షేపించు, సం. స. క్రి. సంక్షేపముచేయు: సంగ్రహించు. (తె.)-అడుచుకొను, ఉటంకించు, ఎత్తు, టూకించు, పగ్గించు, ముడుచుకొను. (మి. అ. క్రి) సంక్షేపమగు.

సంక్షోభము, సం. వి. అ. న. క్షోభము: చూ, సంతాపము.

సంక్షోభించు, సం.అ.క్రి: ఆలోచించు, ప్రక్షోభించు, క్షోభించు. (తె.)- అక్కిలిపడు, అగడుపడు, అదవదపడు, అల్లాడుపడు, ఉడ్డాడు, ఉత్తలపడు, కలఁకఁబాటు—కలఁగఁబాటు, కలఁగఁపడు, కలఁగు, కలఁతపడు, కలగుండుకొను—కలగుండువడు, కలగొను; కలవరపడు, కలవరపోవు, కలుచపడు, కళవళపడు, కళవళించు, కాడుపడు-కాడ్పడు, కొందలించు, కొందలపడు, గగ్గోలువడు, గజిబిజించు, గలబరించు, చివుక్కుమను, చుమ్మలుచుట్టు, చుమ్మలువాలు, తలరు, తిరువడు, తెగచు, తెరలు, దురపిల్లు, పుల్లసిలు-పుల్లసిల్లు, పాఱిపోవు, లొగ్గిడిల్లు, సుడివడు. తద్వి:— (స. క్రి.) ఉడ్డాడించు, తిరివెట్టు.

సంఖ్య, సం. వి. ఆ. స్త్రీ. 1. అంకము, గణన—గణనము, సంఖ్యానము. (తె)— అంకియ-అంకె, (బ) ఒఁట్లు, లెక్క. తద్విశేషములు:—౧. ఒకటికి:-(చూ, వంచి); ౨. రెండునకు:-(చూ, రెండు); ౩ మూడునకు:- చూ, రెండొకటి); ౪ నాలుగునకు:— (చూ, నాలుగు); ౫. ఐదునకు:—(చూ, పంచకము. 2); ౬. ఆఱునకు:— (చూ, షట్కము); ౭. ఏడునకు:— (చూ, సప్తకము); ౮. ఎనిమిదికి:— (చూ, దచ్చి); ౯. తొమ్మిదికి:— గ్రహము, వర్షము, ఖండము, నవకము: (చూ, ముమ్మూఁడు); ౧౦. పదికి:— (చూ, పది. (1.)); ౧౧. పదునొకటికి:— (చూ, పదునొకటి); ౧౨. పండ్రెండునకు:-(చూ, ముచ్చొకము.) మొ; ౧౩ శతము. (తె)— నూఱు, వంద; ఉళ. (విణ)—

శతకము; ౧౫. నూటికంటె అధిసంఖ్యగలది: పరళ్ళతము, పరస్పహ్రసము. పరోయుశము. (తె.)-వేనవేలు ఇత్యాది; ౧౬. (చూ, సహస్రము. 1); ౧౭. అయుతము. (తె.)—నూఱువందలు, పదివేలు; ౧౮. నియుతము, లక్ష. (తె.)—నూఱువేలు; ౧౯. పదిలక్షలకు:-ప్రయుతము; ౨౦ నూఱు లక్షలకు:- కోటి; ౨౧. పదికోట్లకు:- అర్బుదము, దశకోటి. (తె.)—పదికోటు; ౨౨ పదియర్బుదములకు:— న్యర్బుదము; ౨౩.సంఖ్యామానము:-(ఏకము,దశము,శతము,సహస్రము, దశసహస్రము, లక్ష, దశలక్ష, కోటి, దశకోటి, శతకోటి, అర్బుదము. న్యర్బుదము, ఖర్వము,మహాఖర్వము,పద్మము, మహాపద్మము, క్షోణి, మహాక్షోణి, శంఖము, మహాశంఖము, క్షితి, మహాక్షితి, క్షోభము, మహాక్షోభము, నిధి, మహానిధి, పర్వతము, అత్యంతము, పరార్థము, అనంతము. సాగరము, అవ్యయము, అచింత్యము, అమేయము, భూరి, మహాభూరి. ఇత్యాది); ౨౪. సమసంఖ్యకు:— (తె.)— దొర; ౨౫. లెక్క-పెట్టఁబడినది అనుటకు:— అంకవిద్య, అంకితము, గణితము, సంఖ్యాతము. తద్వి:—౧. ఎంచఁదగినది: అంకితవ్యము-అంక్యము; అం. 2. (బ): చూ, సంఖ్య. 1—౨౩; 3. విచారణ, ఉత్థానము. చర్చ: చూ, సమీక్షణము. 2. (తద్వి:—౧) (చూ, విమర్శనము); ౨. (చూ, యోచన; 4. దేవావిలక్షణమైనఆత్మజ్ఞానము; అం. 5: చూ, ప్రస్తార ప్రత్యయప్రాణము; 6: (చూ,సంఖ్య.1)(చూ,గణితశాస్త్రము)

సంఖ్యము, సం. వి. అ. న: చూ, యుద్ధము.

సంఖ్యాతము, సం. విణ: చూ, సంఖ్య. 1-౨౫.

సంఖ్యానము, సం వి. అ. న. గణనము: చూ, సంఖ్య. 1.

సంఖ్యాబద్ధము, అం: చూ, మహాకావ్యము.

సంఖ్యాభేదములు, అం.(సంఖ్యామానము): చూ, సంఖ్య 1-౨౩. తద్వి.—౧. (చూ, లబ్ధము)

సంఖ్యావంతుఁడు, సం. వి. త్. పుం. 1. చదువరి: చూ. విద్యావంతుఁడు; విణ. 2. లెక్క-పెట్టఁబడినవాఁడు:గణ్యుఁడు.

సంఖ్యేయము, సం.విణ లెక్క-పెట్టఁదగినది: గణనీయము:అంకనీయము, అంక్యము; అంకితము: చూ, సంఖ్య. ౨౧-(౧)

సంగడము, వై. వి. 1.=సంగతమ్. కూడిక: చూ, సంయోగము; 2. దండు: చూ, సేన. 1; 3. కుతూద్వయ సంగతము. ఆం. భా. ద్వి. 243; 4: చూ. సమీపము. 1; 5. పరిగ్రహము, పరిజనము, పరివారము. (తె.)—తోయము, బలఁగము—బలగరము-బల్గము, మంది, రాణువ, సవరణ, సవరణము; 6. జత: చూ, సమానము. 2; 7: చూ, స్నేహము; 8= సంకట. ఇంటరము: చూ, శోకము; దే. వి 9 జెట్టిసాధనకుపయోగమైన యినుపగుండు అను మల్లవిద్యాసాధనము. (చూ, కంబము, 2.)

సంగడి, వై. వి. 1. రెండు తాటిబొండులు జతగాకట్టిన తెప్ప: చూ, హోడము; 2. వైపు: చూ, పార్శ్వము. 2; 3 = పంగత—సగంధ: చూ, స్నేహితుఁడు; 4: చూ, రూ-సంగడము. 7; 5: ఉజ్జి, ఉద్ది, కవ, కవలి, గెడ, జంట, జత, జమట, జమలి—జమిలి—జమిడి, జోక, జోడు, జోడు కోడియ—జోడుకోడె, దంట, దొందము, దోయి, రెండు, సంగడము. (సం.)—ద్వంద్వము, ద్వయము, ద్వయి, ద్వితయము, ద్వైతము, మిథునము, యమకము, యమళము—యామళము, యుగము, యుగళము, యుగళి, యుగ్మము, యుతకము, సంచారిక; 6: చూ, సమూహము; 7: చూ, విధము.1;8:చూ,సమీపము. 1;9.చూ, వెనుక. 1.

సంగడికాఁడు, ద్వ. వి. (రూ-సంగడీఁడు—సంగాడి—సంగాతి—సంగాతకాఁడు) చూ, స్నేహితుఁడు.

సంగడీఁడు, —వై.—రాజ. 2, ఆ. 30.

సంగతము, సం వి. అ. న. 1.=సంగడము-సంగాతము: చూ, స్నేహము. 1; 2. చేరిక: చూ, సంయోగము; విణ. 3. యుక్తమైనది. (తె.)—పొత్తు, ప్రావ, బాగు, వలను, వాటము. తద్వి.-(చూ, యోగ్యము. 2); 4. యుక్తియుక్తము (వాక్యము); 5.చేరికయైనది: పొత్తు (సం.)-ప్రత్యాసన్నము: చూ, సమీపము; ఆం 6: చూ, షోడశ సంధులు.

సంగతి, సం. వి. ఇ. స్త్రీ. 1. చేరిక, పొత్తు: చూ, సంయోగము; 2 జ్ఞానము: చూ, హృల్లేఖము. 2; వా. 3. కథ: చూ, సమాచారము. 2.

సంగమడుగు,ద్వ.వి.ఱొకికిదగ్గఅగాసుండుమడువు:చూ,సరస్సు1.

సంగమము, సం. వి. అ. పుం. కలయిక: చూ, సంయోగము.

సంగమములు, అం:- అంతస్సంగము, బాహ్యసంగము. (3)

సంగమించు, సం. స. క్రి. 1. కూడు, దనియు: చూ, సత్తమగు. 1; 2. అంటుకొను: చూ, సంధించు. 3.

సంగము, సం. వి. అ. పుం. రూ—సంగమము. కూడిక: చూ, సంయోగము.

సంగరము, సం. వి. అ. న. 1:- (తె.)—జిమ్మిపండు; పుం. 2: చూ, యుద్ధము; 3. ప్రతిజ్ఞ: చూ, స్పర్ధ. 4; 4: చూ, సమ్మతి. 1; 5. ఆపద; చూ, విపత్తు; 6. విషము: అహిపేనము, ఉపధానము, కలాకూలము, క్ష్వేడము—గరదము, గరళము, తీక్ష్ణము, మ, మధురము. రసము, రసాయనము, విషము (విళము), శల్యము, శ్రీ. (తె.)—చిలుము, నంజు, మందు, విసము, హాలాహలము. తద్వి.-౧. (చూ, మందు. 1-ఆ; 3); ౨. విషభేదములు:- కర్కోటకము, కాకోలము, కార్పణ్యము, కాలకూటము. కిల్బిషము, కుష్ఠము, కేళరము-కేసరము, గరము, గరళము, గోమేధికము, ధారదము, బ్రహ్మపుత్రము, వత్సనాభము, వత్సనాభి—వసనాభి, వాలుకము, శౌక్లికేయము, సౌరాష్ట్రికము, హలహలము—హలహలము—హలాహలము – హాలాహలము—హాలహలము—హాలాహలము, కారుజము, నాభి, (మి)అడవినాభి; ౩.(తె.)-గుజ్జుపుజొంగ; ౪. మందుల భేదములు:— మేషము, రసాయనము, వల్లూరము, ఇత్యాది.

సంగాడి, వై. వి. సంగత-సగంధ: చూ, స్నేహితుఁడు,

సంగాతకత్తియ,వై.వి.రూ-సంగాతకత్తె-స్నేహితురాలు:చూ,స్త్రీ.

సంగాతకాఁడు, ద్వ. వి: చూ, స్నేహితుఁడు.

సంగాతము, వై. వి.=సంగతమ్: చూ, స్నేహము.

సంగాతి, వై. వి, =సంగత-సగంధ (సంగాతము + ఇ): చూ, సంగాతకాఁడు.

సంగి, సం. విణ. (న్. ఈ. న్.) సంగము కలవాఁడు.

సంగీతకావ్యములు, అం (గీతగోవిందములో నగునవి.) వీటి యందు విశేషముగాఁ బరకవిత్వము దొరలును. కొజ్జన్ దేవ విరచితమైన సంగీతరత్నాకర మందునాల్గవదియైన ప్రబంధాధ్యాయమునందు వివరింపఁ బడియున్నది: చూ, కావ్యములు. (కావ్యనాటకములు).

సంగీతచూడామణి, అం: చూ, భరతశాస్త్ర గ్రంథములు.

సంగీతమనుకువల, మి. విణ- ఒకవల: చూ, వల. 1.

సంగీతము, సం. వి. అ. న. 1. ప్రేక్షణార్థము జరిగెడు తౌర్యత్రికము. (ఇది మార్గమని దేశియని ద్వివిధము. మార్గము బ్రహ్మాదులనేత మహేశ్వరుని యొద్దనుంచి వెదకితేఁబడి భరతాదులచే ప్రయోగింపఁబడినది. దేశి దేశ దిశమునందలి జనులకు హృదయరంజకమైన విధముగా నేర్పడినది.) (సంగీతము = ౧. మార్గము (ఈశ్వరప్రణీతమై భరత ఋషిచేఁ బ్రకటింపఁ బడినది), ౨. దేశ్యము (ఆయా దేశముల యందు వాడుకగలిగి మనోహరమయినది) అని ద్వివిధము. ఇందుకు శ్రుతి లక్షణము, త్రిస్థాన లక్షణము, వీణా విషయము, మేళకర్త్రరాగముల ప్రస్తారము, జన్యరాగములు, మూర్ఛనాప్రస్తారచక్రము అనగా జన్యరాగ ప్రస్తారము, అంగములు, న్యాసాంశ సంగ్రహములు, వాది-సంవాది-వివాది-అనువాది స్వరములు, దశవిధగమకములు, వీణా దశప్రాణములు ఇత్యాది విభాగములుగలిగి యున్నది): చూ, స్వరము. 2: చూ, రాగములు: చూ, వీణ; 2. గానము: (చూ, గేయము); అం. 3: చూ, అవధానములు.

సంగీతస్వరములు, అం: చూ, స్వరము. 2. (చూ, సప్తస్వరములు)

సంగీర్ణము, సం. విణ అంగీకరింపఁబడినది, ఇయ్యకొనఁబడినది: చూ, సమ్మతము.

సంగుప్తుఁడు, సం. వి. అ. పుం: చూ, బుద్ధుఁడు.

సంగోరు, ద్వ. వి. (సగము + కోరు) పంటయందు సగము కోరు: మేడిపాను, మేడికోలు. (చూ, శిస్తు. 1.)

సంగ్రహము, సం. వి. అ. పుం. 1. సమ్యగ్రహణము; 2. కల్పనము, క్లప్తి, చయము, పులాకము, రచనము, సంకోచము, సంక్షేపము. సంచయము, సమసనము, సమహరణము, సమాహారము, సమాహృతి. (తె.)— ఉటంకము, డూకి, ముక్తసరి-ముక్తసరు, నేకరము. తద్వి:— (విణ): (చూ, సంక్షిప్తము.); 3. సంక్షిప్తగ్రంథము: చూ, సంపుటము. 3

సంగ్రహించు, సం. స. క్రి. 1. = నేకరించు, గడించు, చక్కఁగా గ్రహించు: చూ, స్వీకరించు; 2: చూ, సంక్షేపించు; వా. 3. కూడఁబెట్టు: చూ, సంధించు. 3.

సంగ్రాహము, సం. వి, అ. పుం. 1. అరిగపిడి: చూ, రిష్టి. 2; 2. పిడికిటఁబట్టుట: ముష్టిబంధము; 3. పిడికిలి, ముష్టిబంధము: చూ, పిడి. 1.

సంఘము, సం. వి. అ. పుం. 1. గుమి, మంది: చూ, సమూహము; 2. సమితి: చూ, సమూహము. (చూ, పరిషత్తు);

3. ప్రాణిసమూహము, పరివారము: చూ, సంగడము. 5.

సంఘర్షము, సం. వి. అ. పుం. 1. ఒరయిక: చూ, సమ్మర్దము; 2, పోటి: చూ, స్పర్ధ. 1; 3. గాలి: చూ, వాయువు. 1.

సంఘాటకము, అం: చూ, చిత్రబంధములు.

సంఘాతము, సం. వి. అ. పుం. 1: చూ, సమూహము; 2. గట్టిదెబ్బ: చూ, హతి; 3. రూ—సంహారము. ఒకానొక నరకము: చూ, సంహారము. 2 (నరకములు.)

సంఘీభవించు, సం. అ. క్రి. గుంపుగూడు, పిండుకట్టు: చూ, సంతకట్టు.

సంజ్ఞపనమః, అం: చూ, ఓమ్. (సంజ్ఞపణః = సమ్యక్ పాపాని దుఃఖాని కర్షతీతి.)

సంచము, సం. వి. అ పుం పుస్తకపుసంచిక: చూ, సంపుటము. 3.

సంచయనము, సం. వి. అ. న. 1. చచ్చినవారి కర్మారంభపు దినమున వారియొముకలు ప్రోగుచేయుట, చిన్నదినము. (అనివాడుక): 2. ప్రోగుచేయుట.

సంచయము, సం. వి. అ. పుం. 1. ప్రోగు: చూ, రాశి. 1. తద్వి:— వడ్లరాశికి:— వలజము: (చూ, రాశి. 2); 2: చూ, సంగ్రహము; 2; 3: చూ, సమూహము; 2. = సంచిక. కొన్నిపత్రముల పుస్తకము: చూ, సంపుటము. 3.

సంచరణము, సం. వి. అ. న. పయనము: చూ, సంచారము.

సంచరించు, సం. అ. క్రి. అభిచరించు, చరించు, భ్రమరించు. (తె.)— ఆడు, కిఱుకుపొడుచు, క్రుమ్మరిలు-క్రుమ్మరిల్లు-క్రుమ్మరు, చిట్లాడు, చెరలాడు, తారు, తిరుగాడు-తిరుగు-తిరువు-తిర్గు, త్రిమ్మరు, నడయాడు, పొలయు, పొలసాడు-పొలసియాడు, మట్టాడు, మలఁగు, మలయు, మిట్టాడు, మిడుకు, మెదలు, మెలఁగు. తద్వి:— భిక్ష లోనగువాని కొఱకుతిరుగు—పర్యటించు: (చూ, విహరించు.)

సంచారము, సం. వి. అ. పుం. 1. అంగణము, అంగనము, అపగమము, అభినిర్యాణము, అవసితము, ఇంగితము, ఉత్థానము, ఉద్వేగము, గతము, గతి, గమనము-గమము, చారము, పత్తి, ప్రయాణము, ప్రస్థానము, యాత్ర, యానము, వీతి, వ్రజ్య, సంచరణము, సరము, సృతి. (తె.)— అరుగుడమ్ము—అరుగుడు, ఏగడము—ఏగుడు, కమాను, కదలడము, కదలిక, కదలిపోక, కదలుడు, చనుట, చనుదేరుట, తరలిక-తరలుడు-తెరలుడు, నడ-నడక-నడపు-నడుపు, నడయాట, పయనము-పయినము-పైనము, పోక-పోకడ. తద్విశేషములు:-౧. వేడుకగాఁదిరుగుట (సికారు) కు:-ఱా, పరిక్రమము, వాహ్యాళి, విహరణము—విహారము. (తె.)— అబిసీలు, అసివాఱు, ఆరట, ఆరటపాటు, ఈరువాఱు, చెరలాటము—చెఱలాట—చెలగాటము, మలయిక, వయాళి-వయ్యాళి, షికారు-సికారు, స్వారి; ౨. మందపాద విన్యాసమునకు: ప్రసారము. (తె.) పచేరము-పచేరు-పచారు-పసారము-పసారు, లేఁబోక; ౩. పాదవిన్యాసవిశేషమునకు:- (తె.)— బజ్జడి; ౪. భిక్ష లోనగువానికొఱకు తిరుగుటకు:-

అటట్య—అటాట్య, పర్యటనము, ప్రవ్రజ్య. (తె.)—అడుగు కోలుతిరుగుడు; ౨. ఉ. చరణము-చారణము, చలనము, రు, దిగ్భ్రమము, పర్యటనము, ప్రేంఖ—ప్రేంఖణము, ప్రచారము, ప్రవ్రజ్య, భ్రమణము, భ్రమము, వలనము, విహారము. (అవ్య.) వా. (తె.)— కిఱుకు, క్రిక్కు, తిరుగలి, తిరుగు-తిరుగుడు-తిర్గు-తిఱుగుడు, తిరుపు-తిరువు, త్రిప్పు, దిమ్మ—దిమ్మ్రి, పొలయిక, భ్రమరి, మెలఁకువ, మెలఁపు; ౬. పుణ్యక్షేత్రములంగూర్చి పోవుటకు:- యాత్ర; ౭. పరుగునకు:— వీతిః (చూ, ప్రధావనము); ౮. ఓడ ప్రయాణమునకు:—(తె)—సఱురు; ౯. యుద్ధయాత్రకు:—(తె.)- సాది; ౧౦. గిరగిర తిరగడముకు:- ఘూర్ణి, పరిభ్రమము,భ్రమము;౧౧.వర్తనమునకు:(చూ,సమయము.2.)

సంచారి, సం. వి, న్. పుం. 1. శృంగారభావ విశేషము: చూ, భావములు; విణ. 2. సంచరించువాఁడు: మందుఁడు.

సంచారిక, సం. వి. అ. స్త్రీ. 1. కుంచెనక త్తె: చూ, శంభళి; 2. జత: చూ, సంగడి. 5; 3. మూచూచుట, మూరుకొనుట—మూర్కొనుట. (సం.)— ఆఘ్రాణము.

సంచారివర్ణము. అం: చూ, వర్ణచతుష్కము.

సంచారి వర్ణగతాలంకారములు, అం: చూ, అలంకారము. 3.

సంచారీభవమునఁబుట్టిన దృష్టులు, అం. శూన్య, మలిన, శ్రాంత, లజ్జ, శంకిత, విషణ్ణ, లలిత, ముకుళ, అర్ధముకుళ, గ్లాన, జిహ్మ, కుంచిత, వితర్కిత, అభిత ప్త, ఆకేరక, వికాస, విభ్రాంత, విప్లుత, త్రస్త, మదిర. (20)

సంచారీభావములు, అం. (వ్యభిచారీభావములు. రసోత్పత్తికి సహాయములై పుట్టుచు నశించుచుండునవి) ఇవి 33:-నిర్వేదము, శ్రమము, దైన్యము, జాడ్యము (జడత), గ్లాని, త్రాసము, శంక, ఆర్తి, దోషము (అమర్షము), గర్వము, ఆవేగము, ధృతి, స్మృతి, చాపలము, ఉగ్రత్వము, అవహిత్థ, త్రప, విషాదము, మదము, ఉత్సుకత్వము, మతి, నిద్ర, మోహము, బోధము, మృతి, మోదము, ఆలస్యము, వితర్కము,సుప్తి,అసూయ,ధ్యానము,భ్రమము(ఉన్మాదము), విస్మృతి (అపస్మృతి, మఱుపు) (33) (వీనివివరము లాయాశబ్దములకడఁ జూచుకొనవలయును)

సంచి, దే. వి, 1: రూ—సంచీ, అసిమి, గోతము-గోతాము, గోనియ-గోనె, గోనెసంచి, తిత్తి, పటా-పట్ట-పట్టా, మాత్ర. (సం.)— గోణి. తద్వి:—౧. బెడక, బెటిక, పట్నము; ౨ బెడక; ౩ విత్త; ౪. మడిసంచి; ౫ మలఁగ; ౬. ఆధకమితగోణి:— అట్టెడ, వంచియ-వంచె; ౭. పిఱుదులపై వంచి, అట్టెడ, వంచియ-వంచె; ౮. వంట్రటము, సంచికట్టు: ౯. వల్లము, వల్లువము; ౧౦ గోతము-గోతాము, జాలియ-జాలియము—జానె-జాలెము, బాసము; ౧౧. గోతము—గోతాము; ౧౨. కట్లసంచి; ౧౩. చట్ట; ౧౪. జోలియ-జోలె; ౧౫. జేబు; ౧౬. ఎద్దుమీఁద నీళ్ళు తెచ్చెడి తోలుసంచి: చూ, తగడము; ౧౭. దూపార్తి: ౧౮. మాత్ర; ౧౯. సలగ; ౨౦. అంకియము-అంకెము మొదలగునవి.

సంచిక, వై. వి. = సంచయ. రూ-సంచికె; చూ. సంపుటము 3.

సంచికట్టు, దే. విణ. 1, సంచికట్టుకొని యదేపనిమీఁద ప్రవర్తించువాఁడు: చూ, వైద్యుఁడు; వా. 2. మందులసంచి, వంట్రటము:చూ, సంచి; 3.పుస్తకములలోనగువాని దస్తరము; 4: చూ, వెజ్జురాలు; వా. స. క్రి. 5. సంచిమూతినిబిగించు.

సంచికె. వై. వి. = సంచయ: చూ, రూ—సంచిక.

సంచితము, సం. విణ. 1. ప్రోగుచేయఁబడినది: చూ, సమూఢము; 2. కూడఁబెట్టఁబడినది, వ్యక్తము; చూ, సంసక్తము; అం. 3. ఆగామిసంచిత ప్రారబ్ధములు మూఁడింటిలో నొకటి: చూ, త్రయము.

సంచిమొదలు, దే. వి. (పాండు. 1, ఆ. 111): అసలు, ఓలము, బండవలము-బండాలము, మొదలిసొమ్ము, మొదలు (సం) నీవి, పరిగ్రహము, పరిపణము, పరిమాణము, భాండము, మూలధనము, మూలము.

సంచీ, దే. వి: చూ, రూ-సంచి.

సంచేయము. సం. విణ. సంచయముచేయఁదగినది.

సంచకరము, వై. వి. = సత్యంకార. పెట్టుబడిసొమ్ము: రూ. సంచకరువు—సంచకారము, అచ్చకారము—అచ్చాకారము—అచ్చారము, బజానా-బయానా. (సం.)—అచ్ఛంకారము, సత్యంకారము. (ఆం) అడ్వాన్సు.

సంచకరువు, వై. వి. = సత్యంకార.—వై —

సంచకారము, —వై.—

సంచము, దే. వి. బంగారు: చూ, లోహము. 1.

సంచు, దే. వి. 1. జాడ: చూ, సూచన. 1; 2: చూ, సౌందర్యము; 3: చూ, విధము. 1.

సంచుపాటు, వా. వి. గొనబుపాట: చూ. స్వరము. 2.

సంజనము, సం. వి. అ. న. నాలుగిండ్లబవంతి:చూ,సదనము. 1.

సంజయము, అం: చూ, దండవ్యూహములు.

సంజాచులుంప, సం. వి. అ. స్త్రీ. ఆఁడుమేఁక:చూ, మేషము.1.

సంజీవకరణి, సం. వి. ఈ. స్త్రీ. 1. ఓషధీవిశేషము: చూ, వృక్షము; అం. 2: చూ, కరణులు.

సంజీవనము, అం: చూ, నరకములు.

సంజీవి, సం. విణ జీవమును కలుగఁజేయునది.

సంజ్ఞ, సం. వి. ఆ. స్త్రీ. 1 = సన్న-సైగ. చేయి లోనగువాని తోడి సైగ: చూ, సైగ. 1; 2. పేరు: చూ, సంకేతము. 1; 3. తెలివి: చూ, హ్యాల్లేఖము. 2; 4: చూ, పరిభాష. 1–2: 5. గాయత్రి: చూ, హృద్యము. 5 (మంత్రము. 1); 6. సూర్యనిభార్య: చూ, భార్య. 1-౬౪; అం. 7: చూ, బౌద్ధశాస్త్రస్కంధములు.

సంజ్ఞపనము, సం. వి. అ. న. 1. చంపుట: చూ. హింస. 1; 2. విన్నవించుట: విజ్ఞాపనము, విజ్ఞప్తి, సంజ్ఞప్తి. (తె.)- దరఖాస్తు, బోణి-బోణీ, మనవి, మొఱ్ఱ, విన్నపము.

సంజ్ఞపితము, సం. విణ. చంపఁబడినది.

సంజ్ఞప్రి, సం. వి, ఇ. స్త్రీ. 1. చంపుట: చూ, హింస, 1; 2. విన్నవించుట: చూ, సంజ్ఞసనము. 1.

సంజ్ఞువు, సం. విణ. (ఉ): (తె.)- కంకటికాళ్లవాఁడు, గాడిద కాళ్లవాఁడు, ముట్టికాళ్లవాఁడు, ముడికాంళ్లవాఁడు. తద్వి.— ప్రజ్ఞుఁడు, ప్రజ్ఞువు, ప్రగతజానుకుఁడు, (తె.)- దొడ్డికాళ్ల వాఁడు పంగటి కాళ్లవాఁడు.

సంజ్వరము, సం. వి. అ. పుం. 1. కాఁక: చూ, సంతాపము.1; 2. వేఁడిమి: ఉష్ణము, క్రూరము, గ్రీష్మము, ఘ, ఘర్మము, తపనము, తిగ్మము, నిదాఘము. (తె.)—అగరు, ఊరుపు—ఊర్పు. ఎండ, చుఱుకు, తీండ్రి. వడ, వెక్క, వెచ్చ—వెచ్చఁదనము-వెచ్చన-వెచ్చు, వెట్ట, వెప్పు. వేఁడి-నేఁడిమి, నెగ-నెగ-నెవ, సేక-సేకము. తద్వి—ఁ. అత్యుష్ణమునకు. ఖరము. (తె.)— కట్టావి. చుచ్చుఱుకు, నిక్కాఁక; ౨. ఇంచుకవేఁడికి.—కదుష్ణము, కవోష్ణము, కోష్ణము, మందోష్ణము. (తె)-ఇసుమంతకాఁక,గోరువెచ్చ-గోర్వెచ్చ; ౩. మిక్కిలి వేఁడిమికలది:— తీవ్రము. (తె.)—ఉగ్గడువు; ౪ ఇంచుకవేఁడిమికలది:—ఓష్ణము-ఓష్ణ్యము, కదుష్ణము, కవోష్ణము, కోష్ణము,మందోష్ణము (తె.)-మిడి; ౫. వేఁడిమి గలఁది:-ఉష్ణము, ఊష్మలము, తిగ్మము, తీక్ష్ణము, తీవ్రము. (తె.)- కాఁక-క్రాఁక, చుఱుకు, తీండ్రము, మిడి, వెచ్చ, వెట్ట, వేఁడి, వేఁడిమి; ౬. అంతస్తాపము; అం, 3: చూ, ద్వాదశాపస్థలు.

సంజ, వై. వి. = సంధ్యా-సంధా, రూ-సంద-సందె. సాయం కాలము; చూ, సందెజాము; 2. కేదారము; చూ, భూమి. 1-ళ-౨

సంజఁడు, వై. అ. క్రి సంధ్యాకాలమగు

సంజాయిషీ వా. వి. సమజాయిషీ: చూ, సమాధానము. 4.

స-జోక, ద్వ. వి. (సగము + జోక) ఉభయముఖములయందు తాఁకెకొనముచిగలడుబుడక్కనడిమిత్రాడు: చూ,సూత్రము. 1.

సండీనము, సం. వి. అ. న. 1. చెట్టు మొదలగువానిమీఁది కెగురుట; తద్వి.—ఁ. మీఁదికిఁబోవుటకు.—ఉత్క్రమణము, ఉద్గతి, ఉద్గమము, డయనము. (తె.)-ఎగపు-ఎగుపు-ఎగవు-నెగవు, పల్లటి, పల్లటీ; ౨. పైకెగురుటకు.—ఉడ్డీనము; ౩. మొదటిఎగురునకు.—ప్రడీనము; ౪: (చూ,సంపాతము.2.)

సంత, దే. వి. 1. చెంత: చూ, సమీపము. 2; వై. వి. 2. నిర్ణయింపఁబడిన దినమునందుంచెడి యుగళ్లవరుస: కచంకనము (చూ, పసారము, సదనము. 1); 3. వేదపాఠము: పఠనము, విద్య: చూ, విద్య; 4. పాఠముయొక్కవల్లె, వేదము యొక్కవల్లె; రువ్వు, వల్లె. (సం). ఆవర్తనము, ఆవర్తము, ఆవృత్తి, కంఠపాఠము, చింతన, మననము; ౫=సంధానమ్: అనువు, కూర్పు, చేరిక: చూ, సంధానము.

సంతకము, దే. వి. వ్రాతకర్తయొక్క చేఁతవ్రాలు-చేవ్రాలు. దస్కతు, దస్తూరీ, వ్రాలు. (చూ, వ్రాఁత, వ్రాలు.)

సంతగోల, వా. వి. గొప్పధ్వని: చూ, సర్వము. 2.

సంతచెప్పు, ద్వ.స క్రి. వేదమువల్లించు: వాంచించు:చూ, పఠించు.

సంతచెప్పువాఁడు, ద్వ. వి: చూ పాఠకుఁడు, తద్వి.—ఁ. వేదాధ్యయనమందు సహపాఠికి.—(సం) సబ్రహ్మచారి; ౨. సహపాఠికి.—(సం) సబ్రహ్మచారి, సతీర్థ్యుఁడు.

సంతతము, సం. క్రి. విణ. అ. న. రూ-సతతము. 1 ఎల్లప్పుడు: చూ, రూ-సతతము. 2; 2. ఎడతెగనిది: రూ-సతతము, అచ్ఛిన్నము (అవిచ్ఛిన్నము), అజస్రము, అనవరతము-అనారతము, అనిశము, అపరస్పరము, అనితరము, అక్షౌంతము, అహరహము, ధ్రువము, నిత్యము, నిరంతరము, శశ్వత్తు. (వి) కలకాలము. (అవ్య) సదా, సర్వదా, సిద్ధము. (తె.)- అనయము, అప్పసము, అభీమూటి, ఎడతెగక, ఎడపక, ఎల్లవుడు-ఎల్లప్పుడు, ఓరంతప్రొద్దు, జడి, జొంపము, నిచ్చ-నిచ్చలు, వాలాయము-వాలెము, (చూ, మఱిమఱి. 2).

సంతతి, సం. వి. ఇ. త్రి. 1. (దీనిచేత విస్తరింపఁబడును) = సంతు, అనూకము, అన్యయము, అన్వవాయము, అభిజనము, ఆమ్నాయము, కార్ష్మకము, కులము, చరణము, జననము, జాతి, జామ, గోత్రము, నిధనము, పరిషత్తు, ప్రజ, ప్రవరము, వంశము, వర్ణము, సంతానము, స్యాతి. (తె.)—కదువు, కొలము, పజ, పదుగు—పదుపు—పదువు, పరస, మంది, మొదటిపుట్టుక, వంగడము—వంగసము, సంతు. తద్వి.—ఁ. బ్రాహ్మణకులమునకు: -కపిలము.(తె.)—బాఁపనకొలము; ౨. క్షత్రియ వంశమునకు:- (తె.)—రాచకొలము; ౩. వైశ్యకులమునకు:- వైశ్య; ౪. శూద్రకులమునకు:- శూద్రి; ౫. సంకరజాతికి:- (తె.)—పలుపట్టడ; ౬. పుత్రపౌత్రాది పరంపరా రూపవంశమునకు:-ఆపత్యము, కులము, గోత్రము, పరంపర, సంతతి, సంతానము.(తె.)—కొలము, సంతు; ౭. జనమునకు:- ఆనర్తము, మమ్, లోకము, జనము, ప్రజ. (తె.)—పజ, మంది; ౮. చెడుకులమునకు:- నిష్క్రమము; ౯. కుటుంబమునకు: (చూ, సంసారము. 1); ౧౦. ఇట్టికులము:- ఏణి. 2. = సంతు. బిడ్డ (బిడ్డలు) చూ, శిశువు; 3: చూ, సంతతి. 1—౬; 4. వరుస: చూ, శ్రేణి. 1; 5. విరివి: చూ, విరివి. 2; 6. పలుపట్టడ: చూ, సంతతి. 1-౫.

సంతన, వై. వి = సంధానమ్. చేరిక: చూ, సంయోగము.

సంతనకట్టు, ద్వ. అ. క్రి. 1: అంటలిగట్టు, గమికొను, గుంపుగూడు, దాఁటుకట్టు, పిండుగట్టు, పొదిగొను, ప్రోగుపడు, ముంపుగొను. (సం.)—పుంజీభవించు, సంఘీభవించు.

సంతనచేయు, వై. స. క్రి. ప్రోగుచేయు.

సంతపడు, వై. అ. క్రి. ఒద్దికపడు.

సంతపఱచు, ద్వ. ప్రే. ఒద్దికపఱచు. పంచ. నా. 5, ఆ. 13: చూ, సరిపఱచు.

సంతపెట్టు, ద్వ. స. క్రి. 1.—పై.—పంచ. నా. 1, ఆ 562: వా. 2. సంతరోజున అంగళ్లను తెఱచు; 3.గోలచేయు.

సంతప్తము, సం. విణ. మిక్కిలితాపమునొందినది. రూ-సంతాపితము:- అంతర్జ్వలనము, అంతస్తాపము, అవిదీర్ణము, తాపితము, దూనము, ధూపాయితము-ధూపితము, (తె.)-చిందఅవందఅ. (చూ, క్షాణ. 2.)

సంతమసము, సం.వి.అ.న.అంతటనిండినచీఁకటి: చూ, శ్యామిక 1.

సంతరించు, దే. స. క్రి. 1. పోషించు: చూ, సంరక్షించు; 2: చూ, సరిపెట్టు. 1; 3. సంగ్రహించు: చూ, స్వీకరించు; 4. కలిగించు; 5. రచించు: చూ, సృజించు; 6 అవధరించు: చూ, స్వీకరించు.

సంతర్జనము, అం: చూ, భేదత్రయము.

సంతర్పణము, సం.వి.అ. న.తృప్తిపఱచుట, (సంతర్పణ = ఉచితముగ భోజనము పెట్టుట).

సంతసపడు, వై. అ. క్రి: చూ, సంతసించు.

సంతసపఱచు, మి. స. క్రి:- ఆరాధించు.

సంతసము, వై. వి. = సంతోష: చూ, సంతోషము.

సంతసించు, వై. అ. క్రి. రూ-సంతసిల్లు: చూ, సంతోషించు.

సంతానము, సం. వి. అ. పుం. 1. బిడ్డ; చూ, శిశువు: 2. పుత్ర పౌత్రపారంపర్యము: చూ, సంతతి. 1-ఒ; 3. కులము: చూ, సంతతి. 1; 4. కుటుంబము: చూ, సంసారము. 1; అం.5: చూ, కల్పవృక్షములు; 6: చూ, పోడశసంఖ్యలు; 7: చూ, శత్రువులు; 8: చూ, ఆగమములు (చూ, ఉపవిద్యలు. 11-ం)

సంతానములు, అం. (సప్త సంతానములు): తటాకము, నిధి, అగ్రహారము, దేవాలయము, వనము, ప్రబంధము, పుత్రుఁడు (8)

సంతానిక, సం. వి. ఆ స్త్రీ. పాలమీఁదిమీఁగడ: చూ, స్తన్యము.

సంతాపనము, అం: చూ, అస్త్రములు.

సంతాపము, సం. వి. అ. పుం. 1: అరివీర్యము, ఆలోడనము, ఉద్వేజనము, ఉపతాపము, క్షోభము, పరితాపము, విచారణ, విచారము, విప్రతిపత్తి, సంక్షోభము, సంజ్వరము. (తె.)—అంకిలి-అక్కిలి, అచ్చిక, అదవద, అలమురి, అరివేరము-అరివేరము-ఆర్వేరము, ఉత్తలము, కరకరి, కలఁకువ, కలగుండు, కలఁత, కలఁకపాటు, కలపనఁబిండి, కలవరము, కలాపన-కలాపము, కలుచ, కళవళము, కొందలపాటు, కొందలము, గగ్గోలు, గలబ-గలబా, గజిబిజి, గబ్బాటు, గసిబిసి, గుప్పనగూర, గొడవ, చిందఅవందఅ, చిల్లపొల్లు, చివుక్కురుమను, చీఁదఅ, చెదరు. చోపు—చోపుడు, జిడ్డు, తికమక, తిక్కటమక్కట. తుందుడుకు, లొగ్గడి. తద్వి.—ం. విచారమునకు:- ఆ, ఆతంకము, కష్టకష్టము, తపనము, తాపము, పరితాపము, విచారము, వ్యతికరము, సంక్షోభము, సంతాపము. (తె.)—అక్కసము, అబ్బాటు, ఆద, ఆరటము-ఆరాట-ఆరాటము, ఆవి, ఉడుకు-ఉడుకుట, ఉత్తలము, ఉదిల, ఒఱపు, ఒల్లఁబోక, కంది-కందు, కాఁక—క్రాఁక-కాఁగుడు-క్రాఁగుడు, కెర్ల, గొవరు, చిచ్చు, చిటచిట' జ్వరము, తనుకు-తన్కు, తుందుడుకు, తుకతుక, దగ, దొనుకు, మంద్రాటము, మఱుకువ, మల్లడి, వంత, వగ, వడ, వేంద్రము, వేఁడి-వేఁడిమి, సెక—సెగ-సెవ—సేకము: ఎ. విరహతాపమునకు:- (తె.)—వెరవేఁకి: ఏ. మన్మథతాపమునకు:- (తె.)—వలకాఁక, వలవంత; ఐ. (చూ, సంజ్వరము. 2); ఒ. (అవ్య.) సంతాపార్థకమునకు: (చూ, సంతాపార్థకములు). (తె.)—అంగద, అకట—అకటకట-అకటకటా — అకటా—అక్కట—అక్కటకట—అక్కటకటా—అక్కటక్కటా—అక్కటా, అబ్బ — అబ్బబ్బ—అబ్బబ్బా—ఆబ్బా, అయయొ—అయయో—అయో—అయ్యయొ—అయ్యయో — అయ్యయ్యో—అయ్యలు—అయ్యొ—అయ్యో, అకట, ఏఁజెల్ల, ఒచ్చెల—ఒచ్చెల్ల—ఓచెల—ఓచెల్ల, కట-కటా—కట్ట—కట్టా, కదర—కదరె—కదరే, చెల్ల—చెల్లరె—చెల్లరే, చెల్లఁబో, నల్లవొ—నల్లవో, నేఁజెల్ల: ఓ: (చూ, శోకము); అం. 2: చూ, సంతాపార్థకములు; 3: చూ, అవస్థలు. 1.

సంతాపార్థకములు, అం:— (సంతాపము) "అకట, అయ్యో, ఇసీ, ఓచెల్ల, చెల్లఁబో, హా, కట్టా, కటకట" అనునవి: (చూ, సంతాపము. 2)

సంతాపించు, సం. అ. క్రి. మిక్కిలి తపించు:- తపించు, పరితపించు, విచారించు, సంకటపడు. (తె.)—అక్కఅపడు, ఆరటపడు, ఆరటించు-ఆరాటించు-ఆరాటపెట్టు, ఇంక్రపడు' ఇఱుకుపడు, ఉత్తలపడు, ఉడికిల్లు, ఉడుకొడు, ఉడుకు' ఉదిరిగొను, ఉదిలకొను-ఉదిలగొను, ఉరియు, ఎరియు, కందు, కక్కసపడు, కమలు, గుజగుజలాడు, గుజగుజవోవు—గుజగుజిలువోవు, చిక్కపడు—చిక్కవడు, కాఁగు—క్రాఁగు, గోవరువోవు, తనుకు, తొక్కటపడు-త్రొక్కటపడు, దుర పిల్లు, దూపటిలు-దూపటిల్లు, దూపించు, దూపిలు-దూపిల్లు, నులిగొను, పొగులు-పొవులు, ప్రేలు, మంద్రాడు, మఱుఁగు, మలయు, మల్లడిగొను, మిడుకుమిడుకను, ముట్టుపడు, మునుకు వందు, వడఁగొట్టు, వడగొను (వడఁగొను) (మి) విచారపడు, వెచ్చు, వెమ్మ, వేఁగు-వ్రేఁగు.

సంతాపితము, సం. విణ: చూ, రూ-సంతప్తము.

సంతు, వై. వి. = సంతతి. 1. సంతానము: చూ, సంతతి. 1; 2. కులము: చూ, సంతతి. 6.

సంతృప్తి, సం. వి. ఇ.స్త్రీ మిక్కిలితృప్తి: చూ, సౌహిత్యము.

సంతోసము. వై వి = సంతోషము. (రూ-సంతోసము-సంతసము): చూ, హ్లాదనము.

సంతోషమగు, మి. అ. క్రి. ఇంపగు.

సంతోషము, సం. వి. అ. పుం. = సంతసము: చూ, హ్లాదనము. (సంతోషమునకును తద్విశేషములకును: చూ, "హ్లాదనము")

సంతోషించు, సం, అ. క్రి. 1. అనుమోదించు, అభినందించు, ఆనందించు, ఆమోదించు, ఉత్సేకించు, ఉల్లసిల్లు, పరిణమించు, ప్రమోదించు, హర్షించు, హ్లాదించు. (తె.)—అంకించు, అలరు, ఇంపారు, ఉబ్బు. ఎలరుచు—ఎలర్చు,

ఒడఁబడు, కేరు, చెలఁగు, తమికొను, తలిరుచు—తలిర్చు, తిరువు, తులకించు, పొంగారు—పొంగు, పొంపిరివోవు, పంతసపడు, సంతసిల్లు, సంతోషించు, హరుసించు,తద్వి:-గి. మిక్కిలి సంతోషించు:- పరితోషించు. (తె.)-కడలుకొను-కదల్కొను, ఉప్పొంగు; 2. సంతోషపెట్టు:- (స. క్రి.)—(తె.)— అలరించు. ("చూ, హ్లాదించు".)

పంతోషియగుట, అం: చూ, నియమములు.

సంతోషము, వై. వి. = సంతోష: చూ, హ్లాదనము.

సంతోసించు, వై. అ. క్రి: చూ, సంతోషించు.

సంతోసిల్లు, —వై.—

సంత్రాసము, అం: చూ, శిక్షికాలములు.

పంథానము,సం.వి.అ.న.=సంతన కూర్పు:చూ,రూ-సంధానము.1

పంద, వై. వి. = సంధ్యా—సంధా. రూ—సంజ సంధ్యాకాలము: చూ, సందెజాము.

పందంళన్యాయము, అం. కాఱుతో నొక్కిపట్టిసరీతి.

పందంళము, సం. వి. అ. పుం. 1. రూ—సందంశి, కంక ముఖము, దంశిక. (తె.)—కాఱు, వీరుకాఱు, పటకారు-పటుకారు-పట్టుకాఱు; అం. 2. (సదంళము): చూ, అసంయుత హస్తములు; 3: చూ, వ్యంజకము. 1-గి; 4: చూ, నరకములు.

పందంశి, సం. వి. ఇ. పుం: చూ, సందంళము. 1.

సందడి, దే. వి. 1. జనసమ్మర్దము, దొందడి, రాటము, రాటు: చూ, స్వరము. 2; 2. జనసమూహధ్వని, దొందడి: చూ, స్వరము. 2; 3. అతిశయము. పంచ. వేం. 5, ఆ 6: చూ, హెచ్చు. 2; విణ. 4: చూ, సంకులము. 2.

పందడించు, దే. అ. క్రి. 1. చప్పుడుచేయు; సందడిగొను, సందడిపడు: రూ-సందడిల్లు; 2. అతిశయించు-అతిశయిల్లు, ఉత్సేకించు, ఉద్రేకించు, విశేషించు (తె.)-రూ-సందడిల్లు, అంగదించు, అగ్గలించు, అడరు, అడరుదెంచు, ఆసలారు, ఆగుబ్బతిలు, ఆగుబ్బుకొను, ఉట్టివడు, ఉత్పతిల్లు-ఉప్పొంగు, ఉబుకు, ఉబ్బరించు, ఉబ్బు, ఎకదొట్టు, ఎక్కు, ఎలరారు, ఎలరుచు-ఎలర్చు, ఎసగు, ఎనరు-ఏనరు, ఒసవు, ఏచు, ఒడ్డగిలు-ఒడ్డగిల్లు, ఏపారు, కడలుకొను-కదల్కొను, కడుకొను-కదుకొను, కదురు, కెరలు, కొదరు, కొప్పరించు, క్రందుకొను, క్రేళ్లబ్బు, గడ్డుకొను, గుదిగొను, గుబ్బతిలు-గుబ్బతిల్లు, గురువులువాఱు, గొదకొను, చిలుకు, చెంగలించు, జడిగొను, జొబ్బిలు-జొబ్బిల్లు, తనరారు—తనరు—తనరుచు-తనర్చు, తలిరుచు-తలిర్చు, తుఱఁగలించు, తుఱఁగలిగొను, తొంగలించు, తొట్టగిలు తొట్టగిల్లు, తొలఁకాడు, తొలఁకు, త్రోచు, దయివాఱు, దుద్దెకు, నెట్టుకొను, పంజు పమ్ము, పయికొను, పయివడు, పరిధవిల్లు, పిక్కటిలు-పిక్కటిల్లు, పిచ్చపించు, పెంపుమీఱు, పెనుపడు, పెల్లుకొను, పేరు, పేరుచు—పేర్చు, పైకొను, పైపడు, పొంగారు-పొంపిరివోవు, పొటకరించు, పోగుపడు, ప్రబలు-ప్రబ్బు, బలకాయించు, బలకొను, బలుపుకొను-బల్పుకొను, బొంపిరివోవు, మల్లడించు, మించు, మిగలు, మిటారించు, మీఱు, ముఱివడు, ముమ్మరించు, మురియఁబడు, ములసూపు, మూరిఁబోవు, మూరు, మెండుకొను, మేటిల్లు, అంపిలు-అంపిల్లు, ఱేయు, వెలివిరియు-వెల్లివిరియు, వారు—వ్రాలు, సందడిగొను, సందడివడు, సరికడచు; 3. కందు, కారుకొను-కార్కొ-ను-కాఱుకొను, చిలివిలిపోవు, నలుపగు, నల్లఁబాఱు, నల్లనగు, నల్లవడు; వా. 4. అల్లరినిఅడఁచు.

సందడికాఁడు, దే. వి. 1: చూ, సామాన్యుఁడు; 2. కలివిడిగనుండువాఁడు.

సందడిగొను, దే.అ.క్రి: చూ, సందడించు.1-2. (ప్రే. సందడిగొలుపు)

సందడిపడు, —వై.— భాగ. 5. స్కం. 2, అ 118.

సందడిల్లు, దే. అ. క్రి: చూ. రూ—సందడించు. 1—2.

సందరము, వై. వి. = సముద్ర. (రూ-సంద్రము-సంద్రుఁడు): చూ, సముద్రము.

సందరాతిరి, వై. వి =సంధ్యారాత్రి: చూ, రాత్రి. (శర్వరి 1.)

సందర్భము, సం. వి. అ. పుం. 1. ప్రబంధముయొక్కమార్పు: 2: పువ్వులలోనగునవి గ్రుచ్చుట; 3. ప్రబంధము: చూ. సంపుటము. 3; 4. తటి: చూ, సమయము. 1.

సందర్భించు, సం. అ. క్రి సమయమగు.

సందష్టకము, అం: చూ, అధరము. 6.

సందానము, సం.వి.అ. న. 1. పసులనుగట్టెడు దామెన: చూ, సూత్రము. 1; 2. ఏనుఁగు మోఁకాలిక్రిందిచోటు:చూ,హస్తి.

సందానితము, సం. విణ. 1. కట్టఁబడినది: చూ, సితము. 4; 2. కూర్పబడినది: చూ, సందితము.

సందావము, సం. వి. అ. పుం: చూ, రూ—సంద్రావము.

సంది, వై. వి. 1. సందిలి, దండచేయి, ప్రగండము. అం. భా. ద్వి. 138: చూ, హస్తము, 2. = సంధి: చూ, సంధి. 10; 3.=సంధి. సందు: చూ, రంధ్రము. 1; 4=సంధి; ఆటీతము*; 5. = సంధి. రాజీ: (చూ, రాజి. 3); 6. = సంధి: చూ, సన్నిపాతము. 1.

సందికడియము,ద్వ.వి.కేయూరము: చూ,భూషణము.2-గి.(గ.)

సందిగ్ధము, సం. విణ. 1. సందేహమైనది. అం. 2. శబ్దదోషములలో నొకటి: చూ, కావ్యదోషములు. ("సందేహమునకు స్థానమగుపదము. ఉదా:- సమరధరిత్రీ సందీపిత జయశాలి పురందరనుత విక్రముండు రాముండు." ఇచ్చట జయశాలియనునది పురందరునకు విశేషణమా ? రామునకు విశేషణమా యని. సందేహము గలుగుచున్నది."); 3: చూ, సంధిదోషములు. ("ఒకశబ్దమి పదముతో నన్వయించునా, యాపదముతోనన్వయించునాయను సందేహము కలుగునట్లు

వ్రాయరాదు. ఉదా:— లక్ష్మణుఁడు రాముని యింటికిఁ బోయెను. అతఁడు మిక్కిలి సుకుమారుఁడు. అతఁడనఁగా రాముఁడా లక్ష్మణుఁడా యను సందేహము కలుగుచున్నది. ఇది బహుజనులు చూడనపేక్షించు చిత్రవస్తు ప్రదర్శనశాల లోని ప్రతిమ. బహుజనులు చూడనపేక్షించునది యేది: శాలయా ప్రతిమయా: ఇది చిత్రవస్తు ప్రదర్శనశాలలో నుండు బహుజనులు చూడనపేక్షించునది ప్రతిమ. ప్రదర్శన శాలలోనుండు' ననునది బహుజనులకు విశేషణమా: తిక్కన సోమయాజి గొప్పకవి. భాస్కరరామాయణమను గ్రంథ మును రచియించినమంత్రి భాస్కరుఁ డీతనితాత. అతని తండ్రి కొమ్మన్న. అతనితండ్రి ఎవని తండ్రి: తిక్కన తండ్రియా భాస్కరునితండ్రియా:" ఇత్యాది.)

సందితము, సం. విణ. రూ—సంధితము—సంధానితము; చూ, రూ-సందానితము. 1-2.

సందిదండ, ద్వ. వి: చూ, సందికడియము.

సందియపడు, వై. అ. క్రి. = సందేహ; చూ, సంశయించు.

సందియము, వై. వి. = సందేహ: చూ, సంశయము. 1.

సందిలి, దే. వి: చూ, సంది. 1.

సందిలిపట్టు, వా. వి. ఒకరకము పట్టు: చూ, రింజి. 1.

సందీపనము, సం. వి. అ. పుం. ఆవ*: చూ, సర్షపము.

సందీపము, ఆం; చూ, శ్రుతులు.

సందు, వై.వి. 1. సందర్భము: చూ. సమయము. 1: 2.=సంధి: ఒడపి: చూ, రంధ్రము.1: 3. ఆఁడుగుటి: చూ, భగము.12; 4. మధ్యకాలము, ఎడరు, సందుకట్టు; 5. ఇఱుకువీధి: బంకు. (సం) రంధ్రము; చూ. మార్గము. 1—ఎ; 6.=సంధి. అనువు, ఉసి, ఎడతెఱపి-ఎడతెర్పి' ఎడ-ఎడము, ఎసలిక, తీటిక, తీఱుగడ, తీఱుపాటు, తీఱుబడి, తెఱప-తెఱపి, పట్టు, బిడువు. (సం): అంతరము, అభ్యంతరము, అవకాశము, అవధి, మధ్యము, వ్యవధానము, వ్యవధి. (అవ్య) అంతరము; వా. 7. తప్పించుకొను ఉపాయము; 8. రెండు విధములుగ తప్పించుకొను ఉపాయము, దోసందు: చూ, సందుపాళి; 8. దొంగదారి. "దొంగకుదొరికినదీసందు": చూ, సందు, 5; 10. రెండులోనగువస్తువులయొక్క చేరిక భాగము, "పడిపోయిన వస్తువుకొఱకు పెట్టెలసందున వెదకుము."

సందుఁడు, వై. వి. = స్కంధ: చూ, స్కందుఁడు.

సందుకట్టు, ద్వ. వి. ఎడరు: చూ, సందు. 4

సందుకా, వా. వి., చిన్నపెట్టె. రూ-చందుకా పెట్టె-చందుగు పెట్టె, చందుగు-చందువ, సురుగు. (సం) శయపేటి. తద్వి.—ఎ. పెట్టెకు.—పెట్టి-పెట్టిక-పెట్టియ-పెట్టె, పేడె, బదరికము, మంజస—మందస—మందసము. (సం): పిటకము, పేట, పేటకము, పేటి—వేటిక, మంజూష; ఎ. పల్లకినడిమి పెట్టెకు: చూ, సందుకా. ఎ; ఇ. బండిపరముమీఁది పెట్టెకు: చూ, సందుకా. ఎ; ఈ. పాముచుట్టుకొను పెట్టెకు: చూ, సందుకా. ఎ; ఉ. బట్టలపెట్టెకు.—బట్టలపెట్టె, బొక్కస. ఊ. బీరువ-బీరువా; ఋ. అలమారు; ఌ. బొట్టుపెట్టె: ౠ. బోనముపెట్టె; ఎం. (సం) అక్షపడలము, బోషాణము-భోషాణము; ఏం. లక్కపెట్టియ-లక్కపెట్టె. (సం) లాక్షాపేటి: ఐం. వంపుపెట్టెకు.—(సం) వినత; ఒం; చూ, సొరుగు.

సందుకొను, ద్వ. అ. క్రి. 1: చూ, వ్యాపించు; స. క్రి. 2. కూడు: చూ, సంయుక్తమగు; 3. అలము, కొను, పుచ్చుకొను, పరిగ్రహించు: చూ, స్వీకరించు.

సందుగొందులు, వా. వి. బ. ఇఱుకువీధులు.

సందుగొట్టు, ద్వ. అ. క్రి. (బిడ్డలకు) సంధిదోషముతగులు: చూ, సందుదవులు.

సందుదవులు, —పై.—

సందుదోసము, వా. వి. బిడ్డలకు మాససంధియందుఁ గలుగు బాలగ్రహదోషము.

సందుపాళి, వా.వి.కాశీసమయము తద్వి.-ఎ.దోసందు; ఏ.సందు.

సందువంకలు, వా.వి. 1. ప్రగండనఖక్షతములు. వేం. ఆం. 75: చూ, స్ఫుటత (నఖక్షతములు); అం. 2. (సందుసీసము): చూ, విన్నాణములు.

సందుసీసకము, అం: చూ, సందువంకలు 1.

సందుసీసము, అం.—పై.—

సందె, వై. వి. = సంధ్యా-సంధా. రూ-సంజ-సంద-సందె: చూ, సందెజాము.

సందెజాము, వై. వి: అరసంజ—అసరసంజ—అసరసందె—అసరసందె, ఎఱసంజ, నెత్తురుఁబ్రొద్దు, పుంట—పుంపె-పురంట—పురఁట—పూఁట, పొద్దు—ప్రొద్దు, మాపు, మునిమాపు-మునుమాపు, లేఁబ్రొద్దు, వాలుప్రొద్దు, సంజ-సంద-సందె. (సం) అరుణము, అసురసంధ్య, ఉషఃకాలము, దినాంతము, పితృప్రసువు, ప్రదోషము, రజనీముఖము, సంధ-సంధ్య, సాయంకాలము, సాయము. తద్వి.—(చూ, కాలములు.)

సందెబొందె, వా. వి. ఒకానొక బాహుభాష.

సందెమల్లియ, వై. వి. రుద్రాక్షతీఁగె*:రుద్రాక్షి.

సందేశము, సం. వి. అ. పుం: చూ, సమాచారము 2.

సందేశహరుఁడు, సం. వి. అ. పుం. సమాచారమునుకొంచుఁబోవువాఁడు: అపసర్పుఁడు, అయథార్థవర్తుఁడు, ఉదాస్థితుఁడు, గూఢపురుషుఁడు, చరుఁడు—చారుఁడు, జింఘూకరికుఁడు, దూత-దూతుఁడు, ప్రణీధి, యథార్థవర్తుఁడు, యథార్హవర్తుఁడు, వార్తావహుఁడు, వార్తికుఁడు. స్పశుఁడు. (తె.)-కొటికాఁడు-కొట్టికాఁడు—కోటికాఁడు—గొట్టికాఁడు, తీరువరి—తీర్పరి, దాడికాఁడు, పడవాలు, బాతిని, వేగరి, (బ) వేగురులు—వేగులు, వేగువారు-వేగులవారు. తద్వి.—ఎ: (చూ, గృహసతి, 4.); ఏ: (చూ. రాయబారి.) ఇ. (చూ, దూతుఁడు).

సందేహము, సం. వి. అ. పుం. = సందియము: చూ, సంశయము; అం. 2: చూ, అలంకారము. 3. ("అవునో కాదో తెలియకుండుట. ఉదా.— నీమొగము పద్మమో

చంద్రుఁడో నేనెఱుఁగ.")

సందేహవత్తు, అం: చూ, సందేహము. 2.

సందేహించు, సం. అ. క్రి: చూ, సంశయించు.

సందోహము, సం. వి. అ. పుం. = చిందము. గుమి: చూ, సమూహము.

సంద్రము; వై. వి. = సముద్ర. రూ-సందరము: చూ, సముద్రము.

సంద్రావము, సం వి. అ. పుం. యుద్ధమువలనఁబాఱుట: రూ-సందావము, అపక్రమణము-అపక్రమము, అపయానము, ఉద్రావము, ద్రవము, పలాయనము. ప్రద్రవము-ప్రద్రావము, విద్రవము-విద్రావము, విప్రయాణము. (తె.)- అటమర, అటమరింపు, ఈడఁబోక. తద్వి.—వెనుకకుతిరుగుటకు.—(తె.)- పెడమరలు-పెడమర్లు-పెడమఱు.

సంద్రుఁడు, వై. వి. = సముద్ర: రూ-సందరము-సంద్రము: చూ, సముద్రము.

సంధ, సం. వి. ఆ. స్త్రీ. 1. ప్రతిజ్ఞ: చూ, స్పర్ధ. 4; 2. మేర: చూ, సంధ్య. 4; 3. = సందె. రూ-సంధ్య: చూ, సందెకాము.

సంధాత, సం. విణ కూరుపరి: చూ, సంధాయకుఁడు.

సంధానకరణి, అం. 1. ఒకానొకఓషధి*: చూ, వృక్షము; అం. 2: చూ. కరణులు.

సంధానక్రమవివరణము, అం: చూ, ప్రమేయములు.

సంధానము, సం. వి. అ. న. 1. = జతను: అను సంధానము, కల-కళ, ఘటన, యోగము, యోజన-యోజనము, శ్రద్ధనము (తె.)- కూరుపు-కూర్పు, జతను, పోహణ, సంత. తద్వి.—౧. ఆనయము, నయము-నయనము (తె.)—పొందించుట, పొందింపు; ౨. కూర్పబడినది—ఆవనద్ధము, 2. బాణము వింటినారియందు కూర్చుట; 3. కల్లుతేట: చూ, సురామండము; 4 కల్లుసేయుట; 5: చూ, దైవఘటన; 6 ఏనుఁగుమోఁకాలి క్రిందిచోటు: చూ, హస్తి; 7. పసులఁగట్టెడు దామెన: చూ, సూత్రము. 1; అం. 8: చూ, యానపంచకము.

సంధానవసనఖండము, సం. వి అ. న: (తె.)-అతుకు-అదుకు, అస్తరు-అస్తరువు, కుట్టు-కుట్టుడు, మానిక. (చూ, వస్త్రము.)

సంధాయకుఁడు, సం. విణ:- సంధాత, ఘటకుఁడు. (తె)—కూరువరి-కూర్పరి, పుసుగుడుగాఁడు, ముడికాఁడు. తద్వి—పొందించే వానికి:—ఆనేత. (తె.)—పొందించువాఁడు.

సంధాయయానము, అం: చూ, యానములు.

సంధాయాసనము, అం: చూ, ఆసనము. 4.

సంధి, సం. వి. ఇ. పుం. 1. కూడిక: చూ, సంయోగము; 2. = సంది. రాజీ. శత్రువులతోడి పొందు. (ఇదికోశప్రధాన హేతుకము, దండ ప్రధాన హేతుకము, భూమి ప్రధాన హేతుకము అని త్రివిధము.) తద్వి,— సఖ్యము, సాప్తపదీనము. (తె.)—ఎడ, తీరు-తీఱు, తెఱఁగు, పొందు, ముడి: (చూ, సాప్తపదీనము. 2); 3. = సందు. బిలము: చూ, రంధ్రము. 1; 4. పొరంగము: చూ, రంధ్రము. 1; 5. ఆఁడుగుఱి: చూ, భగము. 12; 6. = సంది. జన్ని అనురోగము: చూ, సన్నిపాతము. 1; 7. ఎముకలకూడిక: చూ, శల్యము. 1; (చూ, సంధి. 14); 8. టంకము. (తె.)—అతుకు-అదుకు, టంకపుపొడి, మాటు; 9 = సంది. ఆటీతము*: చూ, సంది. 4; అం. 10: చూ, గుణములు. 3. (సంధి, పోరు, పోక, ఉనికి, రెంట, అండ); 11. ముఖాది: చూ, సంధులు; పా. 12. పూర్వ పరస్వరంబులకుఁ బరస్వరంబేకాదేశంబగుట సంధి; 13: (చూ, సంధి 7) కీలు: (చూ, శల్యము. 1: చూ, శరీరము.)

సంధించు, సం. అ. క్రి. రూ-సంధిల్లు. 1. కూడు:-అంటుకొను-అతుకు-అదుకు—ఒత్తగిల్లు, కూడు, కూరుచు—కూర్చు, కూడు. ("చూ, సక్తమగు. 1"); 2. అనురక మగు, ఇష్ట మగు, రుచించు. (తె.)—అంటుకొలుపు, అతుకు-అదుకు, ఇగురొత్తు, ఎక్కు, కూరుచు-కూర్చు, చిగురొత్తు, ప్రియంపడు-ప్రియపడు, ప్రేముడించు, వలయు, సయిఁచు-సైఁచు: (చూ, సక్తమగు. 1.); స. క్రి. 3: అనుసంధించు, నిబద్ధమగు, బంధించు, మిశ్రీకరించు, యోజించు, సంగమించు, సంగ్రహించు. (తె.)—అంకిలిపె(వె)ట్టు, అంటు, అతికించు-అతుకువేయు, అతుకు-అదుకు, అడ్డపెట్టు, ఈడుపెట్టు, ఎడకట్టు, ఎత్తు, కట్టు, కలుపు, కూడఁబెట్టు, కూడు, కూరుచు—కూర్చు, జతచేయు, జోడించు, మాటు, వెనుకవేయు, సంతరించు, సమకట్టు, సవరించు, సేకరించు. తద్వి.—౧.అన్వయించు (తె.)—ఆవటముచేయు, పొందికపఱచు—పొందుపఱచు. పొంకించు; ౨. (బాణమును)సంధించు:- (తె.)—తొడుగు—తొడుపు-తొడ్డు: ౩. నిర్బంధించు, నిబంధించు, బంధించు. (తె.)—కట్టు, వాలయించు—వాలాయించు, ౪. నిర్బంధపడు అనుటకు:- (తె.)—చెఱవడు, చెఱపోవు: ౫. కట్టఁబడినదగు: (చూ, కట్టు 13); ౬. (చూ, చేరుచు.)

సంధిచేయుట, అం. (సంధి): చూ, గుణములు. 3.

సందితము, సం. విణ. సంధింపఁబడినది.

సంధిత్స, సం. వి. అ. స్త్రీ. సంధింపనిచ్ఛ: చూ, వాంఛ.

సంధిత్సవు, సం. విణ. (ఉ.) సంధింప నిచ్ఛగల వాఁడు (చూ, వాంఛితుఁడు.)

సంధిదోషములు:— అం. ౧. ఉత్వసంధి; ౨. ఇత్వసంధి; ౩. అత్వసంధి; ౪. ద్రుతప్రకృతిక సంధి; ౫. కళలకు ద్రుతముఁగూర్చుట; ౬. నేయార్థము; ౭. అప్రసిద్ధము, ౮. అపతీతము; ౯. దూరాన్వయము, ౧౦. సందిగ్ధము: ౧౧. అప్రయుక్తము, ౧౨. అసమర్థము, ౧౩. అపసంస్కృతము; ౧౪. అశ్లీలము, ౧౫. విరుద్ధము. (చూ, దోషములు.)

సంధిని, సం. వి. ఈ. స్త్రీ. 1. ఎదావు: చూ, ధేనువు; 2 ఆకాలమునఁబిదుక నిచ్చెడు యావు: చూ, సారభేయి (ధేనువు.)

సంధిప్రచ్ఛాదితము, అం: చూ, అవరోహివర్ణగతాలంకారములు.

సంధిల్లు, సం. అ. క్రి: చూ, రూ సంధించు 1-2-3.
సంధివికల్పము, అం: చూ, ప్రకరణములు.
సంధివిగ్రహము, అం: చూ, తంత్రములు.
సంధుక్షణము, సం. వి. అ. న రాఁజఁబెట్టుట.
సంధుక్షితము, సం. విణ. రాఁజఁబెట్టబడినది.
సంధులు, అం: (చూ, నాటకసంధులు, ఇతివృత్త విస్తరము.) 1: ప్రతిరూపకమునకు సంధులైదు. సంధియనఁగా నొకే ప్రయోజనముతో నన్వయించు కథల కవాంతర ప్రయోజన సంబంధము. బీజాదులైదు అర్థప్రకృతులు. ఆరఁభాదులైదు నవస్థలు. (ఁ) ఆరంభ బీజములచే ముఖసంధి, (ఁ)యత్న బిందువులచేఁ బ్రతిముఖసంధి; (ఁ) ప్రాప్త్యాశాపతాకలచే గర్భసంధి; (ఁ) నియతాప్తి ప్రకరులచే విమర్శసంధి; (ఁ) ఫలాగమ కార్యములచే నిర్వహణసంధి యేర్పడియె. (చూ, బీజము. 7); 2: అచ్చంది, హల్సంధి, మిశ్రసంధి. (3)
సంధ్య, సం. వి. ఆ. స్త్రీ. 1.1సంజ-సంద, ప్రొద్దుపొడుచుటకు ముందైదు గడియలవఱకును ప్రొద్దుఁగ్రుంకిన వెనుక మూఁడు గడియలవఱకునుగల కాలము; చూ, సందెజాము; 2. రూ-సంధి. చేరిక: చూ, సంయోగము; 3. ప్రతిజ్ఞ: చూ, స్పర్ధ. 4; 4. మేర: చూ, సీమ, 1; 5. ఒకానొకనది: చూ; నది; 6. పుష్పవిశేషము, కరహాటము. (తె.)—కస్తురిపట్టి యలు-కస్తురిపట్టెలు; 7. చింత*: చూ, శక్తిక; 8: చూ, సంధ్యావందనము, పాండు,3,ఆ.12; అం. 9: చూ,విద్యుత్తు.
సంధ్యానటి, సం. వి. ఇ. పుం: చూ, శివుఁడు.
సంధ్యారాత్రి, సం. వి. ఇ. పుం =సందరాతిరి: చూ, సందరాతిరి.
సంధ్యావందనము, అం. (సంధ్య.) లెస్సగా భగవంతునియందు మనస్సు నిలుపుట. (ఇదిత్రివిధము:-ప్రాతఃసాయంకాల సంధ్యావందనములు.)
సంప, సం. వి. ఆ. స్త్రీ. మెఱుపు: చూ, విద్యుత్తు.
సంపంగి, వై. వి. =చంపక:- రూ-సంపెంగ-సంపెఁగ-సంపఁగియ—సంపఁగె—సంపెఁగి, చనుపకము, తుమ్మెదకంటు, బంగరు. (సం)—కనకము, కాంచనము, కాంచనచ్ఛలము, కుసుమాధిరాట్టు, కుసుమాధిపము, క్షౌద్రము, చంపకము, చాంపేయము, రమ్యము, వనదీపము, షట్పదాహము, సురభి, హేమ పుష్పము*. తద్వి — ఁ. నేల సంపెఁగ. (సం.)—భూచంపకము*; ఁ. సంపంగి మొగ్గకు. (సం.)—గంధ, గంధఫలి, గంధమోహిని, చంపకలిక; ఁ. సంపంగి పువ్వు. (సం.)—చంపకము.
సంపఁగియ. వై. వి. =చంపక: చూ, రూ-సంపఁగి*.
సంపఁగె, —వై.—
సంపంగిమొగ్గ, వా. వి: చూ, సంపంగి. ఁ.
సంపంగిపువ్వు, వా. వి: చూ, సంపంగి. ఁ.
సంపంగిపూవడ్లు, అం: చూ, ధాన్యము.
సంపతిల్లు, వై. అ. క్రి; చూ, సమృద్ధమగు.
సంపత్తి, సం. వి. ఇ. స్త్రీ. 1:- రూ—సంపత్తు—సంపద, అదృష్టము, ఆప్తి, ఉపపత్తి, ఐశ్వర్యము, కృతాంతము, దళము, దిష్టము, దైవము, నంద, నియతి, భగము, భవితవ్యము, భవిష్యము, భాగధేయము, భాగము, భాగ్యము, భూతి, లక్ష్మి, విధి, విపాకము, విభవము, వైభవము, శ్రీ, (తె.)—అంగము, అంగు, కలిమి-కల్మి, తీవి, పదవి, పోఁడిమి-పోణిమి, ప్రాయి, ప్రోది, బగిసి—బవిసి—బయిసి—బైసి, లచ్చి, సాదరు, సిరి, సీ. తద్వి.-ఁ. ఐశ్వర్యమునకు: భూతి; ఁ. వస్త్రభూషణాదుల శోభకు:- భాగ్యము, లక్ష్మి: 2: చూ, సమృద్ధి; 3. (సంపద): చూ, ఐశ్వర్యములు.
సంపత్తు, సం. వి. ద్. స్త్రీ: చూ, రూ-సంపత్తి. 1—2—3. 4. గుణోత్కర్షము: చూ, హ్లాల్లేఖము. 3; 5. హారభేదము: చూ, హవణిక. 2 (భూషణము. 2); అం. 6: చూ, తారలు;
సంపద, సం. వి. ద్. స్త్రీ: చూ, రూ-సంపత్తి. 1—2—3.
సంపద్వేష్టికతాళము, అం. 1: చూ, ముఖ్యకళాప్రాణము (ఇది తత్పురుష ముఖమునఁ బుట్టిన సంపద్వేష్టక తాళము); 2: చూ, తాళ కళలు.
సంపన్నము, సం. విణ. 1. సంపదతోఁ గూడినది. తద్వి.—సంపదగలది:- శ్లీలము; 2. సమృద్ధమైనది: సమృద్ధము. (తె.)-ఒదుగు-ఒదువు,పుంజి: 3.సాధింపఁబడినది:ముద్ధము.
సంపన్నుఁడు, సం. విణ:- అంశుమంతుఁడు,అదృష్టవంతుఁడు, అదృష్టశాలి, అర్థవంతుఁడు, అర్థి, అస్తి మంతుఁడు, ఆఢ్యుఁడు, ఇనుఁడు, ఇభ్యుఁడు, ఈశ్వరుఁడు, ధనవంతుఁడు, ధని, ధనికుఁడు, భాగ్యవంతుఁడు, భాగ్యశాలి, మహామాత్రుఁడు, లక్ష్మణుఁడు, లక్ష్మీవంతుఁడు, శ్రీకరుఁడు, శ్రీదుఁడు, శ్రీమంతుఁడు, శ్రీలుఁడు, శ్లీలుఁడు, సుకృతి. (తె)– అచ్చుకుప్ప, ఆస్తికాఁడు, కలవాఁడు, గుజాలి, పెట్టి పుట్టినవాఁడు, విడిముడిగలవాఁడు, సిరిమంతుడు. తద్వి.—ఁ. గొప్పధనికునకు:-అధికర్థి, సమృద్ధుఁడు; ఁ. సదాచార సంపన్ననకు:—శిష్టుఁడు.
సంపరాయము, సం.వి.అ.పుం:చూ,రూ-సాంపరాయము.1-2-3.
సంపరాయికము, సం. వి. అ. న. రూ-సాంపరాయికము: చూ, యిద్ధము.
సంపర్కము, సం. వి. అ. పుం. 1. కలయిక: చూ, సంయోగము; 2. చేరిక (సంపర్కములకు:—ఁ: చూ, ఆత్మసంపర్కము; ఁ: చూ, గోత్రము 13): చూ, సంయోగము; వా. 3. ఆదిష్టము, ఆహుతిణి, ఉచ్చిష్టము, ఉద్ధరణము, జుష్టము, ఫేల-ఫేలి, భుక్తోజ్ఝితము. (తె.)—ఆంటు,ఎంగిలి. తద్వి.—ఎంగిలికానిది.
సంపాకము, సం వి. అ. పుం. రూ-శంపాకము—శమ్యాకము.
సంపాకము, సం వి. అ. పుం. రూ-శంపాకము—శమ్యాకము. తేల*: చూ, సువర్ణకము.
సంపాటము, సం. వి. అ. పుం. 1. కపాల నాలిక, కార్పాసనాసిక, తంతుకాష్ఠము, తర్కువు, విశాఖము. (తె.)—కదురు, తిక్కడి; దే. వి, (1) చెక్కడపు పనియందు ఒమ్మచ్చును అందు చెక్కెడు రత్నములను లక్కయుఁ గూడఁజేర్చి తూఁచెడి తూనిక.
సంపాతము, సం. వి. అ. పుం. 1. చక్కనిపాటు; 2. ఒకానొక పక్షిగతి: చూ, సందీనము.

సంపాదకుఁడు, సం. విణ. సంపాదించు వాఁడు:- ఆర్జకుఁడు, వషట్కర్త. (తె)—గడించువాఁడు.

సంపాదనము. సం. వి. అ. న. ఆర్జన-ఆర్జనము, ఉపార్జనము. (తె.)—గడన, పడపు.

సంపాదించు, సం. స. క్రి. 1:- ఆర్జించు, ఉపార్జించు. (తె.)—కొల్లగొను, గడించు, జోకచేయు, పడచు, పడయు; వా. 2. కొల్లపెట్టు.

సంపాదితము, సం. విణ. సంపాదింపఁ బడినది:— ఆర్జితము, ఉపార్జితము, కల్యము.

సంపాద్యము, సం. విణ. సంపాదింపఁదగినది.

సంపాసారి, వై. వి. కోమటి: చూ, వైశ్యుఁడు,

సంపీడనము, సం.వి అ.న.మిక్కిలియదుముడు:చూ,సమ్మర్దము.

సంపు, వై వి 1:చూ,సమృద్ధి;ప్రే.2.రూ-చంపు:చూ,సంహరించు.

సంపుటము, సం. వి. అ. పుం. 1. బరణి: చూ, హరివాణము (పాత్రము 6); 2. ముకుళనము; 3: పుస్తకము, ఉత్థానము, కవిత, కోశము, కౌశికి, గ్రంథము. (తె.)— పొత్తము, పొస్తకము-పొస్తుకము, బుక్కు, వహి. తద్వి.-ఁ.కావ్యము, కృతి, ప్రబంధము, సందర్భము. (తె.)— కబ్బము, పొత్తము; ఎ. లెక్కల పుస్తకమునకు:- (తె)—వహి, పొత్తము; ఇ. తద్వి.—(ఁ)కడితము, కవిలియ—కవిలె; ఴ. (తె)దండకవిలియ; ఌ. సంగ్రహము, సమాహృతి: ౬: (చూ, వార్తికము. 1); ఎ. శతకము; ఏ. భాష్యము; ౯. భూగోళము; ౧౦. సంచయము—సంచము. (తె.)—సంచిక-సంచికె; ౧౧. సూత్రము; ౧౨. అధ్యాయము, కాండము, షటలము, వర్గము, సర్గము; (తె.)—అజ్జము, (అవ్య.) అపి; ౧౩. అంతాది గ్రంథమునకు:- ప్రతిమాల; ౧౪. ఆసలు గ్రంథమునకు:- మాతృక; ౧౫. ప్రవల్హిక, ప్రహేళిక; ౧౬ చూర్ణి-చూర్ణిక (మహాభాష్యము); ౧౭. చూర్ణి, చూర్ణిక; ౧౮. గుత్సకము; ౧౯. గృహ్యాము; ౨౦. పరిచ్ఛేదము, ఆశ్వాసము, పరివర్తనము-పరివర్తము, ప్రకరణము, గ్రంథసంధి (పర్వము. పర్వములు = భారత పర్వములు), సంగ్రహము, స్థానము; ౨౧. (తె.)—చిందు; ౨౨. (తె.)—నవల; ౨౩. ఏకగ్రంథమునకు:- ఫక్కిక; ౨౪. ప్రజ్ఞాపత్రిక మొదలగునవి; ౨౫. గ్రామ కరణముల మొదటి లెక్క:- అడంగులు; 4.=సంబెళ. పాందాను; చూ, సంబెళ; అం. 5: చూ, తిర్యక్కరణ బంధములు: 6: చూ, చుందనములు; 7: చూ, సంయుత హస్తములు.

సంపుటించు, సం. స. క్రి. ముకుళించు: చూ, స్రుక్కు (8)

సంపూర్ణత, వా. సం. వి, అ. న. నించుట, పూర్ణత: ఆభోగము, పరిపూర్తి, పరిపూర్ణత, పూరణము. (తె.)—నెరవు-నెఱవు, నెఱినిండు: చూ, సంపూర్ణము.

సంపూర్ణమగు, మి. అ క్రి, పూర్ణమగు, పూర్ణీభవించు.(తె)—ఆరు-జొబ్బిలు—జొబ్బిల్లు, తొట్టు, దీటుకట్టు, దీటుకొను, నిండఁబడు, నిండారు, నిండు, నిండుకొను, నిమపారు, నివ్వటిలు-నివ్వటిల్లు, నెరయు-నెఱయు, పడు, పిక్కటిలు—పిక్కటిల్లు, పూడు, పూరగిల్లు, పూరటిల్లు, బూరటిలు-బూరటిల్లు, బ్రుంగు, మెండుకొను. తద్వి.—పల్లము మట్టిచే నిండు అనుటకు:- పూడు.

సంపూర్ణము, వా. సం. విణ. అచ్ఛిద్రము, అవపూర్ణము, పూర్ణము, పరిపూర్ణము, ఉపపన్నము, వర్ధితము, వ్యాప్తము, సమాప్తము. (తె.)-నిండు, నెరవు-నెఱవు, బొంపిరి, రెప్పము. తద్వి.—ఁ. నిండింపఁబడినది:- ఉంఛితము, దుగ్ధము, భర్తి, భృతము, పూరితము, పూర్ణము, పూర్తము, ప్రాణము, భర్తి, భృతము. (తె.)—బరాబరి: ఎ. (చూ, సమృద్ధి); ఇ. (చూ, సర్వము); ఴ నిండఁజేయుట: ఉంభనము.

సంపూర్ణుఁడు, సం. విణ. పూర్ణుఁడు. (తె.)—నెఱకాఁడు.

సంపృక్తము, సం. విణ: చూ, సంయుక్తము.

సంపెఁగ, వై. వి. = చంపక *: చూ, రూ—సంపంగి.

సంపెఁగదండ, వా. ద్వ. వి. కకుప్పు: చూ, భూషణము. 2-88.

సంపెఁగలు, వై. వి బ: చూ, ధాన్యము.

సంపెట, వై. వి. 1: చూ, మునికోల. 2; 2. = శింబళి సంబెళ, పెద్దసుత్తె: చూ, రూ—సంమ్మెట.

సంప్రతి, దే. వి. 1. లెక్కసరిచూచు. పెద్దకరణము: ఆయకాఁడు, ముసద్ది, లెక్కవాఁడు. (సం.)- కరణము, కాయస్థుఁడు, కూటకుత్తు, గణకుఁడు—గణీకుఁడు, గాంధికుఁడు, పంజీకురుఁడు, లేఖకుఁడు. (చూ, సచివుఁడు.) తద్వి:—ఁ: చూ, లేఖకుఁడు; ఎ. (మి.) సానికరణము.

సంప్రతించు, దే. స. క్రి: చూ, సరిచూచు.

సంప్రత్యయోగము, అం: చూ, ప్రేమపంచకము.

సంప్రదానము, సం. వి. అ. న. 1. వషట్కారకములలో నొకటి; 2. చక్కనియీవి: చూ, స్పర్శము. 3; అం. 3: చూ, కారకములు; 4: చూ, అలంకారము. 3.

సత్పక్షితిపక్షి. అం: చూ, పంచోత్తరవాదము.
సత్పవర్తనము, సం.వి.అ.న.మంచినడత:చూ, సమయము.2.
సత్యంకారము, సం. వి. అ.పుం. = సంచకరువు. క్రయవిక్రయముల గట్టిమాట: ఆచ్ఛంకారము, ప్రధానము, సత్యాకృతి, సత్యాపనము. (తె.)—అచ్చకారము-అచ్చాకారము-అచ్చారము, సంచకరము, సంచకరము—సంచకారము—సంచకరువు, బజానా—బయానా, అడ్వాన్సు.
సత్యకీర్తి, అం: చూ, శస్త్రములు.
సత్యనిత్యత. అం; చూ, సుజ్ఞానదాయకములు.
సత్యపూతాంవడేద్వాచం, లో. తాముజెప్పఁదలఁచిన యొక్కొక్కమాటయు సత్యబద్ధముగ నుండవలయు.
సత్యము, సం. వి. అ. న. 1. = సత్తు. (సత్పురుషుల యందుఁ బుట్టినది): అక్షము, ఉదాస్థితము, ఔచిత్యము, ఖ, తథ్యము. యథార్థము, వాస్తవము, సమీచీనము, సమ్యక్కు. (అవ్య.)

యథాతథమ్, యథార్థమ్ (తె.)-అ. అచ్చు, ఉన్నరూపు, ఒప్పు, కలతెఱఁగు, కలరూపు, నికము-నిక్కము-నిక్కవము, నిజము, నిబద్ధి—నిబ్బది–నిబ్బిద్ది, నిలవరము–నిలువరము-నిల్వరము. నేటు, సత్తు. తద్వి.-ఁ. న్యాయమునకుఁ:-అపైశునము, అభ్రేషము. అర్థము, ఉత్సర్గము, కల్పము, తథ్యము, దేవనము, దేశరూపము, నయము, నిగరము, నీతి, న్యాయము, ప్రమాణము, యుక్తి. వ్యవహారము. సమంజసము. (తె.)—చక్కటి, తగవు—తగువు, తల, తీరు—తీరుపు-తీర్పు, నాయము-నేయము, నెఱి, పాటి, పాడి, మరియాద, సోటిక; ఎ. నిశ్చయమునకుఁ:— అంతము, అనుభావము, అరము, అవధారము-అవధారణ-అవధారణము అవసాయము, ఇతిహాసము, కారము, కూటము, క్ష్ప్తి, నికాశము, నియతి, నియమనము, నియమము, నిర్ణయము, నిర్ధారణము, నిర్మాణము, నిశ్చయము, నిష్కర్ష, నికాశము, పరిచ్ఛిత్తి, ప్రగ్రహము, యంత్రణము, యతి, రూఢి, వినియోగము, వ్యవసితము, శాసనము, సమాధి, సర్గము, సారము, సూత్రము. (అవ్య.)-ఆపి, ఆమ్, ఔ, అవును—ఔను, ఖలు, చ, త, తథా, తు, ని, ను, యత, వా. (తె.)— అచ్చుపాటు, ఏరుపాటు—ఏర్పాటు, కట్టుమట్టు, కరారు, గుణి, చిక్కపట్టు, దిట్టము, నిచ్చయము, నిచ్చలము, నిరుకు, పొ-పో-పొమ్ము, బడి, మేర, రూడి, విట్టము. (అవ్య.) ఱీఁ: ఆ, వ్యాయముతోఁగూడినది:— అర్థ్యము; ఆ. యోగ్యమందు వర్తించుటకు:-కచ్చిత్; ఇ. నిశ్చయార్థకమందు వర్తించును అనుటకు:—(తె.)–కాకున్నె, సుమి-సుమ్మి, సూ; 2. ఒట్టు: చూ, శపథము; 3. (సత్యము) కృతయుగము: చూ, యుగము., 1; పుం. 4. సత్యలోకము: చూ, లోకములు; విణ. 5. నిజమయినది:— అకల్యము, ఆప్తము, ఋతము, తథ్యము, భూతము, యథార్థము, రుటము, సత్తు, సత్యము, సత్యవతి, సమీచీనము, సమ్యక్కు. (తె.)-నికము-నిక్కము, తద్వి:—నిశ్చయింపఁబడినదిఅనుటకు:—చూ, స్థితము. 3; పా. 6. దీనికి ఉపమానము:—హరిశ్చంద్రుఁడు; అం. 7: చూ, సాత్త్విక గుణములు; 8: చూ; యోగయమాంగములు.

సత్యలక్ష్మీప్రయోగము, అం: చూ, తంత్రములు.

సత్యలోకము, అం: చూ, ఊర్ధ్వలోకములు.

సత్యవంతుఁడు,సం.విణ.న్యాయస్థుఁడు:తటస్థుఁడు,సత్యవచనుఁడు

సత్యవతి, సం. వి. ఈ. స్త్రీ. 1, వ్యాసునితల్లి (శంతనునిభార్య): చూ, మాత. 1; 2. శంతనునిభార్య: చూ, భార్య; 3. నారదుని భార్య: చూ, భార్య; 4. సోమెదకూర: చూ, సోమెద; విణ. 5. సత్యముగలది: చూ, సత్యము. 5.

సత్యసంగరుఁడు, సం. వి. అ. పుం. కుబేరుఁడు:చూ,శ్రీదుఁడు.

సత్యాకృతి, సం. వి. ఇ. స్త్రీ.=సంచకరువు: చూ,సత్యంకారము.

సత్యాగ్ని, సం. వి. ఇ. పుం. అగస్త్యుఁడు: చూ, సన్న్యసి.

సత్యానృతము, సం. వి.అ.న. వాణిజ్యము: చూ, సార్థవాహము. (వర్తకము. 1.)

సత్యాపనము, సం. వి. అ. నఁ: చూ, సత్యంకారము.

సత్యాలబ్రాహ్మణులు, అం: చూ, నేపాళదేశపు బ్రాహ్మణులు.

సత్యాషాఢము, అం: చూ, కల్పసూత్రము.

సత్యాస్త్రము, అం: చూ, అస్త్రములు.

సత్యేనలోకాన్‌జయతి, న్యా. సత్యముచే నెల్లి లోకములును జయింపఁబడును.

సత్రకాయ, వా. వి. 1. వదలివేయఁబడిన అదనపుకాయ; 2. లెక్కలో చేరనికాయ; 3. తోడుగా నుండెడివాఁడు.

సత్రము, సం. వి. అ.న.1.=సత్తురువు. అన్నప్రదానగృహము, ధర్మశాల (అనికొందఱు): చూ, సదనము. 1; 2. సత్రయాగము: చూ, యజ్ఞము; 3. ఎడతెగనియీవి: చూ, స్పర్శము. 2; 4. అడవి: చూ, విపినము; 5. కపటము: చూ, వ్యాజము. 1; విణ. 6. మంచివారిని కాపాడునది.

సత్రయాగము, సం. వి. అ. పుం. (సత్రము) 13 మొదలు 100 దినములవఱకు జరుగు నొకయజ్ఞము: చూ, హోమము. 3. (యజ్ఞము.)

సత్రి, సం. వి. న్. పుం. ఎడతెగక దానముచేయువాఁడు: చూ, స్థూలలక్షుఁడు. (వదాన్యుఁడు.)

సత్వము, సం. వి. అ. న. 1.=సొత్తు. సత్త. (సం.)—భూతి; 2.=సత్త. సత్తువ. దేహబలము: చూ, శక్తి. 1; అం. 3. సత్వగుణము: చూ, గుణములు; న. 4: చూ, స్వభావము; 5. మనస్సు: చూ, హృదయము. 1; 6. ప్రయత్నము: చూ, సన్నాహము, 2; 7. ఉసుఱు: చూ, ప్రాణము; 8. వృథి వ్యాదిద్రవ్యము; 9. పిశాచాది: చూ, సోఁకుడు. 1; పుం. న; 10. జంతువు, జగన్ను (త్ను) వు, జన్మి, జన్యువు, జీవము, ప్రాణి, శరీరి. (తె.)—మయితాలుపు—మెయితాలుపు—మేతాలుపు—మేనుతాలుపు—మైతాలుపు.

సత్వరము, సం. క్రి. విణ. అ. న. 1. త్వరితము: చూ, స్యదము; విణ. 2. వడికలది: చూ, స్యదము.

సత్వలు, అం: చూ, ద్వాదశసత్వలు.

సత్వవంతము. అం: చూ, శస్త్రములు.

సత్వవచనుఁడు, సం. విణ: చూ, సత్యవంతుఁడు.

సత్సంగతానినిధనాన్యపితారయంతి, న్యా. మంచివారితోడిమైత్రి మరణమునుగూడఁ దప్పించును.

సత్సంగమము, అం: చూ, సుజ్ఞాన దాయకములు.

సద, వై. వి.=ఛద. ఆకుమీఁదినూఁగు: చూ, సితాగ్రము.

సదంశము, అం: చూ, అసంయుత హస్తములు.

సదనము, సం. వి. అ.న. 1. రూ-సదస్సు (దీనియందుందురు): అగారము, ఆయనము, అవస్థ్యము, అవసథము—ఆవసథము, ఆవి-ఆధీ, ఆయతనము, ఆలయము, ఆశ్రయము, ఆవాసము, ఉటజము, ఉదవసితము, ఓకము—ఓకస్సు, కన్యాటము, కాంతము, కాననము, కిర్మి, కుటము-కూటము, కులము, కేతనము, కోశము. క్షీణము, క్షియము, క్షితి, క్షేత్రము, గృహము, గేహము, చద్మము, ధామము, ధిష్ణ్యము, నికాయము—నికాయ్యము—నీకాయ్యము, నికేతనము—నీకేతనము, నిర్వృతము, నిలయము, నివసతి, నివసనము-నివాసనము-నివాసము, నివేశము, నిశాంతము,

పస్తము, పురము, ప్రతిక్రియము, భవంతి, భవనము, మందిరము, వనము, వరూధము, వస్తము–వస్త్యము, వాసకము, వాసము, వాసగృహము, వాస్తువు, వేళము–వేశ్మము, శరణము, శాల, సదము–సదస్సు, సద్మము, సభ, సంస్త్యయము-సంస్త్యాయము, స్థానము. (తె.ప):-ఆదరువు, ఇక్క-ఇక్కువ- ఇమ్మ్మి, ఇరవు-ఇరువు, ఇరవుపట్టు (ఇరువు పట్టు), ఇలు-ఇల్లు, ఉనికిపట్టు, కొంప, గీము, తెంకి-తెంకి, ఠాణి—ఠాణియ — ఠాణె, ఠావు, తావు, తావలము, తిరుమాళిగ, తొట్టికట్టు, దీమము-దీము, నట్టు, నెలవు, బవంతి, మట్టు, మనికి-మన్కి, మనికిపట్టు, మనుకువ, లోఁగలి — లోఁగిలి, వలతి, సాల, తద్విశేషములు.— ౧. అంతఃపురమునకు.—అ, అమ్, అంతఃపురము-అంతఃపురి, అంతర్గృహము, అంతర్నగరము, అంతర్వంశము, అంతర్వేశము, అంతర్వేశ్మము, అవరోధనము,అవరోధము,ఇనిష్కుటము, శుద్ధాంతము. (తె.)-అంతిపురము, అంతిపురి, రాణివాసము; ౨. అంగడికి–ఆపణము, క్రయారోహము, క్రయ్యము, జన్యము, నిషద్య, పింత, విపణి, హట్టము. (తె.)- అంగడి, అంగళ్లవాడ, గంజు, గిడ్డంగి, చిల్లరదుకాణము, దుకాణము, పచారము–పసారము–పసారు, పెంట–పేఁట, బజారు–బాజారు, మణిగ–మణిగె-మలిగ-మళిగ-మళిగె; తద్వి.—(౧) ఉప్పుఅమ్మెడి చోటునకు. (తె.)-అళము; (౨) కొనుటకు ఆంగడియందు పఱపఁబడిన (సరకు): క్రయ్యము; (౩) సంతలోని యంగళ్లవరుసకు.—కచంకనము. (తె.)–సంత; (౪) అచ్చుఆఫీసునకు.—ముద్రాక్షరశాల–ముద్రాశాల. (తె.)- అచ్చుకూటము-అచ్చుఁగూటము; (౫) అల్పాహార్యము. (తె.)-అటక-అటుక-అట్టుక-అట్టువ, గడనె, చిట్టుఅటక. మనెల; (౬) అగ్నిశాలకు =అగ్నిశాల, అగ్నిశాలము. కగేహము; అగసాలెదుకానము:—(తె.)–అంగడి; 2. అత్తింటికి.— (పురుషునకు భార్యపుట్టినయిల్లు = అత్తిల్లు) (స్త్రీకి భర్త పుట్టినయిల్లు=అత్తిల్లు):–(తె.)-అత్తిల్లు.—తద్వి.—(౧) స్త్రీకి అత్తిల్లు —(తె.)—చొచ్చినయిల్లు-చొచ్చినిల్లు, మెట్టినిల్లు; (౨) పుట్టినిల్లు-పుట్నిల్లు; (౩) అభిజనము, ఆకరము, జన్మభూమి: ౩ అట్టడికి.–అట్టము, అట్టాలకము, క్షోమము, క్షౌమము, తల్పము, రణగృహము. (తె.)-అట్టడి-అట్టెడి, అట్టము, కొత్తడము–కొత్తళము–క్రొత్తడము–క్రొత్తళము, బురుజు. తద్వి.— (౧) కోటకొమ్మకు—కపిశీర్షకము, కపిశీర్షము, క్రమశీర్షము, ఖోడకశీర్షకము. (తె.)- కొమ్మ, కోటకొమ్మ; ౮. అడవిలోనియిల్లు—కౌశికి; ౯. ఆయుధశాల, ఆయుధాగారము. (తె.)- అంపసాల; ౧౦. ఆసుపత్రికి.—వైద్యశాల, (తె.)- ఆసుపత్రి-ఆస్పత్రి; ౧౧. ఇంద్రుని నగరునకు.—వైజయంతము; ౧౨. ఇంటియొకవైపు కప్పునకు.—(తె.)-మాఁడు; ౧౩. ఇటికగోడల యింటిచూరునకు.—(తె.)–వెల్లువ; ౧౪. ఇంటిచోటునకు.—పోతము; ౧౫. ఇంటికొనకు.–కలాచిక, ప్రకోష్ఠము. (తె.)-ఇంటికొన: ౧౬. ఇండ్లవరుసకు:—వేశ్మజాలము; ౧౭. ఇంటికప్పునకు:–కలటము, కుటలము, కుటంకము, కుటుంగకము, కూటాగారము, ఛది, పటలము. (తె.)- అంతస్తు, ఇంటికప్పు, కప్పు చూర్పు,టొపారము, నడికొప్పు,పరువు, మొగడు,వెన్ను. తద్వి.–(౧)(తె)-పెడక, పెణక; (౨) చాలము. (తె.)-చిప్పపెడక-చిప్పపెణక; (౩) అలిందము, ఆళిందము-ఆళిందము, ఆలిందము, గృహైకదేశము. (తె.)- ఇంటిచోపా, తావారము–తాళ్వారము: చూ, హజారము; ౧౮. వాసగృహమునకు.—అంతర్గృహము, అపవరకము, అపవరకము. కోట్టము, కోష్ఠము, గర్భాగారము, భోగగృహము, వాసగృహము, శయనగృహము, సజ్జక. (తె.)- ఆయినిల్లు ఐనిల్లు, అఱ–అఱ్ఱ, ఆటపట్టు, నట్టు, నెలవు, పట్టు, పడకగది, పడకయిల్లు-పడకటిల్లు–పడుకటిల్లు, బస, బిడారము–బిడారు, మనికి–మన్కి, మనుకువ, విడిమట్టు, వీడుపట్టు: ఓవర, ఓవరి, గది, లోఁగలి–లోఁగిలి, నట్టి, నట్టిల్లు, సజ్జ; ౧౯. ఇంటియందు కొంతభాగమునకు.—శాల. (తె.)- సాల; ౨౦. ఇరుగుపొరుగుల ఇల్లునకు.—ప్రతివేశము; ౨౧. ఉపశాలకు — (తె.)- వాజ; ౨౨. ఏనుఁగుసాలకు.-చతురము, సామాజాగారము. (తె.)-ఎకరా, మొగసల–మొగసాల–మోసల–మోసాల, సజ్జారము; ౨౩. ఒకరకము చవికెవంటిఇంటికి-కుత్రము, కుద్రము, కోష్ఠాటము, గోమము, జనాశ్రయము, పితరము, మంటపము —మండపము; (తె.)- కూటము — కూటాము, చవిక-చవికము-చవికె-చవిరె-చావడి, పడసాల, మండపము, మెల్లా, రచ్చ, రచ్చకొట్టము, రచ్చపట్టు; తద్వి.-మండపి; ౨౪. కుండలుచేయుచోటునకు.— కుంభశాల; ౨౫. కమ్మరిసాలకు.-ఆవేశనము, శిల్పిశాల. (తె.)-కంసాలకొట్టము, పట్టడ; తద్వి.–(౧) అన్వాసనము, కారుగృహము; ౨౬. కోఁతిగూడునకు.–ఆశాబంధము, మర్కటగృహము. (తె.)-కోఁతిగూడు, కోఁతిపెంకి; తద్వి.—(౧) కాకిగూఁడునకు.—తర్తనికము, వర్తరూకము; (౨) కులాయము, కులాయిక, జాలకము, నీడము. (తె.)-పిట్టగూఁడు, పిచ్చుకగూఁడు, గూఁడు; (౩)పంజరము. (తె.)-గూఁడు, పంజరము; (౪) గోడగూఁడు: అరగూఁడు; ౨౭. కుక్కుటమండపము, ముక్తిమండపము; ౨౮. కచ్చేరీలోనగువానికి:— (చూ, సభ. 2); ౨౯. కీటికీకి.- (చూ, వాతాయనము. 1.); ౩౦. కోకనేఁతయందలి చచ్చౌకపుటిల్లునకు. (తె.)-చవుకళి-చౌకళి; ౩౧. కోటమొదలగువానికి.- గుల్మము; ౩౨. కోటకొమ్మమీఁది అవయవమునకు: (తె.)-తట్టుచేయి; ౩౩. క్రిందికప్పునకు.-(తె.)-చూఅు; ౩౪. గోపురమువలె పొడవుగా కట్టిన కట్టడమునకు.—(తె.)-చుంచుమిద్దె; ౩౫. గుడికి.-ఆయతనము, ఆలయము, చైత్యము, చైత్రము, కిరికము, కులీరము, దేవాలయము, ప్రాసాదము. (తె.)-కోయిల—కోవెల, గుడి, దేవళము, వేలుపుపెంకి; తద్వి.—(౧) అల్ప

దేవాలయమునకు.-మందిరము. (తె.)-దద్దడము-దద్దళము, మచ్చు: (౨) వర్తులదేవాలయమునకు.— (తె.)—గుడి; (౩)విష్ణ్వాలయమునకు.-కగేహము, గోపురము; (౪) బ్రహ్మయిల్లునకు-కగేహము; (౫) యమునియిల్లునకు.-కగేహము; (౬)శివాలయము:(౭)శివునియొక్కయువృషభముయొక్కయు మండపమునకు.-గోపుటము;(౮)(తె.)-మసీదు;౩౬.గుట్టాలసాలకు-అశ్వశాల, ఆలాయము, మందుర, వాజిశాల—వాజిశాలము(తె)ఆయము,తబేలాపాగ-పాగా,మందడి,లాయము, సాహిణము; తద్వి.—మండువా; ౩౭. గృహాద్యపరభాగమునకు:- సన్నివేశము; ౩౮. గృహమునందేకదేశము.-పిండము; ౩౯. లైబ్రరీకి:- గ్రంథకుటి, భాండాగారము; ౪౦. గుడారమునకు.- ఉద్గీథము, ఉపకారిక, ఉపణర్య, ఔపకార్యము, కుటరువు, కేణిక, గుణలయనిక-గుణలయిని. గుణవతి, గుల్మి, పటకుటి, శిబిరము, శ్రేణిక, స్థూలము. (తె. ప):- గుండారము—గుడారము-గూడారము-గుడారు-గూడారు, గొరిజ — గొఱిజ, గొల్లియన — గొల్లెన, చప్పరము—చప్రము, దేర — డేరా, దేరిజ—దేరీజ. తద్వి:— (౧) అల్పపటగృహమునకు:— (తె.)— గుమ్మెత, గొల్లియన—గొల్లెన; (౨) మహాపట గృహమునకు:—స్థూలము. (తె.)— గొప్పగుడారము, నవగోజ; (౩) ఇరుప్రక్కల వంపుగా శాలవలె నేర్పఅచిన చిన్నగుడారమునకు:—(తె.)—అసిమిగొల్లెన; (౪) కాగారము. (తె.)—గాలియిల్లు; (౫) గుడిసెకు:—కుటము, కుటి, కుటిక, కుటీరము—కుటీరము, కూపాలయము. (తె.)— ఇలవరము—ఇలారము—ఇలువరము—ఇలువారము—నిలువరము—నిలువారము-నిల్వరము, గుడిసి-గుడిసె-గుడుసు, పల్లి; (౬) చిన్నగుడిసెకు:—(తె.)-కుచ్చి; (౭) కాగారము. (తె.)-చెడ్డయిల్లు; (౮) పొదరిల్లునకు:— కక్షము, కుంజము, కుండంగము-కుడుంగము, గహ్వారము,చత్వరము,ఝాటము, ఝాటలి, దంతము, నికుంజము, మంజులము. (తె.)—ఈరము-ఈఱము-ఈఱమి, జొంపము, తీగయిల్లు-(తీగెయిల్లు), పొద, పొదరిల్లు-పొదరుటిల్లు; (౯) వంకరకొంకరయింటికి:-గోముఖము; (౧౦) పర్ణశాలకు:— ఆశ్రమము, ఉటజము, కుటుంగకము, పర్ణశాల. (తె.)— ఆకుటిల్లు, గూడు, తోట, మునులయిల్లు; (౧౧) గరుత్మంతునియింటికి:- ఉత్తమాంగము; (౧౨) శిష్యాదులయింటికి:—ఆశ్రమము; (౧౩) చిన్నయింటికి:- (తె.)- కొంప, బొంప, లొంప; (౧౪) చిన్నజలయంత్ర గృహమునకు:-జలహము; (౧౫) స్నేహితునియింటికి:- చర్వణము; (౧౬) (తె.)—చేటకొల్లారు; (౧౭) (తె.)— బొమ్మరిల్లు; (౧౮.) (తె.)-మోచేతి మడ్పుటిల్లు, మోచేతివంపుటిల్లు; (౧౯)(తె)—ఓరపాక, దోరపాక, మోరపాక, పాదలి; (౨౦) తృణకుటి. (తె)-పూరిగుడిసె, పూరిల్లు; (౨౧) (తె.) చుట్టిలు-చుట్టిల్లు; (౨౨) (తె.)-దంపుటిల్లు; (౨౩) జలయంత్ర నికేతనము; (౨౪) (తె.)- టంకసాల; (౨౫) భూగృహము. (తె.)—నేలమలె-నేలమాలియ-నేలమాలె;(౨౬)(తె.)-మల్లసాల: (౨౭) చెప్పులకుట్టువానియిల్లు:- కచకి; (౨౮) కాయము, పానీయశాలిక, ప్రపా. (తె.)- చలిపందిరి-చలిపందిలి-చలిమపందిలి-చలివిందల-చల్లవిందల. తద్వి:— కాయమానము. (తె.)- పందిరి-పందిలి; (౨౯) (తె.)-చప్పరము-చప్రము, కురాళము; (౩౦) ఘాటీపాక, ఘట్టము. (తె.)—చవుకీ—చౌకీ, సుంకరిమెట్టు; (౩౧) (తె.)— ముట్లచవిక; (౩౨) (తె.)— పూటకూళ్ళయిల్లు, వంటపూటియిల్లు; (౩౩) ఆద్యూనము, ఆపానము, గంజ, గంజిక, పానగోష్ఠిక, మదస్థానము, మదిరాగృహము. (తె.)— కల్లంగడి, కల్లుపాక, ఏలము-ఏలాము, (౩౪) మంగలియింటికి:— ఖరకుటి, ఖరగృహము, ఖరగ్రహము, నాపితశాల, నాపితశాలిక; (౩౫) అరిష్టము, ప్రసవగృహము, సూతికాగృహము- (సూతకాగృహము.) (తె.)— పురుటిల్లు; (౩౬) వానెడిగదికి:— గ్రంథకుటి; (౩౭) సత్రమునకు:-అపవర్జనము, ప్రతిశ్రయము, మండపము, సత్రము. (తె.)-చెఱువు, చావడి, సత్తరము-సత్తరువు, లంగరుకాన. (ఇవిధర్మశాలకును వర్తించును); (౩౮) (తె.)- మందుపట్టడ; (౩౯) తలవాకిలి చావడికి:-(సం,)—సంవేశిని. (తె.)—ఎకరా, మొగసల-మొగసాల-మోసల-మోసాల(ఇవినగరతలవాకిటిచావడికినివర్తించును); (౪౦) తలవాకిటి ప్రక్కగదికి. (తె.)-ఉలంకు, లంక; (౪౧) తలవాకిలికి:-చూ, హజారము; (౪౨) గృహపోతకము, వాస్తువు; (౪౩) వాకిటికావలి యింటికి:— (తె.)—కొణజా; (౪౪) సాహుకారుఇంటికి:- (తె.)- కొతే: (౪౫) అనుకూలమగుశాలకు:-(తె.)-కొట్టము-కొట్టాము; (౪౬) వసారాకు:- (తె.)-- పంచ, పంచపాక, పంచపాళి, పంచాది, వసార-వసారా; (౪౭) వంటయింటికి:—అట్టశాల, పాకస్థానము, మహానసము, రసవతి. (తె.)-అడసాల, కుసిని, పానసము-బానసము, బోనపుటిల్లు, మల్లసాల, వంటకొట్టము, వంటయిల్లు-వంటిల్లు, వంటసాల, సువారంపుటిల్లు; (౪౮) నైరృతిమూలయింటికి:—అశ్వనామము; (౪౯) యజ్ఞశాలకు:—ఆయతనము, చైత్యము; (౫౦) సన్యాసులు పరదేశులు నివశించు ఇంటికి:- ఆశ్రమము, ఆశ్రయము, చైత్యము, నిలయము, ప్రవ్రజ్య, మఠము. (తె.)-మటము; (౫౧) మండువాలోగిలికి:- చతుశ్శాలము, సంజినము, భవంతి, భువర్లోకము, సర్వతోభద్రము. (తె.)—కొలారము—కొలారు—కొల్లారము-కొల్లారు, చవుసాల-చౌసాల, చుట్టుకొల్లారము-చుట్టుకొల్లారు—చుట్టుమాలియ—చుట్టుమాలె, బవంతి, మండువాలోగిలి. తద్వి:-(౧) వాకిలికిని తద్విశేషములకును "చూ, వాకిలి"; (౨) దిడ్డిగంతకు:— (తె.) దిడ్డి, దిడ్డిగంత, దిడ్డివాకిలి; (౩) ఇంటిమొదటి ద్వారమునకు:—బహిర్ద్వారము.(తె.)-తలవాకిలి; (౪) దొడ్డిగుమ్మమునకు:-పశ్చికము. (తె.)- దిడ్డి, దిడ్డిగంత, దిడ్డివాకిలి, దొడ్డివాకిలి,

పెరటిగుమ్మము; (౫) (తె.)- బొడ్డుజివిక, మండువా; (౬) సింహద్వారమునకుఁగల చిన్నవాకిలికిఁ-ఖడక్కిక, పక్షి ద్వారము; ౪౨. ధాన్యాదిగృహమునకు:-కృదరము,పల్లము: చూ, పంటసాల; ౪౩. వేశ్యలవాడకు:—వేళము-వేళ్మము; ౪౪. వేశ్యాగృహమునకు:-గోత్రము; ౪౫. బంగారుఇల్లు:-ఇయాంసము, స్వర్ణగృహము; ౪౬. గరిడిశాల:- ఖరలము, ఖలూరిక-ఖళూరిక-ఖురళము-ఖురళి. (తె.)—గరిడి-గరిడీ; ౪౭. పట్టుపాలెవాని యింటికి:- గర్తిక; ౪౮. ప్రత్యేకమైన గదికి:— (తె.)-ఎడసాల; ౪౯. రామానుజ కూటము; ౫౦. సభాగృహమునకు:-కుటి, కుటిక, కుటీరము, వాసము, శాల, సభ (చూ, సభ); ౫౧. పశువులశాలకు:— గోగోష్ఠము, గోగ్రంథి, గోశాల—గోశాలము, గోష్ఠము, గోధనము, గోస్థానకము, గోచరము. (తె.)—కొట్టము—కొట్టాము, పసుల కొట్టము, దొడ్డి, మంద. తద్వి.—(౧) గోష్ఠినము—గౌష్ఠినము; (౨) పశుపక్ష్యాదుల కునికిపట్టు: అంకుశకము; ౫౨. వాద్యశాలకు:— కోణము; ౫౩. ఇంటి లోపలివాకిలికి:—అంతర్ద్వారము, ప్రచ్ఛన్నము. (తె.)—లోవాకిలి; ౫౪. ముంజూరునకు:-గోపానసి, చూడ, నీవ్రము, వలభి, వలీకము. (తె.)— ఎలిసె—వెలిసె, కొణిగ—కొణిగె, చూరు, చూరుపట్టె, తోవ, ముంజూరు, లోవ, వాచూరు. తద్వి:—గొప్పలు; ౫౫. నాట్యశాలకు:-ఆనర్తము' క్రీడాస్థానము, నర్తనశాల, నాట్యశాల. (తె)— ఆటపట్టు, ఆటపాకచావడి, నట్టువ, నాటకసాల; ౫౬. గృహావిశేషము:-గృహపోతకము, వాస్తువు. తద్వి:-(౧.) నవరంగము; (౨.) వాకిటిముందటి పంచపాకకు:— (తె.)— ఇడుపు, పొది కట్టు; (౩.) హవిర్గృహమునకు ముందున్న సభాగృహము:-ప్రాగ్వంశము; ౫౭. బంగాళా పంపిణీయింటికి:— (తె.)— బంగాళా; ౫౮. కారాగృహమునకు:— ఉపగ్రహము, కరమరి, కవరకి, కార, కారాగారము, కారావేశ్మ, క్రియ, గుప్తి, గ్రాహము, చారము, నిగ్రహము, నీవి, ప్రగ్రహము, బంది, బంధకము, బంధనము, బంధనాలయము, బంధము. (తె.)-ఆఁక, కయిదు-కైదు, గండారు, గిడ్డంగి, చెఱ, చెఱసాల, జెయిలు, బంది, బందియ-బందె, బందికానా-బందెకానా-బందిగము, బుయ్యారము; ౫౯. పరదేశవాసమునకు:—ప్రవాసము; ౬౦. పాఠశాలకు:—కాలీచి, కాలేజి, పాఠశాల, స్కూలు. (తె)—బడి; ౬౧. సంతచోటుకు:— గుజరీ-గుజిరీ-గుజ్జరి-గుజ్జరీ; ౬౨. నలుచదరపు చోటుకు:-చూ, ముంగిలి. 2. తద్వి.—(౧) వెనుకటి కొట్టికట్టునకు:-శుద్ధాంతము; ౬౩. గోడకు క్రిందుగా నిర్మించిన క్షుద్రశాలకు: (తె.) —పాదలి; ౬౪. పాకకు:—శాల. (తె.)—పాక—ప్రాక, మండువా, సాల; ౬౫ రాజగృహము (మేడ):— అట్టము—అట్టాలకము, ఉపకారిక—ఉపకార్య, ఉపణర్య, ఖసంచారిపురము, చంద్రశాల, జాని, దూష్యము, పురము, మాలిక, రాజసదనము, రుచకము, శిరోగృహము, సౌధము. హర్మ్యము. (తె.)—అంతస్తు, ఉప్పరిగ-ఉప్పరిగె, ఓవరి, నగరు-నగళు-నవరు, మహలు, మాడుగు, మాలియ-మాలె, మేడ, మేలిల్లు, మేలుమచ్చు-మేల్మచ్చు, వటారము-వటారు, సజ్జ, హావేలి. తద్వి.—(౧) పడమటఁదక్కఁ దక్కిన మూఁడుదిక్కుల వాకిళ్లుగల రాజగృహమునకు:—నంద్యావర్తము, ప్రాసాదము, (౨) దేవగృహమునకు:—నగరు, మందిరము. (తె.)—నవరు; (౩) తూర్పువాకిలిగల రాజగృహముకు:-స్వస్తికము; (౪) నాలుగు దిక్కుల వాకిండుగల రాజగృహమునకు:— సర్వతోభద్రము; (౫) రాజగృహరచనకు:— పిచ్ఛందనము; (౬) మేడయొక్క నడిమిభాగము:-ఏ; ౬౬. చోటునకు:- (చూ, స్థానము.1); ౬౭. వీడుపట్టునకు:— (చూ, వీడుపట్టు. 3); ౬౮: చూ, వ్రాఁతచావిడి; ౬౯. జూదమాడుచోటు:— అక్షవాటము; ౭౦. అగ్నిహోత్రశాలకు:— అగ్నిగృహము; ౭౧. ఇల్లు లేనిది:—అక్షయము; ౭౨. భార్య పుట్టిల్లు. (తె.)-అత్తిల్లు; ౭౩. భర్త పుట్టిల్లు:—అత్తిల్లు; 2. నీరు: చూ, సలిలము.

సదమదమగు, దే. అ.క్రి:ఇఱీయు, ఉక్కు, చదియు, చిదియు, చితుకు, నలఁగు—నలుఁగు, నలియు, నుగ్గు, నుగ్గులావాఱు, ముఱుగు, మెదుగు, మ్రందు.

సదమదము, వై.విణ.=సమ్మర్ద. (దే.అని శ.ర.)1.సంహారము: చూ, హింస.1; విణ. 2. నలఁగినది. వసు. 4, ఆ. 23.

సదమదముసేయు, ద్వ. స. క్రి. 1. నలఁపు; 2. చంపు: చూ, సంహరించు.

సదమదమొనరించు, ద్వ. స. క్రి.—వై.—

సదమదమొనర్చు, ద్వ. స. క్రి.—వై.—

సదము, సం. వి. న్. స్త్రీ. రూ-సదసు-సదస్సు. 1.సభ: చూ, సభ 2; 2. రాజసభ: చూ, సభ.2; 3. ఇల్లు: చూ, సదనము.1.

సదరు, వా. విణ. వైనవ్రాయఁబడినది. "సదరుసొమ్ము."

సదరుబోయలు, దే. వి. బోయలలోనొకజాతి.

సదర్థవాదము, అం. (సదర్థవాక్కు): చూ, అర్థవాదములు.

సదసద, వై. వి.=సమ్మర్ద (దే.అని శ. ర.): చూ,సదమదము.1.

సదస్సు, సం. వి. న్. స్త్రీ.=చదురు: చూ, రూ—సదము. 1—2—3.

సదస్సు, —వై.—

సదస్యము, సం. వి. అ. పుం. పెండ్లి మూఁడవనాటి బ్రాహ్మణుల మహదాశీర్వాదపుసభ: చూ, సభ. 2.

సదస్యుఁడు, సం. వి. ఆ. పుం. 1. యజ్ఞవిధి పరీక్షాధికారి; 2. సభికుఁడు: చూ, సభాస్తారుఁడు.

సదా, సం. అవ్య. ఎల్లప్పుడు: చూ, సతతము. 2.

సదాగతి, సం. వి. ఇ. పుం. 1. గాలి: చూ, వాయువు; 2. ముక్తి: చూ, మోక్షము. 1; 3: చూ, సూర్యుఁడు; 4. సర్వేశ్వరుఁడు: చూ, శివుఁడు.

సదాచారము, అం: చూ, సుజ్ఞానదాయకములు.

సదాచారుఁడు, సం. విణ. మంచినడవడిక కలవాఁడు: అకృష్టకర్ముఁడు,అక్లిష్టకర్ముఁడు, శిష్వీదాసుఁడు. (సదాచారి అని కొందఱు)

సదాటు, దే. విణ. దృఢము: చూ, స్థిరము.
సదాతనము, సం. విణ: చూ, శాశ్వతము.
సదాతనుఁడు, సం. వి. అ. వుం. 1: చూ, విష్ణువు 1; విణ. 2: చూ, శాశ్వతుఁడు.
సదానీర, సం. వి. ఆ. స్త్రీ. కరతోయ: చూ, నది.
సదాప, వై. వి.=శతపుష్ప.*; (సం) అతిచ్ఛత్ర, అవాక్పుష్పి, కారవి, కారవీచి, గణిక, ఘోష, ఛత్ర, మంగళ్య. మధుర, మాధవి, మిసి, శతపుష్ప, శతాహ్వయ, సితచ్ఛత్ర. తద్వి.-ఁ. అడవిసదాపకు.—దీర్ఘపర్ణిక, నిశ్రేయము, మధురిక, మిశ్రేయ-మిశ్రేయము, శాలేయము, శీతశివము, శీతసహ, శైలేయము. (తె.)-అడవిసదావ, కుప్పి: ఎ, పెద్దసదాపకు.-మసి, శతాహ్వయ; (తె.)-నొక్క-ము, పెద్దసదాప; ఇ. పిన్న సదాపకు.—వన్యశతప్రసూన*.
సదాపుష్పి, సం. వి. ఈ. స్త్రీ. జిల్లేడు: చూ, వికీరణము.
సదాభగవదను స్మరణము, అం: చూ, భక్తులు.
సదాముత్తె, వై. వి. ఒకానొక చెట్టు: చూ, వృక్షము.
సదాయోగుఁడు, సం. వి. అ. పుం: చూ, విష్ణువు 1.
సదావృత్తి, సం. వి. ఇ. స్త్రీ. బైరాగులు లోనగువారి కిచ్చెడు వంటసామగ్రి.
సదాశివుఁడు, సం. వి. అ. పుం: చూ, శివుఁడు.
సదుర్లపి, అం: చూ, సుషిరవాద్యములు.
సదృక్షము, సం. విణ సరి, సమానము: చూ, సుషమ. 2,
సద్గుణములు, అం: ఁ సత్యము, ఎ మంచిమాట, ఇ హితము, ఈ ప్రయోజనముగాఁ బలుకుట(ఇవి వాక్సద్గుణములు, ఉ తీర్థయాత్ర, ఊ తపసు, ఋ దానము (ఇవి శరీరముచే సలుపఁబడు సద్గుణములు), ఎ సద్భక్తి, ఏ నిరాశ, ఐం తపోచింత (ఇవి మనస్సుయొక్క సద్గుణములు).
సదృశప్రీతి. అం: చూ, చతుర్విధప్రీతులు.
సదృశము. సం. విణ. 1. సరి. (రూ-సదృక్కు-సదృక్షము) సమానము: చూ, సుషమ. 2; 2. తగినది: చూ, సమీచీనము. 4(యోగ్యము. 2.)
సదేశము, సం. వి. అ. న. 1: చూ, సమీపము. 1; విణ. 2. సమీపమైనది: చూ, సమీపము. 2.
సద్దు, వై. వి.=శబ్ద. చప్పుడు: చూ, సర్వము. 2.
సద్బోధాసక్తి, అం: చూ, నియమములు.
సద్మము, సం. వి. న్. న. 1. ఇల్లు: చూ, సదనము. 1; 2. నీరు: చూ, సలిలము.
సద్యము, సం. న్. అవ్య. అప్పుడు. (సం) తత్క్షణము.
సద్యస్కాలము, సం. వి. అ. పుం: ఏకపదము.
సద్యోజాతముఖమునఁబుట్టిన చంచత్పుటతాళము, అం: చూ, ముఖ్యకళాప్రాణము.
సద్యోజాతుఁడు, అం: చూ, శివాననములు.
సద్వంశోద్భవుఁడు, సం. విణ. అముష్యాయణుఁడు: చూ, సజ్జనుఁడు.
సధర్మము, సం. విణ (న్.) 1: చూ, సమానము. 2; 2 ధర్మముతోఁగూడినది.
సధి, సం, వి. ఇ. పుం. అగ్ని: చూ, వహ్ని. 1.

సధ్యంచుఁడు, సం. విణ. (చ్. ఈ. చ్.) కూడఁబోవువాఁడు: చూ, సహాయుఁడు. 1.
సనందసంహిత, అం. (సనకసంహిత): చూ, తంత్రములు.
సనకసంహిత, అం.—వై.—
సనగ, వై. వి.=చణక. 1. ఒకసస్యము: చూ, రూ-సెనగ: చూ, సస్యము. 1.
సనగలు, వై. వి, బు: చూ, ధాన్యము.
సనత్కుమారము, అం. (సనత్కుమారీయము): చూ, ఉప పురాణములు.
సనత్కుమారసంహిత, అం: చూ, తంత్రములు.
సనత్కుమారుఁడు, సం. వి. అ. పుం. వైద్యశాస్త్రకర్తయగు మహర్షి, వైధాతృఁడు: చూ, సన్న్యాసి.
సనదు, వా. రూ-సన్నదు. 1. దానపత్రము; 2. ఆజ్ఞాపత్రము; 3. యోగ్యతాపత్రము; 4. (ప్లీడర్లకిచ్చు) సనదు లేక పట్టా.
సనాతనము, సం. విణ: చూ, సదాతనము.
సనాతనుఁడు, సం. వి. అ. పుం. 1: చూ, బ్రహ్మ. 1; 2: చూ, విష్ణువు, 1; 3: చూ, శివుఁడు; విణ 4: చూ, శాశ్వతుఁడు.
సనాధము, సం. విణ. కూడుకొన్నది; చూ, సంసక్తము.
సనాభి, సం. వి. ఇ. పుం. 1. జ్ఞాతి: చూ, సగంధుఁడు; విణ. 2: చూ, సమానుఁడు.
సనాభుఁడు, అం: చూ, జ్ఞాతులు.
సని, సం. వి. ఇ. స్త్రీ. 1. పూజ్యులను సత్కారపూర్వకముగ నొకకార్యమున నియోగించుట: చూ, అధ్వేషణ; వై. వి. (1)=శని: చూ, రాహువు. 2.
సనివారము, మి. వి. శనివారము: చూ, వారములు.
సనిష్ఠేవము, సం. విణ. తుంపరగలది (మాట); అంబూకృతము. (చూ, బ్రహ్మబిందువు).
సనీడము, సం. వి. అ. న. 1; చూ, సమీపము. 1; విణ. 2.సమీపమైనది; చూ, సమీపము.2; 3.నీడముతోఁగూడినది.
సను, దే. అ. క్రి. రూ-చను. 1. గమనించు: చూ, సాగు. 2; 2. యుక్తమగు: చూ, సరిపడు. 2; 3. అగు-అవు-ఔ—అగుదెంచు, కడచు, కడతేఱు, కడవఁబడు, గతపడు, చెల్లు, జరగు-జరుగు, పోవు, పోవుదెంచు, మీఱు. (మి) కృతపడు. (సం)—గతించు, సరించు; 4: చూ, సక్తమగు. 1; 5. చెల్లు: చూ, సిద్ధించు; 6. రూ-చను: చూ, సమయు. 1.
సనె, దే. వి.(రూ-సన్నె-సన్నెకలు-సన్నికలు—సన్నికల్లు—సన్నెకల్లు-సన్నెగల్లు)నూఱుజాయి: చూ, రత్నములు 2ఎ.
సనెకలు, దే. వి.—వై.—
సన్న, వై. వి. = సంజ్ఞా. చేసన్న: చూ, సైగ. 1.
సన్నగండు, వై. వి.=షండ. నపుంసకుఁడు: చూ, హొగ్గడి.2.
సన్నకడ్రువు, సం. వి. ఉ. పుం. (దీనికిదోహదక్రియగీతి)*;-అంకోలగిరి, అఱట్టము, కటువు, కర్ణపుష్పము, కాంత, కామిని, కారంభ, కృశాంగి, కృష్ణపుష్పి, గండఫలి-గంధఫల-గంధఫలి, గుంద్ర, గోవందని—గోవందిని, చాలము, పటము, పియాలము-పియాశము, ప్రియాలము-ప్రియాశము-

పియాలువు, ప్రియంగువు, ప్రియకము, ఫలి, ఫలిని, మధురామ్ల ఫలము, మహిళ (మహేళ), రసక్షౌద్రము, రాజాదనము, లక్ష్మి, లత, వధువు, వరవర్ణిని, విష్వక్సేన, శ్యామ. (తె.)—ప్రేంకడము-ప్రేంకణము-ప్రేంకనము, మొరలి, మోరటి, నేళము*.

సన్నగాఁడు, దే.వి.1:చూ,చీమ;విణ.2.అల్పుఁడు;చూ,హీనుఁడు,

సన్నగాలి, దే. వి. మందమారుతము: చూ, వాయువు.

సన్నగాశై, ద్వ వి.తిరుచిన్నము.వాద్యవిశేషము:చూ,వీణ.1-బి.

సన్నగిలు, దే. అ. క్రి. రూ-సన్నగిల్లు. 1. కృశించు: చూ, సొబసొబవోవు; వా. 2. చీఁపురుపుల్లవలె సన్నముగా అగు; 3. తగ్గు. "రాఁబడి సన్నగిల్లెను".

సన్నచూపు, వా. వి. పలజిము: చూ, వీక్షణము.

సన్నజీలకట్టు, వా. వి. కణజీరకము*: చూ, సుషవి. 2-బి.

సన్నతము, అం: చూ, కరణములు.

సన్నఁదనము,దే.వి.1.అల్పభావము:కొంచెతనము;2:చూ,సన్నన

సన్నదు, వా. విఃచూ, రూ-సనదు.

సన్నద్ధుఁడు, సం. విణ. 1. కవచము తొడిగినవాఁడు; 2. ప్రయత్న పడినవాఁడు.

సన్నన, దే. వి. సన్నఁదనము, అలుపము, సూక్ష్మము: చూ, స్వల్పము.

సన్నపాకులగన్నేరు, వా. వి. శతకుంతము*.

సన్నపిల్లి, ద్వ. విఃచూ, సాలెపురుగు.

సన్నపువల, వా. వి. రూ-సన్నవల. ఒకానొకవల:చూ, వల.1.

సన్నపువాఁడు, దే. విణ. అల్పుఁడు: చూ, హీనుఁడు.

సన్నపుబట్ట, వా. వి, సూక్ష్మవస్త్రము: చూ, వస్త్రము.

సన్నపూల ములుగోరంట, ద్వ. వి. సహచరి*: చూ, సహ.2.

సన్నమందెగలు, ద్వ. వి. బ. శాలిధాన్యము: చూ, ధాన్యము.

సన్నము, సం. వి. అ. న. 1. అల్పము: చూ, స్వల్పము; విణ. 2. కృశించినది: చూ, సొరపు; వై. వి. (1)=శ్లక్ష్ణము. అల్పము, సూక్ష్మత్వము:చూ, స్వల్పము; విణ.2.సూక్ష్మము, చూ, స్వల్పము. (వృత్తియందంత్య వర్ణము వికల్పముగ లోపించును. 'సన్నగాలి'.)

సన్నయము, సం. వి. అ. పుం. 1. వెనుకసున్న దండు: చూ, సేన. 1; 2: చూ, సమవాయము. 2; 3: చూ, సమూహము.

సన్నయేలకి, ద్వ. విఃచూ, సూక్ష్మేల*.

సన్నరాస్టము, ద్వ. విఃరూ—సన్నరాస్మము, కారేలకి, దుంపరాస్టము,దుంపరాస్మ.(సం.)-ఏలావర్ణి,గంధనాకులి,పలంకష, బదర, యుక్తరస, రాస్న, సువహ*. (శ్లేష్మహరము.)

సన్నరాస్మము, ద్వ. విఃచూ, సన్నరాష్టము.

సన్నవల, వా. విఃచూ, రూ—సన్నపువల.

సన్నవాయు, దే. అ. క్రిఃచూ, సన్నగిలు.

సన్నసన, వై. విణ.(సన్న + సన్న)చులుకనఃచూ, సులభము.

సన్నహనము, సం. వి. అ. న. రూ—సన్నాహము. కవచము: చూ,వారవారణము;2.ప్రయత్నము:చూ,రూ-సన్నాహము.2

సన్నిహితము, సం. విణ. ప్రయత్నింపఁబడినది.

సన్నాయి, దే. వి. నాగసరము: చూ, వీణ. 18.

సన్నాయ్యము, సం. వి. అ. నఃచూ, రూ-సాన్నాయ్యము.

సన్నాసి, వై. వి. = సన్న్యాసి. యతిఃచూ, సన్న్యాసి.

సన్నాహవడు, మి. అ. క్రిఃచూ, సిద్ధమగు.

సన్నాహము, సం. వి. అ. పుం. రూ—సన్నహనము. 1, కవచము: చూ, వారవారణము; 2.యత్నము, అధ్యవసాయము, అభియోగము, అవశ్యము, అవష్టంభము, అంకురార్పణము, అవష్టంభనము,ఆకర్షము,ఆడంబరము,ఆదరము,ఆత్మ, ఆభోగము, ఆయత్నము, ఆయాసము, ఆరంభము, ఆస్థ,ఈహ, ఉత్థానము,ఉత్సాహము,ఉద్గమము,ఉద్యమము, ఉద్యోగము, ఊర్జము,ఓజస్సు,కారము,కియదేతిక,కృతి,క్రియ,గురణము-గూరణము, జిగీష, తదాముఖము, పదము, పరాక్రమము, ప్రత్యత్క్రిమము, ప్రయత్నము: ప్రయోగము,ప్రారంభము, భగము, ముఖము, యతనము-యత్నము, వ్యవసాయము, వ్యాపారము, సత్వము, సన్నహనము, సముత్థానము, సర్గము. (అవ్య.)— అధ (అథ)-అధో (అథో, ఆజ్, ఉప, ఓమ్, కించ, (తె.)— అంగద, అగ్గలిక, అచ్చలము, ఆయతము-ఆయితము-అయిత్తము, ఆడంబము, ఆరడము, ఆరబము, ఉంకింపు, ఉదియ—ఉద్దియ, ఉబ్బికము, ఉవ్వ, ఊఁకు—ఊఁకువ, ఎత్తనగోలు, ఎత్తికోలు, ఎత్తు, ఎత్తుగడ, ఎలసము, ఒడుపు, ఒడు, ఓజి, కట్టాయితము, కడంక—కడఁక—కణఁక, కదలిక, కదలు, కెలసము, కొమ్మ, కోలు తల—కోల్తల, గమకము, జతన—జతనము—జితను, జోక, తల, తలపాటు, తారసము, తూకము, తూకు, తొడరు-తొడరువు, నెట్టు, పింపిళ్ళు, పింపిసలు, పూనిక—పూనికి—పూన్కి, పూఁపు, పొంపు, బరవసము, బోగు, మని, మునుకువ, ముస్తాదు—ముస్తీదు, ముస్తాబు—ముస్తీబు, మేకోలు, మేగలి, మొక్కలము — మొగ్గలము, మొగి. మొనకట్టు, మొనపు, లలి, వీఁక, సజ్జ, సజ్జకట్టు, హాళి, హెచ్చరిక; హోదా. తద్వి—ఁ. యుద్ధప్రయత్నమునకు.—ఊనము; బి. నిష్ఫలయత్నమునకు:—వ్యసనము; ఁ. అభిముఖముగా స్వీకరించుటకు.—అభ్యాదానము, ఆరంభము, ఉద్ఘాతము, ఉపక్రమము, పరికరము, ప్రక్రమము. ప్రారంభము, యోగము. (తె.)—దొరకోలు, తరవాయి; ఁ. అరంభింపఁబడినది అనుటకు,—ఉత్థితము. ప్రక్రాంతము, ప్రస్తుతము. ఁ. ఉద్యోగించినది–ఉద్యుక్తము,

సన్నాహముచేయు, మి. స. క్రి. ఆయితముచేయు — ఆయిత్తముచేయు.

సన్నాహ్యము. సం. వి. అ. పుం. యుద్ధమునకుఁదగిన యేనుఁగు: చూ, హస్తి.

సన్ని, దే. వి. రూ-సన్నీ. తుపాకికొనను చెక్కియుండెడు బాఁకువంటికత్తి: చూ, హేతి 4 (రిష్టి. 2.)

సన్నికర్షణము, సం. వి. అ. న. సమీపించుట:చూ, సమీపము.1

సన్నికర్షము, సం. వి. అ. పుం. చేరువ: చూ, సమీపము. 1.

సన్నికల్లు, వా. విఃచూ, రూ-సన్నెకల్లు.

సన్నికల్లుదాచఁగనే పెండ్లియాగునా? లో. అడ్డదనిభావము.

"ఉదా. ఈతఁడొక్కఁడులేకున్నమనకొక్కకొఱంతరాదు, సన్నికల్లుదాచినంతనే పెండ్లి చిక్కునా?" (నీతిచంద్రిక—విగ్రహము.)

సన్నికృష్టము, సం. వి. అ. న. 1: చూ, సన్నికర్షము; విణ. 2. సమీంచినది: చూ, సమీపము. 2.

సన్నిధానము, సం.వి. అ. న. 1: చూ, సన్నికర్షము; 2. అగ్రము అధికరణము, అవలంబనము-అవలంబము, అవష్టంభనము, అవష్టంభము, ఆధారము, ఆలంబము, ఆశ్రయము—ఆశ్రయము, ఆసంగము, ఉపసర్పణము, ఉపాశ్రయము, నివాతము, పరాయణము, ప్రతిశ్రయము, శ్రాయము, సంశ్రయము. (తె.)-అండ, ఆదరువు, ఆనిక, ఆసరా, ఊఁత, ఊఁతము, ఊనిక, ఏలముపట్టు, కుదురు, చేపట్టు, తావు, తావలము, దండ, దండగోల, దిక్కు, దెస, పట్టు, ప్రాపు, సరిగ. తద్వి.—ఆశ్రయించుటకు.—శ్రయణము; వా. 3. పౌరుష నామము ఇంటిపేరుగా గలవాఁడు.

సన్నిధి, సం. వి. ఇ. పుం: చూ, సన్నికర్షము.

సన్నిపాతము, సం. వి. అ. పుం. 1. = జన్ని: సంధి, క్లేదువు. (తె.)—జన్ని, సంది. (చూ, రోగము. 1.); 2. కలయిక: చూ, సంయోగము; అం. 3: చూ, సశబ్దక్రియలు.

సన్నిభము, సం. విణ. సమానము: చూ, సుషమ. 2.

సన్నివిష్టుఁడు, సం. విణ. 1. సమీపించినవాఁడు; అంతవాసి—అంతేవాసి; 2. కూర్చున్నవాఁడు.

సన్నివృత్తము, అం: చూ, సంచారివర్ణగతా లంకారములు,

సన్నివేశము, సం. వి. అ. పుం. 1. పట్టణము లోనగువాని చుట్టువాటిన బయలు:- సంస్త్యయము—సంస్థ్యాయము: సంస్థానము. 2. గృహాద్యపర భాగము: చూ, సదనము. 1,

సన్నిహితము, సం. విణ. సమీపించినది: చూ, సమీపము, 2.

సన్నిహితరాజులు, అం: చూ, ఈతిబాధలు.

సన్నిహితుఁడు, సం. విణ. అంతవాసి-అంతికుఁడు—అంతేవాసి. (తె.)—దగ్గఱవాఁడు.

సన్నీ, దే. వి: చూ, రూ-సన్ని.

సన్నుతము, సం. విణ. మిక్కిలి స్తోత్రము చేయఁబడినది: చూ, స్తుతము.

సన్నుతి, సం. వి. ఇ. స్త్రీ. చక్కని స్తోత్రము: చూ, స్తుతి.

సన్నుతించు, సం.స.క్రి.చక్కఁగాస్తోత్రముచేయు;చూ,స్తుతించు.

సన్నె. దే. వి. రూ-సనె: చూ, రత్నములు. ఎఱ.

సన్నెకలు, —పై.—(రూ-సన్నికలు-సన్నికల్లు)

సన్నెకల్లు. —పై.—

సన్నెరము, సం. వి. అ. పుం. పాదరసము: చూ, సూతము.

సన్మాననము, సం. వి. అ. న. గౌరవించుట: చూ, సన్మానము.

సన్మానము, సం. వి. అ. పుం. 1. రూ-సమ్మానము, అ, అమ్, అంతరము, అభిగ్రహము, ఆదరణ-ఆదరణము, ఆదరము, కాష్ట, ఉపచారము, గౌరవము, ధారణ, నిగ్రహము, పురస్కారము, ప్రతిపత్తి, ప్రతిష్ఠ, ప్రతీతి, బహుమతి, బహుమానము, బహూకరణము, బహూకృతి, భగము, మర్యాద, మానన, సంభావన, సంభ్రమము, సత్కారము, సత్క్రియ, సంస్థ, స్థితి. (అవ్య) అంతరము, అతి, కిము, తు. (తె.)—ఇనాము-ఈనాము, ఉగ్గడ—ఉగ్గడు—ఉగ్గుడు, ఉడుగర, ఒఱపు, ఒసఁగు, కట్టడ, కర, కొనియాట, గడి, గడువు, గరుసు, గరువము, గారబము—గారము—గారవము—గారబము-గారాబు-గారాము—గారవింపు, గొప్ప, గొప్పతనము, డంబము, డంబు-డబ్బు—డాబు, పడికట్టు, పరువు, పెంపు, పెత్తనము, పెద్దతనము, పెద్దఱికము, పేరిమి—పేర్మి, బగిసి-బయిసి-బవిసి—బైసి, బటాబూరము, బెట్టు, బెత్తు, మన్నన, మన్నింపు, మన్నిక, మరియాద, మెచ్చు, మెఱవడి, మేర, మేలిమి, మొగ్గు, మోతాదు. లంబు.తద్వి—౧. (అన్యదే):- ఆబూరు; ౨.సన్మానము. (చూ, సామర్థ్యము. 2); ౩. గుణగౌరవమునకు:- సౌరభ్యము; ౪. ప్రథమసత్కారము, అగ్రపూజ.

సన్మానించు, సం. స. క్రి: రూ-సమ్మానించు, అభిమానించు, ఆదరించు, గౌరవించు, బహూకరించు, సంభావించు, సత్కరించు, (తె)-ఉగ్గడించు, మన్నించు.

సన్మానితము, సం. విణ. 1. గౌరవింపఁబడినది; సమ్మానితము, మానితము; 2. సమర్పింపఁబడినది: చూ, సన్యస్తము. 2.

సన్మానితుఁడు, సం. విణ. పూజింపఁబడినవాఁడు; అంచితుఁడు. అపచాయితుఁడు: అపచితుఁడు, అబలుఁడు, అభిరూపుఁడు, ఆభ్యర్చితుఁడు, అర్చితుఁడు, అర్హితుఁడు, అర్హుఁడు, ఉచితజ్ఞుఁడు, ఉచితుఁడు, ఉత్తమాంగుఁడు, పూజనీయుఁడు, పూజితవ్యుఁడు, భగవంతుఁడు. తద్వి,—౧. పూజింపఁదగినవానికి - ఆర్యుఁడు, పూజ్యుఁడు, ప్రతీక్ష్యుఁడు, మామకుఁడు, మారిషుఁడు; ౨. గొప్పవానికి·—అమలుఁడు, మహనీయుఁడు; (తె.)—అయగారు, గొప్పవాఁడు: ౩. నేర్పరికి:-(చూ, సమర్థుఁడు); ౪. సత్కరింపఁబడినవానికి.—సత్కృతుఁడు.

సన్మార్గము, సం. వి. అ. పుం. 1. మంచిత్రోవ: చూ, మార్గము. 1; 2. మంచినడవడిక:కల్యాణగోత్రము(చూ,సమయము.2.)

సన్ముఖీకరణము, అం: చూ. స్థితకరణబంధములు.

సన్య, వై. వి.=సంజ్ఞా. చేసన్న: చూ, సన్న. ఆం, భా.ద్వి 295.

సన్న్యసించు, సం. స. క్రి. కామ్యకర్మలనువిడుచు.

సన్యస్తము, సం. విణ. 1. సన్న్యసింపఁబడినది; 1. సమర్పింపఁబడినది:- అంచితము, అపచాయితము, అపచితము, అర్చితము, ఋతము, పురస్కృతము, పూజితము, మతము, మానితము, సన్మానితము, సమ్మానితము.తద్వి:-సమర్పింపఁదగినది అనుటకు:—నివేదితము. (చూ, సపర్య.)

సన్న్యాసము, సం. వి. అ. పుం. 1. కామ్యకర్మముల విడుపు: అం. 2: చూ, ఆశ్రమము. 2.

సన్న్యాసి, సం. వి. న్. పుం.=సన్న్యాసి (సన్న్యాసాశ్రయము కలవాఁడు): 1. అంతేవసాయి, అచ్ఛదనుఁడు, అనాతకి—అనాథకి, ఆచార్యుఁడు, ఊర్ధ్వరేతసుఁడు, ఋషి, కంజారుఁడు, కర్మంది, కర్మసన్న్యాసికుఁడు, కాంతారుఁడు, కామధ (ధు) క్కు, జాపకుఁడు. తపస్వి. తపోధనుఁడు, తాపసుఁడు, దులి, నాకుపు. నిరాహారి, న్యంకువు, పరివ్రాజకుఁడు,

పరివ్రాట్టు, పారాశరి, పారికాంక్షి, ప్రవ్రజితుఁడు, భిక్షుఁడు—భిక్షువు, మస్కరి, ముని, ముసీంద్రుఁడు, మౌని, యతి, యమి, వాచంయమిఁడు, విరాగి, విరాగుఁడు, వీతరాగి, శాస్త్రకృత్తు, శ్రాంతుఁడు, సంయమి, సాధువు, సుఖి, సత్య వచనుఁడు. (తె.)-అడవికాఁపు, అడవినెలవరి, అడవినెలవు, అడవిమానిసి, ఆరివేరపుఁదపసి, ఒంటికాఁడు, కావిగోఁచి దారి, కావితాలుపు, కావులగలాడు, కుండగోలదాల్పు,గోణము దారి, జడదారి-జడలదారి, తపసి-తబి-తబిసి, నిరాబారి, బాస వాలు, బాసవాల్దొర, బీద, బైరాగి—వైరాగి, బోడ, బోడి, రుసి, విన్నాణి. సన్నాసి. తద్విశేషములు:-౧. సప్తఋషులకుఁ:-చూ, గోత్రము. 13. (౧) కశ్యపుఁడు; (౨.) అత్రి; (౩.) భరద్వాజుఁడు; (౪.) విశ్వామిత్రుఁడు, కౌశికుఁడు—కోషికుఁడు, గాధిజుఁడు, గాధిభువు, గాధేయుఁడు; (౫.) గౌతముఁడు-గోతముఁడు, అక్షిపాదుఁడు, శతానందుఁడు; (౬.) జమదగ్ని; (౭.) వశిష్ఠుఁడు, అరుంధతీనాథుఁడు, కారకుఁడు,కుంభయోని,కుంభసంభవుఁడు; (౮.)అగస్త్యుఁడు, అగస్తి, అగ్నిమారుతి, ఔర్వశేయుఁడు, కలసీసుతుఁడు, కారకుఁడు, కుంభజుఁడు, కుంభయోని, కుంభసంభవుఁడు, కుటజుఁడు, ఘటయోని, ఘటోద్భవుఁడు, దీపాగ్ని, మైత్రావరుణి, యామ్యుఁడు, వాతాపిసూదనుఁడు, వారుణి, వింధ్యకూటుఁడు, విశ్వకర్మ, సత్యాగ్ని, సముద్రచులుకుఁడు. (తె.)- మఱువకందు; ౨. సప్తాధికరణశాస్త్రములను రచించిన మునులు:— దత్తకముని=వైశికము; బాదరాయణముని.=సాధారణము; సువర్ణనాభముని:-సాంప్రయోగికము; ఘోటక ముఖముని.=కన్యాప్రయుక్తకము; గోనర్దీయముని.=భార్యాధికారము; ఘోణికాపుత్రముని.=పారదారికము; కూచిమార ముని.=ఔపనిషదికము రచించెను; ౩. నారదునకు:-కపివక్త్రుఁడు, కలహప్రియుఁడు, కలహాశనుఁడు, కలికారకుఁడు, కలితాపసుఁడు, కలిప్రియుఁడు. నారదుఁడు, పిశునుఁడు, విధాతృభువు. (తె.)—ఆరివేరపుఁదపసి, కయ్యపుఁదిండి, కలనతపసి, పోరుదిండి, పోరోగిరపుదంట, పోరోగిరపు దిండి, ముళ్లయతి, వేలుపుజడదారి; ౪. వాల్మీకికిఁ:—కవి, కవిజ్యే (ష్ఠుఁడు) ష్ఠము, కవిరామాయణుఁడు, కవివాల్మీకి, కుశి, కుశీలవుఁడు, కుశీవకుఁడు, ప్రచేతసుఁడు—ప్రచేతుఁడు—ప్రాచేతసుఁడు, వల్మీకసంభవుఁడు, వాల్మీకి—వాల్మికుఁడు—వాల్మీకి—వాల్మీకుఁడు. (తె.)— పుట్టచూలి, పుట్టపుట్టువు, బొజియచూలి; ౫. వరరుచికిఁ:— కాత్యాయనుఁడు, కాత్యుఁడు, పునర్వసువు, మేధాజిత్తు, వరరుచి; ౬. వ్యాసునకుఁ:- కానీనుఁడు, కృపుఁడు, కృష్ణుఁడు, కృష్ణద్వైపాయనుఁడు,చిరజీవి,వ్యాసుఁడు; ౭. పాలకాప్యమునికిఁ:-కరేణుభువు, కరేణుసుతుఁడు, రుచిరాసుతుఁడు; ౮. కణాదమునికిఁ:-కణాదుఁడు, కాశ్యపుఁడు, కృతకోటి; ౯ కౌండిన్యమునికిఁ:—కౌండిన్యుఁడు, విష్ణుగుప్తుఁడు; ౧౦ వాత్స్యాయనమునికిఁ:— కౌటిల్యుఁడు, అంగులుఁడు, చణకాత్మజుఁడు, చాణక్యుఁడు, వల్మీకసంభవుఁడు, వాత్స్యాయనుఁడు. తద్విఁ:-సురలోకమునసుండు వాత్స్యాయనమునికిఁ:— వల్మీక పుత్రసంభవుఁడు; ౧౧. దిగంబరసన్న్యాసికిఁ:—అవధూత, అవధూతుఁడు(చూ, దిగంబరుఁడు. 3); ౧౨.భిక్షుకసన్న్యాసికిఁ:-ధర్మధ్వజి, భిక్షకుఁడు-భిక్షువు, లింగవృత్తి, లింగి, వర్ణి, వర్ణిలింగి. (తె.)-బిచ్చగాఁడు, తాటదమ్మఁడు; ౧౩. పతంజలి మునికిఁ:— గోనర్దీయుఁడు, పతంజలి; ౧౪. శాక్యమునికిఁ:—కులిశాసనుఁడు, మహాశ్రవణుఁడు, సర్వార్థ సిద్ధుఁడు, సిద్ధార్థుఁడు; ౧౫. ఉత్తమ పదమునందిన సన్న్యాసికిఁ:—పరమహంస, హంసుఁడు; ౧౬. పాణినియను మునికిఁ:—పాణిని—పానిని; ౧౭. కపటతపస్వికిఁ:— ధర్మతాపసుఁడు, బైడాలవ్రతికుఁడు, సర్వాభిసంధి; ౧౮. శ్రీధరుఁడు: చూ, బుద్ధుఁడు; ౧౯. మునులు:—అంగిరసుఁడు—అంగిరుఁడు, అంతేవసాయి, అంధకుఁడు, అంధుఁడు, అంబరీషుఁడు, అధర్వుఁడు, ఆత్రేయుఁడు, ఆధీగవుఁడు, ఉచత్యుఁడు, ఉదంకుఁడు, ఉదాస్థితుఁడు, ఉద్దాలకుఁడు, ఉపవర్షుఁడు, ఋజుకాయుఁడు, ఋభువు, ఋష్యశృంగుఁడు—ఋష్యశృంగుఁడు, ఔర్వుఁడు, కఠకుఁడు, కణ్వుఁడు, కపిలుఁడు. కహోళుఁడు,కాండర్షి,కాశిరాజు,సుధోద్భవుఁడు,కుంజరుఁడు, కుటపుఁడు, కుటీచరకుఁడు, కుడీచకుఁడు, కుశికుఁడు, కుహానుఁడు, కోహళుఁడు, క్రతువు, ఖపుటుఁడు, గార్గ్యుఁడు, గాలవుఁడు, గోవు, చ్యవనుఁడు, జటి, జహ్నువు, త్రిదండి, దక్షుఁడు, దమనుఁడు, నరుఁడు, నిర్మక్తుఁడు, నిర్వాణుఁడు, పర్వతుఁడు, పుండరీకుఁడు, పునర్వసువు, పులస్త్యుఁడు, పులహుఁడు, భట్టారకుఁడు, భృగువు, మండూకుఁడు, మతంగుఁడు, మరీచి, మైత్రావరుణి, లిఖితుఁడు, వని. వానప్రస్తుఁడు, వైఖానసుఁడు, వైధాత్రుఁడు, శంబుఁడు—శంబూకుఁడు, శ్రమణుఁడు, సంవర్తుఁడు, సనత్కుమారుఁడు, సురర్షి, హలభృతుఁడు, హారీతుఁడు, (౧) (తె.)—వైష్ణవసన్న్యాసికిఁ:- జియ్యరు; (౨)(తె.)—మహంతు; (౩)(తె.)—చఱల. ఇత్యాది.

సన్న్యాసియోషాన్యాయము, న్యా. సన్న్యాసి కావలెను, మంచి అందకత్తె యుండవలెను, ఈరెండును ఒకేస్థితియందు కలియుచెట్లు, పరస్పర విరుద్ధము నొకచో బేర్కొనబడునెడ నీన్యాయము ప్రవర్తించును.

సపత్ని, సం. వి. ఈ. స్త్రీ. = సవతిఁ: చూ, భార్య.

సపత్నుఁడు, సం. వి. అ. పుంఁ: చూ, శత్రువు.

సపది, సం. అవ్య. శీఘ్రముగఁ: చూ, స్యదము.

సపము, వై. వి.=శవ. (రూ-సబము—సబరము)ఁ: చూ, శవము. ఆం. పదా. నర. 88.

సపరి, వై. వి.=శబరి. రూ-సబరిఁ: చూ, నది.

సపర్య, సం. వి. ఆ. స్త్రీ. 1. అంచనము, అధివాసము, అపచయము, అపచితి, అభ్యర్చన, అర్ఘము, అర్చ, అర్చకత్వము, అర్చణ-అర్చన-అర్చవము, అర్హణ, ఆరాధన—ఆరాధనము, ఇజ్య, ఇష్టి, క్రియ, పురస్కారము, పూజ, పూజనము, విధానము, (అవ్య) అతి, ఆజ్. (తె.)-కయిసేత-కైసేత, చాగుబడిక, పూజ—వేల్పాడు. తద్వి.—౧. (మి) తిరువరాధనము; ౨. అంతర్యాగము; ౩. దేవపూజకుఁ:

శమ్; ళ. (విణ): చూ, సన్యస్తము. 2; ౠ. నిలుచుండి చేయు సేవకు: (తె.)-నిలువుఁగొలుపు. (చూ, ఉపచారములు. 1-2); ఌ: చూ, పూజాద్రవ్యములు.

సపాట, దే. వి. రూ—సపాటము, చదను—చదును, వరము, పాటి, మట్టము, పవరన.(సం) సమము.

సపాటము, దే. విణ.—పై —

సపిండీకరణము, సం.వి.అ న. చచ్చినపండ్రెండవ దినమునందు, చేసెడు సంవత్సరాంత శ్రాద్ధము: చూ, శ్రాద్ధము. 1.

సపిండులు, సం. వి. అ. పుం. బ. 1. ఏడుతరములలోపలి జ్ఞాతులు (చూ, గయాపిండదానార్హులు): చూ, సగంధుఁడు; అం. 2. చూ, జ్ఞాతులు.

సపీతి, సం. వి. ఇ. స్త్రీ. పదిమందిచేరి యొకటిగా త్రాగుట: సహపానము.

సప్త, సం. వి. ఆ. స్త్రీ. = సత్త, ఏడుతంతులుగల వీణె, పరివాదిని: చూ, వీణె.

సప్తఋషులు, అం: చూ, మహర్షులు (చూ, గోత్రము, 13: చూ, సన్న్యాసి).

సప్తకము, సం. వి. అ. న. 1: అగము, అచలము, వనము. (తె.)-ఏడు, చక్కపగడ, సత—సత్త—సత్తా. (తద్వి.—ఏడునకు సంబంధించిన సంఖ్యాసూచకములు.—౧. వ్యసనములు; ౨. సంతానములు; ౩. కులపర్వతములు: ౪. సభాంగములు; ౫. రాజ్యాంగములు; ౬. ఉపాయములు; ౭. మహర్షులు; ౮. సముద్రములు; ౯. ద్వీపములు; ౧౦. ఊర్ధ్వలోకములు; ౧౧. అధోలోకములు; ౧౨. స్వరములు; ౧౩. తాళములు; ౧౪. మాతలు (మాతృకలు); ౧౫. విభక్తులు; ౧౬, జిహ్వాలు; ౧౭. వాయువులు; ౧౮. విద్యుత్తులు; ౧౯. ధాతువులు; ౨౦. స్వపక్షములవారు; ౨౧. నిరర్థకములు; ౨౨. రాజలక్షణములు; ౨౩. నష్టములు; ౨౪. పుణ్యనగరములు; ౨౫. పిండదానకరులు (గయాపిండదానార్హులు); ౨౬ అశ్వోత్పత్తులు; ౨౭. ఆవరణములు; ౨౮. వారములు; ౨౯. సప్తమండలములు:- వాయుమండలము, వరుణమండలము, చద్రమండలము, సూర్యమండలము, నక్షత్రమండలము, అగ్నిమండలము, జ్యోతిర్మండలము; ౩౦: చూ, మేఘములు; ౩౧. సప్త విధచిరజీవులు:- అశ్వత్థామ, బలి చక్రవర్తి, వ్యాసమహర్షి, హనుమంతుఁడు, విభీషణుఁడు, కృపాచార్యుఁడు, పరశురాముఁడు; ౩౨. సప్తవాయువులకు: చూ, వాయువు); ౩౩. సప్తఋషులు:- కశ్యప, అత్రి, అంగీరస, కౌశిక, వశిష్ఠ, భృగు, అగస్యలనువారు. (7). ఇత్యాది: విణ. 2. ఏడవది. సప్తమము, సప్తమి.

సప్తకి, సం. వి. ఈ స్త్రీ. ఏడుపేటలు గల ఆఁడుదాని మొలనూలు: చూ, హవణిక. 2 (భూషణము. 2-౭).

సప్తగుప్తుఁడు, సం. వి. అ. పుం: చూ, సూర్యుఁడు.

సప్తచ్ఛదము, సం.వి.అ.పుం.ఏడాకులపొన్న*: చూ, సురపొన్న.

సప్తజిహ్వాలు, అం. (జిహ్వాలు) కాళి, కరాళి, విస్ఫులింగిని, ధూమ్రవర్ణ, విశ్వరుచి, లోహిత, మనోజవ. (7): (చూ, సప్తకము, 1).

సప్తజిహ్వుఁడు, సం. వి. అ. పుం. సతసాల్కలజేజే, అగ్ని: చూ, వహ్ని. 1.

సప్తతంతువు, సం. వి. ఉ. పుం. 1. జన్నము: చూ, యజ్ఞము; 2: చూ, సూత్రము. 1.

సప్తతి, సం. వి. ఇ. స్త్రీ: చూ, డెబ్బది.

సప్తదీధితి, సం. వి. ఇ. పుం: చూ, సప్తజిహ్వుఁడు.

సప్తనదీసంగమము, అం: చూ, క్షేత్రములు.

సప్తపది, సం. వి. ఈ. స్త్రీ. సప్తపదముల సమాహారము.

సప్తపర్ణము, సం. వి. అ. పుం. ఏడాకులరఁటి*: చూ, రంభ. 2; 2. ఏడాకులపొన్న*: చూ, సురపొన్న.

సప్తప్రకృతిభాగము, అం: చూ, ప్రకరణములు.

సప్తమండలములు, అం: చూ, సప్తకము. 1.

సప్తమము, సం. విణ. ఏడవది: చూ, సప్తకము. 2.

సప్తమి, అం. 1. షష్ఠమునందు ఏడవతిథి: చూ, తిథులు (హరివాసరము); విణ. 2. ఏడవది: చూ, సప్తకము. 2;

సప్తల, సం. వి. ఆ. స్త్రీ. 1: చూ. విరజాజి*: 2 కలిగొట్టు*: చూ, స్థాలి. 2; 3. గురిజి*: చూ, శ్వేతపాకి; 4: చూ, సంబరేను*; 5. ఏఱువావిలి*.

సప్తవిధబుద్ధులు, అం: (చూ, హ్యాల్లేఖము. 2); ౧. పండ, ౨. మేధ; ౩. చార్వి, ౪. చత్వ; ౫. గృహీత; ౬. శ్రౌతి; ౭. ప్రతిభ. (౧. పండ—తత్త్వముఁ దెలిసికొనఁదగిన బుద్ధి; ౨. మేధ=విన్నవానినిమఱువ కుండు బుద్ధి; ౩. చార్వి=ఊహాపోహాలందు నేర్పుగల బుద్ధి: ౪. చత్వ=విషయము లను జక్కఁగానడిగి విసుగులేక వినుటయందు ఓర్పుగల బుద్ధి; ౫. గృహీత=చెప్పిన వానిని తప్పక గ్రహించుటయందు శక్తిగలబుద్ధి; ౬. శ్రౌతి=గురుశుశ్రూషాసహనముగల బుద్ధి; ౭. ప్రతిభ=ఏదేనొకవిషయమును పలుకఁదలఁచినప్పుడు వాగ్ధోరణి గలిగి సమయోచితముగ శ్రుతి స్మృతి హాసానుభవములు పెక్కులుఁజూపి వినువారు ప్రశ్నలు సేయఁదోచకపోవుట లేక విషయములను దెల్పుటయందు శక్తిగలబుద్ధి).

సప్తవ్యసనములు, అం: చూ, సప్తకము 1 (వ్యసనములు): జూదమాడుట, స్త్రీలఁగోరుట, కల్లుత్రాగుట, వేటాడుట, కఠినముగఁబల్కుట. ధనమూఅకఖర్చుచేయుట, కఠినదండనము. (మొదటినాలుగును సామమువలనను, మిగతమూఁడును కోపములననుబుట్టును.)

సప్తశతి, అం. (700): చూ, మహాకావ్యము.

సప్తశ్వుఁడు, సం వి.అ.పుం. రూ-సప్తాశ్వుఁడు:చూ,సూర్యుఁడు.

సప్తసంతానములు, అం: చూ, సప్తకము. 1. (చూ,సంతానములు)

సప్తసముద్రములు, అం. ఒకానొకదానము: చూ, దానములు.

సప్తస్వరయుక్తరాగములు, అం: చూ, రాగములు(స్వరము.2.)

సప్తస్వరములు, అం: (చూ, సప్తకము. 1) (స్వరములు) షడ్జము (స), ఋషభము (ఋషభము) (రి), గాంధారము (గ), మధ్యమము (మ), పంచమము (ప), ధైవతము(ధ). నిషాదము (ని) (7): చూ, స్వరము. 2.

సప్తహస్తుఁడు, సం. వి. అ. పుం: చూ, సప్తజిహ్వుఁడు.
సప్తాంగములు, ఆం.(సభాంగములు): చూ, రాజ్యాంగములు(చూ, సప్తకము. 1.)
సప్తాధికరణములు, అం: చూ, కామము.
సప్తార్చి, సం. వి. స్. పుం. 1: చూ, సప్తజిహ్వుఁడు; విణ. 2. క్రూరదృష్టిగలవాఁడు.
సప్తాశ్వుఁడు, సం.వి అ.పుం. రూ-సప్తశ్వుఁడు:చూ,సూర్యుఁడు.
సప్తాహము, అం 1: చూ, రిహీనతానములు (తానములు): వా. వి. 2. ఏడురేయింబవళ్ళు చేసెడు దేవునిసేవ.
సప్తి, సం. వి. ఇ. పుం. 1. గుఱ్ఱము: చూ, హయము: 2. సూర్యుని రథాశ్వము: చూ, హయము.
సప్తోపాయములు, అం: చూ, ఉపాయము. 4.
సప్పుఁజుక్క, వై. వి. ఆశ్లేష, అసిలేరు: చూ, రిక్క.
సప్పము, వై. వి. = సర్ప. పాము: చూ, సర్పము.
సప్పి, వా. వి. రూ-చప్పి: చూ, రోగము. 1.
సప్లయి, వై.విణ =సఫలమ్,ఫలముతోఁగూడినది: చూ,సఫలము.
సప్లై, —వై.—
సఫలము, సం. విణ. = సప్లయి—సప్లై, సరపరా, సవరణ.
సార్లా, సరుదుబాటు. సర్దుబాటు (సం.)అమోఘ, సార్థకము.
సఫేదు, వా. వి. 1. తెలుపు: చూ, వర్ణము. 6; 2. తెల్లనిది చూ, వర్ణము. 6.
సబడి, వై. వి. = సబిల. రూ—సబరి—సబళము—సబళి—సబిడి—సబిడీ. ఈఁబెవంటి ఆయుధము: చూ, హేతి 4 (బాణము.) (చూ, సబళము. 1—2.)
సబబు, వా. వి. కారణము: చూ, హేతువు. 1.
సబము, వై. వి. = శవ: చూ, శవము.
సబరము, వై. వి. = —వై.—
సబరి, వై. వి. 1. = శబరి. శబరీనది: చూ, ప్రాదిని (నది); 2 = సబిల, సవళ: చూ, సబడి.
సబళము, సం. వి. అ. న. సబరి (దే. అని శ. ర.) 1: చూ, సబడి; అం 2: చూ, ముప్పదిరెండాయుధములు.
సబావు, వై. వి. = స్వభావ: చూ, స్వభావము.
సబాసు, దే. అవ్య: చూ, రూ—సేబాసు. ఆం, భా. తృ. 66.
సబిడి, వై.వి. = సబిల—సబళ:చూ,రూ-సబడి.ఆం.భా.ద్వి.217
సబిడీ, —వై.—(ఇట్లు సబిరిఅనియు).
సబిలము, సం. వి. అ. న. = సబరి:—వై.—
సబురు, వా. వి. 1. ఓడప్రయాణము: చూ, సంచారము; 2. ప్రయాణము: చూ, సంచారము.
సబ్బండు, దే. వి. 1. అబద్ధము: చూ, వితథము; 2. అనేక భేదములుగలది: రొక్కారొక్కములు. (సం.)— ఉచ్చావచము, నైకభేదము.
సబ్బిడి, వా. వి. చుఱుకుఁదనము లేమి: సబ్బిడితనము.
సబ్బిడితనము, వా. వి. —వై.—
సబ్బిణి, వా. వి. 1. = సభ్విణి. సభ్యురాలు; 2. అమాయకురాలు. శుక. 4, ఆ. 42. (నైజాముదేశమునను వాడుక.)
సబ్బు, దే. వి. జిడ్డునుపోఁగొట్టెడు ఒకరకముకారము. "సబ్బు బిళ్ళ", తద్వి:-కారము, చవుకారము—చౌకారము.
సబ్బుబియ్యము, వా. వి. కృత్రిమధాన్యము: చూ, ధాన్యము.
సబ్రహ్మచారి, సం. వి. న్. పుం. 1. వేదాధ్యయనమునందు సహపాఠి: చూ సంతచెప్పువాఁడు; 2. సహపాఠి: చూ, సంతచెప్పువాఁడు.
సభ, సం. వి. ఆ. స్త్రీ. 1. ఇల్లు: చూ, సదనము. 1; 2. కొలువుకూటము (రాజసభ)కు:-అక్షిపటలము, ఆస్థ, ఆస్థానము, ఆస్థాని, గోష్ఠి, ఘట, చైత్యము, ధర్మాధికరణము, పరిషత్తు, మండలి, సంసత్తు, సదము, సదసు-సదస్సు, సమజ్జ, సమజ్యా, సమితి. (తె.)— అంగడి, అజారము, ఓలగము, కూటము—కూటాము, కొలువు—కొల్వు, కొలువుకూటము, చదరు—చదురు, చావడి, దర్బారు, దివాణము, పడసాల, రచ్చ, సాల, అజారము, హజారము-హోజారము-హజూరు. తద్విశేషములు:-ఁ. గ్రామస్థులుచేరి వ్యవహారము చేయు చోటునకు:-ఆస్థ, ఆస్థానము, ఆస్థాని, గోష్ఠి, ఘట, పరిషత్తు, సదము—సదసు—సదస్సు, సభ, సమజ్యా, సమితి-సంసత్తు. (తె.)-అంగడి, ఓలగము, కచేరి-కచ్చేరి, కొలువు-కొల్వు, క్రాంత, రచ్చ, రచ్చకొట్టము. తద్వి:-ఎ. న్యాయాధిపతి న్యాయమువిచారించు చోటునకు:-కాలీచి (కోర్టు), గోష్ఠి, ఘట. (తె:)-అంగడి, కచేరి-కచ్చేరి, దివాణము; ఒ. పెద్దసభకు:—గోష్ఠి, ఘట, మహాస్థానము. (తె.)— ఒడ్డోలగము, పేరోలగము, వైహాళి; ఓ. వివాహములోని ఆటకచ్చేరీకి:—(తె.)- చదురు; ఔ. జమీందారీ మున్నగువారల కచ్చేరీకి:—(తె.)- ఠాణా; ం. పరిషత్సభకు:-గోష్ఠి, పరిషత్తు, సమజ్యా, సభ, సమితి; ః. పడమటి మున్నీటినడమనుండు వరుణుని సభకు:- అరవిందాలయము; ఁ: చూ, సదస్యము; ఁ. దేవసభకు:- దేవసభ. సుధర్మ-స్వధర్మ; 3: చూ, సమూహము; 4. జూదము: చూ, వ్యవహారము. 4.
సభయము, అం: చూ, దృష్టులు.
సభర్తృక, సం. వి. ఆ. స్త్రీ. మగనాలు, అయిదువ: చూ, స్త్రీ.
సభాంగములు, అం: చూ, రాజ్యాంగములు: (చూ, అంగము. 9: చూ, సప్తాంగములు.)
సభాజనము, సం. వి. అ న. 1. చుట్టములు లోనగువారి నాలింగనాదులచేత సంతోషపఱచుట, ఆనందము, ఆపృచ్ఛనము, ఆమంత్రణము; 2. యాత్రాదులయందు బంధువులు లోనగువారి యనుజ్ఞవడయుట.
సభాపీఠము, సం. వి. అ. పుం. రచ్చబండ: చూ, సింహాసనము.
సభాసదుఁడు, సం. వి. ద్. పుం. సభయందుండు ధర్మజ్ఞుఁడు, సభాస్తారుఁడు, సభికుఁడు, సభ్యుఁడు. తద్వి:-సభాధ్యక్షుఁడు, అవేక్షకుఁడు, అవేక్షి, అవేక్షిత.
సభాసప్తాంగములు, అం: చూ, సభాంగములు.
సభాసప్తాంగలక్షణ, న్యా. రాజసభ స్వామ్యమాత్య సుహృత్కోశ రాష్ట్రిదుర్గ బలాధ్యక్షులుగలది. లేక నటవిట గణికా కవి గాయక వేదశాస్త్రవేత్తలను సప్తాంగములు గలది.

సభాస్తారుఁడు, సం. వి. అ. పుం: చూ, సభాసదుఁడు.

సభికుఁడు, 1. —పై.—; 2. జూదమాడించువాఁడు; 3. న్యాయవాది: చూ, స్వామి. 3.

సభ్యము, సం. వి. అ. పుం. 1. హోమరహితాగ్ని; చూ, వహ్ని. 1; అం. 2: చూ, అగ్నులు.

సభ్యుఁడు, సం. విణ. 1. సభయందుండువాఁడు. ప్రాశ్నికుఁడు; 2. మంచివాఁడు: చూ, సజ్జనుఁడు; 3: చూ, సుకృతి. 1.

సమ, సం. వి. అ. స్త్రీ. 1. ఏఁడాది: చూ, సంవత్సరము; విణ. 2. సమానము: చూ, సుషమ.2; 3. సమస్తము: చూ, సర్వము; 4. సాధువు: చూ, సజ్జనుఁడు.

సమంగ, సం. వి. ఆ స్త్రీ. 1 (అంతటవ్యాపించునది); అరుణ, అర్క-వల్లి. కాండీరి, కాల, కాలభాండిక, కాలమేళి—కాలమేషి—కాలమేషిక—చండాకరి, చిత్రపర్ణి, చిత్రలత, జాతుధాతకి, భండి—భండీరి—భాండి, మంజిష్ఠ—మాంజిష్ఠము. మండూకపర్ణి, యోజనవల్లి, వికస. (తె.)—మంజటి*. తద్వి.—మహామంజిష్ఠకు.—రుహ; 2. ముడుఁగుఁదామర*. చూ, సోఁకుడుముడుఁగు.

సమంజసము, సం. వి. అ. న. 1. న్యాయము: చూ, సత్యము. 1. 2. న్యాయముతోఁగూడినది: భజమానము, యుక్తము. వాస్తవికము, సత్యవతి (చూ, సత్యము. 1.)

సమంతదుగ్ధ, సం. వి. ఆ. స్త్రీ. జెముడు*: చూ, స్నుహి.

సమంతభద్రుఁడు, సం. వి. అ. పుం: చూ, బుద్ధుఁడు.

సమంతభుక్కు, సం. వి. జ్ఞ. పుం. అగ్ని: చూ, వహ్ని. 1.

సమకట్టు, ద్వ. వి. 1. కవచము: చూ, వారవారణము; అ. క్రి. 2. యత్నించు, అంగవించు, అగ్గలించు, అందుకొను, అడరు, అడరుదెంచు, అప్పళించు, ఆరంబించు, ఉంకించు, ఉదియగొను, ఉదియసేయు, ఊఁకించు, ఊఁకు, ఊఁకువగు, ఎత్తికొను, ఒగ్గు, ఒడికట్టు, కడఁగు, కడుకొను, కదలు, కయికొను—కైకొను, కేరు, కొనకొను, కోలుకొను—కోల్కొను, గమకించు, గుఱుకొను, గొనకొను, చాగుచూచూ, చెలఁగు, జితనపడు, తక్కొను, తలిగొను, తలకొను, తలపడు, తలపెట్టు, తివురు, తూకొను, తొడఁగు, తొడరు, త్రోచు, దొరకొను, నుసలు, నెట్టుకొను, పట్టు, పూను, పయికొను-పైకొను, పాలుపడు-పాల్పడు, పూంచు-పూఁచు, పెఱుగు, పేటనఁబెట్టు, పోవు, మలయు, మేకొను, మొక్కలించు, మొగియు, మొదలుకొను, మొదలుపెట్టు, మొనకట్టు, మొనకొను, మొనయు, వసిగొను,వీఁగు, సాగు, (సం) అవలంబించు, ఆరంభించు, ఉత్సహించు, ఉత్సాహించు, ఉద్యమించు, ఉద్యోగించు, ఉపక్రమించు ప్రయత్నించు, ప్రారంభించు, యత్నించు; స: క్రి. 3: అనువుచేయు, ఆలవరించు—ఆల్వరించు, జోకచేయు, పన్ను. (మి) సిద్ధపఱచు; 4. సంగ్రహించు: చూ, స్వీకరించు; 5. ఏర్పఱచు: చూ, సృజించు; 6. అగునట్లుచేయు: చూ, సలుపు. 2.

సమకట్టుట, ద్వ. వి. యత్నించుట: చూ, సన్నాహము. 2. ఆం. భా. ద్వి. 205.

సమకుఱు, ద్వ. అ. క్రి. (రూ—సమకూఱు—సమకూడు—సమకొను.) 1. లభించు. భాగ. 4, స్కం. 247: చూ, సంభవించు; 2: చూ, సిద్ధించు.

సమకూడు, —పై.—

సమకూఱు. —పై.—

సమకూరుచు, ద్వ. ప్రే. సమకూరఁజేయు: రూ—సమకూర్చు.

సమకూర్చు, —పై.—

సమకొను, ద్వ. అ. క్రి: చూ, సమకుఱు. 1–2.

సమకొల్పు, ద్వ. ప్రే. 1. లభింపఁజేయు; 2. సిద్ధింపఁజేయు; 3. సిద్ధపఱచు; 4. వహించు,సవరించు; చూ, స్వీకరించు. 1.

సమకోలు, ద్వ. వి. 1. అంగీకారము: చూ, సమ్మతి. 1; 2. సిద్ధించుట; 3. లభించుట.

సమక్షము, సం. విణ. నయనేంద్రియ గోచరమైనది, ఎదుటిది.

సమగీతి, అం: చూ, వృత్తము. 1. (ఇదిసత్ర్యాకందమున్ఛాయను నడచును.)

సమగ్రము, సం. విణ. సమస్తము: చూ, స్వరము.

సమగ్రిమ, సం. వి. న్. పుం. సమగ్రత—సమగ్రిమము.

సమగ్రిమము, సం. వి. అ. పుం. —పై.—

సమచతుష్కము, సం. వి. అ. న.=చచ్చౌకము, నలుచదరము.

సమజిము, సం. వి. అ. న. 1. అడవి: చూ, విపినము; పుం. 2. పశువులగుంపు: చూ, సమూహము.

సమజ్ఞి, సం. వి. అ. స్త్రీ. (రూ-సమాజ్ఞ్య.) 1: చూ, సభ. 2; 2. కీర్తి: చూ, సమాఖ్య. 1.

సమజ్ఞ్య, —పై.—

సమత; సం. వి. అ. స్త్రీ. 1.=సవతు-సౌమెత, సమత్వము, పోలిక: చూ, సమానము. 2; అం. 2: చూ, గుణములు; 3: చూ, కావ్యగుణములు.

సమతలతాడనము, అం: చూ, తాడనములు.

సమతాళము, అం: చూ, జన్యతాళములు.

సమదండ, అం: చూ, దండలు.

సమదర్శి, సం. విణ. (న్. ఈ. న్.) సర్వభూతములను సమముగాఁ జూచువాఁడు.

సమదృష్టి, సం. వి. ఇ. స్త్రీ. సర్వభూతములను సమముఁగాఁ జూచు: చూ, వీక్షణము.

సమధికము, సం. విణ. మిక్కిలి యధికమైనది: చూ, హీరాళము. (ఇట్లు ఉపసర్గముతోఁ గూడిన పదములు:— సమారూఢము, సమాలోకించు, సమావృతము, సమాశ్రయము, సమాశ్రితము, సమాసాదనము, సమాసాదితము, సమాసాద్యము, సముచితము; సముత్థితము, సముత్పన్నము, సముత్సుకము, సముదితము, సముదయము, సముద్గీర్ణము,

సముద్ధతము, సముద్ధరణము, సముద్ధృతము, సముద్భవించు, సముద్భూతము, సముద్యతము, సముద్వృత్తము, సమున్నతము, ఇత్యాదు లూహ్యంబులు.)

సమధిగమము, సం. వి. అ. పుం. పొందుట: చూ, సంసక్తము.

సమనఖము, అం: చూ, కరణములు.

సమను, వా. వి. విచారణకొఅకున్యాయాధిపతిపంపినకాగితము,

సమన్వితము, సం. విణ. కూడుకొన్నది: చూ, సంసక్తము.

సమపదము, సం. వి. అ. న. విలుకాఁడు రెండుకాళ్ళతో సముగా నిలుచుట. (తద్వి:-ఆలీఢము, ప్రత్యాలీఢము, సమపదము, విశాఖము, మండలము.)

సమపఱచు, మి. స. క్రి: చూ, సరిపఱచు.

సమపాదము, అం. 1: చూ, పుంస్థానకములు; 2: చూ, ఉత్తానకరణబంధములు; 3: చూ, భూచారులు; 4: చూ, ఏకవింశతిస్థానకములు.

సమభిహారము, సం. వి. అ. పుం. 1. చెప్పినది త్రిప్పిచెప్పుట; 2. అత్యంతము: చూ, హెచ్చు. 2.

సమభూమి, సం. వి. అ. స్త్రీ. సమస్థలము, అజి: చూ, భూమి. 1. (చూ, సమతలము.)

సమము, సం. విణ. 1: చూ, సపాటము; 2: చూ, సర్వము; అం. 3: చూ, అలంకారము. 3. ("కారణకార్యములకు సమత్వము. ఉదా.—"నీరజాతటనీచప్రవగుట్రవణము నీ కుచితమె కమల!"); 4: చూ, వక్షక్రియలు; 5: చూ, చరణక్రియలు: 6: చూ, పుటక్రియలు; 7: చూ, దండక్రియలు; 8: చూ, భౌమమండలములు; 9: చూ, అశ్వసంచారమార్గములు; 10: చూ, శిరఃక్రియలు; 11: చూ, దృష్టిక్రియలు; 12: చూ, గ్రహప్రాణులు; 13: చూ, యతిప్రాణులు; 14: చూ, విలుకానిస్థానములు; 15: చూ: దృష్టిభేదములు. 16: చూ, శిరోభేదములు; 17: చూ, దండలు.

సమయపడు, మి. అ. క్రి. సంకేతితమగు.

సమయము, సం. వి. అ. పుం. 1: అంతరము, అధ్వము, అనేహస్సు, అపష్టువు, అవధి, అవసరము, ఉదారము, కటము, కాండము, కాలము, ఋణము, ధ, దిష్టము, పర్యాయము, ప్రక్రమము, భూకము, మ, వితానము, విధి, వేళ, సందర్భము. తద్వి.—ం. ఉదుంబరావతి. (తె.)-అంకియ-అంకె, అజ్జ-ఎజ్జ—అదను, హదను, కారు, కయికట్టు—కైకట్టు-కోపు, చో, తతి, తరవాయి, తరుభము, తఱి, తల, తోయము, నాఁడు, నేమము, పదను, పాళము, పూఁట, పొద్దు—ప్రొద్దు, వడి, సందు, సంసు, సావి, సేపు; 2. అనుష్ఠానము, ఆచరణము, ఆచారము, క్రాంతి, ఖి, గగనము, గతి, గమనము, ఛందస్సు, చరణము, చరిత—చరితము-చరిత్ర-చరిత్రము—చారిత్రము, చర్య, చేష్టితము, ధర్మము, ప్రత్యయము, ప్రవర్తనము, ప్రవాహము, ప్రవృత్తి, యాపనము, వర్తనము, వానము, వృత్తము, వృత్తి, సంవిత్తు, సాధనము. (అవ్య) అధి. (తె.)—నడక, నడత, నడపు, నడవడి—నడువడి—నడవడిక, నడితి—నడ్తి, నాటకము, నెఱి, పోక, పోకడ, మనువు, వగ, వడి తద్వి—ం:—చూ, సన్మార్గము. 2; ఎ. సత్ప్రవర్తనము. (తె.)—ఇలువడి—ఇల్వడి, మంచినడత; ఒ. కులాచారమునకు.—ప్రచారము; ళ. శుచియుండుటకు. (తె.)—మడి; ఱ కపటప్రవర్తనమునకు. (తె.)—నటనము, పోకడ, మిహా, పచరణ; ఓ. గమనమునకు.—సంప్రహారము; 3: చూ, శపథము; 4: చూ, సిద్ధాంతము. 1; 5. బుద్ధి: చూ, హృల్లేఖము. 2; 6. సంకేతము: చూ, సైగ (రహస్యము. 1.); 7. = సమ్మె. ప్రతిజ్ఞ: చూ, స్పర్ధ. 4; 8. ఆజ్ఞ: చూ, సెలవు.

సమయానపకర్మము, ఆం: చూ, వ్యవహారపదములు.

సమయు, వై.అ. క్రి.=శమ. 1. అవధిఁబోవు. చచ్చు: ఇలుగు-ఈలుగు-ఈల్గు, ఉక్కడఁగు, ఉక్కు-, ఉక్కుమడఁగు, ఏగు, కడగొట్టు, కడచను—కడచు, కడతేఱు, కివ్వు, కూలు, కెడయు, క్రుంగు, గండడఁగు, గంతుకొను, గతపడు, గిట్టు, గీటడఁగు, గుటుక్కను, చచ్చు-సచ్చు, చను-సను, చెల్లు, చెక్కెమొగరఁగొట్టు, డమ్మను—డామ్మను, డింకవేయు, డింకాకొట్టు, డింకివ్రేయు, డింకీకొట్టు, డింకు, ఢమ్మను—ఢామ్మను, తీరు—తీఱు, తుదిముట్టు, తెగటాఱు, తెగు, తెరలు—తెఱలు, తేఱు, తొఱుగు, త్రుంగు, త్రుళ్లు, త్రెగు, త్రెయ్యి, త్రెళ్లు, దోరు, నిలుగు—నీలుగు—నీల్గు, పడు, పిలుకుమారు—పిలుకుమాలు, పెద్దనిద్దురపోవు, పొడవడగు, పొరిమాలు, పొరివోవు, పొలియు, పొలివోవు, పోవు, బిద్దబ్రుంగు మక్కు-, మడయు—మడియు, మనుఁగు—మనువు, ముగియు, మునుఁగు, మ్రందు, మ్రగ్గు, రూపడఁగు, రూపఱు, రూపుమాయు. తద్వి:— (ప్రే.)—ఉక్కడఁచు, చంపు-సంపు: చూ, సంహరించు, (సం)-అంతరించు, మరణించు; 2. అడఁగారు, ఉపశమిల్లు: చూ, స్రుక్కు-. 4; 3. = శమ్. నశించు, అంకిలిపడు, అక్కిలిపడు, అగలు-అగులు, అడఁగు—అణఁగు, అత్తమిల్లు, అఱు—ఆఱు, అవియు, ఇంకించు, ఎత్తువడు, ఎత్తువోవు, ఏదు, కడచను, కడచు, కడతేఱు, కడివోవు, కుంటుపడు, కోలుపడు—కోల్పడు, కోలుపోవు, గిట్టు, చెడు, తీఱు, తీఱుపడు, తోడువోవు, త్రుంగు, త్రుంగుడువడు, నలఁగు, నాశిరిల్లు, పరియు, పఱివోవు, పాడఱు, పాడువడు—పాడువాఱు, పొడవడఁగు, పొనుగువడు, పొనువడు-పొన్పడు, పొలియు, పొలివోవు, పోకాడు, పోవు, బుసివోవు, మచ్చమాయు, మఱుగు, మాయు, మాఱు, మాలు, ముకు—ముక్కు-, మునుఁగు—మున్గు, మునించు, మూరిఁబోవు, రూపడఁగు, రూపరు, రూపుమాయు, రూపునెడు, సరిపోవు, సరియగు. (సం.)-అంతరించు, అస్తమించు, ఖిలీభవించు, నశించు, లయించు. తద్వి:-ం. నాశమగు—గాసియగు, పోకారు-పోకారు, పిలుకుమారు-పిలుకుమాలు; ఆ నాశనముచేయు:-పోకారుచు-పోకారుచు, మార్చు.

సమయుట, వై. వి. చావు. ఆం. భా. ద్వి. 225: చూ, సావు.

సమరత, వై. వి. = సమర్తు—సమర్త. స్త్రీ ప్రథమఋతువు, క్రొత్తముట్టుః చూ, రేతస్సు. 1—4.

సమరతి, సం.వి.ఇ.స్త్రీ. ఉపరతికివ్యతిరిక్తమైనదిః చూ, రతి. 4.

సమరథుఁడు, సం. వి. అ. పుం. 1. ఒకవిలుకానితో సరిగా నిలిచిపోరెడు యోధుఁడుః చూ, హంవీరుఁడు. 2; అం. 2ః చూ, రథిక చతుష్టయము.

సమరము, సం. వి. అ. పుం, న. పోరుః చూ, యుద్ధము.

సమరసము, సం. వి. అ. పుం. 1. సమానరాగము; 2 అభేదముః— అత్యర్థమధురము, అద్వైతము, అభిన్నత, అభేదత్వము, అభేదము, అవిశేషము, ఇష్టోక్తి, ఉపలాలనము, ఏకత్వము, కేనారము, లాలనము, సంధి, సౌంత్వము. (తె.)-అచ్చికబుచ్చిక-అచ్చికబుచ్చికము-అచ్చికబుచ్చికలు, అచ్చక్కబుచ్చక్కలు, అచ్చికలు బుచ్చికలు, కలగలుపు—కలగల్పు, కలుపుఁగోలు-కల్పుఁగోలు-కలుపుఁగోలుతనము—కల్పుఁగోలుతనము, పొందు, బుజ్జగము, బుజ్జగింత-బుజ్జగింపు, బుజ్జనము, బెల్లింపు, బెల్లింపుమాట, మంచి, మచ్చిక-మచ్చికె-మచ్చిగ; (చూ, విణ. సౌంత్వము. 3.) తద్విఃగ. సమీకరణము; ఎ. (విణ.) సమీకృతము; 3ః చూ, సల్లాపము; అం. 3ః చూ, లక్ష్యములు.

సమర్త, వై. వి. =ఃచూ, రూ-సమరత. తద్విఃగ. వెలుపలుండుట; ఎ. ముట్టుతకుః—చూ, స్త్రీ.

సమర్తాడు, వై. అ. క్రి. = సమర్తు (దే. అనిశ. ర.) అంటగు, అంటుదగు, అంటుపడు, ఈడేఱు, కడకుఁబోవు, కొంగుమాయు, చెఱఁగుమాయు, బట్టగు, బయలువెడలు, మొగ్గవిచ్చు, వెలుపలుండు, (మి) ఋతుమతియగు, బహిష్ఠయగు, రజస్వలయగు.

సమర్థకుఁడు, సం.విణ.1.వరమునిచ్చువాఁడు;2:చూ,వరదుఁడు.1.

సమర్థనము, సం. వి. అ. న. 1. పట్టినదితగినట్టు నెఱవేర్చుటఃనైపుణము—నైపుణి—నైపుణ్యము, పాటనము. (తె.)—అజ్జ, నేరుపు—నేర్పు, బోటితనము, (మి) జాణతనము. (తె.)-జాణతనము అనికొందఱు); 2ः చూ, సిద్ధాంతము 1.

సమర్థమగు, మి.అ.క్రి.చాలియుండు,అగు-అవు-ఔ-అగుదెంచు.

సమర్థము, సం. విణ. 1. అన్వయయోగ్యమైన యర్థముగలది. ఉష్ణముఃచోషముఃయోగ్యము, 2. హితమయినదిఃచోషము, హితము. (తె.)—ఇతము, బాగు (చూ, స్నేహము. 1.); 3. సమర్థమైనదిఃఉష్ణము, చోషము, యోగ్యము. (తె.)—బిరుదు, వటారి—వఠారి.

సమర్థించుఃసం. స. క్రి. పట్టినది తగినట్టునెఱవేర్చుఃచూ, సిద్ధినొందించు.

సమర్థుఁడగు, మి. స. క్రిఃతె)—గడిదేఱు.

సితాగురువు, సం. వి. ఉ. న. క్రధనకముః చూ, రాజార్హము.

సితాగ్రము, సం. వి. అ. న. 1. చెట్టుముల్లుః రూ-శితాగ్రము, కంటకము, ణ, తరునఖము, దళసూచి, ద్రునఖము, ద్రుమరము, పత్రసూచి, రాంకిలము. (తె.)— ములు—ముల్లు, వసి. తద్విః—ఁ. ముండ్లసమూహమునకు:— కాంటకము. (తె.)-ముండ్లగుంపు; ౨. (తె.)-ముండ్లదొంక; ౩. ముండ్లదుబ్బునకు:-(చూ, వెలుఁగు) కంటకాదిభారము. (తె.)— ఈడిక, ఊఁచ, ఎట్టము, కంప-క్రంప, తొడుగఱ-తొడుగట్టి, తొడుగు-తొడ్డు-తొడువు, ముండ్లమండ, ముడ్లకంచె, ముండ్లదుబ్బు, సుడుము (చూ, ప్రాచీనము, 1); ౪. వరిముల్లుకుః-కింశారువు, శూకము. (తె.)— వరిముల్లు; ౫. నీవారాతి శూకమునకు:-కంటకము. (తె)-ములు-ముల్లు, వసిః ౬. త్రాసుముల్లుకుః- చుంబకము. (తె.)- ములు-ముల్లు, మొల, వసి; ౭. ఏదుపందిముల్లుకుః— శలము, శలలము, శలవి. (తె.)-సెల, సొన; ౮. మునికోల చివరముల్లుకుః-(తె.)—సెల;౯. (తె.)-నూఁగు,నూఁగుడు,సద,సొన;౧౦.నూదిమొన.

సితాభము, సం. వి. అ. పుం. రూ—సితాభ్రము. కర్పూరముః చూ, సిరము. (1.)

సితాభ్రము, —పై.—

సితారు, వా. వి. రూ—చితారుః చూ, వీణ.

సితార్జకము, సం.వి.అ.పుం.తెల్లతొగసి*:చూ, హరిప్రియ.౩-౧.

సితావరము, సం. వి. అ. పుం. ఒకరకముకూర, కుకూరము; చూ, శాకము. 1.

సితుఁడు, సం.వి.అ.పుం. 1: చూ, శుక్రుఁడు; విణ. 2. తెల్లనివాఁడుః శ్వేతుఁడు. 2.

సితోసీరము, సం. వి. అ, పుం. వట్టివేరు*: చూ, నేవ్యము.

సిద్ధకిన్నెర, వై. వి.=సిద్ధకిన్నర. తంత్రీవాద్యముః చూ, వీణ.

సిద్ధాయము, వై. వి.=సిద్ధాయము. 1. వెచ్చపు సొమ్మునందు కూడఁబెట్టిన ధనముః చూ, హిరణ్యము. ౩; 2. కప్పముః చూ, సిస్తు. 1.

సిద్ధి, వా. వి. మంచిబలముగల సీగ్రోజాతివాఁడుః రూ-సిద్ధీ.

సిద్ధియ, వా. వి. బుంగవలె తోలుతోకుట్టినదిః రూ—సిద్దె. తద్వి.—ఁ. పెద్దసిద్దెకు. (సం.)—కుతుకు; ౨. సరకుతోనున్న చేతిసిద్దెకుః—బొణిగ; ౩. సిద్దెలజోడుకుః- (సం.)—సాగరము.

సిద్ధీ, వా. విః చూ, రూ-సిద్ధి.

సిద్దె, వా. విః చూ, రూ—సిద్ధియ.

సిద్ధకిన్నర, సం. వి. ఆ. స్త్రీ.=సిద్ధకిన్నెరః చూ, సిద్ధకిన్నెర.

సిద్ధజలము, సం.వి.అ.పుం. బియ్యపు కడుగుః చూ, శుక్తము1.

సిద్ధపఱచు, మి.అ.క్రి. ఆయిత్తముచేయుః చూ, సమకట్టు. ౩.

సిద్ధభైరవతంత్రము, అం: చూ, తంత్రములు.

సిద్ధమగు, మి. అ. క్రి. సన్నాహమగు. (సం.)-సంభీభవించు. (తె.)—అగు-అవు-ఔ-అగుదెంచు, అమరు, ఆయితపడు-ఆయిత్తపడు, చేరు, జితనుపడు, దాఁటుకట్టు, నడుముకట్టుకొను, పొదిగొను, ముంపుగొను, రచ్చగొను, సంతనకట్టు.

సిద్ధమన్నం పరిత్యజ్య భిక్షామటతి దుర్మతి, న్యా. సిద్ధాన్నమును విడిచి యవివేకి భిక్షమెత్తును. "భోజనానికి పోక పెంకు పుచ్చుకొని పులుసుకు పోయింది" అని తెలుఁగు సామెత.

సిద్ధము, సం. వి. అ పుం. 1: చూ, యోగములు. విణ. 2. ఆయిత్తమైనదిః ఆలాయము, ప్రస్తుతము. (తె.)— అమారు, అలవడుట, అలవాటు, ఆయితము-ఆయిత్తము, తయారు; 3. ఈడేఱినదిః— తటస్థము, నిర్వృత్తము, నిష్పన్నము, నిష్పాదితము, సార్థకము. (తె.)—బాగు. తద్వి.— ఁ. నిష్పాద్యము; ౨. ప్రభావ సిద్ధము; 4. ఎడతెగనిదిః చూ, సతతము 2; 5. వండఁబడినది; అం. 6: చూ, ఆసనములు.

సిద్ధములు, అం: చూ. సాధ్యములు. (మాటలతోఁ బుట్టిన సున్నలు సిద్ధములు ఉదా.—కలఁగి, మేఁక, కౌఁజు, తేఁటి, తోఁపు, సిద్ధఖండములు, అందము, ఇందు, కొండ, చుంచు, గొంతిమొదలగునవి సిద్ధపూర్ణములు): చూ, బిందువులు.

సిద్ధసింధు, సం. వి. ఉ. స్త్రీ. దేవగంగ: చూ, నది.

సిద్ధాంతము, సం. వి. అ. పుం. 1. స్థిరమైనపక్షముः ఉత్తరపక్షము, కృతాంతము, రాద్ధాంతము, సమయము, సమర్ధనము, సమాధి; 2. నవవిధజ్యోతిషగ్రంథములుः చూ, తంత్రము 6. సిద్ధాంత లక్షణము. అం: చూ, పూర్వవాదములు.

సిద్ధాంతి, సం. వి. న్.పుం 1. నవవిధ జ్యోతిష గ్రంథములను తెలిసినవాఁడుः చూ, సాంవత్సరుఁడు: 2. తత్వశాస్త్రమును తెలిసినవాఁడు.

సిద్ధాంతీకరించు, సం. స. క్రి. సిద్ధాంతముచేయు.

సిద్ధాయము, సం.వి.అ.పుం.=సిద్ధాయము. కప్పముఃచూ సిస్తు1.

సిద్ధార్థము, సం. వి. అ. పుం. తెల్లావలుః చూ, సర్షపము.

సిద్ధార్థి, అం: చూ, సంవత్సరములు.

సిద్ధార్థుఁడు, సం.వి.అ.పుం. శాక్యబుద్ధదేవుఁడు: చూ, సన్న్యాసి. ౧౪ (బుద్ధుఁడు).

సిద్ధాశ్రమము, అం: చూ, క్షేత్రములు.

సిద్ధాసనము, అం: చూ, ఆసనములు.

సిద్ధి సం. వి. ఇ. స్త్రీ. 1. అపవర్గము, ఉత్సవము, నిష్పత్తి, నిష్పాదనము, ప్రసాధనము (తె)-ఈడేఱుట, నెఱవేఱుట. తద్వి.—౧. సంసిద్ధిః చూ, స్వభావము; ౨: చూ, సిద్ధము; 2. బుద్ధియను గంధద్రవ్యము: చూ, రాజార్హము; ఆం. ౩: చూ, యోగములు; 4: చూ, అంగపంచకము.

సిద్ధించు, సం. అ. క్రి: తటస్థించు, నిష్పాదించు, ఫలించు. లాభించు. (తె)—అగు-అవు-ఔ-అగుదెంచు, అచ్చుపడు, అమరు, అలవడు, ఇరవొందు, ఈడేఱు, ఉరువడు, ఎక్కు-, ఏరుపడు—ఏర్పడు, ఒడఁగూడు, ఒనగూడు, కడముట్టు, కొనసాగు, చెల్లు, చేకుఱు-చేకూరు-చేకూఱు, చేకూడు, చేతవులు, చేపడు, చేరు, జతపడు. తలకూడు, తలపడు, తీరు-తీఱు, దాపరించు, దాపురమగు, దొరకు, దొరకొను, నివ్వటిలు-నివ్వటిల్లు, నెరయు-నెఱయు, నెఱవేఱు, నెఱిపడు, పట్టు, పన్ను, పొంకపడు, పొందికపడు, పొసఁగు, ప్రాఁబడు, బెరయు, మూరిఁబోవు, సను, సమకుఱు—సమకూఱు, సమకూడు, సమకొను (చూ, సంభవించు).

సిద్ధిత్రయము, అం: ప్రభావసిద్ధి, మంత్రసిద్ధి, ఉత్సాహసిద్ధి (శి).

సిద్ధినొందించు, మి. స. క్రి: (తె.)-ఈడేఱుచు, నెఱవేఱుచు-పూరగించు, సంభాళించు. (సం.)-పూరణించు, సమర్థించు, సాధించు.

సిద్ధియాలబ్రాహ్మణులు, అం: చూ, నేపాళదేశపు బ్రాహ్మణులు.

సిద్ధుఁడు, సం.వి అ. పుం. 1; చూ, సిద్ధులు. 2; 2. వ్యాసాది. తద్వి.—సిద్ధభేదములు:—శాలిహోత్రుఁడు.

సిద్ధులు, అం. 1. (అణిమాది సిద్ధులు. అష్టైశ్వర్యములు, ఐశ్వర్యమునఁగలుగు భేదములు):—౧. అణిమ=సూక్ష్మముగఁ జేయునది; ౨. మహిమ=(మహిమము) గొప్పగఁ జేయునది; ౩. గరిమ=(గరిమము) గురువుగ నొనర్చునది; ౪. లఘిమ=(లఘిమము)చుల్కఁగఁజేయునది; ౫.ప్రాప్తి=ఇష్టసిద్ధిఁ జేయునది; ౬. ప్రాకామ్యము=(పరీష్టి) నిర్విఘ్నముగ మనోరథ సంచారముఁ గాంచుట; ౭. ఈశత్వము=సర్వాతికాయికగల్గుట; ౮. వశిత్వము=ఇంద్రియములు వశమగుట (ఇట్టి యష్టైశ్వసిద్ధులొంది దత్తాత్రేయ కార్తవీర్యులు ప్రసిద్ధినొందిరి); 2:-౧. అదృశ్యము=చూచుచుండఁగానరాకుండుట; ౨. పరకాయ ప్రవేశము=ఒక శరీరమునుండి వేఱొక నిర్జీవ శరీరమున జీవునిఁ బ్రవేశింపఁజేయుట; ౩. ఆకాశగమనము=ఆకసమునఁ దిరుగుట; మఱియు. ౪. మజ్జనము, అనులేపనము, మాల్యము, వస్త్రము, ఆభరణము(ం);౫ (విశ్వావసుప్రభృతులు): చూ, దేవతాభేదము.

సిధ్మము, సం. వి. న్. న. రూ-సిధ్మ. 1.=సిబ్బియము—సిబ్బెము: చూ, శోఫ. తద్వి.—ముఖసిధ్మమునకు. (తె.)—మంగు-మంగుడు-మాఁగు.

సిధ్మల, సం. వి. ఆ. స్త్రీ. 1. ఉప్పుఁజేఁప: చూ, మత్స్యము.1; వీణ. 2: చూ, సిధ్మము. 2.

సిధ్మలుఁడు, సం. వీణ సిబ్బెముగలవాఁడు:—కీలాసి.

సిధ్యము, సం.వి.అ.న.(రూ-సిద్ధము)పుష్యమి:చూ,రిక్క.1-ఁ.

సిద్రకారణము, సం.వి అ.న. దేవోద్యానము: చూ, వనము. 2.

సిద్రకి, సం. వి. ఈ. స్త్రీ. లింగపొట్ల*: చూ, పొట్ల. 1—౪. తద్వి.— ౧. కొమ్మపొట్లకు:—యవీయసి; ౨. పొట్లకువారము*.

సినీవాలి, సం. వి. ఈ. స్త్రీ. 1. చంద్రకళ కానవచ్చెడి యమావాస్య: చూ, సూర్యేందు సంగమము; 2: చూ, పార్వతి.

సిపాయి,వా.వి.మానిసి కాలిబంటు,భటుఁడు: చూ,హంవీరుఁడు 2.

సిపారసు, వా. వి. 1. యోగ్యతాపత్రిక; 2. యోగ్యతావచనము.

సిప్రుఁడు, సం. వి అ. పుం. చంద్రుఁడు: చూ, హిమాంశువు.

సిబ్బంది, వా. వి. సైన్యము: చూ, సేన. 1.

సిబ్బి, దే. వి. 1. ఇత్తడి మట్టి లోనగువాని మూఁకుడు: చూ, పాత్రము.6.2: చూ, పల్లిక:3 తక్కెడసిబ్బి:చూ, న్యోనము,

సిబ్బితి, దే. వి. రూ—సిబ్బెత: చూ, సిగ్గు

సిబ్బితికత్తె, ద్వ. వీణ. సిగ్గుగలఆఁడుది: చూ, స్త్రీ.

సిబ్బితికాఁడు, దే. వీణ: చూ, హ్రీమంతుఁడు. కళా. 4, ఆ. 66.

సిబ్బిపల్లిక, వా. వి. మూతివెడల్పుగల చిన్నగంప, చూ, సజ్జి

సిబ్బిమనిమెకము, వా. వి: చూ, హస్తి.

సిబ్బియము, వై. వి.=సిధ్మ. రూ—సిబ్బెము: చూ, శోఫ.

సిబ్బెము, —వై.—

సిభాండి, సం. వి. ఆ.స్త్రీ.(మి)అగ్నిమేది. (తె.)-అగ్గిమేది*.

సిర, సం. వి. ఆ. స్త్రీ. 1: రూ—శిర, తంత్రి, త్రిపుటము. ధమని, నాడి. (తె)-నరము, నారి. తద్విశేషములు:—౧. (తె.)— పాలచేర్లు; ౨. (తె)— బీరనరము-బీఅనరము; ౩. పెడతల నరమునకు:— మన్య. (తె)-మన్న-మన్ని: ౪.సన్నపునరమునకు:-స్నస,వస్నస,వహారువు,స్నాయువు: 2. ఈనె, శిర: చూ, శాకము. 1—౧౦.

సిరంగఁడు, వై. వి. = శ్రీరంగ: చూ, శ్రీరంగఁడు.

సిరంగము, వై వి. = శ్రీరంగ: చూ, శ్రీరంగము.

సిరకా, వా. వి. పులిమెట్టు: చూ, శుక్తము. 1.

సిరదము, వా. వి: చూ, చీనము.

సిరము, సం. వి. అ. పుం. 1. పిప్పలికట్టె: చూ, శౌండి (పిప్పలి. 1); వీణ. 2. చల్లనిది. విక్ర. 4, ఆ. 162: చూ, హిమము. 3: వై. వి. (1)=శిరస్సు. తల. వసు. 3. ఆ. 149: చూ, శిరము. 1; (2.) కపురము-కప్పురము-కర్పరము, గంబుర-గంపురా—గంబురము—గంబురా—గంబూర—గంబూరము. చలియిసుక, నెల. (సం.)-ఇందునామము, ఇందువు, ఓషధీశము, కపిళ్యంగము, కల్పకము, కర్పూరము. కారమిహిక, కుముదబాంధవము, గ్లౌ, ఘనరసము,ఘనసారము, చంద్రభస్మము, చంద్రసంజ్ఞము, చంద్రాహ్వము, నిశాపతి, భూతికము—భూతీకము, రసకర్పూరము, రేణుసారము, విధువు, వేధకము, సితాభము—సీతాభ్రము, సోమము,

హిమవాలుక, హిమాహ్వయము. తద్వి:- ౧.నెలవత్తి,పచ్చ కప్పురము; ౨. హారతికప్పురము. (సం.)—అంబుజము.

సిరసు, వై. వి.=శిరస్సు. రూ—సిరము; చూ, శిరము. 1.

సిరస్తాదారు, వా. వి. 1. తలయందు పూచీనిపెట్టుకొని మోయువాఁడు; 2. లెక్కలుపరీక్షించెడి యధికారి; 3. పూచీదారు.

సిరా, వా. వి. కలముతో కాగితములోనగువాని పైవ్రాయు ద్రవపదార్థము, అంజనము: తద్వి:— ఊదాసిరా. (పలురంగుల సిరాలుకలవు.)

సిరాజి, దే. వి. 1. కలధౌతవస్త్రము. ఆం, భా. ద్వి. 155: చూ, వస్త్రము; 2. ప్రవాళము: చూ, రత్నములు; 3. ఒకానొక దేశము: రూ-సిరాజి: చూ, సీమ (1) (దేశములు); విణ. 4. శ్రేష్ఠమైనది: చూ, శ్రైష్ఠ్యము.

సిరాజీ, దే. వి. 1: చూ, రూ—సిరాజి. 3; విణ. 2: చూ, రూ-సిరాజి. 4; 3. సంపూర్ణమగు నాణెముకలది.

సిరాణము, దే. వి. ఆయుధవిశేషము. ఉ. హరి. 4, ఆ. 212: చూ, బాణము. 1.

సిరి, వై. వి. 1.=శ్రీ: చూ, లక్ష్మి; 2.=శ్రీ: చూ, సంపత్తి. 1; 3. శోభ: చూ, వెలుతురు. 1; వా. 4. పీఠబడియందు ముందువచ్చివవారికి చెప్పెడుగురుతు. (రెండవవాని గురుతు చుక్క, మూఁడవవాని గుఱుతుదెబ్బ. మొ.)

సిరికమ్మి, వా. వి: చూ, లచ్చికమ్మి.

సిరిగంధము, వై. వి. 1.=శ్రీగంధ. చందనము. కళా. 6, ఆ. 252: చూ, వాసన. 1; 2. శ్రీచందన వృక్షము*. వసు. 3, ఆ. 149: చూ, సుగంధము.

సిరిగట్టు, వై. వి.=శ్రీఘట్ట: చూ, శ్రీశైలము.

సిరిచూలి, ద్వ. వి. శ్రీపుత్రుఁడు: చూ, మన్మథుఁడు.

సిరిపిల్ల, —వై.— వేం. ఆం. 8.

సిరిమంతుఁడు, వై. విణ. = శ్రీమాన్. శ్రీమంతుఁడు, భాగ్యవంతుఁడు: చూ, సంపన్నుఁడు.

సిరిరామోఁకాలొడ్డనేల, లో. సంపదవచ్చునపుడడ్డినను రాకమానదు. "ఉదా:—సిరిరామోఁకాలొడ్డనేల ? మనపాలిటి పుణ్యస్వరూపంబు సన్నిహితంబయి నట్లీతని ప్రాపుదొరకినది" (నీతిచంద్రిక—విగ్రహము.)

సిరివరుఁడు, వై. వి.=శ్రీవర: చూ, విష్ణువు. 1.

సిరిసింగణావత్తి, ద్వ. వి. రూ-సిరిసింగణాలవత్తి: చూ, బాలక్రీడ. ఇందులఆటలలోని త్రొక్కుడుబిళ్ళ ఆటనుగుఱించినకథ:—

ఇందుఁగలగళ్లు ౯-౧. వేదవేదాంగ వేదాంత పురాణేతిహాస చౌషష్టి కలాదులైన సకలవిధమహోన్నతోత్తమవిద్యలను తొలి; ౨, తద్విద్యాసంపూర్ణ పరిశ్రమ ఫలభూత వినయ సౌశీల్యాది గుణగణము మలి; ౩. సద్గుణవిశేష సంజనితేష్టా, పూర్తి, శాంతి, పౌష్టిక నామస్వపర సర్వమంగళ ప్రధాన సత్కర్మానుష్ఠానము మంగళము; ౪. తదనుష్ఠాన జనిత మహామాహాత్మ్యకారణ, సకలప్రాణిహృదయోద్గత, సుఖానందు హేతుసత్పాత్రత గుప్పచ్చి; ౫. తత్పావనపాత్రత్వాయాచిత, సంప్రాప్తధనధాన్యకారణ భార్యాపుత్ర గృహారామ కేదార రాజాశ్రయాతి రూపక ప్రమాదహేతు సంసారము కిరుకు; ౬. తత్సంసార యాతనానుభవ సంభవా శాశ్వతతుచ్ఛ సుఖత్యాగనామక వైరాగ్యము చిన్నన్న; ౭. తద్విరక్తిజాత పరబ్రహ్మజ్ఞానము పెద్దన్న; ౮. తత్సుజ్ఞాన కృతభక్తి ధాన్యమిళితద్వైత భావస్ఫుట నిశ్చలసమాధి కొండ; ౯. తదమనస్కసమాధి సంప్రాప్త నిస్సీమ ప్రదేశము సాయుజ్యనామకమైన కోరొభాయి. జీవుఁడు తుచ్ఛ నవద్వారములలో సంచరించి మొదటి ప్రకృతిలో నెట్లు నటించెనో అట్లే పంచాశ్రమ రూపములగు నీయుత్తమ నవద్వారముల సంచరించి ప్రకృతిమహాదూరప్రణవ స్వరూపుఁడు గావలెనని భావధ్వని. రాకపోకలలో సర్వదామనస్సు (బిళ్ల) సందులలో చిక్కుకొనకూడదు. కల్పాంత పునస్సృష్టి వేళలో ధన సంసారమగు కిరుకు, జన్మపరంపరా హేతు కర్మకాండమైన మంగళము. వీనిరెంటి వాసనలలోను బడఁగూడదు. ఒంటికాలియాట, అతిపరిశ్రమ, నిరువమాన నిశ్చలత్వ శ్రద్ధాహేతువేగదా ? (వైకుంఠపాళీయందెంతో విశేషార్థముగలదు. ఇత్యాది) దాగుడుమూతల ఆటయు ఇట్టిదే.

—♦ వర్తుల బాలఖేలనము. ♦—

౧. సత్వము. ఆటాడెడు పురుషుఁడు, స్థూలదేహధారియగు జీవుఁడు; ౨ రజస్సు. అతనిచేతిలోనిబిళ్ళమనస్సు; ౩ తమస్సు. అతఁడు మొదటనిల్చినచోటు. మాయామయప్రకృతి నామక నిస్సీమ విశాలప్రపంచము. ఈ మూఁడును ఖేలనసాధక ప్రధానపస్తుత్రయము సకలప్రధాన గుణత్రయ స్వరూపము.

—♦ స్త్రీపక్ష భావవిమర్శ. ♦—

౧. సకలగుణప్రవర్తన బీజమగు తల్లితొలి; ౨. తదభివృద్ధికారకుఁడైన తండ్రిమలి; సర్వమంగళ మనుకొనంబడుపెండ్లి మంగళము; ౪. తత్పతిక్షేమకారణ, సుఖానందప్రద బాల్యవ్రత మహోత్సవాదికము గుప్పచ్చి ౫. తదనంతర నిరంతరకష్ట సుఖ మిళిత సంసారముకిరుకు; ౬—౭.తత్సంసారసుఖ సుసాధనాభరణ, పరికర, ప్రసవ; సహాయ స్నుషాదానాదిప్రద సోదరద్వయము చిన్నన్న పెద్దన్నలు; ౮. తత్సోదర సహాయముచే సంసారభారము తేలికకాఁగా వార్ధకమందు సావకాశముగాఁజేయు,పతిభక్తి, పరిచర్యా, ఘనవ్రతానుష్ఠాన తీర్థయాత్రాది సత్కర్మానుష్ఠానముకొండ; ౯. తత్పాతివ్రత్య,పత్యాజ్ఞా చరితయాత్రాది ఫలరూపక స్వర్గలోకము కోరొభాయి.(స్త్రీకి పురుషజన్మమెత్తనిదే మోక్షము లేదనికొందరందురు. అట్టి స్వర్గస్థిత పుణ్యస్త్రీపురుషుఁడైపుట్టుటకు క్రిందికిదిగునప్పుడును

"బ్రహ్మచర్యాదేవ ప్రవ్రజేత్త"ను బృహదారణ్యవాక్య
ముచే పూర్వకాలంబున బ్రహ్మచారిణులుగా నుండి పోవు
స్త్రీలకు నీవిధిచెల్లెడిది.పశ్చిమదేశములం దిప్పుడునుగలదు.)
కిందికి దిగునప్పుడు కష్టతరసంసారమగు కిరుకులోను, బంధ
కమగు మంగళములోను,సంధులలోను మగవానివలె మనస్సు
(బిళ్ల) నకు వాసన తగులనీయఁగూడదని ముఖ్యభావధ్వని.
(బాలక్రీడ-బాలికాక్రీడ అనుశబ్దములకుసంబంధించినయాటల
న్నియు నొక్కొక్కకథనుఅనుసరించియేర్పడినవైయున్నవి.
మచ్చునకు ఈ శ్లోకుడుబిళ్ళనుగుఱించిన కథయొక్కటి
మాత్రము వివరింపఁబడినది.)

సిరిసింగణాలవత్తి, ద్వ. వి.—పై.—

సిల, వా. వి. రూ-నెల. నీరుపట్టుతావు: చూ, నెల. 9.

సిలము, సం. వి. అ. నః చూ, రూ-శిలము.

సిలాజితు, వై. వి.=శిలాజితువు: రూ-సిలాజిత్తు. (సం) అగజము, అర్థ్యము, ఆశ్మజము, కారుజము, గిరిజము, గైరేయము, శిలాజతువు, (ఇదియొక అంగడిమందుదినుసు).

సిలాజిత్తు, —పై.—

సిలుగు, దే. వి. 1. ఉపద్రవము. హరి. ఉ. 9, ఆ. 47: చూ, విపత్తు; 2. అశుభము. ఆం, భా. ప్ర. 99: చూ, హాని.2;

సిలువ, దే. వి. క్రీస్తునుబంధించి వధించిన కొట్టు.

సిల్లము, సం. వి. అ. పుం=చిల్ల. చిల్లమడ్డి: చూ, రాజార్హము. 1—ం (సల్లకి.)

సివఁగి, దే. వి. రూ-చివఁగి-సివ్వఁగి-చివ్వంగి-చివ్వఁగి, మెక ములతిండి. (సం.) తరక్షువు, మృగాజీవము; 2. సివఁగివలె నుండుటచే కుక్కకియ్యఁబడినపేరు. స్వా. 4, ఆ: (సం.) పూత్యండము. (తె.) కస్తురి-కస్తూరి; గబ్బి; చిటికాఁడు; చిటిలింగఁడు; చెంగలువ; జెట్టి; పులియఁడు; పోతురాజు; బూచిగాఁడు; బూతనాదుఁడు; మల్లెలగుది; రాహుత్తి; వెండి గుండు; వేఁటకుక్క; సాళ్వఁడు; సింగాణి-సింగిణి-సింగిణీ; (సం.) విస్వక్సేనుడు. మొ. (చూ, శునకము.)

సివము, వై. వి=శివ:రూ-సిగము. (సం.) శివము. తద్వి.—చూ, సంబరము.

సివముఎత్తు, వా. అ. క్రి. దేవతావేశమగు, రూ—సివమెత్తు: చూ, పూను 4.

సివమెత్తు, —పై.—

సివసివా, వా. (అవ్య) నేనేమియెఱుఁగ ననుట.

సివా, వా. అవ్య. రూ-సివాయి. తప్ప, కాక. (సం.) వినా.

సివారు, వా. వి. మవుంజె-మౌంజె. గ్రామమునకు చేరియుండెడి చిన్నఊరు. (కరపసివారు పేపకాయలపాలెము.)

సివిలు, వా. విణ. ఆస్తినిగుఱించినది.

సివ్వఁగి, దే. వి: చూ, రూ-సివఁగి.

సిసలు, వా. వి. తిరము: చూ, స్థిరము.

సిసువరకము, వై. వి=ఋక్షూషః చూ, సేవ. 1. (1)

సిసువు, వై. వి=శిశు. బిడ్డ: చూ, శిశువు.

సిసువుఁడు, వై. వి.=శిష్యః చూ, శిష్యుఁడు.

సిసృక్ష, సం. వి. ఆ. స్త్రీ. సృజింపనిచ్ఛ: చూ, వాంఛ.

సిసృక్షువు, సం.విణ.(ఉ)సృజింపనిచ్ఛగలవాఁడు: చూ,సిసృప్సువు.

సిసృప్స, సం. వి. ఆ. స్త్రీ. పోవనిచ్ఛ: చూ, వాంఛ.

సిసృప్సువు,సం.విణ.(ఉ.)పోవనిచ్ఛగలవాఁడు:(చూ,వాంఛితుఁడు)

సిస్తు, దే. విణ: అప్పన-అప్పనము, అరి, ఆడికోలు, ఒప్పన-ఒప్పనము, కప్పము, కూలి, కోరు, తీరువ, పంగము,పంజి, పగిడి-పగిది, పడుగు, పన్ను,పలచము, బడి, బెగద, బెడిగ-బేడిగ-బేడిక, వరి, సియద్దాము, హాసీలు. (సం.) అయము-ఆయము, ఆమిషము, కరము, పణము, బలి, భాగధేయము శిస్తు, షడ్భాగము, సిద్ధాయము తద్వి.—ం. జమీందారు ప్రభుత్వమువారికి కట్టెడుపన్ను. (వా.) పేష్కసు; ఎ. నేల యొడయుని ధాన్యభాగము.— మేఁడికోరు, మేఁడిపాలు: ఇ. సేద్యకాఁపు ధాన్యభాగము.— మేఁడికోరు, మేఁడిపాలు; ఈ. రాజుల దర్శనపుకానుక.—చేకానుక, చేదర్శనము, దరిసెనము-దర్శెనము. (సం.) దర్శనము;ఉ, రహస్యముగానిచ్చులంచము.- (సం.) అంతస్థ; ఊ. కాలరి-కాళారి, దారిపన్ను ఋ. నైవేద్యమునకు.—చూ, సమర్పణము; ౠ: అనుపు, దాణము,సుంకము.(సం.)గుణము,శుల్కము; ఌ:విరళము-విరాళము;ఎం గ్రామసేవకులజీతములపైపన్ను.-లవాజమా; ఏం. శవముపైపన్ను.— బూడిదపన్ను; ఏఎ. సాయరు; ఏఇ.కన్యాశుల్కము: చూ, శుల్కము; ఏఈ. వరశుల్కము; (ఏఉ. వ్యవసాయపు నీటిపన్నులు ఆవిధములు:—(ఏ) హస్తప్రవర్తిమ=చేతిశ్రమచే నీరుపాఱించుకృషికి 1/5వ వంతుపన్ను; (ఎ) స్కంధప్రవర్తిమ=ఎడ్లసాయముచే నీరుపాఱించుకృషికి 1/4వ వంతుపన్ను; (ఇ) స్రోతయంత్రప్రవర్తిమ=వాయుయంత్రాదికముచే నీరు పాఱించుకృషికి 1/3వ వంతుపన్ను; (ఈ) వాతప్రవర్తిమ = "శ్లో. వాతప్రవృత్తిమనందిని వంధాయతన, తటాక, కేదారారామ షండవాపానాం, సస్యపణ భాగోత్తరిక మన్యస్యేవా యధోప కారం దద్యుఃు. (చాణక్య నర్థశాస్త్రము 3వ భాగము.) నదులు చెఱువులు వీట్లవలని క్రిందిపంటలు ఇ లేక ఆవ వంతుపన్ను; ఏఋ. వ్యాపారపుపన్నులు:- (ఏ) శుల్కము=వ్యాపారసుంకము; (ఎ)వర్తిని=మార్గసుంకము; (ఇ) గుల్మదేయము=నైనికసుంకము; (ఈ) భాగము=దిగుమతి వస్తుసుంకము. మొదలగునవి; ఏఋ. పన్నులేనిది; ఉంబళి; 2. అందము: చూ. సౌందర్యము; వా. శి=శస్త. ప్రశస్తము: చూ, సంభావన. 3.

సిహల్లిక, సం. వి. ఆ. స్త్రీ. విపాదిక: చూ, సితము. 1.

సిహ్లకము, సం. వి. అ. నః చూ, సిల్లము.

సిహ్లకి, సం. వి. ఈ. స్త్రీ. —పై.—

సిహ్లభూమిక, సం. వి. ఆ. స్త్రీ. —పై.—

సిహ్లము, సం. వి. అ. న. —పై.—

సిళ్ళు, దే. వి. బ. (భార. ఆర. 6, ఆ. 175): రూ—సిడులు, ఆరెగోల, బరి, బరిగోల, ముద్దిఁకె, మునికోల, ములకాల కట్ట-ములుకోల-ముల్లకోల,వరియ సాటి (సం.)-తోత్రము, తోదనము, ప్రతోదము, ప్రాజనము. తద్వి.—ం. నెలగోల; ఎ. కొరడా. (చూ, బాణము. 1—ఆ).

సీ

సీ. వై. వి=శ్రీ. సిరి. 1: చూ, సంపత్తి; 2. లచ్చి: చూ, హీర. 2. (లక్ష్మి. 1.)

సీకాయ, వై.వి. = శిఖఫల. (దే. ఆని శ. ర.): శిఖాఫలము.

సీకాయచెట్టు, వా. వి: చూ, సిగ. 1. ఆం, భా. ద్వి. 70.

సీకారి, వై వి (య. 4, ఆ. 12). గాణ, గాణుఁడు, పాటకాఁడు, పాటరి, బయకాఁడు, లయకాఁడు. (సం.)– కుశీలవుఁడు, గాత, గైరికుఁడు, గంధర్వులు, గాయకుఁడు, వర్ణాటుఁడు, (చూ, సుగుణములు.)

సీకు, వా. వి. సిక్కు, జబ్బు, వ్యాధి, రోగము.

సీత, సం. వి. ఆ. స్త్రీ. 1. శ్రీరాముని భార్య, శ్రీ మహాలక్ష్మి: మహీసుత, వైదేహి. (తె.)—మన్నుకానుపు: చూ, భార్య. 1–౬ం; 2. అనంత, భూమిజ, రూ–శీత. (తె.)—వరజు. చాలు, నాఁగటిచాలు: చూ, భూమి; 3. గంగ: చూ, ప్రహాదిని. 2 (నది); అం. 4: చూ, కన్యకలు.

సీతపుట్టుటలంకచేటుకే, లో. ఒకకులముగాని, ఒకసంఘముగాని ఎవనిమూలమునైన పాడగుచుండుట చూచినపుడు వాడెదరు.

సీతభేది, దే. వి. ఆమవిరేచనము: చూ, రోగము. 1.

సీతాకోకచిలుక, దే. వి. చిత్రవర్ణముగలిగి చేటలవలెనుండు పెద్ద పెక్కులుగల యొక పురుగు: చూ, సస్యసంహారి (పురుగు.)

సీతాపతి, సం. వి. ఇ. పుం. 1. సీతాదేవిమగఁడు: చూ, శ్రీరాముఁడు; 2: చూ, విష్ణువు. 1.

సీతాఫలము, నం.వి.అ పుం.1.సీతాఫలపుపండు;2.సీతాఫలపుచెట్టు.

సీతాభోగములు, సం. వి. అ. పుం. శాలిధాన్యము: చూ, ధాన్యము.

సీతి, వై. వి = శీతమ్. రూ- సీతు–సీతువు. 1: చూ, శైత్యము; 2. చలికాలము: చూ, శీతకము.

సీతు, వై. వి.=శీతమ్.—వై.—

సీతువు, —వై.—

సీతోసీరము, సం. వి. అ. పుం. పట్టిపేరు*: చూ, నేవ్యము.1.

సీత్కారము, సం. వి. అ. న. చలిలోనగువానివలని బాధచేఁ గలిగెడుధ్వని: చూ, స్వరము. 2.

సీత్కృతి, అం: చూ, రతిధ్వనులు.

సీధ్యము, సం. విణ. ఒకసారిదున్నినది (నేల), హల్య: చూ, హరిప్రియ 2 (భూమి. 1–౯౮.)

సీదరపుఁబెద్ద, వై. వి. శేషఫణి. ఆం. భా. ప్ర. 147: చూ, సర్పము. (రూ-సీద్రంపుఁబెద్ద.)

సీదరము, దే. వి. 1. రూ–సీద్రము, ఎద్దడి, నాదారు, నిప్పచ్చ-నిప్పచ్చరము, నెవ్వ, పంజె. పంజెతనము, పేదర్మి–పేదతిమి, పేదటికము, ప్రాయిఁడి, బీదతనము, లిగాడు, లేమి—లేమిడి—లేవడి, (సం) అకించనత, అకించనము (మము) అభాగ్యము, అర్భకము, ఱూ, దరిద్రము, దుర్గతి; వై. వి. 2. రూ — సీద్రము = శ్రీధర, విషధారి: చూ, సర్పము; 3. (వసు. 1, ఆ. 97): రూ–సీద్రము- కుపసము (కుప్పసము)–కుబుసము–కూసము, పొర, పోరువ. (సం) అహిరూపధృతు, కంచుకము, కింశుకము, నిర్మోకము.

సీదరంపుఁబెద్ద, వై. వి: చూ, రూ–సీదరపుఁబెద్ద.

సీదా, వా. విణ: చూ, పూరా. "బాకీసీదాకు."

సీద్రంపుఁబెద్ద, వై. వి: చూ, రూ—సీదరపుఁబెద్ద.

సీద్రము, దే. వి: చూ, రూ—సీదరము. 1–2–3.

సీధుపుష్పి, సం. వి. ఈ, స్త్రీ: చూ, ధాతకి*: చూ, సుభిక్ష.

సీధువు, సం. వి. ఉ. పుం: చూ, రూ—శీధువు. 2.

సీనా, వా. వి. మెత్తనిపంచదార: చూ, శర్కర. 1.

సీను, వా. వి. నాటకాదులలో ముందువేయుతెర. (ఇది పలు రంగులతో వేయఁబడినబొమ్మలతో నొప్పుచుండును): చూ, వస్త్రము.

సీపి, వా. వి. ముత్యపుఁజిప్ప: చూ, సంకు. 1.

సీమ, సం.వి.ఆ.స్త్రీ. 1.ఎల్ల. రూ–సీమము:అంతకము, అంతము, అవసానము, అణి–ఆణి, అవధి, ఆఘాటము, ఆఘాతము, ఆయత్తి, ఇర, ఋళము, కరి, కాదంబరము, కాష్ఠ, పరిచ్ఛేదము, ప్రమాణము, ప్రాంతరము, మర్యాద, మిర, వేల, వ్యవధి, సంధ్య. (తె.)—అంతకము, ఎల్ల, ఏపిరి, కరి, కాఁడిగట్టు, గడి, గురుసు, గుఱుతు, దరి, పులిమేర—పొలిమెర—పొలిమేర, మందడి, మందల, మేర, రీతి, వఱు, సరుడు—సరుదు, సరిహద్దు, హద్దు. తద్వి –ం. దేశసీమ, గ్రామసీమ, క్షేత్రసీమ, గృహసీమ అని సీమచతుర్విధము. అది అయిదు విధములైన చిహ్నములు గలది. (ం) ధ్వజిని (వృక్షములలోనగునవిచిహ్నములుగాగలది); (ఆ)మత్స్యిని (తటాకాదిజలస్థానము చిహ్నముగా గలది); (ఇ) నైధాని (తుషారాంగాది విధానము చిహ్నముగాగలది); (ఈ) భయవర్జిత (అభిజ్ఞానముకొఱకు అర్థి ప్రత్యర్థులేర్పఱచిన చిహ్నము); (ఉ) రాజశాసనవీత (రాజుస్వేచ్ఛచే నిర్మించిన చిహ్నముగలది); వా. 2 దేశము; చూ, సీమ. (1) చూ, దేశములు); (చూ, సీమ 1 అని చూపఁబడినచోట్ల "దేశములు" అనుదానికి సంబంధించినవానికి "చూ, సీమ (1)"); 3. పెడదల: చూ, శిరము. 1; 4. వరిమడి: చూ భూమి. 1: దే. వి. (1). దేశము: చూ; దేశములు. తద్వి.—ం. పట్టణమునకు.— (సం) నిగమము, పత్తనము, పుటభేదనము, పురి, స్థానీయము; ఆ. ఊరునకు.—పలియ—పాలియము. (సం) గ్రామము, నివసధము, నివృత్తు—నీవృత్తు, పల్లి, పరివసధము, ప్రతివసధము, సంవసధము; ఇ. దేశమునకు-నేల. (సం) నివృత్తు —నీవృత్తు; ఈ. చిన్నపట్టణమునకు.–పాళియము-పాశెము; ఉ. పాశెగాని పట్టణమునకు.-(తె.)-పాళియము—పాశెము—పాశెముపట్టు; ఊ. పాటలీపుత్రమునకు.—పట్టణము; ఋ. చిన్నఊరునకు.–వలస; ౯. ఉపగ్రామముల గుంపునకు.–పాయకట్టు. (సం.)–విషయము; ౯. కుబేరునిపట్టణమునకు.—(సం) వస్వోకసార. ప్రభ; ౧౦. అమరావతీ పట్టణమునకు.— (సం) వస్వోకసార: ౧౧. సూర్యుని పట్టణమునకు.—వివస్వతి; ౧౨. కరవాక పట్టణమునకు.—రేవు (రేవాడు); ౧౩. రావణుని పట్టణమునకు:-లంక; ౧౪ ఒకానొక పట్టణమునకు:-మువ్వ-మూవ;

౧౫. దక్షిణకాశీయను పుణ్యక్షేత్రమునకు:— రామేశ్వరము. (కోటిఫలి యనియు కొందఱు.) (చూ, క్షేత్రములు) ౧౬. వైడూర్యపుమణిపుట్టెడి దేశమునకు:— విడూరము — విదూరము; ౧౭. జమీలోనిభాగమునకు:— పరగణా; ౧౮. శూన్యగ్రామమునకు.-పాడు; ౧౯. పూరీపట్టణమునకు.-పూరి—పూరీ; ౨౦. నగరమునకు: — పెట—పేఁట; ౨౧. కాంచీపట్టణమునకు.— పెరుమాకోయిల; ౨౨. శరావతీ ప్రాంత్యదేశమునకు.—(సం) ప్రాచ్యము; ౨౩. యమపురమునకు. — (సం) ప్రేతపురము; ౨౪ మక్కాపట్టణమునకు :— మక్కా; ౨౫. భారతవర్షపు నడిమిదేశమునకు :— (సం.) — మధ్యదేశము. మధ్యమము; ౨౬, చండాలవాటికకు:-మాలపల్లె. వెలివాడ; ౨౭. తురకదేశమునకు:- (సం.)- మ్లేచ్ఛదేశము. (అరబ్బి-అజ్మ్) ౨౮, బురదగల దేశమునకు:-(సం.)- పంకిలము; ౨౯. కొన్ని దేశములు:- (సం.)—పుళిందము; నిషధము, సహ్యము, ఖరసాణము, విదేహము, వీరకము, సురాష్ట్రజము, సుహ్మ. ఇత్యాది (తెనుఁగున వాడఁబడు దేశములు):-(తె.)-వెలనాడు-వెల్నాడు; (తె.)— వేఁగి. (తె.)— సిరాజి—సిరాజీ; (తె.)— సూతిని; ౩౦. వంగదేశమునకు:- (సం.)- పుంత్రము; ౩౧, పఠానుల దేశమునకు:-(సం.)- యవనము; ౩౨. రాజ్యమునందు కొంతభాగమునకు:— వంటియము-వంతెము, వణితము, తాలూకా, పరగణా; ౩౩. రాజునకులోఁబడినదేశము: రాజ్యము; ౩౪. రాజుగలది (దేశము): (విణ) రాజవంతము; ౩౫. మంచి రాజులుగలది(దేశము):- (విణ) రాజన్వంతము; ౩౬. కాశీపట్టణము:- వెనుమసనము; ౩౭.వరుణునిపట్టణము:- సుఖ. (చూ, దేశములు); ౩౮. పరదేశమునకు:— అరబ్బి—అజ్మ్; ౩౯. అజమీరు దేశమునకు:— అజమారము, అజమీఢము; (2) ప్రదేశము: చూ, స్థానము.1; (3) ఇంగ్లండు రాజ్యము. పంచ, వా. 4, ఆ. 8: చూ, దేశములు.

సీమంతమండనము, సం. వి. అ. న: చూ. వహ్నిశిఖము. 1.

సీమంతము, సం. వి. అ. పుం. 1. పాపట: చూ, నేస. 3; 2. సీమంతోన్నయనము. (తె)— పువ్వులముడుపు-పూలముడుపు (చూ, కర్మములు.)

సీమంతిని, సం వి. ఈ (స్త్రీ). ఆఁడుది: చూ, స్త్రీ.

సీమంతోన్నయము, సం. వి, అ. పుం: చూ, సీమంతము 2.

సీమఅగిసె, వా. వి. ఒకరకము అగిసె*: చూ, ఋకనాసము. 1. (రూ—సీమయగిసె.)

సీమకరక, వా. వి చిన్నరకముకరక*: చూ, హరీతకి.

సీమటపాకాయ, వా.వి.చిన్నరకముటపాకాయ:చూ, బాణసంచు.

సీమచేఁగుపండు, వా. వి: చూ, యాపిల్‌పండు.

సీమవంగ, వా.వి. టొమేటో*: చూ, వంగ.

సీమాటి, వై. వి.=శ్రీమతి, భాగ్యశాలియైన యాఁడుది, సౌభాగ్య [వతి: చూ, స్త్రీ.

సీమానిర్ణయము, అం: చూ, వివాదములు.

సీమావివాదము, అం: చూ, వ్యవహారములు.

సీరపాణి, సం.వి.ఇ పుం.బలరాముఁడు:చూ, హలాయుధుఁడు.

సీరము, సం. వి. అ. పుం. 1. నాఁగలి: చూ, లాంగలము; అం. 2: చూ, ఆసనములు.

సీరాముఁడు, వై. వి.=శ్రీరామ: చూ, శ్రీరాముఁడు.

సీరాముసేన, వై వి.=శ్రీరామసేనా.అపరిమితము(రామదండు) చూ, హేరాళము, (మి. అనికొందఱు.)

సీరాసనము, అం; చూ, ఆసనములు.

సీరి, సం. వి. న్. పుం: చూ, సీరపాణి.

సీల. వై.వి.శల్య.(దేశమనిశ,ర.)మేకు.రూ-చీల:చూ,శూలము.

సీలమండ, దే. వి. రూ—చీలమండ, గుత్తి, గుది, బొరుసు, మండ. (సం.)-కూర్పరము, గుడ్ఫము-గుడ్ఫము,గుల్ఫము-గుల్ఫము, ఘుంటకము—ఘుటము, ఘుటిక, చరణగ్రంధి. తద్వి:-సీలమండబుడిపికి:-)సం.)-ఘటి-ఘటిక.("చూహజ్జ")

సీలితము, వా. వి: చూ, సలితము. ఆం, భా. ద్వి. 228.

సీలు, వా. వి. 1. ముద్ర; 2. అచ్చుపోఁత; 3. తిరుగుట.

సీవనము, సం. వి. అ. న. 1; (బట్ట) కుట్టుట: చూ, స్యూతి. 1; వై. వి. (1)=నేవన (బట్ట) కుట్టుట: చూ, స్యూతి. 1.

సీవిరి, దే. వి. రూ-సీవురు. 1. ఆలవట్టము: చూ, సూరెపాను; 2. వింజామరము: చూ, సురఁటి; 3. కల్లు: చూ, సుర. 2.

సీసకము, సం. వి. అ. న: 1. సీసము, సత్తు: చూ, లోహము. 1; 2. శ్రీలము: చూ. శూలము. 3; వై. వి. (1) = శీర్షక. (దేశ్యమని శ. ర.) కిరీటము: గొగ్గి, చవుతు-చౌతు, జాప, టోపి-తోపి- తొప్పి, డెక్కి, తలకట్టు, తలపాగ, తుపారము, పాగ-పాగా, బొమికము-బొమ్మికము-బొమిడికము-బొమిడీకము-బొమ్మిడికము-బొమ్మిడీకము. (సం.)- ఉత్తంసము, ఉపభృత్తు, ఉష్ణీషము, కిరీటము, కోటీరము, గోలకము—గోళకము, చోలండుకము—చోలోండుకము, తిరీటము, బంధురము, మకుటము—ముకుటము, మౌళి, శిరస్కము, శిరస్త్రము, శీర్షకము. (చూ, వస్త్రము. 1—4ఆ.) తద్విశేషములు:-౧. తలపాగకు:-(సం.)-ఉష్ణీషము, చోలండుకము-చోలోండుకము, పరివేష్టనము, వేష్టనము, వ్యామము.(తె.)-తలకట్టు, తలచుట్టు, తలపాగ, పరివట్టము, పాగ—పాగా; ౨. గుండుపాగకు:—గుండుపాగ, నెట్టియము—నెట్టెము; ౩. టోపికి:-చవుతు-చౌతు, జాప, టోపి, డెక్కి, తుపారము, తొప్పి-తోపి, తలకట్టు, పాగ-పాగా. (సం.)— ఉష్ణీషము, చోలండుకము-చోలోండుకము, వేష్టనము; (2) మల్లబంధవిశేషము, (సీసము, సమసము-సమసీసము). ఉ, హరి 3, ఆ. 64: చూ, సమసీసము. (ఇదె విన్నాణములలోని సమసీసమని కొందఱు.)

సీసము, సం. వి. అ. న, 1. సత్తు: చూ, సీసకము. 1; అం. 2: చూ, లోహములు; అం. 3:చూ, వృత్తము.1.("ఇంద్రగణములు 6, సూర్యగణములు. 2. పరుసనే మొత్తము 8 గణములు. 4. గణము లొకదళము. 2 దళములందుయతి. అనఁగావేర్వేరు-3ల యొక్క 5-7ల యొక్క ప్రథమాక్షరములు మైత్రినందును. తుదను తేఁటగీతిగాని ఆటవెలఁదిగాని చేర్చవలెను. "శ్రీవిష్ణు, పాదాబ్జ, నేవకులెల్లరు సిద్ధులతోఁగూడి చెలఁగుచుంద్రు"); దే. వి. (1): చూ, సీసకము. (2): (2): చూ, వెట్టి; (3): చూ, రోషము. (బాలచంద్రోదయము.)

సీసా, వా. వి: గాజుబుడ్డి, గాజుకాయ, సీసాకాయ.
సీసాకాయ, వా. వి. —పై.—
సీసామూత, వా. వి. బిరడా.

సు

సు, సం. ఉప. 1. మంచి. మిక్కిలి అనునర్థమును తెలుపునది. (ఁ. సుఖము=ఇచట 'సు' అనునది ఖ శబ్దముతో సమసించి సౌఖ్యార్థము నిచ్చినది; ఁ. సుగమము=సుఖముగ అను నర్థముగలది; ఁ. సుగుణుఁడు=ఇచట గుణశబ్దతో సమసించి మేలైన యనునర్థము నిచ్చినది; ఁ. సురభము=ఇచటఁ దేలికయను నర్థముకలది; ఁ. సులోచనము=ఇచట మంచి యను నర్థముకలది ఇత్యాది.); అవ్య. 2: (చూ, బలవత్)
సుంకము, వై. వి.=శుల్కమ్. అప్పనము. 1. అమ్ముడు సరకులకుగాను దొరతనమువారికిచ్చెడుపన్ను (వృత్తియందు వికల్పముగ అంత్యవర్ణలోపము. ఉదా:=సుంకసరకు): చూ, సిస్తు. 1; 2. ప్రతిబంధము, అడ్డగింత: చూ, సంరోధము; 3. కన్యాశుల్కము. ఆం,పద.నర.103: చూ, శుల్కము.2.
సుంకరి, వై. వి.=శుల్కహారి (ద్వ. అని శ. ర.) అనుపరి, కేపరి, బిల్లకలక్టరు, సుంకరిఁడు-సుంకీఁడు. (సం.)— అకరికుఁడు, శాలికుఁడు, శుల్కహారి. శౌల్కికుఁడు. తద్వి:—లంచగొండి

సుంకరిమెట్టు, వా. వి. ఘట్టము, పన్నువుచ్చుకొను చావడి: చూ, సదనము. 1.
సుంకరీఁడు, ద్వ. వి. (సుంకరి + ఈఁడు): చూ, సుంకరి.
సుంకీఁడు, ద్వ. వి. (సుంకము + ఈఁడు)—పై.—
సుంకు, దే. వి. 1. సస్యకుసుమము, జొన్నలోనగువాని కంకి మీఁదిపూత: చూ, సస్యము. 1;2. పెండ్లియందుపల్లెరమునఁ బోసి వధూవరులమీఁద చెరుగు బియ్యము, రామా. 8. ఆ. 67: చూ, సేసఁబ్రాలు; వై. వి. 3. ప్రతిబంధము: చూ, సుంకము. 2.
సుంకేసలము, దే. వి. ఒకచెట్టు: చూ, వృషము.
సుంత, దే. విణ. ఇంచుక-ఇసుమంత: చూ, స్వల్పము,
సుందరకాండము, ఆం: చూ, కాండములు.
సుందరగాత్వము, ఆం: చూ, సుగుణములు.
సుందరము. వా. విణ. 1. రూప్యము: చూ, హృద్యము. 2; 2: చూ, సౌందర్యము.
సుందరి, సం. వి. ఈ. స్త్రీ. 1. చక్కనియాఁడుది: చూ, స్త్రీ; 2. ఆఁడుది: చూ, స్త్రీ; ఆం. 3: చూ, కంఠక్రియలు; 4: చూ, గ్రీవాభేదములు; అం. 5: చూ, వృత్తము. 1.("భ-భ-రస-వ. 9 యతి, 14వ ఛందస్సు").
సుందరుఁడు, సం. విణ. చక్కనివాఁడు: చూ, సౌందర్యవంతుఁడు.
సుందోపసుందన్యాయము, న్యా. సుందోపసుందులను రాక్షసులు తిలోత్తమయను నచ్చరకై తమలోదాము పోరాడుకొని యిరువురును మడిసిరి.
సుకందకము, సం. వి. అ. పుం. 1, నీరుల్లి*: అమృతోద్భూతము, అమృతనిర్గమము, అరుణపలాండువు, అవటము, కృమిఘ్నము, గుడాకేశము, పలండువు-పలాండువు, ముఖదూషణము, మృదుద్భూతము, యవనష్టము. (తె.) ఉల్లి ఉల్లిగడ్డ ఎఱ్ఱగడ్డ, ఎఱ్ఱయుల్లి, నీరుల్లి. తద్వి.—ఁ.(తె) తెల్లనీరుల్లి; అదుద్రుమము-దుర్గంధిమము, లతార్కము. (తె.) పచ్చనీరుల్లి; ఇ. వెల్లుల్లికి:—అరిష్టము, అసిగ్లౌడికము, ఉగ్రిగంధము, కటుకందము, కతిగ్లౌడువు, కృమిఘ్నము, కోలకందము, ఖపురము, గృంజినము, దీర్ఘదళము, మహాకందము, మహౌషధము, మ్లేచ్ఛకందము, రసోనకము, లశునము (లసునము), వీరసైన్యము. (తె.) ఉల్లి, తెల్లఉల్లి, తెల్లగడ్డ, వెల్లుల్లి*. ఈ. (తె.) అడవియుల్లి. ("ఉల్లిచేసినమేలు తల్లియైననుచేయదు" నీరుల్లిరసము కండ్లవ్యాధులు తగ్గించును, పొరలుకోయును. వెల్లుల్లి పేఁడినిచ్చును. శ్లేష్మము హరించును); 2. మట్టికారకర*: చూ, సుషవి.
సుకత, సం. వి. అ. స్త్రీ. ఒట్టీయ: చూ, ధేనువు.
సుకబోగులు, అం: చూ, ధాన్యము.
సుకము, వై.వి.=సుఖ రూ-సుగము. సౌఖ్యము: చూ, హ్లాదనము.
సుకర, సం. వి. అ. స్త్రీ. 1. రూ-సూకర, అచండి, సాధువైన యావు: చూ, ధేనువు; విణ 2: చూ, సులభము.(వా.సుకరము.)
సుకర్మము, సం. వి న్. న. 1. మంచిపని: చూ, వ్యాపారము. 1; అం. పుం. 2: చూ, యోగములు.
సుకలుఁడు, సం. విణ. దాతయుభోక్తయునైనవాఁడు.
సుకల్పము, సం. అవ్య. మంచికల్పము: వా.
సుకవాసి, వై. విణ.=సుఖవాసీ. కష్టపడక సుఖముగ నుండువాఁడు, భోగి: చూ, సుఖి. 2.
సుకవితాయద్యస్తిరాజ్యేనకిమ్, న్యా. మంచి కవిత్వమున్నచో రాజ్యమేల?
సుకాంతి, అం: చూ, వృత్తము. 1. ("ఒక్కొక్క పాదమునకు ఒకజగణము ఒకగురువును గలదై నాలుగవ ఛందస్సునందుఁ బుట్టిన వృత్తము.")
సుకారి, దే. వి. ఎద్దులమీఁద సరకెత్తించుకొని యూరూరు తిరిగి వర్తకముచేసెడి యొకనీచజాతి.
సుకాష్ఠ, సం. వి. ఆ. స్త్రీ. కటుకవల్లి, ఖట్వి, కాష్ఠవల్లిక*.
సుకిని, వై. వి. 1.=సుఖిని. సుఖవతి: చూ, స్త్రీ; 2.=సుఖుని. రూ-సుకుని, సుకియ, సున్ని: చూ, భక్ష్యము.
సుకియ, వై. వి.=సుఖుని: చూ, సుకిని. 2.
సుకుని, —పై.—
సుకుమార, సం.వి.అ. స్త్రీ. సుయామ, అరటి*: చూ, రంభ2.
సుకుమారము, సం. వి. అ. పుం. 1. నలుపుగలసిన యెఱ్ఱచెఱకు*: కోకిలేక్షువు, పుండ్రము, పుండ్రేక్షువు; ఇక్షువిశేషములు.—ఁ. పొట్టికణుపుల చెఱకునకు.-ఖర్వకాండము, ఖర్వగ్రంథీక్షువు, ఁ. క్రోష్టేక్షువు, తేజనకము: శ్వేతేక్షువు.(తె.) తెల్లచెఱకు;ఇ. అనిక్షువు,ఇక్షునాళిక, కృష్ణేక్షువు, కోకిలేక్షువు.

(తె.)—నల్లచెఱకు; ౪. బంగారుచెఱకునకు-(తె.)—బంగారము-బంగారు; ౫. తెలుపుకలసిన పచ్చ చెఱకునకు-కాంతారకము కాంతారము-కాంతారి. (తె.) అడవిచెఱకు:౬. చెఱకునకు.—ఆసిపత్రము, ఇక్షువు, కర్కటకము—కర్కటము, కర్కరిక, కర్కశము, కాంతారము, కాదంబము, కోషకారము, ఖడపత్రము, ఘనమూలము, గుడతృణము, గుడత్రిణము, గుడదారువు, గుణమూలము, పౌండ్రకము, మధుతృణము. రసాలకము, రసాలము, సుపత్రికము. (తె.ప)-ఇంచు, ఇంచుమాను, కన్నులమంద, కన్నులమ్రాను, చెఱకు-చెఱుకు, తియ్యమాను-తియ్యమ్రాను, తుంట, ముత్తెపుఁబంట; ౭. మఱికొన్నిరకముల చెఱకులు:—(౧) కేశకారము, కోశకారము-కోషకారము; (౨) కరంకశాలి;(౩) ఖండము; (౪) నేపాళము–నేపాళిక; (౫) పయోధరము: (౬) శతపర్వము; (౭) శాంతారము; (౮) గుడపాకయోగ్యమైన యిక్షువునకు.— (తె.) వంటచెఱకు; (౯) వెదురు వంటిచెఱకునకు.—వంశజ; (౧౦) చెఱకుచివరకు:—(తె.) వాడెదవ; (౧౧): అంగారిక. (తె.) చెఱకుగడ. విణ. 2. మెత్తనిది: క్షీణము, మృదువు, మృదులము, మ్రదిమము, సౌకుమార్యము. (తె.) కవట, గోము, చిక్కఁదనము, చిక్కన, చిగురు-చివురు, జవర–జవరన: తలిమము, నయగారము, నయము, నవకము, నవురు-నౌరు, నూఁగు, పసి, పిదపిద-పిదపిదన, పూప, బోదు, మవ్వము, మిసిమి,మిహి, మెతక–మెతుక–మెత్త; మెత్తఁబాటు, మెత్తన, మెత్తనిది, మెదువు, మెలపు-మెల్పు. మొలక, లేఁత, సున్నితము. (చూ, సాంద్రము. ౩.)

సుకురుసిసులు, వై. వి. బ.=శుక్రశిష్యా. రాక్షసులు: చూ, రాక్షసుఁడు. 1.

సుకులు, వై. వి. బ: చూ, వేలుపు.

సుకృతము, సం. వి. అ. న. 1: ధర్మము, ధర్మువు,పుణ్యము, భగము, భాగ్యము, వృషము, శమ్, శ్రేయము–శ్రేయస్సు. (తె.) బాగెము, మేలు; 2. మంగళము: చూ, శుభము. 1; విణ. 3. చక్కఁగాఁజేయఁబడినది; ప్రకృతము, సంస్కృతము; తద్వి.—(౧) చక్కఁబెట్టఁబడినది.–పరిష్కృతము; (౨) మేలయినది -ఉత్తమము, భాగ్యము, (చూ,హృద్యము).

సుకృతి, సం. విణ. (న్. ఈ. న్). 1. నెఱవేఱిన పనికల వాఁడు: కృతకృత్యుఁడు,ధన్యుఁడు,పుణ్యవంతుఁడు,సభ్యుఁడు, (తె.) బంగరుకొండ, మంచివాఁడు; 2. భాగ్యవంతుఁడు:చూ, సంపన్నుఁడు; అం. 3: చూ, ఛందస్సులు.

సుకేతనము, అం. కేతువు: ఆశ్లేషాభవము, ఆహికము, ఉపప్లవము, కబంధుఁడు, కలాదుఁడు, కేతువు, శిఖి, శిఖిధ్వజము; (తె)—పెక్కు-పుగాము, మిత్తిచూలు.

సుకేశుఁడు, సం వి అ. పుం. మంచి తలవెండ్రుకలవాఁడు: కేశవుఁడు, కేశి, కేశికుఁడు (తె.)—పెన్నె (ఱు)లవాఁడు.

సుకేసరము, అం: చూ, వృత్తము. 1. ("న-జ-భ-జ-రగణములు. 11 యతి. 15వ ఛందస్సు.")

సుకొలి, దే వి. సురకొలి, సుబాణము: చూ, బాణము. 1-ఱు.

సుక్కు-రాచరిసిసువులు, వై. వి. బ = శుక్రశిష్యాః చూ, రూ–సుకురుసిసులు. వేం, ఆం. 22.

సుక్కురుఁడు, వై. వి. = శుక్రః చూ, శుక్రుఁడుః

సుఖ, సం. వి. అ. స్త్రీ. 1. పరుణునిపట్టణము: చూ, సీమ. (1); అం. 2: చూ, గాంధారగ్రామగత మూర్ఛనలు.

సుఖంహిదుఃఖాన్యను భూయశోభతే, న్యా. దుఃఖముల ననుభవించినపిమ్మట కలిగిన, సుఖము శోభిల్లును.

సుఖదర్శనము, సం. వి అ. పుం: లక్ష్మీనారాయణ, విసమంగలము*. (దీనిఆకులువేరు వమనకారి. "ఇపికాక్" అనే ఇగ్లీషుమందునకు బదులుగా వాడెదరు. దీనిఆకులపొగ దోమలకు విషము.")

సుఖదుఃఖములు, అం: చూ, మంచిచెడ్డలు.

సుఖము, సం. వి. అ. న. 1. = సుకము—సుగము—సోము. సౌఖ్యము (సుఖము = సంతోషము): చూ, సంతోషము; 2. ఖంబు: చూ, స్వర్గము; విణ. 3. సౌఖ్యముగలది, శంబము. (తె.)—వసతి, ఉసులు, బాగు, బోగి.

సుఖవర్చకము, సం. వి.అ.పుం. సజ్జికారము:చూ, లవణము.1.

సుఖవాసి, సం. వి. న్. పుం. 1: తీవ్రగంధము. (తె.)—కారుబుడమ*: చూ, బుడమ. 1; విణ. 2.=సుకవాసి, భోగిః చూ, సుఖి. 2.

సుఖి, సం.వి.న్.పుం.యతిః చూ, సన్న్యాసిः విణ. 2.సుఖముగలవాఁడు: భోగి, సుఖవాసి. (తె.)—బోగి, సుకవాసి.

సుఖావతీశ్వరుఁడు, సం. వి. అ. పుం. ఒకానొకబుద్ధుఁడు: చూ, బుద్ధుఁడు.

సుఖించు, సం. ఆ. క్రి. సుఖపడు: భోగించు. (తె)–బులియు, సొగియించు. (చూ, సంతోషించు.)

సుఖిని, సం. వి. ఈ. స్త్రీ. = సుకిని. సుఖవతి: చూ, స్త్రీ.

సుగంధిపాల, వై. వి. = సుగంధిపాల గోపవల్లి*: చూ, శారిబ.

సుగంధము, సం. వి. అ. పుం. 1: కంచుకి, కుష్ఠారి, గంధకము, గంధకము, గంభీరము, గ్రంథికము, చందనము, పటీరము, మలయజము, యామ్య, వాయసము. (తె.)— అగరుమ్రాను, సిరిగందము*; 1. అశోకము.*: చూ, హేమపుష్పము; 3. అంటుప్పు: చూ, లవణము. 1; 4. (చూ, వాసన. 1) గందము: అంగరాగము, ఆమోదము, ఉదయము, ఏకాంగము, కటువు, కషాయము, గంద, గంధ, గంధకము, గంధము, గంధరాజము, గంధసారము, గంధాఢ్యము, చందనము, తనము, పటీరము, పరాగము, పిష్టసారభము, బలము, భద్రశ్రీ, మాలయము, వర్ణకము, వాసన, శ్రీఖండము, సురభి. (తె.)—కంపు, కనరు, గందము, గబ్బు, గవులు—గొలు, పూఁత, మంచిగందము, వలపు, వేదు; 5. పరిమళము: చూ, వాసన. 1; 6 కంచెయీడ*: చూ, శర్కరాంకము; 7: చూ, మొగలి*; అం. 8: చూ, అర్చన.

సుగంధి, సం. వి. ఇ. పుం. 1. నూఁగుదోస*: చూ, హరివాలుకము; వా. 2: చూ, సుగంధికము* (సుగంధి ఆవుసుగంధి–గేదెసుగంధి ఆని ద్వివిధము. ఆవు సుగంధి శరీరమందలి

పురుగునుఁచంపి మేహామును ఆణచి దేహకాంతిని యిచ్చును); విణ. 3. ఇంపైనవాసనఁగలది; అం. 4: చూ, వృత్తము. 1. ("ర–జ–ర–జ–రగణములు. 9 యతి. 15 వ ఛందస్సు.")

సుగంధిక, సం. వి. ఆ. స్త్రీ: చూ, సర్పాక్షి*.

సుగంధికము, సం. వి. అ. పుం. తెల్లగగ్గెర*: అర్జకము, క్షుద్రతులసి, క్షుద్రపత్రము, క్షుద్రపర్ణము, గరఘ్నము, మాలకము, శ్వేతకుఠేరకము, సుగంధి. (తె.)— తెల్ల గగ్గెర. తద్వి:-ం. నల్లగగ్గెరకు:- కరాళము, కాలమానము, కాలమాలము, కుఠేరకము, కుఠేరజము, కృష్ణమల్లిక, కృష్ణమూలిక, కృష్ణార్జకము, గంధపుష్ప, పర్ణాస—పర్ణాసము, సురసము. (తె.)- నల్లగగ్గెర: 3. గగ్గెరకు:—ఆర్జవము, కటచ్ఛదము, కటిల్లకము, కఠింజరము-కరాళము, కుఠేరకము, కుఠేరజము, గంధబిల్వ, పర్ణాస—పర్ణాసము. (తె.) —గగ్గెర*.

సుగంధిమూల, సం. వి. ఆ. స్త్రీ. మూవలి, గోపి, గంధమూల*: చూ, శారిబ.

సుగతుఁడు, సం. వి. అ. పుం: చూ, బుద్ధుఁడు.

సుగము, వై. వి.=సుఖమ్: చూ, రూ—సుకము.

సుగుడి, దే. విణ. (సం.)- సరసుఁడు. స్వా. 4, ఆ. 91; సారం. 2, ఆ. 117.

సుగుణములు, అం. వ్యాకరణజ్ఞానము, నిఘంటు ప్రావీణ్యము, ఛందోభేద వివేకము, అలంకార కౌశలము, రసభావ పరిజ్ఞానము, దేశాటనజ చాతుర్యము, సర్వభాషా పరిజ్ఞానము, కళాశాస్త్రజ్ఞానము, తూర్యత్రయ కౌశలము, హృద్యశారీర శాలిత్వము, లయతాళకళాజ్ఞానము, అనేకకాకువివేకము, ప్రతిభావిశేష శాలిత్వము, సుందరగాతృత్వము, వైశికరాగజ్ఞానము, రాజసభాజిష్ణుత్వము, రాగద్వేష రాహిత్యము, సాహిత్యము, ఉచితజ్ఞత, ధాతువిచక్షణత్వము, పరచిత్త పరిజ్ఞానము, ప్రబంధప్రాగల్భ్యము, ద్రుతిగీతనిర్మాతృత్వము, పదకవితారచనా వైదగ్ధ్యము, త్రిస్థానగమనప్రౌఢి, వివిధలిప్తి లాపనము, అవధానము, వీణాకౌశలము, మొదలగునవి. (ఇట్టిసుగుణములు కలిగియున్నవాఁడే గాయకోత్తముఁడు: చూ, సీకారి.)

సుగుణాధ్యత్వము: అం: చూ, నాయకస్వరూపము.

సుగ్గడితము, వై. విణ =సుఘటితము (దేశ్యమునని శ. ర.) గడితము. తఱచు నేఁతగలది (వస్త్రము.) వసు. 5, ఆ. 81: చూ, వస్త్రము.

సుగృహము, సం. వి. అ. పుం. కుండరము—కొరండవము, కామికము, గాంత్రసంప్లవము, చంచసూచి, ప్లవము, మహాపక్షిము, సుపార్శ్వము. (తె.) — కన్నియలేడి-కన్నెలేడి-కన్నులేడు—కన్నెటుఁడు.)

సుగ్రీవము, సం. వి. ఆ. పుం. 1. కృష్ణుని తేరిగుఱ్ఱములలో నొకటి: చూ, హయము; అం. 2: చూ, రధ్యములు.

సుగ్రీవాజ్ఞ, జా. దృఢమైనశాసనము అతిక్రమింపఁగూడని నెలవు. "మీయాజ్ఞ సుగ్రీవాజ్ఞగాఁదోఁచుచున్నది". (ధర్మజ రాజసూయము.)

సుగ్రీవుఁడు, సం. వి.అ.పుం.1.ఒకానొకకోతి, వాలితమ్ముఁడు, ప్రొద్దుఁగొడుకు: చూ,వానరము;విణ.2.మంచిమెడగలవాఁడు.

సుఘటితము, సం. వి. అ.న.=సుగ్గడితము: చూ, సుగ్గడితము.

సుచకము, సం. వి.అ.పుం. మొఱిగెడికుక్క: చూ, శునకము.

సుచరిత్ర, సం. వి. ఆ. స్త్రీ. పతివ్రత: చూ, స్త్రీ.

సుచేలకము, సం. వి. అ. పుం. 1. సన్నకోక, వలిపము: చూ, వస్త్రము; విణ. 2. మంచివస్త్రముకలది.

సుజనుఁడు, సం. వి. అ. పుం. 1. ఇంద్రునిసారథి: చూ. సారథి; 2) మంచిమనుష్యుఁడు: చూ, సజ్జనుఁడు.

సుజాత, సం వి.ఆ.స్త్రీ,మంచికులమునఁబుట్టినయాఁడుది:చూ,స్త్రీ.

సుజ్ఞానదాయకములు, అం.క్షమ, సత్సంగమము, సదాచారము, సత్యనిత్యత, హరికీర్తనము, అర్జవము, అహింస, తులసీసేవనము, సాలగ్రామపూజ, సాలగ్రామ తీర్థపరిగ్రహము, స్వధర్మపరత, పురాణశ్రవణ పఠనకథనములు, స్నాన సంధ్యాజపహోమస్వాధ్యాయములు. గురువందనము. (౧౪)

సుడాలము, సం. వి. అ. పుం. అశ్వధారా విశేషము. సా. 2. ఆ. 101: చూ, హయము.

సుడి, దే. వి. తిడి (సం.)-ఆరణి, కులహండకము. తద్వి:-ం. ఎద్దులోనగువాని మెడపైతప్పుసుడికి:-పొరకసుడి; ఎ. గాలిసుడికి:-సుడి-సుడిగాలి, సుర, సురగాలి.(సం.)-ఆవర్తము, ఆసంగిని, వాతమండలి, వాతాలి, వాత్య (చూ, వాయువు): ౩. గుఱ్ఱపుసుడికి:—గుఱ్ఱపుసుడి. (సం.)- ఆవర్తము, కతమము, ధ్రువ, రోచమానము, శుక్తి. (చూ, హయము): తద్వి:—గుఱ్ఱముతొమ్మినందలి సుడికి:- (సం.)- శ్రీవృక్షకము; ౪. నీటిసుడికి:— నీటిసుడి, సుడి. (సం.)- అంభసాంభ్రమము, అంభోభ్రము,అవధి,ఆవర్తము,కణలాభము, కలంకురము, కులహండకము, జలగుల్మము, జలరుండము-జలారుండము, ట, ఝల్లరి, పత్రఝుంకారము, పురోటి, వదాలము, వాయుగుల్మము; ౫. ఋకారమునకు:- వట్రువ, వట్రువసుడి; ౬. భ్రూమధ్యావర్తమునకు:—సుడి. (సం.)—ఆవర్తము, ఊర్ణ; ౭. మెడపైసుడికి:— సుడి. (సం.)—ఆవర్తము, ఊర్ధ్వస్థితి,పురుషికము; ౮.నీటియందచ్చటచ్చట పడెడు గోతులవంటి పల్లమునకు:— వరకము; ౯. బొటలనడుమఁగల్గెడి గోతులభాగమునకు:—వరకము. (వా. ఐ.) ఘాటీలు; ౧౦ రోమావర్తము. (సం.)— ఆవర్తము; ౧౧. శరీరమందలిసుడి. (సం.)—ఆవర్తము. ఇత్యాది.

సుడిఁబడు, ధ్వ. అ. క్రి: చూ, రూ—సుడివడు. 1–2–3.

సుడికత్తి, వా. వి. చక్రము. వేం. ఆం. 18: చూ, రిష్టి 2.

సుడిగట్టు, ధ్వ.వి.చక్రవాళపర్వతము.య.1,ఆ.6:చూ.పర్వతము.

సుడిగాలి, దే. వి. వాత్య: చూ, సుడి.

సుడిగొట్టు, దే. వి. గాలి: చూ, వాయువు.

సుడిగొట్టుజాణ, ధ్వ. వి. —పై.— వేం, ఆం. 13.

సుడిగొను, దే. స. క్రి. చుట్టుకొను: చూ, వేష్టించు.

సుడిగోరు, ధ్వ. వి. తంతిమీటు ఐంగారులోనగుగోరు, కొడుపు, నఖము: చూ, శలాక.

సుడియ, దే. వి. 1, తములపాకులబరువునందు సగము; విణ. 2. తులువ: చూ, వ్యాధుఁడు. 2.

సుడియడిదము, దే వి.చక్రము. ఆం, భా.ప్ర.52:చూ.సుడికత్తి.
సుడియు, దే. అ. క్రి. 1. చుట్టిచుట్టివీచు. మాల్క. 6, ఆ. 218; 2. చుట్టుకొను. హరి. ఉ, 8, ఆ.47: చూ, పెట్టెపెట్టు.
సుడివడు, ద్వ. అ. క్రి. రూ-సుడిఁబడు. 1. చుట్టుకొను. స్వా 3, ఆ. 28: చూ, పెట్టెపెట్టు; 2. కలఁతపడు: చూ, సంక్షోభించు; 3. చలించు. రామా. 3, ఆ. 85: చూ, సలించు.
సుడివాలు, ద్వ. వి; చూ, సుడియడిదము.అచ్చ బాల, కాం.62.
సుడివోవు, దే. అ. క్రి: చూ. వ్యర్థమగు.
సుడుము, దే. వి. 1. నూఁుగొత్తెలగుంపు; 2. కంటకాది భారము: చూ, ప్రాచీనము. 1. (అనుబంధములో చూడుము) (చూ, సిత్రాగము. 3.)
సుత, సం. వి. ఆ. స్త్రీ. 1. కూఁతురు: చూ, సూన. 1; దే. అవ్య. (1) ప్రభృత్యర్థకము, మొదలుకొని. "అదిసుత,నాటిసుత"; వా.వి.(2)చివర."ఆకుసుత,కొమ్మసుత":చూ, సుద.
సుతనువు, సం. వి. ఉ. స్త్రీ. 1. కోమలమైన దేహముగల ఆఁడుది: చూ, స్త్రీ; 2. ఆఁడుది: చూ, స్త్రీ.
సుతరాము, వా. అవ్య: బొత్తిగా: రూ-సుతలాము, తమాము. "సుతరాము నామాటవినఁడు".
సుతలము, అం: చూ: అధోలోకములు.
సుతలాము, వా. అవ్య: చూ, రూ—సుతరాము.
సుతశ్రేణి, సం. వి. ఈ. స్త్రీ. ఎలుకచెవి*: చూ, స్ఫోటళోఫ
సుతి, వై. వి. =శ్రుతి. 1. కొలిమితిత్తి: చూ, భస్త్ర; 2. =శ్రుతి, షడ్జాదిస్వరారంభ కావయవమైన హ్రస్వమాత్రక శబ్ద విశేషము: చూ, శ్రుతి. 4. (చూ, స్వరము. 2); 3=శ్రుతి. కంఠస్వరాదులకు సహాయమగు తంత్రిలోనగువాని ధ్వని: చూ, శ్రుతి. చూ, స్వరము. 2); 4.=శ్రుతి. ఒలిచి సుతి పోయుట కేర్పడినతోలు. (తె.)— బెరడు. (సం.)— శ్రుతి. (చూ, బెరడు.)
సుతికాఁడు, ద్వ.వి. ఒత్తుకాఁడు,తిత్తికాఁడు.(సం.)శ్రుతికాఁడు.
సుతిమించు, వా. అ. క్రి. మితిమీఱు.
సుతుఁడు, సం. వి. అ. పుం. 1. కొడుకు: చూ, సూనుఁడు. 1; ?. రాజు, హంసుఁడు; చూ, (రాజు. ం); అం. 3: చూ, అష్టైశ్వర్యములు.
సుత్తియ, దే. వి. రూ-సుత్తె, తాడము: చూ, వృక్షదనము. 1. తద్వి:—ం. బంగారు నరకెడియులికి:- చీనము-చీనాము-నేనము; ఎ. సవాణము-స్రావణము. మొదలగునవి.
సుత్తె, దే. వి. —వై.— రా, వి. 1, ఆ 3.
సుత్య, సం. వి. ఆ. స్త్రీ. 1. సోమలతనుకొట్టి పిడుచుట; 2: చూ, సోమపానము; 3. తానము: చూ, స్నానము. 1.
సుత్రాముఁడు, సం. వి. న్. పుం. రూ—సూత్రాముఁడు: చూ, సహస్రాక్షుఁడు.
సుత్వుఁడు, సం. వి. న్. పుం. యజ్ఞమునందు సోమలతను కొట్టి పిడుచువాఁడు.
సుద, దే. వి. 1. అంతు, అంచు, కడ, కడపట, కడపల, కొన-కోన, కొమ్మ, కొస. చిళ్ల, చివర, తల, తుద, తుది, తెగుదల, మిట్టెడు, మును, మొగ, మొన, మొసము. సుత. (సం.)— అంతము, అంత్యము, అంక+పాలి, అంకపాళి, అంచలము-అంశువు, అగ్రము, అణి, అవధి, అవసాదము, అవసానము, ఇ, కోటి, కోణము, ఘటము, నిష్ఠ, శిఖ-శిఖరము, శిరము, శిరసు-శిరస్సు, సానువు. (అవ్య.) అరము. తద్వి:—ం. చిట్టచివరకు:-కట్టకడ, కొట్టకొన, చిట్టచివర, తుట్టతుద; ఎ. గోడపైచివరకు:—(సం.)- కపిశీర్షకము, కపిశీర్షము; ఇ. విస్తరిచివరకు:- ఏకన; ఈ. వృక్షాగ్రముకు:—కొన. (సం.)— గృధ్రశీర్షి, శిరము, శిఖరము; ఉ. కొండ కొనకు:-చూ, శిఖరము; ఊ. మంచపుకోడుకొనకు:-(సం.)-శిఖరము; ఋ. మొనగలది:— అంశుమంతము; ౠ. కోక చివర:—చూ, మైజాఱు.
సుదంతుఁడు, సం. వి. అ. పుం. ఒకానొక బుద్ధశిష్యుఁడు, ఏకచారిణుఁడు: చూ, బుద్ధుఁడు.
సుదతి, సం. వి. ఈ. స్త్రీ. 1. చక్కనిపలువరసఁగలఆఁడుది: చూ, స్త్రీ; 2. ఆఁడుని: చూ, స్త్రీ.
సుదర్శనము, సం. వి. అ. న. 1. అమరావతీపట్టణము: చూ, దేశములు; పుం. 2. విష్ణుచక్రము, సుదర్శనచక్రము, లోకపావనము: చూ, హేతి. 4 (బాణము. 1); 3. మేరుపర్వతము నందలి నేరేడు*: చూ, సురభిపత్ర.
సుదామ, సం. వి. అ. న. ఇంద్రుని ఏనుఁగు: చూ, హస్తి.
సుదామనము, అం: చూ: అస్త్రములు.
సుదాయము, సం. వి అ. పుం. పెండ్లియందు అల్లునికి ఆఁడు బిడ్డకు నిచ్చెడి అరణము: యౌతకము.
సుదినము, సం.వి.అ.పుం. ఉత్తమాహము:చూ,వాసరము.ంఒ.
సుదూరము, సం. విణ. మిక్కిలిదూరము, దవీయము, దవిష్ఠము: చూ, విప్రకృష్టము.
సుద్ద. వై. వి.=సుధా. తెల్లమన్ను: చూ, భూమి. 1—ఱ.
సుద్దగించు, వై. వి. బంగారు లోనగువానిని సుత్తెతో మిట్టపల్లములులేక సుద్దపఱచు.
సుద్దము, వై. విణ =శుద్ధ. పరిశుద్ధమైనది: చూ,సమీచీనము.2.
సుద్ది, వై. వి. 1.=శ్రుతి-సూక్తి. వార్త: చూ, సమాచారము. 2; 2.=శుద్ధి. మడుఁగు-మడువు-మడ్డు-మణుఁగు-మణువు, (సం,)పరిశుద్ధి: చూ,శోధనము. 1;3. మాట: చూ,శబ్దము.2.
సుద్దిగాఁడు, ద్వ వి. పరిశుద్ధుఁడు; చూ, శుద్ధుఁడు.
సుద్దిచేయు, వై. స. క్రి. శుద్ధపఱచు: చూ, శోధించు.
సుద్దులమారి, వా. వి: చూ, వ్యాధుఁడు. 2.
సుద్దులకొమారుఁడు, వా. వి. గొల్లసుద్దులు మొదలగునవి చెప్పి జీవించువాఁడు.
సుద్దులు, వా. వి. బ. గొల్లసుద్దులు (కృష్ణలీలలుపాడుట.)
సుధ, సం. వి. ఆ.స్త్రీ. 1:అబ్ధినవనీతము,(సుఖముగాఁ భావము చేయఁబడునది.) అమృతము, అహోబత,బు,ఐరావణము, ఐరావతము, కంజము, ఘ, పీయూషము—పేయూషము, లేహ్యము. (తె)—వేలుపుబోనము—వేల్పుబోనము—వేల్పులబోనము; 2. పాలు: చూ, స్తన్యము; 3: చూ, సున్నము;

4. జెముఁడు*: చూ, స్నుహి; 5. చాఁగ*: చూ, స్రవ; 6. ఇటిక: చూ, స్థూలోచ్చయము. 1. (రత్నములు ౯)

సుధర్మ, సం.వి.అ. స్త్రీ. రూ-స్వధర్మ, దేవసభ: చూ, సభ 2-ఴ.

సుధాంగుఁడు, సం. వి. అ. పుం: చూ, సుధాంశువు

సుధాంశము, అం: చూ, షష్ట్యం (ష్యం) శములు.

సుధాంశువు, సం. వి. ఉ పుం. చంద్రుఁడు: చూ, హిమాంశువు.

సుధాకరుఁడు, సం. వి. అ. పుం.—పై.—

సుధాద్రవము, వా. సం. వి. అ. న. 1. నాలుక: లలన (చూ, రసన. 1.); తద్వి. ౧, కొండనాలుకకు—లంబిక, వట, సూన. (చూ, రసన. 1.); ౨. ఉమ్మికి—అమరి, ఊర్మి, గల్యము. (తె.) ఉమి-ఉమ్మి; ౩. వైత్యముతోఁ గట్టిపడినయుమ్మి.—(చూ, శ్లేష్మము) (తె.) కళ్ల-కల్లి-కిళ్ళె-గళ్ళ, తెమడ; ౪. నాలుక ముటికి.—కులకము—కులుకము, జిహ్వామలము, రసనామలము.

సుధార్ద్రిహరిద్రాన్యాయము, న్యా. సున్నముఁదడిసిన పసుపు ఎఱ్ఱఁబడుననురీతి.

సుధావర్షి, సం. వి. న్. పుం. చూ, సుఖావతీశ్వరుఁడు.

సుధాహరుఁడు, సం.వి.అ.పుం.గరుడుఁడు: చూ, హరివాహనుఁడు.

సుధి, సం. వి.ఇ పుం. పండితుఁడు: అంతర్వాణి, అక్షరజ్ఞుఁడు, అతివక్త, అభిజాతుఁడు, అభిరూపుఁడు, అర్థజ్ఞుఁడు, అర్థ్యుఁడు, అక్షరముఖుఁడు, అక్షరాస్యుఁడు, అజ్ఞుఁడు, ఆత్మజ్ఞుఁడు, ఉచితవంతుఁడు, ఉచితజ్ఞుఁడు, ఉచితుఁడు, ఉదీచ్యుఁడు, ఋషి, కలానిధి, కవి, కవివేది, కుట్టి, కృతి, కృష్టి, కోవిదుఁడు, క్షోణ్ణుఁడు, జ్ఞ, జ్ఞాని, దాసుఁడు, దీర్ఘదర్శి, దోషజ్ఞుఁడు, ధీమంతుఁడు, ధీరుఁడు, పండితుఁడు. పరిమాత, ప్రవక్త, ప్రాజ్ఞుఁడు, ప్రాపరూపుఁడు, బుధుఁడు, బుద్ధుఁడు, మనీషి, మేధావి, రసజ్ఞుఁడు, లబ్ధవర్ణుఁడు, వక్త, వాగ్మి, వాచోయుక్తిపటుఁడు, విందువు, విచక్షణుఁడు, విదురుఁడు, విద్వాంసుఁడు, విపశ్చితుఁడు, విశారదుఁడు, వృద్ధు-వ్వృద్ధుఁడు, వేది, వేధ, సంఖ్యావంతుడు, సత్తు, సుమనస్సు, సుముఖుఁడు, సురూపుఁడు, సూరి (తె. వ.):—ఎఱుకకాఁడు, చదువరి, చదువులయ్య, తెలివరి, తెలివికాఁడు-తెల్వికాఁడు, పెద—పెద్ద. బుదుఁడు. తద్వి.—౧.చిత్త తత్వము నెఱింగినవానికి.-ఖనకుఁడు; ౨. నాట్యపరిభాషయందు పండితునకు:-భావుఁడు; ౩. చదువనితన్ను చదువరిగా నెంచుకొనువానికి.-సమున్నద్ధుఁడు; ౪: చూ, సరస్వంతుఁడు; ౫: చూ సర్వజ్ఞుఁడు; ౬: చూ, సహృదయుఁడు; ౭: చూ.కోకుఁడు; ౮. చదువుకొన్నవానికి.- విహస్తుఁడు.

సుధోద్భవుఁడు, సం వి అ.పుం. కాశిరాజను ఋషి: చూ, సన్యాసి.

సునాభకము, అం: చూ, శస్త్రములు.

సునాభము, సం. వి. అ. పుం. 1. తెల్లగినియ, కిణిహి*: చూ. శిరీషవృక్ష; 2. అడవిమునగ*: చూ. శిగ్రువు; అం. 3: చూ, శస్త్రములు.

సునామణి, వా. వి. 1. చదివివినిపించుట; 2. సవరణ. సొసాయింపు, నెఱవేఱుట; 3: చూ, సునితి.

సునాముఖి, వా. వి. ఒకానొక అంగడిమందు. (సునాముఖీ ఆకు విరేచనకారి).

సునాయాసము, సం. విణ. మిక్కిలిసులభము: చూ, సులభము.

సునాసీరుఁడు, సం. వి. అ. పుం. (రూ—సునాశీరుఁడు–శునాశీరుఁడు-శునాసీరుఁడు) ఇంద్రుఁడు: చూ, సహస్రాక్షుఁడు.

సునితి, వా. వి. 1. తురకలఱిపనయనము. సునామణి, రూ—సున్నతి—సున్నితి; 2. నష్టము, కోయుట, కోత. "నీదావా సునితీ అయినది." సున్నతి—సున్నితి.

సునిశ్చితుఁడు, సం. వి. అ. పుం: చూ, బుద్ధుఁడు.

సునిషణ్ణకము. సం. వి. అ. న. పులిచింత*: అంబ, అంబష్ఠ, అమ్లలోణీక—అమ్లలోణిక, అమ్లిక, అమ్లము, కుచాంగేరి, క్షుద్రపత్ర, క్షుద్రామ్ల, గాంగేరి, చాంగము, చాంగేరి, చుక్కిక — చుక్రిక, చుచువు. దంతశఠ, వాహసము, వితున్నము. (తె.)–నీరుచెంచలి, పులిచించలము, పులిచింత, పులిచించల—పులిచెంచలి, తద్వి –చెంచలికూరకు–అరణ్యవాస్తుకము, కుణంజము—కుణంజరము—కుణంజి–కుణుంజము, వనవాస్తుకము. (తె.) చెంచలి.*.

సున్న, వై. వి. 1. నిండుసున్న: (సం) అనుస్వారము, పూర్ణానుస్వారము, బిందువు. తద్వి.–౧. సున్నచుట్టుటకు.–బుజి. (సం.)—కుండలీకరణము; ౨. సున్నయొక్క చుట్టు గీతకు:—(సం.)-పరిధి; ౩. చుక్కకు:—గుండు, చుక్క, బొట్టు; ౪; చూ, అనుస్వారము; ౫: చూ, పూర్ణానుస్వారము: ౬: (చూ, అరసున్న.); 2. = శూన్యమ్. ఉత్త: చూ, శూన్యము. 1; 3. మణిదోషవిశేషము: చూ, రత్నములు; అం. 4. 360 డిగ్రీలవృత్తము.

సున్నగిలు, వై. అ. క్రి: రూ—సున్నగిల్లు.

సున్నగిల్లు, వై. అ. క్రి. గుండ్రమగు: రూ—సున్నగిలు.

సున్నచుట్టు, వా. స. క్రి. 1: (సం) కుండలించు; 2 జయము లేకపోవు, "వానిపరీక్ష సున్నచుచ్చెను" (సున్నఁజుట్టు అనియు.)

సున్నచుట్టుట, వా.వి.1.(సం)కుండలీకరణము;2 జయము లేమి.

సున్నతి, వా. వి: చూ, రూ—సునితి.

సున్నపుఁగాయ, ద్వ. వి. సున్నముంచుకొనుకరండము.

సున్నము, వై. వి. = చూర్ణము. గుల్లలభస్మము: (సం) చూర్ణము, చుర, సుధ. ("చూ, సోద.") తద్వి.—మెత్తని గచ్చుసున్నమునకు.—మెఱుఁగుసున్నము.

సున్నసున్నంగలిసె, జా. నశించిపోయెను. "పనులన్నియు సున్న సున్నంగలిసెనని యప్పలఁదేలిచి యొప్పగింతురు" (ధర్మజ రాజసూయము.)

సున్ని, వై. వి.=చూర్ణ. 1. నలుఁగుఁబిండి: చూ. సాదము.(1): 2: చూ, సుకిని.

సున్నితము, వా. వి. మృదువు: చూ, కచ్చింపు, కచ్చితము.

సున్నితి, వా. వి: చూ, రూ—సునితి.

సుపత్రికము, సం.వి. అ పుం. 1: చూ, మొగలి*; 2. చెఱకు*: చూ, సుకుమారము. 1–౬.

సుపథము, సం. వి. న్. పుం. మంచిత్రోవ: చూ, మార్గము.1.

సుపర్ణ, సం. వి. ఆ. స్త్రీ. 1. గరుత్మంతునితల్లి: చూ, సవిత్రి. 1. 2. తామరతీఁగ: చూ, సహస్రపత్రము. 1—౯.

సుపర్ణుఁడు, సం.వి.ఆ పుం. గరుడుఁడు: చూ, హరివాహనుఁడు.

సుపర్ణము, సం. వి. ఆ. పుం. 1. పాలపిట్ట: చూ, శకుంతి. 1-౫. (పాలపిట్ట.); 2. తేల*: చూ, సువర్ణకము.

సుపర్వము, సం. వి. న్. పుం. పెదురు*: చూ, వేణువు.

సుపర్ణాఖ్యము, సం. వి. అ. పుం: అహికేసరము, ఇభసంజ్ఞి, ఇభాఖ్యము, కనకము, కనకాహ్వము, కాంచనము, కాంచనాహ్వయము, కారుజము, కేశరము—కేశరి, కేసరము—కేసరి, ఖరఘాతనము, చాంపేయము, నాగకేసరము (నాగకింజల్కము). నాగము, నాగాఖ్యము (నాగాహ్వము), పుష్పరోచనము, హేమము.*.

సుపర్వుఁడు, సం. వి. న్. పుం. దేవత: చూ, వేలుపు.

సుపాణి, వై. వి. రూ—సుప్పాణి. సుపానీయ. 1. (ముత్యము నందలి) శుభ్రమైననీరు: చూ, సలిలము ౧౯; 2. శుభ్రమైన నీరుగల) ముత్యము: చూ, రత్నములు. 1—౧౯.

సుపానీయము, సం. వి. ఆ. న. = సుపాణి-—సుప్పాణి: చూ, సలిలము. ౧౯.

సుపార్శ్వకము, సం. వి. ఆ. పుం. 1. కలజువ్వి*: రూ—సుపార్శ్వము, కందరాలకము—కందరాలము, కపీతనము, కవచము, గర్దభాండము, గర్ధము, నంది, ప్లక్షము. (తె)—కలజువ్వి—కలుజువ్వి, పచ్చజువ్వి. తద్వి.—౧. జువ్వికి—కమండలువు, కమండలుపధము, కలాపి, గర్దభాండము, చారుదర్శనము, జటి, పర్కటి, పలాశి, పిప్పలచ్ఛదము, పీతనము, ప్లక్షము, ప్లవము, శృంగి, (తె.)—జువ్వి.

సుపార్శ్వము, 1.—పై.—*; 2: చూ, సుగృహము.

సుపుత్రఃసప్తమోరసః, న్యా. సత్పుత్రుఁడేడవరసము.

సుపుష్ప, సం. వి. ఆ. స్త్రీ: చూ, రూ—సుపుష్పము.

సుపుష్పము, సం. వి. అ. పుం. 1. రూ — సుపుష్ప, కశేరుకము, కపిత్థము, కోశకారము, మధురము. (తె.)—కొట్టిగడ్డ, గొట్టి, నమ్మదుంప, నమ్మి*; 2 దానిమ్మ*: చూ, రక్తబీజము; 3. ధాతకి*: చూ, సుభిక్ష.

సుపూరము, సం. వి. అ. పుం. మాతులుంగము*; అంబుకేశరము, ఇంద్రవల్లి, కటభి, కారభి, కేశరామ్లము—కేసరామ్లము, కేసరి, గిరిజ, గుంజము, గోవర్ధనము, ఘోలంగము, (భోలంగము), పూరకము, ఫలపూర్ణము, బీజపూరము, మాదిపలము—మాదీఫలము, మాధవి, మాతులుంగము, మాలుంగము, రుచక—రుచకము, లుంగి, స్పృహ్యము. (తె,)— ఇలింద—ఇల్లంద—ఇల్లింద, దూదినిమ్మ, బొల్లిపూస, మాదిఫలము — మాదీఫలము. తద్వి.—౧. పుల్లమాదీఫలమునకు.—కేసరపూరకము, గుంజ, లుంగము*; ౨. పెద్దపాఁవరకు.—ఇంద్రవల్లి, ఇంద్రవారుణి, ఇంద్రవారుణిక, ఇంద్రసాహ్వా, ఐంద్రి, ఋద్రఫల, ఋద్రసహ, గజచిర్భట—గజచిర్భిట, గణకర్ణిక, గవాదని—గవ్యాదవి, గోడుంబ—గోడుంబిక, విశాల. సుపూరము. (తె.)—పెద్దపాఁవర*.

సుప్తప్రబుద్ధన్యాయము, న్యా. నిద్రించి మేలుకొన్నవాఁడు పూర్వ స్మృతిచే బూర్వ విషయములను స్మరించినవిధమున యోగులు కల్పాంతమున మరణించియు మరల నుదయించి యదృష్టవిశేషముచే బూర్వస్మృతినిఁబొంది పూర్వాధీతములయిన వేదాదులను తిరిగి స్మరింతురు, వీరిని జాతిస్మరులందురు.

సుప్తి, సం. వి. ఇ. స్త్రీ. 1. నిద్ర: చూ, స్వప్నము. 2; 2. నిద్రయందలివధము: చూ, స్వప్నము. 2; 3. తిమ్మిరి: చూ, స్వాపము. 4; అం 4: చూ, సంచారీభావములు. ("అప్పువ్వులఁబోడి నెవ్వగకానితో నెవ్వి యెవ్వియో లీలా విశేషంబులందేలి పూఁబాన్పునకు నిదురతమిని మేనిహత్తించెను.")

సుప్తుఁడు, సం. విణ. నిద్రించినవాఁడు: చూ, శయితుఁడు.

సుప్తోన్మత్తుఁడు, సం. విణ. నిద్రించుటకెదురు చూచువాఁడు: ఉత్తానుఁడు.

సుప్పనక, వై. వి.=శూర్పనఖ: చూ, శూర్పణఖ.

సుప్పనాక, —పై.—

సుప్పనాతి, —పై.—

సుప్పాణి, వై. వి. (సుప్ప+పాణి)=సుపానీయ: చూ, రూ—సుపాణి. 1—2.

సుప్రతిష్ఠ, సం. వి. ఆ. స్త్రీ. 1. కీర్తి: చూ, సమాఖ్య. 1; అం. 2: చూ, ఛందస్సులు.

సుప్రతిష్ఠము, అం. చూ, అసంహతవ్యూహములు.

సుప్రతీకము, సం. వి. అ. పుం. 1. ఈశాన్యపుదిక్కు నందలియేనుఁగు: చూ, హస్తి; విణ. 2: మంచియవయవములుగలది; అం. 3: చూ, దిగ్గజములు.

సుప్రభేదము, అం: చూ, ఆగమములు (ఉపవిద్యలు11—౧).

సుప్రలాపము, సం. వి. అ. పుం. మంచిమాట: చూ, శబ్దము. 2.

సుప్రసాదుఁడు, సం. వి. అ. పుం: చూ: శివుఁడు.

సుబా, వా. వి. రాజ్యమునందొకగొప్పభాగము.

సుబాణము, సం. వి. అ. న. పెద్దపిరంగి, సుకొలి, సురకొలి: చూ, బాణము. 1—౪౫. (దే. అనికొందలు.)

సుబారము, అం: చూ. సుభారము.

సుబేదారు, వా. వి. 1. సుబాకుప్రభువు; 2. సేనలో నొకయధికారి.

సుబోధము, సం. వి: అక్లిష్టము.

సుబ్బుఁడు, వై. వి. = సుబ్రహ్మణ్య. కుమారస్వామి: చూ, స్కందుఁడు.

సుబ్బలి, వై. వి =జంబాల. పంకము, అడుసు: చూ, కాదము. 2. (ఇందుల విశేషములకు "చూ, కాదము. 2").

సుబ్బు, వా. వి. గాలిమాట, జనశ్రుతి: చూ, శబ్దము. 2; అ. క్రి. 2: ఏరుపడు—ఏర్పడు, కొఱలు, బయలుపడు—బయల్పడు, బయిలగు—బైలగు. బయలుమెఱయు, బయలువోవు, బాహిరపోవు, బుగులుపోవు, మెఱయు, విసరు, వెలయు, వెలివిసరు, వెలివడు—వెల్వడు.

సుబ్రహ్మణ్యుఁడు, సం.వి. అ. పుం.=సుబ్బుఁడు: చూ, సుబ్బుఁడు.

సుభగ, సం. విణ. 1. మనోహరురాలు. సుందరి: చూ, స్త్రీ; 2. భాగ్యవంతురాలు, సీమాటి: చూ, స్త్రీ.

సుభగుఁడు, సం. విణ = సౌభగుఁడు: చూ, సుందరుఁడు.

సుభద్ర, సం. వి. ఆ, స్త్రీ 1. అర్జునునిభార్య: చూ, భార్య: 1—ఱ; 2. గుమ్మడి*: చూ, సర్వతోభద్ర.

సుభద్రము, సం. వి. అ. వుం. స్వరగ్రామనామ విశేషము.

సుభద్రేశుఁడు, సం. వి. అ. పుం. అర్జునుఁడు, ఏకవీరుఁడు, ఐంద్రుఁడు, కపిధ్వజుఁడు, కర్ణజిత్తు, కర్ణారి, కిరీటి, కృష్ణుఁడు, కౌశికాత్మజుఁడు, గాండీవి, గుడాకేశుఁడు, గోవు, జిష్ణువు, ధనంజయుఁడు, ధన్వి, నరుఁడు, పార్థివుఁడు, పార్థుఁడు, ఫల్గునుఁడు—ఫాల్గునుఁడు, భీభత్సుఁడు, వార్తఘ్నుఁడు, విజయుఁడు, శ్వేతవాహనుఁడు, సవ్యసాచి. (తె. వ.)— కట్టి, కవ్వడి, క్రీడి, గెలుపుపేరుగలాఁడు, గెలుపుబాస యొడయఁడు, మచ్చవెన్నుఁడు, విచ్చుఁడు, వెన్ననంటు, వెన్నుమచ్చదునీఁడు, వేగంటికొమరుఁడు. తద్వి: ధ జయుఁడు(చూ, యుధిష్ఠిరుఁడు); ఆ చూ, పాండవులు)

సుభారము, అం: చూ, విన్నాణములు.

సుభాషితుఁడు, సం. వి, అ. పుం: చూ, బుద్ధుఁడు.

సుభిక్ష, సం. వి. ఆ. స్త్రీ. ఏఱుజాజి*: అగ్నిజ్వాల. అఫల, కుంజర, కుముద, గుంజర, గుచ్ఛపుష్పి, ధాతకి, ధాతుపుష్పిక, పార్వతీయము, మధువాసిని, మధుహేతువు, యమళచ్ఛదము, రక్తపుష్పిక, శ్లక్ష్ణత్వక్కు, సీధుపుష్పి, సుపుష్పము. (తె)—ఆడె; ఆరె, ఆరెపువ్వు, ఏఱుజాజి*.

సుభిక్షము, సం. విణ. సులభభిక్షముగలది. (దుర్భిక్షము లేనిదియనుట)

సుమ, వై. అవ్య=స్మ. (రూ—సుమా—సుమి—సుమీ—సుము-సుమ్ము-సుమ్మా-సుమ్మి-సుమ్మీ-సుమ్ము-సూ-సూవె.) చూడుము.

సుమంగల, సం. వి. ఈ. స్త్రీ 1. ముత్తయిదువ: చూ, సువాసిని; అం. 2: చూ, వృత్తము. 1. ("స-జ-స-న-గురువులు. 8 యతి. 13వ ఛందస్సు.)

సుమంగళ, సం. వి. ఆ. స్త్రీ. 1. పాలకూర*: ఉత్తమ, కర్పణి, కర్షణి-కర్షిణి, కాంచనక్షీరి, క్షీరకాకోలిక-క్షీరకాకోలి-క్షీరవిషాణిక, క్షీరశుక్ర, క్షీరాణి, క్షీరావి-క్షీరావిక-క్షీరి-క్షీరిణి, గర్భిణి, చక్షుష్య, జీవ, జీవంతి, జీవకాళిక, జీవని, జీవనీయ, దుగ్ధిక, పయస్య, పార్వతి, మధురస, మధువు, మధుస్రవ, వలక్య, విషాణి, శాకశ్రేష్ఠి, శుక్ల. (తె.)- చిఱుపాల, తీఁగపాల—తీఁగెపాల, పాలకూర, పిన్నపాల, మనుపాల*. తద్విశేషములు:-ధ. పాలచెట్టునకు:—కపీజ్యము, కపీష్టము, క్షీరవృక్షము: క్షీరిక, పయస్య, ఫలాధ్యక్షము, రాజాదనము, వీరవృక్షము. (తె)—పాల; ఆ ఇప్పకు:—వలాసకము: చూ, వానప్రస్థము. 2; ఇ. నీరిప్పకు:- మధూలకము: చూ, వానప్రస్థము. 1-ధ; ఈ. కోలపాలకు:-అర్కపుష్పిక, చిత్రపత్రిక, పోటగళ, పయస్య-వయస్య. శృంగబేరి. (తె.)—కోలపాల*; 2. మంగళకరమైన యాఁడుది: చూ, స్త్రీ.

సుమన, సం. వి. అ. స్త్రీ: చూ, రూ—సుమనస్సు. 2*.

సుమనము, సం.వి.అ.పుం. గోదుమలు: చూ, స్తంబకరి(ధాన్యము)

సుమనస్సు, సం. వి. స్. స్త్రీ. 1. పువ్వు: చూ, సుమము: 2. జాజి*. కేతకి, గోకంటకము, జాతి, జీరణము, తిలభావిని, ప్రియంవద, మాలతి, స్థపుట*. తద్వి.—ధ. (తె.)—తీఁగజాజి; ఆ. జాజిపత్తిరికి:-జాతికము, స్థైర్యము, (తె.)—జాజిపత్తిరి-జాజిపత్రి, జాపత్తిరి-జాపత్రి; ఇ. జాజికాయకు:-కోశము-కోషము, సురభి. (తె.)— జాజికాయ; పుం. 3. దేవత: చూ, వేలుపు; 4. విద్వాంసుఁడు: చూ, సుధి.

సుమనోరజము, సం. వి. స్. న: కింజల్కము, పరాగము, మధువు, మధూలిక. (తె.)-పుప్పొడి, బుక్కాము. తద్వి:-ఆసవము, కౌసుమము, క్షౌద్రము, పుష్పరసము, మకరందము, మరందము, మధువు, మధూళి. మాధ్వి, రజస్సు. (తె.)— కమ్మనీరు, పూఁదేనియ—పూఁదేనె—పూవుఁదేనియ. (చూ, సారఘము.)

సుమము, సం. వి. అ. న. పువ్వు: రూ—కుసుమము: ఆర్తవము, కుందము, పీలువు, పుష్పము, ప్రసవము—ప్రసూనము, లతాంతము, వనము, సూనము. (తె.)— అలరు, నన, పుప్పము, పువు-పువ్వు-పూ-పూవు, విరి. తద్వి:—ధ: చూ. పూగుత్తి (చూ, స్తబకము); ఆ. తాడి, కొబ్బరి, ఈఁత, వరిలోనగు ఏకబీజదళ వృక్షజాతిపూఁతకు:- (తె.)-పువ్వార-పువ్వారము; ఇ. తాటిపూవునుపట్టియుండెడు నూఁగు పూవునకు:—(తె.)-బొండపువ్వు; ఈ. లాంగలపుష్పమునకు:-లాంగలము; ఉ. అరఁటిపువ్వునకు:-శిలీంధము-శిలీంధ్రము, కదళీకుసుమము. (తె.)—అరఁటిపువ్వు (అంటిపువ్వు): ఊ. పుష్పవిశేషములు:-(ధ.) రామబాణము; (ఆ.) (తె.)—బాళెలు; (ఇ.)(చూ, పొటకఱు); (ఈ,)(చూ, సువర్ణము.4)

సుమా, వై. అవ్య. = స్మ: చూ, రూ—సుమ.

సుమారు, వా. వి. 1. కొంచెము హెచ్చు. తద్వి:- హెచ్చుతగ్గునకు:— ఇంచుమించు, రమరమి—రమారమి: 2. త్రాగిమత్తెక్కియుండుట. "వాఁడు సుమారుమీఁద నున్నాఁడు".

సుమాళము, దే. వి. 1. సుఖము: చూ, సంతోషము; 2. మూర్ఛ: చూ, సొమ్మ; 3. సంతోషాదులవలనఁ గలిగెడు పారవశ్యము: మసరు. (సం)—ఆవేశనము, ఆవేశము.

సుమాళి, దే. విణ (సుమాళము+ఇ) శౌండుఁడు, సుమాళము గలవాఁడు. ఉ, హరి. 3. ఆ. 113: చూ, సోమరి.

సుమాళించు, దే.ఆ క్రి.మత్తించు: చూ, హంకరించు(మబ్బుకొను)

సుమి, వై. అవ్య. = స్మ: చూ, రూ—సుమ.

సుమిత్ర, సం.వి.ఆ.స్త్రీ.దశరథునిభార్య (లక్ష్మణునితల్లి) చూ, భార్య

సుమీ, వై. అవ్య = 1: చూ, రూ.సుమ; 2: నిశ్చయార్థకము. ఆం, భా. తృ.68:రూ సుమ్మి. కాకున్నె,సూ: చూ,సత్యము.1.

సుము, వై. అవ్య. = స్మ: చూ, రూ—సుమ.

సుముఖసువు, సం. వి. ఉ. పుం: చూ, సుధాహారుఁడు.

సుముఖి, అం. 1: చూ, గాంధారగ్రామగత మూర్ఛనలు; అం. 2: చూ, వృత్తము. 1. ("న-జ-జ-వగణములు. 7. యతి, 11వ చందస్సు".)

సుముఖుఁడు, సం. వి. అ. పుం. 1. గరుత్మంతునికొడుకు: చూ, సూనుఁడు. 1; 2. ఒక నాగకుమారుఁడు: చూ, సూనుఁడు. 1; 3: చూ, వినాయకుఁడు. 1: 4. పండితుఁడు: చూ, సుధి;

విణ. 5. చక్కని ముఖముగలవాడు.

సుమేరువు, సం. వి. ఉ. పుం. బంగారుకొండ: రూ—మేరువు: చూ, పర్వతము. 1ఆ.

సుమ్మ, వై. అవ్య=స్మ: చూ, రూ—సుమ.

సుమ్మా, —వై.—

సుమ్మి, —వై —

సుమ్మీ, —వై.—

సుమ్ము, —వై.—

సుయామ, సం వి.ఆ స్త్రీ. అరటి*: చూ, సుకుమార(రంభ 2)

సుయాముడు, సం. వి. ఆ. పుం: చూ, విష్ణువు. 1.

సుయోధనుడు, సం. వి. అ. పుం. గాంధారేయుడు, దుర్యోధనుడు. (తె.) రాజిరాజు, రారాజు, రాజేడు.

సుర, సం.వి.ఆ.స్త్రీ. 1. రూ-సురి. మద్యపానపాత్రము: చూ, పాత్రము. 6-ళ; 2=సారా: ఆమ్లేయము, అరిష్టము, ఆశి, ఆసవము, ఇర, ఐరేయము, కత్తోయము, కపిశ—కపిశీక, కల్య-కల్యము, కళ్యము, కాదంబరి, కాపిశము, కాపుశాయనము, కాపిశాయిని, కామాలిక, కాలిక, కీకటము, గంధమాదని, గంధవతి, గంధోత్తమ, చషకము, చింతాయన, తరళ, దైత్య, పరిస్రుత, ప్రసన్న, మదిర,మద్యము,మధువు, మధూళి, మాధవతము, మాధవి-మాధ్వి, మాద్వీకము—మాధ్వీకము-మార్ద్వీకము, మాధురి, వీర, శీధువు, శుండ, హలిప్రియ, హాల. (తె.)— కలు—కల్లు, కోపు, చొక్కునీరు, బొట్టు, మదురువు, వెట్టినీళ్ళు, సారా—సారాయి, సీవిరి-సీవురు. తద్విశేషములు:-ఁ. (తె.)–బరందు–బ్రాంది; ఁ. ఆరెపుష్ప లోనగువానితోఁ జేసినకల్లునకు:— మైరేయము; ౩. ఇప్పకల్లునకు:— మాధవకము-మాద్వీకము–మార్ద్వీకము; ౪.ద్రాక్షకల్లునకు:-మాధవకము–మాద్వీకము, మార్ద్వీకము; ౫. తాలకి, తాలతి. (తె.)—తాటికల్లు; ౬. చెఱుకుకల్లు: ఆసవము, కాదంబరము, మైరేయము, శీధువు; ౭. ఒకరకపు సారాయికి:— ఆసురి. గౌడి; ౮. మద్యపిష్టమునకు, జగలము, మేదకము. (తె.)-పెళ్ళెము; ౯. సురాబీజమునకు:— కిణ్వము, నగ్నహువు; ౧౦. (తె.)—తేనెసారాయి; ౧౧. కడిమిపూల కల్లునకు:—కాదంబరము; ౧౨. (తె.)— కూటిసారా; ౧౩. (తె)–కొబ్బరికల్లు; ౧౪. సురాగ్రము, సురామండము. (తె.)—కల్లుమీఁగడ; ౧౫. సున్నముకలిసినకల్లునకు:-(తె.)–చారు; ౧౬. కోహళము; ౧౭. చషకము; ౧౮. కడంగము; ౧౯. (తె.)-బీరు, ౨౦. కురనము: ౨౧. సురామండమునకు:— అభిషవము, ఆసవము, కారోత్తమము, సవము, సురామండము. (తె.)—కల్లుతేట. (చూ, సుర. 2—౧౪); ౨౨. వైపుల్యము; పుం. 3: చూ, వేలుపు; అం. 4: చూ, సముద్రములు; దే. వి.(1) గాలిసుడి: చూ, సుడి. ౨; (2) గాలి: చూ, వాయువు: విణ. (3) పెద్దది:— పృథులము, పృథువు, బృహతి, మహతి—మహితము. (తె.)-(వి) ఓరు, గొప్ప, (విణ) కంచి, కోర, గంగ, గండు, గండ్ర, గజ; గనప, గఱువ, జగ—జగా—జాగ-జెగ-జగము, ఠారు, దండ, దొడ్డ-దొడ్డు, నాగ, పఱి, పెద, పెద-పెద్ద, పేరు, బలు-బలువు, బాన, బీఱ, బుట్ట, బొంత, బొద్ది, బోరు, మలచము. హారుమత్తు—హార్మత్తు. (చూ, సోగ.) తద్విశేషములు:—ఁ. విరివైనది:—అపావృతము, ఆతతము, ఉచ్ఛ్రితము, ఉత్తాలము, ఉత్థితము, ఉపచితము, ఉపయుక్తము, ఉరువు, ఉరరీకృతము—డిఁరీకృతము, బుద్ధము, ఓతప్రోతము, జృంభితము,ణ,తతము, పల్లవితము, పృథువు, ప్రవృద్ధము, మంథరము, రుంద్రము, వికట—వికటము, వితతము, విపులము, విశంకటము, విశాల—విశాలము, విస్మృతము—విస్తృతము, విస్తీర్ణము, వ్యూఢము. (తె.)— అచాటము: ఒడ్డు, ఒట్టు, పరపు, వింగడము, విరళి, విరి, వెంబ, వెడఁబ; ౨. ఎడముగలది:-బహువు, రుంద్రము; ౩. విస్తరింపఁ జేయఁబడినది:— చివిటము; ౪. చిమ్మఁబడినది:-కీర్ణము: ౫. పెద్దదనుట:-ఉరు; ౬. చక్కఁగావిరిసినది:-చూ, సంపుల్లము; (విణ.) వ్యాకోచము-వ్యాకోశము-వ్యాకోషము; (వి) వ్యాకోచి; ౭. విరివికి: చూ, హేరాళము; ఁ: చూ, వృద్ధము. 2; ౯. (వి) చూ, సమృద్ధి.

సురంగ, సం. వి. ఆ. స్త్రీ. 1.=సొరంగము: చూ, రంధ్రము. 1; దే. వి. (1) సొరంగము: చూ, రంధ్రము. 1.

సుఱంగము, సం. వి. ఆ. పుం. 1.=సొరంగము: చూ, రూ-సురంగ.1; 2. ఒకరకముపువ్వులమొక్క*: చూ,వృక్షము.

సురంగాహి, సం. వి. ఇ. పుం: చూ, హారకుడు. 2.

సురటి, దే. వి. (సుర+అంటు) (కళా. 8, ఆ. 150.) 1: రూ-సురటీ, పట్టియ-పట్టె, విసనకఱ్ఱ, వీవెన. (సం.)—ఉత్క్షేపణము, తాళవృంతము, వీజనము, వ్యజనము. తద్వి:—ఁ. కుంచియ-కుంచె, జమిడవీచోపు, జల్లి, జల్లెడ, వింజామర–వింజామరము, వీచోపు, సవరము, సురటి-సురటీ. (ప్రభా. 2, ఆ. 15.) (సం.)-అపూయువు, అవచూలకము, అవచ్ఛాలకము—అవచ్ఛాలికము, ఔశీరము, కుంచము, కేశరము, చామర-చామరము-చామరి, చూలము, జలోద్ధ, ప్రకీర్ణకము, రోమగుత్సము; ౨. జెండాను వ్రేలాడుకుచ్చునకు:— అవచూడము-అవచూలకము-అవచ్ఛాలకము—అవచ్ఛాలికము; ౩. ఏనుఁగుచెవివంటి యొకరకము విసనకఱ్ఱకు:— (సం.)–గజకర్ణము; ౪. యజ్ఞమునందలి విసనకఱ్ఱకు:-రూ-సురటీ. (సం.)- ధవిత్రము; ౫. చామరదండమునకు:-(సం.)-బలి; ౬. వస్త్రముతోఁ గుంద్రముగాఁజేసిన విసనకఱ్ఱకు:-ఆలవట్టము, పరివట్టము, సీవిరి-సీవురు, సూరెపాను-సూరెపాన్పు. (సం.)— ఆలావర్తము, వ్యజనము; 2. పారావత విశేషము: చూ, రూ-సురటీ. 1.

సురటిపీవనులఁబుట్టు, ద్వ. వి: చూ, వాయువు. సాంబ, దే. 13.

సురటీ, దే. వి. రూ-సురటి. 1. పావురము:- ఒడ్డి-ఒడ్డిక–ఒడ్డీడు, పారవము-పారువము-పారువాయ-పౌర్వము-పావురము-పావురాయి. (సం.)—కపోతము, కలకంఠము, కలధ్వని, కలరవము, కామి, కోకదేశము, ఖరప్రియము, గృహకపోతము, గృహనాశనము, చిత్రకంఠము, రుల్లకంఠము, పారావతము, మదోత్కటము. తద్వి:—ఁ. పీటి

పావురమునకు:-(సం)-కోపి; ౨. ఆఁడుపావురమునకు:-(సం.)-కామిని; ౩. పావురముల గుంపునకు:-(సం)-కాపోతము; ౪. పావురాయి భేదములు:— ఒడ్డి-ఒడ్డిక-ఒడ్డీడు, కూకీ, చేపల్లటీ, జట్టి, దూరుబారు, నేలపల్లటీ, పల్లటీ, పేద గువ్వ, బకదారి, బుట్టపిట్ట. లకోరి, సురఁటీ (సం.)—అర్ధ పారావతము, ఘులఘులారవము, (మి): అంతరపల్లటీ; 2. వింజామరము: చూ, సురఁటి. 1; 3: చూ, సురఁటి. 1-౪.

సురకావి, ద్వ. వి. కానిలో నాల్గవభాగము.

సురకొలి, దే. వి. పెద్దఫిరంగి (సుకొలి): చూ: బాణము. 1-౪౫

సురక్రోవి, వా. వి. అగ్నిప్రసరణాయుధము. ఆం, భా. ద్వి. 218: చూ, బాణము. 1-ం. (దీనినే సురకొలిఅనికొందఱు)

సురక్షరము, సం. వి. అ. న. సురుప్పు: చూ, లవణము 1.

సురగలి, సం. వి. ఈ. స్త్రీ. కామధేనువు, వేల్పాటావు: చూ, సౌరభేయి. (ధేనువు. ౯.)

సురగాలి, దే. వి. సుడిగాలి (ఇట్లు సురకరువలి) జై 5, ఆ. 88: చూ, సుడి. ౨.

సురగి, వై. వి.=శిఖరిణీ.రూ-సురిగి.మల్లె*: చూ, హసంతి. 2.

సురగురువు, సం.వి.ఉ.పుం బృహస్పతి: చూ, సురాచార్యుఁడు.

సురజ్యేష్ఠుఁడు, సం.వి.అ.పుం. వేలుపుఁబెద్ద: చూ, బ్రహ్మ.1.

సురటి, సం. వి. ఈ. స్త్రీ. ఒకానొకరాగము: చూ, స్వరము. 2. (చూ, సురఁటియనికొందఱు). వా. వి. (1) రూ—సురఁటి—సురటీ: చూ, రూ—సురఁటి; (2) చూ, రూ=సురఁటీ.

సురటి, వా. వి: చూ, రూ—సురఁటి. (సురఁటీఅనికొందఱు.)

సురతము, సం. వి. అ. న. రతి: చూ, సంయోగము.

సురతాణి, వై. వి. 1. ఇంద్రుఁడు: చూ, సహస్రాక్షుఁడు; 2: (సం): ఇంద్రాణి, ఇంద్రపతి.

సురతాణిలగ్గ, వా. వి: చూ, లగ్గ.

సురతుఁడు, సం. విణ. దయగలవాఁడు: అంశుమంతుఁడు, అభిపన్నుఁడు, ఉదాత్తుఁడు, ఉన్నుఁడు, కారుణికుఁడు, కృపాళువు, దక్షిణుఁడు, దాక్షిణ్యుఁడు, దయాపరుఁడు, దయాళువు, బీభత్సుఁడు, రక్తకుఁడు, వరదుఁడు. (తె.)—అక్కటి. తద్వి —ం. కనికరింపఁదగిన వానికి.—తత. ౨. దయగలది: అక్కటు.

సురదీర్ఘిక, సం. వి. ఆ. స్త్రీ. ఆకాశగంగ: చూ, నది.

సురద్రువు, సం. వి. ఉ. పుం. చిల్ల*: చూ, సల్లకి.

సురద్విషుఁడు, సం. వి. ష్. పుం (రూ—సురద్విట్టు) వేల్పు దాయ: చూ, రాక్షసుఁడు. 1. (ఇట్లు సురారి.)

సురనిమ్నగ, సం. వి. ఆ. స్త్రీ: చూ, సురదీర్ఘిక.

సురపతి, సం. వి. ఇ. పుం: చూ,సురతాణి. 1.

సురపాది, దే. వి: (సం) వృక్షము, సురపాలి, కాకాంగము*. (కాకిదొండ అని కొందఱు)

సురపాలి, వం. వి. ఈ. స్త్రీ.—పై.—

సురపున్నాగము, వం. వి. అ. పుం.=సురపొన్న*: కాంచనము, కాంభోజము, కుంభీకము, కేశరము—కేసరము, కేశరి—కేసరి, కేశవము, తుంగము, దేవవల్లభము, నమేరువు. నాగము, పున్నాగము, పురుషము, స్థిరచ్ఛాయము. (తె.)—పొన—పొన్న, సురపొన్న*. తద్వి.—ం. కోలపొన్నకు.-అంఘ్రిపర్ణి—అంఘ్రిపర్ణిక, అంఘ్రివల్లి, కదళ—కదళము, కలశి—కలసి, కలశీక్లీతని, క్రోష్టుపుచ్ఛి—క్రోష్టుకపుచ్ఛిక—కోష్టుపుచ్ఛిక, కోష్టుకమేఖల, ఖగశత్రువు, గుహా, చిత్రపర్ణి, పృథక్పర్ణి, పృశ్నిపర్ణి, సింహపుచ్ఛి. (తె.)—కోలపొన్న, నేలపొన్న, పొర్లుగాడి, రోఁకటిబాడ. *: ౨. ఏడాకులపొన్నకు.-అయుగ్మపర్ణము, గంధిపర్ణము, గుచ్ఛపత్రము, గుచ్ఛపుష్పము-గుత్సకపుష్పము, సప్తచ్ఛదము, సప్తపర్ణము, సువర్ణచ్ఛదము. (తె.)—ఏడాకులపొన్న*.

సురపొన్న, వై. వి.=సురపున్నాగ*: చూ, సురపున్నాగము.

సురభి, సం. వి. ఈ. స్త్రీ. 1. కామధేనువు: చూ, సౌరభేయి (ధేనువు); 2. ఆవు: చూ, ధేనువు; 3. అందుగు*: చూ: సల్లకి; (చూ, రాజార్హము. 1—30); న. 4. బంగారు: చూ, లోహము. 1; 5. వాసనగల కలువ*: చూ, సహస్రపత్రము: పుం. 6. వసంతఋతువు: చూ, మాసద్వయము (ఋతువులు): 7. చైత్రము: చూ, మాసము. 1; 8: చూ, సంపెఁగ*: 9. జాజికాయ: చూ, సుమనస్సు. 2; స్త్రీ. 10. ఘ్రాణతర్పణము: చూ, వాసన. 1; 11. వాసనమొలక: చూ, సమీరణము (రాజార్హము. 2—౪౨: చూ, సురభి. 3.); విణ. 12. మంచివాసనగలది: కషాయము, తిక్తము, సురభిళము: చూ, వాసన. 1—ంఴ. (చూ, సురభి. 10): 13. మనోజ్ఞమయినది: చూ, హృద్యము.

సురభిపత్ర, సం. వి. ఆ. స్త్రీ. రాజజంబువు*. కోకిలేష్ట, జంబువు, మహాజంబువు (బృహజ్జంబువు, మహాఫల, రాజజంబువు, సురస. (తె.)— అల్లానేరెడు-అల్లానేరేడు-అల్లోనేరెడు-అల్లోనేరేడు, పెద్దనేరేడు. తద్వి.—ం. నేరేడుకు.—ఱూ, జంబువు, జంబూలము. (తె.)—అల్లానేరెడు-అల్లానేరేడు-అల్లోనేరెడు—అల్లోనేరేడు, నేరెడు—నేరేడు; ౨. వేల నేరేడుకు.—ఐరావతము, కాకజంఘిక, కాకజంబువు, కాష్ఠజంబువు, క్షుద్రఫల, జంబూటము, నాదేయి, భూమిజంఘిక, భూమిజంబువు, లకుచము, లికుచము. (తె.)—కాకినేరెడు—కాకినేరేడు, గజనిమ్మ, జన్న, డహావు, వక్కనేరేడు, నేలనేరేడు, పిన్ననేరేడు; ౩. నీరునేరేడుకు:—జలజంబువు, స్నిగ్ధపల్లవము. (తె)—నీరునేరేడు; ౪. (తె.)—నాగనేరేడు; ౫ నేరేడుపండుకు.—జంబువు; ౬. మేరుపర్వతమునందలి నేరేడుకు:—సుదర్శనము.

సురభిపాయకుఁడు, సం. వి. అ. పుం: చూ, మన్మథుఁడు.

సురభిళము, సం. విణ. మంచివాసనగలది: చూ, సురభి. 12.

సురభీకరించు, సం. స. క్రి. వాసనగల దానినిగాఁజేయు.

సురమాయి, దే. విణ. మిక్కిలి నల్లనిది: చూ, వర్ణము. 6.

సురమాలి, దే. విణ. గాలినించినది (దిండు). నీలా. 6. ఆ 90: చూ, లోడు. తద్వి.—కీచుబిళ్ళకు.—సకిన.

సురయాళువు, ద్వ. వి: చూ, రూ—సురియాళువు.

సురర్షి, సం. వి. ఇ. పుం. నారదాదిదేవర్షి: చూ, సన్న్యాసి.

సురలత, సం. వి. ఆ. స్త్రీ: చూ. శశివదన.

సురలి, సం.వి.ఈ.స్త్రీ. సురలితీఁగె*: రూ-సురళి, కాకశ్యామ,

కుజపుట, కుబ్జపుష్ప, జంతుకారి, జతుక, మహాశ్యామ, స్నిగ్ధవృంత. తద్వి –ం. కృష్ణమహా, కృష్ణవల్లి–కృష్ణవల్లిక. (తె)—కమ్మోరాఁకుతీఁగె, నల్లతీఁగె; ఎ. తాంబూలవల్లి—తాంబూలవల్లిక, తాంబూలి, నాగవల్లి; ఱ: (తె.)—ఆకు, తమలపాకు–తములపాకు. (ఈ ం-ఎ-ఱ అనునవి ప్రత్యేక మైనవనియు సురలితీఁగెకు సంబంధించినవి కావు అనియు కొందఱు.)

సురలు, సం. వి అ. పుం. బ. దేవతలు: చూ, సుర. 3.

సురలోకము, సం. వి. అ. పుం. వేల్పాఁబ్రోలు: చూ, స్వర్గము.

సురవర్త్మము, సం. వి. న్. పుం. ఆకాశము: అంగణము, అక్షరము. అంతరిక్షము-అంతరీక్షము, అంబరము, అజము, అనంగము, అనంతము. అపవర్జనము, ఆభ్రము, ఆళికము, ఆకాశము, ఆనందము, ఊకేశము, ఊమము, ఊర్ధ్వము, ఊర్ధ్వవర్త్మము, ఋు, ఏ, కంచుకము, (గగనము, తారాపథము, దివము, దివి) కార్బురము, ఖమ్–ఖంబు, గంగాధరము, ఘనాశ్రయము, ఘామము, జూ, నభము, నాకము, నిరాకారము, నిర్మోకము, నీరంధ్రము, పుష్కరము, బహుళము, భంబు భువనము, మహాబిలము, మేఘద్వారము, తూలము, రోదసి, లేఖగము, వి, వియతు, విష్ణుపదము, విహాయము–విహాయసము–విహాయస్సు, వ్యోమము, శబ్దగుణము, సర్వతోముఖము. (తె)—అప్సుతాత, ఆకసము, ఉప్పరము, ఉప్పరవీధి, గాలితండ్రి, చదలు, చుక్కలతెరువు, దివము—దివి, నింగి, బయలు—బయిలు—బైలు, మబ్బుత్రోవ, మిను—మిన్ను, మొగులుదారి, వేలుపుఁదెరువు – వేల్పాఁదెరువు, పత్తిదొరవేనలి. తద్వి.—ఆకాశమండలమునకు.—ఖగోళము.

సురస, సం. వి. ఆ. స్త్రీ. 1: ఱా, నాగమాత; 2: చూ, సర్పాక్షి*; 3. రాజజంబువు*: చూ, సురభిపత్ర; 4. కృష్ణతులసి*: చూ, హరిప్రియ. 3.

సురసము, సం. వి. అ. పుం. 1. నల్లగగ్గెర*: చూ, సుగంధికము; వైణ. 2. తియ్యనిది: మధురము, స్వాదువు. (తె.)–కమ్మ, తియ్య, తీయ, తీఁపి—తీఁపు. (వి) మాధుర్యము, రుచి, విపాతము. (తె.)—తీఁపి.

సురళి, సం. వి. ఈ. స్త్రీ: చూ, రూ—సురలి.* (సురళితీఁగె.)

సురాకరము, సం. వి. అ. పుం. కల్లుకడలి: చూ, సముద్రము.

సురాగ్రము, సం. వి. అ. న. కల్లుమీఁగడ: చూ, సుర. 2-ం౪.

సురార్ణవము. సం. వి. అ. పుం: చూ, సురాకరము.

సురాచార్యుఁడు, సం. వి. అ. పుం. 1. బృహస్పతి; ఆ–ఆంగిరసుఁడు—ఆంగీరసుఁడు, ఇరేసుఁడు, ఓ, కలసీతుఁడు, గీరథుఁడు, గీర్పతి—గీష్పతి, గురుఁడు—గురువు, చిత్రశిఖండిజుఁడు, జీవుఁడు, దీదివి, ధిషణుఁడు, ధీమంతుఁడు, బృహస్పతి, వచసాంపతి, వాక్పతి, వాగీశుఁడు, వాచస్పతి, వినాయకుఁడు, సురగురువు, సూరి. (తె.)—నుడుగురేఁడు, వేలుపుబొజ్జ. తద్వి.—ం. ఉపాధ్యాయునకు.—బోధకుఁడు. (తె.)—టీచరు–పంతులు, (మేస్టరు); ఎ. వస్తాదు; ఱ. గాన విద్యోపాధ్యాయునకు.— (తె.)— బయకాఁడు. (మిగతవానికి: చూ, పంతులు. 1.); 2. బృహస్పతి గ్రహము:—గోరదుఁడు, గోవిందుఁడు, తథ్యానుజుఁడు, ద, బృహస్పతి: చూ, రాహువు. 1—ఒ.

సురాజీవి, సం. వి. ఇ. పుం: ఆసుతీబలుఁడు—ఆసుతీపలుఁడు, ఇక్షుకుట్టకుఁడు, కల్యపాలుఁడు — కల్యాపాలుఁడు, ధ్వజముఁడు, మందహాకుఁడు, శౌండికుఁడు, సౌరికుఁడు. (తె.)—ఈడిగ, కబ్బలి, కబ్బలివాఁడు, గమళ్ళవాఁడు—గవుండ్లవాఁడు, గౌండవాఁడు–గౌడ్లవాఁడు, గవుఁడు-గౌఁడు, చిటిగాఁడు, మొక్కళి.

సురాటము, అం: చూ, విన్నాణములు.

సురాపానము, అం. 1: చూ, సప్తవ్యసనములు; 2: చూ, మహాపాతకములు.

సురామండము, సం. వి. అ. పుం. 1. కల్లుతేఁట: చూ, సుర 2—ం౧; 2. కల్లుమీఁగడ: చూ, సుర 2—ం౪.

సురారి, సం. వి. ఇ. పుం. రావణుఁడు: చూ, రాక్షసుఁడు. 1. తద్వి.–వలాహకుఁడు, వృత్రుఁడు, శార్దూలుఁడు, శంభుఁడు: (చూ, రాక్షసుఁడు. 1.)

సురాలయము, సం. వి. అ. పుం. మేరువు: చూ, హిమాలయము (పర్వతము. ం౨.)

సురాష్ట్రజము, సం. వి. అ. పుం. 1. తొగరి: చూ, ధాన్యము. ం౭. (కందులకు.— (సం.)—వర్ణి. (తె)—కంది); 2. తొగరిమన్ను: ఆధకి, కక్ష, కరవీరభుజి, కాక్షీ కాశ్మి, ఖల్వము, తాళకము, తువరి, మృతాలకము—మృత్తాలకము, మృత్తిక, మృత్తు, మృత్స, మృత్స్న. (తె.)–తుస్సి-తుస్సె, తొగరి—తొవరి. (చూ, భూమి. 1–ం౬): 3. అడవి తొగరితీఁగె*; (చూ, ధాన్యము. ం౭); తద్వి.— ం. పొట్టికందులకు: కాతువరిక. (తె.)—పొట్టికందులు; ఎ. (తె.)–కొండకంది; 4 సురాష్ట్రజదేశము, సురాష్ట్రము(అనికొండఱు :చూ, దేశములు.

సురాసవము, అం: చూ, ఆసవములు.

సురాళము, దే. వి. 1. భూతాద్యావేశజనిత శిరోభ్రమణము: తద్వి.-దిగదుడుపు, బలాదూరు,మురాళము, 2.కోపావేశము.

సురాళించు, దే. స. క్రి: దిగఁదుడుచు, దిగఁదీయు, బడిద్రిప్పు, బలియు, మురాళించు.

సురాళింపు, దే. వి. దిగఁదుడుపు, బడిసివాటు.

సురి, వై. వి =క్షుర—ఛురికా. (రూ—సురియ—సురె–సుర–సురకత్తి—సూరకత్తి—చుర—చురి—చుయ—చురె—చురకత్తి–చూరకత్తి–చూర–చూరి–చూరీ) చిన్నకత్తి: చూ, రూ—సుదియ.

సురిగ, దే. వి. రూ—సురిగె. చిన్నకొమ్మ: చూ శాఖ 1.

సురిగి, వై. వి.=శిఖరిణి. రూ–సురగి. మల్లె: చూ, హసంతి.2.

సురిగె, దే. వి: చూ, రూ—సురిగ.

సురియ, వై. వి.=ఛురికా. చిన్నకత్తి, కఠారము, కళా. 3, ఆం. 108; ఉ, హరి. 4, ఆ. 212: చూ, రిష్టి. 2.

సురియాళు, ద్వ. వి: చూ, రూ—సురియాళువు.

సురియాళువు, ద్వ. వి. అభూతా, మాలవాఁడు: కడజాతివాఁడు, గోసంగి, తోచ, తోటి,పాణసి,మాల-మాలఁడు,మాలవాఁడు,

వెలివాడవాఁడు, వెలివాఁడు సురయాళువు—సురియాళు-—సురెయాళు (సం.)— అంతావశాయి, అంతావసాయి, అంత్యయోని, అంతేవసాయి-ఆంతేవాసి, అంత్యజాతుఁడు, అంత్యజుఁడు, అంత్యావసాయి. అంత్యుఁడు, కథాప్రపంగుఁడు, చండాలుఁడు — చాండాలుఁడు; జనంగముఁడు, దివాకీర్తి, నిషాదుఁడు, వంచముఁడు, పుక్క-సుఁడు—పుల్క-కుఁడు-పుల్క-సుఁడు, ప్లవుఁడు, శ్వబచుఁడు. తద్విశేషములు. ౧. మాలది. (సం.)—చండాలి; ౨. అగడుగాకి అగడుగాఁడు, వెలివాఁడు, వెలివాడవాఁడు, చీవాట్లమారి, రోఁతలమారి, (సం.)—అధరీణుఁడు, అపధ్వస్తుఁడు, అవగీతుఁడు, అవరీణుఁడు, చండాలుఁడు, ధిక్కృతుఁడు, నిందితుఁడు, పరిత్యక్తుఁడు, భ్రష్ట (భ్రిష్టు), భ్రష్టుఁడు; ౩: దూఅఁబడువాఁడు; (సం.)—నిందితుఁడు, బ్రహ్మబంధువు; ౪. ఉభయభ్రష్టుఁడు. (తె.)-త్రోపనంగొఅవి; ౫. చండాలాదు లేడ్వురయందొకఁడు; అంత్యావసాయి.

సురుఁగు, దే. అ. క్రి. 1. అదృశ్యమగు, నష్టమగు: కనఁబడకపోవు. కాడుపడు—కాడ్పడు, చెడు, చేతవులు, లోటువోవు, వమ్మువోవు, వీటిఁబోవు. (చూ, లాఁచు. 2.); 2. పాఱు: చూ, వెళ్లు. 1; ౩. జాడగాఁబోవు; 4. కదలు: చూ, సలించు; 5. మ్లానమగు. ఆం, భా. తృ. 107: చూ, స్రుక్కు. 14.

సురుగు, వా. వి. 1. చందుకాపెట్టె: చూ, సందుకా; 2: చూ, సొరుగు (చూ, సందుకా.)

సురుగుడు, దే. వి. 1. ఒకానొక యెట్టిచాయనెక్క; 2: (సం.)-అర్కలత, జాతధాతకి*; వా. ౩: సురుగుడుకాయ.

సురుగుడుకాయ, వా. వి: చూ, సురుగుడు. ౩ (చూ, బొప్పి.)

సురుడు, దే. వి. దివిటీకి మాఱుగా కాల్చెడు జుంజము: చూ, జుంజము.

సురుప్పు, వా. వి. సురఖిరము. ఆం. భా ద్వి. 256: చూ, లవణము. 1—౨౨.

సురుమా, వా. వి. ఒకరకము కాటుక. (చూ: చాందు. ౩.)

సురుము, దే. వి: ఉసి—నుసి. కఱుకు—కక్కు, గుండ, గులగుల, చూరు, తురుము—తుఱుము, నగ్గు, నలి, నఱుము, నుగ్గు, నుఱుము, నుసి, నూచ-నూచము, పరుము, పొడి-పొడుము-పొడ్ము. (సం)—క్షోదము, క్షోదితము, చూర్ణము. తద్వి.-౧: నూఱుట, పొడిసేయుట. (సం.)-అవచూర్ణము, అవధ్వంసము, క్షోదము, పేషణము; ౨. గందపుఁబొడి-గందపొడి—గందవొడి, బుక్క-—బుక్కా—బుక్కాము. (సం.)—చూర్ణము, పటవాసకము, పిష్టాతరము, వాసయోగము, శృంగారము; ౩. పండ్లపొడికి. — పలుగఱ; ౪. ఆకుఱాయిపొడికి. — రాపొడి; ౫; చూ, సున్నము; ౬: చూ, రేణువు. 1.

సురుముచేయు, దే. స. క్రి: నఱుమాడు—నఱుము, నుఱుమాడు—నుఱుము, నుఱుముచేయు, పప్పుచేయు (పిండిచేయు), పొడిసేయు.

సురూపుఁడు, సం. విణ. 1. చక్కనివాఁడు: చూ, సౌందర్యవంతుఁడు; 2. పండితుఁడు: సుధి.

సురె, వై. వి. = ఛురికా: చూ, రూ—సురి.

సురెయాళు, ద్వ. వి: చూ, రూ—సురియాళువు.

సురేకారము, ద్వ. వి. రూ—సూరేకారము, ఒకరకము తెల్లి ఉప్పు: చూ, లవణము. 1.

సురోదము, సం. వి. అ. పుం. కల్లుకడలి: చూ, సముద్రము.

సుఱసుఱ, దే.వి. (సురసుర.) 1. స్రుక్కుటయందగు ధ్వన్యనుకరణము. నిర్వ. 7, ఆ. 84: చూ, హూహూ; 2. ఆఁకలివేయుట యందగు ధ్వన్యనుకరణము: చూ, హూహూ; ౩. మండుటయందగు ధ్వన్యనుకరణము: చూ, హూహూ.

సులభము, సం. విణ. = చులకన-సులువు. సుఖముగా లభించునది: లాఘవము, సుకర, సౌకర్యము. (తె.)— చులకన, చెచ్చెర, (విణ) (వి) లగువు, లాగి, లేసు, సన్నసన, సలీసు, సులువు-సుళువు. తద్వి:-౧. మిక్కిలిచులకనకు:-సునాయాసము, సౌకర్యము; ౨. పయిపయిగ—పైపైగ; ౩ (చూ, లాఘవము. 1.)

సులువు, వై. విణ =సులభ. రూ-సుల్వు 1.—పై.—; 2 శీఘ్రము: చూ, స్యదము; ౩: చూ, లాఘవము. 1; వా. 4 ఆరోగ్యము.

సులోచనము, సం. వి. అ. న. కంటిజోడు. (తె.)-ముక్కద్దము.

సుల్తాను, వా. వి. తురుష్కప్రభువు. "ఢిల్లీసుల్తాను".

సుల్వు, వై. విణ: చూ, రూ—సుల్వువు.

సువర్చల, సం. వి. ఆ.స్త్రీ 1.రూ-సవర్చల*: చూ, సూర్యానువర్తిని; 2. సూర్యునిభార్య: చూ, భార్య. 1—౬౪.

సువర్చలము, సం. వి. అ. న: చూ, సుఖవర్చకము.

సువర్ణకదళి, సం. వి. ఈ. స్త్రీ. బంగారుఅరఁటి*: చూ, రంభ. 2. తద్వి:-౧. అరఁటికి:- లోచకము; ౨. ఏడాకులరఁటికి:-విశాలత్వక్కు, విషమచ్ఛదము, శారదము, శారది. (చూ, రంభ.2)

సువర్ణకము, సం. వి. అ. పుం. జేల*: అనీకస్థము, ఆరగ్వధము-ఆర్గ్వధము, ఆరివేరము, ఆరేవతము, కర్ణాభరణకము, కర్ణి, కర్ణికారము, కుష్ఠసూదనము, కృతమాలము, గోమయోద్భవము, చక్రపరివ్యాధము, చతురంగులము, రాజవృక్షము, రైవతకము, వ్యాధిఘాతము, శంపాకము-సంపాకము-శమ్యాకము. (తె.)— రేల—జేల.

సువర్ణచ్ఛదము, సం. వి. అ. పుం. ఏడాకులపొన్న*: చూ, సురపున్నాగము.

సువర్ణనాభము, అం: చూ, సప్తాధికరణములు.

సువర్ణపారేవతము, సం. వి. అ. పుం. పెద్దయీడ*: చూ, శర్కరాంకము.

సువర్ణము, సం. వి. అ. పుం. 1. రూ-స్వర్ణము, బంగారు: చూ, లోహము. 1. (సువర్ణము=ఇరువదిరూకల యెత్తుగల బంగారము. 80 గురిగింజలయెత్తు. ఫలము=ఎనుబదిరూకలయెత్తు. 320 గురిగింజలయెత్తు); 2. అరవరా: పిచ్చువు, హిరణ్యము. (తె.)—మాడ, సొన్నము, సొన్నా: 3. ధనము: చూ, హిరణ్యము. 2; 4. ఒకరకముపువ్వు: చూ, సుమము. ౬. (ర); 5. నల్లఅగలు: చూ, రాజార్హము. 1—౧౫;

విణ. 6. మంచివర్ణముగలది; అం. 7: చూ, దానములు.

సువర్ణాళి, సం. వి. ఈ. స్త్రీ. కర్ణ*.

సువర్లోకము, అం: చూ, ఊర్ధ్వలోకములు.

సువల్లి, సం. వి. ఈ. స్త్రీ. కారుగచ్చ*: చూ, సోమరాజి.

సువహ, సం. వి. ఆ. స్త్రీ. 1. అందుగు*: చూ, పల్లకి; 2. కారేలకి*: చూ, సన్నరాస్టము; 3. ఈషితప్రియము, ఉపనక్తము. కాంక్షితప్రియము, కాకాండము, గోధాపది, చర్మారము. (తె.)— చెప్పుటట్ట—చెప్పుతట్ట*; 4. నల్లవావిలి*: చూ, వావిలి. ం. తద్వి:-వావిలికి:—సిందురము, సిందువారకము; 5: చూ, సర్పాక్షి*; 6: చూ, వీణ; విణ. 7. సుఖముగ మోవఁదగినది.

సువారంపుటిల్లు, వా. వి. అడసాల: చూ, సదనము. 6.

సువారంపువాఁడు, వా. వి. అడబాల: చూ, సూపకారుఁడు.

సువారము, వై. వి. = సూపకార. వంట. రామా. 7, ఆ. 107: చూ, సూపకారము.

సువాల, ద్వ. వి. (రూ-సువ్వలాల-సువ్వాల-సువ్వి.) (సువ్వి + అలతి) సువ్వియను పదముతో ఆలాపముచేసి పెండ్లింద్ల యందు ఆఁడువారు పాడెడిపాట: చూ, స్వరము. 2; అం. 2. ఒకానొకవృత్తము: చూ, వృత్తము. 1.

సువాసన, సం. వి. ఆ. స్త్రీ: చూ, వాసన. 1.

సువాసిని, సం. వి. ఈ. స్త్రీ. రూ-స్వవాసిని. 1. ముత్తయిదువ: చూ, స్త్రీ; 2. పుట్టినింటనుండెడియాఁడుది: చూ, స్త్రీ.

సువిరేచని, సం. వి. ఈ స్త్రీ. ఆకుజెముడు*: దళస్నుహి, పత్రస్నుక్కు, పత్రస్నుహి, వజ్రద్రువు, వజ్రి, శ్వానజిహ్వ, తద్వి:— చూ, స్నుహి*.

సువర్చిత, సం. వి. ఆ. స్త్రీ. 1. సులభముగాపిదుకఁదగినయావు: చూ, సౌరభేయి (ధేనువు); విణ. 2. మంచివ్రతముగలది.

సువ్వాల, ద్వ.వి.(సువ్వి + అలతి + అలతి): చూ, రూ-సువాల.

సువ్వాల, ద్వ. వి. (సువ్వి + అలతి) —పై.—

సువ్వానుఁడు, వా. వి. అడబాల. ఆం, పదా. నర. 24: చూ, సూపకారుఁడు.

సువ్వి, దే.వి దంచుటయందగుధ్వన్యనుకరణము: చూ, హూహూ.

సుశబ్దిత, అం: చూ, గుణములు.

సుశవి. సం. వి. ఈ. స్త్రీ: చూ, రూ—సుషవి.

సుశిమము, సం. వి. అ. న: చూ, రూ—సుషిమము.

సుషమ, సం.వి.అ.పుం. 1.మిక్కిలి శోభ: చూ, శోభ.4.(వెలుతురు.1); విణ. 2. సరిసమానమైనది: ఋజువు, తులితము, ప్రకాశము, ప్రగుణము,ప్రతీకాశము, భూతము, సంకాశము, సదృక్షము, సదృశము, సన్నిభము, సమ, సమ్మితము. (తె.)— చదరము, బరాబరి, సరి, అవ్య.-అ; 3. మనోజ్ఞమైనది: చూ, హృద్యము. 2.

సుషవి, సం. వి. ఈ. స్త్రీ. రూ-సుశవి. 1. కాఁకర*: ఊర్ధ్వాసితము, కండురము, కటిల్లకము--కఠిల్లకము—కఠిల్లము, కాండకటుకము, కారవల్లి. కారవేల్లకము—కారవేల్లము, విశాఖ. (తె.)--కాఁకర, పొట్ల*; తద్వి:—ం కర్కటకి (తె)—గొడ్డుఁగాఁకర; ం. కర్కోటకి, కర్కోటము, ఫలపూరకము, వాయసి, సుకందకము. (తె.)— పొట్టికాఁకర, మట్టుకాఁకర; 3. (తె.)- కొమ్మ్మికాఁకర; 4. చిరాయువు, వాతాయువు. (తె.)- ఊరకాఁకర; ఒ. మహాకార వేల్లము. (తె.)- పెద్దకాఁకర; 6. అడవికాఁకరకు:— ఉత్పలపూరక, కంకణ్యము, కంకసి, కందఫల, కర్కోటకి, కుడుహుంచి, క్షుద్రికారలిక (క్షుద్రికారవేల్లము-క్షుద్రికారవేల్లి), వనకారవేల్లము, వాయసి. (తె.)- అడవికాఁకర, ఆఁగాఁకర; 7. శత్రవల్లిక. (తె.)- బుడ్డకాఁకర*; 2. జీలకఱ్ఱ: అజాజి, ఉత్తరాపథము, కటుక, కణ, కరము. కృష్ణ, కృష్ణసఖి, జరణము, జీరకము, జీరణ-జీరణము, జీరము. (తె.)—జిలకఱ-జిలకఱ్ఱ జీలకఱ-జీలకఱ్ఱ తద్వి:-ం. నల్లజీలకఱ్ఱకు:-ఉపకుంచి(భి)క, కారవి, కాల, కాలి—కాళి—కాళిక, కుంచిక-కుంజిక, కృష్ణ, కృష్ణజీరకము, క్షోజి, ఘోష, చత్ర, జీరణ-జీరణము-జీరము, పృథువు-పృథ్వి, శూలఘ్న, శూలకుంచిక, శోభకుంచిక, సుశవి-సుషవి. (తె.)—నల్లజీలకఱ్ఱ-నల్లజీలకఱ్ఱ. సోఁపు; ం. సన్నజీలకఱ్ఱకు:- కణజీరకము, క్షుద్రజీరకము, క్షుద్రజీవము. (తె.)- సన్నజీలకఱ్ఱ; 3. తెల్లజీలకఱ్ఱకు:-కణజీరకము, కణాది, గౌరజీరకము, జరణము, శ్వేతజీరకము. (తె.)-తెల్లజీలకఱ్ఱ; 3. క్షుపాలువు, పావీయాలువు*. (ఒకరకము కంద అని కొందఱు.)

సుషవికాఫల, సం. వి. ఆ. స్త్రీ: పావీయవల్లి, రాజిరాజి. (తె.) ఆరెతీఁగ, *.

సుషి, సం. వి. ఇ. స్త్రీ. (రూ-సుషిరము-సుశిరము) బెజ్జము: చూ, రంధ్రము. 1.

సుషిర, సం. వి, ఆ. స్త్రీ. రూ—సుశిర. గువ్వగుత్తిక*: చూ, రాజార్హము, 1-ర.

సుషిరము, సం. వి. అ. న. 1: చూ, రూ—సుషి; పుం. 2. కిక్కిసః చూ, హరిత. (తృణము. 1.); విణ. 8. బెజ్జముగలది; 4.(రూ-శుషిరము) పిల్లంగ్రోవిలోనగువాద్యము; చూ, వాద్యములు. (దీనినే ఆహికమని కొందఱు: చూ, వీణ. చూ, స్వరము. 2.) (చూ, సుషిరవాద్యములు)

సుషిరవాద్యములు, అం: పాలిక, కాహళి, వాసము, ముకుళి, మధుకరి, వంశము,శంఖము,శుకి.శృంగము,సదుర్లపి. (10.)

సుషుప్తి, సం.వి. ఇ స్త్రీ. 1. ఒళ్ళెఱుంగనినిద్ర: చూ,స్వప్నము. 2; అం. 2: చూ, అవస్థలు.

సుషుమ్న, అం: చూ, నాడులు.

సుషుమ్ననాడి, అం.—పై.—

సుషేణము, సం. వి. అ. పుం. కలివి*: చూ, సామ్లపుష్పఫల.

సుషేణిక, సం. వి. ఆ, స్త్రీ. నల్ల తెగడ*: చూ, సర్వానుభూతి.

సుష్ఠు, సం. అవ్య. 1. మిక్కిలియనునర్థమందు. వర్తించును: చూ, బలవత్; వా. 2. మంచితనము.

సుసారము, సం. వి. అ. పుం. ఇంద్రనీలము: చూ, రత్నములు.

సుస్థి. వా వి 1. తెవులు: చూ, రోగము.1: 2. సోమరితనము: చూ. స్థానము (విలంబము. 1.): 3. ఆశ్రిద్ధ.

సుహృత్సమ్మితము, అం. (పురాణము): చూ, కావ్యము 5. (శాస్త్రములు.)

సుహృదుఁడు, సం. వి. ద్. పుం. 1. చెలికాఁడు: చూ, స్నేహితుఁడు; 2: చూ, హృదయాళువు; అం. 3;చూ, సుహృదులు.
సుహృదులు, అం: చూ. రాజ్యాంగములు(చూ, సప్తాంగములు. అంగము. 9.)
సుహోత్రుఁడు, అం: చూ, మహారాజులు.
సుహ్మ, అం. ఒకానొక దేశము: చూ, సీమ. (1)(దేశములు.)
సుళువు, వై. విణ.=సులభ: చూ, రూ. సులువు.
సుళ్లమారి, దే.విణ. 1. సుడులుగలవాఁడు; 2. చుట్లబెట్టువాఁడు.

సూ

సూ, వై. అవ్య. 1.=స్మ చూడుమి: చూ, రూ—సుమ; 2. నిశ్చయార్థకము, సుమీ. ఆం. భా. తృ. 68: చూ,సత్యము 1.
సూకరము, సం. వి. అ. పుం. 1. పంది: ఆఖనికము, ఆఖువు, ఆరువు, ఆసురి, కమలాసనము, కాకరూటి, కిటి, కిరము, కిరి, కుందారము,కుఖనకము,ఖుముఖము,కోలము, క్రోడము, గృష్టి-ఘృష్టి, ఘుర్ఘురి, గ్రాహము, ఘోణి, చక్రముఖము. జలప్రియము, దంష్ట్రాయుధము, దంష్ట్రి, పౌత్రి,మృడ్కిర, రోమశము, స్తబ్ధరోమము, స్థూలనాసము.(తె)ఱిటమెకము, ఱిఁదుమెకము, ఒంటరి, ఒంటరికాఁడు, ఒంటికాఁడు,కొమ్మ్ము కాటు,కొమ్ముకాఁడు,గుర్గురించుమెకము, గుర్గురింత, గూఁటి, చప్పరించుమెకము, చప్పరింత, జాగిలంబులమిత్తి, పంది, పీఁటవెట్టుమెకము, ముట్టెమెకము, ముస్తైలమేపరి, తద్వి శేషములు.—ంగ: గ్రామసూకరము, విట్చరము. (తె) ఱిరబంది; ఎ. ఏదుపందికి.—శలలము-శలము, శలలి—శల్లకి, శలాక, శల్యకము—శల్యము, శ్వావిధము. (తె) ఏదు, ఏదుపంది, నెలపంది. ముండ్లపంది—ములుపంది, సలుగు—సలువు; ఙ. నీరుపందికి.—ఆలస్యము, కచ్ఛపసంస్థానము, కుటిచరము, ఘోషికము, శంకువు.(తె.) నీరుపంది. (చూ, జలసూకరము, జలరూపము; చూ, మత్స్యము. 1—3.); ళ. అడవిపందికి—వనసూకరము. (తె.) అడవిపంది. ఱ. కచ్ఛ, వరాహ—వారాహి. (తె.) ఆఁడుపంది; ఒ. ఆదివరాహమునకు.—(తె.) తొలుపంది—తొల్పంది; ఔ. శల్యకము. (తె.) ఆఖుగ-ఆఖువ, ఇబ్బంది: ం. కొంకణదేశపు ఆఖువకు: కందాళువు, కానకందము, కాసాలువు; ఁ. కోడెవయసుగల పందికి.-(తె.) చులరము; ంం. అడవిపందికి.—ఏకచరము, ఏకలము, వనసూకరము, వాలమృగము. (తె.) అడవిపంది, అడవిరాజు, ఏకలీఁడు, ఏతలము, బంటుమెకము. మొట్టిమెకము, మోటజారుమెకము, మోటుమెకము, మోటువామెకము, రోబంటరి-రోబంటరి, వాలుమెకము, వేల్పులమిత్తి; ంఁ. (చూ, వరహావతారము); ంఅ. పందికోఅచివరకు.-ఫలము; ంఇ. పందికోఅకు:-చూ, పల్లు 1-ఎ; ంఈ. పందిమూతికి.-పోత్రము.
సూకరీప్రసవన్యాయము, న్యా. పంది పిల్లలను గనినట్లు సంఖ్యాధికము నిరర్థకము, నిరుపయోగము నగుట.
సూక్తద్రష్టలు, అం: శతర్చులు, మధ్యములు, క్షుద్రసూక్తులు, మహాసూక్తులు. (4.)
సూక్తములు, అం: నారాయణసూక్తము, పురుషసూక్తము, శ్రీసూక్తము, భూసూక్తము, నీళాసూక్తము. (5.)
సూక్తి. సం వి.ఈ.స్త్రీ =సుక్తి. వృత్తాంతము: చూ,సమాచారము2.
సూక్ష్మ, నం. వి. అ. స్త్రీ. పత్రల*: చూ, సూక్ష్మల.
సూక్ష్మఖండములు, సం. వి. అ. న. బ. తుత్తునియలు: చూ, శకలము. 4.
సూక్ష్మతండులములు, సం. వి. అ. న. బ. గసకము. (తె.)-గసగసలు-గసగసాలు.
సూక్ష్మదారువు, సం. వి. పుం. 1. దేవదారువు*:ఆమీవత్కము, ఉచ్ఛ్రితము, కాష్ఠదారువు. కలింజము, కిలిమము, కృమిఘ్నము, దారువు, దేవకాష్ఠము. దేవదారువు, ద్రుకిలిమము. ద్రుమము, పారిజాతకము, పారిజాతము, పారిభద్రము, పీతదారువు, పూతికాష్ఠము, పూతిదారువు, భద్రదారువు, వరచందనము, శకృత్పాదపము, (తె.) దేవదారి. తద్వి.—ంగ బాడిద చెట్టుకు.-అంసరంగికము, అంసరంగీకము, కపికచ్ఛ్వము, నింబతరువు, పారిభద్రము (అనికొందఱు), రోహిణము, వారిజము. (తె.): బాడిద—బాడిదము—బారిదము—బారిసము-వారిజము-వారిదము *.
సూక్ష్మపర్ణి, సం. వి. ఈ. స్త్రీ. రామదూతి అను ఒకరకము తొఱసి*: చూ, హరిప్రియ.
సూక్ష్మఫల, సం. వి. అ. స్త్రీ. గురుగు*: చూ, హస్తిని.
సూక్ష్మము, సం. వి. అ. న. 1. అధ్యాత్మము, బుద్ధి: చూ, హృల్లేఖము. 2; 2. కపటము: చూ, వ్యాజము. 1. తద్వి.—కపటపువంచనకు.—(తె.) మెలక: పుం. 3. అణువు: చూ, స్వల్పము; విణ. 4. సన్నము, అలకన, సయికము-సైకము: చూ, స్వల్పము; 5. పరమాత్మ: చూ, హంసుఁడు; అం. 6: చూ, అలంకారము. 3 ("ఇతరుల భావమెఱింగిన భావగర్భితచేష్ట: ఉదా.— నేను గనుఁగొనుచుండఁ దన మౌళిమణిం గచముచేఁ దప్పె"); అం. 7: చూ, శరీరములు: 8: మా, లక్ష్యములు; 9:చూ, ఆగమములు (ఉపవిద్యలు11-ం).
సూక్ష్మల, సం.వి అ స్త్రీ. సన్నయేలకి*.వయస్థ*; చూ,పత్రల.
సూచకము, సం. వి. అ. పుం. 1: చూ, సూది; 2. నక్క: చూ, సృగాలము; 3. తుక్క: చూ, శునకము; 4. కాకి: చూ, సకృత్ప్రజము; 5. పిల్లి: చూ, మార్జాలము. తద్వి.—పూతిమార్జాలమునకు:— లోమశము, శాలి; 6. తెలియఁజేయుట:—అభిధాయకము, ఆవేదనము, సూచన. (తె.)—ఎఱుక, తెలుపుడు-తెల్పుడు. తద్వి.—తెలిసికొనఁదగినది:-అనధేయము; 7. మొఱిగెడి కుక్క: చూ, శునకము.
సూచకుఁడు, సం.విణ. 1. కొండెము చెప్పువాఁడు: కర్ణేజపుఁడు, ద్విజిహ్వుఁడు,పిశునుఁడు. (తె.)-అంగుడుదుడిపి-అంగుడుదుడుపు, అగ్గిపుల్లగాఁడు, ఇల్లామల్లి, ఒరుదలకాఁడు, కొండగీఁడు, కొండియుఁడు—కొండీఁడు (కొండెకాఁడు)-కొండెగీఁడు, చాడీకోరు, చాడీగొట్టు, తంటలమారి-తంటాలమారి, తనకలి, బందులమారి; 2. బోధచేయువాఁడు:— అనుశాసకుఁడు, ఉపదేశకుఁడు, ఉపదేష్ట, బోధకుఁడు. (తె.)—

నేర్పువాఁడు; 3. పేచీకోరుఁ చూ, లడాయిగాఁడు.

సూచన, సం. వి. ఆ. స్త్రీ. 1. ఛాయ. (తె.)—అయిపు-ఐపు-అద-అడపొడ, ఆచూకి-ఆచోకి, ఇక్కువ, ఈగడ, ఎచ్చరిక-హెచ్చరిక, కందువ, కన్ను, చాయ—చూచాయ, చొప్పు, డాడ, తాపి తాపీ, పత్తా, పొదువ, పికరు, పులుగు, పొలకువ, పొలము, పోబడి-పోవడి, పంచు, పడి, పవ-పవడి-పవ్వడి, సావ. తద్వి.—ం. కాలిజాడకు:—వర్తని; 2. గ్రుచ్చుట: 3. తెలుపుట: చూ, సూచకము 6; 4. చూపు: చూ, వీక్షణము

సూచి, సం. వి. ఈ. స్త్రీ. 1. (రూ-సూచిక—సూచిని-సూచ) కూర్చిక: చూ, సూది; అం. 2: చూ, అసంయుత హస్తములు; 3: చూ, చరణక్రియలు; 4: చూ, ఆసంహత వ్యూహములు; 5: చూ, ప్రధాన వ్యూహములు; 6: చూ, దండవ్యూహములు; 7: చూ, కరణములు; 8: చూ, ఆకాశచారులు.

సూచించు, సం. స. క్రి. 1. జాడగా తెలియఁజేయు (తె.)—ఎగఁబోయు; 2. తెలియఁజేయు.

సూచిక, సం. వి. ఆ. స్త్రీ. 1.=సూది: చూ, సూది; విణ. 2. తెలియఁజేయునది.

సూచితము, సం. విణ. 1. జాడగా తెలుపఁబడినది, ఉచితము: చూ, స్పష్టము; 2.తెలుపఁబడినది,ఉచితము: చూ, స్పష్టము.

సూచినుకు, వా. వి. అల్పధారావర్షము. ఆం. భా. ప్ర. 74: చూ, సోన (వాన, 1).

సూచియానము, సం. వి. అ. న. (రూ-సూచీనము-సూచీవయనము-సూచీవానము): చూ, సూయాణము. 2.

సూచీనము, —పై.—

సూచీవయనము, —పై.—

సూచీవానము, —పై.—

సూచీకటాహన్యాయము, న్యా ఒక పనివానికి గాబొకటియు, సూదొకటియు చేయుమని జెప్పఁ గొంతకాలమునకు సూదియిచ్చి గాబిమ్మనిఁ దొందరచేసినపుడు రెంటిలో నొకటినిచ్చి యుండ రెండవదానికి యింత తొందర యేల ననిసరీతి.

సూచీపుష్పము, సం.వి.అ పుం. వలీనకము*: చూ, మొగలి. తద్వి.—మొగలికి:—స్త్రీ భూషణము:- (చూ, స్వర్ణకేతకి)

సూచీముఖభేద్యము, జా. దట్టముగా నున్నది. సూదితో భేదింపఁదగనది. "పెరిఁగి సూచీముఖ భేద్యంబులగు నంధకార ధారాచ్ఛట ల్గారుకొనిన" (పాండురంగ మాహాత్మ్యము)

సూచీముఖము, సం. వి. అ.పుం. 1. అమ్ము: చూ, బాణము.1; 2. ఒకానొక పక్షి: చూ, శకుంతి (పక్షి); అం. 3. అభినయ హస్తవిశేషము. (తక్కిన వ్రేళ్లు ముడువఁబడి ముక్కు మోవి లివుగా చాఁపఁబడిన చూపుడు వ్రేలుగలది, సూచి,: చూ వ్యంజకము. 1; 4: చూ, బాణాగ్రములు.

సూచీవానకర్మ, అం: చూ, ఉపవిద్యలు (సూదులచేతఁ గుట్టు పని విశేషము)

సూచీశతపత్రన్యాయము, న్యా. నూఱుతామరఱేకులు ఒకదాని పై నొకటియుంచి సూదితోఁ గసిక్కున గ్రుచ్చగా నన్నియు నొక్కమాఱు చిల్లులుపడినట్లు కాన్పించునుకాని నూఱును నూఱు కాలములయందుఁ జిల్లులుపడినవి. అతి సూక్ష్మమగుటచేఁ దెలియదను రీతి.

సూచ్యము, అం. విష్కంభము, చూణిక, అంకాస్యము, ప్రవేశకము, అంకావతరణము (5) (వీని యర్థవివరణాదులా యాపదముల కడ జూపఁబడెను).

సూటి, దే. వి. 1. గుఱి. రామా. 2, ఆ. 70: సడ్డ, సరకు. (సం.)—వేధ్యము, శ్రద్ధ: చూ, లక్ష్యము. 1; 2: చూ, విధము. 1. నిర్వ. 8, ఆ. 74.

సూటికాఁడు, దే. విణ. 1. అంపకాఁడు: చూ, విలుకాఁడు (అనుబంధములో చూడుము); 2:అంపకాఁడు, గుఱికాఁడు. (సం.)—కృతపుంఖుఁడు, కృతముఖుఁడు, కృతహస్తుఁడు. సుప్రయోగ విశిఖికుఁడు; 3: చూ, సౌందర్యవంతుఁడు.

సూటిపడు, ద్వ. ఆ. క్రి. 1. సరిదాఁకు. వసు. 2, ఆ.87: చూ, సరిపడు. 1; 2. యుక్తమగు: చూ, సరిపడు. 2.

సూడకములు, అం. (చూ. తాళము. 2 తాళములు): ధ్రువము, మటిమము, రూపకము, త్రిపుట, జంపె, అట-అటతాళము, ఆట-ఆటతాళము, ఏకము (7)

సూడించు, దే.అ.క్రి. పగగొను. విక్ర. 8,ఆ. 53: సూడుకొను.

సూడిగము, దే. వి. 1. వాలకము, ఆఁడుదాని చేతిగాజు. కాశీ. 5, ఆ. 145: చూ, భూషణము. 2; 2. చేతికడియము. అచ్చ. సుం.కాం.184:చూ,భూషణము.2.(బ సూడిగములు).

సూడిద, దే. వి. కానుక. జై. 3, ఆ. 78: రూ-సూడిదె: అప్పనము, ఉడుగర, ఉపారము, ఉలుప-ఉలుపా, కట్టనము—కట్నము, కయికానుక-కైకానుక, కానిక-కానికె-కానుక—కాన్క, చందా. దాయము, పగిడి—పగిది, పావడము, పోరచి, లంచము, వాతికాను, వీడు. (సం.)— ఆమిషము. ఉత్కోచము-ఉత్కోచము, ఉపగ్రాహ్యము, ఉపచారము, ఉపద, ఉపదానము, ఉపప్రదానము, ఉపహారము, ఉపాయనము, కరదము, ఛాయ, దండము, ప్రదేశనము, ప్రాభృతము, బలి, లంచము. తద్వి:— గిరహన్యపు లంచము: (చూ, సిస్తు. 1.)

సూడిదె, దే. వి. —పై.—

సూడు, దే. వి. 1. ఈర్ష్య: చూ, హంస. 7; 2. ప్రతివైరము. ఆం, భా. ప్ర. 135: చూ, వైరము; 3. పగవాఁడు: చూ, శత్రువు. 1; 4. పగ: చూ. వైరము.

సూడుకాఁడు, దే. వి. పగవాఁడు: చూ, శత్రువు. 1; 2. అసహనుఁడు, అసహిష్ణుఁడు-అసహిష్ణువు, అసూయాపరుఁడు, ఈర్ష్యాళువు--ఈర్ష్యాలువు, కుతాకువు, కుహకుఁడు —కూహకుఁడు-కుహనుఁడు, విరతిశీలుఁడు. (తె.)— ఈసుకాఁడు, ఉడుకుఁబోతు, ఏవకాఁడు, ఓర్వలేనివాఁడు:

సూడుకొను, దే. అ. క్రి. 1. పగగొను. భో. 3. ఆ. 37: ఈరసించు, ఒడ్డారించు. కంటగించు, పగఁబట్టు, పగఁగొను,

మచ్చరించు–మచ్చరికించు, సూడించు, సూడుపట్టు. (సం.)-ద్వేషించు, విద్వేషించు, విరోధించు, విషమించు, వైరించు; 2: (మి) అసహనపడు. (తె.)—ఈరసించు, కాంతాళపడు: వా. 1. చలపట్టు, చలపొడుచు, చలముకొను, చలపోరు, మచ్చరించు — మచ్చరికించు (సం.) ఆగ్రహించు; వా. 1. గర్భముధరించు (అని కొందఱు.)

సూడుపట్టు, దే. స. క్రి. విరోధించు. నై. 8, ఆ. 50: చూ, సూడుకొను.

సూతకము, సం. వి. అ. న. 1: జాతాశౌచము. (తె.)—పురుడు; 2. మైల: చూ, మృతాశౌచము; పుం, న. 3: చూ, సూత్రము.

సూతపుత్రకుఁడు, సం. వి. అ. పుం: అంగరాజు, అంగాధిపుఁడు. అర్కజుఁడు అర్కనందనుండు, ఏకవీరుఁడు, కర్ణుఁడు, ఘటోత్కచాంతకుఁడు, చంపేశుఁడు, యువరాజు, రాధేయుఁడు, వసుషేణుఁడు. (తె.)—ప్రొద్దుఁగొడుకు, ప్రొద్దుఁబట్టు, ప్రొద్దుకూన, ప్రొద్దుచూలి. (సూత్రపుష్పకుఁడు అని కొందఱు.)

సూతము, సం. వి. అ. పుం. పాదరసము, అమరము, అవిత్యజము, అశోకము, చపలము, ఖేచరము, పతంగము, పారతము, పారదము, బలము, ముకుందము, రదము, రసధాతువు, రసము, రాసము, రుద్రశుక్లము, శిరోత్తమము, సన్నేరము. (తె.)—పాదరసము.

సూతి, సం. వి. ఈ. స్త్రీ. 1. కుట్టు; చూ, స్యూతి. 1; 2: ప్రసవము, ప్రసూతి, సూనము. (తె.)— కానుపు—కాన్పు, పెసవము. తద్వి.—ఁ. పక్షాదుల యానికకు.—ప్రసవము. (తె.)—ఈఁత, ఈనిక; 2. గర్భస్రావమునకు.—(తె.)-కట్టుక—కట్టుగ; 3. పశుగర్భస్రావమునకు.— (తె.)—కట్టుక—కట్టుగ; 4. గేదె ప్రసవమునకు.—గువాకము—గూవాకము—గువాకువు.

సూతిక, సం. వి ఆ. స్త్రీ: జాతపత్య—జాతాపత్య. ప్రజాత, ప్రసూత. (తె.)—పురుటాలు—పురుటియాలు, బాలింత—బాలెంత, బాలింతరాలు, బాలెంతరాలు, బిడ్డతల్లి (చూ, స్త్రీ).

సూతికాగృహము, సం. వి. అ. న (రూ—సూతకాగృహము) పురిటియిల్లు: చూ, పదనము. 1.

సూతిని, దే. వి. సూతిని యను దేశము. నీలా. 3, ఆ. 90: చూ, సీమ (1)—ఆఁ.

సూతుఁడు, సం. వి. అ. పుం. 1 తేరుగడపువాఁడు: చూ, సారథి, 2. బట్టువాఁడు: స్తుతిపాఠకుఁడు, స్వస్తిముఖుఁడు: చూ, పంది; 3. వడ్లంగి: చూ, స్వర్ణకారుఁడు,

సూత్థానుఁడు, సం. విణ. 1. నేర్పరి: చూ, సమర్థుఁడు; 2. శరీరము దాఁచనిబంటు: చూ, హంవీరుఁడు. 2.

సూత్రగ్రాహకుఁడు, అం: చూ, హయపాలక భేదములు.

సూత్రతంతువు, సం.వి. అ.పుం. పుస్తె, మంగళసూత్రము: చూ, భూషణము. 2.

సూత్రధారుఁడు, సం. వి.ఆ. పుం. 1. ఆటాడించువాఁడు: (తె.)-కీలుకాఁడు, జంత్రకాఁడు, తారి–దారి-దారిదారి; 2. వడిపించువాఁడు; 3. వడ్లంగి, సూతుఁడు: చూ, స్వర్ణకారుఁడు; 4. ఇంద్రుఁడు: చూ, సహస్రాక్షుఁడు; అం. 5. నాటకకథను నడిపించువాఁడు: చూ, నటి.

సూత్రపడు, మి. అ. క్రి. జితపడు: చూ, సరిపడు. 2.

సూత్రపుష్పకుఁడు, సం. వి ఆ. పుం: చూ, సూతపుత్రకుఁడు.

సూత్రపుష్పము, సం.వి.అ.పుం. ప్రత్తి*: చూ, సముద్రాంత.3.

సూత్రము, సం. వి. అ. న. 1. నూలిపోఁగు: అంశువు, అల్పము, ఊర్ణ, క్ష్ల్లకము, క్ష్ల్లము, తంతువు, తనువు, దభ్రము, శ్లక్ష్ణము, సూక్ష్మము, స్తోకము. (తె.)-అలుపము, తంతువు, నూలు, పోఁగు—ప్రోఁగు — ప్రోవు, పోఁచ — ప్రోఁచ. తద్విశేషములు.—ఁ. బ్రహ్మసూత్రమునకు.-త్రిసూత్రము. (తె.)—మున్నూలు—మూన్నూలు, ముప్పిరి, ముప్పేట; 2. పట్టుపురుగునేసెడు పట్టునూలుకు.- (తె)-పొత్తినూలు, పొత్తు; 3. పట్టునూలుకు —పట్టము. (తె.)—పట్టు, దసిలీ, బురుసా, మొగ్గపట్టు; 4. ఎఱ్ఱపట్టుకు.— (తె.)—బురుసా; 5. నూలుతునుకకు.- పక్ష్మము; 6. నూలి మొలత్రాడునకు.-ధటిని; 7. నూలుపిడికి.— (తె.)—పాగడ, పిడి; 8. దూర దూరముగాపోయు నూలిపోఁగునకు. — (తె.)—పాలు పోఁగు; 9. ముప్పదియెనికల నూలునకు. — (తె. — పుంజము; 10: (తె.)—కండియ—కండె, నూలుకండె, పుత్తడ, సరిగ; 11: వంచెనుతీసి చుట్టిన నూలుకు.— (తె.)—ఈరె; 12. ఎఱ్ఱనూలుకు:— (తె.)—తొగరు; 13. పొడుగుపోఁగునకు.— (తె.)—ఓతము; 14. గట్టి నూలిపోఁచలకు. — (తె.)-చెవికలు; 15. జందెమునకు.- (చూ, సూత్రము. 1-ఁ): ఉత్తరీయము, ఉపవీతము, పవిత్రము, బ్రహ్మసూత్రము, యజ్ఞసూత్రము, యజ్ఞోపవీతము, సప్తతంతువు, సూత్రము. (తె.)—జందియము-జందెము—జన్నిగము, పోఁచ—ప్రోఁచ; 16. మెడను దండవలె వ్రేలెడు జందెమునకు-కంఠలంబితము, నివీతము; 17: (చూ, వ్రతసూత్రము): భుజిష్యము. (తె.)-డోరము-దోరము; 18. సందిటఁగట్టుకొనెడు తోరము.—(తె.)-దండచేరు; 19. యోగులు జందెమువలెవేసికొనెడు పట్టులో నగువాని పట్టెకు.—పరికరము, పర్యంకము—పల్యంకము, పర్యస్తిక, యోగపట్టము. (తె.)— ఒడ్డాణము, జోగపట్టియ-జోగవట్టె — జోగిపట్టియ — జోగిపట్టె — యోగపట్టె: 20. ఎద్దుమొదలైనవాని మెడనుగట్టెడు పట్టెడకు.— (తె.)—పట్టెడ; 21. ఎడ్లకొమ్ములకుఁగట్టెడు కుచ్చుల తోలు త్రాడుకు.— (తె.)—తలత్రాడు, పగ్గము-ప్రగ్గము; 22. మంచపుపట్టెడకు.-(తె.)-నవారు పట్టెడ; 23. దూదిచుట్టకు.- తూలనాసిక, తూలనాళిక, పంజిక–పింజిక. (తె)-దూదిచుట్ట, ఏకు; 24. త్రాడుకు-ఆభీషువు. కుశ, చిదురము, పాశము, రజ్జువు, రశ్మి, వటము, వటి, శుంభము. (తె.)—

కంబరత్రాడు, కొబ్బరిత్రాడు, చేత్రాడు, చేరు — చేఱు, తాడు — త్రాడు. దారము, పగ్గము — ప్రగ్గము, బొందు, వదము; ౨౫. బట్టలారవేసికొనుటకుఁగట్టిన త్రాడునకు — దండిక. (తె.) — దండియ — దండియము — దండెము — దణ్ణెము; ౨౬. జెట్టియుపకరణమునకు: — (తె.) — జాలె త్రాడు; ౨౭. మంచముఅల్లెడు త్రాడునకు: (తె.) — నులక-నుల్క-; ౨౮. కపిలబొక్కెనతోఁకకు కట్టెడు త్రాడునకు, — తొండపుఁత్రాడు — తొండాపుఁత్రాడు; ౨౯. జనపనారతో నల్లినవలత్రాడునకు. — పవిత్రము, శణసూత్రము; ౩౦. ఉరి త్రాడునకు. — (తె.) — దామర; ౩౧. తంతువునకు (వీణెలో నగువానికివేనెడు ఉక్కు-తీఁగెలకును వర్తించును): కుబ్రము, తంతువు. (తె.) -తంతి, తీఁగ-తీఁగియ-తీగె-తీవ-తీవియ-తీవె. (చూ, సారణి. 3.); ౩౨. మెడత్రాడునకు: -గ్రైవము-గ్రైవేయకము-గ్రైవేయము; ౩౩. నెమలియాకల దారమునకు: - (తె.) — నెట్టము — నెట్టియము - నెట్టెము; ౩౪. బొంగరపు త్రాడునకు: — (తె.) — జాలి — జాలియ — జాలె; ౩౫. పెద్ద పెద్దదూలములు మోయుత్రాళ్ళకు. — (తె.) - (బ): జడ్డికపు త్రాళ్ళు; ౩౬. పెక్కు-తలలుగల నిడివిత్రాడునకు — దామని. (తె.) — దామెన; ౩౭. పాలుపితుకునపుడు వెనుకటికాళ్ళ కలివికట్టు త్రాడునకు: — (తె.) — ఉరుఁద్రాఁడు - ఉఱుఁద్రాఁడు - ఉట్టుఁద్రాడు, గుదిత్రాడు, బందము: ౩౮. చిలుకకాలిత్రాడునకు: - (తె.) — చిలకత్రాడు - చిలుకత్రాడు; ౩౯. ఏనుఁగునడుమునఁగట్టెడు తోలమోకునకు: — కక్ష, కక్షము, కక్ష్య, చూష, దూష్య, వరత్ర. (తె.) - నడికట్టుత్రాడు, పటకా; ౪౦. లావు త్రాడునకు: — వరాటకము. (తె.) — మోకు, వదము; ౪౧. కవ్వమునుదగిలించుటకైతరిగంబమునందుఁగట్టెడుత్రాళ్ళు: - (తె.) — ఆఁకత్రాళ్ళు, చల్లగుదులు, చల్లత్రాళ్ళు, తరిత్రాడు, త్రిప్పుత్రాడు, పగ్గము — ప్రగ్గము; ౪౨. సిరియెక్కించిన త్రాడునకు: — (తె.) — జిట్టత్రాడు - జిట్టుత్రాడు; ౪౩. కర్ణాటకపు తుపాకుల చెవియందుంచి నిప్పుముట్టించెడు త్రాడునకు: - (తె.) — జానకి; ౪౪. పక్షులనుబట్టెడుత్రాడునకు: - (తె) — తిరుగుడుత్రాడు; ౪౫. శ్యేనరజ్జువునకు: — (తె.) - తోరెము - దోరెము; ౪౬. ముంజెగడ్డిమొలత్రాడునకు: - అగ్నిసూత్రము, క్షోణి — క్షోణీ, మౌంజి. (తె) — ముంజి; ౪౭. దేనినేని కట్టియీడ్చెడి త్రాళ్ళకు: — పంబుఁద్రాళ్ళు; ౪౮. పట్టపు త్రాడునకు: — రాగసూత్రము; ౪౯. సాలెవాఁడు పడుగునీడ్చి కట్టెడుత్రాడునకు: — (తె.) — పగ్గము - ప్రగ్గము; ౫౦. రథాదులను లాగెడుత్రాడునకు: - పరంపరావాహనము, వైనీతకము. (తె.) - పగ్గము - ప్రగ్గము; ౫౧. మెట్టెలీవలరానీనిత్రాడునకు: - (తె.) — పేర్మించు; ౫౨. చెట్టెక్కువాని కాలిత్రాడునకు: - (తె.) — బందము, గుదిత్రాడు; ౫౩. కాళ్ళపనివారు దిండు ప్రక్క కొయ్యలకుఁగట్టెడు బిగిదారమునకు: — (తె.) — మెలిదారము; ౫౪. గోనెలలోనగునవి కుట్టెడుత్రాడునకు: - (తె.) — పిరి — పురి; ౫౫. గడ్డిత్రాడునకు: — తొంట, పిరి - పురి, వెంటి: ౫౬. కుప్పనూర్పునందు ఎడ్లవరుసకుఁగట్టెడి పలుపునకు: — (తె.) — బంతికట్టు, బంతికట్టుపలుపు: ౫౭. కాళ్ళకట్టుత్రాడునకు: — (తె.) — పుంజము; ౫౮. ధాన్యము పట్టిన గోనెలకుట్టెడి త్రాడునకు: — (తె.) - పురి, పురికొస - పురికోస; ౫౯. పిట్టలఁదోలుచేరునకు: — (తె.) - పెట్లదిమ్మె; ౬౦. వేఁటత్రాడునకు: — (తె.) — పోఁగు - ప్రోఁగు - ప్రోఁగుఁద్రాడు; ౬౧. త్రాసు (లేక) తూనికకోలలత్రాడునకు: - ప్రగ్రహము - ప్రగ్రాహము, రాగసూత్రము; ౬౨. కట్టెలమోపు కట్టెడి త్రాడునకు: — (తె.) — బిగువాళ్ళు; ౬౩. నాధము. (తె.) — ముకుఁద్రాడు — ముక్కుఁద్రాడు; ౬౪. పురుషుని కటిసూత్రమునకు: - అందుకము, కటిసూత్రము, శృంఖల - శృంఖలము, గోవమొలత్రాడు, మొలత్రాడు, మొలనూలు; ౬౫. పశుకంఠరజ్జువు: — ఆబంధము, కుళము, నిదానము, యోక్త్రము, యోత్రము, వనువు, సందానము - సంధానము. (తె.) — కన్నియ - కన్నె, కన్నెత్రాడు, తగులు, తలుగు — తల్గు, పలుపు - పలువు, లంకియ - లంకె, లంకెపలుపు, వల్లె; ౬౬. గుఱ్ఱములోనగువాని కళ్ళెము లోనగువానియందు తగిల్చియీడ్చి పట్టెడుత్రాడునకు: - ప్రగ్రహము - ప్రగ్రాహము. (తె.) — పగ్గము — ప్రగ్గము; ౬౭. గుఱ్ఱము మెడఁగట్టెడు త్రాడునకు: — (తె.) — పలుపు; ౬౮. గుఱ్ఱము కాళ్ళగట్టు త్రాళ్ళకు: - (తె.) - పాలసత్రాళ్ళు - పాలాసత్రాళ్ళు; ౬౯. త్రాళ్ల సమూహమునకు: - గల్య - గళ్య, గ్రామత, జినత, ధూమ్య, పాళ్య; ౭౦. చేఁపలగాలపు త్రాడునకు: — వరండము; ౭౧. చిలుకత్రాడునకు: - మేఖల; ౭౨. పడవ పెద్దమోకునకు: - (తె.) — అమారు. (ఁ) సవాయి, ఓడలంగరుమోకు: — అమారు; ౭౩. సప్తతంతువు; ౭౪. మాలలు నేయు సన్ననూలునకు: — (తె.) — మాలనూలు; ౭౫. నాలుగుత్రేళ్ళకు చుట్టితీసిన నూలుచుట్టకు: - (తె.) - విచ్చు; ౭౬. మృగములను పక్షులను బట్టెడుఉరిత్రాడునకు: — వితంసము — వీతంసము. తద్వి: — (ఁ) షేపణి. (తె.) — ఓడిసెల; ౭౭. కుక్క-మెడత్రాడునకు: — (తె.) - సడికియ - సడికీయ్య - సడికె; ౭౮. మేలుపట్టునకు: - మొకమలు - మొకమాలు; ౭౯. డుబుడుక్క నడిమి త్రాడునకు: - (తె.) - సంజోక; ౮౦: చూ, అగ్గిబొద్దు; ౮౧: చూ, వాఙెన. 1; ౮౨: చూ, వాఙెన ౨. ౮౩: చూ, వాఙెన. 3; ౮౪. నాలుగుపోగుల నూలుదారము. (తె.) - ఎనిక - ఎనికె; ౮౫. మంగళసూత్రము: - (చూ, భూషణము. 2 — ౬) - (3); 2. కాస్త్రాది సూచనాగ్రంథము: చూ, సంపుటము. 3; 3. జన్నిదము: చూ, సూత్రము. 1; 4. ఏర్పాటు: చూ, సత్యము. 1; అం. బ. 5: చూ, సూత్రములు.

సూత్రములు, అం. కల్పసూత్రములు, గృహ్యసూత్రములు, ధర్మసూత్రములు. (3): చూ, కల్పసూత్రము

సూత్రకాటకన్యాయము, న్యా. నూలుతోబట్టనేనెననఁగా నూలును బట్టగా నేనెనని యర్థము అనురీతి.

సూత్రాభిషేకము, అం: చూ, అభిషేకము.

సూత్రించు, సం. స. క్రి. సూత్రపఱచు.

సూదంటురాయి, ద్వ.వి. అయస్కాంతము: చూ, రత్నములు. 1-౬.

సూదనము, సం. వి. అ. న. 1. చంపుట: చూ, హింస. 1; విణ. 2. చంపునది: చూ. హింస్ర. 2.

సూదము, సం. వి. అ. పుం. వండినపప్పు: చూ, సూపము.

సూది, వై. వి. = సూచి. 1. కూర్చిక, సూచి. తద్వి:—ఁ. కాగితములకుఁ బెద్దు పిడిగల పెద్దసూదికి:- కంటాణి-కంటాకము, కంఠాణి; ౨. చేఁపలనుగ్రుచ్చునట్టి సూదికి:-కోపు; ౩. గోనెలకుఁ బెద్దుసూదికి:— దబ్బడము—దబ్బనము; ౪. అనుపసూది, గుండుసూది; ౫. మాదిగచెప్పులకుట్టుసూదికి:- ఆరె, ఎడారె, పెంకియ—పెంకె, చిలుకయారె (సం.)—చర్మభేదిక; ౬. తాటాకులకు బెజ్జముఁ జేసెడి పనిముట్టుకు:—(తె.)— పెంకి; ౭. మేఁకలకాలిగుట్టలలోని ముల్లుతీసెడు సూదికి:— (తె.)—మన్నెముల్లు; ౮. రత్నములుఁ దొలిపుచ్చెడి సూదికి:- చూ, వైధనిక; ౯. చిత్తరువు వ్రాయు పోగరకు—కూర్చి.

సూదిగొంటు, వై. వి. లతాపూగము: చూ, వ్రసం. 1. (సూదిగొంటు వక్క-అని కొందఱు.)

సూదితము, సం. విణ. చంపఁబడినది:-జ్ఞపితము, నిబర్హితము, నిహతము, వ్యాపాదితము, సంజ్ఞపితము, సంహృతము. తద్వి:-ఁ. (యజ్ఞమునందు)వధింపఁబడినది:-అవ్రాకృతము, ఉపసంపన్నము, ప్రమీతము, ప్రోక్షితము; ౨. చంపునది:- చూ, హింస్ర. 2.

సూదిమల్లె, వై. వి. సన్నమల్లె*: చూ, హసంతి. 2.

సూదిమొన, వా. వి. సూదియొక్కచివర: చూ, సితాగ్రము.

సూదిరాయి, ద్వ. వి: చూ, సూదంటురాయి.

సూదుఁడు, సం. విణ. వంటవాఁడు: చూ, సూపకారుఁడు.

సూన, సం. వి. ఆ. స్త్రీ. 1. కూఁతురు:- అంగజ, ఆత్మజ, ఆత్మభువు, ఉద్వహ, కన్య, కుమారి, కుమారిక, ఝుల—ఝూలి, తనయ, తనుజ, దుహిత, నందన, పుత్రిక, మాలిక, వశ, సుత, సూనువు. (తె. ప.)-అమ్మాయి, ఆఁడుపడుచు, ఆఁడుబిడ్డ, కన్నియ-కన్నె-కన్య, కూఁతు-కూఁతురు, కుమారిత-కొమరిత-కొమరితె-కొమరె-కొమారి-కొమారిత-కొమారితె-కొమార్త-కొమార్తె-కొమిరె, పట్టి, బిడ్డ-బిడ్డె, ఱుల్లి-బొట్టియ-బొట్టె, మేపుట్టువు. తద్విశేషములు:-ఁ. ఇతరుని వలన తనభార్యయందు పుట్టినకన్య:— క్షేత్రజ; ౨. తల్లి తోడఁటుట్టిన దానికూఁతురు:- మాతృష్వసేయ-మాతృష్వసీయ; ౩. ఇంద్రునికూఁతురు:- జయంతి; ౪. కవేర రాజపుత్రిక:—కవేరజ; ౫. కుబేరునికూఁతురు:—కటమాలిని, మదిర; ౬. జనకమహారాజుకూఁతురు:-ఊర్మిళ; ౭. ద్రుపదరాజు కూఁతురు:—కాలిక, ద్రౌపది, పంచమి, పాంచాలి. పార్వతి. (తె.)-ద్రోపది-ద్రోవది; ౮. (నాట్యపరిభాషయందు) రాజుకూఁతురు:-భర్తృదారిక; ౯. బాణాసురుని కూఁతురు:— అర్జుని, ఉష, బాణాత్మజ; ౧౦. విరటునికూఁతురు:-ఉత్తర; ౧౧. విష్ణుచిత్తునికూఁతురు:-గోద; ౧౨. మనుమరాలుకు-(చూ, మనమరాలు); ౧౩. మనుమరాలు కూఁతురు:—ప్రపౌత్రిక. (తె.)-ఇనుమనుమరాలు, మునిమనుమరాలు—ముమ్మనుమరాలు; ౧౪. భాగ్యవతికూఁతురుకు:—సౌభాగినేయి; ౧౫. ఉపగుకూఁతురు:-ఔపగవి; 2. కొండనాలుక:-లంబిక, వట: చూ, రసన. 1; (చూ. రోగము. 1—౪); 3.వధస్థానము; అం. 4. వంచసూనములు:-కండని(తోలు), షేషణి (సన్నికల్లు); చుల్లి (ప్రొయ్యి), ఉదకుంభి (నీళ్ళకడవ), మార్జని (పొరక): చూ, స్థానము. 1.

సూనగాఁడు, మి. వా. విణ. చంపువాఁడు: చూ, సూనరి. (కటికవాఁడు అనికొందఱు.)

సూనజీవి, సం. వి. ఈ. స్త్రీ. (దీనివిత్తులు గర్భోత్పత్తి కలుగఁజేయును. ఋక్లవృద్ధిచేయును); అక్షీఫలము, అర్థసిద్ధి, కుమారజీవము, కృతజిజ్ఞము, గర్భండము, గర్భకరము, పుత్రంజీవకము, పుత్రజీవము, పుత్రజీవి*.

సూనము, సం. వి. అ. న. 1. ప్రసవము: చూ, సూతి. 2; 2 రూ—ప్రసూనము. పువ్వు: చూ, సుమము; 3. అంకుశము: చూ, హేతి. 4. (బాణము. 1—౨౧); విణ. 4: చూ, శూన్యము. 1.

సూనము, వై విణ.=సూనాకర. 1. చంపువాఁడు: చూ, హింసకుఁడు; 2. పూలమ్మువాఁడు, మాలకరి-మాకరి. (సం.)—మాలకరుఁడు-మాలాకారుఁడు, మాలి, మాలికుఁడు, వనార్పకుఁడు. (చూ, మాలకరి. 1); 3. సున్నముపూయువాఁడు, తాపీవాఁడు: చూ, సూనరి.

సూనాకరుఁడు, సం. విణ. = సూనరి: చూ, సూనరి. 1—2.

సూనుఁడు, సం. వి. ఉ. పుం. 1. (సూనువు) కొడుకు: అంగజుఁడు, అంగభవుఁడు, ఆత్మజుఁడు, ఆత్మనీనుఁడు, ఆత్మభువు, ఆమబంధుఁడు (వు), ఉద్వహుఁడు, కుత్తు, కుమారకుఁడు-కుమారుఁడు, కులధారకుఁడు-కులాధారకుఁడు, జీవనుఁడు జైవాతృకుఁడు, జ్యోతి, ట, ఢ. తనయుఁడు, తనుజుఁడు—తనూజుఁడు, తనూభవుఁడు, దాయాదుఁడు, ద్వితీయుఁడు, నందనుఁడు, పుత్రుఁడు, భూతుఁడు. వర్ణుఁడు, సుతుఁడు. (తె. ప)— అబ్బాయి, కన్నకొడుకు, కుఱ్ఱ—కుఱ్ఱుఁడు, కొడుకఁడు-కొడుకు-కొడ్కు, కొమరుఁడు-కొమారుఁడు, పట్టి, పీకఁడు, బిడ్డ—బిడ్డఁడు—బిడ్డె, బురకఁడు, బొట్టియ-బొట్టియఁడు-బొట్టె, మేపుట్టువు తద్విశేషములు:—ఁ. పండ్రెండు గురుపుత్రులకు:— చూ, పుత్రులు. 1; ౨. ఐదుగురుపుత్రులకు:- చూ, పుత్రులు. 2; ౩. ధర్మపత్నిపుత్రునకు:-ఔరస్యుఁడు, ఔరసుఁడు, ఔరస్యుఁడు; ౪. తండ్రినిఁబోలిన కొడుకునకు:— మనోజవసుఁడు—మనోజవుఁడు; ౫. శూద్రవనితయందు బ్రాహ్మణుని వలనఁబుట్టినకొడుకు:-పారవశుఁడు; ౬ శూద్రస్త్రీయందు క్షత్రియునకుఁ బుట్టినకొడుకు:— క్షత్త; ౭. దేవరాదిన్యాయము ననుసరించి భర్తమున్నగువారిచేత నియమింపఁబడిన భార్యయందు ఇతరునివలన: ఐటినకొడుకు:— క్షేత్రజుఁడు; ౮. విధవకు అంకుమగనియందు బుట్టినకొడుకు:- గోలకుఁడు-గోళకుఁడు—గోలుఁడు; ౯. పరస్త్రీవలనఁ బుట్టినకొడుకు:—పారశేజేయుఁడు; ౧౦ భర్తయనుమతిలేక అంకుబోయికన్నకొడుకు: గూఢజుఁడు, గూఢోత్పన్నుఁడు; ౧౧.చెడిపోయినబ్రాహ్మణస్త్రీకొడుకు:-కుండకీటుఁడు; ౧౨.అవివాహితపుత్రునకు:-

కన్యకాజాతుఁడు, కానీనుఁడు; ౧౩. మగఁడుఁదఁగా అంకుమగనికిఁ బుట్టినకొడుకు:- కుండుఁడు, గూఢజుఁడు, (తనభార్యయందు కన్యాత్వమున రహస్యముగా నితరునికిఁ బుట్టినకొడుకు అని కొందఱు); ౧౪. తల్లిదండ్రులయొద్ద వెలకుకొన్నకొడుకు:-కాండపృష్టుఁడు, కృత్రిముఁడు, క్రీతకుఁడు, క్రీతుఁడు; ౧౫. దత్తపుత్రునకు:— దత్తకుఁడు, దత్తుఁడు; ౧౬: చూ, అంకులాఁడికొడుకు:— బంధులుఁడు. (తె.)— లంజెకొడుకు, పలువిత్తు: ౧౭. భిక్షమెత్తెడి పతివ్రత కొడుకు:— కౌలటినేయుఁడు—కౌలటేయుఁడు-కౌలటేరుఁడు; ౧౮. ప్రసిద్ధికెక్కినగోత్రముగలతండ్రికొడుకు:-అముష్యాయణుఁడు; ౧౯. తల్లిదండ్రులు లోనగు పెద్దలనుసరించి నడచుకొను కొడుకు:— అనుబంధుఁడు; ౨౦ మనుమనికొడుకు:— నప్త, నప్తృ, పరంపరుఁడు, ప్రపౌత్రుఁడు. (తె.)—ఇనుమనుమఁడు, ముమ్మనుమఁడు; ౨౧. నాటకమందుపయోగించు కొడుకు:-కుమారుఁడు; ౨౨. ఒకతల్లి కొక్కఁకొడుకు:— అర్జునుఁడు; ౨౩. (నాట్యపరిభాషయందు) ఇతరరాజుకొడుకు:— గోస్వామి; ౨౪. తోడఁబుట్టిన దానికొడుకు:— భగినీపుత్రుఁడు, భ్రాతృజుఁడు, భ్రాతృవ్యుఁడు, భ్రాత్రీయుఁడు. (తె)—మేనల్లుఁడు; ౨౫. మనుమనికి కొడుకుకొడుకు:- చూ, మనమఁడు. 1; ౨౬. కూఁతురుకొడుకు:— చూ, మనమఁడు. 2; ౨౭. పినతల్లికొడుకు:— మాతృష్వసేయుఁడు—మాతృష్వస్రీయుఁడు; ౨౮. దాసీపుత్రునకు:—క్షత్త, దాసేయుఁడు, దానేరుఁడు. (తె.)-లంపతా, లంపతావాఁడు; ౨౯. ఇంద్రునికొడుకు:— ఇంద్రపుత్రుఁడు, ఐంద్రుఁడు, కాకాసురుఁడు, జయంతుఁడు, జయుఁడు,పాకశాసని;౩౦.కుబేరునికొడుకు:-నలకూబరుఁడు; ౩౧. కుజునికొడుకు:-అతిథి; ౩౨. కుంభకర్ణునికొడుకు:— నికుంభుఁడు; ౩౩. గరుత్మంతునికొడుకు:— సుముఖుఁడు; ౩౪. నాగకుమారుఁడు:— సుముఖుఁడు; ౩౫. పరాశరునికొడుకు:-వ్యాసుఁడు; ౩౬. భరతమహారాజుకొడుకు:- అంగదుఁడు; ౩౭. యమునికొడుకు:-కుముదుఁడు; ౩౮. పార్వతికొడుకు:-కాలేయుఁడు; ౩౯. ధృతరాష్ట్రునికొడుకు:- ధార్తరాష్ట్రుఁడు; ౪౦. వరుణునికొడుకు:- పుష్కరుఁడు; ౪౧. వశిష్ఠునికొడుకు:-(తె.)— సత్తి; ౪౨. రుద్రపుత్రుఁడు:— భైరవుఁడు; ౪౩. రావణునికొడుకు:—మేఘనాథుఁడు; ౪౪. విరాటునికొడుకు:-ఉత్తరుఁడు; ౪౫. శ్రీకృష్ణునిపుత్రుఁడు;- చారుగర్భుఁడు, చారుగుప్తుఁడు, చారుబాహువు, చారువిందువు; ౪౬. సుకేశుండను రాక్షసునికొడుకు:— మాలి; ౪౭. సూతునికొడుకు:—కథకుఁడు; ౪౮. హిరణ్యకశిపునికొడుకు:-ప్రహ్లాదుఁడు, హ్లాదుఁడు; ౪౯. చంద్రునికొడుకు:-వర్చ్చుఁ; ౫౦: చూ, సహోధజుఁడు; ౫౧. ప్రహ్లాదునికొడుకు:—విరోచనుఁడు; ౫౨. మన్మథునికొడుకు:— చూ, విశ్వకేతువు; ౫౩. సవతితల్లికొడుకు:— వైమాత్రేయుఁడు; ౫౪ వశిష్ఠునికొడుకు:శక్తి; ౫౫ వ్యాసునికొడుకు:-శుకుఁడు: ౫౬. శ్రీరామునికొడుకులు:—౧. కుశుఁడు; ౨. లవుఁడు; ౫౭. భాగ్యవతికొడుకు:— సౌభాగినేయుఁడు; ౫౮. ధృతరాష్ట్రుని పుత్రులలోనొకఁడు:— అంగదుఁడు; ౫౯. వాలికొడుకు:-అంగదుఁడు, తారేయుఁడు; ౬౦. బిడ్డలులేనివాఁడు:-అనపత్యుఁడు, అపుత్రకుఁడు, అపుత్రుఁడు; ౬౧. ఉద్దాలకమహర్షికొడుకు:- ఔద్దాలకుఁడు; ౬౨. హరిహరులకొడుకు:-ఉసుతుఁడు; ౬౩. అర్జునునకుఁ (పాండుపుత్రుఁడు):- చూ, సుభద్రేశుఁడు; 2. తమ్ముఁడు: చూ, సహోదరుఁడు; 3. రవి: చూ, సూర్యుఁడు,

సూనువు, సం. వి. ఉ. స్త్రీ. కూఁతురు: చూ, సూన. 1.

సూనృతము, సం. వి. అ. న. 1: చూ, శుభము. 1; విణ. 2. ప్రియమును సత్యమునైనది (మాట): చూ, శబ్దము. 2-౭౨.

సూన్మదుఁడు, సం. విణ. పిచ్చివాఁడు: చూ, వెఱ్ఱి. 3.

సూన్మాదుఁడు, సం. విణ. ఉన్మాదరోగ విశిష్టుఁడు.

సూన్యమధ్యము, సం. వి. అ. న. కిక్కసకసవు, విభీషణము*: చూ, తృణము. 1.

సూపకల్కము, సం.వి.అ.పుం పలుచనిపప్పు: చూ,సూపము 3.

సూపకారము, సం. వి. అ. పుం. = సుపారము. వంట: ఆరాధనము, పచ, పచనము, పాకము, విపాకము, సంస్కారము. (తె.)—ఉడుకు, బానసము, వంట, సువారము. తద్వి:— (తె.)— ఉడుకాటము, ఉడుకుట.

సూపకారుఁడు, సం. వి. అ. పుం. అరంధనికుఁడు, ఆంధసికుఁడు, ఆరాళికుఁడు, ఔదనికుఁడు, గుణుఁడు, పాచకుఁడు, వర్ణవుఁడు, వల్లవుఁడు, సూదుఁడు, సూపుఁడు. (తె.)— అడబాల, కుండగోకరి, పానసీఁడు, పూఁటకాఁడు, బానసీఁడు, బోనకాఁడు, వంటపూఁటివాఁడు, వంటరి, వంటలవాఁడు, వంటవాఁడు, సువారంపువాఁడు. తద్వి:—౧. హీనజాతులకు వంటచేయువాఁడు:-(తె.)—కుసినివాఁడు; ౨. పిండివంటలు చేయువాఁడు:— అపూపికుఁడు, కాందవికుఁడు, కాందుకుఁడు, భక్ష్యంకారుఁడు భక్ష్యకారుఁడు.

సూపతంత్రము, అం:- చూ, తంత్రములు.

సూపధూపనము, సం. వి. అ. న. ఇంగువ: చూ, హింగువు.

సూపపదము, సం. వి. అ. న. లేశము: చూ, స్వల్పము.

సూపము, సం. వి. అ. పుం. వండినపప్పు: సూదము, కటాహము, కట్పరము. (తె.)— పప్పు, బేడలు, ముద్దపప్పు. తద్వి:-౧. క్రతువు. (తె)- పెసరపప్పు; ౨. పణ్యారము. (తె.)- నానఁబప్పు, వడపప్పు; ౩. సూపఖళమునకు:- సూపకల్కము. (తె.)—పలుచనిపప్పు; ౪. కందులు లోనగువాని పప్పునకు:- విదళనము; ౫. పప్పుకట్టునకు:- సారము: చూ, యూషము; ౬. (తె.)-కడుగుచారు, లచ్చించారు.

సూపాంగము, సం. వి. అ. న: చూ, సూపధూపనము.

సూపుఁడు, సం. వి. అ. పుం. వంటవాఁడు:చూ, సూపకారుఁడు.

సూయనము, సం. వి. అ. న. = సూయాణము. శత్రుభీకరదండయాత్ర: చూ: సూయాణము.

సూయానము, సం. వి. అ. న. = —వై.—

సూయాణము, వై. వి. వైరిభయంకర దండయాత్ర. భార. విరా. 2, అ. 320 (వాడుకయందు:-సూయాణము.=సూచీనమ్-(సూచీవానమ్—సూచియాన—సూచీవయన,) లేసుఅల్లిక.

సూరిలో దారమునుగ్రుచ్చి బెజ్జముగల అట్టలవైఁగాని,

ప్రత్యేకముగా అల్లిక యందేర్పడునట్లు హంసాదిరూపములుఁ జిత్రించి లేసుపనియందుఁజూపెడు నిపుణత్వపు వస్త్రముగాని, శాలువ మొదలగువాని యంచులయందును మూలల యందును రచించిన లేసువంటి కుట్టుపనియందలిసొగసురూప ములుగాని గలిగియుండెడి కుట్టుపని.)

సూరకత్తి, వా. వి. చూరకత్తి: చూ, రిష్టి. 2.

సూరణము, సం. వి. అ. పుం. 1. కంద*: రూ—శూరణము, అర్శోఘ్నము, అర్శోఘ్ని, ఉల్లువు, ఓలము — ఓల్లము, కందూరము—కండూలము, కంద—కందము, కందలత, కందవర్ధనము, కందసూరణము, కంగార్ష్ము, కందూరము, చిత్రదండము, పీలుకము. (తె.)— ఇంజేటి — ఈఁజేటి, కంద, కందగడ్డ (కందదుంప). తద్వి.—ఁ. అడవికందకు:— దార్వి, మాలాకందము, మూలము, వనతువరి, సర్పనాళము. (తె.)—అడవికంద, కారుకంద—కాఱుకంద; ఆ. మధుర కంద. (తె)— తియ్యకంద, చిరగడము—చిరుగడము, చిరువడము; ఇ. అర్షము, భాఖసము, పిండాలువు. (తె.)—చారకంద; ఈ. కందాఢ్యము, కందాలువు, ధరణీ కందము. (తె.)—ఊరఁగంద, పాటికంద; ఉ. కరవీరకంద సంజ్ఞ తైలకంద; ఊ. కనరుకందకు:— క్రూరకంద, మహా కందము. (తె.)—దురదకంద; ఋ. కృష్ణాలువు, నీలాలువు. (తె.)—నల్లకంద; ౠ. వారాహీకందకు:—కులినాశనము, క్రోడకన్య, మహావీర్యము, వారాహికంద; ఌ: (తె.)— పుల్లకంద; ౧౦. గంధనాకులి*.

సూరసూతుఁడు, సం. వి. అ. పుం. గరుత్మంతునియన్న (సూర్య సారథియగు ననూరుఁడు): సూర్యసూతుఁడు, అరుణుఁడు, అనూరుఁడు. కాశ్యపి, గరుడాగ్రజుఁడు. తద్వి—ఁ. తొడలు లేనివానికి:— అంగవికలుఁడు, అనూరుఁడు—అనూరువు. అరుణుఁడు, అశ్మనుఁడు, కాకుఁడు, కారవుఁడు, కాశ్యపి— కాశ్యపుఁడు, ఖోడుఁడు—ఖోరుఁడు—ఖోలుఁడు, గరుడాగ్ర జుఁడు, తార్క్ష్యుఁడు, ప్లవగుఁడు, రమణుఁడు, వైన తేయుఁడు, శ్రోణుఁడు, సూరసూతుఁడు. (తె. వ) కుంటు, పిచ్చికకుంటు—పిచ్చుకకుంటు — పిచ్చికుంటు—పిచ్చుకుంటు, లేవఱాలనివాఁడు; ౨: చూ, వికలాంగుఁడు.

సూరి. సం వి.ఇ.పుం. 1.రవిఃచూ, సూర్యుఁడు; 2.బృహస్పతిఃచూ, సురాచార్యుఁడు; ఇ.న్.పుం. 3. పండితుఁడు:చూ, సుధి.

సూరీగుమ్మడి, వా. వి. పొట్టిగుమ్మడి*: చూ, సర్వతోభద్ర.

సూరుఁడు, సం. వి. అ. పుం. 1. రూ — శూరుఁడు: చూ, సూర్యుఁడు; (1) వై. వి.=సూర్యః చూ, సూర్యుఁడు.

సూరె, వై. వి.=ఛురికాఃచూ, రూ—సురియ.

సూరెగిలు, దే అ, క్రి. ప్రక్కకొదుగు. భో. 7, ఆ. 34: రూ-సూరెగిల్లు.

సూరెగిల్లు, దే. అ. క్రి.—వై.—నిర్వ. 6. ఆ. 103.

సూరెపాను, దే. వి. అలపట్టము. రూ-సూరెపాన్పు:చూ,సురఁటి.

సూరెపాన్పు, —వై.—

సూరెపుటము, వై. వి. = సూర్యపట. మేల్మొగమలు.

సూరెలు, దే. వి. ఐ. వైపు: బాజు, పెట్ట, పెక్క, (ఇం) సయిడ్డు-సైడ్డు: చూ, పార్శ్వము. 2. (చూ, ప్రక్క. 2.); 2. ఉభయ పార్శ్వములు. అం, భా. తృ. 25: ఇరుకెలంకులు—ఇరుకెలఁకులు—ఇరుఁగెలఁకులు—ఇరుగడిలు, ఇరుచక్కియలు, ఇరుదెసలు, ఇరుపక్కియలు, ఇరుప్రక్కలు, ఇరుబగులు. ఇరుమయిలు—ఇరుమెయిలు, ఇరుమేరలు, ఇరువంకలు. (సం.)—అభితము.

సూరేకారము, ద్వ. వి: చూ. రూ—సురేకారము.

సూర్పము, సం. వి. అ న: చూ, రూ—శూర్పము.

సూర్మి, సం. వి. ఇ, ఈ. స్త్రీ. లోహపుప్రతిమ. రూ–శూర్మి, తద్వి —ఆయఃప్రతిమకు:– (చూ, పాత్రము. 6–౫౧): చూ, హరిణి. 3.

సూర్యకాంతము, సం. వి ఆ. పుం. సూర్యరశ్మి తగులుటచే నిప్పుకలిగెడుఒకఱాయి:చూ, స్థూలోచ్ఛయము(రత్నములు.)

సూర్యక్రాంత, సం. వి. ఆ. స్త్రీ: చూ, సూర్యానువర్తిని*.

సూర్యక్రాంతము, అం: చూ, తానములు.

సూర్యగణములు, అం: చూ, గణము. 4.

సూర్యగుమ్మడి. వా.మి.వి.సూరీగుమ్మడి*:చూ, సర్వతోభద్ర.

౨౫౯. వాఁతలగుఱుతులుగల యాఁడుదిః-అంకిని; ౨౬౦. వల్లమందుతిను ఆఁడుదిః- (ఉ) అఫ్‌మన్; ౨౬౧. వంచకురాలు. (అ) అయ్యార; ౨౬౨: చూ. భ్రూణ; ౨౬౩. అంత్య, అంత్యావసాని; ౨౬౪. నీఱ్ఱుమోయు ఆఁడుదిః— అంబువాహిని; ౨౬౫. దాయాధికారముగల స్త్రీః—అంకిక;

౨౬౬. సంభోగమెఱుఁగని స్త్రీః— అక్షతయోని; ౨౬౭. శూద్ర స్త్రీకిః— అవర; ౨౬౮. ఇచ్ఛామతి; ౨౬౯. ఏక స్త్రీకిః- చూ, స్త్రీ. 1-ఎ. ౨౬౦, విలాసవతిః-ఒయారి—ఒయ్యారి-ఒయారికత్తె-ఒయ్యారికత్తె.

స్త్రీ కేసరము, వా. విఁ చూ, అండకోశము. 3.
స్త్రీ ఘోషము, సం. వి.అ.పుం. వేకువఁ చూ, సూర్యోదయము. (వేగుజాము).
స్త్రీ జాతులు, అం. (పద్మిని, చిత్రిణి, శంఖిని, హస్తిని): చూ, స్త్రీ 248.
స్త్రీతినామాపిమధురమ్, న్యా. "స్త్రీ" యనుపేరుగూడమధురము.
స్త్రీ ణాంప్రియా లోకఫలోహివేషఃన్యా. స్త్రీలు తమ వేషమును దమ ప్రియులు చూడవలెనని యభిలషింతురు.
స్త్రీత్వము, సం, వి. ఆఁడుతనము, ఆఁటుఁ చూ, స్త్రీ. 1-౨౪౬.
స్త్రీధనములు, అం. అధ్యగ్న్యుపకృతము, అధ్యాహవనికము, ప్రీతిదత్తము, భ్రాతృసౌదాయకము, మాతృసౌదాయకము పితృసౌదాయకము (6).
స్త్రీధర్మిణి, సం. వి. ఈ. స్త్రీ. 1. ముట్టుదిఁ చూ, స్త్రీఁ అం. 2. స్త్రీమదముఁ చూ, మదములు.
స్త్రీపర్వము, అంఁ చూ, పర్వములు.
స్త్రీ పుంసయోగము, అంఁ చూ, వ్యవహార పదములు.
స్త్రీ ప్రజావంధ్య, అంఁ చూ, వంధ్యలు.
స్త్రీ బాలరాజు, అంఁ చూ, తంత్రములు.
స్త్రీ బుద్ధిఁ ప్రళయంకరి, న్యా. (స్పష్టము)
స్త్రీభాషి, సం. వి. ఈ. స్త్రీఁ చూ, ఆఁడంగి. 2.
స్త్రీభూషణము, సం. వి. అ. న. మొగలి*ఁ చూ, సూచీపుష్పము (మొగలి).
స్త్రీమదము, అంఁ చూ, మదములు (స్త్రీధర్మిణి. 2)
స్త్రీరక్షకులు, అంఁ తండ్రి, కొడుకు, సోదరుఁడు, పినతండ్రి, పెదతండ్రి, మేనమామ (6)
స్త్రీ రత్నందుష్కులాదపి, న్యా. దుష్టులమునుండియు స్త్రీ రత్నమును గ్రహింపవచ్చును.
స్త్రీరాగములు, అంఁ (చూ, రాగాంగములుఁ చూ, స్వరము. 2ఁ చూ, పురుషరాగములు): దేశాక్షి, ఘూర్జరి, దేశి, తోడి, దేవక్రియ, ఆందోళి, దేవగాంధారి, గౌళ. గుండక్రియ, ఆహారి, లలిత, బిలహరి, కురంజి, ధన్యాసి, పూర్వగౌళ, వరాళి, నాట, భల్లాతకి, మలహరి, సారంగ, రామక్రియ, కన్నడ, మంగళకౌశిక, నారాయణి. (24)
స్త్రీలఁగోరుట, అంఁ చూ, వ్యసనములు.
స్త్రీలక్షణము, అంఁ చూ, కళలు.
స్త్రీలక్షణాంగములు, అం. (స్త్రీలకు సుఖదుఃఖాద్యనుభవములఁ దెలియఁదగు నాపాదమస్తక పర్యంతముగల లక్షణాంగములు. ౩౮ఁ—1. పాదరేఖలు, 2. పాదతలములు, 3. పాదనఖములు, 4. పాదాంగుళములు, 5. ప్రపదము, 6. పార్ష్ణులు, 7. గుల్ఫములు, 8. గతి. 9. జంఘలు, 10. రోమము, 11. జానువులు, 12. ఊరువులు, 13. భగము, 14. కటి; 15. స్ఫిక్కులు, 16. జఘనము, 17. నాభి, 18. కుక్షి, 19.పార్శ్వములు, 20.మధ్యము, 21.వళులు, 22 రోమావళి, 23. వక్షము, 24. స్తనములు, 25. జత్రులు, 26. స్కంధములు, 27. భుజములు, 28.కక్షములు, 29.మణిబంధములు, 30. కరపృష్ఠములు, 31. కరతలములు, 32. కరాంగుళులు, 33. కరాంగుళనఖములు, 34. హస్తరేఖలు, 35. పృష్ఠము, 36. కంఠము, 37. ముఖము, 38.చిబుకము, 39.అధరము, 40. దంతములు, 41. స్వరము, 42. జిహ్వ, 43. తాలువులు, 44. ఉత్తరోష్ఠము, 45. చూనువులు, 46. కపోలములు, 47. హసితము, 48. నాసికము, 49. నేత్రములు, 50. తారములు, 51. భ్రువులు, 52. కర్ణములు, 53. లలాటము, 54. శిరము, 55. శిరోరుహములు, 56. అంగము, 57. దేహవర్ణము, 58. దేహగంధము, 58. (వీని లక్షణాదులాయా పదములకడఁ జూడనగు).
స్త్రీలింగము, అంఁ చూ, లింగములు.
స్త్రీలు, అం. బఁ ఆఁడంగులు, ఆఁడువారుఁ చూ, స్త్రీ.
స్త్రీసంగమము, అంఁ చూ, ప్రకాశింపఁజేయఁగూడనివి.
స్త్రీసంగ్రహణము, అం. 1ఁ చూ, వ్యవహారపదములు; 2ఁ చూ, వివాదములు.
స్త్రీసాముద్రికము, అంఁ చూ, స్త్రీలక్షణాంగములు.
స్త్రీస్థానకములు, అం. అశ్వక్రాంతము, ఆయుతము.

స్త్రై

స్త్రైణము, సం. వి. అ. న. 1. స్త్రీస్వభావముఁ చూ, స్వభావము; విణ 2. స్త్రీసంబంధమైనది.

స్థ

స్థండిలము, సం. వి. అ. న. 1. వ్రతముపూనినవాఁడు పండుకొనుటకు, దర్భాదులచేత సంస్కరింపఁబడిన భూమిఃచూ, భూమి. 1; 2. అగ్నిహోత్రము నుంచుటకై సంస్కరించినచోటుఁ చూ, భూమి. 1; వా. 3. సొత్తు.
స్థండిలశాయి, సం. వి. న్. పుంఁ చూ, రూ-స్థండిలుఁడు.
స్థగనము, సం. వి. అ. న, 1. కప్పుఁ అంతరము, అంతర్థ— అంతర్ధి, అంతర్ధానము, అపవారణము, అపిధానము, అవగుంఠనము, అవగ్రహణనము-అవగ్రహము, అవరోధము, ఆవచ్ఛదము – అవచ్ఛాదము, ఆచ్ఛాదనము, ఆవరణము, గడము, ఛదనము, తిరోధానము, పిధానము, ప్రచ్ఛదము, ప్రచ్ఛాదనము, యవనిక, లోపము, వర్ణము, వస్త్రిచ్ఛాదనము, విరింగిణి, వ్యవధ, వ్యవధానము, వ్యవాయము, (అవ్య) అపి, ఆఙ్. (తె.)— అడ్డపాటు, అడ్డము, అడ్డి, అట్టఁక, ఇఱుము, ఎడరు, ఓలము, ఓలిమి, కనుమరువు, కప్పు-కప్పుడు, చఱపు, చాటు, తెర-తెఱ, తెరపి-తెఱవ, తెఱపి, పొదుగుడు-పొదువు, బందు, మఱఁగు-మఱువు, మాటు, మాయి, ముసుకు-ముసుఁగు-ముసుఁగుడు, ముసువు, మూఁత, మూయి, మూయుట. తద్విఃఁ-౧. కప్పఁబడినదిఃఁ— ౨. అనర్థము; ౩. తిరోభావము; 2ఃఁ (చూ, స్థాపనము.)

స్థగనముచేయు, మి. స. క్రి. కప్పుఁ (సం.)— ఆచ్ఛాదించు, ప్రచ్ఛాదించు. (తె.)—అంకెగొను, అప్పళించు, కదించు—కదియించు, కప్పు, కమ్మరించు, దబ్బువెట్టు, పొదుగు—పొదువు, ప్రాము, మూయు. తద్వి:— (తె.)— పాఁతు, పూడుచు-పూడ్చు. (సం.)— నిక్షేపించు.

స్థగితము, సం. విణ. కప్పఁబడినది: అంతరితము, అంతర్గతము, అంతర్భకము, అంతర్హితము, (హిం.-అంతర్హిత్), అంతస్థము, అపావృతము, ఆచితము, ఆచ్ఛాదితము, చిత, ఛన్నము, ఛాదితము, పిహితము, పూర్తము, ప్రచ్ఛన్నము, ప్రచ్ఛాదితము, మీలితము, వర్థితము. తద్వి.— లోపల నుండునది:— అంతర్వర్తి.

స్థపతి, సం. వి. ఇ. పుం. 1. శిల్పివిశేషము; 2. బృహస్పతి సవనముచేతయజించినవాఁడు; 3. అంతఃపురకావలివాఁడు: చూ, సౌవిదల్లుఁడు; విణ. 4: చూ, శ్రేష్ఠుఁడు.

స్థపుట, సం. వి. ఆ. స్త్రీ. జాజి*: చూ, సుమనస్సు. 2.

స్థపుటము, సం. విణ. మధ్యానతము పార్శ్వన్నతమునైనది.

స్థలపద్మిని, సం.వి.ఈ.స్త్రీ. మెట్టతామర*:చూ,సహస్రపత్రము.

స్థలము, సం. వి. అ. న.=తలము, రూ—స్థలి. మెట్టనేల:చూ, భూమి. 1; 2. చోటు: చూ, స్థానము. 1.

స్థలి, సం. వి. ఈ. స్త్రీ.—పై.—

స్థవిరుఁడు, సం.విణ. ముసలివాఁడు: అగ్రిముఁడు, జరంతుఁడు, జరుఁడు జినుఁడు — జీనుఁడు, జీర్ణుఁడు, జ్యాయుఁడు, జ్యేష్ఠుఁడు, దశమీస్థుఁడు, దీర్ఘాయువు, దీర్ఘాయుష్మంతుఁడు, ప్రవయుఁడు, వర్షీయుఁడు, వృద్ధు—వృద్ధుఁడు, (తె.):— అరగడము, దొక్క—దొక్కు, పక్కు, పన్న, పెద—పెద్ద, పెద్దవాఁడు, పెరుఁగు—పెరువు—పెర్వు, ముతుక—ముదుక—ముదుకఁడు, ముత్త, ముది, ముదిమివాఁడు, ముదివాఁడు, ముదిసినవాఁడు, ముదురు, ముదుసరి—ముదుసలి—ముసలి, ముసలివాఁడు. తద్వి.—మిక్కిలివృద్ధుఁడు:—ఆయుష్మంతుఁడు, చిరంజీవి, జైవాతృకుఁడు, దశమి, దీర్ఘాయువు, దీర్ఘాయుష్మంతుఁడు, పూర్ణాయుర్దాయవంతుఁడు, శతానీకుఁడు.

స్థవిష్ఠము, సం. విణ. మిక్కిలిస్థూలము, గరిష్ఠము, బలిష్ఠము, బలీయము: చూ, స్థూలము. 4.

స్థవీయము, సం. విణ. రెంటికంటె మిక్కిలిస్థూలము: చూ, స్థూలము. 4.

స్థా

స్థాండిలుఁడు, సం. వి. అ. పుం. 1. వ్రతముచేత భూమిమీఁదఁ బరుండువాఁడు: రూ—స్థండిలశాయి. (చూ, వ్రతి. 2); ఆం. 2: చూ, గతిభేదములు.

స్థాణుకర్ణిక, సం. వి. ఆ. స్త్రీ: చూ, విష్ణుక్రాంత*.

స్థాణుప్రకీర్ణ, అం: చూ, ఆశ్వసంచారమార్గములు.

స్థాణువు, సం. వి. ఉ. పుం. 1. మేకు: చూ, శూలము. 4; 2: చూ, శివుఁడు; పుం. న. 3. కొమ్మలులేని చెట్టు, మోడు: చూ. వృక్షము; విణ. 4. స్థిరమైనది: చూ, శాశ్వతము; అం 5: చూ, ఆసనములు.

స్థాణ్వాసనము, అం: చూ, స్థాణువు. 5.

స్థాత, సం. విణ, వర్తిష్ణువు, వర్తనుఁడు. (తె.)-ఉండువాఁడు.

స్థాతవ్యము, సం. విణ. ఉండఁదగినది; ఆలస్యము.

స్థానకములు, (అం: చూ, పుంస్థానకములు. ఒ: చూ, స్త్రీస్థానకము. 3.)

స్థానపాలకుఁడు, అం: చూ, హయపాలకభేదములు.

స్థానము, సం. వి. అ. న. 1.=ఠాణా—తానము, తావు, చోటు: అవస్థ, అధివానము, అపదేశము, అంకము, అవస్థానము, ఆ, ఆశయము, ఆశ్రయము, ఆసనము, ఆస్పదము' ఓకము—ఓకస్సు, కాష్ఠ, కీర్తి, కులాయము, క్షీ, క్షితి, క్ష్మము, ఖలము, గాధము, తటము, తటి. ధామము, ధిష్ణ్యము, నిష్ఠ, నీడము, పదము, పాళి, ప్రతిష్ఠ, ప్రదేశము, భువి—భూమి, వసతి, వసనము, వసి, వాసము, సంస్థ, సత్త, స్థలము, స్థలి, స్థానము, స్థితి. (తెప):—ఇక్క, ఇక్కువ, ఇమ్ము, ఇరవు—ఇరువు, ఉనికి, ఉనుకువ, ఎడ—ఎడము, కంగవ. కందువ, కట్టు, కడ, కలఁకు, కలను, కలిమి—కల్మి, గరిడి, చక్కటి, చక్కి, చేపట్టు, చో, చోటు, జాగా, తెంకి—తెంకి, ఠాణా, ఠాణి—ఠాణియ—ఠాణె, టావు—ఠావు, తావు, తల, తలము, తానకము-తానము, తావలము, నట్ట, నిట్ట నిలుకడ, నిల్క-డ, నెట్టు, నెప్పు, నెల, నెలకువ, (నెలఁకువ), నెలవు, నేల, పట్టు, పొలము, బస, మట్టు మనికి—మన్కి, మనికిపట్టు, మనుకు, వలతి, సీమ. తద్విశేషములు.—౧. ఉత్థానము. (తె.)-ఇఱుకటము-ఇఱుకాటము-ఇఱుకటము-ఇఱుకాటము, ఇఱుకు; ౨. మంచితావుకు—ఓక్యము, సంస్థితి; ౩. నదిమొదలగువాని సమీపప్రదేశము:-కచ్ఛము; ౪. పసులఁగట్టుచోటు.-(తె.)— కట్టుమట్టు; ౫. ఉనికితావు:— (హిం. అధిష్టాన్) కట్టుమట్టువు; ౬. నీటియొక్క యూటగలతావు:— జలబిల్వము. (తె.)—కనియము; ౭. ఏనుఁగును కట్టుచోటు:-గజబంధని; ౮. జెట్లుసాదనచేయుచోటు:— అక్షవాటము; ౯. నాలుగుకాలువలు కలియుచోటు:— జిలగుల్మము; ౧౦. గోవులుతిరుగుచోటు:—గోష్పదము; ౧౧. కష్టమును గలిగించుతావు:-కష్టస్థానము, వారకము; ౧౨. పోఁగూడనితావు:— డ, (కలిలము, కష్టము, గహనము, దుర్గమము); ౧౩. మేఁకలనుగోయుతావు:-కటి; ౧౪. కాఁపురమునకు:-(చూ, విడిమట్టు); ౧౫. ఆలుబిడ్డలతోడి యునికికి:—(చూ, సంసారము. 1); ౧౬. పుట్టినచోటు:— (తె.)— పుట్ట; ౧౭. ఇంటివెనుకచోటు:—ద్రోణి, పృష్ఠము, (తె.)- దొడ్డి, పెడలు-పెరడు-పెళ్లు, ౧౮. తెలివికి మొదటిచోటు:-ప్రభవము; ౧౯. ఓడలుచేనెడుచోటు: (తె.)-బొది; ౨౦. కొండలోనగువానిమీఁది ఉబ్బుఅగుచోటు:— (తె.)-చోటు:— ౨౧. దుర్గమస్థలము:-(చూ, మాన్యము.2); ౨౨. నడిమిచోటు:- (తె)—ముంగిలి; ౨౩. మూఁడుప్రదేశములు:— (తె.)—ముచ్చట్లు; ౨౪. మూఁడుఎల్లలు కలియుచోటు:—

(తె.)— ముయ్యేలగుట్ట. తద్విః- మూఁడుదారులు కలియు చోటునకు:— ముయ్యేలగుట్ట (చూ, మార్గము 1); ౨౫. సుంకముతీయుచోటు:-(తె.)- మెట్టు; ౨౬. బోగమువాండ్ర ఆటతావు:-(తె.)-మేఁజువాణి; ౨౭. వధస్థానము, ఆఘాతనము—ఆఘాతము, సూన. (తె.)— చంపుడుగట్టు; ౨౮. ఏకాంతస్థలము:-వీకాళము; ౨౯. రాజులఏకాంతస్థలము:— శుద్ధాంతము; ౩౦. నీచస్థానము:— గభీరము; ౩౧. పుడమికి:— చూ, భూమి. 1; ౩౨. పరదేశమందలి యునికికి:— వసము; ౩౩. కారణములేని యునికికి:- విలక్షణము; ౩౪. (తె.)—కందువ, బస, మఱుఁగు, మఱుఁగుచోటు, అంతరువు, అంతస్తు, ఓలము; ౩౫. యజ్ఞములయందు బ్రాహ్మణులు వేదబుక్కులు చెప్పెడుచోటు:—సంస్తావము; ౩౬. నెలయేఱుపడుచోటు:-అంబుపాతము; ౩౭. నిర్జనస్థానము:-(హిం) అకేలా; ౩౮. ప్రధానమగుచోటు:- అగ్రస్థానము; ౩౯. సభయందగ్రస్థానము:- అగ్రస్థానము; ౪౦. సంస్థలయందగ్రస్థానము:-అగ్రస్థానము; ౪౧. మొదట బయలు దేరినచోటు:— అడంగు: (చూ, సదనము. 1: చూ, భూమి. 1.); 2. ఇల్లు: (చూ, సదనము. 1.); 3. క్షియ—స్థాన-వృద్ధులు మూఁడింటిలోనొకటి: (చూ, వర్గములు. 1); 4. విలుకాని యుద్ధమప్పటినిలుపు (ఇది పంచవిధము:-ప్రత్యాలీఢము, ఆలీఢము, సమపదము, విశాఖము, మండలము); 5. పోలిక: (చూ, సమానము. 2); 6. కర్మవిభాగము; అం. 7: (చూ, శుక్రోషలు; 8: చూ, ఉదయత్రయము; 9: చూ, వింశతివిగ్రహములు; 10: చూ, వర్గములు చూ, స్థానము 3.)

స్థానస్థితఃకాపురుషోఒపిసింహః, న్యా. తనయాశ్రమమునసున్న యల్పుఁడును సింహమే.

స్థానాపతి, సం. వి. ఇ. పుం. మధ్యవర్తి. (తద్విః— దూత, దూతుఁడు. (తె.)— రాయబారి, కాలరి.)

స్థానాపత్యప్రయోగము, అం: చూ, తంత్రములు.

స్థాని, సం. విణ. స్థానముకలది.

స్థానికుఁడు, సం. వి. అ. పుం. 1. స్థానమున కధ్యక్షుఁడు; 2. గుడిపారుపత్తెకాఁడు: చూ, స్వామి. 3.

స్థానీయము, సం. వి. అ. న. పట్టణము, ప్రోలు: చూ, సీమ. (1)—ం. (దేశములు.)

స్థానోపసంవ్యానము, అం: చూ, ప్రమేయములు.

స్థాపకుఁడు, సం విణ. స్థాపించువాఁడు.

సాపత్యుఁడు, సం. వి. అ. పుం. హెగ్గడి: చూ, సావిదల్లుఁడు.

స్థాపనము, సం. వి. అ: న. 1=తాపు. స్థాపించుట: ఆధానము, ఉట్టంకణము, ఉపాధానము. (తె.)— కప్పుట. (చూ, స్థగనము); 2: చూ, సమాధి. 1; 3. పుంసవనము.

స్థాపని, సం. వి. ఈ స్త్రీ. చిఱుబొద్దిక: చూ, విద్ధకర్ణి.

స్థాపించు, సం. స. క్రి. స్థాపనముచేయు: తాచు, తాపించు, నిలుపు. తద్విః-చక్కంగా స్థాపనముచేయు:-ప్రస్థాపించు.

స్థాపితము, సం. విణ. 1. నిలువఁబడినది: అవధేయము, ఉట్టంకితము, ప్రోథము. తద్విః-ం. ఋషము; ౨. ప్రస్థాపితము; 2. నిశ్చయింపఁబడినది:— ఆవధాలితము, అవధృతము, కేవలము, క్లృప్తము, నిశ్చితము, నిరూహము, నిర్ణీతము, రూఢము, వ్యత్యసితము, స్పష్టము, స్థితము. (తె.)— అచ్చము.

స్థామము, సం. వి. న్. న. శరీరబలము: చూ, శక్తి. 1.

స్థాయి, సం. విణ. =తాయి. 1. ఉండునది. కదలనిది: చూ, స్థిరము; అం. 2. మధ్యము, మందము, తానము. (3) స్థాయివర్ణము, అం: చూ, వర్ణచతుష్కము.

స్థాయిభావము, అం. రసస్థితస్వాదుత: చూ, భావములు ("ఈ సముద్రనందెన్ని నదులుగలిసినను వానినడఁచిసముద్రమే కాన్పించినట్లు సంచారీభావములు మొదలగునవి మధ్యమధ్యనెన్నివచ్చినను వానినణఁచి తానేకాన్పించునది".)

స్థాయీభావములు,అం:చూ. భావములు.(రసస్థాయీభావములు.)

స్థాయీవర్ణగతా లంకారములు, అం: చూ, అలంకారము. 3.

స్థాయుకుఁడు, సం. వి. అ. పుం. ఒకగ్రామమున కధికారి: చూ, స్వామి. 3

స్థాలము, సం. వి. అ. న.=తలియ. కంచము భోజనపాత్రము: చూ, పాత్రము. 6.

స్థాలి, సం.వి. ఈ. స్త్రీ. 1. తెలిగ, తళియ, వంటకుండ, లోవి: చూ, భాండము, 3; 2. కలిగొట్టు*. అంబువా-అంబువాసి-అంబువాసిని, అమోఘ, కర్పుర, కాచస్థాలి, కామదూతి, కామవృంత, కాల, కాలవృంత, కాలస్థాలి, కాష్టకుంభి, కుంజర, కుంభి, కుబేరాక్షి, క్షయతరువు, క్షీరి, గజసాదపము, గద, పాటలి, పాపని, ఫలేరుహ, సప్తల. (తె.)— కలిగొట్టు, పాదిరి-పాదిలి-పాదలి. సాల. తద్విః—ం. తెల్ల కలిగొట్టుకు:-కాష్ఠపాటల-కాష్ఠపాటలి, శుక్లపాటల, శ్వేత, సితపాటల. (తె.)— తెల్లకలిగొట్టు; ౨. నేలకలిగొట్టుకు:-కుంభి, భూపాటలి. (తె.)— నేలకలిగొట్టు; ౩. కలిగొట్టు పువ్వునకు:— పాటలము.

స్థాలిక, సం. వి. అ. స్త్రీ: చూ, స్థాలము.

స్థాలీపాకము, అం: చూ, పాకయజ్ఞములు.

స్థాలీపులాకన్యాయము, న్యా. ఉడుకుచున్న కుండెడుఅన్నమునకు ఒకమెతుకునుపట్టి చూచుటఅను రీతి.

స్థావరము, సం. వి. అ. న. 1. వింటినారి:- ఆకర్షము, గవ్య-గవ్యము, గుణము, జీవ, జ్యా, ప్రతికాయము, వ్యధ్యము, భారవము, మౌర్వి, లోచనము, శింజిని, హన్నము. (తె.)-అరి, అల్లియ-అల్లె, ఎక్కు-ఎక్కుడు, గొనము-గొనయము, తెగ, నారి, మోపు, వల్లియ—వల్లె. తద్విః— ం. మౌర్వీమధ్యతంతుబంధము:—(తె.)-అరితోని-ఆరిపోని, కూర్పరి; ౨. వింటినారిని చెవిదాఁక తిగుచుట:—పూర్ణము; ౩. తోలునారికి:-(తె.)-తరటు; ౪: చూ, (తె.)- కురువేరుదంటినారి; ౫. (తె.)—చిగురుటల్లె; ౬: చూ, (తె.)— వెన్నెలనారి; పుం. 2. కొండ: చూ, పర్వతము: విణ. 3.=తావరము. కదలనిది: చూ, స్థిరము.

స్థావిరము, సం.వి.అ.న. వృద్ధత్వము: జర, జర్జరికము, జాని, జ్యాని, వార్ధకము, వార్ధక్యము. (తె.)-కారు, పెత్తనము—

——పెద్దతనము, పెద్దఱికము, ముది, ముదితనము, ముదిమి, ముసురు, ముదుసరితనము, ముప్పు, ముసలితనము. (చూ, స్థవిరుఁడు.)

స్థాపకము, సం. వి. అ. పుం. 1. చేతనిడిన కుంకుమ లోనగునది; 2. కుంకుము లోనగువానిపూఁత: చూ, సమాలంభము; 3. నీరులోనగువానియందలి బుగ్గ: చూ, స్ఫోటకము. 2.

స్థాస్నువు, సం.విణ.(ఉ. బహుకాలముఁండునది): చూ, స్థిరము.

స్థి

స్థితకరణము, అం.(లలనారత్నము, కూర్చున్నప్పుడు పురుషుని పై కొనికూడుట): చూ, రతిబంధములు.

స్థితకరణబంధములు, అం: యుగపదము, విపర్థితము, మార్కటకము, ఘట్టితము, సమ్ముఖీకరణము, ప్రస్ఫుటము, ఉద్ధ్రీవము, జాఘనము. (8) (చూ, రతిబంధములు)

స్థితము, సం. విణ. 1. ఉన్నది; 2. నిలుచున్నది; 3. నిళ్ళయింపఁబడినది: చూ, స్థాపితము. 2; 4. ప్రతిజ్ఞచేయఁబడినది; అం. 5: చూ, రతులు.

స్థితస్యగతిశ్చింతనీయా, న్యా.ఉన్నదానికిగతినిఁగల్పింపవలయును.

స్థితి, సం. వి. ఇ. స్త్రీ. 1. ఉనికి: స్థానము. 1; 2. కూర్చుండుట ఆసన—ఆసనము, ఆసిక, ఆసితము, ఆస్య, ఉపవేశము, (తె.)–కూరుచుండుట ఉనికి, నిలుకడ; 3: ధారణ, మర్యాద, సంస్థ, స్థైర్యము. (తె.)—ఉనికి, నిలకడ—నిలుకడ—నిల్కడ, నిలుపు–నిల్పుపదిలము, పాదు, పొలుపు–పొల్పు; 4. మేర, మర్యాద: చూ, సన్నిధానము; 5. బ్రతుకు: అసుధారణము, ఆజీవము, ఉచ్ఛ్వాసము, ఉజ్జీవనము, కాయికము, జీవనము, జీవము, జీవవృత్తి జీవాతువు, జీవిక, నిర్వాహము, పిండము, ప్రవర్తనము, ప్రవృత్తి, వర్తనము, వార్త, వృత్తము, వృత్తి. (తె.)–కాయకము, జరుగుబడి, జరుగుబాటు, బ్రతుకు–బ్రదుకు, బ్రదిమి–బ్రమిది, బ్రదుకు దెరువు, మనికి—మన్కి, మనుగడ, మనువు, మన్ని, మెలఁకువ, సాగుపాటు, సాగుబడి. తద్వి,—ధాన్యాదికము ఏఱుకొని బ్రదుకుట.—ఉంఛము, ఋతము. (తె.)—లేకిబ్రతుకు; 6. పఱిగఏఱుకొనువృత్తి–(తె.)-పఱిగబ్రదుకు; 7. ఆఁడుదాని బ్రదుకు:— వర్ణాటము; 8. బ్రదుకుఁదెరువునకు:—పిండము (చూ, స్థితి. 5); 9. జీవనోపాయమునకు—(చూ, వృత్తి. 2). (తె.)—వెరవు—వెరుపు; అం. 6. సృష్టిస్థితిలయములయందొకటి.

స్థిర, సం. వి. అ. స్త్రీ. నేల: చూ, భూమి. 1; 2. ముయ్యాకు బొన్న*:చూ, సాలపర్ణి.

స్థిరచక్రుఁడు, సం.వి.అ.పుం.పూర్వజైనవిశేషము:చూ,బుద్ధుఁడు.

స్థిరచిత్తుఁడు, సం. వి. అ. న. అవన్యవృత్తి, ఏకతానుఁడు, ఏకపర్తుఁడు, ఏకాగ్ర్యుఁడు, వీకాగ్ర్యుఁడు, ఏకాయనగతుఁడు, ఏకాయనుఁడు, ఐకాగ్ర్యుఁడు.

స్థిరచ్ఛాయము, సం.వి.అ పుం. నమేరువు*:చూ, సురపునాగము.

స్థిరపడు. మి. అ. క్రి: (తె.)—అంకించు, అంటు. ఇరవారు. ఇరవుకొను, ఇరవుపడు, కుదురు—కుదురువడు, కుదర్పడు, జితపడు, జితించు, దెక్కొను, తావుకొను, తిరపడు, నాటు. నాటుకొను, నెక్కొను, నెట్టుకొను, నెలకొను–నెలవుకొను, పట్టుకొను, పదిలపడు, పాదుకొను, పొందుకొను, పొలుచు-పొల్చు తద్వి: —చూ, మట్టుపడు.

స్థిరపఱచు, మి. స. క్రి: (తె.)—పదిలించు.

స్థిరమగు, మి. అ. క్రి. మట్టుపడు.

స్థిరము, సం. వి. అ. పుం. 1. కొండ: చూ, పర్వతము; 2. చెట్టు: చూ, వృక్షము; 3: చూ, మోక్షము. 1; విణ. 4=. తిరము నిలుకడైనది (చూ, శాశ్వతము. 1—ం. ఎ–ఐ.); అకుంఠము, అకుంఠితము, అచరము, అచలము, అచాపలము, అచ్యుతము, అధృతము, అహార్యము, ఉత్థము, ఉద్ధురము, జమ్, ధ్రువము, నిష్ప్రావము, స్థాయి, స్థావరము, స్థిరము (తె.)—ఇట్టలము, ఇరవు–ఇఱువు, ఉక్కు–, ఉటీది, కొదమ, చేగ–చేవ, జితము, తిరము, దిట్ట, పొలపు–పొల్పు, బటువు, సదాటు, సిసలు. (చూ, స్థైర్యము. 1). తద్వి.—ం: చూ, సిద్ధాంతము; ఎ. వైయాత్యము; ఐ: చూ, స్థావరము. 3; 4. బహుకాలముఁండునది:–స్థాస్నువు; 5. స్థిరమగునట్టి, హిం. అచలా; 6 ఏర్పాటైనది:చూ, సంకేతము.2.

స్థిరములు, అం. "పరుషసరశేతర హల్లులు" (చూ,ఊష్మములు)

స్థిరవారము, అం. శనివారము, మందవారము:చూ, వారములు.

స్థిరుఁడు, సం. వి. అ. పుం. 1. శనిగ్రహము: రాహువు 2; 2. చపలత్వము లేనివాఁడు: అచపలుఁడు; 3. అచలుఁడు. (తె.)–కట్టుపకాసు; 4: చూ, శాశ్వతుఁడు. తద్వి—స్థేయుఁడు.

స్థూ

స్థూణ, సం. వి. అ. స్త్రీ. 1: చూ, స్తంభము 1; 2. ఇనుపప్రతిమ: చూ, అయఃప్రతిమ.

స్థూణాకర్ణము, అం: చూ, దండవ్యూహములు.

స్థూణానిఖనన్యాయము, అం. స్తంభమొకచోటఁబాఁతి దిట్టముగానున్నదో లేదోయని చూచుటకై యూఁపెననురీతి.

స్థూరి, సం.వి.న్.పుం. బరువు మోసెడుగుఱ్ఱము:చూ, హయము.

స్థూలకంటకము, సం వి. అ. పుం. మలుగొలిమిడి, తూలకంటకము*: చూ, మొగబీర.

స్థూలక్షేడము, సం. వి. ఆ. పుం. అమ్మ: చూ, బాణము. 1.

స్థూలనాసము, సం. వి. అ. పుం. పంది: చూ, సూకరము.

స్థూలపుష్పము, సం. వి. అ. పుం. (తె.)—మాదెవ*.

స్థూలపుష్పి, సం. వి. ఈ. స్త్రీ నల్లదిందెన*: విష్ణుక్రాంత.

స్థూలఫలము, సం. వి. అ. పుం. పెద్దగుమ్మిడి*:చూ,శ్వసనము.3.

స్థూలమధ్య, సం. వి. అ. స్త్రీ యవలు: చూ, ధ్యానము.

స్థూలమధ్యము, సం. వి. ఆ. స్త్రీ.—పై.—

స్థూలము, సం. వి. అ. న. 1. గుడారము: చూ, సదనము. 1; తద్వి —మహాపటగృహమునకు:.స్థూలము (అని కొందఱు); విణ. 2.=తోరము. బలిసినది: చూ, స్థూలము.4; 3. తెలివి లేనిది: ముగ్ధ; 4. లావైనది. బలిసినది: ఉచ్ఛ్రితము, ఉత్ఫుల్లము, ఉదూఢము, కుంటకము, గరిష్ఠము, దృఢము, బలిష్ఠము, బలీయము, స్థవిష్ఠము. సవీయము. (తె.)—ఉబిది. ఒమ్ము, కడిఁది, కరకటి, గడితము, గనుకము, గాత్రము, తొట్ట, తోరము, పొతక, పొత్తర—పొత్ర, బంబ, బలితము, బలువిడి, బల్లిదము, బూర, బెరసు, బొసుక, మందము, ముతుక—ముదుక—ముదుగు, మొద్దు, లంబు, లావు, వలము, వలుద—వల్దహొమ్ము. (వి):—గడితము: తద్వి.—ఒళ్లుపెరుగుట; హిం. అభు ఆనా. అం. ం: చూ, శరీరములు.

స్థూలలక్షుఁడు, సం. విణ. మిక్కిలి యీవికాఁడు, సత్రి:చూ, వదాన్యుఁడు.

స్థూలశాటకము, సం. వి. అ. న. 1. దుప్పటి, చూ, వస్త్రము; 2. ముదుగుకోఁక: చూ, వస్త్రము. తద్వి.—ఁ. సన్నపు బట్టకు—సాతి; ఁ. (తె.)—వెన్నమడుగు.

స్థూలహస్తము, అం:=తోరహత్తము.

స్థూలారుంధతీన్యాయము, అం. అరుంధతీనక్షత్రము చిన్నదిగా వున దానినిఁజూపుటకై పెద్దనక్షత్రము నొకదానినిఁజూపించి దాని సమీపమున నున్నదని చూపునట్టిరీతి.

స్థూలించు, సం. అ. క్రి. రక్తముపెట్టు, బలియు: ఉబ్బు, ఒళ్లు పెట్టు, కండపట్టు, పొదలుకొను, బలియు, వలమగు.

స్థూలోచ్చయము, సం. వి. అ. పుం. 1, పెద్దఱాయి: చూ, రత్నములు (ఋ.) తద్విశేషములు—ఁ. రత్నమునకు:—వసువు; ఁ. (తె.)—రుబ్బుగుంట, రుబ్బుతోలు; ఁ. (తె.)—రుబ్బుగుండు, రుబ్బుపొత్రము: ఴ. ఉదూఖలము—ఉదూఖలము, ఉలూఖలము, కండని. (తె.)—రోలు—తోలు; ఁ. కెంపునకు:—లోహితకము, లోణరత్నము; ఁ. వజ్రమునకు:—లోహజిత్తు; ఁ. చెకుముకిఱాయికి:—అగ్నిప్రస్తరము, శిఖిముఖి; ఁ. తలమానికమునకు:—శిరోరత్నము; ఁ. ముత్యమునకు:-శౌక్తికేయము; ఁం. సూర్యకాంతము; ఁఁ. పగడమునకు:—వల్లికము; ఁఁ. పటికమునకు:— (తె.)—లెంట; ఁఁ. (తె.)— వంటఱాయి; ఁఁ. కెంపుదోషమునకు:—లశునము. తద్వి —రత్నదోషమునకు:— విచ్ఛాయము. (తె.)—విచ్ఛాయ; ఁఁ. శిలావిశేషమునకు:— శిఖరము; ఁఁ. ఇటికకు:— సుధ; ఁఁ. (తె.)-వాటుఱాయి. (చూ, రత్నములు); 2. బొటిమ: అవగండము, కచ్ఛపి, యువగండము, వదనఖర్జువు, వరండకము, వరండము. (తె.)— బొటిమ-మొటిమ-మొటిమె. (చూ, మొటిమ. 1); 3. ఏనుఁగు నడితరపు నడ: చూ, హస్తి; 4. అసాకల్యము.

స్థైలేకము, సం. వి. అ. పుం. చేకము, దీపకము. (తె.)—జలగంటె, దీమము-దీము, వేఁటపిట్ట.

స్థైలేమము, సం. వి. న్. న. శరీరబలము: చూ, శక్తి. 1.

స్థైలేయుఁడు, సం. వి. అ. పుం. 1. కులవిప్రుఁడు, గురువు, చక్రి, పురోధ, పురోధసుఁడు, పురోహితుఁడు—పౌరోహితుఁడు, బ్రహ్మ: (తె.)—ఒజ్జ. (హి.—అగ్వా) తద్వి.—అధర్వణుఁడు, యాజకుఁడు, యాజ్ఞికుఁడు. (తె.)—ఒజ్జ: 2. తీర్పరి: చూ, స్వామి. 3; విణ. 3. మిక్కిలిస్థిరుఁడు.

స్థైర్యము, సం. వి. అ. న. 1. స్థిరత్వము:— అచాపలము—అచాపల్యము, ఆత్మ, ఊర్జితము, దార్ఢ్యము, దృఢము, ధృతి, ధైర్యము. (తె. ప.)—ఇట్టలము, ఉక్కు, ఉదిరి, ఉదుటు, ఉబిది, ఒఱపు, కటికి, గట్టి, గడుసు, చిక్కన, చేవ, తట్టస, తరుపు, తాలిమి, తాల్మి. తేఁకువ, దిటము—దిటవు, దిమాకు, దీమసము—దీవసము, నేటు, పట్టు, పదిలము, బరవసము-బరువసము, బిగి, బిగితము, బిగువు, బిట్టు, బిఱ్ఱ, బెట్టిదము, మున్నఱక, మెఱవడి, మొక్కలము—మొగ్గలము, రుటము, సడాటు. (చూ, స్థిరము) తద్వి.— మిక్కిలి పదిలమునకు:— సాధిష్ఠము. పుం. 2. జాపత్రి: చూ, సుమనస్సు. 2—ఁ; విణ. 3. నిలుకడ: చూ, స్థితి. 3.

స్థ్నా

స్థ్నాణేయము, సం. వి. అ. పుం. 1. గండివనము*: చూ, రాజార్హము. 1—ఋ; 2. మాచిపత్రి*: కాకపుష్పము, కుక్కురము, పుష్పము, బర్హపుష్పము—బర్హిపుష్పము, బర్హము. (తె.)—మాచి, మాచిపత్తిరి-మాచిపత్రి. తద్వి.—ఁ. నాగదమని. (తె.)—అడవి మాచిపతిరి.

స్థ్నారము, సం. వి. అ. న. గుఱ్ఱముమీఁపున మోసెడి బరువు: చూ, హయము.

స్థ్నారి, సం. వి.న్.పుం, రూ-స్థూరి బరువుమోసెడి గుఱ్ఱము: చూ, హయము.

స్థ్యైల్యము, సం. వి. అ. న. 1. బలము; చూ, శక్తి. 1;

2. స్థూలభావము: చూ, శ క్తి.1. తద్వి.-ం. బలముగలది:— పూర్ణము; ఎ. మిక్కిలి బలముగలది:— అంతస్సత్వము, ప్రబలము, బలవంతము, బలిష్టము, బలీయము. (తె)— తోరము, బలితము, బలిదము. (చూ, శ క్తి.1) ఐ. అంతస్సారము.

స్థాపరి, సం. వి. న్. పుం: చూ, రూ-స్థాపరి.

స్న

స్నపనము, సం. వి. అ. న. మునుక: చూ. స్నానము.

స్నపితము, సం. విణ. స్నానముచేసినది.

స్నవము, సం. వి. అ. పుం. రూ—స్రవము—స్రావము, కారుట: చూ. స్రవము.

స్నస, సం. వి. ఆ. స్త్రీ. 1. సన్నపునరము: చూ, సిర. వా. 2. కండరము: చూ, కండరము.

స్నా

స్నాతకము, సం. వి. అ. న. వివాహాత్పూర్వము బ్రహ్మచారి చేసికొను ఒకవ్రతము.

స్నాతకుఁడు, సం. వి. అ. పుం. 1. స్నానవ్రత శీలుఁడు: ఆప్లుతుఁడు (చూ, వ్రతి. 2); అం. 2. వ్రతభేదము: (చూ, వ్రతి. 2); 3: చూ, గతిభేదములు.

స్నాతకులు, అం. పీరుతొమ్మండ్రు:— ం. సంతానార్థియై పెండ్లి చేసికొనఁదలఁచి తదర్థమయి ధనము నభిలషించువాఁడు; ఎ. తనకున్న ద్రవ్యమంతయ యజ్ఞమునందు బ్రాహ్మణుల కొసంగి దరిద్రుఁడయి ధనమును కోరువాఁడు; ఐ. యజ్ఞార్థమయి, ధనము నపేక్షించువాఁడు; ఆ. గురుదక్షిణార్థమయి ధనము కోరువాఁడు; ఇ—ఉ. పితృమాతృ సంరక్షణార్థము ధనము నపేక్షించువాఁడు; ఊ. బాటసారి; ఋ. రోగి; ౠ. వేదపఠనార్థము వలయు సౌకర్యము నభిలషించువాఁడు).

స్నాతుఁడు, సం. విణ. స్నానము చేసినవాఁడు: ఆప్లుతుఁడు. (తె.)— మునిఁగినవాఁడు, మునుఁగువాఁడు.

స్నానమాడు, మి. అ. క్రి. తీర్థమాడు. (సం.)—అవగాహించు, విగాహించు. (తె.)—ఆడు, ఓలలాడు-ఓలాడు, క్రుంకు, తేతు, తోఁగు, నీరాడు, నీరుపోసికొను, నీళ్లాడు, బోరుకాఁడు-బోర్కాడు, బ్రుంగు, మునుఁగు-మున్గు, వేలు-వ్రేలు. (వ్రే. ఓలలార్చు) తద్వి.—(తె.)—పసుపాడు.

స్నానము, సం.వి.అ.న. 1=తానము, మునుక: అభిషవము, అభిషేకము, అవగాహనము, అవగాహము, ఆప్లవము (ఆప్లావము), ఉపస్పర్శనము-ఉపస్పర్శము. గాహనము—గాహము, నిమజ్జనము; విగాహనము-విగాహము, సవనము, నుత్య, స్నపనము. (తె.)-క్రుంకు, జలకము, తలమునుక-తలమున్క, తానము, తీర్థమాట, నీరాట-నీరాటము, బుడక-బుడుక, మజ్జనము, మునక-మునుక. తద్విశేషములు.— ం. (మి) తిరుమజ్జనము; ఎ. కంఠస్నానము; ఐ. అవగాధము, ప్రాతస్నానము. (తె.)—వేకువతానము; ఆ. అపస్నానము, మృతస్నానము; ఇ. (తె.)— ముట్టునీళ్లు; ఉ. (.తె)-మాఱునీళ్లు; ఊ. మంగళ స్నానము; ఋ. అంగసంస్కరణము, అంగసంస్కారము, అంగసంస్కృతి, అంగసంస్క్రియ, అభిషిక్తము, అభ్యంగనము, అభ్యంజనము, పరికర్మము, మ్లుంఛణము. (తె.)—తలగడుగు, తలంటు—తలయంటు; ౠ. మునిఁగినది:— గాహితము, విగాహితము, విగాధము, మగ్నము. (తె.)—బ్రుంగుడు; స్నానీయము, నలుఁగుపిండి: (చూ, సాదము. 1-ఆఐ); అం. 3: చూ, ఉపచారములు; 4: చూ, భోగములు (అష్ట భోగములు).

స్నానసంధ్యాజపహోమములు, అం; చూ, సుజ్ఞానదాయకములు.

స్నానీయము, సం. వి. అ. న: చూ, స్నానము. 2.

స్నాయువు, సం.వి.ఉ.పుం.స్త్రీ.1చూ,స్నస;2(చూ,కండరములు)

స్ని

స్నిగ్ధపల్లవము, సం.వి.అ.పుం.నీరునేరేడు*:చూ,సురభిపత్ర.3.

స్నిగ్ధము, సం. విణ. 1. స్నేహముగలది. (తె.)— నిద్దము; 2 =నిద్దము. నునుపుగలది, సాపు: చిక్కణము, మసృణము. (తె.)-నయము, నిద్దము-నిద్దా, నునుపరి, నునుపు, నున్న; 3. చిక్కనగలది:-మసృణము. (తె.)- చిక్కన, జిగట, జిగురు, జిడ్డు, జిగిలి, నయము, నిద్దము, నునుపు, నున్న, నున్ననిది, మిసిమి, మిహి. (చూ, స్నిగ్ధము. 2); అం. 4: చూ, దృష్టులు; 5:చూ,ఆగమములు:చూ,ఉపవిద్యలు.11-ం.

స్నిగ్ధవృంత, సం. వి. ఆ. స్త్రీ. కమ్మెరాకుతీఁగె*:చూ, సురలి.

స్నిగ్ధవృక్షము, సం.వి.అ.పుం.నల్లమామిడి*:చూ,మామిడి.ఎ.

స్నిగ్ధుఁడు, సం. వి. అ. పుం: చూ, స్నేహితుఁడు.

స్ను

స్నుక్కు, సం. వి. హ్రా. స్త్రీ. జెముడు*: చూ, స్నుహి.

స్నుతము, సం. విణ. కాజీనది: రీణము: చూ, స్రవము.

స్నువు, సం. వి. ఉ. పుం. కొండనెత్తము: చూ, పర్వతము.

స్నుష, సం. వి. అ, స్త్రీ. వధువు, వధూటి. (తె.)—కోడలు, పెండ్లికూఁతురు. తద్వి:—మేనకోడలుకు:—స్వస్రీయ.

స్నుషాత్వము, సం. విణ: చూ, కోటరము. (1)

స్నుహా, సం. వి. ఆ. స్త్రీ: చూ, రూ—స్నుహి*.

స్నుహి, సం. వి. ఈ. స్త్రీ: రూ—స్నుహా, కృష్ణసారకము,

గండీరము, గుల, మహావృక్షము, వజ్రతుండము, సమంత దుగ్ధ, సింహుండము, స్నుక్కు, సుధ. (తె.)— చెముడు—జెముడు, (జముడు.)తద్వి:-౧. యామళకంటకము,వజ్రము. (తె.)— కోలజెముడు; ౨. దళస్నుహి, పత్రస్నుక్కు, శాసజిహ్వా, సువిరేచని. (తె.)—ఆకుజెముడు; ౩. (తె.)-బొంతజెముఁడు; ౪. వజ్రకంటక, సింహుండము. (తె.)—బొమ్మజెముడు; ౫. అలంబుషము. త్రికంటకము, వజ్రిక. (తె.)— ములుజెముడు*.

స్నే

స్నేహము, సం. వి. అ. పుం. 1.= నెమ్మి-నేయమి-నేస్తము: అజర్యము, అనురక్తి, అనురాగము, అపహ్నవము, అభిగమనము, అభిగమము, అభిమానము, ఆనుకూల్యము, ఆనుగుణ్యము, ఆప్తి, ఆబంధము. ఆయత్తి, ఇష్టము, ఉపగ్రహము, ఉపధావము, ఉపలబ్ధి, ఏకకంఠత్వము, ఏకీభావము, ఐకకంఠ్యము, ఐకమత్యము, ఐక్యము, కామగుణము, గృధ్నుత, గ్రహణము, ధ. పరిచయము, ప్రణయము, ప్రతియత్నము, ప్రియత, ప్రియము, ప్రీతి, ప్రేమ, ప్రేమము, మమకారము, మమత, మైత్రి, మైత్ర్యము, రక్తి, రతి, రసము, రాగము, విస్తరము, విస్రంభము, సంగతము,సఖ్యము,సహవాసము,సౌహార్దము-సౌహార్ద్యము, సౌహృదము-సౌహృదయము-సౌహృద్యము, స్నైగ్ధ్యము, హార్దము, హితము: (విణ.) అనుకూలము, అనుగలము, ప్రతీకము, ప్రసవ్యము. (తె. వ.):— అంటు, అనుఁగుఁదనము, ఆరితి, అర్మిలి, అల్లిబిల్లిక—అల్లిబిల్లి, అసము, ఆదట, ఆపటము, ఇచ్చకము, ఇతము, ఇతవు—హితవు, ఇమిడిక, ఇమ్ము, ఇరవు—ఇరువు, ఎనయిక, ఎమ్మిక, ఎలమి, ఎలనము, ఒంటు, ఒందొరుమిక, ఒందిక, ఒద్దిక, ఒనరిక, ఒనరు, ఒమ్మిక, ఒరిమ-ఒరిమి-ఒరిమిక, ఒలిమె, కాయువు-కాయ్వు, కూరిమి-కూర్మి, కెలపు,గాదిలి,గారము-గారవము, గారవింపు, గారాబము—గారాము—గారాబు, చనవు-చనుపు, చుట్టఱికము, తెలికారము, చెలిమి-చెల్మి, తమకము, తరితీపు, తియ్యము-తీయము, నంటు, ననుపు, నయగారము, నెనరు, నెమ్మి-నెమ్మిక, నెయ్యమి-నెయ్యము-నేయము, నేస్తము, పల్లాయనము, పెరమ-పెరిమ-పేరిమి-పేరిమె-పేర్మి, పొంకము, పొంతము, పొందిక, పొందు, పొత్తు, పొనరు, పొసఁగుడు, పోరామి, ప్రాప, ప్రేముడి, బాఁతి-బ్రాఁతి, బాళి, మందెమేలము. మక్కువ, మచ్చిక—మచ్చికె-మచ్చిగ, మతకము, మనుకువ, మయివడి-మెయివడి—మైవడి, మాలిమి, ముద్దు, మెచ్చు, మెప్పు, మేలు, రమణ-రవణ-రాణ, రహి, లలి, లియ్యము. లొల్లాపొత్తు, వంటు, వలఁతి, వలను, వల్ల, వీలు, సంగడము—సంగడి, పంగాతము, సమేలము—సమేళము, సరిబిడి, సరాగము. (ఇందు వి. విణ. పదములు కలిసియున్నవి.) తద్వి:—౧. తీరనిప్రేమకు:-(తె.)-మరులు; ౨.హితమైనది:-సమర్థము, హితము. (తె.)- చెలిమి; ౩: చూ, వాత్సల్యము; ౭. నూనె నెయ్యిలోనగునది. (తె.)-చమురు, మెఱుఁగు. తద్విశేషములు:—౧. నూనెకు:—తైలము. (తె.)-అంటునూనియ—అంటునూనె, నూనియ-నూనె, మంచినూనె; ౨. మధూక బీజ తైలము. (తె.)- ఇప్పనూనె; ౩. తిల్యము. (తె.)—నూనియ-నూనె, నువ్వులనూనె; ౪. (తె.)—చలిదిమూట, చిట్టాముదము; ౫. కర్పూరతైలము, కర్పూరస్నేహము. (తె.)- కప్పురపునూనె; ౬. (తె.)- కట్టనూనె; ౭. (తె.)—చేఁపనూనె; ౮. కరపర్ణము, రక్తెరండము. (తె.)-పేరాముదము; ౯. క్షీరతైలము; ౧౦. (తె.)-క్రొవ్వు; ౧౧. (తె.)-చందినీఅత్తరు; ౧౧. అవబోధము,ప్రబోధనము. (తె.)—అత్తరు-అత్తరువు, తావినూనె: ౧౩. సంపెంగనూనెకు:—(తె.)— పూనూనె; ౧౪. సంపెంగ మొదలగువానిఁజేర్చి చేసినతైలము:—(తె.)—కమ్మనూనియ—కమ్మనూనె, తలచమురు; ౧౫. వెన్నకాఁచినమడ్డికి:-కల్కము, కుళికము, ఖిలము, గళికము, బంధురము. (తె.)-గసి, మడ్డి. పుచ్చు: ౧౬. (తె.)- గోఁకుడు, గోదారి; ౧౭. సర్జరసమునూనె:—కరాళము; ౧౮. (తె.)-మెఱుఁగుడునూనె-మెఱుఁగునూనె, వార్నిషు; ౧౯. (తె.)-వంటచమురు; ౨౦. ఈనంజి, కిరసనాయిలు-కెరసనాయిలు, మట్టినూనె; ౨౧. ఏరండతైలము. (తె.)-ఆముదము-ఆముదము, దివ్వెచమురు; ౨౨. అస్థిస్నేహము, మజ్జసారము. (తె.)- ఊట, ఎమ్మూట, చెక్కియము-చెక్కెము, నెవడు, మూలగ; ౨౩. తైలములు:—శరపుంఖారి. లక్ష్మీనారాయణ, లాక్షారి,ధన్వంతరి,పంచార్క, పాశ్చాత్యనింబ, విషముష్టి, కేతకి, స్నేహార్క, వాంకాంతక, పూతిక, భూనాగ, భృంగామలక, కర్పూర, మట్టిమైనము, తైలములు; ౨౪. మందునూనె: అంగారకము. ఇత్యాది.

స్నేహాళము, సం. వి. అ. పుం. అగ్నిశిఖము: దీవము: కజ్జలధ్వజము, గృహమణి. జటాజ్వాలము, దశాకర్షి, దశేంధనము, దీపకము, దీపము, దీపికదోషాతిలకము, ప్రదీపము. (తె.)-జిగటాలు, జ్యోతి, తిర్లిక, తిర్వళిక, దిబ్బెము,దివియ-దివె-దివ్వియ-దివ్వె-దివ్య-దీవియ-దీవె, పంజు. తద్విశేషములు:—౧. ఆకాశదీపము; ౨. కరదీపిక, తమోనుత్తు. (తె.)— అగ్గిఁబొడి; ౩. ఇంగిలాయ. ఇలాయ-ఇలాయి, కరదీపిక, (తె.)—కరదివియ—కరదివ్వియ—కరదివ్వె; ౪.కాగడ-కాగడా; ౫. కాలుదివియ, నడదివియ; ౬. కోలదివియ-కోలదివ్వె: ౭. చేదివియ, చేవెలుఁగు; ౮. జగతీజోతులు, మోబత్తులు; ౯. జుంజము—జుంజాము; ౧౦. తూఁటకట్ట; ౧౧. దివటి-దివటీ-దివిటి-దివిటీ-దివీయ-దివె-దివ్య-దివ్వటి-దివ్వటీ--దివ్విటి-దివ్విటీ-దివ్వెటి-దీటి-దీవటి-దీవిటి; ౧౨.నిచ్చెనదివ్వెపంజు-నిచ్చెనపంజు; ౧౩.పంజాయి-

పంజు-పమ్ముజు; ౧౪. పగలొత్తులు; ౧౫. పెనుపంజు; ౧౬. మషాలు; ౧౭. మహాజ్యోతులు మటియు (లాంపు, లైటు, లాంతరు, విద్యుద్దీపములుమున్నగునవికలవు.)(చూ, విద్యుత్తు)

స్నేహించు, సం. అ. క్రి: పరిచయించు. (తె)— నమ్మువడు, నెయ్యమాడు, పొత్తుసేయు, మచ్చికపడు, మరగు.

స్నేహితుఁడు, స. వి. అ. పుం =నెయ్యుఁడు, నేస్తు: 1. ఆప్తుఁడు, ఇష్టుఁడు, పక్షము, ప్రత్యయితుఁడు, ప్రియుఁడు, ప్రేయసుఁడు, బంధువు, మిత్రుఁడు, వయస్యుఁడు, సఖి, సఖుఁడు, సగంధుఁడు, సచివుఁడు, సవయస్కుఁడు, సహచరుఁడు — సహ్యుఁడు, సహాయుఁడు, స్నిగ్ధుఁడు. (తె. ప.)-అంటు-నంటు, అంటుకాఁడు-అంటుగాఁడు, నంటుకాఁడు, అనుఁగు, ఉద్దికాఁడు-ఉద్దీఁడు, కలవాఁడు, చనవరి, చుట్ట—చుట్టము, చెలి, చెలికాఁడు, చెలిమరి, చెలివుఁడు, నచ్చినవాఁడు, నమ్మినవాఁడు, నమ్మువాఁడు, నెచ్చెలి, నెయ్యరి, నెయ్యుఁడు—నేయుఁడు, నేస్తకాఁడు, నేస్తి-నేస్తు పల్లాయనంబువాఁడు-పల్లాయనము వాఁడు, పక్కము, పొందు, పొందుకాఁడు, పొత్తుకాఁడు, బోటిగాఁడు, మిత్త, సంగడికాఁడు —సంగడీఁడు—సంగాడి, సంగాతకాఁడు-సంగాతి, సకుఁడు. తద్వి:-ఁ. క్రొత్తస్నేహితుఁడు:—వయస్యుఁడు; ౨. ఆంతరంగిక స్నేహితుఁడు:—అంతరంగుఁడు, ఆప్తుఁడు; ౩. హితవుచెప్పువాఁడు:—క్షిముఁడు, హితవుఁడు-హితుఁడు. (తె.)- ఇతవరి-హితవరి, ఇతవుఁడు; విణ. 2. చెలిమిగలవాఁడు.

స్నేహితురాలు, మి. వి. సఖి: చూ, స్త్రీ.

స్నై

స్నైగ్ధము. సం. వి. అ. న. స్నిగ్ధభావము: చూ, స్నేహము.1.

స్ప

స్పందము, సం. వి. అ. పుం. ఇంచుకకంపము: చూ, సలనము.

స్పరిశము, సం. వి. అ. పుం: చూ, స్పర్శము.

స్పర్ధ, సం. వి. ఆ. స్త్రీ. 1. పోటి:-కక్ష, ఘృష్టి. ప్రతిస్పర్ధ, సంఘర్షము. (అవ్య) ఊమ్. (తె.)—పంతము, పద్దు, పోటి, పోరితము: మచ్చరికము; 2. పోలిక: చూ, సమానము. 2; 3. క్రమసమున్నతి; 4. =పంతము: అభినివేశము, కక్ష, కటము, క్రియాకారము, వియమము, ప్రతిజ్ఞ, ప్రతినివేశము, భాధము, భాష, సంగరము, సంధ, సంధ్య, సంవిత్తు, సమయము, హఠము. (తె.)—అంచలము, పంతము—పంతు, పట్టు, పట్టుఁడు, పట్టుదల, పద్దు, పూనిక—పూనికి—పూన్కి, ప్రతిన, బాస, బిరుదు, రవరవ, వంతు, వాకు. తద్వి:-బయిసుక—బైసుక.

స్పర్ధించు, సం. అ. క్రి. ప్రతిస్పర్ధించు. (తె.)— పోటీచేయు.

స్పర్ధాళువు, సం. విణ. (ఉ.) స్పర్ధగలవాఁడు.

స్పర్శనము, సం. వి. అ. న. 1 తాఁకుడు: చూ, రూ-స్పర్శము; 2. ఈవి: చూ, రూ-స్పర్శము.౩; పుం.౩ గాలి: చూ, వాయువు.1.

స్పర్శనాడులు, అం: చూ, నాడులు.

స్పర్శము, సం. వి. అ. పుం. 1. రూ-స్పర్శనము-స్పరిశము, అవమర్శము, ఆలంభము, ఉపస్పర్శనము, ఉపస్పర్శము, ఛుపము, పృక్తి, పృష్టి. సంస్పర్శము, స్పృక్కు-, స్పృష్టి. (తె.)— అంటు, చెనకు, తాఁకు-తాఁకుడు, తొట్టు, ముట్టు, సోఁకు-సోఁకుడు; తద్వి:-ఁ: చూ, అంటు. 6. విణ. 2. తాఁకునది; వి. 3. ఈవి: అంహతి, అతిసర్జనము, అపవర్జనము, అపవర్గము, అపసర్జనము, ఇజ్య, ఇష్టి, ఉత్సర్గము, ఉత్సర్జనము, చ్యుతి, త్యాగము, దత్తము, దానము, దాయము, ధార, న, నిర్యాతనము, నిర్వపణము—నిర్వాపణము, నిసర్గము, పుణ్యము, ప్రతిపాదనము, ప్రాదేశనము, వర్జనము, వితరణము, వితీర్ణి, విరళము-విరాళము, విలంభము, విశ్రాణనము, విసర్గము, విసర్జనము, విహాపితము, సాతి, స్పర్శనము. (అవ్య.) అప, అజ్. (తె.)— ఈగి—ఈవి, ఒసఁగు, చాగము, తెగువ, తేగము, దార, పుడికిరింత—పుణికరింత-పుడుకరింత, పుడిగ—పుడుకు—పుడుగ—పుణుకు, పున్నెము, పెట్టు-పెట్టుడు, విడుపు,విడ్పు. తద్వి:—ఁ. ధనదానమునకు:-(తె)-రోయీవి; ౨. పారితోషికము. (తె.)-వసదనము; ౩. చక్కనియీవికి:—సంప్రదానము; ౪. ఎడతెగని యీవికి:-ప్రదానము, సత్రము; ౫. ఋణదానమునకు:-సాధనము; ౬. ఫలమునుగోరిచేయు దానమునకు:- కామ్యదానము, ప్రవారణము; 4. తపింపఁజేయువ్యాధి: చూ, రోగము. 1-౫; ౮ అం. 5: చూ, ఇంద్రియ విషయములు; 6: చూ, ప్రకృతులు.

స్పర్శవేధి,సం.వి.న్ పుం =పరసవేది-పరుసవేది: చూ,వరుసవేది

స్పర్శ్య, సం. వి. అ. న. బాలెంతమందు. (తె.)—వాయము.

స్పళము, సం. వి. అ. పుం. పోరు: చూ, యుద్ధము.

స్పళుఁడు, సం. వి. అ. పుం. 1. వేగులవాఁడు: చూ, సంజ్ఞహరుఁడు; 2. పులితోడను ఏనుఁగుతోడను పోట్లాడెడువాఁడు: స్పృళుఁడు,

స్పష్టకాలింగనము, అం: చూ, ఆలింగనములు.

స్పష్టత, సం. వి. అ. న: చూ, అచ్చత. (తె.)—అచ్చుపాటు.

స్పష్టము, సం.విణ =చట్టము. 1. వెల్లడియైనది:- అక్తము,అవగతము, అభ్యక్తము,అధ్యక్తము, ఆధ్యక్షీము, అధ్విక్తము. అవబుద్ధము, అవభాసము, అవలోకితము, అవగతము, అవసితము, అవస్థితము, ఉపలబ్ధము, ఉల్బణము, ఐంద్రికము, కలితము, కీర్తి,గతము, గోచరము, జ్ఞాతము, పరిగణితము, పరివృతము, ప్రచురము, ప్రతిపన్నము, ప్రతీతము, ప్రత్యక్షము, ప్రవ్యక్తము, బాహ్యము, బుధితము, బుద్ధము, మనితము, మితము, విత్తము, విదితము, విన్నము, విశదము, వీక్షితము, వ్యక్తము, సాక్షాత్కారము, స్ఫుటము. (వి)కలన. (ఇవి పరస్పరసంబంధముగల పదములు.) (తె.)—అచ్చు,

ఇమ్ము, చిట్ట, తెల్ల, తెల్లమి—తెల్లము, తేట, పత్తెచ్చము, బాహటము—బాహాటము, బాహిరము—బాహ్యము, వెలి, వెల్లడి, వెల్లాటకము, (వి) ఎఱుఁగుట, అగపాటు—అగ్గపాటు, అగబాటు. (చూ, సంభావన. 3.) తద్విశేషములు:-ఁ. మిక్కిలిస్పష్టము, (తె.)—తేటతెల్ల; ౨. కనఁబడినది, చూడఁబడినది:-ఆలోకితము, గోచరము, దృష్టము, నిరీక్షితము, ప్రదర్శితము, ప్రేక్షితము, వీక్షితము; (తె)-అగ్గము; ౩. చూపఁబడినది:— ఆదర్శితము, దర్శితము; ౪. విశద పఱచి చూపఁబడినది:-అంజనము, ప్రదర్శితము; ౫. చూడఁదగినది:— దర్శనీయము, దృశ్యము, ప్రేక్షణీయము, వీక్ష్యము; ౬. చక్షురాదీంద్రియ గోచరమైనది:-అధ్యక్షము, అభివ్యక్తము, అవబుద్ధము, ఉపాక్షము, ఉచితము, ఐంద్రియకము, వ్యక్తము, సూచితము; ౭. జూడగా తెలుపఁబడినది:- అవభాసితము, సూచితము; ౮. తెలియఁదగినది:— జ్ఞాతవ్యము, జ్ఞేయము, వేద్యము.

స్పష్టీకరించు, సం. స. క్రి. తెలియఁజెప్పు: ప్రతిపాదించు.

స్ప్ల

స్ప్లక్క, సం. వి. ఆ. స్త్రీ. = పక్కె—పిక్క. రూ—పృక్క*; లఘువు, వధువు: చూ: రాజార్హము. 1—౩౭.

స్ప్లక్కు, సం. వి. న్. స్త్రీ. తాఁకుడు: చూ, స్పర్శము. 1.

స్ప్లక్షము, సం. విణ. స్ప్లక్షింపఁదగినది.

స్ప్లక్షి, సం. వి. ఈ. స్త్రీ. వాఁకుడు*: అగ్నిదమని, కంటక శ్రేణి, కంటకారి-కంటకారిక, కంటతనువు, కక్ష్య, కచ్ఛుర, కురువు, కులి, క్రాంత, క్రోడపర్ణి, క్షుద్ర, క్షుద్రకంటకి, గోజాకరికము-గోజాగరికము, దుస్పర్శ, నిదిగ్ధిక, ప్రచోదని, బహుపత్రిక, బృహతి, రాష్ట్రిక, వంగము, వ్యాఘ్రము. వ్రాక్షి. (తె.)—వాఁకుడు—వ్రాఁకుడు. తద్వి.-ఁ. తెల్ల వాఁకుడుకు:-కటువార్తాకి, కపటేశ్వరి, క్షత్రదూతి, క్షుద్రఫల, క్షుద్రవార్తాకి, క్షుద్రహింగుళిక, క్షేత్రజ, క్షేత్రదూతి, గర్దభి, దుర్భర. (తె)— తెల్లవాఁకుడు; ౨. నేలములకకు:— రాములుక: చూ, హింగుళి; ౩.

స్ప్లక్షించు, సం. స. క్రి: సంస్ప్లక్షించు. (తె.)— అంటు, అంటుకొను, అందు, అందికొను, అందుకొను, అతుకు— అదుకు, అప్పళించు, చెనకు, చెనయు, తగులు—తవులు—తొలు, తలపడు, తాఁకు, తొట్టు, దనుకు—దన్ను, ముట్టు. తద్వి—ఁ. శత్రువులనుదాఁకు.-(తె.)—ముట్టు: ౨. మర్మము దాఁకు.— (తె.)—ముట్టు.

స్ప్లక్షుఁడు, సం. వి. అ. పుం. 1. వేఁగులవాఁడు, రూ — స్పక్షుఁడు: చూ, సందేశహరుఁడు; 2: చూ, స్పృక్షుఁడు. 2.

స్ప్లక్షకాండుఁడు, సం. వి అ. పుం: చూ, శస్త్రజీవుఁడు.

స్ప్లక్షకము, ఆం: చూ, అజాతస్మశ్రులింగనములు.

స్పృష్టము, సం. విణ. స్పృశింపఁబడినది: ఉపస్పృష్టము.

స్పృష్టి, సం.వి.ఇ.స్త్రీ.(రూ—వృష్టి). తాఁకుఁడు: చూ, స్పర్శము.

స్పృహా, సం. వి. ఆ. స్త్రీ. ఇచ్ఛ: చూ, వాంఛ.

స్పృహణీయము, సం. విణ. కోరఁదగినది: స్పృహ్యము.

స్పృహ్యము, సం.వి.అ.పుం.1.మాదిఫలము*: చూ,సుపూరము; విణ. 2. కోరఁదగినది: స్పృహణీయము

స్ఫ్రి

స్ఫ్రిష్ట, సం. వి. ఋ. పుం. రూ — స్పృష్ట. తపింపఁజేయు రోగము, ఉపతప్త: చూ, రోగము. 1—౩.

స్ఫ

స్ఫట, సం. వి. ఆ. స్త్రీ. =పటము—పడిగె. రూ—స్ఫటము, స్ఫోట, దర్వి,ఫణి.(తె.)-పటము, పడగ-పడిగె: చూ,సర్పము.

స్ఫటము, సం. వి. ఆ. పుం. —పై.—

స్ఫటాటోపోభయం కరః, న్యా. పాముపడగయొక్క యుద్ధతి భయంకరము, దీనినే "ఫటాటోపోభయంకరః" అనియు వ్యవహరింతురు.

స్ఫటి, సం. వి. న్. పుం. పాము: చూ, సర్పము. 1.

స్ఫటికము, సం. వి. అ. పుం. =పటిక. రూ—స్ఫాటికము. పటికపుఱాయి: చూ, స్థూలోచ్చయము (రత్నములు,12-3).

స్ఫా

స్ఫాటికము, సం. వి. ఆ. పుం. = పటికము (పూస), పలుగు (ఱాయి). మెఱయునది.

స్ఫాతి, సం. వి. ఇ. స్త్రీ. వృద్ధి: చూ, హెచ్చు. 2.

స్ఫారము, సం. వి. అ. పుం. 1. చలనము, వీచి, వేపనము: చూ, లోలము. 1. తద్వి.-ఁ. కదలించుటకు.—విధువనము—విధూవనము—విధునము—విధువనము—విధూన్యము — విధూతి — విధూయము—విధవ్యము—విధావ్యము. (చూ, లోలము.1): ౨. చలించినది:—(చూ, పలితము) వేపితము; ౩. మిక్కిలి చలించినది: ప్రఘూర్ణము. వ్యాలోలము; 2. బంగారులోనగు వాని చీలిక: చూ, శకలము. 4; విణ. 3. అధికమైనది చూ, హేరాళము.

స్ఫి

స్ఫిక్క, సం. వి. చ్. జ్. స్త్రీ. రూ స్ఫిచము — స్ఫిజము. 1. పిఱుఁదులయున్నతిः చూ, శ్రోణిः అం. 2: చూ, స్త్రీ లక్షణాంగములు.

స్ఫితము, సం. విణ. రూ-స్ఫిరము, స్ఫీతము, అధికమైనదిः చూ, స్ఫారము. 3.

స్ఫిరము, —పై.—

స్ఫీ

స్ఫీతము, సం. విణः చూ, రూ-స్ఫితము.

స్ఫు

స్ఫుటత. అः చూ, నఖక్షితములు. తద్విశేషములు—ఁ. కుచనఖక్షితములుः— (తె.)—నెమలియడుగు; ౨. కంఠనఖక్షితములుः— (తె.)—మొగలిపేకు; ౩. నఖక్షతములుः—శారిక; ౪. ప్రగండనఖక్షితములుः (తె.)—సందువంకలు; ౫. నఖక్షతవిశేషమునకు.—వ్యాఘ్రనఖము.

స్ఫుటనము, సం. వి. అ. న. భేదించుటः చూ, స్ఫోటము. 1.

స్ఫుటము, సం. విణ. 1. స్పృష్టమయినదిः చూ, స్పష్టము; 2. వికసించినదిः చూ, సంపుల్లము.

స్ఫుటి, సం.వి.ఈ స్త్రీ. పగిలినదోసకాయ:చూ, హరివాలుకము.

స్ఫుటితము, అం:చూ,చుంబనములు.(స్ఫురితము,అనికొందఱు.)

స్ఫురణము, సం. వి. అ. 1. రూ — స్ఫరణము, స్ఫూర్తి. (తె.)—తోఁచుడ, పస,

స్ఫురించు, సం. అ. క్రి. 1. అదురు, చలించుः చూ, సలించు; 2. ఆవపాఱు, తోచు, పాలుపోవు, అగు, అవు—ఱా—అగుదెంచు.

స్ఫురితము, సం. విణ. 1. అదిరినది; 2. తోఁచినది; అం. 3: చూ, చుఱుకక్రియలు; 4: చూ, గమకములు; 5: చూ, చుంబనములు; 6: చూ, భ్రామమండలములు; 7: చూ, రతిబంధములు.

స్ఫులింగము, సం. వి. అ. పుం అగ్నికణముःచూ, వహ్ని. 1.

స్ఫులింగలక్ష్మి. అంः చూ, తంత్రములు.

స్ఫూ

స్ఫూర్జకము, సం. వి. అ. పుం. నల్లతుమ్మిక*: అంజనము, అతిముక్తకము, అతిముక్తము, కాకతిందుకము, కాకపీలుకము, కాకస్ఫూర్జము, కాకాండము, కాకేందువు, కులకము, ప్లవము. (తె.)— కాకితుమ్మికి, చిట్టతుమికి, నల్లతుమికి, పిన్నతుమికి; తద్వ్యఃఁ. కోఁతితుమికికి.—పారావతము; ౨. నీరు తుమికికి.—కాకపక్షము, దీర్ఘపత్రకము. (తె.)-నీరుతుమికి;౩. పెద్దతుమ్మికిः-అతిచ్ఛత్ర-అతిచ్ఛత్రక, —కాంజికురుంబ—కురుంబిక, కౌండిన్యము, క్షవపత్ర, గౌతమము, చిత్రాక్షపము, తీక్ష్ణగంధము, మహాద్రోణము. (తె.)—ఏనుఁగుతుమ్మి, పెద్దతుమ్మి; (ఇదె దేవతుమ్మి అని కొందఱు.); ౪. తుమ్మికి.—అధిచ్ఛత్రము, ఇందువు, కాలస్కంధము, కురంటక, కురండకము, కుంభయోని, కుటజము, కుతుంబకము, కుపీలువు, కేందువు, తిందుకము, తుంబి, ద్రోణము. రావణము, శితసారకము. (తె.)—తుమిక-తుమికి-తుమ్మి-తుమ్మిక-తుమ్మికి*.

స్ఫూర్జథువు. సం. వి. ఉ. పుం. ప్రజధ్వనిः చూ, స్వరము. 2.

స్ఫూర్తి, సం, వి. ఇ. స్త్రీ. 1. అదరుటः చూ, స్ఫురణము. 1; 2. తోఁచుటः చూ, స్ఫురణము. 2.

స్ఫై

స్ఫైష్టము, సం. విణ. మిక్కిలిఅధికమైనది; చూ, హేరాళము.

స్ఫో

స్ఫోటకము, సం.వి.అ.పుం.=పాటకము-పోటకము-పోడకము, బొబ్బరోగము, మశూచి—మశూచిక—మసూచిక—మసూరిక, మహామ్మారి—మారి. (తె.)—అమ్మవారు, పాటకము—పోటకము-పోడకము. తద్వ్యఃఁ. (తె.)—ఆట్లమ్మ, పొంగు, పొంగులమ్మ; ౨. చూ, విషూచిక.

స్ఫోటము, సం. వి. అ. పుం. 1. భేదించుటः అవదారణము, ఖననము, దళనము, దారణము, పరిస్ఫోటనము, పాటవము, ప్రదరము, ప్రథనము, ఖిద, భేదనము, భేదము, వర్థనము, విదరము, విదారణము. వ్రశ్చనము, స్ఫుటనము, (తె.)—చీల్చుట, వఱ్ఱియ-వఱ్ఱె, విఱుగు-విర్గు, వెంపర,వ్రక్క-లింత, ప్రచ్ఛుట; తద్వ్యఃఁ. (తె.)—గీఱుడు, పగులు, పేఁటు, బదర, బీఁట, బీఁటిక, వంగుడు, వదులుడి. ౨: (చూ,హతి), 3: (చూ,శకలము 4.); 2. అంబుస్ఫోటము, కబుద్బుదముः గండము, బుద్బుదము, స్థాసకము. (తె.)—నీరుకాయ, నీరుబుగడ, నీరుబుగ్గ, నీరుబుడ్డ, పుక్క-బుగ్గ, బుడ్డ, తద్వ్యఃపర్వతాదులపై కుబుకునీటిబుగ్గ.—(తె.)—పుక్క.

స్ఫోటశోఫ, సం. వి. ఆ. స్త్రీ. జీడి*: అగ్ని, అగ్నిముఖము, అగ్నిముఖి, అరుష్కరము, అర్కరము, అర్శోహితము,

కృమిఘ్నము, కియకరము, తపనము, దహనము, భల్లాతకి, రక్షోఘ్నము. (తె.)-జీడి. నల్లజీడి (అనికొందఱు). తద్వి:-౧. ఎలుకజీడికి—అజట, ఉపచిత్ర, ఉస్ర, ఋషిశ్రవ, కపికచ్ఛువు, కలభము, కిణిముకంటకము, చిత్ర, చుంచువు, చుంచురము, దర్వంతి, న్యగ్రోధి, పతత్రిశ్రేణి, ప్రత్యక్పర్ణి, ముసలి, మూవగపర్ణి—మూషకపర్ణి, రండ, రుండి, రుష, వంతి, వృష, శంబరి-సంబరి, శ్రావణి, సుతశ్రేణి. (తె.)—ఎలుకచెవి, ఎలుకచెవిపల్లిక, ఎలుకజీడి, ఎలుకజీడిపల్లిక, ఎలుకమొక్క; ౨. వృషాంకము. అగ్ని, అగ్నిముఖి. (తె.)—నల్లజీడి, తద్వి:—(౧) నల్లజీడిగింజకు; అంతస్సత్వ.

స్ఫోటించు, సం. స. క్రి. పగులు:—ఆస్ఫోటించు, ఛేధించు, నిర్భేదించు, భేదిల్లు, (మి) ఖండితమగు. (తె.)—అగలించు, అంగళించు, అగలు—అగులు, అవియు, అవిసిపోవు, ఇండెవాయు, ఇడియు, ఈడు, ఎడలు, కుంటుపడు, చిటులు-చిట్లు, చినుగు-చిరుగు, చీలు, తునియు, తునుగు, తూటకట్టు, తెగు, తెగ్గిగు, తెగ్గియ్యు, పగులబాఱు, పగులు—పవులు-పౌలు, పగుళ్ళువాఱు, పఱియవాఱు, పాయవడు, పికులు—పిగులు, పిక్కటిలు-పిక్కటిల్లు, పీరు-పీలు, పెకలు, పెరుగు, బీటగిలు—బీటగిల్లు, బీటలువాఱు, బీటలు,వోవు, విచ్చు. విరివాయు-విరియబాఱు, విరియు-విఱియు, విసరు, వ్రీలు: (చూ, సెలగు); (చూ, వగ్గిక్కవాఱు); (చూ, వేఱుపడు.) తద్విశేషములు:-౧, పెల్లగించు:-అభ్యుద్ధరించు, ఉత్పాటించు, ఉత్పాదించు, ఉద్ధరించు, పరిస్ఫోటించు, భేదించు, విదారించు, (మి) ఉన్మూలితమగు, విదారితమగు. (తె.)—అగలు, చిందఱసేయు—చిందఱలుసేయు, చిట్లుముక్లాడు: ౨: (తె.)-పీకు, పుచ్చు, పెకలు, పెరుకు-పెర్కు, పెఱుకు, పెల్లగిలు-పెల్లగిల్లు, బెండగిల్లు, మెఱుకు, మేంద్రించు, ౩. పక్షులు గోళ్ళతో కెల్లగించు:—ఉన్మూలించు. (తె.)—కెలకు, కెల్లగించు, కొక్కరించు, గీఱు, గుద్దలించు, తోడు, నులుము, ౪. వస్త్రాదికమును భేదించు:-(తె.)—ఉత్తరించు, కత్తిరించు—కత్రించు, చించు, చింపు, చిదుము, చీలుచు—చీల్చు, త్రుంచు; ౫. నొవ్వనాటు:—స్ఫోటించు, (తె.)-ఈఁటు, కుమ్ము,దూటు, పొడుచు, మీటు, మెఱుము.

స్మ

స్మ, సం. అవ్య. = చుమి-సుమ్మి-సుము-సుమా, చూడుమి.

స్మయము, సం.వి. అ. పుం. 1. గర్వము: చూ, హంకారము; 2. ఆశ్చర్యము: చూ, వింత. 1.

స్మరకూపము, సం.వి అ. పుం,న. ఆడుగుటి: చూ,భగము.12.

స్మరచక్రము, అం: చూ, ఉత్తానకరణబంధములు.

స్మరణము, సం. వి. అ, న. 1. తలఁపు:— చూ, స్మృతి. 1; 2. జ్ఞప్తి, తెలివి: చూ, హ్యల్లేఖము.2; అం. 3: చూ, భక్తి లక్షణములు.

స్మరవ్యాకరణము, అం: చూ, వ్యాకరణములు.

స్మరహరుఁడు, సం, వి. అ. పుం: చూ, శివుఁడు.

స్మరాంకుశము, సం. వి. అ. పుం. పెంచిదిద్దినగోరు. (చూ, నఖము. 1.)

స్మరాంగారము, సం. వి. అ. పుం,న. ఆడుగుటి: చూ, భగము. 12. తద్వి:—౧. ఉపస్థలోని లింగనాడికి.—(తె.)—లింగనాడి: ౨. మొగ్గవ్రాలిన యుపస్థకు.—దళితకోశము.

స్మరించు, సం. స. క్రి. స్మరణముచేయు: (తె.)-తలఁచు-తల్చు.

స్మరుఁడు, సం. వి. అ. పుం. = మరుఁడు: చూ, మన్మథుఁడు.

స్మర్త, సం. విణ. (స్మరించువాఁడు: తలఁచువాఁడు.

స్మా

స్మారితుఁడు, సం. విణ. 1. తలఁపుసాకిరి: చూ, సాక్షి; అం. 2: చూ, కృతసాక్షులు; 3: చూ, సాక్షులు.

స్మార్తము, సం. వి. అ. న. 1. స్మృత్యుక్తకర్మము; విణ. 2. స్మృతిసంబంధమైనది.

స్మి

స్మితము, సం. వి. అ. న. అం. 1 అధరమునందుమాత్రము ప్రకాశించెడు చిఱునవ్వు (ఇది యుత్తమము): చూ, హాస్యములు; సం. విణ. 2: చూ, సంపుల్లము.

స్మితి, సం. వి. ఇ, స్త్రీ. —పై.—

స్మృ

స్మృతము, సం. విణ. తలఁపఁబడినది: అభిప్రేతము, ఇతము.

స్మృతి, సం.వి. ఇ. స్త్రీ. తలఁపు: అభిప్రాయము, ఆంతర్యము, ఆకూతము-ఆకూతి, ఆధ్యానము, ఆశయము, ఆశి, ఇంగము, ఉద్దేశము, ఉద్బోధము, గమనము, కూతము, ఛందము, చింత, జ్ఞప్తి, తాత్పర్యము, ధ్యానము, భావము, మతము, మతి, విషయము, స్మరణము, గోచరము (అనికొందఱు). (అవ్య).—అని, అవ, ఆ, ఆమ్, ఏ, ఓ, కిల, తు. (తె.)-ఎడాటము, గుఱి, తలఁపు, దేనము, వెంట. తద్వి.—1. వ్యాపాదనము—వ్యాపాదము; ౨. అహోపురుషిక—అహోపౌరుషిక-అహోపురుషిక-ఆహోపౌరుషిక; 2: చూ, ధర్మశాస్త్రము (చూ, స్మృతులు); 3. బుద్ధి: చూ

హ్యాల్లేఖము.2; 4.ఎఱుక: చూ,సోదె; అం. 5:చూ,అలంకారము. 3 (స్మృతిమత్తు అనికొందఱు) ("ఒకవస్తువును జూచినపుడు ప్రియమైన పూర్వవస్తువట్టిదే యని జ్ఞాపకము వచ్చుట. ఉదా.—పద్మమును జూడఁగానే కాంతముగము పొడగట్టినట్టయినది"), 6: చూ, సంచారీ భావములు. ("అల్లనాఁడు, గోదావరీ పరిసరంబున మనమిరువురము నొక లేఁటికొదమతో జరిపిన యాటలు నా హృదయంబున నాటుకొని యుండెనని రాముని కెఱిఁగింపుము.")

స్మృతికర్తలు, అం: కశ్యపుఁడు—అత్రి—భరద్వాజుఁడు—విశ్వామిత్రుఁడు—గౌతముఁడు—జమదగ్ని — వశిష్ఠుఁడు ఆను ఏడుగురు ఋషులును, అంగిరసుఁడు—ఉశనసుఁడు—ప్రజాపతి—విష్ణువు—యముఁడు—బృహస్పతి—సంవర్తుఁడు—దేవలుఁడు—నారదుఁడు—ముద్గలుఁడు—పరాశరుఁడు—మనువునను పండ్రెండు గురును ఋగ్వేదసూత్రద్రష్టలు—యాజ్ఞవల్క్యుఁడు శుక్లయజుస్సుతో సంబంధముగలవాఁడు. హారీతుఁడు—శంఖుఁడు—లిఖితుఁడు—వ్యాసుఁడు—పులస్త్యుఁడు—శాతాతపుఁడు-దక్షుఁడు మొదలగువారు పురాణేతిహాసములకు సంబంధులు. ఆపస్తంబుఁడు—ఆశ్వలాయనుఁడు—బోధాయనుఁడు—గోభిలుఁడు—సత్యాయనుఁడు వనువారు సూత్రకర్తలలోనివారు. ఇంకను గొందఱుస్మృతికర్తలుకలరు. వీరందఱిపేరను స్మృతులున్నవి. (చూ, మూలస్మృతులు. స్మృతులు. (చూ, ఋత్విజుఁడు.)

స్మృతులు, అం: చూ, మూలస్మృతులు. (వీనినే వేఱొకవిధమున.—మను. అత్రి, విష్ణు, హారీత, యాజ్ఞవల్క్య, ఉశన, ఆంగీరస, యమ. ఆపస్తంబ, సంవర్త, కాత్యాయన, బృహస్పతి; పరాశర, వ్యాస, శంఖలిఖిత, దక్ష, గౌతమ, శాతాతపస్మృతులు. (18.)

స్మే

స్మేరము. సం.విణ.1. కొంచెమునవ్వినది; 2. వికసించినది: చూ, సంపుల్లము.

స్య

స్యందనము, సం. వి. అ. న. 1. కాఱుట: చూ, స్రవము; 2. నీరు: చూ: సలిలము; పుం. 3. తినాసము*: అక్షకము, అతిముక్తకము, అతిముక్తము, కాముకము, కుబ్జకము, చిత్రకృత్తు, తినిశము, నేమి, రథద్రువు, వంజులము, శకటము, సర్వసాధకము. (తె.)—తినాసము, నెమ్మి: పుం, న 4. శతాంగము యుద్ధరథము(అనికొందఱు): చూ, శకటము. 1.

స్యందనారోహుఁడు, సం. విణ. రథమునెక్కువాఁడు; రథము నెక్కి యుద్ధముచేయువాఁడు (అనికొందఱు): ప్రతి, రథి, రథికుఁడు, రథిరుఁడు. (తె.)—జెగిలెకాఁడు, తేరుకాఁడు.

స్యందము, సం. వి. అ. పుం. కాఱుట: చూ, స్రవము.

స్యంది, సం. విణ. (న్. ఈ. న్). స్రవించునది: చూ, స్రవము.

స్యందిని, సం. వి. ఈ. స్త్రీ: సృణిక—స్నణీక. (తె.)—చొంగ, జొల్లు, లాల. తద్వి:—ం: చూ, బ్రహ్మబిందువు: ఆ. పాము యొక్కజొల్లు:—పిచ్చ.

స్యదము, సం. వి.అ. పుం. 1. వేగిరము: అంజస్సు, ఓకము, కాకోదరము, కుంతలము, గమకారిత్వము, జవనము,జవము, జూ, తరము—తరస్సు, ప్రసరము, రంహస్సు: రభసము, వేగము, సహము. (విణ):—అరము, అవిలంబనము, అవిలంబితము, ఆశువు, క్షిప్రము, చపలము, చాపలము, జవనము-జపము, తీవ్రము, తూర్ణము, త్వరితము. ద్రుతము, యవాని, రంహస్సు, లఘువు, వాజము, శీఘ్రము, సత్వరము, సహము (క్రి. విణ.):—అరము, అవిలంబనము—అవిలంబితము, ఆశువు, క్షిప్రము, చపలము — చాపలము, జవనము, జవము, తూర్ణము, త్వరితము, ద్రుతము లఘువు, శీఘ్రము, సత్వరము. (తె.)—చెచ్చెర—చెరచెర, తుఱుతు, దడదడ. దురుసు, పరిగె, వే, వేళము, వయిళము—వైళము-వైడము. (అవ్య.)అంజస, అచిరాత్, ఆహ్నాయము, ఆతంచనము, ఝటితి—ఝడితి, ద్రాక్, మంఱు, సపది, స్రాక్కు. (అవ్య) (తె.)-జడితి,బిట్టు,బిట్టుబిట్లు. (అవ్య.క్రి.విణ.)(తె.)-తురితము, తురితు, వింకితి, పొసపొస. (వి.) (తె.)—అంకపొంకములు—అంకపొంకాలు—అంకాపొంకములు- అంకాపొంకాలు, ఆడచిపాటు, అడిచిపాటు, అప్పళము, ఉద్దవడి-ఉద్దవిడి, గొరగొర, చుఱుకు, జరుగురు-జరువురు-జరూరు-జర్ఱురు, జఱజఱ, తరమిడి, తరవు, తివుట, తివురు, తీవరము, తుఱుతు-తుట్టు, తొర, దడదడ, దురము, నెప్పరము, నెప్పళము, పఱపు, బిసబిస, రవరవ, రింగు, లింగు, రివ్వు, వడి, వెస, వేఁడి, వేగ—వేగము, వేగిరము, వేరము, వేలము, సరగు. (తె.)— (అవ్య):—ఎకాయెకిని: (దగ్గి):-క్రంచర, క్రక్కున, క్రచ్చఱ, క్రన్న—క్రన్నన, గుప్పున—గుబ్బ (బ్బు)న—గొబ్బున, గ్రక్కున—గ్రక్కున, గ్రద్దన, గ్రమ్మన—గ్రమ్మున, చట్టన, చయ్యన, చివ్వున, చెచ్చెర, చెరచెర, జరీన, జరీలున, జఱ్ఱున, జిఱ్ఱున, జివ్వున, డిగ్గన, తటాన—తటాలున, తటుకున—తటుక్కున—తడుకున, తరీన, తెప్పదెరలఁగ, తెప్పున, దబ్బున, దారున. దిగ్గన—దిగ్గున, దురదుర, దెబ్బన, బిరబిర—బిఱబిఱ, బిరాన-బిఱాన, బీజీన—బీజీలున, బోరన, రివ్వున-జివ్వున, వెస, వేగ; తద్వి.—ం. వాయువేగమునకు.-అపరాజయ, వాయుధాటి. ఆ. మిక్కిలివడికి -(విణ) క్షేపిష్ఠము, క్షేపీయము, రయము. (తె.)—ఉరవడి-ఉరువడి-ఉఱవడి, నెవ్వడి, హూటాహూటి; విణ. ఇ. వేగముగలది:—ఆశువు, తూర్ణము, ఉచ్ఛండము, త్వరితము, ధృతము. (తె.)— ఉగ్గడువు, తులుచ, తొర,

సులువు—సుల్వు, హుటాహుటి; ఆ. మిక్కిలి శీఘ్రముగ:—సరసర; ఇ. నియమము లేనివడికి:— (తె)—దడదడ; ఈ. వేగముగా బోవుటకు:-జూతి; ఉ: చూ, సంభ్రమము.

స్యన్నము, సం. విణ. కాలినది, స్రుతము: చూ, స్రవము.

స్యా

స్యాలకుడు, సం. వి. అ. పుం: చూ, రూ—శ్యాలకుడు.

స్యాలకోగృహనాశాయ సర్వనాశాయమాతులః, న్యా. బావ మఱది గృహనాశనము నేయును, మేనమామ సర్వనాశనమును జేయును.

స్యాలిక, సం. వి. ఆ. స్త్రీ: చూ, రూ—శ్యాలిక.

స్యాలుడు, సం. వి. అ. పుం: చూ, రూ—శ్యాలకుడు.

స్యూ

స్యూతము, సం. వి. అ. పుం. 1: రూ-స్యూనము-స్యోతము.

పల్లిక, దాగర: చూ, సజ్జ; 1; విణ. 2. కుట్టబడినది:—ఉతము—ఊతము, ఘటితము.

స్యూతి, సం. వి. ఇ. స్త్రీ. రూ-సూతి, ఊతి, వానము. (తె.)—కుట్టు, కుట్టుడు, చిమ్ము, పొడుచుట, పొడుపు. తద్వి:—ఁ. మడుపుకుట్టునకు:-(తె.)- చీనీకుట్టు; ఁ. (తె.)-తిబ్బి, డిబ్బి (అనికొందఱు); ఇ. బట్టకుట్టుటకు:—సీవనము, నేవనము. (తె.)—సీవనము; 2: చూ, సంతతి. 1.

స్యూనము, సం. వి. అ. పుం: చూ, స్యూతము. 1.

స్యో

స్యోతము, సం. వి. అ. పుం: చూ, స్యూతము. 1.

స్యోనము. —పై.—

స్యోనాకము, సం.వి అ.పుం రూ-శ్యోనాకము*:చూ,శోణకము.

స్ర

స్రంసనము, సం. వి. అ. న. క్రిందపడుట.

స్రంసి, సం. వి. న్. న. పోక*: శృంగారి. (చూ, పోక.) ఁ.తోటపోకకు:-లఘుకము; ఁ లతాపూగము:-యోజనము. (తె)— సూదిగొంటు; ఇ. నిడుపుతొడిమగల పోకకు:—రామపూగము; ఈ.పోకచెక్కకు:—పూగఖండము,వల్కము. (తె.)—లీయె వీయె, వక్క; ఉ. వళాగ్రము. (చూ,పోక*); పుం, 2. గొనుగు*: చూ, స్వాదుమజ్జాఫలము(వరగోగు); విణ 3. క్రిందపడునది.

స్రగ్గు, దే. అ. క్రి: చూ, రూ— సగ్గు.

స్రగ్ధర, అం: చూ, వృత్తము. 1. ("మ-ర-భ-న-య-య-యగణములు. 8-15 యతులు. 21 ఛందస్సు".)

స్రగ్వి, సం. విణ. (న్. ఈ. న్.) పూదండగలవాడు.

స్రగ్విణి, అం: చూ, వృత్తము. 1. ("నాలుగు రగణములు. 7 యతి. 12 ఛందస్సు".)

స్రజమపి శిరస్యంధఃక్షిప్తాం ధునోత్యహిశంకయా, న్యా. గ్రుడ్డివాడు మెడలోవేసినఁ బూలదండనుగూడఁ బామనిశంకించి త్రోసివేయును.

స్రజము, సం. వి, జ్. స్త్రీ. పూలదండ, హారము: చూ, హావణిక. 2. (చూ, భూషణము. 2— ఱఁ.)

స్రవ, సం. వి. ఆ. స్త్రీ. చాగ*. రూ-స్రువ, కటంభర, కర్మకరి, కలమము, కిశోరము, కుచండిక, గోకర్ణి, గోపవల్లి, గౌరశాకము, ఘనరసము, ధనశ్రేణి,పాటల,బహువల్కము, మధురస, మధుశ్రేణి, మధూలిక, మూర్వ, మోరట,వసంతదూతి, సుధ, (తె.)— చాగ, చేగ, దేవి. తద్వి:—చారకము, చారము, వనగుప్తము, వనప్రియము. (తె.)-చాఱ, జీడిమామిడి, మొక్క-మామిడి.

స్రవంతి, సం. వి. ఈ. స్త్రీ. 1. తరంగిణి, ఏఱు: చూ, నది: 1. అసంశ్రయ, రుదంతి*.

స్రవణము, సం. వి. అ. న. = సొన, కాఱుట: చూ, స్రవము.

స్రవద్గర్భ, సం. వి. ఆ. స్త్రీ. 1. అపతోకః చూ, ధేనువు; అం. 2: చూ, వంధ్యలు.

స్రవము, సం. వి. అ. పుం. 1. కాఱుట: రూ—స్రావము—స్రవణము, ప్రఘారము-ప్రాఘారము,విద్రపము,శ్యోతము, స్నవము, స్యందనము, స్యందము, స్రుతి. (తె.)—ఱాయుట, కాఱుట. తద్వి:-ఁ. కాలినది:- రీణము, స్నుతము, స్యన్నము, స్రుతము; ఁ. స్రవించునది:-స్యంది; ఇ. కాఱునది:- స్రావకము; ఈ. మిక్కిలికాఱుటకు:-అభిష్యందము; ఉ కాఱనిది:—అచ్యుతము.

స్రవించు, సం. అ. క్రి. 1: రూ-స్రవియించు. (తె.)— ఱట్టు, ఱరలు, ఱూడు, ఒలుకు, ఓడిగిల్లు, కరఁగు, కరఁగువడు, కయిర్వాలు—కైర్వాలు, కాఱు, గీలు, చినుకు, జల్లించు, జాఱు, జొబ్బిలు-జొబ్బిల్లు, తొంగలించు, తొట్టు, తొరఁగు—తొరుఁగు, దిగువాఱు, వడియు, వారు. తద్వి:—ఁ. స్రవియించు, ద్రవించు. (తె.)— ఱూరు, నీరూరు; ఁ. పాలుద్రవించు, స్రవియించు, ద్రవించు.(తె.)-చేఁపు; ఇ.ఱాయు.

స్రవియించు, —పై.—

స్రష్ట, సం. వి. ఋ. పుం. నలువ: చూ, బ్రహ్మ. 1.

స్రస్తము, సం. విణ. జాలినది:గళితము, చ్యుతము,ధ్వస్తము, భ్రష్టము, స్కన్నము, స్ఖలితము. తద్వి:—విగళితము.

స్వా

స్వాకుక్క, సం. అవ్య.=సరగ. శీఘ్రము: చూ, స్యదము.
స్వావకము, సం. విణ. కాఅునది: చూ, స్రవము.
స్వావణము, దే. వి. అగసాలెవాని కొఅముట్టు: రూ—సవాణము: చూ, సుత్తియ.
స్వావము, సం. వి అ. పుం. 1. కాఅుట: చూ, రూ-స్రవము; 2=జీవ. నూకలగంజి: చూ, సాదము. (1)—ఈ3.
స్వావి, దే. వి: చూ, రూ—సరవి. 2.

సు

సుక్కఁబడు, ద్వ. అ. క్రి. దుఃఖించు: చూ, శోకించు. (స్వార్థమునపడు.)
సుక్కు, సం. వి. చ్. స్త్రీ. 1. మిళ్లివంటి యజ్ఞోపకరణము, జుహావు: చూ, పాత్రము. 6; దే. వి. (ఁ) దుఃఖము: చూ, శోకము; (ఎ) ఏడుపు: చూ, శోకము: (ఒ) చికమక, చిక్కు, మాసిక, వరఁకు, వేళాకోళము; అ. క్రి; ఆ. ఉపశమించు, ఉపశమిల్లు, క్షయించు, క్షీణించు, విశ్రమించు. శమించు. (తె.)— అక్కఱించు, అడఁగారు-అణఁగారు, అవియు, అడఁగు—అణఁగు, అత్తమిల్లు, ఆఁగు, ఆఱు, ఇందు, ఇముడు, ఇఱికికొను, ఈఱడిల్లు, ఈఱుడు, ఓఱుచు-ఓర్చు, కుందు, కుదియు, క్రుంగఁబడు-క్రుంగిలు-క్రుంగు, గోడివడు. చల్లారు, దయ్యు (దయ్యు), డిందు, డిందుపడు, డొంకు, తగ్గు, తమాయించు, తాఱు, తీలగు, తీలుపడు, తూలు, తేఱు, పొలివోవు, మట్టుపడు, మడుఁగు—మడ్డు, మణుఁగు-మణుపు, మలుగు, మునుగు-మున్ను, ముప్పటిలు-ముప్పటిల్లు, మ్రొగ్గు, లోఁగు-లోవు, వారు. సగ్గించు, సగ్గు-స్రగ్గు, సమయు. తద్వి:-ఁ: చూ, వంగు; ఎ. (తె.)— ఇఱుకు; (ఒ.) దుఃఖించు: చూ, శోకించు; (ఓ) (మి) అధైర్యపడు, భయపడు. (సం.)— ఉద్వేగిల్లు, శంకించు, భీతిల్లు. (తె.)— అంజు, అడలు, అదరు—అదలు, అరవాయిగొను, అలుకు—అల్కు, అళుకు—అళ్కు, ఉలుకు, ఎదవడు, ఓడు, కొంకు, కోఁచవాఁఱు, గుబ్బమను, గ్రక్కతిల్లు, జంకు, జడియు, తలఁకు, దద్దఱిల్లు—దద్దఱు—దద్దిర్లు, పంచాడించు—పంచాళించు, పిచ్చలించు పిఱువడు, పుల్లగిలు—పుల్లగిల్లు, పొక్కు, బీతుకొను, బెంబేలుపడు: బెగడు, బెగడువడు, బెగ్గడిలు—బెగ్గడిల్లు—బెగ్గడు, బెగ్గలించు—బెగ్గిలు-బెగ్గిల్లు, బెదరు, బెదరుపడు, వెఱచఱచు, వెఱచు, వెలివిరియు—వెల్లివిరియు. తద్వి.—మ్రొగ్గిభయపడు.—నివ్వెఱపడు; (ఒ) అంజూ: చూ, వెనుతీయు. 1. నిర్వ. 5, ఆ. 122: ముకుళించు, ముకుళీభవించు, (ఁ) సంపుటించు. (తె.)— కోరగించు, ముడుఁగు, ముడుఁచు, ముడుఁగఁబాఱు, ముడుచు; (ఱ) తగ్గు, తగ్గించు. (భో. 1, ఆ. 101.): ఉపశమించు—ఉపశమిల్లు, లోపించు, హరించు. (మి) అనర్థకమగు. (తె.)—అక్కఱు, అడఁగు, అణఁగు, అఱు, అఱుగు — అఱుగువడు, ఊరఁబోవు, ఎత్తువోపు, ఓరుచు, ఓర్చు, కడఁబడు, కడమపడు, కీడుపడు—కీడ్పడు, కుంటుపడు, కుందు, కుదియు, కుఱుచపడు, కొంచెపడు, డిగు—డిగ్గు, డిగ్గుపడు, డుంకు, తక్కువపడు, తగ్గు, తఱఁగు-తఱుపు, తీయు, పొనుగుపడు, పొనుపడు — పొన్పడు, పొలుపడు—పొల్లపడు—పొల్లుపడు, పొల్లపోవు, ప్రిదులు, మందటిలు— (మందటిల్లు), మాను, ముడుఁగు; వట్రపడు, వ్రాలు, సగ్గు—స్రగ్గు; (ఁం) ముడుతపడు; (ఁఁ) (మి):-అనుతాపపడు, పశ్చాత్తాపపడు. (తె.)—అలమటపడు, అలమటించు,అలమరించు — అలమరు, తలపోయు, తలరు, నొచ్చుకొను, బెగ్గిలు — బెగ్గిల్లు, వగచు. (సం.)-చింతించు-చింతిల్లు: చూ, శోకించు: (ఁఎ) మూర్ఛిల్లు: చూ, సొమ్మసిల్లు; (ఁఒ):చూ, సంకోచించు; (ఁఓ) మ్లానమగు. (తె.)— వడలు, వాడఁబాఱు, వాడు, సురుఁగు. సొగియు, సొరుగు; (ఁఱ) చుట్టుకొను:చూ, వేష్టించు.
స్రుక్కలు, దే. వి. ఐ. కడుపుమీఁదిముడతలు: చూ, వళి. 1.
స్రుచావృక్షము, సం. వి. అ. పుం. ములువెలఁగ*: రూ—స్రువావృక్షము: చూ, వెలఁగ. 3.
స్రుతము, సం. విణ. రూ—స్నుతము. కాఅినది: చూ, స్రవము.
స్రుతి, సం. వి. ఇ. స్త్రీ. కాఅుట: చూ, స్రవము.
స్రువ, సం.వి. ఇ స్త్రీ. 1. అందుగు*: చూ, సల్లకి; 2. చాఁగ*: చూ, రూ—స్రవ.
స్రువము, సం. వి. అ. పుం. స్రుగ్భేదము, జుహావు: చూ, పాత్రము. 6.
స్రువావృక్షము, సం. వి. అ. పుం: చూ, స్రుచావృక్షము*. (ఇది ములువెలఁగ, పుల్లవెలఁగ అనురెంటికినిఁ జెందును.)

స్రో

స్రోతఘ్ని, సం. వి. ఈ. స్త్రీ: చూ, సజ్జీకారము.
స్రోతస్విని, సం. వి.ఈ స్త్రీ. నిమ్నగ, ఏఱు: చూ, నది. 1.
స్రోతస్సు, సం. వి. స్. న. 1. జలప్రవాహము: (తనంతట

పాఱుచున్నప్రవాహము):చూ, వెల్లువ; 2:చూ, స్రోతస్విని; 3. నీరువచ్చెడితూము:చూ, వాహసము. 2; 4. ఇంద్రియము; 5. తొండముచివర: చూ, హస్తి.

స్రోతోంజనము, సం. వి. అ. న. నీలాంజనము:చూ, సౌవీరము.

స్రోతోనిమ్ననాయము, న్యా. నీరుపల్లమెఱుఁగును, నిజము దేవుఁడెఱుఁగును అనురీతి.

స్రోతోవహము, అం: చూ, యతిప్రాణములు.

స్వై

స్వైస్వైంటింగు, వా. వి. ఏటవాలు.

స్వైస్వైటు, వా. వి. జాతిపలక.

స్వ

స్వకము, సం. విణ: స్వకీయము, స్వము: చూ, స్వతంత్రము.

స్వకీయము, —పై.—

స్వకుచమర్దనన్యాయము, న్యా ఆత్మశ్లాఘనమునకుఁ దీసిపోలురు.

స్వచమసుఁడు, సం. వి. అ. పుం. చంద్రుఁడు:చూ, హిమాంశువు.

స్వచ్ఛందము, సం. విణ: చూ, స్వతంత్రము.

స్వచ్ఛందుఁడు, సం. విణ: అపావృతుఁడు, అప్రాకృతుఁడు, ఉద్దాముఁడు, ధీరుఁడు, నిరవగ్రహుఁడు, భుజిష్యుఁడు, స్వతంత్రుఁడు, స్వైరి—స్వైరుఁడు. (తె.)—అడ్డపాటు లేనివాఁడు, అడ్డములేనివాఁడు, ఇచ్చనుండువాఁడు.

స్వచ్ఛము, సం. వి. అ. పుం. 1. తెలుపు: చూ, వర్ణము. 6; విణ. 2. తెల్లనిది: చూ, వర్ణము. 6; 3. = చొక్కము — సొచ్చెము. స్వచ్ఛమైనది: చూ, హృద్యము. 2: (చూ, సమీచీనము. 2.)

స్వజనుఁడు, సం. వి. అ. పుం. జ్ఞాతి, సగోత్రుఁడు: చూ, సగంధుఁడు. 2.

స్వజాతిర్దురతిక్రమా, న్యా. తనజాతివిడువశక్యముగాదు,

స్వతంత్రత, సం. వి. అ. న. ఛత్రభంగము:చూ, స్వతంత్రము.

స్వతంత్రము, సం. విణ. 1. = సొంతము: అప్రావృతము, అవసర్గము, అత్మీయము, నైజము, వ్యుత్థానము, స్వకము, స్వకీయము, స్వచ్ఛందము, స్వము, స్వత్వము, స్వరువు, స్వాతంత్ర్యము. స్వామ్యము. (అవ్య) అంతరము. (తె.)—అనాయత్తము, సొంతము. తద్వి:— స్వతంత్రభావమునకు-ఛత్రభంగము; స్వతంత్రత. (తె.)—ఇస్తువు, విచ్చలవిడి, సయాతము, సొత్తు, సొమ్ము, సొతంతరము; అం. 2: చూ, ద్వైధీభావద్వయము.

స్వతంత్రించు, సం. ఆ. క్రి. ఒకరియనుమతిలేక తానుగాఏర్పడు.

స్వతంత్రుఁడు, సం. విణ: చూ, స్వచ్ఛందుఁడు.

స్వతఏవసతాంపరార్థతా, న్యా. సత్పురుషులకుఁ బరహితవృత్తి స్వభావసిద్ధము.

స్వత్వము, సం. వి. అ. న.—సొత్తు. 1: చూ, స్వతంత్రము; 2. సొమ్ము: చూ, హిరణ్యము. 3.

స్వదీపచుంబనన్యాయము, న్యా. తనదీపమని ముద్దుఁబెట్టుకొనఁగా మీసములు తెగఁగాలినవి అనెడురీతి.

స్వదూరపావిని, సం. వి. ఈ. స్త్రీ. బుద్ధునిభార్య, అనంత (చూ, భార్య. 1—ఆ.)

స్వధర్మ, సం. వి. ఆ. స్త్రీ. రూ—సుధర్మ: చూ, సభ. 2-F.

స్వధర్మపరత, అం: చూ, సుజ్ఞానదాయకములు.

స్వధర్మము, సం. వి. అ. పుం: చూ, స్వభావము.

స్వధితి, సం. వి. ఇ. పుం. గండ్రగొడ్డలి, పరశువు: చూ, ముద్గరము. 1—ఇ.

స్వనము, సం. వి. అ. పుం. రూ—స్వానము. క్రోఁత: చూ, స్వరము. 2.

స్వనితము, సం. వి. అ. న. 1. ఉఱుము: చూ, స్తనితము; విణ. 2. క్రోసినది: రణితము.

స్వపక్షీయువారు, అం: (వీరువీడుగురు;—చూ, అహిభయము.)

స్వపనము, సం. వి. అ పుం: చూ, రూ—స్వప్నము.

స్వప్నకుఁడు, సం. విణ. నిద్రించినవాఁడు: చూ, శయితుఁడు.

స్వప్నక్కు, సం. విణ. (జ్ఞ)—పై.—

స్వప్నభాషణము, సం. వి. అ. న. నిద్రయందలిపలువరింత:చూ, శబ్దము. 2—ఱ.

స్వప్నము, సం. వి. అ. పుం. (రూ—స్వపనము-స్వాపనము-స్వాపము) 1. కల:— అదర్శనము, దర్శనము. (తె)—కల, కలవరము. కలవరింత-కలవరింపు-కలువరింత-కలువరింపు, కలవలము. తద్వి:—ఁ. దుస్వప్నమునకు:— ఱి; ఁ. కన్నకలకు:-(తె.)-నిక్కల; ఇ. కునికిపాటునకు:— అవస్కంధము, కౌసీద్యము, ఖమీలనము. తంద్ర-తంద్రి-తంద్రిక, ప్రమీల. (తె.)—కునికిపాటు. తందర, తూఁగు. ముచ్చిలిపాటు; ఈ. తర్కీవస్థలలోనొకటి:— చూ, అవస్థలు; ఉ: చూ, సుషుప్తి; ఊ. ఒకరకమునిద్రకు:— కుంచితము: ఋ. నిద్రయందలి వధకు:-సుప్తి; ౠ. స్వప్నభాషణమునకు:— పలవరము: చూ, శబ్దము. 2; ఎ, నిదుర: (స్వపనము-స్వాపనము-స్వాపము.) సంవేశము, సుప్తి, నిద్ర. (తె.)—కురుక (కురుకు)-కూరుకు-కూర్కు, కూరుకుపాటు-కూర్కుపాటు. గురుక, తందర, తూఁగు, నిదుర-నిద్దుర. తద్విశేషములకు:-చూ, స్వప్నము. 1; 3. చూపు: చూ, వీక్షణము; అం. 4: చూ, అవస్థలు.

స్వప్నేనృపఃన్యా. స్వప్నములో మనుష్యుఁడు రాజైనట్టును, రాజ్యభోగము లనుభవించినట్టును, శత్రువుతో యుద్ధముచేసి ఓడిపోయి అడవులలో తిరగినట్టును, ఏమేమో అనుకొనును. మేల్కొనగానే యథాప్రకారముగా నుండును. అట్లే జీవాత్మ సంసారములోపడి సంచరించును. జ్ఞానమునుపొంది జగత్తంతయు స్వప్నమువంటిదని తెలిసికొనును.

స్వభాను, అం: చూ, సంవత్సరములు.

స్వభావక్రియ, అం: చూ, క్రియాంగములు (అంగము. 9.)

స్వభావమన్యథాకర్తుం కశ్శక్తోఽదైవనిర్మితమ్, న్యా. ఈశ్వర నిర్మితమగు స్వభావమును మార్పనెవరికి శక్యమగును.

స్వభావము, సం. వి. అ. పుం.=సబావు: అంతము, అనూకము, అభ్యసనము, అభ్యాసము, అయనము, ఆమ్నాయము, ఉచ్చట, ఉపచారము, ఉపపత్తి, కాయము, గుణము, జీవము, తత్త్వము, ధర్మము, నిజము, నిసర్గము, నైజము, పరిశ్రమము, ప్రకృతి, భావము, రూపము, వర్ణము, శీలము, శ్రమము, సంసిద్ధి, సత్వము, సర్గము, సహజము, సాధనము, సిద్ధి, సృష్టి, స్వధర్మము, స్వరూపము. (అవ్య.) ఆజ్. (తె.)--అబ్బెసము, అలవడుట, అలవాటు, గొనబు, నిజము, పాడి, మామూలు, వాడుక, వాడుదల సబాము, సాజము, సాదన. తద్వి:-ఁ. శరాభ్యాసమునకు:-సాధనము. (తె.)— సాదన; ౨. రూపునకు: చూ, స్వరూపము; ౩. స్త్రీ స్వభావమునకు:— స్త్రైణము; ౪. స్వభావముచేతఁ గలిగినది: — అకరణము, స్వాభావికము. (తె.)-నైజము.

స్వభావసాత్వము, అం: చూ, ప్రేమపంచకము.

స్వభావసుందరం వస్తు నసంస్కారమపేక్షతే, న్యా స్వభావముచే నందమైనవస్తువునకు సంస్కార మక్కఱలేదు.

స్వభావోక్తి, అ: చూ, అలంకారము. ౩. ("జాత్యుచిత వేషభాషల వర్ణించుట. ఉదా:— లేళ్ళు చెవులునిక్కించి క్రేళ్ళు దాటుచు జించకక్షలఁజూచెడు".)

స్వభావోదురతిక్రమః, న్యా. స్వభావముదాఁటరానిది.

స్వభావోమూర్ధ్నివర్తతే, న్యా. అన్నిగుణములనుమించి స్వభావము తలపైనుండును. అనఁగా నన్నిగుణములకన్న స్వభావము మిన్న.

స్వభువు, సం. వి. ఉ. పుం. 1. వెన్నుఁడు: చూ, విష్ణువు. 1; 2. ముక్కంటి: చూ, శివుఁడు; 3. నలువ: చూ, బ్రహ్మ. 1.

స్వము, సం. వి. అ. పుం, న. 1.=సొమ్ము. ధనము: చూ, హిరణ్యము. 3; 2. తాను: విణ. 3. తనది, స్వకీయము, స్వీయ: చూ, స్వతంత్రము.

స్వయమ్, అం: చూ, దూతీచతుష్టయము.

స్వయంకృషి, అం: చూ, అష్టకష్టములు.

స్వయంగ్రాహము, అం: చూ, దానపంచకము.

స్వయంతీర్ణఃపరాన్స్తారయితి, న్యా. తాను నదినిదాఁటగలిగినవాఁడు ఇతరులనుకూడ దాఁటించగలఁడు. అట్లే గురువు బాగుగ చదువుకొన్నవాఁడయినచో శిష్యులనుఁగూడ పండితులగునట్లు చేయగలఁడు.

స్వయందత్తుఁడు, సం. వి. అ. పుం: చూ, పుత్రులు 1—౧౨.

స్వయంపాకము, సం. వి. అ. న. 1. ఒకపూఁటబత్తెము; 2. వ్రతాదులయందు బ్రాహ్మణులకొసంగు వంటపదార్థము; 3 నియమస్థులగు బ్రాహ్మణులకొసంగు వంటపదార్థము.

స్వయంభువు, సం. వి. ఉ. పుం. (చూ—స్వభువు-స్వర్భువు) 1: చూ, బ్రహ్మ. 1; 2: చూ, విష్ణువు; 3: చూ, శివుఁడు; 4: చూ, మన్మథుఁడు; ౫. ఒకానొకబుద్ధశిష్యుఁడు: చూ, బుద్ధుఁడు.

స్వయంవర, సం. వి. ఆ, స్త్రీ. పతింవర, వర్య: చూ, స్త్రీ.

స్వయంవరము, సం. వి. అం. పుం. తనంతట మగనివరించుట.

స్వరజతులు, అం. (సర్వజితులు): చూ, స్వరము. 2.

స్వరనేత్రాంగవికారము, అం: చూ, భక్తులు.

స్వరపత్తనము, అం. సామవేదము: చూ, సామము

స్వరము, సం. వి. అ. పుం.=సొరము. (ఉచ్చరింపఁబడునది.) 1. అకారాది హకారాంతముదనుక యేఁబదిరెండక్షరములను స్వరములగు సంబంధులు అనఁబడును; 2 స్వరము వెలువడఁగానె ధ్వని (శబ్దము) పుట్టును. ధ్వని=స్వరము (అని కొందఱు.)(రెంటికిన్నిఅవినాభావసంబంధము.)అచ్చు, అభిలాపము, ఆరభటము—ఆర్భటము (ఆర్భాటము), ఆరభటి ఆర్భటి, ఆరవము-ఆరావము, కాహళము, కుణీందము, కుహరితము, క్రుష్టము, ఖ్వేడము, గరుత్తు. ఘ, ఘోష, జ, ఝ, ట, ఠ, ఢ, ణ, ధ్వని, ధ్వానము, న, నదము—నాదము, నినదము--నినాదము, నిర్ఘోషము, నిర్ఘాదము—నిర్ఘ్రాదము, నిస్వనము-నిస్వానము, పదము, పరిఘోషము, పాటకము, మృదంగము, రణనము, రణము; రణితము, రవము, రసితము, రాసము, వాద్యము, విరావము, విశ్వకద్రువు. శబ్దము, సంరావము, స్వనము-స్వానము. (తె.ప.) అచ్చులు (బ), అలికిడి-అలుకుడు-ఆల్కుడు (ఆఱుకుడు), ఆర్భాటము, ఉరవలి, ఉలి, ఉలివు—ఉలివుడు—ఉలుకుడు, ఓఱు, క్రందు, గందరగోళము—గంద్రగోళము, గలిబిలి, గొలగొల, చడీ, చప్పుడు (చప్డు), చిమ్మటబుట్టు, నాదు, ప్రయి, మెడిదము, మొరపము, మొరయిక, మ్రోఁగుడు, మ్రోత, రంతు, రవడి-రవలి-రవళి-రావళి-అవళి, రొద, రొదాళము, రంకె-అంకియ-అంకె, వాఁగుడు, సద్దు, సడి, సలి, వాజ్యము-చాయిదము-వాద్దెము, వాపు, వాయింపు. తద్విశేషములు,-ఁ. వేదస్వరములు:-ఉదాత్త-అనుదాత్త, స్వరితములు; ౨. గాయకదోషములులేని పాటయొక్క ఆఱు విధములున్ను:-(ఁ) ఘనము, (౨) రాగాలాపము; (౩) మధ్యమకాలము; (౪) పంద్రాయెత్తు; (౫) పల్లవి; (౬) పదకీర్తన, వర్ణములు, స్వరజితులు, రాగమాలికలు; ౩. షడ్జాది:-స-రి-గ-మ-పధ-ని (గ్రామము): చూ, సప్తస్వరములు; (ఁ) షడ్జము=షట్. నాశిక, కంఠ, వక్షి, తాలు, జిహ్వా, దంతములను నీయాఱుస్థానములందు, జము=పుట్టినది. (స) (తె.)—నెమిలిసొరము; (౨) ఋషభము=ఋషించినది. ఎద్దుస్వరముతో సామ్యముఁబొందునది.(రి); (౩) గాంధారము=గాంధారదేశములో రంజకమైపుట్టినది. ఋజిగాయనము. (గ); (౪) మధ్యమము. కొంచసొరము. క్రిందిమూఁడు శ్రుతులకు మీఁదిమూఁడు శ్రుతులకు నడిమిది. (మ); (౫) పంచమము=నాభి సముద్గతుఁడై హృత్కంఠ మూర్ధ్నములందుఁ దిరిగెడువాయువు పంచమస్వర స్థానప్రాప్తిచేత పంచమముఁడనిపించుకొనెను. దానియందుఁబుట్టిన స్వరముపంచమము. (ప); (౬) ధైవతము=ధీమంతుల సంబంధిగనుక ధైవతము. (తె.)— గుఱ్ఱపు సొరము. (ధ); (౭) నిషాదము.=మనస్సు దీనియందు నిషాదించును. (కూర్చుండును.) (ని); (మిగిలిన నీ స్వర

లక్షణములెల్ల మిగత విశేషాంశములయందుఁ జూడందగు): ౪: చూ, వీణ; ౫. వీణాదివాదమునకు:—కోణము, క్వణనము—క్వణము—క్వాణము—నిక్వణము—నిక్వాణము; ౬. వీణతంత్రులవలనఁబుట్టెడిస్వరక్రియాభేదము:— ఉష్ణి, కుబ్జిక, కూర్మిక; ౭. సరిగమాదివర్ణ సందర్భము:—అలంకారము; ౮. షడ్జస్వరములనుబలుకు రెండవది: (రెండవ సారణి) అనుసారణి; ౯. సంగీతములోనిమూర్ఛాభేదము:-కాకలీయుత—కాకల్యంతరయుక్తు-; ౧౦ ధ్రువాదిభేదబద్ధ సంగీతమునకు:-గీతము; ౧౧. స్వరజాతులకు:- షడ్జకైశిక, షడ్జోదీచ్యవ, షడ్జమధ్యమ, గాంధారోదీచ్యత, రక్తగాంధారి, కైశికి, మధ్యమోదీచ్యవ,కర్మారవి, గాంధారపంచమి,ఆంధ్రి, నందయంతి; ౧౨. సప్తస్వరములకాల ప్రమాణము:-అమ్: (చూ,షడ్జము; ౧౩.సంగీతశ్రుతిజాతివిశేషము:-ఆయత;౧౪. సంగీతగమకభేదమునకు – ఉత్ఫుల్లము; ౧౫. సామగానమునకు: ఉద్గీథము; ౧౬. సంగీతవాద్యముల ధ్వనులకు.–తిక, ధిమి,కిట,ఝణ, మొ; ౧౭.సంగీతమునకు:-కీర్తన, గమ్, గ, గంధర్వము—గాంధర్వము, గాథ, గానము, గీతము, గీతి, గేయము,చారము, రాగము, వర్ణాటము, సంగీతము. (తె.)-పాట; తద్వి.- (ఁ) అల్లోనేరెడు-అల్లోనేరేడు-అల్లోనేరేడు-అల్లోనేరెడు; ౧౮. నోటితోపాడెడు సంగీతమునకు.—అనిబద్ధవంతము; ౧౯. సంగీత సప్తస్వరసమూహమునకు.—కషాయము. (తె.)—పాటరవళి; ౨౦ రాగాదియుక్తముగ స్వరస్థానములయందు మెట్లుకుదుర్చుట:— మేళము; ౨౧. నృత్తగీతవాద్యముల విలంబద్రుతమధ్యమానములు-ఓఘము, ఘనము, తత్త్వము; ౨౨. నృత్తగీతవాద్యముల యందు చౌకపుకాలము:—లయప్రాణము, విలంబితము; ౨౩. క్షణమాత్రస్థాయికి:— క్షణికము; ౨౪. ఎడమచేతితంతిమీటుకు.— తలము; ౨౫. వీణాదిస్వరమునకు.–ప్రక్వణము–ప్రక్వాణము. (తె.)–పలుకు–పల్కు; ౨౬, వెనుకటి చరణములయందలి యుద్ధము ననుసరించి సంగీతము మొదటచెప్పెడు వాద్యము.—పల్లవము; ౨౭. స్వరస్థాయి: (తె.)-ఠాయము-ఠాయి; ౨౮. వీణాదిచతుర్విధవాద్యధ్వని.-వాదనము. (తె.)— వాదు: ౨౯. నృత్తగీతవాద్యములు సమముగానుండుటకు.—లయ; ౩౦. తానశబ్దపూర్వకమగు రాగాలాపమునకు:—తానము. (తె.)—తందనము. (చూ, తానములు); ౩౧. వాద్యచతుష్టయము.–తతము, ఆనద్ధము, సుషిరము, ఘనము (ఆతోద్యము=ఘనము): ౩౨. అయిదు స్వరములతోఁగూడినరాగము;— ఔడవము — ఔదవము; ౩౩. గంధర్వగానమునకు.—ఋజ్రిగానము, గాంధర్వము; ౩౪. అనుదాత్తస్వరవిశేషమునకు–నిహతము, ప్రచయము (చూ,స్వరము.౨-ఁ); (చూ,ఉదాత్తము.1); ౩౫.గాననాట్యయోగ్యశబ్దసంతతికి- (తె.)–జతి; ౩౬. స్వరవిన్యాసభేదము-గమకము; ౩౭. వీణ కంఠము వీనియందలి ధ్వనివిశేషము-అనేకపస్వరము. (తె.)–ఏనుఁగుస్వరము; ౩౮: చూ, స్త్రీరాగములు; ౩౯. పురుషరాగములు:— భైరవి, మాళవి, బంగాళ, హిందోళ, రాగమంజరి, శ్రీరాగము, గౌరి, భూపాళ. (8); ౪౦. స్వరస్థానము తప్పఁబెప్పినస్వరము:–అపస్వరము; ౪౧. పల్లవివెంబడి చరణమునకు.— అనుపల్లవము, అనుపల్లవి; ౪౨. తాళమానఘు చతుష్టయకాలము —నిశ్శబ్దము; ౪౩. పదునాలుగు అక్షరములుగల తాళవిశేషము.–ధ్రువము; ౪౪. కొన్నిరకములతాళములు:–(చూ, రాగములు: చూ, తానములు: చూ, తాళము, 2.) ఆనందభైరవి, ఆరభటి, ఆరభి, ఋషభము, కకుభము, ఘరటి, కల్యాణి, కాంభోజి, దర్బారు, ధవళము, నాట, పంచాలి–పాంచాలి. (తె.)—పంచ–పంజళము, మలహరి, మోహన, వషట్కర్త, వసంతము. శంకరాభరణము, శ్రీరాగము. (శ్రీ), సౌరాష్ట్రము, హిందోళము: (తె.)—జావడి—జావళి; ఇత్యాది. తద్విశేషములు.—హిందుస్థానీ రాగ తాళవివరములు:— (ఇవి శీర్షికాపదములుగ చేర్పలేదు.) పురుషరాగములు; ౬. వీట్లలో నొక్కొక్కదానికి ఆఱుగురు భార్యలచొప్పున ౪౬. స్త్రీరాగములుపుట్టినవి. ఇందువలన "ఛేరాగ్ ఛత్తీస్ రాగ్నే" అని చెప్పెదరు కడమరాగములు వీటిబిడ్డలు: పురుషరాగములపేళ్లు. ౧. మేఘ్, ౨. సిరి, ౩. దీపక్, ౪. హిండోల్, ౫. మాల్‌కౌన్, ౬. భైరో, తక్కిన ౪౬. రాగ్నేలు వీటిభార్యలు. తక్కినవన్నియుబిడ్డలు.

—* సప్తస్వరముల పేరులు *—

కరజ్	రిగవ్	గధర్	మద్దం	పంచం	ధైవత్	నిఖర్
స	రి	గ	మ	ప	ధ	ని
రి	గ	మ	ప	ధ	ని	ధ
గ	మ	ప	ధ	ని	ధ	ప
మ	ప	ధ	ని	ధ	ప	మ
ప	ధ	ని	ధ	ప	మ	గ
ధ	ని	ధ	ప	మ	గ	రి
ని	ధ	ప	మ	గ	రి	స

ఈ స్వరములకు ఎక్కువ తక్కువలనుబట్టి వికృత మేర్పడును. ఇత్యాది—రాగకాలములు, రాగములు– ఉదయము మొదటిజాముస పాడవలసిన రాగములు:—

బిళావల్, అలయాబిలావత్, అలయ్యా గౌడబిడావల్, సుద్‌బిలావల్, నట్‌బిలావల్, సువాబిలావల్, సుగరై బిలావల్, సువా, సుగరై, కోకబ్‌బిలావల్, నట్‌నారాయన్, సురట్‌బిలావల్, బిరారా.

రెండవజాతిమున :—

బరారాతోడి, తోడి, హసాతోడి, దేస్‌తోడి, సింధుతోడి, సావరీ, అసావరీ, బరహన్స్ బరహన్స్, సారంగ్.

మూడవజాతిమున :—

సారంగ్, సురట్‌సారంగ్, జల్‌సారంగ్, బస్‌సీసారంగ్, మద్‌మావద్, గౌడ్‌సారంగ్, బింద్రాబన్ సారంగ్, నట్ సారంగ్.

నాలుగవజాతిమున :—

నట్, పరకీనట్, మళలానట్, ఛయ్యానట్, మేఘనట్, భీంపలాస్, దనాసలీ, పూర్భీ, పూర్చా, పూర్వీ, మారో, గౌడ్, గౌరీ, గౌరా.

అయిదవజాతిమున :—

సిరి, జయత్‌సిరి, మాల్వీ, మాల్‌సిరి, గౌడ్‌సిరి, సిరిసంత్, భాకా, మోహనకల్యాన్, కల్యాన్, శ్యామ్‌కల్యాన్, అమీర్, కల్యాన్ అమీర్‌నట్, యమన్‌కల్యాణ్, యమన్, యమ్నీ, దీపక్, దీపక్‌కళ్యాన్, కామూద్, జామూద్ కామూద్‌కల్యాన్, జామూద్ కల్యాన్, కోకబ్ కల్యాన్, భూపాళీ, భూపాళీ కల్యాన్, భూపకల్యాన్, జంఝోటి, మేఘ్ జంఝోటి.

ఆఱవజాతిమున :—

శంకర్, కాలంగడా, బహారానంద్, కాపీ, ముల్తానికాపీ, బేహాగ్, శంకరబేహాగ్, దూద్‌బచన్‌బేహాగ్, బిజువంతి, ఖంమాజ్, శుద్ధఖంమాజ్, నాయకీ, నాయకా, పీలో, పట్‌మంజరీ, కానడా, జోగీకానడా, బూందీకానడా, జిద్దీకానడా, మియ్యాకానడా బాకేసిరీకానడా, బాగేశ్వర్, దర్బార్, రాష్ణా, షహనా, ఆడానా, కేదార్.

ఏడవజాతిమున :—

పరజ్, సోహని, లలిత్, బసంత్, మాధో, బంగాళీ, మంగల్, హిండోన్, మాల్‌కౌన్, కంథార్, గంధార్.

ఎనిమిదవజాతిమున :—

దేవుగాంధార్, దేవుగీరీ, కోజరీ, రాంకల్లీ, గున్‌కల్లీ, పూల్‌కల్లీ, బైరో, పీత్రంబైరో, బేబాస్, భూపాల్, బొహర్, వేసావ్, దేవగిరి, తిరుగ నుదయాదిగా నీరాగములను పైఁజెప్పిన ప్రకారము పాడవలయును ఇత్యాదివివరములకు సంగీతశాస్త్రమేఆధారము; ౪౫. వ్యంగప్రధానమగుశబ్దము:—ధ్వని; ౪౬. ధ్వనులభేదములు:-(౧) విష్ణుకీర్తనము, కకీర్తనము; (౨) వివాహప్రయుక్త మంగళవాద్యధ్వని:—ప్రియవాదిక; (౩) జయజయమనుధ్వనికి:— డ, ఢ, జయభేరి. (తె.)— జేబేరి; (౪) హేల. (తె.)— ఏల, ఏలపాట, జంపాలు, జోలపాట, జోల, జోవ, సువ్వలాల–సువ్వాల; (౫) రథము పాఱునప్పటిమోఁత:-(తె.)-తడిమ్మి; (౬) ఊతి; (౭) ఝు.ఝు, (౮) (తె.)— నపీరు; (౯) హుంకారము, హుంకృతి; (౧౦) గోపకులధ్వనికి:- (తె.)- ఈల; (౧౧) తస్కరసంకేతధ్వనికి:-(తె.)ఈల,ఊల–ఊళ; (౧౨) కంఠధ్వని, కంఠము, కతము,కుహరము, రవము, రావము, శారీరము. (తె.)-అఱుపు-అఱుపు-ఆఱుపు, ఎలుఁగు-ఎల్గు–ఎలువు, కూత, గొంతు-గొంతుక, రవము, సొరము; (౧౩) ఆర్తకంఠధ్వని, ఉల్కోశము, ఉద్ఘోషము, క్రందనము. (తె. ప)-అఱుపు-అఱుపు-అరుపు-ఆఱుపు-ఆర్పు, ఏడుపు-ఏడ్పు-ఏలుపు, కుయి—కుయ్యి—కూయి, కూఁక, కూత, మొఱ—మొఱ్ఱ–మొఱపు, మొఱుఁగు—మొఱుపు, వంత, వాపోక; (౧౪) ప్రణాదము.(తె.)–అరుపు-ఆఱుపు-అరుపు-ఆర్పు-ఆఱాపు, బొబ్బ, బొబ్బరింత, బొబ్బాటము, బొబ్బెట్టు; (౧౫) అవ్యక్త మధురధ్వనికి:-ఆరజము, కందళము, కలకఁతము, కల-కళ, కలము, కలధౌతము, కలధ్వని, కాకలి, కాపాళము గుంజ, గుండకము, రాసము. (సం)- ఉన్మాదము. (తె)— ఆరజము; (౧౬) విపరీతధ్వని:-(తె.)-ఆలగోడుబాలగోడు, పెడబొబ్బ మొత్తుకోళ్లు; (౧౭) పెద్ద కూఁతకు-ఉన్మాదము. (తె.)– అరపు–అఱుపు–ఆఱుపు—ఆఱుపు, కేకేక, అంకె; (౧౮) అవ్యక్తనిస్వనము, మర్మరము. (తె.)—మొఱమొఱ; (౧౯) సల్లాపము. (తె. — గుసగుస; (౨౦) మరణసమయపుకేక:— (తె.)-కడకేక; (౨౧) గద్గరస్వరము, గద్గదిక (గాద్గద్యము.) (తె.)— ఈరెలుఁగు, కీఁచు, కుఱుచ, గగ్గు, గువ్వకుత్తిక, దగ్గుత్తిక, తీఁగయెలుఁగు-(తీఁగెయెలుఁగు); (౨౨) ఆలప్తి-ఆలాప్తి, ఆలార్తి, ఆలాపనము-ఆలాపము. (తె.)— ఆలతి ఆలత్తి, ఆళరి, ఓడము; (౨౩) గుంపునపుట్టిన పెద్దమ్రోఁతకు:— ఆరజము కలకలము-కళకళము, కోలాహలము, సంరావము. (తె.)—అంబలము—అలబలము, ఎలగోలు, కొలకొల, గొలకు-గొలగొల-గొల్లు, రచ్చ, రొద, రొదాళము, అంతు, అంపు, హళావళి, (౨౪) పనికిరానికేక:-(తె.)-పొలికేక; (౨౫) పొలిమేరకేక:-(తె.)-పొలికేక; (౨౬) అనురాగపుకేక:— ప్రణాదము; (౨౭) ధ్వన్యుక్తరోదనము:— క్రందనము, క్రందితము, క్రుష్టము; (౨౮) తలలోనుండి రాఁబడినమ్రోతకు:-తారము; (౨౯) యుద్ధమందలి భటుల మ్రోఁత:-ఆడంబరము, పటహము, క్రందనము. (తె.)— పెదబొబ్బ; ౩౦) సైన్యముచెదలినప్పటిశబ్దము:-ఆకులము, ఖంజము; (౩౧) యుద్ధారంభ వాద్యధ్వని :— అర్ధతూరము, పటహము; (౩౨) గోపకులగీతము:—గీతి; (౩౩) అశరీరవాక్కు, అశరీరవాణి, అశరీరి, ఆకాశవాణి; (౩౪) గునగునధ్వని: — గుంజనము, గుంజితము; (౩౫) ఇంచుకంతచప్పుడు:-(తె.)-చీమచిటుక్కు; (౩౬) గద్గదకంఠ సాధుధ్వని:-(తె.)-గేటు; (౩౭) నిదయందలి ధ్వని:— (తె.)— గుఱక—గుఱుక—గుఱు–గుట్టు; (౩౮) ఓర్వలేనితనమున ఆడిపోసుకొనుటకు:-అపోషణము. (తె.)-ఉప్పత,గుపారు,

గోరవ, రంతు, రట్టడి, రట్టు, రద్ది, రద్దు, రవ-రవ్వ, సడి; (౪౯) (తె.)-క్రందు, గజిబిజి, గలిబిలి, గసిబిసి, దొందడి, దొమ్మి, రాటము, రాటు, తొచ్చు, సందడి; (౫౦) (తె.)-కొండపలుకు; (౫౧) వింటినారిమ్రోఁతకు:-అన్యాకరణము, కింజ, గుణధ్వని, టంకారము, ధనుష్టంకారము, విష్ఫారము-విస్ఫారము, శింజ; (౫౨) (తె.)-లాలి, లాలిపాట; (౫౩) తెక్కలగాలిచప్పుడు:-(తె.) రింగు-ఱింగు, ఱువ్వు; (౫౪) నడిమివ్రేలినిపెద్దవ్రేలితోఁగూర్చిధ్వనింపఁజేయుట:-(తె.)—చిటిక-చిటికె, చిటికరింత నెటిక-నెట్టిక, వ్రేల్మిడి; (౫౫) అంగుళిమోటనము, ఱితి, తృటము, తృటి (తె.)-చిటిక—చిటికె, చిటికరింత, నెటిక—నెట్టిక, వ్రేల్మిడి; (౫౬) కణావిహీనమగు చప్పుడు:-అవ్యక్తనిస్వనము. (తె.)-డిబ్బు; (౫౭) బాజాలధ్వనికి:-(తె.)-బాజాలు; (౫౮) (తె.)-సంతగోల; (౫౯) పీడాధ్వనికి:— కుంథనము. (తె.)—ములుగు-మూలుగు-మూల్గు; (౬౦) అచేతనవస్తువు లొక దానితో నొకటి తాఁకుటచే కలుగుధ్వని:- (తె.)—ఉరవలి, చప్పుడు-చప్పు; (౬౧) వానచప్పుడు:-ఘర్ఘరము. (తె.)—ఓఱు; (౬౨) గర్భముమ్రోఁత:-ఘర్ఘరము; (౬౩) వాద్యముల చప్పుడు:— ఝింకృతము, తూర్యము; (౬౪) జలవిహృత సమయధ్వని:-(తె.)-ఓల; (౬౫) కిలకిల, హర్ష స్వనము; (౬౬) తనధ్వనికి:- ఆత్మఘోషము; (౬౭) వీర హుంకారము. (తె.)— ఉఱుము; (౬౮) గాలివిసరుట వలనగలిగినధ్వనికి:-ఝూత్కృతము; (౬౯) పశుపక్ష్యాదుల తెక్కలచప్పుడు:- ఛ. (తె.)- రివ్వు-జీవ్వు; (౭౦) నిప్పుల మంట మ్రోఁతకు:-రటితము. (తె.)-రెపరెప; (౭౧)(విణ) మ్రోసినది:-రణితము; (౭౨) కీళ్ళు విఱుగుటచేఁ గలుగు ధ్వనికి:— (తె.)— మెటికె; (౭౩) ఆకులు లోనగువాని మ్రోఁతకు:-మర్మరము. (తె.)-మొఱమొఱ; (౭౪) చెడుగుడు ఆటకూఁతకు:- (తె.)-బిల్లి (అల్లిబిల్లి చెంగలనాత్); (౭౫) అలంకరణముల ధ్వనికి:-ఆఘ్రాతము, జీవ, భూషణ ధ్వని, శింజితము. (తె.)- నగలచప్పుడు; (౭౬) అందెల చప్పుడుకు:-ఝింకృతము, శింజ; (౭౭) గొలుసులధ్వనికి:-ఖణ్కృతము; (౭౮) ఆయుదధ్వనికి:— ఖణ్కృతము; (౭౯) (తె.)— గొనబుపాట, సంచుపాట; (౮౦) భూగర్జనము:- గాతువు; (౮౧) శబ్దమాత్రమునకు:— కాహళము; (౮౨) పామరోక్తికి:-కాహళము; (౮౩) చెడ్డదీనధ్వనికి:— కార్తస్వరము; (౮౪) బిడ్డలు నిద్రలేచునప్పటి మూలుగు;-(తె.)- కిదుకు; (౮౫) బిడ్డలుమూలుఁగు:- (తె.)- కిదుకు; (౮౬) ఘంటలచప్పుడుకు:— ఠ; (౮౭) ఘంట అనురాగమునకు:-ఘంట; (౮౮) మద్దెలలోనగువాని మ్రోఁతకు:- ఆతంకము, ఆనకము, గుండిలము, గుందలము. (తె.)— అరపు-అఱపు-ఆఱుపు-ఆఱుపు; (౮౯) మురజధ్వనికి:— మార్జన; (౯౦) కొమ్మువాద్యమునకు:-(తె.)-సింగినాదము; (౯౧) చర్మాచ్ఛాదిత మర్దలాది వాద్యమునకు:-అవనద్ధము; (చూ, వీణె. ౫౦); (౯౨) సుషిరవాద్యమునకు:— ఆహికము; సుషిరము. (తె.)- తార; (౯౩) మృదంగరవము:-(తె.)- దిందిం-దిమిదిమి-దిముకు; (౯౪) డిండిమధ్వనికి:-డిండి; (౯౫) పిల్లనఁగ్రోవి లోనగువానిధ్వనికి:— జమ్, జింజని, ఠ; (౯౬) తప్పెటధ్వనికి:-టింటి; (౯౭) ఢక్కాధ్వనికి:- టట్టరి; (౯౮) లంపావాద్యముకు:-టట్టరి; (౯౯) మృగపక్ష్యాదుల ధ్వనికి:-రుతము, రుతి, వాశితము-వాసితము; (౧౦) కంచుమ్రోఁతకు;—(తె.)—కంగు; (౧౧) మృదంగాది వాద్యములకు:— వాద్యము. (తె.)— కూఁత, వాజ్జెము—వాద్దెము, వాపు, వాయింపి, వాయిదము (చూ, స్వరము. ౭—౭౮); (౧౨) పంబనాదమునకు:— పణవము, ప్రాంగణము; (౧౩) అతిదారుణ ధ్వనికి:— క్రందు, గోల, రంపి, రంపు—ఱంపు—అంపు—అంతు—అంతె, రద్ది; (౧౪) మాఱుమ్రోఁతకు—ప్రతిధ్వనము, ప్రతిశ్రుతి. (తె.)—మఱుమ్రోఁత—మాఱుమ్రోఁత; (౧౫) (తె.)—పెళపెళ; (౧౬) పురస్వరమునకు పవము, పుపుము, (౧౭) ధ్వన్యనుకరణములకు—: చూ, హూహూ; (౧౮) మంద్రము; (౧౯) అవ్యక్తవాక్యము:—కాహళము; (౧౦౦) చూ, తానములు; (౧౦౧) డిండిమధ్వని:—గురుమర్దలము; (౧౦౨) తుపాకి పిరంగిలోనగువానిధ్వనికి.—(తె.)-ఱగాదు; (౧౦౩) కుండమీఁదివాద్యముకు.-కమఠము; కరతాళధ్వనులకు:— ౧౦౪) కరతాళము, కరతాళి, కరర్ది, కలంకష, కులక్కము, తాలమర్దలము; (౧౦౫)శంఖధ్వనికి-కాంబవకము, ఖమ్, ఢ, శంవ—సంప; (౧౦౬) ఝుష్టురమనుధ్వనికి.—ఈ; (౧౦౭) చూ, జన్యతాళములు; (౧౦౮) చెడ్డకియ్యిల్లీరవముకు:—కియ్యిల్లీరవము; (౧౦౯) కటంబధ్వనికి.—కటంబము; (౧౧౦, (తె.)— గొబ్బిళ్ళు, (౧౧౧) దుఃఖభయాదులచేతగలుగు ధ్వని వికారములకు. — కాకువు; (౧౧౨) సత్వరములలోని భేదములు—కల్ల్యము, ఘర్ఘరి; (౧౧౩) పక్షిధ్వనికి.—కూజితము. (తె.)—పలుకు—పల్కు, (౧౧౪) గంధీరము; (౧౧౫) సింహగర్జనము, సింహనాదము, శ్వేడ, శ్వేడితము, శ్వేళ, శ్వేళితము, గర్జ, చుక్కారము. (తె.)—బొబ్బ, సింగరవళి—సింగావళి; (౧౧౬) ఏనుఁగు ధ్వనికి.—కరిగర్జితము, గర్జ, గర్జము-గర్జితము, ఘీంకారము-ఘీంకృతము—ఘీంకృతి, బృంహితము. (తె.)-కీఁక—గీఁక; (౧౧౭) ఏనుఁగు చెడ్డకూఁతకు-కాఫీట్కారము; (౧౧౮)వ్యాఘ్రధ్వనికి.—గర్జ. (తె.)-కోటరింపు, బిబ్బరింత; (౧౧౯) నక్కకూఁతకు.— (తె.)—ఊల—ఊళ, (౧౨౦) కుక్కకూఁతకు—బుక్కనము. భషణము. (తె.) — బొంయి — బొయ్యి, మొఱఁగు— మొఱుఁగు — మొఱుఁగుడు — మొఱువు; (౧౨౧) (తె.)-మేఁకసొరము; (౧౨౨) పందికూఁతకు:-ఘుర్ఘురము. (తె) — గుటగుట, గురగర; (౧౨౩) వీణకంఠము వీనియందుఁబుట్టిధ్వనికి -అనేకపస్వరము.(తె.)-ఆఁబోతుసొరము, ఏనుఁగుసొరము; (౧౨౪) ఆవులు లోనగువాని ధ్వనికి.—అంభ, చిత్కృతము (తె.)—అంబా—అంబే—ఉంబ; (౧౨౫) కోతిధ్వనికి.-(తె.)-ఉఱ్ఱు; (౧౨౬) ఉత్పలము

కాకధ్వని. (తె.)— కాకికూఁత, కావు; (౧౨౭) నెమలి కూఁతకు-కకూజితము, కేక. (తె.)—కిస, కీక, కేకిస, కేక; (౧౨౮) హంసధ్వనికి.— క్రేంకృతము; (౧౨౯) కొంగ ధ్వనికి.—క్రేంకృతము; (౧౩౦) కోకిలధ్వనికి.-కుహరితము—కూహరితము, కుహువు—కుహూవు, కోకిలము, మణితము—మాణితము; (౧౩౧) గుడ్లగూబధ్వనికి.— (తె. —గూంద్ర; (౧౩౨) తుమ్మెదధ్వని:-ఝంకృతి, గుంజనము, గుంజితము, ఝుంకారము—ఝుంకృతి; (తె.)—జుం; (౧౩౩) ఈలపురుగు ధ్వనికి:—ఝిల్లి —ఝిల్లిక. (తె.)—ఈల, చిమ్మటబుఱ్ఱు, బిఱ్ఱు; (౧౩౪) రతికాలమునందలి గళరవము:-కుహరితము, కూజితము, మణితము-మాణితము, రతికూజితము. (అవ్య) అనో. (తె.)—కూకీపలుకు, గిలుకుపలుకు, పావురపుఁబల్కు—పావురాఁబల్కు, మెలిగ్రుక్క, రవపలుకు, లోగ్రుక్క, వెలిగ్రుక్క. తద్వి.—౧. హూ(హూ)త్కృతి; శ్వనితము. (చూ, రతిధ్వనులు); (౧౩౫)పశుకంఠరవమునకు.-అరపు-అఱపు-అఱుపు—ఆఱుపు, రంకె-అంకియ—అంకె; (౧౩౬) గుఱ్ఱపు కూఁతకు,—హేష. (తె.)—సకిరింత—సకిలింత—సకిలింపు; (౧౩౭) గాడిదకూఁతకు.—ఱ. (తె.)—ఓండ్ర; (౧౩౮) సప్త స్వరములయొక్క ఆరోహణావరోహణములు:—మూర్ఛన; (౧౩౯) సంగీతమునందలి గీత:—వర్ణము; (౧౪౦) పంచమ స్వరధ్వని:— వసంతదూతము; (౧౪౧) నాదములు :— (౧) ప్రణవనాదము; (౨): చూ, అట—ఆట 3;): ఆట తాళము; (౧౪౨) వీణకరివెకు.— సేవకము (చూ, వీణ దండము); (౧౪౩) వజ్రఘట్టనవలనిధ్వనికి.-వజ్రనిర్ఘోషము (వజ్రనిష్పేషము); (౧౪౪) వజ్రధ్వనికి:— స్ఫూర్జథువు; (౧౪౫) కీఁచుకీఁచుమనుధ్వనికి :— (తె.)— సకిన; (౧౪౬) చలిబాధకు:—సీత్కారము; (౧౪౭) ఆఱుస్వరముల రాగమునకు.—షాడవము; (౧౪౮) అంబూకృతము. (౧౪౯) ముఖ్యస్వరమునకు—అంశస్వరము; (౧౫౦) ధ్వనిలేనిది:-అఘోషము. 3. ముక్కుగాలి: చూ. వాయువు; అం. 4: చూ, లక్షణాంగములు. (పురుషునకు.—"హంసస్వరమైన ధన్యుఁడగు. మేఘస్వరమైన రాజగు. భృంగస్వరమైన భోగియగు, క్రౌంచస్వరమైన భాగ్యవంతుఁడగు. దుందుభిస్వరమైన సౌఖ్యమగు, ఖరస్వరమైన నిర్ధనుఁడగు. కాకస్వరమైన పాపకర్ముండగు."): 5: చూ, స్త్రీలక్షణాంగములు.— (స్త్రీకి.— "తీక్ష్ణము, అతిగంభీరము, అతిమధురములయినను, కోవెల-హంస—వీణాస్వరములను బోలినను అష్టపుత్రులఁగనును. మృదువైనపుత్రవతియగు. కొంగ—చక్రవాకము—కోకిల ధ్వనులఁ బోలినను రమ్యమైన ధనధాన్యవృద్ధియగు. గాడిద ధ్వనిఁబోలిన బిడ్డలులేనిదై విధవయగు."); 6: చూ, అష్టాదశపదార్థములు.

స్వరమేళకళానిధి, అం: చూ, భరతశాస్త్రగ్రంథములు.

స్వరయతులు, అం: చూ, యతులు.

స్వరరాగసుధారసము. అం: చూ, భరతశాస్త్రగ్రంథములు.

స్వరవల్లి. అం: చూ, భిన్నషడ్జకజిభాషలు.

స్వరశాస్త్రము. అం: కుడియెడమ ముక్కురంధ్రములవెడలు వాయవు సూర్య చంద్ర స్వరములను పేరుఁజెంది సకల శుభాశుభములను లోకవ్యవహారములను జీవితకాలమును దెలియఁజేయునది, ప్రత్యక్ష ప్రమాణము: చూ, శాస్త్రములు.

స్వరాటు. సం: వి. జ్ఞ. పుం. రూ—స్వరాట్టు. 1. బ్రహ్మము: చూ, హంసుఁడు; 2. ఇంద్రుఁడు: చూ, సహస్రాక్షుఁడు.

స్వరాట్టు. సం: వి జ్ఞ. పుం.—పై.—స్వరితము. అం. చూ, వేదస్వరములు.

స్వరువు. సం: వి. ఉ. పుం. 1. వజ్రాయుధము: చూ, బాణము. 1; 2. యూపస్తంభము యొక్క తునుక; 3. అమ్ము: చూ, బాణము. 1; 4. జన్నము: చూ, యజ్ఞము; విణ. 5: చూ, స్వతంత్రము.

స్వరూపము. సం. వి. అ. న. 1: (చూ, స్వభావము.) తద్విరూపునకు. (పా—ఆందామ్) — అంతము, ఆకారము, ఆకృతి, తత్త్వము, తలము, ఐలము, రూపకము, రూపము, స్వభావము, (అవ్య) అనో. (తె.)—అడ, ఉరువు—ఉఱవు, నిలువు, పొడ, పొడవు, పోలిక-పోల్క, పొడగు-పొడుగు-పొడువు-రూపు.

స్వర్గము. సం: వి. అ. పుం. (లెస్సగా సుఖమనుభవింపఁబడునది.) 1: అక్షయలోకము, అవిషయము, అవిషి, అభ్రము, అవరోధము, అపరోహము, ఇంద్రలోకము, ఇడ, ఊర్ధ్వలోకము, ఋ, ఌకారము, కులకము, ఖంబు, ఖమ్, ఖోలకము, గులూచి, గోవు, గైతి, జీవంతిక, త్రిదశాలయము, త్రిదివము, త్రివిష్టపము, దివము, దేవలోకము, నభము, నాకము, పరమపదము మోక్షము, వాసుకము, వైకుంఠము, శమ్, సురలోకము, సైరిభము, స్వర్లోకము, (తె. ప) జేజేపట్టు-జేజేలపట్టు - జేజేలపాలెము, దివము, దివి, వినుప్రోలు, - విన్నప్రోలు- విన్నోళ్ళిలు, వినువలను-విన్వలను, వెల్లజిక్క సామిచెంకి వెల్లజాల్లలవీడు, వేగంటికచ్చేరి, వేల్పుచెంకి; 2, ముక్తి, శ్వశ్రేయసము: చూ, మోక్షము. 1; అం. 3: చూ, లోకములు.

స్వర్గస్థుఁడు. సం: వి. అ. పుం. స్వర్గమును బొందినవాఁడు. తద్వి:— చూ, పరేతుఁడు.

స్వర్గారోహణపర్వము. అం: చూ, పర్వములు.

స్వర్ణకారుఁడు. సం: వి. అ. పుం—సొన్నారి. (బంగారుఁజేయువాఁడు) అగసాలె: కనకకారుఁడు, కలాదుఁడు, కలాపుఁడు, కౌటిలికుఁడు, గొంజికుఁడు, నాదింధముఁడు, పంచాణుఁడు, పశ్యతోహరుఁడు, మోషకుఁడు, రుక్మకారకుఁడు. లోహకారుఁడు, హేమకారుఁడు, (తె: ప) అగసాలి, అగసాలె, ఓజ, ఓజు కంసాలి—కమసాలి, కమసాలె, కమ్మటీఁడు, కొమ్మకాఁడు, సటకారుఁడు, పారసి, పొన్నారి, సొన్నారి, తద్వి. ౧. దేవశిల్పికి,-మయుఁడు, విశ్వకర్మ, - విశ్వకర్ముఁడు; ౨. శిల్పికుల ప్రధానుఁడు:-కారుకుఁడు, కులకుఁడు, కులికుఁడు, కులుఁడు, కులశ్రేష్ఠి-కులశ్రేష్ఠుఁడు, కృత్ను, శిల్పివు, శిల్పకారి—శిల్పకారుఁడు, శ్రేష్ఠి; ౩. వడ్లవానికి.-కారుకుఁడు, కారువు, కాష్టతక్షకుఁడు, (కాష్ఠతక్షుఁడు,) కొట తక్షుఁడు, గ్రామతక్షుఁడు, తక్షకుఁడు

తక్షుఁడు, త్వష్ట(త్వష్ట్ర),రథకారుఁడు,వర్ధకి, శిల్పి,సూతుఁడు, సూత్రధారుఁడు. (తె: ప) వడ్రంగి-వడ్ల-వడ్లంగి, వడ్ల బత్తుఁడు, వడ్లవాఁడు; ౪. కంచరికి.—కాంస్యకారుఁడు, కామంధమి, కారంధిమి, (తె:) కంచరవాఁడు; కంచరి: ౫. రాగిపనివాఁడు:—తామ్రకుట్టకుఁడు, శౌల్పికుఁడు; ౬, ఇనుముచేయువాఁడు:—వ్యోమకారుఁడు; ౭. కమ్మరి:—కర్మారుఁడు, వ్యోమకారుఁడు: ౮. (తె.) ముద్దకమ్మరి; ౯. సమానమైన శిల్పులవరసకు:-శ్రేణి; ౧౦: (తె.) తట్ర—తట్రు; ౧౧; చూ, శిల్పులు.

స్వర్ణకేతకి. సం: వి. ఈ. స్త్రీ. కామఖడ్గదళ. (తె.) బంగరు మొగలి * (చూ, మొగలి.)

స్వర్ణక్షీరి సం: వి ఈ. స్త్రీ. 1. కంకుష్ఠ, కషిణి, పటుపర్ణి, పయస్య, హిమావతి— హైమవతి, (తె) రెడ్డివారినానఁబ్రాలు 2. అంగుళి(ళి),అవ్యాజపత్రిక, క్షేమము, క్షేమిని, గజకర్ణము, గజకర్ణిక, గజహాసకము, చంద, చోదనహరి, దుష్పత్రము, ధనహారి, బృహచ్ఛదము. (తె.)బలురక్కసి-బలురక్కస* తద్వి:—చూ, రక్కస.

స్వర్ణక్షీరిణి. సం; వి. ఈ. స్త్రీ: కంకుష్ఠము, కంకుష్ఠారేచని, కాకకృష్ణ, కృష్ణగంధ, క్షీరిణి*.

స్వర్ణగృహము. సం; వి. అ, న. బంగారపుటిల్లు; చూ, సదనము. 1.

స్వర్ణది. సం; వి. ఈ స్త్రీ. ఆకాశగంగ: చూ, నది; చూ, హ్రాదిని. తద్వి —౧. పరిఖకు— అఖాతము, అఘాటము, ఖాతకము, ఖాతభువు, ఖేయము, ఘాతిక, గడము, దేవ ఖాతకము, ప్రతికూపము, పరిఖ. (తె) అగడిత—అగడ్త, కందకము, దవంత్రి, ౨. ఏఱునకు.- నేత్రము, పయస్విని, పావని, భగవతి, భూమిజ; ౩. చిన్నకాలువకు.—(తె.)పరి, బోదియ-బోదె; ౪. నదిలోనుంచి, చీలిపోయినపాయకు;—(తె.) పాయ; ౫. క్షీరనదికి, —(తె.) పాలేఱు; ౬. పినాకిని యనునదికి.—పినాకిని. (తె.) పెన్న: ౭, ఏటివంపునకు— చక్రాణి, పుటభేదము; ౮. నర్మదానదికి:-పూర్వగంగ; ౯. ఆకాశగంగకు.—(తె.)పొడుగుమడుగు; ౧౦. కాలువకు— సారణి; ౧౧. పశ్చిమసముద్రఘుననుండు వరుణోద్యాన నదికి.—బుసి; ౧౨. పాతాళమునందలియేఱుకు,—భోగ వతి; ౧౩ నదీప్రాంతమునకు:—చూ, మడి. 1; ౧౪. మాలిక యనునదికి—మాలిక; ౧౫. వదులపేళ్లు:—రహస్య, రాక ఇత్యాది. (చూ, నది,) (చూ, సరస్సు.)

స్వర్ణ దీధితి సం; వి. ఇ. పుం. అగ్ని: చూ, పహ్ని. 1

స్వర్ణ ధేనువు. అం: చూ, దానము. 2

స్వర్ణపక్షిఁడు. సం: వి. అ. పుం. గరుడుఁడు: చూ, హరి వాహనుఁడు.

స్వర్ణపారేవతము: సం: వి. అ. న, పెద్దయీడ*: (చూ, కర్క-రాంకము.

స్వర్ణపుష్పి. సం; వి. ఈ. స్త్రీ; ఉత్కంత, సితపీర్య; (తె.) జిలుగు— (జిల్గు)—జీలుగు, బెండు, బొందుబెండు. *

స్వర్ణబిందువు. సం; వి. ఉ. పుం. వెన్నుఁడు; చూ, విష్ణువు. 1.

స్వర్ణము. సం: వి. అ. న. 1.— సొన్నము — పొన్న. బంగారు; చూ, లోహము. 1; పుం. 2. ఎఱ్ఱజెంకాయచెట్టు: చూ. స్కంధఫలము; అం. ఈ: చూ, దానము. 2.

స్వర్ణరంజికము. అం: చూ, అసంయుతహస్తములు.

స్వర్ణవల్లి. సం: వి. ఈ. స్త్రీ. కనకప్రభ, కాకాండి, కాకాదోలకుంగని, మహాజ్యోతిష్మతి. (తె.) పెద్దమానేరు. తద్వి— మానేరుకు:- అగ్నిగర్భ, అగ్నిదీప్త, అగ్నిభాస, అనలప్రభ, ఆరోహము, కంగుణీ, కంగునీసత్ర, కటభి, కాకవల్లరి కాకాయువు, కింశుక, క్షుద్రశ్యామ, జ్యోతిర్లత, జ్యోతిష్మతి, జ్యోతిష్కాస. జ్యోతిహ్వా, పణ్య, పారావతాంఘ్రి, లత. (తె.) ఉప్పరింత-ఉప్పరింత,ఎక్కుడుదీఁగ, మానెరు-మానేరు, మెఱపుదీఁగ.

స్వర్ణస్తేయము. అం: చూ, మహాపాతకములు.

స్వర్భానువు. సం: వి. ఉ. పుం. రాహుగ్రహము; చూ, రాహువు 1. తద్వి.—కేతువునకు.—వికచము; చూ, రాహువు 1.

స్వర్లోకము. సం: వి. అ. పుం;చూ, స్వర్గము.

స్వర్వైద్యులు అం: అశ్వినీదేవతలు (అశ్వులు)

స్వల్పదురాలభ. సం: వి, ఆ. స్త్రీ. పిన్నరేగటిదూల*: కపి, కరభప్రియ, కరభాదని, కషాయ, కునాశకము, క్షుద్ర దురాలభ, క్షుద్రదుస్పర్శ, గంధారి. చోదని, యవాసము, యాసము, యాసలత.*. తద్వి.—రేగడిదూలకు.—చూ, సముద్రాంత *.

స్వల్పము. సం: విణ. 1. కొంచెము: అంశువు, అణిమ, అణీయము, అణువు, అత్యల్పము అనుబంధము, అల్పము, అల్పిష్ఠము, అల్పీయము, ఇయాంము. కణము, కణిక—కణికము, కణిష్ఠము, కణీకము, కణీయము—కణీయము కణీయస్సు, కాకము, కీలము, కృశము, క్షుద్రము, క్షుల్లకము, ఖర్వము, ఖలము, ఖుల్లకము. గంధము, ఛాయ, టుంటకము, తనువు, త్రుటి, దరము, నిష్ (నిజ్), మాత్ర, రేణువు, లవము, లేశము, వీచి, సంగ్రహము, సూక్ష్మము, సూపపదము, స్తోకము. (అవ్య) అ, అప, ఆజ్, ఆత్, ఈషత్, కిమ్, కించిత్తు, కు. (తె.) అంచుక యించుక అన్నువ, అలక-అలకన-ఆల్కన, అలఁతి, అలుపము, అసదు, ఈరు, ఉలి, ఎల, ఒకింత- ఒక్కింత, కన్నియ—కన్నె, కసిడి, కాకి, కింగిరి, కిముడు, కీసర, కుఱుకుఱు, కొంచియము— కొంచెము, కొద్ది, గిటగిటన, గుడిగుడి, గుల్ల, గొఱకము, గోరు, చికిచికి, చిట్టి—చిట్టి, చిడిపి, చిడుగు, చిదుర, చిన—చిన్న, చిని—చిన్ని, చిప్ప, చిఱి—చిఱు—చిఱుత, చిలిపి—చిలుప, చెణుకు, చెనఁటి—చెన్నఁటి, జినుఁగు, జిలిబిలి, జిలుఁగు—జిల్లు, తక్కెఱ తని, తిరిరి, తుక్కు, తోడెము, తోలెము, దడిమము-దడివము-దలివము నజ్జు నఱుజ్జు, నలి, నీరు, నులి, నుసి, పిన-పిన్న, పిల్ల, పిసరు, పున్న, పులు—పుల్లు, పొటిపొటి, బుచ్చి, బుడి బుడిపి, బొమ్మ, ముజి, రవ, రెండు, లిగాడు, లే, లేఁత, వెడ, సన్నఁదనము, సన్నన సన్నము, సయికము-సైకము, సలికము, హాల్కా, తద్వి.—౧. బహుస్వల్పమునకు— అత్యల్పము, ఆపీతము, కనిష్ఠము, క్షోదిష్ఠము, క్షోదీయము,

లేశము, (తె.) (అవ్య) ఇంచించుక, ఇంచుక, ఇంచుకంత, ఇసుమంత, ఒకింత, కాంత, కీస, కొండిక-కొండొక, చిటిపొటి, చిన-చిన్న, చిని-చిన్ని, గోరంత, బుల్లి, రవంత-రవ్వంత, రోంత, వెడవెడ, సుంత ౧. కొంచెముకొంచెమునకు.—(అవ్య) అల్పశము. (తె.) చిలుప-చిలుప. కొద్దికొద్ది, పొటిపొటి, ముటిముటి,

స్వవశమగు. మి. అ. క్రి: (తె.) సముతుపడుట: చూ, లోబడు

స్వవశము. సం: వి. అ. న. తనవశము, వశము: చూ, స్వాధీనము.

స్వవాసిని. సం. వి. ఈ. (స్త్రీ) రూ. సువాసిని 1. పేరంటాలు: చూ, (స్త్రీ): 2. పుట్టినింటనుండెడి యాడుది: చూ, (స్త్రీ)

స్వవిరము. అం: చూ, సంచారి వర్ణగతాలంకారములు.

స్వస- సం; వి. ఋ. (స్త్రీ), తోడబుట్టినది: చూ, సహోదరి.

స్వసన్ముఖతలము. అం: చూ, హస్తప్రచారములు.

స్వస్తి. సం ఇ. (అవ్య); చూ, ఋభము.

స్వస్తికచ్ఛము. అం: చూ. సంయుతహస్తములు.

స్వస్తికము. సం. వి. అ. పుం. 1. తూర్పువాకిలిగల రాజగృహము: చూ, సదనము. 1; 2. చదుకము: చూ, స్మృతి. 1 (మార్గము. 1); 3. భుజబంధవిశేషము; 4. మంగళవస్తువు; 5 ముగ్ధ స్త్రీ హస్త విన్యాసవిశేషము; 6 పాము యొక్క పడగమీదివంపయిన మొనలుగల యర్ధచంద్రాకారపు నల్లని రేఖ; అం. 7. చూ, అసంయుతహస్తములు: 8 చూ, బహుప్రచారములు; 9: చూ.ఏకవింశతిస్థానకములు 10: చూ, సంయుతహస్తములు.

స్వస్తికరేచితము. అం; చూ, కరణములు.

స్వస్తికాసనము. అం: చూ, ఆసనములు. (ఆసనవిశేషము = చటువు.) తద్వి.—బ్రహ్మాసనము.

స్వస్తిముఖము. సం: వి. అ పుం. జాబు; చూ, లేఖ. 3.

స్వస్తిముఖుడు. సం; వి. అ. పుం. 1. బ్రాహ్మణుడు; అగ్నిభువు, అగ్నిముఖుడు, అగ్రజన్ముడు, అగ్రజుడు, అధర్యుడు, ఏకశుడు, కుతపుడు, ఘోషయత్నువు, చతుష్పధుడు, ద్విజన్ముడు, ద్విజాతి, ద్విజుడు, ధరామరుడు, బాడబుడు, బ్రహ్మ, బ్రాహ్మణుడు, భూదేవుడు భూసురుడు, వచత్నువు, విప్రుడు, శమిగర్భుడు, షట్కర్ముడు. (తె. ప):—ఇరుబుట్టువు, తొలుజాతివాడు, దుగపుట్టుక, నేలవేలుపు, పాఱుడు, వాఱువాడు, పుడమివేలుపు, బాపడు, బాపనయ్య, బాపనవాడు,బాపనుడు బొమ్మడు, మిన్కలచదువరి. తద్విశేషములు—— ౧.వేదాధ్యయన సంపన్నుడు:- వైదికుడు, గృహస్థుడు, శ్రోత్రియుడు, షట్కర్ముడు; ౨ భుజింపుచుండగాముందు లేచిపోయిన బ్రాహ్మణుడు:— బ్రహ్మఘ్నుడు: ౩. జాతిమాత్రోపజీవియైన బ్రాహ్మణుడు:—బ్రాహ్మణబ్రువుడు; ౪. విద్వాంసుడును సత్కర్మపరుడునైన వంశకర్తవలన బుట్టినవిప్రుడు:— బ్రాహ్మణాయనుడు; ౫: వ్రాత్యుడు; ౬. విష్ణుభక్తుడు:—వైష్ణవుడు: — (తె.) తిరుముడి; ౭. అధర్వణవేదము తెలిసిన బ్రాహ్మణుడు: —అధర్వణుడు; ౮. అనూచానుడు; ౯. రజస్వల కన్యను పెండ్లియాడిన బ్రాహ్మణుడు:—అపాంక్తేయుడు; ౧౦. కపట బాహ్మణుడు;—కంకుడు, కరటుడు; ౧౧. విప్రనామానుబంధము: — భట్టు, శర్మ. (తె.)—బొట్టి—బొట్టు; ౧౨. పూజ్యుడగు బ్రాహ్మణుడు:-(తె.)-అయగారు-అయ్యగారు- అయవారు.— అయ్యవారు; ౧౩. యజ్ఞార్హము లైన నియమములనడపు బ్రాహ్మణుడు:— (తె.) జిన్నిగట్టు; ౧౪: అంకతి, ఆహితాగ్ని. ౧౫: అస్వాధ్యాయుడు, నిరాకృతి; 2. 21. 2 బట్టువాడు: చూ, సూతుడు(నంది).

స్వస్త్రీసంగమము. అం: చూ, శకునరహితములు.

స్వస్థమగు. మి. అ. క్రి: (తె.) తేఱు, తేఱుకొను, రెక్కెను.

స్వస్థమగు. సం. విణ. నెమ్మదిగా నుండునది: (తె.) తిన్న, తిమ్మ, నిమ్మళము, వాసి. తద్వి.—౧. స్వస్థతకు-ప్రసాదము స్వాచ్ఛము, స్వాస్థ్యము. (తె.)-తిన్నన—తిమ్మన.

స్వస్త్రీయ. సం: వి. ఆ. (స్త్రీ) మేనగోడలు; చూ, స్నుష.

స్వస్రీయుడు. సం: వి. అ. పుం, 1. భాగినేయుడు. (తె.)-అల్లుడు, అల్లువాడు. మేనల్లుడు– మేనయల్లుడు, (చూ, మేన. (1).): తద్వి—౧. చెల్లెలికొడుకు: — కానిష్ఠినేయుడు; అల్లుడు-అల్లువాడు, తోబుట్టువుకొడుకు.— భాగినేయుడు. అల్లుడు, అల్లువాడు. ౨. కూంతుమగడు ఏకరాత్రుడు, జామాత, ౩. అల్లుడు, పెండ్లికొడుకు, పెళ్ళికొడుకు,

స్వస్వామిసంబంధము అం: చూ. సంబంధములు.

స్వా

స్వాంగుష్ఠ మపిచుబంత, మిక్షు దండమ యాచత. న్యా. తన, ప్రేలుకుడుచు కొనుచున్నవానిని జెఱకుముక్క నిమ్మని కోరెనట, "దిగంబరుని బట్ట డెమ్మని యాచించినట్లు" అనిఆంధ్రభాషీయము,

స్వాంతము. సం: వి. అ. న, 1. మనస్సు; చూ, హృదయము, 2; 2, బుజ్జగించుట: చూ, రూ- సాంత్వము, 3; 3. గుహ: చూ, రంధ్రము. 1.

స్వాగతము. సం: వి. అ. న. 1. కుశల ప్రశ్నము: కౌశలి; 2. సుఖముతోడిరాక; అం. 3; చూ, వృత్తము. 1. ("ర-న-భ-గగ, 7. యతి. 11 వ ఛందస్సు. ఉదా.—స్వాగతం బెసగు—శౌరికి నెంతే")

స్వాఘాటము. సం: వి. అ. పుం. బరివెంక* చూ, శాఘోట.

స్వాచ్ఛము. సం: వి. అ. న. స్వస్థత: చూ, స్వస్థము.

స్వాతంత్ర్యము. సం: వి. ఆ. న: చూ, స్వతంత్రము.

స్వాతి. సం: వి. ఇ. (స్త్రీ). 1. సంజ్ఞాదేవి: చూ, భార్య 1-ఓ. తద్వి.—యముని భార్యకు:-వరుణసుత; అం. 2. కరువలి రిక్క, స్వాతి: చూ, రిక్క 1. ౧౫.

స్వాత్త్వికము. అం; చూ, అభినయములు.

స్వాదనము. సం: వి. అ. వ: ద, పానము, పీతి, సరకము.

(తె.) ఆనిక, త్రాగుడు, త్రావుడు, తద్వి.—కల్లుత్రావుటకు: అనుతర్షణము— అనుతర్షము, సరకము. (అవ్య) కచ్చిత్ (తె.) కల్లుత్రాగుట. (చూ, సరకము.3).

స్వాదము. సం: వి. అ. పుం. 1: చూ, రుచి. 1; 2: రుచి చూచుట.

స్వాదితము. సం: విణ. పానముచేయఁబడినది: చూ, లీఢము.

స్వాదుకంటకము. సం: వి.అ పుం. 1. పల్లేరు*: కంటకిఫలము కంటఫలము, ఖురకము, ఖురము, పలంకష, వనశృంగాటము, శ్వదంష్ట్రి. (తె) పల్లెరు- పల్లేరు. తద్వి:—౧. పెద్దపల్లేరుకు—అశ్వదంష్ట్రి, ఇక్షుగంధ, ఖురాంగము, గోకంటకము, గోక్షురకము, గోక్షురము, గోఖురి, త్రికంటకము, మహాపలంకష. (తె.) ఏనుఁగుఁబల్లేరు, పెద్దపల్లేరు.*; 2. ములువెలఁగ*: చూ, వెలఁగ 1-ఙ.

స్వాదుధన్వీఁడు. సం; వి. న్. పుం. తియ్యవిల్తుకాఁడు: చూ, మన్మథుఁడు.

స్వాదుపుష్పము. సం: వి. అ. పుం. ఆరుదొండ*: చూ, రక్తఫల.

స్వాదుఫల. సం: వి. ఆ. స్త్రీ: ద్రాక్ష, కృష్ణగోస్తని, ప్రియాల, మధురస, మృద్వీక- మృద్వీక, స్వాదురస, స్వాద్వి. (తె.):—దాక-ద్రాక*. తద్వి.—చూ, అంగూరు; తద్వి—చూ, లికుచము. 2: ఓ. ఆరుదొండ*: చూ, రక్తఫల; 3. రేఁగు*; చూ, రేఁగు. 1; తద్వి—(౧) కానరేఁగునకు.—చూ, వికంకతము:

స్వాదుమజ్జాఫలము. సం: వి. అ. పుం. గోఁగు*: చూ, వర గోఁగు తద్వి.—౧. కొండగోఁగునకు.—రాజాహ్వాయము. (చూ, వరగోఁగు); ౨. గొనుగునకు—త్రసంసి.

స్వాదురస. సం: వి. అ. స్త్రీ: కబలి. కాయస్థ, కాక, కాకోలి, కృష్ణ, గౌడదేశిక, ఘృతమండ, మాంసి, వయస్థ, వాయసోలి, వీరవృక్షము. (తె) కారుకొట్టి, కారుకొల్లి (కారుగొలిముడి), తప్పెట, మాఁడె, మాడి. (అడవియులవ అని కొందఱు) *; 2. ద్రాక్ష*. చూ, స్వాదుఫల.

స్వాదువు. సం: వి. ఉ. న. 1. బెల్లము: చూ, శర్కర. 1; 2. స్వాదువనుగంధ ద్రవ్యము, గంధధూమజము: చూ, రాజార్హము. 2.-ఆం; విణ. 3. ఇంపయినది: చూ, హృద్యము; 4. గరగరికైనది; 5. తియ్యనిది: చూ, సురసము. 2.

స్వాదూదము. సం: వి. అ. పుం. మంచినీళ్లసముద్రము; చూ, సముద్రములు. ౭.

స్వాద్వి. సం: వి. ఈ. స్త్రీ. ద్రాక్ష*: చూ, స్వాదుఫల.1.

స్వాధిష్ఠానము. అం. (సాధిష్ఠానము) వెన్నెముకయందలి షట్చక్రములలో నొకటి: చూ, చక్రములు (షట్చక్రములు.)

స్వాధీనత. సం: వి. అ. న. వశము: చూ, స్వాధీనము.

స్వాధీనపతిక. అం. స్వాధీనుఁడైన పెనిమిటిగల నాయిక:చూ, నాయికలు.

స్వాధీనపతికా. వా. వి: చూ, ఖండగుత్త.

స్వాధీనము. సం: వి. అ. పుం. అధీనము, ఆధీన్యము. ఆయత్తము-ఆయత్తి, గృహ్యాకము. గృహ్యము, ఛందము, ప్రత్యయము; వశము, స్వవశము, స్వాధీనత. (వి. విణ)

వశ. (తె.)—అంకీయ—అంకె, అగపాటు, అగ్గపాటు, అగబాటు, అగ్గము, ఇల్లెడ, ఒళపు; కైవసము, చేవలఁతి, జోక, దక్కోలు, పాలు, మస్తరు, లొక్కు, లోఁకువ, లోను, వలఁతి, వసము, వెరవు-వెరుపు. తద్వి— ౧. ఒకరికిలోఁబడినది (స్వతంత్రముకానిది): — ౨. అవగ్రహము, అస్వతంత్రము, గృహ్యాకము; గృహ్యము, పరవశము, పరాధీనము.

స్వాధీనముచేయు. మి. స. క్రి: చూ, వశపఱచు.

స్వాధీనుఁడు. సం. విణ. తనకు లోఁకువైనవాఁడు: వశి.

స్వాధ్యాయము. సం: వి. అ. పుం. 1. వేదాధ్యయనము: అధీతి అధ్యయనము, ఉపక్రమము; జపము; 2. ఆమ్నాయము: చూ, వేదము, 3 జపము: అకురము, జపము. (జాపము) తపము-తపస్సు, మంత్రావృత్తి (తె.) కాఁక-క్రాఁక, తపము అం. 4: వాచికము, ఉపాంశువు, మానసికము. (3).

స్వాధ్యాయి. సం: వి న్. పుం. 1. వేదాధ్యయనముచేయువాఁడు: అధ్యాపకుఁడు, ఉపాధ్యాయుఁడు, గణి, గురువు, తద్వి:—ఛాందసుఁడు, వైదికుఁడు, శ్రోత్రియుఁడు; (చూ, స్వస్తిముఖుఁడు. 1.) 2. పట్టణమునందలి వర్తకుఁడు: చూ, సార్థవాహుఁడు.

స్వానము. సం: వి. అ. పుం. రూ—స్వనము, ధ్వని, త్రోఁత: చూ, స్వరము. 2,

స్వాపతేయము. సం: వి. అ. న. ధనము: చూ, హిరణ్యము.3.

స్వాపనము. సం: వి. అం. పుం: చూ, రూ- స్వప్నము. 1-2.

స్వాపము. సం: వి. అ. పుం. 1. నిద్ర: చూ, స్వప్నము 2. తద్వి.- ౧. కలక: చూ, స్వప్నము.1; 2. శయనము: చూ. శయ్య,1; ౩: అచిత్తి, ఆవివేచన-ఆవివేచనము అజ్ఞత, అజ్ఞత్వము. అజ్ఞానము, అవిద్య, అవివేకము, అహమ్మతి. జిడము, జిలము, సర్గము. (తె.) ఎడ్డెతనము, ఎఱుంగమి, కాఱు: తెలివిలేనితనము. నేరమి, పిస, పిసి, మఱుకువ, మఱుపు, వెడఁగు, వెఱ్ఱి; 4. తిమ్మిరి; ఉన్మాదము, తిమిరము తిమ్మిరము. సుప్తి. (తె)-తిమిరి--తిమ్మిరి-తిమురు, భ్రమ:

స్వాభావికము. సం: విణ. స్వభావముచేఁతఁ గలిగినది. నైజము: చూ. స్వభావము.

స్వాభావికాత్ కృత్రిమమన్య దేవ, న్యా, స్వాభావికము, స్వాభావికమే; కృత్రిమము, కృత్రిమమే.

స్వాభావికి. ఆం: చూ, నాసికాక్రియలు.

స్వామి. సం. వి. న్. పుం. 1=సామి. ఒడయఁడు (చూ. రాజు. 1-2-3): అధిపతి- అధిపుఁడు, అధిభువు, అధీశుఁడు అధీశ్వరుఁడు, అర్యుఁడు, అలి, ఇనుఁడు. ఈశితుఁడు, ఈశుఁడు, ఈశ్వరుఁడు, ఉదాస్థితుఁడు, కలిమాలకుఁడు; కాంతుఁడు, నాథుఁడు, నాయకుఁడు, నేత, నేత్రుఁడు, పతి పరిపాలకుఁడు, పరివృఢుఁడు-పరీవృఢుఁడు, లక్ష్మీపతి, వరుఁడు, వల్లభుఁడు, ప్రభువు, విభుఁడు. (తె. ప):—ఎకీమీఁడు. ఏలిక, ఏలినవాఁడు ఒడయఁడు-ఒడయుఁడు, గమికాఁడు, జియ్య, ధాకురు, తీరుపరి,—తీర్సరి, దణి-దణియ-దణె, దేవర, దొర. నాయకుఁడు,—నాయఁడు, పబువు, మగఁడు, మనెదాఢి, మన్నియ—మన్నె— మన్నియఁడు—

మన్నీఁడు–మన్నెఁడు, మన్నుఱేఁడు, మన్నెకాఁడు, మన్నెవాఁడు, మానిసిఱేఁడు, మేటి, రా–రాజు, రాయఁడు-ఱేఁడు, రావు, సర్కారు, సామి, సాయిబు–సాహెబు–సాహేబు. తద్వి.—ఁ. పన్నిద్దఱు బంటుల కధిపతికి—నాయకుఁడు; ౨, గొప్ప ప్రభువునకు.—అధీశుఁడు, అధీశ్వరుఁడు, మహేశ్వరుఁడు; 3. గృహస్థునకు—వాస్తవ్యుఁడు; చూ, యజమానుఁడు. 1. 2. కుమారస్వామిః చూ, స్కందుఁడు; విణ, 3. న్యాయాధికారిః అక్షదర్శకుఁడు, అక్షదృక్కు, అక్షపటలుఁడు, అతిమాత్రకుఁడు, అధికారి, అధికుఁడు, అధికృతుఁడు, అధ్యక్షుఁడు, అభిజాతుఁడు, ఉద్భటుఁడు, నైయాయికుఁడు, న్యాయాధిపతి, న్యాయాధికారి, యజమానుఁడు, వ్యవహార్త, సభికుఁడు, స్థేయుఁడు. (తె. ప.)-తగవరి (తగువరి), తీరుపరి-తీర్పరి, పెడనెల. తద్విః—ఁ. అధికుఁడుఅనుటకుః-(తె.)—మిండఁడు-మిండగాఁడు-మిండగీఁడు, మిక్కిలివాఁడుః ౨ మహాంతుక్రింది యధికారిః—స్థానికుఁడు. (తె.)— పారుపత్తెకాఁడు, పారుపత్తెదారు, మణివకాఁడు, మనియకాఁడు; ఒ. నియమించెడియధికారికి–: కోలుకాఁడు; ళ. జూదమందలి న్యాయాన్యాయములను పరిష్కరించువాఁడుః-అక్షదర్శకుఁడు, అక్షదృక్కు; 3. ఒకగ్రామమున కధికారిః- స్థాయకుఁడుః అం. 4: చూ, రాజ్యాంగములు (చూ, అంగము. 3.)

స్వామిని, సం. వి. ఈ స్త్రీ. = సాని. పట్టపుదేవి. రాజుభార్య (అనికొందఱు): దేవి, ప్రభ్వాణి, మహిషి, రాజ్ఞి (తె.)–ఏలికసాని, ఒడయురాలు, దేవెరి—దేవేరి, దొరసాని, పట్టపుదేవి, రాణి, సాని.

స్వామిపాల వివాదము, అం: చూ, వ్యవహారపదములు.

స్వామిభృత్యన్యాయము, అం: చూ, వివాదములు,

స్వామ్యము, సం. వి. అ. న. సొంతము: చూ, స్వతంత్రము.

స్వామ్యములు, అం: దాన, వినమయ, జల, తరు, పాషాణ, నిధి, నిక్షేపములు. (7.)

స్వాయంభువమనువు, అం: చూ, మనువులు.

స్వాయంభువము, అం: చూ, ఆగమములు (చూ, ఉపవిద్యలు. 11-ఁ)

స్వారాజ్యము, సం. వి. అ. న. 1. స్వర్గలోకపు దొరతనము. తద్విః-ఁ. ఆధిపత్యము, ప్రభుత్వము, ప్రాభవము, మహత్తు, మహోదయము, రాజ్యము, వశము, వాల్లభ్యము, శృంగము. (తె.)—అడదడి, దొరతనము, నాయంకరము.

స్వారాట్టు, సం. వి. జ్ఞ. పుం. స్వర్గలోకాధిపతి, ఇంద్రుఁడు: చూ, సహస్రాక్షుఁడు.

స్వారి, దే. వి. రూ-సికారు; చూ, సంచారము. ఁ.

స్వారోచిషమనువు, అం: చూ, మనువులు.

స్వార్థము, వా. వి. ఏధాతువునకేది నిశ్చితమైన యర్థమో యదిస్వార్థము. వర్తమాన, భూత, భవిష్య, తద్ధర్మములని స్వార్థమున నాలుగుకాలములు కలవు.)

స్వాశ్రితావనసమో నహిధర్మఃః, లో. ఆశ్రితుల రక్షించుటలో సమమగుధర్మము లేదుకదాఃఁఉదా:- తత్త్వజ్ఞు లెప్పుడును హింసతుంగడుదవ్వుగఁ జరియించుచుందురు. "స్వాశ్రితావన సమోనహిధర్మఃఁ"యనివేదము (నీతిచంద్రిక-విగ్రహము.)

స్వాస్థ్యము, సం.వి.అ.న. ప్రసాదము, స్వస్థతః చూ, స్వస్థము.

స్వాహా, సం. వి. ఆ. స్త్రీ. 1. అగ్నాయి, అగ్నిభార్యః చూ, భార్య. 1-౨; 2. బుద్ధునిభార్యః చూ, భార్య. 1-ళ. అం. 3: చూ. దిక్పాలకుల భార్యలు.

స్వి

స్విత్రము, సం. వి. అ. న. పులుముః చూ, సితము. 1—ఃఁ.

స్విన్నము, సం. విణ. స్వేదముతోఁగూడినది.

స్విష్టకృత్తు, అంః చూ, రిహీనతానములు (చూ, తానములు.)

స్విస్తికము, అంః చూ, ప్రచారములు.

స్వీ

స్వీకరించు, సం. స. క్రి. 1. అంగీకరించుః చూ, సమ్మతించు; 2. పుచ్చుకొనుః అనుగ్రహించు, అంగీకరించు, గ్రహించు. గ్రహియించు, పరిగ్రహించు, సంగ్రహించు. (తె,)—అందు, అందికొను, అందుకొను, అంకించు, అప్పించు, అలము, ఇఱుకుకొను, ఎత్తు, కముచు, కయికొను-కైకొను, కొను, క్రోలు, చేకొను, చేపట్టు, తొడుకు, పట్టు, పుచ్చు, పుచ్చుకొను, పుడుకు—పుణుకు, సందుకొను. తద్విః—రాఁబట్టు, సమకట్టు, సేకరించు; 3. అవధరించు, ధరించు, వహించు. (తె.)-అంకించు, అలవరించు-అల్వరించు, ఆఁగు, ఆదుకొను, ఆను, ఆనుకొను, ఉంచికొను-ఉంచుకొను, చాతు, తలకొను, తాలుచు-తాల్చు, నుసలు, పరిధవించు, పాటించు, వూను-ఊను, పెట్టు, పెట్టుకొను, మోచు, సంతరించు, సమకొల్పు, సవరించు, హవణించు. తద్విః-శిరసావహించు.

స్వీకర్త, సం. విణ. (ఋుః ఈ. ఋు.)స్వీకరించువాఁడు. వహి.

స్వీకారము, సం. వి. అ. పుం. అంగీకారముః చూ, సమ్మతి. 1; విణ. 2. = సేకరముః అంగీకారము, అంగీకృతి, అభినివేశము, అభ్యుపగమము, అభ్యుపపత్తి, ఆగ్రహము, ఆదానము, గ్రహణము, గ్రహము—గ్రాహము, పరిగ్రహణము, పరిగ్రహము, పురస్కారము, ప్రతిగ్రహము, సంగ్రహము. (అవ్య) ఆజ్ఞ. (తె.)—ఎత్తు, కయికోలు—కైకోలు, చేయి, పట్టు-పట్టుట-పట్టుడు, పట్టుదల, పుచ్చికోలు-పుచ్చుకోలు, సేకరము. తద్విః–ఁ. (తె.)- చూ, లాగు. 1: ౨. ముక్తపరునకుః–చూ, సంగ్రహము. 2.

స్వీకృతము, సం.విణ.1.అంగీకరింపఁబడినదిః(చూ,సమ్మతి.1)ః

అంగీకృతము, అనుమతము, అభిపన్నము, అభిమతము, ఆశ్రుతము, ఉపగతము, ఉపశ్రుతము, ఉరరీకృతము—ఉరీకృతము-ఊరీకృతము, ప్రతిజ్ఞాతము, మతము, విదితము, సంగీర్ణము, సంశ్రుతము, సమాహితము, సమ్మతము. (తె.)— ఒడఁబాటు; 2. గృహీతము, పరిగృహీతము.

తద్వి:-ఁ. పుచ్చుకొనఁ దగినది:—అక్తము, అభ్యస్తము, ఉపస్థితము, గ్రాహ్యము, పరిగ్రాహ్యము; ఎ. సంగ్రహింపఁబడినది:— అంతర్ధానము, ఆచితము; ఙ. అంగీకరించుచున్నది: అంగీకుర్వాణము; ఙ అంగీకరింపఁబడుచున్నది: అంగీక్రియమాణము.

స్వీకృతుఁడు, సం. విణ. పుచ్చుకొన్నవాఁడు;ప్రతిగృహీతుఁడు.

తద్వి:-పుచ్చుకొనువాఁడు (గ్రహించువాఁడు):— గ్రహీత, గాయకుఁడు, గ్రహయాళువు, గ్రహిఁకుఁడు, గ్రాహకుఁడు, గృహయాలువు, గృహీత.

స్వీయ, అం. 1. పతియందుమాత్రము అనురాగముగలనాయిక; వాణిని (చూ, నాయికలు.) [(1.) "వివిధ శృంగార రమణీయలైన రమణీమణులు:— ఁ స్వీయ, ఎ పరకీయ, ఇసామాన్యలను ముత్తెఱంగులు. ఁస్వీయ, వివాహమాడినది ఇదే ముగ్ధ, మధ్య, ప్రగల్భయను భేదములుగలది (ఁ) ముగ్ధాభేదంబులు:-అజ్ఞాతయౌవన ఁ, జ్ఞాతయౌవన ఁ, నవోఢ ఁ, విస్రబ్ధ నవోఢ ఁ=ఴ. ఇది వంద్రెండేండ్ల వయసుగలిగి యౌవనోదయ మందుచున్నది: (ఎ) మధ్యా భేదంబులు:— మధ్యధీర ఁ, మధ్యాధీర ఁ, మధ్యధీరాధీర ఁ, మధ్యధీరా జ్యేష్ఠ కనిష్ఠ ఁ, మధ్యాధీరా జ్యేష్ఠ కనిష్ఠ ఁ, మధ్యధీరాధీరా జ్యేష్ఠకనిష్ఠ ఁ=ఒ. ఇది పదుమూఁడేండ్లు మొదలు పదునెనిమిదేండ్ల దనుక వయసుగల్గి యౌవనోదయమైనది. ఇది పతి యన్యసతీసక్తుఁడైనను గోపింపక తన పాతివ్రత్యభావము తప్పక యుండును; (ఇ) ప్రగల్భ భేదంబులు:-ప్రగల్భధీర ఁ, ప్రగల్భాధీర ఁ, ప్రగల్భధీరాధీర ఁ, ప్రగల్భధీరా జ్యేష్ఠకనిష్ఠ ఁ, ప్రగల్భాధీరా జ్యేష్ఠకనిష్ఠ ఁ, ప్రగల్భాధీరాధీరా జ్యేష్ఠకనిష్ఠ ఁ, సురత ప్రియ ఁ, సురతానందమోహిత ఁ=ఴ, ఇది పదునెనిమిదేండ్లకు మించిన వయసుగలిగి సంపూర్ణ యౌవనముచే వెలయునది. దీనికి రతి కళాజ్ఞానము మెండు. వీని విభాగక్రమము:—అజ్ఞాతయౌవన=తనకు యౌవన ప్రాదుర్భావమైనదని తెలియకుండునది; జ్ఞాతయౌవన=తనకు యౌవన ప్రాదుర్భావమైనదని తెలియునది; నవోఢ = లజ్జాభయపరాధీన రతిగలది; విస్రబ్ధనవోఢ=కొంత రతి పరిచయము గలది; మధ్యధీర=అన్య స్త్రీ సంభోగమువలన పతియందు వ్యంగ్యముగా కోపప్రకాశము చేయునది; మధ్యాధీర=అన్యస్త్రీ సంభోగమువలన పతియం దవ్యంగ్యముగా పరుష వాక్యములు పలుకునది; మధ్యధీరాధీర = అన్యస్త్రీ సంభోగమువలన పతియందు వ్యంగ్య వచనంబు చేయుచు వెంటనే అవ్యంగ్యమైన కోపచేష్టగలది; జ్యేష్ఠకనిష్ఠ = ఇద్దఱి భార్యలయందు పడఁతికిఁగల యధిక న్యూన స్నేహమువలన నేర్పడునది. అట్టి సమయములో తన యందుఁగల న్యూన స్నేహంబునెఱిఁగిపతియందుకోపప్రకాశముచేయుటలోపైనఁ జూపిన ధీరాధీరాది లక్షణంబులుగల యది; ప్రగల్భధీర = అన్యస్త్రీ సంభోగముచేసివచ్చిన పతియందు రత్యుదాసీన భావముగలది; ప్రగల్భాధీర=అన్యస్త్రీ సంభోగముచేసి వచ్చిన పతియందు తర్జనతాడనాదులు చేయునది; ప్రగల్భ ధీరాధీర = అన్యస్త్రీ సంభోగముచేసి వచ్చిన పతియందు రత్యుదాసీన భావము గలిగి తర్జనాదులు చేయునది. జ్యేష్ఠ కనిష్ఠాది భేదంబులుప్రగల్భకుంగలవు తనయందుండు న్యూన స్నేహము నెఱిఁగి పతియందు కోపప్రకాశము చేయుటలో ప్రగల్భకుఁ జెప్పియుండు ధీరాధీరాది లక్షణంబులు గలయది"; (2): చూ, పరకీయ. ("ఇందనేక భేదంబు లుండినను ప్రాచీనోక్తంబులై ప్రసిద్ధములైన కొన్ని భేదంబులుగలవు. అవేవన:— ఁ. గుప్త:— జారసురతమును గోపనము చేయునది. ఇది త్రివిధము:— (ఁ) వృత్త సురతగోపన=జరిగినజారసురతమును గోపనముచేయునది. (ఎ) వర్తిష్యమాణ సురతగోపన=జరుగఁబోవు జారసురతమును గోపనము చేయునది. (ఇ) వృత్తవర్తిష్యమాణ సురతగోపన = జరిగిన జారసురతమును జరుఁగఁబోవు జారసురతమును గోపనము చేయునది. ఎ. విదిగ్ధ=తన మనోభిప్రాయము నితరులకుఁ దెలియకుండఁగ జారునికి మాత్రముఁ దెలుపునది ఇది ద్వివిధము(ఁ) వాగ్విదగ్ధ=వాక్చాతుర్యముచేఁ దెలుపునది; (ఎ) క్రియావిదగ్ధ=క్రియలచేతఁ దెలుపునది; ఇ. లక్షిత=కొంత బయలుపడిన జారసురత వ్యాపారము గలది; ఈ. కులట=బహుపురుషానురాగము గలది; ఉ. అనుశాయన=సంకేతస్థానా సందర్భమును చింతించునది. ఇందులో 3 భేదములు:—(ఁ) వర్తమాన సంకేతస్థలాసందర్భమును చింతించునది. (ఎ) భావిస్థాన సంకేతస్థలా సందర్భమును చింతించునది. (ఇ) పతిప్రాప్తమైన సంకేతస్థలమును అసందర్భముచేత పొందఁజాలక చింతించునది; ఊ. ముదిత=తనకు సమయము దొరికినదని జారునికిఁ దెలుపుటకు సంతోషించునది; ఋ. సాహసిక=పతి సమీపములో నుండఁగా పతిని వంచించి జారునితో రతి సల్పునది; ౠ. ప్రతిభాచతుర=తన అంకు తనము కొంత బయలుపడినను సమయోచితముగా తెలియరాకుండఁగ 'కలఁగని మేలుకొంటిని' అని బొంకువలె బొంకునది; ఌ. అపలాపచతుర = తన జారత్వమును అపలపించిరోదనముచేసి తనయందుపతికికనికరముపుట్టించునది"; (3): చూ, సామాన్య. 1. సామాన్య=ద్రవ్య నిమిత్తంబుగ సకల పురుషులయం దనురాగము గలది. ఇది ఁ. జాతి సామాన్య, ఎ. అగంతుక సామాన్య, ఇ. గూఢ సామాన్య అని త్రివిధము. ఁ. జాతి సామాన్య=అవివాహితురాలుగాక తన జాతిరీత్యా పైన జెప్పిన లక్షణంబులు గల యది; ఎ. అగంతుక సామాన్య=వివాహితయై వెనుక పతిని విడిచి విచ్చలవిడిగా పైనఁ జెప్పినప్రకారము వర్తించునది;

౩. గూఢ సామాన్య = వివాహితురాలై గాని కాకగాని పతి గతించిన వెనుకగాని యిఁటివారి అనుమతిమీఁద వైఁజెప్పిన లక్షిణ ప్రకారము గూఢముగా సంచరించి ద్రవ్యమును సంపాదించి పోషకులకుఁ దెచ్చియిచ్చునది. ఈ గూఢ సామాన్యను ప్రాచీను లంగీకరింపలేదు గాని మను ధర్మ శాస్త్రములో ఈ స్త్రీయొక్క రతిని పురుషునికి వ్యభిచార దోషజనకముగాఁ జెప్పలేదు. కాన నిది సామాన్యలో నంత ర్భావముగాఁ జెప్పఁబడియె. (చూ, నాయికలు మరియు నాయికలలో; ౯. తమోభిసారిక = చీఁకటిలో ప్రియునిఁ గూర్చి పోవునది. ఇట్లనేక భేదంబు లూహ్యంబులు. మఱియు నాధునికు లేర్పఱచిన నాయికలు. ౧. ప్రవత్స్యత్పతిక, ౨. ప్రవసత్పతిక, ౩. సమాగమిష్యత్పతిక, ౪. సమాగచ్ఛత్పతిక అని నల్వురు గలరు. (౧) ప్రవత్స్యత్పతిక = ప్రియుఁడూరికిఁ బోవుచున్నాఁడని భావి విరహమునుగూర్చి దుఃఖించునది; (౨) ప్రవసత్పతిక = దేశాంతరముఁ బోయెడు ప్రియునింజూచి భావి విరహమును గుఱించి దుఃఖించునది; (౩) సమాగమిష్యత్పతిక = ప్రియుఁడు దేశాంతరమునుండి రాఁబోవునని సంతోషించునది; (౪) సమాగచ్ఛత్పతిక = ప్రియుఁడు దేశాంతరమునుండి వచ్చుచుండఁగా చూచి సంతోషించు నది. ఈ నాయికల ప్రసిద్ధ లక్షిణములతో ఈ అవాంతర భేదములు చేరియుండునని చూచుకొని వాటివాటియొక్క, అవాంతర భేదముల నిరూఢిచేసి నామ నిర్దేశము చేసికొనవలయును"] 2: చూ, మానవతి. 3 ["(౧) మానవతి = ప్రియుని యందన్యస్త్రీ ప్రయుక్తముగాఁ గోపించుటయును దానికిఁ బ్రియుఁడుచేయు మనశ్శాంతియును బట్టి చేయునది. ఇది లఘుమాన, మధ్యమాన, గురుమాన అని త్రివిధము. (౨) తృప్త, అతృప్త, తృప్తాతృప్త అని ముగ్గురు నాయికలు గలరు; (౩) మఱియు గర్వితలలో అయిదు భేదంబులు:—సౌందర్య గర్విత, ప్రేమ గర్విత, విద్యా గర్విత, యౌవన గర్విత, కుల గర్విత; (౪) అన్యా సంభోగదుఃఖిత; (౫) ఉత్తమ, మధ్యమ, అధమ; (౬) పద్మిని, చిత్తిని, శంఖిని, హస్తిని (చూ, స్త్రీ). ఇత్యాది. గ్రంథ విస్తర భీతిచే నీ విషయమింతటితో ముగింపఁబడియె"]

స్వీయము, సం. విణ. తనది: చూ, స్వతంత్రము.

స్వేచ్ఛామృత్యువు, సం. వి. ఉ పుం. భీష్ముఁడు: చూ, శాంతనవుఁడు.

స్వేదజము. సం.విణ.చెమటవలనఁబుట్టినది (పురుగులోనగునది).

స్వేదజములు, అం: చూ, సృష్టిభేదములు.

స్వేదని, సం. వి. ఈ స్త్రీ. పెనము: చూ, పాత్రము. 6-౩౮.

స్వేదము, సం.వి.అ.పుం. 1. చెమట: ఘర్మము, తనురసము, నిదాఘము, పీనము, ప్రస్రవణము, విపాకము, శ్రమము. (తె.)—చెమట-చెమ్మట, చెమర-చెమరు. తద్విశేషములు-కొంచు. ముఖికి చెమట; 2, చెమట పోయుట; అం. 3: చూ, సాత్వి(త్వి)క భావములు.

స్వై

స్వైరి. సం. విణ. చూ, స్వతంత్రుఁడు.

స్వైరిణి, సం. వి. ఈ. స్త్రీ. అంకులాఁడి: అర్జుని—ఆర్జుని, అవినీత. అసతి, ఇత్వరి ఈత్వరి, ఋషభి-వృషభి, కర్షణి-కషణి, కలతూలిక, కులట, చర్షణి, చిన్న, జార, జారిణి, డింబిక, త్రవ, దిక్కారిణి, ధర్షణి, ధృష్టలంజి, నిశాచరి, పాంశుల-పాంసుల, పుంశ్చలి, బంధకి,ముక్త, లంజ-లంజిక, వంద, వాంఛిని, విటి, శుండ. (తె.ప.)—అంటిగది, అంటుకత్తియ (అంటుకత్తె), ఆసగలది, గుడిసెవాటు, చెడిప చెడిపె, చెడ్డతొయ్యలి, జఱభి, తిరుగుఁబోతు, ననుపుకత్తె, నసగూటి, బజాటి—బాజాటి, బసవి.బసివి, మిండకోర—మిండలకోర—మిండలకోరి, మిండత, ముండ, రంకుటాలు — అంకుటాలు — రంకులాఁడి, అంకులాఁడి, అంకుఁబోతు, రంకెత—అంకెత బాఁగ, అండ, లంక, లంజి—లంజియ—లంజె, లంబిడి—లంబ్డి—లమ్మిడి—లమ్డి, వాడవదినె, విటకత్తె,విటుకులాఁడి, వెలిచవుల్‌గన్నతొయ్యలి, వెలిచొరవరి, వెల్లాటకత్తియ—వెల్లాటకత్తె, వేడుకకత్తియ—వేడుకకత్తె, సొగసుకత్తె. తద్వి.—౧. శవదాసియై వ్యభిచరించుస్త్రీ:—బసవి—బసివి.

స్వైరిత, సం. వి. ఆ. స్త్రీ యథేచ్ఛత: చూ; స్వేచ్ఛ.

స్వైరుఁడు. సం: విణ. స్వైరి: చూ, స్వతంత్రుఁడు; 2: చూ, సోమరి.

హ

హ. ఒకయక్షరము. సం: అవ్య. 1. పాదపూరణమందువచ్చెడి ప్రత్యయము. "రామం 'హ' ప్రాహాలఙ్మణ:" 'తు-హి-చ—స్మ—హ—వై.' ఈఆలును పాదపూరణమందు వర్తించును; 2. పూజ: (చూ, సపర్య); 3. పరిణామము: చూ, వికారము. 1; 4, నింద: చూ, నెగ్గింపు; అం. 5: చూ,

కంత్యములు; 6: చూ, తాలవ్యములు, 7: చూ, ఊష్మములు.

హాంకరించు. వై. అ. క్రి=అహంకార: ఎగసిపడు,గరివించు, గరువపడు, తరితీపునేయు, తిమురు, తెగటు, త్రుళ్లియాడు, త్రుళ్ళు, నిక్కు-. నిట్టనీలుఁగు, పొంగు, మురియు, మెక మెకపడు, రేఁగు, విక్కు-, విఱియఁబడు. విఱుగఁబడు, వేఁచు. (సం: ప) అహంకరించు, అహమించు. ఆటోపించు, ఉత్సేకించు, గర్వించు, దర్పించు, తద్వి.—సుమాళించు: చూ, మబ్బుకొను,

హాంకారము. వై. వి. అహంకారి. గర్వము: అదటు, అసము, ఆము, ఉదుటు, ఎగపు, ఎగసిపాటు ఏతు, ఏపు ఒయారము ఒయ్యారము, కండకావరము. కచ్చు, క్రొవ్వు, గబ్బు, గరువము, గరువతనము, గెబ్బు గోరింపు, డంబు. డబడబ, తరితీపు, తిమురు, తెగటు, తెగనీలుఁగుట, త్రుక్కు-, త్రుళ్ళింత, త్రుళ్లు, దిమాకు (ధిమాకు), దుడుకు, నిక్కు-, నీటు, నెగపు, పించము, పిలుకు, పీఁచము: పురి, పొంగు, పొగరు, పొనరు, పోతరము, ప్రల్లఁదనము, ప్రల్లదము, బడాయి, బింకము—బింకెము, బిగి, బిగువు, బిట్ట—బిట్టు, బీరము. బెట్టిదము, బెట్టు, బెట్టుసరి—బెట్టుసరి, మదము, మల్లరము, మిట్టిపాటు; మిడి, మిడిమేలము, మిడిసిపాటు, మురి. మురిపము-మురిపెము, మురువు, ముఱుకము, మెక మెకపాటు,రాలిపాటు,విరగఁబాటు-విఱుగఁబాటు,వీఁక,వీఁకు. (సం:ప.) అంతుకము, అభిమానము, అవలేపము, అవశ్యాయము,అవష్టంభనము,అవష్టంభము,అహంకారము, అహంకృతి, అహంక్రియ, అహంత, అహంభావము, ఆటోపము, ఆరంభము, ఉచ్చట, ఉత్సవము,ఉత్సేకము, ఉద్ధతి, ఉద్ధృతి, ఉద్వృత్తి, ఊష్మము, కూర్చము, క్షేపము, ఖరువు, గండము, గంధము, గర్వము. గుహ్యము, చిత్తోన్నతి, ఈ, టంకము, దండము, దర్పము, ధ్వజము, నాసీరము, మదము మానము. విస్మయము, స్మయము. తద్వి,—౧.గర్వభేదము (సం:) జాలిక: ౨. విద్యాగర్వము:—(సం) ఇరౌద్ధత్యము; ౩. అధికగర్వము:—ఉక్కురోసము, తెగనీలుఁగుట; ౪. నడచుటయందలినిక్కు-:—టీకు, టీని; ౫.అహంపూర్వికా, అహమహమిక, (మి) తండోపతండము, (తె:) ఆము: ౬. అహోపురిషిక—ఆహోపురుషిక, అహోపౌరిషిక-అహోపౌరుషిక—ఆహోపౌరుషిక.

హాంక్షిము: అం; చూ, చక్రములు,

హాంగామా. వా. వి. 1. కొంతకాలముఉండు; 2. ఒకవిధమగు అధికారము; 3. నిగహా.

హాంగామీ. వా. వి. పెత్తనదారీ.

హాంగు. వా. వి. 1. అలంకరించిన అలంకారము; రూ, అంగు, ముస్తాబు; 2. రీతి; చూ, విధము. 1; 3. వస్తుసంగ్రహము: రూ-అంగు.

హాంజిక. సం: వి. ఆ. స్త్రీ. (హాఙ్జికా = రోగమును బోఁగొట్టునది): రూ—భంజిక, అంగారవల్లి-అంగారవల్లిక-అఙ్గారవల్లి కంజిక, కతి, కాలింది—కాళింది, కాసజత్తు, కృష్ణబర్బరకము ఖరశాకము, గంధపత్రము, గరఘ్నము, గర్భశాఖ—గర్భశాఖము—గర్భశాఖి. పద్మ, బర్బరము (బర్బరకము), బాలేయశాకము. బ్రాహ్మణయష్టిక (బ్రహ్మయష్టి),(బ్రాహ్మణీ), బ్రాహ్మి, భార్జి, వందకము, వర్ధనము, శాకము. (తె.) ఎరువంటి, గంటుబారంగి, చిఱుతేఁకు. పంజియ—పంజె, బారంగి*. (తద్వి.—౧; చూ, శాకోటము. ౧-౨-౩-౪): ౨. తేఁకుకు.—క్రకచపత్రము. సోమవల్కము. (తె.) తేఁకు—తేఁకు, త్రోటి*.

హాంజి. వై. వి. రూ-అంజి-హజ్జి, పాదము: రూ-చూ, హజ్జి.

హాండ. సం: వి ఆ. స్త్రీ. రూ—హాండా—హాండీ = అండా—అండి—అండీ, పెడల్పునోరుగల పెద్దలోహ (మట్టి) పాత్రము: చూ, పాత్రము. 6—౧,

హాండా. సం; వి. అ. స్త్రీ.—వై.—

హాండి(డీ). సం వి. ఈ. స్త్రీ.—వై.—

హాండె, సం: అవ్య. (సంబోధనార్థకమైన అవ్యయము) నీచురాలిని పిలుచుటయందువర్తించును.

హాంత. సం: విణ. చూ, హింసకుఁడు.

హాంవీరుఁడు. సం. వి. అ. పుం. 1. క్షత్రియుఁడు: చూ, రాట్, ౧ తద్వి.—శరీరముదాఁచనిబంటునకు-సూత్తానుఁడు; విణ. 2. శూరుఁడు: అగ్రయోధి, ఊర్ధరుఁడు, కలి, గండీరుఁడు, గండుఁడు, చండుఁడు. ణ. దమనుఁడు, యోధ, యోధవరుఁడు, యోధుఁడు, యోద్ధ, విక్రాంతుఁడు. వియాతుఁడు, వీరుఁడు, శూరుఁడు. (తె. ప) అంకకాఁడు, ఉక్కడీఁడు, ఉక్కరి, ఉక్కుతునియ, ఎక్కటి, కట్టుపకాసి, గండఁడు, గడుసరి. చాలుమానిసి, చుఱుకరి, చుఱుకటీఁడు, జెట్టి, తెంపరి, దునీఁడు—దునీదారు—దునెదారి—దునేదారి, దుముదారి, దొర, నెఱసరి, పాలసుఁడు, పోటరి, పోటుకాఁడు, పోటుబంటు, పోటుమగఁడు, పోటుమానిసి, బంటు, మగఁడు, మగవాఁడు, మననరి, మాసటి – మాసటీఁడు,—మాస్టీఁడు, మిడిమాసి, మొక్కలి-మొక్కలీఁడు-మొక్కలుఁడు. మొనకాఁడు, మొనసరి, నజీరు-వజీరు—వజీరుఁడు-వజ్జీరుఁడు-వజ్రీఁడు, వటారి-వఠారి, వడికాఁడు: వడిగలవాఁడు, వడివాఁడు, వాఁడిగలాఁడు, వాఁడిమగఁడు, వాలుమగఁడు, సరదారు, సరిమిడిమానిసి. సిపాయి, హంవీరుఁడు. తద్వి.—౧. నీటిశూరుఁడు:—కశూరుఁడు; ౨. శూరులకెల్ల శూరుఁడు:—(తె) గండరగండఁడు; ౩: మహారథుఁడు, మానిసి: చూ, భటుఁడు. 1; ౪: చూ, సమరథుఁడు; ౫: చూ, సాహసిరుఁడు, ౬. రథికచతుష్టయము: అతిరథ, మహారథ, సమరథ, అర్ధరథులు (4); ౭. చూ, దిట్టఁడు; ౮. యుద్ధమునకు భయపడనివాఁడు; అరిందముఁడు హరిందముఁడు. (తె.) దుడ్డు; వై. విణ. (1)=హంవీర. శూరుఁడు. ఆం. పదా. నర. 39: చూ, హంవీరుఁడు. 2.

హాంస. సం: వి. అ. పుం 1. = అంచ. (చలించునది): అజవాహనము, కలకంఠము, కవీశ్వరుఁడు, క్షీరాశము, చక్రపక్షము,చక్రాంగము,జాలపాదము,జ్యేష్ఠము,ధవళపిత్సన్న,

యమి, శ్వేతగరుత్తు, శ్వేతపత్రము. (తె. ప): అంచ తూఁడుదిండ, తెలిపిట్ట, తెల్లనిపిట్ట, తొలకరిగల్లుగువ్వ, తొల కరిసూడు, నలువతేజి, నల్వజక్కి, పాలునీరును వెలిఁజేయు పక్కి, మదికొలంకుపులుఁగు, మదికొలనునెక్కొనుపిట్ట, వానజాలిపుల్లు, తద్వి.—ం. ఆఁడుహంసకు.—గండోలి—గంధోలి, చక్రాంగి, వరట-వారట, హంసి—హంసిక; ఎ. ఎట్టనిముక్కు-కాళ్లగలహంసకు:-కలహంస-కలహంసము, రాజహంస, హంస-హంసము. (తె) రాయంచ (చూ, రాజ హంస 1-2-3 అర్థములు దీనికి వర్తించును.); ఒ. మధుర ముగాఁ బలికెడిహంసకు.—అధూసరచ్ఛదము, కలహంస-కలహంసము, కాదంబము, రాజహంస, హంస-హంసము; ఈ. మాసిన ముక్కు-కాళ్ళగల హంసకు—మల్లికము, మల్లి కాక్షము; ఈ. నల్లనిముక్కుగల హంసకు.—ధార్తరాష్ట్రిము. (ఇందలి ఎ-ఒ అర్థములలోని హంస—హంసము అను శబ్ద ములు హంసయొక్క విశేషములనిగ్రహించునది); 2. యోగి విశేషము: చూ, యోగి: 3. పరమాత్మ: చూ, హంసుఁడు; 4. తెల్లగుఱ్ఱము: చూ, హయము; 5 మంత్రవిశేషము: చూ, మంత్రము, 1; 6. శరీరవాయు విశేషము: చూ, వాయువు; 7. మత్సరము, మాత్సర్యము, అంకము, అక్షము అక్షాంతి అమర్షము, అసహనము. అసహిష్ణుత, అసహ్యత, ఈర్ష-ఈర్ష్య, రాగము, శంబలము. (విణ) కుహనము.(తె.) ఈరస-ఈరసము, ఈసు ఊఁద, ఊసివాసము, ఎరుసు, ఓర్వమి, కడుపుబ్బు, కడుపుమంట, కడుపూఁద, కనుకుట్టుఁ దనము, కరకరి, కరకొమ్మ, కాంతాళము, చలపకారము చలము, మచ్చరము, మచ్చరికము, సూడు; 8 (ఉత్తరపద మైనచో) శ్రేష్ఠము, "రాజహంస"; అం. 9: చూ, కూజితములు.

హంసకము, సం. వి. పుం. న. (హంసవలెఁబలుకునది) కాలి యందె (లేక) కాలికడియము: చూ, భూషణము. 2. (హంసక పాదకటకశబ్దములు కాలిసొమ్ము పేళ్లనికొందఱు) (పాదకటకము=కాళ్లకడియము.)

హంసక్షీరన్యాయము, న్యా పాలునునీరునుగలిపి ముందుంచఁగా హంసనీటినివదలి పాలుమాత్రమే త్రాగును.

హంసతూలికాతల్పము, సం. వి అ. న. అంచగరులపాన్పు:చూ, శయ్య. 1. [సమన్వయ పరచుట.

హంసపదన్యాయము, న్యా. మఱియొకచోట నున్న దానితో

హంసనాదము, అం: చూ, జన్యతాళములు.

హంసపక్షిము, అం: చూ, అసంయుతహస్తములు.

హంసపదము, సం. వి. అ. పుం. = అంచపదము: చూ—హంస పాదము, అధ్యాహారము, ఊహము, తర్కము. (తె.)—అంచపదము, (వా) హంసపాదు.

హంసపాదము, సం. వి. అ. పుం.—పై.—

హంసపాది, సం. వి. ఈ. స్త్రీ.=అంసపాది*. (మిశ్రమమని కొందఱు): కాకాండము, కాంక్షితప్రియము, కీటపాది కీట పానిక, కీటమాత, కీటమారి, కీటమాలిక, గోధాపది, గ్రీష్మ సుందరి, ఘృతమండలిక, ఘృతమంథ, చర్మారము, త్రిపత్రిక. త్రిపాది, ధృతరాష్ట్రిపది, రక్తపాది. (తె.)— అంసపాది, చెప్పుటట్ట*.

హంసపాదు, వా. వి: చూ, హంసపదము.

హంసబకన్యాయము, న్యా. కొంగలలో హంసయున్నచో దాని పేరు ప్రతిష్టలు గాన్పింపవనురీతి.

హంసమాల, అం: చూ, వృత్తము. 1. ("స-ర-గురువులతోఁ గూడినదై ఏడవచందస్సునఁబుట్టిన వృత్తము")

హంసము, సం. వి. అ. పుం: చూ, హంస. 1—ఎ, ఒ.

హంసమోచ, సం. వి. ఆ. స్త్రీ. పిన్నబూరుగు*:చూ, శాల్మలి.

హంసయాన, సం. వి. ఆ. స్త్రీ. = అంచయాన: చూ, స్త్రీ.

హంసరథుఁడు, సం.వి.అ. పుం.=అంచరథుడు: చూ, బ్రహ్మ.1.

హంసరాహాత్తుఁడు, సం. వి. అ. పుం.—పై.—

హంసరుతము, అం: చూ, వృత్తము.1. ("మ-న-గగములతోఁ గూడినదై 8 వ చందస్సునందుఁబుట్టిన వృత్తము.")

హంసవాహనుఁడు, సం. వి. అ. పు: చూ, హంసరథుఁడు.

హంసాయి, వా. వి. 1. ఇరుగుపొరుగువాఁడు; 2. పెత్తనము గలిగియుండుట; 3. సరిహద్దుదారు.

హంసాస్యము, సం. వి. అ. పుం: చూ, అసంయుతహస్తములు.

హంసి, సం, వి. ఈ. స్త్రీ. ఆఁడుహంస: చూ, హంస. 1.

హంసిక, సం. వి ఆ. స్త్రీ.—పై.—

హంసుఁడు, సం. వి. అ. పుం. 1. రవి: చూ, సూర్యుఁడు: 2. జీవుఁడు: అచలము, అచలుఁడు, అజిరము, అంతరము, అంతరాత్మ, అంతర్యామి, అకరణము, అక్షము, అక్షయము, అక్షరము, అక్షుఁడు, అజము, అవభాసకము, అవ్యక్తము; అత్మ, ఇంద్రుఁడు, ఈశ్వరుఁడు, క, కాయస్థ—కాయస్థుఁడు, కేవలుఁడు, క్షేత్రజ్ఞుఁడు, జీవకుఁడు, జీవము, జీవాత్మ, జీవి-జీవుఁడు, జ్ఞ, తత్త్వము, తురీయము, దేహి, నికామయము, నిరాకారుఁడు, పరబ్రహ్మము, పరమము, పరమాత్మ—పరమాత్ముఁడు. పరుఁడు, పురుషుఁడు, ప్రధానము, ప్రాణి, బ్రహ్మము, భావము, భూతము, మ, ముద్గలుఁడు, రవి, వసువు, వి, విశ్వతోముఖము, సూక్ష్మము, స్వరాటు—స్వరాట్టు, హంస. (అవ్య) ఓమ్. (తె.)—ఆతుమ, మిడుకు. తద్వి.—ం. తత్త్వజ్ఞుఁడు; ఎ జితేంద్రియుఁడు, వినీతుఁడు; ఒ. ఆత్మ వీరుఁడు, చేతనము, ప్రాణి; ఈ. నరకమందున్న యాతన జీవుఁడు: అతివాహకుఁడు. 3. వెన్నుఁడు: చూ, విష్ణువు. 1; 4. ముక్కంటి: చూ, శివుఁడు; 5. లోభగుణము లేనిరాజు: చూ, రాజు. 1; తద్వి.—ం. రాజునకు.—విషయి, శమ్, సుతుఁడు; ఎ. ఒకరాజునకు.—వేణువు; ఒ. సార్వభౌమునకు.—సర్వేశ్వ రుఁడు; ఈ. దశార్ణదేశపురాజునకు.—స్కంధుఁడు; 6. మత్స రము లేనివాఁడు; 7. ఉత్తమసన్న్యాసి: చూ, సన్న్యాసి; 8. (ఉత్తరపదమైనచో) శ్రేష్ఠుఁడు: చూ, సజ్జనుఁడు: 9. మత్సరుఁడు (అనికొందఱు.)

హక్కస్సు, వా. వి. రూ—ఆక్కస్సు. 1. పగ: చూ, వైరము, 2. కోపము:చూ,రోషము. "నీమీఁదనాకుహక్కస్సుతీరలేదు"

హక్కు, వా. వి. సొంతము. "స్వరాజ్యము నాజన్మహక్కు."
హక్కుదారు, వా. వి. ఆస్తికర్త.
హజరతు, వా. వి. గౌరవార్థమగుపదము.
హజారము, దే. వి; రూ-అజారము—హజాఅము—హాజారము-హాజాఅము-హాజారు, హజారు, ఎకరా, తలచావడి, తలదువారము, తలవాకిలి, తలసాల, నడవ, మొగలివాకిలి, మొగసల—మొగసాల—మోసల—మోసాల (సం)-అలిందము-అళిందము-ఆళిందము, ప్రఘణము-ప్రఘాణము, ముఖశాల: చూ, సదనము. 1.
హజాఅము, దే. వి.—పై.—
హజారు, దే. వి. రూ-హజారు. ఆస్థానము. రా. వి. 5. ఆ. 86: చూ, సభ. 2; వా. 2: చూ, హజారము.
హజ్జ, దే. వి. రూ—హంజ. హి-అజల, కాలు చాంచిపెట్టిన యడుగు: అంగ, అంజ—అంజె, అజ్జ, అడుగు-అడువు-అడ్డు, కాలు, మెటికె, మెట్ట (సం.)—ఆ, అమ్; అంఘ్రి. క్రమము, చరణము, పదము, పాదము, పది, పూర్వపక్షము, మూలము. తద్వి.—ఏనుఁగుకాలు, బూరకాలు, బోదకాలు, పుట్టకాలు. (సం.)—అలసము, పాదవల్మీకము, శ్లీపదము, ఎ. ముడుకు, ముడుసు, మోఁకాలు. (సం.)—జానువు; ఆ. కుడిపాదమునకు:—మించుఁగాలు; ఆ: చూ, సీలమండ; ఇ. వాటుఁగాలు; ఈ. వట్టికాలు; ఉ. మరగాలు; ఊ. పెడగాలు; ఋ. (సం)-ప్రజంఘాగ్రము; ఌ: చూ, మడమ; ౧౧: చూ, పిక్క; ౧౨: చూ, తొడ; ౧౩. మీఁగాలు. (సం.)—అగ్ర పాదము, పాదాగ్రము, ప్రపదము; ౧౪. ప్రపదము. (తె.)-ముంగాలు; ౧౫. పంగ: ౧౬. అడుగిడుటకు.—క్రమణము; క్రమము, క్రాంతి; ౧౭. హంసపాదము— (తె.)—అంచ పదము; ౧౮. బొట్టనవ్రేలు మొదలు తొడపైవఱకు: అంఘ్రి. (తె.)-కాలు. (సం.)—అంఘ్రి. ౧౯. పాదతలము. (తె.)-అరకాలు—అఱికాలు. ౨౦. అష్టేవత్తు, జానువు. (తె)—మోఁకాలు.
హట్టము, సం. వి. అ. పుం. అంగడివీధి: చూ, మార్గము. 1.
హట్టవిలాసిని, సం. వి. ఈ. స్త్రీ. (హట్టమనెడు పట్టణపు వీధి యందొప్పునది) నఖమనెడు గంధ ద్రవ్యము; చూ, రాజార్హము. 1—౨౩.
హట్టాధ్యక్షుఁడు, సం. వి. అ. పుం. అంగడిపారు పత్తెకాఁడు: వికర్మికుఁడు.
హఠము, సం. వి. అ పుం. 1. పట్టుదల: చూ, ప్రతిజ్ఞ. 1. 2. (దీనియందుదౌష్ట్యము చేయుదురు) బలాత్కారము: కార, ఖప్పము, నిర్బంధము, బలాత్కారము. (అవ్య) అపి; (తె. ప) అందెచందెలు, అట్టాఁక, కడ్డాయము, కఱకటి, కిక్కెస, గడ్డు, గ్రీటు, చెఱ, జోరావరి, నికటము, నిక్కచ్చి, బంది-బందె, బలవంతము, బలిమి—బల్మి బలువిడి, బల్విడి, బోము, వాలాయము-వాలెము, తద్వి—ఏ. కదల మెదలఁగూడని కట్టునకు —కట్టు, బారి, ముట్టడము—ముట్టణము-ముట్టడి; ఎ. మిక్కిలి నిర్బంధించుటకు; — ఆ, ఇబ్బంది; ఇ. ధనాదికములకై నిర్బంధము: (తె.) తరువు; ఆం. 3. యోగచతుష్టయము నందొకటి: చూ, యోగములు.
హఠవాది. సం: విణ. (న్. ఈ. న్.) పట్టుపట్టి సాధించువాఁడు.
హఠాత్తు. వా. అవ్య. రూ-అఠాత్తు: చూ, డబ్బాటు. (తెలుఁగు అని బాలచంద్రోదయము వ్రాసిన శబ్దరత్నాకర కారుఁడు.)
హడపము. దే. వి. 1, వక్కలాకులసంచి. (పంచతంత్రము.౧-౫౯): రూ—అడపము, ఆకుసంబెళ,కరతిత్తి, తాంబాళము, తిత్తి, పరదము, పొందాను, వట్రము, సంబళిక—సంబెళ. (సం:) కరంకము, కల్మాని, తాంబూలదాని, వీటికాపేటిక, సంపుటము, (చూ, పాత్రము. 6-౨౧); 2. మంగలిపొది: రూ-అడపము, కైపాల, పొది. (సం:) ఖురకుటి, తద్వి—కత్తులతిత్తికి:—తిత్తి.
హడలు. వా. వి. రూ-అడలు, భయము: చూ, సాధ్వసము.
హణిక. దే. వి. అవధానకు. ఆంధ్ర, పదా. చర. 12: చూ, హెచ్చరిక.
హణిగలు. దే. వి ఐ. నతివిశేషము. ౧. నతిభేదములు:—(తెనుఁగునవాడఁబడునవి):- కేకిసలు,కైలాటము,కైవారపు చేతులు, కొప్పుడుచేయి, గిడిగిళ్ళు, గొండీలు, గొణిగలు, గొబ్బిళ్ళు, గోవిందములు, చిన్నిపువు—చిన్నిపువ్వు-చిన్నిపూతేకు, చేవిప్పు, జోడాలు—జోదిళ్ళు-జోబిళ్ళు, డింగిళ్ళు, దీవెనకోల, నతిజోళ్ళు, నివాళికరములు, నేరేడల్లులు, పరపుకరము, పింపిళులు-పింపిళ్ళు—పింపిసలు, పొరలుదండము, మన్నెలు, వెన్నెల, వెన్నెలచిన్నిపువ్వులు, సరిపెంకణము, సాగింత, సాగుబగా: ఎ. వేదాధ్యయన కాలమందలి మ్రొక్కు:—(సం:) బ్రహ్మాంజలి; ఇ. గోత్రనామములుచెప్పి పాదములుసోఁక మ్రొక్కుట:—అభివాదనము, పాదగ్రహణము, ప్రణిపత్తి-ప్రణిపాతము.(తె.): ఏటికోళ్ళు: ళ- దేవతానమస్కారము:- (సం) నియమము: ఱ. నమస్కారమునకు:—ఎరఁగుడు - ఎఱఁగుడు, ఏటికోళ్ళు, ఒరిగ, కయిచాఁపులు—కైచాఁపులు, కేకిసలు, కేలుమొగుట-కేల్మొగుట, కేలుమొగుడుపు-కేల్మొగుడ్పు, కేలుమొగ్గ, కేల్మొగ్గ, కేలుమోడుపు—కేలుమోడ్పు, కేల్మోడుపు – కేల్మోడ్పు, కయిమోడుపు (కయిమోడ్పు)- కైమోడుపు (కైమోడ్పు) కోపు. గిడిగిళ్ళు, గొబ్బిళ్ళు, చాఁగిలింత, చిన్నిపువు-చిన్నిపువ్వు, చిన్నిపూతేకు, చిన్నిబూచె, చెంగనలు-చెంగనాలు, చేమోడుపు-చేమోడ్పు, చేవిప్పు, జే జేజే, జొహారు-జొహారువు- జోహారు- జోహారువు. జోత-జోతము. జోతాము. డెంకణము డెంకణము, తొంగలిపాట్లు, దండము; దీవెనకోల, పడుబాటు,పిడికిలింత,మొక్కు-మ్రొక్కు, మ్రొక్కుడు, మొగుపు—మొగుపు, మోడుపు—మోడ్పు, వెన్నెల, వెన్నెలకోలు. సలాము. (సం:) అంజలి, అత్యయము, అభివాదనము, అభినం (వం) దనము. అవనతి, నతి, నమస్కారము, నమస్కృతి. నమస్సు. ప్రణతి, ప్రణామము, వందనము, వినతి, శరణము, శరణు. ఉ, మ్రొక్కినది: అవనతము, అవనమ్రము.

హతఃక్రతురదక్షిణః, న్యా, దక్షిణలేని క్రతువు నాశమగును. అనఁగా ఫలహీనమగును. (క్రతువన సర్వవైదికకర్మలునని యర్థము)

హతస్వరవరాటి. అం: చూ, వరాట్యుపాంగములు (చూ, అంగము. 9.)

హతి; సం: వి. ఇ. స్త్రీ. దెబ్బ; అభిఘాతము, అభ్యాగమము, అవలోపము, ఆఘాతము, ఉద్ఘాతము, ఘాతము, తాడనము పరిఘము, ప్రస్ఫోటనము, ప్రహరము-ప్రహారము, విఘాతము, వ్యాఘాతము, సంఘాతము. (తె. ప) అందిచాఁపు, అడుపు. అట్టు, ఆటు, కొట్టు, గాత, తట్టు, తాఁపు, దెబ్బ, నఱుకు-నఱుకుడు-నఱుకు-నఱుకుడు, నిడ్డ, పెట్టు, మొత్తు మోదు, లత్త, లాటు, వాటు, వేటు-ప్రవేటు, వేఁత-ప్రవేఁత. తద్వి.—౧. గాయమునకు — అపదానము-అవదానము, అవలోపము, కుట్టవము, క్షతి, ఖండనము, గాయము, ఛేదనము, ఛేదము, దితి. నికృంతనము, వర్థనము, విచ్ఛిత్తి, విచ్ఛేదనము. (తె.) తెగుడు, తెగుబడి, నఱుకుడు-నఱుకు-నఱుకుడు. వ్రక్కలింత, వ్రచ్చుట; ౨. ప్రతిఘము. (తె.) మాఱుదెబ్బ; ౩: వర్ధనము, విదరము. (తె.) వక్కలింత, వ్రచ్చుట. చూ, స్ఫోటము.1; ౪;బాణహతి (తె) ఏటు.

హతుఁడు. సం: విణ. 1: అహతుఁడు. (తె.) కొట్టఁబడినవాఁడు; 2, మనస్సు చెడినవాఁడు; ప్రతిబద్ధుఁడు, ప్రతిహతుఁడు, మనోహతుఁడు,

హత్తము. వై. వి.—హస్తః చూ, హస్తము.

హత్తి వై. వి=హస్తీ. రూ-అత్తి. ఏనుఁగు: చూ, హస్తి.

హత్తు- దే. వి. 1. రూ-అత్తు. మైనపుగుడ్డ: చూ, వస్త్రము; అ క్రి. 2. రూ-అత్తు: చూ, సరిపడు 2.

హత్య. సం: వి. ఆ. స్త్రీ. చంపుట, హననము: చూ, హింస.1

హదను. దే. వి. రూ-- అదను కాలము: చూ, సమయము.2.

హద్దు. దే.వి. 1;మేర,ఎల్ల: చూ, సీమ.1: 2.ఆజ్ఞ: చూ,నెలవు.

హననము. సం: వి. అ. నః చూ, హత్య.

హనుక్రియ. అం: చూ; క్రియాంగములు: (చూ, అంగము. 9).

హనుమ. వై. వి. = హనుమాన్. రూ-హనుమఁడు,అనుమఁడు చూ, వానరము.

హనుమంతనేవ. సం: వి; ఆ. స్త్రీ. ధరించువస్త్రవిశేషము.

హనుమంతుఁడు. సం: వి. త్. పుం. =అనుమఁడు-హనుమ-హనుమఁడు. 1: చూ, హనుమ. తద్వి —పెట్టనల్లకోఁతికి:—(తె.) సింగిలీకము; అం. 2. చూ, శాస్త్రప్రవర్తకులు.

హనుమంతునెదుట కుప్పిగంతులు వైచినట్లు, లో. "హనుమంతునెదుటనా కుప్పిగంతులన్నట్లు నాయెదుటనా బింకంబులును బొంకంబులును" (ధర్మజరాజసూయము.)

హనుమఁడు. వై. వి.=హనుమాన్. రూ—అనుమఁడు: చూ, హనుమంతుఁడు.

హనుమానుఁడు. సం: వి. త్. పుం—వై.—

హనువు. సం: వి. ఉ. స్త్రీ. 1. (రోగమును బోఁగొట్టునది,) నఖమనెడు గంధద్రవ్యము: చూ, రాజార్హము. 1—౨౩; 2. మరణము: చూ, సావు; 3. ఆయుధము: చూ, బాణము. 1; 4: వ్యాధి, వేల, రుగ్మత, రుజ-రుక్కు (చూ, రోగము. 1) తద్వి.—౧. యోనిపుట్ట లింగపుట్ట మొదలగువ్యాధికి.—వల్మీకము; ౨. కడుపులోనిబల్లకు.—విద్రధి; ౩ పాసనమునకు.—విరేచనము; ౪. నేత్రరోగమునకు.—శుక్తి (చూ, హర్షణము.3); ౫. దొక్క-నొప్పికి:—శూల-శూలము.(తె.) సూల: ౬. క్షీయకు—విక్షవము, శోషము, శ్వాసము; ౭. ఉబ్బసముతోఁగూడిన దగ్గుకు; — శ్వాసకాసము; ౮. ఉబ్బసమును పుట్టించెడి దగ్గుకు:—శ్వాసకాసము; పుం. స్త్రీ. 5. (భక్ష్యమునునమలునది.) చెక్కిలిమీఁది భాగము, వెలిదాడలు, కటుమరలు: చూ, బుగి (చూ, పార్శ్వము. 2.); అం. 6: చూ, అధమక్షేత్రములు; 7 (బ). (బుగ్గలురోమమున్న నప్రశస్తము: చూ, స్త్రీ లక్షణాంగములు.

హనూమంతుఁడు, సం. వి. త్. పుం: చూ, రూ—హనుమంతుఁడు.

హనూషుఁడు, సం.వి, ష్. పుం: యమదూత, క్షిపాటుఁడు: చూ, యముఁడు.

హన్నము, సం. విణ మౌర్వి, గొనము: చూ, స్థావరము. 1.

హన్నుఁడు, సం. విణ. విసిష్ఠించినవాఁడు, విడువఁబడినవాఁడు, విడియాకుల నందినవాఁడు.

హపుష, సం. వి. ఆ. స్త్రీ. బోడతరము*: కచ్ఛిమ్ని, కఫమ్ని, కూలహము, క్రోడచూడ, పలంకష, ముండి, ముండిని, శ్రావణి. (తె.)-బోడతరము. తద్వి.—పెద్దబోడతరమునకు.-కదంబపుష్పి, దేవగడ్డలి, భిన్నగ్రంథిక, మహాముండిని, మహాశ్రావణిక. (తె.)—పెద్దబోడతరము.

హపుష్ప, సం. వి ఆ. స్త్రీ: చూ, రూ—హపుష *.

హమాంబాపతు, వా. వి. అన్నిబాపతులు: రూ—అమాంబాపతు.

హమేషా, వా. క్రి. విణ: చూ, రూ—అమేషా. 1—2.

హయ, సం. వి. ఆ. స్త్రీ. అశ్విని: చూ, రిక్క. 1—౧.

హయగతులు, అం: (చూ, హయము. ౬౪.) (౧) ఔపవాహ్యకగతులు=యుద్ధసమయగతులు; (౨) సన్నాహ్యగతులు=శాంతసమయమందలి స్వారికి సంబంధములగు గతులు.

హయగ్రీవుఁడు, సం. వి. అ. పుం. 1. విష్ణ్వవతారవిశేము:చూ, అవతారములు; 2. దైత్యవిశేషము.

హయజీవనమారకము, సం. వి. అ. పుం. ఆదియూధిక, అరక్తమాల. ఉడుపుష్పము, ఓడ్రపుష్పము, ఓడ్రము, ఓష్ఠపుష్పము, జిప, జివ, జిపాపుష్పము, నాదేయి, పిండము, బాలపుష్పిక, రుద్రపుష్పము శేష. (తె.)— దాసనము. తద్వి:—పిండపుష్పము.*. [హాయనము.1.

హయనము, సం. వి. అ. పుం. న. ఏఁడాది: చూ, రూ—

హయపాలకభేదములు, అం: (౧)సూత్రగ్రాహకుఁడు—నపరుపనిసేయువాఁడు; (౨) బంధకుఁడు=గుఱ్ఱంబులంగట్టువాఁడు; (౩) యావళికుఁడు=తృణమును గొనితెచ్చువాఁడు; (౪) విధాపాచకుఁడు=గుగ్గిళ్ల లోనగునవి వండువాఁడు; (౫) స్థానపాలకుఁడు = అశ్వశాలారక్షకుఁడు; (౬) కేశకారుఁడు = రోమములను కత్తిరించి నునుపుచేయువాఁడు; (౭) జాంగలికుఁడు = ఆహారాదులం బరీక్షించువాఁడు.

హయపుచ్చి, సం. వి. ఈ. స్త్రీ. కాఱుమినుము*:చూ, మినుము.

హయప్రచారము అం: చూ, వృత్తము. 1 (చూ, రగడ)

("నవవిధరగడలలోనొకటి. ఒక్కొక్కపాదమునందు నాలుగు సూర్యగణములుగలిగి మూడవగణాద్యక్షరము యతిగా గలవృత్తము.")

హయమారకము, సం. వి. అ. పుం. (కళవంటికొమ్మలచేత గుఱ్ఱములను పీడించునది.) గన్నేరు*: కరవీరము, కృకరము, చండాతము, పిచులము, ప్రతిహాసము, శతప్రాసము; (తె.)—గన్నెర—గన్నెరు—గన్నేరు. తద్వి.—౧. అంబుజము. అబ్జము, ఇజ్జలము—హిజ్జలము, క్రూరము, గణేశకుసుమము, నిచులము. (తె.)—ఎఱ్ఱగన్నేరు; ౨. ప్రచండము, శ్వేత కరవీరము. (తె.)-తెల్లగన్నేరు; ౩. నాగగన్నేరు: ౪. చండాతము. (తె.)—పచ్చగన్నేరు, వాడగన్నేరు; ౫. సన్నపాకుల ఎఱ్ఱగన్నేరుకు.—కుష్ఠఘ్నము, చండకము, లఘుడము.*.

హయము, సం. వి. అ. పుం. (శీఘ్రముగాఁబోవునది,) గుఱ్ఱము: అ, అర్వంతము, అర్వము, అశ్వము, ఇరావతము, ఏకశఫము, కంభాణము, కాండము, కింకిరము, కింది, కిల్కి, కిల్వి, కీకటము, కుథరము-కుదరము, కేళరి—కేసరి, ఖరువు, ఖేంఖాణము, గంధర్వము — గాంధర్వము, ఘోటకము, ఘోట్టాణము, చామరి, జుహూరాణము — జుహూరాణము, టారము, తుక్ఖారము, తురంగమము—తురంగము—తురగము, ధారాటము, పాకలము, పార్థివము, పీతి—వీతి, ప్రకీర్ణకము, ప్రయాగము, బ్రహ్మాంగభువు, మరుద్రథము, ముద్గభుక్కు, యయువు, రాజస్కందము, లలామము, వాజి, వాతాయనము, వహము—వాహము, విమానము, శాలిహోత్రము, శ్రీపుత్రము, సప్తి, సింహవిక్రాంతము, సైంధవము, హరి, హరిక్రాంతము, హేషి. (తె. ప):—కిలాతము, కుదిర—కుదిరము, గుండు, గుఱము—గుఱ్ఱము, గోడా, జికిక్, తట్టు—తట్టువ—తట్టువము—తట్టువా, తత్తడి, తురికి, తేజి—తేజీ, నడగఁడు, పటాణి (పఠాణి), బాబా. మావు, వారము-వారువము — వార్వము — వావురము, హుమా—హుమాయి. తద్విశేషములు: — ౧. ఆఁడుగుఱ్ఱమునకు:—అర్వది, అశ్వ. కరభి, ఘోటి—ఘోటిక, తురగి, ధేనుక, ప్రసువు, బడబ. (తె.)—అత్రడి—నత్రడి, ఆఁడుగుఱ్ఱము, గోడిగ; ౨. సూర్య రథాశ్వమునకు.—ఇరావతము, కృష్ణహయము, ముర్మురము, వాతాటము, సప్తి, హరితము; ౩. విష్ణురథాశ్వమునకు.—బలాహకము—వలాహకము; ౪. అశ్వమేధీయము, క్రతుపశువు, యయువు, యాయావరము, వీరభద్రము; ౫. ఉత్తమాశ్వమునకు.—అజానేయము, జాత్యము, వాతాశ్వము. (తె.)—ఏరాది. సాంబ్రాణి—సాంబ్రాణి; ౬. ఇంద్రాయుధము. (తె.)-కాటుకకంటిగుఱ్ఱము: ౭. పంచకళ్యాణిగుఱ్ఱమునకు:—పంచభద్రము, పంచాంగము, పంచాంగుపుష్పితము; ౮. ఆరట్టజము—ఆవట్టజము, పారశీకము—పారసికము—పారసీకము; ౯. రాజగుఱ్ఱమునకు.— ఉచ్చైఃశ్రవము; ౧౦. ఇంద్రుని గుఱ్ఱమునకు.-ఉచ్చైఃశ్రవము, కర్కము, బిలము, వృషణము, శ్వేతహయము. (తె.)-చదలతేజి, జాలుపుట్టువు(జాల్పుట్టువు), తెల్లతేజి, నిక్కు-వీనులజక్కి (నిక్కు వీన్ వావురము), నీరు పుట్టువు, వెలిమావు, వేల్పుదొరతేజి, వేల్పుమావు; ౧౧. శ్రీకృష్ణునిరథాశ్వము:-పుష్పకము; ౧౨ పూజాశ్వము (ఉన్నత రాజి) (తె.)-తేజి-తేజీ,పడవలము,పడివాగె; ౧౩ బాహ్లికము-బాహ్లీకము; ౧౪. వనాయుజము-వానాయుజము; ౧౫. కలమము. తిలకము, నీలాశ్వము. (తె.)-నల్లగుఱ్ఱము, నీలఁడు; ౧౬. కలీనము. (తె.)—పచ్చగుఱ్ఱము; ౧౭. ఎఱ్ఱగుఱ్ఱమునకు.—కియూహము, కుటమంగళము, గేహవర్ణము, రక్తాశ్వము; ౧౮. నీటిగుఱ్ఱమునకు.—కసైంధవము, జలారము. ౧౯. కర్తలాణము. (తె.)-కత్తలాన-కత్తలాని, కత్తళఁడు; ౨౦. (తె.)—అరబ్బి—హరబ్బి, కచ్చి, తురికి, పఠాణి (పటాణి); ౨౧. చోస్కము, సింధువారము; ౨౨. అర్వము. (తె.)—జన్నఁడు, తులువగుఱ్ఱము; ౨౩ (తె.)—కయిరఁడు-కైరఁడు; ౨౪రథాశ్వమునకు:—రథ్యము. తద్వి:—చూ, రథ్యములు.— (వైన్యము, సుగ్రీవము, మేఘపుష్పము, వలాహకము (4).); ౨౫. మోసెడిగుఱ్ఱము:—వినీతము: తద్వి.-(౧) పృష్ఠ్యము, స్థూరి-స్థోరి-స్థ్యాలి: (అ) స్థోరము; ౨. మట్టసపు గుఱ్ఱమునకు,— (తె.)—టంగణా; ౨౭. గుఱ్ఱపు తట్టు (కుచ్చితాశ్వము)నకు:—దండము. (తె.)—జావడము—జావళము, తట్టు—తట్టువ—తట్టువము—తట్టువా, మోటు; ౨౮. శిక్షింపఁబడిన దుష్టాశ్వమునకు:— శూకలము; ౨౯. అంబరీషము, కిశోరము, కుమారము. (తె)—గుఱ్ఱపు పిల్ల; ౩౦. వడిగాపోవుగుఱ్ఱము:—జవనము; ౩౧. విశ్రాంతి యనుగుఱ్ఱము:— విశ్రాంతి; ౩౨. పొర్లాడు గుఱ్ఱము:— ఉపావృత్తము, లుఠితము; ౩౩. రశ్మియను గుఱ్ఱము:—రశ్మి; ౩౪: కాంభోజము; ౩౫: (తె.) జిరాగుఱ్ఱము; ౩౬: మచ్చల గుఱ్ఱమునకు: — (తె.) పూచినపూవు; ౩౭. సత్తువలేని గుఱ్ఱము:—వీతము: ౩౮; (తె.) బొల్లఁడు; ౩౯ మూఢకహయమునకు:—(తె) మోటు; ౪౦: హంస; ౪౧: మల్లికాక్షము; ౪౨: శ్రీవక్షికి; ౪౩: శోణము; ౪౪: హరితము—హరిత్తు; ౪౫; హాలహాలము; ౪౬: హేమము; ౪౭: (దీనికి ఉత్పత్తి సప్తవిధము.— దీనితొమ్మిదిసుడి శ్రీవక్షము; మెడసుడి రోచమానము; నిలువుసుడి పురుషకము; దీనియగ్రభాగము ఫలకము; ఖురము పూటము; గతివిశ్రాంతి; కవచము కంబళము, జయనము ప్రఖరము, మునికోల ప్రతోదము; పగ్గమురశ్మి; పొర్లికలుఠనము); ౪౮. ఆఁడుగుఱ్ఱపు చూలుకు: (తె) అత్తడి—నత్తడి, చవి; ౪౯: గుఱ్ఱపుఅలంకారము: — అశ్వాభరణము, ఆదానము, గండము, భాండము. (తె.) గుఱ్ఱపుఁదొడవు. (చూ, భూషణము. 2); ౫౦ గుఱ్ఱపుమెడగంటకు,— గ్రీవాఘంట, ఘర్ఘర; (చూ, వీణ) ౫౧: అశ్వవాల, (తె.) గుఱ్ఱపుతోఁక, లవిటి; ౫౨: గుఱ్ఱపుసుడికి:—ఆవర్తము. (తె.) గుఱ్ఱపుసుడి; తద్వి.—(౧)-అశ్వపృష్ఠావర్తమునకు:-కతమము;౫౩. గుఱ్ఱపునడుముకు-అల్పసరము, కశ్యము: ౫౪. గుఱ్ఱముయొక్కపశ్చాత్పదేశము:—పంచకము: ౫౫. గుఱ్ఱపుజీనుకువేయు అలంకారము:— (తె.) అంకినీడు; ౫౬. గుఱ్ఱపు పల్లమునకు.—

పల్యయణము- పల్యయనము-పల్యాణము-పర్యాణము.(తె.) జీని, పల్లన-పల్లనము-పల్లము-పల్లాయనము: ౫౭. గుఱ్ఱము పల్లముమీఁది మెత్తకు:—(తె.) జానము, జీనము, జీను, మెత్త. తద్వి— ౧. గుఱ్ఱమును పల్లమునకు క్రిందవేసెడు మెత్తకు:—(తె) చీనము (అనికొందఱు); ౫౮. గుఱ్ఱము మీఁది గంతజాఱక బిగఁగ బెట్టెడు వాఱుకు.—కక్ష్య (తె.)-టంగు-తంగు, టంగువాఱు—తంగువాఱు. తట్టము, పొట్ట పట్టెడ: (చూ, వరత్ర); ౫౯. గుఱ్ఱపుమెడసమీపపుచోటు: నిగళము; ౬౦. గుఱ్ఱములవరుసకు:— అశ్వపంక్తి, అశ్వతరము. (తె.) పాగ–పాగా–బాగా; ౬౧. గుఱ్ఱములగుంపునకు.—అశ్వము, అశ్వీయము. (తె.) గుఱ్ఱపుమూఁక; ౬౨ గోడిగలగుంపుకు:— బాడబము: ౬౩. గుఱ్ఱమునుతోముటకు:— (తె.) మాలీషు; ౬౪. గుఱ్ఱపు నడకలు:—(చూ, ధరలు):—(౧): ఆస్కందితము. (తె.) కదము, రవ, రవగాలు, రవాలు, మొనగాలు; (౨): ధౌరితకము–ధోరితకము. (తె.) జోడన, దవుడు-దౌడు; (౩): రేచితము, ప్రేంఖ. (తె.)జాలెము–జాళియ-జాళియము-జాళె. జాళెము నటవాలు- నట్టువాలు- నట్వాలు, పేరె–పేరెము, బఱి, వేడెము; (౪): వలితము- వల్గితరము, లంఘనము. (తె.) గంతు, చవుకము-చౌకము-చౌకళము-చవుకళింత-చౌకళింత చౌకళింపు. తరటు దాఁటు, రుముకు, పల్లటి-పల్లటీ; (౫): ప్లుతము. (తె.) దువాళము-దువాళి, నిబ్బరము, పుటము, మటియు:– (౬): అంతరఖురి; (౭): ఖండఖురి; (౮):ఖురి: (౯): ధార; (౧౦): రింఖ; (౧౧) నీచగతికి.—(తె.); ఉలుక్కు, లుక; (౧౨) మురళి.-(తె.) మురువనడ; (౧౩) సర్పమువలెపోయెడి అశ్వగతికి:—భంజళి-భంజళిక. (తె.) అడ్డవేడెము; (౧౪) ఖంజ; (౧౫): చంకురము; ౬౫. గుఱ్ఱపురౌతుకు: చూ, సాది. 1; ౬౬. గాడిదకు–చూ, రాసభము తద్వి. — (౧) ఆఁడుగాడిదకు –వామి; (౨) కంకరగాడిదకు.—సంకటగార్దభము: ౬౭. కవచమునకు. చూ, వారవారణము (చూ, వర్మము.) ౬౮. గుఱ్ఱపుతొడవు:- చూ, భూషణము. ౭–౧.

హాయశిరము. అం: చూ, అశ్వములు.

హాయాము. వా. వి. 1. అధికారము; 2. కాలము,

హాయారోహణశరమోక్షణలక్షణము. అం: చూ,ప్రమేయములు.

హాయారోహుఁడు. సం: విణ. చూ, సాది 1.

హారకత్తు, వా. వి. ఆటంకము, అడ్డు.

హారణము. సం. వి, అ. న. 1. దొంగతనము: అపహరణము, అపహారణము, అపహారము, అపహృతి. అభిగ్రహణము, అభిగ్రహము, అభిహారము, ఆహారము, చుర చౌరి-చౌరిక, చౌర్యము, తస్కరము, ప్రతిరోధము, మోష. స్తేయము, స్తైన్యము, హింస, హృతి, (అవ్య) ఉరు. (తె.)అటమటింపు ఒలి, ఒలుపు; గిలుగాడుట, గిలుబాడుట, గిలుబు-గిలుపు, గిలుబుకోలు, చేవాఁడి, చోరీ, తెక్కలి, తెఱువాటు; దాఁపరము, దారము, దావరము, దావా, దొంగతనము, దొంగఫని, దొంగలికము, దోఁగుడు, దోవడము (ధోపడము), దోఁపిడి-దోఁపు (దోఁపుడు), నాఁచికోలు, పచ్చియము–పచ్చెము, బందిపట్టు, బందిపోటు, మోస-మోసము. ముచ్చిమి, ముచ్చిలి, లంకింపు, వల్లడి, తద్వి—దొంగిలింపఁబడినది. — అమహృతము, ఉపాత్తము (చూ, హృతము) చోరితము; 2. = అరణము. (స్త్రీచేత స్వాతంత్ర్యమున హరింపఁబడునది.) బిడ్డకిచ్చుకానుక: ఉపదానము, జామిషము;దాయము,యుతకము-యౌతకము, సుదాయము. (తె.) అరణము: (చూ, సూదిద.); 3: భాగహారము, వ్యవచ్ఛేదము; 4: చూ; జామిషము; 5. హరించుట: చూ, హరణము. 1; అం. 6: చూ, యోగములు.

హరతంత్రము. అం: చూ, తంత్రములు.

హరినర్తనము, అం: చూ, వృత్తము. 1. ("ర–స-జ-య-భ-ర; 9-14 య తి. 18 వ ఛందస్సు."

హరబ్బి. దే. వి. 1. హరబ్బిదేశము: చూ, దేశములు; 2. హరబ్బిగుఱ్ఱము: చూ, హయము. (రూ-అరబ్బి.)

హరయేనమ:- అం. (హరిః=భక్తానాం పాపంహరతీతి) భక్తుల యొక్క పాపములను హరించు వస్తువుకొఱకు నమస్కారము; చూ, ఓమ్.

హరషము. సం: వి. అ. పుం=హరస: చూ, రూ-హర్షము.

హరసము. వై. వి.=హర్ష. —పై.—

హరి. సం. వి. ఇ. పుం. 1. వెన్నుఁడు: చూ, విష్ణువు. 1; 2. ఇంద్రుఁడు: చూ, సహస్రాక్షుఁడు; 3. (చీఁకటినిఁబోఁగొట్టువాఁడు) రవి: చూ, సూర్యుఁడు; 4. చంద్రుఁడు: చూ, హిమాంశువు; 5. యముఁడు: అంతకుఁడు, అతిబలుఁడు, అమతి, ఆరక్షుఁడు, ఔదుంబరుఁడు, క, కంకుఁడు, కర్మకరుఁడు, కాలకంఠుఁడు, కాలకుఁఠుఁడు, కాలకుద్దుఁడు, కాలాభుఁడు, కాలిందీసోదరుఁడు, కాలుఁడు, కీనాశుఁడు, కృతాంతుఁడు, కోణాక్షుఁడు, గుప్తి, చిత్రగుప్తుఁడు, జనార్దనుఁడు, జీవితేశుఁడు, దండధరుఁడు, దండి, దండుఁడు, ధర్మరాజు, ధర్మ్యుఁడు, పరేతరాట్టు, పాశి, పితృదేవత, పితృపతి, పృథివీపతి, ప్రాణనాథుఁడు, మ, మందుఁడు, మహిషవాహనుఁడు, యమరాట్టు, యముఁడు, యమునాభ్రాత, వరంధకుఁడు, వైవస్వతుఁడు, శమనుఁడు, శార్ధ్దదేవుఁడు, సమవర్తి, సౌరి. (తె. వ.)— గుదియతాలుపు, జముఁడు, జమునతోఁబుట్టు (జమునసైదోఁడు), దక్కినంపురాయుఁడు, దుంతరపుతు, పితరదొర (పితరులదణీ), పెతరులసామి, పోతుగుఱ్ఱముగలాఁడు, పోతురౌతు, ప్రొద్దుకూన, ప్రొద్దుఁగొడుకు, ప్రొద్దుమూలి, మిత్తి. తద్విశేషములు:-౧. యమకింకరునకు:-చండుఁడు(మహాచండుఁడు): ౨. యమునివద్ద లెక్కవ్రాయువానికి:— చిత్రగుప్తుఁడు; ౩. యమదూతకు:- ఋపాటుఁడు, హూహూఁడు; ౪, పితృదేవతలు:-అగ్నిచిత్తుఁడు, అగ్నిమాలుఁడు, అగ్నివాహనుఁడు, అగ్నిష్వాత్తులు, కవ్యవాలము, కుముదాఱుఁడు, (ఐ) చంద్రగోళస్థులు, జలప్రదుఁడు, నలుఁడు; అం. 5: చూ, దిగధిపతులు; ఇ. పుం. 6 (గజాదులను హరించునది)

సింగము: చూ, సింహము; 7: చూ, హయము; 8: చూ, వానరము; 9: చూ, సర్పము; 10: చూ, వాయువు; 11. కిరణము: చూ, హేయనము. 2; 12. కప్ప: అజింభము, అగ్నిసహము, అజిరము, అజిహ్మము-అజిహ్వము, అలిమకము-అళిమకము, కంటభర, కటిల్లకము, కటురవము, కాకాహి, కృతాలయము, కేందుకము, కోకాహము, గూఢవర్చస్సు, గోమి, చక్రి, దర్దురము, నందకము, పుండరీకము, ప్లవంగమము-ప్లవంగము—ప్లవగము — ప్లవము, భేకము, మండూకము, రేకము, వర్షాభువు, వర్షాసకము, వ్యంగము, శాలూరము—సాలూరము. (తె.)— కప్ప, చిలికాఁపు, దాఁటరి. తద్విశేషములు:—౧. (తె.)— ఉఱుకుడుఁగప్ప; ౨. (తె.)— వదరుఁగప్ప; ౩. కరటము. (తె.)- గోంగ్రు కప్ప, గోఁదురు, గోఁదురుఁగప్ప, పెద్దకప్ప; ౪. అఁడు కప్పకు:-బేకి, వర్షాభువు, వర్షాభ్వి; 13. చిలుక: చూ, శుకము; 14. అగ్ని, చూ, వహ్ని. 1; 15. అశ్విని: చూ, రిక్క; 16. నీరు: చూ, సలిలము; 17: నీరుప్రబ్బలి*: చూ, సహస్రవేధి. 2; విణ. 18. పచ్చనిది: చూ, వర్ణము. 6; 19. బంగారువర్ణముగలది: చూ, వర్ణము. 6 (బంగారువర్ణము=కపిలవర్ణము); అం. 20. హరివర్షము: చూ, వర్షములు; 21: చూ, గతులు; వా. 22. మోక్షముకొఱకు ప్రాణముఁ గోల్పోవునపుడు స్మరించెడి మంత్రము. "వానిప్రాణము హరియనినమఱుచటిదినమున వానిగుట్టు నీకుతెలియకపోదు"; చూ, సావు; 23. భగవన్నామము. (పాపములను హరింపఁజేయునది) "హరియను రెండక్షరములు హరియించును పాతకముల....హరి శ్రీకృష్ణా. (కృష్ణశతకము.)

హరించు. సం. అ. క్రి. 1. అడఁగు. (జై. 1, ఆ. 60): చూ, క్రుక్కు.(9); అం. క్రి. 2.అడఁచు; 3:చూ, క్రుచ్చిలించు.

హరిందముఁడు, వా. సం. వి. అ. పుం. అరిందముఁడు: చూ, హంవీరుఁడు.

హరికీర్తనము, అం: చూ. సుజ్ఞానదాయకములు

హరికేన్‌లాంతరు, వా. వి. పెద్దగాలిలోఁగూడ దీపమును ఆఱిపోకుండఁజేయు లాంతరు: చూ, లాంతరు.

హరిక్రాంతము, సం. వి అ. న. గుఱ్ఱము: చూ, హయము.

హరిగ, దే. వి. కేడెము. (జై. 6, ఆ. 189): రూ—ఆరిగ, అడ్డనము (అడ్డణ-అడ్డణము)—ఒడ్డనము, కేడము-కేడియము-కేడెము-కేపడము, డాల్-డాలు, డాలువాటు, దడిగ, పలక-పలుక, బద్దపరి-బ్రద్దపరి. (సం.)—అండనము, అడ్డాణము, ఖడ్గారీటము, ఖేటకము, ఖేటము, చర్మము, ఢాలము' ఫలకము, ఫలము. తద్విశేషములు:—౧. వసుఖేటము; ౨. (తె.)—చిల్లోటి. చిల్లోటికేడము—చిల్లోటికేవడము: (చూ, మునికోల. 2); 2. (తె.)— కటిక.

హరిగతి, అం: చూ, వృత్తము. 1. (నవవిధరగడలలో నొకటి. "నల-స-భ-గ-గ"ములలో నెవ్వైనను యెనిమిది గలిగి యయిదవగణాద్యక్షరముయతిఁగాగలవృత్తము.): చూ, రగడ.

హరిగృహము, అం. శంభపురి: చూ. దేశములు,

హరిగోలు, దే. వి. ధూ—అరిగోలు: చూ, హోడము.

హరిచందనము, సం. వి. అ. న. 1. చెందిరము: చూ, పిందూరము. 1; 2: చూ, వెన్నెల; పుం, న. 3. పసుపువన్నెగల చందనము (మామిడిపండు వాసనగల పసుపువన్నెగల చందనము.) పసుపువన్నె=కపిలవర్ణము.) గోశీర్షము, కృష్ణతామ్రము: చూ, వాసన. 1-౬; అం. 4: చూ, వేలుపుఁజెట్టు. (ఇంద్రుని సంతోషింపఁజేయునది.)

హరిణ, అం: చూ, గతులు.

హరిణక్రీడనము, సం. వి. అ. న: చూ, బాలక్రీడ.

హరిణగతి, అం: చూ, వృత్తము. 1. (ఒక్కొక్కపాదమునందు పదునాలుగు మాత్రలుగలిగి యెనిమిదవమాత్రయతిగాగల వృత్తము): చూ, రగడ.

హరిణప్లుతము, అం: చూ, కరణములు.

హరిణము, సం. వి. అ. పుం, స్త్రీ 1. జింక. (మనస్సును హరించునది): అజినయోని, ఆజినయోని, ఏకవీరుఁడు, కురంగమము-కురంగము, కృష్ణతారము, గౌరము, ఘోరము, మృగము, లిగువు, వలనము, వాతాయువు, సారంగము. (తె. ప.)— ఇఱ్ఱి, జింక, దుప్పి, నులికొమ్ములమెకము, పిఱికిమెకము, మెకము—మెగము, లేటి—లేడి. తద్విశేషములు:—౧. దుప్పికి:-పృషతము-పృషత్తు. (తె)—కారుకొమ్ము మెకము, దుప్పి, పొడమేనుమెకము, పొడలమెకము; ౨. ఆఁడుదుప్పికి:-హరిణి. (తె.)—పిడి, పెంటిజింక; ౩. ఆఁడుజిక్కకు:-మృగి. (తె.)— లిగువు, లేటి-లేడి; ౪. మగజింకకు:-(తె.)-లేటి-లేడి; ౫. తెల్లని వెంఱుకలును మెత్తని తోలునుగల యిఱ్ఱికి:-రంకువు; ౬. గాలికెదురునడిచెడి యిఱ్ఱివంటి మృగమునకు:-జవి, వాతప్రమి, వాతమృగము, వాతాయువు; ౭. పెద్దకన్నుల నల్లలేడికి:—ఏణి; ౮. పెద్దకన్నుల యిఱ్ఱికి:-ఏణము; ౯. ఎఱ్ఱని చిన్నజింకకు:—శంబరము-సంబరము; ౧౦. కొంచెముపొడవుగల జింకకు:-కురంగము; ౧౧. చిత్రవర్ణముగలిగి యజ్ఞమునకుఁదగినయిఱ్ఱికి:-కృష్ణము, నిరంజనము; ౧౨. యజ్ఞమునకుఁదగిన చిత్రవర్ణపులేడికి:— కృష్ణశారము-కృష్ణసారకము-కృష్ణసారము (ఇఱ్ఱి=లేడి అనికొందఱు); ౧౩. బోయవానిచేత యెడమప్రక్క గాయము చేయఁబడిన జింకకు:—ఉత్తరేర్మము; ౧౪. శివునిచేతి యిఱ్ఱికి:- కమలము, కోమలము; ౧౫. ముప్పదియంగుళముల పొడవుగల యిఱ్ఱికి:—చీన-చీనక-చీనము, చీని; ౧౬. గోకర్ణము. (తె.)-కడంజు-కడఁజు-కడీతి, కణఁజు-కణీతి-కణుఁజు; ౧౭. హరిణభేదములు:-(౧.) కందళి-కదళి; (౨) కురంగమము-కురంగము; (౩.) ప్రియకము; (౪.) కాలపృష్ఠము; ౫.) చమూరువు-సమూరువు, రామము. (తె.)-దుప్పి; ౬.బుఱ్ఱజింక:(జింక=ఇఱ్ఱి; దుప్పి=చమూరువు; లేడి=జింక; అనివాడుక); 2. తెలుపు: చూ, వర్ణము. 6. పుం. 3. (మనస్సును హరించునది.) పసుపుతోఁగూడిన తెలుపు: చూ, వర్ణము. 6. విణ.4. తెల్లనిది, చూ, వర్ణము. 6; అం 5: చూ, గతులు.

హరిణాశ్వ, అం; చూ, మధ్యగ్రామగత మూర్ఛనలు

హరిణి, వి.సం. ఈ. స్త్రీ.1. ఆఁడుజింక: చూ, హరిణము. 1;

2. ఒకయప్పర స్త్రీ: చూ, వేలుపులు; 3. బంగారు ప్రతిమ: కిర్మి, పుత్తళిక. (తె.) పుత్తడి, తద్విశేషములు:—౧. విష్ణ్వాది మూర్తులకు సదృశముగా శిలాదులచేతఁజేసిన ప్రతిమకు:— అర్చ, పాంచాలి-పాంచాలిక, పుత్తళి, ప్రతికృతి, ప్రతిచ్ఛాయ, ప్రతినిధి, ప్రతిబింబము, ప్రతిమ, ప్రతిమానము, ప్రతియాతన, బింబము, బేరము, మూర్తి, విగ్రహము. (తె.ప.) చిట్టె, చిత్తరువు, పతిమ, పుత్తడి, బొమ—బొమ్మ, సకిన-సగిన; ౨. లోహపుబొమ్మకు:—కిర్మి, పుత్తళిక, పుత్రిక, ఱూర్మి—సూర్మి; ౩. తగరపుబొమ్మకు.— త్రపుసము—త్రాపుసము; ౪, సున్నపుగచ్చు బొమ్మకు.—అంజలికారిక; ౫. అయఃప్రతిమ. (తె.)—ఇనుప పమిదె, ఇనుపబొమ్మ (చూ. పాత్రము. 6–౫౧: చూ, సూర్మి); ౬. కసవుతోఁ జేసినబొమ్మకు.— చంచ; ౭. రంగుబొమ్మకు.— (తె.)—బజిగేడి; ౮. (తె.)— గండారపుబొమ్మ, వెఱిబొమ్మ; ౯. కొయ్యబొమ్మకు,—కురంటి, దారుగర్భ, దారుపుత్రిక, శాలభంజిక-సాలభంజిక; ౧౦. వ్రాసినబొమ్మకు:—చిత్రము. (తె.)—చిత్తరువు; 4: చూ, వృత్తము. 1 ("న, స, మ, ర, స, వగణములు. 12 యతి. 17వ ఛందస్సు."); 5 అడవిమొల్ల*: అంబష్ఠ, గంధపత్రి, గణిత, గుణోజ్వల, యూథిక, వన యూథిక, అజిధ్వ, వాసంతి(వాసంతిక), శిఖండి.(తె.)-అడవి మొల్ల, ఏఱుమల్లియ (ఏఱుమల్లె). (మొల్లకు:—చూ, హసంతి. 2.); విణ. 6. ఆకుపచ్చవర్ణముగలది: చూ, వర్ణము. 6.

హరిణీజాతి, అం: చూ, అవాంతరజాతులు.

హరిత, సం. వి. ఆ. స్త్రీ. గటిక*: చూ, తృణము. 1. తద్విశేషములు:—౧. తెల్లగటికకు.—నాడి, మంగళ; ౨. తుంగకు:—నీరదము: ౩. నీవారతృణమునకు:— (తె.)— నీరువరి; ౪. లేఁతకసవునకు.—బాలతృణము, శాదము; (తె)—నల్ల గటిక, పచ్చిక, వసిరిక, లేఁగసవు; ౫. అగ్నిచుట్టు పఱిచిన దర్భకు.—పరిస్తరణము; ౬. పర్వటమునకు:— (తె.)— పిచ్చిక కాలు; ౭. తృణకాండమునకు.—(తె.)— పుడక-పుడుక. పుల్ల; ౮. తృణద్రుమమునకు: (తె.) పులమ్రానుు; ౯. (తె.) పెద్దగటిక; ౧౦. తృణశ్రేణికి.— (తె.) పొలఁకు; ౧౧. మంచుకదిసిన గడ్డికి.—(తె.) పోఁకు-పోఁపు; ౧౨. ఒక రకము పచ్చికకు — (తె.) పొత్తరమల్లు; ౧౩. కుథమనుదర్భకు.— ప్రస్తరము: ౧౪; గంధతృణము (వాసనగడ్డి) నకు.— ప్లవము, భూతికము-భూతీకము; ౧౫, దర్భకు. — బర్హి-బర్హిస్సు: ౧౬. పెద్దకిక్కిసకు. — బృహన్నలము; ౧౭. బ్రహ్మ మేఖలము; ౧౮. నాగముస్తెకు.-భద్రము; ౧౯. కామంచి కసవుకు.—భూతికము—భూతీకము; ౨౦, చీఁపురుకసవుకు,-భూతికము-భూతీకము; ౨౧. ముంజికసవుకు:—మేధ్యము; ౨౨. ముంజదర్భకు:—యజ్ఞియము, ముంజము. (తె.)—జన్నియ-జన్నె, పునిక, ముంజి; ౨౩. కిక్కసకసవుకు:—విభీషణము; ౨౪. అవురుగడ్డికి:— వీరభద్రము; ౨౫. ముస్తకు:—నాగరము, పితరము, వనజము, వరాహము, వల్లి, వారిదము, ౨౬. పటుర్వివముస్తెకు:— వృత్తముస్తకము; ౨౭. తృణతతివిశేషమునకు:— (తె.)—రేవంద, వంద,-వందియ—వందె—వన్నియ—వన్నె; ౨౮, గవనుకు:—పంసరణము; ౨౯. (చూ, ముస్తకము: తృణము. 1.)

హరితకము: సం. వి. అ. న. (పచ్చనైయుండునది) కూర, శాకము, శిగుర్వివు; చూ, వ్యంజనము. 1.

హరితపత్రిక. సం. వి. ఆ. స్త్రీ: గారుత్మత పత్రిక, ప్రాచి, బర్హ పుష్పము—బర్హిపుష్పము—బర్హము, (తె.)- పచ్చకు*.

హరితమంజరి. సం. వి. ఈ. స్త్రీ: (తె.)— కుప్పెంట*.

హరితము. సం. వి. అ. పుం. 1. (మనస్సును హరించునది.) ఆకుపచ్చన (రూ-హరి-హరిత్తు-హారితము.); చూ, వర్ణము. 6. తద్విశేషములు;— ౧. చిత్రవర్ణమునకు.— శారము; ౨ చిత్రవర్ణముకలది;—శారము; ౩. ఆకు పసుపునకు;-శ్యామము; ౪. ఆకుపచ్చనిది:—శ్యామము; ౫. తెలుపునకు—శ్వేతము; ౬. తెల్లనిది;—శితి, శ్వేతము. చూ, వర్ణము. 6); ౭. పచ్చగుఱ్ఱము; చూ, హయము; ౮. పచ్చపిట్ట: రూ—హారీతము. (తె.)— గిజిగాఁడు-గిజ్జిగాఁడు, పచ్చపిట్ట, పచ్చ పులుఁగు, పసిరిక, పసిరిక పిట్ట, పసుపుఁబిట్ట. పసుపు ముద్ద; 4. పచ్చపెసర*; చూ, పెసర; ౫. చూ, సింహము; 6. అడవిమునగ*; చూ, శిగుర్వివు; విణ. 7. ఆకుపచ్చనిది: చూ, వర్ణము. 6; అం. 8. చూ, వర్ణములు (అశ్వశాస్త్రము లోనిది.)

హరితసగోత్రము. అం. (ఆంగీరస, అంబరీష, యవనాశ్వ): చూ, గోత్రము. 13.

హరితస్మృతి. అం; చూ, మూలస్మృతులు.

హరితాళకము. సం. వి. అ. న. = హరిదళము—అరిదళము; చూ, హరిదళము.

హరితాళము. పై.—

హరిత్తు. సం: వి. త్. స్త్రీ. 1. (తపస్సులను హరించునట్టివి. వీనిచే నజ్ఞానము హరింపఁబడును.) దిక్కు: ఆశ, ఐ, కకుప్పు, కాష్ఠ, గోవు, దిక్కు—దిశ-దిశి. (తె.)— ఆస, కడ, కెలఁకు, కెలను, చక్కటి, చెఱఁగు, దిక్కు, దిస-దిస్సు-దెస, వంక, వలఁకు—వలఁకువు, వలను. తద్విశేషములు (చూ, దిక్కులు):— ౧. తూర్పునకు, -పూర్వదిశ, పూర్వ, ప్రాగ్దిశ, ప్రాచి, ఐంద్రి. (తె.)- తూరుపు-తూర్పు-తూఱుపు, తొలుదెస; ౨. దక్షిణమునకు :— (చూ, సవ్యము, 2.) అనుత్తరము, అపసవ్యము, అపాచి-అవాచి దక్షిణము, యామ్య. (తె)— కుడి, దక్కినము, వలకడ, వలను, వలపల, వలపు; ౩. పడమరకు:-అవ్యక్రపతీచి, వారుణి, పశ్చాద్భాగము—(తె.)—పడమట—పడమర, వెనక-వెనుక—వెన్క; ౪ ఉత్తరదిక్కునకు:— చూ, సవ్యము. 1) ఉత్తరము (తె.) — డాకడ, బడుగు-బడువు, వడదెస; ౫. ఆగ్నేయము; ౬. ఆంధకి, నైర్ఋతి; ౭. అనంత, ఉత్తరపద, వాయవ్యము. (తె.)— మూఁడవ మూల; ౮.అపరాజిత ఈశాన్యము, పూర్వోత్తర; ౯. మొదటి దిక్కుది:—పూర్వము, పౌరస్త్యము; ౧౦. తూర్పుదిక్కు-

నందలిది:—పాశ్చ్యము; ౧౧. పడమటిది:— పశ్చిమము ౧౨. (పండుకొనునపుడు) తలయుంచుకొనెడి దిక్కునకు:- (తె)—తలగడ, తలయంపి, తలాట, తలాటి-తలాండ్ర-తలాఁడు—తలాఁపి — తలాఁపు —-తల్లఁడ —తల్లఁపి; ౧౩. మాఱు మూలకు:— (చూ. కోణము, చూ, ఏంగిలు): ౧౪. రెండుదిక్కుల నడుమునకు, అ. పడిశము, (తె.)—అయిమూల—ఐమూల-మూలవాయు, విదిక్కు:

పుం. 2. ఆకుపచ్చరంగు: చూ, వర్ణము. 6; 3. పచ్చ గుఱ్ఱము, హరితము: చూ, హయము; 4. చూ. సింహము; పుం. న. 5. గఱిక: చూ, తృణము. 1; విణ. 6. ఆకు పచ్చనిది: చూ, వర్ణము. 6.

హరిదశ్వుఁడు. సం. వి. అ. పుం. (పచ్చనికాంతిగల గుఱ్ఱము గలవాఁడు) రవి: చూ, సూర్యుఁడు.

హరిదళము, వై వి. రూ.హరితాళమ్ =అరిదళము. కాశీ. 1, ఆ. 122. రూ—అరిదళము. (సం. వ.)— ఆలంతాళము, ఆలము-ఆళము, కనకప్రభము, కనకరసము, కర్పూరము, కాంచనకము, గోదంతము, గోరోచము, చిత్రాంగము, తాలము, తాళకము, దళము, నటభూషణము. పింజరము, పిండాలకము, పీతనము, పులకము, బిడాలకము, హరితాళకము, హరితాళము—హరీతాళము.

హరిదాసు, వా. వి. రామదాసు: చూ, హరిభక్తుఁడు.

హరిద్ర, సం. వి. ఆ. స్త్రీ. 1. పసుపు, నిశాహ్వా: చూ, వర్ణము. 6; అం.2:చూ, అంజనములు. (హరిద్రము అనికొందఱు.)

హరిద్రము: అం: చూ, శస్త్రములు.

హరిద్రవము, సం. వి. అ. పుం: చూ, హరిద్రువు*.

హరిద్రాభము సం. వి. అ. పుం. 1. పసుపురంగు: చూ, వర్ణము. 6; విణ, 2. పసుపువర్ణముగలది: చూ, వర్ణము. 6.

హరిద్రువు, సం. వి. ఉ. పుం. వ్రమానిపసుపు*: అంకపీలి, కటంకట. కటంకచేరి, కర్కటిని, కర్పూరకము-కర్పూరకము, కాంతిదాయకము, కామవతి, కాలీయకము--కాలేయకము—కాలేయము, కాల్పకము, కాల్పము, కాల్యకము, కాష్ఠ, కుసుంభకము, దారుహరిద్ర, దార్వి. నిశ. పచంపచ, పర్జని-వర్జని, పీతదారువు, పీతద్రువు, ప్రగ్రహము, వరచందనము, హరిద్రవము. (తె. వ.)— ఎఱ్ఱకసింద, మానిపసుపు-మానుపసుపు-వ్రమానిపసుపు-వ్రమానుపసుపు.

హరినామసంకీర్తనము, అం: చూ, రాజలక్షణములు.

హరిన్మణి, సం.వి.ఇ.పుం.పచ్చ, మరకతము:చూ, రత్నములు.

హరిపర్ణము, సం. వి. అ. పుం. ముల్లంగి: చూ, హస్తికంద.

హరిప్రియ, సం. వి. ఆ. స్త్రీ. 1. వెన్ననెదకొమ్మ: (హరికిప్రియురాలు)): చూ, లక్ష్మి. 1; 2. పుడమి: లిగువు, వలజ, విశ్వధారిణి: చూ, భూమి. 1. తద్విశేషములు:-౧. యుద్ధభూమికి:— రంగము తద్వి:-(౧) భయంకరమైన యుద్ధభూమికి:—వీరాశంసనము-వీరాశసనము; ౨. మాషములు పండునది (పొలము):-మాషీణము (మాష్యము; ౩. యవలు పండు పొలమునకు:-యవక్యము, యవ్యము, షష్టిక్యము; ౪.లంకనేలకు:-సతీనకము-సతీలకము;౫.శర్కరభూమికి:-సికత, (తె.)— మొరపనేల--మొరపునేల—మొరసునేల; ౬. గనిమచేరికనేలకు:- (తె.)- ముదల; ౭. పెసలుపండు పొలము:-మౌద్గీనము; ౮. బావులనీళ్ళు పాఱించి పండించెడి పొలము:- (తె.)-ములుము; ౯. గనికి:- యోని; ౧౦. వరిమడికి:- రాజిక, వలజము (చూ, భూమి. 1—౪౨); ౧౧. మన్నుకు:-రోదసి; ౧౨. ఇల్లు మొదలగునవి యేర్పఱుపఁదగినభూమికి:- వాస్తువు. (తె.)- లోఁగిలి; ౧౩. ఇసుకతోఁగూడిన కరవాఁకకు. (తె.)- లంక; ౧౪. పొగాకు వ్రత్తి పండెడు నేలకు:- (తె.)- లంక; ౧౫. ఒకసారి దున్నిన నేలకు:-సీత్యము; ౧౬.కంకరమన్ను కలిసిననేలకు. (తె.)- వెలిక త్తెరనేల: ౧౭. మెట్టనేలకు:-(తె.)- వెలిగడ; ౧౮. దున్ననినేలకు:-(తె.)- వేవిలి; ౧౯. నిరుడుదున్నిన పొలమునకు:—(తె.)—వేవిలి; ౨౦. రాజనాలువండెడు పొలమునకు:-శాలేయము; 3. తులసి*: కఠిల్లకము, కఠిల్లము, కాయస్థ, కాసఘ్నము, చక్రపర్ణి, తులసి, దేవదుందుభి. పావని, బృంద, రాజమాత. (తె.)-తొలసి-తొళసి. తద్విశేషములు:-౧, కటుపత్రము, కురేరజము, గంధపత్రము, గంధవహాలము, శ్వేతతులసి, సితార్జకము. (తె.)— తెల్లతొళసి; ౨. కాండమణి, రామతులసి, రామదూతి, సూక్ష్మపర్ణి; ౩. కృష్ణతులసి, కరాళకము, కాలతులసి, కృష్ణ, కృష్ణార్జకము, గంధతులసి, బహుమంజరి. సురస. (తె.)—నల్లతొళసి; ౪. క్షీవకము. (తె.)-అడవితొలసి; ౫. గంధనామము, గంధపణిజ్జకము. (తె.)- ఎఱ్ఱతొళసి (ఇదె రక్తతులసి); ౬. ఫణిర్జకము. (తె.)-కుక్కతొళసి; ౭. భూతులసి. (తె.)—నేలతొళసి*; 4. ఏకాదశి: చూ, హరివాసరము.

హరిబువ్వము, దే.వి.బువ్వంబంతి-బువ్వము:చూ,సాదము.(1)-౬.

హరిభక్తి, అం: చూ, రాజలక్షణములు.

హరిభక్తుఁడు, సం. వి. అ. పుం. విష్ణుభక్తుఁడు. (తె.)—ఆళువారు-ఆళ్వారు. తద్వి:-రామదాసు, హరిదాసు.

హరిమంథకము, సం. వి. అ. పుం. చణకము: (గుఱ్ఱములచేతదినఁబడునది: చూ, నెనగలు.)

హరిమంథజము, —పై.—

హరిరక్ష, సం. వి. ఆ. స్త్రీ. తలంటుఅయిన పిదప జలము తలచుట్టూ ద్రిప్పుచుచేయు ఆశీర్వాదము: శ్రీరామరక్ష.

హరిలాంఛనము, సం. వి. అ. పుం. పీత: ఆరువు, ౫. కర్కటకము, కర్కటము, కర్కము, కుటరువు, కురుపిల్లము, కులిరము—కులీరము—కుళీరము. జలబిల్వము, పీతము, ముఖాస్తము, వహి. (తె.)—ఎండ్రకాయ—ఎండ్రకాయ, ఎండ్రుక-ఎండ్రిక-ఎండ్రి,నండ్రకాయ,పీత.తద్వి:-పర్వాడువు.

హరివర్షము,సం.వి అ.పుం:చూ,వర్షములు (చూ,ఇలావృతము.)

హరివాణము, సం. వి. అ. పుం.=అరివాణము: చిన్నపళ్ళెము, తట్ట: చూ, పాత్రము. 6. తద్విశేషములు:—౧. బరణికి:-వస్నము, సంపుటము, సముద్గకము; ౨. గిండికి:-వరణము; ౩. పెద్దపళ్ళెరమునకు:-(ము) వీరభద్రపళ్ళెరము; ౪. బొక్కెనకు:—క్షేణి: ౫. యజ్ఞపాత్రకు:— శామిత్రము: ౬. కాచపాత్రకు:-శింఘాణము-సింఘాణము; ౭. చెంబునకు:

శుల్బము; ౮. రాజద్వారాదులయం దుంచఁబడెడి పూర్ణ కలశమునకు:— పూర్ణకుంభము, భద్రకుంబము; ౯. వస్తు సంపూర్ణపాత్రమునకు:- పూర్ణపాత్రము;౧౦. కలశమునకు:— ప్రగ్రీవము; ౧౧. భోజనపుటి (తె.)-బోనపుటిక; ౧౨. నీళ్ళు త్రాగెడి గిన్నెకు:-(తె)-పేలా; ౧౩. తమ్మపడిగముకు:— ప్రతిగ్రాహము;౧౪,అంచుకంచముకు.-(తె.)-మండకంచము; ౧౫, కుత్సితపాత్రమునకు:- (తె.)- బోఁకి; ౧౬. చక్కిలముల లోనగువానినెత్తెడు లోహదళమునకు:— (తె)— చట్రము, బిత్తెడ; ౧౭. స్వర్ణఘటమునకు:- (తె.)- బంగారు కుండ; ౧౮. జోడ్తవెలవలెబలపపు జాతితోఁజేయఁబడిన పాత్రమునకు:- (తె.)- మటిగ; ౧౯. దీపపుప్రమిదెకు:— మల్లకము; ౨౦. గాదెవంటికాఁగు:-(తె.,-రంజిణ-రంజిణి; ౨౧. ఓడలోఁజొచ్చిననీటిని వెలికిఁజల్లెడు పాత్రమునకు:— సేచకము; ౨౨. దొప్పకు:— పుటము, పుటి; ౨౩, వంట పాత్రమునకు:- బాండ్లి; ౨౪. క్రొత్తయిత్తడి పాత్రముల సమూహమునకు:-(తె.)-బణ్ణము; ౨౫. పెద్దతెడ్డునకు:— మహోఖరసి; ౨౬. సోమసూత్రము; ౨౭. చిన్నమూతి పాత్రకు:- (తె.)- లట్టము, లడ్డిగ-లడ్డిగము; ౨౮, చిన్న పాత్రకు:— (తె.)—లోట; ౨౯. నీళ్ళుతెచ్చుకొను పాత్రమునకు:—(తె.)—లోవి, లోహండి; ౩౦, యజ్ఞమునందు పిండివేఁచుగిన్నెకు:— వీచి; ౩౧. గంజాయి పొగఁబట్టెడు పాత్రమునకు:—(తె.)—లాహిరీమోదము; ౩౨. (తె)— సున్నపుఁగాయ; ౩౩. మట్టికంచమునకు:-మల్లకము.(తె.)-మల్ల; ౩౪. కుండకు:-వారి; ౩౫; వంటకుండకు:- (తె.)— వెసల; ౩౬. మూఁకుడుకు:— (తె.)— సావ; ౩౭. ఏతపు బానకు:-మోటగూన, మోటబాన, (చూ, పాత్రము. 6; చూ, భాండము. 3.)

హరివాలుకము. సం: వి. అ. న. నూఁగుదోస*: ఇష్టగంధము, ఏలువాలుకము— ఏలావాలుకము, ఐలేయము, కచామోదము, కపిత్థత్వక్కు, కర్కటము, కాండిక, కుంతలోశీరము కుష్ఠగంధి, గంధత్వక్కు, దుర్వర్ణము, వాలుకము, శివము, సుగంధి. (తె. ప) కూఁతురుబుడమ, నూఁగుదోస— నూదోస. తద్విశేషములు:—— ౧. దోసకు:— ఇర్వారువు— ఈర్వారువు, ఉర్వారువు—ఉర్వారుకము, ఏర్వారువు,కర్కటి, కర్కటీ,కర్కరి-కర్కలి, (తె.) దోస; ౨. పెద్దదోసకు:— రాజకర్కటి, కాలింగి. (తె.)-పెద్దదోస; ౩. నక్కదోసకు:- కటుదళ, కమండలువు, కర్కచిర్భటి, క్షుద్రామ్ల, క్షేత్రజ, చిర్భటి—చిర్భటి—చిర్భటము, వాటికి, శశాండులి. (తె.)- నక్కదోస; ౪. తియ్యదోసకు:—కులకర్కటి, కుళ, చీకాకర్కటి, మధుకర్కటి, మధుబీజపూరము. (తె.) తీయదోస, ౫. చేఁదుదోసకు.- క్షేత్రరుహ, ఛదిని, త్రపుస, మూత్రఫల, వాలుంగి,వాలుంగిక, వాలుకీకర్కటి, (తె)-చేఁతిదోస; ౬. ముఱదోసకు.—త్రపుకర్కటి. రోమని. (తె.) ముఱుదోస, ముఱుదోసతీఁగె; ౭. కరుబూజాదోసకు. అతిక్తఫల, అదద్భుజ, వృత్తకర్కటి. (తె.)— కరుబూజాదోస. (కరుబూజా పుచ్చ అనికొందఱు.): ౮. పగిలిన దోసకాయకు— ఇర్వారుకు క్తిక, స్ఫుటి; ౯. దోసకాయకు:— బాల్వంగి; ౧౧ ఒకరకముపుచ్చకు:-వెట్టిపుచ్చ చూ, పుచ్చ

హరివాసరము. ఆం ఏకాదశి; తిథులకు:—౧ (తె.)పాడ్యమి (సం. —ప్రతిపత్తు వహ్నిదేవత; ౨: ద్వితీయ, విదియ; ౩. తృతీయ. (తె)—తదియ-తద్దె; ౪: చతుర్థి, చవితి; ౫.పంచమి: ౬ షష్టి; ౭:సప్తమి; ౮: అష్టమి; ౯: నవమి; ౧౦: దశమి; ౧౧: ఏకాదశి, హరివాసరము; ౧౨: ద్వాదశి. (తె.) దోదసి: ౧౩: త్రయోదశి; ౧౪. చతుర్దశి, (తె:)బూదె ౧౫: చూ. పున్నమ; ౧౬: చూ, సూర్యేందు సంగమము తద్విశేషములు: — (౧) జయతిథికి. — విజయ. (౨) సంపూర్ణకళలతోఁగూడిన పున్నమకు; — రాక: (౩)· శివరాత్రి. (తె:) బూదె; పున్నమతోఁగూడినవి:-చైత్రి; వైశాఖి జ్యేష్ఠి; ఆషాఢి; శ్రావణి; భాద్రపది; ఆశ్వయుజి; కార్తికి; మార్గశీర్షి; పౌషి; మాఘి; ఫాల్గుణి (ని). ఇత్యాది.

హరివాహనుఁడు. సం: వి. అ. న. గరుత్మంతుఁడు: అక్షుఁడు. అమృతాహరణుఁడు, అరిందముఁడు, అరుణావరజుఁడు అహిద్విషుఁడు, అహిభుక్కు, ఇంద్రజిత్తు, ఇంద్రారి, ఉన్నతీశుఁడు, ఉపచారుఁడు, కశ్యపనందనుఁడు, కామాయువు, కాశ్యపి, కిరాతాశి, క్షేమకృత్తు: క్షేమము, ఖ. ఖగపతి, ఖగాంతకుఁడు, ఖగేంద్రుఁడు, ఖగేశ్వరుఁడు, గజకూర్మాసి, గరుడుఁడు, గరుత్మంతుఁడు. తార్క్ష్యుఁడు; ద్విజరాజు. నాగాంతకుఁడు, నాగాశనుఁడు, పక్షిసింహుఁడు, పన్నగాశనుఁడు, భుజగాశనుఁడు, రథాయనుఁడు, వ్రజితుండుఁడు, వినతేయుఁడు, వినాయకుఁడు, విరాట్టు, విష్ణురథము, వైనతేయుఁడు, శాల్మలి, శివౌకసుఁడు, సుధాహరుఁడు, సుపర్ణుఁడు సుముఖసువు, స్వర్ణపక్షుఁడు (తె. ప.):— క్రీడిచెలితేరు, గరుటామంతుఁడు—గరుటాలమంతుఁడు, గరుటి—గరుడి, చిలువతిండి, చిలువమేఁతరి, చుక్క-నుదుటిపిట్ట, తల్లిపేసటఁబాపినదంట, తుప్పెపురుగుగుంపు గొంగ; తెఱగంటిబోనము తెచ్చినలావరి, తెలిమోముపక్కి, తొడలులేనివాని నైదోడు, నల్లనయ్యరవాలా, పక్కిరాయుఁడు, పాఁపమేపరి, పాఁపమేపుడు, పాములమేఁతరి, పాములవేఁటగాఁడు, పులుఁగులదొర, పులుఁగుబొల్లఁడు, పులుఁగుజేఁడు, పెందిరువడి, బొల్లిగద్ద-బొలిగ్రద్ద, బొల్లినెమ్మొగముపిట్ట మరునయ్యతేజి, మేలిచ్చుపులుఁగు, వెన్నుపడగ, వెన్ననరదము. తద్విశేషములు:—౧. గద్దకు.— కంకము, గృధ్రము, దక్షిణ్యము-దాక్షిణ్యము, దీర్ఘదర్శి, దూరదర్శి (తె.)-గద్ద, గ్రద్ద; ౨. (తె.) తేనెగద్ద, ౩; ఆతాపి, ఆతాయి—ఆదాయి, కంఠనీలకము, కువలాయితము, క్ష్ణుయి, చిరంభణము· చిల్లము, చుల్లము. (తె.) చింద, చీఁద, చీపర; పిన్నగ్రద్ద, పీగ్రద్ద, పీతిరిగ్రద్ద; ౪. ఒకరకము పెద్దగ్రద్దకు: — (తె.) బందు, బోరువ; ౫: గృధ్రరాజము, జటాయువు; ౬: కంకణము-కంకణాయి: (చూ, లోహపృష్టము); ౭: (తె.) పెన్నడపులుఁగు: చూ, లకుముకి; ౮. (తె.) వరుగు; ౯. (తె.) బందు. బోరువ.

హరిశ్చంద్రుఁడు. ఆం: చూ, చక్రవర్తులు.

హరిహయుఁడు. సం: వి. అ. పుం. (పచ్చనిగుఱ్ఱములు గల వాఁడు.) ఇంద్రుఁడు: చూ, సహస్రాక్షుఁడు.

హరిహరము. అం: చూ, క్షేత్రములు-తీర్థవిశేషములు.

హారీతస్మృతి. అం: చూ, స్మృతులు.

హారీతకి. సం: వి. ఈ. స్త్రీ- (రోగములుహరించునది,)కరక* అనంత, అభయ, అమృత, అమోఘ, అవ్యథ, కల్య, కాయస్థ, చేతకి-చేతనకి-చేతుకి, పాచని, పూతన, రేచకి, వయస్థ, శివ, శ్రేయసి, హైమవతి, (తె) కరక. తద్వి.— సీమకరక*. (శ్లేష్మహరము. విరేచనకారి)

హారీతాళము. సం: వి. అ. న: చూ, రూ-హరితాళము.

హరుఁడు. సం: వి. అ. పుం: చూ, శివుఁడు.

హరువు. దే. వి. 1. మనోజ్ఞత: చూ, హృద్యము; 2. నాణె మైనది: చూ, వ్యాపారము. 1;విణ. 3. మనోజ్ఞము. అచ్చ అ. కాం. 4: చూ, హృద్యము; వి. 4, నాణెము. అచ్చ. కిష్కిం, కాం. 1: (చూ, లోహము. 1,): నాఁడెము-నాణియము-నాణెము, (సం:) కలధూతము కలధౌతము, నాణకము. రూప్యము- రౌప్యము. తద్వి.— రెండుకాసుల నాణెమునకు.—(తె.) పయికము-పైకము.

హరువుకాఁడు. దే. వి. రూ-హర్వుకాఁడు-కర్మదక్షుఁడు, వితమరి: చూ, వ్యవహర్త, 2.

హరుసము. వై. వి.=హర్షః. రూ అరసము. ఉ, రా. 2, ఆ. 194: చూ, హ్లాదనము.

హరుసించు. వై. అ. క్రి: చూ. సంతోషించు.

హరేణువు. సం: వి. ఉ. స్త్రీ. 1. (హరేణువు అనికొందఱు. రోగములను హరించునది). రేణుకయను గంధద్రవ్యము: చూ, రాజార్హము. 1-3; పుం. 2. లంకలు. (గుండ్రని సెనగలు అనియు నూఁగుదోసఅనియు కొందఱు): చూ, లంకపొలము (చూ, భూమి. 1.)

హర్కారా. వా. వి. వార్తాహరుఁడు: చూ, వేగువాఁడు.

హర్మ్యము. సం: వి. అ. న. (మనస్సును హరించునది.) (రూ-హార్మి) మిద్దెటిల్లు, (ధనికుల) మేడ: చూ,సదనము.1

హర్యక్షము. సం. వి. అ. పుం. పచ్చకన్నుల మెకము: చూ, సింహము 1.

హర్యక్షుఁడు. సం; వి. అ. పుం. కుబేరుఁడు: చూ, శ్రీదుఁడు.

హర్వుకాఁడు. దే. వి: చూ. రూ హరువుకాఁడు.

హర్ష. అం, చూ. మాళవక్రైశికిజిభాషలు.

హర్షకుఁడు సం;విణ.సంతోషింపఁజేయువాఁడు;చూ,హృష్టుఁడు

హర్షణము, సం. వి. అ. న. 1. సంతోషించుట: చూ, హ్లాదనము; పుం. 2: చూ; యోగములు; 3. ఒకానొక నేత్రరోగము. తద్వి:- ౧. గిరి; ౨. తిమిరము; ౩, (తె)— కీసర, పర, పొర; ౪. నేత్రరోగమునకు.—అభిష్యందము, అభిసదము,అభిసంధము, అర్జునము, అర్బుదము; అర్మము, కచ్ఛము, కాచము, కుంచనము, కోధము, పిచ్చటము; పిష్టకము,బిడాలము, శుక్తి. (తె.)-కంటితెవులు; ౫. (తె)- అయిర-ఐర, అవిరి,కంటికలఁక,కలఁక;తద్వి:- ౬, (తె.)- కండకన్నులు; (౭) (తె.)—కాయ; ౮. కంటిపువ్వునకు:— శుక్రము; ౯. కంటినొప్పికి ;— మంథము; (చూ, రోగము. 1.)

హర్షణుఁడు, సం. విణ. సంతోషించువాఁడు: చూ,హృష్టుఁడు.

హర్షమాణుఁడు, సం. విణ. సంతోషమునొందిన మనస్సు గల వాఁడు: చూ, హృష్టుఁడు.

హర్షము, సం. వి. అ. పుం. రూ—హరుసము. (సంతోషము=హర్షము); చూ, హ్లాదనము.

హర్షస్వనము, సం. వి. అ. న. కిలకిల: చూ, స్వరము. 2.

హర్షి; సం, విణ. సంతోషము గలవాఁడు; చూ, హృష్టుఁడు.

హర్షించు, సం. అ. క్రి=హరుసించు. 1. చూ, సంతోషించు; 2. చూ, సమ్మతించు.

హల, సం. అవ్య. చెలికత్తెనుగూర్చిఁబిలుచుట: చూ. సంబోధనార్థకము.

హలబంధము, అం: చూ, శబ్దాలంకారములు.

హలభృత్తుఁడు, సం. వి. అ. పుం. ఉపవర్షమహాముని: చూ, సన్న్యాసి.

హలము, సం. వి. అ. న. 1. రూ—హాలము (భూమినిగీఱునది). నాఁగలి. (బలరామునిహలము సంవర్తకము): చూ. లాంగలము. తద్విశేషములు:—౧. పాపటమునకు:— (తె.)—గుంటక-గుఁటుగు-దిండు-ద్రిండు, పాపటము,—పాపనము; ౨. (తె.)- మెట్లగుంటక; ౩. కఱుకోలకు:— పాలము, ఫలము: చూ, కఱుగోల. 2; అం. 2; చూ, ముప్పదిరెండాయుధములు.

హలముఖి, అం. చూ, వృత్తము.1.("ర-న-స-శవచందస్సు.")

హలహలము, సం. వి.అ.పుం: చూ, రూ—హాలాహలము. 1.

హలాపుష్పము, సం. వి. అ. పుం. ఉమ్మెత్త*: ఉదర్క-ము, ఉన్మత్తము, కంటకిఫలము, కంటఫలము, కంతము, కనకము, కనకాహ్వయము, కాంచనము, కాంచనాహ్వయము, కార్యపుటము, కాహళాపుష్పము. కితవము, కూటకృత్తు, కైటర్యము, ఖలము, గ్రామ్యము, గ్రాహి, ఘాంటికము, చలపత్రకము, జాంబూనదము, జాతరూపము, దుత్తూరము-ధుత్తూరము, ధుర్తూరము, ధుస్తూరము, ధూర్తము, ధవము, బృహత్పాటలి, మదనము, మాతులము, శాతకుంభము, హాటకము, హేమము. (తె.ప)ఉమ్మెత-ఉమ్మెత్త.తద్విశేషములు: కృష్ణధుత్తూరము, కృష్ణపుష్పము, కృష్ణపుష్పిక, క్రూరధూర్తము, త్రిపుష్పి, పుష్పీ మోహిని, మోహిని, హేమిక. (తె.)— నల్లఉమ్మెత్త*.

హలాయుధుఁడు, సం. వి. అ. పుం. 1. బలరాముఁడు. (నాఁగేలు ఆయుధముగాఁగల వాఁడు.); అచ్యుతాగ్రజుఁడు, అనంతుఁడు, ఏకకుండలుఁడు, కామపాలుఁడు, కాలభృత్తు, కాలిందీకర్షణుఁడు, కాలిందీ భేదనుఁడు, కాళింది, గుప్తచరుఁడు, తాలధ్వజుఁడు, తాలభృత్తు, తాలాంకుఁడు, నీలాంబరుఁడు, ప్రలంబఘ్నుఁడు, ఫాలుఁడు, బలదేవుఁడు, బలభద్రుఁడు, బలరాముఁడు, బలుఁడు, భేదనుఁడు, మధుప్రియుఁడు,ముసలి, రాముఁడు, రుక్మిదారి, రేవతీరమణుఁడు,

రౌహిణేయుఁడు, శేషుఁడు, సంకర్షణుఁడు, సంవర్తకుఁడు, సీరపాణి, సౌనంది, హలిహాలుఁడు. (తె. వ):— ఒంటిపోఁగు, కప్పుచేటిగొఁగ, కలపతాల్పు, జమునగొంగ, తాటిడాల్‌దొర, తాటిపడగవాఁడు; తెల్లనిదొర, తెల్లనిమయిదంట, దుక్కిచాలు దాలుపు, నలుపుగింపెము దాల్పు, నల్లవలువ దాలుపు, నాఁగటిజోడు, నాఁగలివాల్‌జోడు, బలియుఁడు, రోఁకలితాల్పు, వెన్నదొంగయన్న, వెట్టినీల్గ మేలువాఁడు.(ఇతనినాఁగలిసంవర్తకము,రోఁకలిసౌనందము) 2.మడిఁకదున్నువాఁడు,హలికుండు,హాలి: చూ, వ్యవసాయి.

హలాహలము, సం. వి. అ. పుం: చూ, రూ-హలహలము. (కడుపులో నొకపర్యాయము చీల్చుచున్నట్టును, ఒకపర్యాయము లేనట్టు నుండునది. తాటాకువంటి యాకృతిఁగలిగి నల్లనై గోస్తనాకృతియైన గుత్తులుగలిగి సమీపమందుండెడి వృక్షముల దహించునది. ఇది హిమవత్పర్వత కిష్కింధాదులయందుండును.); 2: చూ, బల్లి; 3. నలికీఁచు; చూ, సర్పము.

హలాహలుఁడు, సం.వి.అ.పుం.ఒకబుద్ధుఁడు: చూ,బుద్ధుఁడు.1.

హలి, సం. వి. ఇ. స్త్రీ. 1. నాఁగలి: చూ, లాంగలము, 1; న్. పుం. 2. (నాఁగలి ఆయుధముగాఁగలవాఁడు) బలరాముఁడు: చూ, హలాయుధుఁడు. 1; 3: చూ, హలాయుధుఁడు. 2.

హలికుఁడు, సం. వి. అ. పుం; చూ, హలి. 2:

హలిని, సం. వి. ఈ. స్త్రీ. 1. విటపమను తటీగొల్ల*: అగ్నిశిఖ. అగ్నిముఖి, అనంత కలికాలి, గర్భపాతని-గర్భపాతిని, లాంగలి, విశల్య, శిఖ, (తె)- చెన్నచెర్ల, చెన్నచెఱకు, తరిగొల్ల-తటిగొల్ల, పొత్తిగడ్డ. నాఁగటిచాలు కూర, పొత్తి, వెన్నదేవి కూర; 2. శక్రపుష్పియను తటిగొల్ల*: అనంత, ఫలిని, విశల్య, శక్రపుష్పి. (తె.)- చెన్నచెర్ల. చెన్నచెఱకు,తరిగొల్ల-తటిగొల్ల, పొత్తిగడ్డ, నాఁగటిచాలుకూర, పొత్తి, వెన్నదేవికూర, వెన్నవెదురు, వెన్నువెదురు కూర; 2. కలికాలియనుతటిగొల్ల*:ఇంద్రపుష్పి, కలికాలి, క్రోష్టి, ఫలిని, లాంగలి-లాంగలికి. (తె.)-పిన్నచెఱకు, అగ్నిజిహ్వా, అగ్నిశేఖరము.

హలిప్రియ, సం. వి. ఆ. స్త్రీ. బలభద్రునికిఁ బ్రియమైనది.) కల్లు; చూ, సుర. 2.

హలిప్రియము, సం. వి. అ. పుం. (మద్యస్థానమగుటచేత బలభద్రునికిఁబ్రియమైనది) కడిమి*; అశోకాలి, ఆలువు-ఆలూవు, కదంబము, కర్ణపూరము, జాలము, నీపము, పులకము, ప్రావృషేణ్యము, ప్రియకము, వృంతపుష్పకము, హరిద్రము. (తె.)—కడకు, కడప, కడమ, కడిమి-కడ్మి. కొరవి. తద్వి.—1, ఉమాప్రియము, కలంబము, కాదంబర్యము, కురవకము, కేలివృక్షము, ధారాకదంబము, నీపము. (తె.)- నీరుకడిమి, మొగులుకడిమి; 2. ధూమకదంబము, ధూళికదంబము. (తె.)- బట్టకడిమి; 3 భూకదంబము. (తె.)— నేలకడిమి; 4. వసంతకడిమి, వాస్తంతి*.

హలిహాలుండు, చూ, హలాయుధుండు.

హల్కా, వా. విణ. అల్పము: చూ, స్వల్పము.

హల్య, సం. వి. ఆ. స్త్రీ. 1. నాఁగళ్లసమూహము: చూ. లాంగము. 1; విణ. 2. నాఁగటిచేత ఒకతూరి దున్నినది (పొలము): చూ, భూమి. 1.

హల్లకము, సం. వి. అ. న. చెంగలువ*: చూ,సహస్రపత్రము. (సంతోషమునుచేయునది. దీనియందు తుమ్మెద తిరుగును)

హల్లకల్లోలము. దే. వి. రూ-అల్లకల్లోలము, జై. 2, ఆ. 33. చూ, వ్యత్యయము.

హల్లీసకము. సం: వి. అ. న. వేష్టితము. స్త్రీలుపెక్కండ్రు చేరిమండలాకారముగాతిరుగుచు చేయు నృత్యము.(నాటికలు పదునెనిమిదింటిలో నొకటి. 1 అంకము, 1 పురుషుఁడు. 8—10 స్త్రీలు. నాట్యగానములు: చూ, (నాటికలు). (చూ, వ్యంజికము. 1.)

హల్లులు. వా. వి. బ. కకారాది హకారాంతము వఱకుఁ గల యక్షరములు.

హవణించు. దే. ప్రే. 1. అలంకరించు. (శకాం. 1, అ. 65,: చూ, సింగారించు; 2. ధరించు; చూ, స్వీకరించు 3;3 చక్కఁబఱచు: చూ. సవరించు; 4: ఉంచు, ఱేఁదు, ఒట్టు, గువ్వళించు,గుప్పు,తగులఁగట్టు, తగులఁబెట్టు, పెట్టు, వేయు(సం:) కీలించు, విన్యసించు.

హవణింపు. దే. వి. 1. అలంకరణము: చూ, భూషణము 2; 2. మనోజ్ఞము: చూ, హృద్యము.

హవణిక. దే. వి. 1. అవధానము: చూ, హెచ్చరిక; 2 అలంకారము: సింగారము. (సం):— మాత్ర, వర్థమానము, శృంగారము, సజ్జ, చూ. భూషణము. 2, తద్విశేషములు:— ౧. కంఠభూషలు.—(౧) మెడతీఁగకు.—(సం) మాలిక; ౨. ముత్యాలదండకు.—(సం.) ముక్తావళి, ముక్తాహారము, లత, (౩) హారాదులముఖ భాగమునకు:-మొగపు; (౪): ముప్పేటపేరు; (౫) హారమునకు:— (సం). మాలిక-మాలికము-మాల్యము, రజతము, వటము, స్రజము; (౬:) (సం) సంపత్తు: (౭) ఏడుపేటలముత్యాల హారమునకు- (సం.) లంబుషము; (౮) నూఱుపేటలహారమునకు-(సం) యష్టిక, లతిక, సరిక, హారము, హారి; (౯) వనమాలకు.—తోఁటమాలియ-తోఁటమాలె, తోమాలియ-తోమాలె, పూదండ, మాలియ-మాలె. (సం) ప్రతిసరము, వనమాల: (౧౦). ఏనూఱుపేటలుగల హారమునకు:-విజయచ్ఛందము; (౧౧) కంఠమాలకు.—(సం)వలయము; (12) విష్ణుమాలికకు:-వైజయంతి; (13) మెడనగ (సరడు)కు:—(సం)కరండము: (14) జపమాలకు—అక్షసరము, అక్షసూత్రము. ౩ కటిభూషలు: — (౧) పదియాఱుపేటలుగల ఱాఁడ్దాని మొలనూలుకు.—(సం) రశన-రసన; (౨) ఏడుసరముల మొలనూలుకు. —(సం), సప్తకి; (౩) ఎనిమిదిసరముల మొలనూలుకు.—(సం) మేఖల; (౪) మూఁడుసరముల మొలనూలుకు.—(సం) సారసనము; (౫) మొలనూలుకు-

(సం) కాంచి, మేఖల, రశన-రసన, సప్తకి, సారసనము;-స్త్రీల మొలనూళ్ళు:-ఇవి ౫:—౧ రశన, ౨. మేఖల, ౩. కాంచి, ౪. సప్తకి, ౫. సారసనము; ౩- కర్ణభూషలు:—(౧) మకర కుండలములకు-మొసలివాపోఁగులు, మొసలి వాయొంట్లు; (౨)పూఁగమ్మకు —వతంసము, (౩) చెవి నగకు.— (సం) లోచకము; ౪. శిరోభూషలు:—(౧).(తె) తములపాకు:-౫. ముఖభూషలు:—(౧) ముఖభూషకు:—మొగపుతీఁగె; (౨): చిన్నవాండ్ర నుదుటినగ: —రాకేక; (౩) బాసికమునకు.—లలామకము. శేఖరము. (తె.)బాసిక దండ, (౪) రాజ్యాభిషేకకాలమున నొసటఁగట్టెడు పట్ట:-(సం) పట్టము, పట్టి. ౬. అంగుళీభూషలు:—(౧) చూపుడు వ్రేలి నగ:—మొండియము-మొండెము; (౨) ఉంగరమునకు:—రింగు-ఱింగు. (సం) వాలకము; (౩) వడుగుంగరమునకు.—(సం) వటువు; (౪) ముద్దుటుంగరమునకు—(సం) వేవి; ౭.భూషణభేదములు:—(౧) బిడ్డలకు కొండెయందుఁ గట్టెడు రావాకువంటిపతకమునకు:-రాకేక; (౨) ఱాడుదాని చేతిగాజు (సూడిగము)కు:—(సం.)వాలకము. 2;(౩)జడ బిళ్ళకు.—వాలపాశ్య; (౪) జొండెమువలె వేసికొనెడు పూదండ:—వైకక్షికము-వైకక్ష్యకము; (౫)గుట్టపునగకు-రుచకము.

హావణిల్లు. దే; అ. క్రి. ప్రకాశించు పంచ. వేం. 1. అ. 70: అంకించు. అలరారు, ఉరడించు-ఉరణించు-ఉరళించు-ఉరవడించు-ఉరవణించు, కాయు, చెంగలించు చెలఁగు,తనుకు, తిలకించు, తీండ్రించు-తీఁడరించు, తుఱఁగలించు, తుఱఁగలిగొను, తులకించు తేజరిలు-తేజరిల్లు, తొంగలించు, తొలఁకు తొలఁకాడు-తొలఁకియాడు, దగదగమను, పిపాళించు' బిత్తరములాడు, బిత్తరించు, మెఱచు. మెఱయు. మెఱుము వరఁగలించు: వఱలు, వెలయు, వెలుఁగు, వెలుఁగొందు, (సం): ఉద్యోతించు,-ఉల్లసిల్లు, జ్వలించు, ద్యోతించు, ప్రకాశించు, విద్యోతించు, విలసిల్లు, శోభించు, శోభిల్లు, తద్వి—౧. నిప్పు మిక్కిలి ప్రకాశించు:—కనకనమను, కనకనలాడు; ౨, మిక్కిలి ప్రకాశించు, —తఱుకొత్తు; 2: చూ, విజృంభించు.

హావణు. దే. వి.ఒప్పిదము విజి, 1, అ.194: చూ.సౌందర్యము.

హావనము. సం: వి. అ. న: చూ, హోమము: 1.

హావనీయము సం:విణ. హోమముచేయఁదగినది:హోమ్యము.

హావము. సం: వి. అ. పుం: 1. ఆజ్ఞ: చూ, నెలవు; 2. పిలుపు: చూ, సంబోధనము; ౩: చూ, యజ్ఞము.

హావశాబ్రాహ్మణులు. అం: చూ, మహారాష్ట్రులు. ("బ్రాహ్మణితో కాఁపురముచేసినయొక బ్రాహ్మణునిసంతతి. దక్షిణ మహారాష్ట్రదేశమున వీరిని చూడనగు, వీరు ఋగ్వేదులు ఆశ్వలాయన సూత్రానుష్ఠాతలు"): చూ, బ్రాహ్మణులు.

హావాలా. వా. వి. 1. శరీరబలము; 2. కాపలా; 3.అధీనము.

హావి. సం: వి. స్. ఇ. న: చూ, రూ- హావిస్సు.

హావిర్యజ్ఞములు. అం: దర్శపూర్ణమాసేష్టి, చాతుర్మాస్యేష్టి పశుబంధేష్టి, సౌత్రామణేష్టి, ఆగ్రయహాణేష్టి. అగ్రయహాసేష్టి, ఆగ్రయణము, నరసస్యేష్టి, (5).

హావిష్యము. సం: వి. అ. న: చూ. రూ- హావిస్సు. 1-2; వా 3: గొప్ప. "నీతప్పునకునీహావిష్యము భవిష్యముఁ దీంచరు."

హావిస్సు. సం: వి. ప్. న. 1. అగ్నిహోత్రమునందు వేల్చుటకు ఇవురఁబెట్టిన యన్నము: హాలి, సాంనాయ్యము-సాన్నాయ్యము: చూ, సాదము. (1)-ళ; 2. నెయ్యి: అంబ, అభిఘార, అమరాశనము, అమృతక, అమృతము, ఆఘారము, ఆజ్యము, అయువు. ఖజిపము, ఘృతము, జననీయము, తోయదము, సర్పి. హావి, హావిష్యము,హోమ్యము (తె)—చేఁదుము, నెయి.—నెయ్యి-నే—నేయి. తద్వి—౧. ఆవునెయ్యికి:—గోఘృతము, హైయంగలీనము; ౨. కాచితేటిన నెయ్యికి.—(తె)-తేటి; ౩. పెరుఁగులోఁగలపఁబడిననెయ్యికి—పృషదాజ్యము; నెయ్యి నూనెలోనగువాని తేట:—మండము; ౪. పర్యఘృతమునకు.— (తె)-తెలి; ౫: ఆజ్యధార: ఇర. (తె)—నేతిచాలు; ౬: చూ, హైయంగవీనము. 1-2-3:

హావురా. వా. వి.చూ,రూ-హౌరా.

హావుసు. దే. వి. రూ-హౌసు-అవుసు-ఔసు. 1, సొగసు: చూ, సౌందర్యము; 2,ఒయ్యారము: చూ, విలాసము.

హావుసుకాఁడు. ద్వ. విణ. రూ--హౌసుకాఁడు-ఔసుకాఁడు-అవుసుకాఁడు. 1: చూ, సౌందర్యవంతుఁడు; 2: చూ, విటుఁడు; ౩: భోగి. (తె) బోగి,

హావేలి(ళి).వా. వి. నగరు,రాజుకుచెందినది: చూ,సదనము.1.

హావ్యము, సం. వి. అ. న. దేవతలకీఁదగిన యన్నము: చూ, సాదము. (1.)

హావ్యవహాఁడు, సం. వి.అ పుం. (హావిస్సునువహించువాఁడు.) అగ్నిహోత్రుఁడు: చూ,వహ్ని.1.(రూ-హావ్యవాహనుఁడు.)

హావ్యవాహనుఁడు, —పై.—

హాసంతి, సం. వి, ఈ. స్త్రీ. (నిప్పులచేనవ్వుదానివలెనుండునది.) కుంపటి. 1. రూ-హాసని, అంగారణి-అంగారిణి-అంగారి, అంగారధాని-అంగారధానిక, అంగారపాత్రి, అంగారశకటి, అంగారిక, అంగారిత, ఉఖ. (తె.)— ఇనుపగోలెము, కమటము-కమ్మటము, కుంపటి, కుమురు, బంగల, మంగటి, వయ్యంది. తద్విశేషములు:-౧. ప్రొయ్యికి:- అంతిక. అధిస్రయణి, అశ్మంతము--అశ్మంతము — అస్వంతము, ఉత్థానము-ఉద్ధానము--ఉధ్మానము—ఉధ్వానము, చిత. చుల్లి--చుల్లి, జాతి, మలకారిక. (తె.)- పొయి-పొయ్యి-ప్రొయి—ప్రొయ్యి, ౨. నాలుగైదు పాత్రములు వేఱువేఱుగాఁ బెట్టినట్లేర్పఱచినప్రొయ్యికి:-ఆలెప్రొయ్యి,గాఁడి, గాఁడిప్రొయ్యి: ౩. ఎత్తుడుప్రొయ్యి గడ్డలకు:-(తె.)-ఎత్తుగడ్డలు, పొక్కలి: ౪. మూఁడురకముల ప్రొయ్యులు:— (౧) గడ్డప్రొయ్యి:

(౨) గాఁడిప్రొయ్యి (౩) గుంటప్రొయ్యి: ౪. ఊఁచల ప్రొయ్యికి:— (తె.)— బోను; ౫. మూఁడురాళ్ళుపెట్టిన ప్రొయ్యికి:— (తె.)-పొక్కలి; ౬. ప్రొయ్యినోరునకు:— పక్షము; 2. మల్లె*: అష్టపత్రిక, అష్టాపది, అళిసుహృత్తు, ఉదకము, కర్ణికి, కుందము, కూటపుష్పము, కోశిక— కోషిక, గవాక్షి, తృణశూన్య-తృణశూన్యము, తృణశూల్య, తృణశూల్యము, త్రిపుట, భూపతి, మధురము, మల్లిక, మాఘ్యము, ముద్గరము, వాసంతి, విచికిలము, శిఖరిణి, శీత భీరువు, శూన్య. (తె.)— తోఁటమొల్ల, మల్లియ—మల్లె, మొల్ల సురగి-సురిగి. తద్విశేషములు:- ౧, మొల్లకు: — కుందము, కూటపుష్పము, జాతి, మాఘ్యము, మాలతి. (తె.)-తోఁటమొల్ల, మొల్ల, మొల్లతీఁగె; ౨. ముచుండ. (తె.)-ఎఱ్ఱమల్లె; ౩. హేమపుష్పిక. (తె.)-పచ్చపూమొల్ల; ౪. (తె.)-తీఁగమల్లియ; ౫. నాగమల్లిక.(తె.)-నాగమల్లియ-నాగమల్లె—నాగుమల్లియ; ౬. పెద్దమల్లెకు:- (తె.)- పెద మల్లె; ౭ బాలయనుమల్లెకు:-బాల; ౮. కుమారిక, వృత్త పుష్పి, వృత్తమల్లిక. (తె.)- గుండుమల్లె, బొండుమల్లె; ౯. (తె.)-సూదిమల్లె; ౧౦. మల్లెపువ్వునకు:-మకురము— ముకురము. (తె.)-మల్లెపువ్వు; ౧౧. అడవిమల్లెకు:- ఆఖేటము, ఆస్ఫోట-ఆస్ఫోత-ఆస్ఫోతము, ఆస్ఫోటని, కాక మల్లి, గిరిక, ప్రకుట్యము, వాసంతి. (తె.)— అడవిమల్లె; ౧౨. వానాకాలపుమల్లెకు:-వార్షిక; ౧౩. అడవిమొల్లకు:— చూ, హరిణి. 5; ౧౪. విచికిలమనుమల్లెకు:— విచికిలము; ౧౫. వసంతమల్లిక, వసంతదూతి; ౧౬. గువాకము-గువా కువు-గూవాకము. (తె.)-మల్లెమొగ్గలు; ౧౭. కుందలతకు:- మల్లెతీఁగ*. (వాసంతిని హసంతి అనికొందఱు): 3. పిశాచస్త్రీ: చూ, భూతము.

హసదు, దే విణ. 1. దొడ్డవాఁడు. (అప్ర): చూ, శ్రేష్ఠుఁడు. 2: వై. విణ. 2. అసత్. అల్పుఁడు: చూ, హీనుఁడు.

హసద్భిఃక్రియతేకర్మ రుదద్భిరనుభూయతే, న్యా. "నవ్వుతూ చేస్తారు. ఏడుస్తూఅనుభవిస్తారు" అని తెలుగుసామెత.

హసనము, సం. వి. అ. న. 1. నవ్వు: చూ, హాస్యము. 1; 2. హాస్యరసము: చూ, రసములు.

హసని, పం. వి. ఈ. స్త్రీ. కుంపటి: చూ, హసంతి. 1.

హసనీమణి, సం. వి. ఇ. పుం. అగ్ని: చూ, వహ్ని. 1.

హసము, సం. వి. అ. పుం. (జనులను నవ్వించునది)రూ-హస నము-హాసము-హాస్యము-హాసిక: చూ,రూ-హసనము.1-2.

హసాదు, దే. అవ్య. రూ-అసాదు, గొప్పవారియాజ్ఞను విధే యులు మంచిదని యంగీకరించుటయందువచ్చునది, ప్రశంస నార్థకము: చూ, సేబాసు.

హసావళి, దే. వి. కప్పుడుదుప్పటి, నిచోళము: చూ, వస్త్రము.

హసించు, సం. అ క్రి. నవ్వు, హాసముచేయు: రూ-హాసించు, అపహసించు, ఆక్షేపించు, పరిహసించు. (తె. వ.)-- అద కించు-అణకించు, ఆలిగొను, ఎంచు, కేరు, క్రేడిసేయు— క్రేఙిసేయు, గుంజనుసుగు, గేలికొట్టు, చెంగలించు, జక్క లించు, తచ్చనసేయు, నగు—నవ్వు, పరియాచకముచేయు, పిసాళించు, మేలమాడు, వెక్కిరించు: సయ్యాటించు. తద్వి:—౧. దేహమదురగా కన్నీళ్ళుకాఅఁగానవ్వు:— అపహ సించు; ౨. పెద్దనవ్వు నవ్వు:—ప్రహసించు.

హసితము, సం.విణ.1. వికసించినది:-ఉదంచితము,ఉద్రిక్తము, జృంభితము, దళితము, పుష్పితము, ప్రఫుల్లము, ఫుల్లము, వికచము, వికసితము, విజృంభితము, వివృతము, వ్యాకో చము, స్ఫుటము, స్మేరము. (తె.)-విరి; 2. నవ్వునది; వి. అ. న. 3. పండ్లుతెలియక నవ్వెడునవ్వు. (ఇదియు స్మితము వలె నుత్తమము): చూ, హాస్యము; అం. 4: చూ, హాస్య ములు; 5 (నవ్వు): చూ, స్త్రీలక్షణాంగములు (దర హాసముఁ గలిగిన అంకులాఁడియగు; 6: చూ, ఆరోహి వర్ణగతా లంకారములు; 7: చూ, శృంగారచేష్టలు.

హస్త, అం. కయిసాటిచుక్క: చూ, రిక్క.1 —౧౩.

హస్తకరణములు, అం: ఆవేష్టితము, ఉద్వేష్టితము, వ్యావర్తితము, పరివర్తితము. (4.)

హస్తకవచము, సం. వి. అ. న. అత్తెము: చూ, వారవారణము.

హస్తక్రియలు, అం: విసర్గము, ధూనము, రక్షణము, సంశ్లేషము, మోక్షణము, విక్షేపము, ఆందోళనము, నిగ్రహము, పరిగ్రహము, ఆకర్షణము, వికర్షణము, వియోగోత్కర్షణము, తాడనము, మోటనము, భేదనము, ఛేదనము, స్ఫోటనము, ఆంహోనము, తర్జనము, తోదనము. (20.)

హస్తక్రియా భేదములు, అం: (చూ,) బాహుప్రచారములు (10), హస్తప్రచారములు (15), హస్తకరణములు (4), హస్తక్షేత్రములు (3), ఉత్తమక్షేత్రములు (3), మధ్యమ క్షేత్రములు (5), అధమక్షేత్రములు (4), మతాంతరమందు హస్తక్షేత్రములు (12), అసంయుత హస్తములు (45) సంయుతహస్తములు (32), నృత్తహస్తములు (29), హస్త ప్రాణములు. (12.)

హస్తక్షేత్రములు, అం. 1. ఉత్తమ, మధ్యమ, అధమక్షేత్రములు. (3); 2. ఉభయపార్శ్వములు, అగ్రము, పృష్ఠభాగము, ఊర్ధ్వము; అధోభాగము, లలాటము శ్రవణము,స్కంధము, వక్షము, నాభి, కటి, శిరము, ఊరుద్వయము. (13)

హస్తగ్రహణము, సం. వి. అ. న. 1. పెండ్లి, చేపట్టుట: చూ, వివాహము; 2. కరగ్రహణము. (తె.)— చేపట్టు.

హస్తచలనము, అం: చూ, కళలు.

హస్తతలము, సం. వి. అ. పుం. 1. అరచేయి: చూ, హస్తము 1; అం. 2: చూ, లక్షణాంగములు (అరచేయి:—కఠినము లైన స్త్రీలోలుఁడగు. మృదువులైన దరిద్రుఁడగు. పని చేయక చేకులు కఠినస్వభావములైన ధనియగు మోదుగు పువ్వు కాంతిగల్గి చతురమైయున్న రాజగు. లోతుగనున్న ధనియగు. మెఱుఁగులేకున్న దరిద్రుఁడగు. సమములు గాక రూక్షములైన ధనభాగ్యహీనుఁడగు.)

హస్తత్రాణము, సం. వి. అ. న: చూ, హస్తకవచము.

హస్తధారణము, సం.వి.అ.న.రూ, హస్తవారణము. చంపవచ్చిన వాని నడ్డుట: రూ-హస్తవారణము, పరిత్రాణము, పర్యాప్తి.

హస్తపుచ్ఛము, సం. వి. అ. న. హస్తావయవములు (వ్రేళ్లు): కన్యుషము.

హస్తపుపాదువు, అం: చూ, ఉపవీతములు (మల్లశాస్త్రములోనివి.)

హస్తపృష్ఠములు, అం. చూ, లక్షణాంగములు. (పురుషునకు:- హస్తపృష్ఠముపై మచ్చయున్న కులక్షియమగును.)

హస్తప్రచారములు, అం: ఉత్తానము, అధస్థలము. పార్శ్వతలము, అగ్రతస్థలము, స్వసన్ముఖతలము, ఊర్ధ్వగము, అధోగతము, పార్శ్వగతము, అగ్రగము, సంముఖాగతము, పరాఙ్ముఖము, సంముఖము, ఊర్ధ్వముఖము, అధోముఖము, పార్శ్వతోముఖము. (15)

హస్తప్రాణములు, అం: ప్రసారణము, కుంచితము, రేచితము, పుంఖితము, అపవేష్టితకము, ప్రేరితము, ఉద్వేష్టితము, వ్యావర్తకము, పరీవర్తము, సంకేతము, చిహ్నము, పదార్థ టీక, (12).

హస్తభము, అం: చూ, తతవాద్యములు.

హస్తభూష, సం. వి. ఆ. స్త్రీ. ముద్దుగు, చూ, భూషణము. 2. హస్తభేదము. అం; చూ, నృత్యములు.

హస్తము, సం. వి. అ. పుం. 1=హత్తము (చాచఁబడిన అరచెయ్యిగల మోఁచేతికి దిగువనున్న ప్రదేశము. దీనిచేత వస్త్రాదులు కొలువఁబడును) చేయి: ఆశ, ఐ. ఐక్యము. కరము, కరస్వువు, కులి, కుశాలి, గుడము, పంచశాఖము, పరిహారము, బాహ, బాహు—బాహువు, భుజ, భుజము. (తె):—కయి-కై, కేలు. చెట్ట. చెయి—చెయ్యి-చై-చేయి, బుజము, హత్తము. తద్విశేషములు:—ఁ. చంకకు:—కక్షము, కక్ష్య. కణము, దోర్మూలము, బాహుమూలము. (తె.)—చంక-చంకిలి—చక్కిలి, మడినండి: ఎ. మోఁచేతికి మీఁదిభాగమునకు.—ప్రగండము. (తె.)— దండచేదండచేయి, సందిలి. (దృఢసంధికి: చూ, సంహతము); ఒ. ముంజేయికి – కక్ష, కిష్కువు, జఘనము, ప్రకోష్ఠము. మణి. (తె.)– మడి కట్టు-మణికట్టు, మనికట్టు, ముంగేలు ముంజెయి-ముంజెయ్యి–ముంజే-ముంజెయి–ముంజేయి: ళ. మణికట్టునుండి వ్రేళ్ళతోఁ గూడిన చేయికి — కంగులము, పంచశాఖము, పాణము—పాణి, ప్రతలము, ప్రహస్తము, శయము: ఋ. చాచినవ్రేళ్లుగల అఱచేయికి.—చపటము–చపేటము—చర్చరి, చర్పటము, తలము. (తె.)—చప్పట ఌ. కరపృష్ఠభాగమునకు.—(తె.)–పెడచేయి, మీఁజేయి; ౡ. అరచేయికి —ఉర్వము, కరతలము, కిరంజి, భుజ, చపటము—చపేటము, తాలము, ప్రతలము, ప్రహస్తము, హస్తతలము (చూ, హస్తము. ఁ—ళ, ఋ) (తె.)—అరచెయి-అరచెయ్యి—అరచేయి—అఱ—అఱచెయి—అఱచెయ్యి–అరచేయి, చప్పట, లోచెయి—లోచెయ్యి. (చూ, హస్తము. 1—ళ, ఋ); ఁ. పద్మమువంటి హస్తమునకు:— (తె.)-కేలు దమ్మి; ఁఁ. హస్తాగ్రమునకు:— (తె.)-క్రేగయి; ఁం. రోగినిబ్రదికించు హస్తమునకు—అమృతహస్తము; ఁఁ. శివునిహస్తమునకు. —వల్లారము; ఁఎ. ఈచఁబోయిన చేయికి:— (తె.)- తొంటచేయి; ఁఒ. చేరెడుకు.—చులుకము, నికుబ్జము, పాణి, ప్రస్తృ (తె.)—చార—చారె—చేర—చేఱ—చేరెడు; ఁళ. పుడిసిలికి:—చులుకము, ప్రస్మృతి: (తె)—కొడిద— కొడిదిలి— కొణిదిలి, పుడిసలి—పుడిసిలి; ఁఋ, కుదియఁబట్టినచేతలో సగము పరిమాణమునకు;— (తె.)- పుడిసెడు: ఁఌ. దోసిలికి;—అమ్, అంజలి, పుటితము. (తె,)— అంజలి—అంజలికి, దోయిలి—దోసిలి; ఁఎ. లొడితిలికి.— ప్రదేశము—ప్రాదేశము, (తె.)— లొడిత—లొడితిలి; ఁఏ. తర్జని మొదలైన నాలుగువ్రేళ్ల అడ్డకొలతకు — ప్రదేశము—ప్రాదేశము, భితి. (తె.)—బెత్తిలి: ఁగ. చాఁబడిన బొట్టనవ్రేలి చూపుడువ్రేలి నడిమికొలతకు.—ప్రదేశము-ప్రాదేశము. (తె.) —జుట్ట—జుట్టిలి —జుట్టె—జుత్త—జుత్తిలి—జుత్తె; ఁం. ముష్టి, ముష్టిబంధము, సంగ్రహము. (తె)—పిడి—పిడికిలి, గబ్బిలి—గుబ్బిలి: ఁం. పిడికిలి పట్టుటకు —ముష్టిబంధము. సంగ్రహము; ఁఒ. చేదోయికి.—సంహతలము, సింహతలము; ఁఒ. దర్భపిడికిలికి.—విష్టి ఁళ. వంపఁబడిన వ్రేళ్లుగల పుడిసిలికి:-(తె.)— కమి, కమికిలి, కుప్ప, పట్టిలి, లప్ప: ఁఋ. వ్రేలుకు.—అంగుళము—అంగుళి, అంగుష్ఠము, కరవల్లవము కరశాఖ, (తె.)— అంగుటము-ఉంగుటము, వేలు-వ్రేలు తద్విశేషములు;—(ఁ) బొట్టనవ్రేలుకు. అంగుళము. అంగుష్ఠము. (తె.)—అంగుటము. ఉంగుటము, పెద్దవ్రేలు పెనువ్రేలు, బొటనవ్రేలు—బొటమనవ్రేలు—బొటవ్రేలు – బొట్టనవ్రేలు—బొట్టవ్రేలు, వ్రేలు: (ఁ): తర్జని, ప్రదేశని-ప్రదేశిని, (తె.)—చూపుడువ్రేలు, జుట్టనవ్రేలు — జుట్టవ్రేలు—జుట్టెనవ్రేలు — జుత్తనవ్రేలు — జుత్తెనవ్రేలు, పుత్తనియవ్రేలు, మెండీఁడు: (ఒ): అనామిక. (తె)—ఉంగరపువ్రేలు, దబ్బవ్రేలు: (ళ); కణిక, కర్ణిక, మధ్యమ-మధ్యమము. (తె.)—నడిమివ్రేలు —నడివ్రేలు, నడివ్రేలు; (ఋ); కనిష్ఠ, కనిష్ఠిక, కనీని—కనీనిక, ఊర్మిక. (తె)—చిటికెన, చిటికెనవ్రేలు—చిటివ్రేలు—చిట్టివ్రేలు, పిల్లవ్రేలు; ఌ. చిటికెచాంచినమూరకు:—అరత్ని, రత్ని. (తె.)—పిడిమూర; ఎ. రెండుజేనలకొలఁదికి:—అరపి, కప్ని, కరము, కిష్కువు, హస్తము. (తె.)—మూర మూరెడు; ఏ. మోఁచెయ్యికి.—అరజ్జి–కప్ని—కపణి-కపోణి—కఫోణి, కీలము, కుర్పరము — కూర్పరము, కూబరము, కూరరము. (తె.)—మోఁచెయి–మోఁచెయ్యి-మోఁచేయి; ఐ. చూ, నఖము, పునర్నవము; ఐం. హస్త పరిమితార్థములు:— (తె.)—జిజ్జెరు, జుత్తెడు, జేనెడు నల్లెడు, పిడికెడు, పుడిసెడు, బారెడు బెత్తెడు, మానెడు: ఐం. భుజశిరస్సునకు;-చూ, స్కంధము; ఐఎ. బొటనవ్రేలి పరిమాణము: అంగుష్ఠము. (తె)- అంగుటము ఐఐ. అగ్ర; పాణి, అగ్రహస్తము: ఐళదాపహస్తము = అమృతహస్తము. 2. తొండముచూ, కుండము. 1; 3. మూర: చూ, హస్తము. 1—27కు: 4 (కేశపర్యాయములకు వెనుక వచ్చినపుడు) వానిసమూహము. "కేశహస్తము, కేశపాశము, కేశపటము."

హస్తములు, అం. 1= దక్షిణహస్తము, వామహస్తము; 2: చూ, నాట్యోపయోగములైన యంగములు (చూ, ఆంగము. 9.)

హస్తరేఖలు, అం. 1. పురుషలక్షణాంగములు ౩౮ లో నొకటి: చూ; లక్షణాంగములు; 2. స్త్రీలక్షణాంగములలో నొకటి: చూ, స్త్రీలక్షణాంగములు, (హస్తరేఖల విషయ మపారము. ఇందుకు సాముద్రిక శాస్త్రము జూడనగును. గ్రంథవిస్తర భీతిచే నిట వివరింపలేదు.)

హస్తలాఘవము, అం. చూ. ఐంద్రజాలికము.

హస్తవారణము, సం. వి. అ. న. 1. చేతితో అడ్డగించుట: చూ, సంరోధము, 2. చంపెడువాని హస్తమునుబట్టి నిలుపుట; 3, చంపవచ్చినవాని నడ్డగించుట; చూ, హస్తధారణము.

హస్తాంగుళములు, అం; చూ, లక్షణాంగములు. ("పురుషునికిఁ-చేయి సగమువంచిన వ్రేళ్ల సందులు లేకున్న శుభలక్షి వంతుడగు. వంకరలై యెడములైన దరిద్రుండగు. కుటిలై నరములగనుపింపఁ బాపకర్ముండగు")

హస్తాంగుళనఖములు అం: చూ, లక్షణాంగములు. ("పురుషునికిఁ:—వంకరలై తెల్లనైయున్న దుఃఖవంతుఁడగు. పుప్పి గలిగిన దుశ్శీలుఁడును కామభోగవర్జితుఁడును నగు. పచ్చగనున్న బ్రహ్మఘ్నుఁడగు. ఆర్ద్రపురుగులవలె ననుపుకలిగి తామ్రవర్ణములైన రాజగు. వర్తులములైన నైశ్వర్యప్రదము. పుష్టితములైన శుభగత్యము. మొనలు వంకలై త్రిశూల సమములై అవిసియున్న దరిద్రుఁడగు.")

హస్తాగ్రము. సం: వి. అ. వ. క్రేఁగయి: చూ; హస్తము.

హస్తాభరణము. అం: చూ, కాయమానములు.

హస్తావలంబము. సం: వి.అ. పుం:చేదండ: చూ, భూషణము.2.

హస్తి. సం: వి. న్. పుఁ=అత్తి-హత్తి, ఏనుఁగు: అంకుశితము; అదీనము, అనేకపము, అరాళము, అసురము, ఇభము,బు, కంజరము-కంజారము; కంబువు, కక్షీవంతము, కటి (కటీ), కపటి, కపిः కరటి. కరభి. కరి, కరేణువు. కర్ణికి. కాలింగము-కాళింగము. కుంజరము, కుంభి, కునాసికము, కూబరము, కృష్ణము, క్రోడము, గజము, గిరి గిరిమానము, గూఢముష్కము, చందిరుఁడు, చక్రపాదము. జలకాంక్షము, జీమూతము, దంతావళము, దంతి, దీర్ఘమారుతము, ద్విపము; ద్విపాయి, ద్విరదము, నాగము, పద్మి, పిండపాదము, పిప్పలాశనము, పీలువు, పుష్కరము-పుష్కరి, పేచకి, పేచిలము, మతంగజము, మహామరము, మహామృగము, రాజీవము, లతాలకము, వరాంగము, వారణము, విలోమజిహ్వ, విషాణి, శుండాలము, శూర్పకర్ణము, శూర్పశృతి, శృంగారి, శృంగి, సమాజము, సామజము, సారంగము, సింధుకము, సింధురము, సింధువు, స్తంబేరము. విణ. అంకుశి. (తె.వ.):= అత్తి-హత్తి, ఇరుదంతి,ఎక్కుడుమెకము, ఏనిక-ఏనుఁగు-ఏస్గు, గబ్బుచెంపమెకము, గొప్పబొజ్జమెకము: గొప్పయజ్జమెకము, గొరు, చెయ్యిగలమెకము-చేగలమెకము, చేటచెవులమెకము,పలుఁగొమ్ములమెకము, బలునంజెమెకము, బలుహొజ్జమెకము, బలమెకము, రెంటత్రాగుడు, రెంటత్రాగుడుమెకము, వెల్లఁగొమ్మలమెకము, సిబ్బిమనిమెకము. తద్విశేషములు: = ౧. అష్టదిగ్గజములు:— ఐరావతము, పుండరీకము, వామనము, కుముదము, అంజనము, పుష్పదంతము, సార్వభౌమము, సుప్రతీకము, (౮); ౨. దిగ్భేదస్త్రీగజములు:—(౧)అభ్రమాతంగము: ఐరావతము; (౨). దక్షిణమునకు:—అంగదపింగళ; (౩) పడమరకు—అంజనము, అంజనిక, తామ్రకర్ణి, తామ్రపర్ణి, (౪) ఉత్తరమునకు—అంగన, అంజన; (౫) ఆగ్నేయమూలకు—కపిల; (౬)నైరుతిమూలకు,—అనుపమ; కుముదము; (౭) వాయవ్యమూలకు—శుభదంతి, శుభ్రదంతి, (౮) ఈశాన్యమూలకు.—అంజనావతి: అంజనిక: ౩. గజజాతులు - (౧) భద్రము (రాజెక్కెడిపేనుఁగు) తద్వి:—ఉపవాహ్యము = ఔపవాహ్యము, పక్షము, (తె)-పట్టపుటేనుఁగు; (౨) మందము (యుద్ధకాలమందు వాహనయోగ్యమైనది), తద్వి—(౧) సన్నహ్యము; (౩)గోకర్ణము మృగము (అడవియందు తిరుగునది); ఈత్రివిధగజములకును మానభేదముచే అరాళము. అత్యరాళము. మధ్యము, కనిష్టము, వామనము అని నామములు గలవు. మఱియు, ఉదానము, పిష్టకము, వ్యాళము, పూతనము, మాతృకము, మాయుకము, పంచమంగళము మున్నగుగజభేదములనేకములుకలవు. గజముయొక్క:—(౧) శిరఃపిండములు కుంభములు (౨) కుంభములక్రిందిచోటు-అరత్నము- ఆరక్షము, కుంభసంధి(అనికొందఱు), ప్రతిసరము. (౩) వాని నడిమిచోటు విదువు (౪) చెక్కిలికటము, గండము (అని కొందఱు). (౫)నొసలు-అవగ్రహము. (౬)కనుగ్రుడ్డు; ఇషికా-ఇషికి (౭) కడకన్ను, (కడగంటిచోటు) నిర్యాణము. (౮) కర్ణమూలము-చూళిక (౯) దంతమూలము కరీరిక (౧౦) దంతమధ్యము, శంఖము: (౧౧) అడ్డముగా విసరఁబడిన కొమ్ముదెబ్బ-పరిణామము. (౧౨) నొసటిబుడిపి-వాతకుంభము. (౧౩) పిన్ననుదురు (౧౪) వాతకుంభము క్రిందిచోటు-వాహిత్థము (౧౫) వాహిత్థముక్రింది కొమ్ములలోపలిచోటు-ప్రతిమానము. (౧౬) తొండము:- శుండ; (౧౭) తొండము చివర: కర్ణిక. తద్వి -అగ్రపాణి, అగ్రహస్తము,(౧౮) తొండమునవచ్చు తుంపురులు-వమధువు. (౧౯) ముఖమునందలిబొట్ల గుంపు-పద్మకము. (౨౦)మూఁపుఆసనము. (౨౧) మోకాలుప్రోహము. (౨౨) మోఁకాలిక్రిందిచోటుసంధానము. (౨౩) పిక్కకుముందటిచోటు అయస్కారము. (౨౪) ప్రక్కచోటు పక్షభాగము. (౨౫) ముందటిచోటు-దంతభాగము. (౨౬) ముందటికాళ్ల పిక్కలు మొదలుగాఁగలచోటు గాత్రము. (౨౭) వెనుకటికాళ్లపిక్కలు మొదలుగాఁగలచోటు అసరము. (౨౮) మెడనుగప్పెడు. గొలుసు కలాపకము. (౨౯) కాళ్లఁగప్పెడు గొలుసుత్రిపదిः (౩౦) నడుమునఁగప్పెడు మోకువరత్ర. (౩౧) దీనిని ఆయితము జేయునపుడు మెడనుగప్పెడు త్రాడు సజ్జన (౩౨) వీఁపుమీఁదఁబఱుపుకంబళము:విధానము.(౩౩)గంతశారి. (౩౪)ఇదినీళ్లమునుఁగుట-నిర్వాణము;(౩౫)దీనిఅలంకారముశృంగారము భూతి (అనికొందఱు). (౩౬)దీనిఁబట్టుటకు త్రవ్వెడుపల్లము అవపాతము-(౩౭) దీనికిఁగలిగెడు పిత్తజ్వరము-పాకలము. (౩౮) మదము దానాది దానాదులు, ౯. (చూ, మదములు)

ఇందుకుసంబంధించిన మఱికొన్ని విశేషములు;—(౩౮) ఏనుఁగుయొక్క మందబుద్ధి ప్రసరించుటకు.—అవిస్థూల. (౩౯) ఏనుఁగు వెన్నెముకయొక్క మాంసాదిభాగమునకు.-తన్మనము (౪౦) కొమ్మతో నడ్డముగాఁబొడిచినది,ఏనుఁగు)నకు:-(౪౧) పరిణతము (41,ఏనుఁగురేతస్సునకు-మదము. (౪౨)తనకదుపునుబాసి యొంటిగాఁచరించెడు ఏనుగుఁనకు:-పశీచరము. (౪౩) సేనాపతికిని, రాష్ట్రమునకును నాశనము కలిగించు ఏనుఁగునకు.—మాయుకము(౪౪)చిన్నకొమ్ములుగల ఏనుఁగునకు; (తె)-మొక్కటీఁడు-మొక్కఁడి; (౪౫) కరీరిక, (తె.)-ఏనుఁగుకొమ్మ మొదలగు; (౪౬) ఏనుఁగు కవచము; ప్రపఖరము. (౪౭) ఏనుఁగుకాలు-ప్రోహము. తద్వి:— మోఁకాలుప్రోహము. (౪౮) తొండము చివరకు:-అంగురి-అంగులి, కర్ణిక, గండూషము, పుష్కరము, స్రోతస్సు. (తె-) తొండముచివర. (౪౯) తెగకుముఖ్యమైన ఏనుఁగునకు:-యూధనాథము,యూధపము. (తె.)-పరికాడు (౫౦) ఏనుఁగును కట్టుచోటునకు;— గజబంధని (చూ, స్థానము. 1-౭) తద్వి.—(౧) ఏనుఁగును బట్టెడు చోటునకు-వారి; (౨) ఏనుఁగును బట్టెడు పల్లమునకు— చూ, వారి 6. (౫౧) ఏనుఁగు నడితరపునడకు.-స్థూలోచ్చయము. (52)ఏనుఁగులగుంపునకు ఘట-ఘటితము,గజత,హాస్తికము. (౫౩)ఏనుఁగుకాలికణుపునకు:-చరణపర్వము, ప్రోహము. (౫౪) ఏనుఁగుకుంభస్థలము కడచోటుకు:— శంబుకము శంబూకము:-(౫౫) ఏనుఁగుతోఁకమొదలునకు. పేచకము. (౫౬) గజకుంభమునకు.=పిండము. (౫౭) కొలఁదికిరెండరత్నులుకొరవడిన ఏనుఁగునకు:- కనిష్ఠము. తద్వి — ఏడరత్నుల పొడుగును తొమ్మిదియరత్నులనిడుపునుపదియరత్నుల వెడల్పునుగల యేనుఁగునకు:— శుభము. (౫౮) ఏనుఁగు దంతమునకు = ఈశాదంతము, ౫, కుంజము, గజదంతము—జీవదంతము, నాగదంతము, మహాదంతము, రజితము, విషాణము:— (తె.)—కొమ్మ, (చూ, పల్లు, 1.) తద్వి.—(౧). ఏనుఁగు జీవించియుండఁగా కోసియెత్తిన దంతమునకు.— జీవదంతము. (౨) కొమ్ములులేని యేనుఁగునకు. — మత్కుణము: (౫౯) నిర్మించిన ఏనుఁగునకు.—కల్పితము. (౬౦) నారాచము, శుండ, (తె.)—నీరేనుఁగు. (౬౧) ఏనుఁగుమీఁదిపీఠమునకు.—పల్యాణము. (తె.)—అంబారి, చవుడోలు—చౌడోలు, పల్లన—పల్లనము, హావుదా—హౌదా. (౬౨) ఏనుఁగును కట్టు స్తంభమునకు:—కరిబంధము, ప్రారబ్ధి. (౬౩) ఏనుఁగు కుంభస్థలమునకు.—కుంభము, ఘటము. (తె.)—కుండ. (౬౪) విజిగినపల్లగల ఏనుఁగునకు.—ఖండపరశువు. (౬౫) ఏనుఁగు ముక్కునకు. — కరము తుండము, శుండ—శుండము. హస్తము, (తె.)— కయి-కై, కేలు, చెయి—చెయ్యి—చే—చేయి, తొండము. (౬౬) మగయేనుఁగునకు; — పుష్కరి (తె.)— కొమ్మయేనుఁగు. (౬౭) ఆఁడేనుఁగుయొక్క అంతర్భాగమునకు.—ఇ. (౬౮) సత్తువలేని యేనుఁగునకు—వీతము. (౬౯) లేఁతఏనుఁగుపిల్లకు.—కరిజము, కరిపోతనము, కరిశాబకము, కలభము-కళభము, కారుజము, కుతపము,విక్రము.(తె.)-ఎత్తుగున్న, కొదమటేనుఁగు, గున్న.తద్వి.-పోతము. బాలము,విక్ర-ము. (౭౦) కొన్నిరకముల ఏనుఁగులు:— (౧) కంబోజము—కంభోజము—కాంభోజము. (౨) కళేరువు. (౩) కుబ్జము. (౪) పిష్టకము, (౭౧) వయస్సునుబట్టి ఏనుఁగులు:— (౧) 5 సం. = బాలము. (౨) 10 సం = పోతము. (౩) 14 సం. = ఇభేరమము. (౪). 15 సం = కపోతము (౫). 16 సం. = కుతపము. (౬). 17 సం. = అమోది. (౭). 19 సం. = తుండి. (౮) 20 సం =కలమము, విక్ర-ము. (౯). 30 సం. = కలభము—కళభము. (౭౨) మత్తగజమునకు—అంకుశదుర్ధరము, ఆరాళము, ఉపాశ్రయము, ఋషభము, గంధగజము, గంధమాదనము: గంభీరవేది, గర్జితము. చాలకము, తుంగభద్రము, ప్రభిన్నము, మత్తము, మదకలము, మదహస్తి, వ్యాలకము. (తె) — మదటయేనుఁగు, మదపుటేనుఁగు, మదహత్తి. (౭౩)మదమువిడిచిన ఏనుఁగునకు:-ఉద్ధానము, ఉద్భూతము, ఉద్వాంతము, ఉపపన్నము. గతసన్నకము, నిర్మదము. (౭౪) హింసించు (చంపు) నట్టి మదపుటేనుఁగునకు.— ఘనాఘనము. (౭౫) ఆఁడేనుఁగునకు—ఇ, ఇభి, ఇభ్య, కచ, కటంభర, కుటుంబరము, కరిణి, కరేణువు, కుంజర—కుంజరి, కుంభిని, కుముద, గణిక, గణేరువు, ధేనుక, నర్తకి, పద్మిని, పుష్కరిణి, బంధకి, వరాఁగము, వశ. వాశిత—వాసిత. హస్తిని, (తె.)-ఆఁడేనుఁగు, పిడియేనుఁగు. (౭౬) ఇంద్రుని ఏనుఁగునకు - అభ్రమాతంగము, అభ్రము, వల్లభము, ఇరావణము, ఋ, ఐరావణము, ఐరావతము, గజాగ్రణి. చతుర్దంతము, పున్నాగము, భద్రరేణువు, మందావరము, శ్వేతద్వీపము, సుదామ, హస్తి మల్లము. (తె. ప) అడవిపుట్టువు: చదల యేనుఁగు—చదలయేన్గు, చవుదంతి—చౌదంతి, జాలుపుట్టువు —జాల్పుట్టువు, తెల్లయేనుఁగు, నీరుపుట్టువు, మబ్బురూపరి, మొదటిహత్తి, వెలిగౌరు, వేంగటియెక్కుడు, వేలుపులగౌరు,

హస్తికంద. సం. వి. ఆ. స్త్రీ. ముల్లంగి*: అభ్రమార్దవము, కటీమూలము. కుంజరక్షీర మూలము, కురకందకము, కుష్ఠహంత. క్షీరకము, గిరివాసి, గజకంద, గృంజనము, నీలకంఠము, మూలకము, హరిపర్ణము, హస్తిదంతకము. హిలమోచి — హీలమోచిక. (తె.)—ముల్లంగి. చిలకూర—చిలుకకూర—చిల్కకూర (అనికొందఱు.). తద్విశేషములు:— ౧. పిన్నముల్లంగికి.—కర్కటము,క్షీణకము. క్షుద్రమూలకము, చరణామల, పిండమూలము, బాలేయము, విష్ణుగుప్తఫలము, విసము, సాలోమ. (తె.)—పిన్నముల్లంగి; ౨. మహామూలకము. (తె.)— పెద్దముల్లంగి.* (చూ, సూరణము.)

హస్తికము, అం. చూ, ఆసనములు.

హస్తికర్ణి. సం: వి. ఈ. స్త్రీ. గజకర్ణి. (తె)- ఏనుఁగుచెవిచేమ.* (ప్రసవించిన స్త్రీలకు దీని ఆకులు ఆముదములో వెచ్చచేసి పొత్తికడుపునఁగట్టిన మైలరక్తము జారీయగును.)

హస్తిఘోషి. సం: వి. ఆ. స్త్రీ: చూ. ఐ. భి.*

హస్తిదంతకము. సం: వి. అ. పుం. ముల్లంగి*చూ,హస్తికంద

హస్తినఖము. సం: వి. అ. వుం. (ఏనుఁగుగోరువలెనుండునది) పట్టణమువాకిట గొబ్బునశత్రువులు రాకుండునట్లుని మ్నొన్నతముగా వేసిన మట్టితిన్నె : మాలకము, మాలము. (తె) తిన్నె, దిబ్బ, (చూ, భూమి. 1.౯౯): చూ, వేదిక.

హస్తినపురము. అం. రూ-హస్తినాపురము-హస్తిని, హస్తిని పురము-హస్తినీపురము, ఢిల్లి :చూ, దేశములు ౨౦.

హస్తినాపురము. అం.—పై.—

హస్తిని సం: వి. ఈ. స్త్రీ 1. ఆఁడేనుఁగు: చూ. హస్తి (7౫); 2: హస్తినపురము; 3. హస్తినీజాతిస్త్రీ: (ఊర్ధ్వములైన యల్పకేశములు, చక్రస్తనములు, ఉన్నతదంతములు, మధుగంధము, గూఢస్వరము, ఊరుసౌభాగ్యము, ద్రవ్యమందు కోర్కె కలిగియుండును.): చూ, స్త్రీ; 4. గురుగు*; కరటుకము, కురకటము—కురుటకము, కృష్ణ, పిచుకము, భూరుండి: మస్తక మంజరి, శ్రీహస్తిని, సితవాలుకము, సూక్ష్మఫల. (తె.)-గురుగు, గురుగువల్లిక*; ఆం. 5: చూ, స్త్రీజాతులు; 6: చూ, అవాంతరజాతులు.

హస్తినిపురము. అ: చూ, రూ-హస్తినపురము.

హస్తినీపురము. అం—పై.—

హస్తిపకుఁడు. సం: వి. అ. పుం: చూ, హస్త్యారోహుఁడు.

హస్తిపదన్యాయము. న్యా. ఏనుఁగడుగులోనన్ని జంతువులయడుగులునిముడుననురీతి.

హస్తివర్ణి. సం: వి. ఈ. స్త్రీ. ఎట్టాముదము*: చూ, వ్యడంబకము.

హస్తిమల్లము. సం: వి. అ. పుం: ఇంద్రునియేనుఁగు: చూ. హస్తి.

హస్తిమశకన్యాయము. న్యా. ఏనుఁగునకును దోమకును నెంతయంతరువో అంతయనురీతి.

హస్తిశుండి. సం: వి. ఈ. స్త్రీ. అస్థిసంహారము. వజ్రవల్లి, వజ్రాశి, వనాలిక. (తె) నల్లేరు*.

హస్త్యారోహుఁడు. సం: వి. అ. పుం. (ఏనుఁగునెక్కువాఁడు): అంకుశగ్రాహుఁడు, ఆధోరణుఁడు, ఆరోహుఁడు, అంబష్ఠుఁడు, గజాజీవుఁడు, నిషాది, మహామాత్రుఁడు. యంత, వరారోహుఁడు, సాది, హస్తిపకుఁడు. (తె-ప) బరికాఁడు, మావంతి, మావంతు, మావటి, మావటికాఁడు, మావటివాఁడు-మావటీఁడు, మావతుఁడు.(ఏన్గుగుకాపరిఅనికొందఱు) తద్వి—అంకుశి.

హళఁది. వై.వి. = హరిద్రా. రూ-అళఁది-అడది-అలిది-హళిది. చూ, వర్ణము. 6.

హళహళి. సం: వి. ఈ. స్త్రీ. త్వర. రూ-హళహళిక-హాహాళి. ఉ; రా. 6, అ. 18: చూ, సంభ్రమము. 1.

హళహళిక. సం: వి. అ. స్త్రీ —పై.—

హాహాళి. సం. వి. ఈ. స్త్రీ. 1.—పై.—విజి. 1, ఆ. 165; 2. శూరత్వము. సా, 2, ఆ. 175. చూ, శౌర్యము. 1; దే. వి. (1) కలకలధ్వని. నీలా. 3, ఆ: చూ, స్వరము. 2.

హళిది, వై. వి: చూ. రూ-హళఁది.

హళ్ళి. కొ. అవ్య. ఏమియు లేదనుటయందు, వర్తించును (హళ్ళికిహళ్ళి=సున్నకుసున్న): చూ, శూన్యము. 1.

హా

హా, సం. అవ్య. 1. ఆశ్చర్యమును దెలుపునది: చూ, వింత. 1; 2. వ్యధ దుఃఖము పీడలోనగువానిం దెలుపునది: చూ, శోకము. ౧౪—౧౫—౧౬.

హాకీము, వా. వి. 1. యజమాని; 2. వైద్యుఁడు.

హాజరు, వా. వి, వచ్చుట, ఉండుట, నిలుచుట.

హాజరుపట్టీ, వా. వి. (అట్టెండెన్సు రిజిష్టరు) 1. వచ్చినపనివారలకొఱకేర్పడిన మస్తరు పొత్తము; 2. బడికివచ్చిన బాలబాలికల హాజరుపొత్తము.

హాజారము, దే. వి: చూ, రూ—హజారము.

హాజాఱము, —పై.—

హాటకగర్భుఁడు, సం. వి. అ. పుం. నలువ: చూ, బ్రహ్మ. 1.

హాటకము, సం. వి. అ. న. 1. బంగారు: చూ, లోహము. 1; 2 ఉమ్మెత్త*: చూ, హలాపుష్పము.

హాని, సం. వి. ఈ. స్త్రీ. 1. తక్కువయగుట; 2. కీడు: అక్షకడ, అనయము, అనర్థము, అపకారము, అపకృష్టి, అపచయము. అపచితి, అపనయము. అపాయము, అమంగళము, అరిష్టము, అశుభము, ఖలీకారము, గండము, ప్రళయము, భంగము, మోష, రిష్టము, రిష్టి, విప్రకారము, వైశసము, వ్యసనము. (అవ్య) ఆరాత్. (తె. ప.)—అంకిలి, అంకిలిపాటు, అఱు, ఇబ్బంది, ఎగ్గు, ఎడరు, ఒంజిలి-ఒండిలి, ఒప్పమి, ఓగు, ఓటమి, ఓటు, కీడు, కోలుపాటు—కోల్పాటు, చెట్ట, చెడిది, చెడుగు, చెడ్డ, చెఱుపు—చెఱుపు, చేట, చేటు, చేటుపాటు-చేట్పాటు, చేడి, చేడిది, చేఁతఱికము, డగరము—దగరము. దుండగము—దుండఱికము, దెప్పర—దెప్పరము, దొనకు, పడవ, బెడఁద, మొప్పు, మోపాది, సిలుగు, సెబ్బర—సెబ్బ, సేగి. తద్వి:—అప్పటప్పటికి వికసించెడు బుద్ధియొక్క; హానికి:-శప్పము: వా. 3. చంపుట: చూ, హింస. 1.

హానికాఁడు, మి. విణ. అపకారి. (తె)— రాయిడికాఁడు.

హాఫిక, సం. వి. అ. స్త్రీ. ఉజ్జృంభణము, ఉపపుష్పిక, జృంభ, జృంభణము-జృంభము, జృంభితము. (తె)— ఆవరింత—ఆవలింత-ఆవురింత-ఆవులింత.

హామిక, వై. వి. 1. రూ-ఆమిక-ఆము, అదిబీరము, కాపరము, క్రొవ్వు, గర్జు, దిమ్మ, మంపు, మత్తా-మత్తు-మస్తు, మయికము--మైకము. (సం.)-ఉత్కటము, వీతి. తద్వి:—ఁ. ఏనుఁగుచెక్కిలి మదము:-కడారము; ౨. ఏనుఁగుదొండము చివరమదము, కరశీకరము; ఽ.ఏనుఁగుహృదయమదము:-చిక్కణము; ౪. ఏనుఁగుమదమునకు:— గండకుసుమము; ౫. ఏనుఁగుమదములకు:— చూ, హస్తి.

హామీ, వా. వి. పూచీ, బాధ్యత, జామీను.

హామీపడు, వా. అ. వి: చూ, అచ్చు. 20

హామీదారు, వా. వి: చూ, లగ్నకుఁడు. 1.

హాయనము, సం. వి. అ. పుం, న. (వరుసగా ఋతువులను విడచునది.) రూ-హాయనము: చూ, సంవత్సరము; 2. కిరణము (సూర్యచంద్రాదుల కిరణములయందు వర్తించును.) అంశము, అంశువు, అభిషువు-అభిశువు-అభీషువు-ఆభిషువు-ఆభీషువు, అర్చి-అర్చిస్సు, ఇయాంసము, ఈహా, ఉత్రము, ఋషి, ఓజస్సు; ఔత్రము, కరము. కిరణము, గర్మత్తు, గోవు, గ్రీవము, ఘృణి, ఘృష్టి, ఛవి, త్విట్టు, దీధితి, ద్యుతి, ధృష్టి, పదము-పాదము, పృశ్ని, భంజు, మయూఖము, మరీచి, రశ్మి, వసువు, శిఖ, హరి. (తె.వ.)-కఱకు-కక్కు, చేయి, తఱకు-తఱుకు-తక్కు, త్రాడు, నిగ్గు, మించు, మినుకు, మెఱుఁగు, వెలుఁగు. తద్వి:-ఇం. సూర్యకిరణమునకు:- ఇంద్రాయుధము, ఉఖ, కకిరణము, కఘృణి, గభస్తి, ట, ఠా, భానువు, భామము, రుష్టు, రుచి, రోచిస్సు, శోభిస్సు, హేతి; ఎ. చంద్రకిరణమునకు:- ఇ; ఇ. (తె.)— పొగకట్ట; ఈ. (తె)- నీరుకాళ్ళు; ఉ. కిరణముల గుంపు:—ఔత్రము; పుం. 1. హాయనమను ధాన్యము: చూ, ధాన్యము.

హాయి, దే. వి. 1. సుఖము, సౌఖ్యము: చూ, హ్లాదనము; 2. అపరిమితసుఖము: చూ, హ్లాదనము.

హారకుఁడు, సం. వి. అ. పుం. 1. దొంగ. (అన్నిరకములగు దొంగలకును వర్తించును): అపహర్త—ఆహర్త—అపహారుఁడు—అపహారుఁడు, ఐకాగారికుఁడు, కలముఁడు, కుంభిలుఁడు—కుంభీరుఁడు—కుంభీలుఁడు, కులంభరుఁడు, ఖర్పరుఁడు, చ, చోరుఁడు, చౌరుఁడు, ఝ, ఞ, తస్కరుఁడు, పస్యుఁడు, దివాభీతుఁడు, పరాస్కంది, పాటచ్చరుఁడు, ప్రతిరోధి, మలిమ్లుచుఁడు, మోషకుఁడు, లుంటాకుఁడు, శంకితవర్ణకుఁడు, స్తేనుఁడు, స్తేయి, హారి. (తె. ప.)—ఎతుబరికాఁడు-ఎత్తుబరికాఁడు, ఎల్లాఁపి, కొల్లకాఁడు, చూఅకారుఁడు, చేవాఁడికాఁడు, జాజిరకాఁడు, దొంగ—దొంగ, తవళి, తెక్కలికాఁడు, దాఁపరీఁడు, దొడ్డకాఁడు, దోఁపరి, దోఁపిడికాఁడు, దోఁపుకాఁడు (దోఁపుడుకాఁడు), ద్రోఁచువాఁడు-ద్రోయువాఁడు, నాఁచు, పచ్చిదొంగ, పచ్చెకాఁడు, బరి, మచ్చరి, ముచ్చి-ముర్రిచ్చి, రేద్రిమ్మరి-రేద్రిమ్మరీఁడు, లోవాడికాఁడు, వల్లడికాఁడు, వాఁడికాఁడు. తద్విశేషములు:-ఎ.మూటలదొంగకు:-(తె.)-ముడియవిడుపు-ముడియవిడ్పు, ముల్లియవిప్పు (ముల్లియవిప్పువాఁడు); ఎ. కన్నగానికి:—అఖనికుఁడు,కషికుఁడు(కషీకుఁడు), ఖనకుఁడు, ఖానిలుఁడు, కుంభిలుండు సురింగాహి. (తె.)-కన్నగాఁడు, కన్నడీఁడు, గండిదొంగ, గజిముచ్చు గడిదొంగ(ఒళవెటిఁగినదొంగ), పచ్చిదొంగ, బందికాఁడు—బండెకాఁడు, బొక్కలాఁడు; ఇ. దారిదొంగకు:- చిల్లాభుఁడు, పరిపంథి. (తె.)-ఎడత్రోవకారి, ఏవాది, తెరువాటుకాఁడు, తెరువాటీఁడు, దారిదొంగ, పొలపరి-పోపరి; ఈ. నమ్మించి దొంగిలించుదొంగ:-(తె.)-దొరఁకుసన్నాసి, దొరకోలుసన్నాసి; ఉ. పెద్దదొంగకు:—(తె.)-గజిముచ్చు, గరిడిముచ్చు, జట్టింగ, ముచ్చుగోర; ఊ. అడవిదొంగకు:— (తె)—ఎల్లాఁపి; ఋ. (తె.)— కత్తెరదొంగ; ౠ. శ్లోకార్ధచోరునకు:— కుంభిలుఁడు; ఌ. కావ్యచోరునకు:-చంద్రరేణువు; ౧౦.చంపిదోఁచుకొనుదొంగకు:-కుజంభిరుఁడు-కుజంభలుఁడు-కుజంభిలుఁడు, వధచౌరుఁడు; ౧౧. (తె.)-తడకదోపరి-తడికద్రోపరి-తడికెదోపరి; ౧౨. పరిహరించువాఁడు:- పరిహారి, హారి; ౧౩. (తె.)- ఎల్లాఁపి కత్తియ: ౧౪. (తె.)-కొల్లకత్తె, దొడ్డకత్తె; ౧౫. ఎదురుగా దొంగిలించువాఁడు:-పశ్యతోహరుఁడు. (తె.)-మునిముచ్చు; ౧౬. ఎదురుగా దొంగిలించునది (స్త్రీ):- పశ్యతోహరురాలు. (తె.)—మునిముచ్చు; ౧౭. (విణ)-ప్రహారకుఁడు, ప్రహారి; ౧౮. పగటిదొంగకు:-సాఁకి, కసుమాలాఁడు, చోరుఁడు. (తె.)-సాకిరి; ౧౯. (విణ) లుంటాకుఁడు; ౨౦. ఎఱుఁగదగిన దొంగకు:- గోత్రుఁడు; 2. జూదరి:- అక్షదేవి, అక్షద్యువు, అక్షిదూర్తుఁడు, అక్షికాపుఁడు, అజగలుఁడు, ఆసభికుఁడు, ఆక్షికుఁడు, కితవుఁడు, కృష్ణభోజికుఁడు, కృష్ణకోహళుఁడు, దురూదరుఁడు-దురోదరుఁడు-ద్యూతకారుఁడు, ధూర్త-ధూర్తుఁడు, శరండుఁడు. (తె. ప.)— జూజికాఁడు—జూదకాఁడు, జూజరి-జూదరి, నెత్తరి, పందెకాఁడు-పందెపుకాఁడు. తద్వి:-జూదమునకు:-చూ, వ్యవహారము. 4; విణ. 3. దోఁచుకొనువాఁడు: చూ, హారకుఁడు. 1—౧౭, ౧౯.

హారతి, వై. వి. = ఆరాత్రికమ్: ఆరతి-ఆర్తి, నివాళి-నివాళిక-నివ్వాళి-నివ్వాళిక, మంగళహారతి-మంగళారతి. (సం)— ఆరాత్రికము, నీరాజనము, మంగళార్తి. తద్వి.— యుద్ధసన్నద్ధుఁడైన ప్రభునకిచ్చు హారతికి:— లోహభిసారము-లోహాభీసారము.

హారతికర్పూరము, వై. వి. హారతికొఱకుపయోగించెడి తెల్లని సుగంధద్రవ్యము: చూ, సిరము. (2)

హారము, సం. వి. అ. పుం. 1. (దీనిచేత మనస్సు హరింపఁబడును)ముత్యాలదండ. రూ-హారి. ముక్తావళి.నూటయెనిమిది పేటల ముత్యాలపేరు. చూ, హావణిక 2. (చూ, భూషణము.2) తద్వి.— విజయచ్ఛందము: చూ, హావణిక. 2. (చూ, భూషణము 2); 2=ఆలము: చూ, యుద్ధము. యుద్ధమునకు-సమాహ్వయము. తద్వి.— ౧. కల్ల జగడమునకు:—(తె.)—లేనిమాట; ౨. పోట్లాటకు:— వలజము, వాదము; ౩. ఆట్లాటజగడమునకు:— విస్రంభము; ౪. పులిజగడమునకు:—వీరంధరము; ౫. గొప్పయుద్ధమునకు:—వైరోహము; విణ.3 హారసంబంధమైనది: చూ, (వి) ఛేదము.8.

హారి, సం. వి. ఇ. స్త్రీ. పథిక జనసమూహము; చూ, సమూహము; విణ. 2. మనోజ్ఞమైనది: చూ, హృద్యము; న్. ఈ. న్. 3. దొంగ. పరిహారి (అనికొందఱు): చూ,

హారకుఁడు. 1-ంఒ; 4. హరించువాఁడు, నశించువాఁడు; 5. మాలగలవాఁడు: మాలి.

హారిద్రము, సం. వి. అ. పుం. 1. కడిమి*: చూ, హరిప్రియము; 2. పసుపురంగు: చూ, వర్ణము. 6; విణ. 3. పసుపురంగుగలది: చూ, వర్ణము. 6.

హారీతము, సం. వి. అ పుం. 1. పచ్చపిట్ట: చూ, హారితము. 3; 2. కపటము: చూ, వ్యాజము. 1.

హారీతుఁడు, సం.వి అ.పుం.హారీతుఁడనుముని: చూ,సన్నా స్యి.

హారువు, దే. వి. జూదమునందలి పరిభాష: చూ, భాషలు.

హార్దము, సం. వి. అ. న. 1. (హృదయమందుఁ బుట్టినది.) చెలిమి: చూ, స్నేహము. 1; 2. ప్రేమ —ప్రేమము, కనికరము: చూ, దయ. 1. తద్వి:— దాక్షిణ్యము, విరాళి, ఋకము, సాంత్వము. (తె.)-మొగమాట—మొగమాటము-మొగమోట-మొగమోటము-మో మోట- మో మోటము—మొగమిచ్చ.

హార్యము, సం. వి. అ. పుం. 1. తాంద్ర*: చూ, విభీతకము; విణ, 2. హరింపఁదగినది.

హాల, సం. వి. ఆ. స్త్రీ. సారాయి; చూ, సుర. 2.

హాలము, సం. వి. అ. పుం. నాఁగేలు: చూ, రూ—హలము.

హాలహలము, సం. వి. అ. పుం, న. రూ—హాలాహలము, నలికండ్లపాము: చూ, సర్పము; 2 బల్లి: చూ, రూ-హాలాహలము. 2; 3. ఒకానొకవిషము: చూ, సంగరము. 6.

హాలాహలము, సం. వి. అ. పుం. 1. విషము. (రూ—హాలాహలము-హాలాహలము-హలహాలము—హలాహలము—హాలహలము—హలహలము): చూ, సంగరము. 6. తద్విశేషములు:-ంఒ. ఒకానొకవిషము; ంఒ. ఇందుకు సంభంధించిన వానికి:-చూ, సంగరము. 6; 2. బల్లి: రూ-హాలహలము, అజర, అంజనము, అండజము, కుడ్యమత్సి, కుడ్యమత్స్య, కోకము, గృహగోధ, గృహగోధిక, గృహగోలిక, గృహలిక, గృహోలిక,చికురము, జ్యేష్ఠ. దైవజ్ఞ, పల్లి, ముసలి, హలహలము-హోలహలము-హోలాహలము. (తె.)— బల్లి. తద్వి:— ంఒ. శకునములు చెప్పెడుబల్లికి: — (తె.)—గవురు-గౌరు, గవుళి-గౌళి; ంఒ. కాటుకబల్లికి:-అంజనాధిక, అంజనిక. (తె.) — కాటుకబల్లి; ఒ. తెల్లబల్లికి:— కుంద్రుణాచి, కుంద్రుణ. (తె.)— తెల్లబల్లి; పుం, న. 3. హాలాహలమను విషము: చూ, రూ-హాలాహలము. 1.

హాలికము, సం. వి. అ. పుం. దుక్కి-దున్ను, నైరికము: చూ, వృషభము. 1.

హాలికుఁడు, సం.వి.అ.పుం.రూ-హాలికుఁడు: చూ, సేద్యకాఁడు.

హాలుఁడు, సం. వి.అ.పుం.బలరాముఁడు: చూ,హాలాయుధుఁడు.

హాలుసాలు, వా. వి. ఈసంవత్సరము: చూ, సంవత్సరము.

హాలుసాలుమక్తా, వా. వి. ఈసంవత్సరపుపంట.

హాలెము, దే. వి. అత్యంతము: చూ. మలిమలి.

హావడి, దే. వి. రూ—హావళి — అవడి: చూ, విపత్తు.

హావము, సం. వి. అ. పుం. 1. భ్రూనేత్రాది వికారములచేత గాంచెము తెలియఁదగిన మనోవికారము; కిలకించితము—కిలికించితము. తద్విగాంభీర్యము;అం.2:చూ,శృంగారచేష్టలు.

హావళి, దే. వి: చూ, రూ—హావడి.

హాస, దే వి, విణ. క్రొత్త. (అం, భా. తృ. 23.) కన్నియ-కన్నె-కన్య, క్రొత్త, మిహా. (సం.)— అక్లిష్టము, అభినవము, అయాతయామము, ఆధునికము, నవము, నవీనము, నవ్యము, నూతనము—నూత్నము, ప్రత్యగ్రము, ముగ్ధ, శారదము.

హాసము, సం. వి. అ. పుం. 1: చూ,; రూ—హాస్యము; 2. (జనులను నవ్వించునది) హాస్యరసము: చూ, రసములు; 3: చూ, రసస్థాయీ భావములు

హాసించు, సం. అ. క్రి. నవ్వు: చూ, వెక్కిరించు. 3.

హాసీలు, వా. వి. పన్ను: చూ, సిస్తు.

హాసువు, సం. వి. అ. న. దంతము: చూ, పల్లు. 1. తద్వి:-ంఒ. పల్లునకు:-రుచకము; ంఒ. ముందటిపల్లునకు:-రాజిదంతము; ఒ. ఏనుఁగుకొమ్మునకు:-చూ, హస్తి.(౪౫-౫౮); ఒ.మేఁక కొమ్మునకు.—విషాణి; ౫. పందికోఅకు.— దంష్ట్రి, విషాణము. (తె.)— కోఅ, పందికోఅ; ఒ. ఎద్దులోనగువాని కొమ్మునకు:-(తె.)-కొమ్ము. (చూ, పల్లు. 1.)

హాస్తికము, సం. వి. అ. న. ఏనుఁగులగుంపు: చూ, హస్తి.

హాస్యకరుఁడు, సం. విణ: చూ, వికటకవి.

హాస్యకరులు, అం: చూ. సప్తాంగములు (చూ, అంగము. 9.)

హాస్యగాఁడు, మి. వి. కారదగాఁడు. (సం.)-కేళికీలుఁడు, కేళిశీలుఁడు,పరిహాసకుఁడు,వాసంతికుఁడు.(తె.)పరియాచకుఁడు.

హాస్యము, సం. వి. అ. న. 1. నవ్వు: రూ — హాసము, ద, స్మితి. (తె.)-అలరింత, ఇసిరింత, కేరింత, దిసంత, నగవు-నగు-నవు-నవ్వు-నౌ. తద్విశేషములు:—ంఒ: చూ, హాస్యములు; ంఒ. చిఱునవ్వునకు:-ఉపహసితము, దరహాసము, మందస్మితము, మందహాసము, స్మితము. (తె.)— అలఁతినగవు, ఎలనవ్వు, చిరునగవు-చిర్నగవు—చిర్నవ్వు-చిఱునవ్వు, ముసినగవు— ముసిముసినగవు—ముసిముసినవ్వు, లేనగవు; ఒ. అపహసితము—అపహాసము—అపహాస్యము, అవసాసము; ౪. అమృతరసమువలనఁ బుట్టిననవ్వు:— ఘర్ఘరము; ౫. తలయాడించుచు నవ్వెడునవ్వు:-ప్రకాశము; ఒ. శిరఃకంపముతోఁ గూడిననవ్వు:- అతిహసితము, ప్రహసితము; ఒ. అట్టహాసము, ప్రహసనము. (తె.)- పెదనవ్వు—పెద్దనవ్వు; ౮. లోలోననవ్వు:-అంతర్హాసము, ఉద్వ్యర్థనము. (తె.)-లోనవ్వు; ౯. ఎత్తిపొడుచుచు నవ్వుటకు:-ఆచ్ఛురితకము, సోత్ప్రాసము, సోల్లుంఠనము. (తె.)- ఎత్తిపొడుపు, దెప్పు; ంం. (తె.)—ఎకతాళి. (చూ, హాళి. 5.)

హాస్యములు. అం: స్మితము, హసితము, విహసితము, ప్రహసితము, అపహసితము, అతిహసితము.(6)(చూ,హాస్యము.)

హాసీలు- వా. వి. పన్ను: చూ, సిస్తు. 1.

హాహా, సం: అవ్య. చూ, రూ- హా. 1-2.

హాహాఁడు. సం: వి. అ. పుం. ఒకానొక దేవగాయకుఁడు. (గానముచేయునప్పుడు హా యనుశబ్దమునుపలికెడువాఁడు):

హుహువు-హూహూవు: చూ, సీకారి. (గానమేధర్మముగా గలవారు గంధర్వులనియును గలదు.)

హాళి. దే. వి. 1. సంతోషము: చూ, హ్లాదనము; 2. కాంక్ష: శ్రద్ధ, శ్లాఘ, సమాసంజినము: చూ, వాంఛ; 3. ఉత్సాహము: చూ. యత్నము; 4. ఒయారము: చూ, విలాసము. 2. 5. ఎగతాళి: ఆట. ఎకతాళి-ఎగతాళి, ఎకిరింత-ఎక్కిరింత, కేరడము. క్రేణి-గ్రేణి, కోడిగము-కోడిగెము, కోఅడము-గోరడము, గెగ్గలు-గేలి, తచ్చన-త్రచ్చన, త్రస్తరి, నగుఁబాటు-నవ్వుఁబాటు, నవ్వ, నవ్వుటాల(లు)— నవ్వులాట, పరాచకము-పరియాచకము, పరేచకము, పిసాళము, మందెమేలము, మేలము వేలాకోలము-వేళంకోళము-వేళాకోళము (వి, విణ) ఎకసకియము-ఎకసకెము-ఎకసక్కియము-ఎకసక్కెము-ఎకసెకియము-ఎకసెకెము-ఎకసెక్కియము-ఎకసెక్కెము— ఎక్కసకియము— ఎక్కసకెము — ఎక్కసక్కియము - ఎక్కసక్కెము-ఎక్కసెకియము—ఎక్కసెకెము-ఎక్కసెక్కియము-ఎక్కసెక్కెము. (సం. వ.)కేళిముఖము, క్రీడ, క్రీడము, ద్రవము, నర్మము, పరిహసనము, పరిహాసము-పరీహాసము, ప్రహసనము, బర్కరము, రాసము, (చూ, విలాసము) తద్వి:—ఁ, స్త్రీపురుషులపరిహాసమునకు:—కౌతుకము, సహాటనము. (తె.)-సయాట-సయాటము-సయ్యట-సయ్యాట-సయ్యాటము, ఆ. చరలాటమునకు:—చూ, విలాసము.1; 3. లీలకు. (తె.)—సయాట—సయాటము—సయ్యట-సయ్యాట—సయ్యాటము; ఆ.కందుకాదిక్రీడకు.—(తె.)— మందెమేలము, సయాట—సయాటము—సయ్యట-సయ్యాట-సయ్యాటము: చూ, విలాసము. 1—ఆ; వా.వి.6. నిజాముదేశపు నాణెమునకుఁ బేరు: (బీజి,కల్దారు.)

హా

హి. సం: అవ్య. పాదపూరణమందు వచ్చెడి అవ్యయము. "ఆహంహియాన్యే నగరమ్" (తు-హి-చ-స్మ-హ-వై—ఈయాఱును పాదపూరణమందువర్తించును.)

హింగుది. సం: వి. ఈ. స్త్రీ. రూ-ఇంగుదము-ఇంగుది, అంగారపుష్పము, క్రోష్టుఫలము, తాపసతరువు (తె)-గార, తపసి*.

హింగునిర్యాసము. సం: వి. అ. పుం. 1 ఇంగువరసము; 2: వేఁప*: చూ, వేము.

హింగుపత్రి, సం: వి. ఈ. స్త్రీ: మరుపత్రి*.

హింగువు. సం: వి. ఉ. న. = ఇంగువ. 1, అగూడగంధము, ఉగ్రగంధము, జంతుకము — జతుకము, దారదము, పింగ, బాహ్లికము—బాహ్లీకము, రామఠము, సహస్రవేధి, సూపధూపనము, సూపాంగము. (తె.)-ఇంగువ; 2. ఇంగువ*: ఉగ్రగంధము, కేళరము—కేసరము, గౌరి, పిణ్యాకము. పృథువు-పృథ్వి. (తె.)-ఇంగువ*.(ఇందుల పదములన్నియు 1-వ యర్థమునకుఁ జెందునని కొందఱు.)

హింగుళము. సం: వి. అ. పుం=అతిరిక్తము. ఇంగిలికము. రాగద్రవ్యవిశేషము: అగురువు,కపిశీర్షకము, కురువిందము' చూర్ణసారదము, జాతిలింగము, దరదము-దారదము, రంజకము, రంజనము, రసగర్భము. (తె-ప):—ఇంగలము-ఇంగిలికము—ఇంగిలీకము, కొండకావిఱాయి. (చూ, సౌగంధ్యము. ఓ.)

హింగుళి. సం: వి. ఈ, స్త్రీ: కంటకవృంతాకి, దుష్ప్రధర్షణి, బృహతి, బంటాకి, వార్తాకి, సింహి. (తె-ప)ములక-ములుక, మోళంగి,*. తద్విశేషములు:—ఁ: శ్వేతబృహతి, (తె)—తెల్లములక; ఆ. మహావార్తాకి. (తె)—పెద్దములక; ఇ, నేలములకకు. (తె)-నేలములక-నేలములగ-నేలములుక.పిన్నములక, రాములక. (చూ, వాఁకుడు; చూ, సింహి. ఆ.)*; ఈ. కప్రములకకు:—(చూ, వార్తాకము. 1-ఇ).

హింజలము. సం: వి. అ. పుం. ఇలసము. (తె)వీరుగన్నేరు.*

హిండనము. సం: వి. అ. న. 1. వ్యాపించుట, వ్యాప్తి. చూ, వ్యాపనము; 2:ఆఘూర్ణనము, ఘూర్ణనము, యంత్రము (తె) జంతరము-జంత్రము, తిరుగుడు-తిఱుగుడు, తిరుగుడుచీల, తిరుగుడునొక్కు—తిఱుగుడునొక్కు, మర—మఱ. తద్విశేషములు:—భ్రమణమునకు:-చూ, సంచారము. 1; 3. భ్రమణము: చూ, హిండనము. 2; 4. సురతము: చూ, సంయోగము. 1.

హిండి. సం: వి. ఈ. స్త్రీ. గౌరి. చూ, పార్వతి. 1.

హిండితము. సం: విణ. వ్యాపించినది: ఆవరగుణము, ఆకులము, చితము, వ్యస్తము. వ్యాప్తము, (తె)- పొలపము. (తె)-విణ. ఆకులత, ఆకులపాటు, (చూ, సంవృతము). తత్ఫ్ర—ఁ. వ్యాపనముగలది:—(తె-) పిసాళి;ఆ. ఒకటితోనొకటి కలసినది:—ఆకీర్ణము. సంకీర్ణము: సంకులము.

హింతాళము. సం: వి, అ. పుం.=ఈఁదాడు, గిఱకతాడు*: కోకము, గర్భస్రావము, తృణరాజము, ప్రలంబము, లతాంకూరము. (తె)—ఈఁదాడి(ఈదాఁడు —ఈఁదు, గిరకతాడి—గిరకతాడు-గిఱకతాడు. తద్విశేషములు:— ఁ. అచ్చపిండ, పిండఖర్జూర, పిండి; ఆ: అల్పాస్థి; ఇ: కోలకర్కటిక; ఈ: ఖర్జూరి, ఖర్జువు, గిరిపీలువు పరూషి, మధుఖర్జూరిక, మృధుఫలము, (తె)-చిట్టీఁత-చిట్టీఁదు; ఉ; (తె)-ఇండు, ఈఁత, ఈఁద, ఈఁదు; ఊ. ముద్దఖర్జూరమునకు.- అశ్వభక్ష్య; ఋ. పేరీఁదుకు.—ఖరస్కంధ, ఖర్జూరము, గాతువు, చీర్ణపర్ణము, పరూషము, పాండువు, రోషణము, వికచము. (తె.—ప) ఉబ్బలి; కజ్జూరము-కర్జురము—కర్జూరము (గజ్జరము), పేరీఁదు; ఎ. హింతాళఫలమునకు:—కిరిటి.

హిందూమతము. అం: చూ, మతము. 7.

హిందూమహాసముద్రము. అం: చూ, సముద్రములు. (ఆంధ్రమహాసముద్రమని కొందఱు)

హిందోళజభాషలు. అం: వేసరి, భూతమంజరి, పృషమధ్యను, మధ్యవిత్తు, భిన్నషరాళి, గౌడి, మాళవవేసరి. చేవాటము. పింజలి. (9)

హిందోళము. సం: వి. అ. పుం. 1. ఒకానొకరాగము. (దీనిని శిశిరవసంతఋతువుల సంధిని పాడుదురు); చూ, స్వరము. 2; అం. 2; చూ, పురుషరాగములు.

హింస, సం.వి.ఆ.స్త్రీ. 1. చంపుట: అపసర్జనము, అపాసనము, అభిమరము, అభిమానము, అభీమరము, ఆయోధనము, ఆరంభము, ఆలంభము, ఉజ్జాసనము, ఉద్వాసనము, ఉన్మంధనము, ఉన్మంధము-ఉన్మాథము, ఉపసంహారము, కారణము, కారము, క్రథనము, క్షీణనము, భజి, ఘాతము, దండము, నికారణము, నిబర్హణము, నిరసనము—నిరాసనము, నిర్యాతనము, నిర్వాపణము, నిర్వాసనము, నిర్గ్రింథనము, నిశారణము, నిషూదనము, నిస్తర్హణము, నిహననము, నిహింసనము, పరాసనము, పరిఘము, పరివర్జనము, పింజిము, ప్రతిఘాతనము, ప్రమథనము, ప్రమాపణము, ప్రవాసనము, బంధనము, మారణము, వధము, వపువు, వర్జనము, విదారణము, విశరఘాతము, విశసనము, విస్రంభము, వ్యాపాదనము, శమనము, శరణము, శసనము, శేషము, సంజ్ఞపనము, సంజ్ఞప్తి, సంహరణము, సంహారము, సంహృతి, సమాఘాతము, సమాపనము, సాధనము, సూదనము, హాననము, హత్య, హాని, హింసనము. (అవ్య.) అజ్. (తె. ప.)-కొల, చంపుడు, చక్కాట, చాఁగరలాట, చిదుముట, జడుపు, తునుముట. త్రుంచుట, నుగ్గాట. పగ దెంచుట, పరిమార్పు, పించమడపు-పీఁచమడపు, పొరిగొనుట, బారి, బిల్కమార్పు, వెంపర, సదమదము, సదసద. తద్విశేషములు:— నిద్రించునపుడు శత్రువులపైఁ బడి చంపుట:-అవస్కంధము, సౌప్తికము. (తె.)—ముచ్చిలిపోటు; 2. దొంగతనము: చూ, హరణము.1; 3. బాధించుట: చూ, శోకము; 4. పాపము: చూ, వృజినము. 1; అం. 5: చూ, అజ్ఞానదాయకములు. (హింసము అనికొందఱు).

హింసకుఁడు, సం. విణ. హింసించువాఁడు: అత్యాచారుఁడు, ఉన్మాథుఁడు, కషి, కష్టకారకుఁడు, కుథకువు, కుషాకువు, క్రూరుఁడు, క్షుద్రిఁడు, ఘాతుకుఁడు, నృశంసుఁడు, పాపుఁడు, పీడాకరుఁడు, బాధకుఁడు, మారకుఁడు, హంత. (తె. ప.)-కనుకుట్టు, నచ్చుకాఁడు, ముక్కుకొయ్య, వల్లడికాఁడు, వేసరి. తద్వి.— ౧. చంపువానికి. (తె.)—సూనకాఁడు, సూనరి; ౨. నఱకువానికి;—కుట్టకుఁడు, (మి) ఛేదించువాఁడు. (తె.)—నఱకువాఁడు; ౩: చూ, వ్యాధుఁడు. 2.

హింసనము, సం, వి. అ. న 1. చంపుట: చూ, హింస.1; 2. బాధించుట: చూ, శోకము.

హింసాకర్మము, సం.వి.న్. న. హింసయే ఫలముగాఁ గలిగిన యథర్వణవేద విహితమైన హోమాదికర్మము, కార్మణము, మూలకర్మము. (తె.)—చిల్లింగి.

హింసించు, సం. స. క్రి. 1. చంపు: చూ, సంహరించు; 2. కారించు, పీడించు, బాధించు, విషమించు, వేధించు. (తె)—అంకిలిపె(వె)ట్టు, ఉడికించు—ఉడికిలించు. ఏఁచు, కక్కసపెట్టు, కక్కసించు, కుతిలపెట్టు, గాసిఁబెట్టు, చెకపికలాడు, తల్లడపెట్టు, నొంచు, నొగులుచు—నొగుల్చు. నొప్పించు, పసగరగొను, విరుసీఁకుసేయు—విరుసీఁకులసేయు, సీఁకిపిండెట్టు, హ్రాము, వెంపరలాడు, సతాయించు. తద్వి.—౧. (మి) బాధపఱుచు, సంకటపఱచు; ౨. (మి) అవసరపెట్టు. (తె.)— తొందరచేయు, నచ్చుపెట్టు; ౩. (తె.)—బారిమసరు, వెంపరలాడు.

హింసితము, సం. విణ. బాధింపఁబడినదిః-అక్షితము, అర్దితము, కీర్ణము, కృతము, ప్రతున్నము, బాధితము, విద్ధము, వేధితము. తద్వి.—౧. బాధించునది — బాధకము. (తె.)-గొడ్డగము. (చూ, క్రూరము. 9, కర్కశము); ౨. బాధింపఁదగినదిః—బాధ్యము.

హింస్ర. సం. వి. ఆ. స్త్రీ. 1. నల్లయుప్పి*=చూ, లవణి; విణ. 2. చంపునదిః-ఘస్రము, శరారువు, శార్వరము, సమాపకము, సూదనము. తద్వి.— ౧. చంపుటకుః— చూ, హింస. 1; ౨. చంపఁబడినదిః—చూ, సూదితము.

హింస్రువు, సం. విణ. స్వభావముచేతనే చంపువాఁడుః—ఘాతకుఁడు, శరారువు.

హిక్క, సం. వి. ఆ. స్త్రీ. 1=ఎక్కిలి (పైత్యమునఁ బుట్టునది దప్పి లోనగువానిచే గలుగు తెవులు): అనుబంధ, అనుబంధకము, క్షవథువు, విదాహము. (తె.)—ఎక్కిలి-వెక్కిలి—వెక్కలి—వెక్కళి-వెక్కిలి-వెక్కిళి—వెక్క—వెక్కు; 2. పైఁడికంటియను పక్షిః చూ, సకినంపుఁ బులుఁగు.

హిజారు, దే. విః చూ, రూ-ఇజారు.

హిజిరి, వా. వి. మహమ్మదీయ శకము.

హిజ్జలము, సం. వి. అ పుం. రూ-ఇజ్జరము ఎఱ్ఱగన్నేరు*: చూ, హయమారకము.

హిడింబజిత్తు, సం. వి. త్. పుం. భీమసేనుఁడుః చూ, వృకోదరుఁడు.

హిడింబారమణుఁడు, సం. వి. అ. పుం. ఆంజనేయుఁడుః చూ, వానరము.

హితకారి, సం. వి. ఇ. పుం = ఇతకరిः క్షమాండు, హితుఁడు. (తె.)—ఇతకరి—ఇతవరి, ఇతవుఁడు, హితవుఁడుः చూ, స్నేహితుఁడు.

హితము, సం. విణ. 1. వెనుకటికి మేలుచేయునదిः ఆశీస్సు. (తె.)—మంచిపని. విణ. 2. ధరింపఁబడినదిः గృహీతము. ధృతము. తద్వి.—ధరింపఁదగినదిः— ధర్తవ్యము, ధార్యః 3. పోయినదిः— అక్తము, అపగతము, అభ్యక్తము, గతము, యాతము, వీతము. తద్వి.—ప్రగతము, విగతముः 4=ఇతము. హితమైనది. సమర్థముः చూ, స్నేహము.1; తద్వి.—హితము లేనిదిः—అజన్యము. అ. న. 5. చెలిమిః చూ, స్నేహము. 1.

హితవగు, మి. అ. క్రిः చూ, సాయించు.

హితవచనము, సం. వి. మంచిమాట, కల్యము, యోగ్యముः చూ, శబ్దము. 2.

హితవరి, వై.విణ. (హితవు + అరి)=హితకారిः చూ, హితకారి.

హితవు, వై. విణ.=హిత. రూ-ఇతవు-ఇతము. చక్షుష్యము' హితవుకలది: చూ, స్నేహము. 1.

హితవుఁడు, వై. విణ.=హిత: చూ, హితకారి.

హితుఁడు, సం. విణ.=హితవుఁడు. —వై.—

హితావళి, సం. వి. ఈ. స్త్రీ. కుష్ఠమనుమందు: అంగారకుష్ఠకము, అంగారము: చూ, మందు. 1.

హిమ, సం. వి. ఆ. స్త్రీ. పాలకూర*: చూ, సుమంగళ.

హిమకరుఁడు, సం. వి. అ. పుం. చంద్రుఁడు; చూ, హిమాంశువు.

హిమదీధితి, అం. మృగశీర్షా నక్షత్రము: చూ, రిక్క-.

హిమద్యుతి, సం. వి. ఇ. పుం: చూ, హిమకరుఁడు.

హిమద్రుమము, సం. వి. అ. పుం. పెద్దవేము*: చూ, వేము.

హిమని, సం. వి. ఈ. స్త్రీ. రూ- హిమాని: చూ, హిమము 1. ఁ.

హిమము, సం. వి. అ. న. 1=ఇగము—ఇవము. మంచు: అవశ్య—అవశ్యాయము, ఇంద్రాగ్ని, ధూమము, ఱూ, ఖజలము, ఖనిశాజలము, తుషము, తుషారము, తుహినము, నిహారము-నీహారము, ప్రాలేయము, మహిక—మిహిక, రజనీజలము, వరంధకము, హిమని- హిమాని, హిమిక. (తె. వ.)—ఇగము-ఇవము, ఈము, పొగమంచు, మంచు, తద్వి.-ఁ. మంచు సమూహమునకు:-కు హేళిక, ధూమిక, హిమని- హిమాని, హిమసంహతి. (తె.)—మూడమంచు; 2. పిడుగునకు:— భిత్తిక: చూ, పిడుగు; 3: చూ, చలిపిడుగు; 2. చందనము: చూ, వాసన. 1. విణ. 3. చల్లనిది: అనుష్ణము, జడము, తుషారము, శిశిరము, శీతము, శీతలము, సిరము, సుషిమము.

హిమకరుఁడు, సం వి.అ.పుం. చలివెలుఁగు: చూ,హిమాంశువు

హిమగ్రస్తుఁడు. సం; విణ. మంచుచేతఁ గొట్టఁబడినవాఁడు: జడుఁడు.

హిమధాముఁడు. సం. వి. న్. పుం. చూ, హిమకరుఁడు

హిమవంతము. సం: వి. త్. పుం. 1. మంచుకొండ. (మంచు గలిగినది. ఇది. కింపురుషవర్షమునకు దక్షిణమందు మేరయైయుండునది.); చూ, పర్వతము; అం. 2: చూ, కుల పర్వతములు; 3. చూ, వర్షపర్వతములు.

హిమవత్పర్వతము.—వై,—

హిమవాలుక. సం. వి: ఆ. స్త్రీ. కర్పూరము: చూ. సిరము.

హిమసంహతి. సం: వి. ఈ. స్త్రీ. హిమాని, చూ, హిమము.1

హిమాంబువు. సం: వి. ఉ. న, పన్నీరు: చూ, సలిలము.

హిమాంశువు. సం: వి. ఉ. పుం. చంద్రుఁడు; (చల్లని కిరణములుగలవాఁడు): అంబుజిన్ముఁడు; అంబుజుఁడు, అంభోజుఁడు, అంశుమంతుఁడు, అత్రిజాతుఁడు, అత్రినేత్రభువు, అబ్జారి: అబ్జుఁడు, అబ్ధిజుఁడు, అబ్ధినవనీతుఁడు, అమతి, అమృతనిర్గముఁడు, అమృతాంశువు, అవలక్షగువు(ఁడు), ఆత్రేయుఁడు, ఇందుఁడు, ఇభుఁడు, ఈరుఁడు, ఉడుపుఁడు, ఉద్గీధుఁడు. ఊ, ఏకత్రింశుఁడు, ఏణతిలకుఁడు, ఓషధీశుఁడు, ఔపగ్రస్తికుఁడు, కంఠీరవుఁడు, కలాదుఁడు, కలానిధి; కలాపతి, కలాపుఁడు, కలాపూర్ణుఁడు, కలాభృత్తు, కళానిధి, కుముదబాంధవుఁడు, కుముదినీపతి, కుముదేశుఁడు, కువలయప్రియుఁడు, కైరవి, కైశికుఁడు, కౌముదీపతి, క్షేదుఁడు-క్లేదువు, క్షీపాకరుఁడు, క్షీపావతి, క్షీరాబ్ధిజుఁడు, క్షీరాబ్ధితనయుఁడు, క్షీరోదనందనుఁడు, ఖగుఁడు, ఖచమసుఁడు, గోపతి, గోవు, గౌరుఁడు, గ్రహరాజు, ఘామఁడు, చ, చండిలుఁడు, చందిరుఁడు, చంద్రమసుఁడు చంద్రుఁడు, చిత్రాటీరుఁడు, చిత్రేభుఁడు, ఛాయాభృత్తు, ఛాయామృగధరుఁడు, జయంతుఁడు, జర్ణుఁడు, జలజుఁడు, జీమూతుఁడు, జైవాతృకుఁడు, జ్యోతి, తపసుఁడు, తమోనుత్తు-తమోఘ్నుత్తు తమోఘ్నుఁడు, తమోపహుఁడు, తారాపీడుఁడు, తిథిప్రణీతుంగీపతి (తుంగీశుఁడు), తుహినకరుఁడు, త్రినేత్రచూడామణి, థ, దక్షిజాపతి, దశాశ్వుఁడు, దర్శవిపత్తు, దాక్షయణీపతి, దాక్షాయణీరమణుఁడు, దోషాకరుఁడు, దోషాచరుఁడు, ద్విజపతి, ద్విజరాజు, నక్షత్రేశుఁడు, నారాయణుఁడు, నిశాకరుఁడు, నిశాపతి—నిశిపతి. నిశామణి, పక్షిచరుఁడు, పక్షిజన్ముఁడు, పక్షిజుఁడు, పర్వధి, ప్రహణేమి. మ, మృగపిప్లుఁడు; మృగాంకుఁడు, యజ్వపతి, రజనీకరుఁడు. రాజరాజు, రాజు, రాత్రిమణి, రోహిణీశుఁడు, వరాళి, వలక్షగుఁడు, వికసుఁడు. విధువు, విబుధుఁడు, విరోచనుఁడు, శశధరుఁడు, శశి. శంశాంకుఁడు, శీతకరుఁడు, శుభాంశుఁడు-శుభాంశువు-శుభ్రమాంశుఁడు—శుభ్రాంశుఁడు-శుభ్రాంశువు. శ్వేతవాహనుఁడు, సముద్రనవనీతుఁడు, సింధునందనుఁడు, సిప్రుఁడు, సుధాంగుఁడు, సుధాంశువు, సుధాకరుఁడు, సోముఁడు, స్వచమనుఁడు. హరి. హిమకరుఁడు, హిమద్యుతి. (తె-ప): —ఎదఁగందు, కందుగలదుండగీఁడు, కడలిమీఁగడముద్ద, కడలివెన్న, కటివేల్పుడాకన్ను, కఱకంతుతలమానికము, కఱకంతుతలయేఱు, కలువరాయఁడు. కలువవిందు, కవపుల్గుదాయ, చందమామ—చందురమామ, చందు, చందురుఁడు, చలివెలుఁగు-చలివెల్గు, చలువజోతి, చలువఱేఁడు-చలువలఱేఁడు చాటుబోటులబావ, చీఁకటిమిత్తి చీఁకటి వేరువిత్తు, చుక్కల గమికాఁడు, చుక్కలదొర, చుక్కలఱేఁడు, చెంగలువనెచ్చెలి. జిక్కవగొంగ, జిక్కవకవవిప్పు, జిడదారికన్నప, జాబిలి-జాబిల్లి, జింకతాలుపరిజింకతాలుపు, తపసికన్నప, తమ్ముి పగతుండు, తమ్ముిలపగవాఁడు, తలమగరాతురాయి, తొగచెలికాఁడు, తొగఱేఁడు, తొగవిందు, నిసివెలుఁగు, నీరుపుట్టువు, నెత్తమ్ముిదిమ్ముిల నిదురమందు, నెల, పంటపైరులదొర, పదార్ణాళ్లదొర;పయిరులయెకిమీఁడు— పైరులయెకిమీఁడు, పాలకడలివెన్న, పాల్కడలిపట్టి,పుట్టుకచల్వజోతి, పెనుకాఁకరాజోడు,ప్రొద్దుజంట, ప్రొద్దుజోడు, ప్రొద్దుజోడుకోడె. బిత్తరిజింకదాల్పు, బూతములసామి, మందురా, మరుమామ,మామమామబావ, ముక్కంటితలపువ్వు,ముస్కిటిపట్టిమునుచీఁకటులవిచ్చమొగ్గ,

రాజు, రిక్కలనంటు, రేజవరాలిమగఁడు, రేజోతి, రేదొర, రేపొలఁతిమగఁడు, రేయివెల్గు – రేవెలుఁగు - రేవెల్గు, రేఱేఁడు, లచ్చియన్న. లచ్చిఱేనెడమకన్ను: లేటిమ్మొగల మేటి, వలివెలుఁగు–వలివెల్గు, వెన్నముద్ద, వెన్నునెడమ కన్ను, వెన్నెలగుత్తి, వెన్నెలరాయఁడు. వెలివెల్గు, వేలు పులబోనము, సిరియన్న, తద్విశేషములు: — ౧. బాలచంద్రు నకు:—(తె-) నెలకూన, నెలవంక; ౨: చూ, పున్నమ.

హిమాచలము: సం: వి. అ. పుం; చూ, హిమవంతము.

హిమాని, సం: వి. ఈ. స్త్రీ: చూ, రూ—హిమని

హిమాలయము. సం; వి. అ. పుం: శీతనగము: చూ, హిమవంతము. (చూ, పర్వతము). తద్విశేషములు:— ౧. కొండకు:—భూధరము, మరువు, వృత్రము; ౨. వెండికొండకు:-వజ్రాలయము, వీర, శ్వేతము (చూ, పర్వతము౯.); ౩. వరుణపర్వతమునకు.—వరుణము; ౪: వింధ్య. (తె)—వింజము (చూ, పర్వము,౨౮.); ౫. ద్రోణపర్వతమునకు.(తె) మందుమల (చూ, పర్వతము ౧౯); ౬. క్రౌంచపర్వతమునకు,—మాల్యవంతము (చూ, పర్వతము౧౪): ౭. మేరుపర్వతమునకు.- రత్నసానువు, సురాలయము (చూ, పర్వతము౨౨):౮. శ్రీపుట్టము, శ్రీశైలము. (తె-) సిరిగట్టు; ౯. సహ్యాము; ౧౦. కుమారస్వామికొండకు:—(తె)-సామిమల; ౧౧. పర్వతశిఖరమునకు.-(తె) పేటు. మోరు (చూ, శిఖరము1); ౧౨. పర్వతమునందు పుట్టినది:-(విణ) పార్వతీయము; ౧౩. పర్వతసంబధమైనది:- (విణ) పార్వణము; ౧౪. కొండనడుమునకు.—మేఖల (చూ, పర్వతము ౧౨): ౧౫. కొండనెత్తమునకు,—వప్రము, సానువు (చూ పర్వతము ౧౩,); ౧౬. రోహణము.

హిమావతి. సం: వి.ఈ,స్త్రీ.రెడ్డివారినానబ్రాలు*: చూ,స్వర్ణక్షీరి.

హిమాహ్వయము. సం: వి, అ. న. కర్పూరము: చూ, సిరము.

హిమిక. సం: వి. ఆ, స్త్రీ, మంచు: చూ, హిమము. 1.

హిరణ్మయము. అం; చూ, వర్షములు.

హిరణ్యగర్భము. అం: చూ, మహాదానములు.

హిరణ్యగర్భుఁడు, సం: వి. అ. పుం. (గర్భమందు హిరణ్యము గలవాఁడు) నలువ: చూ, బ్రహ్మ. 1.

హిరణ్యము. సం. వి. అ. న. 1. బంగారు: చూ, లోహము. 1; 2. మాడ: సువర్ణము, నిష్కము. (తె) మాడ, అరవరా, సొన్న–సొన్నము-సొన్నా. తద్వి.—నూటయెనిమిదిమాడలకు.–నిష్కము (చూ. సువర్ణములు): 3. ధనము. అర్థము ఆదాయము, ఋక్థము– రిక్థము, బూ, కటప్రువము. గుహిలము, గోత్రము, గ్రంథము, జ్యోతి, ద్యుమ్నము, ద్రవిణము, ద్రవ్యము, ధనము, నీతము, పణము. భోగము — భోగ్యము, మాత్ర, యోగము. రుక్మము, రై, రోకము, వసువు, వస్నము, వామము, విత్తము, విధానము, విభవము, సాధనము, సారము, సువర్ణము, స్వత్వము, స్వము, స్వాపతేయము. (తె.)—అస్తి, ఒడమి-ఒడమె, కాసు, చాకట్టు, డబ్బు, దనము, దస్తు, నగదు, నెలగ, పయికము-పైకము, పయిఁడి-పైఁడి, పసిండి, పింగు, ముడుపు, మొల్లము, రూక, రొక్కము, రో, లవక, లిబ్బి, విడిముడి, సొత్తు, సొమ్ము. తద్విశేషములు:-౧. ఆర్జితవిత్తమునకు:-(తె.)- పడపు; ౨. దాచుకొన్న సొమ్మునకు:-కుండము.(తె.)-చిలువాసము, దాపురము. (చూ, లిబ్బి, పంటసాల, విత్తము); ౩. దొంగసొత్తునకు;-లుప్తము-—లోప్తము–లోప్త్రిము; ౪. కొనుటకిచ్చిన సొమ్మునకు:-(తె.)-కొనుమొదలు; ౫. మంచినడవడికకు హాఁటగాఁగట్టిన ధనమునకు:—(తె.)—టీపు; ౬. రైతులలోనగు వారివలన పోఁగుచేసిన సొమ్మునకు:- (తె.)- దస్తు; ౭. వసూలుచేసిన సొమ్మునకు:-(తె.)-దస్తు; ౮. మృత్పాషాణాది వస్తువునకు:-అర్థము; ౯. పంచుకొనఁదగిన తండ్రి సొత్తునకు:-దాయము; ౧౦ చేతివెలకు:— (తె.)— నగదు, రొక్కము; ౧౧. వెచ్చపుసొమ్మునందు కూడఁబెట్టిన ధనమునకు:— (తె.)— సిద్దాయము; ౧౨. మొట్టమొదటసరకు అమ్మగావచ్చిన సొమ్మునకు:—(తె.)—బోణి; ౧౩. గోధనమునకు:—(తె.)—సొమ్ము; ౧౪. స్త్రీధనమునకు:-సౌదాయికము; 4. గవ్య: చూ, సంకు. 1; 5: చూ, రేతస్సు. 1; అం. 6: చూ, దానములు.

హిరణ్యరేతసుఁడు, సం. వి. స్. పుం. 1. అగ్ని (హిరణ్యమే రేతస్సుగాఁగలవాఁడు):చూ,వహ్ని.1; 2:చూ, సూర్యుఁడు.

హిరణ్యరేతుఁడు, —పై.—

హిరణ్యవాహము, సం. వి. అ. పుం. శోణనదము, శోణము: చూ, సముద్రము.

హిరలి, సం. వి. ఈ. స్త్రీ. నల్లయుప్పి*: చూ, లవణి. 2.

హిరుక్, సం. అవ్య. పాయుటయందు వర్తించును.

హిలమోచిక, సం. వి. అ. స్త్రీ: చూ, రూ—హీలమోచిక*. (హిలమోచిఅనియు.)

హిహకము: సం.వి.అ. పుం. దేహము ముడుచుకొనిన పిల్లి: చూ, మార్జాలము.

హిహీ, దే. అవ్య. ఇసీ-ఇహిహీ: చూ, హూహూ.

హీ

హీ, సం. అవ్య. అహో. ఆశ్చర్యార్థకము: చూ, వింత. 1.

హీనతానములు, అం: చూ, తానములు.

హీనముగు, మి. అ. క్రి: చూ, లలివడు.

హీనము, సం. విణ 1. తక్కువైనది:–అంతము, అంత్యము, అణకము, అధమము, అధరము, అపకృష్టము, అర్వము, అవద్యము, అవమము, అవరము, అవదార్థ్యనము, ఊనము, కంకరము, కచ్చరము, కనీసము, కాండము, కుత్సితము, కుపూయము, క్షామము, క్షీతము, క్షీణము, ఖర్వము,ఖలము, ఖేటము, గర్హ్యము, చేల–చేలము, నికృష్టము, నైచ్యము, న్యక్షము, న్యూనము, ప్రక్షీణము, యాప్యము, (అవ్య)అను. (తె. వ.)— (వి) అడుగు–అడ్గు, అసదు, అలి, ఈరు,

కద, కనీసము, కిఱుకు, కీడు, చిలిపి, తుస్సు, ద్రాబ, నాలి, పిచ్చ. బీడు, లాలూచి. (విణ) కిఱుకు, కిఱుదు, కుక్క, కుచ్చితము, కుఱట. కూళతనము, కైలాటము, గొంటు, చెనఁటి—చెన్నఁటి, టకటొంకు, నాలి, పలాచ, పిదప, పొచ్చెము, పొటిపొటి, మందము, మట్టము, మసలిక, ముఱి, మెదుక, మెదుపు, లొచ్చు, లొజ్జ, వెలితి; 2. దూఅఁదగినది: జఘన్యము, దూష్యము, నింద్యము, న్యూనము, రేఫము, వక్తవ్యము, వాచ్యము. (తె.)-అగడు, పొచ్చెము, రట్టడి-అట్టడి-రట్టు-అట్టు. తద్వి:—చూఅ (నిందింప)ఁబడినది:-అధిక్షిప్తము, అవగీతము, అవధ్వస్తము, గర్హితము, నికృతము, పురస్కృతము; 3. విడువఁబడినది:— అంతరితము, అపనీతము, అవధ్వస్తము, ఉజ్ఝితము, ఉత్సర్జితము, ఉత్సృష్టము, కిళోరము, కీర్ణము, త్యక్తము, త్యజేతవంతము-త్యాజితవంతము, ధుతము-ధూతము, నిర్ధూతము, నిర్వ్యూఢము, నిస్తుషితము, పరిచ్యుతము, పరిత్యక్తము, పరివర్జితము, పరిహృతము, ముక్త-ముక్తము, మీఢము, యాతయామము, రహితము, విరహితము, విధుతము—విధూతము, సముజ్ఝితము. (తె.)-తొలఁగింపు, మినహాయింపు. తద్వి:-ఁ. విడువఁబడినది:- అవిముక్తము, అవిసృష్టము, త్యక్తము; ఎ. అనుభవించివిడువఁబడినది:-యాతయామము; ఒ. విడువఁదగినది:- త్యాజ్యము, దేయము, పరిత్యాజ్యము, పరిహార్యము-పారిహార్యము, వర్జనీయము, వర్జ్యము, విసర్జనీయము, హేయము; ఓ: చూ, వాంతము. 2; ఔ. విడువఁబడనిది:-అచ్ఛిన్నము; ఁ. హీనత్వము. (తె)-ఇడుగడ.

హీనుఁడు, సం. విణ. 1. తక్కువపడినవాఁడు:- అధముఁడు, అధరుఁడు, అపశదుఁడు—అపసదుఁడు, అర్వానుఁడు, అల్పుఁడు, అవటువు, ఇరుఁడు, ఇత్వరుఁడు, కటుంటుకుఁడు, కటుఁడు, కనిష్ఠుఁడు, కనీయుఁడు, కీచకుఁడు, కూర్మదృక్కు, క్షుద్రుఁడు, క్షుల్లకుఁడు, క్షోధిష్ఠుఁడు, ఖలుఁడు, ఖుల్లకుఁడు-ఖుల్లుకుఁడు, ఖేటుఁడు, గర్హ్యుఁడు, గోనసుఁడు, చపలుఁడు, చేలుఁడు, జంబుకుఁడు, జఘన్యుఁడు, జఘన్యజుఁడు, జాల్మఁడు, నిహీనుఁడు, నీచు-నీచుఁడు, న్యక్షుఁడు, పాపుఁడు, పామరుఁడు, పిశునుఁడు, పుల్కశుఁడు-పుల్కసుఁడు, పృధగ్జనుఁడు, ప్రావృతుఁడు, మందుఁడు, యాప్యుఁడు, వివర్ణుఁడు, శక్లుఁడు, శ్లక్షుఁడు, (తె. ప.)— అనద, కద, కించు—క్రించు—క్రించుఁడు, కొంచెకాఁడు, కొద్దివాఁడు, గొఱకు, చిల్లరకాఁడు; తక్కువవాఁడు, దూబ, ద్రాబ, నీచు, పాదలి, పెయ్య-పేయ, ప్రాడ్వాకుఁడు, లల్లిగాఁడు, వెలితిమానిసి, సన్నగాఁడు-సన్నపుగాఁడు, హసదు. తద్వి:—ఁ. పామరునకు:— గోండుఁడు.

హీనోపమము, అం: చూ, అర్థదోషములు.

హీర, సం. వి. ఆ. స్త్రీ. 1. చీమ: లత, లూత: చూ, పిపీలిక; 2. లచ్చి: విచర్చిక, శమ్. (తె.)—సీ: చూ, లక్ష్మి. 1.

హీరకుఁడు, సం. వి. అ. పుం. ముక్కంటి: చూ, శివుఁడు.1.

హీరము, సం. వి. అ. పుం. వజ్రము: చూ, రత్నములు.

హీరింగు, వా. వి. వాయిదా. (హియరింగు.)

హీలమోచి, సం. వి. ఈ. స్త్రీ: చూ, బచ్చలి. తద్విశేషములు:-పుల్లబచ్చలికి:-భేదము, వనష్ఠ, వరుణసూరణ-వరుణసూరణము, వల్లి. (తె.)—వెట్టిబచ్చలి*.

హీలమోచిక, సం. వి. ఆ. స్త్రీ: రూ—హీలమోచిక.(తె.)-చిలకకూర-చిలుకకూర—చిల్కకూర*. (దీనినే ముల్లంగి అని కొందఱు: చూ, హస్తికంద.)

హూ

హూఁ, సం. అవ్య. 1. ఊహాయందు వర్తించును: వితర్కము, వివేకము: చూ, యోచన; 2.=ఊఁ. ప్రశ్నార్థకము: చూ, సవాలు; 3. కోపమందు వర్తించును:చూ, రోషము; 4. బెదరించుటయందు వర్తించును: చూ, వెఱపు.

హూంకరించు, సం. అ. క్రి హూమ్మనిధ్వనించు: చూ, శబ్దించు.

హూంకారము. సం: వి. అ. పుం. 1. హూమ్మనుధ్వని: చూ, స్వరము. 2; 2 = ఊఁకర, ఊఁకొట్టుట. (సం.)-హూంకృతి.

హూంకారించు. సం: అ. క్రి. హూంకారముచేయు.

హూంకృతి. సం: వి. ఇ. స్త్రీ. 1-2: చూ, హూంకారము. 1-2; అం. 3: చూ; రతిధ్వనులు.

హూండి. వా. వి. రూ- హూండీ, 1. వెంటనేసొమ్ము చెల్లించుము అనెడిపత్రిక:చెక్కు;2. దేవళములలోముడుపులువేయుడిబ్బీ.

హూండీ. వా. వి.—పై.—

హూందాతనము. వా. వి. గొప్పదనము.

హూకుము. వా. వి. 1. ఆజ్ఞ; 2. అధికారి యాజ్ఞాపత్రము. "హూంకుతాబే."

హూజూరు. వా. వి, సమక్షము: పముఖము.

హూటాహూటి. దే. వి. 1. గమన వేగము; చూ, స్యదము; 2. వడి: చూ, స్యదము; విణ. 3. వేగవంతము; చూ,స్యదము

హూడుక. సం. వి. ఆ. స్త్రీ. 1.-ఉడుక. డుబుడక్క: చూ: వీణె; వై. వి. (1) =హూడుక్కా: చూ. హూడుక. 1.

హూడుకము. సం. వి. అ. పుం. —పై.—

హూడుకు. వై. వి. = హూడుక్కము.—పై.—

హూడుక్క. సం. వి. ఆ. స్త్రీ. 1—పై.—; అం. 2: చూ, ఆనద్ధవాద్యములు.

హూడుక్కము. సం. వి. ఆ. పుం:—పై.—

హూడువు. సం. వి. ఊ. పుం. మగగొఱ్ఱె: చూ, మేషము. 1. తద్వి.—కొండ గొఱ్ఱెకు.—రోహిషము (చూ, మేషము1)

హూతభుక్క. సం. వి. జ్ఞ. పుం. 1. అగ్నిహోత్రుఁడు: చూ, వహ్ని. 1; స్త్రీ. 2. కృత్తిక: చూ, రిక్క. 1-3.

హూతభుక్ప్రియ. సం. వి. ఆ. స్త్రీ. అగ్నిభార్య. స్వాహా, అగ్నాయి: చూ, భార్య. 1-ఎ.

హుతము. సం. విణ హోమముచేయఁబడ్డది: చూ, ఇష్టము.
7. తద్వి. —హుతశేషమునకు:-పురోడాశము.
హుతవహుఁడు. సం. వి. అ. పుం. చూ. హుతభుక్కు.
హుతాశి. సం. వి. ఈ (స్త్రీ). చూ, హుతభుక్కు.
హుతాశనుఁడు. సం. వి. అ. పుం.—పై —తద్వి —జ్వాలకు. శిఖ. (వహ్ని 1)
హుతాశుఁడు. సం. వి. అ. పుం. —పై.—
హుమా. దే. వి. రూ-హుమాయి. గుఱ్ఱము; చూ, హయము.
హుమాయి.—పై.—ఉ, రా. 2, ఆ, 178.
హురుమంజి. దే. వి.—మౌక్తికము: చూ, రత్నములు: తద్వి-
౧.—చూ, పూస, 1-2-3-4; ౨. రంధ్రముగల ముత్యము-(తె) పూస (చూ, పూస 5); 3. తాళపుఁబూసకు:—(సం.) సగరము;
హురుమత్తు. దే. విణ గొప్ప, పెద్ద. రూ-హుర్మత్తు-హుర్ముత్తు చూ, సుర. (3)
హురుముంజి. దే.వి.రూ-హుర్ముంజి-హురుముంజీ ఒక దేశము; చూ, దేశములు.
హురుముంజీ.—పై.—
హుర్ముంజి.—పై.—
హుర్మత్తు. చూ, రూ-హురుమత్తు.
హుర్ముత్తు. వా. వి.—పై —
హుసారు. వా. వి. 1: బందోబస్తు, జాగ్రత్త; 2. కనువిప్పు: చూ, మేలుకోలు; 3. హెచ్చరిక (హుషారు అనియు)
హుహువు. సం. వి. ఉ. పుం. రూ—హూహువు. ఒక గంధర్వుఁడు: చూ, సీకారి-
హుళక్కి. దే. వి. రూ-హుళికి-హుళిక్కి—హళ్ళి. 1. అబద్ధము: చూ, వితథము; 2. అసత్యము; చూ. వితథము; 3. రూ—ఉళక్కి, అభావము: చూ, శూన్యము. 1.
హుళికి.—పై.—
హుళిక్కి.—పై.

హూ

హూ. దే. వి. ఆవులించుట యందగు ధ్వన్యనుకరణము: చూ, హూహూ.
హూణము. సం. వి. అ. పుం. చూ. దేశములు.
హూతము. సం. విణ. పిలువఁబడినది, ఆహూతము: చూ, సంబోధనము. 1-అ-
హూతి. సం.వి.ఇ.స్త్రీ.రూ సంహూతి,పిలుపు: చూ, సంబోధనము.
హూరేణువు. సం. వి. ఉ. పుం. చూ, రాజార్హము.
హూహువు. సం. వి. ఊ పుం. హూయనిపాడెడి ఒక దేవగాయకుఁడు: చూ, సీకారి.
హూహూ. దే. వి. చలియందగు ధ్వన్యనుకరణము. భాగ. 4. స్క.,648. తద్వి.-అంబా-అంబె-అఁబే-అబ్బె-అబ్బే.(సం.)-అంభ—అంభా. అమ్మయ్య, అమ్మయ్యో. బాబయ్యో. అసురసురు-అస్సురు, ఆవురు, ఇస్సు, ఇహీహీ, ఉచుక్కు, ఉచ్చిచ్చిరె,-ఉచ్చిచ్చిరే, ఉడుకుట, ఉట్టు, ఉల్లల, ఉసురు సురు-ఉస్సు-ఉస్సురు-ఉసూరు- ఉస్సురుస్సురు, ఓంబాయి, కకకకలు, కచిక్కు, కటకట, కటపెట, కటుక్కు, కఠిల్లు, కతుక్కు, కనకన, కరకర—కఱకఱ, కలుక్కు, కలకల, కలుక్కు, కళపెళ, కవకవ, కవ్వేము, కాంద్ర-కాంద్రు, కావు, కికకిక-కికాకిక, కిచకిచ, కిటకిట, కిఱకిఱ, కీట్లు, కిలకిల, కివకివ, కిసాఱున, కీఁచు, కుతకుత, కులకుల; కే, కై, కొక్కొరొకో—కొక్కొరోకో, కో, కోవు, కోహో, క్రుంగు, క్రేయో, క్రేవు, ఖంగుఖింగు, గడగడ-గణగణ-గనగన, గణిల్లు, గబాలు, గబీగుబీ, గబీలు, గమగమ, గమ్మ్, గఱగఱ, గట్టు, గలగల-గళగళ, గల్లు-గళ్ళుగళ్ళు, గింగురు, గిజగిజ, గిటగిట, గిరగిర, గిఱుక్కు-గిట్టు, గిలగిల, గిలుకు, గుటగుట, గుటుకు-గుటుకుగుటుకు-గుటుగుటుకు గుటుక్కు, గుడగుడ, గుడిగుడి, గుడుక్కు, గుడుగుడు, గునగున, గుప్పు, గుబగుబ, గుబాలు-గుబీలు-గుబేలు, గుబ్బ గుమగుమ, గుమ్మ్, గుఱుక-గుఱుక-గుఱు-గుట్టు, గుఱుగుఱ గుఱుగుట్టు, గులగుల, గొటగొట, గొణగొణ, గొఱగొఱ, గొలగొల, గోండ్రి, గోలుగోలు-గోల్గోలు, చంగు, చకచక, చటాలు-చటిల్లు, చరచర, చలోచలో-చెలో-చెలోచెలో, చిట చిట, చిటపొట, చిటాలు చిటుకుపొటుకు, చిమచిమ, చిల చిల, చిల్లు, చివచివ, చివుకుచివుక్కు, చుంయి, చుచ్చు, చుఱచుఱ, చుఱుకు—చుఱుక్కు, చుట్టు, చెళ్ళు, చొటచొట చొడచొడ, చొఱచొఱ, జిగ్గు, జిఱజిఱ, జిలజిల, జిల్లు, జివ జివ జివు, జివ్వు-జొజివ్వు, జిఱు-జిట్టు-జిఱజిఱ, జిట్టు, జిల్లు జివ్వు, జివ్వురు, జుంజుం, జుఱుకు, జుట్టు, జువ్వు.జొట జొట, జోఱుజోఱు, టంటం (టముకు-టమ్మ్) టివు, ఠంగు, ఠంగుఠింగు, డబ్బుడబ్బు, డులడుల, డూడూ, తక తక, తటతట, తటాలు, తపతప, తళతళ, తఱుక్కు, తిమిడి, తుకతుక, తుటుక్కు, తుపుక్కు, తుప్పు, తుట్టు, తుస్సు—త్రుస్సు. తూ, తెకతెక, తొటతొట, తొట్టు, దగదగ, దఱ దఱ, దఱాదిఱ, దబ్బు, దిగదిగ, దిగ్గు, దిబదిబ, దిరదిర, దిద్దిర, దిస్సు, దు, దుడిదుడి, దుమా, దుముక్కు, దూ, దూబూచి, దొడదొడ, దొప్పుదొప్పు. (సం.)— ధగద్ధగ, ధుంధుం, ధుత్కారము, ధూధూ, ధే, ధైధై. (తె.)-నడునడు నఱుక్కు, నిగనిగ, నెగ్గురు, నెటుకురు, నెళినెళి, పకవక—పకాపక, పకీలు. పటపట, పటుకు—పటుక్కు, పఱెలు, పఱ పఱ, పట్టు, పలపల-పల్పల-పళపళ-పలపలన-పల్పలన, పిలపిల, పుటపుట, పుటుక్కు, పుతపుత, పురపుర, పులుకు పులుకు—పుల్కు-పుల్కు, పుసుకు—పుసుక్కు, పెటపెట, పెఱిల్లు, పెళపెళ, పెళ్ళు, పొటపొట—పొటుకు-పొటుక్కు. పొలపొల, బంబం బగబగ, బగీలు బ, బడబడ, బఱబఱ, బఱుకున —బఱుక్కు-న, బల్లు, బళ్లున, బాకురుబాకురు, బావురు, బిఱుబిట్టు, బిస్సు, బుగబుగ, బుగులుబుగులు, బుటుకు—బుటుక్కు, బుడబుడ, బురబుర, బుట్టు,

బుసబుస, బుస్సు, బొడబొడ, బొసబొస, బొఱుకుబొఱుకు, బొఱుక్కు, బోరు, బ్రబ్లు, మటమట, మలమల, మిటమిట, మినమిన, మిలమిల, మిసమిస, మురముర, ముసముస, రవరవ, రిక్క, రిక్షు, రెపరెప, లిప్పు, రివ్వు-లీవ్వు, ఱువ్వు, లగాలగా, లటుక్కు, లబోలబో, లివలివ, లుకలుక, లుసుక్షు, లొటలొట, లొడలొడ, వజివజి, వటవట, వడవడ, వలవల, వికవిక-వికావిక, విజ్జు, విరవిర, విలవిల, విసవిస, వెక వెకలు, సరసర, సబ్బు, సలసల, సుఅసుఅ, సువ్వాల, సువ్వి, హూ, హూష్షు, హో, హోరు. మఱికొన్ని ధ్వన్యనుకరణములు:-ఁ. (సం.)-ఆఫీట్కారాకర్షనము, ఆఘూత్కారాచరణము, కా; ఁ. కొక్కొరొకో-కొక్కొరోకో. (అ. క్రి.) ఆపసోపాలుపడు, ఉఱుగొట్టు; ఇ. పూర్వకవులచేఁ బ్రయోగింపఁబడిన ధ్వని లోనగు అనుకరణములు:-(ఁ) నవ్వుట, (ఁ) అల్లుట, (ఇ) ఆడుట = జోగుట, (ఈ) రొప్పుట, (ఉ) క్రుక్కుట, (ఊ) మాడుట, (ఋ) వేగుట, (ౠ) మండుట, (ఌ) క్రోఁత, (ౡ) ఏడ్చె, (ఎ) చొచ్చుట, (ఏ) పొక్కుట, (ఐ) ప్రొద్దుఁబొడుచుట, (ఒ) ఒలుకుట = కాఱుట, (ఓ) చినుకులుపడుట, (ఔ) ఉడుకుట, (ం) కూయుట, (ఁ) తెల్లవాఱుట, (ః) కొఱుకుట, (ఁ) పడుట, (ఁ) త్రేచుట, (ఁ) చూచుట, (ఁ) గులగుల, (ఁ) చుట్టుకొనుట, (ఁ) ఝుళంఝుళలు, (ఁ) కాంతులు, (ఁ) కప్పలు, (ఁ) పందులు, (ఁ) ఏనుఁగులు, (ఁ) సింహము, (ఁ) పెద్దపులి, (ఁ) గుఱ్ఱము, (ఁ) ఎద్దులు, (ఁ) గాడిదె, (ఁ) కోళ్ళు, (ఁ) పాములు, (ఁ) పిల్లులు, (ఁ) కొంగలు, (ఁ) ఆఁబోతులు, (ఁ) మేఁకలు, (ఁ) ఎలుకలు, (ఁ) కొట్టుకొనుట, (ఁ) మద్దెలక్రోఁత, (ఁ) మెఱయుట, (ఁ) నొక్కుట, (ఁ) ఘల్లుమనుట, (ఁ) జిల్లుమనుట, (ఁ) తుమ్మెదలు, (ఁ) ఈఁగలు, (ఁ) ధ్వానములు, (ఁ) దంతముల చప్పుళ్ళు ఇత్యాది; ళ. మఱిన్ని కొన్నిశబ్దము లనుకరణములవలెనుండి యొకానొక, యర్థవిశేషము నిచ్చుచున్నవి. ఉదా:- మనసు కళవళపడెను, చెకపికలాడెను, చిత్తము వకావకలయ్యెను, సొంపు సొటసొటవోయెను, బుడిబుడియేడుపు, కొను నఁనకలాడెను, నెల వెలవెలఁబాఱెను, పలపల కన్నీరునించెను, తొవలు విలవిలఁబడెను, కస్తూరి భుగభుగలు, బంగరునిగనిగలు, మెఱుపుల తళతళలు, పసిఁడిగాజుల మిసమిసలు, గర్వపు మిటమిటలు, శుకపికములు విలపిలనేతేరెను, పాపటబొట్టు మొకమున తకపికలు సేసె, గుసగుసలాడుట. తవతవ, హుటాహుటి, ముసిముసినవ్వులు, మిడిమిడియెండ, యదాయదలై వఱు తెంచె, మాటలు తొకతొకలై వెడలెను, గంటాలకిలకిలలు, కత్తిరుళిపించుట, "కటపెట తొటతొటరాలెడు పొటపొట చినుకులు ధరిత్రి పొడనట్లు వడన్, సొటసొట, నాఁకట సోలుచు, తటతటపడు చాతకముల దైన్యమువాసెన్", బుడిబుడి చనుదెంచుట, రవరవలు వొడముట = కోపము, బిసిబిసిమాటలు, తెలతెలవాఱె, వెలవెలఁబాఱె, అంగంబుల చకచకలు, మెకమెకపాటు, మదిచివుక్కు మనెను, బొజ్జ పుటపుటలాడెను ఇత్యాది; ఱ: చూ, ఉపస్కార పదములు. (ఴ-ఽ విశేషాంశములు అకారాది క్రమమున శీర్షికలుగఁజేర్చలేదు); ౘ: చూ, స్వరము. 2.

హూష్షు, (హూస్సు హోష్షు.) వా. వి. కాకిలోనగువానిని యెగురఁగొట్టుటయందగుధ్వన్యనుకరణము: చూ, హూహూ.

హ్మా

హ్మాతము, సం. విణ. 1. హరింపఁబడినది: అపహ్మాతము, ఆత్తము, ఉపాత్తము, చోరితము, ముషితము, మూషితము, తద్వి:-ఁ. తేఁబడినది:—ఆహ్మాతము.

హ్మాతి, సం.వి.ఇ. స్త్రీ: చూ, హరణము. 1. (ఆహ్మాతిఅనియు)

హృదయంగమము. సం. విణ. మనసుకింపైనది (మాట), సంగతము: చూ, శబ్దము. 2.

హృదయగతశల్యము, జా. బాధచేయునది. "ఒప్పిదంబున వీని కోడిన శరధులు హృదయశల్యవ్యధ నెఱియకున్నె". (కవికర్ణ రసాయనము.)

హృదయము, సం. వి. అ. న. = ఎద-ఎడఁద. మనస్సు. రూ-హృది. (మనస్సులో నుండునది విషయాదులచేత హరింపఁబడునది); 1. అంగము, అంతరంగము, అంతఃకరణము, అంతరాత్మ, అభ్యంతరము, అంతరింద్రియము, అనంగము, ఆత్మ, ఆశయము, ఆస్వనితము, ఇచ్ఛ, క, కర్మి, కౌపీనము, గుహ, గూఢపదము, చిత్తము, చేతస్సు, చైత్యము, తనము, తురగము, మనసు-మనస్సు, మానసము, సత్యము, స్వాంతము, హృది. (తె. ప.)— అక్కు-ఆద, ఇచ్ఛ, ఉల్లము-ఉల్లల, ఎడ-ఎడఁద-ఎడ్డ-ఎడ్డ-ఎద, కందనకాయ, గుండియ-గుండె-గుండెకాయ, దెందము—దెందము, తలఁపు, మది, మనసు తద్విశేషములు:—ఁ. కఠిన హృదయమునకు:(తె)—బాతిగుండె; ఇ. పిశాచము పట్టిన మనస్సునకు:— తిక్తవారము; ఈ. దేవతాహృదయమునకు:-కీరికము; ఉ. మనసులోనుండునది:-అంతరంగము; 2. గుండెకాయ: చూ, హృదయము. 1; (ఎవనిగుండె వాని గుప్పెడంత యుండును. ఇందు నాలుగు గదులుండును:— ఁ ఎడమకర్ణిక, ఇ కుడికర్ణిక, ఈ. ఎడమజఠరిక, ఉ. కుడిజఠరిక. ఊపిరితిత్తులయందు శుభ్రపరుపఁబడిన రక్తము, గుండెయందు చేరును దానినుండి ధమని (అయోర్తాయను ఱుద్దరక్త వాహినిగుండ శరీరమంతటను వ్యాపించును. (చూ, ధమని. 6 ఇదిశారీరశాస్త్ర విషయము); ఌ. తొమ్మ: చూ, వశము; అం. 1: చూ, చక్రములు.

హృదయశంకువు, జా. బాధచేయునది: హృదయశూలము.

హృదయశూలము, జా. —పై.— "నేనుమీకు హృదయ శూలమును" (ధర్మజరాజసూయము.)

హృదయావర్తి, అం: చూ, ఆకుభావర్తములు.

హృదయాళువు, సం. విణ. (ఉ): సుహృదుఁడు.

హృది, సం. వి. ద్, నఃచూ, హృదయము. 1—2—3.

హృద్భేదతంత్రము, అం: చూ, తంత్రములు.

హృద్య, సం. వి.ఆ.స్త్రీ. బుద్ధియనెడుఓషధి: చూ, రాజార్హము.

హృద్యము, సం. వి. అ. పుం. 1. వశీకరణ వేదమంత్రము: చూ, మంత్రము. 1: విణ.2. మనసుకింపైనది, మనోజ్ఞము, అంకతి, అంతము, అంచితము, అచ్ఛము, అనఘము, అనుపమ, అభిరామము, అభిరూపము, అభీష్టము. అమృతము, ఉజ్జ్వలము, ఉదాత్తము, కమనము, కమనీయను, కమ్రము, కాంతము, కామనము, కూబరము-కూవరము, చంగము,చారువు,చోకితరము,చోకిము-చౌకిము,జాత్యము, ణ,తలిమము,ధవళము,నిర్భరము,పంచమము,పుణ్యము,పేశలము,ప్రకీష్తము,బంధురము, మంజువు, మధురము, మనోజ్ఞము, మనోరమము, మనోహరము, ముగ్ధ, రమణీయము రమ్యము,రామము. రుచిరము, రుచ్యము,రూప్యము,లఘువు, వలితము,వల్గువు, వామము, విమల, శమ్, శాలి,శృంగారము, శోభనము,శ్రీమంతము,సాధువు,సుందరము,సురభి, సుషమ, స్వాదువు, హారి. (అవ్య)అరాత్ శమ్, (తె. ప.):—అందచందము, అందము, అనుగు, అలరు, ఆరజము, ఇంపితము, ఇమ్ము, ఒడికము, ఒనరు, ఒప్పిదము, ఒఱపు,కలికి, కల్కి, కొమరు, గమకము, గరగరిక, గొనబు—గొనము, గోవ, చిని-చిన్ని, చిన్నరి-చిన్నారి, చిన్నరిపొన్నరి-చిన్నారిపొన్నారి, చెంచు, చందు, చొక-చొకా, చొక్క-చొక్కాచొకాటము—చొక్కటము—చొక్కాటము— చొకారము, చొక్కారము, చొక్కతరము, చొక్కము, జోక, తిన్న—తిన్నన, తీరు-తీఱు, తోరము, నయము, నలువు, నిబ్బరము, పన్ను, వసను, పొంపు, పొన్నరి-పొన్నారి, పోలు, ప్రన్న, బాగు, బెడఁగు, బెళఁగు, మాను, ముద్దు, ముదువు ముర్వు, రకము, రమణ, రవము, లెస్స, వింగడము, విన్నాణము, సవర-సవరన, సవురు-సొరు, ससि, సింగారము, హారువు, హవణింపు.-తద్విశేషములు:-ఁ. మిక్కిలి మనోజ్ఞమునకు:— బృందిష్టము. (తె)—అల్లారుముద్దు: ఎ. చక్కనిది: (తె.)-చక్క, జవర, తిన్న. (వి) ఆర్జవము, ప్రగుణము,(తె.)-చక్కన,చక్కటి,చాయ,జవరన,తిన్నన; 3. మనోజ్ఞతకు.—మంజిమ-మంజిమము, మనోజ్ఞత. (తె.) గొనబు, తిన్నన, ప్రసన్న, బంగారుకుఁడ. మాను,ముద్దు, హారువు. (నం) (అవ్య.) నఃళ. సరియైనది:-అజిహ్మము, ఆజిహ్మము, ఋజువు, ప్రగుణము: ఇ. మేలైనది:— చూ, సుకృతము. 3; ఓ:చోకితరము.(తె.)-చొక్కతరము: చూ, సమీచీనము 2(చూ.స్వచ్ఛము.3):3.మనస్సునకుహితమైనది (వస్తువు): చూ. హృద్యము. 2; 4. మనస్సునందుఁ బుట్టినది (కోరిక): చూ, వాంఛ; 5. వశీకరణ వేదమంత్రము. చూ, మంత్రము.1.తద్వి.-ఁఃవ్యాహృతి: ఎ.గాయత్రి,సంజ్ఞ:

హృద్యకారీరకాలిత్వము. అం: చూ, సుగుణములు.

హృల్లేఖము. సం. వి. అ. పుం. 1. ఎడఁబాటు: అయోగము—ఆయోగము, ఆయల్లకము, విచ్ఛిత్తి, విచ్ఛేదనము, విధురము, విప్రయోగము, విప్రలంభము, వియోగము,విరహము, విరోధము, విశ్లేషము. (అవ్య): అప. (తె): ఎడఁబాటు, ఎడయిక, విరాళి; 2. బుద్ధి: అంకము, అంతఃకరణము, అనుభవము, అపలభ, అవబోధనము-అవబోధము, అభిజ్ఞానము, అభిమానము, అవభాసము, అవగతి, ఆకలనము, ఆత్మ, ఆత్మజ్ఞానము, ఆయోగము, ఇంగము, ఇతము, ఇతిహాసము, ఉపజ్ఞ, ఉపలంభము, ఉపలభ, ఉపలబ్ధి. ఋ, క, కలాపము, కావ్య. కాసువు, ఖంబు, గతి, గృధువు, గృహీతి, గ్రహణము, చత్వరి, చార్వి, చితి—చిత్—చిత్తు, చేతన, చైతన్యము, జ్ఞప్తి, జ్ఞానము, ధ, ణ, దర్శనము, దృక్కు-, దృష్టి, ద్రవ్యము, ద్రవ్యాంగము, ధిషణ, ధీ, న, నిర్వేదము, నివేదనము, నిశ్చ-మము,పండ,పరికరము ప్రజ్ఞా,ప్రజ్ఞానము, ప్రతిపత్తి, ప్రతిపత్తు, ప్రతిభ, ప్రత్యయము, ప్రధానము, ప్రాజ్ఞ, ప్రేక్షి బుద్ధి, బోధము, భగము, మంతువు, మతి, మనము—మనస్సు, మనీష, మాయ, మేధ, వికసనము-వికాసము, విజ్ఞానము, విద్య, విద్రవము, వివేకము, వేదన, శరము, శేముషి, సంఖ్య, సంగతి, సంజ్ఞ, సంపత్తు, సంవిత్తి-సంవిత్తు, సమయము, సూక్ష్మము, స్మరణము, స్మృతి, హేవాకము, (అవ్య) అధ్యాత్మము—అధ్యాత్మికము, ఇతి. (తె. ప.):—అరువు, ఎఱుక—ఎఱుకువ, కఱద, గరగరిక, గురికొచ్చ, తెఱుకువ-తెలుకువ, తెలివి-తెలివిడి, తేఁకువ, తేట, నెఱి, పగ్గె, బుద్ధి, మది, రహి. తద్వి — ఁ. సామాన్యజ్ఞానమునకు:—బుద్ధి (తె)- బుద్ధి; ఎ, నిష్ఫలమైన తరువాత నుండెడి తెలివికి: ఖేదము; ఇ, బుద్ధికుశలతకు:—(తె.)—చొరవ; శాస్త్రజ్ఞానమునకు:—వ్యుత్పత్తి. (అవ్య) ఆఙ్ ; ఈ. శ్రవణేంద్రియముతోఁగూడు కొనుబుద్ధికి:— ఆశ్రమము.ఉ ఇచ్చలేనిబుద్ధికి:—క్షేపము, వికల్పము; ఊ. చాలాననెడి బుద్ధికి:—పర్యాప్తి. (తె) చాలు; ఋ. దేహాత్మాది భేదజ్ఞానమునకు: (తె)- తెలివి; ౠ. మిక్కిలి తెలివికి:—ప్రబోధము; ఌ. యథార్థజ్ఞానమునకు:-ప్రమ,ప్రమితి; ౧౧. స్వాధీనముకానిబుద్ధికి. (తె.)—చిమ్మటి; ౧౨. జ్ఞానవిశేషమునకు;—కేవలము; ౧౩. తెలివిగలది:—అర్థ్యము; ౧౪ సప్తవిధబుద్ధులకు:— చూ, సప్తవిధబుద్ధులు; ౧౫, నైతికబుద్ధికి-అంతఃకరణము- (హి-అంతఃకరణ్). ౧౬. అశిక్షితమగుబుద్ధి —అకృతబుద్ధి. ౧౭. ప్రత్యక్షజ్ఞానము-అక్షజము ఔ. అపూర్వార్థము నుత్పేక్షించుట: అధ్యాహారము.ఊహము తర్కము, యోచన. (తె) ఉజ్జ

హృషితుఁడు. సం. వి. అ. పుం. చూ, హృష్టుఁడు.

హృషీకము. సం: వి. అ. న. (దీనిచేత సంతోషింతురు.): అక్షిగతము, గోచరము, ఇంద్రియము, విషయి: చూ, ఇంద్రియార్థము, చూ, విషయము. (ఔ). తద్వి —నేత్రాదిదశేంద్రియములు:—ఇందు జ్ఞానేంద్రియములు. ఏ, కర్మేంద్రియములు 5=10. జ్ఞానేంద్రియములు:—త్వక్కు, చక్షువు,

శ్రోత్రము, జిహ్వా, ఘ్రాణము: కర్మేంద్రియములు:— వాక్కు, పాణి, పాదము, పాయువు, ఉపస్థలు, మనస్సు తోడఁగూడ ఏకాదశేంద్రియములు మటిన్ని ఆకర్షణము, ఇంద్రియము, కరణము, ఖమ్-ఖంబు: గుణము మొ॥

హృషీకేశాయనమః అం. (హృషీకేశః=హృషీకాణాం = ఇంద్రియాణాం, ఈశః = నియామకః) ఇంద్రియములను నియమించు వస్తువుకొఅకు నమస్కారము: చూ, ఓమ్.

హృషీకేశుఁడు. సం: వి. అ. పుం. చూ, విష్ణువు. 1.

హృష్టమానసుఁడు. సం. విణ. సంతోషించు మనస్సుగలవాఁడు: చూ, హృష్టుఁడు.

హృష్టము. అం: చూ, ద్రుష్టులు.

హృష్టి. సం. వి. ఇ. స్త్రీ: చూ, హ్లాదనము.

హృష్టుఁడు. సం. విణ. సంతోషించినవాఁడు. రూ-హృషితుఁడు ఆనందుఁడు, ఉత్కుఁడు, ఉల్లాసుఁడు, ఊర్జస్వలుఁడు, ఊర్జస్వి, తుష్టుఁడు, తృప్తుఁడు, నందనుఁడు, ప్రమనుఁడు, ప్రముదితుఁడు, ప్రహ్లాన్నుఁడు, ప్రీతుఁడు, ముదితుఁడు, వికుర్వాణుఁడు, హర్షమానుఁడు, హృష్టమానసుఁడు. (తె) గెలివికాఁడు. తద్వి—ం. సంతోషముగలవాఁడు:—హర్షి: ా. సంతోషించువాఁడు:—హర్షణుఁడు; 3. సంతోషింపఁజేయువాఁడు: హర్షకుఁడు.

హృష్యక. అం: చూ, మధ్యమగ్రామ గతమూర్ఛనలు.

హే

హెగ్గడి. పై. వి.=హేడక. 1. అంతఃపురకావలిక త్తె: చూ, సౌవిదల్లుఁడు;2అంతఃపురకావలివాఁడు:చూ, సౌవిదల్లుఁడు,

హెగ్గడిక త్తె పై. వి. అంతఃపుర కావలిక త్తె. కగా. 2, ఆ 69. రూ-ఎగ్గడిక త్తె-హెగ్గడి: చూ, సౌవిదల్లుఁడు.

హెగ్గడికాఁడు. ద్వ. వి. అంతఃపురకావలివాఁడు: చూ, సౌవిదల్లుఁడు.

హెగ్గడివాఁడు. ద్వ. వి.—పై.—

హెగ్గడీఁడు. ద్వ. వి.=హేడక. (హెగ్గడి + ఈఁడు)—పై.-

హెచ్చరించు, దే. స. క్రి. 1: రూ—ఎచరించు-ఎచ్చరించు-ఎచ్చరికించు—హెచ్చరికించు, పలుకరించు—పల్కరించు, మందలించు. మూదలించు, సొసాయించు; అ. క్రి. 2. వృద్ధిఁజెందు ఆం. భా. తృ. 89: చూ, వర్ధిల్లు.

హెచ్చరిక, దే. వి. 1: రూ-ఎచ్చరిక-ఎచ్చరకము-ఎచ్చరింత-ఎచ్చరింపు-హెచ్చరింపు, ఎదపదిలము, ఏద, ఏవ, పదిలము, పొణమి, బరాబరి-బరాబరిక, హాణిక-హావణిక. (సం. వ.)— అవధానము, అవధి, అవధేయము, అపేక్ష, నిపఠము-నిపాఠము, పాఠము, ప్రతిజాగరము, భద్రము. తద్వి: —పలుకరింత-పల్కరింత, పలుకరింపు; 2. రూ—ఎచ్చరిక, ఆచూకి: చూ, సూచన. 1; 3. ఉత్సాహము: చూ, సన్నాహము. 2; వా. 4. ప్రేరేపణ ప్రేరేపణము, ఎక్కులు, దీకు-దీకు. (సం.)— ప్రేరణము.

హెచ్చరికపడు, దే. అ. క్రి. రూ-ఎచ్చరికపడు. (సం.) అవధరించు.

హెచ్చరికరించు, దే. స. క్రి. రూ-ఎచ్చరించు: చూ, రూ-హెచ్చరించు.

హెచ్చవేఁత, దే. వి: గుణకారము, ఆహతము, గుణము, గుణితము, ఘుణ్ణము, రితము, నిదిగ్ధము, నిహతము: పాలితము, సిందితము, పూరణము, పూరితము, వర్ధితము, వృద్ధి. తద్వి:— ఘనము. (చూ, గణితశాస్త్రము.)

హెచ్చవేఁతగుఱుతు, వా. వి. ఇంటు, గుణకారపు గుఱుతు ×.

హెచ్చించు, దే. స. క్రి. ఎక్కుడించు.

హెచ్చిరిలు, దే. అ. క్రి. హెచ్చిరిల్లు-హెచ్చిలు-హెచ్చిల్లు— ఎచ్చిరిలు: చూ, వర్ధిల్లు.

హెచ్చిరిల్లు, —పై. —

హెచ్చిలు, —పై.—

హెచ్చిల్లు, —పై.—

హెచ్చు, దే. వి. రూ—ఎచ్చు. 1. అధికము, అంకపొంకములు: చూ, హేరాళము. తద్విశేషములకు:-చూ, హేరాళము; 2. ఆధిక్యము, అగ్గలము: చూ, హేరాళము; తద్విశేషములకు:-చూ, హేరాళము; విణ. 3. అధికమైనది: చూ, హేరాళము; అ. క్రి. 4. (మి) అధికమగు. (తె.)-ఎచ్చు. కడచు, దళకొను—దళముకొను, దళగించు, దొట్టువాఱు, బలవడు, బలియు, ముమ్మరించు. (సం.) ప్రకోపించు.

హెచ్చుగలవాఁడు, దే. విణ. అతిశయవంతుఁడు: (సం.)— అతిమాత్రుఁడు.

హెచ్చుతగ్గులు, వా. విణ. రూ-ఎచ్చుతగ్గులు, చూ, విషమము. 2.

హెచ్చురాయసతనము, వా. వి. పెంకితనము.

హెచ్చైనవాఁడు, వా. విణ. మేలుచేయి: చూ, సమర్థుఁడు.

హెడ్. హెడ్డు, వా. విణ. 1. అధికారి; 2. యజమాని. "హెడ్ మేష్టరు, పోలీసుహెడ్డు" మొ. (రూ-హేడ్డు.)

హ్వే

హే, సం. అవ్య: చూ, సంబోధనార్థకములు.

హేజీబు, దే. వి. మంతిరి: చూ, మంత్రి. 1.

హేడకుఁడు, సం. విణ. = హెగ్గడీఁడు: చూ, సౌవిదల్లుఁడు.

హేడుఁడు, సం వి. అ పుం. 1. —పై.—; విణ. 2. ఎడ్డె: చూ, మూర్ఖుఁడు.

హేడ్డు, వా. విణ. రూ—హెడ్—హెడ్డు.

హేతావరి, సం. అంగారకుష్ఠకము.

హేతి, సం. వి. ఇ. స్త్రీ. 1. అగ్నిశిఖ. నిప్పుమంట: చూ, వహ్ని. 1; 2. మంట: చూ, వహ్ని. 1; 3. సూర్యకిరణము: చూ, హాయనము2; 4. ఆయుధము: చూ, బాణము. 1. (చూ,

రిష్ఠి. 2.) తద్విశేషములు:-(౧) బాణమునకు సంబంధించినవి. ౧. క్రూరబాణమునకు:- (తె.)- లకోరి-లకోరీ; ౨. వత్స దంతము: ౩ ఇంద్రధనుస్సునకు:- వాల్మికము; ౪. విష్ణు చక్రమునకు:-లోకపావనము, సుదర్శనము; ౫. వాఁడిగల బాణమునకు:-(తె)-వాలికతూఁపు; ౬. ఏనుఁగును బొడిచెడి ఖరిగోలకు:— వేణుకము, వైణుకము (చూ, స్యణి); ౭. అలుఁగులేని యీఁటెకు:- (తె.)- బరికట్టె, బరిగమ్మి; ౮. బాణమునకు:— శల్లము, శల్యకాష్ఠము, శిలీముఖము, శిఖండి; ౯. వజ్రాయుధమునకు:—(తె.)—మగమానికపు రాలు, మగజాతివాలు; ౧౦. యుద్ధసాధనమునకు:- (తె)-మన్ను; ౧౧ శివునిశూలమునకు:-మహితము, లోహితము; ౧౨. విల్లుకు:- కార్ముకము; ౧౩. విష్ణువుయొక్క విల్లుకు:- శార్ఙ్గము; ౧౪. ఈఁటెవంటి ఆయుధమునకు:-(తె.)-సబడి-సబిడి-సబిడీ,సబరి-సబళము-సబళి; ౧౫. చిల్లకోలకు:— శర్వల, శక్తి, విశిఖము. తె)-సత్తి; ౧౬. తోత్రమునకు:—(తె.)- సాటి; ౧౭. అంకుశమునకు:—సూనము.(తె.)—సిడి. (చూ, స్యణి); ౧౮. (తె.)- వెడఁదవాతియమ్మ; ౧౯. శృంగిణి; (౨) రిష్టికిసంబంధించినవి:- ౧. కల్లుగీఁచువానికత్తికి:- (తె.)- సెలగత్తి; ౨. తుపాకికొనను చెక్కియుండెడిబాఁకువంటికత్తికి:-(తె.)-సన్ని-సన్నీ; ౩. కత్తికి:- వాలము; ౪. కొంకికత్తికి:— వక్రము; ౫. శివునికత్తికి:— వజ్రహాసము; ౬. పెద్దకత్తికి:— వరాకము, పరాశి–వలాసి; (చూ, రిష్టి. 2: చూ, బాణము. 1.)

హేతువు, సం. వి. ఉ. పుం. 1. కారణము: అ, అమ్, అపదేశము, అర్థము, ఉపపత్తి, ఉపాదానము, కారణము, కార్యము, గుంభము, త, తంత్రము, తర్కము, తలము, నిబంధనము, నిమిత్తము, ప్రత్యయము, ప్రయోజనము, బీజము, యోని, సంభవము. (అవ్య) ఆను, ఇతి, కిమ్, కిల, ఖలు, చ, తత్, తు, యత. (తె. ప.)— అక్కఅ, కతము: కోపు. జోలి, నెపము–నెవము, నేరము, పట్టు. రీజను, వయినము–వైనము, సబబు. (౧) హేత్వర్థకమునకు:–అటుగాన, కనక–కనుక, కాఁగ, కాన, కాఁబట్టి, కావున, అని, ఎందువలన. తద్విశేషములు:—౧. ముఖ్యకారణమునకు:–ఉపాధానము; ౨ పుట్టుటకు కారణము.—ప్రభవము; అం. 2. హేత్వాలంకారము. కార్యకారణములకు హేతువుఁజెప్పుట ఉదా:– "చంద్రుడిదే మదవతీ మాన విచ్ఛేదనార్థ ముదయించుచుండె": చూ, అలంకారము. ౩; తద్వి.-౧. వాక్యాలంకారము:—ఖలు; ౨. కావ్యాలంకారము:—అర్థావృత్తి దీపకము; ౩. సంగీతాలంకారము:—అవరోహి. ఇత్యాది.

హేతుశూన్యము, అం. (హేతురహితము). ఉదా.— "సతిగనుఁగొనె భృంగపఙ్క్తి చనుదెంచెననన్": చూ, అర్థదోషములు.

హేతుసూచకములు, అం. అందున-అందుకు, ఇందున-ఇందుకు, ఎందున-ఎందుకు, కనుక-కాఁబట్టి, కావున-కాన, అందులకు. మొదలగునవి.

హేత్వాభాసలు, అం: సవ్యభిచారము, విరుద్ధము, సత్ప్రతిపక్షము, అసిద్ధము, బాధితము. (న్యా)

హేమంతము, అం. 1. మార్గశీర్ష పుష్యమాసములు: చూ, ఋతువులు (చూ, మాసద్వయము).

హేమకారుఁడు, సం. వి. అ. పుం: చూ, స్వర్ణకారుఁడు.

హేమకూటము, సం. వి. అ. పుం. 1. తననామముచేతనే ప్రసిద్ధికెక్కిన పర్వతము. (బంగారు శిఖరములు గలది): చూ, పర్వతము. అం. 2: చూ, వర్ష పర్వతములు; 3: చూ, కులపర్వతములు.

హేమదుగ్ధకము, సం వి.అ పుం: చూ, మేడి*.తద్వి.-వెట్టిమేడి*

హేమపుష్పకము, సం. వి. అ. పుం. 1: చూ. సంపెంగ*: 2. శారిబము—సారిబము, శాలవము: చూ, లొద్దుగు*; 3. తంగేడు*: ఋషభశ్రేణి, గోరేఖకము, గోశ్రేణి. చారటి, చారిపుష్ప. (తె.)— తంగెడు—తంగేడు. తద్వి.— ౧. ఆకుల్యము. (తె.)— నేలతంగెడు—నేలతంగేడు; ౨. శైలగోశ్రేణి. (తె.)-కొండతంగేడు*.

హేమపుష్పము, సం. వి. అ. పుం. *: అంగనాప్రియము, అశోకము, ఉడుపుష్పము, కంకేలి-కంకోళి, కమనము—కామనము, కర్ణపూరము, కాంతాంఘ్రి దోహదము, కాంతాచరణ దోహదము, కాముకము, కేలికము, చిత్రకము, తామ్రపల్లవము, నటము, పీతశాఖము, మౌళి, రక్తకము, వంజులము, సుగంధము. (తె. ప.)—అసోగము, కంగేలి. తద్వి.—౧. రక్తాశోకమునకు:—రము; ౨. అశోకపుపువ్వునకు:—పిండిపుష్పము*.

హేమపుష్పిక, సం.వి.అ.స్త్రీ పచ్చపూమొల్ల:చూ,హాసంతి 2—౩.

హేమము, సం. వి. అ. న. 1. బంగారు: చూ, లోహము; 2. ఉమ్మెత్త*: చూ, హలాపుష్పము; 3. హేమము అనుగుఱ్ఱము: చూ, హయము.

హేమరాగిణి, సం. వి. ఈ. స్త్రీ, పసుపు: చూ, వర్ణము. 6.

హేమళంఖుఁడు, సం. వి. అ. పుం: చూ, విష్ణువు. 1.

హేమసాగర, సం. వి. అ. స్త్రీ. పత్రబీజము, బీజపత్రము, బీజమాతృక. (తె)—గాయపాకు, రణపాలాకు*,

హేమాద్రి, సం. వి. ఇ. పుం. బంగరుకొండ: చూ, పర్వతము.

హేమా హేమీలు, దే. విణ: చూ, రూ-హేములు.

హేమా హేములు, దే. విణ. 1. అతనుఁడు, అధికుఁడు, అధికృతుఁడు, ఉదాత్తుఁడు, ఉదారుపు, కైవల్యుఁడు, ఘనుఁడు. (తె.)—రూ— హేమా హేమీలు, అక్కజుఁడు, గఱువ, గొప్పవాఁడు, పెద-పెద్ద, (బ.)పెద్దలు,ప్రేఁపుఁడు, మిండఁడు. మిక్కిలివాఁడు, వెగ్గలీఁడు. తద్వి.—మిక్కిలిప్రసిద్ధిఁ బెందినవాఁడు:—(సం.)—గురువు.

హేమించు, సం. అ. క్రి. బంగారగు.

హేముఁడు, సం,వి.న్.పుం. బుధగ్రహము: చూ,సౌమ్యుఁడు1.

హేమ్నస్సంలక్ష్యతేహ్యగ్నౌ విశుద్ధిశ్యామి కావివా, న్యా. బంగారముయొక్క మంచిచెబ్బర లగ్నితప్తముగా గావించినపుడు తెలియును.

హేయగుణములు, అం: కామ, క్రోధ, లోభ, మోహ, మద,

మత్సర, దంభ, మాన, అతిమాన, పారుష్య, అజ్ఞాన, అహంకార, మమకార, ప్రమాద, ఈర్ష్య, అసూయలు(16).

హేయము, సం. విణ. విడువఁదగినది: చూ, హీనము. 3.

హేరంబము, సం. వి. అ. న = ఎనుము: మహిషి. (తె ప.)—ఎనుపసరము, ఎనుపెంటి, ఎనుము—ఎన్ము, గేదె, బఱ్ఱె. తద్వి.—దూడచచ్చి పాలిచ్చెడిగేదెకు:- (తె.)-మలపగేదె.

హేరంబుఁడు, సం.వి.అ.పుం. 1.గణపతి: చూ,వినాయకుఁడు1. 2. శౌర్యముచేగర్వించినవాఁడు: అంతకుఁడు, అహంకారి, అహంయువు, ఉత్సిక్తుఁడు, ఉద్ధతుఁడు, ఉద్ధ్రీవుఁడు, కస్థబ్ధుఁడు, కృకలాసుఁడు, గర్వి, గర్వితుఁడు, గర్విష్ఠుఁడు. దృప్తుఁడు, రాజమల్లుఁడు, సమున్నద్ధుఁడు. (తె. ప.)—ఉదురుమిడుత, గబ్బి, గరివి, తఱుసలి, పిష్ఠుఁబోతు, పులసరి, పొగరుఁబోతు, బెట్టిదుఁడు, బెట్టు, మురికాఁడు, ఱాగ. తద్వి.—ం, ఉద్ధతుఁడు.

హేరవళి, దే. వి. రూ—హేరావళి—హోరవలి—హోరవలి. వన్నెకోక: చూ, వస్త్రము.

హేరామి, దే. వి. హింసించుట: చూ, శోకము.

హేరావళి, దే. వి; చూ, రూ-హేరవళి.

హేరాళము, సం. విణ.=ఏరాళము. అధికము: అగ్రము, అతిమాత్రము,అఖర్వము,అతివేలము (అవ్య.-అత్యంతాయ) అత్యంతము, అత్యర్థము, అదభ్రము, అనేకము,ఉత్కటము, ఉదాత్తము, ఉదారము, ఉదీర్ణము, ఉద్గాఢము, ఉద్భటము, గాఢము, తీవ్రము, దృఢము, నితాంతము, నిర్భరము, పురుభువు-పురుహూవు, పులినము, పుష్కలము, ప్రకృష్టము, ప్రగాఢము, ప్రచురము, ప్రభూతము, ప్రాజ్యము, ఫలము, బహువు, బహుళము, బాఢము, భూయస్సు, భూయిష్ఠము, భూరి, భ్రాతి, భృశము, మందరము, విగ్రహము,విస్తారము. విసభ్రము. వ్యాయతము, సృష్టము, స్థితము, స్ఫారము, స్ఫిరము, స్ఫీతము, స్ఫీతము. (తె. ప.)—అక్కజము, అగ్గలము, అదనము, అగుర్వు ,ఏడ్తెఱ, ఏరాళము, కడిమి, గడ్డు, పురువు, పెలుచన, పెల్లు, పొలి, పొడుగు-పొడువు, బటారము, బడ, బలము, బలువు, బాఢ, భ్రాఢ, బాడము, బెడఁగు(బెళఁగు), మలచము, మా, మిక్కటము-మిక్కుటము, మిక్కిలి, మిగుల, ముమ్మరము, మేలు, మొండు, వయిమాలము—వైమాలము, వలదు, వావిరి తద్వి.—ం. అత్యధికము, అత్యారూఢము, అతిశయము, అతిభూమి, అతిరేకము, ఆధిక్యము, పరిష్టము, విస్ఫారము, సమధికము, స్ఫేష్ఠము. (తె.)-అట్టము-అట్టహాసము, అడరు, ఇనుమిక్కిలి, ఏడుపు, మిమ్మటము; ఎ. (ఉప.)—అతి. (తె.)-అడి, నిఱు; ఇ. బహుళమునకు:- అత్యంతము, బహుళము. (తె.)—ఈఱమి-ఈఱము, ఒత్తడము, ఒత్తు, క్రందు, గడితము, గమి, చిక్కన, తఱచు—తఱుచు, దందడి, దట్టము, దళము, దళసరి, మునుము—మున్ము, మొత్తము, మొల్లము, లొల్లి, వలము, వెక్కసము, వే; ఆ. విస్తారమునకు:-(ఇవి బహుళమునకు చేరికయైయుండునని కొందము). విస్తరము—విస్తారము, విష్కంభము, వ్యాసము, సంస్త్యాయము. (తె.)—విరివి, మఱిన్ని:—అతీవ,ఆయతి,కీర్తి,ఘనము,తనిమము,పల్లవము,పుష్కలము, ప్రకీర్ణకము, ప్రతతి, ప్రథిమ—ప్రథిమము, ప్రపంచము, బహుళము, ముష్కము, వితతి, వితానము, సంతతి. (తె.)—ఇమ్ము, ఏరాళము, ఒడ్డు, గరుము, చాల—చాలా, తనరుపు-తనర్పు, తఱచు-తఱుచు, నెరపు-నెఱపు, పరపు—పఱపు, పలు, పెక్కు, బాకి, బారాది, బాళి, బోలెడు, వలము, విరళి, విరివి-విరివిడి-విఱివి, వెడఁద-వెణఁద, వే, సీరాము సేన; ఆ. అనేకవత్సరములకు:— (తె.)—పూఁడులు—పూండ్లు; ఇ. హెచ్చినది:— అతిరక్తము—అతిరిక్తము, అతికీలము,అత్యర్థము; ఈ అగ్రము,అధికము,అధిగమము, ఉద్దామము, ప్రకోపము, ప్రాప్తి, లాభము, విస్తారము, ప్రతతి, (అవ్య.) అథ-అథో, అధి, ఉప, ఉరు, కిముత. (తె. ప.)— (చూ, సుర. 3): అంకపొంకములు—అంకపొంకాలు-అంకాపొంకములు—అంకాపొంకాలు, అగ్గలము, అగ్గలిక—అగ్గలికము, ఆడి, అవఘళము—అవఘాళము, ఆగుబ్బు, ఆవలి-ఆవళి, ఇట్టలము, ఇనుమిక్కిలి, ఉక్కడము, ఉగ్గడువు, ఉదుటు, ఉరవు-ఉఱవు, ఎక్కుడు, ఎక్కువ, ఎగుదల, ఎచ్చు—హెచ్చు, ఎదుగు-ఎదుగుడు, ఏరాళము (విణ అనికొందఱు), ఒడ్డు, ఒదుగు, కంచి, కటికి, కడిఁది, కోర, కోలు, గంగ, గజ, గనవ, గనము, గమకము, గఱువ, గాటము, గుర్వు, గొప్ప, జగము, జిమ్మ, ఠారు, డంబు, తఱచు-తఱుచు, తొడతొక్కిడి, తోరము, దండి, దళము, దొడ్డ-డొడ్డు, నాగ, నిట్టలము, నిబ్బరము, నెరపు-నెఱపు, నెరపు—నెఱపు, పంచ, పఱ, పుటపుటన, పెచ్చు, పెద, పెద-పెద్ద, పెలుచ-పెలుచన-పెల్చ-పెల్చన, పెల్లిదము, పెల్లు, పేరు, పోట, బడ, బలపము, బలు-బలువు, బాఢ-భ్రాఢ, బారాది, బుఱ్ఱ, బెడఁగు-బెళఁగు, బెడిదము—బేడిదము, మలచము, మిక్కటము—మిక్కుటము, మిక్కిలి, మిగత-మిగిలి, మిమ్మటము, మీటు, ముమ్మరము, మెండు, మేలు, మొల్లము, మోపు, రవణము, లొడ్డు, లాఢ, లొడ్డు, వలద,వెక్కసము, వెగ్గలము, సలగ-సలగ-సలువ, సుర, సొచ్చెము, హురుమత్తు—హుర్మత్తు—హుర్ముత్తు, హెచ్చు. (ఇందుగొన్ని "హేరాళము" మొదటగల 'విణ. అధికము' అనుదానికిని వర్తించునని కొందము). ఐ. అధికముగా. (తె.)—అగ్గలము; ఒ. ఉద్ధతత్త్వము, ఔద్ధత్యము.

హేరిక. అం: చూ, టక్కజభాషలు.

హేల. సం. వి. ఆ. స్త్రీ. 1. భ్రూనేత్రాది వికారములచేత చక్కఁగా తెలియఁదగిన మనోవికారము: ఉత్కలిక; 2. హేలానది: చూ, నది; 3.తిరస్కారము: చూ, హేళనము, 4.=ఏల. ఏలపాట: చూ, స్వరము. 2; అం. 5: చూ, శృంగారచేష్టలు.

హేలనము. సం. వి. అ, న: చూ, రూ- హేళనము.

హేలావుకుఁడు సం వి. అ. పుం.గుట్టములనువిక్రయించువాఁడు,

అశ్వవిక్రయికుఁడు, ఘోడావుక్కఁడు.

హేలి. సం. వి. ఇ, పుం: చూ, సూర్యుఁడు.

హేవాకము. సం. వి. అ. పుం. 1. నేర్పు: చూ, సామర్థ్యము. 1; 2 తెలివి: హ్యాల్లేఖము. 2.

హేవాకవర్థని. అం: చూ, మాళవకై శికిజభాషలు.

హేవిళంబి అం: చూ, సంవత్సరములు.

హేష. సం. వి. ఆ. స్త్రీ గుఱ్ఱముయొక్కసకిలింత: రూ-హ్రేష హేషితము. (తె. ప): — సకిలింత-సగిలింత-సకిలింపు (చూ, స్వరము 2; చూ, హూహూ).

హేషించు. సం. అ. క్రి. గుఱ్ఱముసకిలించు; (తె) కరాళించు సకిలించు-సగిలించు.

హేషితము. సం. వి. అ. నః చూ, హేష.

హేష్మి సం. వి. ఇ. పుం, గుఱ్ఱము: చూ, హయము.

హేళనము. సం. వి.అ.న తిరస్కరించుట (పరాభవము): రూ-హేలనము, అత్యాకారము, అనాదరము, అపిభవము, అభిభవము, అభియోగము, అభిషంగము, అవగణన, అవగ్రహణము, అవజ్ఞ, అవధీగణ, అవధీరణము, అవమతి, అవమానన, అవమానము, అవహేలనము-అవహేళనము. అసుక్షణము —అసుర్ణణము—అసూక్షణము—అసూర్ణణము, ఆత్తగంధము, ఆత్తగర్వము, ఆస్కందనము, ఆపము, గంజిము, చీ, తిరస్కారము, తిరస్క్రియ, ధిక్క్రియ: ధర్షణము, ధిక్కారము, నికారము, నిరాకరణము, నిరాకారము నిరాకృతి, నిరసనము-నిరాసనము-నిరాసము, నిర్లక్ష్యము, నిహ్నవము, న్యక్కారము, పరాభవము, పరాభూతి, పరిభవము, పరీభవము; పరీభావము, పాంసనము, ప్రత్యాఖ్యానము, ప్రత్యాదేశము; భంగము, యాపనము, రీధ, వహేలనము, విప్రకారము, హేల, (తె. ప)— అలచు, అలసు, అలాకు, అవురలెడి-ఔరడి, ఆయ, ఉలక, ఉలకన, ఈసడింపు, ఎగ్గు, ఎల్లితము-ఎల్లిదము, ఏలిదము, ఒల్లఁబోక, కాకు, కేరడము, గీటు. చౌక, త్రోపు, త్రోద్రోపు తొచ్చువాపసు, సడిసన్న. (అవ్య):—ఆయలె, బొ-బో, (చూ, సెగ్గింపు.) తద్విశేషములు:—ం. తిరస్కరింపఁబడినది.—అంతరితము, అవగణితము, అపగుణము, అవజ్ఞాతము, అధీరితము. అభిభూతము, అలక్ష్యము, అవధీరితము, అవమతము, అవమానితము, అవరీణము, తిరస్కృతము, దుర్ధర్ష. ధిక్కృతము, నిరస్తము, నిరాసకము, పరిభూతము హేళితము. (చూ, సెగ్గింపు): ఁ. తిరస్కరింపఁబడునది:—అవధీరి—అవధీరతము తిరస్కృతము; ఁ: (తె) లేవడి—లేవుడి; ళ: (తె.) వెటకారము (ఎటకారము); ఱ: (తె)-వేలాకోలము—వేళంకోళము-వేళాకోళము.

హేళనముచేయు. మి. అ. క్రి: అవమానపెట్టు, అవమానము చేయు. (సం) అవమానించు, తిరస్కరించు, పరిభవించు—పరాభవించు భంగించు, లంకించు, (తె): — ఇడియగొట్టు, ఉడికించు, ఎగ్గించు, ఎత్తివేయు, ఓటుపడుఓటుపోవు, ఓటుపుచ్చుకొక్కరించు, కోలు, కోలుపడు — కోల్పడు - కోలుపోవు, చెఱచు, తరపు, తోము, పడు, పఱపు, పొడవడచు, పోఁగొట్టు, పోకడపెట్టు, పోకారుచు—పోకార్చు, పోనాడు. వెక్కపపడు, వెక్కిరించు (చూ, సెగ్గించు). తద్వి:—పరిహాసమాడు:—పరిహసించు. (తె) చదురుడుచు, చదురపడుచు, తచ్చనలాడు, తచ్చననేయు, త్రస్తరించు, పిసాళించు:రాకొట్టు

హేళి. సం. వి. ఇ పుం. 1: చూ, సూర్యుఁడు; 2: ఆలింగనము: చూ సంశ్లేషము.

హేళితము. సం;విణ = ఎల్లితము=ఏలిదము: చూ, హేళనము

హ్రై

హ్రై. సం. అవ్య. చూ, సంబోధనార్థకములు.

హ్రైన్యము. సం. వి. అ న.హీనత్వము, హీనత: చూ, వెలితి. 2.

హ్రైమనము. సం. వి. అ. పుం, 1. మార్గశీర్షమాసము: చూ, మాసము. 1; విణ. 2. మంచుచేత కలిగినది. హ్రైమము: ఇ, బంగారుచేత కలిగినది: హ్రైమము.

హ్రైమము: సం. వి. అ. న. 1. వేకువను మంచు వలనఁగలిగినజలము: చూ, సలిలము; విణ, 2. మంచుచేత కలిగినది: హ్రైమనము; ఇ. బంగారుచేత కలిగినది: హ్రైమనము,

హ్రైమవతి. సం. వి. ఈ, స్త్రీ. 1. గౌరి, చూ, పార్వతి; 2. ఆకాశగంగ; చూ, నది; ఇ. కరక*: చూ, హరీతకి;4. తెల్లవస*; చూ, విష;ఓ.రెడ్డివారినానఁబ్రాలు*: చూ,స్వర్ణక్షీరి.

హ్రైమారక. సం. వి. అ. స్త్రీ. చూ, అంకుడు, 1. కృతజ్ఞ.

హ్రైయంగవీనము. సం. వి. అ, న. 1. తొలినాఁడుచిలికియెత్తిన. ఆవువెన్న: చూ, మంధజము: చూ, వెన్న;2.తొలినాఁడుచిలికియెత్తిన ఆవువెన్న, కాంచిననెయ్యి: చూ, హవిస్సు; ఇ. వెన్న: (చూ, స్తన్యము): చూ, వెన్న. తద్వి:— అప్పుడు తఱచితీసిన వెన్నకు:—కలంబుటము, మంధజము.

హ్రైరణ్యకము, అం: చూ, వర్షములు.

హ్రైరాను, వా. వి. విశేషపరిశ్రమ.

హ్రైసరుబొజ్జ, వా. వి. సంతోషముతోఁ గూడినవాక్యము.

హ్రైసరే, దే. అవ్య. యథార్థవచనము: చూ, సత్యము.

హ్రైహయము, అం: చూ, దేశములు.

హ్రైహయుఁడు, సం. వి. అ. పుం. అర్జునుఁడు. కార్తవీర్యార్జునుఁడు, కార్తవీర్యుఁడు, బాహుసహస్ర భృత్తు. (తె.)—వేయిచేతులు గలాఁడు.

హ్రొ

హ్రొంత, దే. వి మిక్కిలిఅలవు. అని. 2. ఆ. 31: అలవు, తుటారము. (సం) పరిశ్రమము.(చూ, శ్రమము. 1-ఎ.

హొంతకాఁడు. దే వి. రూ-హొంతకారి. జిగజెట్టి, జెట్టివాఁడు. (స్వా. 3. ఆ. 59)

హొంతకారి. —పై.—

హొంబట్టు. దే. వి. బంగారుపట్టు: చూ,లోహము. 1.

హొన్నిత్తడి. ద్వ. వి. ఒకరకము ఇత్తడి:చూ,లోహము. 1.

హొన్ను. దే. వి. పొన్ను, బంగారు: చూ, లోహము. 1. (ఇది అన్యదేశ్యము. వృత్తియందంత్య వర్ణలోపము.) తద్విః—౧. కంచు: (సం.)-సౌరాష్ట్రము: ౨. కడియములోనగుభూషణ రూపమైన బంగారు:—(సం)శృంగి,శృంగికనకము; శృంగీ కనకము. ౩.తగరము:— వినమ్రము: (చూ,లోహము.1-౩.)

హొన్నుచాయగలాఁడు, ద్వ. వి. శ్రీరామునితమ్ముఁడు, లక్కు మనుఁడు: చూ, లక్ష్మణుడు. 1.

హొమ్ము, దే విణ. రూ—ఒమ్ము. 1. వలము: చూ, స్థూలము. 2; 2. బలిమి: చూ. శక్తి. 1.

హొయలు, దే. వి: చూ, హొరంగు.

హొయలుబండి, దే. వి. గాడీ: చూ, శకటము. 1.

హొరంగు, దే.వి.రూ-హొరఁగు.ఒయ్యారము:చూ,విలాసము.2.

హొరఁగు, —పై.—

హొరలి, దే. వి: చూ, హేరవళి. ఆం, భా. ద్వి. 154.

హో

హో, దే వి. 1. పిలుచుటయందగు ధ్వన్యనుకరణము: చూ, హూహూ; దే. అవ్య. 2. = అహో. ఆశ్చర్యమునందు వచ్చును: సొజ్జము: చూ, వింత. 1.

హోడము, సం. వి. అ. పుం.=ఓడ: 1. అఘ్న, ఆరోహ్యము, కర్పరము, తరండము, తరట్టు, తరణము, తరణి, తరము, తరి, తరీష, తర్ణి, తర్తరీకము, తాటి, ప్రవహణము, యానపాత్రము, రోకము, వర్షాభువు, వహనము, వహిత్రము. (తె. ప)—ఓడ, కప్పలి, కలము, జోకు, జోగు, నావ. వాడ. తద్విశేషములు:-౧. రహదారీపడవకు:-ఆలువు-ఆలూవు, తరిక.తరికము, పోతము, ప్లవము, విమానము. (తె.)— కలము, జోగు, పడవ, బోటు: ౨. ఏఱుదాఁటెడు పుట్టిలోనగునవి. (ఇవి స్వల్పభేదములంబొందియుండును):-అంబువాహిని, అజిరము, కాష్టాంబువాహిని, కోలము, ఘటిక, తర్షము, ద్రోణి. (తెలుఁగున వాడఁబడునవి):— అరిగోలు-హరిగోలు, అరడ, అరిణ-అరిణు, ఈఁదుకాయ, ఈఁదుకొయ్య, ఉడుపము, కట్టుమాను, చామ, చేపడవ, తెటిక-తేటిక-తేపిక-తెప్ప, దోని-దోనియ-దోనె, బల్లకట్టు, బుఱ్ఱదోనె, మువ్వదోనె, సంగడి. మొదలగునవి; ౩. నౌకా విశేషములు:-అహిపుత్రకము, తరాస్థువు-తరాలువు. మొదలగునవి; ౪. త్వరగాఁబోవు పడవకు:-లాంచి; ౫. యంత్ర మునుపట్టి త్వరగాఁబోవు ఓడకు:—స్టీమరు; ౬. చుక్కానికి:-చూ, పీలి. 2; ౭. సంగడితెడ్డుకు:—ప్రచోదని; ౮. దొలుపు పట్టెడు:—అంబువాహిని; ౯. అర్ధనౌకము, నౌకార్ధము: ౧౦. ఓడకు సరకులెక్కించుట:— (తె.)—ఎగుమతి.

హోత సం. వి. ఋ. పుం. రూ—హోత్రి, ఋగ్వేదము తెలిసిన ఋత్విక్కు, హోమముచేయువాఁడు: చూ, ఋత్విజుఁడు. 1; తద్వి:— వషట్కర్త.

హోతారమపిజుహ్వానం స్పృష్టోదహతిపావకః, న్యా. అగ్నితన యందు హోమముచేసి తనుపువానినైనను ముట్టుకొన్నఁ గాల్చివేయును.

హోత్రి, సం. వి. న్. పుం: చూ, హోత.

హోదా, వా.వి.1. ఉద్యోగము: చూ, సన్మాహము. 2; 2. పెత్తనము: చూ. రపము. 1.

హోమము, సం. వి. అ. పుం. 1. వైశ్వదేవము: అగ్నికర్మము, అగ్నికార్యము, హవనము. (తె.)— వేలిమి; 2. నేతి హోమము: ఆజ్యాహుతి. తద్వి:—అగ్నిహోత్రము, ఔపాసనము; 3. జిన్నము, క్రతువు: చూ, యజ్ఞము. తద్విశేషములు:-౧. యజ్ఞమునకు:—శామిత్రము, సంస్తరము, సవనము, స్తోమము; ౨. అశ్వమేధ యాగమునకు:—(తె.)— వారువపు జిన్నము; ౩. వాజపేయము; ౪. సత్రయాగము, సత్రము; 4. దేవయజ్ఞము (ఇందుకు సంబంధించినవి:— వేదపాఠము, బ్రహ్మయజ్ఞము, హోమము, దేవయజ్ఞము) తద్వి:— చూ, యజ్ఞములు; 5: చూ, వర్ణములు (అశ్వశాస్త్రము లోనివి.)

హోమ్యము, సం. వి. అ. న. 1. నెయ్యి: చూ, హవిస్సు: విణ. 2. హోమముచేయఁదగినది: హవనీయము.

హోర, సం.వి.ఆ.స్త్రీ.1. ఓర: అహోరాత్రము, దినము.(తె.)-రేఁబగలు—రేవగలు: చూ, వాసరము;2. రాశ్యర్ధము;3. లగ్న భేదము: చూ, లగ్నము. 1; 4. హోరాశాస్త్రము: చూ, శాస్త్రములు; 5. రేఖాభేదము; అం. 6: చూ,వర్ణములు.

హోరాట, దే. వి. అటోపము: చూ, సంభ్రమము.

హోరాహోరి, దే. క్రి. విణ. 1. అవిరామము. స్వా. 3, అ. 94; అవ్య. 2. అవిచ్ఛిన్నార్థకము. ఆం, భా. తృ. 72.

హోరు, వా. వి. గాలిలోనగు వానియందలి ధ్వన్యనుకరణము. "హోరుగాలి": చూ, హూహూ.

హోలబ్రాహ్మణులు, అం. (హోళబ్రాహ్మణులు): చూ, ఉత్కళబ్రాహ్మణులు ("శుక్లయజుర్వేదులు. వాజసనేయ శాఖ. వీరిని మహాస్థానులనియుఁ జెప్పెదరు. వీరు చాలా మంది స్వయముగ భూమినిదున్ని పైరుపెట్టెదరు. హలికా వృత్తి ప్రధానముగాఁగల వారగుటచే వీరికి హోళులను పేరు సార్థకముగాఁ గలిగినది. గంజాము, విశాఖపట్టణము జిల్లాలలోనయితము వీరినిఁజూడవచ్చును: చూ, బ్రాహ్మణులు.

హోలు, వా.వి.1.కాళీ; విణ.2.కాళీగలది;3.అంతయు(హోల్.)

హౌళి, దే. వి. 1. కామునిపండుగ కడపటినాఁడు తగుల బెట్టుటకై పోగుచేసెడి గడ్డికంప; 2. ఫాల్గుణ బ ౧ నాఁడు వచ్చుపండుగ అనఁగా రంగునీళ్ళను (వసంతము) పరస్పరము చల్లుకొనెడి పండుగ. (అన్యదేశ్యము.)

హోళిగ, వా.వి: చూ, భక్ష్యము. తద్వి:-ంతికకు: యంత్రపాతితము.
హోళిపండుగ, ద్వ. వి. కామునిపండుగ.

హా

హౌదా, వా.వి.రూ-హవుదా.ఏనుఁగుమీఁదిఅంబారి: చూ హస్తి.
హౌసు, దే. వి: చూ, రూ—హవుసు.
హౌసుకాఁడు, దే. విణ: చూ, రూ—హవుసుకాఁడు,
హౌసుతోఁట, దే. వి. శృంగారవనము విహారము, ఉపవనము. (తె.)— సింగారపుఁదోఁట: చూ, వనము. 2.

హ్యా

హ్యా, సం. అవ్య.నిన్నటికిపేరు;(వి)అధరేద్యువు (తె.)-నిన్న.

హ్ర

హ్రదగ్రహము, సం. వి. అ. పుం. పిడుకమొసలిపిల్ల: చూ, మత్స్యము. 1—3.
హ్రదమానము, అం: చూ, సంచారివర్ణగతా లంకారములు.
హ్రదము, సం. వి. అ పుం. 1. ఏటినడుమ లోఁతుగలచోటు, మడుఁగు, వెంచ: చూ, సరస్సు 1; 2. లోఁతుగల నిడుపాటి పల్లము: చూ, సరస్సు.
హ్రాదిని, సం. వి. ఈ. స్త్రీ: చూ, రూ—హ్రాదిని. 1—2.
హ్రాసిష్ఠము, సం. విణ.మిక్కిలిహ్రస్వమైనది: చూ,హ్రస్వము.
హ్రస్వ, సం. వి, ఆ. స్త్రీ. 1. కాఱుపెసర*; చూ, పెసర; 2: చూ, హ్రస్వగవేధుక*.
హ్రస్వగవేధుక, సం. వి. ఆ. స్త్రీ. బీఅ*. 1. కాంగేరుకి:—గాంగేరుకి, కృతచ్ఛిద్ర, కృతవేధన, కోశాతకి, జిబిలిక, ఋష, నాగబల, విశ్వబల, విశ్వల, హ్రస్వ. (తె వ.)—బీకర, బీర—బీఅ, బీఅతీఁగె తద్విశేషములు.-ం (తె.)—ఱుబీఅ; ఎ. ఘృతకోశాతకి. (తె)— నేతిబీఅ; ఒ, ఋషాకాల, నిరంకుశ, నిశాంకుశ, హ్రస్వగవేధుక. (తె)—జిజిలిక, జిజిలికాబీఅ, జిబిలిక, జిలిబిలిక (హ్రస్వగవేధుక, నాగబల యిందుఁజేరునని కొందఱు): ఆ. మహాకోశాతకి, రాజకోశాతకి, కర్కోటకి. (తె.)— ఏనుఁగుబీఅ, పెద్దబీఅ; ఇ. చేఁతిబీఅకు:— అచ్ఛిద్ర, కటుకోశాతకి, కృతవేదన, కోశఫల, ష్వేడము, ష్వేళ, గజచోదిని, ఘోషకము—ఘోషకాకృతి, ఘోషము. జాంగలము, జాలిని, ధామార్గవము. (తె.)— అడవిబీఅ, ఆవడ, ఱుబీఅ, కార్పీఅ, చేఁతిబీఅ, వెట్టిబీఅ; ఈ. (తె.)— మట్టుబీఅ; ఉ. (తె.)—గుత్తిబీఅ; ఊ. పచ్చనిపువ్వులుగల ఆవడకు:—మహాజాలి*.
హ్రస్వపుష్పము, సం.వి.అ.న.పిన్నయిప్ప*: చూ,వానప్రస్థము.2.
హ్రస్వము, సం. విణ కుఱుచయైనది: ఆగురువు. వామనము-వామము. (తె.)—కుఱుచ, గిడస, గూను, నన్న, పొట్టి, పోఱుడు, మట్టసము, మట్టను, మొటిమ—మొటిమె, వట్రము. (అవ్య) అప.
హ్రస్వశాఖాశిఫ, సం.వి:ఆ.స్త్రీ: చూ, రూ—హ్రస్వశాఖాశిఫము.
హ్రస్వశాఖాశిఫము, సం వి. అ. పుం. పొట్టికొమ్మ లూడలు గల చెట్టు: రూ-హ్రస్వశాఖాశిఫ, అంజని, కందరోద్భవ*, కందర్పజీవము, కందిరి, కరపర్ణము, కామవృద్ధినామము, కాలాంజని, కృష్ణాంజని, కృష్ణాభ, క్షుద్రపాషాణభేద, క్షుపక్షుపము, భిండ, లజ్జాలువు, శిఫ తె.)— గున్న. తద్వి:-క్షుపవిశేషమునకు;-ధత్తూరము-ధుస్తురము-ధుస్తూరము.
హ్రస్వాంగము, సం. వి. అ. పుం జీవకమనుగంధద్రవ్యము: చూ, రాజార్హము; న 2.కాకికలువ: చూ,సహస్రపత్రము.1.
హ్రస్వుఁడు, సం. విణ: చూ, వామనుఁడు.

హ్రా

హ్రాదిని, సం. వి. ఈ. స్త్రీ. 1. రూ—హ్రాదని—హ్రాదిని. (మ్రోయుచుండునట్టిది.) వజ్రాయుధము: చూ, బాణము. 1; 2. రూ—హ్రాదిని. (అవ్యక్తశబ్దముగలది) ఏఱు: చూ, నది. తద్వి:—ం. నదికి: — వహంతి, శీఘ్ర-శిఫ, సరస్వతి, సీత; ఎ. శబరి-సబరి; ఇ సోమోద్భవ; ఈ. వర్తరూకము; ఉ. వాహిని; ఊ. వైతరణి; ఋ. వైఘ; ౠ. వీరంధరము; ఌ. విరజ; ం. సువర్ణముఖీనదికి:—(తె.)—మొగలేఱు; ంం. శ్యామ; ంఎ కాలావకు:— వేణి; ంఇ. ఱోటకాలావకు:— (తె.)— సోన. (చూ, స్వర్ణది: చూ, నది); ంఈ. కోటచుట్టుకాలువ: అఖాతము ఇత్యాది; 3. (అవ్యక్తశబ్దము గలిగినది) మెఱుపు: చూ, విద్యుత్తు; 4. అందుగు*. (అవ్యక్తశబ్దముగలది): చూ, సల్లకి.

హ్రీ

హ్రీణీయ, సం. వి. ఆ. స్త్రీ. 1: చూ, సిగ్గు; 2. అసహ్యత: చూ, రోఁత. 2.

హ్రీ

హ్రీ, సం. వి. ఈ. స్త్రీ. సిగ్గుపడుట, లజ్జ: చూ, సిగ్గు.
హ్రీణము,సం.విణ.సిగ్గునొందినది:లగ్నము,లజ్జితము,హ్రీతము.

హీణుఁడు, సం. విణ: చూ, హీతుఁడు.
హీతము, సం. విణ. చూ, హీణము.
హీతుఁడు, సం. విణ: చూ, హీమంతుఁడు.
హీబేరము, సం. వి. అ. న. కురువేరు*: ఆచమనము, ఆమరము, అంభస్సు, ఉదితము, ఉదీచ్యము. కంజలము కేశము-కేశాంబునామము, కేశాహ్వము, కేళి, జలము, జ్యేష్ఠము, బర్హి, బాలము-వాలము, వరిష్ఠము, వారి, హరిబేరము (తె.)-కురువేరు—కుఱువేఱు.
హీమంతుఁడు. సం. వి. త్. పుం. లజ్జయే స్వభావముగాఁ గలవాఁడు: అపత్రపిష్ణువు. లజ్జాళువు. (తె) పుచ్చడీక, సిగ్గరి, సిబ్బితికాఁడు. తద్వి. — సిగ్గుపడినవాఁడు:— హీణుఁడు. హీతుఁడు, లజ్జితుఁడు.
హీమంతురాలు. మి. వి. లజ్జయే స్వభావముగాఁగలది, చూ, స్త్రీ.

హుర్రి

హుణీయ. సం. వి. ఆ. స్త్రీ. ఋతీయ: చూ, రోఁత, 2.

హేర్రి

హేష. సం. వి. ఆ స్త్రీ. సకిలింత, గుఱ్ఱముసకిలించుట (అవ్యక్తముగా ప్రేయుట) చూ, రూ—హేష.

హ్లో

హ్లోదనము. సం. వి. అ. న. సంతోషించుట, సంతోషము: అంతి, అనుమోదము, అపలాపము, అభినందనము, అహోబత, ఆకర్షము, ఆకల్పకము, ఆనందనము, ఆనందధువు. ఆనందము, ఆనందువు. ఆప్యాయనము, ఆప్యాయము, ఆమిషము, ఆమోదము, ఆరాధనము, ఆహ్లోదము, ఉకము, ఉత్థానము, ఉత్సాహము, ఉత్సేకము, ఉద్ధర్షము, ఉద్ధనము, ఉల్లసము-ఉల్లాసము, క, కంబు, కమ్, కల్లోలము, కియదేతిక, కుతుకము, కుతూహలము, కౌతుకము, ఖమ్, చిత్తప్రసన్నత, జన్య, తుష్టి, ధృతి, నిర్వాణము, నిర్వృతి-నిర్వృత్తి, పరితుష్టి, పరితోషము, పీనము ప్రతీతి, ప్రమదము, ప్రమోదము, ప్రహ్లోదము, ప్రియము. ప్రీతి, ప్రేమ-ప్రేమము, భోగము, మదము, ముదము, రభసము, వీచి, శర్మము, శాతము, సాతము, సంతోషము, సమ్మదము, సుఖము, సౌఖ్యము, హర్షణము, హర్షము, హృష్టి, (అవ్య): అంగ, అంతి, అహహ-అహహా —ఆ, కమ్, కీనము, ళమ్, (తె. వ):—అంగవ, అరసము-అరిసము-అరిసెము-అరుసము-అర్సము-హరుసము - అలరు, ఇంపు-ఇంబు-ఇమ్ము. ఉబ్బసము, ఉబ్బు, ఉసులు, ఉర్వాయి ఎలమి, ఎలరుపు-ఎలర్పు, కెలసము, కొండాటము, గెలివి-గెలివిడి-గెల్విడి, చక్కిలిగింత, తనరుపు-తనర్పు తనుపు, తోసము, నెమ్మి, పండుగ-పండుగు-పండువ-పండువు, పదిలము, పొంగు, పోఁడిమి-పోణిమి, బరవసము-బరువసము బలుపు, భోగము, రహి, వసతి, వేట్కు వేడ్క వేడుక, సంతసము-సంతొసము-సంతోసము, సంబరము-సంభ్రము, సరదా, సుకము-సుగము, సుకులు, సుమాళము, సొంపు, సొము, హాయి, హాళి, తద్విశేషములు:—౧. అధికోత్సాహమునకు. — కృతశ్రమము, మహోత్సాహము. (తె.) ఎడ్తెఱ: ౨. సుఖమునకు.—వీచి, శివము, స్వశ్రేయసము, సహ్యము, సుఖము, సౌఖ్యము; ౩. సంతోషముకలది: — శర్మము; ౪. సంతోషించుచున్నది.— మోదమానము, ౫. సంతోషమునొందినది:- ఆనందితము' ఉల్లాఘము, నిర్వృతము, ప్రతీతము, ముదితము; ౬.సంతోషించునది:—నందకము; ౭. పాటలోనగు సుఖమునకు.—కౌతుకము; ౮.ఆరోగ్యమునకు.—అనామయము, ఆరోగ్యము, కల్యత్వము, వార్తము; ౯. మిక్కిలి సంతోషమునకు. — సమ్మదము; ౧౦. మంచిసుఖమునకు.— సంభోగము; ౧౧ సంతోష పెట్టఁబడినది:—ఆనందితము.

హ్లోదించు. సం. అ. క్రి: చూ, సంతోషించు.
హ్లోదుఁడు. సం.వి.అ. పుం. 1. రూ-ప్రహ్లోదుఁడు: చూ, పరమభాగవతోత్తములు; 2. సంతోషము కలవాఁడు.

V.R. NARLA MEMORIAL LIBRARY
V.R NARLA
D.P.R.I.
Acc. No.

గద్యలు:—

శ్రీ:

ఇది, శ్రీ గోదావరీ సముద్భూత తుల్యానదీతీర భీమమండల మండనాయ మాన
ఖండపండితావాప భాసుర శ్రీ కరవపుర నివాసానన్యసామాన్య "లక్ష్మీ
నారాయణీయ" నామకాచ్ఛిక భాషాదర్శాది గ్రంథరచనా ధురంధర
శ్రీ లక్ష్మీనారాయణ శేషమాంబొరస పుత్ర, శ్రీ మల్కొశికసగోత్రావ
స్తంబ సూత్రాధీత సకలతంత్ర స్వతంత్ర కొత్ర వంశభాసుర విబుధ
జనాత్యంతస్తూయమాన సుబ్బమాంబా జగన్నాథార్య దత్తపుత్ర
సేతు శీతాచల విఖ్యాత సంస్కృతాంధ్ర సంగీతాది పాండిత్య
సముజ్జ్వలస్ఫూర్తి మత్సరస కవిరాజ శిష్టు కృష్ణ
మూర్తి కోవిద దేశిక ప్రశిష్య శ్రీ పరమేశ్వర వర
ప్రసాదలబ్ధ సారస్వత సుధాసార జనిత యశో
లతాంకూ "రాంధ్ర వాచస్పతి"త్యాదిబిరుదాం
కిత శ్యామల కామశాస్త్రి ప్రణీతంబగు
"ఆంధ్ర వాచస్పత్యము"అను ఆంధ్ర
ప్రతిపదార్థపర్యాయపద నిఘంటువు
సర్వంబు — సంపూర్ణంబు.

ఓం తత్సత్.

శ్రీ శ్రీ.

శ్రీ.

ఆశీస్సు.

బ్రహ్మశ్రీ కొత్త శ్యామల కామశాస్త్రిగారు సామాన్య సంసారియై యుండియు విద్వాంసులకును ధనికులకును ప్రభువులకును సాధ్యముకాని నీ మహా యజ్ఞమును తామొక్కరే చక్కగా కొనసాగించి లోకమునకు మహోపకారం బొనరించిరి. కావున వీరిని పరమేశ్వరుం డాయురారోగ్య భోగభాగ్యాదు లొసంగి రక్షించుంగాక! పీఠిక వ్రాసిన నేను చిట్టచివర నీ యాశీస్సు నందించు భాగ్యముంగూడ లభించుటచే నే నెంతయు ధన్యుడను. కాపున ఆంధ్రులెల్లరును శ్రీ శాస్త్రిగారికి కృతజ్ఞులై తమ యాశీస్సుల సందజేయుదురుం గాక!

విక్రమ విజయదశమి,
కాకినాడ.

ఇట్లు,
విమర్శకాగ్రేసర కాశీభట్ల బ్రహ్మయ్యశాస్త్రి.

ఓం తత్సత్. శ్రీ. శ్రీ. శ్రీ. శ్రీ. శ్రీ.

తెనాలి ఓరియంట్ ప్రెస్సునందు, ముదిగొండ సుబ్రహ్మణ్య శర్మగారిచే ముద్రింపబడినది.

ముద్రణ ఫౌండేషన్ పుస్తకాల పరిశీలనాపట్టిక

పుస్తకం సంఖ్య	AOUA102B147
పుస్తకం పేరు	పాండురంగ మాహాత్మ్యము
తారీఖు	31 December 2025
ముందు అట్ట	
వెనుక అట్ట	
మొత్తం పేజీలు	441
పెద్ద సైజు పేజీలు	
ఖాళీ పేజీలు	
లేవి పేజీలు	
తయారు చేసినది	Bhargavi
పేజీలు విడదీసినది	Bhargavi
స్కాన్ చేసినది	anusha
పరీక్ష చేసినది	
పేజీలు సరిచూసినది	
బైండింగు చేసినది	
ప్యాకింగు చేసినది	
పరిస్థితి	good